సమాజ శాస్త్రం

సామాజిక మానవశాస్త్రం - గిరిజన తెగల అధ్యయనాలు

"మనం నాగరికత సమకూర్చిన వస్తుగత ప్రయోజనాలనైనా వదలు కోవచ్చునేమోగాని,
సర్వోత్కృష్టమైన విద్య అందించే ఫలాలను సంపూర్ణంగా అనుభవించే అవకాశాలను,
హక్కులను మాత్రం కోల్పోకూడదు....."

-డా॥ బి. ఆర్. అంబేద్కర్

BRAOU

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
2004

పాఠ్యాంశ రూపకల్పన

రచయితల బృందం

సంపాదకుడు

ఆచార్య యం. సూర్యనారాయణ

సహ సంపాదకులు

ఆచార్య ఎ. విద్యావతి

రచయితలు

ఆచార్య ఆర్. యతిరాజ్ కుమార్

ఆచార్య పి. వెంకటరావు

పి. సుధాకర్ రెడ్డి

వి. సుభ్రమణ్యం

వి. గంగాధరం

ముఖ చిత్రం

చంద్ర

11507 9
27-4-05

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No. 115079
Date. 27.4.2005
Call No. 301

BRAOU

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్

కాపీరైట్ © 2004 డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించుకోదలచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతిపొందాలి.

ఈ భాగాలు డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళికలో ఒక భాగం.

పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో వున్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్) డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రోడ్ నెం. 46, ప్రొ॥ జి. రాం రెడ్డి మార్గ్, జూబ్లీ హిల్స్, హైదరాబాదు - 500 033 కు రాయండి.

Web : www.braou.ac.in

E-mail: info@braou.ac.in

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తరపున రిజిస్ట్రార్ ముద్రించడమైనది.

Lr. No. 605/Dr. BRAOU/DMP/PTG/F.No.28/J.O .No. 203/Dt.06-04-04 QTY - 1000 Books

Printed at Kesava Art Printers, Red Hills, Lakdi-ka-pool, Hyd-4. Ph: 23325404

పీఠిక

డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం యం.ఏ. విద్యార్థులకు రూపొందించిన రెండవ సంవత్సరం పాఠ్యప్రణాళికలోని మానవ సమాజ శాస్త్రం, గిరిజన తెగల అధ్యయనాలు వివిధ అంశాల వివరణే ఈ పుస్తకం. ఈ పుస్తకంలో వివరించబడిన వివిధ అంశాలు రెండు సంవత్సరాల యం.ఏ. కోర్సులోని రెండవ సంవత్సరం కొరకు కేటాయించబడిన పాఠ్య విషయానికి సంబంధించిన ప్రధాన భాగాలు.

అధ్యయనం సౌలభ్యం కొరకు పాఠ్యప్రణాళికలను ఆరు ఖండాలుగా విభజించబడినది. ప్రతిఖండం సాధారణంగా పాఠ్య విషయానికి సంబంధించిన ఒక ప్రత్యేక అంశాన్ని గురించి తెలుపుతుంది. విద్యార్థికి సులువుగా అర్థం చేసుకొనే విధంగా భాగాలను నిపుణులు నిర్దిష్టంగా రూపొందించినారు. ఈ పుస్తకంలో ఉన్న పాఠ్యాంశం మొత్తం ఆరు ఖండాలుగా విభజించబడినది. ఈ ఖండాలు మళ్ళీ 25 భాగాలుగా విభజించబడినవి. సమాజ శాస్త్రంలోని భాగమైన సమాజిక మానవశాస్త్రం - గిరిజన తెగల అధ్యయనాలు అనే విషయాలను తెలుసుకోవడానికి తోడ్పడతాయని విశ్వవిద్యాలయం ఆశిస్తున్నది.

BRAOU

BRAOU

విషయ సూచిక

భాగం నెం.			భాగం పేరు	పేజి నెం.
ఖండం -	**I**	:	**పరిచయం**	
భాగం -	1	:	సామాజిక మానవశాస్త్రం - పరిధి, పద్ధతులు	3
భాగం -	2	:	సామాజిక మానవశాస్త్రం - ఇతర శాస్త్రాలతో సంబంధాలు	16
ఖండం -	**II**	:	**భావనలు**	
భాగం -	3	:	సంస్కృతి, జాతి, గోత్రము, సముదాయము, తెగ - కులము, సంస్కృతి - సమాజము అనే భావనలు	29
భాగం -	4	:	సంస్కృతి సిద్ధాంతాలు : టైలర్, మలినోవిస్కీ, బెనిడిక్ట్	64
భాగం -	5	:	పరిణామవాదం, పరివ్యాప్తి వాదం, నిర్మాణ ప్రకార్యకరణ వాదం	83
ఖండం -	**III**	:	**సంస్థలు**	
భాగం -	6	:	కుటుంబము : కుటుంబము ఒక సామాజిక విభాగము	113
భాగం -	7	:	కుటుంబ నిర్మితి, వర్గీకరణ మరియు కుటుంబ రకాలు	123
భాగం -	8	:	బంధుత్వము - లిపిలేని మరియు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వము	137
భాగం -	9	:	బంధుత్వ వ్యవస్థ - బంధుత్వ సమూహాలు, వంశపారంపర్య సంక్రమణము	155
భాగం -	10	:	వివాహము - వివాహ రకాలు, పద్ధతులు	167
ఖండం -	**IV**	:	**వ్యవస్థలు**	
భాగం -	11	:	ఆదిమ ఆర్థిక వ్యవస్థల ఉపగమనాలు	183
భాగం -	12	:	నియతవాదం, మౌలిక వాదం, మార్క్సిజమ్	200
భాగం -	13	:	ఆదిమ సమాజాలలో రాజకీయ వ్యవస్థ, రాజకీయములు	208
భాగం -	14	:	ఆదిమ సమాజాలలో చట్టము మరియు అధికారము	218
భాగం -	15	:	సామాజిక స్థరీకరణము - అధికారము	226
భాగం -	16	:	సామాజిక నియంత్రణ	233
భాగం -	17	:	మతము - ఇంద్రజాలము	243
భాగం -	18	:	ప్రాచీన మత సిద్ధాంతాలు	264
ఖండం -	**V**	:	**భారతదేశంలోని గిరిజన తెగలు**	
భాగం -	19	:	భారతదేశంలో గిరిజనుల సంఖ్యాపర, వ్యాప్తిపర వివరణ-సమస్యలు	277
భాగం -	20	:	భారతదేశ గిరిజనుల వర్గీకరణ	296
భాగం -	21	:	భారతదేశంలోని కొన్ని ముఖ్య గిరిజన తెగలు : తోడాలు, ఖాసీలు,చెంచులు, సంతాల్‌లు, గోండ్‌లు	313

BRAOU

ఖండం	-	VI	:	గిరిజన తెగల అభివృద్ధి	
భాగం	-	22	:	గిరిజనుల పట్ల ప్రభుత్వ విధానాలు మరియు గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు	339
భాగం	-	23	:	గిరిజనులు - భారత రాజ్యాంగము - ఇతర చట్టాలు	351
భాగం	-	24	:	భారతదేశంలోని గిరిజనులు : ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి	358
భాగం	-	25	:	గిరిజన ఉద్యమాలు - రంప తిరుగుబాట్లు, నక్సల్‌బరీ మరియు శ్రీకాకుళం ఉద్యమాలు	367

BRAOU

ఖండం - I : పరిచయం

భాగం - 1 : సామాజిక మానవశాస్త్రం - పరిధి, పద్ధతులు

భాగం - 2 : సామాజిక మానవశాస్త్రం - ఇతర శాస్త్రాలతో సంబంధాలు

BRAOU

BRAOU

భాగం - 1 : సామాజిక మానవశాస్త్రం - పరిధి, పద్ధతులు

విషయక్రమం

1.0 లక్ష్యాలు

1.1 పరిచయం

1.2 సామాజిక మానవశాస్త్రం - పదప్రయోగంపై వివరణ

1.3 సామాజిక మానవ శాస్త్రం : ఉపవిభాగాలు

1.3.1 నరవర్గ వర్ణనాశాస్త్రం

1.3.2 నరవర్గ శాస్త్రము

1.4 సామాజిక మానవ శాస్త్రం : పరిధి

1.5 ఉపశాస్త్రాలు

1.5.1 ఆర్థిక మానవ శాస్త్రం

1.5.2 మానవ మత శాస్త్రం

1.5.3 మనో విజ్ఞాన మానవ శాస్త్రం

1.5.4 పర్యావరణ మానవ శాస్త్రం

1.5.5 వైద్య మానవ శాస్త్రం

1.5.6 అను ప్రయుక్త సామాజిక మానవ శాస్త్రం

1.5.7 కార్యవాద మానవశాస్త్రం

1.6 సామాజిక మానవ శాస్త్రం - ముఖ్య లక్షణాలు, అధ్యయన పద్ధతులు

1.6.1 సంస్కృతి

1.6.2 సంపూర్ణ సమగ్ర అధ్యయనం

1.6.3 క్షేత్ర అధ్యయనం

1.7 అధ్యయన పద్ధతులు

1.7.1 తులనాత్మక విశ్లేషణ

1.7.2 నరవర్గ చారిత్రక పద్ధతి

1.7.3 గతి దీర్ఘ, చారిత్రక దృక్పథ అధ్యయనం

1.7.4 అంతర, బాహ్య పరిశీలనా దృక్పథాలు

1.7.5 సోదాహరణ విషయ పరిశీలనా పద్ధతి

1.8 సామాజిక మానవ శాస్త్రం : ఉపయోగాలు

1.8.1 సాపేక్షతా వాదం

1.8.2 స్వవర్గ వాదం

1.8.3 సామాజిక - సాంస్కృతిక మార్పు : అనుకూల సర్దుబాటు

1.9 సారాంశం

1.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

1.11 చదవవలసిన పుస్తకాలు

1.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- సామాజిక మానవశాస్త్ర నిర్వచనాన్ని, అర్థాన్ని , దాని అధ్యయనంలో ఆధారభూతమైన సంబంధిత ఉపశాస్త్రాల గురించి వివరించగలరు,

BRAOU

- సామాజిక మానవ శాస్త్ర విస్తృత పరిధి గూర్చి, దాని ఉపశాఖల చర్చ ద్వారా వివరించగలరు,
- సామాజిక మానవశాస్త్ర ప్రత్యేక లక్షణాలు, పద్ధతులను వివరించగలరు,
- సామాజిక మానవశాస్త్ర అధ్యయనం వలన రెవగూడే వ్యక్తిగత, సమాజ కళ్యాణ ప్రయోజాలను వివరించగలరు

1.1 పరిచయం

మానవ జాతిని సమగ్రంగా అధ్యయనం చేసే శాస్త్రమే మానవ శాస్త్రం. దీనిలో నాలుగు ముఖ్య విభాగాలున్నాయి. అవి 1. సామాజిక మానవ శాస్త్రం 2. ప్రాక్ చరిత్ర 3. భాషా మానవ శాస్త్రం 4. జైవిక మానవ శాస్త్రం. నాలుగో విభాగంతో పోలిస్తే, ముందు మూడు విభాగాల మధ్య ఎక్కువ సంబంధమున్నదని చెప్పవచ్చు ఈ మూడు మానవ సమాజాన్ని , సామాజిక - సాంస్కృతిక దృక్కోణం నుండి అధ్యయనం చేస్తాయి.

ఈ నాలుగు విభాగాలు కలసి మానవ సామాజాన్ని భూప్రపంచమంతటా, ఆవిర్భావం నుండి ప్రస్తుతం వరకు పరిణామ క్రమంలో, సామాజిక, సాంస్కృతిక, శారీరక దృక్కోణాల నుండి సమగ్రంగా అధ్యయనం చేస్తాయి. మిగతా శాస్త్రాలన్ని మానవ జీవితానికి చెందిన ఏదోవొక అంశంపై మాత్రమే దృష్టి కొనసాగిస్తాయి. అందువల్ల మిగతా శాస్త్రాలతో పోలిస్తే, మానవ శాస్త్రానికి ప్రత్యేకమైన స్థానం వుంది. ప్రస్తుత పాఠ్యాంశ వివరాలలోకి వెళ్ళేముందు, సామాజిక మానవ శాస్త్రం అన్న పదం వాడుకపై కొన్ని వివరణలు తెలుసుకోవాల్సిన అవసరం వుంది.

1.2 సామాజిక మానవశాస్త్రం : పద ప్రయోగంపై వివరణ

ఇటీవల వరకు, రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు, అమెరికాలో 'సాంస్కృతిక మానవశాస్త్రం'(Cultural Anthropology), బ్రిటన్, తదితర కామన్వెల్తు దేశాలలో 'సామాజిక మానవ శాస్త్రం' (Social Anthropology) అన్న పదాలు ఎక్కువ వాడుకలో వుండేవి. అమెరికాలో 'నరవర్గ మానవశాస్త్రం'(Ethnology) అన్నపదం కూడా వాడుకలో వుండేది. బ్రిటన్‌లో ఇదే పదం (ethnology) వ్రాతపూర్వక సమాచారం లేని, అంతరించిపోయిన సమాజాల అధ్యయనం చేసే శాస్త్రం అన్న అర్థంలో వాడబడేది.

'సంస్కృతి' (culture) నేపథ్యంగా అమెరికాలో, 'సమాజం' (society) నేపథ్యంగా బ్రిటన్ తదితర దేశాలలో అధ్యయనాలు చేసేవారు. అందుకనే పై వాడుక పదాల్లో ఈ తేడాలు. సమాజం, సంస్కృతి రెండు వొకదానితో ఒకటి ముడి పడి వున్నాయని, ఏది నేపథ్యంలో తీసుకున్నా రెండోదాన్ని పరిగణనలోకి తీసుకోవడం తప్పనిసరి అని కాలక్రమేణా గుర్తించి, సమైక్య దృక్పథంతో అధ్యయనాలు మొదలయినాయి. అందువల్ల ఈనాడు 'సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రం' (Socio-Cultural Anthropology) అన్నపదం ఎక్కువగా వాడబడుతున్నది. సమకాలీన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఈ పాఠ్యాంశాలలో సామాజిక మానవశాస్త్రం అన్నపదం 'సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రం' అన్న అర్థంతో వాడబడింది.

1.3 సామాజిక మానవ శాస్త్రం : ఉపభాగాలు

సామాజిక మానవ శాస్త్ర అధ్యయనాలు రెండు ఉపవిభాగాల ద్వారా జరుగుతాయి. అవి నరవర్గ వర్ణనాశాస్త్రం (Ethnography) నరవర్గశాస్త్రం (Ethnology) విశేష సేకరణ, పరిశీలన, విశ్లేషణ, సిద్ధాంతీకరణ వీటి ద్వారానే జరుగుతాయి. వీటి గూర్చి వివరాలు ఈ దిగువ యివ్వబడినవి.

BRAOU

1.3.1 నరవర్గ వర్ణనా శాస్త్రం

వివిధ సమాజాల్లో జీవన విధానాల విషయ సేకరణ, సామాజిక మానవశాస్త్ర అధ్యయనానికి ఆధారభూతం. తదనుగుణంగా , ఒక సమాజ జీవన విధానం గూర్చి (సామాజికంగా, సాంస్కృతిక అంశాలు) సంపూర్ణంగా, వివరణాత్మకంగా విషయసేకరణ చేసి, విశ్లేషించి వర్ణన చేయడాన్ని నరవర్గ వర్ణనా శాస్త్రమంటారు. ఆ శాస్త్రజ్ఞులను నరవర్గ వర్ణనా శాస్త్రజ్ఞులు (ethnographers) అంటారు. వారు క్షేత్ర అధ్యయనం (fieldwork) ద్వారా, సహభాగి పరిశీలన (participant observation) అనే ముఖ్య పద్ధతిని ఉపయోగించి సమగ్ర, సంపూర్ణ సమాచార సేకరణ చేసి సమాజ - సంస్కృతి జీవనాన్ని వర్ణిస్తారు.

1.3.2 నరవర్గ శాస్త్రము

నరవర్గ వర్ణనాశాస్త్రంద్వారా సేకరించిన వివిధ సమాజాల జీవన విధానాన్ని క్రమపద్ధతిలో పోల్చి చూసి, వాటి మధ్య గుణాత్మకంగా (qualitative) వున్న సారూప్యతలను, తేడాలను తులనాత్మకంగా పరిశీలించి, వాటి ఆవిర్భావం, పరిణామ క్రమాన్ని విశ్లేషించి సహేతుకంగా సిద్ధాంతీకరించేది నరవర్గ శాస్త్రము. దీని తులనాత్మక నరవర్గ వర్ణనాశాస్త్రం (comparative ethnography) అని కూడా అంటారు.

సామాజిక మానవ శాస్త్ర వేత్తలందరూ నరవర్గ వర్ణన, నరవర్గ శాస్త్రకారులే. ఎందుకంటే వారు ఒక సమాజంలో ఏ అంశాన్ని అధ్యయనం చేసినా, ఆ అంశాన్ని యితర సమాజాల నేపధ్యంలో పరిశీలిస్తారు.

ఈ విధంగా సామాజిక మానవ శాస్త్రం వివిధ సమాజాల అధ్యయన అనుభవాలతో సమాజ - సంస్కృతుల మనుగడలో మూల సూత్రాలను (basic principles), విశ్వజనీన లక్షణాలను (universal features) విశ్లేషించి, సిద్ధాంతాలను (concepts and theory) రూపొందిస్తుంది. ఉదాహరణకు, కన్యాశుల్కం (bride-price) ఆచారం. దీని యొక్క వివిధ రూపాలను, ఆచారం పద్ధతులను విశ్వవ్యాప్తంగా అధ్యయనం చేసి, సమాజంలో స్త్రీ పాత్ర, అంతస్తు, స్త్రీకి, పునరుత్పత్తికి (reproduction), వంశానుక్రమం (descent) గల అనుబంధాన్ని, ఆర్థిక లావాదేవీల పాత్ర మొదగు విశ్వజనీన కారణాలను వివరిస్తారు.

BRAOU

1.4 సామాజిక మానవ శాస్త్రం - పరిధి

సామాజిక మానవశాస్త్ర అధ్యయనాలు చాలా కాలం, సుమారు రెండో ప్రపంచ యుద్ధకాలం వరకు ఆదిమ సమాజాలలోనే జరిగాయి. ఈ సమాజాల ప్రత్యేక లక్షణాలు పేర్కొనదగినవి - తక్కువ జనాభా, నియమిత భూభాగం, ఒకేభాష, సారూప్యత (homogenity), పరస్పర సంబంధ బాంధవ్యాలు (interrelationships) కలిగిన సామాజిక అంశాలు మొదలైనవి. ఈ నేపధ్యం వివిధ సామాజిక, సాంస్కృతిక అంశాల మధ్య గల అనుబంధం, సమన్వయం, నిశితంగా, సహేతుకంగా సమగ్రంగా అర్థం చేసు కోవడానికి వీలుపడింది. సైద్ధాంతిక పరంగా సమాజ-సాంస్కృతిక జీవనంపై సంపూర్ణ అవగాహన పట్టు సాధించడానికి వీలయింది.

రెండో ప్రపంచ యుద్ధానంతరం, సామాజిక మానవశాస్త్ర అధ్యయనాలు గ్రామీణ(rural) , నగర (urban) , పారిశ్రామిక (industrial) సమాజాలకు విస్తరించాయి. ఆదిమ సమాజాల అధ్యయనాలలో ఉపయోగించిన పద్ధతులు ఇక్కడ ఎంతో ఉపయోగపడ్డాయి.

మానవ సమాజానికి చెందిన ప్రతి సామాజిక - సాంస్కృతిక అంశం సామాజిక మానవశాస్త్ర పరిధిలోకి వస్తుంది. అన్ని అంశాలను సమగ్రంగా, ఆది నుండి వర్ధమాన కాలం వరకు, పరిణామ క్రమంలో అధ్యయనం చేయడమే సామాజిక మానవ శాస్త్రాల యొక్క ధ్యేయం. ఇది సమాజల - సంస్కృతుల ప్రత్యేకతలను (Uniqueness) వైవిధ్యాన్ని (Variation), విశ్వజనీన లక్షణాలను అధ్యయనం చేస్తుంది.

సమాజ నిర్మితి (social structure), సమాజ వ్యవస్థాపన (social organisation) అంటే, సమాజంలోని సమూహాలు (groups) ఏర్పాటులో మూల సూత్రాలు, సమూహాల సముదాయాల (community) మధ్య సంబంధాలు, వాటిలో సభ్యులుగా వ్యక్తుల మధ్య సంబంధాలు (interpersonal relationship) వ్యక్తుల పాత్రలు (roles),

అంతస్థు (status), కర్తవ్యాలు (duties), హక్కులు (rights), ప్రవర్తనా నియమాలు (normative behaviour), ఆచారాలు (customs), సాంప్రదాయాలు (traditions), విలువలు (values), మొదలగు విషయాలు ఈ శాస్త్ర పరిధిలోకే వస్తాయి. వివాహ, కుటుంబ, బంధుత్వ, ఆర్థిక, రాజకీయ, మత వ్యవస్థ మొదలగునవన్ని కూడా దీని పరిధిలోనివే.

అంతేకాక సామాజిక - సాంస్కృతిక జీవన ఆవిర్భావం పరిణామక్రమం, స్థానిక , స్థానికేతర ప్రభావాల పాత్ర, స్థిరత్వం (stability), మార్పుప్రక్రియ (process of change) అన్న విషయాలు కూడా ఈ శాస్త్రం అధ్యయనం చేస్తుంది. అంతరించిపోయిన, వ్రాతకు, పూర్వ సమాజాల అధ్యయనం మానవ శాస్త్రంలోని యింకో ముఖ్య విభాగం ప్రాక్ చరిత్ర తోడ్పడుతుంది.

పైనపేర్కొన్న ఆధారంగా సామాజిక మానవశాస్త్ర పరిధి చాలా విస్తృతమైనదని, ఇతర శాస్త్రాలతో పోలిస్తే, ఇది సమగ్ర, సంపూర్ణ శాస్త్రమని (wholistic discipline) , ప్రత్యేక ప్రతిపత్తి (distinct identity) కలిగి వున్న శాస్త్రమని చెప్పవచ్చు.

1.5 ఉపశాస్త్రాలు (Sub Disciplines)

ఈ శాస్త్రంలో ఎన్నో ఉపశాఖాలున్నాయి. ప్రతి ఉపశాస్త్రం (subdiscipline) ఏదో ఒక సామాజిక - సాంస్కృతిక అంశంపై తులనాత్మకంగా, ఇతర అంశాల నేపధ్యంలో అధ్యయనం చేస్తుంది. వాటిలో ముఖ్యమైన వాటి గూర్చి ఈ దిగువ వివరించడమైనది.

1.5.1 ఆర్థిక మానవ శాస్త్రం (Economic Anthropology)

సామాజంలోని ఉత్పత్తి విధానాలు, వనరులు, సాంకేతిక పరిజ్ఞానం, శ్రమ విభజన పద్ధతులు, ఆర్థికేతర విషయాలయిన గౌరపం, అభిమానం, అంతస్తు, బహుమతుల పరస్పర మార్పిడి మొదలగు విషయాలను సంస్కృతి నేపధ్యంలో అధ్యయనం చేస్తుంది. మలినోవిస్కి (Malinowski) అభిప్రాయం ప్రకారం సంస్కృతి, యితర సామాజిక సంస్థల ప్రభావం ఆర్థిక వ్యవస్థపై వుంటుంది. నగర , పారిశ్రామిక సమాజాల ఆర్థిక వ్యవస్థకు ఆదిమ సమాజాల ఆర్థిక వ్యవస్థకు మధ్య తేడావుంటుంది. వ్యక్తిగత సంబంధాలకు (Personal relations), ఆర్థికేతర అంశాలకు ఆదిమ సమాజాల్లో ప్రాధాన్యత యివ్వబడితే , లాభాపేక్షకు నగర, పారిశ్రామిక సమాజాలలో ప్రాధాన్యత యివ్వబడుతుంది. ఈ రెండు సమాజాల ఆర్థిక వ్యవస్థ అధ్యయన పద్ధతులను సబ్‌స్టాన్‌టివిస్ట్ (substantivist) , ఫార్మల్ (Formal) దృక్పథాలు అంటారు.

1.5.2 మానవమత శాస్త్రం (Anthropology of Religion)

మతం విశ్వజనీనం. ఆదిమ, ఆదిమేతర అన్ని సమాజాల్లోను యిది వుంటుంది. మతం ఆలంబనకు, మానవులోని భయాందోళనలు, నిత్యజీవితంలో ఎన్నో అగమ్యగోచరమైన విషయాలలో ఆసక్తి అని చెప్పవచ్చు. మతం, కట్టుబొట్టు, ఆచారాలు, నమ్మకాల ద్వారా వ్యక్తిగత, సమాజపర ప్రవర్తనను నియంత్రిస్తుంది. సామాజిక జీవనంలో దీని పాత్ర చాలా ముఖ్యమైనది.

మతానికి ఆలంబన, విశ్వాసం, నమ్మకాలు. టైలర్ (Tylor) అభిప్రాయం ప్రకారం మతం అంటే నిరాకార శక్తులలో నమ్మకం (spiritual beings). దీన్నే అతీంద్రియ శక్తులు (spiritual powers) అని కూడా అంటారు. ఇంద్రజాలం (magic) మతంలో భాగమే.

మానవమత శాస్త్రం, మత ఆవిర్భారం గురించి విపులంగా చర్చిస్తుంది. వీటిలో ముఖ్యమైనవి సర్వాత్మవాదము (Animism) జీవాత్మవాదం (animatism) ప్రకృతివాదం (naturism), టోటెము వాదము (Totemism), అంతేకాక మత ఆచారాకులను (religious functionaries) మతపర సంస్కారాలను (rituals) చర్చించడమేగాక, మతానికి యింద్రజాలానికి గల సంబంధాలను, తేడాలను, ఇంద్రజాల పద్ధతులను, నమ్మకాలను కూడ అధ్యయనం

BRAOU

చేస్తుంది. మత వ్యవస్థకు యితర వ్యవస్థలకు గల సంబంధం, పరస్పర ప్రభావాలు, వివిధ మతాలు మొదలగు విషయాలపై కూడా సమగ్రంగా, సోదాహరణంగా వివరిస్తుంది. ఫ్రేజర్ (Frazer) , దుర్ఖీమ్ (Darkheim), లెవిస్ట్రాస్ (Levistraus) మలినోవిస్కి, టైలర్ మానవ మతా శాస్త్రకారుల్లో పేర్కొనదగినవారు.

1.5.3 మనో విజ్ఞాన మానవ శాస్త్రం (Psychological Anthropology)

ఇది సామాజిక మానవ శాస్త్రంలో ప్రాచుర్యంపొందిన యింకో ఉపశాస్త్రం. ఈ శాస్త్రం వ్యక్తిత్వ (personality) రూపకల్పనలో సంస్కృతి పాత్ర గూర్చి అధ్యయనం చేస్తుంది. ప్రతివ్యక్తి ఆలోచనలు, దృక్పథాలు, ప్రవర్తన సంస్కృతి విలువల ఆధారంగానే వుంటాయి. సమాజంలో సభ్యులుగా 'సమాజీకరణ' (socialization) , 'సంస్కృతీకరణ' (enculturation) అనే రెండు అవినాభావ ప్రభావాలకు లోనవుతారు. ముఖ్యంగా పిల్లల పెంపక విధానాలలో (child rearing practices) యివి ప్రతిబింబిస్తాయి.

సమాజం మొత్తం మీద సాధారణంగా కనిపించే వ్యక్తిత్వాలు (basic personality), మానసిక లక్షణాలు, ఆందోళనలు, సమాజ విలువలు, ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ప్రవర్తన (deviant behaviour) దాని వెనుక గల వ్యక్తిగత, సామాజిక, సాంస్కృతిక కారణాలు ఈ ఉపశాస్త్రం పరిధిలోకి వస్తాయి. ఈ శాస్త్రంలోని భాగంగానే రెండో ప్రపంచ యుద్ధ కాలంలో జాతీలక్షణ (national character) అధ్యయనాలు జరిగాయి. వీటి ఆధారంగా ఆక్రమిత దేశాల విలువలు, ప్రవర్తనా పద్ధతులు అర్థం చేసుకొని విజేతలు పరిపాలన కొనసాగించడానికి వీలయింది. ఈ జాతీయ లక్షణ అధ్యయనాలు అసంపూర్ణమని, శాస్త్రీయమైనవి కావని విమర్శలు ఉన్నాయి. మార్గరెట్ మీడ్ (Margart mead) , రూత్ బెనెడిక్ట్ (Ruth Benedict) , అబ్రాహమ్ కార్డినర్ (Abraham kardiner), రాల్ఫ్ లింటన్ (Ralph linton) మొదలగు వారు ఉపశాస్త్ర పరిశోధనలలో ప్రముఖులు.

1.5.4 పర్యావరణ మానవశాస్త్రం (Ecological Anthropology)

పరిణామ క్రమ అధ్యయనాల్లో భాగంగా మొదలయిన ఈ ఉపశాస్త్రం కాలక్రమేణా విస్తృతమై ప్రత్యేక ఉనికిని పొందింది. ఈనాడు ప్రపంచమంతటా పర్యావరణ పరిస్థితులు, దుష్పలితాల మీద దృష్టి కేంద్రీకరించబడింది. పారిశ్రామీకరణ నవీనీకరణల (moderinization) నేపథ్యంలో, ఊహాతీతంగా పెరిగిన అవసరాలు(needs) , కొరికలు(desires / wants) , తీర్చుకోవడానికి, ప్రకృతి వనరులను విచక్షణారహితంగా, మానవజాతి ఉపయోగించిటం వల్ల ఎన్నో దుష్పరిణామాలు, దుష్పలితాలు కలిగాయి. జీవరాశిలో ముఖ్య భూమిక కలిగిన మానవుడు దానిలో ప్రధాన సూత్రధారుడు. దీనిని గుర్తించి ఈనాడు పర్యావరణ మానవ శాస్త్రంలో 'స్థిర అభివృద్ధి' (substainable development) అన్న అంశంపై ప్రాధాన్యత యివ్వబడుతుంది.

క్లుప్తంగా చెప్పాలంటే, 'పర్యావరణ మానవశాస్త్రము', మానవుడు మూల సూత్రధారిగా జీవరాశులకు, భౌతిక పరిసరాలకు మధ్య సంబంధ బాంధవ్యాలు, మానవునికి యితర జీవరాసులకు మధ్య సంబంధాన్ని సంస్కృతి నేపథ్యంలో అధ్యయనం చేస్తుంది.

సామాజిక పరమైన నివాసప్రాంత భౌతిక లక్షణాలకు, సామాజిక-సాంస్కృతికపర అంశాలైన ప్రవర్తనా పద్ధతులు, ఆహారపు అలవాట్లు, దుస్తులు, యిళ్ళు మొ॥ వాటికి శారీరక నిర్మాణానికి మధ్య సంబంధాలు కూడా అధ్యయనం చేస్తుంది. ఉదాహరణకు ఎత్తైన కొండ ప్రాంతాలలో నివసించే ప్రజలు శారీరక నిర్మాణం ఎత్తు, రూపం (shape & size) ఉపరితిత్తుల పరిమాణం మొదలగు అంశాలకు సామాజిక అంశాలకు మధ్య సంబంధమున్నదని ఈ శాస్త్ర అధ్యయనాల ద్వారా తేలింది.

అంతేకాక సంస్కృతి పరిణామ క్రమంలో భౌతిక పరిసరాల పాత్ర, పరివ్యాప్తి పాత్ర మొదలగు అంశాలను కూడా అధ్యయనం చేస్తుంది. వివిధ సామాజిక వ్యవస్థ రూప కల్పనలో వాటి పాత్రను చర్చిస్తుంది. గోర్డాన్ చైల్డ్ (Gordon childe), జూలియన్ స్టీవర్డ్ (Julian steward) , లెస్లివైట్ (leslie white) వేడా (Vayda) , రాపాపోర్ట్ (Rappaport) (Lee) హోర్డెస్టి (Hordesty) ఈ ఉపశాస్త్రాధ్యయనకారుల్లో పేర్కొనదగిన కొందరు ప్రముఖులు.

BRAOU

1.5.5 వైద్య మానవ శాస్త్రం (Medical Anthropology)

ఇటీవలి కాలంలో సామాజిక మానవ శాస్త్రంలో, అంతేగాక జైవిక మానవ శాస్త్రంలో కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఉపశాస్త్రం - సామాజిక వైద్య మానవ శాస్త్రం. ఎన్నో అనారోగ్యాలకూ కారణాలు శారీరక మైనవే గాక, మానసికమైనవని, పరిసరాలకు సంబంధించినవని గుర్తించి, సంస్కృతి నేపథ్యంలో వీటిని అధ్యయనం చేస్తుంది. చికిత్సా విధానాలలో మత - ఇంద్రజాలికపరమైన నమ్మకాలు, యితర సాంస్కృతిక పర అంశాల పాత్రను గూడ అధ్యయనం చేస్తుంది. ఉదాహరణకు కొన్ని సమాజాలలో పాడివుత్పత్తులు (dairy products) సమృద్ధిగా వున్నా కూడా స్థానిక ప్రజలు పాలు, యితర పాల వుత్పత్తులను వినియోగించరు. దీనికి కారణం సామాజిక మైనవి కాదని, జన్యు సంబంధమైన లాక్టోసువ్యతీరేకత (Lactose intolerance) వల్ల జరుగుతుందని నిర్ధారణ అయింది.

1.5.6 అనుప్రయుక్త, సామాజిక మానవశాస్త్రము (Applied Social Anthropology)

సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్ర విజ్ఞానాన్ని, సమాజ సంక్షేమానికి, అభివృద్ధికి, సమస్యా పరిష్కరణకు ఉపయోగించే శాస్త్రమే అనుప్రయుక్త సామాజిక మానవ శాస్త్రము. ఇది మానవజాతిపై సామాజిక మానవశాస్త్రం సాధించిన అవగాహన, పట్టును తిరిగి మానవ కళ్యాణానికే ఉపయోగించే శాస్త్రం. ఈ శాస్త్ర జ్ఞానాన్ని ఉపయోగించి అనుప్రయుక్త, సామాజిక మానవ శాస్త్ర వేత్తలు, ప్రభుత్వాలకు, సంస్థలకు, కార్యక్రమాల రూపకల్పనలో, అమలులో 'సలహాదారు' (advisor) పాత్ర వహిస్తారు.

1.5.7 కార్యవాద సామాజిక మానవ శాస్త్రం (Action Anthropology)

కొందరు సామాజిక మానవ శాస్త్ర వేత్తలు తాము నేరుగా సంక్షేమ, అభివృద్ధి, సమస్యా పరిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనాలని, తమ మనుగడకు ఆలంబనమైన సమాజాలకు సేవ చేయాలని తమ విజ్ఞానికి, శాస్త్రానికి విలువ, గుర్తింపు కల్పించాలని అభిప్రాయపడ్డారు. అవిధంగా కార్యాచరణులయ్యారు. వారిని కార్యవాద సామాజిక మానవశాస్త్ర వేత్తలంటారు.

విద్యా మానవ శాస్త్రం (Educational Anthropology), మానవ కళాశాస్త్రం (Anthropology of Art), నగర మానవ శాస్త్రం (Urban Anthropology), కాగ్నిటివ్ మానవ శాస్త్రం (Cognitive Anthropology), కమ్యూనికేషన్ మానవ శాస్త్రం (Communication Anthropology), వృద్ధాప్య మానవశాస్త్రం. (Anthropology of Aging) మొదలగు ఎన్నో ఇతర ఉపశాస్త్రాలు కూడా సామాజిక మానవ శాస్త్రంలో కలవు.

ఈ విధంగా మానవజాతికి చెందిన ప్రతి సామాజిక సాంస్కృతిక అంశాన్ని నిశిత, కూలంకష, సమగ్ర దృష్టితో అధ్యయనం చేయటం వలన సామాజిక మానవ శాస్త్రం యొక్క పరిధి విస్తృతమైనదేగాక ప్రత్యకమైనదని కూడా చెప్పవచ్చును. సామాజిక మానవశాస్త్రం యొక్క ప్రత్యేకత , విస్తృతమైన దాని పరిధివల్లనేగాక, కొన్ని ప్రత్యేక లక్షణాల వల్ల, అధ్యయన పద్ధతుల వల్ల గూడ ఒనగూడింది. వాటి గూర్చి దిగువ వివరించబడ్డమైనది.

1.6 సామాజిక మానవ శాస్త్రం : ముఖ్య లక్షణాలు, అధ్యయన పద్ధతులు

సామాజిక మానవశాస్త్ర లక్షణాల్లో ముఖ్యంగా పేర్కొనదగినవి - సంస్కృతి యొక్క మూల భూమిక (Culture asacentral concept), సంపూర్ణ, సమగ్ర అధ్యయనం (holism), క్షేత్ర అధ్యయనం (Field work) అంతేగాక, ప్రత్యక్ష పరిశీలన (empirism), సునిశిత వివరణాత్మక అధ్యయనము (Intensive detailed study), సహ భాగి పరిశీలన (Participant observation) క్షేత్ర అధ్యయనంలో భాగాలుగా వివరించబడ్డాయి.

తులనాత్మక విశ్లేషణ (comparative analysis), నరవర్గ చారిత్రక పద్ధతి (ethno historical method), విషయ పరిశీలనలో అంతర్, బాహ్య దృక్పథాలు (emic and etic perspectives) సోదాహరణ విషయ పరిశీలనా పద్ధతి (case - study method) సామాజిక మానవ శాస్త్ర, అధ్యయన పద్ధతుల్లో ముఖ్యమైనవి. ఈ లక్షణాలు, పద్ధతుల గూర్చి ఈ దిగువ వివరించబడింది.

BRAOU

1.6.1 సంస్కృతి

సమాజం, సంస్కృతి రెండు నాణేనికి బొమ్మ, బొరుసు వంటివి. సామాజిక మానవ శాస్త్ర అధ్యయనాలతో 'సంస్కృతి' ముఖ్య భూమిక వహిస్తుంది. అన్ని జీవ రాశుల్లో మానవ జాతి నొక్కటి సంస్కృతి కలిగి ఉంటుంది. సామాజిక జీవనంలో వ్యక్తిగత సామాజిక పర ప్రవర్తనను క్రమబద్ధీకరించస్తుంది, నియంత్రిస్తుంది. మానవ సంస్కృతి కాల క్రమేణా పరిసరాలకు అనుగుణంగా రూపొందుతుంది. హెర్స్కావిట్స్ (Herskovits) నిర్వచనం ప్రకారం "పరిసరాల నుండి మానవుడు సృష్టించుకొన్నదే సంస్కృతి. 1871లో టైలర్ చేసిన సంస్కృతి నిర్వచనం ఈనాటికి ఎంతో ప్రాచుర్యంలో వుంది. ఆయన నిర్వచనం ప్రకారం సంస్కృతి అంటే "విజ్ఞానం, నమ్మకాలు, విశ్వాసాలు, కళలు, నీతి నియమాలు, చట్టం, ఆచారాలు, అంతేకాకుండా సమాజ సభ్యుడిగా మానవుడు పెంపొందించుకున్న శక్తి సమార్థ్యాలు, అలవాట్లు మొదలగువాటి సంక్లిష్ట సమ్మేళనం".

సమాజ సభ్యుల ప్రవర్తనా పద్ధతులను సంస్కృతి మార్గదర్శి. సభ్యులందరు ఆచరించి, అవలింబించే జీవన విధానం. తరతరాలుగా వారసత్వంగా వచ్చేది. నిరంతర స్రవంతి. తరతరానికి ఆచరించే వ్యక్తులు మారినా సంస్కృతి స్థిరంగా కొనసాగుతోంది. వ్యక్తులు సంక్రమించిన సంస్కృతి అంశాలను ప్రతితరంలోను నేర్చుకొని ఆచరిస్తారు. సామాజీకరణ, సంస్కృతీకరణ ప్రక్రియల ద్వారా ముఖ్యంగా పిల్లల పెంపక విధానాల ద్వారా నేర్చుకోవడం జరుగుతుంది. మొత్తం మీద స్థిరత్వం కలిగివున్నా, సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా సంస్కృతిలో మార్పులు జరుగుతాయి. అయితే ఈ మార్పులు, మూల అంశాలలో (Core elements) చాలా తక్కువగా జరుగుతాయి. బాహ్య సంస్కృతి అంశాలలో అంటే రూపంగల, కళ్ళకు కనిపించే పనిముట్లు, ఆయుధాలు, యిళ్ళ నమూనాలు, దుస్తులు, ఆభరణాలు మొదలగు వానిలో మార్పు శీఘ్రగతిలో జరగడానికి ఆస్కారం ఎక్కువ. విలువలు, ఆలోచనలు, ఆశయాలు, నమ్మకాలు మొదలగు సాంస్కృతికాంశాలు కళ్ళకు కనిపించవు. ప్రవర్తన పద్ధతుల ద్వారా అర్థం చేసుకోవాలి. వాటిలో మార్పులు తక్కువ. చాల నెమ్మదిగా జరుగుతాయి. సంస్కృతీపర ప్రవర్తన నిర్దేశిత పద్ధతులో (patterns) జరుగుతుంది.

అందుకే సామాజిక మానవ శాస్త్ర వేత్తలు ప్రజా సమూహాల, సముదాయాల నిర్మితి, సమాజ వ్యవస్థాపనలోబాటు నిర్దేశిత ప్రవర్తనా పద్ధతులు, ఆచారాలు, నమ్మకాలు మొదలగు వాటిలో నిబిడీకృతమయిన సంస్కృతీపర అంశాల నేపథ్యంలో అధ్యయనం చేస్తారు. మొత్తం మీద జీవనవిధానానికి, ప్రవర్తనా పద్ధతులకు దిక్సూచి వంటిది సంస్కృతి.

BRAOU

1.6.2 సంపూర్ణ, సమగ్ర అధ్యయనం (Holism)

సమాజం ఒక వ్యవస్థ. ఇది ఎన్నో అంశాల, భాగాల సమ్మేళనం. ప్రతిభాగం కూడా ఏదో ఒక సామాజిక అవసరాన్ని తీర్చడానికి ఉద్దేశించబడింది. ఇవి దేనికవి విడిగా, ప్రత్యేకంగా మనుగడ కొనసాగించలేవు.

అందుకే సమాజమన్నది సంక్లిష్ట విషయ సమ్మేళనమని, ప్రతి సామాజిక అంశం కూడా యితర అంశాలలో ముడివడివున్నదని, ఏ ఒక్క సామాజిక అంశం అవగాహన చేసుకోవాలన్నా, మిగత అంశాల, సంస్కృతి నేపథ్యంలో అర్థం చేసుకోవాలని, ఒక అంశంలో జరిగిన మార్పుల ప్రభావం మిగతా అంశాల మీద కూడా వుంటుందని సామాజిక మానవ శాస్త్రాల అభిప్రాయం. ఉదాహరణకు, వివాహ వ్యవస్థను తీసుకుందాం. దీని యొక్క ముఖ్యోద్దేశం స్త్రీ, పురుషుల మధ్య లైంగిక సంబంధాలను క్రమీకరించి, తద్వారా పుట్టిన పిల్లలకు సమాజం ఆమోదం కల్పించడం. సమాజ ఆమోదంతో పిల్లలకు సామాజిక అంతస్థు, గుర్తింపు కలిగి, ఆస్థి వారసత్వపు తదితర హక్కులు, బాధ్యతలు లభిస్తాయి. వివాహ బంధం ఏక బంధువుల మధ్య వుండచ్చో, వుండకూడదో అన్న అంశం బంధు వ్యవస్థకు సంబంధించినది. వివాహ ముహూర్తం, సంస్కారాల తతంగం యివన్ని మత వ్యవస్థకు సంబంధించినవి. కన్యాశుల్కం, కట్నం, సారె మొదలగు ఆచారాలు ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. వివాహం యిద్దరు వ్యక్తుల మధ్య సంబంధం మాత్రమే కాదు. రెండు కుటుంబాల మధ్య బంధం. అంటే సామాజిక సంబంధాలకు సంబంధించినది. ఈ విధంగా వివాహ వ్యవస్థ యితర వ్యవస్థలతో ముడిపడి వుంటుంది.

వివాహ వ్యవస్థలోకాని దాని అనుబంధ వ్యవస్థల్లో కాని మార్పులు జరిగితే వాటి ప్రభావం యితర వ్యవస్థల అన్నింటి మీద వుంటుంది. స్త్రీల సంఖ్య తగ్గినా, వారి సామాజిక - ఆర్థిక స్థితి మెరుగుపడినా దాని ప్రభావం

వివాహ నియమ నిబంధనల మీద ఆర్థిక లావాదేవీల మీద పడవచ్చు. కులాంతర, మతాంతర వివాహాలు జరిగితే వాటి ప్రభావం పిల్లలకు లభించే సామాజిక ఆమోదం విషయంలోను, కట్టు కానుకలలో, సామాజిక సంబంధాలలో మత సంస్కారాల మీద ఉంటుంది. అలాగే సమజాంలో జరిగే మార్పుల ప్రభావం సామాజిక నియంత్రణ పద్ధతులపై, మత వ్యవస్థపై, చట్ట వ్యవస్థ, రాజకీయ వ్యవస్థపై వుంటుంది. అందుకే సహజ జీవన విధానాన్ని అర్థంచేసుకోవాలంటే, పరిపూర్ణ, సమగ్ర దృక్పథం అవసరమని సామాజిక మానవ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ దృక్పథంతో వారు సాగించిన అధ్యయనాలు సామాజిక మానవ శాస్త్రానికి ప్రత్యేక ఉనికిని, ప్రతిపత్తిని (status) కలిగించాయి. వారు రూపొందించి, అవలంబించిన 'సహభావ పరిశీలనా పద్ధతి" , వివరణాత్మకమైన, నిశితమైన, గుణాత్మకమైన (Qualitative), విపులమైన, సమగ్రమైన సమాచారాన్ని, అనుభవపూర్వకంగా సేకరించడానికి తోడ్పడింది.

ఒక ప్రజల జీవన విధానాన్ని వర్ణిస్తున్నపుడు, సామాజిక మానవశాస్త్రం, అ ప్రాంత చరిత్ర, నైసర్గిక, భౌగోళిక పరిస్థితులు, భాష, సమాజ నిర్మితి, వ్యవస్థాపన, రాజకీయ, ఆర్థిక, మతమొదలగు వ్యవస్థలు, కళలు, ఆహారపు అలవాట్లు, విలువలు , ఆచారాలు, కట్టుబాట్లు మొదలగు వాని మధ్యగల సంబంధ బాంధవ్యాలను సోదాహరణంగా వివరిస్తుంది. అంతేగాక, కాలగతిలో జరిగిన మార్పుల ప్రక్రియను విశ్లేషిస్తుంది. సంపూర్ణ, సమగ్ర అధ్యయనం ద్వారానే యిది వీలపుతుంది.

1.6.3 క్షేత్ర అధ్యయనం (Field - Work)

సామాజిక మానవ శాస్త్ర వేత్తలకు, మానవ సమాజాలే అధ్యయన క్షేత్రాలు. వారి ప్రయోగశాలలు. క్షేత్ర అధ్యయనం ద్వారా సమాజ జీవన విధానం గూర్చి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారు.

సహభాగి పరిశీలన (Participant Observations)

ఈ సమాచార సేకరణలో వారు అవలంబించే ప్రత్యేక పద్ధతి 'సహభాగి పరిశీలన'. ఈ పద్ధతి ద్వారా సామాజిక మానవ శాస్త్రవేత్తలు తాము అధ్యయనం చేసే సమాజాలలో ప్రజలతో ముఖాముఖి పరిచయాలు, సత్సంబంధాలు (rapport) ఏర్పరచుకొని, వారిలో ఒకరిగా కలసిపోయి, దీర్ఘకాలం క్షేత్ర అధ్యయనంలో గడుపుతారు. విషయ శోధన చేస్తారు. తద్వారా నిశిత పరిశీలనకు (critical observations) సునిశిత వివరణాత్మక, ప్రత్యక్ష పరిశీలన (empiricism) అధ్యయానికి, సమాచార సేకరణకు వీలవుతుంది. ప్రతి విషయాన్ని తరచి తరచి సంతృప్తికరంగా పరిశీలించడానికి, సాధారణంగా సమాజ సభ్యులు బయటి వారికి తెలపడానికి యిష్టపడని రహస్య సమాచారం (ఉదా : విశ్వాసాలు, మత, ఇంద్రజాల పద్ధతులు మొ॥వి) రాబట్టడానికి వీలవుతుంది.

ఈ పద్ధతికి మూలపురుషుడు మలినొవిస్కి. తొలిసారిగా ట్రోబ్రియాడ్ ద్వీప ప్రజల జీవన విధాన అధ్యయనంలో ఈ పద్ధతి ఉపయోగించాడు. ఇది వరకు పేర్కొన్న ఆదిమ సమాజాల ప్రత్యేక లక్షణాలు. ఈ పద్ధతి అమలులో దోహద పడ్డాయి.

అయితే సహాభాగి పద్ధతి ఉపయుక్తంగా ఆచరించాలంటే సామాజిక మానవ శాస్త్రవేత్తలు క్షేత్ర అధ్యయన పద్ధతులన్నింటిలో నిష్ణాతులయివుండాలి. ఎక్కువ సమయం కేటాయించగలగాలి., స్థానిక భాషల్లో పరిజ్ఞానం అలవరచుకోవాలి. స్వవర్గ వాదమునకు (ethnocentricisom) లోగాకూడాదు. సదుపాయాలు (facilities) తక్కువున్నా క్షేత్రాల్లో యిమడ గలగాలి, శాస్త్రీయ దృక్పథం (scientific temperment) కలిగి వుండాలి, తాదాత్మ్యత (involvement) వుండాలి.

ఈ గుణగణాలు వున్న శాస్త్రవేత్త సహభాగ పద్ధతి ద్వారా సేకరించిన సమాచారం విపరణాత్మకంగా, సోదాహరణంగా, సంపూర్ణంగా వుంటుంది. సామాజిక మానవ శాస్త్ర వేత్తలు, తరువాత కాలంలో తాము అధ్యయనం చేసిన పారిశ్రామిక , నగర, పాశ్చాత్యే తర సమాజాల్లో కూడా ఈ పద్ధతిని కొద్దిపాటి మార్పులు, చేర్పులతో అవలంబించారు. ఈనాడు ప్రభుత్వాలు, అభివృద్ధి సంస్థలు ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు (Voluntary organisations) సామాజిక మానవ శాస్త్రవేత్తల అధ్యయనాలకు, విశ్లేషణకు ప్రాధాన్యమిస్తున్నారు. కారణం, సహాభాగి పద్ధతి ద్వారా వారు సేకరించిన, వివరణాత్మక, సమగ్రవిలువైన సమాచారానికి గుర్తింపు.

BRAOU

1.7 అధ్యయన పద్ధతులు

1.7.1 తులనాత్మక విశ్లేషణ

సామాజిక మానవ శాస్త్ర సిద్ధాంతాల రూపకల్పనకు ఇది మూలాధారం. దీనిని భౌతిక శాస్త్రవేత్తలు జరిపే ప్రయోగాలతో పోల్చవచ్చు. ఈ పద్ధతి ద్వారా సామాజిక మానవ శాస్త్రవేత్తలు, తాము వివిధ సమాజాలు, సంస్కృతుల గూర్చి సేకరించిన విషయాలను పోల్చి వాటిమధ్య గల తేడాలను, సారూప్యతలను విశ్లేషిస్తారు. అంతర్లీనమైన మూల సూత్రాలను, సామాజిక ప్రక్రియలను గుర్తిస్తారు. తద్వారా విశ్వజనీనమైన సిద్ధాంతాలను రూపొందిస్తారు. ఉదా: వివిధ సమాజాల్లో వివాహ వ్యవస్థ లక్షణాలు, రూపాలు, ఆచారాలు మొ॥ విషయాల మీద అధ్యయానలను విశ్లేషించి, వివాహ వ్యవస్థ యొక్క సార్వజనీన లక్షణాలు, పరిణామక్రమం ఆధారంగా సిద్ధాంతీకరించవచ్చు. మోర్గాన్ (Morgan) అభిప్రాయం ప్రకారం, వివాహ వ్యవస్థలో మొదటి దశ లైంగిక స్వైరత (sexual promiscuity) తరువాత దశ కొంతమంది పురుషులు, కొంతమంది స్త్రీలను వివాహం చేసుకోవడం (group marriage), అదే క్రమంలో తరవాతి దశలు బహువివాహాలు (Polygamous marriages) - బహు భర్తృత్వం (Ployandry), బహు భార్యాత్వం (Polygyny) ఏకసంగి వివాహాలు (monogamous marriages). ఈ సిద్ధాంతీకరణ తులనాత్మక పద్ధతి ద్వారా రూపొందించబడింది.

ఇంకో ఉదాహరణ తీసుకొందాం. పిల్లలు తల్లిపాలు త్రాగే అలవాటు మాన్పించడం వివిధ సమాజల్లో ఏ వయస్సులో జరుగుతుంది. ఈ అలవాటు మానే వయస్సుకు, వారు పెద్దయిన తరువాత వారి మనస్తత్వాలకు ఏమైనా సంబంధముంటుందా అన్న అంశంపై 37 సమాజాల్లో పరిశోధన జరిగింది. ఈ పరిశోధనల ప్రకారం, 35 సమాజాల్లో ఈ అలవాటు 12 నెలలు - 6 సంవత్సరాల వయస్సు జరుగుతుందని, రెండు సమాజాల్లో 12 నెలలలోనే జరుగుతుందని తేలింది. అంతేకాక పాలు మాన్పించే అలవాటు ఎంత ఆలస్యంగా జరిగితే, అంత తక్కువ మానసిక సమస్యలు ఉంటాయని కూడా తేలింది. తులనాత్మక అధ్యయనం పద్ధతి ద్వారా ఈ అలవాటు యొక్క సాధారణ స్థితి, పరిణామాలు అర్థమవ్వడమేకాకుండా విశ్వజనీన సిద్ధాంతాలు రూపొందించడానికి దోహదపడింది.

పాశ్చాత్యేతర, పారిశ్రామిక, నగర సమాజాల ఆవిర్భావం, పరిణామ క్రమం, అంతర్లీన ప్రక్రియలను అర్థం చేసుకోవడం కూడా తులనాత్మక పద్ధతి ద్వారా వీలు పడుతుంది. మానవ జాతి సుమారు 5 మిలియన్ సంవత్సరాల క్రితం ఆవిర్భవించిందని, మానవ జాతి ఎక్కువ కాలం ఆహార సంగ్రాహక - వేట పద్ధతి ద్వారానే జీవించిందని, ఆహార ఉత్పత్తి విధానం - వ్యవసాయం, పశుపోషణ గత 10-12 వేల సంవత్సరాల క్రితం మాత్రమే మొదలయిందని, దాని వెనుక పశువులు, మొక్కలు మచ్చిక చేసుకోవడం (Domestication of animals & plants) అనే ప్రక్రియ మూల కారణమని, పారిశ్రామిక సమాజాలు సుమారు 200 సంవత్సరాల క్రితం ఆవిర్భవించినవని. ప్రస్తుతం విజ్ఞాన, సమాచార దశలో వున్నారని తులనాత్మక విశ్లేషణ ద్వారా తెలియచ్చింది. తులనాత్మక విశ్లేషణ పద్ధతి మానవ శాస్త్ర అభివృద్ధిలో ఎంతో గణనీయమైన పాత్ర వహించింది.

1.7.2 నరవర్గ చారిత్రక పద్ధతి (Ethnohistorical Method)

నరవర్గ చారిత్రక పద్ధతి, జీవన విధానాల మీద క్రోడీకరించబడిన వ్రాత పూర్వక సమాచరం ఆధారంగా జరుగుతుంది. యాత్రికులు (travellers), వ్యాపారులు (traders), అధికారులు (administrators), మత ప్రచారకులు (missionaries) తమ తమ ప్రత్యేక అవసారల నిమిత్తం పొందుపరచిన ప్రజా జీవన విధానాల సమాచారం, అంతేగాక ప్రభుత్వ పత్రాలు (Government records) అధారంగా నరవర్గ చారిత్రక పద్ధతి, సామాజిక - సాంస్కృతిక మార్పు ప్రక్రియను పరిణామ క్రమ నేపధ్యంలో అధ్యయనం చేస్తుంది. ఇతరులు, అంటే సామాజిక శాస్త్రవేత్తలు కాని వారు కూడా సేకరించిన సమాచార ఆధారంగా అధ్యయనం జరుగుతుంది.. నరవర్గ వర్ణనా శాస్త్రజ్ఞులు తాము స్వయంగా పరిశీలించిన సమాచారం మీద ఆధారపడిన అధ్యయనాలు కొనసాగిస్తే, నరవర్గ చరిత్ర కారులు ఇతరులు సేకరించిన సమాచారం మీద ఆధారపడతారు.

B RAO U

1.7.3 గతిదీర్ఘ - చారిత్రక దృక్పథ అధ్యయనం (Diarchronic & Synchronic Studies)

సామాజిక మానవ శాస్త్రవేత్తలు మార్పు ప్రక్రియను అర్థం చేసుకోవడానికి అవలింబించే యింకో పద్ధతిని గతి దీర్ఘ అధ్యయనాలు (diachronic studies) అంటారు. ఇవి కాలగతిని (temporal aspect) పరిగణనలోకి తీసుకుంటాయి. వీటిని చారిత్రక, పరిణామక్రమ, క్రియశీలగతి అధ్యయనాలు అని కూడా అంటారు. ఈ అధ్యయన పద్ధతి ద్వారా మార్పు ప్రక్రియను అర్థం చేసుకోవడానికి వీలుంటుంది. ఈ పద్ధతిలో ఏదో వొక సామాజిక - సాంస్కృతిక అంశాన్ని, లేదా ప్రక్రియను (process) లేదా సిద్ధాంతిక చర్చను కాలగతిలో రెండు వివిధ సమయాల్లో ఏవిధంగా వుందో పరిశీలించి, తద్వారా మార్పు ప్రక్రియను విశ్లేషిస్తారు.

కాలగతిని పరిగణనలోకి తీసుకోకుండా, ఏదో ఒక నిర్దిష్ట సమయానికి చెందిన అధ్యయనాలు, విశ్లేషణలు, సైద్ధాంతిక చర్చలను చారిత్రక దృక్పథం అధ్యయనం (synchronic study) అంటారు.

1.7.4 అంతర, బాహ్య పరిశీలనా దృక్పథాలు (Emic & Etic Perspective)

సామాజిక, సాంస్కృతిక అంశాలు అధ్యయనం చేసేటప్పుడు బయటి పరిశీలకులైన (outside observers) శాస్త్రవేత్తల అవగాహనకు, ఆసమాజం, సంస్కృతిలో పాత్రధారులైన స్థానికుల (natives/insiders) అవగాహనకు మధ్య తేడా వుండవచ్చునని, సాధారణంగా వుంటుందని గుర్తించబడింది. ఎందుకంటే భిన్న సంస్కృతికి చెందిన బయటి పరిశీలకులపై వారి సొంత సంస్కృతుల ప్రభావం నిబిడీకృతంగా వుండి, వారి పరిశీలన, అవగాహనలపై ప్రభావం చూపుతుంది. వాటిని అంతర్ (emic) బాహ్య (etic) దృక్పథాలు అని వర్గీకరించారు. భాషా శాస్త్రవేత్త అయిన కిన్నెత్ పైక్ (kenneth pike) ఈ వర్గీకరణకు మూలపురుషుడు.

ఈ తేడాను గుర్తించి ఫ్రాజ్ బోయాస్ (Franz Boas) అను ప్రఖ్యాత అమెరికన్ సరివ్యాప్తవాదానికి చెందిన సామాజిక మానవ శాస్త్రవేత్త, క్షేత్ర అధ్యయనంలో సమాజ సేకరణకు స్థానిక యువకులకు క్షేత్ర అధ్యయన పద్ధతుల్లో, తర్ఫీదు (training) యిచ్చి వినియోగించాడు.

పర్యావరణ మానవ శాస్త్ర అధ్యయనాల్లో భౌతిక పరిసరాల, జీవరాశుల వర్గీకరణలో, స్థానికుల దృక్పథకాలకు లేదా వర్గీకరణకు (native classification) ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడుచున్నది. ఉదాహరణకు ఒక మొక్క, చెట్టు ఉపయోగాలపై బయటి పరిశీలకులకు నిరూపయోగమైనదిగా కనిపించవచ్చు. ఎందుకంటే అతని సమాజంలో అవి నిరుపయోగమైనవి గనుక. అదే మొక్క, చెట్టు స్థానికుల అవగాహనలో మతపరమైన, వైద్య పరమైన తదితర ఉపయోగాలుండవచ్చు. తదనుగుణంగా సేకరించిన సమాచారంలో గుణాత్మకమైన (quality) ఎక్కువగా ఉండి, విలువను పెంచుతుంది

ఈ వర్గీకరణ ఆధారంగా, అధ్యయన పద్ధతి ఉపయోగించి కొత్త సాంకేతిక పదాలు (technical terms) సామాజిక మానవ శాస్త్రంలో వాడుకలోకి వచ్చాయి. నవీన నరవర్గ శాస్త్రము (ethno science). నవీన నరవర్గ వర్ణనాశాస్త్రం ఈ (new ethnography) కోవకే చెందుతాయి.

1.7.5 సోదాహరణ విషయ పరిశీలనా పద్ధతి (Case study method)

క్షేత్ర అధ్యయనంలో ఏదైనా అంశంపై సేకరించిన సమాచారానికి అనుబంధంగా, ఆ అంశం రూపురేఖలపైన, యితర వివరాలపైన గాని, లేక ఆచరించిన వారి వ్యక్తిగత వివరాలు, ప్రవర్తన, దృక్పథాలు మొదలగు సంపూర్ణ వివరాలు క్రమపద్ధతిలో పొందుపరచే పద్ధతిని సోదాహరణ విషయ పరిశీలనా పద్ధతి అంటారు. ఈ పద్ధతి ద్వారా అధ్యయన అంశం గుణాత్మకంగా , సమగ్రంగా, సోదాహరణంగా అర్థం చేసుకోవడానికి వీలుపడుతుంది. తద్వారా, సేకరించిన సమాచారం యొక్క విలువ (value) పెరుగుతుంది.

ఉదాహరణకు మత వ్యవస్థకు ఆధారభూతమైన నమ్మకాలు (beliefs) గూర్చి చర్చించేటపుడు, ఆ నమ్మకాల ఆధారంగా జరిగే సంఘటనలను, ఆచరించిన వారిలో ఏదోవొకరి వ్యక్తిగత వివరాలను, అంతస్తు, కుటుంబ వివరాలు, మానసిక ఆందోళనలు, అవసరాలు, కోరికలు, పుట్టుపూర్వోత్తరాలు మొదలగు విషయాల గూర్చి సమగ్రంగా

BRAOU

ఈ పద్ధతి ద్వారా వివరించబడతాయి. సామాజిక మానవ శాస్త్రవేత్తలు తమ అధ్యయనాల్లో పై పద్ధతులను విరివిగా ఉపయోగిస్తారు.

1.8 సామాజిక మానవ శాస్త్రం : ఉపయోగాలు

విస్తృత పరిధి, ప్రత్యేక లక్షణాలు, అధ్యయన పద్ధతులుగల సామాజిక మానవ శాస్త్ర అధ్యయనం ద్వారా మానవ జాతి లోని వైవిధ్యపూరితమైన జీవన విధానాలు, పరిణామ క్రమం, విశ్వజనీన లక్షణాలు విశదమవుతాయని ఇంతకు ముందు చెప్పుకున్నాము. తద్వారా వ్యక్తిగతంగాను, సమాజపరంగాను ఎన్నో ఉపయోగాలున్నాయని బుజువుఅయింది. ముఖ్యంగా సామాజిక మానవ శాస్త్రవేత్తలు రూపొందించిన సాంస్కృతిక సాపేక్షతావాదం (cultural relativism), 'స్వవర్గవాదం' (ethnocentricism) జాతులమధ్య, సమాజాల మధ్య సామరస్యతకు (social harmony) తోడ్పడింది. అనుప్రయుక్త మానవశాస్త్రం (Applied anthropology) సమాజ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో, అమలులో గణనీయమైన పాత్ర వహిస్తున్నది.

1.8.1 సాపేక్షతా వాదం

వైవిధ్య పూరిత మానవ జాతిలోని తేడాలు, ప్రత్యేక ఆచారాలు, అలవాట్లు, విలువలు, ఆలోచనలు, దృక్పథాలు, స్థానిక అవసరాలకు, పరిస్థితులకు అనుగుణంగా ఏర్పడినవని, దేనికవే ప్రత్యేకమైనవని, ఎక్కువ తక్కువలు లేవని సమగ్ర, తులనాత్మక సామాజిక మానవశాస్త్ర అధ్యయనాల వల్ల అవగాహన ఏర్పడుతుంది. ఈ భావననే సాపేక్షతావాదం అంటారు.

ఈ భావన ద్వారా మానవ సమాజల మధ్య వైరుధ్యాలు, కక్షలు, కార్పణ్యాలు, గొప్ప - తక్కువ తారతమ్యాలు, హస్యదృష్టితో ఏర్పడిన మానవ కల్పితాలే అని అర్థమవుతుంది. తద్వారా మానవజాతి హితానికి, సంక్షేమానికి దోహదపడుతుంది.

1.8.2 స్వవర్గ వాదం

పై వాదానికి విరుద్ధంగా తమ సంస్కృతే గొప్పది అన్న భావనము స్వవర్గ వాదం అంటారు. ఇతర సంస్కృతులను తమ సంస్కృతితో బేరీజు వేసి, తేడాలుంటే తక్కువగా చూడడం జరుగుతుంది.

ఉదాహరణకు ఏకపత్నీ ఆచారం కలవారు, బహు భార్యత్వ ఆచారం గల సంస్కృతిని చూస్తే స్వవర్గవాదం నమ్మేవారికి తక్కువ చూపు కలుగవచ్చు. తులనాత్మక సంస్కృతీవాదంలో అవగాహన వున్నవారికి, ఏకపత్ని లేక బహుభార్య తత్వం అనేది స్థానిక పరిస్థితులకు ఆర్థిక, తదితర అవసారలకు, స్త్రీ, పురుష నిష్పత్తిలో తేడాలను, మత విశ్వాసాలకు అనుగుణంగా ఏర్పరచుకొన్న ఆచారాలే అన్న అవగాహన వుంటుంది.

అలాగే మాంసాహారుల్లో వివిధ రకాలువుంటారు. స్వవర్గ వాదానికి గురి అవుతే శాఖాహారులకు, మాంసాహారులు! మేకమాంసం తినేవారికి, పంది మాంసం తినేవారు అనాగరికులుగా కనిపించవచ్చు. సాపేక్షతా వాదం అవగాహన వున్నవారికి, పందిమాంసం తినేవారు వారి వాతావరణ పరిస్థితులు, ఆవాసం (habitat), శారీరక శక్తి అవసరాలు, మతనమ్మకాలు, విలువలు, పంది జాతి లభ్యత మొదలగు అంశాలకు అనుగుణంగా ఈ ఆహారపు అలవాటు ఏర్పరచుకొని వుండవచ్చునని విశదమవుతుంది.

ప్రపంచ చరిత్ర పుటలు తిరగవేస్తే, జాతుల మధ్య అవేశకావేషాలతో కూడిన ఎన్నో విభేధాలు, సంఘటనలు, యుద్ధాలు, స్వవర్గవాదం వల్ల జరిగినవని తేటతెల్లమవుతుంది. ఈ రెండు వాదాల రూపకర్తలుగా, వాటి ప్రాచుర్యానికి అవగాహనకు దోహదకర్తలుగా సామాజిక మానవ శాస్త్రవేత్తలు మానవ జాతికి ఎంతో ఉపయుక్తమైన సేవ చేసారని చెప్పవచ్చు.

BRAOU

1.8.3 సామాజిక - సాంస్కృతిక మార్పు: అనుకూల సర్దుబాటు
(Socio - Cultural Change and Adaptation)

ఈ శాస్త్ర అధ్యయనం వలన మార్పు అనేది సహజమని, నిరంతరమైనదని, కష్టతరమైన, నెమ్మదిగా జరిగే ప్రక్రియ అని విశదమవుతుంది. తదనుగుణంగా అవసరమైన అనుకూల సర్దుబాట్లు చేసుకొని, మానసిక, సామాజిక ప్రభావాల్ని ఎదుర్కొనడానికి వీలవుతుంది.

ఉదాహరణకు, తరాల మధ్య అంతరాలు సామాన్యమని, కాలమాన పరిస్థితులకు అనుగుణంగా వాటి ప్రక్రియతో తేడాలుంటాయని, సామాజిక మానవ శాస్త్ర, వైవిధ్య, అనుభవైక సమాచార సేకరణ ద్వారా తెలుస్తుంది. తద్వారా వయసు మళ్ళిన వారు మార్పు ప్రభావాలకు తట్టుకొనే శక్తి యుక్తులను, సర్దుబాట్లను అలవరచుకొని, శారీరక, మానసిక ఆందోళనల నుండి పరిరక్షించుకొని జీవితాన్ని సుఖమయం చేసుకోవడానికి వీలుంటుంది. అంతేకాక వయస్సు మళ్ళిన వారి జనాభా శాతంలో అభివృద్ధి లేదా తిరోగతి, తదితర మార్పుల అధ్యయన ఆధారంగా, సామాజికపరంగా అవసరమైన ఏర్పాట్లను, విధానాలను (policies) రూపొందించుకోవడానికి అస్కారం కలుగుతుంది.

పై చర్చ ద్వారా సామాజిక మానవశాస్త్ర అధ్యయనం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని తెలుస్తుంది. ఈ శాస్త్ర అధ్యయనం, వ్యక్తిగతంగా మనో వికాసానికి, విశాల దృష్టి అలవరచుకోవడానికి తోడ్పడుతుంది. వ్యక్తిగత సర్దుబాట్లకు, సమాజ కళ్యాణానికి ఉపయోగపడుతుంది.

1.9 సారాంశం

మానవ జాతికి చెందిన ప్రతి ఒక్క సామాజిక - సాంస్కృతిక అంశాన్ని సామాజిక మానవ శాస్త్రం అధ్యయనం చేస్తుంది. ఈ శాస్త్ర అధ్యయనం నరవర్గ వర్ణనాశాస్త్రం, నరవర్గశాస్త్రం ఆధార భూతంగా జరుగుతుంది. సామాజిక మానవ శాస్త్రం యొక్క పరిధి విస్తృతమైనది. ఎన్నో ఉపశాఖల ద్వారా ప్రతి సామాజిక - సాంస్కృతిక అంశాన్ని, వ్యవస్థా దృక్పథంలో అధ్యయనం చేస్తుంది. సంస్కృతి నేపథ్యంలో అధ్యయనం జరుగుతుంది. తులనాత్మక విశ్లేషణ, సంపూర్ణ సమగ్ర అధ్యయనం, క్షేత్ర అధ్యయనం ప్రత్యేక లక్షణాలు, సూక్ష్మ స్థాయి, ప్రత్యక్ష, సహభాగి పరిశీలనల ద్వారా గుణాత్మక సమాచార సేకరణ వీలవుతుంది నరవర్గ చారిత్రక పద్ధతి, గతి దీర్ఘ, చారిత్రిక దృక్పథం, అంతర్ బాహ్య పరిశీలనా దృక్పథం మొదలగు ప్రత్యేక పద్ధతులు గూడ గుణాత్మక సమాచార సేకరణకు తోడ్పటమే గాకుండా, పరిణామ క్రమం, మార్పు ప్రక్రియల అవగాహనకు తోడ్పడతాయి. సామాజిక మానవ శాస్త్ర అధ్యయనం, వ్యక్తిగత మనో వికాసానికి, సంయమనానికి, సమాజ కళ్యాణానికి తోడ్పడుతుంది.

1.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమాధానములిమ్ము.

1. సామాజిక మానవ శాస్త్ర పరిధిని వివరింపుము.
2. సహభాగి పరిశీలనా పద్ధతి ముఖ్య లక్షణములను తెలిపి, గుణాత్మక సమాచార సేకరణలో దాని ఉపయోగములను తెలుపుము.
3. సామాజిక మానవ శాస్త్ర పద్ధతుల గూర్చి తెలుపుము.

II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. నరవర్గ చారిత్రక పద్ధతి.
2. సామాజిక మానవ శాస్త్ర అధ్యయనం వలన ఒనగూడే ప్రయోజనములను తెలుపుము.
3. నరవర్గ శాస్త్రము

BRAOU

1.11 చదవవలసిన పుస్తకాలు

1. Beattie, John 1999 : Other Cultures : Aims, Method, and Scope of Social Anthropology, Delhi : Replika Press Ltd.,
2. Brown, Rad Cliffe 1952 : Structure and Function in Primitive Society, London, Cohen and West Ltd.,
3. Beteille, Andre 1974 : Six Eassays in Comparative Sociology, Delhi : Oxford University Press
4. Ember, Carol R et al., 2002 : Anthropology, Delhi : Pearson Education (Singapore) Pvt. Ltd.,
5. Firth, Raymond 1964 : Elements of Social Organisation, Boston : Beacon Press
6. Hoebel, E.A. 1949 : Man in the primitive World, New York : Mc Graw Hill Book Complany
7. Herskovits, Melville J., 1994 : Cultural Anthropology, New Delhi : Oxford & IBH Publishing Co.,
8. Keesing, Roger M and Kessing Felix M., 1952 : Cultural Anthropology, New York : Rinehart & Company.
9. Lowie, R.H. 1966 : Social Organisation, London : Routledge & Kegan Paul Ltd.,
10. Malinowski, Bronislow 1944 : A Scientific Theory of Culture, Chapel Hill : University of North Carolina Press
11. Majumdar, D.N. and T.N. Madan 1970 : An Introduction to Social Anthropology, Bombay : Asia Publishing House
12. Swartz Marc J and David K. Jordan 1976 : Anthropology : Perspectives on Humanity, New York : John Wiley & Sons Inc.
13. Vivelo , Robert Frank 1978 : Cultural Anthropology Handbook : An Introduction , New York, Mc Graw Hill Book Company.

BOOKS IN TELUGU

1. Mudiraj, G.N.R. (ed.) 1995 : Saamajika Maanava Saastrumu : Parichayamu, Hyderabad : Telugu Academi
2. Suryanarayana, M., (ed) 1998 : Saamajika Maanava Sastram : Praadhamika Sutralu, Hyderabad : Telugu Akademi
3. Muniratnam Reddy, A (ed) 1991 : Saamajika Manava Saastramu, Hyderabad : A.P. Open University.

BRAOU

115029
Acc. No.
Class No.
Dr. BRAOU LIBRARY

భాగం-2 : సామాజిక మానవశాస్త్రం - ఇతర శాస్త్రాలతో సంబంధాలు

విషయక్రమం

2.0 లక్ష్యాలు

2.1 పరిచయం

2.2 సామాజిక మానవశాస్త్రం - చరిత్ర, పురావస్తు శాస్త్రం

2.2.1 సామాజిక మానవ శాస్త్రం - చరిత్ర

2.2.2 సామాజిక మానవ శాస్త్రం - పురావస్తు శాస్త్రం

2.3 సామాజిక మానవ శాస్త్రం - సమాజ శాస్త్రం

2.4 సామాజిక మానవ శాస్త్రం - మనోవిజ్ఞాన శాస్త్రం

2.4.1 మనోవిజ్ఞాన మానవ శాస్త్రం - పరిశోధనలు

2.5 సామాజిక మానవశాస్త్రం - జీవశాస్త్రం

2.5.1 ప్రాకృతి వరణము

2.6 సామాజిక మానవ శాస్త్రము - శరీర ధర్మశాస్త్రము

2.7 సారాంశం

2.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

2.9 చదవవలసిన పుస్తకాలు

BRAOU

2.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు;

- సామాజిక మానవ శాస్త్రానికి మరియు ఇతర సామాజిక శాస్త్రాలయిన చరిత్ర (History) పురావవస్తు శాస్త్రం (Archaeology), సమాజ శాస్త్రం (Sociology), మనోవిజ్ఞాన శాస్త్రం (Psychology) మధ్య సంబంధాలు, తేడాల గూర్చి వివరించగలరు.
- సామాజిక మానవ శాస్త్రానికి మరియు జీవశాస్త్రం (Biology), శరీర ధర్మశాస్త్రం (Physiology) మధ్య సంబంధాన్ని వివరించగలరు.
- ఈ శాస్త్రాల మధ్య సంబంధాలలో చోటు చేసుకుంటున్న మార్పుల గూర్చి వివరించగలరు.

2.1 పరిచయం

చరిత్ర, పురావస్తు శాస్త్రం, సమాజశాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రం; జీవశాస్త్రం, శరీరధర్మశాస్త్రం - ఇవన్నీ కూడా మానవుడు, మానవ జాతి, మానవ సమాజ - సంస్కృతులను వివిధ దృక్కోణాల నుండి అధ్యయనం చేస్తాయి. సమాజం లేక జీవిని కొన్ని మూలాంశంగా తీసుకొని అధ్యయనం చేస్తే, కొని ఈ రెండింటి మధ్య పరస్పర సంబంధాలను, ప్రభావాలను అధ్యయనం చేస్తాయి. విస్తృత పరిధిగల సామాజిక మానవ శాస్త్రానికి, పై ప్రతిబక్క శాస్త్రంతోను సంబంధం ఉంది.

ప్రతిశాస్త్రం యొక్క ఉద్దేశ్యాలు, పరిధి, పద్ధతులు, కాలక్రమంలో పరిణామం చెంది ప్రత్యేకత సంతరించుకొంటాయి. సామాజిక మానవ శాస్త్రానికి, యితర శాస్త్రాలకు మధ్య సంబంధం ఈ నేపధ్యంలో జరిగింది. అయితే ఇటీవల

శాస్త్రాల మధ్య ఆంతరాలు కుచించుకుపోయి, సమన్వయ దృష్టితో (inter-disciplinary) అధ్యయనాలు మొదలయ్యాయి. సందర్భానుసారంగా, ఈ విషయంపై కూడా చర్చించడం జరిగింది.

2.2 సామాజిక మానవ శాస్త్రం - చరిత్ర, పురావస్తు శాస్త్రం

సామాజిక మానవ శాస్త్రం, చరిత్ర, పురావస్తు శాస్త్రాల మధ్య అవినాభావ సంబంధ మున్నదని చెప్పవచ్చు. ఈ మూడు శాస్త్రాలు కూడా కాలగతి నేపధ్యంలో (time dimension) సమాజ - సంస్కృతి చరిత్రలను అధ్యయనం చేస్తాయి. అయితే ఉద్దేశ్యాలు, దృక్పధాలలో, అధ్యయనం చేసే సమాజాల లక్షణాల్లో, దృష్టి సారించే 'సమయం' (period) లో సమాచార సేకరణ, విశ్లేషణ పద్ధతిలో కొన్ని సారూప్యతలు, తేడాలు కూడా కనిపిస్తాయి.

2.2.1 సామాజిక మానవ శాస్త్రం : చరిత్ర

సామాజిక మానవ శాస్త్రం నరవర్గ వర్ణనల ఆధారంగా, సమాజాల మధ్య వైవిధ్యాన్ని తులనాత్మక విశ్లేషణ ద్వారా నిర్ధారించి, అనుబంధ శాస్త్రమైన ప్రాక్ చరిత్ర (Pre History) తోడ్పాటుతో వర్తమాన సమాజ జీవన విధానాలకు, అంతరించిపోయిన సమాజాలకు మధ్య సంబంధాన్ని పరిణామ క్రమంలో విశ్లేషించి, కారణాలను, రూపాంతర ప్రక్రియలను అన్వేషిస్తుంది.

అంటే ఏదేని ఒక సామాజిక - సాంస్కృతిక అంశం, సామాజిక సంస్థ ఆది నుండి వర్తమానం వరకు జరిగిన పరిణామాలన్నింటిని అధ్యయనం చేస్తుంది. కొన్నిసార్లు, వర్తమాన సమాజాల్లో, అర్థరహితమైన కొన్ని ఆచారాలు కనిపిస్తాయి. చారిత్రక దృష్టితో, పరిణామ క్రమంలో అధ్యయనం చేసి, ఈ అర్థరహిత ఆచారాలు, కట్టుబాట్లు, గత కాలపు అనవాళ్ళు (survivals) గా గుర్తిస్తాయి. గతానికి, వర్తమానానికి వీటిలో రూపపరంగా సారూప్యత కనిపించినా, క్రియ (function) తో మార్పులు జరిగి, అర్థ రహితంగా కనిపిస్తాయని సామాజిక మానవ శాస్త్ర వేత్తల అభిప్రాయం.

చరిత్ర గతాన్ని అధ్యయనం చేస్తుంది. ఇక్కడ 'గతం' అంటే 'ప్రాత' ఆవిర్భావం తరువాత, లిఖిత పూర్వక ఆధారాలు గల సమాజాల చరిత్ర అని గుర్తుంచుకోవాలి. ఈ గతానికి చెందిన సంఘటనలు, విశేషాలను (events & issues) ఆనాటి పరిస్థితుల నేపధ్యంలో కాలక్రమ పద్ధతిలో (Chronological order) చరిత్ర నమోదు (record) చేస్తుంది. ఏ విధంగా ఇవి జరిగాయి అన్న విషయాన్ని చరిత్ర విపులంగా వివరిస్తుంది. కాని ఎందుకు అన్న విషయంపై ప్రాధాన్యత తక్కువ యివ్వబడుతుంది.

సమాచార ఆధారాలు (sources of data), సమాచార సేకరణ పద్ధతుల్లో ఈ రెండు శాస్త్రాల మధ్య కొన్ని విలక్షణమైన తేడాలున్నాయి. సామాజిక మానవ శాస్త్ర వేత్తలు వర్తమాన సమాజాల్లోని ప్రజలను, ప్రత్యక్షాత్మకంగా అధ్యయనం చేస్తారు. వీరి అధ్యయనాలు కొంతవరకు లిఖిత పూర్వక సమాచారంపై ఆధారపడినా, ఎక్కువ శాతం సమాచారం ముఖాముఖి చర్చలు(interviews), పరిశీలన (observation), సహభాగి పరిశీలన మొదలగు పద్ధతుల ద్వారా సేకరిస్తారు. గుణాత్మక, ప్రాథమిక సోదాహరణ సమాచారానికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడుతుంది.

చరిత్రకారులు లిఖిత పూర్వక ఆధారాలపై, అంటే పరోక్ష సమాచారంపై ఆధారపడతారు. తాళపత్రాలు, ప్రభుత్వ పత్రాలు, రచనలు మొదలగు వాటిపై ఆధారపడతారు. ప్రత్యక్ష పరిశీలన, క్షేత్ర అధ్యయనం వుండవు అని చెప్పవచ్చు. సంఘటనలు, విశేషాల సూత్రదారులలో, పాత్రదారులలో సంపర్కం వుండదు. అంతేకాక సామాజిక మానవశాస్త్ర విశేషాత్మక పద్ధతులయిన వ్యవస్థా దృష్టి (systems approach), సమగ్ర దృష్టి చరిత్ర శాస్త్రంలో కనిపించవు. సామాజిక మానవ శాస్త్రం, మార్పును 'సమాజ ప్రక్రియ (social process) గా పరిగణిస్తుంది. ఆదిమ సమాజాలపై చరిత్రకారుల అధ్యయనాలు లేవనే చెప్పవచ్చు.

మార్పు ప్రక్రియను, పరిణామ క్రమంలో అధ్యయనం చేసే సామాజిక మానవ శాస్త్రవేత్తలకు చారిత్రక దృష్టి ఎంతో అవసరం. ప్రతి సమాజాన్ని చారిత్రక దృష్టితో అధ్యయనం చేయాలని, తద్వారా ఆసమాజ చరిత్ర, దానిపై అంతర్ బాహ్య శక్తుల ప్రభావం అర్థం చేసుకోవడానికి, పరిణామ క్రమం అర్థం చేసుకొవడానికి వీలుంటుందని' ఫ్రాంజ్

BRAOU

బోయాస్ (Franz Boas) చెప్పారు. అయన ప్రతిపాదించిన ఈ పద్ధతిని 'విశిష్ట చారిత్రక దృష్టి పద్ధతి' (Historical Particularist Approach) అంటారు. హిస్టారికల్ మెటీయరిజం; (Historical Materialism) నరవర్గ చారిత్రక పద్ధతి (ethnohistory) మొదలగు యితర సిద్ధాంతాలలో కూడా మనకు చారిత్రక దృష్టి ప్రాధాన్యత ప్రభావం కనిపిస్తుంది.

2.2.2 సామాజిక మానవ శాస్త్రం : పురావస్తు శాస్త్రం (Archaeology)

సామాజిక మానవ శాస్త్రానికి 'ప్రాక్ చరిత్ర' ఏ విధంగా ఉపయుక్త అనుబంధ శాస్త్రమో, అదే విధంగా చరిత్రకు పురావస్తు శాస్త్రం అనుబంధం. పురావస్తు శాస్త్రజ్ఞులు కాలగర్భంలో కలసి పోతున్న లేదా కలసి పోయిన సంస్కృతులను భౌతిక అవశేషాల - నాణేలు, పనిముట్లు, అలంకరణ సామాగ్రి, మృణ్మయ తదితర వంట పాత్రలు. పుక్క, జీవజాతి శిలాశాల అవశేషాలు, దేవాలయ, పట్టణ తదితర అవశేషాలు. మొదలగు వాటి ఆధారంగా అధ్యయనం చేస్తారు. తద్వారా చరిత్రకారులు పొందుపరచిన వ్రాతపూర్వక సమాచారానికి బుజువులుగా వెలికి తీస్తారు.

చరిత్రకారులు లిఖిత పూర్వక బుజువులతో చరిత్రను పొందుపరిస్తే, ఆచారిత్రక విశేషాలకు, సంఘటనలకు సోదాహరణంగా, భౌతిక అవశేషాల సహాయంతో, పురావస్తు శాస్త్రజ్ఞులు నిజరూపం కల్పిస్తారు. సామాజిక మానవశాస్త్రం పురావస్తు శాస్త్ర సమాచారాన్ని కూడా తన పరిణామక్రమ అధ్యయానాల్లో ఉపయోగించుకుంటుంది.

వారి అధ్యయన పద్ధతుల్లో త్రవ్వకాలు (excavations) , వర్గీకరణ (classification/typology) , కాల నిర్ణయ పద్ధతులు (dating methods) భౌతిక, రసాయనిక శాస్త్ర సాంకేతిక పద్ధతులు ప్రముఖంగా పేర్కొనదగినవి సంస్కృతి వారసత్వ (cultural heritage) భౌతిక అవశేషాల పునరుద్ధరణన (restoration) మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

అధ్యయన కాలాల్లో, సమాచార సేకరణ, విశ్లేషణ దృక్పథాల్లో తేడా వున్నప్పటికి, ఈ మూడు శాస్త్రాలు కూడా మానవ జాతిని చరిత్రను వివిధ దృక్కోణాల్లో అధ్యయనం చేస్తాయి.

2.3 సామాజిక మానవశాస్త్రం - సమాజ శాస్త్రం

సామాజిక శాస్త్రాలన్నింటిలో, సమాజ శాస్త్రం, సామాజిక మానవ శాస్త్రంల మధ్య సంబంధం ఎంతో దగ్గరిది. 19వ శతాబ్దం పూర్వార్ధం వరకు, సమాజశాస్త్రం, నరవర్గశాస్త్రం పర్యాయ పదాలుగా వాడబడేవి. ఆ కాలంలో సామాజిక మానవశాస్త్రం నరవర్గ శాస్త్రంగా వాడుకలో వుండేవి. ఆగస్టు కొమ్టె (August Comte) 1837 లో మొట్ట మొదటి సారిగా సమాజశాస్త్రం అన్న పదాన్ని నిర్వచించి వాడుకలోకి తెచ్చాడు. అప్పటి నుండి సమాజ శాస్త్రం , సామాజిక మానవ శాస్త్రం రెండు ప్రత్యేక అధ్యయన శాస్త్రాలుగా రూపొందాయి.

రెండు శాస్త్రాలు కూడా మానవ సమాజాల గూర్చి అధ్యయనం చేస్తాయి. సామాజిక సంబంధాలు, ప్రవర్తనా పద్ధతులు, సామాజిక సంస్థలు, సమాజ నిర్మితి, సమాజ వ్యవస్థాపన మొదలగు అంశాలను అధ్యయనం చేస్తాయి. అయితే వారు అధ్యయనం చేసే దృక్కోణాలు. ప్రాధాన్యతలు, సమాజ లక్షణాలు, అధ్యయన పద్ధతుల్లో తేడాలు కనిపిస్తాయి.

సమాజ శాస్త్ర అధ్యయానలు ఎక్కువగా సమకాలీన పాశ్చాత్య పారిశ్రామిక, నగర సమాజాల్లో జరిగితే, సామాజిక మానవ శాస్త్ర అధ్యయానలు ఎక్కువగా ఆదిమ సమాజాలు, గ్రామీణ, జానపద సమాజాలు. కొంతవరకు పారిశ్రామిక మానవ శాస్త్రం, అనుబంధ శాస్త్రమైన 'ప్రాక్ చరిత్ర' తోడ్పాటుతో వ్రాతపూర్వక, అంతరించిన సమాజాలపై దృష్టి సాగించి, పరిణామ క్రమంపై సిద్ధాంతకరిస్తుంది.

సామాజిక మానవ శాస్త్రంలో 'సంస్కృతి' మూల భూమిక వహిస్తుంది; సమాజ విశ్లేషణ సంస్కృతి నేపథ్యంలో జరుగుతుంది. సమాజ శాస్త్రంలో సంస్కృతిపర అధ్యయనాలు తక్కువ; సమాజం మూలాంశంగా, వివిధ కోణాల్లో అధ్యయనం కొనసాగిస్తుంది. సమాజ శాస్త్రం సామాజిక సమస్యల మీద (Social problems) ప్రత్యేక దృష్టి

BRAOU

సాగిస్తుంది. సామాజిక మానవశాస్త్రం వాటిని సమగ్ర అధ్యయానల్లో అంతర్భాగంగా విశ్లేషిస్తుంది. అంతేగాక, సామాజిక మానవ శాస్త్రం, మానవ శరీర నిర్మాణానికి, సంస్కృతికి మధ్య గల సంబంధాన్ని అవసరమైన చోట్ల విశ్లేషిస్తుంది. మానవ శాస్త్రంలో యింకో ఉపభాగమైన శారీరక మానవ శాస్త్ర పరిశోధనలతో అనుసంధానిస్తుంది. సమాజశాస్త్రంలో, శారీరక అంశం చర్చ ఉండదు. సాంస్కృతిక పరిణామ క్రమంపై అధ్యయనాలు సామాజిక మానవ శాస్త్రం ప్రత్యేకత. ఆవిర్భావం నుండి, వర్తమానం వరకు జరిగిన ప్రక్రియను, క్షుణ్ణ అధ్యయనం, సమగ్ర, సంపూర్ణ, వివరణాత్మక పరిశీలన వల్ల, గుణాత్మక (qualitative) సమాచారం సేకరింపబడుతుంది. సూక్ష్మ స్థాయి అధ్యయనాల ఆధారంగా సాధారణ సిద్ధాంతాలను రూపొందిస్తుంది.

సహభాగి పరిశీలన సామాజిక మానవశాస్త్రం విరివిగా ఉపయోగిస్తుంది. తద్వారా ప్రత్యక్ష పరిశీలనకు, సునిశిత, విచరణాత్మక సమాచార సేకరణకు వీలుపడుతుంది. క్షేత్ర అధ్యయనంలో సామాజిక మానవ శాస్త్రవేత్తలు స్వయంగా పాల్గొని , దీర్ఘకాలం అధ్యయన ప్రజల మధ్య గడుపుతారు. స్థానిక భాష నేర్చుకోవడం వల్ల విషయ అవగాహన (Communication / perception) సంతృప్తికరంగా ఉంటుంది. సమాజ శాస్త్రవేత్తలు తాము అధ్యయనం చేసే పాశ్చాత్య అభివృద్ధి చెందిన సమాజాల పరిస్థితులకు, అవసరలకు, అనుగుణంగా అధ్యయనం పద్ధతులు ఏర్పరచుకొన్నారు. ఈ సమాజాల్లో అక్షరాస్యత ఎక్కువ. తదనుగుణంగా పశ్నావళి (questionnaire) పద్ధతి ఎక్కువగా ఉపయోగించి, తమ అధ్యయన అంశానికి అనుగుణంగా ఎన్నిక చేసిన వ్యక్తుల ద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. విస్తృత పర్యవేక్షణ పద్ధతిని (social survey method) ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ రెండు శాస్త్రాల ఉద్దేశ్యం, అధ్యయన మూలాంశం ఒకటే అయినా, ఎన్నో చారిత్రక కారణాల విభిన్నంగా రూపొందాయి. సమాచార సేకరణ, విశ్లేషణ పద్ధతుల్లో తేడాలు కనిపిస్తాయి. రాడ్‌క్లిఫ్ బ్రౌన్ సామాజిక మానవ శాస్త్రాన్ని, తులనాత్మక సమాజ శాస్త్రం (comparative sociology) గా అభివర్ణించారు. ఎందుకంటే రెండు శాస్త్రాలు కూడా సమాజాన్ని పరస్పర సంబంధాలు కల ఎన్నో విభాగాల కలయికతో ఏర్పడిన వ్యవస్థాపనగా పరిగణిస్తారు.

ఈ రెండు శాస్త్రాల మధ్య వారు అధ్యయనం చేసే సమాజాల లక్షణాల ఆధారంగా ప్రాధాన్యతలలో (focus) తేడాలు ఏర్పడ్డాయి. సామాజిక మానవ శాస్త్ర అధ్యయనాలు ఎక్కువగా జరిగిన ఆదిమ సామాజాల్లో, సామాజిక సంబంధాలలో 'బంధువ్యవస్థ (kinship) ' ఎక్కువ ప్రాధాన్యత వహిస్తుంది. సమాజ శాస్త్ర అధ్యయనాలు ఎక్కువగా జరిగిన పాశ్చాత్య, పట్టణ, పారిశ్రామిక సమాజాల్లో వర్గ విభజన, వర్గ వ్యవస్థ ప్రధాన భూమికగా వుంటుంది. వర్గ విభజన సూత్ర ఆధారంగా సామాజిక సంబంధాలు ఏర్పడతాయి.

ఇటీవల కాలంలో సామాజిక మానవ శాస్త్ర, సమాజ శాస్త్రాల మధ్య అంతరాలు తగ్గాయి. ఏకీకరణ(covergence) ప్రక్రియ క్రమంగా రూపుదిద్దుకొంటున్నదని చెప్పవచ్చు. ఈ సందర్భంలో ఆంద్రిబెతే (Andra Beteille, 1974) వెలిబుచ్చిన అభిప్రాయం ప్రకారం "భారత సమాజాన్ని అధ్యయనం చేసే సామాజిక మానవ శాస్త్రవేత్తలకు, సమాజ శాస్త్ర వేత్తలకు మధ్య, రాబోయే కాలంలో, తేడా ఏమిటో చెప్పలేని పరిస్థితి రావచ్చు". భారతదేశ నేపధ్యంలో ఈ అభిప్రాయం వెలిబుచ్చినా, ప్రపంచంలో మిగతా దేశాల్లో కూడా ఈ ధోరణి కలసి వచ్చింది. అయితే, సామాజిక మానవ శాస్త్ర వేత్తలకు వున్న ప్రాక్ చరిత్ర, శారీరక మానవ శాస్త్రాల తోడ్పాటు, సమాజ శాస్త్రజ్ఞులకు వుండదు. అందువల్ల ఏకీకరణ వైపుపోతున్నా, ప్రత్యేకతలు వుంటాయి అని చెప్పవచ్చును.

2.4 సామాజిక మానవ శాస్త్రం - మనో విజ్ఞాన శాస్త్రం

ఈ రెండు శాస్త్రాల అధ్యయానికి మానవుడే మూలాధారం. ఇవి వ్యక్తి, సమాజం, సంస్కృతి మధ్య అవినాభావ సంబంధాన్ని అధ్యయనం చేస్తాయి. అయితే దృక్పథాల్లో, అధ్యయన పద్ధతుల్లో తేడా కనిపిస్తుంది.

సామాజిక మానవ శాస్త్రంలో సమాజం-సంస్కృతికి ప్రాధాన్యత యివ్వబడుతుంది. మానవుడు సమాజ - సంస్కృతుల్లో భాగంగా పరిగణింపబడతాడు. మూర్తి మత్వ (personality) రూప కల్పనలో సంస్కృతి పాత్ర గణనీయమైనదని, సాంస్కృతిక విలువలు, నమ్మకాలు, విశ్వాసాలు, ఆచారాలు, సాంప్రదాయాల ఆధారంగా ప్రవర్తనా పద్ధతులు వుంటాయని సామాజిక మానవశాస్త్రం నమ్ముతుంది.

BRAOU

తరతరాలుగా సంక్రమించే సంస్కృతిని, ప్రతితరంలోను అభ్యాస ప్రక్రియ (learning) ద్వారా వ్యక్తులు జీర్ణించుకుంటారు. అభ్యాస ప్రక్రియ పిల్లల పెంపక విధానాల ద్వారా జరుగుతుందని, ఈ ప్రక్రియలో అనుకరణ (imitation) పాత్ర కూడా వుంటుందని సామాజిక మానవశాస్త్ర వేత్తలు నమ్ముతారు. ఈ భావాల ఆధారంగా మూర్తి మత్వ వికాస పరిశోధనలు కొనసాగించారు.

సామాజిక మానవ శాస్త్రంలో 'వినోవిజ్ఞాన మానవశాస్త్రం' (Psychological Anthropology) ఒక ముఖ్య ఉపవిభాగం. మార్గరెట్ మిడ్, ఎడ్వర్డ్ సపేర్ (Edward sapir), రూత్ బెనిడిక్ట్, ఆబ్రామ్ కార్డినర్, రాల్ఫ్ లింటన్, కోరాడుబాయి (Cora Dubois) మనో విజ్ఞాన మానవశాస్త్రంలో విస్తృతమైన పరిశోధనలు కొనసాగించి కొన్ని సిద్ధాంతాలను ప్రతిపాదించారు. వారిలో కొందరి పరిశోధనల గూర్చి క్లుప్తంగా ఈ దిగువ చర్చింపబడింది.

2.4.1 మనో విజ్ఞాన మానవ శాస్త్రం : పరిశోధనలు

వారి పరిశోధనల ప్రకారం, ఊహా తెలియక ముందే మొదలయ్యే సంస్కృతి స్వీకరణ ప్రక్రియా ప్రభావం జీవితాంతం వుంటుంది. పెద్దయిన తరువాత కూడా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. అయితే ఈ దశలో యుక్తా యుక్త విచక్షణ ఉపయోగింపబడుతుంది. తద్వారా వ్యక్తిగత ప్రవర్తనలో వైవిద్యకు కారణభూతమవుతుంది.

కార్డినర్ వ్యక్తిగత తేడాలు ప్రతి సమాజాంలో కనిపిస్తాయన్న అభిప్రాయంలో ఏకీభవించారు. మూర్తమత్వ వికాసంపై ఆయన విశ్లేషణ ఈ విధంగా జరిగింది. మూర్తిమత్వ లక్షణాలు - అనుభవాలు, పిల్లల పెంపక విధానాలు, తల్లిపాలు మాన్పించే వయస్సు, లైంగిక విషయాలలో బోధన మొదలగునవి, సమాజం లోని అందరు వ్యక్తుల్లో కూడా విస్తరించి వుంటాయని అన్నారు. ఈ భావానికి ప్రాథమిక మూర్తి మత్వ నిర్మితి' (Basic personality structure) అని నామకరణం చేసారు.

సమాజ సభ్యులందరిలో కనిపించే ఈ సంస్థాగత నిర్ధాయకాలను (institutionalised common determinants) ఆయన ప్రాథమిక సంస్థలు (Primary institutions) అని పరిగణించారు. వాటి ద్వారా రూపుదిద్దుకొన్న 'ప్రాథమిక మూర్తితత్వ నిర్మితి', కళ, జానపద రీతులు, మతం, విలువలు, ప్రపంచ దృక్పథం (worldview) మొదలగు ద్వితీయ శ్రేణి సంస్థలలో (secondary institutions) ప్రతిబింబిస్తుంది. అంతేకాక ప్రాథమిక సంస్థల్లో జరిగిన మార్పుల ప్రభావం ద్వితీయ శ్రేణి సంస్థల మీద, మూర్తిమత్వం మీద పడతాయని పేర్కొన్నారు. ఉదా : తల్లి చంటి పిల్లలతో గడిపే సమయ వ్యవధికి వారి మూర్తి మత్వానికి సంబంధముంటుంది. ఆర్థిక జీవనంలో వచ్చిన మార్పుల పల్ల, తల్లి బయట ఎక్కువ సమయం గడపవలసి వస్తే, తోబుట్టువులు, యితర కుటుంబ సభ్యులు తల్లి బాధ్యతను స్వీకరించవలసి వస్తుంది. ఈ మార్పు పలన చంటి బిడ్డకు తల్లి ఎడల భావాల విషయంలో మార్పు వచ్చి, మూర్తిమత్వ వికాసంలో తేడాలు వస్తాయి అని చెప్పారు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సంస్కృతులను నేరుగా కాక దూరం నుండి అధ్యయనం చేయడల (culture at a distance) మొదలయింది. యుద్ధం వలన క్షేత్ర అధ్యయనాలకు వీలులేక, దూరం నుండి అధ్యయనం చేయడం మొదలయింది. పత్రికలు వ్యాసాలు మొదలగు వ్రాత పూర్వక సమాచారం, అయా దేశాల నుండి వలస వచ్చిన వారితో ఇంటర్వ్యూలు, మనోవిజ్ఞాన పరీక్షలు (Psychological tests) మొదలగు వానిని ఉపయోగించి మిత్ర, శత్రుదేశాల ప్రజల మూర్తిమత్వాల గూర్చి తెలుసుకొపడానికి ప్రయత్నాలు జరిగాయి. కొలంబియా విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో రూత్ బెనిడిక్ట్ నేతృత్వంలో జరిగాయి. మార్గరెట్ మీడ్, మోట్రాక్స్ (Metranx) మొదలగు వారు ఈ పరిశోధనలలో పాల్గొన్నారు.

కోరా డ్యుబాయి (Cora Du Bois) ఇండొనేషియా ద్వీపానికి చెంది ఆలోర్ (Alor) ప్రజల మూర్తిమత్వాన్ని అధ్యయనం చేసారు. ఆమె తాను మనో విజ్ఞాన పరీక్షల ద్వారా సేకరించిన సమాచారాన్ని, కలలు, పిల్లలు వేసిన చిత్రాలు, జీవిత చరిత్రలు (biographics) మొదలగు సమాచారాన్ని నిపుణులైన వివిధ మనో విజ్ఞాన శాస్త్రజ్ఞులకు విడివిడిగా విశ్లేషణకు యిచ్చారు. కాని తాను ఆలోర్ ప్రజల మీద సేకరించిన నర్గవర్గ వర్ణన సమాచారాన్ని తన దగ్గరే వుంచుకొన్నారు. వివిధ శాస్త్రజ్ఞుల విశ్లేషణలను, తన దగ్గర వున్న సమాచారాన్ని పోల్చి చూస్తే, ఆశ్చర్యకర ఫలితాలు లభించాయి. ఈ విశ్లేషలన్నింటిలో సారూప్యత కనిపించింది. దీని ప్రకారం, ఆలోర్ ప్రజలలో జీవితంపై

BRAOU

భయాందోళనలు, అనుమానం, నిర్లిప్తత మొదలగు మూర్తిమలక్షణాలు ప్రస్ఫుటంగా అందరి విశ్లేషణాల్లోను గోచరించాయి. అందరిలో కనిపించే ఈ లక్షణాలను ఆమె 'నమూనా మూర్తిత్వం' (model personality) అని నామకరణం చేసారు.

ఈ ఉప విభాగంలో, తరువాతి కాలంలో జరిగిన పరిశోధనల ప్రకారం, చిన్నతనం అనుభవాలు ఒక్కదానిపై ఆధారపడి మూర్తిమత్వాన్ని అర్థం చేసుకోలేమని, మొత్తం సామాజిక సంబంధాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని, మార్గరెట్ మీడ్ తదితరులు అభిప్రాయ పడ్డారు.

ఆ తరువాత కాలంలో 'ప్రాథమిక మూర్తితత్వ నిర్మితి', 'నమూనా మూర్తితత్వం' సిద్ధాంతాలు నిశిత పరిశీలనకు గురి కాబడ్డాయి. శారీరక తత్వం, పరిసరాల ప్రభావం కూడా మూర్తిమత్వ వికాసంపై ఉంటుందని గుర్తింపబడింది.

మనో విజ్ఞాన శాస్త్ర మూల సూత్రాలు, సిద్ధాంతాలు, పరీక్షా పద్ధతులు (Psycho analytic & projective tests) కొంతవరకు వారి అధ్యయనాల్లో ప్రతిబింబించాయి. మూర్తి మత్వ వికాస పరిశోధనలు ఈ రెండు శాస్త్రాలను దగ్గరకు తెచ్చాయి.

వ్యక్తి మూలాధారంగా, మానసిక స్థితిని, ప్రవృత్తిని, మనో విజ్ఞాన శాస్త్రం, ఆలోచనలు, దృక్పథాలు, ప్రవర్తనా పద్ధతుల ద్వారా వర్గీకరించి విశ్లేషిస్తుంది. వ్యక్తిగత మానసిక ఆందోళనలు, రుగ్మతలపై దృష్టి సాగిస్తుంది. తద్వారా సందర్భానుసారంగా, సామాజిక స్థాయి రుగ్మతలను విశ్లేషిస్తుంది. అభ్యాసం, ఆలోచన, తెలివి తేటలు, ప్రేరణ (motivation), అవగాహన (perception), సత్యాగ్రహణ (cognition) మొదలగు భావాలు ఈ శాస్త్ర అధ్యయనాల్లో ఉపయోగింపబడతాయి. మనో విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు అభివృద్ధి చెందిన పాశ్చాత్య పారిశ్రామిక, పట్టణ సమాజాల్లో ఎక్కువగా జరిగాయి. సంక్లిష్టత (complexity) ఈ సామాజల ప్రత్యేక లక్షణం.

సంక్లిష్టత పెరగుతున్న కొలది వ్యక్తులపై మానసిక ఒత్తిడి (stress) పెరిగి తద్వారా భాద (strain) మానిసిక అసంతృప్తి, ఆందోళనకు దారితీస్తాయి. ఈ ప్రక్రియపై, చికిత్సపై మనోవిజ్ఞాన శాస్త్రం దృష్టి సారిస్తుంది. సామాజిక మానవ శాస్త్ర వేత్తలు ఈ ప్రక్రియను భిన్న దృక్పథంతో, సంస్కృతి నేపథ్యంలో అధ్యయనం చేసి, మత - ఇంద్రజాలిక (magico - religious) చికిత్స విధానాలపై సమాచార సేకరణ చేస్తారు. చికిత్స వారి పరిధికి దూరం.

సమాచార సేకరణ, అధ్యయన పద్ధతుల్లో, ఈ రెండు శాస్త్రాల మధ్య , విస్పష్టమైన తేడాలు కనిపిస్తాయి. ప్రయోగాలు, పరీక్షలు, కొలతలు, సాంకేతిక సాధనాలు మొ॥వి ఉపయోగించి వ్యక్తిగత మానసిక స్థితిని, ప్రవర్తనను, రుగ్మతలను విశ్లేషిస్తారు. అంతేగాక జంతువులపై ప్రయోగాలు కొనసాగించి, మానవులకు అన్వయిస్తారు.

సామాజిక మానవ శాస్త్రం, తన మనో విజ్ఞాన పరిశోధనల్లో, తన సాంప్రదాయ శాస్త్రపద్ధతులైన భాగస్వామి పరిశీలన, సమగ్ర అధ్యయనం, తులనాత్మక విశ్లేషణ పద్ధతుల ద్వారా సేకరించిన సంస్కృతీపర సమాచారాన్ని ఉపయోగిస్తుంది. వైటింగ్ (whiting) ఆంధోని వారేస్ (Anthony warace) తదితర సామాజిక మానవశాస్త్ర వేత్తలు కూడా మనో విజ్ఞాన పరీక్షా పద్ధతులను అనుబంధంగా ఉపయోగించారు. వ్యక్తిగత విశ్లేషణ (Case Analysis) లేదా వ్యక్తి గత చరిత్ర మనోవిజ్ఞాన శాస్త్రంలోను, సోదాహరణ విషయ పరిశీలన పద్ధతి (case - study) , జీవిత చరిత్ర (life history) సామాజిక మానవ శాస్త్రంలో ఉపయోగింపబడతాయి.

సామాజిక మానవ శాస్త్ర పరిధి, మనోవిజ్ఞాన శాస్త్ర పరిధితో పోలిస్తే, విస్తృతమైనది. మూర్తిమత్వ అధ్యయనాలు ఈ రెండు శాస్త్రాల మధ్య సంబంధాన్ని పెంపొందించాయి.

2.5 సామాజిక మానవ శాస్త్రం - జీవశాస్త్రం

మానవుడు సామాజిక జంతువు అన్న అభిప్రాయం ఈ రెండు శాస్త్రాల మధ్య సంబంధానికి మూల హేతువు. ప్రవర్తన, 'అనువంశికత' (heredity) అనే జీవశాస్త్ర సూత్రం మీద ఆధారపడుతుందా లేదా సామాజిక అంశమైన పరిసరాలు (environment) మీద ఆదారపడుతుందా అన్న మీమాంస మీద చర్చ చాలా కాలంగా జరుగుతున్నది. భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయబడ్డాయి.

BRAOU

జీవనపరిణామ క్రమ సూత్రాలను సిద్ధాంతాలను, సామాజిక పరిణామ క్రమ అధ్యయనంలో అన్వయించాలని స్పెన్సర్ (spencer) 1876 లో ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతాన్ని సోషల్ డార్వినిజం (Social Darwinsm) అంటారు. ఇది ఎన్నో విమర్శలకు గురియింది. చారిత్రక, సామాజిక, సాంస్కృతిక ప్రభావాలను ఈ సిద్ధాంతం విస్మరించడమే దానికి కారణం.

తరువాత కాలంలో 'సమాజ జీవశాస్త్రం' (Sociobiology) అన్న పదం కూడా వాడుకలోకి వచ్చింది. E.O. విల్సన్ (E.O. Wilson, 1975) నిర్వచనం ప్రకారం సమూనా జీవశాస్త్రం అంటే "సామాజిక ప్రవర్తన వెనుకగల జైవిక కారణాలు. క్రమపద్ధతిలో అధ్యయనం చేసే శాస్త్రము" ఇక్కడ "జైవిక" అన్న పదం "జన్యు' అన్న అర్థంలో వాడబడింది.

2.5.1 ప్రాకృతి వరణము (Natural selection)

జీవపరిణామ క్రమ మూల సూత్రాలలో 'ప్రాకృతిక వరణ' (natural selection) సూత్రం ముఖ్యమైనది. దాని ప్రకారం ఒక జీవజాతి (species) యొక్క ప్రవర్తన, సాధారణంగా ప్రాకృతి వరణ ప్రక్రియ ద్వారా, అనుకూల సర్దుబాటు రూపం (beneficial adjustments i.e adptation) సంతరించుకొంటుంది. కాని కొన్నిసార్లు ఒకే జీవన జాతికి చెంది, దగ్గరి సంబంధమున్న జీవులు, విభిన్న ప్రవర్తనా పద్ధతులు కలిగి ఉండడం మనకు కనిపిస్తుంది. దీనికి కారణం, పరిసరాలకు అనుగుణంగా, అనుకూల సర్దుబాట్లువల్ల కావచ్చు. ఉదాహరణకు, పిల్లిజాతికి (cat species) చెందిన సింహాలు సమూహాలుగా నివసిస్తే, పిల్ల జాతికే చెందిన యితర జంతువులు వొంటరిగా నివశిస్తాయి. సింహాలు, ఆరు బయలు ప్రాంతాల్లో సమూహాలుగా, కలసి కట్టుగా పెద్ద క్షీరదాలను (mammals) వేటాడం అనుకూల సర్దుబాటు. ఆహార సంపాదన సమృద్ధంగా వుంటుంది.

ప్రాకృతి వరణ సూత్రము అనువంశిక (heredity) లక్షణాలకే పరిమిత మవుతుందా లేక నేర్చుకొనే (learner) అనుభవ (experience) పూర్వక ప్రవర్తనకు కూడా జన్యుయిస్తుందా అన్న ప్రశ్న మీద భిన్నాభిప్రాయాలు వున్నాయి. మానవ శాస్త్రంలో సమాజ - జీవ శాస్త్రం ఎంతో విమర్శకు గురిఅయింది.

జీవ, సామాజిక పరిణామ క్రమంలో తేడాలు వున్నాయని, అందువల్ల ప్రాకృతి వరణ సూత్రము సామాజిక పరిణామానికి వర్తించదని కొందరు అభిప్రాయపడ్డారు. జీవ పరిణామ క్రమ సిద్ధాంతాలలో అనుభవం, అభ్యాసం కంటే, జన్యువుల అనువంశికత మీద ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడింది. ఆచారాలు కూడా అనుకూల సర్దుబాట్లు అని, సామాజిక ప్రవర్తన కూడా సంతానోత్పత్తికి దోహదకారి అని వారు అభిప్రాయ పడ్డారు.

అంతేకాక సమాజ సాంస్కృతిక పరిణామ క్రమంలో నేర్చుకొన్న విషయాలు, కనుగొన్న విషయాలు (inventions) పరస్పర సంపర్కం వల్ల వైవిధ్యత (variation) వస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే జీవుల సంతానోత్పత్తి క్రియ స్థానిక జీవరాసులలోనే పరిమిత మవుతుంది, అంటే అంతర్గతం. సమాజ పరిణామంలో బాహ్యకారణాలయిన పరివ్యాప్తి (diffusion), సంస్కృతి సంపర్కంల (culture contact) పాత్ర గణనీయం.

కొంతమంది యితర శాస్త్రజ్ఞులు, మానవ ప్రవర్తన రెండు రకాల వారసత్వ సంక్రమణ (dual inheritance) మీద ఆధారపడుతుందని అభిప్రాయ పడ్డారు. ఇవి సాంస్కృతిక సంక్రమణం (cultural transmission) జన్యు సంక్రమణం (genetic transmission). రెండింటి మధ్య పరస్పర సంబంధం అర్థం చేసుకోవాలి అని, ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన రాబర్డ్ బాయిడ్ మరియు పీటర్ రిచర్డ్‌సన్ (Robert Boyd & Peter Richardson) వివరించారు. విలియమ్ దుర్హామ్ (William Darham) జీవశాస్త్రంలో జన్యువుకు (gene) సమాంతరంగా సామాజిక శాస్త్రంలో మీమ్ (meme) అన్నపదం ప్రవేశపెట్టారు. ఈ శాస్త్రవేత్త ప్రవర్తనపై సాంస్కృతిక, జన్యువాద సత్వాల రెండింటి ప్రభావం వుంటుందని చెప్పారు. ఈ అభిప్రాయం క్రమంగా బలం పుంజుకుంటున్నది.

ప్రస్తుత కాలంలో జన్యుశాస్త్ర విజ్ఞానంలో, సాంకేతిక పద్ధతుల్లో ఎన్నో గణనీయమైన మార్పులు వచ్చాయి. తదనుగుణంగా నేడు జన్యుమార్పిడి (genetic engineering), ఒక జీవి లక్షణాలను యథాతదంగా పునర్మించడం,

BRAOU

జన్యుసంబంధ రోగాల చికిత్స మొదలగు ఎన్నో పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వాటి ప్రభావం ప్రవర్తన మీద వుండవచ్చు. ఈ విషయంలో నైతిక విలువలపై (ethics) పై ఎంతో చర్చ జరుగుతున్నది. ఈ విధంగా జీవశాస్త్రానికి , సామాజిక మానవ శాస్త్రానికి మధ్య సంబంధం కొత్త రూపురేఖలు సంతరించుకొంటున్నది.

2.6 సామాజిక మానవశాస్త్రము - శరీర ధర్మశాస్త్రము (PHYSIOLOGY)

ఇంతకు ముందు విభాగంలో వివరించిన ' సమాజ జీవశాస్త్రం' వలెనే, శరీర ధర్మ శాస్త్రం అంశం, సమాజ - జీవ శాస్త్రాల మధ్య సంబంధాలకు చెందినది. ప్రత్యేకంగా, సంస్కృతి ఆవిర్భావం, పరిమాణంలో శరీర ధర్మాల (లక్షణాల) పాత్రను ఈ పాఠ్యాంశం పరిశీలిస్తుంది.

శరీర ధర్మశాస్త్రం, శరీర నిర్మాణ శాస్త్రం **(Anatomy)** తోబాటు శారీరక మానవ శాస్త్ర పరిధిలోకి వస్తాయి. అలాగే శారీరక మానవ శాస్త్రం, సామాజిక మానవ శాస్త్రం రెండు కూడా మానవ శాస్త్రంతో ముఖ్య విభాగాలు. ఈ దృక్కోణం నుండి ప్రస్తుత పాఠ్యాంశాన్ని పరిగణించడమైనది.

జీవజాతులన్నింటిలో సంపూర్ణ లక్షణములు గల జీవి మానవుడు. అలాగే జీవ జాతుల మార్పు ప్రక్రియలో చివరి దశ మానవుడు మానవునికి, సారూప్యత గలిగిన తదితర దగ్గరి జీవ జాతులకు మధ్య సంబంధాల అధ్యయనంలో, శారీరక ధర్మాలు (functions / characteristics), శారీరక నిర్మాణం, పుర జీవ శాస్త్ర (Palaeontological) ఆధారాలు పరిగణలోకి తీసుకోవాలి.

ఇతర జీవ జాతులలో పోలిస్తే, మానవ శరీర నిర్మాణంలో, ధర్మాలలో కొన్ని ప్రత్యేకతలు కనిపిస్తాయి. ద్విపాద కదలిక (bipedal motion) స్థిరంగా, తిన్నగా నిలబడగలగడం , బాటన వేలు ప్రత్యేక నిర్మాణం, షణ్ముక అందగుష్ఠము (Opposable thumb) స్వీరియో స్కోపిక్ విషన్ (Stereoscopic vision) మొదలగునవి మానవజాతికి ప్రత్యేకత ఆపాదించి, సంస్కృతి నిర్మాణంలో దోహదికారి అయినాయి.

గట్టి, స్థిరమైన కాలి బ్రటోనవేలి నిర్మాణం వల్ల మానవుడు స్థిరంగా నిలబడడానికి వీలయింది. రెండు కాళ్ళ మీద స్థిరంగా నిలబడ గలిగే సామర్థ్యం వలన, ఎముకల తదితర అవయవాల నిర్మాణంలో మార్పులు వచ్చాయి. నడవడానికి, పరిగెత్తడానికి, వంగడానికి వీలయింది. స్థిరంగా, తిన్నగా నిలబడగలిగే లక్షణం (erect posture వలన మాట , పనిముట్ల నిర్మాణం తద్వారా సంస్కృతి నిర్మాణానికి వీలయింది.

పొడవయిన ముంజేతితోబాటు, కొద్దిగా పొడవుగా, మిగతా నాలుగువేళ్ళకు దూరంగా చేయి బ్రొటన వేలు నిర్మాణం వలన ఏదైనా వస్తువును దృఢంగా పట్టుకోవడానికి (grasping) వీలయింది. పనులు, పనిముట్లు చేయడంలో ఎంతో వెసులు బాటు కలిగింది. సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధితోబాటు, ఉత్పత్తి విధానాల్లో, ఉత్పత్తి పరిమాణంలో మార్పులు వచ్చాయి.

మానవుడు ద్విపాదచారి. శరీరం బరువు రెండు పాదాల మీద సమానంగా విస్తరిస్తుంది. దీనివల్ల వేగవంతమైన కదలికకు వీలవడమే కాకుండా, చేతులు రెండు యితర కార్యాలకు వినియోగించడానికి వీలయింది. పైనపేర్కొన్న మానవ జాతి ప్రత్యేక లక్షణాలు, మానవుడు సంస్కృతి నిర్మాత కర్తగా పరివర్తన చెందడానికి దోహదం చేశాయి. ఈ విధంగా మానవజాతి శరీర నిర్మాణానికి - ధర్మాలకు - సంస్కృతి ఆవిర్భావానికి, అవినాభావ సంబంధమున్నదని చెప్పవచ్చు.

2.7 సారాంశం

సామాజిక మానవ శాస్త్రానికి, ఇతర సామాజిక శాస్త్రాలయిన చరిత్ర, పురావస్తు శాస్త్రం, సమాజశాస్త్రం, మనో విజ్ఞాన శాస్త్రం మధ్య, అలాగే సామాజిక మానవ శాస్త్రానికి జీవశాస్త్రానికి, శరీర ధర్మశాస్త్రానికి మధ్య గల సంబంధాలు, సారూప్యతలు, తేడాలు ఈ పాఠ్యాంశంలో వివరించడమైనది. దాని విస్తృత పరిధివలన, సామాజిక మానవశాస్త్రం ప్రతి సామాజిక, జైవిక అంశాని స్పృశిస్తుందని అవగాహన కలుగుతుంది. దృక్పథాల్లో అధ్యయన పద్ధతుల్లో వైవిధ్యత

BRAOU

వున్నదని స్పష్టంగా తెలుస్తున్నది. అంతేకాక శాస్త్రాల మధ్య సంబంధ బాంధవ్యాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, సమన్వయ దృష్టితో అధ్యయనాలు చేపట్టబడుచున్నవని కూడా అవగాహన కలుగుతుంది.

2.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. సామాజిక మానవ శాస్త్రం, మనో విజ్ఞాన శాస్త్ర దృక్పథాలను, అధ్యయన పద్ధతులను వివరింపుము.
2. "సామాజ శాస్త్రానికి, సామాజిక మానవ శాస్త్రానికి మధ్యసంబంధం, ఇతర సామాజిక శాస్త్రాలతో పోలిస్తే, అతి దగ్గరిది". వివరింపుము.
3. జీవ పరిణామ క్రమ సిద్ధాంతాలను, సంస్కృతి పరిణామ క్రమ అధ్యయనంలో అన్వయించవచ్చా? విపులంగా చర్చింపుము.

II. ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానము రాయుము.

1. ప్రాకృతి చరణము
2. సామాజిక మానవ శాస్త్ర అధ్యయనాల్లో చారిత్రక దృష్టి పాత్ర
3. సంస్కృతి ఆవిర్భావంలో మానవ శారీరక ధర్మాల పాత్ర

2.9 చదవవలసిన పుస్తకాలు

1. Beattie, John 1999 : Other Cultures, Aims, Method, and Scope of Social Anthropology, Delhi : Pelika Press Ltd.,
2. Brown, Rad Cliffe 1952 : Structure and Function in Primitive Society, London : Cohen and West Ltd.,
3. Ember, Carol R et al: 2002 : Anthropology, Delhi : Pearson Education (Singapore) Pvt. Ltd.,
4. Hoebel, E.A 1949 : Man in the Primitive World, New York : Mc Graw Hill Book Company
   1954 : The Law of Primitive Man : A Study in Legal Dynamics, Cambridge, Massachusetts : Harvard University Press.
5. Kessing, Roger M and Kessing, Felix M., 1952 : Cultural Anthropology, New York : Rinchart & Company.
6. Lowie, R.H. 1966 : Social Organisation, London : Routledge & Kegan Paul Ltd.,
7. Malinowski, Bronislow 1944 : A Scientific Theory of Culture, Chapel Hill : University of North Carolina Press

BRAOU

8. Swartz Marc J and David K. Jordan 1976 : Anthropology : Perspectives on Humanity, New York : John Wiley & Sons Inc.

BOOKS IN TELUGU

1. Mudiraj, G.N.R. (ed.) 1995 : Saamajika Maanava Saastrumu : Parichayamu, Hyderabad : Telugu Academi

2. Suryanarayana, M., (ed) 1998 : Saamajika Maanava Sastram : Praadhamika Sutralu, Hyderabad : Telugu Akademi

3. Muniratnam Reddy, A (ed) 1991 : Saamajika Manava Saastramu, Hyderabad : A.P. Open University.

BRAOU

3.3 జాతి (RACE)

వాడుక భాషలో సజాతీమైన, సాదృశ్యమైన భౌతిక లక్షణాలతో ఒక ప్రత్యేకతతో భిన్నమయిన గుర్తింపు కలిగిన ఒక జన సమూహాన్ని జాతి అని అనుకోవడం పరిపాటి. ఈ సమూహాలు దానికదే ఒక విశిష్ట స్వయం ప్రతిపత్తిని, సత్కృతాన్ని (identity) ఆపాదించుకొంటాయి. అయితే ఈ భావనకు శాస్త్రీయపరమైన ధృవీకరణ లేదు. అయితే ఈ వాటికి మానవ సమస్తాన్ని వివిధ వర్గాలుగా విభజించడానికి ఉపయోగపడే భావనగా 'జాతి' వ్యవహరింప బడుతున్నది. ఒక్కొక్కసారి అంతర్లీనంగానూ ఒక్కొక్కసారి బాహాటంగానూ, జాతి వివక్షితను ప్రోత్సహించడానికి, కొన్ని జాతులను మానవ వికాస కార్యాచరణ పథకం నుంచి వెలివేయడానికి ఈ జాతి వర్గీకరణ సాధనోపాయంగా ఉంటున్నది. సమాజ వ్యవస్థను వైరుధ్య భావాలు కలిగిన వర్గాలుగా విభజించడం సహేతుకం, సహజం అన్న సిద్ధాంతాన్ని పల్లించడానికి జాతి భావన ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.

జీవపరిమాణ సిద్ధాంతం, మరియు భౌతిక మానవ శాస్త్ర పరిశోధనల ప్రకారం జైవికంగా కానీ, జన్యుపరంగా కానీ భిన్నమానవ సమూహాలు, స్వయం ప్రతిపత్తిగలిగిన జాతులు లేవని నిర్ధారణ అయింది. మానవ సమూహాలు నిరంతర మార్పులకు లోనుకావడం మరియు ఒకదానితో నొకటి పరస్పర అనుషంగము కలిగి ఉండటం చారిత్రకంగా మరియు శాస్త్రపరంగా ధృవీకరించబడిన సత్యము. ఈ అవగాహనతో ఈనాడు శాస్త్రజ్ఞులు వివిధ జాతులమధ్య విస్తరించి యున్న సాముదాయిక జన్యువుల (common genes) ను వెలికి తీయడానికి పరిశోధనలు చేస్తున్నారు.

3.3.1 నిర్వచనం

జాతిని నిర్వచించడానికి నిర్దిష్ట ప్రమాణాలు లేవు. అయితే, కొన్ని అంశాల ఆధారంగా జాతి అంటే ఏమిటో తెలిసు కోవచ్చును. జీవశాస్త్రంలో జాతి అంటే ఒక స్పీసీస్ (species) కు చెందిన భాగమనీ, కొన్ని లక్షణాల ఆధారంగా వర్గీకరించబడిన సమూహము అని అర్థం. జాతి శాస్త్ర (raciology) పూర్వార్థంలో, హోమోసేపియన్స్‌ను తులనాత్మకంగా యుక్తమైన కొలతల ఆధారంగా స్థిరమైన, సహజమైన హేతుబద్ధమైన జాతులుగా వర్గీకరించవచ్చు అని అభిప్రాయపడేవారు. ఈనాడు ఉన్న జాతులు మానవ పరిమాణ ప్రారంభ దశనుండి ఉన్నాయని అనుకొనేవారు. ఆధునిక నిర్వచనం ప్రకారం జాతి అంటే ప్రత్యేకమైన జన్యు పౌనఃపున్యం (gene frequency) కలిగిన ప్రజనన జనాభా (breeding population) సర్వసాధారణ అనువంశిక లక్షణాలు కలిగి, ఒక భౌగోళిక ప్రాంతంలో నివాసముంటూ ఇతర సమూహాలతో విశిష్ట వైవిధ్యం కనబరిచే మానవ సమూహాలను జాతి అని నిర్వచించుకోవచ్చు.

లక్షణాలు

సాధారణంగా బాహ్య లక్షణాలను ప్రమాణాలుగా తీసికొని జాతులు వర్గీకరించబడతాయి. సాంప్రదాయంగా క్రింది లక్షణాలను పరిగణనలోకి తీసికొనే వారు;

(1) శరీరం, కళ్ళు, వెంట్రుకల రంగు (2) కేశాకృతి (3) తల, ముఖం, శరీరంపై వున్న వెంట్రుకల పరిమాణం 4) ముక్కు, పెదవుల మందము 5) ముఖాకృతి, తల ఆకృతి 6) శరీర ఆకృతి.

ఇవేకాక అరుదైన కొన్ని లక్షణాలను కూడా పరిగణనలోకి తీసికొనడం జరిగింది. ఎపికాన్‌తిక్ ముడత, (epicanthic fold) షావెల్ అకృతి కలిగిన ముందరిపళ్ళు (shovel shaped incisors), మాంగోలాయిడ్ స్పాట్ (mongoloid spot) మున్నగునవి కొన్ని ఉదాహరణలు. శాస్త్రవిజ్ఞానం పెంపొందించటంతో జన్యుల క్షణాలు (జన్యు సంచలనం, రక్త సమూహాలు) మరియు భౌగోళిక సరిహద్దులు, వాతావరణ అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. అనేక విస్పార (large) ప్రజనన జనాభాలను (breeding populations) ఈ లక్షణాల గణాంక సమూహాల (statistical bundles) ద్వారా గుర్తించవచ్చు. ఉదాహరణకు యూరోపియన్‌లలో తెల్లని మేనిఛాయ, నున్నని లేక అలలులాగా వుండే వెంట్రుకల ఆకృతి, దట్టమైన శరీర కేశాలు, లెప్టోర్రైన్(leptorrhine) ముక్కు మధ్యరకం నించి పొడవైన ఆకృతి కలిగిన లక్షణాలు కలవు. ఈ లక్షణాలన్ని ఒక సముదాయంగా (bundle) యూరోపియన్‌లు కలిగి ఉంటారు.

BRAOU

ఈ యూరోపియన్ సమూహం నుండి యధేచ్ఛగా ఎంపిక చేసిన ఎంతో కొంతమంది వ్యక్తులు పైన చెప్పబడిన లక్షణ సముదాయం కలిగి ఉంటారు. అయితే ఈ లక్షణ సమూహం మరొక జాతి, ఉదాహరణకు, మధ్య ఆఫ్రికాన్‌లలో కనపడటం అత్యంత అరుదు.

3.3.2 జాతుల గుర్తింపులోని సమస్యలు

సమస్త మానవ సమూహంలో కొన్ని భౌగోళిక జాతులను (geographical races) మాత్రమే గుర్తించడం సులభం యూరోప్, మధ్య ఆఫ్రికా, తూర్పు ఆసియావాసులకు వారి జాతి లక్షణాలను ఆపాదించడం సులువు. అయితే ఉత్తర ఆఫ్రికా, దక్షిణ ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్, తూర్పు ఐరోపా, పశ్చిమ ఆసియా, ఇండియా, శ్రీలంక దేశాలలో నివసించే జాతులను గుర్తించడం, ఒక్కొక్క సమూహానికి దాని విశిష్ట లక్షణాలను ఆపాదించడం చాలా కష్టతరం. జాతులను గుర్తించడంలో కొన్ని ప్రతిబందకా (limitations) లున్నాయి.

a) జాతి అంతర్గత వైవిధ్యం

వివిధ జాతుల మధ్యకంటే, ఒకే భౌగోళిక ప్రాంతంలో నివసించే సజాతి సమూహం లోపలే ఒక్కొసారి శారీరక, శారీరక క్రియా (physiological) జన్యు (genetic) వైవిధ్యం అధికంగా కనపడుతుంది.

కొంతమంది వ్యక్తులను జాతి 'సారాంశాన్ని' (essence) వెలిబుచ్చడానికి విశిష్ట ప్రతినిధులుగా భావించడం తీవ్రమైన పొరబాటు. ఉదాహరణకు, ఉంగరాల జుట్టు, దళసరి పెదవులు, ముదురు మేనిఛాయ కలిగిన యూరోపియన్‌లను సంకర జాతీయునిగా భావిస్తారు. అయితే యూరోపియన్‌ల పూర్వీకులు బాహ్యలక్షణాలు ఈనాటి యూరోపియన్ జాతి లక్షణాలు కలిగి ఉండే వారని చెప్పలేం. అంతేకాక యూరోపియన్‌ల పూర్వీకుల సంక్రమణ చెందని ఇతర జాతులలో సంపర్కం లేని జాతిగా నిర్ధారించలేము. ప్రాతినిధ్య లక్షణాలు కావు అన్న లక్షణాలు యూరోపియన్‌ల పూర్వీకుల లక్షణాలు కావచ్చును. జన్యు సంచలనం (gene frequency) ఎక్కువగానూ, కొన్ని లక్షణాలకు ఎక్కువగానూ, కొన్నింటికి తక్కువగా ఉండవచ్చును. అయితే ఆధునిక జన్యుశాస్త్రం ప్రకారం, పెద్ద పెద్ద జనసమూహాలలో సంక్లిష్ట లక్షణాలను ఒకే రకమైన జన్యురూపం (genotype) ఉండటం జరుగదు అని తెలుస్తుంది. కనుక ప్రాతినిధ్యం లక్షణాలకు వ్యతిరేక లక్షణాలు ఒకే జాతి సభ్యులలో ఉండడం అరుదు కాదు. ఉదాహరణకు నాలుగున్నర అడుగుల పొడవైన ఇటూరి పిగ్మీలు (Ituri Pygmy) ఏడు అడుగుల పొడవైన వాతుసి (watusi) లు ఇద్దరూ ఆఫ్రికన్‌లే. అలాగే పాలినేషియన్‌లు, ఐను (Ainu) తెగ సభ్యులలో కాకసాయిడ్ లక్షణాలు మంగోలాయిడ్ లక్షణాలు ఉన్నాయి.

ఈ విధమైన జాతి అంతర్గత వైవిధ్యం ఉన్నందున భౌతిక మానవ శాస్త్రజ్ఞులు పెద్ద సమూహాలను ఉపజాతులుగా వర్గీకరిస్తారు. ఉదాహరణకు యూరోపియన్‌లను బాల్టిక్ (Baltic) నార్డిక్ (Nordic) , ఆల్పైన్ (Alpine) డైనారిక్ (Dinaric), మెడిటరేనియన్(Mediterranean) లుగా విభజింపబడినారు. ఈ ఉపజాతులలో కూడా అనేక లక్షణాలలో విస్తృతమైన వైవిధ్యం కనపడుతుంది.

b) భౌగోళిక జన్యు సంచలన వైవిధ్య అనుక్రమము (Clinal Variation)

జాతి వర్గీకరణ నియమాలను ప్రధాన జాతులైన యూరోపియన్, ఆఫ్రికన్, ఆసియన్‌లను వర్గీకరించడానికి ఉపయోగపడినా, మిగతా ప్రాంతాలలో నివశించే లక్షలాది జన సమూహాల వర్గీకరణకు అంతగా ఉపయోగపడవు. ఉత్తర ఆఫ్రికా, ఇండియా, శ్రీలంక, ఇండోనేషియా, న్యూగిని, మైక్రోనీషియా, పోలినేషియా, ఆస్ట్రేలియా, ఉత్తర దక్షిణ అమెరికాలలో నివసించే ప్రజలను ప్రధాన జాతులలోకి వర్గీకరించలేము. ఈ మూడు ప్రధాన జాతులలో ఎదురుచూడని లక్షణ సముదాయాలు మిగిలిన మానవ సమూహాలలో కనపడినాయి. ఉదాహరణకు సన్నని ముక్కు, పెదవులు, నొక్కుల జుట్టు, నల్లని మేనిఛాయ లేక ముదురు గోధుమరంగు కలిగిన లక్షలాది ప్రజలు ఉత్తర ఆఫ్రికాలో నివాస మున్నారు. ఎపికాన్‌తిక్ లేక మంగోలాయిడ్ ముడత (epicanthic fold) లేత గోధుమ వర్ణం నుంచి ముదురు గోధుమ వర్ణం కలిగిన మేనిఛాయ, ఉన్నివంటి జుట్టు కలిగిన బుష్‌మన్ - హొంటెంటోలు దక్షిణ ఆఫ్రికాలో ఉన్నారు. మధ్య ఆసియా లోని సమతల పచ్చిక మైదానాలలో నివశించే ప్రజలు ఎపికాన్‌తిక

BRAOU

మడత, నొక్కుల జుట్టు, లేత రంగుకళ్ళు, శరీరం, ముఖం మీద గణనీయమైన జుట్టు, మంగొలాయిడ్ స్పాట్, లేత మేనిఛాయ కలిగి యున్నారు. ఆసక్తికరంగా ఉత్తర జపాన్‌లో నివాసముండే ఐను (Ainu) తెగ ప్రజలు లేత మేనిఛాయ, స్ఫుటమైన కనుబొమలు, అతి దట్టమైన శరీర కేశాలు కలిగి వున్నారు.

పైన చెప్పిన వైవిధ్యం ఒక క్రమపద్ధతిలో ఎక్కువ లేక తక్కువ కావడం జరుగుతుంది. ఉదాహరణకు మెడిటరేనియన్ యూరప్‌లో కనబడే లేత మేనిఛాయ దక్షిణంగా నైలునది ననుసరించి మధ్య ఆఫ్రికాలో ముదురు మేనిఛాయగా క్రమేపి మారుతుంది. ఈ మధ్యలో మేనిరంగు ఛాయలో ఇతర ఏ విస్పష్టమైన మేనిఛాయ కనపడదు. ఎపికాన్‌తక్ ముదత జన్యువు పశ్చిమ ఆసియా ప్రాంతంలో అరుదుగా ఉండి తూర్పు ఆసియాలో అధికం అవుతుంది. అట్లాగే నొక్కు జుట్టు జన్యుసంచలనం తూర్పు ఆసియాలో అరుదుగా ఉండి యూరపులో ఎక్కువగా ఉంటుంది.

భౌగోళిక జన్యుసంచలన వైవిధ్య అనుక్రమము జరగడానికి మూడురకాలైన అవకాశాలను శాస్త్రజ్ఞులు ఊహించినారు. మొదటిది : జన్యు సంచలన అనుక్రమణ ప్రాంత ప్రజలు యూరోఫియన్‌లు, ఆఫ్రికన్‌లు, ఆసియన్‌ల మధ్య పరస్పర సంకరం వల్ల జనించి ఉండే అవకాశం. రెండవది : జన్యుసంచలన వైవిద్య అనుక్రమణ జనాభాలు (clinal populations) ప్రాథమికంగానే జాతి సమూహాలు కావచ్చును. మూడవ అవకాశం ఏమిటంటే ఈ క్లైనాల్ జనాభా పెద్ద జాతుల విభాగాలు కావచ్చు. ఈ మూడు అవకాశాలలో ఏది నిజవమైనదో నిర్ధారించడం కష్టం. అయితే జన్యు లక్షణ ప్రవణత (gradient of genetic characters) జాతులను వర్గీకరించడం ఎంత భారమైనదో సూచించుతుంది.

c) అనువర్తించని జన్యు సంచలనాలు (Non-conforming gene frequencies)

కొన్ని జన్యులక్షణాలు, ముఖ్యంగా బాహ్యంగా ప్రస్ఫుటమయ్యేవి భౌగోళిక జాతులలో ప్రత్యేకించి చూడవచ్చు. ఉదాహరణకు, భూమధ్య రేఖకు దగ్గరగా నివసించే జాతులు నల్లని మేనిఛాయ కలిగి ఉండటం సాధారణమే. జాతుల వర్గీకరణలో పూర్వార్ధం నుంచీ విస్తృతంగా వాడబడిన ప్రమాణాలలో అతి ముఖ్యమైనవి మేనిఛాయ, ముఖాకృతి. ఈ రెండు లక్షణాలు వివిధ జాతుల మధ్య ఏ క్రమంలో విస్తరించినాయో అదే క్రమానుసారం మిగిలిన లక్షణాలు విస్తరించబడినాయా అన్న విషయాన్ని చర్చించాల్సిన అవసరం వుంది. ఒక్కొక్క జాతి వైవిద్యం సూచించే లక్షణాలే కాకుండా జాతి వర్గాలతో సంబంధం లేకుండా అనేక జాతుల మధ్య విస్తరించి వున్న లక్షణాలను కూడా చూడవచ్చును.

వర్ణాంధత (colour blindness) అనువంశిక అవలక్షణం. ఇది మానవులను సర్వత్రా పీడించగలదు. అయితే ఆఫ్రికన్‌ల కంటే యూరోఫియన్‌లలో ఇది విస్తృతంగా ఉంది, కనుక వర్ణాంధత యూరోపియన్ జాతి విశిష్ట లక్షణమని అనగలమా? అనలేము. ఎందుకంటే వ్యవసాయక, పారిశ్రామిక యూరోపియన్ సమాజాలలో వర్ణాంధత విపరీత పర్యవసాన్ని కలుగజేయదు. వేట ఆధారంగా జీవించే ఆఫ్రికన్ సమాజలలో వర్ణాంధత ప్రమాద భరిత మవడం వల్ల, ప్రాకృతిక వరణం (natural selection) ద్వారా ఈ లోపమయిన జన్యువు వారీలో నశించిపోయింది. యూరోపియన్‌లలో వేట జీవనము ఆఫ్రికన్‌ల కంటే ముందుగానే ముగిసిన కారణంగా ఈ జన్యువు కాలక్రమేణా అధికం కాబడింది. అందుచేత ఈ లక్షణాన్ని యూరోపియన్ జాతి విలక్షణ లక్షణమనలేము.

అదేవిధంగా, ఎ,బి.ఒ. (ABO) రక్త వ్యవస్థల లోని రక్త రకం అన్ని ఖండాలలోనూ, అన్ని జాతుల లోనూ విస్తృతంగా విస్తరించియున్నది. స్కాట్‌లాండ్, మధ్య ఆఫ్రికా, సైబీరియా, ఆస్ట్రేలియాలలో ఈ రకం 70-80 శాతం ఉంది. అదేవిధంగా A రక్త రకం కూడా విస్తృతంగా విస్తరించబడియున్నది. అంటే రక్త రకాలకు (blood types) జాతుల రకాలకు అనువర్తితం లేదు. ఇదేవిధంగా సికెల్‌సెల్ అనీమియా మధ్య ఆఫ్రికాలో అధికంగా ఉంది. అయితే ఈ లక్షణం గ్రీసు, టర్కీ, యెమెన్, ఇండియా బర్మాలలో కూడా కనబడుతుంది. అయితే ఈ జన్యువు హెటిరోజైగస్ (Heterozygous) రూపంలో మలేరియా ప్రాంతాలకు పరిమితం కాబడింది. హైటిరోజైగస్ రూపంలో సికెల్‌సెల్ అనీమియా జన్యువు మలేరియాకు గురియైన వ్యక్తులు చనిపోకుండా రక్షిస్తుంది. కనుక ఈ జన్యువు భౌగోళిక విస్తరణకు కారణం ప్రాకృతిక వరణం (natural selection). జాతి పాత్ర ఇందులో లేదు.

పైన ఇచ్చిన ఉదాహరణల వలన మనం తెలిసికొన్నది ఏమంటే, కొన్ని జన్యు లక్షణాలు వాటి జన్యు సంచలనాలు

BRAOU

(gene frequency) ఏ ఒక్క జాతికి పరిమితం కాకుండా అనేక జాతుల మధ్య అనేక భౌగోళిక ప్రాంతాలలో విస్తరించి వున్నది. కొన్ని లక్షణాలు జాతి లక్షణాలతో అనుపర్తించవు.

d) అశాశ్వత జాతి లక్షణాలు

పురాతన జాతి శాస్త్రజ్ఞులు జాతిని శాశ్వతమైనది, అంతర్గతంగా సమగ్రత కలిగిన సమూహంగా భావించేవారు. ఈనాటి ముఖ్యమయిన భౌగోళిక జాతులు ఎన్నో వందల వేల సంవత్సరాల నుండి ఉన్నవేనని వారు వాదిస్తారు. కార్లటన్ కూస్ ప్రకారం 5 లక్షల సంవత్సరాల క్రితం మానవులు హోమో ఎరక్టస్ (Homo erectus) స్పీసీస్‌కు చెందిన వారుగా వుండి ఐదు భౌగోళిక జాతులుగా లేక ఉప స్పీసీస్‌లుగా విభజింపబడినారు. ఈ జాతులే ఈనాటి కి మార్పు నొందిక ఉన్నాయని అంటాడు. అయితే ఈ వాదన ఎంతో కాలం నిలువలేదు.

శారీరక లక్షణాలు శాశ్వతమైనవి, మార్పు చెందనవీ కావు. కొన్ని శరీర లక్షణాలు మానవ జీవిత కాలంలోనే అమూలాగ్రమైన మార్పుకు గురికావచ్చును. ఆస్ట్రేలియా ఆదిమ జాతి పిల్లలకు ఎరుపు జీరగల జుట్టు ఉంటుంది. వారు పెద్దవారు అయ్యేసరికి అది చిక్కని గోధుమ రంగు జుట్టుగా మారుతుంది.

e) పరిసర ప్రభావాలు

కొన్ని శరీర లక్షణాలు పరిసర ప్రభావాల పరంగా నిర్ణయించబడుతాయి. ఉదాహరణకు దట్టమైన అడవులలో నివసించే నీగ్రిటోలు పొట్టిగా, అరణ్యం వెలుపల నివసించే నిగ్రిటోలు పొడవుగా ఉంటారు. కనుక జాతులలో బహిర్గతమయ్యే కొన్ని లక్షణాలు ఆయా జాతులకు విలక్షణ మయినవి కావు.

f) ప్రమాణాల అసమానత

జాతులను వర్గీకరించడానికి ప్రమాణపూరకమైన లక్షణాలు లేవు. లక్షణాలను విడివిడిగానూ, ప్రత్యేకంగానూ ప్రమాణీకరించడానికి వీలుపడదు. మానవులలో అనేక జైవిక శారీరక లక్షణాలు అనేక విధాలుగా సంయోజన చెంది ఉంటాయి. సాధారణంగా ఒక జాతిని వర్గీకరించడానికి కొన్ని మూల లక్షణాలను ప్రమాణాలుగా తీసికొంటే, ఉపజాతి వర్గీకరణకు భిన్న లక్షణాలను ప్రమాణంగా తీసుకోబడతాయి.

పై నుదహరించిన సమస్యల కారణంగా జాతులను గుర్తించడం, వర్గీకరించడం అశాస్త్రీయమని అనేక మానవ శాస్త్రజ్ఞులు వాదిస్తారు.

BRAOU

మానవ జాతుల ప్రధాన విభాగాలు (Major Racial Types)

మానవ జాతులను ప్రధానంగా మూడు విభాగాలుగా వర్గీకరిస్తారు : (1) కాకసాయిడ్ (caucasoid) (ii) మాంగోలాయిడ్ (Mongoloid) (iii) నీగ్రాయిడ్ (Negroid), జాన్ ఫ్రెడెరిక్ బ్లూమన్ బాక్ (Johann Friedrich Blumenbach) మానవులను ఐదు ప్రధాన జాతులుగా వర్గీకరించినాడు :

(i) తెలుపు మేనిఛాయ కలిగిన కాకేసియన్‌లు

(ii) పసుపు పచ్చని మేనిఛాయ కలిగిన మంగోలియన్‌లు

(iii) నల్లని మేనిఛాయ కలిగిన ఇథియోపియన్‌లు

(iv) ఎర్రని మేనిఛాయ కలిగిన అమెరికన్లు

(v) గోధుమ మేనిఛాయ కలిగిన మలియన్‌లు

భౌగోళికపరంగా కూడా జాతుల విభజన జరిగింది. ఈ రకమైన విభజన చాలా ప్రాచర్యం కలిగి ఉంది. ఇందులో ముఖ్యంగా మూడు వర్గాలు కలవు. (i) ఐరోపా ఖండవాసులు, (ii) ఆసియా ఖండ వాసులు, (iii)మధ్య ఆఫ్రికా వాసులు.

హూటన్ జాతుల వర్గీకరణ (Hooton Racial Classification) అత్యంత ప్రాచుర్యంకలిగిన పథకాలలో ఒకటి.

హూటన్ జాతుల వర్గీకరణను వివరణాత్మకంగా చేసినాడు. ఇందులో మూడు ప్రాథమిక జాతులు (Primitive races) 28 ప్రాథమిక ఉపజాతులు కలవు.

3.3.3 జాతితత్వము (Racism)

జాతితత్వము ఒక డాంబకమైన ప్రాకృత సిద్ధాంతము. అది ఒక ఉద్రేక భరితమైన విశ్వాసము. దీని ప్రకారం, కొన్ని జాతుల ఆధీకృత ఉన్నత శ్రేణి ప్రకృతిపరంగా ఆపాదించబడి సంక్రమించిన వారసత్వంగా పరిగణించబడుతుంది. బుద్ధి సూక్ష్మత, హేతువాదశక్తి, సాంస్కృతిక విలక్షణం, ఉన్నత నడవడి, మేలిరకం నైతిక ప్రవర్తనలు జాతిపరంగా సంక్రమిస్తాయి అని జాతితత్వం చెబుతుంది. జాత్యాహంకారం, జాతి విపక్షత, జాతుల మధ్య సంఘర్షణలు జాతితత్వానికున్న హంగులు. జాతితత్వ సిద్ధాంత బలంతో కొన్ని జాతులను క్రమబద్ధంగా విపక్షతతో వర్గీకరించి, వెలివేయడం, అణగద్రొక్కడం జరుగుతుంది . దక్షిణ ఆఫ్రికాలో ఇటీవల వరకు పాటించిన అపార్థీడ్ (apartheid) అనే జాతి వెలివేత విధానం ఒక ఉదాహరణ.

19వ శతాబ్దంలో అనేక విద్యావంతులైన పాశ్చాత్యులు "శాస్త్రీయ జాతితత్వ" (scientific racism) సిద్ధాంతాన్ని ఆమోదించినారు. ఆసియావాసులు, ఆఫ్రికా వాసులు, అమెరికన్ ఇండియన్‌లు పారిశ్రామిక నాగరికత (industrial civilization) ను చైతన్య రహితంగా అసంపూర్ణంగా సిద్ధించుకొంటారు అని వీరు నమ్ముతారు. పాశ్చాత్యుల కున్న అనుపంశిక సామర్థ్యం (hereditary capabilities) నిమ్నజాతుల ప్రజలకు లేవు అని అంటారు. సుప్రసిద్ధ శాస్త్రజ్ఞులైన థామస్ హెచ్ హక్సలే (Thomas H. Haxley) క్రింది విధంగా శాస్త్రీయ జాతి తత్వాన్ని సమర్థిస్తాడు. 'యథార్థం తెలిసిన ఏ వివేకవంతుడు కూడా సగటు నల్ల జాతీయులు (Negroes) శ్వేతజాతీయులకంటే ఉన్నతులు కాదు కదా సరిసమానంగా నైనా తూగగలడని విశ్వసించడు. ఇది యథార్థమైనపుడు, ప్రతిబంధకాలను తొలగించి, న్యాయమైన, ఆశ్రిత పక్షరహిత, నిరంకుశత్వరహిత రంగాన్ని సిద్ధం చేసిన ఎడల, పొడుచుకొచ్చిన దవడలు కలిగిన మన బంధువులు, మేథోసంపన్నులు, పొందికైన దవడలు గల ప్రత్యర్థులతో మోసభరితంకాని, ఆలోచన భరిత పోటీలో విజయవంతంగా పోటీచేయగలరన్న విశ్వాసం కేవలం నమ్మశక్యం కాదు".

20వ శతాబ్దం నాటికి శాస్త్రీయ జాతితత్వం బలహీన పడిపోయింది. జాతితత్వ సిద్ధాంతాన్ని ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం పటాపంచలు చేసింది. మానవ జాతికి స్థూలంగా మూడు ప్రాథమిక లక్షణాలు కలవని భౌతికమానవ శాస్త్రం చెబుతుంది. (i) నిరంతరం మార్పునకు లోనయ్యే బాహ్యాకృత లక్షణాలు (Polymorphic) ; (ii) అనేక రకాలైన ఉపజాతుల లేక తెగల సమూహాలు (Polytypic), (iii) అనేక నమూనాలతో కూడిన జన్యు విశేషాలు (polygenic). ఈ కారణంగా అనేక రకాల మానవ సమూహాలు పరిణామ క్రమంలో పరిసర ప్రభావాల నేపథ్యంలో జనించడం జరిగిందే తప్ప ఆయా జాతులను కొన్ని లక్షణాల ఆధారంగా ఉన్నతమైన జాతులు అల్ప జాతులుగా విభజించడం శాస్త్రీయంగానే కాక నైతికపరంగా కూడా తప్పు.

జన్యు విశ్లేషణ ప్రకారం (genetic analysis) 94 శాతం భౌతిక లక్షణాల జన్యువైవిధ్యం (genetic variation) జాతుల మధ్య కాక ఒక్కొక్క జాతిలోపలే ఉన్నట్లు నిర్ధారణ అయింది. భౌగోళిక జాతులుగా వర్గీకరించబడిన సమూహాల మధ్య జన్యువైవిధ్యం 6 శాతం మాత్రమేనని నిరూపించబడింది. భౌగోళికంగా సమీపంగా ఉన్న జాతుల మధ్య జన్యువుల అతివ్యాప్తి (overlapping of genes) కలిగి ఉండటం కూడా కనిపెట్టబడింది. ఈ విధంగా భిన్నత్వం వివిధ జాతుల మధ్య కంటే ఒక్కొక్క జాతి అంతర్గతంగానే అధికమని నిరూపణ అయింది.

అయితే, జాతితత్వం పూర్తిగా నశించి పోలేదు. నవీన శాస్త్రీయ జాతితత్వం వాదులు ఇంకనూ జాతుల మధ్య జైవికమైన వైవిధ్యం కలదని విశ్వసిస్తారు. వారివాదన ఏమంటే అన్ని జాతులలోనూ చాలా వరకు జన్యుపరంగా నిర్దేశించబడిన సామర్థ్యం సాధారణంగా విస్తరించబడివుంటుంది. అయితే కొన్ని జాతులలో ఈ సాధారణ విస్తరణ (normal distribution) కు వివేధం (variance) ఎక్కువ వుంటుందని నవీన శాస్త్రీయ జాతితత్వవాదులు ప్రకటించినారు. నల్లజాతీయు ఆర్థికంగా శ్వేత జాతీయుల స్థాయికి ఎదగలేక పోవడానికి జన్యుపరకారణాలేవైనా ఉన్నాయా అని వీళ్ళు పరిశీలించనారంభించారు. అదేవిధంగా నల్ల జాతీయులు విద్యారంగంలో వెనుకబడి ఉండటానికి, వీరి పిల్లలు చదవడం, గణితం, తర్కం లాంటి రంగాలలో వెనుకబడడానికి వారి జన్యు వైఫల్యతను

BRAOU

కారణంగా చూపిస్తున్నారు. కార్ల్ పియర్‌సన్ (Karl Pearson) అను ప్రఖ్యాత జైవిక - గణాంక శాస్త్రజ్ఞుని ప్రకారం "మానవుని మెదడు జన్మతహా సిద్ధించిన ఫలితం (congenital product). జాతి, వంశ కారణాలు మాత్రమే దాన్ని నిర్దేశిస్తాయి. వైద్యపరంగా, అధ్యాపకుని బోధన ద్వారానో, తల్లిదండ్రులు, లేక కుటుంబ పరిసరాల ప్రభావపరంగానో" మానవుని మెదడును మార్పు చేయడం కుదరదు. బుద్ధి సూక్షత (intellegence) నల్లజాతీయులలో తక్కువ అని శాస్త్రీయ పరంగా నిరూపించుటకు ప్రయత్నం జరిగింది. మొదటి పరిశోధనలలో జాతికి బుద్ధి సూక్షతకు సంబంధం ఉందని తేలింది. అయితే మరికొన్ని అంశాలను పరిగణనలోకి తీసికొని పరీక్షించినపుడు పై సూచన వీగిపోయింది. వాతావరణ పరిస్థితుల ప్రభావం ముఖ్యమైన అంశంగా బయటపడింది. ఈ విధంగా జాతితత్వం సిద్ధాంతం మరుగునపడిపోయింది.

3.4 గోత్రం (CLAN)

బంధు సమూహాలలో గోత్రానికి (clan) ప్రత్యేకత ఉంది. ఇది ఏక రక్త బంధువర్గానికి (consanguineal kin group) చెందిన వంశానుక్రమ సమూహం (descent group). సాధారణంగా గోత్రాలు ఏక వంశానుక్రమ (unilineal descent) సమూహాలుగా ఉంటాయి. ఒకే పూర్వీకుని / పూర్వకురాల అనువంశిక సంతతి (descent) గా విశ్వసించబడటం వలననో, ఒకే గణచిహ్నం (Totem) కలిగి వుండటం వలననో, లేక ఒకే ప్రదేశంలో నివాసం ముండుట వలననో ఉమ్మడిగా పరస్పర బంధం కలిగిన వారమని భావించే ఒక తెగలేక కులం బహిర్వివాహ విభాగాన్ని గోత్రం అని అంత్రపాలాజికల్ నోట్స్ అండ్ క్వెరీస్ (Anthropoloigcal Notes and Querries) నిర్వచించింది. వెబ్‌స్టర్ (Webster) నిఘంటువు ప్రకారం గోత్రం (clan) అంటే ఒకే మూల పూర్వీకుని సంతతిగా భావించే అనేక గృహ యజమానులు వారి గృహపరివారాలు (households) కలసిన సామాజిక సమూహం. క్లాన్ (clan) అనే పదం స్కాట్లాండ్, ఐర్లండ్ దేశాలలోని కెల్ట్ (Kelt) జాతీయులకు చెందిన గాలిక్ (Gaelic) భాషకు చెందిన క్లన్ (clann) అనుపదం నుండి జనించింది. ఈ గాలిక్ పదానికి యధార్థంగా ద్విశాఖీయ రక్తసంబంధీకులు (bilineal kindred) అని అర్థం.

బ్రిటన్, అమెరికన్ మానవ శాస్త్రాలలో "గోత్రం" అనే పదాన్ని విభిన్న అర్థాలతో వాడుతారు. మార్గాన్ (Morgan) ను అనుసరించి అమెరికన్ మానవ శాస్త్రజ్ఞులు మాతృవంశపరంగా ఏర్పడిన ఏకరక్త సంబంధీకుల సమూహాన్ని క్లాన్ అని అంటారు. అదే సమూహం పితృవంశపరంగా ఏర్పడి ఉంటే, దాన్ని జెన్ (Gen) అని అంటారు. తన మొదటి రచనల్లో మార్గాన్ గోత్రాన్ని మాతృవంశీయ గోత్రం (matriclan) పితృవంశీయ గోత్రం (patriclan) అని విభజించినాడు.

బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞులు గోత్రాన్ని 'వంశ సిద్ధాంతం' (lineage theory) ప్రకారం నిర్వచిస్తారు. దీని ప్రకారం గోత్రం ఒక వంశానుక్రమ (descent) సమూహం. ఈ సమూహం ఒక శిఖరాగ్ర పూర్వీకుని (apical ancestor) వంశపారంపర్యానికి చెందినదిగా విశ్వసించబడుతుంది. అయితే వంశకర్త మేలికంగా కల్పితపరమైన (mythical) దిగా ఊహించబడుతుంది. అంటే వంశానుక్రమం కేవలం ఊహాజనితమై ఉండి కల్పిత వంశకర్త (ancestor) చే ఉత్పన్నమయిన సమూహంగా వ్యవహరింపబడుతుంది. గోత్రాన్ని ఈ భావనతో చూచినపుడు, గోత్రం అనేక విశిష్ట వంశాల (lineages) కూటమిగా భావించవచ్చు. ఈ కూటమిలో నున్న వంశాలన్నీ ఒక దానితో నొకటి నిర్దిష్ట సంబంధాలతో ఒకే పూర్వీకుని నించి ఉద్భవించినవిగా ఉంటాయి. ఈవిధంగా ప్రతిపాదించిన సమూహాలను సిబ్ (sib) అనడం సబబని ముర్డాక్ సూచిస్తాడు. సంక్షిప్తంగా బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞులు క్లాన్ (clan) పదాన్ని మాతృవంశానుక్రమ, పితృవంశానుక్రమ సమూహాలు రెంటికి కలిపివాడుతారు. అయితే అండ్రూలాంగ్ (Andrew Lang) సర్ జేమ్స్ ఫ్రేజర్ (Sir James Frazer) గోత్రాన్ని గణచిహ్న బంధువులు(totem kin) గా వ్యవహరిస్తే బాగుంటుందని అంటారు. ప్రస్తుతం క్లాన్ పదాన్ని వాడటం సామాన్య మయిపోయింది వంశానుక్రమ రీతిలో వాడవలసినపుడు మాతృవంశీయ గోత్రం, పితృవంశీయ గోత్రంగా వ్యవహరిస్తారు.

క్లాన్ పదం రాజీ బంధు సమూహం (compromise kin group) గా కూడా వ్యవహరించబడుతుంది. అంటే గోత్రం నివాస నియమాల మరియు వంశానుక్రమ నియమాల ఆధారంగా ఏర్పడుతుంది. అయితే ఈ రెండు

BRAOU

నియమాల మధ్య పొందిక (reconcile) ఏర్పడిన పక్షంలోనే రాజీ బంధు సమూహం ఉత్పన్నమవుతుంది. ఏక స్థానిక నివాసం(unilocal residence) , ఏక వంశానుక్రమం (unilineal descent) ల మధ్య రాజీకుదర్చడం ఎలాగా అన్నది సమస్య. ఎందుకంటే ఆగమ్యగమన నిషేధ నియమం (the rule of incest taboo) మరియు ఒకేచోట భార్యభర్తలు నివాసముండాల్సిన అవసరం కారణంగా ఏకవంశానుక్రమ రక్తసంబంధీకుల సమూహం (unilinear consanguineal kin group) అంతా ఒకే స్థానంలో కేంద్రీకరింపబడుట ఏ నివాస స్థల నియమం ద్వారానూ వీలుకాదు. అయితే ఒకే స్థానంలో కేంద్రీకరింపబడాలంటే, ఒక ఏక స్థానిక నివాస (పతి లేక పత్నీ స్థానిక) నియమానికి అనుకూలమైన ఏక వంశానుక్రమ నియమంతో కలపాలి. అంటే నివాస నియమం పత్నీ స్థానికమయినపుడు వంశానుక్రమ నియమం కూడా మాతృవంశానుక్రమంగానే ఉండాలి. ఈ పొందిక ద్వారా ఏక వంశానుక్రమ ఏక రక్త బంధు సమూహం నుండి కొంత మంది సభ్యులను తొలగించి (అంటే ఇంకొక సమూహానికి సభ్యులుగా పంపడం) కొంతమంది వైవాహిక బంధువులను సమూహంలోకి సభ్యులుగా చేర్చుకొనబడలతారు. సాధారణంగా తొలగించడం, చేర్చుకొనడం లింగ ప్రమాణ ఆధారంగానే జరుగుతుంది. ఒక ఏక రక్త సమూహం నుండి ఆ సమూహంలో జన్మించిన పురుషులను తొలగిస్తే అస్థానంలోకి ఇంకొక సమూహంలో జన్మించిన పురుషులు మొదటి సమూహ స్త్రీల భార్యలుగా చేర్చుకోబడతారు. పత్నీ స్థానిక పితృవంశానుక్రమ సమాజాలలో యుక్త వయస్కులైన ఆడవారిని పెళ్ళి చేసి వాళ్ళ భర్తల సమూహాలలోకి పంపుతారు. అంటే ఈ స్త్రీలు తమ పుట్టింటి సమూహాలలో సభ్యత్వాన్ని కోల్పోయి కొత్తగా తమ భర్తల సహాహాలలో సభ్యత్వాన్ని సంపాదించుకొంటారు. ఈ విధంగా ఒక లింగానికి చెందిన సభ్యులను తొలగించడం అదే లింగానికి చెందిన వ్యక్తులను మరొక సమూహం నుండి భర్తలుగానో లేక భార్యలుగానో చేర్చుకోవడం ద్వారా నివాస స్థల నియమం, వంశానుక్రమం నియమాల మధ్య రాజీ కుదిరి ఒక ఏకరక్త ఏక వంశానుక్రమ బంధు సమూహం స్థానికరింపబడ (localization) టానికి వీలవుతుంది. తద్వారా రాజీ బంధువర్గ సమూహం ఏర్పడుతుంది. ఈ సమూహం కాలక్రమేణా గోత్రంగా (clan) రూపొందించబడుతుంది.

ముర్డాక్ ప్రకారం ఏదైనా ఒక సమూహం గోత్రంగా వ్యవహరింపబడాలంటే అది మూడు అంశాల ఆధారంగా ఏర్పడి ఉండాలి.

1) ఏక వంశానుక్రమ () సూత్రం ఆధారంగా ఆ సమూహం సవివరంగా () ఏర్పడి ఉండాలి. ఏక స్థానిక () విస్తృత కుటుంబాలు (), బహిర్వివాహ డెమి () ఐ గోత్రుల మాదిరి బంధు సమ్మేళనం () కలిగియుండినా, వంశాను క్రమ సూత్ర () ఆధారంగా ఇవి ఏర్పడలేదు కాబట్టి వీటిని గోత్రం అనబడజాలవు.

2) నివాస స్థల ఐక్యత () కలిగి ఉండటం ఐక్యత () కలిగి ఉండటం గోత్రం రెండవ లక్షణం. నివాస స్థల నిబంధన () వంశాను క్రమ నిబంధనల మధు పొందక () ఉండాలి. పతీస్థానిక () నిబంధన మతృవంశానుక్రమ () నిబంధనతో పొసగదు. సాధారణంగా అనుసరించాల్సిన నివాస స్థల నిబంధనలకు అతీతంగా అధిగమించి ఇతర నివాస స్థల గోత్రం అని అనజాలము. ఒక సమూహం తన సంప్రదాయ నివాస స్థల నియమాన్ని విడనాడి అనేక రకాలైన నివాసాలను ఏర్పరచుకొంటే ఆ సమూహం తన గోత్ర ఉనికిని కోల్పోతుంది.

3) విశిష్టమైన యధార్థమైన సామాజిక సమగ్రత ()ను కలిగి ఉన్న సమూహాలు మాత్రమే గోత్రాలుగా పరిగణించబడతాయి. అస్తవ్యస్తంగా వ్యవస్థీకరింపబడి స్వతంత్రమేన కుటుంబాల సమూహాన్ని గోత్రం అని అనలేము. గోత్రం గుణయుక్త () సామూహిక రసా భావనలు () కలిగి ఉంటుంది.

పై మూడు లక్షణాలు గోత్రం విధిగా కలిగి ఉండాలని ముర్డాక్ చెబుతాడు.

అయితే కేవలం అవిరుద్ధమైన (compatible) నివాస స్థల నియమాలు మరియు వంశానుక్రమ నియమాలు ఉన్నంత మాత్రానా గోత్రం స్వయం చాలకంగా జనిస్తుందని అనలేము. నివాస స్థల నియమం పతీస్థానికమైనా, వంశానుక్రమం ఖచ్చితంగా పితృవంశానుక్రమమైనా, గృహపరివారాలు ఒక దానితోనొకటి పితృవంశీయ సంబంధం కలిగియున్న వాళ్ళు కేవలం ప్రక్కప్రక్కనే నివశించే పొరుగువారు మాత్రమే అయితే అలాంటి సమూహాలు గోత్ర సమూహాలు కానేరవు. ఏదో ఒక విషయంగానో, ఏదైనా ఒక అంశం లేక అంశాల పరంగానో, సమూహ సభ్యులు

BRAOU

వ్యవస్థీకృతులై ఉండాలి; ఉమ్మడి కార్య కలాపాలు చేపట్టాలి; సమూహ ఉనికి, శాశ్వతత్వానికి పెరుగుదలకు పాటుపడాలి. ఈ అంశాలకు తగినంత నిదర్శనాలు, ప్రమాణాలు ఉన్నపుడే, సమూహాన్ని గోత్రం అని పిలవబడాలి., ఉదాహరణకు మలనీషియాలోని దోబు (Dobuans of Malenesia) తెగలో వ్యవస్థీకరించబడి ఉండవు. ఈ తెగలో నివాస స్థానం, మాతృ వంశానుక్రమం ఒకదానితో నొకటి పర్యాయపరంగా (alternating residence and descent) మారుతుంటాయి. దోబు స్థానిక సముదాయాలు (local communities) ఏక వంశానుక్రమ తీరులో బంధువులైన స్త్రీ,పురుషులు సభ్యులుగా ఉంటారు. వీరితోబాటు తాత్కాలికంగా వారి భర్తలు, భార్యలు కూడా నివాసముంటారు. కానీ స్థానిక నివాసులకు (local natives) వైవాహిక బంధువులకు (official relatatives) మధ్య సామాజిక ఐక్యత పూర్తిగా లోపించి ఉంటుంది. ఈ కారణంగా దోబు స్థానిక సముదాయాలను గోత్రం అనజాలమని ముర్డాక్ అభిప్రాయపడతాడు.

3.4.1 గోత్రం రకాలు

ముర్డాక్ ప్రకారం నివాస నియమాలు, వంశానుక్రమ నియమాల ఆధారంగా నాలుగు రకాల గోత్రాలు ఆవిర్భవించడానికి సైద్ధాంతిక (theoretically) పరంగా వీలవుతుంది.

1. పితృవంశ గోత్రాలు (Patri-Clans)

పతీ స్థానిక నివాస నియమం ఆధారంగా పితృవంశానికి చెందిన పురుషుల నందరినీ స్థానీకృతం చేయడం ద్వారా పితృవంశ గోత్రాలు రూపొందుతాయి. ఈ సమూహంలో పితృ వంశీయ పురుషులతోపాటు అదే వంశానికి చెందిన అవివాహిత స్త్రీలు మరియు పురుషుల భార్యలు సభ్యులుగా వుంటారు. ఇదే వంశానికి చెందిన పురుషుల అక్కా చెళ్ళెళ్ళు వివాహానంతరం తమ భర్తల స్థావరాలకు తరలి వెళతారు. ఈ పితృవంశీయ గోత్రం సమాన నివాస స్థాన, వంశానుక్రమ నియమాల బద్ధంగా ఏర్పడింది.

2. మాతృ వంశీయ గోత్రం (Matri-clan)

ఒకే వంశానుక్రమానికి చెందిన స్త్రీలు మాతృ స్థానికంగా గుమికూడితే ఏర్పడే సమూహాన్ని మాతృవంశీయ గోత్రమని అంటారు. ఈ సమూహంలో వివాహితులైన యుక్త వయస్కులు సభ్యులు కాజాలరు.

3. మాతృ స్థానిక గోత్రం

మాతృ వంశానుక్రమ పరంగా సంబంధీకులైన పురుషులు (matrilineally related males) , వారి భార్యలు, అవివాహిత సంతానం కలిసిన సమూహాన్ని మాతృస్థానిక గోత్రం అంటారు. అవివాహిత పురుషులు తమ పితృవంశాన్ని వదలి మాతుల స్థానిక నియమాన్ని (avnunculocal residence)) అనుసరించి మాతృ వంశంలో సభ్యులుగా చేరుతారు. అంటే యుక్తవయస్కులు తమ తల్లిగోత్రానికి చెందుతారు. ఈ సమూహంలోని పురుష సభ్యులు మామ-అల్లుడు (uncle-nephews) గానో స్వంత (real) అన్నదమ్ములు లేక వర్గాత్మక అన్నదమ్ములు (classificatory brothers) గానో సంబంధం కలిగి ఉంటారు. వీరందరూ వేరు వేరు సిబ్ (sib) లకు చెందిన వారుగా ఉంటారు. ఈ సమూహంలో ఉన్న యుక్త వయస్కులైన స్త్రీలు తమ తరానికి (one's own generation) చెందిన పురుషులకు భార్యలుగానో లేక వదినా మరదళ్ళు గానో ఉంటారు. తల్లి వంశంలో జన్మించిన స్త్రీలు వివాహానంతరం తమ భర్తల మాతృవంశ సమూహంలోకి సభ్యులుగా మారుతారు. ఈ రకం మాతృవంశానుక్రమ సమూహాలలో స్త్రీలకు ప్రాతినిధ్యం తక్కువ. గోత్ర ప్రాథమిక సభ్యులు పురుషులే అయినా వారి వంశానుక్రమం మాతృ వంశానుక్రమ రీతిలో గణించబడుతుంది. మాతుల స్థానిక నివాసానికి వెళ్ళిన పురుషులు ఆ వంశంలోనే జన్మించిన స్వంత లేక వర్గాత్మక మేనమామ / మామల కూతుళ్ళను వివాహమాడిన, ఈ స్త్రీలు కూడా అదే వంశానికి గోత్రానికి చెందిన సభ్యులుగా పరిగణించబడుతారు. ఈ విధంగా మూడవరకం గోత్రం మాతృవంశాయ గోత్రం గాను మరియు మాతృవంశీయ మాతుల స్థానిక గోత్రం (avuncu-clan) కలయికగా సూచికమై ఉంటుంది. ఈ గోత్రంలో స్త్రీలు ఒక వంశానికి (lineage) పురుషులు వేరొక వంశానికి చెందుతారు. స్త్రీలు పత్నీ స్థానిక నివాస ఆచారాన్ని పాటిస్తే, పురుషులు మాతుల స్థానిక (avunculocal) నివాస ఆచారాన్ని పాటిస్తారు. అయితే మూల

BRAOU

బంధువులు ఏకవంశానుక్రమబద్ధ సంబంధీకులైనందున, ఈ మాతుల స్థానిక గోత్రం పితృవంశీయ గోత్రంగానూ, మాతృవంశానుక్రమ నియమాన్ని పాటించి మాతృ వంశంతో అనుబంధం చేసికొనడం వల్ల మాతృవంశీయ గోత్రంగా పరిగణింపబడుతుంది.

4) నాలుగవ రకం గోత్రం కేవలం సైద్ధాంతిక పర కల్పిత రూపమే గానీ మానవ సమాజాలలో వాస్తవంగా ఈ రకం గోత్రం కానరాదు. ఈ గోత్రంలో పితృవంశాన్ని (patri-clan) వయోజన స్త్రీలు చుట్టూ అనుబంధించడం ద్వారా ఏర్పడుతుంది. ఇందులో అవివాహిత స్త్రీలు తమ పితృవంశీయ అత్త (patrilincal aunt) లతో నివాసముంటూ, తమ భర్తలను తమ తోనే నివశించచేసుకొంటారు. ఈ నివాస నియమాన్ని (amitalocal) అని అనవచ్చును. ఈ విధమైన నివాస స్థల నియమం, పితృవంశానుక్రమ నియమంతో సమ్మేళనముతో ఏర్పడిన గోత్రాన్ని (amitalocal clan) లేక (amita clan)గా పిలువబడుతుంది. అయితే ఈ రకం గోత్రాలు ఇంతవరకు ఏ మానవ సమాజంలో ఉన్నట్లు ఆధారాలు లభించ లేదు.

పైన చెప్పిన నాలుగు రకాలే ఇంకనూ పలు రకాలైన గోత్రాలను గుర్తించవచ్చు. ఎల్.పి. విద్యార్థి, బి.కె. రాయ్‌ల ప్రకారం సమాజ నిర్మితిని (structure) బట్టి నాలుగు రకాలను గుర్తించవచ్చు

1) అనేక గోత్రాల కూటమిగా ఏర్పడిన సమాజం. అంటే మొత్తం సమాజం అంతా అనేక గోత్రాలుగా విభజింపబడి ఉంటుంది. దీన్ని మానో మెట్రిక్ నిర్మితి అని (monomatric structure) అంటారు.

2) కొన్ని తెగలలో గోత్రాలు రెండు సమూహాలుగా విభజింపబడి ఉంటాయి. అంటే సమాజం మొత్తం రెండు విభాగాలుగా విభజింపబడి ఒక్కొక్క విభాగంలో అనేక గోత్రాలు ఉంటాయి. ఈ విధంగా నిర్మితమైన తెగలలో ద్విశాఖ (moiety) వ్యవస్థ వుంటుంది. ఉదాహరణకు నీలగిరి 'తోడా'లలో రెండు అంతర్వివాహ శాఖలు గలవు: (1) తర్‌తజోల్ (Tharthazoll) (2) తెవిలియోల్ (Theveliole) . మొదటిదానిలో 12 గోత్రాలు రెండవ శాఖలో 6 గోత్రాలు కలవు. ఈ రకాన్ని డయా మెట్రిక్ నిర్మితి (Diametric structure) అని అనవచ్చును.

3) మూడవరకంలో గోత్రాలు రెండు కంటే ఎక్కువ కూటములుగా విభజింపబడి వుంటాయి. ఇక్కడ సమాజం రెండు కంటే ఎక్కువ విభాగాలుగా నిర్మితమై వుంటుంది. ఒక్కొక్క విభాగంలో అనేక గాత్రాలుంటాయి. ఈ విభాగాలను 'గోత్ర కూటమి' లుంటాయి. (phratry) అని పిలుస్తారు. ఉదాహరణకు రాజ్‌గోండు (Raj Gond) తెగ నాలుగు గోత్ర కూటాలతో నిర్మితమైనది. ఒక్కొక్క గోత్ర కూటమిలో అనేక గోత్రాలు ఉంటాయి.

4) కొన్ని సమాజాలలో గోత్రాలు ఉపగోత్రాలుగా విభజింపబడి ఉంటాయి. హో (Ho) కిల్లి (Killi) తెగలలో ఈ రకం గోత్రాలను చూడవచ్చును.

విద్యార్థి, రాయ్‌లు మరికొన్ని గోత్రాలను సూచించారు. ద్వివంశానుక్రమ శంఖువు గోత్రం (Bilineal conical clans) : ఈ గోత్రాలు తండ్రి గోత్రం తల్లి గోత్రంగా విభజింపబడి ఉంటాయి. దిమాసా కచారిస్ (Dimasa Kacharis) తెగలో ఈ రకం గోత్రాలను చూడవచ్చును. ఇక్కడ పురుషులకు తండ్రి గోత్రం, స్త్రీలకు తల్లి గోత్రం సంక్రమిస్తుంది.

విక్షిప్త గోత్రాలు (Dispersed Clans)

విక్షిప్త గోత్రాలు అనేక తెగలు, కులాలలో సర్వసామాన్యంగా ఉంటాయి. భౌగోళికంగా ఈ గోత్రాలు విస్తరించి ఉండటం వల్ల అనేక గోత్ర లక్షణాలు లుప్త స్థితిలో ఉంటాయి. కేవలం గోత్ర నామ ఆధారంగా బహిర్వివాహం జరుగుతుంది. గోత్ర సభ్యులందరూ ఒకే ఆచార సంప్రదాయాలు పాటించకపోవచ్చును. ఒక పరిమిత నివాస స్థలంలో లేక ప్రదేశంలో అనేక గోత్రాలు కలసి నివాసముండవచ్చును. నల్లమల అడవులలో నివశించే చెంచు తెగలలో అనేక గోత్రాలు కలసి నివాసముంటాయి.

ప్రాదేశిక గోత్రాలు (Territorial Clans)

ఒకే ప్రదేశానికి అంకితమై ఆ ప్రదేశాన్ని రక్షించుకొంటూ స్థావరం ఏర్పరచుకొన్న గోత్రాలను ప్రాదేశిక గోత్రాలు అని

BRAOU

అంటారు. ఈ ప్రదేశం గోత్ర మూలానికి ఆధారభూతం. గోత్ర మూలాంశాలైన పూర్వీకుల జానపద చరత్ర, గణచిహ్నాలు, మూలపూర్వీకుల సంతతి ఈ ప్రదేశంతో అత్యంత అనుబంధం కలిగి వుంటాయి. నాగా తెగలోని ఖేల్ (Khel) అని పిలువబడే గోత్ర సమూహాలు ప్రాదేశికమైనవి. చ్ఛతిస్‌ఘడ్‌కు చెందిన కామార్ (kamar) లలో మహాండియా, జోన్‌పిలా, సర్‌గుజియా, బస్తర్ హో అను గోత్రాలు ప్రాదేశిక మైనవి. అట్లాగా కేరళలలోని కన్నమూర్ జిల్లాలోని ఆదియన్ (Adiyan) తెగలో ప్రాదేశిక గోత్రాలు కలవు. వీటిని మండు (mandu) అని పేర్కొంటారు. బదక్ ముందు, తిరునెల్లిమండు, పొతర్ మండు మొదలైనవి ప్రాదేశిక గోత్రనామాలు.

ఈ విధంగా గోత్రాలను పలురకాలుగా విభజింపవచ్చు. అయితే ముఖ్యంగా వంశానుక్రమ విధానం ఆధారంగా ఏర్పడిన గోత్ర రకాలు ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకొంటాయి.

3.4.2 వ్యాప్తి

క్రింది పట్టిక వివిధ రకాల గోత్రాలు ఏ సమాజాలలో వున్నయో తెలియజేస్తుంది.

	గోత్రరకం	సమాజం పేరు
1.	మాతృవంశీయ గోత్రం (Matrilineal clan)	చూక్ (Chuuk of Pacific) నాయర్ (Nayars of Kerala), ఖాసీ, గారో (Khasi and Garo of Meghalaya)
2.	పితృవంశ గోత్రం (Patrilineal clan	న్యూగినిలోని కపౌకు (Kapauku of New Guinea) న్యూయర్ (Nuer of Sudan)
3.	మాతుల స్థానిక గోత్రం (avuncu clan)	హైదా, ట్లిన్ జిట్ (the Haida and Tlingit of N.W. Coast of North America) లొంగుదా (Longuda of N. Nigeria) ట్రోబ్రియాండ్ ద్వీపవాసులు (Trobrianders of Malanesia in Oceania
4.	మానో మెట్రిక్ గోత్రాలు	చెంచులు (Chenchus of Andhra Pradesh) అనేక హిందూ కులాలు (Several Hindu castes)
5.	డైయా మెట్రిక్ నిర్మిత గోత్రాలు	తోడా (Todas of Nilgiri)

3.4.3 గోత్ర లక్షణాలు

1. పురాణపర (mythical) లేక ఊహాజనత వంశకర్త గోత్రం సభ్యులకు మూలాధారం. గోత్ర సభ్యులందరూ ఈ వంశకర్త పారంపర్య సంతతిగా పరిగణించుకొంటారు. వంశకర్తలు మానవ మాతృలే కాక ఇతర జీవ, నిర్జీవ వస్తువులు , అంశాలు, చెట్లు చేమలు జంతుజాలాలు, ఇతర ప్రకృతి ద్విగ్ఘషయాలు కూడా వంశకర్తలుగా ఉండవచ్చు.

BRAOU

2. గోత్రం బహిర్వివాహపు సమూహం. గోత్ర సభ్యుల మధ్య అంతర్వివాహం నిషిద్ధం. అందరూ ఒకే రక్త సమూహానికి చెందిన వారవడంచేత, వివాహాలు గోత్రాల మధ్య జరుగుతాయి. ఈ వేరు వేరు గోత్రాలు కూడా వైవాహిక సంబంధాన్ని కలిగి ఉండాలి.

3. అనివార్యం కాకపోయినా, గోత్రాలకు గణచిహ్నం లేక బిరుదు లేక గుర్తులు, లేక టోటమ్ (Totem) ఉంటాయి. ఈ చిహ్నాలు సామాన్యంగా వంశ కర్తలకు సూచికలుగా ఉంటాయి. జంతువులు, పక్షులు, చెట్లు, ప్రకృతి అంశాలు, జీవ - నిర్జీవ వస్తువులు గోత్ర పూర్వీకుని ప్రతీకలుగా ఉండవచ్చు. లేకపోతే ఈ చిహ్నాలే గోత్ర టోటమ్‌లుగా ఉండవచ్చు. టోటమ్‌లు భక్తి భావాలతో ఆదరించబడి, వాటికి అగౌరవం లేక హాని కలిగించే ఏ ప్రక్రియలైనా (చంపడం, కాల్చడం, నరకడం, తినడం మొదలైనవి) నిషేధింపబడి ఉంటాయి. గోత్ర చిహ్నాన్ని విధిగా కాలానుక్రమంగా సభ్యులందరూ సాంప్రదాయ తీరులో పూజించవలె. కొన్ని సమాజాలలో టోటమ్‌కు ప్రతీకలుగా బొమ్మలు, గుంజలు నెలకొల్పబడి ఉంటాయి. గోత్ర సభ్యులు టోటమ్ నుండి జనితుల మయ్యామనే ప్రగాఢ విశ్వాసం కలిగి వుంటారు. ఆస్ట్రేలియా ఆదిమ సమాజాలలో టోటమ్ వృద్ధి చెందడానికి ప్రత్యేక తంతు (rites) లు జరుపుతారు. సివోక్స్ (Sioux) ఇండియన్‌లకు ఎల్క్ (elk) అనే జంతువు టోటమ్. ఇది అమెరికా ఖండంలో నివశించే లేడా జాతికి చెందిన కణుజు లాంటి జంతువు.

4. ప్రతి గోత్రానికి విశిష్ట నామం ఉంటుంది. గోత్ర సభ్యులందరూ ఆ పేరుతో పిలువబడుతారు. వ్యక్తుల పేర్లకు గోత్రాల పేరు జోడించడం అనేక ఆదిమ వాసుల మరియు ఇతర జాతులలో ఆనవాయితీ. ఏ విధంగా అయితే గోత్రాన్ని, క్లాన్ అని ఆంగ్ల భాషలలో అంటారో అదేవిధంగా ఒక్కొక్క సమాజంలో గోత్ర సమూహం ఒక పరిభాష పదం (term) తో పిలువబడుతుంది. ఉదాహరణకు చెంచుతెగలో గోత్రాన్ని 'కులం' అని, జైన్‌తియాలలో, ఖాసీలలో, 'కుక్' అని ఆథియన్‌లలో 'మందు', గారోలలో 'మచోంగ్' అని నాయక్‌లలో 'తరవాడ్' అని వ్యవహరిస్తారు.

5. ప్రతిగోత్రం తనదైన విశిష్ట ఆచార వ్యవహారాలు మతపర ఆచరణలు కలిగి వుంటాయి. ముఖ్యంగా టోటమ్‌కు సంబంధించిన తంతువులు నిర్వహించడం ముఖ్య కర్తవ్యంగా ఉంటుంది.

6. కొన్ని సమాజాలలో గోత్రం ఆస్తి హక్కు కలిగి ఉంటాయి. వర్తకుల ఆస్తులు గోత్ర ఆస్తులు వేరు వేరుగా ఉండవచ్చును. ఆదిమ సమాజాలలో అనేక రకాలైన వస్తువులు, సహజవనరులు, కట్టడాలు, విజ్ఞాన విశేషాలు ఆస్తిగా బావిస్తారు. ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలో నివసించే కోండులు (Khond) అనేక రకాల బిరుదులు గోత్ర ఆస్తిగా ఉంటాయి. మెలనీషియాలోని అంబ్రిమ్ ద్వీపం (Ambrim island) లో గోత్రంగా వ్యవహరింపబడే 'వంటిన్ బుల్' (vantinbul) అనే సమూహాలు ఆస్తి హక్కును కలిగి వుంటాయి. అట్లాగే పెంతికొస్తే ద్వీపం (pentecost island) లో వెరానా (Verana) అని పిలువబడే గోత్ర సమూహాలు ఆస్తి హక్కును కలిగి వుంటాయి. భోటా నాగ్‌పూర్‌కు చెందిన ముండా తెగలో ఖున్‌కట్టిదార్ పితృవంశీయ గోత్రం వ్యవసాయ భూములను ఆస్తిగా కలిగి ఉంటాయి. గోత్ర ఆస్తులు ఆర్థిక పరమైనవే కానవసరం లేదు. మరియా గోండులలో దేవాలయాలు, పవిత్ర స్థలాలు గోత్ర ఆస్తులుగా ఉంటాయి. పాటలు బిరుదులు, హైదాలలో - పదవులు, టికోపియాలో , గోత్ర ఆస్తులుగా ఉంటాయి.

7. గోత్రము వంశానుక్రమ పరంగానూ, వివాహానంతర నివాస స్థల నియమాల పరంగానూ వ్యవస్థీకరింప బడి ఉంటుంది. ప్రతి గోత్రానికి మూల బంధువులు (core kin) ఈ నియమాల పరంగా నిర్ణయించబడతారు. పితృవంశాను క్రమం అయితే పురుషులు మాతృవంశానుక్రమం అయితే స్త్రీలు మూల బంధువులవుతారు. వివాహానంతరం నివాస నియమాలననుసరించి వచ్చి చేరే సభ్యులు తమ ప్రాథమిక పుట్టింటి గోత్ర సభ్యత్వాన్ని కోల్పోయి, కొత్తగా చేరిన గోత్రం పేరును పొందుతారు.

8. సమాజంలోని సభ్యులను ఏకపార్శ్వ విభాగాలకు చెందిన వారిగా వర్గీకరించడం గోత్రముఖ్య లక్షణం. అగమ్యగమన నిషేధం, భార్యాభర్తలు సహ నివాసం నియమాల కనుగుణంగా ఈ వర్గీకరణ రక్తబంధువులు, వైవాహిక బంధు సమూహాలుగా ఏర్పడడానికి దోహదం చేస్తాయి.

BRAOU

9. గోత్రాలు సమిష్టి సమూహాలు (Corporate Groups) వలె వ్యవస్థీకృతమై ఉంటాయి. ఇవి సమిష్టి ఆస్తి పాస్తులు కలిగి ఉండటమే కాక అనేక కార్యక్రమాలు సమిష్టిగా నిర్వర్తిస్తాయి. గోత్రానికి చెందిన ఉత్సవాలు గోండుల గోత్రాలు నిర్వహిస్తాయి. టికోపియాలో గోత్ర సభ్యుని కర్మకాండలు జరుపుట గోత్ర సభ్యుల విధి.

10. సామాజిక నియంత్రణలో గోత్ర పాత్ర విశిష్టమైంది. తగినంత అధికారంతో సభ్యుల సామాజిక ప్రవర్తనను నియంత్రించే సంస్థగా పని చేస్తుంది. అజ్‌టెక్ లాంటి సమాజాలలో వివిధ గోత్ర పెద్దలు కలసి సమితి (council) గా ఏర్పడి రాజకీయ రణతంత్ర, కలహ విషయాలను పరిష్కరించుతారు.

11. కొన్ని సమాజాలలో గోత్రాలు వివిధ శ్రేణులుగా ఏర్పడి ఉంటాయి. ఉన్నతశ్రేణి గోత్రాన్ని రాచరికపు గోత్రంగా గౌరవించబడుతుంది. వంశపారంపర్య నాయకుడు (hereditary chief) ఉన్నత శ్రేణి గోత్రానికి చెందినవాడై ఉంటాడు. ఈ రకమైన శ్రేణిగోత్రాలు (ranked clans) ట్రిబ్రియాండ్ ద్వీపవాసులలో (Trobriand islanders), అషంతి (Ashanti) తెగలలో వున్నవి.

12. తన ఉనికిని గుర్తింపును (identity) కాపాడుకోవడం గోత్ర ధర్మం. తన సభ్యుల ఉన్నతిని కాంక్షించడంవలన, వారిని పరిరక్షించుకొనడం వలన గోత్రం తన ఆస్తిత్వాన్ని, శాశ్వతత్వాన్ని, అవిచ్ఛనతను నిలదొక్కుకొంటుంది. సభ్యుల హక్కులను ప్రయోజనాలను సమర్థించుచూ, సభ్యులకు జరిగిన అపకారానికి ప్రతీకారం తీర్చుకొంటూ, గోత్రం తన విశిష్టసమైక్యతను చాటుకొంటుంది.

3.5 సమాదాయం (COMMUNITY)

మార్గాన్ (Morgan) నుంచి లోయీ (Lowie) వరకు సామాజిక మానవ శాస్త్రజ్ఞుల కుటుంబం, సిబ్, గోత్రం లాంటి బంధుత్వ నమూహాలను అధ్యయనం చేయడానికి అత్యంత శ్రద్ధ కనపరచినారు. అయితే వారు స్థానికమైన, ఒకే ప్రాంతంలో నివాసముండే ప్రాదేశిక సమూహాలను అధ్యయనం చేయడానికి ఎక్కువ మక్కువ చూపించ లేదు. సమాజ శాస్త్రజ్ఞులు మాత్రం సముదాయక వ్యవస్థీకృతాలను (community organisation) అధ్యయనం చేయడంలో ఆసక్తి కనబరిచినారు. స్టీవర్డ్ (steward) మరియు లింటన్ (linton) అనే సామాజిక మానవ శాస్త్రజ్ఞులు ప్రాదేశిక సమూహాలను అధ్యయనం చేసి అలాంటి పరిశోధనలకు నాంది పలికినారు.

BRAOU

సమాజ శాస్త్రంలో సముదాయం అనే పదానికి స్థానిక సమూహం (local group) జట్టు (band) అనేవి పర్యాయపదాలు. ఈ చివరి రెండు సమూహాలను ఎక్కువగా సామాజిక మానవ శాస్త్రజ్ఞులు పరిశోధించినారు. ఈ సమూహాలన్ని స్థానికంగా ప్రాదేశికంగా వ్యవస్థీకృతమైనవి. స్థానిక సమూహం, జట్టు కన్నా సముదాయం చాలా ప్రాచుర్యం కలిగినది. సముదాయం, కుటుంబం సిసలైన సార్వత్రిక సామాజిక సమూహాలు (genuinely universal social groups). ఈ రెండు సమూహాలు ప్రతి సమాజంలోనూ ఉంటాయి.

సామాజిక మానవ శాస్త్రంలోనూ, సామాజశాస్త్రంలోనూ సముదాయం అనే పదానికి అనేక అర్థాలు కలవు. విస్తృతార్థంలో ఉమ్మడి ప్రయోజాలకోసం ఏకీకరించబడిన ప్రజల సమూహాన్ని సముదాయ మనవచ్చును.

3.5.1 నిర్వచనాలు

సమాజ శాస్త్ర వేత్తలు, సామాజిక మానవ శాస్త్రవేత్తలు సముదాయమనే పదానికి అనేక నిర్వచనాలు ఇచ్చినారు. కొన్ని నిర్వచనాలు క్రింది ఇవ్వబడినవి.

మెకఐవర్ (MacIver) ప్రకారం "ఏదైనా ఒక ప్రాంతంలో సామాజిక ఐక్యతతో సామాజిక జీవనాన్ని గడిపితే ఆ ప్రాంతాన్ని సముదాయమని" నిర్వచించినాడు.

బొగార్డస్ అనే సమాజ శాస్త్రవేత్త" ఒక నిర్ణీత ప్రాంతంలో సహభావంతో నివసిస్తున్న సామాజిక సమూహాన్ని సముదాయం" అని అంటాడు.

ఆగ్‌బర్న్ (Ogburn) నిమ్‌కాఫ్ (Nimkoph) ప్రకారం సముదాయమంటే "ఒక పరిమిత ప్రాంతంలోని సంపూర్ణ సామాజిక జీవన నిర్వహణ". ఈ నిర్వచనాలలో మనకు తెలిసేది ఏమిటంటే, సముదాయం అనే భావన ఒక భౌగోళిక ప్రాంతంగానీ, ఒక ప్రజా సమూహంగానో, లేక ఒక విశిష్ట జీవనశైలి గానో అర్థం అవుతుంది. ఈ మూడు అంశాలు - ప్రాంతం, సమూహం, జీవన విధానం - సముదాయంకు ప్రధానమయినవి.

3.5.2 ప్రయోజనాలు

ఈ భూ ప్రపంచంలో మానవులు ఒంటరిగా నివసించజాలరు. ఇరుగు పొరుగు కుటుంబాలను స్థల సామీప్యం / ప్రాదేశిక సామీప్యం (territorial propinquity) దగ్గరకు చేర్చి ఏకభావాన్ని కలుగజేస్తుంది. దీనికి ఇతర బంధాలు (bonds) బంధుత్వం, వర్గం, వృత్తి - సహకరిస్తాయి. తద్వారా, ముఖాముఖి సంబంధాలు కలిగి యున్న ఒక పెద్ద సమాజిక సమూహం జనిస్తుంది. ఈ విషయాన్ని వేయర్ (wayer) అనే సామాజిక శాస్త్రవేత్త ఎస్కిమో సమాజంలో నిరూపిస్తాడు. ఆయన ప్రకారం సముదాయ వ్యవస్థాపన (community organization) ప్రజలకు అనేక సదుపాయాల ప్రయోజనాలను కలగజేస్తుంది. కొన్ని ప్రయోజనాలు కింద ఇవ్వబడినవి.

1. సాంఘిక వ్యవహారాల (social intercourse) ద్వారా సంతృప్తి పొందుటకు అనేక అవకాశాలు కల్పించుతుంది.
2. సహకార ప్రయత్నంతో ఆహారాన్ని సంపాదించడం ద్వారా పుష్కలమైన పోషణ (abundant sustenance) నుకలుగ జేస్తుంది.
3. పరస్పరం ఆదుకోవడం ద్వారా, పంచుకోవడం ద్వారా, తాత్కాలికంగా ఎదురయ్యే ప్రాతికూల్య పరిస్థితులను లేక ఆశక్తతల నుండి రక్షణ కల్పిస్తుంది.
4. ఒకే సమూహంగా అనేక మంది జనులు కలసి ఉండటం వల్ల, భద్రతా భావం ఏర్పడుతుంది.
5. ఆర్థిక వ్యవస్థలో ప్రావీణ్యతనూ, శ్రమ విభజన కలుగజేసుకోవడం వీలవుతుంది.
6. సముదాయ వ్యవస్థాపన ద్వారా బ్రతకడానికి అనువైన అవకాశాలు అధికమవుతాయి.

పై కారణాల దృష్టా మరియు నేరుగా అనుభవించిన లాభాల దృష్ట్యా, సముదాయం ప్రపంచ వ్యాప్తంగా అన్ని సమాజాలలోనూ విస్తరించి యున్నది.

3.5.3 రకాలు

ఆర్థిక జీవన విధానాల ననుసరించి సముదాయాల రకాలు ఉంటాయి. సంచార జీవనం చేస్తూ ఆహార సంగ్రహణ, వేట, పశుపోషణ జీవనాధారాలుగా కలిగిన స్థానిక సమూహాలలో అభ్యస్తంగా (habitually) మకాం చేయు కుటుంబాలు ఉంటాయి. ఈ రకం సముదాయాల్ని జట్టు (band) అని అంటారు. వ్యవసాయ ఆర్థిక విధానానికి శాశ్వత మైన నివాస స్థలం అనువుగా ఉంటుంది. అలాగే చేపలు పట్టే జీవన విధానానికి కూడా శాశ్వతమైన నివాసం అనువుగా వుంటుంది. శాశ్వత నివాస స్థానం ఏర్పడినందున సముదాయం ఒక గ్రామం (village) లాగా ఏర్పడుతుంది. ఈ గ్రామంలో గృహాలన్ని కేంద్రీకృతమై ఉండవచ్చు.

కొన్ని గ్రామలు విస్తరించి ఉంటాయి. ఇక్కడ గృహాలు దూరదూరంగా చెదురుముదురుగా (dispersed) ఉంటాయి. ఇలాంటి సముదాయాల్ని ఇరుగుపొరుగు వాసాలు (neighbourhood) అని అంటారు.

స్థిర నివాస గ్రామాలలో కొన్ని రుతువులలో వేరొక చోట నివాసం తాత్కాలికంగా ఏర్పాటు చేసి కొనవచ్చు. కేంద్రీకృత గ్రామాలలో పాలాలవద్ద మకాం చేసికోవడం కూడా కద్దు.

ముర్డాక్ పరిశోధనలో మొత్తం 241, సమాజాలలో 39, సమజాలలో జట్లు 13, సమాజాలలో ఇరుగు పొరుగు వాసాలు 189, సమాజాలలో గ్రామాలు లేక పట్టణాలు ఉండినాయి.

BRAOU

పైన చెప్పిన రకాలు ఇంకనూ అనేక సముదాయాలను చూడవచ్చును. ముఖ్యమైనటువంటివి గిరిజన సముదాయం(tribal community), గ్రామీణ సముదాయం (rural community) నగర సముదాయం (urban community)

3.5.4 లక్షణాలు

1. ప్రమాణం

సముదాయం యొక్క పరిమాణం అతి చిన్నదిగా ఉండవచ్చును. రైన్‌డీర్ చుక్చీ (Reindeer chukchee) లలో రెండు లేక మూడు కుటుంబాలు కలసి సముదాయంగా ఏర్పడి వుంటాయి. సముదాయాల అత్యధిక ప్రమాణం ఎంత వుంటుందో నిర్ణయించడం కష్టం. ఎంత పెద్ద సముదాయం అయినా, సంప్రదాయానన్నుసరించి సన్నిహిత సంబంధాలను జరుపుకొనే దానికి వీలు ఉండాలి. ముఖాముఖిగా ఒకరితో నొకరు సన్నిహితంగా మెలగడానికి వీలుపడాలి. అత్యధిక ప్రమాణం వల్ల ఈ ప్రక్రియలు జరగనిచో అది సమూహం అనబడదు. గుడెనఫ్ ప్రకారం సముదాయాల ప్రమాణం 13 నుంచి 1000 వరకు గల జనాభా ఉండవచ్చు. సంచార జట్టులలో 50 మంది ఇరుగుపొరుగు వాసులలో 250 మంది, గ్రామాలలో 300 మంది వంతున నగటు ప్రమాణం కలిగి ఉంటాయి. చాలా వరకు జీవనాధార ఉపాధి సముదాయ ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. నగటున ఆహార సంగ్రాహక సముదాయాలలో 50 మంది, వ్యవసాయం, పశుపోషణ కలిగిన సముదాయాలలో 450 మంది జనాభా కలిగి ఉంటాయని గుడెనఫ్ అంటాడు.

2. ప్రాదేశికత్వం / నిర్దిష్ట నివాస ప్రాంతం (Territoriality)

సముదాయం సామాన్యంగా ఒక ప్రదేశాన్ని అంటి పెట్టుకొని ఉంటుంది. ఆ ప్రదేశంలో లభించే వనరులను తన జీవనానికి వాడు కొంటుంది. ప్రాదేశకత్వం సముదాయాలకి అత్యంత కీలక లక్షణం. నివాసముండే ప్రాంతం కేవలం నివాసానికే పరిమితమై ఉండదు. సముదాయ సభ్యులు తాము అంటిపెట్టుకొని ఉండే ప్రాంతంలో తమ జీవనానికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టుతారు. ఒక్కొక్క సముదాయానికి తన స్వంతమైన భూభాగం తన ఆధీనంలో ఉంచుకొంటుంది. అయితే తన ఆధీనంలోనున్న భూభాగం పై గల హక్కులు సార్వత్రికంగా ఒకే లాగా ఉండవు.

ఆహార సంగ్రాహక సముదాయాలలో తన భూభాగంపై సామూహిక హక్కు కలిగి ఉంటుంది. తనకు సంబంధించిన ప్రాంతంపై సముదాయంలోని ప్రతి సభ్యునకు సమాన హక్కు కలిగి ఉంటుంది. అయితే ఉత్తర అమెరికా ఈశాన్య ప్రాంతవాసులైన ఆల్‌గోన్ క్వియన్ (Alyonquian) తెగలో ప్రాదేశిక ప్రాంతం కుటుంబాలకు చెందిన ఉప విభాగాలుగా విభజించబడి ఉంటాయి.

పశుపోషణ సముదాయాలు కూడా ఈ విధమైన ప్రాదేశిక హక్కులు వ్యక్తిగత కుటుంబాలకు అపాదించబడి ఉంటాయి. అయితే వ్యవసాయ సముదాయాలలో సమిష్టి హక్కులు కలిగి ఉండటం చాలా వరకు అరుదు. సామాన్యంగా ఈ సముదాయాలలో భూమిపై హక్కు కౌలుదారి (feudal) పద్ధతిని గానీ వ్యక్తిగతంగా (private) కానీ ఉంటుంది. వ్యవసాయేతర భూమి మాత్రం సమిష్టి పర్యవేక్షణలో ఉంటుంది. ఈనాటి ఆధునిక కాలంలో పారిశ్రామిక, వాణిజ్య సమాజాలలో ప్రాదేశికత్వం ఆధారంగా సముదాయాలు ఏర్పడి ఉండటం చూడవచ్చు.

3. సాంగత్య జీవితం (Associative life)

సాంగత్య జీవనం గడపడానికి సముదాయం అనుకూలిస్తుంది. సముదాయానికి సాంగత్య జీవితం ఆయువుపట్టు. సముదాయ సభ్యులు ఒకరితో నొకరు అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఒద్దికగా ఉంటారు. సంక్లిష్టమైన పరస్పర వ్యక్తిగత సంబంధాల వలయం (complex network of interpersonal relationships) సభ్యుల నందరినీ ఒకటిగా ఉంచుతుంది. ఈ పరస్పర సంబంధాలు చాలా వరకు సంప్రదాయకతను పుణికి పుచ్చుకొని బంధుత్వ రూపంలో, చిన్నాపెద్ద, స్త్రీ పురుషుల తారతమ్యాలలో వ్యవస్థీకృతం కాబడుతుంది. ఈ ఆధారంగానే గోత్ర సమూహాలు, సమితులు (associations) ఏర్పడుతాయి.

BRAOU

4. సామాజిక నియంత్రణ (Social control)

సముదాయాలలోని సభ్యులు ఒకరితో నొకరు ముఖాముఖి సంబంధాలు కలిగి యుండటం వల్ల, వారి ప్రవర్తన అనేక విధాలుగా ప్రభావితమవుతుంది. బాధ్యతాయుత ప్రవర్తనకు ప్రేరణ, సూచనలు, ప్రతిఫలం ఉంటాయి. ఉల్లంఘనలు ధిక్కారణ ధోరణి దండనకు గురి అవుతాయి. సామాజిక బహిష్కరణ అత్యంత కఠిన శిక్షగా ఉంటుంది. ఈ శిక్షల ద్వారా సముదాయ సాంప్రదాయాలు విలువలు పాటించడానికి ఉత్ప్రేరణ కలుగుతుంది. అనుజ్ఞలు (sanctions) అమలు చేయడం ద్వారా స్థానిక సంస్కృతి రూపొందించడబడుతుంది.

5. సముదాయ సంస్కృతి

సముదాయానికి తనదైన సంస్కృతి ఉంటుంది. సామాన్యంగా స్థానిక సంస్కృతులు సామాజ సంస్కృతి పూర్తి భిన్నంగా ఉండదు. పక్క పక్కనే ఉన్న సముదాయాల మధ్య ఒకే రకమైన సంస్కృతులు ఉండవచ్చు. అయితే ప్రపంచ వ్యాప్తంగా సముదాయాలకు విశిష్ట సంస్కృతి ఉంటుంది. ఈ సంస్కృతి ద్వారా స్థానికంగా అనేక కార్యక్రమాలు సాగుతాయి.

6. అంతస్సమూహం

పరస్పర సన్నిహిత ముఖాముఖి సంబంధాలతో నిర్దిష్ట సంస్కృతితో సముదాయం ఒక అంతస్సమూహంగా (in group) రూపొందుతుంది. అంతర్గశాంతియుత స్థితి, చట్టం, క్రమబద్ధ ప్రవర్తన, సహకార ప్రయత్నాలు మున్నగునవి అంతస్సమూహం లక్షణాలు. ఒకరినొకరు ఆదుకోవడం వలననూ, తద్వారా మేలిక అవసరాలను సంతృప్తి పరచుకోవడం వలననూ, సామాజిక జీవనం ద్వారా మాత్రమే సాధించుకోగలిగిన ఇతరత్రా అవసరాలను తీర్చుకోవడం వలననూ, సముదాయ సభ్యుల మధ్య ఐక్యత, ఏకీభావం, విశ్వాసాభిమానాలు కలుగుతాయి. ఈ విధంగా సముదాయానికి సామూహిక శక్తి, ఉద్వేగం, సముదాయం అంతా ఒక్కటేనన్న ఎరుక కలిగి సర్వ స్వతంత్రాన్ని సమర్థించుకొని అంతస్సమూహంగా రూపొందుతుంది.

7. కలహశీల ప్రవృత్తి (Aggresive tendencies)

సముదాయ ప్రజలు ఒక్కొక్కసారి అనూహ్యమైన ఆకస్మిక ఆశాభంగాలకు గురికావలసి వస్తుంది. ఒక వ్యక్తి ఇతర వ్యక్తుల సహాయ సహకారాలు పొందదలచిన తనలో కలిగే కొన్ని మానసిక ప్రేరణలను (impulses) నిగ్రహించుకోవలసి వస్తుంది. నిగ్రహించుకోలేని పక్షంలో శిక్షకు గురి కావలసిన వస్తుంది. ఇందువల్ల వ్యక్తులు ఆశాభంగాలకు గురి కాబడి కలహశీల ప్రవృత్తిని బహిర్గ పరచుతారు. అయితే, సముదాయ సమిష్టి లక్ష్యాల దృష్ట్యా, సహకార సహాయాలు నిరాకరించబడతాయన్న ఆందోళన వలన ఈ ప్రవృత్తి అంతస్సమూహం లోపలే పూర్తిగా వ్యక్తమవదు. పర్యవసానంగా ఈ కలహ ప్రవృత్తి ఇతర సమూహాలకు వ్యతిరేకంగా వ్యక్తమవుతుంది. అంతస్సమూహాలలో ఉండే ఏకీభావం సముదాయాల మధ్య వ్యతిరేకత, కక్షాపూరిత వైఖరిగా ప్రతిబింబిస్తుంది.

8. స్వవర్గవాదం (Ethnocentrism)

అంతస్సమూహాన్ని ప్రశంసిస్తూ, బాహ్య సముదాయాల్ని వ్యతిరేక భావంతో చూసే ప్రవృత్తి మొట్ట మొదటగా సముదాయాల నుండీ ప్రారంభమయింది. దీనినే స్వవర్గవాదం అని అంటారు. ఈనాడు ఈ భావన సముదాయం కంటే పెద్ద సమూహాలలో ఉంటుందని భావించబడుతున్నది. అయితే దీని పరిధి స్థానిక అభిజాత్యం (local pride), కళాశాల శౌర్యం (college spirit) నుంచి మత అసహనం (religious intolerance) జాతి వివక్షతలు, వర్గపోరాటాలు, కుల వివక్షతలు, అంతర్జాతీయ కలహాల వరకు విస్తరించబడి యున్నది. చింతించవలసిన విషయం ఏమిటంటే సాంఘిక జీవనం ఎలా అయితే తప్పదో మానవులకు ప్రవృత్తి కూడా తప్పని సరి అయి ఉండటం. అయితే, సముదాయం గురించి చేసే పరిశోధనలలో ఈ సమస్యను నివారించడం ఎలా అని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

BRAOU

9. రాజకీయ సమూహం

ముఖాముఖి సంబంధాల వల్ల సముదాయం అనేక కార్యచరణ ఫలితాలను సాధిస్తుంది. లాంఛన ప్రాయమైన న్యాయస్థానాలు, కార్య విధానాలు లేకుండా సముదాయం క్రమపద్ధతిని, సంప్రదాయ ప్రమాణాలను, ప్రవర్తనలను పరిరక్షించు ప్రజాభిప్రాయ సేకరణతో అనుజ్ఞలను విధించి తీవ్ర ఉల్లంఘనలను అణచి వేస్తుంది. కనుక సముదాయం ఒక స్థానిక సమూహమేకాక ఒక రాజకీయ సమూహం అని భావించవచ్చు. ప్రాథమిక రాజకీయ వ్యవస్థ సముదాయం నుండి ఉద్భవించినాయని చెప్పవచ్చు.

10. స్వార్థపూరిత అధికారాభివృద్ధి (Selfish aggrandizement)

సామాజిక నియంత్రణ చేయడానికి సంక్రమించిన అధికారాన్ని దుర్వినియోగపరచి వ్యక్తిగత స్వార్థ పూరిత అధికార హోదా, ఐశ్వర్యం పెంపొందించుకోవడానికి సముదాయంలోని కొంతమంది వ్యక్తులు ప్రయత్నించి సఫలీ కృతులౌతారు. నాయకులు, జాగీదార్లు, మునిసిపల్ అధికారులకు ప్రత్యేక హక్కులు, అదనపు సౌకర్యాల, అక్రమార్జన (pelf) మున్నగునవి చేకూరుతాయి. సాంఘిక న్యాయ పరిరక్షణకు భంగం కలుగనంతవరకు నాయకుల అధికార దాహం, అక్రమార్జనలను ప్రజలు అంతగా పట్టించుకోరు. మితిమీరిన అధికారదాహం, కర్తవ్య నిర్లక్ష్యం ప్రజలలో తిరగుబాటు కలుగజేసి రాజకీయ పరివర్తనలకు దారితీస్తుంది.

11. పొరుగు సముదాయాలతో సంపర్కం

సముదాయాలు భౌగోళికంగా ఇతర సముదాయాలకు దూరంగా వుండినా, ఇతరులతో సంబంధాలు లేకుండా ఉండటం చాలా అరుదు. విపణి,వివాహం, ఆర్థిక సాంస్కృతిక కార్యకలాపాల వలన ఇతర సముదాయాలతో సంబంధాలు నెలకొని వుంటాయి. ఈ సంబంధాలు నెలకొని ఉండటానికి, సిబ్‌లు, మతం యొక్క ఉపతెగలు, సామాజిక వర్గాలు లాంటి ప్రత్యేక సామాజిక సమూహాలు ఉద్భవిస్తాయి. కాలక్రమేణా రాజకీయ ఏకీకరణ (political unification) జరిగి సముదాయం ఇంకొక రూపం దాల్చవచ్చు.

12. అనుబంధ లాంఛన సంస్థలు

చిన్న సముదాయాలలో రాజకీయ కార్యకలాపాలు, సామాజిక నియంత్రణలు దైనందిన కార్యక్రమాలతో పాటు అనిర్ణీతంగా (informally) జరిగిపోతుంటాయి. పెద్ద సముదాయాలలో సామాజిక నియంత్రణ సమిష్టి చర్యల పర్యవేక్షణ చాలా కష్టతరంగా ఉంటుంది. ముఖాముఖి సంబంధాలు తూచా తప్పక జరగేలా చూడడానికి సముదాయ వ్యవస్థ సరిపోనపుడు ప్రత్యేక లాంఛన ప్రాయంగా పనిచేసే వ్యవస్థల లేక ప్రత్యేక నిపుణులను నియమించుకోవాల్సి వస్తుంది.

13. సముదాయాల అంతర్గత నిర్మితి

సముదాయాలు అంతర్గతంగా విభజింపబడి ఉంటాయి. అతి సామాన్యంగా ఈ విభాగాలు గోత్రాలుగానో, వంశాలుగానో ఉంటాయి. వీటిని బంధుత్వ సముదాయా (kin - communities) లని అంటారు. ఇవే కాక సామాజిక వర్గాలు కూడా సముదాయాలలో ఉంటాయి. ఈ సామాజిక వర్గాలు ఆపాదించబడినవి కావచ్చు లేక ఆర్జించబడినవి కావచ్చు.

లింటన్ (Jinton) ప్రకారం సముదాయాలలో ముఠాలు (factions) కూడా ఉంటాయి. తోడాలలోని తర్‌తర్‌లో (thartharol) తైవాలియోల్ (Teivaliol) టికొపయా ద్వీపం లోని ఫయో (Faea) రవెంగా (Ravenga), హోపి తెగలో వైరుధ్య - మిత్ర ముఠాలు, అపినయె (Api) లోని గోత్ర కూటములు ఈ రకమైన ముఠాలకు ఉదాహరణలు. అతి సామాన్యంగా ఈ ముఠాలు ఒక్కొక్క సముదాయంలో రెండు మాత్రమే ఉంటాయి.

BRAOU

3.6 తెగ - కులం

3.6.1 తెగలు

భారతదేశంలో తెగలను అనేక పేర్లతో పిలుస్తారు. ఆదివాసులు, గిరిజనులు, వనవాసులు, పన్యజాతులు జనజాతులు, ఆదిమజాతులు, మున్నగునవి వ్యవహారంలో ఉన్న పదాలు. ప్రాచీన కాలంలో వీరు విషాదులు, కిరాతక, దస్యులు, ద్రావిడులు అని పిలువబడేవారు. ప్రాచీన పురాణాలలో తెగల గురించి అనేక సందర్భాలలో ప్రస్తావనా వర్ణనలు కలవు.

రాయ్ బర్మన్ (Roy Burman) ప్రకారం భారతదేశంలో 427 తెగలు కలవు. ఆంథ్రోపోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (Anthropological survey of India) ప్రకారం 314 తెగలు కలవు. భారత ప్రభుత్వము 1950లో 212 షెడ్యూల్ తెగల ఉండినట్లుగా నమోదు చేయబడింది. షెడ్యూల్ తెగల జనాభా దేశ జనాభాలో 9 శాతం ఉంటారు.

భారతదేశ తెగలు ఇతర దేశాలకు చెందిన గిరిజనుల వలెనే చిన్న చిన్న సమూహాలే. ఇవి చాలా వరకు స్వతంత్రమైన సామాజిక ఆర్థిక వ్యవస్థలు కలిగి బయట ప్రపంచంతో పరిమితమైన సంబంధాలు కలిగి ఉంటారు. భారతదేశంలోని తెగలు చాలా వరకు అంతరాష్ట్ర లేక అంతర్జాతీయ ప్రాంతాలలో నివాసమున్నారు. కొన్ని రాష్ట్రాలలో వారి పరిమాణం ఎక్కువగా ఉన్నది. ఈ తెగలన్నీ వివిధ సంస్కృతులు కలిగి వుంటాయి. వీరి ఆర్థిక జీవన విధానం కూడా వైవిధ్యంగా ఉంటుంది. సామాన్యంగా గిరిజనులు ప్రకృతి ఒడిలో నివశిస్తూ, విశిష్టమైన జీవన విధానాన్ని కలిగి యుంటారు. వీరి అలవాట్లు, అచారాలు, విలువలు, ప్రమాణాలు, సంస్కృతి అంశాలైన నృత్యం, పాటలు, మొదలైనవి చాలా ప్రత్యేకమైనవిగా ఉంటాయి.

నిర్వచనాలు

తెగ అనే పదాన్ని ఆంగ్లభాషలో ట్రైబ్ (tribes) అని అంటారు. ఆ ఆంగ్ల పదానికి మూలం ప్రాచీన రోమన్ పదమైన ట్రైబస్. ఇది రోమన్ పాట్రిసియన్ క్రమం (patrician order) లోని మూడు భాగాలలో ఒక విభాగం. ఇది స్వతంత్రమైన విభాగంగా ఉండేది. అయితే ఈ పదానికి ఇంకా అనేక అర్థాలు కలవు. ఈ పదం జాతి (race) అనే పదానికి పర్యాయపదంగా కూడా వాడబడింది.

ఒక్కొక్క తెగ కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగి ఉండటం చేత అన్ని తెగలను దృష్టిలో ఉంచుకొని సమగ్రమైన నిర్వచనం రూపొందించడం చాలా క్లిష్టమైనతరం. ఒకే ప్రభుత్వం కలిగి, ఒకే భాష మాట్లాడుతూ ఒకే రకమైన సంస్కృతి కలిగిన సజాతీయమైన సమాజాన్ని 'తెగ' అని అంటారు. ఐ.యమ్. లూయిస్ (I.M. Lewis) ప్రకారం గిరిజన సమాజాల పరిమాణం చిన్నదిగా ఉండి పరిమిత ప్రాంతంలో నివాసమేర్పరచుకొని, పరిమితమైన సామాజిక, రాజకీయ సంబంధాలు కలిగి, అంతే పరిమితి అయిన నైతిక నియమావళి, మతం, ప్రపంచ అవలోకనం కలిగి యుంటారు.

మజుందార్ 'కొన్ని కుటుంబాలు లేదా కొన్ని కుటుంబ సముదాయాల మధ్య సమైక్యత వుండి ఒకేపేరుతో వ్యవహరింపబడుతూ, వారందరూ ఒకే నిర్ణీత ప్రదేశంలో నివశిస్తూ, ఒకే భాష మాట్లాడుతూ, ఒకే రకమైన వైవాహిక నియమాల్ని పాటిస్తూ, ఒకే రకమైన ఆహార విధానాన్ని అవలంబిస్తూ పరస్పర సహకార భావం కలిగి ఉండి, వారి మధ్య పరస్పర అనుబంధ ముండే సమూహాన్ని 'తెగ' అని అంటాడు. ఒక తెగ సామాన్యంగా అంతర్వివాహ సముదాయం.

పరిణామ క్రమంలో 'తెగ'ను వ్యవహరించినపుడు 'తెగ'ను ఇంకో రకంగా నిర్వచింపబడుతుంది. దీని ప్రకారం కొన్ని స్థానిక సముదాయాలు ఒకే సంస్కృతి లక్షణాలు కలిగి ఒక మాదిరి రాజకీయ నాయకత్వంతోనో లేక రాజకీయ వ్యవస్థాపనతోనో స్థానికేతరంగా ఏకీభవించబడిన సమూహాన్ని తెగ అని వ్యవహరింపబడుతుంది.

BRAOU

ఈ విధంగా అనేక నిర్వచనాలు ప్రతిపాదించబడ్డాయి. భారతదేశంలోని తెగలను నిర్వహించడానికి ప్రయత్నాలు జరిగినా అవి తెగల వైవిధ్యతను సమగ్రంగా నిర్వచనాల్లో రూపొందించలేకపోయాయి.

భారతదేశంలో తెగలను గుర్తించడం, బ్రిటిష్ పరిపాలన కాలం నుండి ప్రారంభమైంది. 1930 ప సంగ్రం నుంచి తెగల జాబితా తయారు కాబడింది. భారత ప్రభుత్వ ఉద్దేశ్య పూర్వకంగా నిర్దిష్టమైన నిర్వచనాన్ని ఉపయోగించుకోలేదు. ఆర్టికల్ 342 (1) రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన తెగలను దేశాధ్యక్షుడు బహిరంగంగా ప్రకటిస్తారు. తెగలను నిర్వచించడంలో గల సమస్యల దృష్ట్యా భారత రాజ్యాంగంలో తెగను నిర్వచించలేదు. రాజ్యాంగంలో కనపరిచిన తెగలను షెడ్యూల్డ్ తెగలు (Scheduled Tribes) అని అంటారు.

3.6.2 తెగల లక్షణాలు

క్రింది లక్షణాల ఆధారంగా భారతదేశంలో తెగలను గుర్తిస్తారు. అవి 1. ఆదిమ సంస్కృతి లక్షణాలు (primitive traits) 2. ప్రత్యేక సంస్కృతి (distinctive culture) 3. భౌగోళిక నిశ్శాలాక్ (geographical isolation) 4. బయటి ప్రపంచంతో సంబంధం కలిగించుకొనేందుకు సిగ్గుపడడం 5. వెనుకబడినతనం (backwardness)

ఆదిమ సంస్కృతి

తెగల సంస్కృతి ప్రాచీనమైనది. చరిత్రకు పూర్వమే జనించి యుండినది. ఆదిమ సమాజాలను ప్రాకృత సమాజాలను సమాంతరాలుగా భావిస్తారు.

ప్రత్యేక సంస్కృతి

తెగల సంస్కృతి ఇతర జాతుల మతాల సంస్కృతులతో పోల్చితే చాలా ప్రత్యేకత కలిగియుంటుంది. గ్రామాలలో చూసే జానపద సంస్కృతులకన్నా ఇంకా విలక్షణంగా ఉంటుంది. వాళ్ళ ఆచార వ్యవహారాలు, మత విశ్వాసాలు, రాజకీయ వ్యవస్థాపనలు, నైతిక ప్రవర్తనలు, కుటుంబ వ్యవహారాలు, బంధుత్వం, ఆర్థిక సంబంధాలు అనేకం చాలా విలక్షణమైనవిగా ఉంటాయి. ఈ తెగల సంస్కృతి చాలా వరకు సహజమైనదిగా ఉంటుంది. అయితే బయట ప్రపంచం నుండి అనేక అంశాలను ఇతర తెగల/కులాల/మతాలకు చెందిన లక్షణాలను వీరు అలవరచుకొన్నారు.

భౌగోళిక నిశ్శలాక లేక ఏకాంతత (Geographical isolation):

తెగలు సాంప్రదాయకంగా ఏదో ఒక ప్రాంతాన్ని అంటి పెట్టుకొని ఆ ప్రాంతంలోనే, నివాసముంటూ, ఆ ప్రాంతంలో దొరికే వనరులపై ఆధారపడి తమ జీవనాన్ని సాగిస్తారు. ఇతరులతో కలసి ఉండడానికి, వీరికిష్టముండదు. బయటి ప్రపంచంతో వీలైనంత వరకు పరిమితమైన సంబంధాలు కలిగి ఉంటారు. ఈ సంబంధాలు కూడా స్థానికమైనవే కాక సాంప్రదాయికమైనవి. ఇతర జాతులు, కులాలు తెగల స్థావరంలోకి చొరబడితే వీరు ఇంకనూ కఠిన ప్రదేశాలకు చేరుకుంటారు. అయితే ఆధునిక సమాజంలో పూర్తి నిశ్వలాకత అన్నది కేవలం మిథ్య మాత్రమే. రోడ్లు, ప్రసార సాధనాలు ప్రగతి చెందడంతో మారుమూల గ్రామాలు కూడా బయటి ప్రపంచంతో సంబంధాలేర్పడినాయి. తెగల విషయంలో గమనించవలసినదేమిటంటే ఈ నాటికీ వారు అటవీ ప్రాంతాలలో, మారుమూల ప్రదేశాలలో కఠినమైన భౌగోళిక పరిస్థితులు కలిగిన ప్రాంతాలలోనే నివాసముంటున్నారు.

సిగ్గుపడే స్వభావం

తెగలు ఇతర జాతుల వారితోనూ బయటి వ్యక్తులతోనూ సంభాషించాలన్నా, సంబంధాలు నెరపాలన్నా చాలా సిగ్గుపడతారు. ఈ ప్రవర్తన చాలా తెగలలో కనపడతాయి. అయితే కొన్ని తెగల ప్రజలు ముభావంగా ఉంటారు. కొన్ని తెగలలో దుడుకు స్వభావం, ఉద్రేక స్వభావం చూడవచ్చును. మరికొన్ని తెగలలో స్నేహ, అభిమానభరితమైన ప్రవర్తనను గమనించవచ్చు.

BRAOU

వెనుకబడిన తనం

సాంఘికంగా, ఆర్థికంగా, ఆరోగ్య, విద్య, విషయాలలో తెగలు వెనుకబడి ఉంటారు. వారి సాంకేతిక పరిజ్ఞానం, పనిముట్లు పురాతనమైనవి. ఉత్పత్తి చాలా తక్కువగా ఉంటుంది. చాలా వరకు శరీరశ్రమ ఆధారంగా జీవనోపాధిని సిద్ధించుకొంటారు. ఆర్థికంగా చాలా వరకు స్వయం సమృద్ధమై (self-sufficient) ఉండినా, పర్యావరణంలో స్వల్పమార్పులు వీరిని అమితంగా ఇబ్బంది పెడతాయి. కాలానుగుణ మార్పుల ప్రకారం వీరు ప్రకృతికి లోబడి ఉంటారు.

పై లక్షణాలేకాక మరికొన్నింటిని క్రింద తెలుసుకొంటాము.

రాజకీయ వ్యవస్థాపనలు తెగలలో వివిధ రకాలుంటాయి. కొన్ని తెగలలో సర్వసమానత్వం (egalitarian) సూత్రంపై ఆధారపడి కేవలం ప్రజాభిప్రాయం ఆధారంగా పనిచేసే తాత్కాలిక రాజకీయ సమూహాలుంటాయి. యుద్ధవీరులు కలిగిన తెగలు కొన్ని ఉంటాయి. గ్రామ స్థాయిలో, గోత్రస్థాయిలో, గోత్ర కూటమి స్థాయిలోనూ రాజకీయ సంస్థలు ఉండవచ్చు.

తెగలలో కొన్ని ప్రత్యేక సంస్థలు ఉంటాయి. ఇవి గ్రామానికి కావలసిన సదుపాయాలను సమకూర్చుతాయి. మురియా గోండులలోని గోతుల్ అనే బాల బాలికల అతిథిగృహం అలాంటి ఒక సంస్థ.

3.6.3 కులం

భారతదేశం అనేక మతాల, తెగల సంగమం. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, పార్శీలు, సిక్కులు, బౌద్ధులు మరియు గిరిజనులతో కూడుకున్న అనేక సముదాయాల కూటమి. కులవ్యవస్థ, తెగల సంస్కృతి భారతదేశానికున్న ముఖ్య ప్రత్యేకతలు. అయితే మన దేశానికి సామాజికంగా ఒక విశిష్టత ఉంది. అది ఏమంటే కులం మరియు తెగలు. సమాజశాస్త్రం, సామాజిక మానవ శాస్త్రాలలో కుల వ్యవస్థ ఈనాటికీ ఒక క్లిష్టమైన పరిశోధనాంశం. తెగలకు కూడా అత్యంత ప్రాధాన్యం ఉంది. వాటి ప్రత్యేక సంస్కృతి ప్రపంచం మొత్తంగా ఆసక్తి రేకెత్తించింది. పూర్తిగా పరిణామం చెందని కులాలు ప్రపంచంలో అనేక చోట్ల ఉండినా హిందూ సమాజంలో కులవ్యవస్థ, కుల సిద్ధాంతం, (caste ideology) అత్యంత పటిష్టంగా అనేక అంశాల ఆధారంగా గట్టిగా కుదింపబడిన వ్యవస్థగా రూపొందింది. అందుకే కొంతమంది కులవ్యవస్థ హిందూ సమాజానికి అసమానమైన దృగ్విషయంగా పరిగణిస్తారు.

BRAOU

ప్రాచీన భారత దేశంలో ప్రధానంగా నాలుగు వర్ణాలు ఉండేవి. 1. బ్రాహ్మణ 2. క్షత్రియ 3. వైశ్య 4. శూద్రులు. వీటిని చతుర్వర్ణాలు అని అంటారు. ఇవికాక పంచములు లేక అస్పృశ్యులు అనే వర్ణం కూడా ఉండేది. చరిత్ర ప్రకారం కాలక్రమేణా కులాలు ఉపకులాలు ఆవిర్భవించినాయని తెలుస్తుంది. ఒక్కొక్క కులానికి ప్రత్యేకమైన విధులు, ధర్మాలు, వృత్తులు, సంస్కారాలు కలవు. కుల కట్టుబాట్లు చాలా నియమనిష్ఠలతో పాటించబడతాయి. భౌగోళిక, ఆర్థిక, సాంఘిక పరిస్థితుల దృష్ట్యా కుల వ్యవస్థ జనించిందని కొందరు అభిప్రాయపడితే ఇది ముఖ్యంగా వర్ణాల విభజన అని దోపిడీ వ్యవస్థ అని కొందరు గర్హిస్తారు. ఇండియాలో సుమారు 3000 కులాలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలో అస్పృశ్య కులాలని షెడ్యూల్ కులాలు(scheduled castes) గా వ్యవహరించబడుతున్నాయి.

ఈనాడు భారతదేశ సమాజంలో ఊహించలేని మార్పులు సంభవించినాయి. నగర సమాజాలు ఎక్కువ కావడం, పారిశ్రామికీకరణ, ఆధునీకరణ, పాశ్చాత్యీకరణ, లాంటి పరివర్తనలు భారతదేశంలో చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పటి లిటిల్ రిపబ్లిక్ (little republic) ల ఏకాంతత/వివక్తత (isolation) విచ్ఛిన్నమై ఈనాడు విశాల భారతదేశ సమాజంలో విలీనమైనాయి. కొత్త వృత్తులు, కొత్త సంబంధాలు, కొత్త వ్యూహాలు, కొత్త రాజకీయ విలీనాలు కుల రాజకీయాలు, కొత్త రాజకీయ పూరిత కుల నినాదాలు, సిద్ధాంతాలు, మున్నగునవి ఈనాడు విస్తృతంగా జరుగుతున్నా పరిణామాలు. కుల వ్యవస్థలోనూ, తెగల జీవన శైలిలోనూ అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. క్రింది పుటల్లో కులము, తెగ అంటే ఏమిటో వివరంగా తెలిసికొని వీటి రెండింటి మధ్యగల భేదాలు, సారూప్యాలు, సంబంధాలు తెలిసికొంటాము.

3.6.4 నిర్వచనాలు

కులం అనే పదానికి ఆంగ్ల రూపకమైన కాస్ట్ (Caste) క్యాస్టా మూలం. 1563 లో గార్సియా డిఓర్టా (Gorshia-D-orta) అనే శాస్త్రవేత్త తొలిసారిగా కాస్ట్ పదాన్ని పేర్కొన్నాడు. ఈ పదాన్ని పోర్చుగీసు వర్తకులు పశ్చిమ తీర భారతీయులను వర్ణించేందుకు వాడినారు.

కులం అనే పదం సర్వసామాన్యమైనది. హిందూమతంలో జన్మించిన వ్యక్తి ఏదో ఒక కులానికి చెందుతాడు. కులానికి చెందడం అంటే కులంలో పుట్టడం అని అర్థం. కులాన్ని సామాజిక స్తరీకరణలో ఒక వ్యక్తి హోదా, వృత్తి మొదలైనవి నిర్ణయించే అంతర్వివాహ వారసత్వ సమూహంగా నిర్వచింపవచ్చు.. కులాన్ని అనేకమంది శాస్త్రవేత్తలు నిర్వచించినారు. కొన్ని నిర్వచనాలు క్రింద ఇవ్వబడినాయి.

1. సర్ హెర్బర్ట్ రిస్లే (Sir Herbert Risley) కులాన్ని ఇలా నిర్వచించినాడు. 'ఒకే మూల పురుషుడు కలిగి ఒకే అనువంశిక వృత్తిని పాటిస్తూ, అంతర్వివాహ నిబంధనలను పాటిస్తూ ఒకే పేరుతో చెలామణి అయ్యే కుటుంబాలు లేదా బంధుత్వ సమూహాల సాధర్మ్య సమూహం'.

2. ప్రఖ్యాత మానవ శాస్త్రవేత్త యం.ఎన్. శ్రీనివాస్ () ప్రకారం కులం అంటే వారసత్వమైన, స్వకుల వివాహం, సాంప్రదాయసిద్ధమైన వృత్తి సంబంధాలు కలిగియుండి, స్థానిక సముదాయ స్తరీకరణ శ్రేణిలో ఒక ప్రత్యేకమైన అంతస్తును కలిగి ఉండే సమూహం.

3.6.5 కుల వ్యవస్థ ఆవిర్భావం

కుల వ్యవస్థ ఆవిర్భావం గూర్చి అనేక వర్ణనలు సిద్ధాంతాలు ప్రతిపాదించబడినవి.

ఘర్వే (Ghurye) ప్రకారం ఆర్యులు మన దేశంలోకి ప్రవేశించిన తరువాత తమ ఉనికిని కాపాడుకోవడానికి కుల వ్యవస్థను సృష్టించినారు అని అభిప్రాయపడినాడు. ఈయన ప్రకారం ఆర్యులలో మూడు వర్ణాలు (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య) ఉండేవని, నాలుగవవర్ణమైన శూద్రులు భారతదేశానికి చెందినవారని అంటాడు.

నెస్ ఫీల్డ్ (Nesfield) సిద్ధాంతం ప్రకారం ఒక్కొక్క సమూహం ఒక్కొక్క వృత్తిని ఆధారం చేసికొని జీవనం సాగించడం వలన క్రమేణా కులాలు ఆవిర్భవించినాయి. కులానికి వృత్తి మూలాధారం. వృత్తి ఆధారంగా మిగిలిన సంస్థలు, ఆచారాలు ఉద్భవించినాయి. వృత్తి ఆధారంగానే కులం యొక్క సామాజిక హోదా నిర్ణయింపబడుతుంది.

ఇబ్బెట్‌సన్ (Ibbetson) నెస్‌ఫీల్డ్‌ను సమర్థిస్తూ కొన్ని అంశాలను ప్రవేశపెట్టినాడు. ప్రాచీన కాలంలో ఆదిమ జాతులన్నీ ఒకే సాంఘిక వ్యవస్థ కలిగి ఉండేవి. క్రమేణా వృత్తిని బట్టి సామాజిక సమూహాలు ఏర్పడినాయి. కొన్ని ఆచార వ్యవహారాల ప్రమాణాల ఆధారంగా వృత్తి సమూహాలను హోదా నిర్ణయించి క్రమశ్రేణిలో వర్గీకరించి నందువల్ల కులాలు జనించినాయని ఇబ్బెట్‌సన్ అంటాడు.

హట్టన్ (J.H. Hutton) ప్రతిపాదించిన సిద్ధాంతం ప్రకారం ఆర్యేతర సమూహాల ఆచార వ్యవహారాలు, మతానికి సంబంధించిన సంప్రదాయాల నుండి కుల వ్యవస్థ జనించింది.

సర్ హెర్బర్ట్ రిస్లే కుల వ్యవస్థను ఆర్యులు సృష్టించినారు అని అభిప్రాయపడినాడు. ఆర్యజాతి, ఆర్య సంస్కృతి అస్థిత్వాన్ని పరిరక్షించుకోవడానికి ఆర్యులే కుల వ్యవస్థను రూపొందించినారు అని అంటారు.

ఎల్. డ్యూమాంట్ (L.Dumount) కూడా కులాన్ని నైతికపరమైన సంబంధ బాంధవ్యాల వ్యవస్థగా విశ్లేషించినా ఈయన వ్యక్తి పరంగా కాక మొత్తం వ్యవస్థపరంగా కుల వ్యవస్థను పరిశీలిస్తాడు. ఆయన ప్రకారం కులం మూడు సూత్రాల ఆధారంగా నిర్మితమైనది అని అంటాడు. ఇవి క్రమానుగతి (hierarchy) వేరు చేయటం (separation) పరస్పరాధారం (Interdependence). ఈ సూత్రాలకు ఆధారం శుద్ధి (purity) అశుద్ధి (pollution) ఇవి సమాజంలో అత్యంత వ్యతిరేక భావర్థంతో కూడుకొని ఉంటాయి. శరీరావయవ సంబంధ ప్రక్రియలు (organic process) శరీర ద్రవ్య పదార్థాల (body stances) నుంచి వెలువడుతాయి. క్రమానుగతికి శుద్ధి,

BRAOU

అశుద్ధి ఆధారాలు. శుద్ధి ఉన్నతమైనది, అశుద్ధి నిమ్నమైనది. కనుక ఈ రెండింటిని విడదీసి వేరువేరుగా ఉంచాలి. అయితే ఉన్నతం కొనసాగాలంటే నిమ్నాన్ని తొలగించాలి. ఉన్నత వ్యక్తులు అశుద్ధిని తొలగించడానికి నిమ్న వ్యక్తులను వినియోగించాలి. ఉన్నత వ్యక్తులపై నిమ్న వ్యక్తులు తమ జీవితావసర సౌకర్యాలకై ఆధారపడాలి. శుద్ధి - అశుద్ధి వ్యతిరేకత (opposition between purity and impurity) కుల వ్యవస్థలో అన్ని రంగాలలోనూ, అన్ని స్థాయిలలోనూ వ్యక్తమవుతుంది. అయితే ఈ క్రమానుగతి (hierarchy) రేఖానుసారంగా (linear) ఉండదు. అంటే నిమ్న స్థానం నుండి ఉన్నత స్థానానికి నిరాఘాటంగా మరింత ఉన్నత స్థితిని చేరుకొనేందుకు వీలుగా అవకాశం లేదు. వాస్తవంగా ఈ ఉన్నత స్థాయి నిమ్న స్థాయిని అంతర్గతంగా ఇముడ్చుకొని ఉంటుంది. విస్తరణకు, నిరంతర వృద్ధికి వీలుకాని చట్రంలో కుల వ్యవస్థ నిర్మితమై ఉంటుంది.

3.6.6 కుల వ్యవస్థ లక్షణాలు

కుల వ్యవస్థ ఒక విలక్షణమైన సామాజిక దృగ్గోచరం (Social phenomenon). దీని లక్షణాలను పరిశీలిద్దాం.

సెలస్టేన్ బౌలే (celestin bougle) కుల వ్యవస్థకు మూడు ముఖ్యమైన సూత్రాలను ఆపాదిస్తాడు. 1. క్రమానుగతి (hierarchy) 2. వేరు పరచబడి ఉండుట (separation) 3. పరస్పరాధారం (Independence). ఇవేకాక కులవ్యవస్థ ఇతరు లక్షణాలను కలిగియున్నది. అవి అంతర్వివాహం, సాంప్రదాయ వృత్తి, వంశపారంపర్య సభ్యత్వం, ఆహార పానీయాల ప్రదానం, స్వీకరణ, మతాచారాలు,

క్రమానుగతి

కుల వ్యవస్థలో అనేక కులాలుంటాయి. ఒక్కొక్క కులానికి నిర్దిష్టమైన హోదా, అంతస్తు ఆపాదించబడి ఉంటుంది. కొన్ని కులాలు ఉన్నతశ్రేణికి చెందినవిగా ఉంటాయి. శుద్ధి - అశుద్ధి కులాల అంతస్తును నిర్ణయిస్తాయి. ఇది కేవలం కుల వృత్తి మీదనే ఆధారపడకుండా ఇతర అంశాలు ముఖ్యంగా మతపరమైన ఆచార వ్యవహారాలు పాటింపులపై ప్రభావితమై ఉంటాయి.

ఎడబాటు (Separation)

పై కారణంగా కులాలు ఒకదానితోనొకటి విలీనం చెందటం కానీ, ఒకే రకమైన సంబంధాలు కలిగి యుండటం కానీ జరగదు. అస్పృశ్యులైన పంచములలో కూడా ఒక్కొక్క కులం దాని ప్రత్యేకతను, గుర్తింపును నిలుపుకొంటుంది. అయితే ప్రత్యేకించి గమనించవలసిన విషయమేమిటంటే ఈ గుర్తింపు ఏ కులానికదే ఆపాదించుకోదు. ఈ గుర్తింపు ఇతర కులాలవారు గుర్తించినవి మరియు ఆపాదించినవి. ఈ ప్రక్రియలలో ఎక్కువ - తక్కువ కులం అనే భావన ప్రస్ఫుటమవుతుంది. ఈ వ్యతిరేక వర్గీకరణ వలన ఒక్కొక్క కులం ఇతర కులాల నుండి వేరు చేయ బడుతుంది.

పరస్పరాధారం (Interdependence)

కులాలు ఒకదానితోనొకటి వేరు చేయబడినా అవి పరస్పరం ఒకదానితోనొకటి ఆధారపడి ఉంటాయి. డ్యూమాంట్ ప్రకారం ఈ పరస్పధారం ముఖ్యంగా అశుద్ధిని తొలగించుటకై రూపొందించబడింది. ఆర్థికపరంగా, సామాజిక పరంగా, రాజకీయ పరంగా, మతపరంగా, కూడా ఈ పరస్పరాధారం కులాల మధ్య వ్యక్తమవుతుంది. ముఖ్యంగా అశుద్ధిని తొలగించుకోవడానికి ఉన్నత కులాలు నిమ్న కులాలపై ఆధారపడక, తప్పదు. అదేవిధంగా నిమ్న కులాల వారు తమ జీవిత అవసరాలను సమకూర్చుకొనేందుకు అగ్ర కులాలపై ఆధారపడక తప్పదు.

అంతర్వివాహం

ప్రతికులం అంతర్వివాహ నియమాన్ని పాటించవలె. వివాహాది కార్యాలు తప్పనిసరిగా కుల సభ్యుల మధ్యే జరగాలి. కులాంతర వివాహాలు నిషేధం. ఈ నియమం కూడా కులాన్ని విడిగా ఎడబాటుగా ఉంచడానికి అనుకూలిస్తుంది. ఆధునిక సమాజంలో నగర సమాజంలో కులాంతర వివాహాలు జరుగుచున్నవి.

BRAOU

సాంప్రదాయవృత్తి

వృత్తి కులానికి ముఖ్య లక్షణం. సంప్రదాయం అనుసరించి ఒక్కొక్క వ్యక్తి తన కులవృత్తిని చేపట్టాలి. అయితే ఆధునిక కాలంలో ఈ నియమం నీరసించిపోయింది. అయితే గమనించవలసిన విషయం ఏమిటంటే కులాల మధ్య వృత్తులు పరస్పర మార్పిడి జరగకపోవడం. ఉదాహరణకు అర్చకత్వం బ్రాహ్మణులు తప్ప ఇతర కులాల వారు చేపట్టకూడదు. క్షురకర్మ నాయీ బ్రాహ్మణులు మాత్రమే చేయాలి కానీ ఇతర కులాల వారు చేపట్టకూడదు. కొన్ని హీనమైన (menial) పనులు అస్పృశ్యులు మాత్రమే చేయాలి. ఇతర కులాల వారు ఈ పనులు చేయరు. అయితే కొన్ని వృత్తులను అనేక కులాలు చేయడం జరుగుతుంది. ఉదాహరణకు బేలుదారి పని చేయడం శూద్రుల కులాలకు పరిపాటి. అదేవిధంగా వ్యవసాయం అన్ని వర్ణాల వారు, కులాలు చేపడతారు.

వంశపారంపర్య సభ్యత్వం

ఒక హిందువు తాను జన్మించిన కులానికే జీవించినంతకాలం చెందుతాడు. మరణానంతరం కూడా జన్మించిన కులానికి చెందిన సభ్యుడుగా పరిగణించబడతాడు. తన జీవితంలో ఇంకొక కుల సభ్యునిగా మారడానికి వీలు లేదు. వ్యక్తిత్వ పరంగా తన హోదాలో గానీ, అంతస్తులోగానీ, వృత్తిలోగానీ చదువులోగానీ, ఐశ్వర్యంలోగానీ మార్పులు సంభవించవచ్చునేమోగానీ కుల సభ్యత్వం మాత్రం ఎన్నటికీ శాశ్వతమై నిలచిపోతుంది. అయితే మత మార్పిడి చేత ఒక వ్యక్తి తన కుల సభ్యత్వాన్ని పదలుకోవచ్చు.

ఆహార పానీయాల ప్రదానం, స్వీకరణ

కుల వ్యవస్థలో ఆహార పానీయాలు ఒకరికి ఇవ్వడం, స్వీకరించడం, సహపంక్తి లోకి ప్రవేశించడం ఆహార పదార్థాలను ముడిగా లేక పచనమైన స్థితిలో ఇచ్చి పుచ్చుకోవడాలు, ఏ ఏ ఆహార పదార్థాలు, పానీయాలు ఇచ్చి పుచ్చుకోవాలి మున్నగు విషయాల పై అనేక నియంత్రణా ప్రమాణాలున్నాయి.

3.6.7 ఆధునిక కాలంలో కుల వ్యవస్థ

కుల వ్యవస్థలో మౌళికపరమైన మార్పులు చాలా పరకు రాలేదనే చెప్పాలి. ఆధునీకరణ, పాశ్చాతీకరణ, పారిశ్రామీకరణ, నగరీకరణ, మున్నగు లౌకిక శక్తుల ప్రభావాలను మనం జాగ్రత్తగా బేరీజు వేయాలి. భౌతికంగా హిందూ సమాజం అనేక మార్పులకు గురి అయింది. వేషవస్త్ర ఆభరణాలు, సాంప్రదాయ ఆచార వ్యవహారంలో అనేక మార్పులు చేకూరినాయి. సాంప్రదాయ వృత్తులు, ఈనాడు మరుగునపడి పోయాయి, అది చెప్పక తప్పదు. అర్ధ శతాబ్దం క్రితం, ఇండియాలో మధ్యస్థ పట్టణాలలోనూ, గ్రామాలలోనూ మట్టి కుండ (earthen-ware pots) లను వాడేవారు. ఈనాడు మారుమూల గ్రామాలలో కూడా లోహ పాత్రలు వాడకం మొదలైంది. విద్యా ప్రభావం కూడా అధికంగా ఉంది. కొత్త వృత్తులు చేపట్టడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వృత్తులలో ఉపయోగించుకోవడానికి విద్య ఎంతగానో ఉపకరించింది. కుల సంబంధాలలో కూడా మార్పు సంభవించింది. యజమాని పద్ధతులు ఈనాడు చరమగీతం పాడడానికి సిద్ధమైనాయి. వ్యవసాయ వ్యాపారం (agribusiness), పాటీతత్వం రావడం, ప్రపంచీకరణ (globalisation) తో విత్తనాలపై గుత్తాధిపత్యానికై జరిగే పోటీల పర్యవసానంగా వ్యవసాయ రంగంలో మౌళికమైన మార్పులు వస్తున్నాయి. అర్ధ శతాబ్ద కాలంగా వ్యవసాయరంగంలో సాంకేతిక పరమైన మార్పులు చోటు చేసుకోవడంతో కులాల మధ్యగల వ్యవసాయిక సంబంధాలలో మార్పులు సంభవించినాయి. నగర ప్రాంతాలకు వలస వెళ్ళడం, ఆహార పంటలను బదులు వాణిజ్య పంటలు పండించడం, సేద్యపు భూములను వ్యాపార స్థలాలుగా, చేపల పెంపకానికి పారిశ్రామిక రంగానికి అమ్మడం, మున్నగునవి ఈ మార్పుల పర్యవసానం.

తత్ఫలితంగా కులాల మధ్య గల సాంప్రదాయ పరస్పార సంబంధాలకు కూలిపోయి అర్థరహితమై పోయినాయి. షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన కులాల వారి అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పథకాలు కొంతవరకు సాంఘికంగా, ఆర్థికంగా ఈ కులాలలో మార్పులు రావడానికి దోహదపడినాయి. ఈ లాంటి లౌకిక మార్పులు ఒక విధంగా హర్షణీయమే. కానీ కులాల మధ్యనున్న అంతరాలు మాత్రం సమసిపోలేదు. అస్పృశ్యత పూర్తిగా పెకలించబడలేదు.

BRAOU

దారి వెరి తలలు బయటకు రావడం కుల వ్యవస్థ పటిష్టతకు తార్కాణంగా భావించాలి. కుల సంఘాలు ఏర్పాటు చేయడం, రాజకీయంగా కేంద్రీకృతం కావడం, ఉదాహరణకు బహుజన సమాజ్ పార్టీ, భారతీయ జనతా పార్టీలు) దళిత జనా సమీకరణ, బ్రాహ్మణ గర్జన, యాదవ సంఘాల పటిష్టత కార్యక్రమాలు, వన్నియార్‌ల రాజకీయ ఎత్తుగడలు, ఇంకా ఇలాంటి చెదురు ముదురు సంఘటనల ఎన్నెన్నో స్పష్టంగా కుల వ్యవస్థ అస్థిత్వాన్ని తెలియజేస్తాయి. ప్రతి రాష్ట్రంలోనూ కలు ప్రాతిపదికనే రాజకీయ పన్నాగాలు తయారు కావడం చాలా సర్వసామాన్యం. ఈ నిదర్శనాలన్నీ ఏమి తెలియ జేస్తాయి? కుల నిర్మూలన మాట అటుంచి, స్పష్టంగా తేలిందేమిటంటే కుల వ్యవస్థ బలోపేతం కావడం, నిమ్నజాతులు ఈనాడు లోబడి లేవు. అవి పటిష్టతను దృఢత్వాన్ని పోరాటపటిమను, అభివృద్ధి కాంక్షను పెంచుకొని తమ అస్థిత్వాన్ని ఉన్నత కులాలకు దీటుగా రూపొందించుకొంటున్నాయి. సంస్కృతీకరణ (sanskritization) ఒక పక్క జరుగుతున్నా తమ అస్థిత్వాన్ని గుర్తింపును నిలుపుకోవడానికి దళిత సాహిత్యం దూసుకురావడం ఆరంభించింది. ఈ ప్రక్రియలకు మూలాధారం కుల వ్యవస్థే నిమ్న కులాలలో జరిగే మార్పు కేవలం ఉన్నత జాతులను దృష్టిలో పెట్టుకొనే జరుగుతాయి. కులాలు ఒకటితో ఇంకొకటి పోటీతత్వ ధోరణితో ఆధిపత్యానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒకప్పుడు పోటీ లేదు. వ్యవస్థలో నున్న క్రమాన్ని అంగీకరించి పాటించేవారు. ఇప్పుడు ఆ వ్యవస్థ లోలే ప్రాధాన్యతకు పటీ జరుగుతున్నది. ఉన్నత కులాలు ఒక ప్రక్క నిమ్న కులాల ప్రయత్నాలను నీరుగార్చడానికి ప్రయత్నిస్తూనే అప్రకటిత, అనంగీకార నిస్సహాయతతో దూరదేశాల కేగడమో లేక రాజకీయాలను నిర్దేశించే శక్తి గల పారిశ్రామిక వాణిజ్య పత్రికా రంగాలలోకి ప్రవేశాన్ని ఆశిస్తూ తమ ఆధిక్యతను నిలుపుకోవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు.

3.7 సంస్కృతి - సమాజము

క్రింది భాగం మొదట్లో మనం సంస్కృతి యొక్క అర్థము, నిర్వచనాలు, గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో మొదటిగా సమాజ నిర్వచనాలు, లక్షణాలు పరిశీలించిన తరువాత సంస్కృతి మరియు సమాజం మధ్యగల సంబంధాలను గురించి తెలుసుకోవాలి.

సమాజం అనే పదం సార్వజనీనం. మానవులు నివశించే సమూహాలను సమాజమని, మానవ జీవితానికి సమాజం ఆయువు పట్టు అని భావించడం చాలా సామాన్యమైనది. మానవులు సంఘజీవులు అనే అంశం శాస్త్రీయపరంగానూ, సాహిత్యపరంగానూ, తాత్వికపరంగానూ, విశ్లేషించబడింది. సామాజిక మానవశాస్త్రంలో సంస్కృతికి ఎంత ప్రాచుర్యత ఉందో అంతే ప్రాచుర్యం కలిగినది సమాజం.

ప్రేమేట్ కావడం చేత మనిషి యొక్క ఒకానొక ముఖ్య లక్షణం ఏమిటంటే సంఘజీవనం పట్ల మక్కువ కలిగి ఉండటం (gregariousness). మానవులు ఒంటరిగా నివశించజాలరు. చిన్న చిన్న సమూహాలు మొదలుకొని పెద్ద పెద్ద సమూహాలు మానవ జీవితంలో విడదీయరాని భాగాలు. అనేక రకాలైన సంబంధాలు కలిగి ఉండటం, అన్యోన్య చర్యలు, భావావేశ అనుభవాలు, ఆలోచనలు, ఒకరితోనొకరు పంచుకోవడం మానవ జీవితం యొక్క విశేషాంశాలు . మానవులు సమూహాలలో నివశించడం, ఒకరితోనొకరు అవినాభావ సంబంధాలు కలిగి ఉండడం వలన, వారికి తామంతా ఒక గుంపుకు, సమూహానికి చెందిన వారమనే భావన ఉద్భుతమవుతుంది.

మానవులు గుంపులుగా ఏర్పడటంలో ఒక ప్రత్యేకత ఉంది. ఏదైనా ఒక కార్యక్రమాన్ని లేక అనేక పనులు చేపట్టవలసి వస్తే మానవులు తమంతట తాముగా వివిధ సమూహాలుగా గుమికూడుతారు. సమూహాలు రకం వారీగా ఏర్పడతాయి. ఒక్కొక్క రకం సమూహాలలోని సభ్యులు తమతోతాము తరచుగా వ్యవహరించుకొను (dealing freequently with one another) వారై ఉంటారు.

అంతేగాక సంస్కృతి - సమాజంల ఆధారంగా రెండు అత్యంత సామాజిక మానశాస్త్ర వర్గాలు ఉద్భవించినాయి. బ్రిటన్‌లో సమాజాన్ని మౌళికాంశంగా పరిగణిస్తే, అమెరికాలో మానవ శాస్త్రవేత్తలు సంస్కృతిని మూలాంశంగా భావిస్తారు. ఈ దృక్పథంతో బ్రిటన్‌లో సామాజిక మానవ శాస్త్రానికి ప్రాముఖ్యత లభిస్తే, అమెరికాలో సాంస్కృతిక మానవ శాస్త్రానికి ప్రాముఖ్యత లభించింది.

BRAOU

3.7.1 నిర్వచనాలు

'సమాజం' అనే దానికి నిర్వచనాలనేకం. సమాజం గురించిన నిర్వచనాలు చాలావరకు సామాజిక శాస్త్రజ్ఞులు రూపొందించినవే. వాటితోపాటు సాంఘిక మానవ శాస్త్రజ్ఞులు రూపొందించిన నిర్వచనాలు దిగువ ఇవ్వబడినవి.

మెకైవర్ (Mac Iver) అను ప్రఖ్యాత సమాజ శాస్త్రవేత్త ప్రకారం సమాజం అంటే "మానవ ప్రవర్తనను,స్వేచ్ఛను, అదుపులో పెడుతూ అనేక సమూహాలు విభిన్నమైన వాడుకలు, పద్ధతులు, ప్రమాణాలు, పరస్పర సహాయ సహకారాలు కలిగి ఉన్న వ్యవస్థ, నిత్యమూ పరివర్తన చెందే సంక్లిష్ట వ్యవస్థాపన".

ఎఫ్.హెచ్.గిడ్డింగ్స్ (F.H. Giddings) అనే సమాజ శాస్త్రవేత్త సమాజాన్ని "సముదాయకమైన ప్రయోజనం కోసం, అభిప్రాయ సామరస్యమున్న వ్యక్తులు, ఒకరినొకరు గుర్తించి కలసి మెలసి పనిచేయడం" గా నిర్వచించారు.

3.7.2 ప్రకార్య పూర్వాకాంక్షితాలు (Functional pre requisites)

మానవ సమాజం అస్థిత్వానికి (Existence) కొన్ని ఏర్పాట్లు (arrangements) ప్రక్రియలు (processess) అవసరం. కనీసం ఈ క్రింది అవశ్యకతలు తప్పనిసరి.

1. జీవనాధార వస్తువుల ఉత్పత్తి వాటిని కేటాయించేందుకు తగిన ఆర్థిక వ్యవస్థ.
2. సమాజ సభ్యుల మధ్య సందేశాలు, సమాచారం ఇచ్చి పుచ్చుకోవడానికి తగిన వ్యవస్థ, అంటే కనీసం ఒక భాష కలిగి ఉండటం.
3. కొత్త తరాల సభ్యులను సాంఘీకీకరణ (socialization) చేయడానికి తగిన ఏర్పాట్లు (కుటుంబం, విద్య)
4. అధికార వ్యవస్థ (system of authority) మరియు వ్యక్తిగతమైన ఆధిక్యం సభ్యుల మధ్య విస్తరణ జరిగేలా పర్యవేక్షించే వ్యవస్థ
5. సామాజిక సంయోజనాన్ని (social cohesion) వృద్ధి చేయడానికి వ్యక్తుల జీవిత ఘట్టాలను (జననం, పెళ్ళి, చావు) సామాజికంగా గుర్తించడానికి తగిన మతపర ఆచార నియమాలు

3.7.3 సమాజ లక్షణాలు: మానవ సమాజం కొన్ని లక్షణాలను కలిగి ఉంటుంది.

1. భౌగోళిక ప్రాంతం (Territory)

సమజంలోని ప్రజలు ఒక భౌగోళిక ప్రాంతంలో నివశిస్తూ ఆ ప్రాంతానికి చెందినవారుగా ఉనికిని పొందుతారు. భౌగోళిక ప్రాంతం, సమాజం రెండూ విడి విడిగా ఉండజాలవు. ధృఢమైన భౌతిక వివక్తత (physical isolation) లేకుంటే సమాజానికి నిర్దిష్టమైన హద్దు (difinite limit) లేక పరిమితి ఇవ్వలేమని రేమండ్ ఫర్త్ అంటాడు. అంటే సమాజాన్ని అర్థవంతంగా ఊహించుకోవాలంటే భౌతిక పరమైన హద్దులు తప్పనిసరి. చిన్న చిన్న సమాజాల విషయంలో భౌగోళిక హద్దులు సరిగ్గా (correct) నిర్ణయించ వీలుకాకపోవచ్చు.

వైవిధ్యం (Variety)

మానవ సమాజాలు విశ్వజనీంగా ఒకే రకమైన వ్యవస్థాపన , స్వభావం కలిగి ఉండవు. ఆచార వ్యవహారాలలో, ఆర్థిక వ్యవస్థలలో, నివాస స్థల నిర్మాణాలలో, రాజకీయ వ్యవస్థలలో, మతపర విషయాలలో, సామాజిక సంయోజన ప్రక్రియలలో మున్నగు అనేక విషయాలలో వైవిధ్యం కలిగి ఉంటాయి. రాజకీయ వ్యవస్థలు గమనిస్తే ఈ వైవిధ్యం ఎలావుందో అర్థమవుతుంది. కంగ్ బుష్‌మన్ (King Bushmen) లలో జట్టు వ్యవస్థ కలదు. సూడాన్‌లోని నూయెర్‌లలో వంశం (lineage) ఆధారిత రాజకీయ వ్యవస్థ కలదు. ఆఫ్రికాలోని కప్పగీలలో వయస్సు -శ్రేణి (Age-grade) ఆధారిత రాజకీయ వ్యవస్థ కలిగియుంటారు. ఇదేవిధంగా ప్రముఖుని నాయకత్వ (chiefdom) వ్యవస్థలు (పాలినీషియన్ తెగలలో), రహస్య సంఘాల ఆధారిత రాజకీయ వ్యవస్థలు, సైనిక క్లబ్బులు (చెయన్ ఇండియన్‌లలో) కలవు.

BRAOU

పరివర్తన (Change)

మానవ సమాజాలు శాశ్వతమైనవి కావు. అయితే మానవ సమాజ ప్రత్యేకత ఏమిటంటే దాని అవిచ్ఛిన్నత. సమాజం అవిచ్ఛిన్నంగా కొనసాగాలంటే ఎంతోకొంత స్థిరమైన జీవనం, సంప్రాణమైన (enduring) వ్యవస్థ అనివార్యం. అయితే సమాజం ఎల్లప్పుడూ స్థిరంగా (static) ఉండదు. అది మార్పుకు గురి అవుతూ ఉంటుంది. అంతర్గత కారణాల వల్లనో, బాహ్య కారణాలవల్లనో మార్పు సంభవిస్తుంది. పురాతన కాలంలో సమాజాలు దేనికది ఒంటరిగా ఉంటుండేవి. ఈనాడు మారుమూల నున్న సమాజాలు సైతం బయటి ప్రపంచంతో సంబంధాలు ఏర్పరచుకొన్నాయి. సామాజిక పరిపర్తన ముఖ్యంగా సంఘంలోని వ్యక్తుల మధ్యగల సంబంధాలలో (inter personal relation-ships) జరుగుతుంది. వివాహం, కుటుంబం, ఆర్థిక కార్యకలాపాలు, రాజకీయ సంబంధాలు, మున్నగు రంగాలలో వ్యక్తుల మధ్యగల సంబంధ బాంధవ్యాలు అనేక మార్పులకు గురి కాబడి సమాజ రూపు రేఖలు, స్వభావాలు మారతాయి. సమాజ పరివర్తనకు ఇంకొక కారణమేమిటంటే మానవుని ఉపార్జిత ప్రవర్తన (acquired behaviour) మనిషి జంతువువలె సహజాత ప్రవర్తన (Instructional behaviour) లేని కారణంగా, అనేక భిన్న సమూహాలతో సన్నిహిత సంబంధాలేర్పడిన కారణంగా తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొని కాలక్రమేణా ఇది ఇతరులకు సంక్రమించి, సమాజ పరిపర్తనకు తోడ్పడుతుంది.

అనేక రకాల పరస్పర చర్యలు (Different mutual Activities)

సమాజంలోని సభ్యులు ఒకరితో ఒకరు పలురకాలుగా పలు రంగాలలో పరస్పరం సహకరించు కొంటున్నారు. ఈ విధమైన ప్రవర్తన కారణంగా సహకార భావం ఏర్పడి సమాజ ఐక్యత నిర్ధిస్తుంది. హైడా తెగలో పొట్లాష్ విందు ఏర్పాటు చేయడానికి వివిధ కుటుంబాలు అనేక విధాలుగా సహాయ సహకారాలందిస్తారు.

సామాజిక సంబంధాల మనస్తత్వము (Psychological conditions of social relationships)

సామాజిక సంబంధాలు కేవలం బాహ్యపరమైన భౌతిక విషయాలు కావు. వాటికి నిర్దిష్టమైన సాంఘిక ప్రాధాన్యతతో బాటు మానసికపరమైన విశిష్టత కూడా ఉంటుంది. అందుకే రెడ్ ఫీల్డ్ ఒక బార్ గదిలో మజా చేసే ఒకసమూహం సమాజం కాదు కాని అంటాడు. అంతేగాక బేస్‌బాల్ ఆడటానికి ఏరికూర్చిన జట్టు సమాజం కాదు అని అంటాడు. అంటే ఏదోఒక ప్రత్యేక పనికి గుమికూడిన జనం సమాజం కాజాలదు. ఒకరి పట్ల ఇంకొకరు ఎరుక కలిగి ఒకరితోనొకరు పరస్పర మానసిక ఐక్యత కలిగి సహాయ సహకారాలందుకొంటూ సమాజ సమిష్టి ప్రయోజనాల నిమిత్తం సంబంధం కలిగి ఉంటేనే ఆ జన సమూహం సమాజమవుతుంది. సంబంధాలకు గుర్తింపు, మానసిక ఐక్యత వుంటాయి.

సామాజిక సంబంధాల దొంతర (Range of social relationships)

అనేక రకాలైన సామాజిక సంబంధాలు సమాజ సభ్యుల మధ్య నెలకొని వుంటాయి. సమాజ సభ్యులకు అనేక రంగాలలో ప్రవేశం, ప్రమేయం ఉంటుంది. కుటుంబం, బంధుత్వ సంబంధాలే కాక, రాజకీయ, ఆర్థిక, తాత్విక, సాంస్కృతిక, మత వ్యవస్థలలో సంబంధాలు, వ్యవహారాలు సమాజంలో వుంటాయి. కొన్ని సంబంధాలు వ్యక్తిగతమైతే, మరికొన్ని సంస్థాపమైనవి. మరికొన్ని స్నేహ పూరితమైనవి. కొన్ని భావావేశపూరిత మైనవి. సమాజంలో కీలకమైన సంబంధాలు చాలా వరకు వ్యక్తిగతం కానివే (impersonal). సమాజ సంబంధాలు సామరూప్య స్వభావం కలిగినవి కానవసరం లేదు. కొన్ని సంబంధాలు ఉద్రేక పూర్వకముగా అయితే కొన్ని విరోధ భావంతో కూడినవి కావచ్చును.

ఐక్య ప్రకార్య విభేదీకరణ

సమాజం యొక్క విలక్షణ లక్షణమేమిటంటే ఒక స్థాయిలో ఐక్యము, సామ్యము కనపరుస్తూనే మరొక స్థాయిలో వైవిధ్యం, విభజన లేక విచక్షణ ప్రదర్శించుతుంది. తామందరం ఒకే సమాజానికి చెందినామనే ఎరుక సమాజానికి మూలం. ఈ ఏకీకత భాష ద్వారానో ఒకే ప్రాంత నివాసం ద్వారానో, ఒకే ఆచార వ్యవహారాల ద్వారానో వ్యక్తమవుతుంది. అయితే వయస్సు,లింగం సామాజిక హోదా (status) ద్వారా సమాజ సభ్యులందరూ ఒక్కొక్క తరగతిగానో, శ్రేణిగానో పరిగణింపబడతారు. ఈ తారతమ్యాల కారణంగా సభ్యులు ఒకరితో నొకరు వైవిధ్య, సంఘర్షణ

BRAOU

పూరక, భిన్న సంబంధాలు కలిగియుంటారు. కొందరు నాయకులుగా ఉంటే వారికి అనుచరులుగా, ప్రత్యర్థులుగా మరికొందరుంటారు. కొందరు అధికారం కలిగి ఉంటే మరికొందరు ఆధీనతను (dependency) ప్రదర్శిస్తారు.

వైవిధ్య అప్రధాన్యత (Subordination of differencies)

అయితే సంఘ సభ్యుల మధ్య నిరంతరం బద్ధ వైరుధ్యం (irreconcilable antgonism) ఉండి ఒకరినొకరు అధిగమించే ప్రయత్నం చేయరు. వైవిధ్యం, వ్యతిరేకతలు సాంఘిక జీవనంలో ఒక భాగంగా చూడాలే తప్ప రాజకీయ పరంగా వైషమ్య భరితమైన సంబంధాలుగా పరిగణించకూడదు. శ్రమ విభజనలో భిన్నత్వం స్పష్టంగా కనిపిస్తుంది. విభిన్న కార్యక్రమాలు జరగవలెనంటే ఒక్కొక్కరూ ఒక్కొక్కపని చేయక తప్పదు. ఆ పని అధికార భరితం కావచ్చు లేక అధీన భరితం కావచ్చు.

చాలావరకు మానవ సంబంధాలు విలోమాను పూరకాలుగా (reciprocal) ఉంటాయి. యజమాని - సేవకుడు అధ్యాపకుడు - విద్యార్థి, పూజారి - భక్తుడు, నాయకడు - అనుచరుడు మున్నగు సంబంధాలలో ఒకరి పట్ల మరొకరు భిన్న ప్రవర్తన కలిగి యుంటారు.

సామాజిక వ్యవస్థాపన (Social organization)

సమాజం అంటే వ్యవస్థీకృతమైన ప్రజలు. సభ్యుల సంబంధాలు ఆచార వ్యవహారాలు, వివిధ రకాలైన వ్యవస్థాపనల (organizations) ద్వారా కొనసాగుతాయి. నాయర్‌ల తరవాడ్, ట్రోబ్రియాండ్‌ల కులా వలయం (Trobriander's kulaning) కోయలలో వెట్టి (vetti among the koya) మున్నగునవి వ్యవస్థాపనలు.

సాంఘిక జీవనాధారం (Dependence on society)

మానవుడు సంఘజీవి. సంఘ జీవితానికి వ్యతిరేకంగా మానవుడు మనజాలడు. జైవిక పరంగా మానవులకు కొన్ని పరిమితులున్నాయి. పుట్టిన బిడ్డకు కనీసం అయిదారు సంవత్సరాల వరకు సామాజిక రక్షణ కావాలి. సహజాత ప్రవర్తన మానవుల కుండదు.

కాబట్టి సాంఘీకీకరణ జరగవలె. ఉపార్జిత ప్రవర్తన ద్వారానే మానవుడు జీవించగలడు. ఈ సదుపాయాలన్నీ సాంఘిక జీవనాధారంగా మానవులకు సమకూరతాయి. ఈ ప్రాథమిక సదుపాయాలే కాక నిష్పన్న అవసరాలను తీర్చుకొనుటకు కూడా మానవుడు సంఘంపై ఆధారపడక తప్పదు. మానవుడు సంఘంలో నివసించడం ద్వారా సంఘ ప్రవర్తన (social behaviour) ను అలవరచుకొంటాడు. అంటే సంఘంలో ఎలా నడుచుకోవాలి, ఏమి తెలుసుకోవాలి, ఏవి చేయాలి, గుర్తులు, సంజ్ఞలు, విలువలు, ప్రమాణాలు, వేష భాషలు, ఆచార సంప్రదాయాలు మున్నగునవి తెలునుకోవడం ఆచరించడం, ఇతరులతో పంచుకోవడం తన సంతతికి బంధువులకు సంక్రమింపజేయడం మానవుల జీవన విధానమై ఉంటుంది.

3.7.4 సంస్కృతి - సమాజం

సంస్కృతి - సమాజం ఒకటేనా?

సాధారణంగా సంస్కృతి సమాజం ఒకటేనని, సంస్కృతి అంటే సమాజమని భావించడం పరిపాటి. సమాజం అంటే సంస్కృతి అని అనడం కద్దు.

కానీ సంస్కృతి సమాజం ఒకటి కాదు. సమాజం ప్రజల చేత నిర్మించబడినది. సంస్కృతి అంటే ప్రజల ప్రవర్తనా రీతులు. సమాజానికి సంస్కృతి అంటే ప్రజల ప్రవర్తనా రీతులు. సమాజానికి సంస్కృతి ఉంది. ఒక విధంగా చెప్పాలంటే ఒక మోస్తరు స్థిరత్వం కలిగిన కొంతమంది జనుల సువ్యవస్థిత సమూహాన్ని (associational group) సమాజమని అంటారు. మానవ శాస్త్ర దృక్పథంలో సమాజానికి ఇంచుమించుగా స్థిరత్వముంటుంది. కలసి నివసిస్తూ, కలసి పనిచేస్తూ , ఒకే భాష మాట్లాడతూ, ఒకే విలువల వ్యవస్థ కలిగిన ఇంచుమించు విస్తృతమైన స్థిరమైన సామూహిక ప్రజలను సమాజం అని అంటారు. మన సమాజం, క్రో ఇండియన్ సమాజం, జపాన్ సమాజం మున్నగు వాటిని పై అర్థంతో వ్యవహరిస్తాము.

BRAOU

సమాజానికి సంస్కృతి ఉంటుంది. అంటే ఆ సమాజంలో వైవిధ్య సంస్కృతులు లేనట్లు కాదు. అదే విధంగా వివిధ సమాజాలు ఒకే సంస్కృతిని కలిగి ఉండవు అని కూడా భావించకూడదు. ఆదిమ సమాజాలు మరియు వివిధ సంస్కృతులు ఉండినా భౌగోళిక రాజకీయ సముదాయంగా అమెరికా దేశం ఒక సమాజమే. అయితే స్వతంత్ర దేశమైన కెనడా సంస్కృతికి అమెరికా దేశ సంస్కృతికి సమీప పోలికలున్నాయి. కాబట్టి ఈ రెండు దేశాలను ఒకే సమాజం క్రింద జమకట్టకూడదు.

సామాజిక, సాంస్కృతిక మధ్య భేదము

అనేక మానవ శాస్త్రజ్ఞులు సామాజిక (social) సాంస్కృతిక (cultural) మధ్యగల విభేదాలను విశ్లేషించినారు. సమాజంలోని సమూహాల మధ్య గల సంబంధాలను సామాజిక అని వ్యవహరిస్తారు. వీరికి సంస్కృతి అంటే సమాజ సభ్యుల జీవన రీతులు (life-ways) సమాజ సమూహ నిర్మితి సంస్కృతి కాజాలదు.

వ్యక్తికి సంస్కృతికి సంబంధం

సమాజం అంటే వ్యక్తుల సమూహం అని ఇంతకు ముందే తెలుసుకున్నాము. కూడగట్టుకున్న తనస్వంత అనుభవంతో ప్రతి వ్యక్తి లోకం గురించి దాని పోకడల గురించి, అంటే సమాజ జీవితం గురించి, వ్యక్తిగతమైన , ఆత్మగతమైన, అపలోకన (subjective view) ఏర్పరుచుకొంటాడు. ఇదే వ్యక్తిగత మనో వైఖరి. సంజ్ఞానాత్మక (cognitive) మరియు ప్రేమానురాగ ఉద్వేగ భరిత అనుక్రమణికలను (affective) ఈ మనో వైఖరి ఇముడ్చుకొని ఉంటుంది. ఈ వైఖరిని, గుడినఫ్ "ప్రొప్రియోస్పెక్ట్" (propriospect) అని అంటాడు. దీని అర్థం వ్యక్తిగత ప్రత్యేక మనోవైఖరి. ఇందులో అనేక ప్రమానాలు (standards) ఉంటాయి. ముఖ్యంగా లోకం పోకడ (world affairs, nature) లను అవగాహన చేసుకొనుటకు (perception) మనుషుల ప్రవర్తనను అంచనా (evaluation) నమ్మకాల ఏర్పరచుకొవడానికి పలు రకాల కార్యక్రమాలు చేయడానికి సంబంధించిన ప్రమాణాలుంటాయి. ఈ ప్రమాణాల ఆధారంగా వ్యక్తి ఇతర వ్యక్తులతో అర్థవంతమైన సంబంధాలను ఏర్పరచుకుంటాడు. వ్యక్తి తాను వ్యవహరించి ఇతర సభ్యుల ద్వారా తనకు కలిగిన అనుభవాల్ని ప్రమాణాల రూపంలోకి తర్జుమా చేసుకొని, ఆ ప్రమాణాల దృష్ట్యా ఇతరులు తనతో సంబంధ బాంధవ్యాలు నెరపలెనని భావిస్తాడు. ఇలాంటి సంబంధాలు అనేక సముదాయాలతో కలిగి యుంటాడు. అయితే ఒక్కొక్క సముదాయానికి ప్రత్యేకించి కొన్ని ప్రత్యేక ప్రమాణాలుంటాయి. ఇలా ప్రమాణాలని, ఏ సమూహానికి ఆపాదిస్తాడో అదే ఆ సమూహ సంస్కృతి. ఈ విధంగా వివిధ ప్రమాణాలను వివిధ సమూహాలను ఆపాదించడం ద్వారా, వ్యక్తి ఈ సమూహాలకు ఆపాదించడం ద్వారా, వ్యక్తి ఈ సమూహాలను వివిధ సంస్కృతులుగా గ్రహిస్తాడు. ఈ విధంగా ఒక వ్యక్తి యొక్క ప్రొప్రియోస్పెక్స్ (proriospect) వివిధ సంస్కృతులు కలిగి యుంటుంది. ఈ వివిధ సంస్కృతుల మంచి తన అవసరాలకు అనుగుణమైన సంస్కృతిని వ్యక్తి ఎంపిక చేసుకొంటాడు. దీనినే గుడ్‌నఫ్ ఆచరణలో నున్న సంస్కృతి (operating culture) అని అంటాడు.

సమాజం - సంస్కృతి

సమజాంలోని ప్రజలందరూ తాము ఒక సమూహానికి చెందిన వారమనే భావన కలిగి యుంటారు. సమాజం సాధారణంగా విస్తృతమైనది. ఇందులోని ప్రజలు ఒకరినొకరు ప్రత్యక్షంగా ఎరిగి ఉండకపోవచ్చును. అలాంటప్పుడు తామందరం ఒకే సమాజానికి చెందిన వారమనే భావన ఎలా ఏర్పడుతుంది? గుడెనఫ్ ఈ ప్రశ్నకు సమాధానమిస్తాడు. పెద్ద స్వతంత్ర్య సమాజాలు అనేక అనుబంధ సమూహాలు కలిగి ఉంటాయి. వివిధ అనుబంధ సమూహాలు ఒకే కార్యక్రమాన్ని చేపట్టి ఉండవచ్చు. అట్లాగే ఈ సమూహాలు ఇంకనూ వివిధ సమూహాలతో సమతుల్యత (congrvent) కలిగి ఉంటాయి. ఒక అనుబంధ సమూహాలలో సభ్యులుగా వుంటారు. అయితే మౌళిక సభ్యత్వం మాత్రం ఒకే సమూహంతో ముడిపడి ఉంటుంది. ఈ విధంగా సమాజంలోని సభ్యులు విస్తృతంగా తమ సంబంధాలను ఇతర సభ్యులతో పెంపొదించుకుంటారు. సమాజ స్థిరత్వానికి, సమాజ స్వతంత్ర్యాన్ని నిలబెట్టుకోవడానికి అనేక చర్యలు చేపట్టడం ఈ అనుబంధ సమాజ స్థిరత్వానికి, సమాజ స్వతంత్ర్యాన్ని నిలబెట్టుకోవడానికి అనేక చర్యలు చేపట్టడం ఈ అనుబంధ సమూహాల విధి.

BRAOU

గుడెనఫ్ ఈ విషయంగా ఇంకా ఇలా అంటాడు. ఒక సమాజ సంస్కృతి మొత్తం వాస్తవంగా ఒకటిగా ఉండదు. ఈ విడివిడి సంస్కృతుల్ని ప్రజా సంబంధిత సంస్కృతి (public culture) అని అంటాడు. ఈ సంస్కృతులు ఏకరీతిగా (uniform) ఉండవు అని అంటాడు. అయితే ఇవి పూర్తిగా వ్యతిరేకపూరితమై ఉండవు. ఒక ఉపమానం ద్వారా ఈ సమస్యను పూరిస్తాడు. జైవిక వర్గాల (biological special) కు చెందిన ఏ రెండు సభ్యులు ఒకటిగా సమరూపం (identical) గా ఉండవు. అయినా ఈ స్పీసేస్‌లోని సభ్యుల మధ్యగల వైవిధ్యం అపరిమితంగా ఉండదు. వాటి భౌతిక మరియుప్రవర్తనా లక్షణాలు ఒక నిర్దిష్టమైన రీతి, పరిమితికి లోబడే ఉంటాయి. వైవిధ్యం ఉండినా అవన్నీ ఒకే స్పీసీస్‌కు చెందుతాయి. ఇదే విధంగా సమాజంలోని భిన్న సంస్కృతులు ఉండినా అవన్నీ కలసి ఒకే సంస్కృతిగా పరిగణించబడుతుంది. ఈ ఐక్యత రావడానికి సభ్యులు సమాజంలోని వివిధ సంస్కృతుల ప్రమాణాలు తెలిసికొని ఉండాలి. ఇతరులు తన ప్రవర్తనను అంగీకరించేలా ప్రవర్తించాలంటే సమాజ సభ్యుడు ఏ ప్రమాణాలైతే తెలుసుకోవాలో అదే సమాజ సంస్కృతి అని గుడెనఫ్ అంటాడు.

ఈ విధంగా గుడెనఫ్ సమాజానికి సంస్కృతికి ఉన్న సంబంధాలను విశ్లేషించడంలో నాలు రకాల సంస్కృతుల్ని సమాజానికి ఆపాదిస్తాడు. అవి

1. వ్యక్తిగత సంస్కృతి (propriospect)
2. ఆచరణలోనున్న సంస్కృతి (operating culture)
3. ప్రజా సంబంధిత సంస్కృతి (public culture)
4. సమాజ సంస్కృతి (social culture)

సమాజ సంస్కృతి సార్వత్రికమైన (universal) ప్రమాణాలు కలిగి ఉండటమే కాక, అందరికీ తెలిసిన సంప్రదాయాలు కలిగి ఉంటుంది. అంతేకాక, ఇది ఉపసంస్కృతులు (sub-cultures) కూడా కలిగి యంటుంది.

BRAOU

3.8 సారాంశం

ఈ పాఠ్యాంశం చదివిన తరువాత మీరు ఈ పాటికి మానవ శాస్త్రంలోని వివిధ భావనలు, వాటి నిర్వచనాలు, లక్షణాలను, అంతేకాకుండా, వాటిని గురించిన వివిధ మానవ శాస్త్రజ్ఞుల అభిప్రాయాలను, అవి మానవుని సమగ్రంగా అధ్యయనం చేయడానికి ఎట్లా ఉపకరిస్తాయో తెలుసుకున్నారని భావిస్తాము.

3.9 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము

1. సంస్కృతిని నిర్వచించి, వివరణ లిమ్ము?
2. జాతి అంటే ఏమిటి? వివిధ జాతుల లక్షణాల వివరింపుము.
3. సముదాయం అనే భావనను విశదీకరించుము

3.10 చదవవలసిన పుస్తకాలు

1. Gilling and Gillin 1954 : Cultural Sociology, New York, Reehillam comany.
2. Keesing M . 1952 : Cultural Anthropology, New York : Rinehart & Co

3.	MacIver & Page	1967 :	Sociology Londen : Mac Milliam Company.
4.	Majumdar & Madan TN	1970 :	An Introduction to Social Anthropology
5.	Muniratnam Reddy, A (ed)	1985 :	Saamajika Manava Saastramu, Hyderabad: A.P. Open University.
6.	Murdock G.P.	1960 :	Social Structure, New York Macmilliam and Company.
7.	Piddington R.	1952 :	An Introduction to Social Anthropology, London : Oliver and Boyor
8.	Suryanarayana M.	1998 :	Principles of Social Anthropology (Telugu) Telugu Akademi, Hyderabad.

BRAOU

భాగం-4 : సంస్కృతి సిద్ధాంతాలు : టైలర్, మలినోవిస్కీ, బెనిడిక్ట్

విషయక్రమం

4.0 లక్ష్యాలు

4.1 పరిచయం

4.2 ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్

- 4.2.1 ప్రాథమిక సూత్రాలు
- 4.2.2 వస్తువు - ప్రతిమల సంబంధము
- 4.2.3 సంస్కృతి పరిణామ ప్రక్రియలు
- 4.2.4 హేతుమద్ధ ఆలోచన
- 4.2.5 సాంప్రదాయ నిరంకుశత్వం

4.3 మలినోవిస్కీ

- 4.3.1 మానుపుని ప్రతిరూపం
- 4.3.2 వ్యక్తి ప్రవర్తన మరియు బంధుత్వం
- 4.3.3 స్వలాభాపేక్ష మరియు సంస్థ
- 4.3.4 మానసికావేశం
- 4.3.5 సంస్కృతి నిర్వచనం, భావన

4.4 బెనిడిక్ట్

- 4.4.1 సమగ్రాకృతి
- 4.4.2 విన్యాసవాదం

4.5 సారాంశం

4.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

4.7 చదవవలసిన పుస్తకాలు

BRAOU

4.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- టైలర్, మలినోవిస్కీ, బెనిడిక్ట్‌లు తమ తమ సిద్ధాంతాల ద్వారా సంస్కృతి అధ్యయనానికి ఎట్లా దోహదపడినారో వివరించగలుగుతారు,
- సంస్కృతి అధ్యయనంలోని వివిధ దృక్పథాలను వివరించగలుగుతారు.

4.1 పరిచయం

మీరు ముందర చదివిన పాఠ్యాంశాలలో మానవ శాస్త్రంలో సంస్కృతి అధ్యయనానికి గల ప్రాముఖ్యతల గురించి తెలుసుకొన్నారు. ఇప్పుడు ఈ పాఠ్యాంశంలో సంస్కృతి అధ్యయనానికి (1) టైలర్ (2) మలినోవిస్కీ (3) బెనిడిక్ట్‌లు ఏ విధమైన కృషి చేసారో తెలుసుకొంటారు. టైలర్ అభిప్రాయాలు, చాలా ప్రాథమికమైనవి. మానవశాస్త్ర ఆరంభదశలో నిర్వచించబడిన సంస్కృతి భావన అనేక దృక్పథాలకు నాంది పలికింది. టైలర్ నిర్వచనం వివరణాత్మక

మైనది. మలినోవిస్కీ నిర్వచనం ప్రకార్య వాదాన్ని అనుసరించి రూపొందించబడింది. మానవుడు తన అవసరాలను తీర్చుకొనే ఉపకరణంగా సంస్కృతిని నిర్వచించినాడు. బెనిడిక్ట్ సంస్కృతిని మానస ఉద్యేగ సంబంధిత నేపధ్యంలో పరిశీలించి సమగ్రాకృతి అన్న భావనతో సంస్కృతిని నిర్వచిస్తుంది విశ్లేషిస్తుంది.

4.2 ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్

ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్ (Edward Burnett tylor) (1832-1917) బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞుడు. ఇతడు కార్థానాకి యజమాని. ధనవంతుడైన ఒక క్వాకెర్ (Quaker) కుమారుడు. గ్రామర్ స్కూల్ విద్యాభ్యాసానంతరం. టైలర్ తన తండ్రి వ్యాపారంలోకి ప్రవేశిస్తాడు. 1855లో క్షయవ్యాధి గురికాగా, ఇంగ్లండు దేశ కాలుష్య వాతవరణాన్ని తప్పించుకోవడానికి, ఆరోగ్యపంతుడుగా కావడానికి తల్లిదండ్రులు ప్రోత్సాహంతో టైలర్ అమెరికాకు వెళతాడు. న్యూఓర్లియన్స్ (New orleans) నుంచి హవానా (Havana) కు వెళుతూ హెన్రీ క్రిస్ట్ అనే ధనవంతుడైన బాంకర్ (Bonker) మరియు పురావస్తు పరిశోధకుని (antiquarian) తో పరిచయం కలుగుతుంది. అజ్‌టెక్ (Aztec), టోల్‌టెక్ (Toltec) నాగరికతల అవశేషాల పట్ల ఆకర్షితుడై, క్రిస్టీ మెక్సికోకు ప్రయాణం చేస్తుండినాడు. ఆకట్టుకొనే వ్యక్తిత్వంతో, నాటుకొని పోయే అత్యుత్సహం, ధ్యేయ సాధనతో, ఇరవై నాలుగేళ్ళ టైలర్‌ని తన వైపు తిప్పుకొని మెక్సికోకు తనతో ప్రయాణం చేయమని ప్రోత్సహిస్తాడు క్రిస్ట్.

క్రిస్ట్, టైలర్ ఇద్దరూ అత్యుత్తమ ప్రయాణీకులు సునిశితముతో, జిజ్ఞాసతో, చమత్కార ధోరణితో, వెనుకబడిన దేశంలోని అసౌకర్యాలకు దిగులు చెందక, ఇద్దరూ ఆహ్లాదకరంగా మెక్సికోలో పర్యటిస్తారు. ఈ ప్రయాణ అనుభూతుల నేపధ్యంలో టైలర్ మానవశాస్త్రం మీద మక్కువ పెంచుకొంటాడు. ఏ విశ్వవిద్యాలయ విద్యార్థి కాకపోయినా, టైలర్ స్వతహాగా మంచి రచయిత. మెక్సికో పర్యటన ఫలితంగా -1856లో అనాహువాక్ లేక మెక్సికో మరియు మెక్సికన్‌లు (Anahuac or Mexico and Mexicans) అనే పుస్తకాన్ని రచించాడు. మెక్సికోకు ప్రయాణించేటపుడు మొదటిసారిగా యూకటాన్ (Yucatan) లో అమెరికన్ ఇండియన్‌లను చూస్తాడు. మెక్సికోలో ఒక పండుగనాడు జూడాల (Judas) దిష్ట బొమ్మలను తగుల బెట్టడం చూసాడు. తనదేశమైన ఇంగ్లాండులో జరిగే గేఫాక్‌ల (Guy Fawkes) ను తగులబెట్టే తంతు గుర్తుకొచ్చి, ఈ రెండి మధ్య గల సంబంధాలను విశ్లేషించ ప్రయత్నిస్తాడు. మెక్సికన్ ఇండియన్‌లు (Mexican India) సమర్పించే మొక్కుబడులు (Votive offerings) వెంట్రుకలు, దంతాలు, గుడ్డ పేలికలు, పట్టీలు (ribbons) మున్నగువాటిని చెట్లకు వేలాడతీయు ఆచారం తన దేశంలో ప్రార్థనా మందిరాల (chapels) లో వెంట్రుకలను వేలాడదీసే ఆచారాన్ని గుర్తుకు తెస్తుంది. వివిధ దేశాలలో ఒకే రకమైన ఆచారాలు ఉండటం టైలర్‌ను ఆశ్చర్యపరుస్తుంది. ఇలాంటి విషయాలు మరియు మెక్సికో కథాభాగం (episode) ఆపైన హెన్రీ క్రిస్టే మొక్కవోని అకుంఠిత దీక్ష టైలర్‌ను ప్రభావితం చేసి ఆయన తన సంస్కృతి సిద్ధాంతాన్ని (theory of culture) ప్రవచించడానికి దోహదం చేస్తాయి.

మానవశాస్త్ర వికాస చరిత్రకు, మానవ సాంఘిక ఇతి వృత్తానికి శాస్త్ర హోదా కలిగించిన ఘనత టైలర్‌దని చెప్పవచ్చు. టైలర్‌కన్నా ముందున్న మానవశాస్త్రజ్ఞులు సమాజము, జాతి, మానవ కుటుంబం గూర్చి సంభాషిస్తే, టైలర్ తరువాత వచ్చిన శాస్త్రజ్ఞులు సంస్కృతి గురించి ప్రసంగం చేస్తారు. టైలర్ విరచిత గ్రంథాలలో ఆదిమ సంస్కృతి (primitive culture) ఉత్తమ కళాఖండం.

సంస్కృతి భావ విశ్లేషణలో టైలర్ నిర్వచనం అత్యంత కీలకమైనది. ఏ సంస్కృతి విశ్లేషణ అయినా సరే టైలర్ నిర్వచనంతో ప్రారంభమవుతుంది. సంస్కృతి ఆధునిక అర్థాన్ని మానవ శాస్త్ర పరిధిలో మొదటిసారిగా ప్రతిపాదిస్తాడు. 1871లో నిర్వచించిన సంస్కృతి భావన 1903 వరకు నిరాఘాటంగా మానవ శాస్త్రంలో కొనసాగింది.

జర్మనీ తాత్విక వేత్తల సిద్ధాంతాలు, రచనలు ముఖ్యంగా గుస్తావ్ క్లెమ్ (Gustav Klemm) టైలర్‌ను గొప్పగా ప్రభావితం చేస్తాయి. జర్మనీ భాషలో 'కుల్టర్' (Kultur) అంటే జానపద ఆచారాలు, విశ్వాసాలు, భాషలను ఏకీకరించే సమూహం (body) అని అర్థం. జర్మన్ రచయితలు జర్మనీ దేశ ప్రజలకు ఏకీకరించడానికి ఈ పదాన్ని ప్రయోగిస్తారు. టైలర్ ఈ భావన మానావళి మొత్తానికి వర్తిస్తుందని అంటాడు.

BRAOU

ప్రసిద్ధ విక్టోరియన్ రచయిత మాథ్యూ ఆర్నాల్డ్ (Mathew Arnold) (1822 - 1888) 1869లో సంస్కృతి అంటే పరిపూర్ణత (Perfection) ను సమకూర్చేది గా అభివర్ణిస్తాడు. టైలర్ ఈ అభిప్రాయానికి ఎంతో దూరంలో ఉండడు. ఆయన ఇలా అంటాడు "నాగరికతను మానవజాతి సాధారణ ఔన్నత్యం (వృద్ధి) (general improvement) గా పరిగణించవచ్చు. ఉన్నతమైన వ్యవస్థ ద్వారా మంచితనాన్ని, సాధికారతను, సుఖమయ జీవితాన్ని వ్యక్తులు, సమాజం సమపార్జించడమే ఈ ఔన్నత్యం. కళ, విజ్ఞాన రంగాలలో పురోగమనం (progress) చెందడం సంస్కృతి వికాసంలో ఒక ముఖ్య అంశం. విజ్ఞానంలో, కళలలో అవిచ్ఛిన్నంగా సాగు పురోగమనవృద్ధి (improvement) నైతికంగా, మేధోపరంగా మిళితమైన ప్రమాణాల పురోగమించే దారుల ప్రక్కనే మానవ జాతి కూడా పురోగమిస్తుంది అని అంటారు. ఈ విధంగా సంస్కృతికి ఒక ప్రకార్యం, ఒక ఆశయం (goal) ఉందని టైలర్ అంటాడు. అయితే విక్టోరియన్ సమాజమే మానవ సమాజ వికాసక్రమంలో అంతిమ లక్ష్యం కాదంటాడు. సంస్కరించడం, పునర్నిర్మాణం (reformation) చేయడమే సంస్కృతి శాస్త్ర (science of culture) ముఖ్యవిధి. "ముది స్థితిలో ఉన్న ప్రాకృత సమాజ అవశేషాలు (remains) ను బహిర్గతం చేసి ఆ లక్షణాలను రూపుమాపడానికి ప్రయత్నించడం ద్వారా టైలర్ మానవజాతి పురోగమిస్తుందంటాడు. ప్రాకృత మానవుడు చీకటిలో తడవు (grope) లాడితే సంస్కృతీకరించబడిన మానవుడు (cultural man) స్పష్టమైన చూపుతో (clear view) పురోగమిస్తాడు." ఈ దృక్పథంలో టైలర్ పరిణామవాద భావాన్ని గమనించాలి. అంతేకానీ టైలర్‌పై ప్రవచనాలపరంగా విక్టోరియన్ కాలం నాటి సంస్కృతిని పోషించినాడనలేము. కొనియాడినాడని అనలేము. అయితే పై వాక్యాలలో స్వజాతీయాభిమానాన్ని కూడా విస్మరించలేము.

ఒక సముదాయపు నైతిక వివేక వికాసాలను కొలవడం నిర్ధారించడం సులువైన పనికాదు అని టైలర్ అంటాడు. ఆయనకు సంస్కృతీ శాస్త్రము (science of culture) పై మక్కువ. యదార్థంగా వాస్తవాలను (facts) పరిశీలించడంలో మక్కువ చూపుతాడు. ఒక సమాజంలో కొన్ని అంశాలు పురోగమన స్థితిలో నుండి కొన్ని అంశాలు వెనుకబడినవిగా (backward) అనాగరికంగా (primitive) వుండినా, మొత్తం మీద నాగరిక మానవుడు ప్రాకృత మానవునికంటే ఎక్కువ వివేకము సామర్థ్యము కలిగి శ్రేష్ఠతరంగా (better) సుఖమయంగా ఉంటాడు అని అంటాడు.

ఒక సంస్కృతి లక్షణాన్ని విశ్లేషించినపుడు, పరిణామ క్రమానుగతి (evolutionary hierarchy) లో దాని స్థానాన్ని నిగూఢ పరచవచ్చు. పారిశ్రామిక కళ (Industrial Art) లైన లోహపరిశ్రమ, పరికరాలు, పాత్రల తయారీ, వ్యవసాయం, భవన నిర్మాణ కళల ఆధారంగా మానవ సమాజాలను వరుస క్రమంలో వర్గీకరించవచ్చునని అంటాడు. చాలావరకు పురోగమనం చెందిన సాంకేతిక సాధనాలను నిదర్శనాలుగా చూపి సంస్కృతి పరిణామాన్ని విశ్లేషిస్తారు. ఆ ప్రకారంగా సాంకేతిక పురోగమనంతో సంస్కృతి నిర్వచనం ముడిపడిఉంది. పురోగమనం (Progress) మరియు పరిణామం(evolution) టైలర్ సంస్కృతి నిర్వచనానికి సహజ సిద్ధ (Intrinsic) మైనవి.

టైలర్ విరచిత గ్రంథాలలో (primitive culture) ఆదిమ సంస్కృతి ఉత్తమ కళాఖండం. ఈ పుస్తకాన్ని అత్యంత ప్రాచుర్యం చెందిన సంస్కృతి నిర్వచనంతో ప్రారంభిస్తాడు. "విస్తృతార్థంలో సంస్కృతి లేక నాగరికత అంటే మానవులు సమాజంలో సభ్యులుగా ఉంటూ సముపార్జించిన విజ్ఞానం, విశ్వాసాలు, కళాకౌశల్యాలు, నైతిక నియమావళులు, చట్ట నిర్దేశాలు, ఆచార సంప్రదాయాలు, మరియు ఇతరత్రా సామర్థ్యాలు అలవాట్లతో కూడిన సంక్లిష్ట సమస్తం." అనేక మానవ సమాజాలలోని సంస్కృతి స్థితిగతులను వీలైనంత వరకు సార్వజనీనకమైన సూత్రాలతో (general principles) పరిశోధించడమే మానవశాస్త్ర ఇతివృత్తంగా పేర్కొంటాడు. ఈ ఇతివృత్తం ద్వారా మానవుల ఆలోచనలను, ఆచరణాలను (actions) నిర్దేశించే శాస్త్రీయ అనుశాసితాలను (scientific laws) అధ్యయనం చేయవచ్చునని అంటాడు.

ప్రిమిటివ్ కల్చర్స్‌లో టైలర్ మానవ సంస్కృతిని పునర్నిర్మించడానికి ప్రయత్నిస్తాడు. అయితే, ప్రాకృత మానవ సంస్కృతిని పునర్నిర్మించడానికి రాత పూరక ఆధారాల ప్రత్యక్ష నిదర్శనాలు (direct evidences) లేవు. ఈ పునర్నిర్మాణం కేవలం పరోక్షంగా (indirect) ఊహించ (infer) వలసిందే. టైలర్ ఈ సమస్యను తన శాస్త్రీయ చాతుర్యంతో పరిష్కరిస్తాడు. మొదటగా సమకాలీన ఆదిమ సమాజాలు ప్రాకృత సమాజాలకి సమానాంతరాలుగా భావించి ఆ సమాజాల ఆచార వ్యవహారాలను అధ్యయనం చేస్తాడు. రెండవది సమకాలీన జానపద ప్రపంచంలో

BRAOU

ఖండం-II : భావనలు

BRAOU

భాగం - 3 : సంస్కృతి, జాతి, గోత్రము, సముదాయము,
తెగ - కులము, సంస్కృతి - సమాజము అనే భావనలు

భాగం - 4 : సంస్కృతి సిద్ధాంతాలు : టైలర్, మలినోవిస్కీ, బెనిడిక్ట్

భాగం - 5 : పరిణామవాదం, పరివ్యాప్తి వాదం, నిర్మాణ ప్రకార్యకరణ వాదం

BRAOU

భాగం-3 : సంస్కృతి, జాతి, గోత్రము, సముదాయము, తెగ - కులము, సంస్కృతి - సమాజము అనే భావనలు

విషయక్రమం

3.0 లక్ష్యాలు

3.1 పరిచయం

3.2 సంస్కృతి

- 3.2.1 అర్థం
- 3.2.2 నిర్వచనాలు

3.3 జాతి

- 3.3.1 నిర్వచనం
- 3.3.2 జాతుల గుర్తింపులోని సమస్యలు
- 3.3.3 జాతితత్వము

3.4 గోత్రం

- 3.4.1 గోత్రం రకాలు
- 3.4.2 వ్యాప్తి
- 3.4.3 గోత్ర లక్షణాలు

3.5 సముదాయము

- 3.5.1. నిర్వచనాలు
- 3.5.2 ప్రయోజనాలు
- 3.5.3 రకాలు
- 3.5.4 లక్షణాలు

3.6 తెగ - కులము

- 3.6.1 తెగలు
- 3.6.2 తెగల లక్షణాలు
- 3.6.3 కులం
- 3.6.4 కులం నిర్వచనం
- 3.6.5 కుల వ్యవస్థ ఆవిర్భావం
- 3.6.6 కుల వ్యవస్థ లక్షణాలు
- 3.6.7 ఆధునిక కాలంలో కుల వ్యవస్థ

3.7 సంస్కృతి - సమాజము

- 3.7.1 నిర్వచనాలు
- 3.7.2 ప్రకార్య పూర్వాకాంక్షితలు
- 3.7.3 సమాజ లక్షణాలు
- 3.7.4 సంస్కృతి - సమాజము

3.8 సారాంశం

3.9 నమునా పరీక్షా ప్రశ్నలు

3.10 చదవవలసిన పుస్తకాలు

BRAOU

3.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- సంస్కృతి, గోత్రము, సముదాయము, తెగ - కులము, సంస్కృతి - సామాజము అనే భావనలను మానవశాస్త్ర దృక్పథంతో తెలుసుకొంటాము.

3.1 పరిచయం

మొదటి రెండు పాఠ్యాంశాలలో మానవ శాస్త్ర అర్థాన్ని, పరిధిని, మానవశాస్త్రానికి ఇతర శాస్త్రాలతో గల సంబంధాన్ని విపులంగా తెలుసుకొన్నాము. ఇప్పుడు ఈ పాఠ్యాంశంలో మానవ శాస్త్రంలో ఉపయోగించే వివిధ భావనలను తెలుసుకొందాం. మానవుడు సంఘజీవి. సాంఘిక జీవనానికి సమాజము సంస్కృతి ఎంతగానో ఉపకరిస్తాయి. శారీరక లక్షణాలు జన్యుపరమైన అంశాల ఆధారంగా మానవాళిని వివిధ జాతులుగా వర్గీకరించడం అనే విషయం మానవ శాస్త్రాలలో ఒక ప్రధానాంశము.

3.2 సంస్కృతి

సాంఘిక శాస్త్రాలలో సామాన్యంగా సంస్కృతి (culture) అంటే సామాజిక సంపద (social heritage) అని అర్థం. సామాజంలోని సభ్యులకు లభ్యమయ్యే విజ్ఞానం(knowledge) , నమ్మకాలు (beliefs), ఆచార వ్యవహారాలు (customs), నైపుణ్యాల (skills) ను సామాజిక సంపదగా పరిగణించబడుతాయి. నిర్దిష్టమైన, విలక్షణమైన చారిత్రక సంఘటనల ఫలితమే సామాజిక సంపద. ఈ ఆలోచనపరంగా సంస్కృతిని మానవ సముదాయ విశిష్ట జీవిత సరళి (distinct way of life) మరియు మానవ జీవితాన్ని నిర్దేశించే సంపూర్ణ స్థూల ప్రణాళిక (complete design for living) అని భాష్యం చెబుతారు.

పందొమ్మిదవ శతాబ్దం జర్మనీలో, సంస్కృతి అంటే నైతిక పరమైన, మేధోపరమైన అదర్శభావనగా పరిగణించబడింది. అంతేకాక ఒక జాతి లేక యుగం యొక్క ప్రత్యేక, అసాధారణ ప్రతిభ (genius) గా సంస్కృతిని భావించేవారు. కళల శైలి, చట్టాల అంతర్గ భావనలు, మతపర అనుస్థాపనలు (religious orientations) , సాహిత్య రచనా వస్తువులు (literary themes) మున్నగునవి సంస్కృతి లక్షణాలుగా భావించేవారు. ప్రస్తుత సమకాలిన ఆధునిక సమాజంలో కూడా సంస్కృతి అంటే మేధోపరమైన విషయాలు, సౌందర్య సంబంధిత విషయాలు (aesthetics) , నైతిక విలువలు కలబోసిన వస్తువుగా, విషయంగా చూడబడుతున్నది. అంతేకాక, నైపుణ్యాలు, వివేక విచక్షణాలు, మేధాశక్తులు అలవరచుకొన్న తరుణంలోనే మానవులు సంస్కృతిని సాధించుకొన్నారనే అభిప్రాయం జర్మనీలో ఉండేది. అదేవిధంగా జాతుల వైవిధ్య జీవనశైలిని జైవిక వారసత్వం అనే భావన బలంగా ప్రబలి వుండేది. గోబినూ (Gobiean) నాగరికతా వికాసానికి ఆర్యులు (Aryans) లేక నార్డిక్ (Nardics) లే కారకులని వాదిస్తాడు. అయితే ఈ భావనలల్లో పెల్లుబికే స్వజాతీయాభిమానం (Ethnocentricism) ఎంతోకాలం నిలువలేదు. మానవ శాస్త్రజ్ఞులు శాస్త్రీయపరమైన నిర్వచనాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించినారు.

మానవశాస్త్రంలో అత్యంత విస్తృతంగా వాడబడుతున్న భావాలలో 'సంస్కృతి' మొదటిదని చెప్పవచ్చు. క్రోబర్ (1952) మానవశాస్త్రానికి తలమానికంగా సంస్కృతిని అభివర్ణిస్తాడు. మానవశాస్త్రం తన మనుగడ నిలుపు కోవాలంటే, మానవ సమాజాన్ని అధ్యయనం నిరంతరం చేస్తూ ఉండాలంటే, సంస్కృతిని తన ప్రథమ అధ్యయన విషయంగా చేసికొనడం తప్పనిసరి అని అంటాడు. మానవునికి సంబంధించిన దృగ్గోచర విషయాలను (phenomenon) సంపూర్ణంగా (holistic) వర్ణనాత్మకంగా (descriptive), తులనాత్మకంగా (comparative) తెలుసుకోవడానికి 'సంస్కృతిభావన' (culture concept) ఉపయోగపడుతుంది.

BRAOU

3.2.1 అర్థం

సంస్కృతి అంటే ఏమిటో వివరించడానికి సాంఘిక మానవ శాస్త్రజ్ఞులు అనేకానేక నిర్వచనాలను ప్రతిపాదించారు. క్రోబర్ మరియు క్లుక్‌హన్ (1952) 160 కి పైగా సంస్కృతీ నిర్వచనాలు సేకరించి విశ్లేషిస్తారు. అయితే కీసింగ్ అన్నట్లు సంస్కృతి భావనను పరిమితం చేయవలసిన అవసరముంది. మానవశాస్త్రజ్ఞులు రెండు అంశాలను వివరించే విధంగా 'సంస్కృతి భావనను' నిర్వచింప ప్రయత్నం చేసినారు: (1) వర్ణనాత్మకమైన విలువల విమర్శన విముక్త (free of value judgement) మైన అన్ని రకాల ప్రజల జీవనశైలిని విశ్లేషించడానికి ఉపయోగకారి అయిన నిర్వచనాన్ని రూపొందదలచారు;

2) మానవ నైజం (human nature), మానవ కార్యసిద్ధత (human achievements) లను విశ్లేషించడంలో జైవిక ప్రభావం కన్నా, సామాజిక ప్రభావాలపై అవధానం (attention) చూపించడానికి వీలుగా సంస్కృతిని నిర్వచింప ప్రయత్నించడం. ఈ రెండు అంశాల ప్రాతిపదికగా మానవ శాస్త్రజ్ఞులు సంస్కృతిని నిర్వచింప ప్రయత్నించినా, వాస్తవంలో అనేక అర్థాలను సంస్కృతి అన్న భావనకు ఆపాదించబడినది.

క్లైడ్ క్లుక్‌హన్ (clude kluckhon) రచించిన మిర్రర్ ఆఫ్ మాన్ గ్రంథం (Mirror of man) నుంచి, క్లిఫోర్డ్ గీర్ట్ (chifford geerts) సమకూర్చిన సంస్కృతి అర్థాలు దిగువ ఇవ్వబడింది. సంస్కృతి అంటే :

1. ఒక ప్రజల సంపూర్ణ జీవిత విధానం (a way of life)
2. వ్యక్తులు తమ సమూహాల నుండి సముపార్జించిన సామాజిక వారసత్వము (social legacy)
3. ఒక అనుపామన రీతిలో ఆలోచించడం, అనుభూతి చెందడం, విశ్వసించడం.
4. అమూర్తీకరించబడిన ప్రవర్తన (Abstraction)
5. ఒక ప్రజాసముదాయం యొక్క వాస్తవిక, యదార్థ ప్రవర్తనకు సంబంధించి మానవ శాస్త్రజ్ఞులు సూత్రీకరించిన సిద్ధాంతాలు.
6. ఉమ్మడి అధ్యయనంతో సముపార్జించిన జ్ఞాన సంచయ సంగ్రహాగారం (storchouse of pooled learning)
7. పునరావృతమయ్యే సమస్యలకు సంబంధించి ప్రమాణీకరించబడిన అనుస్థాపనల సముదాయం (a set of standaridized orientations to recurrent problems)
8. అభ్యాసంతో అబ్బిన ప్రవర్తన (learned behaviour)
9. ప్రవర్తనను ప్రమాణాత్మకంగా నిర్దేశింపచేయడం (A mechanism for the normative regulation of behaviour)
10. బాహ్యపరిసరాలకు మరియు తోటి మానవులతో సర్దుబాటుగావించుకొనేందుకు ఉపయోగపడే సాంకేతిక సాధనాలు, ఉపాయాల సముదాయం (A set of techniques for adjusting both to the external environment and to other men)
11. చరిత్ర అవక్షేపం (A precipitate of history)
12. ప్రపర్తనావళి, ప్రవర్తనాపటము, ప్రవర్తనా మాతృక (A behaviour at sieve, map, or matrix)

పై కనబరిచిన అర్థాలు సంస్కృతి యొక్క విస్తృత పరిధి దాని విపులతలను గమనించవచ్చు.

BRAOU

3.2.2 నిర్వచనాలు

సంస్కృతిని నిర్వచించడానికి మానవ శాస్త్రజ్ఞులు విశ్వ ప్రయత్నం చేసినారు. అనేకానేక నిర్వచనాలు తత్ఫలితంగా జనించినాయి. ఈ నిర్వచనాలని అనేక రకాలుగా విభజింపవచ్చును.

1. విషయపూరక/వివరణాత్మక నిర్వచనాలు (Topical / descriptive)
2. చారిత్రకాత్మక (historical) నిర్వచనాలు
3. ప్రవర్తనాత్మక (behavioural) నిర్వచనాలు
4. ప్రమాణాత్మక (normative) నిర్వచనాలు
5. ప్రకార్యకరణాత్మక (functional) నిర్వచనాలు
6. మానసికాత్మక (mental) నిర్వచనాలు
7. నిర్మితీపర (structural) నిర్వచనాలు
8. ప్రతీకాత్మక (symbolic) నిర్వచనాలు
9. సంజ్ఞానాత్మక (congnitive) నిర్వచనాలు
10. అనుకరణాత్మక (adaptive) నిర్వచనాలు
11. సమూనాత్మక (pattern configuration) నిర్వచనాలు

వీటిలో కొన్ని ముఖ్యమైన నిర్వచనాలని పరిశీలిద్దాం.

విషయపూర్వక / వివరణాత్మక నిర్వచనాలు

టైలర్ (Tylor), విస్లర్ (Wisler), లోయీ (Lowie), హెర్స్కోవిట్స్ (Herskovits) మొదలైన శాస్త్రవేత్తలు సంస్కృతి నిర్వచనాలకు ప్రాచుర్యం కలిగించడంలో ప్రథములు, టైలర్ నిర్వచనం చాలా ముఖ్యమయినది. ఈ నిర్వచనం ప్రకారం : "విస్తృతార్థంలో సంస్కృతి లేక నాగరికత అంటే మానవులు సమాజంలో సభ్యులుగా ఉంటూ సముపార్జించిన విజ్ఞానం, విశ్వాసాలు, కళాకౌశల్యాలు, నైతిక నియమావళి, చట్ట నిర్దేశాలు, ఆచార సంప్రదాయాలు మరియు ఇతరత్రా సామర్థ్యాలు, అలవాట్లతో కూడిన సంక్లిష్ట సమస్తం". ఈ నిర్వచనం సర్వాంశాల శకటము (omnibus) వలె విస్తృతంగా మానవశాస్త్ర పరిశోధనలల్లో వాడబడింది. ఇక్కడ సంస్కృతి విలక్షణమైన, విడియైన (discrete) అంశాలతో ఏర్పడిన ఒక సామూహిక కదంబం (aggregate) గా చూపబడింది. పైగా మానవ జాతి మొత్తానికి చెందిన సంస్కృతిగా చిత్రీకరింపబడింది. వివిధ సమాజాల విడి సంస్కృతులు (separate cultures) ఈ నిర్వచనంలో ఇమడ్చబడలేదు. అంతేగాక సంస్కృతిని ఒక వ్యవస్థగానో (system) లేక సమూహాగానో చెప్పబడలేదు. సంస్కృతి ముందుగానే ఉండేదని (already in existence), మానవులు సమాజ సభ్యులుగా వ్యవస్థీకృతంగా ఉన్న సంస్కృతిని అలవరచుకొంటారని తెలుస్తుంది. ప్రస్ఫుటంగా ఈ నిర్వచనం సంస్కృతిని వర్ణించే చందాన లిఖించబడినది. సంస్కృతి పరిధిలోకి వచ్చే అంశాల (ఉదా : ఆచారాలు, కళలు, నమ్మకాలు, భాష, మర్యాద పూరక ప్రవర్తనలు మున్నగునవి) ను పొందుపరచి నిర్వచించడం జరిగింది. అయితే సంస్కృతి అత్యంత క్లిష్టమైనది కావడం వల్ల ఈ అంశాల జాబితా అనంపూర్ణంగా పొందువరచిబడినాయి. సంస్కృతి, పూర్వవరంగా వ్యవస్థీకరించబడిందన్న భావన కారణంగా, కాలానుక్రమణలో జనించిన నవ్యచాలకులు (inventions) అంతర్గ పరివర్తనలు(orthogenic changes) ఈ నిర్వచనంలో మరుగున పడినాయి.

సామాజిక వారసత్వం

రాల్ఫ్ లింటన్ (Ralph Linton), మలినోవ్స్కీ (Malinowski) సంస్కృతికి మానవ జాతి సామాజిక వారసత్వంగా ప్రకటించినారు. కానీ అత్యంత కీలకమైన ప్రవర్థమానము (cumulation), గమనశీలత (dynamism), ఈ రకం నిర్వచనాలల్లో గోచరించవు. తత్ఫలితంగా జడత్వ లక్షణంతో, మార్పు చెందని వ్యవస్థగా సంస్కృతి భావించబడింది.

BRAOU

అంతేకాక కాలగమనంలో ఎన్నో అంశాలు, కొత్త లక్షణాలు, సంప్రదాయాలు, సాంకేతిక ప్రక్రియలు, పరికరాలు, కొత్త భావాలు, విలువలు, ఆలోచనా విధానాలు క్రమేణా సంస్కృతి లోకి చేర్చబడతాయి. ఈ ముఖ్య విషయాన్ని వారసత్వ నిర్వచనాలు విస్మరిస్తాయి.

అనుకరణ నిర్వచనాలు

కొన్ని నిర్వచనాలు సంస్కృతిని అనుకరణ వ్యవస్థగా (adaptive system) వివరిస్తాయి. సంస్కృతిని పరిణామ (evolutionary) దృక్పథంలోనూ, ఆవరణ శాస్త్ర (ecological) ఉపగమనం లోనూ వీక్షించే, అనుకరణ సంస్కృతి యొక్క ముఖ్య పరికల్పన (function) గా ఆధునిక పరిణామ వాదులు ఉద్ఘాటిస్తారు. సర్వీస్ (Service), హారీస్ (Harris), వైదా (Vayada), రాపపోర్ట్ మున్నగు మానవశాస్త్రజ్ఞులు ఈరకం వివరణ ఇస్తారు. వీరి నిర్వచనం ప్రకారం : "మానవ సమూహాలు తమ ఆవరణాలకు అనుగుణంగా రూపాంతరం చెందడానికి మసలుకోవడానికి ప్రయోజపడే వ్యవస్థే సంస్కృతి. వీరు సంస్కృతిలో కొన్ని అంశాలను మూలకారకాలుగా భావిస్తారు. ఉత్పత్తి తో (production) తో నేరుగా ముడిపడిన అంశాలు మూల అంశాలుగా భావిస్తారు; సాంకేతిక పరిజ్ఞానం (technology) , జీవనోపాధి కారక ఆర్థిక రంగం (subsistence economics) , ఈ రెంటితో నేరుగా ముడిపడి వుండే సామాజిక వ్యవస్థ అంశాలు (elements of social organization) . భావకల్పిత (ideational) , అమూర్త (abstract) సంస్కృతీ వ్యవస్థలైన మతం, మతకర్మాచరణాలు (rituals) విశ్వఆవలోకన (world view) లను వారు అనుషంగిక (secondary) అప్రధాన లక్షణాలుగా భావిస్తారు. సంస్కృతి పరివర్తన మీలికంగా అనుకరణ ప్రక్రియ (adaptive process) గా వీరు భావిస్తారు.

భావ రూపమయ నిర్వచనాలు

పై నిర్వచనాలు ముఖ్యంగా భౌతికపర దృగ్గోచర విషయాల ఆధారంగా సంస్కృతిని విశదీకరిస్తారు. రేమండ్ ఫిర్త్ , గుడెనఫ్, లెవిస్ట్రాస్, గీర్ట్ మున్నగు శాస్త్రజ్ఞులు సంస్కృతిని భావరూపమయ (ideational) వ్యవస్థ అని అంటారు. వీరి ప్రకారం అమూర్తీకరించబడిన (abstracted) భావాలు, ప్రతీకలు, సంజ్ఞలు, నమూనాలను సంస్కృతి అని అనవలెనంటారు. రెమండ్ ఫిర్త్ సంస్కృతిని సమస్త ప్రవర్తనా తీరుల సమూలమని నిర్వచిస్తాడు.

గుడెనఫ్ ప్రకారం భౌతికపరమైన అంశాలు, ప్రవర్తన, వస్తువులు, మనుషులు, మానసికోద్వేగం వాటికవే సంస్కృతిగా అనబడజాలదు. ఈ సమస్త భౌతికపర అంశాలన్నీ సమీకరింపబడి తద్వారా జనితమయ్యే వ్యవస్థ (organization) ను సంస్కృతి అనవలెనంటాడు. ఈ భౌతికాంశాలకు సంబంధించి మనుషుల మనస్సులలో ఉత్పన్నమైన ఆలోచనా తీరులను సంస్కృతిగా గుడెనఫ్ భావిస్తాడు. బాహ్యపర భౌతికాంశాలన్నీ సంస్కృతీ ఫలితాలు (products) అని అంటాడు. జీవిత అనుభవాల్ని వ్యవస్థీకరించుకోవడానికి (organizing) అర్థవివరణ (interpretation) చేసికోవడానికి మనుషుల మనస్సుల్లో ముద్రితమైన భావాలు (concepts) నమూనా (models) లను సంస్కృతి అంటాడు. అలాగే సంస్కృతిని విజ్ఞాన వ్యవస్థగా (a system of knowledge) పరిగణిస్తాడు. ఒక సమాజంలో సభ్యుల కందరికీ అంగీకార యోగ్యమైన రీతిలో ప్రవర్తించడానికి ఏవైతే తెలుసుకోవాలో, ఏవైతే నమ్మాలో అవన్ని కలసి ఆ సమాజ సంస్కృతిగా మనగలుగుతుంది. మానవులు తాము ఏమి చెయ్యాలో, ఎలా చెయ్యాలో ఏ రీతిలో ఏ పనిచేయ్యాలో మున్నగు వాటిని నిర్ణయించే ప్రమాణాలను సంస్కృతి అని అంటాడు. గుడెనఫ్ సంస్కృతి, భాష ఒకే సమతలం (level) ఒకే పరిధి (realm) లో వుంటాయని అంటాడు. సంస్కృతిని భావరూపమయిన సంకేతాలు (codes) గా నిర్వచిస్తాడు. అందుకే తరహా నిర్వచనాన్ని సంజ్ఞాన వ్యవస్థ (cognitive system) గా వ్యవహరించబడింది.

నిర్మితీ వ్యవస్థగా సంస్కృతి

నిర్మితీ పూరక నిర్వచనాల నిర్మాణకర్త లెవిస్ట్రాస్ . సంస్కృతి , మనస్సులపై ఆయన చేసిన రచనలు విస్తృతంగా ప్రాబల్యతను సంతరించుకొన్నాయి. మానవుల ప్రతీకాత్మక (symbolic) ప్రపంచాలను వీటిని పుట్టించిన మానసిక ప్రక్రియల (processes of mind) ను విశదీకరిస్తాడు. ఈ ఆధారాల పరంగా సంస్కృతిని పాలుపంచుకోబడిన (shared) ప్రతీకాత్మక వ్యవస్థ (symbolic system) గా నిర్వచిస్తాడు. ఈ వ్యవస్థ ప్రవర్థమానంగా (cumulative)

BRAOU

మనస్సుచే సృష్టించబడినది, కల్పితము చేయబడినదని అంటాడు. మానసిక ప్రక్రియలు విశ్వజనీనంగా ఒకే పంథా సాదృశ్యం కలిగి ఉంటాయని అంటాడు. ఈ ప్రక్రియలను నిర్దేశించే మూల సూత్రాలను కనుగొనడం సంస్కృతి విశ్లేషణ యొక్క ముఖ్యమైన ఉద్దేశం గా భావిస్తాడు.

ప్రతీకాత్మకపర నిర్వచనాలు

లూయీ డ్యూమాంట్ (Louis Dumont), క్లీఫర్డ్ గీర్ట్స్ (Clifford Geetz), డేవిడ్ ష్నైడర్ (David Schneider) ప్రతీకాత్మక నిర్వచనాల్ని ప్రతిపాదించారు. ఈ నిర్వచనం ప్రకారం సంస్కృతి అంటే పాలుపంచుకోబడిన ప్రతీకలు లేక చిహ్నాలు లేక సంకేతాలు (symbles) మరియు అర్థాలు లేక భావాలు (meanings). పాలు పంచుకోబడిన భావార్థాలను (meanings) సంహితలు/గుర్తులను (codes) అధ్యయనం చేస్తే సంస్కృతిని తెలిసికొన్నట్లేనని అంటాడు. ఈ ప్రతీకలను, భావార్థాలను గుర్తులను ప్రాపంచిక మానవుల వాస్తవ జీవితాల లోనే చూడాలి అని గీర్ట్ అంటాడు. సంస్కృతిని వాస్తవిక 'యొక్క' నమూనాగా మరియు వాస్తవికత 'కొరకు' రూపొందించిన నమూనా (culture is models of and for reality) అని వివరిస్తాడు. వాస్తవికత యొక్క నమూనాగా సంస్కృతి అనుభవిక ప్రపంచాన్ని((empirical world)పటము (map) లాగా రూపొందించడానికి ఉపయోగపడే వివరణాత్మక సాధనం, పరికరం (explanatory apparatus) గా ప్రకటిస్తాడు. అలాగే వాస్తవికత కొరకు రూపొందించిన నమూనాగా, ఆదేశాలు (instructions) విపుల పథకాలు (blueprint), ప్రణాళికలు, ప్రమాణాలు, నియమాలు (rules), సాధనోపకరణాలు (recipies) లతో మానవ ప్రవర్తనను నియంత్రించేదే సంస్కృతి అని అంటాడు. గీర్ట్స్ ప్రకారం మానవ ప్రవర్తన దానికదే (by itself) సంస్కృతి అనబడజాలదు.

గీర్ట్స్, గుడెనఫ్ వాదంతో విభేదిస్తాడు. గుడెనఫ్ సంస్కృతి వ్యక్తుల మస్కిష్కాలలో ఉంటుంది అని వాదిస్తాడు. అయితే గీర్ట్స్ సంస్కృతి (ప్రతీకలు, భావార్థాలు) ని సమాజ సభ్యులు పాలు పంచుకొంటారు అని అంటాడు. ఎవరికి వారే కాకుండా, సమూహంగా ఉమ్మడిగా సంస్కృతి సమాజ సభ్యులలో దాగివుంటుంది. ఈ ప్రతీకలు భావార్థాలు వ్యక్తిగత (private) మైనవి కాక సర్వజన (public) సంబంధమయినవి.

గీర్ట్ సంస్కృతిని ఆక్టోపస్ (octopus) తో పోల్చుతాడు. ఆక్టోపస్ స్వర్శాంగాలు (tentacles) నాడీ కణజాలాలు (neural) ఏ విధంగా అయితే పటిష్టత లోపించి వుంటుందో, ఏవిధంగా తన ఆకారం నిర్దిష్టంగా ఉండదో, సంస్కృతి కూడా అస్తవ్యస్తంగా వుంటుంది. అంటే సంస్కృతి ఇంపుగా సూక్తిప్రాయంగా నిర్మితమై వుండదు. దానిలోని అంశాలు ఒక్కదానితో నొకటి క్షేత్రగణి తాను సారంగానో (geometrical fashion) లేక సువ్యస్థిత (organically) మైన చందంగానో రూపొందించబడి వుండదు.

ష్నైడర్ (schneider) నిర్వచనం ప్రకారం సంస్కృతి అంటే "విభాగాలు (categories) లేక సముదాయాలు (units) మరియు సంబంధ బాంధ్యవ్యాలను (relations), ప్రవర్తనా రీతులను (modes of behaviour) నిర్దేశించే నిత్యసూత్రాలు, నియమాల (rules) కలయిక. "సూటిగా లేక నేరుగా (direct) సామాన్య దృక్పథంతో (simple observation) మానవ ప్రవర్తనా రీతులను అవలోకించి తద్వారా సంస్కృతీ విభాగాలను, నియమాలను నిర్వచించలేమని అంటాడు ష్నైడర్. ఎందుకంటే సంస్కృతి మరియు ప్రమాణాలు (norms) ఒకే సమతలంలో ఒకదానితోనొకటి ముడిపడి వుండవంటాడు.

ప్రమాణాల శ్రేణి/ సమతలం (normative plane) సాంస్కృతిక శ్రేణి/సమతలం (cultural plane) విడివిడిగా వుంటాయి. ప్రమాణాత్మక వ్యవస్థ (normative system) కు 'తాను' / 'నేను' (ego) కేంద్రంగా వుంటుంది. నిర్ణయాలు చేయడంలో (in decision making) ప్రమాణాల (norms) పాత్ర ఉంటుంది. వ్యవస్థే (system) (social system) కేంద్రంగా సంస్కృతి ఆవిష్కరింపబడి ఉంటుంది. అంటే మానవ జీవన ప్రపంచంలోనే సంస్కృతి ఉంటుంది అని అర్థం. ఈ విషయాన్ని క్రింది విధంగా ష్నైడర్ విశదీకరిస్తాడు. వేదిక ఏదో నిర్ణయించడం, వేదికను సిద్ధం చేయడం,, పాత్రలు పాత్రధారు (cast and characters) ల నిర్ధారణ ముస్సగు వాటిలో సంస్కృతికి ప్రమేయం ఉంటుంది. వేదిక మీద పాత్రధారుల పాత్రపోషణలను ప్రమాణాల వ్యవస్థ నిర్దేశించుతుంది, దర్శకత్వాన్ని చేపట్టుతుంది.

BRAOU

సజీవంగా (extent) నిలిచిపోయిన అవశేషాన్ని అధ్యయనం చేస్తాడు. ఈ రెండు పద్ధతుల ద్వారా టైలర్ సంస్కృతీ పఠనానికి నాంది పలికాడు.

తులనాత్మక పద్ధతి (comparative method) మరియు అవశేష సిద్ధాంతం (doctrine of survival) లపై ఆధారపడి టైలర్ మానవ సంస్కృతి పరిణామక్రమాన్ని పునర్నిర్మిస్తాడు. తులనాత్మక పద్ధతి సూటియైన తర్కం (logic) మీద ఆధారపడి వుంది. ఒకే రకమైన వస్తువులు చారిత్రకంగా సంబంధం కలిగి ఉంటాయి. ఉదాహరణకు ఏప్‌లు (Apes) మర్కటాలు (Monkeys) మానవులు (Human) వీరందరు ఒక దానితోనొకటి చారిత్రక సంబంధం కలిగివున్న కారణంగా అయిదు వేళ్ళు కలిగి ఉంటాయి. ఇంగ్లీషు, ఫ్రెంచ్, జర్మన్ భాషలు ఒకే భాషా సమూహానికి చెందినందువల్ల నో (No) నాన్ (Non) నైన్ (Nein) పదాలు ఒకే మాదిరిగా ఉండటం సంభవించింది. టైలర్ సంస్కృతి ప్రకృతి చరిత్రనే తులనాత్మక పద్ధతిగా భావిస్తాడు.

నాగరికత అధ్యయనంలో సంస్కృతికి చెందిన విషయాలను విడివిడిగా చేసి ప్రత్యేక భాగాలుగా వర్గీకరించాడు. మొదటి అడుగు అని అంటాడు. ఉదాహరణకు పురాణగాథ (myths) లను సూర్యునికి చెందినవి, గ్రహణానికి చెందినవి, భూకంపాలకు చెందినవి, స్థలనామాలకు (toponomy) చెందినవి, తెగ అనుస్థాపితాలకు చెందినవిగా వర్గీకరించాడు. ఈ ఒక్కొక్క భాగము ఒక నీ జాతి (species) అని పురాణగాథ (myth) ను ప్రజాఇ (genus) అని నరవర్ణన (ethnography) ని ప్రకృతి చరిత్రగా భావిస్తాడు. సంస్కృతి లక్షణాల వర్గీకరణ, వాటి భౌగోళిక విస్తరణ, మరియు వాటి చరిత్ర, లక్షణాల మధ్యగల సంబంధాలను పరిశీలించడం నరవర్ణన శాస్త్రజ్ఞుల పని అని టైలర్ చెప్పాడు.

ఈ పునర్నిర్మాణానికి విస్తృతమైన నిదర్శనాలు సేకరిస్తాడు. ఆ తరువాతనే వ్యాఖ్యానం (Interpretation) చేయపూనుతాడు. అయన శాస్త్రీయ విధానంలో కొన్ని ప్రాథమిక సూత్రాలు (postulates) ఆధారాంశాల (premises) ప్రాధాన్యత ఉంటుంది. ఈ ఆధారాంశాలలో ముఖ్యమైనవి పునరావర్తితం (recurrence), అవశేషాలు (survivals) పునరార్తితాన్ని వాస్తవ నిదర్శనాల (Factual evidence) విశ్లేషణకు పరీక్షగా (test) ఉపయోగిస్తాడు.

ఒకే పోలికతో నున్న సంప్రదాయ విశ్వాసం లేక ఆచారం అనేక విభిన్న సంస్కృతుల్లో విభిన్న ప్రదేశాలలో తారసిల్లితే అది మానవ సమాజ ప్రాకృత చరిత్రను పునర్నిర్మాణం (reconstruction) చేయడానికి సుస్థాపిత సంకేతం (valid clue) గా భావించవచ్చును. అర్థవంతం కాని ఆచారాలు తప్పనిసరిగా అవశేషాలై వుంటాయి. అవి ఎక్కడైతే, ఎప్పుడైతే తొట్ట తొలిగా ఉద్భవించినాయో వాటికి ఆచరణాత్మక సంకల్పపరంగానో (practical intension) లేక ఆచార కర్మకాండ (ceremonial) పరంగానో ఉద్దేశించినది అయివుంటుంది. కాలక్రమేణా ఆ వుద్దేశాలు మరుగునపడిపోయి కేవలం సమాజంలో ఒక తర తరాలుగా పాటించే అర్థరహిత తంతుగా మిగిలిపోతుంది. ఇలాంటి ఆచారాలు, వస్తువులను అవశేషాలు (survivals) అని అంటాడు.

అలవాటైన కారణంగా వెనకటి సమాజాలలో పాటించిన కొన్ని విధానాలు (processes), ఆచారాలు, దృక్పథాలు మున్నగునవి నవీన సమాజాలలో కూడా కొనసాగుతాయి. ఇవి ప్రాత : స్థితుల నుండి నవీనీకరించబడి వుండవచ్చు లేక అర్థరహితంగా, నిరుపయోగంగా నిలిచిపోయినవిగా ఉండవచ్చు. వీటి ద్వారా ప్రాకృత సమాజాల స్థితిగతుల నుండి తెలుసుకోవడానికి వీలవుతుందని టైలర్ భావిస్తాడు. పునరావర్తితాన్నే టైలర్ ఏకరూపత (uniformity) అని కూడా అంటారు.

విశాల దృక్పథంలో, మానవ జాతి స్వభావంలోనూ, అలవాట్లలోనూ, సాదృశ్యం కలిగి ఉంటుంది. అలాగే జీవన స్థితిగతులు (life circumstances) దృగ్విషయాలు (phenomena), సమరూపత (similarity) సంగతత్వం (consistency) లను కలిగి ఉంటాయి. మానవ సంగ్రహాలయాల నుండి పై భావనకు పుష్కలంగా నిదర్శనాలను టైలర్ ఉటంకిస్తాడు. కూచైన, పదునైన ఆయుధాలు / పనిముట్లు (ledged and pointed instruments) - చిన్న గొడ్డలి (hatchet) బాదిసె (adze), ఉలి (chistel) చాకు (knife) గోకుడు పరికరాలు (screpers), ఆరె (awl), సూది (needle), ఈటె (spear), అమ్ము మొన (arrow heads) అల్ప భౌతిక పరభేదాలతో విభిన్న మానవ జాతులలో చూడవచ్చు. టైలర్ కాలం నాటి యూరోపియన్ రైతులు (peasants) వాడే చిన్న గొడ్డలి (hatchet),

BRAOU

తొళ్ళిక(hoe) , కొయ్య దుంగ మంట (log-fire) పై ఆహారాన్ని ఉడకబెట్టడం, కాల్చడం లేక వేయించడం, సంతోషం కోసం బీరు (Beer) తాగే సందర్భాలు ఇవన్నీ కూడా మధ్య ఆఫ్రికా నీగ్రోలలో కూడా కనపడతాయి.

4.2.1 ప్రాథమిక సూత్రాలు

టైలర్ మూడు ప్రాథమిక సూత్రాలను ప్రతిపాదిస్తాడు.

1. ఒకే రకమైన కారణాలకు ఒకే రకమైన చర్యలు, ప్రతిస్పందనలు ఉంటాయి. మానవుడు ఈ ప్రాంతంలో నివశించినా ఒకే రకమైన పరిస్థితులను ఎదుర్కొనే ప్రయత్నంలో చూపించే స్పందన లేక చేపట్టే చర్యలు ఒకే లాగే వుంటాయి. కనుక నాగరికతా ప్రపంచంలో ఏకత్వం విస్తరించి యుంటుంది. దాని కారణంగా అనేక ప్రాంతాలలో అనేక భిన్న మానవ సమూహాలలో ఒకే మాదిరి సంస్కృతి లక్షణాలు ఉత్పన్నమవుతాయి.

2. పలు నాగరికతా శ్రేణులు (grades) పరిణామ క్రమంలోని దశలే (stages) లేక పురోగమన దశలు (development stages) . ఒక్కొక్క దశ దాని పూర్వ చరిత్ర ఫలితమే. ఆ దశ భవిష్యత్తులో జరగబోయే చరిత్రను ప్రభావితం (influence) చేసి రూపకల్పన (shaping) చేస్తుంది.

3. ప్రకృతిలో ఏకత్వము ఉంది. ప్రకృతి న్యాయ సూత్రాలకు (laws of nature) స్థిరత్వం (fixity) కలిగి ఉంటాయి. హేతువు - ప్రభావం (cause and effect) లో నిర్దిష్టమైన క్రమం ఉంటుంది. వాటి కారణంగా వాస్తవ విషయాలు (facts) వాటి గతం మీద ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తులో యధార్థ విషయాలు ఎలా ఉండాలో నిర్దేశించి అమలు జరుపుతుంది.

సంస్కృతి నిర్దిష్ట దశలలో ఏక రేఖా దశలో (linear) పరిణామం చెందుతుంది అని ఈ సూత్రాలు తెలియజేస్తాయి. అయితే మెక్‌లెనన్ (McLenan) మరియు మార్గాన్ (morgan) లాగా భావావేశ పూరిత పొరపాట్లు టైలర్ చేయడు. సామాజిక మానవ శాస్త్రానికి శాస్త్రవరమైన గుర్తింపు ఇస్తూనే చరిత్ర పాత్రని విపులీకరిస్తాడు. అంటే ప్రకృతి న్యాయ సూత్రాలను పల్లిస్తూనే చారిత్రక సంఘటనలు చారిత్రక స్థితిగతులను విశ్లేషించి తన పరిణామ వాదాన్ని విపులీకరిస్తాడు. తన పునావర్తిత పరీక్ష (list of recurrence) ను అనుసరించి ఒకే పోలిక కలిగిన అనేక సంస్కృతీ లక్షణాలను టైలర్ ప్రపంచ నలుమూలల నుండి పుస్తకాల నుండి మెషనరీల రచనల నుండి, యాత్రిక కథనాల నుండి (traveller's tales) మ్యూజియంల నుండి సేకరించినాడు.

4.2.2 వస్తువు - ప్రతిమల సంబంధము

వస్తువు (object) దాని ప్రతిమ (image)ల మధ్య వాస్తవంగా కలయిక (real connection) ఉందనే భావన పురాతన సమాజాలలో ప్రబలి ఉంది. ఒక వస్తువు స్వరూపం దాని ప్రతిరూపంతో మిళితమ మై ఉంటుంది. ఈ భావన కేవలం ప్రాచీన మానవుల ఆత్మగత (subjective) ప్రక్రియ వలన నిర్ధారించబడి ఉండదని టైలర్ అంటాడు. సంస్కృతీపరంగా ఆ సమాజానికంతకూ అవగతమయ్యే ఒక ఆలోచనా పరిజ్ఞానంగా ఈ భావన సుస్థాపితమై ఉంటుంది. ఈ కారణంగానే ఆ సమాజాలలో ప్రతిమ (image-copy)ల ద్వారా దాని నిజరూపంతో (వస్తువు) వర్తమానాన్ని మరియు మనోగత భావాన్ని (impression) తెలియజేయడం పిలవుతుంది.

యూరోపియన్ జానపద సంస్కృతిలో మైనంతో చేసిన ఒక వ్యక్తి బొమ్మకు సూదులు గుచ్చడం ద్వారా ఆ వ్యక్తికి యధార్థంగా అనారోగ్యాన్ని కలుగ చేయవచ్చు ననే నమ్మకం చాలా ప్రబలంగా ఉండేది. అలాగే అల్గోన్ క్విన్ (Algonquin) వైద్యుడు జింక బొమ్మకు అంబులు గుచ్చడం ద్వారా వాస్తవంలో వేట విజయవంతం చేస్తాడు. ఈ విధంగా ప్రాచీన మానవులు ప్రతి విషయానికి, వస్తువుకు జీవం (life) మరియు మానవ అనుభూతుల (human feeling) ను ఆపాదిస్తారనే దానికి నిదర్శనాలు చూపుతాడు.

జర్మనీ లో కుటుంబ యజమాని/యజమానురాలు చనిపోతే ఆ విషయాన్ని తుమ్మెద జాతి కీటకాలకు (bees) సాకుడు జంతువులకు తెలియజేస్తారు. ధాన్యపు మూటలు కదిలించి, తాకి తద్వారా యజమాని మరణాన్ని తెలియజేస్తారు. ఇలాంటి ఆచారాలు మానసిక ప్రవృత్తి ప్రపంపంచం అంతటా విస్తరించి ఉండేది. బాహ్య

BRAOU

ప్రపంచంలో జీవం ఉండేదన్న నమ్మకం ప్రాచీన సమాజాలలో ఉండేది. ఆగస్టకోమ్ట్ (Auguste comte) ఈ ఆచారాన్ని ఫెటిషిజమ్ (fetishism) అని అంటాడు. మంత్ర శక్తి నిక్షిప్తమైన గీతం, వాక్యం, పదం, క్రియ, వస్తువు అని ఈ పదానికి అర్థం. అస్థికలు, అవశేషాలు (relics), జపమాల (rosary) మరియు పదిహేనవ శతాబ్దపు అనేక ప్రతిమలను ఫెటికోలుగా పరిగణించేవారు. కోమ్ట్ ప్రకారం ప్రాకృత మానవుడు గడియారాన్ని (clock) ప్రాణం గల జీవిగా చూడగలడు. ఫెటిషిజమ్ అన్న మతాచార, విశ్వాసల పూజారీ లేకుండా నక్షత్రాలను కూడా పూజించే స్థాయికి ఎదగ గలడు అని కోమ్ట్ అంటాడు.

ఈ ఫెటిషిజమ్ (Fetishism) ఆరాధన బహుదేవతారాధన మరియు ఏక దేవతారాధన కంటే ముందుగానే ఉండేదని చెబుతాడు. ఈ సిద్ధాంతము చాలా సులువైన పూర్తిగా ఊహాజనితంగా రూపొందిచబడింది. అయితే టైలర్ ఈ వాదనతో పూర్తిగా ఏకీభవించలేదు. ముందుగా అనాగరిక సమాజాలలో ప్రతి వస్తుపు ఆరాధ్య వస్తువుగానే పరిగణింపబడుతుందన్న వాదనతో ఆయన విభేదిస్తాడు. బాహ్యంగా ఉండే జీవ (animate) నిర్జీవ (inanimate) వస్తువుల పట్ల తెగల మానసిక వైఖరిని (attitude of mind) పరిశీలిస్తాడు ప్రాణం, ఆత్మ (shade/ghost) అను భావాలు, సరిపోయే పదాలు, అల్గోన్ క్విన్ (Algonqin), జూలు (Zulu) టాస్మేనియన్ (Tasmanian) జాతులలో కలవు. ఆస్ట్రేలియన్లు, గ్రీన్ లాండర్స్ (Greenlanders) మలయ (Malaya) దేశాలలో గాలి పీల్చడాన్ని ఆత్మ (soul)గా పరిగణిస్తారు. ఉత్తర అమెరికన్ ఇండియన్‌లు, న్యూజిలాండర్‌లు, బర్మా దేశీయులు, జూలు మరియు దక్షిణగినీ (south Guinea) లలో గతించిన పెద్దల ఆత్మలు నిద్రపోతున్నపుడు సందర్శన చేస్తాయి అని నమ్ముతారు. ఈ ఉదాహరణల ద్వారా మానవుడి విశ్లేషణా చాతుర్యం తెలుస్తుంది.

ఆదిమ సమాజాలలో జంతువులు కూడా ఆత్మ ఉంటుందనే నమ్మకం ఆదిమ సమజాలలో నున్నట్లు టైలర్ గుర్తిస్తాడు. పానీ తెగలో యోధుడు (warrior) చనిపోతే అతని గుర్రాన్ని చంపుతారు. ఈ పాటింపు ద్వారా ఆ గుర్రం తన యజమాని ననుసరిస్తుందని నమ్మకం. అలాగే అరబ్ చనిపోతే ఒంటెను, హిందూ సమాజంలో బ్రాహ్మణుడు చనిపోతే నల్ల ఆవును చంపుతారు. చనిపోయిన సైన్యాధికారి శవవాహనం (bier) ముందు అతని గుర్రాన్ని నడిపించడం ఈ ఆచార అవశేషమని టైలర్ అంటాడు. నిర్జీవ వస్తువులు ఆత్మను కలిగి ఉంటాయన్న వాదనకు టైలర్ అనేక ఉదాహరణాలు సేకరిస్తాడు. ఈజిప్ట ఫరా (Egyptian pharah) కు చెందిన వస్తువులు, టాస్మేనియన్ బళ్ళెం(spear) గ్రీన్ లాండర్స్ దోనె (kayak) మరియు అంబులను చనిపోయిన వారితో పాతి పెట్టడం వెనుక నిర్జీవ వస్తువులకు ఆత్మ వుందన్న విశ్వాసం తెలుస్తుంది. ఆదిమ మానవులు మిథ్య (imagined)కు , వాస్తవానికి మధ్య గల భేదాన్ని గుర్తించరు అని టైలర్ అభిప్రాయపడతాడు. ఈ కారణంగా వారికి అవగాహనకు అందని మానసిక దృగ్విషయాలు (Unexplained psychic phenomena) వాస్తవిక విషయాలుగా పరిగణిస్తారు అని విశ్లేషిస్తాడు. ఈ సిద్ధాంతాన్ని టైలర్ సర్వాత్మ వాదనగా (Animism) ప్రతిపాదిస్తాడు. ఈ వాదనలో మూడు అంతఃసూచనలున్నాయి (implications). మొదటిది, జాతి భావన ఆధారంగా సంస్కృతి వైవిధ్యాలను వివరించ వీలుకాదు. శరీరాకృతి సూచికలను ఆధారంగా చేసుకొనక, సంస్కృతి శ్రేణులను అవగతం చేసుకోవచ్చునని టైలర్ అంటాడు. ఏదేని రెండు సమాజాలలో ఒకే రకమైన సంస్కృతి లక్షణాలుంటే (ఉదా : మట్టి కుండలు, ఏక దేవతారాధన, స్టాక్ విఫణీ) దానికి కారణం జాతి కాదు. దీనికి కారణం ఆ లక్షణాలు ఒక సమాజం నుండి రెండవ సమాజానికి పరివ్యాప్తి (diffusion) జరిగి వుండవచ్చు లేదా విడివిడిగా రెండు సమాజాలు ఈ లక్షణాలను కనుగొని వుండవచ్చునని అంటాడు.

రెండవది, ఏక సంస్కృతీ లక్షణాలు కలిగిన సమాజాలు మానవ సంస్కృతి పరిణామ క్రమంలో ఒకే దశకు, శ్రేణికి చెందినవిగా భావించాలి. సంస్కృతి లక్షణాల సారూప్యత భౌతిక సంస్కృతి (material culture) లో ప్రస్ఫుటమవుతుంది. ఈ సమాంతరాలు ప్రాకృత చరిత్ర పునర్నిర్మాణంలో చాలా ఉపయోగపడతాయి.

మానవ చిత్త అనుబంధిత సూత్రాలు (laws of mind) ఒకే రకంగా వుంటాయి. కాబట్టి సమకాలీన ఆదిమ సమాజాల రీతులు గతించిపోయిన ప్రాకృత సమాజ రీతులను పోలివుంటాయని (inference), మూడవది పునరావర్తితం (recurrence) ఆధారాంశం మూలంగా ఒక నిర్దిష్టమైన విశ్వాసం, నైతిక సూత్రం (moral) లేక సంస్కృతీ విజ్ఞాన సముదాయం ఏ ప్రక్రియ ద్వారా జనించినాయో చెప్పడానికి వీలవుతుంది.

BRAOU

4.2.3 సంస్కృతీ పరిణామ ప్రక్రియలు

సంస్కృతీ లక్షణాల దేశకాల (spatial and temporal) విస్తరణ విభిన్న ప్రక్రియలను బహిర్గతం చేస్తాయి. కొన్ని ప్రక్రియ తీరులు విభిన్న సమాజాల మధ్య జరిగిన సంపర్కము వాటి మధ్య జరిగిన పరివ్యాప్తి (diffusion) బట్టి నిర్ధారణ అయి వుంటాయి. మరికొన్ని ప్రక్రియ రీతులు సమాంతర రూపాంతరాలను (parallel resolution) వ్యక్తం చేస్తాయి. ఉదాహరణకు చేపలు పట్టడం కేవలం కొన్ని నిర్దిష్ట పద్ధతుల ద్వారానే వీలవుతుంది. కాబట్టి చేప వలలు ప్రపంచం నలుమూలలా ఒకే మాదిరిగా వుంటాయి. మరికొన్ని ప్రక్రియలు మానవ సంస్కృతి పూర్వస్థితి (earlier stages of human culture) తెలియచేస్తాయి. ఈ పూర్వ స్థితులను తెలియజేప్పే సమకాలీన లక్షణాలను టైలర్ అవశేషం (survivals) అంటాడు. పురోగమనాభివృద్ధి (progress) మానవ చరిత్ర మూల లక్షణమని టైలర్ భావిస్తాడు. సాంకేతిక రంగంలో పురోగమనం స్పష్టంగా చూడవచ్చును. ఒక నవ్యచలనం ఇంకొ నవ్యచలానికి (innovation) దారితీస్తుంది.

4.2.4 హేతుబద్ధ ఆలోచన (Rational Thinking)

టైలర్ ప్రతిపాదించిన సంస్కృతీ ప్రణాళిక (scheme) ఒక విధంగా విరోధాభాసమైనదని (paradoxical) అనవచ్చు. ఒక ప్రక్క సంస్కృతిని వ్యక్తిపరంగా (interms of individual) వివరిస్తాడు. మానవుల (వ్యక్తులు) ప్రకృతిపరమైన ఆలోచనా ధోరణి నుంచి సంస్థలు (institutions) ఆవిర్భవించినాయని చెబుతాడు. ఇంకొక ప్రక్క మానవ సమాజ సంస్థలన్నీ స్వతంత్రమైన వ్యవస్థలు (autonomous) గా విశ్లేషిస్తాడు. అవి స్వీయజనితాలు (suigenesis) గా భావిస్తాడు. కొన్ని సంస్కృతి లక్షణాలు కేవలం సాంప్రదాయ శక్తి (Force of tradition) వల్లనే క్షీణించక నిలిచి ఉంటాయి కనుక టైలర్ వీటిని స్వతంత్ర్య వ్యవస్థలుగా పరిగణిస్తాడు. ఈ భావనలో సంస్కృతి వ్యవస్థలు మానవ ఆలోచనా శక్తికి సంకెళ్ళు వేసి వ్యక్తుల ప్రవర్తనను నియంత్రిస్తాయి. సంస్థలకు ప్రవర్తనలకు లక్ష్యం ఉంటుంది అని టైలర్ అనడంలో అవి చైతన్యం (conscious) గానే కల్పించబడినాయని కనుకనే అవి వ్యక్తుల హేతు పూర్వక ఆలోచనలచే (rational thinking) నిర్మితమైనాయని తెలుపుతాడు. భాషను ఉదాహరణగా చూపి భాష ఆవిర్భావము పరంపర చైతన్య అభీష్టం (series of conscious choice) ల ఫలితమేనని అంటాడు. అదేవిధంగా చట్టం, నైతికత (law and morality) లక్ష్యసాధనపరంగా సృష్టించబడినవే. ఉపయోగ కారక సంస్థల (utilitarian institutions) ను నిర్మించడంలో వెనుకనున్న ప్రధాన సూత్రం హేతువు / తర్కం (reason) అని అంటాడు. సామాజిక ఆచరణాలన్నీ (social practices) హేతుబద్ధ (rational) మైనవి అని అంటాడు.

మానవ సంస్థలను సంస్కృతిని కారణ సంబంధ (causal) పరంగా ప్రకృతి న్యాయ సూత్రాల (natural laws) పరంగా అధ్యయనం చేస్తాడు. ఈ న్యాయ సూత్రాలను హేతుబద్ధమైన మానవ మనస్సులో (rational human mind) గుర్తిస్తాడు. సంస్కృతిని వివరించే ప్రకృతి న్యాయాలే మానవ హేతువుకు సంబంధించిన ప్రకృతి ప్రక్రియ అంటాడు. ఉదాహరణకు, ఆయన సర్వాత్మవాద సిద్ధాంతం ప్రకారం జీవితం, కలలు, చావు, నిద్ర మున్నగు దృగ్విషయాలను తనను తానే హేతుబద్ధంగా వివరించుకొనేదే మతానికి నాంది. క్లుప్తంగా చెప్పాలంటే, హేతుబద్ధమైన సూత్రాలచే నిర్దేశించబడిన ఆలోచనా ప్రక్రియ ద్వారా (rational principles of thought) మానవ సంస్కృతి కొన్ని లక్ష్యాల ఉపయోగాల సాధన కొరకు సృష్టించబడినది అని టైలర్ అంటాడు.

4.2.5 సాంప్రదాయ నిరంకుశత్వం (Tyranny to tradition)

అయితే ఆచారాలను మనుష్యుల శ్రేయస్సును ప్రోత్సాహించే విశిష్ట పరికరాలుగా నిర్ణయించడు. దీనికి వ్యతిరేకంగా , అనుభవం, హేతువు మనిషిని పెడదారి పట్టించి ఇంద్రజాలం లాంటి అనుచిత సంస్థలను పుట్టిస్తాయి అని అంటాడు. అంతేగాక విశ్వాసాలు, ఆచరణలు (beliefs & practies) ఒక్కొక్కసారి అధికారం (authority) గౌరవం (respect) ఆర్జించుకొని, ఆ కారణంగా అవి యోగ్యం కాకపోయినా నిబద్ధతను సంతరించుకొంటాయి. దీనినే టైలర్ సాంప్రదాయ నిరంకుశత్వం (Tyranny of Tradition) అని అంటాడు.

ఈ విషయంగా టైలర్ ఇలా అంటాడు. "భిన్నదశ నుండి సంక్రమించిన ఆలోచనా విధానాలు ఆచార వ్యవహారాలు సమకాలీన సమాజాల మీద బలవంతంగా రుద్దబడతాయి. ఏదైనా ఒక ఆచారం ఒక్కసారి స్థిరపడితే (establish),

BRAOU

దాని ప్రయోజనంతో కానీ, దాని నిర్ణీత లక్ష్యంతో కానీ పని లేకుండా, ఆ ఆచారం ఆచరింపబడుతుంది. ఆదిమ మానవులు తన వేళ్ళ కీళ్ళు తెగ నరుకుకున్నా, కఠినమైన ఉపవాసాలు వున్నా, అలాంటి భయంకర బాధలనుభవించడానికి అవి తమ ఆచారాలు అనే కారణాన్ని చూపుతారు. అనుపాతికమైన (relative) స్వయం ప్రతిపత్తి కలిగినట్లుగా సంస్కృతి సంస్థలను భావించినా, టైలర్ ఈ విషయాన్ని క్రమబద్ధంగా, లోతుగా పరిశీలించడు. ఆయన ముఖ్య పరికల్పన (Hypothesis) హేతుబద్ధ ఆలోచనా ప్రమేయంతో పురోగమించే అభివృద్ధి (progressive requires unfettered reason). ఈ భావన సాంప్రదాయకతకు సంప్రదాయవాదానికి (conservatism) వ్యతిరేకం.

సంగ్రహంగా, టైలర్ రిడక్షనిస్టిక్ (reductionistic) చట్రం (framework) ద్వారా హేతుబద్ధమైన సంస్థల ఆవిర్భావం, నిలకడ (స్థిరత) లను విశదీకరిస్తాడు. సంస్కృతి ముఖ్య లక్షణాలు వ్యక్తిగత ప్రయోజనాలు, వ్యక్తుల హేతుబద్ధమైన ఆలోచనల పరంగా అర్థం. కానీ టైలర్ ప్రతిపాదించిన సంస్కృతి సిద్ధాంతము అత్యంత ప్రాచుర్యము కలిగినది. అయినా అది అనేక విమర్శలకు గురి అయింది. మొదటగా, టైలర్ సంస్కృతిని (culture) మానవాళికి చెందిన వ్యవస్థగా భావిస్తాడు. ఆయన సంస్కృతి ప్రణాళికలో (scheme) 'సంస్కృతులు' కు (cultures) చోటు లేదు. విభిన్న సమాజ సంస్కృతులన్నీ మానవ సంస్కృతిలోని భాగాలే (parts) లేక దశలు (phases) గా భావిస్తాడు. ప్రతి సమాజం మానవ సంస్కృతి పరిధిలో నిర్దిష్టమైన దశలలో పరిణామం చెందుతుంది అని ఉద్ఘాటిస్తాడు. అయితే ఈ దృక్పథం సరికాదు. ఎందుకంటే ఆధునిక సమాజంలో ఆహార సేకరణ చేసే ఒక తెగ తిన్నగా పారిశ్రామిక సమాజంలో కలిసి పోవడానికి మొదట వ్యవసాయ సమాజంగా రూపొందవలసిన అవసరం లేదు. రెండవ విమర్శ ఏమిటంటే సంస్కృతిని సంఘటితమైన వ్యవస్థగా చూడక, విడివిడి అంశాల కలయికగా వర్ణిస్తాడు. దీనివల్ల సంస్కృతికున్న సమగ్రత (Integration) లక్షణం మరుగున పడింది.

టైలర్ 1909 లో గౌరవ పురస్కార ఆచార్యుడిగా (professor emiritus) గా ఆక్స్‌ఫర్డ్ (oxford) నుంచి పదవీ విరమణ చేసినాడు. ఆయన కృషి ఫలితాలకు 1912లో యోధ బిరుదు (knight hood) పురస్కారం లభించింది. ఆయన చివరి రోజులు చిత్త వైకల్యానికి గురి కావడంతో 'ప్రిమిటివ్ కల్చర్' (primitive culture) అంతటి ఉద్గ్రంథాన్ని రచించలేక పోయినాడు.

టైలర్ సంస్కృతి నిర్వచనం కొన్ని దశాబ్దాలుగా ఎనలేని తిరుగులేని భావనగా వెలుగొందింది. సామాజిక విభిన్నత్వాన్ని అజైవిక (non biological) పరంగా వాదించడంతో టైలర్ జాతితత్వ సిద్ధాంతాలకు చరమగీతం ఆలపించినాడు. ప్రాచీన గ్రీకు కాలం నుండి ఆధునిక యూరోపియన్ సమాజంలో వెలుగొందిన జాతితత్వ భావనను టైలర్ తన తులనాత్మక పద్ధతితో విధ్వంసం చేసి శాస్త్రీయ దృక్పథానికి నాంది పలికినాడు. సామాజిక జీవితానికి మౌళిక సూత్రాలను ప్రతిపాదించి, మానవ జాతి ఉనికి/ అస్తిత్వానికి సాంస్కృతిపరమైన పార్శ్వాలను (dimensions) నిర్వచించి టైలర్ 'మానవ శాస్త్రం' (anthropology) రూపకల్పన చేసాడు.

4.3 బ్రోనిస్లా మలినోవిస్కీ

బ్రోనిస్లా మలినోవిస్కీ పోలెండ్‌లోని క్రోకా నగరంలో 1884 వ సం॥లో జన్మించినాడు. క్రాకో విశ్వవిద్యాలయంలో గణితం, భౌతిక శాస్త్రాలను అభ్యసించి 1908 వ సం॥లో గణిత శాస్త్రంలో డాక్టరేట్ పట్టాను పొందినాడు. వెనువెంటనే అనారోగ్యానికి గురికావడం చేత ఆయన తన పరిశోధనలను కొనసాగించలేకపోయినాడు. అనారోగ్యం నుంచి కోలుకొనేటప్పుడు ఆయన జేమ్స్ ఫ్రేజర్ రచించిన గోల్డన్ బౌ (Golden Bough) ను చదవడం తటస్థించింది. మంత్ర ముగ్ధుడై ఆయన మానవ శాస్త్రాన్ని అభ్యసించడానికి నిర్ణయించుకొన్నాడు. మొదటగా కార్ల్ బుషర్ (Karl Bucher) విల్‌హెల్మ్ ఊంట్ (Wilhelm wundt) ల క్రింద లీప్‌జిగ్ విశ్వవిద్యాలయం (University of leipzig) లో మానవ శాస్త్రాన్ని అభ్యసించినాడు. 1910లో ఆయన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (London school of economics) లో సి.జి. సెలిగ్‌మన్ (C.G. Seligman) ఇ. వెస్టర్ మార్క్ (E. Westermark) ల దగ్గర శిష్యరికం చేసినాడు. 1914లో టోర్రెస్ స్ట్రైయిట్స్ (Torres straits) పరిశోధనలకు సంబంధించి పసిఫిక్‌కు వెళ్ళినాడు. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడం చేత 1920 వరకు తిరిగి లండన్ చేరుకోలేక పోయినాడు. మొదటి ఆరు నెలలు మైలు ద్వీప వాసులను (islands of mailu off southeast coast of new guinea) అధ్యయనం

చేసినాడు. తరువాత న్యూగినీకి 100మైళ్ళ దూరంలో నున్న ట్రోబ్రియాండ్ ద్వీపాన్ని (Trobriand island) చేరుకొని అక్కడే సుమారు 26 నెలలు పరిశోధన కొనసాగించాడు. ట్రోబ్రియాండ్ ద్వీపవాసుల నడుమ తన గుడారాన్ని నిర్మించుకొని వారి భాష నేర్చుకొని ప్రత్యక్షంగా వారి జీవితాన్ని కూలంకుషంగా పరిశీలించాడు. లీచ్ (leach) ఈ విషయంగా ఏమంటాడంటే "ఏ పాశ్చాత్యుడు ఇంతవరకు ఇటువంటి కృత్యము చేసియుండలేదు. ఈ కృత్య ఫలితమే ఒక నవ్య నరవర్గవర్ణన" (ethnography). ప్రపంచ యుద్ధానంతరం బ్రిటన్‌కు విచ్చేసిన మలినోస్కి బ్రిటీష్ మానవ శాస్త్రంలో ప్రముఖుడిగా ప్రసిద్ధి నొందినాడు. ఆయన శిష్యుడైన ఫోర్టెస్ (Fortes) ఇలా అంటాడు. మలినోవిస్కీ ఆధిపత్య దర్పణం కలిగి యుండినా ఉత్సాహవంతుడైనా ఉపాధ్యాయుడు. ఆయన స్వయంగా తాను మానవ శాస్త్రంలో ఒక విప్లవాత్మక సమరానికి నాయకుడనుకొనేవాడు. ఆయన ఆకర్షణశక్తి, హాస్య ధోరణి, లలిత కళా నైపుణ్యాలతో తన విద్యార్థులను ఆకట్టుకొనే వాడు".

4.3.1 మానవుని ప్రతిరూపం (Image of Man)

సంస్కృతి సిద్ధాంతాలకు సంబంధించి మలినోవిస్కి అభిప్రాయాలు ప్రతిపాదనలు తెలుసుకోవాలంటే, మానవుని ప్రతిరూపం గురించి ఆయన అభిప్రాయాలు మొదట తెలుసుకోవాలి. మలినోవిస్కి తన సంస్కృతి సిద్ధాంతంలో వ్యక్తికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తాడు. మానవుని స్వభావాన్ని మానవ సమాజం కంటే ఎక్కువగా విశ్లేషిస్తాడు. ఎందుకంటే సంస్కృతీ అవలోకనంలో సమాజం కంటే కూడా ఒక వ్యక్తిగా మానవుని పాత్ర అత్యధిక ముఖ్యమని భావిస్తాడు. టైలర్‌ను అనుసరించి, మానవ ప్రతిరూపాన్ని (image of man) మరియు మానవ స్వభావాన్ని ఏకత్వ భావవాదం (monistic idealism) ద్వారా విశ్లేషిస్తాడు. దీని ప్రకారం మానవ స్వభావం ఆధారంగానే సంస్కృతి ఉత్పాదమవుతుంది, వ్యక్తమౌతుంది. బోయస్ మరియు బెనెడిక్ట్ లు ప్రతిపాదించిన విధంగానే సంస్కృతీకరించబడిన వ్యక్తి యొక్క మానవ స్వభావం ఏమాత్రం రూపుమాపుకాదు అని మలినోవిస్కి అంటాడు. ఎందుకంటే సంస్కృతి మానవ స్వభావానికి ఐకరీతి (consistent) గా ఉంటుంది కనుక. ఈ విధంగా మానవ ప్రతిరూపాన్ని విశ్లేషిస్తూ దుర్‌క్హైమ్ యొక్క ద్వంద్వ వాదానికి (dualism) వ్యతిరేకంగా తన సంస్కృతీ సిద్ధాంతాన్ని రూపొందిస్తాడు.

మానవ సంస్కృతిలోని సంస్థ (institution) మానవుని స్వభావసిద్ధ లక్షణాల ఆధారంగానే జనిస్తుందని మలినోవిస్కీ అంటాడు. అయితే జనన మూలంతో సంబంధం లేకుండా (అంటే జనన మూలం ఏదైనా గానీ) మానవ స్వభావాన్ని వ్యక్తపరచడానికే సంస్థ ఉపకరిస్తుందని అంటాడు. వ్యక్తి సంస్కృతీ వ్యవస్థలో పాల్గొనడానికి తన స్వభావం, కోరికలే ప్రేరణ. సంస్కృతి మానవుల మీద విధించబడిన వ్యవస్థ కాదు. సంస్కృతి ద్వారా జీవితంలో సౌకర్యాలు, నిత్యావసరాలు సిద్ధించుకోవడంలో ఏదైనా లోపం జరిగితే మనిషి మూర్తిమత్వం (personality) లో మౌళికమైన మార్పు సంభవించడం జరగదు. దీని అర్థం ఏమిటంటే సంస్కృతి లేకపోయిననూ మానవుడు తన అస్థిత్వాన్ని , ప్రాథమిక లక్షణాలను కోల్పోడు. ఊంట్ (Wundt) , షాండ్ (Shand) అనే ప్రఖ్యాత మానవ శాస్త్రజ్ఞుల సిద్ధాంతాలను మలినోవిస్కి తన పరిశోధనలలో ఉపయోగించుకొంటాడు.

స్వభావ సిద్ధమైన (Inborn or Instinctual) ఉన్ముఖత్వానికి (tendency) మలినోస్కి ఎక్కువ ప్రాముఖ్యనిస్తాడు. కులావలయం (kula ring) అనే ఆర్థిక సంస్థను విశ్లేషించేందుకు చాలావరకు సంస్కృతీ పరమైన అంశాలను ఆధారంగా తీసుకొన్న, చివరకు ఈ సంస్థ అట్టడుగున ఉన్న ప్రేరణాలు (motives) ఉద్వేగాలు (feelings) ను కనిపెట్టేందుకు ప్రయత్నిస్తాడు. అలాంటి ప్రేరణాలు, ఉద్వేగాలు, కొన్నింటిని మలినోస్కి గుర్తిస్తాడు. సంపాదించాలనే సహజసిద్ధమైన ఉన్ముఖత్వం (natural aquintive tendency) పోగు చేయాలన్న ప్రేమ కోసం పోగు చేయడం (love of accumulation for its own sake) వశంలో దించుకోవాలనే ప్రగాఢవాంఛ (deep desire to possess) ఇచ్చి పుచ్చుకోవాలనే ప్రగాఢవాంచ ప్రేమకోసం ఇచ్చిపుచ్చుకోవడం (love of give and take for its own sake) ప్రదర్శించుటకు పంచుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి ప్రధానమైన మానసిక ప్రేరణ (Fundamental human impulse to display, to share, to bestow). సంస్కృతీ ప్రవర్తనలో ఎక్కువభాగం ఇలాంటి సహజ ఉన్ముఖత్వాల లేక మానసిక ప్రేరణల ఆధారంగానే నిర్దేశించబడి ఉంటాయి. ట్రోబ్రియాండ్ ద్వీపవాసుల సంప్రదాయ వినిమయం (Ceremonial Exchange) లో పూర్తిగా నిమగ్నం కావడానికి పోటీ పడడానికి సంస్కృతీ విలువలకన్నా పైన చెప్పినటువంటి సహజ ఉన్ముఖత్వాలే అసలైన ప్రేరకాలు అని అంటాడు. అదేవిధంగా

BRAOU

దుంపలను అత్యధికంగా పండించడం, అమితంగా పోగుచేసుకోవడం, బంధువులకు యథేచ్ఛగా వ్యవసాయక వస్తువులను, బహుమతులు (generous gifts) గా పంచడం లాంటి ప్రవర్తనలకు మానసిక ప్రబోధనాలే ప్రేరకాలని మలినోస్కీ చెబుతాడు.

4.3.2 వ్యక్తి ప్రవర్తన మరియు బంధుత్వం

మానవుల ప్రవర్తనను స్వభావ సిద్ధమైన ఉన్ముఖత్వంగా నిరూపించడానికి మలినోస్కీ ట్రోబ్రియాండ్‌లోని తండ్రి - తనయుల సంబంధాన్ని విశ్లేషిస్తాడు. ఈ ద్వీపంలో తండ్రి - తనయులు ఒకరితోనొకరు నిషిద్ధ బంధుత్వ సంబంధం (avoidence relationship) కలిగి యుంటారు. మాతృవంశానుక్రమ సమాజం కాబట్టి తన సోదరి బిడ్డలకు సంరక్షకుడిగా తండ్రి, తమ మేనమామ పర్యవేక్షణలో పుత్రులు వేర్వేరు కుటుంబాలలో నివాసముంటారు. ట్రోబ్రియాండ్ సంస్కృతిలో తండ్రి తన తనయులకు 'అపరిచిత వ్యక్తి' (stranger). ముఖ్యమైన బంధుత్వ సంబంధాలు తనయులు తల్లి సమూహంతోనూ, మేనమామలతో కలిగి ఉంటారు. మేనమామల ద్వారా ఆస్తి వీరికి సంక్రమించుతుంది. అయితే ఈ ఆచారాన్ని తరచుగా పాటించక తండ్రులు తమ తనయులకు అనేక బహుమతులు ప్రదానం చేస్తారు. ఇక్కడ వ్యవస్థీకృతమైన ఒక ఆచారాన్ని అమలు పరచకపోవడానికి గల కారణం ఏమిటంటే తండ్రికి తనయుల పట్ల గల సహజ ప్రేమానురాగాలే అని మలినోస్కీ అంటాడు. మానవుని సహజ ప్రవృత్తి (instinct) పరమైన ప్రవర్తనలు సంస్కృతి ద్వారా అనుగమించబడి (replaced) నను, అంతర్గతమైన ఉన్ముఖత్వాలు మాత్రం పూర్తిగా మరుగున పడిపోవు. అయితే సంస్కృతికి ఏ మాత్రం ప్రమేయం లేదు అని చెప్పడు. ఆయన ప్రకారం సహజ ప్రవృత్తి (instinct) ప్రేరణ కలిగిస్తుంది. ప్రేరణ ద్వారా జనించే ప్రతిస్పందన (response) ఏ రూపంలో ఉండాలి, ఏ ఆకృతిలో ఉండాలి అన్న విషయాన్ని సంస్కృతి నిర్ణయిస్తుందని అంటాడు. ఈ భావానికి అనుగుణంగా మలినోస్కీ ఈ విధంగా అంటాడు. Natural endowment does not provide man with concrete forms of behaviour by which to express the natural concern and affection which he feels towards his child, and instead it is culture which does so. The convade for example, provides the necessary stimulus and expression for paternal tendencies.

కుహనా ప్రసూతి అనేది సంస్కృతికి సంబంధించిన ప్రవర్తన. దీని ద్వారా పితృ వాత్సల్యం అనే సహజ ప్రవృత్తి వ్యక్తపరచడం జరుగుతుంది. తన భార్య గర్భిణిగా ఉన్నపుడు భర్త కుహనా ప్రసూతిని పాటించాలి. దీనికి సంబంధించిన అనేక మత సంబంధమైన ఆచారాలు, నిషేదాలు (rites and taboos) పుట్టబోయే బిడ్డపై తండ్రిలో ఆతృతను ఇష్టాన్ని కలుగజేస్తాయి. ఈ విధంగా సంస్కృతి ద్వారా ఉత్తేజం పొందిన తండ్రి తన బిడ్డలపై సహజ ప్రవృత్తితో బలమైన వాత్సల్యంతో ఉద్వేగభరితమైన అనురాగంతో, గుణయుక్తమైన చేతనావస్థ (positive feeling) తో ప్రతిస్పందిస్తాడు.

అట్లాగే తల్లీ - తనయుల సంబంధంలో కూడా ఇలాంటి విశ్లేషణే చేస్తాడు. ఇలాంటి వివరణలతో మలినోస్కీ ఇలా అంటాడు. సంస్కృతి సహజసిద్ధమైన ప్రేరణను ఉత్తేజ పరుస్తుంది. అది వ్యక్తమవడానికి ఒక రూపం లేక ఆకృతి కలుగజేస్తుంది. తల్లిదండ్రుల పట్ల బిడ్డల ఉద్వేగ ప్రతివర్తనాలు (emotional reactions) ను స్వభావసిద్ధ ఉన్ముఖత్వాల వివరణ (extension of inborn tendencies) అని మలినోస్కీ అంటాడు. ట్రోబ్రియాండ్ ద్వీప వాసులలో బిడ్డకు తల్లితో గల బంధం జైవిక పరమైనది. వీరిద్దరి మధ్యగల పరస్పర బంధం పటిష్టమైన మానసిక భావన, ఆవేశపూరితమైన అనురాగం, కరుణలతో కూడుకొని ఉంటుంది. అయితే, తండ్రితో గల బంధం కొంచెం క్లిష్టపరంగా ఉంటుంది. సామాన్యంగా పితృవంశీయ సమజాలలో తండ్రి తనయుల పట్ల ద్వంద్వ ప్రమాణాలు కలిగి ఉంటాయి. ఒక పక్క రక్షకుడు (protector) గా తనయులతో ప్రేమానురాగ భరిత బంధం కలిగి ఉంటూనే, ఇంకొక ప్రక్క ధర్మశాస్త్రకర్త (law-giver) గా క్రమశిక్షణ నిర్దేశకుడిగా అధికార దర్పంతో మిళితమైన బంధం కలిగి ఉంటాడు. అయితే, ఈ రెండు బంధాలు ట్రోబ్రియాండ్‌లలో వేరు చేయబడినాయి. ధర్మశాస్త్ర కర్త (law giver) గా మేనమామ వ్యవహరిస్తే, రక్షకుడిగా తండ్రి వ్యవహరిస్తాడు. బిడ్డలు ఈ పంథాలోనే తమ మేనమామలతో భయభక్తులతో మెలగుతారు. తండ్రి నుంచి ప్రేమానురాగాలు వాత్సల్యపూరిత సాహచర్యాన్ని ఆశిస్తారు. ఈ విధంగా బంధుత్వ బంధాల వెనుకనున్న మానసిక ఉద్వేగాలు, ప్రేరణలు స్వభావ సిద్ధమైన ఉన్ముఖాలని మలినోస్కీ అంటాడు. అయితే సమాజంలో ఉత్పన్నమయ్యే సామాజిక బంధాలన్నీ (social bonds) పూర్తిగా

BRAOU

స్వాభావికమైనవి కావు. మలినోస్కీ అభిప్రాయంలో మానసిక ప్రవృత్తి వెలుపల/బయట జరిగే అనేక ప్రక్రియలన్నీ సంస్కృతికి సంబంధించినవి, సంస్కృతీపరంగా వ్యవస్థీకృతమైనవి.

4.3.3 స్వలాభాపేక్ష మరియు సంస్థ

ఈ స్వభావ సిద్ధమైన మానసిక ప్రబోధనాల (impulse) ను మలినోస్కి అనుకూల మానసిక స్థితి (predispositions) అని వ్యవహరిస్తాడు. వీటికి సహగామి అయిన మరొక ప్రేరణను మలినోస్కీ ప్రవేశపెడతాడు. ఈ ప్రేరణను స్వలాభాపేక్ష (interests) అని వ్యవహరిస్తాడు. స్వంత లాభాన్ని పురోగమించుకోవడానికి మానవులలో కలిగే తీవ్రమైన వాంఛల కోరికలే ఈ స్వలాభాపేక్ష అయితే ఈ ప్రవృత్తి మానవ ప్రవర్తనలోని అల్పతనాన్ని (cynicism) బహిర్గతం చేస్తుంది. తల్లీ తనయుల సంబంధం అనుకూల మానసిక స్థితికి ఉదాహరణ. ఇతరులు నష్టపోయినా తన స్వలాభానికి అర్రులు చాచడం స్వలాభాపేక్షకు ఉదాహరణ. ఈ రెండు రకాల ప్రవృత్తులు వ్యక్తి - సంస్కృతి మధ్య వివిన్న భావాలను ప్రవేశపెడతాయి. మానవ సహజ స్వభావాలను సంస్థాపరంగా (institutionally) వ్యక్తం చేయడాన్ని అనుకూల మానసిక స్థితి భావన సూచిస్తుంది. (అంటే సహజమైన ఇష్టాన్ని తనయులపై తండ్రి సంస్థాగత మైన పాత్ర (institutionalized role) ద్వారా వ్యక్తం ఎలా చేస్తాడో అలా) స్వలాభాపేక్షలు వ్యక్తి - సంస్కృతికి మధ్య ఉపయోగితా పూరక సంబంధాల (utilitarian relationship) ను సూచిస్తాయి. వ్యక్తి సంస్థలు తమకు ఉపయోగకరమైనవిగా భావించడం వలన వ్యక్తులు వీటిని అంగీకరిస్తారు మరియు వాటికి నిబద్ధమై ఉంటారు.

స్వలాభాపేక్షలు సమాజంలో వ్యక్తుల మధ్య పోటీతత్వాన్ని కలిగిస్తాయి. కొరత వస్తువులను (Scarce goods) పొందడానికి ఒకరితో ఇంకొకరు పోటీపడటం వల్ల వాదన (contention) వ్యాజ్యం (controversy) విరోధం (rivalry) సమాజ వ్యవస్థ లక్షణాలుగా కొనసాగుతాయి అని అభిప్రాయపడతాడు మలినోస్కీ.

రెండు సందర్భాలలో మలినోస్కీ స్వలాభాపేక్షలను విశ్లేషిస్తాడు. మొదటిది ప్రగాఢ వాంఛ (ambition) మరియు సామాజిక ప్రతిష్ట, మన్నన (social honour) రెండవది చట్టం (law) మరియు పరస్పరత (Reciprocity). ట్రోబ్రియాండర్‌లకు సామాజిక ఆధిక్యము (social esteem) ఖ్యాతి (reknown) గణించడం గొప్ప వ్యసనం. కులావలయం మరియు ఆర్థిక వ్యవస్థకు ఈ వ్యసనమే ప్రేరణ. అత్యధిక వ్యవసాయ ఉత్పాదన, వాటి విచ్చలవిడి ప్రదర్శనల ద్వారా ట్రోబ్రియాండర్లు కీర్తి ప్రతిష్టలను దక్కించుకోవడానికి ప్రయత్నిస్తారు. అయితే ఒక వ్యక్తి విజయం వలన ఇంకొక వ్యక్తి కీర్తి ప్రతిష్టలు నష్టపోతాయి కనుక ఇవి కీర్తి ప్రతిష్టతలు సమాజంలో కొరతకు గురి కాబడతాయి (ఒకని లాభం ఇంకొకనికి నష్టం). కాబట్టి ట్రోబ్రియాండర్లు తమ పరస్పర సంబంధాలలో పోటీతత్వం కలిగి ఉంటారు. ఈ పోటీ తత్వం కులవలయంలో స్పష్టంగా కనపడుతుంది. ఇక్కడ బహుమతి తీసుకొన్న వ్యక్తి తిరిగి అదే స్థాయిలో ప్రతిస్పందించలేని పక్షంలో తాను పొందే బాధను కప్పిపుచ్చుకునేందుకు ప్రగల్భాలు పలకడమేకాక తన ప్రత్యర్థిని కించపరచడానికి ప్రయత్నిస్తాడు. ట్రోబ్రియాండర్‌లు తమ స్వాతిశయాన్ని, ఆత్మ గౌరవాన్ని అత్యంత జాగ్రత్తతో కాపాడు కొంటారు. ఇతరులు తమ ప్రవర్తన గురించి హేళన చేసినా లేక బహిరంగ పరచినా తమ స్వాతిశయం ఆత్మాభిమానం తీవ్రంగా దెబ్బతింటుంది. కనుక వీరు ప్రవర్తనా నియమావళిని, ప్రమాణాలను దిక్కరించరు.

చట్టం, పరస్పరత విషయాలలో కనిపించే అల్పతనాన్ని మలినోస్కీ పరిశీలించాడు. ఇక్కడ ఆయన ఆదిమ సమజాలలో వ్యక్తి ఆచారానికి సమూహానికి లోబడి ఉంటాడు అన్న భావనను వ్యతిరేకిస్తాడు. ఎందుకంటే ట్రోబ్రియాండర్‌లు చట్టానికి లోబడి ఉండటం, చట్టం మీద ఉన్న గౌరవం కోసం కాదు. కేవలం చట్టాన్ని ఉపయోగించుకొని, భవిష్యత్తులో తమ స్వలాభాలను సిద్ధింప చేసుకొనడానికి లోబడి ఉంటారు అని మలినోస్కి అంటాడు. అంటే ఇక్కడ సంస్కృతి ప్రమాణం (cultural standard) కన్నా సహజ ప్రవృత్తి అయిన స్వలాభాపేక్ష కారణంగా చట్టానికి లోబడి ఉండడాన్ని గమనిస్తాడు మలినోస్కి. ట్రోబ్రియాండర్‌ల ప్రముఖ నాయకుడు (chief) అత్యంత గౌరవం, అధికారం, ప్రత్యేక సదుపాయాలు కలిగి ఉంటాడు. అయితే ఈ విశేషాధికారాలన్నీ కేవలం నామమాత్రమే. ప్రముఖ నాయకుడు పొగైన సంపదను వ్యక్తిగతంగా వినియోగించుకొనే హక్కు కలిగి యండడు. నాయకునికి విధులుంటాయి వాటిని పాటించవలసిన కర్తవ్యం గీటు దాటరానిది. కర్మకాండ సమయాలలో ఈ

BRAOU

సంపదను పున:పంపిణీ (redistribution) చేయవలసిన భారం ఆయన పైన వుంటుంది. ఇది కేవలం ప్రతిష్ట కోసం చేయవలసిన అదనపు కర్తవ్యం. అయితే ట్రోబ్రియాండ్ ద్వీపంలో సామాన్యుడు ప్రముఖ నాయకునికి దీటుగా అనేక అనుకూలనాలను (Advantages) పొందుతాడు. ఈ విధంగా చట్టం - పరస్పరత ఒకదానితోనొకటి ముడిపడి ఉంటాయి.

4.3.4 మానసికావేశం (Emotion)

వ్యక్తి ప్రవర్తనలపై మలినోవిస్కి అభిప్రాయం కొంతమేరకు స్పెన్సర్ (spencer) మరియు టైలర్ (Tylor) అభిప్రాయాలకు దగ్గరగా వుంటుంది. వ్యక్తులను స్వభావ సిద్ధమైన సంకుచిత ప్రయోజనాలు, వ్యక్తిగత అభిరుచుల వలన ప్రేరేపించబడిన వారుగా ఈ ముగ్గురూ తలుస్తారు. అయితే స్పెన్సర్ టైలర్‌లు సాంఘిక క్రమం, సాంఘిక సంసక్తి (social cohesion) , సాంస్కృతిక సంస్థలు మరియు మానవ ప్రవర్తనలు మనిషి వివేచనాయుత సామర్థ్యం (rational faculty) నుంచి ఉత్పాదమైనవిగా భావిస్తారు. మానసికావేశం, మానసిక ప్రేరణల పాత్రను శోధించరు. మాలినోవిస్కి వివేచనాయుత సామర్థ్యం కంటే పై రెండు అంశాలు మానవ ప్రవర్తనను నిర్దేశించుతాయి అని భావిస్తాడు. మలినోస్కి మానవుని వివేచనాయుత సామర్థ్యం కలిగిన ప్రాణిగా కంటే మానసికావేశం గల ప్రాణిగా పరిగణిస్తాడు.

సంస్కృతి సిద్ధాంతీకరణలో మలినోస్కి మానసికావేశానికి అత్యంత ప్రాధాన్యతనిస్తాడు. దూరద్వీపాలలో నున్న 'కులా' వ్యాపార భాగస్వాములను కలుసుకోవడానికి ట్రోబ్రియాండర్‌లు చాలా కలతకు గురి అవుతారు. ఈ భాగస్వాముల నుంచి ఆహ్వానం ఉండినా కూడా వీరు అభద్రతా భావనకు లోనవుతారు. ఈ వ్యాకులత (anxiety) ను పోగొట్టుకోవడానికి వీరు పెద్ద ఎత్తున సంస్కార కర్మలు (ceremonies/ rituals) జరుపుతారు. ఈ ఆచారాలు కుల వ్యాపారానికి నౌకాయానం చేసే వారిలో ధైర్యం, విశ్వాసం కలుగజేస్తాయి. ట్రోబ్రియాండర్‌లు తమ పంటలు సమృద్ధిగా పండటానికి, అవి విధి ప్రాతికూల్య ప్రభావానికి లోను కాకుండా ఉండటానికి మరియు సముద్ర మధ్యలో ఏ ఆపదా జరుగకుండా ఉండటానికి ఇంద్రజాలాన్ని ఆశ్రయిస్తారు. వ్యాకులత మనస్సులోనే ఉండనీక, వ్యక్తపరచడానికి మతకర్మలు (rites) మంత్రోచ్చారణలు (spells) ఉపకరిస్తాయి. ఈ విధంగా వివేకం మీద కన్నా ఆచారం మీద మానసికోద్వేగ వైఖరి ఆధిపత్యం చెలాయిస్తుంది. భాష, భాషా నిర్మితి మానవుల స్వలాభాపేక్ష, ప్రయోజనాత్మకమైన ప్రవర్తనలను ప్రతిబింబిస్తాయి. అమూర్తమైన తర్క సూత్రాల ఆధారంగానే కానీ (abstract logic), చరిత్రలో యాదృచ్ఛిక సంఘటనల ద్వారా కానీ భాష యొక్క పదావళి(Vocabulory) ప్రతిబింబించదు.

4.3.5 సంస్కృతి నిర్వచనం, భావన

ఈ విధంగా మలినోస్కీ వ్యక్తులకు సంస్కృతికి గల సంబంధాన్ని పరిశీలించి తన సంస్కృతి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఆయన ప్రతిపాదించిన సంస్కృతి భావన మానవ శాస్త్రంలో చైతన్యవంతమైన రచనగా ప్రసిద్ధి కెక్కింది. ఆయన మరణానంతరం ప్రచురించబడిన "ఎ సైంటిఫిక్ థియరీ ఆఫ్ కల్చర్ అండ్ అదర్ ఎస్సేస్" (A scientific theory of culture and other essays) అనే పుస్తకంలో మలినోస్కీ సంస్కృతి గురించి చేసిన వివరణలు చూడవచ్చు.

మలినోస్కీ ప్రకారం సంస్కృతి రెండు మూల కారణాల ఆధారంగా స్థాపించబడి ఉంటుంది. ఒకటి అధ్యయనం (learning), రెండవది సహజ అనుకూల మానసిక స్థితి (natural predispositions) మరియు స్వలాభాపేక్షలు (interests) . ఆయన అభిప్రాయం ప్రకారం సాంప్రదాయ ఆచార వ్యవహారాలు, జీవిత పద్ధతులు (manners) సహజ స్వభావ పూరితమైన ఇష్టాయిష్టాలకు పరస్పరం వైరుధ్యం లేని పక్షంలో సంప్రదాయం వ్యక్తుల ప్రవర్తనను నియంత్రించగలదు. మొత్తం మీద మలినోస్కీ సహజ ప్రేరేపితాలకే ప్రాముఖ్యతనిస్తాడు. వ్యక్తిగత అభిరుచులు (personnal inclinations), ప్రగాఢ వాంఛితాలు (ambitions), స్వలాభాపేక్షలు (self-interests) వలననే వ్యక్తులు చట్టబద్ధమైన కర్తవ్యాలు (legal obligations) నెరవేర్చుతారు. బంధుత్వ ఆచరణలకు (Kinship usage) లైంగిక ప్రమాణాలకు (sexual standards) బద్ధులై ఉంటారు. ఆర్థిక వ్యవస్థలో అలుపెరుగక శ్రమిస్తుంటారు. అంతేకాని కార్యాచరణకు మార్గదర్శకమైన సమాజ సూత్రాలపై గల బోధన పూరకంగా అలవరుచుకొన్న (incultated) నిస్వార్థమైన (disinterested) నీతివంతమైన గౌరవంతో అలా ప్రవర్తించరు. క్లుప్తంగా సంప్రదాయ అనుగుణ్యం

BRAOU

(Conformity to tradition) స్వభావసిద్ధ (inborn) అనుకూల మానసిక స్థితి (Predispositions) మరియు స్వలాభాపేక్ష (interests) ల ఫలితం.

1931లో మలినోస్కీ సంస్కృతిని నిర్వచించాడు. వారసత్వంగా సంతరించుకొన్న కళాకృతులు వస్తువులు, సాంకేతిక ప్రక్రియలు, భావాలు, అలవాట్లు, విలువలు మున్నగు వాటిని సంస్కృతి కలిగి ఉంటుంది. అయన భావనలో సంస్కృతి పరిసరాలకు అనుగుణంగా అనుసరణ (విస్తృతార్థంలో) (physical socio psychological adoptation) కలుగజేసుకోవటానికి ఉపయోగకారి అవుతుంది. మానవుల జైవిక మానసిక అవసరాలను సంతుష్టి కలుగచేసే పరికరం (culture is an instrument which satisfies bio-psychic need of humans). సంస్కృతి భావనలో సామాజిక వ్యవస్థాపన (social organization) మరియు సామాజిక నిర్మితి (social structure) రెంటినీ చేర్చుతాడు. మలినోస్కీ నిర్వచనంలో సంస్కృతి విడివిడి అంశాలు కలిగిన సామూహిక మొత్తం (aggregate) కాదు. దానిలోని అంశాలన్నీ ఒకదానితోనొకటి ముడిపడి సువ్యవస్థితమై (organic whole) ఉంటుంది. ఈ విషయంలో మలినోస్కీ నిర్వచనం టైలర్ నిర్వచనానికి భిన్నమైనది. మలినోవిస్కీ నిర్వచనం కొన్ని నిర్దిష్ట లక్షణాలు కలిగి ఉంది. అవి

1. సంస్కృతి అదిమ తెగలకు స్థూలప్రపంచం (macrocosm) అది ఆదిప్రకార్య పూరితంగా సువ్యవస్థితమైనది (functioning whole).
2. సంస్కృతి అంశాలైన ఆచారాలు, సంస్థలు, నమ్మకాలకు ప్రకార్యాలు (functions) ఉంటాయి. అంటే ఉపయోగం (use) సంస్కృతికి మూలం.
3. జైవిక వారసత్వం సామాజిక వారసత్వం విశ్లేషణకు వేరు పరచి సంస్కృతి సామాజిక వారసత్వంగా దానికి ప్రేరణ కలిగించే సాధనం జైవిక వారసత్వం అని అంటాడు. అయితే మానవునిలో ఈ రెండు వారసత్వాలు ఒక దానితోనొకటి కలిసి వుంటాయి.

BRAOU

సంస్కృతి అనేక భావాలతో కూడుకొన్న వ్యవస్థ. మానవుల సహజ ప్రవృత్తులను వ్యక్తపరచడంతో సంస్కృతి పరంగా జరుగుతుంది. వ్యక్తము కాబడిన కోరికలు, ఈర్షలు, లోటుతనం, వాంఛలు మున్నగువాటిని తృప్తిపరచడం సంస్కృతి ప్రక్రియ. దానికి లక్ష్యాలు ఉద్దేశాలు ఉంటాయి. ప్రతి సంస్కృతీ భాగం తన ప్రకార్యాన్ని నిర్వర్తించాలి. ప్రాకార్యం లేని ఏ అంశమైనా లేక సంస్కృతి లక్షణమైనా తమ అస్థిత్వాన్ని నిలుపుకోజాలవు. కనుకనే టైలర్ యొక్క 'అవశేషం' (survival) ను వ్యతిరేకిస్తాడు. సంస్కృతి భౌతిక సామాజిక మానసిక పరిసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేయగలిగిన యాంత్రిక ప్రక్రియ (mechanism). కాబట్టి అందులోని ప్రతి భాగానికి ఒక ప్రత్యేకమైన ప్రకార్యం ఉంటుంది. సంస్కృతి మొత్తానికి కూడా ప్రకార్యం కలిగి ఉంటుంది. సంస్కృతిలోని భాగాలు చిన్న సాధనాలైతే ఈ సాధనాల సమీకృత రూపమే సంస్కృతి. శరీర అంగాలవలె సంస్కృతిలోని భాగాలన్నీ ఏకరీతి ఏక రూపం కలిగి ఉండవు. కానీ ఏ విధంగా అయితే శరీర అవయవాలు ఒకదానితోనొకటి చక్కగా అమరి ఉంటాయో సంస్కృతీ భాగాలు కూడా అదే రీతిలో సమన్వయంతో అమరి ఉంటాయి. అయితే ప్రకార్యాలన్నీ సాఫీగా సాగిపోవు. వ్యతిరేకతా భావాలు, వాదోపవాదాలు, పోటీతత్వం మూలంగా కొంత ఉద్రిక్తత సంస్కృతిలో ఉంటుంది. ఈ రకమైనపూర్వ రంగంతో మలినోస్కీ తన సంస్కృతి నిర్వచనాన్ని మెరుగుపెడతాడు. పరికరాలు, ఉపభోగ్య వస్తువులు (consumer goods) చట్టబద్ధమైన అధికార పత్తంతో కూడిన పరిపూర్ణంగా సువ్యవస్థితమైనది సంస్కృతి అని నిర్వచిస్తాడు.

సంస్కృతిలో విస్తృతమైన యాంత్రిక పరికరాలుంటాయి. వీటిలో కొన్ని భౌతిక పరమైనవి అయితే మరికొన్ని ఆధ్యాత్మిక పరమైనవి కావచ్చు. మనుషులు కూడా యాంత్రిక పరికరాలుగా పరిగణిస్తాడు. వీటి ద్వారా మానవుడు నిర్దిష్టమైన యాధార్థమైన సమస్యలను (specific concrete problems) పరిష్కరించుకోగలుగుతాడు. మనిషి జైవికపరమైన శరీరం కలిగి ఉండటం చేత అనేక రకాల ఆవశ్యకతలు, అవసరాలను తీర్చుకోవలసి వస్తుంది. మలినోస్కీ ఈ అవసరాలను మూడు రకాలుగా వర్గీకరిస్తాడు. 1. ప్రాథమిక లేక జైవిక అవసరాలు 2. వ్యుత్పన్నావశ్యకతలు లేక నైమిత్తికావశ్యకతలు (deived or instrumental needs) 3. ఏకీకరణావశ్యకతలు (Integrative needs). మొదటిరకం ఆవశ్యకతలు రెండపరకం ఆవశ్యకతలను జనింపచేస్తాయి. మూడవరకం అవశ్యకతలు సమాజ స్థిరతకు దోహదం చేస్తాయి. ఈ ఆవశ్యకతలన్నీ సంస్కృతీపరంగా తీర్చబడతాయి. దీనినే సంస్కృతి ప్రకార్య సిద్ధాంతం అని అంటారు.

4.4 రూత్ పుల్‌టన్ బెనిడిక్ట్

రూత్‌పుల్‌టన్ బెనిడిక్ట్ (1887-1948) సమాజ శాస్త్రజ్ఞులలో విశ్వ విఖ్యాతి గడించిన స్త్రీ. ఆమె న్యూయార్క్ రాష్ట్రంలోని షెనాన్‌గోవాలి (shenango valley) లో 1887 లో జన్మించింది. వస్సార్ (vassar) కళాశాలలో సాహిత్యం, కవిత్వంలను అభ్యసించింది. ఇక్కడ ఆమెకు ఫ్రెడ్‌రిచ్ నీట్చ్ (Friedrich Nietzsche) రచనలతో పరిచయం కలిగింది. 1914లో పెళ్ళి చేసికొని తన 31వ సంవత్సరం వయస్సులో చదువు పున:ప్రారంభించింది. అటు తరువాత ఆమె కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరి ఫ్రాంజ్‌బోయాస్ (Franz Boas) దగ్గర విద్యాభ్యాసం చేసింది. ఆయన ఆధ్వర్యంలోనే డాక్టరల్ సిద్ధాంత వ్యాసాన్ని పూర్తి చేసింది. ఆమె ముఖ్య రచనలలో చెప్పుకోదగ్గవి "Patterns of culture" మరియు "The Chrysanthemum and the sword". మొదటిది పన్నెండు భాషలలోకి అనువదించబడింది. 1946లో ప్రచురింపబడిన ఈ పుస్తకం 1974 నాటికి 1.6 మిలియన్ కాపీలు అమ్ముడుపోయాయి.

4.4.1 సమగ్రాకృతి (Gestalt)

బెనిడిక్ట్ సంస్కృతి సిద్ధాంతాన్ని సమగ్రంగా తెలుసుకోవాలంటే మొదటిగా గ్రహణం / గ్రాహ్యం (perception) ను గూర్చి తెలిసికోవాలి. మొదటిగా గ్రహించడం అనే ప్రక్రియకు ఒక ఉదాహరణ.

కొన్ని కార్డుల మీద గుర్రం దౌడు తీస్తునట్లుగా అనేక భంగిమలు క్రమబద్ధంగా చిత్రికరించి అదే క్రమంలో ఒక దాని తరువాత నొకటిని అమర్చి, మొదటి కార్డు నుండి చివరి కార్డు వరకు త్వరితంగా పరికించితే గుర్రం నిజంగా పరుగెత్తుతున్నట్లు కనబడుతుంది. ఈ ఉదాహరణలో రెండు విషయాలు గ్రహించాలి. గుర్రం దౌడు తీసినట్లుగా కనపడటం వివిధ చిత్రాల మొత్తం కాదు. చలనాన్ని మనస్సు గ్రహించింది. ఇదే విధమైన అనుభూతి శబ్ద గ్రహణం (sound perception) లో గమనించవచ్చు. ఒక శ్రావ్యమైన గీతాన్ని భిన్నమయిన రాగ పద్ధతిలో స్వరం మార్చి ఆలాపించినా దాని ప్రథమ శ్రుతి మాత్రం చెరగిపోదు. శ్రుతికి, అంటే శ్రుతి చేయబడిన స్థితి (arrangement) కి తనదైన గుర్తింపు (identity) ఉంటుంది. ఇదే విధంగా, ఒక పటంలో కొన్ని రేఖలు ఒకటినోకటి తాకకుండా గీచిన యెడల, ఆ పటమంతా ఒకే సముదాయంగా కనపడుతుంది. కన్ను (eye) ఒక్కొక్క రేఖను విడివిడిగా గ్రహించజాలదు. అట్లాగే ఒక త్రిభుజం లేక సమచతుర్భుజాన్ని వాటి రేఖల మొత్తంగా గ్రహించవీలుకాదు. పటి గ్రహించబడుతుందంటే వాటి సమగ్ర ఆకారాలను, మృగశిరానక్షత్ర పుంజం (orion) సప్తర్షి మండలం (Dipper) పాలపుంత మున్నగు నక్షత్రరాశులలో విడివిడి నక్షత్రాలను గ్రహించక వాటి మొత్తం కనబరచే ఆకారాలు గ్రహించబడతాయి. మాక్స్ వెరెలైమర్ (Max werthiemer) అభిప్రాయంలో మనస్సు అనుభతిని గ్రహిస్తుంది. కనుకనే ఏ ప్రత్యేకతా లేని తటస్థమైన యూనిట్‌లు ఒకేసారిగా ఒక సమగ్ర రూపాన్ని సంతరించుకొంటాయి. ఈ అనుభూతి గ్రాహ్యాన్ని గెస్టాల్ట్ (gestalt) అని జర్మని భాషలో అంటారు. ఈ పదానికి ఆంగ్లభాషలో (ఆకృతి) (form of shape) అనేవి పర్యాయపదాలు. తెలుగులో సమగ్రాకృతి అని అనవచ్చును. Gestalt is meant that the whole was not the sum of its parts but something different అంటే సమిష్టి వస్తువు దాని అవయవ సముదాయంకన్న అధకం లేక భిన్నం. సమగ్రాకృతికి సంపూర్ణత (completeness) ఉంటుంది. నీటిపైన తేలే నూనెపొర పై దారం పొగు ఉచ్చులాగా చేసి వేస్తే అది ఏ ఆకారంలో ఉండినా చివరకు సంపూర్ణ వృత్తంగా రూపొందుతుంది. అదే విధంగా గెస్టాల్ట్ సంపూర్ణతను సంతరించుకోవడానికి, సమతౌల్యంలో (equilibrium) ఉండడానికి మొగ్గు చూపుతుంది. గెస్టాల్‌లులోని ఏ మూలాంశమైనా సముదాయాన్ని సంపూర్ణం (the whole) గా ఊహింపచేయగలదు. ఒక సముదాయపు ఆకృతిని గ్రహించడం గెస్టాల్ట్‌లో ప్రథమం అయినా, ఆ ఆకృతిని అర్థవివరణ (interpretation) చేయడం ద్వారా కలిగే భావాలు మాత్రం ఏకరీతిగా ఉండనవసరం లేదు. ఉదాహరణకు ఏదైనా ఒక నక్షత్ర సముదాయాన్ని ఒక ఆకృతి రూపంలో గ్రహించవచ్చు. అయితే ఈ ఆకృతి సప్తర్షి మండలం కావచ్చు లేక మృగశిరా నక్షత్రపుంజం కావచ్చు.

సంస్కృతిని అనేక కోణాల నుంచి అధ్యయనం చేయవచ్చునని ఇదివరకే తలుసుకొన్నాము. గెస్టాల్ట్ భావంతో రూత్ బెనిడిక్ట్ సంస్కృతిని విశ్లేషించి దానికి విన్యాసము (configuration) అనే లక్షణాన్ని ఆపాదించింది. తెలుగులో ఈ పదానికి అర్థం విన్యాసం లేక సమగ్రాకృతి.

BRAOU

4.4.2 విన్యాసవాదం (Configurationalism)

సంస్కృతి అనేక అంశాల కలయిక. అయితే ఈ అంశాలన్నీ వేటికవే విడివిడిగా ఉండవు. ప్రకార్యవాదులు (functionalists) నిర్మితి ప్రకార్యవాదుల (structural - functionalists) ప్రకారం ఈ అంశాలన్నీ ఒకదానితో ఇంకొకటి శరీరావయవాలు ఎలా అమరి ఉంటాయో అలాగే అమరి ఉంటాయి. మనో విశ్లేషణ (psycho analysis) గెస్టాల్ట్ పరిశోధనల వలన సంస్కృతికి మూర్తిమత్వానికి గల సంబంధాలు విశ్లేషించడం ఒక గొప్ప పరిశోధనాంశంగా వెలుగొందింది. బెనిడిక్ట్ సంస్కృతిని అధ్యయనం చేయడంలో కొన్ని పద్ధతులను సూచించింది. బెనిడిక్ట్ సిద్ధాంతం ప్రకారం వివిధ అవయవాలు కలిగి సంస్కృతి అవయవాతీతంగా ఒక సమగ్రచిత్రాన్ని లేక విన్యాసాన్ని కలిగి ఉంటుంది. ఇది సంస్కృతికి ఒక విశిష్ట భావన అమూర్తమైన ఆకృతిని కలుగజేస్తుంది. సంస్కృతి వివిధ అవయవాలు కలిగి ఉండినా అవన్నీ సమగ్రత (integration) తో పొందికగా ఉండి ఒక సమగ్రచిత్రాన్ని కలిగి ఉంటుంది. సంస్కృతిని ప్రాకిపోయే పచ్చని మొక్కల దుప్పటిగా పరివ్యాప్తి వాదులు పరిగణిస్తే, బెనిడిక్ట్ సంస్కృతిని నేసిన బట్టతో పోల్చుతుంది. బట్టలోని రంగుల తంతువులు (strands) ఒక విలక్షణమైన నమూనాను కలిగి ఉంటుంది. ఆ నమూనానే బెనిడిక్ట్ విన్యాసమని వ్యవహరిస్తుంది.

విపులంగా సంస్కృతి లక్షణాలను లెక్కించడం ద్వారా సమగ్రచిత్రం గ్రాహ్యం కాదు. సమగ్ర చిత్రాన్ని గ్రహించాలంటే. ప్రత్యేకమయిన సంస్కృతీ లక్షణాలను ఎంచుకోవాలి. ఒక వ్యక్తి మూర్తిమత్వం కొన్ని వ్యక్తిగత ప్రవర్తనా లక్షణాలతో సంబంధం కలిగి ఉంటుందో, అదేవిధంగా విన్యాసం / సమగ్రచిత్రం సమూహిక ప్రవర్తన (అంటే సామూహికంగా కొన్ని ప్రత్యేక అంశాలతో కూడిన ప్రవర్తన) తో సంబంధం కలిగి ఉంటుంది. ఈ సమగ్ర చిత్ర భావన కొంత వరకు క్రోబర్ (krober) ప్రతిపాదించిన సంస్కృతి లక్షణ సంశ్లిష్టత (culture - element complexes) లను పోలి ఉంటుంది. దీని ప్రకారం వివిధ సంస్కృతి సమూహాలలో సంస్కృతి లక్షణాలు సంశ్లిష్టమైన నమూనాల రీతిలో ఏర్పడి ఉంటాయి. ఉదాహరణకు ప్లైన్ ఇండియన్ (Plain Indians) లలో గుర్రపు సంశ్లిష్టత (Horse complex). ఈ సంస్కృతి లోని టిపి (Tipi), ట్రావాయేస్, గేదెలవేట, అకస్మిక దాడులు, సూర్యనృత్యం మున్నగు సాంస్కృతిక ఆచారాలన్నీ గుర్రం చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. ఈ విధంగా సంస్కృతి లక్షణాలు ఒక ముఖ్య విభాగంతో సంబంధం కలిగి ఉంటాయి. అయితే లక్షణాలు బాహ్య పరమైన నమూనాల తీరులో ఒకదానితో నొకటి సంబంధం కలిగి ఉండటాన్ని విశ్లేషించడంతో బెనిడిక్ట్ తృప్తి పడలేదు. అమె ఈ బాహ్యంగా కనపడే సంబంధాలకు అంతర్లీనంగా ఉండే విలువలు, ఆలోచనలు, అత్యావశ్యకాలైన ఆచారాలు సంప్రదాయాలు (mores) లతో గల సంబంధాన్ని వెలికితీయడానికి ప్రయత్నిస్తుంది. గెస్టాల్ట్ లోని సూత్రం "సామాన్య సంవేదనా గ్రాహ్యం (sense-perception) లో విడివిడి సూత్రాలు లేక ఆదేశాల (precepts) విశ్లేషణ ద్వారా మొత్తం అనుభవాన్ని వివరించలేదు" (In the simplest sense-perception, no analysis of separate precepts can account for the total experience) ని తన పరిశోధనలో ఉపయోగిస్తుంది. దీని ప్రకారం సంస్కృతి లక్షణాలు విడివిడిగా కాని, సంయుక్తంగా కానీ సంస్కృతి యొక్క విలక్షణ ఆకృతిని కానీ అంతర్లీనంగా ఉండే స్వభావాన్ని వ్యక్తపరచలేవు. బెనిడిక్ట్ ప్రకారం సంస్కృతికి అంతర్గతంగా ఉండే ప్రాథమిక సృజనాత్మక శక్తి సమగ్రత (integration).

సంస్కృతిలోని లక్షణాలు యాదృచ్ఛికంగా పొగైనవి. సముదాయంగా పొగైనపుడు ఈ లక్షణాలన్నీ ఒక విలక్షణమైన ఆకృతిని లేక నమూనాని సంతరించుకొంటాయి. సంగతమైన ఆలోచనలు చర్యలు, కలిసి ఒక నమూనాగా మార్పు చెందుతాయి. (The constituent elements are modified to form a more or less consistent pattern of thought and action) గోతిక్ భవన నిర్మాణ కళలో స్థానిక ఆకృతులలో కేవలం చిన్న మార్పులు సంతరించుకొన్నందున, ఈ మార్పులు కూడికతో సముదాయంతో ఒక విశిష్ట కళగా రూపొందింది. ఇదేవిధంగా సంస్కృతి తన లక్షణాల సముదాయంతో ఒక విశిష్టతను సంతరించుకొంటుంది అని బెనిడిక్ట్ అభిప్రాయపడుతుంది.

వ్యక్తిని ఆధారంగా తీసికొని తన విశ్లేషణను కొనసాగిస్తుంది బెనిడిక్ట్. వ్యక్తి మనస్సులో సృజనాత్మకశక్తి దాగి ఉంటుంది. వ్యక్తులు తమ వ్యక్తిత్వ ప్రమాణాల అభిరుచుల కనుగుణంగా సంస్కృతి లక్షణాలను ఎంపిక చేసికొంటారు లేక తిరస్కరిస్తారు. లేకపోతే మార్పు చేసికొంటారు. ఈవిధమైన ఎంపిక, తిరస్కరణ లేక మార్పుల ఆధారంగా సంస్కృతి లక్షణాలన్ని ఒక సమగ్రతను సంతరించుకొంటాయి. ప్రతి సంస్కృతి లోనూ ప్రీతిపాత్రమైన, విలువైన ఆచారలుంటాయి. ఉదాహరణకు ఉత్తర అమెరికాలోని నైరుతి తీర ఇండియన్‌ల పాట్లాచ్ (potlatch), జుని

BRAOU

(Zuni) లలో సాంప్రదాయమత కర్మలు. వ్యక్తులు ఈ సంప్రదాయాలపై దృష్టిసారించి, వాటిని సుపరిష్కృతంగా నిర్వహించడం వల్ల ఆ సంప్రదాయం ఆ సంస్కృతిలో ప్రబలమైనదిగా రూపొందుతుంది. ఈ రూపాంతరమే మరొక విధంగా కూడా జరుగవచ్చు. కొంతమంది వ్యక్తులు దేహప్రకృతి వైయక్తిక స్వభావం (temparament) వలన ఇతర సభ్యులకన్న సంస్కృతి అనుకూలంగా ఉందని భావిస్తారు. ఎవరైతే తన సంస్కృతి లో చక్కగా ఇమడగలరో వాళ్ళు త్వరగా విజయపంతులు కాబడి తద్వారా ప్రాబల్యాన్ని సంపాదించుకొంటారు. తత్ఫలితంగా వీరు తమ సంస్కృతిపై బలమైన ముద్రవేస్తారు. అదే తీరులో సంస్కృతిని ముందుకు సాగడానికి దోహదం చేస్తారు. ఈ విధంగా సంస్కృతి ఒక ప్రబలతను సంతరించుకొంటుంది. అదే దాని సమగ్రత.

సంస్కృతి సమగ్రత చెందడం రెండు స్థాయిలలో జరుగుతుందని బెనిడిక్ట్ ప్రతిపాదిస్తుంది. మొదటిది సంస్కృతి లక్షణాల స్థాయి, రెండవది మానసికోద్వేగ సంబంధిత నమూనాలు ఆకృతి చెందేస్థాయి. సంస్కృతి లక్షణాల స్థాయిలో సమగ్రత అపరిమితంగా సంయోగం చెందేందుకు సాధ్యమవుతుంది. ఉదాహరణకు ఒక సామాజంలో కళాకృతి (art form) మత వ్యవస్థలో సంయోగం చెందవచ్చు. మరొక సమాజంలో అదే కళాకృతి విలువైన వస్తువుగా చూడబడి ఆర్థిక వినిమయంలో కలసిపోవచ్చు. ఆవిధంగా ఏ లక్షణమైనా, లక్షణ సంశ్లిష్టత అయినా కేంద్ర బిందువుగా పరిగణించబడి సుపరిష్కృతంగా నిర్వహించబడవచ్చు. నీలిగిరి కొండలలో నివసించే తోడాలు గేదెలను ప్రత్యేక కేంద్ర బిందువుగా తమ జీవితంలో పరిగణిస్తారు. వారి ఆచారాలు గోగణాలకు (dairy) కి చెందినవి. గోపాలకులే (dairy men) పుజారులు. పవిత్రమైన గోగంట (cowbell) అతి పవిత్రమైనది. ఆస్ట్రేలియా ఆదిమవాసులు బహిర్వివాహ నియమాన్ని అత్యంత నిష్ఠతో నిర్వహించుకొంటారు. ఆ ఖండానికి చెందిన కురునాయ్‌లలో వివాహ నియమాలలో అత్యంత కఠినంగా ఉండటం చేత యుక్తవయస్కులు తమకు అనుకూలమైన అమ్మాయిలు / స్త్రీలతో లేచి పోవడానికి ప్రయత్నించడమేకాక, ఆప్రయత్నంలో తమ ప్రాణాలు పగొట్టుకోవడానికి వెనుకంజ వేయరు. బెనిడిక్ట్ అభిప్రాయంలో కురునాయ్‌లలో వివాహ ఆచారం పరాకాష్టకు చేరుకొని ఆది సామాజిక భారంగా పరిణమించింది. ఈ విధంగా సంస్కృతి లక్షణాల స్థాయిలో సమగ్రత ఏర్పడుతుందని బెనిడిక్ట్ వివరిస్తుంది. మానసిక ఉద్వేగ స్థాయిలో సమగ్రతను విశ్లేషించడం బెనిడిక్ట్ యొక్క సాహిత్య కౌశల్యానికి మానవీయతకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. బహిర్గతంగా కనపడే నమూనాలు అన్ని సమాజాలలో ఉండటం అమెగమనిస్తుంది. అయితే ఈ నమూనాలను అమూర్త చట్రం (abstract framework) ద్వారా విశ్లేషించాలని, సమగ్రత సూత్రాల (integrating principles) ద్వారా సంస్కృతి ఐక్యతను వివరించాలని ప్రయత్నిస్తుంది. ఈ సమగ్రతను సిద్ధింపచేసే సూత్రం వ్యక్తి యొక్క ఆత్మగతి స్థాయిలో ఉంటుంది. ఏ విధంగా అయితే వ్యక్తుల మధ్యగల వైవిధ్యాన్ని వివరించగలమో అదే విధంగా సంస్కృతుల మధ్యగల వైవిధ్యాన్ని వివరించవచ్చు. వ్యక్తి వలనే ప్రతి సంస్కృతికి వైయక్తిక స్వభావం (temperament) ఉంటుంది. ఇదే సమగ్ర చిత్రానికి (configuration) ఆధార మూలం అని బెనిడిక్ట్ వివరిస్తుంది.

ఉదాహరణలు

బెనిడిక్ట్ తన సంస్కృతి సిద్ధాంతాన్ని సోదాహరణంగా వివరిస్తుంది. ఆమె రచించిన "సంస్కృతి నమూనాలు" పుస్తకం మూడు తెగల వర్ణనలతో కూడుకొని తన సంస్కృతి సిద్ధాంతాన్ని విశ్లేషిస్తుంది. రెండు తెగలు అమెరికాకు చెందినవి కాగా మూడవది పసిఫిక్ ద్వీపాలకు చెందినది. ఈ తెగలు వరునగా జుని (zuni) క్వాకిటీ (Kwakital) దోబూ (Dobu). జుని ప్యూబ్లో ఇండియన్‌లకు చెందినది. క్వాకిటీ ప్లైన్ ఇండియన్ లకు చెందినది. ఈ మూడు సంస్కృతులను వివరించడం జరిగింది.

జుని (Zuni)

జుని అపొలోనియన్‌లు. వీరిది నిగ్రహ సంస్కృతి (restrained culture) కలిగిన సమాజం. వీరి జీవితమంతా మత సంబంధమైన కర్మకాండలతో సాగుతుంది. వీర మతంలో 'కట్‌చినా' (Katchina) అనబడే ముసుగుదేవుళ్ళు (masked gods) క్రమశ్రేణి ప్రకారం సుస్థాపితమై ఉంటారు. నృత్య సమయాలలో ఇందులోని దేవుళ్ళు కొందరిని అనుకరిస్తూ అభినయిస్తారు. కొన్ని దేవుళ్ళను మతకర్మకాండ సమయాలలో పూజిస్తారు. ఆచారం ప్రకారం తూచా తప్పక మత కర్మల నిర్వహణ అత్యంత ముఖ్యం. పూజారితనం చేసే వ్యక్తి అంకుంఠిత నిష్ఠతను పాటించాలి. ఆయన కోపం చేసుకోవడం గర్హనీయం.

BRAOU

వివాహం చాలా వరకు పూర్తిగా వ్యక్తిగతం. విడాకులు తీసికోవడం మరింత సులభం. ఈ మాతృవంశీయ సమాజంలో భార్య తన భర్తతో విసిగిపోతే అతని మూటెముల్లె గృహ ద్వారంపై ఉంచుతుంది. ఇది విడాకులు ఇచ్చిన దానికి సంకేతం. భర్త చిన్న కన్నీటి బొట్టు పడిలి మారు మాట్లాడక తిరిగి తన తల్లి ఇంటికి చేరుతాడు. వివాహేతర సంబంధాలు సంక్షోభం, తిరుగుబాటు సృష్టించదు. ఒక సందర్భంలో తన భర్త వివాహేతర సంబంధాలు భరించలేకపోవడంతో భార్య అతని బట్టలు ఉతకడం మానివేసి తన అయిష్టతను వ్యక్తం చేసింది. ఈ అప్రకటిత మందలింపు చర్య అతని లో మార్పు తీసికోని రాగలిగింది.

జునిలు స్వప్నాలకై ఆర్రులు చాచరు. స్వప్నాలు నిషేధించబడినవి. ఎందుకంటే అవి మరణాన్ని సూచిస్తాయి కనుక, మిథ్యా భావనలతో కూడుకొన్న అనుభవాలు, లోకాతీతమైన కలలు కనడం జునిల మతంలో ఊహించరానివి. మతకర్మలు చేయునపుడు మంత్రోచ్ఛారణ తప్పు పోకూడదు. కలహశీలురు, అమిత వాంఛాపూరితులను సందేహాస్పదంగా పరిగణించబడుతారు. కులాసాగా ఉండటం, నిశ్చలమనస్సు కలిగి ఉండటం, సమాజంలో ప్రతి ఒక్కరికీ ప్రశాంతత చేకూర్చే మనస్తత్వం కలిగి ఉండటం అదర్శప్రాయమైనవి. మితవాద స్వభావం (moderation) సహకార స్వభావం ఆదరించబడతాయి. మతకర్మలలో మానసికోద్వేగాలు (emotions) బహిర్గతం కావు. వీరినాయకులు దర్పం ప్రదర్శించరు. తమ తోటి సభ్యులకు అతీతంగా ప్రత్యేక మన్ననలు పొంద ఇష్టపడరు. బలవంతంగా ఈ నాయకులను తమ విధి ధర్మాలను నిర్వహింపచేస్తారు.

క్వాకిటే (Kwakiutl)

క్వాకిటేలను ఫ్రాంజ్ బోయస్ అధ్యయనం చేసినాడు. ఈ రెడ్ ఇండియన్‌ల నివాస స్థలం అలస్కా తీర ప్రాంతం. వీరు సంపన్నవంతులు. మిగతా తెగల కంటే వీరు సాంకేతికంగా వృద్ధి చెందినవారు. వీళ్ళ గృహాలు, మత కర్మలు జరుపుకోవడానికి పెద్ద చావళ్ళు, టోట్‌మ్ దుంగలు మున్నగువాటిని దేవదారు కలపతో నిర్మించబడి వుంటాయి. ఎలుగు, తిమింగలం, కాకిజాతికి చెందిన పక్షి (raven) మున్నగు జంతువుల చిత్రాలు తమ గృహాలలో పనిముట్ల మీద మరియు తమ శరీరాల మీద ప్రకాశవంతమైన ప్రధాన భావాలు (motifs) ని చిత్రీకరింపబడి ఉంటాయి. వీళ్ళు విపరీతమైన తత్పరత (ecstay) తో నాట్యం చేస్తారు. ఈ సమయాలలో వీరి నాయకుడు తీవ్ర పిచ్చితనంతో వ్యవహరిస్తాడు. ఒక్కొక్కసారి నిప్పు కణికలు ప్రేక్షకుల మీదికి విసిరి వేస్తాడు. వీరిది పూర్వం నరమాంస భక్షణ సమాజం (cannibal-society). నృత్యంలో ఉపదేశార్థి (imitative) తో బాటు ఒక మృతదేహం ఉంటుంది. ఈ ఉపదేశార్థి ప్రేక్షకులలో ఒకరిని కొరికి మాంసాన్ని విపరీతంగా చీదరించుకొంటూ ఆరగిస్తాడు. నరమాంస భక్షణతో అనుసంధించబడిన ఈ అసహ్యం చాలా కీలకమైనది. ఈ మృతదేహాలతో సంబంధించిన క్రతువు (necrophilic rite) లో పాల్గొనడం ద్వారా అతీత శక్తులను పొందుతారు. ఈ అతీత శక్తులు ఘోరమైనధిక్కారంతో మానవుల సహజ ప్రవృత్తులలోనే నివాస ముంటాయని వీరు నమ్ముతారు. అతి జగుప్సాకరమైన నరమాంస భక్షణ ద్వారా, మృతదేహం చుట్టూ నృత్యం చేయడం ద్వారా ఈ అతీత శక్తులను వశపరచుకోవచ్చునని క్వాకిటే ల నమ్మకం.

ఆస్తికి సంబంధించిన క్వాకిటేల వైఖరి చాలా ఆవేశ పూరితమైనది. వినియోగం వలన కాక, ప్రదర్శన ద్వారా ఆస్తికి విలువ కలుగుతుందని వీరు విశ్వసిస్తారు. సెడార్ బెరడులతో తయారు చేసిన దుప్పట్లు, కాప్పర్ అనే రాగి అచ్చు పలకలు (copper) , తెల్ల పడవలు, గవ్వల డబ్బు, కాండిల్ చేప నూనె మున్నగునవి వీరికి ముఖ్యమైన ఆస్తులు. గవ్వల డబ్బు (shell money) ను అత్యధిక వడ్డీలకు అప్పుగా ఇస్తారు. అప్పు లివ్వడం చిన్నతనం నుండే అలవాటవుతుంది.

పోట్ లాచ్ (pot latch) వీరికి అత్యంత ముఖ్యమైన మతకర్మ, విందు మరియు సంపద సమరం. సంపన్నవంతుడు తాను పోగు చేసిన సంపదనంతా ప్రత్యర్థులకు పంచుతాడు. లేక సంపాదన భస్మీపటలం కావిస్తాడు. తద్వారా తన ప్రత్యర్థులను సవాలు చేస్తాడు. అవమాన పరుస్తాడు, తృణీకారానికి గురి చేస్తాడు. ప్రత్యర్థులు తిరిగి అంతకంటే ఎక్కువ ఆస్తిని పంపకం చేయడమో కాల్చివేయడమో చేయాలి.

క్వాలిటీల వివాహతంతులో కూడా ఈ విధమైన ఆర్భాటం చోటుచేసి కొంటుంది. పెళ్ళికొడువైపువారు పెళ్ళి కూతురి తండ్రిని బహుమతులతో ముంచెత్తుతారు. దీనికి ప్రతిగా పెళ్ళికూతురి తండ్రి విలువైన కాండిల్ చేపనూనెతో

BRAOU

పెద్దమంటను వెలిగిస్తాడు. వేడికి శరీరాలు కమిలిపోతున్నా పెళ్ళి బృందం వెనుదీయక మంట దగ్గరే కూర్చొని ఉంటారు.

సహజమైన మరణం జరిగినా దాన్ని ప్రత్యర్థుల ద్రోహ చర్యగా భావించి మతపరమైన సంస్కారం ద్వారా పగ సాధిస్తారు. ఏ మాత్రం సంబంధం లేని అమాయకులు వీటికి బలి అవుతారు. వివాహేతర సంబంధ అపవాదుతో తనింటికి తిరిగి వచ్చిన స్త్రీ ఆత్మహత్య పాల్పడుతుంది. తండ్రి చేత దెబ్బలు తినిన తనయుడు అపమానానికి గురి అవుతాడు. అవమానాన్ని పోగొట్టుకోవాలంటే పాట్లాచ్ ఏర్పాటు చేయాలి. లేక హెడ్ హంటింగ్ (Head huntings) చేయాలి, ఈ రెండూ వీలుకాకపోతే ఆత్మహత్య చేసుకోవాలి. ఈ విధంగా క్వాకిటీలలో ఆదర్శప్రాయ ప్రవర్తన సంస్కారపంతంగా నిర్వచించాలంటే ఉన్మాదం అని అనాలి.

దోబూ (Dobu)

దోబూల నివాస స్థలం పసిఫిక్ మహాసముద్రంలోని మలనీషియన్ ద్వీపాలు. వీరిని రియో ఫార్ థ్యూన్ అధ్యయనం చేసినాడు. వీరు కూలీ వలయంలో ట్రోబ్రియాండర్లతో పాటు భాగస్వాములు. అంతులేని విరోధం ఎడతెగని శత్రుత్వం కలిగిన ప్రజలు వీరు. యామ్ (Yam) (దుంప) తోట వ్యవసాయంలో సమృద్ధి అయిన పంటకోసం మంత్రాలను (charms) ఉపయోగిస్తారు. అదేవిధంగా తమ ప్రత్యర్థుల వ్యవసాయం నష్టపోవడానికి మంత్ర ప్రయత్నాలు చేస్తారు. తోట సేద్యంలో నష్టపోతే హానికరమైన ఇంద్రజాల ప్రభావంగా భావిస్తారు. వీరి జీవితమంతా రహస్యమయం, విశ్వాస ఘాతక వైరుధ్యమయం, వ్యభిచారం సర్వసామాన్యం. అయితే దీని పర్యవసానం, ఈర్ష్యా ద్వేషాలతో కూడిన విస్ఫోటాలు. బాధితుడైన భర్త తన భార్య వంట పాత్రలను పగులకొడితే దానికి ప్రత్యుత్తరంగా ఆమె భర్త కుక్కను కొడుతుంది. అతి విరళమయిన సందర్భాలలో భర్త ఆత్మహత్యకు పాల్పడుతాడు. అయితే ప్రాణాంతకం కాని చేపవిషం తీసుకొని తనకు జరిగిన అన్యాయాన్ని అవమానానికి విరుగుడు చేసికొంటాడు.

దోబూలు మాంత్రిక విద్యలో సిద్ధహస్తులు. తమకు నచ్చని వారిపై మంత్ర ప్రయోగాలు చేసి వారిని హింసించడం వీరికి సామాన్యమయిన అలవాటు. మంత్ర ప్రయోగాలకు విరుగుడు కూడా వీరికి తెలుసు. కొంతమంది కొన్ని ప్రత్యేక వ్యాధులు కలగజేసే మంత్రశక్తులు, వీటి చికిత్సా విధానాలు ఏకస్వామ్యంగా కలిగి ఉంటారు. అతీత శక్తుల పేర్లు చాలా రహస్యమైనవి. వీటిని చెల్లించుకోవాలంటే రుసుము చెల్లించు కోవాలి లేదా వారసత్వంగా పొందాలి. మతం వ్యక్తిపరమైన స్వంత ఆస్తి. కూలా వినిమయంలలో కూడా ఇంద్రజాల యుక్తులు పన్ని, ఎక్కువ మంది భాగస్వాములు కలిగిన వ్యక్తిని అంతమొందించ ప్రయత్నిస్తారు. దోబూస్త్రీలను ఎగిరే మంత్రగత్తెలు (flying witches) గా భావిస్తారు. భర్తగానీ భార్యకాని చనిపోతే బ్రతికి వున్నవారు కారణమవుతారు. మరణ సంతాపం సందేహ భరితంగా, ద్వేషపూరిత పరిస్థితులలో జరుగుతుంది. దోబూలు సహజంగా చిర చిరలాడుతూ ముఖం ముడుచుకొని ఉంటారు. సంతోషంతో నవ్వుకోవడం వారికి తిరస్కారం. ఉల్లాస వినోదాలు తోటలలోని దుంపలు వృద్ధి చెందనీయవని వీరి నమ్మకం. మోసం, దొంగతనం, మంత్రకు యుక్తులు, విషపూరిత ప్రవృత్తి దోబూల ఆదర్శప్రాయమైన మూర్తిమత్వం (personality). క్రూరత్వం, అపనమ్మకం అనే నమ్మకమైన పరికరాలతో వీరు జీవితాంతం పెనుగులాడుతారు. జీవితాన్ని దుర్లభం చేయడానికి, భరించలేని విధంగా చేయడానికి దోబూలు కృతనిశ్చయులై ఉంటారు.

పై మూడు సమాజాలలో బెనిడిక్ట్ సంస్కృతి విన్యాసాన్ని విశదీకరిస్తుంది. ఈ విన్యాసం అత్యావశ్యకంగా మానసికోద్వేగ మయినది. మొత్తం సంస్కృతి మానసికోద్వేగ భరితమై ఉన్నట్లు గోచరిస్తుంది. క్వాకిటే, దోబూలను దయెనీషియన్ (Dionysian) అని, జునిలను అపొలోనియన్ (Apollonian) అని అభివర్ణిస్తుంది. దయెనీషియన్ నమూనాలో వ్యక్తులు ఎవరికి వారు తమ వ్యక్తిత్వాన్ని అసూయతో నిలుపుకొంటూ, మానసికోద్వేగం తాత్కాలికోన్మాదం కలిగి ప్రవర్తిస్తుంటారు. అపోలోనియన్ నమూనాలో వ్యక్తులు మితవాద స్వభావం కలిగి సహకార సహాయలందించుకొంటూ సామూహిక జీవితాన్ని గడుపుతారు. ఈ ఉదాహరణ ద్వారా తెలిసికోవలసిది ఏమిటంటే (1) సంస్కృతికి సంగతత్వం (consistency) ఉంటుంది. 2) ఆచార సంప్రదాయాలలో అట్టడుగున వున్నది మానసికోద్వేగం (emotion).

BRAOU

4.5 సారాంశం

ఈ పాఠ్యాంశంలో మీరు (1) టైలర్ తన పరిణామ సిద్ధాంతం ద్వారా సంస్కృతి అధ్యయనాన్ని ఎట్లా వివరించాడో అంతేకాకుండా సంస్కృతికి మతానికి సంబంధించిన ఆయన కృషిని తెలుసుకొన్నారు. 2) మలినోవిస్కీ తన ప్రకార్యకరణ సిద్ధాంతాన్ని ఎట్లా విశదకరించాడో మరియు సంస్కృతి, సంస్థ, మతం మొదలైన అంశాలకు అతను ఇచ్చిన వివరణను అవగాహన చేసికొని ఉంటారు. 3) బెనిడిక్ట్ సంస్కృతీ సమగ్రతను ఉదాహరణలతో ఎట్లా వివరించాడో తెలుసుకొన్నారు. ఈ ముగ్గురి శాస్త్రజ్ఞుల సిద్ధాంతాల ఆధారంగా సంస్కృతిని భిన్న దృక్పథాలలో పరిక్షించి విశ్లేషించవచ్చునని తెలుసుకొన్నారు.

4.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. సంస్కృతిని నిర్వచించి, సంస్కృతి అవగాహనకు టైలర్ చేసిన కృషిని వివరింపుము.
2. ప్రకార్యకరణ సిద్ధాంతానికి మలినోవిస్కీ ఇచ్చిన వివరణను తెలుపుము.
3. సంస్కృతి సమగ్రతను బెసిడిక్ట్ ఎట్లా ఉదాహరణలతో వివరించిందో వివరింపుము.

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. టైలర్ పరిణామ సిద్ధాంతము
2. సంస్థ
3. సంస్కృతి సమగ్రత

BRAOU

4.7 చదవవలసిన పుస్తకాలు

1. Bohanan, P and Glazer, M (Eds): (1973) — High Points in Anthropology, New York, Alfred A knopf.
2. Moore, J.D. (1997) — Visions of Culture, New Delhi : Altamira.
3. Munirathnam Reddy A. (1985) : — Saamajikamanava Sastram, Hyderabad, Telugu Academi.
4. Upadhyay, V.S. Pandey G : — History of Anthropological Thought, New Delhi Concept Publishing Company.

భాగం-5 : పరిణామవాదం, పరివ్యాప్తి వాదం, నిర్మాణ ప్రక్రార్యకరణ వాదం

విషయక్రమం

5.0 లక్ష్యాలు

5.1 పరిచయం

5.2 పరిణామ వాదం

- 5.2.1 ఏక శాఖీయ పరిణామవాదం
- 5.2.2 విశ్వజనీన పరిణామవాదం
- 5.2.3 బహు శాఖీయ పరిణామవాదం
- 5.2.4 విశిష్ట, సాధారణ సిద్ధాంతం

5.3 సంస్కృతీ పరవ్యాప్తివాదం

- 5.3.1 బ్రిటీష్, పరివ్యాప్తివాదం
- 5.3.2 జర్మన్, ఆస్ట్రియన్ పరివ్యాప్తివాదం
- 5.3.3 అమెరికన్ విస్తరణవాద సంప్రదాయం

5.4 నిర్మాణ, ప్రక్రార్యకరణ వాదం

- 5.4.1 రాడ్ క్లిఫ్ బ్రౌన్
- 5.4.2 మలినోవిస్కి

5.5 సారాంశం

5.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

5.7 చదవవలసిన పుస్తకాలు

BRAOU

5.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- పరిణామవాదంలోని ముఖ్య లక్షణాలు వివరించగలరు;
- పరిణామ వాదంలో ముఖ్య వర్గాలు వాటి విమర్శల గురించి చర్చించగలరు;
- పరివ్యాప్తి వాదం, అందులోని రకాలు వాటి పై గల విమర్శలను వివరించగలరు;
- నిర్మాణ ప్రక్రార్యకరణ వాదం అంటే ఏమిటో వాటిపై గల విమర్శలను తెలుపగలరు.

5.1 పరిచయం

సామాజిక మానవశాస్త్రంలో అనేక సిద్ధాంతాలు ప్రవేశపెట్టబడినవి. చాలావరకు ఈ సిద్ధాంతాలు సంస్కృతి, సమాజం, మానవుల సహజ స్వభావం అనే అంశాలకు సంబంధించినవి. ఈ సిద్ధాంతాలు పై అంశాల గురించి సాధారణీకరణ (generalizations) లను చేయడానికి, ఈ అంశాల ప్రత్యేకతలు, విశిష్టతల గురించి తెలియజేస్తాయి.

మొదటి సిద్ధాంతం పరిణామవాదం. జీవశాస్త్రంలో జైవిక పరిణామ సిద్ధాంతాన్ని డార్విన్ ప్రతిపాదించిన అనంతరం సామాజిక మానవ శాస్త్రంలో అదే భావనను ఉపయోగించుకోవడం జరిగింది. ఏ పంథాలో అయితే జైవిక పరిణామం సాగిందో ఇంచుమించు అదే విధంగా సమాజము సంస్కృతి లు కూడా పరిణామం చెందినాయి అని భావించబడింది. పై రెండు పరిణామాలలో కొంత వ్యత్యాసం ఉండినా, మానవ సమాజానికి పరిణామం చెందే సవభావం కలదు అని నిరూపించడం జరిగింది. పరిణామం ఎలా జరుగుతుంది, జరిగిందని ఎలా తెలుసుకొంటాము, జరగడానికి దోహదపడే ప్రేరకాలు అనే అంశాలను పరిణామవాదులు విశ్లేషించినారు. ఆధునిక మానవ శాస్త్రంలో పరిణామవాదానికి అత్యంత ఆదరణ, విశిష్టత కలదు. కొన్ని సూత్రాల ప్రాతిపదికల ఆధారంగా పరిణామాన్ని పరిశీలించడం వలన కొన్ని రకాలైన పరిణామ సిద్ధాంతాలు అవతరించినాయి. ఇవి

1. ఏకశాఖీయ పరిణామ వాదం (Unilineal evolution)
2. విశ్వజనీన పరిణామవాదం (Universal evolution)
3. బహుశాఖీయ పరిణామవాదం (Multilinear evolution)
4. అవకలన పరిణామవాదం (Differential evolution)
5. సాధారణ, నిర్దిష్ట పరిణామవాదం (General and specific evolution)

ఈ భాగంలోని రెండవ సిద్ధాంతం పరివ్యాప్తి వాదం. ఈ సిద్ధాంతము పరిణామవాదానికి వ్యతిరేకంగా ప్రతిపాదించబడినాయి. సిద్ధాంతపరంగా ఈ వాదం అంతగా ప్రతిభావించకపోయినా, ప్రపంచంలోని నలుమూలలా ఉన్న అనేక మానవ సమాజాల అధ్యయనం సంస్కృతీ లక్షణాల సంకలనం ఈ వాదం ద్వారా జరిగినవే. ప్రపంచంలోని వివిధ సంస్కృతులను వర్గీకరించడం కూడా ఈ వాదనపరంగా జరిగినవే. సంస్కృతీ లక్షణాలు ఒక సమాజం నుంచి ఇంకొక సమాజానికి వ్యాప్తి చెందడం వలన సమాజాలు అభివృద్ధి చెందుతాయి. సంస్కృతి కేవలం మానవ శరీరానికి లేక మనస్సుకు సంబంధించిన విషయం కాదు. సంస్కృతికి చరిత్ర ఉంటుంది. చరిత్ర సంఘటనల ప్రభావంగా సమాజాలు ఒకదానితో ఒకటి సంపర్కం ఏర్పరచుకోవడం సంస్కృతీ లక్షణాలు పరివ్యాప్తి చెందడం జరుగుతుంది. పరివ్యాప్తి సిద్ధాంతం కొన్ని ప్రాథమిక ప్రమాణాల ఆధారంగా మరియు చారిత్రాత్మక దృక్పథంతో ప్రతిపాదించబడింది.

ముఖ్యంగా మూడు రకాల సిద్ధాంత సంప్రదాయ వర్గాలు తనదైన శైలిలో పరివ్యాప్తి వాదాన్ని వినిపిస్తాయి. అవి.

1) ఏకసంస్కృతీ కేంద్ర పరివ్యాప్తి వాదం (Uniculture centre diffusionism) లేదా బ్రిటిష్ పరివ్యాప్తి వాదం
2. బహు సంస్కృతీ కేంద్ర పరివ్యాప్తి వాదం (జర్మన్) (Multiculture - centre diffusionism)
3) సంస్కృతీ క్షేత్ర పరివ్యాప్త వాదం (culture area diffusionism) లేదా అమెరికన్ విస్తరణ వాదం (American distributionism)

ఈ మూడు ఆలోచనా సంప్రదాయాలను (Schools of thought) ముందు పుటలలో వివరించడం జరిగింది.

ఈ భాగం చివరి సిద్ధాంతం నిర్మాణ ప్రకార్యకరణ వాదం (structural functionalism) ఒక stage లో మానవ శాస్త్రం స్తబ్ధత (inertia) కు గురి అయినప్పుడు నిర్మాణ ప్రకార్యకరణ వాదం మానవ శాస్త్ర రక్షణకు, ఉద్భవించింది. ఈ వాదన బలమైన శక్తితో సమాజం సంస్కృతులను అధ్యయనం చేయడానికి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పింది. ఒక విధంగా ఈ సిద్ధాంతం మానవ శాస్త్ర చరిత్రలో అత్యంత ప్రతిభావంతమైనదే కాక అనేక సంబంధిత భావాలు, వాదనలు, నమూనాలు ఉద్భవించడానికి దోహదపడినాయి. ముఖ్యంగా ఈ వాదన ప్రకారం సంఘాన్ని సంస్కృతిని సమగ్రంగా అధ్యయనం చేసి సమగ్ర వ్యవస్థగా తెలుసుకోవలె. సమాజానికి నిర్మితి ఉంటుంది. సంస్కృతికి ప్రకార్యం ఉంటుంది. ఒక్కొక్క సంస్కృతీ అంశం ఇంకొక అంశంతో ముడిపడి ఉంటుంది. ఏ విధంగా అయితే జీవ ప్రాణికి నిర్మితి ప్రకార్యం ఉంటుందో అచందాన సమాజానికి సంస్కృతికి నిర్మితి, ప్రకార్యం ఉంటుందని ఈ సిద్ధాంతం ప్రకటిస్తుంది. ఈ భాగంలో మలినోస్కీ ప్రతిపాదించిన ప్రకార్యకరణ వాదం(functionalism) రాడ్‌క్లిఫ్ బ్రౌన్ ప్రతిపాదించిన నిర్మాణ ప్రకార్య కరణ వాదాలని (structural functionalism) ముందు పుటలలో వివరించడం జరిగింది.

5.2 పరిణామ వాదం (EVOLUTIONISM)

పరిణామం (evolution) అనేది క్లిష్టమైన జైవిక ప్రక్రియ. మొదట జీవశాస్త్రంలోనే ఈ భావన అంకురించింది. అనాక్సిమాండర్ (BC 610-547) అనే గ్రీకు శాస్త్రవేత్త జగత్పరిణామం, జీవపరిణామం, అనిశ్చితి మూలపదార్థం నుండి జరిగినవని ప్రతిపాదించినాడు. ఛార్లెస్ డార్విన్ (charles darwin) తన పరిశోధనల ఆధారంగా జాతుల ఉద్భవం (origin of species) అనే గ్రంథాన్ని రచించినాడు. డార్విన్ సిద్ధాంతం ప్రకారం జీవప్రాణులు అవతరించడం, ప్రగతి చెందడం, పరిణామ క్రమంలో (evolutionary order) జరుగుతుంది. జీవులు జీవనోపాధికి, తమ ఉనికిని రక్షించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటాయి. ఈ సిద్ధాంతంలో యోగ్యతముల సార్థక

BRAOU

జీవనం (Survival of the fittest) మరియు ప్రకృతి ఎంపిక (Natural selection) అనే భావనలు అత్యంత కీలకమైనవి. ఈ భావాలు సామాజిక మానవ శాస్త్రజ్ఞులను ప్రభావితం చేసినాయి. వీరు జైవిక పరిణామం ఎలా సాగిందో అదే చందాన సామాజిక, సాంస్కృతిక పరిణామం కూడా జరిగింది అని భావించినారు. నిమ్న స్థాయి నుంచి ఉన్నత స్థానానికి, సాధర్మ్యం నుండి (homogentity) నుండి వైధర్మ్యానికి (heterogenity) సాధారణ నిర్మితినుండి సంక్లిష్ట నిర్మితికి, ఏకత్వం నుంచి భిన్నత్వానికి రూపాంతరం చెందడమే పరిణామ సిద్ధాంతంలో ప్రాధామిక సారం.

మానవుడు సంస్కృతిని రూపొందించుకొనే సామర్థ్యముతో ఉద్భవించినాడు. జీవరాశిలో ఆ సామర్థ్యం కలిగిన ఏకైక జాతి మనిషి మాత్రమే. ఈ సామర్థంతో మానవుడు తన పరిసరాలకు, పరిస్థితులకు అనుగుణంగా అనేక మార్పులు సదుపాయాలు, కృత్రిమంగా కలుగజేసుకొని తన ఆవరణానికి తగినట్టుగా అనుకరణ సాధించి ప్రపంచంలో మారుమూల ప్రదేశాలకు విస్తరించినాడు. ప్రాకృత కాలంలో సంస్కృతి అల్ప ప్రమాణ స్థాయిలో ఉండి, మానవులు చిన్న గుంపులలో సంచార జీవితం గుడుపుతూ ప్రకృతిలో ఒక భాగంగా మెలిగేవారు. ఈ దశ నుండి నేటి సంశ్లిష్ట నాగరికతా సంస్కృతికి పరివర్తనా ప్రక్రియనే సాంస్కృతిక పరిణామం అని అంటారు. సంశ్లిష్టదిశగా సమాజంలో జరిగిన మార్పులు మాత్రమే సంస్కృతీ పరిణామంగా భావించబడింది. డార్విన్ ప్రతిపాదించిన 'మార్పుల సంక్రమణం' (descent with modification) భావనను అంగీకరించరు. జీవశాస్త్రంలోని పరిణామ భావనను యథాతథంగా సంస్కృతీ పరిణామంతో అన్వయించుకోవడం కష్టతరం. కొన్ని జాతులు నశించిపోవడం, మరికొన్ని పరివర్తనకు లోనుకావడం, కొత్తగా కొన్ని ప్రాణులు ఉద్భవించడం జీవశాస్త్ర పరిణామంలో జరిగే ప్రక్రియలే. అయితే సాంస్కృతిక పరిణామంలో జాతులు సమాజాలు నశించిపోవడాన్ని పరిణామమనలేము. అయితే పురోగమానుక్రమ (progressive order) పరివర్తన లే పరిణామం అని కూడా అనలేము. ఎందుకంటే 'పురోగతి' అన్న భావానికి నిర్దిష్టమైన ప్రమాణాలు, పరిధి లేవు. కాబట్టి సమకాలీన ఆటవిక తెగలలో పరిణామం జరగటం లేదు అని అనలేము. సమాజాలన్నీ సర్వదా సమతౌల్య (Equilibrium) తో స్థితిలో ఉంటాయని అనలేము. లేక ఆధునిక, పారిశ్రామిక, నగర నాగరికతా దిశలో పయనించడమే పరిణామం అని కూడా అనలేము. ఏ రీతిలో, ఏ దిశలో, ఎంత వైవిధ్యంలో, ఎంత గమన శక్తితో, ఎంత కాలపరిమితితో పరివర్తనలు మానవ సమాజాలలో జరుగుతాయో ఊహించలేము. మానవ సమాజ, సంస్కృతి వైవిధ్యం కారణంగా పరిణామం సంశ్లిష్టమైన ప్రక్రియగా రూపొందుతుంది. ఇన్ని చిక్కులు గల మానవ సమాజ, సంస్కృతీ పరిణామాన్ని విశదీకరించడానికి కొన్ని ప్రత్యేకమైన సంప్రదాయాలు (schools of thought) మనముందున్నాయి. వీటిని రాబోవు పుటలలో పరిశీలిద్దాం.

5.2.1 ఏక శాఖీయ పరిణామ వాదం

మానవ సమాజం ఊర్ధ్వాభిముఖంగా ఒక శాఖీయ దిశవో క్రమబద్ధమైన దశలలో పరిణామం చెందుతుంది. ఈ ఆలోచనా భావమే ఏకశాఖీయ పరిణామ వాద మూల సారాంశం. ఈ వాదం మానవ సమాజం, సంస్కృతి మొత్తాలకు నిర్దేశించబడింది. వివిధ మానవ సమాజాలు సంస్కృతులు ప్రత్యేక ఉనికి కలిగిన సమూహాలుగా భావించబడలేదు. ఈ విభిన్న సమూహాలన్నీ ఒకే ఒక మానవ సమాజానికి సంబంధించినవిగా పరిగణించబడినాయి. ఈ సిద్ధాంత కర్తలు అనేకులు. క్రింది టేబుల్ (table) శాస్త్రజ్ఞుల పేర్లు, వారు రచించిన పుస్తకాలు, వారు ఏ అంశాన్ని ప్రస్పుటం చేసినారు అన్న విషయాలు పొందుపరచబడినాయి.

ఏక శాఖీయ పరిణామం ప్రతిపాదించిన శాస్త్రజ్ఞులు వారి ప్రముఖ గ్రంథాలు, ప్రధాన్య విషయం

శాస్త్రజ్ఞని పేరు	గ్రంథం పేరు	ప్రధాన్య విషయం
1. సర్ హెన్రీ మెయిన్ (Sir Henry Maine)	ప్రాచీన చట్టం (Ancient Law)	పితృస్వామ్య అధికారం (Patriarchy)
2. జె.ఎఫ్. మెక్లీనన్ (J.F. Mcleanan)	ఆదిమజాతి వివాహం (Primitive marriage)	వివాహ పరిణామం (Evolution of marriage)

3. జె.జె. బెఖోఫెన్ (J.J. Bachefen)	తల్లి హక్కు (Mother right)	తల్లిహక్కు (Matriarchy)
4. విలియం రాబర్ట్సన్ స్మిత్ (William robertson smith)	ప్రాచీన అరేబియాలో బంధుత్వం, వివాహం (Kinship & marriage in ancient Arabic)	
5. సర్‌జాన్ లబక్ (Sir John Lubbock)	నాగరికతా ప్రాదుర్భావం (The origion of civilization)	సంస్కృతియొక్క వివిధ దశలు (different stages of culture)
6. లూయీ హెన్రీ మోర్గాన్ (Lowie Henry Morgan)	ప్రాచీన సమాజం (Ancient Society)	(Arts of subsistence kinship, family)
7. ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్ (Edward Burnett Tylor)	ఆదిమ సంస్కృతి (Primitive culture)	సంస్కృతీ పరిణామం (cultural evolution)
8. సర్‌జేమ్స్ జార్జి ఫ్రేజర్ (Sir James George Frazer)	గోల్డెన్ బవ్ (The Golden Bough)	మతం

ఈ పందొమ్మిదవ శతాబ్దం సనాతన పరిణామ వాదులు అనాటి దేశకాల పరిస్థితుల దృష్ట్యా సంస్కృతిని ప్రకృతి శాస్త్రపరంగా అధ్యయనం చేయ సంకల్పించింది. సంస్కృతి భౌతికానుసరణానికి లేక ప్రకృతి పదార్థ చరిత్రకు (naturalistic) సంబంధించింది. టైలర్ అందుకే 'సంస్కృతీ శాస్త్రం' (The science of culture) గా మానవ శాస్త్రాన్ని అభివర్ణించినాడు. ప్రకృతి సిద్ధంగా (natural) క్రమపరిణామంగా (step by step) సంస్కృతి వృద్ధి చెందుతుంది. ఈ వాదంలో అంతర్గతంగా దాగివున్న సారాంశం ఏమిటంటే, సామాజిక జీవిగా, మానవునికి, ప్రకృతిసిద్ధంగా సంక్రమించిన మేధాశక్తి (capacity) ఆధారంగా పురోగతి రూపొందించబడింది. పరిణామ సిద్ధాంతాన్ని కొన్ని ప్రకృతి న్యాయ సూత్రాల (Laws of nature) ద్వారా విశదీకరిస్తాడు. ఒక సూత్రం ఏమిటంటే: పరిణామం క్రమబద్ధమై ఉంటుంది. అది తనదైన స్వంత తర్కం ఆధారంగా క్రమబద్ధమైన సంఘటనలను నిర్దేశిస్తుంది. తుది దశలు ముందు దశలను సూచిస్తుంది. ఎందుకంటే ముందు దశ లేకుంటే తుది దశ అసాధ్యం కనుక. ఈ సూత్రం ఆధారంగా ఏక శాఖీయ పరిణామ వాదులు సంఘటనలు, లక్షణాలు మధ్యగల సంబంధాలను పరిశీలిస్తారు.

పరిణామ ప్రాతిపదికలు

ఏక శాఖీయ పరిణామవాదులు తమ సిద్ధాంతాలను విశ్లేషించడానికి ముందుగా కొన్ని ప్రాతిపదికలు (postulates) లను ప్రతిపాదిస్తారు.

1. ప్రయోగపూర్వకంగా కూడబెట్టిన జ్ఞానం ద్వారా పరిణామం జరుగుతుంది.
2. మానవజాతి అనుభవాలు చాలావరకు ఒకే రీతియైన మార్గ మధ్యం (channels) ల ద్వారా సాగుతాయి. దీనికి అనుబంధంగా రెండు ఊహలు ప్రతిపాదించబడినాయి.
3. స్వారూప్య పరిస్థితులలో మానవ అవసరాలు ఒకటిగా ఉంటాయి.
4. ఏ మానవుల మెదడు ఎక్కడైనా ఒకే విధంగా ఉంటుంది. కాబట్టి, మానసిక సూత్రాల ప్రక్రియలేక ఆచరణ (operation) ఒకే విధంగా ఉంటుంది. దీనినే మోర్గాన్ మానవ జాతి మానసిక ఏకత్వం (psychic unity of man kind) అని పిలుస్తాడు.

BRAOU

పై ఆధారాంశాలను (premises) మోర్గాన్ ప్రతిపాదించాడు. అయితే రెండవ అంశాన్ని అదే అర్థం వచ్చే విధంగా టైలర్ మరొక ప్రతిపాదన చేస్తాడు. అయన ప్రతిపాదనలు ముందు భాగంలో ఇవ్వబడినాయి.

ఏకశాఖీయ పరిణామ సిద్ధాంతాన్ని అనుసరించి సంస్కృతి నిర్దిష్టదశలలో ఏకరేఖా దశలో (linear) పరిణామం చెందుతుంది. మోర్గాన్, టైలర్‌లు మూడు దశలను గుర్తిస్తారు. 1. ఆటవిక దశ (savagery) 2. అనాగరికదశ (Barbarism) 3. నాగరిక దశ (civilization). ఆటవిక దశలోను, అనాగరిక దశలోను నిమ్న, మధ్య, ఉన్నత అనే ఉపదశలున్నాయి. ఈ దశలను మోర్గాన్ జాతికి సంబంధించిన కాలం (ethnic periods) అని పేర్కొంటాడు. ఒక్కక్క జాతి కాలానికి సంబంధించిన ప్రాతినిధ్య మానవ సమూహాలను జతచేస్తాడు. ఈ దశలను నిర్ణయించడానికి మోర్గాన్ నాలుగు సంస్కృతీ కార్యాలను ఆధారంగా చేసికొంటాడు. 1. నూతన కల్పనలు (inventions), కొత్త విషయాలు కనిపెట్టడం.(discoveries) 2. పరిపాలనా వ్యవస్థ భావన (Idea of govern) 3. కుటుంబ వ్యవస్థాపన (organisation of family) 4. ఆస్తి భావన (Idea of property)

ఉపదశలు	కాలం	ప్రాతినిధ్య సమూహాలు
1. నిమ్న ఆటవిక దశ	మానవజాతి ఆవిర్భావం నుంచి నిప్పు కనిపెట్టి చేపల ఆధారంగా జీవనం వరకు మాట్లాడడం ప్రారంభం	ప్రాథమిక నివాస స్థలాలు, ప్రాతినిధ్య సమాజం లేదు.
2. మధ్య ఆటవిక దశ	చేపల జీవనం నుండి విల్లంబులు కనిపెట్టడం వరకు	ఆస్ట్రేలియన్ ఆదిమవాసులు, పాలినేషియన్లు
3. ఉన్నత ఆటవిక దశ	విల్లంబులు కనిపెట్టడం నుంచి మట్టి పాత్రలు చేయుకళ నేర్చుకొన్నంతవరకు	హడ్సన్ బేవోని అతపస్కాన్ తెగలు, ఉత్తర దక్షణ అమెరికా లోని కొన్ని తెగలు
4. నిమ్న అనాగరిక దశ	తూర్పు పూర్వార్ధ గోళంలో జంతువులు మచ్చిక చేసి కోపడం వరకు, పశ్చిమ పూర్వార్ధ గోళంలో జొన్న మరియు సాగునీటి పంటలు నేర్చుకొన్నంత వరకు, ఇటుక-రాయితో నివాసాలు ఏర్పరచుకొన్నంతవరకు	అమెరికా తూర్పు మిస్సోరిలోని ఇండియన్‌లు, యూరప్, ఆఫ్రికాలోని మట్టి పాత్రలు జంతువుల మచ్చిక తెలిసిన తెగలు
5. మధ్య అనాగరికత దశ	ముడి ఖనిజం నుంచి ఇనుము వేరుచేయడం నేర్చుకొనినంతవరకు	మధ్య అమెరికా, పెరూ, మెక్సికో గ్రామాలలో నివశించే ఇండియన్‌లు, ఇనుము గురించి తెలిసిన బ్రిటన్‌లు
6. ఉన్నత అనాగరికత దశ	ఇనుము తయారు చేయడం నుంచి వాక్సంబంధమైన వర్ణమాల, సాహిత్య రచనల ఆవిర్భావం వరకు	హోమర్ కాలం నాటి గ్రీకులు రోము ఆవిర్భావానికి ముందున్న ఇటలీ తెగలు, సీసర్ కాలం నాటి జర్మన్ తెగలు

BRAOU

7. నాగరికత దశ	సాహిత్య ప్రతులు, ఈజిప్షియన్ చిత్రకార లిపి	ప్రాచీన, ఆధునిక భాగాలుగా విభజింపబడింది; ప్రాచీన ఈజిప్టు, రోమ్ నాగరికతలు

జీవనోపాధికళలు (arts of subsistence) ల ద్వారా కూడా మోర్గాన్ పరిణామాన్ని వివరిస్తాడు. ఆహారోత్పత్తిని ఆదేశించే శక్తిని పొందటం వలన జీవనోపాధి ఆధారాలను విస్తరింపజేసుకోవడం వలన మానవ జాతి ఇతర ప్రదేశాలకు వ్యాపించగలిగిందని, అధిక జన సాంద్రత కలిగిన జాతులు (Nations) ఎక్కువైనాయని మోర్గాన్ అంటాడు. మోర్గాన్ ముఖ్యంగా ఐదు రకాలైన జీవనోపాధి ఉత్పత్తి మూలాలను గుర్తిస్తాడు. ఇవి.

1. ప్రకృతి ఆధారమైన జీవనోపాధి, 2. చేపల ఆధారమైన జీవనోపాధి, 3. వ్యవసాయం ద్వారా జీవనోపాధి, 4. మాంసం, పాలు ఆధారమైన జీవనోపాధి, 5.క్షేత్ర వ్యవసాయం ద్వారా అపరిమితమైన జీవనోపాధి.

ఈ ఐదు జీవనోపాధి ఆధారాలతో మోర్గాన్ వివిధ సమాజాలను పరిణామక్రమంలో వర్గీకరించ ప్రయత్నిస్తాడు. వీటితోపాటు ముఖ్యమైన సామాజిక సంస్థలను కూడా పరిణామ క్రమంలో వర్గీకరిస్తాడు.

వీటిలో కుటుంబ పరిణామాన్ని సమగ్రంగా చర్చిస్తాడు. ఆయన వర్గీకరణలో మానవ కుటుంబం ఐదు దశలలో పరిణామం చెందింది. అవి. 1. ఏక రక్త కుటుంబం (Consanguinal family) ఉదా :- మలయన్ సమాజం 2. సామాజిక వివాహ కుటుంబం (Punalvan family) ఉదా :- తరానియన్, గనోవానియన్ తెగలు 3. సమానాధికార కుటుంబం (syndyasmian family) 4. పితృస్వామిక కుటుంబం (patriarachical family) ఉదా :- హిబ్రూపశుపోషక తెగలు 5. ఏక వివాహ కుటుంబం (Monogamian family) ఉదా :- నాగరిక సమాజాలు

మోర్గాన్ జీవనోపాధి కళలు భౌతిక వాదానికి (materialism) బలం చేకూర్చినాయి. కార్ల్ మార్క్స్, ఏంగెల్స్, లెస్లీవైట్, మర్విన్ హారిస్ మున్నగు ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు మోర్గాన్ అభిప్రాయాలను తమ పరిశోధనలకు ఆధారం చేసుకొన్నారు.

టైలర్ పరిణామ సిద్ధాంతం గురించిన విషయాలు నాలుగవ భాగంలో వివరించబడింది. ఇతర ఏక శాఖీయ పరిణామవాదులు కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తమ సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తారు.

సర్‌హెన్రీమెయిన్ పితృస్వామిక కుటుంబం అతి ప్రాచీనమైనదనీ, క్రమంగా సంతతి, రాజ్యం పరిణామం చెందినాయని ప్రకటిస్తాడు. బెఖోఫన్ అభిప్రాయంలో ప్రాచీనకాలంలో మొదటగా మానవులు సంకర సంబంధాలతో దేవగణన న్యాయ (hetairism) దశలో ఉండి తరువాత తల్లి సంతతి అనే భావన ఆధారంగా 'తల్లి హక్కు' (mother right) వ్యవస్థ ఉద్భవించింది. కాలక్రమేణా ఈ వ్యవస్థ నుండి తండ్రి హక్కు వ్యవస్థ ఏర్పడినది అని ప్రకటిస్తాడు. జె.ఎఫ్. మెక్లేనన్ ప్రకారం మానవులు మొదట్లో సంకర సంబంధాలు కలిగి ఉండేవారని తరువాత పరిగ్రహణ వివాహాలు, దాని తరువాత బహు భార్యాత్వం (polygyny) ఏర్పడి, తద్వారా మాతృ వంశీయ వ్యవస్థ (matrilineal) ఏర్పడినాయి. కాలక్రమేణా ఈ వ్యవస్థల నుండి పితృస్వామిక వ్యవస్థ అవతరించి చిట్ట చివరకు ఏక వివాహ న్యాయం ఉద్భవించింది. జాన్‌లబక్ తన 'నాగరికత ప్రాదుర్భావము' అనే గ్రంథంలో మానవ పరిణామాన్ని రెండు దశలుగా వర్గీకరిస్తాడు. మొదటిది ప్రాచీన శిలాయుగ సంస్కృతి (Ancient stone age culture) రెండవది నవీన శిలాయుగ సంస్కృతి (New stone age culture)

విమర్శ

ఏక శాఖీయ పరిణామ వాదంలో కొన్ని బలహీనతలను విమర్శకులు సూచించినారు. ఈ పరిణామవాదులు విక్టోరియన్ ఇంగ్లాండు సమాజాన్ని అత్యంత పురోగమనం చెందినదిగా భావించి తమ స్వవర్గవాదం (ethnocen-

BRAOU

trism) ను చాటుకొన్నారనేది ప్రథమ విమర్శ. రెండవ ఆరోపణ ఏమిటంటే ఊహాజనిత చరిత్ర మూడవ విమర్శ ఏమిటంటే అన్ని సమాజాలు తప్పనిసరిగా ఏక శాఖపరంగా నిర్దిష్ట దశల ద్వారా పురోగమనం చెందవలసినదే అన్న భావన. పురోగమనం అనివార్యం అన్న భావన అంగీకారం కాదు అని విమర్శకులంటారు. ఇకపోతే చివరగా మానవ సమాజాలు స్వభావసిద్ధంగా ప్రకృతిపరంగా పరిణామం చెందుతాయి అనే పిడివాదం విమర్శకు గురికాబడింది. ఎందుకంటే అనేక మానవ సమాజాలలోని లక్షణాలు ఆ సమాజంలో జనించినవి కావు. సమాజాల మధ్య సంపర్కం ఏర్పడటం ద్వారా సంస్కృతి లక్షణాలు సమాజాల మధ్య విస్తృతంగా పరివ్యాప్తి (diffusion) చెందినాయని విమర్శకులు వాదించారు.

5.2.2 విశ్వజనీన పరిణామ వాదం (Universal Evolutions)

విశ్వజనీన పరిణామవాదాన్ని రూపొందించిన శాస్త్రజ్ఞుడు లెస్లీవైట్ (leslie white). ఆయన సిద్ధాంతం ప్రకారం సాంస్కృతిక సంస్థలన్నీ ప్రాథమికంగా ఉపయోగితా సంబంధితమై (utilitarian) ఉంటాయి. జంతువుల వలె మానవుడు తన బాహ్య ప్రపంచంతో ఒక ఒప్పందానికి రాక తప్పదు. ఉదాహరణకు మనిషి తన ఆహారాన్ని సంపాదించుకోవాలి. అలాగే పర్యావరణ ప్రభావాల నుంచి, శత్రువుల నుంచి తనను తాను కాపాడుకోవాలి. ఈ అవసరాలను సిద్ధించుకోవడానికి మానవుడు సంస్కృతిని సృష్టించుకొన్నాడు. కాబట్టి సంస్కృతి యొక్క ముఖ్య లక్ష్యం జీవితాన్ని పరిరక్షించుకోవడం మరియు శాశ్వితత్వాన్ని సిద్ధింపచేసుకోవడం. సంస్కృతికి సంబంధించిన అభిప్రాయాలు కూడా పరిణామ సిద్ధాంతాన్ని ప్రభావితం చేస్తాయి. తన సంస్కృతి భావనలో వైట్ సంకేత (sign) ప్రవర్తన, ప్రతీక (symbol) ప్రవర్తన, అని రెండుభావాలు ఉపయోగిస్తాడు. ఆయన ప్రకారం ఏ వస్తువులు లేక సంఘటనలైతే వాటి అర్థాలు వాటి భౌతికాకృతితో అంతర్గతమై ఉంటుందో లేక అంతర్గ నిజమని తోచేంత సన్నిహితంగా ఆకృతితో పోలిక కలిగి ఉంటుందో వాటిని సంకేతాలు అని అంటారు. ఏ వస్తువులు సంఘటనలకైతే వాటి సమిష్టి వినియోగదారుల విచక్షణతో అర్థం హేతుబద్ధంకాని విధంగా ఆపాదించబడి ఉంటుందో వాటిని ప్రతీకలు అని అంటారు. మానవులు తప్ప మిగిలిన జంతువుల ప్రవర్తన విలక్షణంగా సంకేత ప్రవర్తనై ఉంటుంది. మానవులు మాత్రమే సంకేత ప్రతీకాత్మక ప్రవర్తనను ప్రదర్శింపగలరు.

భాష ప్రతీకాత్మక ప్రవర్తనకు ప్రస్ఫుటమైన ఉదాహరణ. శబ్దం, ఆశబ్దం సూచించే ఏ వస్తువును లేక సంఘటనల మధ్య గల సంబంధాన్ని పరిశీలించినప్పుడు ప్రతీకల అహేతుబద్ధత అవగతమవుతుంది. అయితే ఒకసారి ఈ సంబంధం నాడీ వ్యవస్థలో పాతుకుపోయి నిబంధించబడితే ఒక పదానికి (శబ్దానికి) మన ప్రతిస్పందన ఎలా ఉంటుందంటే ఆ పదానికి అర్థం దాని శబ్దంలోనే దాగి ఉందేమో అనే విధంగా ఉంటుంది. అంటే శబ్దం దాని అర్థం ఒకటిగా పరిగణించబడుతుంది. మొదట ప్రతీకలుగా పనిచేసే శబ్దాలు క్రమేణా సంకేతాలుగా పనిచేయడం ప్రారంభిస్తాయి. ఉదాహరణకు ఎర్రని ట్రాఫిక్ దీపం వెలిగిన వెంటనే వాహన చోదకులు తమ వాహనాలను నిలుపుతారు. ఈ ప్రతిస్పందన ఉద్దేశ పూర్వకంగా కాక సహజంగానే జరుగుతుంది, అని భావిస్తాడు. ఏ విధంగా అయితే ఉరుములు మెరుపులలో వర్షం దాగి ఉందని అర్థం చేసుకొంటామో అదేవిధంగా ఎర్రని రంగులో 'ఆగుము' అనే సంకేతం దాని ఉందని అర్థం చేసికొని వాహనాన్ని అపుతారు. అయితే ఎర్రని రంగులో ఆ అర్థం ఉందనడానికి ఏ అంతర్గత కారణం లేదు. అందరూ ఒప్పుకుంటే ఎరుపు ఆకుపచ్చల రంగులు స్ఫురించే అర్థాలను తారుమారు చేసికొనవచ్చు. ఇక్కడ గమనించవలసిన ముఖ్య విషయమేమంటే ప్రతీకల అర్థం వాటిని ఉపయోగించే వినియోగదారులు (users) అపాదించినది, మన పెంపుడు కుక్క కొన్ని ముక్కలను అర్థం చేసికొని ఆ మాటల కనుగుణంగా ప్రవర్తిస్తుంది. అయితే ఆ మాటలకు అర్థాన్ని ఆపాదించినది కుక్క కాదు దాని యజమాని. ఆ మాటలు కుక్కకు సంకేతాలే కానీ ప్రతీకలు కావు. మనం ఎంత ప్రయత్నించినా మన జాతీయ పతాకానికి గల అర్థాన్ని దానికి వివరించలేము. అదే విధంగా అది సోమవారానికి ఆదివారానికి గల భేదాన్ని గ్రహించలేదు. మేనల్లుడు లేక చిన్నాయన కొడుకులకు మధ్యగల వ్యత్యాసాన్ని అర్థం చేసుకోలేదు. ఎందుకంటే వీటి అర్థం ఈ ప్రతీకలలో అంతర్గతమైనది కాదు.

మానవులు కాని జంతువులు స్వతహాగా ప్రతీకాత్మక లక్షణం లేనివి కావడం చేత వాటి ప్రవర్తన చాలా వరకు వాటి ఇంద్రియ స్పర్శ అవయవాలు ఆధారంగా జరుగుతాయి. అయితే ఇవి జైవికం కాని కొన్ని విషయాలను నేర్చుకోగలశక్తి

BRAOU

కలిగినవి. ఆ విధంగా నేర్చుకొనిన విషయాలను ఒక తరం నుంచి ఇంకొక తరానికి సంక్రమింప చేయగలరు. అయితే, ఈ నేర్చుకోబడిన విషయాలు పురోగమనం చెందవు. ప్రవర్ధమానమయేవి కావు.

ప్రపంచాన్ని ప్రతీకాత్మకంగా రూపకల్పన చేయగలరు. కాబట్టి మానవులు తమ ఇంద్రియ గ్రహ్య అనుభవాలకు అతీతంగా ఉండగల శక్తి కలిగినవారు. వారుచూడని ప్రదేశాల గురించి మాట్లాడగలరు. తాము పాల్గొనని సమావేశాల గురించి వ్యాక్యానించగలరు. గతించిన కాలం గురించి చింతన చేయగలరు. భవిష్యత్తు గురించి కలలు కనగలరు. అంతేకాక ఈ ప్రపంచంలో అస్తిత్వం లేని వాటిని సృష్టించగలరు. ప్రతీకాత్మక ప్రక్రియ మానవుల అనుభవాలను పురోగమనం చెందడానికి ప్రవర్ధమానం కాబడడానికి దోహదం చేస్తుంది. ఈ థైహికాతీతమైన (extrasomatic) సంప్రదాయం అంటే సంస్కృతి ఆధారంగా మానవులు పరిసరాలకు అనుకూలంగా ప్రవర్తిస్తూ దాన్ని తమ అవసరాలకు వాడుకొంటారు. వైట్ సంస్కృతిలో మూడు ముఖ్యమైన అంశాలను గుర్తిస్తాడు.

1. సాంకేతిక ఆర్థిక వ్యవస్థ (Techno economics), 2. సామాజిక వ్యవస్థాపన (Social organisations), 3. తాత్విక సిద్ధాంతం (Ideology).

వైట్ యొక్క సంస్కృతి భావన పందొమ్మిదవ శతాబ్దపు శిష్ట నిర్వచనాలను పోలి ఉంటుంది. సంస్కృతి అంటే ఆయన అభిప్రాయంలో మానవుల ప్రవర్ధమాన సమిష్టి అనుభవాలు. విడివిడి సమాజాలకు సంబంధించిన చరిత్ర సంస్కృతి కాదు అని అభిప్రాయ పడినాడు. ఆయన సంస్కృతి పరిణామ దశలు అని అన్నపుడు ఆ దశలు సమస్త మానవాళికి సంబంధించిన విశ్వజనీన దశలు. స్థానికంగా విశదమయ్యే ప్రవర్తనాంశాలను, భౌతిక కారణాంకాలను మానసిక - జైవిక వైవిద్యాలను ఆయన పరిగణించడు. సంస్కృతి జైవిక పరిణామ ప్రక్రియలలోనే ఆవిర్భవించినా, దాని ఆవిర్భావం తరువాత అది స్వయం ప్రతిపత్తిని తనదైన చలనాన్ని రూపాన్ని స్వతంత్రమైన అస్థిత్వాన్ని సంతరించుకొంటుంది. కనుకనే వైట్ సంస్కృతీ నియమాల పరంగానే సంస్కృతి వివరించబడగలదు అని అంటాడు. అంతేకాని, భౌగోళిక, మానసిక జైనిక కారణాల పరంగా సమస్త మానవ జాతి సంస్కృతిలో జరిగే పరివర్తనలు, దానిలోని భాగాలైన స్థానిక వైవిధ్యతలను విశదీకరించడానికి వీలుకాదు. ఎందుకంటే ప్లైస్టోసిన్ యుగం నుండి పై కారణాలలో ఏ మాత్రం మార్పులు సంభవించలేదు.

సంస్కృతి ఒక అనుకరణాత్మక పరికరం. ఈ సంస్కృతి ద్వారా మానవుడు ప్రకృతిలో ఇమడగలడు. అలాగే ప్రకృతిలో తనలో సమన్వయ పరచుకోగలడు. అయితే ఈ ప్రక్రియలను మానవుడు విముక్తమైన శక్తిని (free energy) రాబట్టుకొని దానిని మానవాళి శ్రేయస్సునకు ఉపయోగించుకొంటాడు. సాంస్కృతిక పరిణామాన్ని విశదీకరించడానికి క్రింది సూత్రం రూపొందించినాడు.

$$\mathbf{EXT \longrightarrow C}$$

E అంటే శక్తి, T అంటే పరికరాల లేక సాంకేతిక విజ్ఞానఫలసాధన (Efficiency), C అంటే సంస్కృతి. ఈ శక్తిని ఉపయోగించే ప్రక్రియలో సాంకేతికార్థిక వ్యవస్థ, సామాజిక వ్యవస్థాపన, తాత్విక సిద్ధాంతాలు దోహదం చేస్తాయి. అయితే సాంకేతికార్థిక వ్యవస్థ మౌళిక పాత్రను పోషిస్తుంది. అనుకరణ ప్రక్రియలో ఈ వ్యవస్థ పాత్ర కీలకమైనది. ఇతర రెండు వ్యవస్థలను కూడా ఇది ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు వేటకు సంబంధించిన సాంకేతికతకు ఒక రకమైన సామాజిక వ్యవస్థాపన అనుకూలమైతే వ్యవసాయ సాంకేతికతకు మరొక రకమైన వ్యవస్థాపన కావలసి వస్తుంది. అదే విధంగా సాంకేతికతలో జరిగి మార్పుల కనుకూలంగా తాత్విక భాగంలో కూడా మార్పులు సంభవిస్తాయి.

శక్తిని ఎంత ఎక్కువగా ఉపయోగించుకోగలిగితే ఆ సంస్కృతి అంత సంశ్లిష్టమైనదని అర్థం. శక్తిని ఎక్కువ పరిమాణంలో ఉపయోగించుకోవడం ద్వారా సంస్కృతి పరిణామం చెందుతుంది.

విమర్శ

వైట్ యాంత్రిక సాంకేతికత్వ నియతి వాదం (Mechanical technological determinism) ను ప్రతిపాదిస్తాడు.

B.R.A.O.U

అయితే సాంకేతిక యొక్క ప్రభావాన్ని ఇతర భాగాలు నియంత్రించగలదు. ఆధునిక సమాజంలో సాంకేతికతకు అవసరమయ్యే మార్పులు కలుగనీయకుండా సామాజిక వ్యవస్థ అడ్డుకొంటుందని వైట్ స్వయంగా అంగీకరిస్తాడు.

సంస్కృతి స్వయంభు (sui generis) అనడం, సంస్కృతీ శాస్త్రం (culturology) అను ప్రత్యేక విభాగాన్ని ప్రవేశపెట్టడం మొదట్లో కొంత కుతూహలం రేకెత్తించినా క్రమేణా వీటికి అదరణ కొరవడింది. సంస్కృతికి స్వంత సూత్రాలుంటాయి అనడం అయితే ఆ సూత్రాలేమిటో తెలియపరచకపోవడం కూడా విమర్శలకు గురి అయింది.

5.2.3 బహు శాఖీయ పరిణామవాదం (Multilinear evolution)

బహు శాఖీయ పరిణామ వాదాన్ని రూపొందించిన శాస్త్రజ్ఞుడు జూలియన్. హెచ్. స్టీవార్డ్ (Julian.H. Steward) ఈయన ప్రవేశ పెట్టిన భౌతికవాద ఉపగమనము (Materialist approach) అమెరికన్ మానవ శాస్త్రంలో అతి ప్రతిభావంతమైనది. ఈయన ప్రతిపాదించిన సిద్ధాంతము బోయాస్ ప్రతిపాదించిన సిద్ధాంతానికి 'చారిత్రక విశిష్టవాదం' వైట్ సిద్ధాంతానికి (సాంస్కృతిక పరిణామం) మధ్యస్తంగా ఉంటుంది. అయితే ఆయన ఒకే పక్షాన్ని అంటిపెట్టుకొని ఉండే పద్ధతి (Particularism) ని విమర్శిస్తాడు. ఆయన సిద్ధాంతంలో ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే నిర్మితి సారూప్యం కలిగిన ప్రకృతీ పర్యావరణాలకు అనుగుణంగా సమాంతర అనుసరణలు జరగడం వలన వివిధ సంస్కృతులలో సారూప్యం సిద్ధిస్తుంది.

స్టీవార్డ్ అమెరికాలోని షోషోన్ (Shoshone) మరియు ఉత్తర పైయూట్ (Northern paiute) తెగలను అధ్యయనం చేసినాడు. దైనందిన జీవితాన్ని గడుపుకోవడంలో ఎదురయ్యే సమస్యలు ఈ తెగల సామాజిక సంస్థలను పరిమితం చేసి నియంత్రించుతుంది. పరిమితమైన ప్రకృతి సంపద, సామాన్య సాంకేతిక పరిజ్ఞానం, ఋతు సంబంధిత చలనాలను నిశితంగా పరిశీలించి, వేట-ఆహార సంగ్రాహాలకు సమాజాలకు సంబంధించి ఒక సాధారణ నమూనాను (general model) ను రూపొందిస్తాడు. ఈ నమూనా సర్వమానవ సమతావాదం (legalitarianism) మరియు సామాజిక ద్రవత్వం (social fluidity) లకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తుంది. ఈ నమూనా ఆధారంగా స్టీవార్డ్ తన పరిశోధనల ద్వారా షోషోన్, ఆస్ట్రేలియన్ అదిమవాసుల, శాన్ మరియు ఇతర బుష్‌మెన్‌లు, సెమాంగ్ తెగలలో సమాంతర సంస్కృతీ లక్షణాలను వెలికి తీస్తాడు. ఈ తెగలలోని పరిమితి జనాభా, కాలినడక, చెదురు ముదురుగా నివసించే జంతువులు వేట మున్నగు లక్షణాలు ఒకే రకమైన అనుకరణ సాధించడంలో పాత్ర వహించినాయి. స్టీవార్డ్ తనదైన పరిశోధనా పద్ధతిని రూపొందించినాడు. నరవర్గవర్ణనా పద్ధతి (ethnographic method) ని విడనాడి సంధిగ్ధపు - అనుస్థాపన క్షేత్ర పరిశీలనా (problem-oriented field work) అనుసరించినాడు. అంతేగాక సంస్కృతీ లక్షణాల నివేదికను రూపొందించడానికి విముఖుడై మానవులకు పర్యావరణానికి మధ్యగల అనుసరణాత్మక సంబంధాలను పరిశీలించినాడు. ఈ పరిశోధనా పద్ధతుల ద్వారా సంపర్కం లేని ఆస్ట్రేలియన్ ఆదిమ జాతుల గ్రేట్ బేసిన్ షోషోన్ మధ్య గల సమాంతర లక్షణాలను క్రమబద్ధమైన రీతులను కనుగొన్నాడు. ఈ విధంగా మొట్ట మొదటి సారి సంస్కృతి పర్యావరణాల మధ్యగల పరస్పర చర్యలను (interaction) కార్యకరణ నియమాల బద్ధంగా అధ్యయనం చేయవచ్చుననే విశిష్ట ప్రకటన చేసినాడు. ఈ కార్యాకరణ సంబంధాలను అన్వేషించడానికి తన మిగిలిన పరిశోధనా కాలమంతా వెచ్చించాడు. ఆయన పరిశోధనా ఫలితంగా వెలువడిన గ్రంథాలు : హాండ్ బుక్ ఆఫ్ సౌత్ అమెరికన్ ఇండియన్స్ ; థియరీ ఆఫ్ కల్చర్ ఛేంజ్, ది మెథడ్ ఆఫ్ మల్టీలీనియర్ ఎవల్యూషన్ ; నేటివ్ పీపుల్స్ ఆఫ్ సౌత్ అమెరికా; ఆయన ప్రతిపాదించిన ముఖ్య భావాలు 1. సాంస్కృతిక ఆవరణ శాస్త్రం (cultural ecology) 2. బహు శాఖీయ పరిణామం.

బహుశాఖీయ పరిణామం

స్టీవార్డ్ సంస్కృతీ పరిణామ సిద్ధాంత సంప్రదాయానికి చెందిన శాస్త్రజ్ఞుడు. ఆయన ప్రతిపాదించిన సంస్కృతి పరిణామ సిద్ధాంతానికి కార్యాకరణ రూపమైన మరియు ఆవరణ - పరిసరాల పరిశీలనా చట్రం (causal and ecological frame word) ఆధారం. బోయాస్ అతని అనుచరుల అభిప్రాయంలో ప్రతి సంస్కృతి విశిష్టమైనది. సంశ్లిష్ట చరిత్ర కలిగి ఉంటుంది. పరిణామాను క్రమ పరిపర్తనలు (evolutionary changes) అనేవి ఉండవు.

BRAOU

ఒకవేళ అవి ఉన్నా అతిక్లిష్టమైనవి కాబట్టి వాటిని కనిపెట్టడం బహుకష్టం. బోయాస్ క్రోబర్ శిష్యుడైనా ఈ అభిప్రాయాలను అంగీకరించడు.

బహు శాఖీయ పరిణామ సిద్ధాంతాన్ని ఒక పరిశోధనా క్రమపద్ధతిగా భావించవచ్చు. సంస్కృతులలోని వైవిధ్యాన్ని, సారూప్యాలను వెలికితీయడానికి విశ్లేషించడం ఈ సిద్ధాంత ముఖ్య లక్ష్యం. దూరదూరంగా ఉన్న ప్రాంతాల మధ్య జరిగే సమాంతర వికసన క్రమాలను తులనాత్మక పద్ధతిలో పరిశీలించడం ద్వారా పై లక్ష్యాన్ని సాధిస్తుంది. స్టీవార్ట్‌కు పూర్వం మానవ శాస్త్రజ్ఞులు చాలా వరకు సమాజాల మధ్య తారతమ్యాలను విశ్లేషించడంలో ఆసక్తి కనపరచేవారు. అయితే స్టీవార్ట్ సారప్యాలకై అన్వేషిస్తాడు. ఆయన సిద్ధాంతం దిగువ ఇవ్వబడింది.

సంస్కృతులకు పర్యావరణాలకు మధ్య కార్యాకరణ సంబంధాలుంటాయి. అంటే ఒక దానినొకటి ప్రభావితం చేసికొంటాయి. ముఖ్యంగా గమనించవలసినదేమిటంటే పర్యావరణానికి అనుకూలంగా సమాజము, సంస్కృతులలో అనుసరణ జరుగుతుంది. ప్రపంచంలో వివిధ పర్యావరణాల వివిధ రకాలుగా ఉండటం వలన అనుసరణ రీతులు (forms of adaptation) కూడా వైవిధ్యాన్ని చూపుతాయి. కనుక సంస్కృతులు భిన్న బహు శాఖీయ పరంగా పరిణామం చెందుతాయి. అయితే కొన్ని పర్యావరణాల మధ్య సారూప్యాన్ని కలిగి ఉంటాయి. ఇటువంటి సారూప్యం కలిగిన పర్యావరణాలు ఒకదానితోనొకటి దూరదూరంగా ఉండినా సమరూప ప్రక్రియలు(identical operations) ఈ పర్యావరణంలో జరుగుతుంటాయి. అయితే ఈ సమరూప ప్రక్రియలు చారిత్రకంగా స్వతంత్రమైన క్రమపద్ధతిలో జరుగుతుంటాయి. అంటే ఈ ప్రక్రియలు ఏకకాలంలో జరగనవసరం లేదు. ఈ సమరూప ప్రక్రియల వలన సమాంతర సంస్కృతీ క్రమవిర్భావం (parallel cultural development) వేరు వేరు చోట్లు వేరు వేరు కాలాల్లో జరుగుతుంది. అయితే, ఈ కారణాంకాల సమరూప ప్రక్రియల (identical operations) వలన సమాంతర సంస్కృతీ క్రమవిర్భావం (parallel cultural development) వేరు వేరు చోట్ల జరుగుతుంది. కనుక సిసలైన (genuine) సమాంతర ఆకృతులు ప్రకార్యాలు చారిత్రకంగా సంబంధం లేని స్వతంత్రమైన క్రమాలలో లేక స్వతంత్రమైన సంస్కృతీ సంప్రదాయాలలో అవిర్భావం చెందుతాయి. బహుశాఖీయ పరిణామ సిద్ధాంతం సారూప్యమైన పర్యావరణాలలోని సమాజాలలో నియమిత క్రమబద్ధత లను (limited regularities) మరియు సమాంతర పరివర్తనలకై (parallel changes) అన్వేషిస్తుంది. ఈ క్రమబద్ధ పరివర్తలను కలుగజేసే కార్యకరణ సూత్రాలను కనిపెడుతుంది.

పర్యావరణానికి సంస్కృతికి మధ్యగల కార్యాకరణ సంబంధాలను స్టీవార్డ్ మూడు భావాల (notions) ఆధారంగా విశ్లేషిస్తాడు. 1. మూల సంస్థలు - బాహ్య సంస్థలు 2. సాంస్కృతిక నమూనా (cultural type) 3. సాంస్కృతిక సమగ్రాత్మక అంతస్థులు(levels of socio-cultural integration) . సామాజిక వ్యవస్థీకృతానికి మూలసంస్థలు యుక్తివంతమైనవి, ముఖ్యమైనవి. సంస్కృతి పర్యావరణానికి అనుకూలంగా పరివర్తన చెందడానికి తన ప్రయోజనాలకు పర్యావరణాన్ని ఉపయోగించుకోవడానికి ఈ మూల సంస్థల పాత్ర ప్రముఖంగా ఉంటుంది. సైద్ధాంతిక (ideological) రాజకీయ (political) సాంకేతికార్థిక(technoeconomic) కరణాంకాలతో కూడుకొని ఉంటాయి. ఏ సమాజమైనా యుక్తివంతమైన లక్షణాలను సంతరించుకోవడంలో సాంకేతికార్థిక కారణాంకాలు ప్రముఖ పాత్ర నిర్వహిస్తాయి. మూల సంస్థలలో మార్పు సంభవించితేనే, సమాజం సమూలంగా మార్పు చెంది ప్రత్యేకమైన సంస్కృతి నమూనాగా రూపొందుతుంది. ఒకే పోలిక కలిగిన మూల లక్షణాలు ఆధారంగా సమాజాలను ఒకే వర్గానికి (type) చెందినవిగా వర్గీకరించవచ్చు. ఈ విధంగా అనేక సంస్కృతీ వర్గాలను గుర్తించవచ్చు. ఈ వర్గాలను సంక్లిష్ట అనుపాతక్రమములో (increased order of complixity) అమర్చితే అది వర్గాల సామాజిక సాంస్కృతిక అంతస్తులను సూచిస్తాయి. స్టీవార్డ్ మూడు రకాల అంతస్థులను గుర్తిస్తాడు. 1. కుటుంబం 2. తెగ 3. రాజ్యము. ఇవి ఒక్కొక్క స్థాయిని ఆ స్థాయికి సంబంధించిన సామాజిక సాంస్కృతిక సమగ్రతను తెలియజేస్తాయి. ఒక్కొక్క స్థాయి కొన్ని సామాజిక రాజకీయ లక్షణాలు కలిగి ఉంటాయి. సంక్లిష్ట సమాజాలలో సమగ్రత, అనుసరణ ఒక రకంగా ఉంటే (కొన్ని ప్రత్యేకతలతో) సామాన్య సమాజాలలో ఇంకొక రకంగా ఉంటుంది. మిగులు సంపద (surplus wealth) కలిగిన సమాజాలలో సామాజిక స్తరీకరణ ఏర్పడడానికి అనుకూలత ఉంటుంది. అదే

BRAOU

పోషోనియన్ లాంటి తెగలలో అసాధ్యము. అదేవిధంగా ఎస్కిమోలలోని ప్రాథమిక కుటుంబం అమెరికన్ కుటుంబానికి మౌళికంగా భిన్నమై ఉంటుంది. ఈ రెండు సమాజాలు అభివృద్ధిపరంగా రెండు భిన్నమైన స్థాయిలలో ఉన్నాయి. కనుక ఆ స్థాయికి తగినవిధంగా సమాజ సంస్థలు మార్పులు, అనుకరణ మార్గంలో సంతరించుకొంటాయి.

ఉదాహరణలు

దక్షిణ అమెరికా స్థానిక నివాస తెగలను సాగునీటి వ్యావసాయక నాగరికత (irrigation civilizations) మరియు వేట ఆహార సంగ్రాహక నాగరికతల మధ్య క్రమబద్ధంగా అమర్చతాడు. ఈ క్రమము చారిత్రక కాలక్రమాన్ని సూచించదు. అట్లాగే మెసపటోమియా, ఈజిప్టు, చైనా, మీసో అమెరికా, ఆండీస్ నాగరికతల ప్రాకృత ఆవిర్భావ నమూనాలను తులనాత్మకంగా పరిశీలించినాడు. ఈ సమాజాలన్నీ ఏరిడ్ -సెమిఏరిడ్ (arid and semiarid) పర్యావరణాలలో క్రమవిర్భావం చెందినాయి. ఈ ప్రాంతాలలో సాగునీరు, వరదల నియంత్రణ, ఆధారంగా ఆర్థిక వ్యవస్థాపన జరిగింది. సంఘటనల కాలానుక్రమం (chronology of events) క్రమబద్ధంగా లేకుండినా ఈ అయిదు నాగరికతలలో సమాంతర సంస్కృతి పరిణామాల చోటు చేసుకున్నాయి. ఒకే రకమైన పర్యావరణానికి చెందిన ఈ వ్యవసాయిక నాగరికతలు ఒకే శాఖ ద్వారా పరిణామం చెందినాయి. ఈ విధంగా మిగతా సమాజాలు వేరు వేరు శాఖల ద్వారా ఆ పర్యావరణానికి అనుగుణంగా పరిణామం చెందుతాయి అని స్టీవార్డ్ అంటాడు. ఇదే ఆయన ప్రతిపాదించిన 'బహు శాఖీయ పరిణామ సిద్ధాంతం'.

5.2.4 విశిష్ట, సాధారణ పరిణామ సిద్ధాంతం

మార్షల్ సాలిన్స్ (Marshal Sahlins) ఎల్మన్ సర్వీస్ (Elman Service) అనే సామాజిక శాస్త్రజ్ఞులు విశిష్ట (specific) పరిణామం, సాధారణ (general) పరిణామం అను సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. వీళ్ళ అభిప్రాయంలో సంస్కృతి/సమాజం పరిణామం ఏక కాలంలో రెండు దిశలలో జరుగుతుంది. ఒక దిశలో సంస్కృతి అనేక కారణాల వలన కొన్ని మార్పులను సంతరించుకొంటుంది. ఈ మార్పులు అనుసరణ వలన కలుగవచ్చు. పర్యావరణంలో జరిగిన మార్పుల వలన జరగవచ్చును. ఇతర సమాజాలతో సంపర్కం ఏర్పడి కొన్ని లక్షణాలను స్వీకరించడం ద్వారా మార్పులు సంభవించవచ్చును. కొత్త సంస్కృతీ వర్గాలు (cultural types) ఏర్పడినపుడు వాటి విశిష్ట పరిసరాలలో తప్పనిసరిగా వికిరణ మరియు అనుసరణ ప్రక్రియలకు గురికాబడుతుంది. ఈ కారణాల వలన జరిగే పరిణామాన్ని విశిష్ట పరిణామమని అంటారు. ఇంకొక దిశలో సంస్కృతి స్వల్ప వ్యవస్థ నుండి సంక్లిష్ట వ్యవస్థగా పరిణామం చెందుతాయి. అంటే సంస్కృతి వ్యవస్థలు విశేష సంక్లిష్టతను మరియు అనేక శాఖలలో అనుసరణ సాధించుకొంటాయి. దీన్ని సాధారణ పరిణామం అని అంటారు. సమాజాలు ఈ విధంగా పరిణామం చెందడం వలన ఎక్కువ శక్తి (more capacity) ఏకీకృత (unity) అనుసరణ (adaptation) ల ద్వారా కొత్త రూపాలను సంతరించుకొంటాయి. ప్రగతి దిశలో అభివృద్ధి చెందుతాయి. పరిసరాల కనుకూలంగా సంస్కృతి కొన్ని మార్పులను సంతరించుకొని, అనుకరణ ద్వారా సమతుల్యతను సాధించుతుంది. ఈ ప్రక్రియను సాంస్కృతిక అనుసరణ (cultural adaptation) అని అంటారు.

సాలిన్స్ ప్రకారం పరిణామం జైవికంగాను సాంస్కృతికంగాను జరుగుతుంది. పరిణామం వైవిధ్యాన్ని మరియు పురోగమనాన్ని సృష్టిస్తుంది. పాత ఆకృతుల నుండి కొత్త ఆకృతులు అనుకరణాత్మక మార్పుల ద్వారా ఆవిర్భవించడాన్ని వైవిధ్యమంటారు. పరిణామం సంక్లిష్ట ఆకృతులను సృష్టింపజేయడం పురోగమనం అని అంటారు. విశిష్ట, సాధారణ పరిణామాలు రెండూ వేరు వేరు కాదు. ఇది ఒకే పరిణామ ప్రక్రియలో భాగాలు. విడి విడి సంస్కృతులలో మార్పులు సంభవిస్తాయే కానీ పరిణామం సంభవించదు. అయితే అన్ని సంస్కృతుల సమగ్ర మొత్తం పరిణామం చెందుతుంది. సంస్కృతి లక్షణాలలో సమూలంగా మార్పులు సంభవించి కొత్త నిర్మితి ప్రకార్యాలతో కూడిన కొత్త ఆకృతి ఆవిర్భవిస్తే అదే పరిణామం అవుతుంది. సమాజాలలో కొన్ని భాగాలలో అల్పమార్పులు సంభవిస్తే అది పరిణామం కాదు.

BRAOU

5.3 సంస్కృతీ పరివ్యాప్తి వాదం (DIFFUSIONISM)

పరిణామ వాదానికి వ్యతిరేకంగా పరివ్యాప్తి వాదం ప్రవేశపెట్టబడినది. సంస్కృతి పురోగమనం వృద్ధి ముఖ్యంగా పరివ్యాప్తి వలన జరుగుతుందని పరివ్యాప్తి వాదుల అభిప్రాయం. వీరు మానసిక ఏకత్వాన్ని అంగీకరించలేదు. ఒకే రకమైన పరిస్థితులకు వివిధ ప్రతి స్పందనలు ఉంటాయని వీరు నమ్ముతారు. అదేవిధంగా మానవులు స్వతహాగా కల్పనా శక్తి గల వారు అన్న పరిణామవాదుల భావనను కూడా పరివ్యాప్తి వాదులు తిరస్కరిస్తారు. వీరు మానవులను కల్పనాశక్తి లేని వారుగా భావిస్తారు. భౌతికంగా దూరంగా ఉన్న సమాజాలలో ఒకేలాంటి సంస్కృతీ లక్షణాలు కనపడిన అవి పరివ్యాప్తి వలన జరిగిందని పరివ్యాప్తి వాదులు అంటారు.

పరివ్యాప్తి అంటే క్రమబద్ధంగా సంస్కృతి లక్షణాలు / వ్యవస్థలు విస్తరించడం. ఈ విధంగా ఒక స్థలంలో ఉద్భవించిన కొత్త కొత్త సామాజిక / సాంస్కృతిక సంస్థను కానీ ఏదైనా లక్షణాన్ని కానీ పొరుగు సమాజాలు స్వీకరించడం ఆ తరువాత అవి దూర ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుంది. సంస్కృతీకరణ (acculturation) ప్రక్రియలో రెండు సమాజాలు సుదీర్ఘంగా ఒక దానితో నొకటి సంబంధం కలిగి ఉండి వాటి సంస్కృతులు మొత్తం (as a whole) సంపర్కం కలిగి ఉంటాయి. సంస్కృతి లక్షణాలు పరివ్యాప్తం చెందడం ద్విపార్శ్వరీతిలో (bilateral) గానీ, ఏక పార్శ్వ రీతిలో (unilateral) గానీ జరుగవచ్చును. పరివ్యాప్తి సిద్ధాంతంలో మొదటి నుంచి నిర్దిష్టమైన సంస్కృతి లక్షణాలు లేక సంస్కృతి సంశ్లిష్టాల (cultural complexes) జన్మస్థలాలు ఆరా తీయడమే ప్రధాన ధ్యేయంగా ఉండేది. పరివ్యాప్తి సంస్కృతీకరణల మధ్య గల భేదము ఇదే అని గ్రహింపవలయును.

పరివ్యాప్తి ప్రక్రియ

పరివ్యాప్తి ప్రక్రియకు కొన్ని విధాలుగా కొన్ని షరతులు కలవు. వాటిని పరిశీలిద్దాం.

1. సంస్కృతి విస్తరణ వలస వలన జరుగుతుంది.

2. ఒక లక్షణాన్ని స్వీకరించడం దాని ప్రయోజనం కంటే అది ఎంతవరకు స్వీకరింపబడే సమాజంలోకి సంఘటిత (integrate) మవుతుంది అన్న అంశంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు సంచార జీవితం సాగించే ఆహార సంగ్రాహక సమాజాలు పశుపోషణను స్వీకరించనంత సులభంగా స్థిర వ్యవసాయాన్ని అంగీకరించరు.

3. భౌతిక లక్షణాలు, మతపరమైన ఆచారాలు సులభంగా పరివ్యాప్తి చెందుతాయి. సామాజిక నిర్మితికి చెందిన లక్షణాలు పరివ్యాప్తి చెందడం కష్టతరం. ఉదాహరణకు కొన్ని ఆగ్నేయాసియా సమాజాలు ఇస్లాం మతం పుచ్చుకున్నా వారి మాతృవంశానుక్రమం (matriliny) మాత్రం విడనాడ లేదు. సాధారణంగా ఉన్నత మతాలలోకి మారినపుడు అనేక ఇతర లక్షణాలు - లిపి, దుస్తులు, చట్టంకూ స్వీకరించబడతాయి.

4. ప్రతిష్ట కలిగించే లక్షణాలు అసౌకర్యం కలిగించినా స్వీకరింపబడుతాయి. ఉదాహరణకు ఉష్ణమండలంలో పాశ్చాత్యదుస్తులు, మోటారు సైకిల్ సంస్కృతి.

5. అసంగతమైన (imcompatible) లక్షణాలు తిరస్కరింపబడవచ్చు. వాడుకలోనున్న ఆచారాలకు, సామాజిక నిర్మితికి, మత సూత్రాలకు (religion tenets) వ్యతిరేకమైనపుడు కొన్ని పర సంస్కృతి లక్షణాలు నిరాకరించబడతాయి. అయితే సాధారణంగా లక్షణాల విస్తరణ క్రమ రహితంగా ఉండి ముందుగా ఊహించడం కష్టతరంగా ఉంటుంది.

6. ఒక సమాజం ఇంతకు మునుపే అనేక లక్షణాలను పరిగ్రహించి, ఉంటే అదనపు లక్షణాలు స్వీకరించడం సులువు.

7. ఒక్కొక్కసారి ఒకే ఒక లక్షణం పరివ్యాప్తి చెందినా దాని పర్యవసానం విస్తృతంగా లేక బహుముఖాలుగా ఉండవచ్చు. మడగాస్కర్‌లోని తనాలా సమాజం, మారకపు వ్యవసాయం బదులు బెర్రాన్‌లలో

BRAOU

(Terrace) సాగునీటి వరిని పండించే సాంకేతిక పరిజ్ఞానాన్ని పుచ్చుకోవడం వలన భూమి అనుభవ హక్కుల (land tenure) నిబంధనలలో సామాజిక మరియు రాజకీయ వ్యవస్థాపనలో సంపూర్ణ మార్పులు సంభవించినాయి.

8. స్వీకరించబడిన లక్షణాలు కొన్ని మార్పులకు లోనుకావచ్చు. ఇతర అంశాలకు అనుకూలంగా మారవచ్చు. ఉదాహరణకు హిందూ, బౌద్ధ కళ జావా దేశంలో మార్పులకు లోనైంది.

9. సంస్కృతి లక్షణం ఏ సూత్రంపై ఆధారపడి ఉందో ఆ సూత్రం స్వీకరించబడుతుంది. సైబీరియన్ తెగలు గుర్రం, పశుపోషణతో ముందు పరిచయం ఉండటం కారణంగా రైన్ డీర్‌లను మచ్చిక చేయడం స్వీకరించడం జరిగింది.

10. పరివ్యాప్తిలో ఏజెంట్లు ముఖ్యపాత్ర వహిస్తారు. ఈ ప్రక్రియలో ఇచ్చువారు, పుచ్చుకొనువారు ఉంటారు. ఏజెంట్లు ననుసరించి ఏ లక్షణాలు పరివ్యాప్తి చెందాలో నిర్ణయించబడుతుంది. పూజారి, వైద్యుడు, వ్యాపారస్తుడు, కార్మికుడు, పురుషుడు, స్త్రీ మున్నగువారు ఏజెంట్లుగా ఉండవచ్చు. పురుషుల సమితులు, మత కర్మలు, ఆయుధాలు, వేట విధానాలు, యుద్ధ నిర్వహణ మున్నగునని పురుషుల ద్వారా పరివ్యాప్తి చెందుతాయి. వివాహ ఆచారాలు స్త్రీల నుంచి పిల్లలు నేర్చుకొంటారు.

11. పరివ్యాప్తి చెందినదని నిర్ణయించడానికి రెండు ప్రమాణాలను ఉపయోగిస్తారు. మొదటిది స్వరూప ప్రమాణం (criterion of form). దీనిని గ్రాబర్న్ అను శాస్త్రజ్ఞుడు ప్రతిపాదిస్తాడు. భౌగోళికంగా దూరంగా ఉన్న రెండు సమాజాలలో ఒక లక్షణం ఒకే ఆకృతి కలిగి ఉంటే, ఆ లక్షణం పరివ్యాప్తి చెందినదిగా భావించవచ్చు. ఒక సంస్కృతి లక్షణం ఎంత ఎక్కువ సంక్లిష్టత కలిగి ఉంటే దానికి అనుబంధంగా ఉండే అనేక లక్షణాలు దాని ప్రకార్యానికి సంబంధించినవి గా ఉండవు. రెండవది పరిమాణ ప్రమాణం (criterion of quantity) దీనిని ఫ్రాబెనియస్ అనుశీ ప్రతిపాదిస్తాడు. భౌగోళికంగా దూరంలో నున్న రెండు సమాజాలు స్వారూప్యం కలిగిన అనేక సంస్కృతి లక్షణాలు లేక సంస్కృతి సంక్లిష్టాలు (cultural complexes) కలిగి ఉంటే, అవి పరివ్యాప్తి చెందినవి అని స్థిరపరచవచ్చును.

పైన సూచించిన ప్రమాణాలు వరివ్యాప్తి ప్రక్రియను శాస్త్రీయ మార్గంలో నిరూపించడానికి నిర్ధారించడానికి ఉపయోగపడుతాయి.

BRAOU

ఆలోచనా సంప్రదాయాలు

పరివ్యాప్తి సిద్ధాంతాలు మూడు రకాలైన ఆలోచనా సంప్రదాయాలు (schools of thought) గా విభజింపవచ్చును. 1. బ్రిటిష్ పరివ్యాప్తి సంప్రదాయం (British school of diffusion) 2. జర్మనీ పరివ్యాప్త సంప్రదాయం (German school of diffusion) 3. అమెరికన్ విస్తరణవాద సంప్రదాయం (American distribution school) ఒక్కొక్క సంప్రదాయం గూర్చి క్లుప్తంగా తెలుసుకుందాం.

5.3.1 బ్రిటీష్ పరివ్యాప్తి వాదం

ఈ వాదాన్ని సూర్య కేంద్రీయ (Heliocentri) సంప్రదాయమని, సర్వ ఈజిప్టు సంప్రదాయమని (Pan-Egyptian) కూడా వ్యవహరించబడింది. జి.ఇ. స్మిత్, డబ్లు, జె. పెర్రి, డబ్లు. హెచ్. ఆర్. రివర్స్‌లు ఈ వాదాన్ని ప్రతిపాదించినారు. ఈ వాదం ప్రకారం ప్రపంచంలోని ఉన్నత సంస్కృతులన్నింటికి మూలస్థానం ఈజిప్టు. స్మిత్ ప్రకారం మానవుని కల్పనాశక్తి మరియు సంస్కృతి ఉద్భవానికి అనుకూల పరిస్థితులు, అటువంటి పరిస్థితులు, ఈజిప్టు దేశంలోనే ఉన్నందున నాగరికత అక్కడే అవతరించి ప్రపంచ పలు మూలలకు ప్రాకినది. దూరప్రాంతాలకు విస్తరణ జరిగే కొద్దీ నాగరికత పలుచనబడిపోయింది. కనుకనే పతనం (decadence) మానవ చరిత్రలో ముఖ్యమైన పాత్ర వహించింది అని అంటాడు స్మిత్.

ఈజిప్టు నాగరికత స్పందన కలుగచేయక మునుపు ప్రాకృత మానవుడు సంస్కృతి కలిగి ఉండలేదు. B.C. 4000 కాలానికి ఈజిప్టుకు బయటి ప్రపంచంలో మానవుడు ఆంత్రోపాయిడ్ ఏప్ (anthropoid ape) వలె జీవితాన్ని గడిపేవాడు. ఆ కాలంలో వేటకు ఉపయోగపడే కొన్ని పనిముట్లు తప్ప మతం, సామాజిక వ్యవస్థ, వివాహం, మత సంస్కారాలు, గృహాలు, దుస్తులు మున్నగునవి ప్రాకృత మానవులు కలిగి ఉండేవారు కారు.

ఈజిప్టులో నాగరికతాభివృద్ధికి అనుకూల పరిస్థితులుండేవని స్మిత్ అంటాడు. నైలునదీ తీరప్రాంతంలో సాగుచేయని బార్లీ పండేది. దీని ఆధారంగా వ్యవసాయం రూపొందించబడింది. నైలునదీ వరదలను నియంత్రించడంలో ఈజిప్షియన్‌లు సాగునీటి విదానాన్ని కల్పన చేసినారు. ఆహార ధాన్యం నిలువచేసికోవడానికి వారు ధాన్యపు కొట్టులను, మట్టిపాత్ర తయారీలను కనుక్కొన్నారు. విశ్రాంతి సమయాన్ని బుట్టలల్లడానికి, నేత నేయడానికి, పశువులను మచ్చిక చేసికోవడానికి ఉపయోగించుకొన్నారు. ఈజిప్టు నాగరికత ఉద్భవం చెందడానికి మతం ఒక గొప్ప ప్రచోదనం (Impulse). పునర్జన్మ భావన, మృతదేహాన్ని భద్రం చేయు ప్రక్రియ (embalming) లు, ఇతర అనుబంధ లక్షణాలు కనిపెట్టడానికి దోహదం చేసినాయి. ఆ విధంగా నాటకం, మతకర్మ ఆచరణలు, నృత్యము, సంగీతము, భవన నిర్మాణకళ, వడ్రంగం మున్నగునవి కనిపెట్టబడినాయి. వీరు సూర్య పూజలు చేయడం వలన సూర్య కేంద్రీయవాదం అనే పేరు వచ్చింది. అలాగే పెద్దరాతి కట్టడాలను నిర్మించడం వలన హీలియోలిథిక్ సంప్రదాయం (Heliolithic school) అనే పేర్లతో వ్యవహరించబడింది.

బ్రిటిష్ పరివ్యాప్తి వాదుల ప్రకారం ఒక తెగలోని ఒక లక్షణం ఇంకొక తెగలోనికి పరివ్యాప్తి చెందినట్లు నిరూపణ అయితే ఈ తెగలోని ఇతర కళలు, ఆచారాలు, కూడా ఇదే తెగ నుంచి పరివ్యాప్తి చెందినాయని భావించాలి.

పరివ్యాప్తి జరగడానికి సమాజాల మధ్య భౌగోళిక దూరం కాని దగ్గర అప్రస్తుతం.

మానవుల కల్పనా కౌశల్యం నిరూపించబడిన వాస్తవ విషయం కాదు. కనుక పరిణామ వాదానికి అది అనుకూల సాక్ష్యం కాజాలదు. అదేవిధంగా పరివ్యాప్తి వాదానికి వ్యతిరేక సాక్ష్యం కాజాలదు.

పరివ్యాప్తి సిద్ధాంతం ఆగమనం (induction) పద్ధతిపైన ఆధారపడింది. పరిణామ సిద్ధాంతం అనుమితాంశం నిగమాత్మక (deduction) పద్ధతిపై ఆధారపడింది.

B.A.O.U

స్మిత్, పెర్రీలు

ఈజిప్టు నుంచి ఇతర ప్రాంతాలకు సంస్కృతి పరివ్యాప్తి చెందింది అని ఈ క్రింది విధంగా వివరిస్తారు.

1. అమెరికాలోని పిరమిడ్‌లు కాంబోడియా నుంచి, జావానించి పరివ్యాప్తి చెందినాయి. ఈ దేశాలు ఈజిప్టు నుంచి పిరమిడ్‌లను నిర్మించడం నేర్చుకొన్నారు. పోలినేషియాలోని రాతి తిన్నెలు, ఓషియాలోని మట్టి గుట్టలను ఈజిప్షియన్ పిరమిడ్‌ల ఉపాంతానికి సంబంధించినవిగా భావించినారు.

2. అమెరికన్ ఇండియన్‌ల దీక్షా సంస్కారాలు, రహస్య సమాజాలు, నైలు సమాజంలోని మృత శరీరాలు భద్రపరిచే సంస్కారాల నుండి అనుకరించబడినాయి. ఆఫ్రికాలోని రాజులు చనిపోతే వారి తొడ ఎముక భద్రపరచడం కూడా ఈ కర్మకాండ ఫలితంగా జరిగిందని భావిస్తారు.

3. మార్పు చెందిన ఆస్ట్రేలియాలోని టోటెమ్‌వాదం మరియు సాంఘిక వ్యవస్థాపనలు ఈజిప్టు ఆచారాల నుండి స్వీకరింపబడినవి.

4. వ్యవసాయం ఈజిప్టు నుంచి మెక్సికోకు అక్కడ నుంచి అమెరికన్ తెగలకు ప్రాకింది.

విమర్శ

బ్రిటీష్ పరివ్యాప్తి సిద్ధాంతం విపరీతవాదంగా విమర్శించబడింది. వీరి భావన ప్రకారం ఎస్కిమో సంస్కృతి ఈజిప్టు నుండి వచ్చిందని భావించాలి. పరివ్యాప్తి ఉన్నత సమాజాల నుంచి క్రింది సమాజాల దిశగా జరుగుతుంది అని భావిస్తారు. అయితే అమెరికన్ ఇండియన్‌ల నుండి పెంపుడు బంతులు, బండి (wagon) లను, యూరోపియన్లు

స్వీకరించినారు. మానవుల నూతన కల్పనా శక్తిని గుర్తించలేదు. సాంకేతిక కల్పన, సాంఘిక కల్పన ఒకటి కాదన్న విషయాన్ని వీరు గుర్తించలేదు.

5.3.2 జర్మన్ - ఆస్ట్రియన్ పరివ్యాప్తి వాదం

జర్మన్ - ఆస్ట్రియన్ పరివ్యాప్తి వాదాన్ని సంస్కృతి చారిత్రక సంప్రదాయం (Kulturhistorische schule) (Culture historical school) సంస్కృతీ పరివ్యాప్తి వాదం (Kulture kriesclchre) అని వ్యవహరించబడింది. ఈ వాదం యొక్క ముఖ్య సిద్ధాంత కర్తలు. ఫాదర్ విల్‌హెల్మ్ ష్మిడ్ట్, ఫ్రిడ్ట్ గ్రాబ్నర్, లియోఫ్రాబినియస్, బెర్నాడ్ అంకర్‌మాన్.

ప్రపంచం నలుమూలల నుండి నరవర్గ వర్ణనా దత్తాంశాలను (ethnographic data) పరిశీలించి, దాని ద్వారా సంస్కృతి సంశ్లిష్టాలను గుర్తిస్తారు. ఈ సంశ్లిష్టాలు ఒక ప్రాంతంలో ప్రభవించి పొరుగు ప్రాంతాలకు ప్రాకి ఒక సంస్కృతి పరిధిలో (Kulture kreise) or (culture circle) ఏర్పడుతుంది. ఉదాహరణకు ఒక సంస్కృతి పరిధిలో నాగలి, చక్రం, సొకుడు జంతువులు మరికొన్ని ఇతర లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ సంస్కృతి పరిధిలన్నింటినీ కాలక్రమపద్ధతిలో అమర్చితే ఆక్రమం సంస్కృతి స్తరం (Kulturechichten or culture strata) అవుతుంది. సంస్కృతి స్తరము ద్వారా అన్ని కాలాలలో అన్ని ప్రాంతాలలో నాగరికతా వృద్ధిని వివరించినారు. ప్రపంచ మొత్తంలో అనేక సంస్కృతీ పరిధులు కలవని అభిప్రాయపడినారు. మానవ శాస్త్రాన్ని చరిత్రగా పరిగణించి కఠినమైన క్రమపద్ధతుల ద్వారా పరివ్యాప్తిని పరిశీలించినారు. పరిణామవాదుల వలే వీరు కూడా పిడివాదన చేసినవారే.

పరివ్యాప్తిని నిరూపించడానికి ఈ సంప్రదాయ సిద్ధాంత కర్తలు రెండు ప్రమాణాలను ప్రతిపాదిస్తారు. స్వరూప ప్రమాణం (Criterion of form) పరిమాణ ప్రమాణం (Criterion of quality) ఈ రెండు ప్రమాణాలను ముందు పుటలలో వివరించడం జరిగింది.

జర్మన్ పరివ్యాప్తి వాదులు తమ సిద్ధాంతాలను రూపొందించడంతో కొన్ని శాస్త్రీయ పద్ధతులను ఆధారం చేసికొన్నారు. అవి ఏమిటో తెలుసుకొందాం. వస్తు ప్రదర్శన శాలలోని అనేక వస్తువులను తమ సిద్ధాంతాలను రూపొందించడానికి వాడుకొన్నారు. క్షేత్ర అధ్యయనం మీద ఆధారపడలేదు. సంస్కృతి చరిత్రను సమగ్రంగా సూచించడానికి ప్రయత్నించారు.

క్లార్క్ విస్లర్ (Clark wisler) వలె జర్మన్‌లు సంస్కృతి పరిధిని రూపొందించుకొని ఇచ్చట నుండి సంస్కృతి లక్షణాలు ఇతర ప్రాంతాలకు ప్రాకుతాయి అని విశ్వసించినారు. ఎంత దూరం ప్రాకితే ఆ లక్షణం అంత ప్రాచీనమైనదని అర్థం. అంచుననున్న సమూహాలలో సంస్కృతి సంశ్లిష్టతలు ఎక్కువగా గోచరిస్తే ఆ ఆధారంగా సంస్కృతి పరిధులను గుర్తించవచ్చు నని వీరు అభిప్రాయ పడినారు. వలసపోవడం వలన సంస్కృతి పరివ్యాప్తి జరుగుతుంది. సంస్కృతి మొత్తం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రాకుతుంది అని జర్మన్ వాదులు అభిప్రాయం. అయితే పరివ్యాప్తి జరిగే సమయంలో పరిసరాల ప్రభావాలకనుగుణంగా సంస్కృతి లక్షణాలు మార్పులను సంతరించుకొంటాయి. ఈ భావన బోయాస్ అభిప్రాయానికి భిన్నంగా ఉంటుంది. బోయాస్ ప్రకారం సంస్కృతి లక్షణాలు వాటికవే విడివిడిగా స్వతంత్రంగా పరివ్యాప్తి చెందుతాయి అని అంటారు. చరిత్ర సంబంధం కలిగిన ఉదాహరణలు. చారిత్రకంగా సమాజాల మధ్య సంబంధం ఉండదనే భావనకు నిదర్శనాలను బర్మన్‌వాదులు చూపుతారు. గ్రాబ్నర్ ప్రకారం మలనీషియన్‌లు మధ్యయూరప్ నవీన శిలాయుగ ప్రజలతో సంబంధం కలిగి ఉండేవారు. ఈ రెండు సమాజాలలో ఒకే రకమైన గృహాలు, చతురస్రాకారం కలిగిన పీఠం, ఒకే రకమైన మట్టి పాత్రలు, ఒకే రకమైన గొడ్డళ్ళు, స్పూన్‌లు కలిగి ఉండినాయి.

గ్రాబ్నర్ ఇతర జర్మన్ వాదుల వలె కాక పరివ్యాప్తి బహు మూలస్థానాల నుంచి జరగవచ్చునని అంటాడు. ఆస్ట్రేలియాలో టోటెమ్ సంశ్లిష్టతలో అనేక అంశాలు కలిగియున్నవి. ఇవన్నీ బహుమానాల నుంచి వచ్చినాయని అంటాడు. పురుషాంగ రక్షణ ఒక, బెరడుతో చేయబడిన ఆస్తివలయం, శంఖు ఆకార కప్పు కలిగిన గుడిసెలు, దొనెలు. శిరస్త్రాణం, ఈటె, ఈటెవిసురు పరికరాలు, పితృవంశానుక్రమ గుంపులు, అరుగుపై మృతదేహాన్ని పూర్చడం,

BRAOU

సుంతీ, నక్షత్ర పురాణ గాథలు మున్నగునవి టోటెమ్ వ్యవస్థకు సంబంధించినవి. ష్మిడ్ 4 రకాలైన స్తరాలను గుర్తిస్తాడు.

1. ఆది యుగ స్తరము (Primeval stratum) అతి ప్రాచీనమైనది. ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ కలిగి ఉండేది ఉదాహరణ. ఈ స్తరములో ఉన్నత దేవత సంశ్లిష్టత కలిగి ఉండేది. ఈ స్తరమును మూడు ఉపస్తరములుగా విభజించారు.

i) **ప్రాథమిక స్తరము** (Primary stratum) : ఈ స్తరములో ఏకశాఖ వంశానుక్రమ సంశ్లిష్టత ఉండేది. పశుపోషణ కలిగిన సమాజాలలో పితృవంశానుక్రమం, తోటసేధ్యం కలిగిన సమాజాలలో మాతృ వంశానుక్రమం ఉండేవి. సంస్కృతి పరిధి తరువాత వచ్చేది ప్రాథమిక స్తరము.

ii) **గౌణ స్తరము** (Secondary stratum) : దీనిలో సాంద్ర వ్యవసాయం (Intensive agriculture) , దేవతుల్యుడైన రాజు, సంఘటితమైన పరిపాలన ఉండేవి.

iii) **తృతీయ స్తరము (Tertiary stratum)**: ఆదిమ చరిత్ర (Protohistoric) కాలానికి చెందింది. ఇందులో ప్రాచీన యూరోపియన్ నాగరికతలు చేర్చబడినాయి. ప్రపంచ నాగరికత తొమ్మిది సంస్కృతి పరిధుల నుంచి ప్రభవించినది. తొమ్మిది పరిధులలో మూడు ఆది యుగ స్తరమునకు చెందినది కాగా, మూడు ప్రాథమిక స్తరానికి, మిగిలిన మూడు గౌణ స్తరమునకు చెందినవి.

జర్మన్ పరివ్యాప్తి, వాదుల సిద్ధాంతం వలన జాతుల మధ్యగల వైవిధ్యాలు, సారూప్యాలు, తెలిసికోగలిగాము. సమాజాల సంపర్కం వలన సంస్కృతి లక్షణాలు విస్తృతంగా వ్యాప్తి చెందినాయి.

విమర్శ

సంస్కృతి పరిధి భావన పూర్తిగా గతించి పోయింది. అయితే ఈ సిద్ధాంతం లోని భావాలు శిల్ప చిత్ర కళలలో ఉపయోగపడుతున్నాయి. ఈ సిద్ధాంతంపై నున్న ముఖ్య విమర్శలు పరిశీలిద్దాం.

గ్రాబ్నర్ స్వరూప, పరిమాణ ప్రమాణాలకు ప్రాముఖ్యత నిస్తాడు. సంస్కృతి లక్షణాలు మధ్య ప్రకార్య సంబంధం ఉందనవసరం లేదు అని అంటాడు. ప్రకార్య సంబంధం లేకుంటే సంశ్లిష్టత ఎలా రూపొందుతుంది అని విమర్శకులు ప్రశ్నిస్తారు. అయితే గ్రాబ్నర్ లక్షణాల సమూహాన్ని (bundle of traits) పరిగణనలోకి తీసికొంటాడు. ప్రకార్యాన్ని నిర్మాణ సంబంధాలు (structural relations) విస్మరించడం వల్ల సంస్కృతీ లక్షణాలన్నీ కేవలం ఒక సముదాయంగా పరిగణించారనే ప్రశ్న ఉదయిస్తుంది. ఇందువల్ల గ్రాబ్నర్ 'లక్షణాల సమూహం' కేవలం హేతు బద్ధం కానిది (Arbitrary) అని తెలుస్తుంది. లక్షణాల మధ్య హేతుబద్ధంకాని సాంగత్యాన్ని (association) తద్వారా ఆధారహితమైన సంస్కృతి సంశ్లిష్టాన్ని ప్రవేశపెడతాడు. ఆయన ఏ ప్రాతిపదిక ఆధారంగా లక్షణాల సంయోగాన్ని (Combination of traits) రూపొందిస్తాడు. అంతేగాక మౌళిక సంశ్లిష్టాలైన విల్లు సంస్కృతి (Bow culture) , ద్విశాఖ సంశ్లిష్టత (moiety complex) టోటెమ్ సంశ్లిష్టత యధార్థంగా చారిత్రక అస్తిత్వం కలదని ఎలా చెప్పగలము? వలస పరివ్యాప్తి ఏ కారణాల వలన ఎందుకు జరుగుతుందో జర్మన్ వాదులు వివరించరు.

5.3.3 అమెరికన్ విస్తరణ వాద సంప్రదాయం
(AMERICAN SCHOOL OF DISTRIBUTIONISM)

అమెరికన్ విస్తరణ వాద సంప్రదాయానికి పునాదులు వేసినావారు క్లార్క్ విజ్లర్ (clark wissler) , ఫ్రాన్స్ బోయాస్ (Franz Boas) , అల్ఫ్రెడ్ లూయి క్రోబర్ (Alfred lewis kroeber) ఈ వాదాన్ని సంస్కృతీ క్షేత్ర విస్తరణ వాదమని (culture - area distributionism) కూడా వ్యవహరిస్తారు. ఈ విస్తరణ వాదులు సంస్కృతీ (culture area) అనే భావనను తమ పరిశోధనల విశ్లేషణార్థం రూపొందించారు. వారు ప్రపంచాన్ని వివిధ సంస్కృతీ క్షేత్రాలుగా విభజించినారు. ఈ విభజన భౌగోళిక ప్రాంతాల వారీగా జరిగింది. వీరి అభిప్రాయంలో సంస్కృతి యొక్క భౌగోళిక దృక్పథాన్ని ఉపేక్షించ కూడదు.

BRAOU

బోయాస్ అభిప్రాయాలలో లక్షణాలు సంక్లిష్టతల సముదాయమే సంస్కృతి. పర్యావరణ పరిస్థితులు, మానసిక కారణాలు, చారిత్రక సంబంధాల ఫలితమే సంస్కృతి. సంస్కృతులు సమగ్రమైన సంపూర్ణాలు (Integrated wholes), వివిధ కారణాల ప్రభావం చేత ఒకే సారూప్యం కలిగి సంస్కృతి ఆచరణలు (cultural practices) ఉత్పన్నం కావచ్చు. సంస్కృతి అధ్యయనంలో బోయాస్ రెండు రకాల ఉపయోగాలను (approaches) ప్రవేశపెడతాడు. ఈ విధంగా బోయాస్ సంస్కృతి అధ్యయనం చరిత్ర కారణాల ద్వారా చేయవలెనని అంటాడు.

క్లార్క్ విస్లర్ సంస్కృతి క్షేత్ర భావనను ప్రవేశపెడతాడు. అయితే ఓ.టి. మాసన్ (O.T. Mason) ఈ భావనను ప్రతిపాదించాడు. సారూప్యమైన సంస్కృతులు కలిగిన ఒక ప్రాంతాన్ని సంస్కృతీ క్షేత్రం అని విస్లర్ నిర్వచిస్తాడు. సాధారణంగా ఒకే ప్రాంతంలో పక్క పక్కనే నివాసముంటున్న సమాజాలు ఒకే రకమైన సంస్కృతి కలిగి ఉంటారు. అయితే ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన కేంద్రం ఈ క్షేత్ర సంస్కృతికి మూలమై ఉంటుంది. ఈ మూల కేంద్రంలో ఆ క్షేత్ర సంస్కృతికి చెందిన లక్షణాలన్నీ వికాసం చెంది క్రియాత్మక స్థితిలో ఉత్తేజంపూరితమై ఉంటాయి. క్షేత్రానికి సంబంధించిన విశిష్ట లక్షణాలన్నీ (typical traits) ఈ కేంద్రంలో సాంద్రీకృతమై ఉంటాయి. ఈ కేంద్రాన్ని సంస్కృతీ కేంద్రం (culture centre) అని అంటారు. క్షేత్రానికి నాభి స్థానంలోనే ఈ సంస్కృతీ కేంద్రం ఉండాల్సిన అవసరం లేదు. క్షేత్రానికి ఏ మూలనైనా, ఏ అంచునైనా ఉండవచ్చు. విస్లర్ అభిప్రాయం ప్రకారం సంస్కృతి క్షేత్రం ఏర్పడడానికి కారణం ఏమిటంటే ఒకే రకమైన జీవనోపాధి కలిగిన పరిమిత పరిధిలో మాత్రమే సాధారణంగా పరివ్యాప్తి జరుగుతుంది. సంస్కృతి లక్షణాలు సంస్కృతి కేంద్రం నుండి నలువైపులా వ్యాపించి క్రమేణా పలుచనై మరింత వ్యాప్తికి సానుకూలత లేక నిలిచిపోతుంది. ఎక్కుడైతే ఈ వ్యాప్తి ఆగిపోయి వుంటుందో ఆ స్థానాలను సంస్కృతి అంచులు (cultural margins) అని అంటారు. సంస్కృతి లక్షణాలు వ్యాప్తి చెందినపుడు వాటి అసలు స్వభావంలో స్వరూపంలో మార్పులు జరుగవచ్చు. అయితే ఈ మార్పులు సంస్కృతీ క్షేత్ర పరిధికి అవతల జరగడానికి అవకాశం ఎక్కువ. ఈ పరిమితి ద్వారా క్షేత్ర పరిధిని నిర్ణయించవచ్చునని విస్లర్ అభిప్రాయ పడతాడు. కొన్ని లక్షణాలు సంస్కృతి క్షేత్రంలో విస్తృతంగా విస్తరించి ఉంటాయి. కొన్నిటి విస్తరణ పరిమితమై ఉంటాయి. ఒక లక్షణం యొక్క విస్తరణ పరిధిని బట్టి దాని వయస్సును నిర్ణయించవచ్చు. ఏ లక్షణాలయితే విస్తృతంగా విస్తరించి ఉంటాయో అవి పురాతనమైనవి. పరిమితంగా విస్తరించియున్న లక్షణాలు నూతనమైనవి. దీనినే వయ:క్షేత్రం (age-area) అని విస్లర్ అంటాడు. విస్తృత విస్తరణ కలిగిన లక్షణం ఏ స్థానంలో అయితే అత్యధికంగా కేంద్రీకృతమై ఉంటుందో ఆ స్థానమే ఈ లక్షణ జననస్థానం. కేంద్ర స్థానం నుంచి భౌతిక సాంస్కృతిక లక్షణాలు (traits of material culture) విస్తృతంగా సుదూరంగా విస్తరించుతాయి. అయితే భౌతికేతర లక్షణాలు (traits of non-material culture) అంత సులభంగా వ్యాపించవు. కళాకృతులు (artifacts) అత్యధికంగా, కుటుంబం, బంధుత్వ వ్యవస్థలు అతి తక్కువగానూ, మాతాచారాలు, పండుగలు, మధ్యస్థంగా విస్తరించుతాయి.

ఉత్తర అమెరికా ఇండియన్‌లను విస్లర్ పలు సంస్కృతీ క్షేత్రాలుగా విభజించినాడు. ఈ విభజన ఆహారం లేక జీవనోపాధి ఆధారంగా జరిగింది. వివరాలు కింద చూపబడినాయి.

జీవనోపాధి	క్షేత్ర
1. ధృవప్రాంతపుజింక (caribou)	ఎస్కిమో (Eskimo)
2. అడవిదున్న (Bison)	గ్రేట్ ప్లైన్స్ (Great plains)
3. సాల్మన్ చేప (Salmon)	ఉత్తర పసిఫిక్ తీరం (North pacific coast)
4. గింజలు (Wild seeds)	కాలిపోర్నియా (California)
5. తూర్పు జొన్న (Eastern maize)	ఆగ్నేయ, తూర్పు అడవులు
6. సాంద్ర వ్యవసాయం (Intensive agriculture)	అమెజాన్ (Amazon)

BRAOU

విమర్శ

అమెరికన్ విస్తరణ వాదులు సంస్కృతి లక్షణాలను నమోదు చేయడంలో తమ శక్తినంతా వెచ్చించినారు. అయితే, ఒక లక్షణాన్ని ఏ ప్రమాణం ఆధారంగా ఒక యూనిట్‌గా పరిగణించాలి? సంస్కృతి లక్షణాలకంతకూ ఒకే ప్రమాణాన్ని ఆధారంగా నిర్వచించలేము. కొన్ని లక్షణాలు ఒకే యూనిట్‌గా నిక్షిప్తమయి ఉంటే మరికొన్ని లక్షణాలు అనేక యూనిట్‌లు కలిగి ఉంటాయి. బహుభార్యాత్వం ఒకే యూనిట్‌గా పరిగనింఛించవచ్చు అయితే విల్లు అంబులు నాలుగైదు యూనిట్‌లు కలిగి ఉండవచ్చు. టోటెమ్ అనుబంధిత లక్షణాలు పైన కనబరిచినాము. ఈ అనుబంధ లక్షణాలను విడిగా పరిగణించాలా లేక టోటెమ్ సముదాయంలో భాగంగా భావించాలా అన్న ప్రశ్నలకు జవాబు దొరకడం కష్టం.

కేంద్రము, అంచులు ఎప్పటికీ శాశ్వతంగా ఉండనవసరం లేదు. అంతేకాక సంస్కృతీ క్షేత్రంలోని సంస్కృతి సమూల మార్పునకు గురికావచ్చును. సంస్కృతీ క్షేత్రంలో కొన్ని భాగాలలోని సంస్కృతి లక్షణాలు ఇతర భాగాలలో సంస్కృతికి విభిన్నంగా ఉండవచ్చు. అమెరికన్ విస్తరణవాదులు అభిప్రాయంలో అన్ని లక్షణాలు పరివ్యాప్తి చెందగలవు. పరివ్యాప్తి చెందినవి స్వీకరింపబడతాయి అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఈ అభిప్రాయం ఎల్లప్పుడూ నిజం కాదు.

క్రోబర్ పరిశోధనా పద్ధతిని సాల్వేజ్ (salvage) నరవర్గ వర్ణనా పద్ధతి (ethnography) అని అనవచ్చును. యూరోపియన్‌లతో సంపర్కం ఏర్పడక మునుపు ఆదిమ సమాజాల అవశిష్ట భాషను, సంస్కృతిని తిరిగి నమోదు లేదా డాక్యుమెంట్ (Document) చేయడం అత్యవసరమని క్రోబర్ భావించినాడు. సాల్వేజ్ ఎథ్నోగ్రఫీ నరవర్గ వర్ణనా విశ్లేషణకు ఒక మౌళికమైన ఉపగమనాన్ని సూచించింది. సంస్కృతి మూలాంశ విస్తరణ పట్టిక (culture element distribution list) అదే. క్రోబర్ సంస్కృతిని కనిష్ఠ యూనిట్ (minimal units) లుగా విభజిస్తాడు. ఈ విభజించిన యూనిట్‌లు గుణాత్మకంగా వర్ణించడానికి వీలుగా ఉంటాయి. ఉదాహరణకు బహు భర్తృత్వం (polyandry) దహనం (cremation) సుమారు 3000 నుంచి 6000 మలాంశాలు గల పట్టికను తయారుచేసి ఉత్తర అమెరికా స్థానిక తెగలలో ఈ అంశాలు ఉన్నవా, లేవా అని నమోదు చేస్తాడు. ప్రత్యేకమైన సంస్కృతి హద్దులను (పరిధి) నిర్ణయించడానికి ఈ మూలాంశాల భౌగోళిక విస్తరణ (geographical distribution) ఆధారంగా ప్రత్యేకమైన సంస్కృతి హద్దులు (particular culture boundaries) ను నిర్ణయిస్తాడు. మూలాంశాల భౌగోళిక విస్తరణ వలన పరివ్యాప్తి ప్రక్రియ ఎంత క్లిష్టమైనదో తెలుస్తుంది. క్రోబర్ పరిశోధనలకు పూర్వం సంస్కృతీ పరివ్యాప్తి ప్రక్రియ సామీప్యం కారణంగా చాలా సులువైనదనే భావన ఉండేది. ఇతర స్థలాల ప్రజలకు ప్రభవస్థానం (place of origin) తో ప్రత్యక్షంగా సంపర్కం లేకుండినా ఆస్థానం నుంచి ప్రభవించిన కొన్ని సంస్కృతీ అంశాలను, వస్తువులను అనుకరించడానికి వీలవుతుందని క్రోబర్ నిరూపిస్తాడు.

విమర్శ

సంస్కృతిని అనేక అంశాలుగా విడదీయడం ద్వారా సమగ్రత లక్షణం మరుగునపడుతుంది. సంస్కృతి అంశాలన్నింటికీ ఒకే ప్రాధాన్యతనివ్వడం జరిగింది. అయితే ప్రాధాన్యతలో హెచ్చు తక్కువలు ఉంటాయి. ఈ కారణంగా సంస్కృతి క్షేత్రాన్ని నిర్ణయించడం సహేతుకంగా ఉండదు. ఏదైనా ఒక లక్షణం అనేక సమాజాల సంస్కృతులలో ఉండవచ్చు. అమెరికన్ విస్తరణవాదులు ఈ లక్షణాన్ని సమతుల్యంతో భావిస్తారు. అయితే ఒక్కొక్క సమాజంలో ఈ లక్షణానికి ఒక్కొక్క అర్థం ఉండవచ్చును. ఉదాహరణకు 'స్వస్తిక్ అమెరికన్ ఇండియన్' ఇండియాలో, నాజీ ప్రభుత్వంలో వివిధ అర్థాలతో వాడబడినది.

సంస్కృతి మూలాంశాల సర్వే చలనరహిత (static) ఏకకాలిక (synchronic) సమాజాన్ని సూచిస్తుంది. అంటే నవ్యచలనాలు (inventions) వలస (migration) పరివ్యాప్తి (diffusion by which culture traits spread with out migration) ల వలన మాత్రమే సంస్కృతి పరివర్తన జరుగుతుందని మిగతా కారణాలను అమెరికన్ విస్తరణ వాదులు ఉపేక్షించినారని తెలుస్తుంది.

BRAOU

5.4 నిర్మాణ ప్రకార్యకరణ వాదం (STRUCTURAL - FUNCTIONALISM)

నిర్మాణ ప్రకార్యకరణ వాదం బ్రిటిష్ సామాజిక మానవ శాస్త్ర సంప్రదాయానికి చెందినది. ఈ సిద్ధాంతాన్ని ముఖ్యంగా ప్రభావితం చేసిన శాస్త్రజ్ఞుడు ఎ. ఆర్. రాడ్ క్లిఫ్ బ్రౌన్ (A.R. Redcliff Brown). ఇతర మానవ శాస్త్రజ్ఞులైన బ్రోనిస్లా మలినోస్కి (Brownislaw Malinowski) ఫోర్టెస్ (Fortes), ఇవాన్స్ ప్రిట్చార్డ్ (Evans pritchard), ఫిర్త్ (Firth) గ్లక్ మాస్ (Gluckman) మున్నగువారు కూడా ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి బలోపేతం చేసినారు ముఖ్యంగా రాడ్‌క్లిఫ్ బ్రౌన్, మలినోవిస్కీల ప్రభావం చాలా ఉధృతంగా ఉండి పరిణామ, పరివ్యాప్తి వాదాలను చాలా వరకు మరుగుపరచగలిగినాయి. రాడ్‌క్లిఫ్ బ్రౌన్ సిద్ధాంతం నిర్మాణ - ప్రకార్యకరణవాదంగా పేరొందితే మలినోస్కీ సిద్ధాంత ప్రకార్యకరణవాదంగా వెలుగొందింది. మొదటివాదం సమాజాన్ని ఆధారంగా తీసుకొని బ్రిటన్‌లోని తన స్థావరాన్ని ఏర్పరచుకొంటే, రెండవవాదం సంస్కృతిని ఆధారంగా తీసికొని అమెరికాలో తన స్థావరాన్ని ఏర్పరచుకొంది. అయితే బ్రిటిష్ మానవశాస్త్ర సంప్రదాయం (British school of social anthropology) లోకి ఈ రెండు వాదనలు చేర్చబడినాయి. ఈ సంప్రదాయం, బోయాస్ మున్నగు చరిత్ర విశిష్టవాదులు సిద్ధాంతానికి వ్యతిరేకమైనది. అమెరికన్ మానవశాస్త్రం సంప్రదాయం చరిత్ర విశిష్టవాదాన్ని బలపరుస్తుంది.

నిర్మాణ ప్రకార్యకరణ వాదం ముఖ్యంగా సంస్కృతి సమాజాలు జీవంగల ప్రాణితో పోలుస్తుంది. పరివ్యాప్తివాదులు సంస్కృతిని విడి లక్షణాలుగా లేక సంస్కృతి సంశ్లిష్టతలు (culture complexes) గా విడదీసినారే కానీ ఒక సమగ్రరూపం కలిగిన సంపూర్ణ సమస్తం (whole) గా పరిగణించదు. రాడ్ క్లిఫ్ బ్రౌన్ ప్రతిపాదించిన నిర్మాణ ప్రకార్యకరణ వాదాన్ని మొదటగా పరిశీలిద్దాం.

5.4.1 రాడ్‌క్లిఫ్ బ్రౌన్

రాడ్‌క్లిఫ్ బ్రౌన్ సిద్ధాంతంలో రెండు విషయాలు ముఖ్యమైనవి. 1. సామాజిక నిర్మితి (social structure) 2. సామాజిక ప్రకార్య కరణము (Social function) నిర్మాణ ప్రకార్య కరణ వాదం రెండు తత్వాల (tenets) మీద ఆధారపడి ఉంటుంది.

1. సామాజిక పరస్పర చర్యలలోని భాగాలు లేక వివిధ దశలు ఒకదానితో ఇంకొకటి పటిష్టమైన పరస్పరత కలిగి ఉంటాయి. సామాజిక పరస్పర చర్యలు అంటే పాత్రలు, సంస్థలు కలిసికట్టుగా చూపే ప్రవర్తన.

2. ఈ సామాజిక పరస్పర సంబంధాలను సంపూర్ణ సామాజిక పరస్పర చర్యలు, వ్యవస్థాపనలు ఆధారంగా జరుగుతాయి. ఉదాహరణకు మొదటి ఫలసాయం (first fruit or harvest) అందినపుడు సమాజంలోని వివిధ భాగాలను (రాజకీయ, మత, ఆర్థిక మున్నగు) సమీకృతం చేసి తద్వారా ఈ భాగాలకు చెందిన వ్యక్తులనందరికి ఒక చోట సమీకరించి ఒక పండుగలాగా సంతోషంతో గడపడం వలన సమాజ సభ్యుల మధ్య సంఘీభావం, ఐక్యత సమకూరుతుంది. సంస్కృతి సామాజిక నిర్మితిని ప్రతిబింబిస్తుంది. అది స్వతంత్రమైన వస్తువుగా కాక సామాజిక పరస్పర చర్యలు నమునాగా పరిగణించబడింది. పై అభిప్రాయాలు నిర్మాణ - ప్రకార్యకరణ వాదానికి అయువు పట్టు. క్రింది పుటలలో ఈ విషయాలు విపులీకరింపబడినవి.

బ్రౌన్ ప్రకారం సామాజిక నిర్మితి అంటే సమాజాన్ని సంఘటితపరచడానికి మరియు మనగలిగే దానికి సహకరించే సామాజిక సంబంధాల సంస్థల అల్లిక. స్థిరమైన పొందికగా పనిచేయడానికి ఏవిధంగా అయితే సామాజిక సంబంధాలు సంస్థలు తోడ్పడుతాయో అదే ప్రకార్యము. సమాజం స్వతహాగా నిరంతరత్వాన్ని సంతరించుకోవడానికి ఏదైతే అవసరమో అదే ప్రకార్యము.

సామాజిక నిర్మితి అనేక అంశాలతో కూడుకొని ఉంటుంది. మొదటిగా సామాజిక నిర్మితికి వ్యక్తుల మధ్యగల సంబంధాలు అతి కీలకమైనవి. నిర్మితి ఈ సంబంధాల పరంగా రూపొందించబడి ఉంటుంది. సామాజిక సంబంధాలలో వ్యక్తులు భాగాలు లేక అవయవాలుగా ఉంటారు. సమాజంలోని వ్యక్తులు తమలో వారు క్రమబద్ధంగా అమర్చబడి ఉంటారు. ఒక వ్యక్తికి ఇంకొక వ్యక్తి వున్న సంబంధం సామాజిక సంబంధమే. అయితే ఈ వ్యక్తుల మధ్యగల సంబంధాలు ఇంకనూ విస్తరించి ఉంటాయి. ముఖ్యంగా ఇవి వ్యక్తికి, సమూహానికి మధ్య

BRAOU

మరియు అనేక సమూహాల మధ్య విస్తరించి ఉంటాయి. ఈ విధంగా విస్తరించడం వల్ల సామాజిక సంబంధాల అల్లిక (network of social relations) ఏర్పడుతుంది. క్లుప్తంగా ఈ సామాజిక సంబంధాల అల్లికనే రాడ్‌క్లిఫ్ బ్రౌన్ సామాజిక నిర్మితి అని పేర్కొంటాడు. ఈ సామాజిక సంబంధాలన్నీ ఒకే రీతిలో ఉండవు. వ్యక్తులు లేక సమూహాలు సమాజంలో అంతస్తులు (statuses) కలిగి ఉంటారు. ఈ అంతస్తులలో తారతమ్యత ఉంటుంది. అంతస్తు, వ్యక్తుల పాత్రను నిర్ణయిస్తుంది. సామాజిక పాత్ర ఆధారంగా సమాజ నిర్మితిలో వ్యక్తులు సమూహాలు ఒకరినుంచి ఇంకొకరు విభేదించబడి ఉంటారు.

సమాజ నిర్మితి యొక్క ఘటకాంశం మూర్త వాస్తవికత. అంటే సమాజాలలో నిర్దిష్టకాలంలో వాస్తవికంగా ఉన్న సంబంధాలు. దీనినే రాడ్‌క్లిఫ్ బ్రౌన్ యధార్థ సామాజిక నిర్మితి అని పేర్కొంటాడు.

సమాజ నిర్మితి ఒక అమూర్త భావన. వేరు వేరు సందర్భాలలో అనేకసార్లు గమనించిన సంబంధాలను సాధారణ సమాజ నిర్మితి (general social structure) అని అంటాడు. యదార్థ విషయాలను, సంఘటనలను, సంబంధాలను అమూర్తీకరించడం ద్వారా సమాజ నిర్మితిని ఊహించగలము అని రాడ్‌క్లిఫ్ బ్రౌన్ అంటాడు. సమాజ నిర్మితి గమనశీల అవిచ్ఛిన్నతను (dynamic continuity) ప్రదర్శిస్తుంది. అయితే, నిర్మితీ సంబంధిత సంబంధాలు మాత్రం యధాస్థితిలోనే కొనసాగుతాయి. సామాజిక జీవితం మాత్రమే కొత్తదనాన్ని సంతరించుకొంటూ సాగిపోతుంది. సాధారణ నిర్మాణాకృతి నిశ్చలంగా ఏ మార్పులకు లోనుకాదు.

ఈ సంబంధాలు, నిర్మితుల అవిచ్ఛిన్నంగా ఎలా కొనసాగుతాయి, ఎలా నిర్వహించబడతాయి? ఏవిధంగా ఇవి అమలు చేయబడతాయి అనే ప్రశ్నలకు రాడ్‌క్లిఫ్ బ్రౌన్ సామాజిక సంబంధాల వైజాన్ని క్రింది విధంగా విశదీకరిస్తాడు.

సామాజిక పరస్పర సంబంధాలు 'స్వప్రయోజనాలు' (interests) మరియు విలువలు (values) కలిగి ఉంటాయి. రెండు లేక ఎక్కువ మంది వ్యక్తుల మధ్యగల సంబంధాలను సామాజిక సంబంధాలంటారు. అయితే వాళ్ళ స్వప్రయోజనాల మధ్యకొంత సర్దుబాటు జరిగినపుడే ఈ సామాజిక సంబంధాలు ఏర్పడడానికి సాధ్యమవుతుంది. సర్దుబాటు రెండు రకాలుగా జరుగుతుంది. 1. వ్యక్తుల మధ్యగల స్వప్రయోజనాలలో ఒక ఒడంబడిక కుదిరి ఒకదానితోనొకటి దగ్గర అయినపుడు (convegence of interest) సర్దుబాటు జరుగుతుంది. 2. స్వప్రయోజనాలు ఒకదానితోటి ఇంకొకటి విరుద్ధమైనవిగా వుంటే వాటిని తగ్గించడం జరిగినపుడు సర్దుబాటు కుదురుతుంది. స్వప్రయోజనాలకు లక్ష్యాలుంటాయి. స్వప్రయోజనాల చుట్టూ సామాజిక సంబంధాలు నెలకొని వుంటాయి. మరొక విధంగా చెప్పాలంటే సామాజిక సంబంధాల వ్యక్తి (subjects) వస్తువు (object) ల మధ్యగల సంబంధం లాంటివి వ్యక్తికి వస్తువుపై ఆసక్తి ఉంటుంది. ఎందుకంటే వస్తువు మూలంగా వ్యక్తికి విలువ పెంచబడుతుంది. ఈ విధమైన సంబంధం హేతుపరంగా, తర్కపరంగా అస్తిత్వాన్ని కలిగి ఉండి చాలా కాలం మన్నన కలిగి ఉంటుంది. వ్యక్తుల మధ్య తమ తమ స్వప్రయోజనాలకు సంబంధించి అంగీకారం కుదరవచ్చు లేక వ్యతిరేకత కలుగవచ్చు. అంగీకారం కుదిరితే ఏ సమస్యా లేదు. వ్యతిరేకత ఉన్నపుడు ఆ విరోధ పూరిత సమస్య పరిష్కరింపబడాలి. అపుడే సామాజిక సంబంధాలు నిలిచి వుంటాయి. రాడ్‌క్లిఫ్ బ్రౌన్ ప్రకారం ఈ సమస్యలు తప్పక పరిష్కరించబడతాయి. ఎందుకంటే 1. సామాజిక సంబంధాలు క్షణ భంగురం, అల్పకాలమైనవి కావు.

2. ప్రమాణాలు, నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, మున్నగునవి సంబంధాలను నియంత్రిస్తాయి.

3. సామాజిక సంబంధాల వల్ల సామాజంలో శ్రమ విభజన వ్యవస్థీకృతమౌతుంది. సామాజిక సంబంధాల పల్ల వ్యక్తులలో అవసరాలను తీర్చుకోవడం ద్వారా సంతృప్తి కలుగుతుంది.

4. చట్టం, ఆర్థికం, మతం మున్నగునవి వాటి యొక్క ప్రమాణాలు, నిబంధనలతో సామాజిక సంబంధాలను నియంత్రిస్తాయి.

ఇతర సామాజిక దృగ్విషయాలను రాడ్‌క్లిఫ్‌బ్రౌన్ యంత్రాలు (machinery) అని లేక సామాజిక సంస్థలు అని

BRAOU

పేర్కొంటాడు. సామాజిక నిర్మితి యొక్క అస్థిత్వ, నిరంతరత్వ నిర్వహణకు ఈ సామాజిక సంస్థలు తోడ్పడుతాయి. సామాజిక నిర్మితి, సంస్థలు ఒకదానితో నొకటి ముడిపడి సమాజ అవిచ్ఛిన్నతను సాధిస్తాయి. ఇక్కడ రాడ్‌క్లిఫ్ బ్రౌన్ సమాజం స్థిరమైనది. శాశ్వతమైనది అన్న భావన కలిగిస్తాడు. సమాజాలలో పరివర్తన జరిగే పంథాభిన్నంగా వుంటుంది అని అంటాడు. రెండు సమాజాల మధ్య సంపర్కం జరిగినపుడు, కొత్త నిర్మితులు లేక కొత్త నిర్మితీ పరిపర్తనలు జరుగుతాయి. రాడ్ క్లిఫ్ బ్రౌన్ అభిప్రాయంలో ఈ కొత్త నిర్మితీ పరివర్తనలు పరిమిత వ్యాపక వ్యవస్థ (narrow range system) నుండి వ్యాపక వ్యవస్థ (wide range system) కు పరివర్తన చెందుతాయి. ఇంతకు మునుపే ఉన్న నిర్మితీ సంబంధాలు యధాతథంగానే ఉంటూ పరిపర్తనవల్ల విస్తృతమౌతాయి.

రాడ్‌క్లిఫ్ బ్రౌన్ ప్రకార్యము అంటే ఏమిటో విశదీకరిస్తాడు. ప్రక్రియ (Process) నిర్మితిల మధ్యగల సంబంధమే ప్రకార్యము. ప్రక్రియ అంటే ప్రత్యేకమైన సామాజిక చర్య (unit of social activity) (Function in the relationship between process and structure) మరొక అర్థంలో ప్రకార్యము అంటే సామాజిక సంస్థ మరియు జీవించడానికి అవసరమయ్యే పరిస్థితులు లేక (అవసరాలు) మధ్యగల అనుగుణ్యం (Correspondence). కుప్తంగా సంపూర్ణ సమాజం యొక్క స్థిరత, అస్థిత్వం (existance) మనగలగడానికి తోడ్పడేదే ప్రకార్యము. ఏవిధంగా అయితే జీవప్రాణిలో ఒక్కొక్క భాగం ఒక్కొక్క కార్యాన్ని చేపడుతుందో అదేవిధంగా సమాజంలో ఒక్కొక్క అంశం ఒక్కొక్క కార్యాన్ని చేబడుతుంది. అట్లాగే జీవప్రాణిలోని భాగాలు అన్ని తమ ప్రకార్యాలను, నిర్వహించడం వలన జీవప్రాణి మొత్తం బ్రతకడానికి వీలవుతుంది. అదేవిధంగా వివిధ అంశాలు సమాజంలో పనిచేయడం వలన సమాజం నిరంతరత్వాన్ని సాధించుకోగలుగుతుంది. జీవికి ఏవిధంగా అయితే స్వరూపం (morphology) ఉంటుందో అలాగే సమాజం కూడా స్వరూపం కలిగి ఉంటుంది. దీనినే సామాజిక స్వరూపకత (social morphology) అని రాడ్ క్లిఫ్ బ్రౌన్ అంటాడు. అదేవిధంగా సామాజిక ధర్మ స్వభావం (social physiology)

రాడ్‌క్లిఫ్ బ్రౌన్ తన సిద్ధాంతాన్ని విశదపరచడానికి అనేక ఉదాహరణలు ఇస్తాడు. ఒక ఉదాహరణము ఇక్కడ ఇవ్వబడింది. తూర్పు ఆఫ్రికాలోని తోంగా (Tonge) అనే తెగలో మేనేమామ (mothers brother) మేనల్లుడు (sisters son) ల మధ్యగల సంబంధాలను విశ్లేషిస్తాడు. ఏరిద్దరి మధ్య అసూష్టమైన (assymetrical) సంబంధాలుంటాయి. మేనల్లుడు తన మేనేమామను చనువుతో చూస్తాడు. అల్లరి చేష్టలు చేస్తాడు. అతని వస్తువులు దొంగలిస్తాడు. అతని భార్యతో అశ్లీలంగా మాట్లాడతాడు. ఆహారం కోసం దబాయిస్తాడు. మేనమామ ఈ చేష్టలను పట్టించుకోడు. ఏవిధమైన ప్రతిస్పందన చూపించడు. పై పెచ్చు తన మేనల్లుడి ప్రవర్తనకు సూచనప్రాయంగా అంగీకారం తెలిపేటట్లు ప్రవర్తిస్తాడు. అయితే ఈ 'మేనల్లుడు' తన తండ్రితో ఇలా ప్రవర్తించడు. మర్యాద, భయభక్తులు ప్రదర్శిస్తాడు. అట్లాగే తన తండ్రి యొక్క సోదరులతో ఇలాంటి మర్యాద పూర్వక ప్రవర్తనను చూపుతాడు. తల్లి సోదరులతో ఒకలాగ, తండ్రి సోదరులతో ఒకలాగ, ప్రవర్తించడానికి గల కారణం ఏమి అని రాడ్‌క్లిఫ్ బ్రౌన్ విశ్లేషిస్తాడు. పరిణామ వాదుల ప్రకారం అయితే ఈ ప్రవర్తన ఒక అవశేషం. ఎందుకంటే సమాజం తొలుత మాతృస్వామ్య వ్యవస్థగా ఉండినది. అక్కడ మేనమామలు తమ మేనల్లులను సాకేవారు. కాలక్రమేణా సమాజం పితృస్వామ్య వ్యవస్థగా రూపొందటంతో మేనమామలు మేనళ్లులు వేరుపడినారు. అయితే ఆనాటి మేనమామ మేనళ్ళుళ్ళ సంబంధాలు పరిహాస సంబంధాలుగా కొనసాగినాయి అని విశ్లేషిస్తాడు. అయితే రాడ్ క్లిఫ్ బ్రౌన్ తన నిర్మితీ - ప్రకార్యకరణ విశ్లేషణతో ఈ సంబంధాన్ని ఇంకొక రకంగా విశదపరచుతాడు. ఆయన వివరణ ఏక కాల వ్యవస్థకు చెందింది. అంటే ఒక నిర్దిష్ట కాలంలో సమాజంలో ఉన్న నిర్మితి - ప్రకార్యకరణ దృష్ట్యా మేనమామ - మేనళ్ళుళ్ళ సంబంధాన్ని విశ్లేషిస్తాడు. పితృస్వామ్య సమాజాలలో పితృస్వామ్య కుటుంబానికి యజమాని తండ్రి. తన తనయులను క్రమశిక్షణతో పెంచడం అతని బాధ్యత. తన లాగే తన సోదరులకు కూడా బాధ్యతను పంచుకొంటారు. అయితే తల్లి తన తనయుల పట్ల మరొక రకమైన ప్రవర్తన చూపుతుంది. అమె ప్రేమానురాగాలు, ఆదరాభిమానాలు తన తనయుల పై చూపుతుంది. తనయులు కూడా తమ తల్లిదండ్రుల ప్రవర్తనకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ప్రవర్తనను చూపిస్తారు. వీరితోనే గాక వీరికి మల్లే అదేస్థాయిలో ఉండే ఇతర బంధువులు (అంటే తండ్రి సోదరులు, తల్లి సోదరులు)తో అదే ప్రవర్తనను ప్రదర్శిస్తారు. రాడ్‌క్లిఫ్ బ్రౌన్ విశ్లేషణ ప్రకారం వ్యక్తుల మధ్యగల సంబంధాలు, వారి అంతస్థు బట్టి వారి పాత్రలను బట్టి నిర్ణయించబడతాయి. అంతేగాక ఒక సాధారణ సిద్ధాంతం ఏమిటంటే ఒకే లింగానికి చెందిన వ్యక్తుల మధ్య విశిష్టమైన గాఢ పరిచయం కలగడానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా రాడ్ క్లిఫ్ బ్రౌన్ తన సిద్ధాంతాన్ని విశదీకరిస్తాడు.

B.RAO.U

విమర్శ

సమాజాన్ని ఒక జీవప్రాణిగా పోల్చడం సరికాదు అని కొంతమంది విమర్శకుల అభిప్రాయం. సమాజాన్ని స్థిరమైన వ్యవస్థగా పరికించడం సరికాదు. పరివర్తనను విశ్లేషించడంలో నిర్మితి - ప్రకార్యకరణ సిద్ధాంతం విఫలమైంది. ఒకే రకమైన స్థిరమైన సంబంధాలు ఉంటాయనడం కూడా విమర్శకు గురి అయింది. సమాజంలో అన్ని అంశాలు పొందికగా అమరి వుంటాయి అనడం సత్యదూరమని కొందరు విమర్శిస్తారు.

5.4.2 మలినోవ్‌స్కీ (MALINOWSKI)

నిర్మితి - ప్రకార్యకరణ వాద సంప్రదాయంలో మరొక ప్రముఖ శాస్త్రజ్ఞుడు మలినోవ్‌స్కీ. ఈయన సిద్ధాంతం ప్రకార్యకరణ వాదం (functionalism) అని పేర్కొనబడినది. నాలుగవ భాగంలో మలినోలిస్కీ పరిశోధనల గురించి కొన్ని విషయాలు తెలుసుకొన్నాము. ఈ భాగంలో మరికొన్ని విషయాలను తెలుసుకొంటాము. మలినోవిస్కీ వాదన ప్రకారం సంస్కృతి లక్షణాలు మానవుల అవసరాలను తీర్చడం అనే ప్రకార్యాన్ని కలిగి వుంటాయి. మనుషుల ప్రాథమిక అవసరాలను, వ్యుత్పన్న అవసరాలను సంతృప్తి పరచగలిగే సామర్థ్యాన్ని సంస్కృతీ లక్షణం యొక్క ప్రకార్యము అని అంటారు. కాబట్టి మలినోలిస్కీ ప్రతిపాదించిన ప్రకార్యము అవసరాలను తీర్చే పరికరం. కొన్ని మౌళిక అవసరాలు ప్రతి మానవుని జీవితంలో ఎదురవుతాయి. మౌళిక అవసరాల ఆధారంగా వ్యుత్పన్న అవసరాలు ఏర్పడతాయి. మౌళిక, వ్యుత్పన్న అవసరాలను మలినోలిస్కీ వాస్తవ జీవిత భారహిత సంఘటనలు (imponderebilia of actual life) అని పేర్కొంటాడు. అంటే మానవుని జీవితంతో ఈ అవసరాలు చాలా దగ్గర సంబంధం కలిగి యుండి జీవిత అవసరాలుగా మారి ఉద్వేగాలు, గుణాలుగా రూపొందించబడుతాయి. ఈ మౌళిక, వ్యుత్పన్న అవసరాలను తీర్చుకోవడానికి మరొక రకమైన అవసరాలు ఎదురవుతాయి. ఆ అవసరాలను సమకాలనావసరాలు (integrative needs) లేక ప్రతీకాత్మక అవసరాలు (symbolic needs) అని అంటారు. మలినోలిస్కీ ఈ రెంటిని ఒకే పదంలో జోడించివాడు (as symbolic and integrative needs) క్రింది పట్టిక ఈ అవసరాల వివరాలు అవసరాల ప్రతిస్పందనలు చూపుతుంది.

BRAOU

పట్టిక

	మౌళిక అవసరాలు	ప్రత్యక్ష ప్రతిస్పందన	వ్యుత్పన్న అవసరాలు	ప్రతిస్పందన	ప్రతీకాత్మక సమకాలనా వివరాలు	- ప్రతిస్పందన
1.	పోషణ (Nutrition)	భోజనాదులు సమకూర్చు వ్యవస్థ (Commisariat)	సంస్కృతి ఉపకరణం, పునర్నవం (Reneval of cultural apparatus)	ఆర్థిక వ్యవస్థ	అనుభవాల్ని, సృష్టమైన, సంగతమైన సూత్రాల ద్వారా సంక్రమణ (Transmission of experience by means of precise consistent principles)	విషయ పరిజ్ఞానం (Knowledge)
2	ప్రజననం (Reproduction)	వివాహం కుటుంబం	--	--	--	--
3	శారీరక సౌఖ్యం (Bodily comfort)	నివాసం దుస్తులు	ప్రవర్తన, వాటి అనుజ్ఞల నియమావళి (charter of behaviour and their sanctions)	సామాజిక నియంత్రణ	--	--
4	భద్రత (Safety)	రక్షణ, కాపుదల	--	--	విధి, యాదృచ్ఛికాలను వివేక, మానసికోద్వేగ ఆచారణాత్మక, మార్గాల ద్వారా నియంత్రించడం (Means of inellectual, emotional, pragmatic control of destiny, chance)	ఇంద్రజాలం మతం

BRAOU

	మౌళిక అవసరాలు	ప్రత్యక్ష ప్రతిస్పందన	వ్యుత్పన్న అవసరాలు	ప్రతిస్పందన	ప్రతీకాత్మక సమకాలనా వివరాలు	ప్రతిస్పందన
5	క్రీడా వినోద విరామకాల క్షేపాలు (Relaxation)	ఆట, విశ్రాంతి వ్యవస్థలు	కార్యాకారి సముదాయం	విద్య, శిక్షణ		
6	చలనం (Movement)	కార్య కలాపాలు, సంభాషణ వ్యవస్థ				
7	పెరుగుదల (Growth)	శిక్షణ, అనుబంధిత శిక్షణ	నియంత్రణ, వ్యవస్థాపన	రాజకీయ వ్యవస్థాపన	వినోదం, వ్యాయాయం, విశ్రాంతి సామూహికంగా లయబద్ధంగా జరగడం	కళ, క్రీడలు ఆటలు, ఉత్సవాలు

BRAOU

మొదట నిలువు విభాగంలో పోషణ అన్న మౌళిక అవసరం ప్రాణ వాయువు, ఆహారాన్ని సమకూర్చుకొనే అవసరాలను సూచిస్తుంది. ఆహారం ఏ పరిస్థితులలో నియమాపళిననుసరించి వుండాలి, తినాలి అన్న అవసరాలను సూచిస్తుంది. ప్రజననం, మానవుల లైంగిక అవసరాలు, జాతి పునరుత్పత్తి, అనే అంశాలను సూచిస్తుంది. పర్యావరణ పరిస్థితుల నుంచి మనిషి తనను తాను రక్షించుకొనే అవసరాన్ని ఎదుర్కొంటాడు. వాతావరణంలో కలిగే మార్పులను తట్టుకోవడానికి గృహము దుస్తులు అనే అవసరాలను శారీరక సౌఖ్యం సూచిస్తుంది. ఈ విధంగా ఏ మౌళిక అవసరమైనా వ్యక్తి జీవించడానకి కావలసిన అవసరాలను సూచిస్తాయి. వీటిల్లో ఏది కొరవడినా వ్యక్తి అసౌకర్యానికి గురి కాబడతాడు. అనారోగ్యానికి గురౌవుతాడు. మానసికపరంగా ఈ అవసరాలు, కోరికలు, ఉద్వేగాలు, ప్రవృత్తి (drives) ద్వారా వ్యక్తమవుతాయి. వీటిద్వారా అవసరాలను తీర్చుకోవడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అయితే ప్రకృతి పరమైన ఈ అవసరాలన్నీ ఏ విధంగా సామాజిక ప్రభావాల వల్ల మార్పు చెందుతాయి అనే అంశంపై మలినోవిస్కీ తన పరిశోధనలు చేస్తాడు. సంస్కృతి పరంగా ఈ అవసరాలను సంతృప్తి పరచడం కోసం జరిగే ప్రత్యక్ష ప్రతి స్పందనలు (నిలువుభాగం-బి)లో చూపబడింది. ఈప్రతి ఒక్క ప్రతి స్పందనలు వ్యవస్థీకృతమైన సామూహిక చర్యల పైన ఆధారపడి ఉంటాయి. సంప్రదాయబద్ధంగా ఈ చర్యలు చేపట్టబడతాయి. అయితే ఈ సంప్రదాయానికి తోడుగా మానవులు కొత్త పద్ధతులు, పరికరాలు, సిద్ధాంతాలు కనిపెడతారు.

పోషణ విషయంలో మానవులు ఈ అవసరాన్ని వ్యక్తిగతంగా ఇతరులకు సంబంధం లేకుండా తీర్చుకొనుటకు ప్రయత్నించరు. ఈ అవసరాన్ని వారు సంస్కృతిపరంగా మూసపోయబడిన మూర్తిమత్వం ద్వారా తీర్చుకొంటారు. ఆకలి ఎలా వ్యక్తం కాబడాలి అన్నది సామాజిక పరిసరాలకు అనుగుణంగా మలచబడి ఉంటుంది. మనిషి జీర్ణక్రియలు కాలానుగుణంగా దైనందిన జీవనాన్ని అనుసరించి ప్రభావితమై ఉంటుంది. నిర్దిష్ట సమయాలలో భోంచేస్తాడు. భోజనం చేయడానికి ఒక ప్రత్యేక స్థలం ఉంటుంది. ఉదాహరణకు డైనింగ్ టేబుల్ (Dining table) . ఇది వంటగదిలో భాగం, సరుకులు, వంటసామగ్రి, భోజన సామగ్రి ఉంచే గది లో భాగంగా వంటగది ఉంటుంది. ఈ స్టోర్ (stores) ను కాలానుక్రమంగా వస్తువులతో నింపుకొంటు ఉండాలి. ఈ వస్తువులు బజార్ లేక మార్కెట్‌లో కొనుక్కోవాలి. లేకపోతే ఆహారం సరఫరా చేయు వ్యవస్థ నుండి సమకూర్చుకోవాలి. పైన సూచించనవన్నీ ప్రతీకాత్మక భావాలు. ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని సమకూర్చుకోవడంలో పైన చెప్పిన వస్తువులన్నీ ఒక్కొక్క దశను సూచిస్తాయి. ఈ దశలన్నీ సామాజికంగా, సంస్కృతిపరంగా రూపొందించబడినవి. వీటినన్నింటిని సమిష్టిగా భోజనాదులు సమకూర్చు వ్యవస్థగా (commisariat) రెండవ నిలువు భాగంలో చూపబడింది. ఈ వ్యవస్థకు సంబంధించిన అంశాలన్నీ వ్యక్తికి సమూహానికి గల సంబంధాన్ని తెలియజేస్తాయి. భోజనాదులు కలుగజేసే వ్యవస్థలో అనేక సమూహాలుంటాయి. ప్రాచీన ఆదిమ జాతి సమాజాలలో ఆహారాన్ని సేకరించే వారి వ్యవస్థాపనల (organisation of Food gatherers) ఆహారం పంచుకోవడానికి, అర్థ సహితంగా, ఆహారాన్ని విభజించుకోవడానికి సంస్థలు సహపంక్తిలో భోజనం చేసే వారు (కుటుంబం) ఇంకా ఇలాంటి సమూహాలు ఉంటాయి. ఒక్కొక్క సమూహంలో వ్యక్తి యొక్క స్థానం అతని నేర్పు, చాకచక్యము, లక్ష్యసాధనకు కూతుహలం, ఆ వ్యక్తి ఆకలి, తక్కువ, ఎక్కువ, కొన్నిసార్లు, అనేకసార్లు, ఎంత తిండి తినగలరు మున్నగు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

ఇదే విధంగా ప్రజవనం అను మౌళిక అవసరంలో పైన చెప్పబడిన విధంగా వ్యక్తులు, సమూహాలు, పరికరాలు అవసరమవుతాయి. ప్రజననం సిద్ధించుకోవడంలో, తన జాతిని పునరుత్పత్తి చేసి కోవడంలో, తన వాంఛలను సంపూర్ణంగా తృప్తి పరచుకోవడంలో ప్రేమ వివాహాలకు సంబంధించిన నియమాలు తోడ్పడుతాయి. వీటిని సమకూర్చుకోపడంలో సమూహం అడ్డంకులు, అవకాశాలు కల్పిస్తుంది. ఉత్పత ఆశయాలు, పరిమితులను సూచిస్తుంది. విలువలు నిర్దేశించబడుతాయి. సమూహం స్థాయిలో చట్టం, నైతిక, మత సూత్రాలు, గౌరవం, సౌజన్యం మున్నగునవి ప్రజనన మౌళిక అవసరాన్ని ఎలా తృప్తి పరచుకోవాలో మార్గ దర్శకాలను నిర్దేశిస్తాయి.

మౌళిక అవసరాల సంస్కృతి ప్రతిస్పందనలు గమనిస్తే, మనకు సంస్కృతి అంటే ఏమిటో అర్థం అవుతుంది. మలినోలిస్కో సంస్కృతి గురించి ఇలా అంటాడు. "Culture thus appears first and foremost as a vast instrumental reality - The body of implements and commodities, charter of social organization ideas and custom, beliefs and values all of which allow man to satisfy his biological requirement through co-operation and within an environment refashioned readjusted."

BRAOU

రెండవ విభాగంలో మౌళిక మానవ సమూహాలు కుటుంబము, గ్రామ సముదాయం, రాజకీయంగా వ్యవస్థీకృతం కాబడిన తెగ, ఆధునిక దేశం కనబడతాయి. వీటికి అన్ని ప్రతిస్పందనలతో సంబంధం కలిగి ఉంటుంది. కుటుంబం ప్రజనన సమూహమే కాక, భోజనాదులు సమకూర్చే వ్యవస్థలోనూ, శారీరక సౌఖ్యం, పెరుగుదల, అవసరాలతో అత్యంత సన్నిహిత సంబంధం కలిగి వుంటుంది. అదేవిధంగా గ్రామ సముదాయం కూడా అన్ని రకాలైన ప్రతిస్పందనలతో ముడిపడి ఉంటుంది. ఇవి ప్రత్యక్ష ప్రతిస్పందనలు. అయితే ఈ స్పందనలు సాంస్కృతిక పరమైన రీతుల్లో వ్యక్తమవుతాయి కనుక క్లిష్టమైన సాధానలలో ఇవి నిక్షిప్తమై ఉంటాయి.

ఈ మౌళిక అవసరాలను సంతృప్తి పరచడానికి కొన్ని తప్పక చేయవలసిన పనులు, పరికరాలు, వ్యవస్థలు ఎదురవుతాయి. వీటినే మలినోవిస్కి వ్యుత్పన్న అవసరాలు అని అంటాడు. పరికరాలను వాడడం వలన, ఈ వాడుకలో భాగంగా కొన్ని తరిగిపోవడం వలన నిరంతరం సంస్కృతీ ఉపకరణాలు పునర్నవం చేయబడవలె. మానవులు సమూహాలలో ఉంటూ సమిష్టి సహకారాలతో పనిచేయడానికి, తమ స్వప్రయోజనాలను అదుపులో ఉంచుకొనడానికి నియమావళి (charter) అవసరమవుతుంది. అట్లాగే సమూహాలలోని వ్యక్తులు కూడా పునర్నవం కావలె. దానికి విద్య శిక్షణ అవసరం. కార్యాకారి సముదాయం వీటి ద్వారానే పునర్నవం కాబడుతుంది. అదేవిధంగా నియంత్రణ వ్యవస్థాపన కూడా చాలా అవసరమవుతుంది. తరువాతి నిలువు విభజన (డి)లో వుత్పన్న అవసరాల అభిముఖంలో జనించే సాంస్కృతిక ప్రతిస్పందనలు సూచించబడినాయి. ఆర్థిక విషయాలలో వ్యక్తి నైపుణ్యాన్ని సంపాదించుకోవలె. తన సంపదను, దాన్ని వినియోగించుకొనే పద్ధతులను నియంత్రించుకొనవలె.

ప్రతీకాత్మక, సమకాలనావసరాలు సమాజ నిరంతరత్వ అవిచ్ఛిన్నతలను కాపాడుతాయి. సమైక్యతను కలుగజేస్తాయి. దైనందిన జీవితంలో గడించిన విషయ పరిజ్ఞానాన్ని స్పష్టమైన సూత్రాల ద్వారా ఇతర తరాల వారికి సంక్రమింప చేయాలి. అనేక రకాలైన నియమ నిబంధనల ద్వారా ఊహించిన పరిణామాలు, దైవిక పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రయత్నాలు అవసరమవుతాయి. వీటిని ఇంద్రజాలము, మతం, విషయ పరిజ్ఞానం మున్నగు సాధనాల ద్వారా సమాజ సమకలన సిద్ధించుకోవచ్చును.


ఈ విధంగా మలినోలిస్కీ తన సిద్ధాంతాన్ని వివరిస్తాడు. దీనిని ఆవశ్యకతల సిద్ధాంతం అని అంటారు. (theory of needs)

BRAOU

సంస్థ (Institution)

మలినోలిస్కీ ప్రకార్యకరణ సిద్ధాంతంలో సంస్థకు అత్యంత కీలక స్థానం ఉంది. సంస్థను విపులంగా విశదీకరిస్తాడు. సంస్థ ద్వారా అనేక కార్యకలాపాలు నిర్వహింపబడతాయి. సంస్థను ఒక రకమైన విశిష్ట వ్యవస్థగా వర్ణిస్తాడు. మానవులు సమిష్టిగా చేపట్టే ఏ చర్యలలోనైనా స్వభావసిద్ధంగా నిక్షిప్తమై నిర్దేశితమై వుండే సహజ ప్రక్రియా పద్ధతులను సంస్థ అని అంటారు. (Institutions are established forms or conditions of procedure, characteristic of group activity) అట్లాగే సంస్థను సామాజిక వ్యవహారాల రీతుల సమాహారం (cluster of social usages) అని పేర్కొంటాడు. ముఖ్యంగా సంస్థ అన్న భావనకు మలినోవ్‌స్కీ ఇచ్చిన అర్థం ఏమిటంటే ఒక ప్రక్రియ అనేకసార్లు నిరంతరంగా జరిగిపోవడానికి అవసరమయ్యే సామాగ్రిని సమకూర్చి నిర్వహణ చేయు ఉపకరణం.

మలినోవ్‌స్కీ సంస్థ నిర్మితిని విశ్లేషించి దాని లక్షణాలను పేర్కొంటాడు. సంస్థకు ఆరు లక్షణాలు కలవు. ఈ లక్షణాలను నిర్మాణ క్రమ రూపంలో దిగువ చూపబడింది.



BRAOU

మానవులు చేపట్టే చర్యలు సాధారణంగా వ్యవస్థీకృతమై ఉంటాయి. అలా వ్యవస్థీకృతం కాబడిన పనులు కొన్ని యదార్థ సార్వజనీక ఆకృతులుగా రూపొందింపబడి ఉంటాయి. ఉదాహరణకు కుటుంబం గోత్రము, తెగ, వయ:శ్రేణులు, సమితి, వృత్తి సమూహాలు, గుడి, ప్రత్యేక హోదా కలిగిన గుంపులు. ఈ సంస్థలు కొన్ని నిర్దిష్ట ఉద్దేశ పూరక చర్యలు చేపట్టడానికి రూపొందించబడి ఉంటాయి. సంస్థల ద్వారా మానవుల అవసరాలు తీర్చబడతాయి.

ప్రకారవాద సిద్ధాంతములో కొన్ని ముఖ్య అంశాలను గమనిద్దాము. మొదటిగా ప్రతి సంస్కృతి జైవిక పరమైన అవసరాలను సంతృప్తి పరచు సాధనంగా పనిచేస్తుంది. సంస్కృతిలో అనేక అంశాలు తమ పనిని నిర్వహిస్తూ వుంటాయి. ఏ అవసరమయినా సంస్థాగతంగా వ్యవస్థీకృతమైన సామాజిక సమూహాల పరంగా సంతృప్తి పరచబడతాయి. వ్యక్తి అవసరాలు అతి ముఖ్యమైనవి. సంస్కృతి మొత్తం వ్యక్తి అవసరాలను తీర్చడానికే రూపొందింది.

5.5 సారాంశం

ఈ భాగంలో సామాజిక మానవ శాస్త్రానికి సంబంధించిన మూడు సిద్ధాంతాలు విశదీకరింపబడినవి. ఈ సిద్ధాంతాలలో వివిద సంప్రదాయాలు వైవిద్య వాదాలను సూచించడం జరిగింది. ముఖ్యమైన శాస్త్రజ్ఞులు వారి అభిప్రాయాల ఐక్యత పొందుపరచబడింది. సమాజము, సంస్కృతిల గురించిన సిద్ధాంతాలను ఈ భాగం ద్వారా తెలుసుకొంటారు

5.6 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. ఏక శాఖీయ పరిణామ వాదాన్ని వివరించండి.
2. పరిణామ వాదంలోని వివిధ సంప్రదాయాల మధ్య గల తారతమ్యాలను సూచించండి.
3. పరివ్యాప్తి అనగానేమి? అమెరికన్ విస్తరణ వాదాన్ని విశదీకరించండి.

5.7 చదవవలసిన పుస్తకాలు

1. Bohanan, P and Glazer, M (Eds): High Points in Anthropology, New York, Alfred a knopt, 1973
2. Lowie R H : The History of Ethnological Theory , London : Holt, linehart and winston.
3. Noore, J.D. : Visions of Culture, New Delhi : Altamira, 1997
4. Munirathnam Reddy A. : Saamajikamanava Sastram, Hyderabad, Telugu Academi, 1988

BRAOU

ఖండం - III : సంస్థలు

భాగం - 6 : కుటుంబము : కుటుంబము ఒక సామాజిక విభాగము

భాగం - 7 : కుటుంబ నిర్మితి, వర్గీకరణ మరియు కుటుంబ రకాలు

భాగం - 8 : బంధుత్వము - లిపిలేని మరియు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వము

భాగం - 9 : బంధుత్వ వ్యవస్థ - బంధుత్వ అధ్యయనం

భాగం - 10 : వివాహము - వివాహ రకాలు, పద్ధతులు

BRAOU

BRAOU

భాగం-6 : కుటుంబము : కుటుంబము ఒక సామాజిక విభాగము

విషయక్రమం

6.0 లక్ష్యాలు

6.1 పరిచయం

6.2 నిర్వచనాలు

6.2.1 తొలి నిర్వచనాలు

6.2.2 ఆధునిక నిర్వచనాలు

6.3 కుటుంబ ఆవిర్భణకు కారణములు

6.4 కుటుంబ వ్యవస్థ విధులు

6.4.1 లైంగిక విధులు

6.4.2 శ్రమ విభజన

6.4.3 సాంఘికీకరణ విధి

6.4.4 ప్రత్యుత్పత్తి విధి

6.4.5 ఆర్థిక విధి

6.4.6 సాంస్కృతిక విధి

6.5 విశ్వజనీనత

6.6 సారాంశం

6.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

6.8 చదవవలసిన పుస్తకాలు

BRAOU

6.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- కుటుంబము నిర్వచనాన్ని, కుటుంబము ఏర్పడడానికి కారణాలను, కుటుంబ వ్యవస్థ విధులను, కుటుంబ వ్యవస్థ విశ్వజనీనతను గురించి, కుటుంబ వ్యవస్థ ఒక సామాజిక విభాగమని వివరించగలరు.

6.1 పరిచయం

కుటుంబము (Family) ఒక సామాజిక విభాగము. కుటుంబమనేది ప్రతి సమాజము లోను ప్రథమమైన సమూహము. మానవుడు ఒంటరిగా జీవించలేడు. తను, తన యొక్క బంధువులతో కలిసి, మెలసి, సహజీవనం సాగిస్తాడు. తనచుట్టు నివసిస్తున్న మిగిలిన వారితో మైత్రి సంబంధాలు పెంపొందించుకొంటాడు. ఆ విధంగా కలిసి, మెలసి జీవించడమనేది మానవ సమాజంలో సర్వసామాన్యమైనవిషయం. ఒక వ్యక్తికి తన యొక్క కుటుంబ సభ్యులతో ఎక్కువ సంబంధ, బాంధవ్యాలు వుంటాయి.

మానవ సామాజిక జీవితానికి పునాది కుటుంబ వ్యవస్థ. వివాహం (marriage) కుటుంబ వ్యవస్థకు పునాది వేస్తుంది. కుటుంబ వ్యవస్థ విశ్వజనీనము. అన్ని సమాజాల్లోను కుటుంబ వ్యవస్థ వుంటుంది. మానవ ప్రపంచములో కుటుంబ వ్యవస్థలేని సమాజము లేదు. కుటుంబ వ్యవస్థ సమాజం (society) లోని ప్రథమ సమూహము

మరియు విభాగము. సమాజాల్లోని సాంస్కృతిక వైరుధ్యాల కారణంగా కుటుంబ సంబంధాలు కూడా వివిధ రూపాల్లో వున్నాయి. ప్రతి సమాజంలోను విభిన్న రూపాల కుటుంబాలు కనిపిస్తాయి. ఒక సమాజంలోని ఆర్థిక వ్యవస్థ, సామాజిక జీవనం, మత, న్యాయ, తదితర సామాజిక అంశాలు కుటుంబ వ్యవస్థతో ముడిపడి వుంటుంది. కుటుంబము, వ్యక్తిత్వ వికాసానికీ, సాంఘీకీకరణకే కాకుండా ఒక సామాజిక యూనిట్‌గా వివిధ పాత్రలను నిర్వర్తిస్తుంటుంది.

సాధారణంగా వివాహమైన భార్య, భర్త వారి సంతానము కలిసి జీవిస్తే దానిని కుటుంబముగా పరిగణిస్తాము. ప్రతి కుటుంబములోను దంపతులు వారి పిల్లలు కలసి సహజీవనం సాగిస్తారు. ఆదిమ సమాజము లోని కుటుంబ వ్యవస్థ కూడా ఇదే విధంగా ఉంటుంది. అయితే 19వ శతాబ్దం తొలిరోజుల్లో ఆదిమ సమాజాల్లో కుటుంబ వ్యవస్థ ఉందా అన్న చర్చ బలంగా వెలుగులోకి వచ్చింది. ప్రముఖ శాస్త్రవేత్తలైన ఏంగెల్స్ కార్ల్‌మార్స్ (karl marx) , మోర్గాన్ (morgan) అభిప్రాయం ప్రకారం "కుటుంబము ఒక పరిణామ క్రమంలో బలపడిన, ఏర్పడిన బంధము. ఈ బంధము మానవ సమాజ మున్నంతవరకు కొనసాగుతుంది.

6.2 నిర్వచనాలు

మానవ శాస్త్ర వేత్తలు మరియు సామాజిక శాస్త్రవేత్తలు కుటుంబము గురించి వివిధ రకాల నిర్వచనాలు ఇచ్చారు. ఈ నిర్వచనాలను రెండుగా వర్గీకరించవచ్చును. 1955 వ సంవత్సరము, పూర్వము శాస్త్రవేత్తలు నిర్వచించిన నిర్వచనాలను తొలి నిర్వచనాలనీ, 1955 వ సంవత్సరము తరువాత కాలంలో రూపొందించిన నిర్వచనాల్ని ఆధునిక నిర్వచనాలనీ పేర్కొనవచ్చును.

6.2.1 తొలి నిర్వచనాలు

శాస్త్రవేత్తలు, పరిణామ వాదులు కుటుంబ వ్యవస్థ గురించి విభిన్న దృక్పథాలను వ్యక్తపరిచారు. 19వ శతాబ్దానికి సంబంధించిన పరిణామ వాదులు తొలి నిర్వచనాల్ని రూపొందించారు. వివాహం, కలసి నివసించడం, మానసికోద్వేక సంబంధాలూ, సంసార సేవలకు సంబంధించిన ఒప్పందాలు అనే వాటిపై ఆధారపడే సమూహన్నే కుటుంబమని వీరు నిర్వచించారు. కొందరు పరిణామ వాదుల నిర్వచనాలను పరిశీలించితే కుటుంబ వ్యవస్థ చిన్న చిన్న సమాజాలలోనూ చాలా అనాగరిక సమాజాలలోను ఉండదని, మరికొందరి పరిణామ వాదుల నిర్వచనాల ప్రకారం, కుటుంబము అతి ప్రాచీన కాలానికి చెందిన సమాజాలలోనూ, అనాగరిక సమాజాలలోను, ఉంటుందని తెలుస్తుంది.

ఇరవైవ శతాబ్ద పూర్వం కొంతమంది మానవ శాస్త్రవేత్తలు కూడా కుటుంబాన్ని నిర్వచించారు. వారిలో రాబర్ట్ లూయి (R.H. Lowie) ప్రముఖ్యుడు. ఇతని నిర్వచనం ప్రకారం వైవాహిక సంబంధాలూ, బాధ్యతలూ, విధులూ, కలిసి నివసించడం, తల్లితండ్రులూ, వారి సంతానాల మధ్య పరస్పర సంబంధాలూ అనే వాటిపై ఆధారపడే సమూహమే కుటుంబము. రాల్ఫ్ లింటన్ (Ralph Linton) నిర్వచనములోని లక్షణాలు కూడా ఇంచుమించు లూయీ నిర్వచనాల్ని పోలి వుంటుంది. వివాహం, తల్లితండ్రుల విధులూ - బాధ్యతలూ, తల్లి తండ్రులూ, వారి సంతానం కలసి నివసించడం, తల్లి తండ్రులూ వారి సంతానం మధ్య పరస్పర సంబంధాలు కలిగి వుండే సమూహమే కుటుంబమని లింటన్ నిర్వచించాడు. సర్వకాల, సర్వావస్థలలో మా కుటుంబము యొక్క ఉనికి సర్వ సాధారణమైనదని లూయీ, లింటన్ లిద్దరు తమ భావాలను వ్యక్తపరిచారు.

కుటుంబ వ్యవస్థ గురించి పరిపూర్ణంగా శాస్త్రీయ పద్ధతిలో ప్రప్రథంగా పరిశోధన జరిపినవాడు జార్జి పీటర్ ముర్డాక్ (George peter murdock) అని చెప్పుకోవచ్చు. ముర్డాక్ "కుటుంబము ఒక ప్రాథమిక సమాజిక సమూహము (social group) అని, ఒకే చోట కలిసి నివసించడం (Common residence) ఆర్థిక సహకారం (Economic cooperation) ప్రత్యుత్పత్తి (reproduction) అనే లక్షణాలుంటాయని, మరియు వయోజనులైన యువతీ, యువకులను కలిగి, వారి మధ్య సామాజిక ఆమోదం కలిగిన లైంగిక సంబంధాలుంటాయని నిర్వచించారు. ముర్డాక్ నిర్వచనములోని లక్షణాలు అన్ని సమాజాల్లోని కుటుంబ వ్యవస్థలో వుంటుందని చెప్పుకోవచ్చును. మొట్ట మొదటగా ఇచ్చిన కటుంబ నిర్వచనాల్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే, వివాహం, కలసి నివసించడం, సంసారిక

BRAOU

సేవలకు సంబంధించిన ఒప్పందాలు ప్రత్యుత్పత్తి, తల్లి తండ్రులు, వారి సంతానం మధ్యగల పరస్పర సంబంధాలు అనేవి, కుటుంబము ఆవిర్భవించడానికి కావలసిన ప్రమాణాలుగా గుర్తించవచ్చును.

మానవ శాస్త్రవేత్తలు విభిన్న సమాజాల్లోని కుటుంబ ఉనికిని గురించి పలు విధములైన అభిప్రాయములను వ్యక్తపరిచారు. 19వ శతాబ్దము నకు చెందిన కొందరు మానవ శాస్త్రవేత్తలు (Anthropologists) , అనాగరిక దశలో వున్న సమాజాలలోను, చిన్న చిన్న సమాజాలలో కుటుంబ ఉనికిని నిరాకరించారు. 20వ శతాబ్దానికి చెందిన కొంతమంది మానవ శాస్త్రవేత్తలు, అన్ని రకాలైన సమజాలలో కూడ కుటుంబమువున్నదని తెలిపారు. వీరి వాదనను బట్టి, కుటుంబములేని సమాజము వుండదని తెలుస్తుంది.

ప్రపంచంలోని వివిధ సమాజాల్లోని కుటుంబాలు ఉనికిని, వాటి స్వరూపాలను పరిశీలించిన తరువాత మానవ శాస్త్రవేత్తలు, వినూత్న నిర్వచనాలు అందించారు. ఆధునిక నిర్వచనాలు చెప్పిన వారిలో ఎడ్మండ్ లీచ్ (Edmund Leach) , మెల్‌ఫోర్డు (Melford), స్మితోగ్రేన్ (Smitho Green) కెత్లీన్ గావ్ (Kathleen Gouch) ప్రముఖులు. కుటుంబాన్ని గురించి పరిపూర్ణమైన నిర్దిష్టమైన నిర్వచనము ఇవ్వడంలో ఏకాభిప్రాయంలేకపోయినా, సాధారణంగా వున్న కొన్ని లక్షణాలను తెలియజేసారు. అవి వివాహము, లైంగిక సంబంధాలు, చట్ట బద్ధమైన పితృత్వ, మాతృత్వాలు, ఉమ్మడి ఆర్థిక వ్యవస్థ, శ్రమ విభజన, ఆర్థిక సహకారం, ఒకే గృహములో నివాసము, సహజీవనం, సామాజిక గుర్తింపు పొందడము.

పై చెప్పిన లక్షణాలు ఒక్కో సమాజంలో ఒక్కొక్క వరుసలో వుంటుంది. కొన్ని సమాజాల్లో వివాహానికి పెద్ద ప్రాధాన్యత వుండక పోయినా, కొన్ని జాతుల్లో, తెగల్లో అదే ప్రధానంగా వుంటుంది. మరికొన్ని సమాజాల్లో ఆర్థిక సంబంధాలకు ప్రాధాన్యత వుండకపోగా, మరికొన్ని వాటిల్లో , పితృత్వ, మాతృత్వాలనేని పెద్ద సమస్య కాదు. కొన్ని లక్షణాల్లో తేడా కనిపించినా, కుటుంబము విశ్వజనీనంగా విలసిల్లుతున్న సమాజిక వ్యవస్థ. కాని కలానుగుణంగా మారుతూనే, కొనసాగుతున్న వ్యవస్థ కుటుంబమని చెప్పుకోవచ్చు

BRAOU

6.2.2 ఆధునిక నిర్వచనాలు

20వ శతాబ్దము పూర్వం నుండి చాలామంది మానవ శాస్త్ర వేత్తలు, వారి యొక్క పరిశోధనల్లోని పరిశీలన ఆధారంగా కుటుంబ నిర్వచనాల్ని రూపొందించడానికి చాలా కృషి చేశారు. ఆధునికమైన నిర్వచనలిచ్చిన వారిలో ఎడ్మండ్ లీచ్ ప్రముఖుడు. తన యొక్క నిర్వచనలో వివాహానికి, కుటుంబాలకు వున్న పరస్పర సంబంధము, వాటికి వున్న వివిధ లక్షణాలను తెలిపారు. లీచ్ అభిప్రాయం మేరకు, ఒక సమూహాన్ని కుటుంబము అని పిలవాలంటే ఈ క్రింద తెలిపిన లక్షణాలుండాలి. వివాహం, చట్టబద్ధమైన పితృత్వ, మాతృత్వాలు, దంపతులు (ఆలుమగలు) పరస్పరం ఒకరిపై ఒకరు లైంగికపరమైన ఆధిపత్యాన్ని కలిగి వుండడము, శ్రమ విభజన, సేవలపై ఆలుమగలకు ఒకరిపై మరొకరికి హక్కు కలిగి వుండడము, సంతాన ప్రయోజనము కోసం, సమిష్టి విధిని ఏర్పాటు చేసుకోవడమనేవి కుటుంబానికి వుండాల్సిన లక్షణాలు. కాని ఈ ప్రమాణాలు అన్ని సమాజాలలో ఎటువంటి తేడా లేకుండా ఒకే విధంగా వుండడము దుర్లభము. అందువల్ల ఈ ప్రమాణాలలో ఏ ఒక్కదానిని కాని, లేక అంతకన్నా ఎక్కువ వాటిని కాని నేరవేర్చే సమూహాన్ని కుటుంబము అని పిలిచే స్వేచ్ఛ మనకున్నదని లీచ్ వివరణ ఇచ్చారు.

ఎడ్మండ్ లీచ్ కాకుండా మరికొంతమంది మానవ శాస్త్రవేత్తలైన, స్మితోగ్రీన్ ప్రిన్స్ పీటర్ (Prince peter) కేత్లీగవ్, మెల్‌ఫోర్డు, మెయ్యర్ (Mair) కూడా మానవ సమాజాలన్నింటికి వర్తించే కుటుంబ నిర్వచనాన్ని రూపొందించడానికి ప్రయత్నించి, సఫలీకృతులుకాలేకపోయారు. కాని కొందరు మానవ శాస్త్రవేత్తలు కుటుంబ లక్షణాలను, విధులను గురించి వివరణ ఇచ్చారు. వీరిలో ముఖ్యులు లెవీ (Levi) , పెలర్బ్ (Pelarb). వీరి నిర్వచనలు ప్రకారం, కుటుంబము అనేది ఒక ప్రాథమిక బంధు వర్గ సమూహమని, ఇది లైంగిక ఆర్థిక, ప్రత్యుత్పత్తి, విద్యాపరమైన విధుల్ని నిర్వర్తించు తుందని తెలుస్తుంది. చాలాకాలం నుంచి మానవశాస్త్ర వేత్తలు, కుటుంబ వ్యవస్థ అనివార్యమని, అన్ని సమాజాల్లోను కుటుంబ మనేది పునాది, సమాజ విస్తరణకు కుటుంబాల పెంపొందలయే కారణమని పేర్కొన్నారు. కాని అన్ని సమాజాలకు వర్తించే ఒక విధమైన నిర్వచనము ఏ ఒక్క మానవ శాస్త్రవేత్త రూపొందించలేదు.

విలియం న్యూటన్ స్టీఫెన్స్ (William Newton Stephens) అన్ని సమాజాలకు వర్తించే కుటుంబ నిర్వచనాన్ని ప్రతిపాదించడానికి ప్రయత్నించాడు. కాని, సఫలీకృతుడు కాలేదు. ఇతని నిర్వచనము ప్రకారం "కుటుంబమనేది వివాహం, వివాహ ఒప్పందాలపై ఆధారపడి వుండే ఒక సమూహము. ఇందులో తల్లి తండ్రుల హక్కులు, విధులూ ఆమోదించడం, భార్యభర్తలూ, వారి సంతానం కలసి నివసించడం, భార్యాభర్తల మధ్య పరస్పర ఆర్థిక బాధ్యతలు, ఇందులో వుండే అంశాలు" స్టీవెన్ నిర్వచనలో నాలుగు ముఖ్యమైన లక్షనాలున్నాయి. అవి ఏమిటంటే, వివాహ ఒప్పందము, భార్యాభర్తల మధ్య వుండే పరస్పర ఆర్థిక బాధ్యతలు, కలసి నివసించడము, తల్లి తండ్రుల హక్కులలో బాధ్యతలు. కాని ఈ లక్షణాలు, అన్ని సమాజాలలోను ఒకే విధంగా వుండవని స్టీవెన్స్ తెలిపారు. కాని చాలా సమాజాల్లోని కుటుంబ వ్యవస్థకు ఈ లక్షణాలుంటాయి. ముర్డాక్, ఐరావతి కార్వే, (Irawati karve) మెయ్యర్, ఎడ్మండ్ లీచ్, స్టీఫెన్స్ నిర్వచనల ఆధారంగా, కుటుంబ వ్యవస్థ అనేది అన్ని సమాజాల్లోను వుంటుంది, అందులో వున్న కొన్ని ముఖ్య లక్షణాలు, ప్రమాణాలు సర్వసాధారణంగా వుంటాయని చెప్పవచ్చును.

6.3 కుటుంబ ఆవిర్భణకు కారణములు

కుటుంబ నిర్వచనాలు ఎన్ని వున్నా, ఎంత విస్తృతమైన అర్థం వున్నప్పటికీ, ముఖ్యంగా కుటుంబ సభ్యుల మధ్య, స్వచ్ఛమైన, స్థిరమైన సంబంధాలుంటాయి. అటువంటి సంబంధాలున్న సమూహాన్ని కుటుంబమని చెప్పవచ్చును. కాబట్టి కుటుంబము కొన్ని స్థిరమైన సంబంధాల ప్రాతిపదిక ఏర్పడిన సమూహమని అర్థం. కుటుంబము ఏర్పడడానికి వివాహం మూలకారకము. వైవాహిక సంబందము స్త్రీ, పురుషని మధ్య వుంటుంది. లైంగిక సంబంధాలకు, వివాహమనే సాంఘిక ఆమోద యోగ్యపుపుతుంది. ఇటువంటి సంబంధాన్ని దాంపత్యమని కూడా చెప్పుకోవచ్చు. ఈ దాంపత్యం స్త్రీ, పురుషులకు భార్య, భర్తల హోదాను సమకూర్చుతుంది.

పెళ్లయిన భార్య, భర్తల సంపర్కము వలన సంతాన ప్రాప్తి, ఆ సంతానానికి తిరిగి సామాజిక గుర్తింపు లభిస్తాయి. ఆ సంతానం కొడుకులు లేక కూతుళ్ళు కావచ్చు. భార్య, భర్తలకు సంతానం కలిగిన తర్వాత తల్లి, తండ్రి అనే సామాజిక హోదా లభిస్తుంది. వీరంతా కుటుంబముగా పరిగణించబడతారు. వీరి మధ్యన రక్త సంబంధముంటుంది. వీరిని రక్త సంబంధిత బంధువులని చెప్పవచ్చును. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు, భావోద్వేగ భరిత ఆత్మీయతలూ వుంటాయి. పిల్లల యొక్క పెంపకము, తల్లి తండ్రుల బాధ్యత. పిల్లల పట్ల తల్లి తండ్రులకు సామాజిక పరమైన బాధ్యత, సాంఘీకీకరణ బాధ్యతా వుంటాయి. పిల్లలలో సాంఘీకీకరణ కుటుంబము ద్వారా సంభవించుతుంది. సంస్కృత ఆచారాలు, పద్ధతులు, ఆహారపు అలవాట్లు, మాటలు నేర్చుకోవడం, అక్షర అభ్యాసం మొదలగు విషయాలన్ని పిల్లలు ఎక్కువగా తల్లితండ్రుల నుండి, మరియు కుటుంబ సభ్యుల ద్వారా నేర్చుకొని, ఆచరించడం జరుగుతుంది. పిల్లల ప్రవర్తనావళి, నడవడిక ఎక్కువగా కుటుంబ సభ్యులననుసరించి వుంటుంది. కుటుంబానికి ఉమ్మడి సామాజిక అవసరాలు, ఉమ్మడి ఆర్థిక వ్యసవ్థ, సహకార పూరిత సంబంధాలు వుంటాయి.

కుటుంబ సభ్యులందరు ఒకే గృహములో కలసి, మెలసి నివసిస్తారు. కుటుంబానికి నివాసమనేది చాలా ముఖ్యం. వివాహ సంబంధాల ద్వారా, ఒక కుటుంబము, వేరే కుటుంబాలతో బంధుత్వాన్ని విస్తరింప చేసుకొంటుంది. కుటుంబములో నాయకత్వం, కట్టుబాట్లు, పట్టుకూడా ఇమిడి వుంటుంది. ప్రతి కుటుంబానికి, యజమానిలేక, పెద్ద వుంటారు. మిగిలిన కుటుంబ సభ్యులందరు తన ఆజ్ఞ ప్రకారము నడుచుకోవాలి. కుటుంబ సభ్యుల బాధ్యతలన్ని యజమాని నిర్వర్తించాలి; మరియు వారి ఆలనా, పాలనా చూసుకోవాలి. ఇటువంటి లక్షణాలున్న కుటుంబాలు అన్ని సమాజాల్లోను ఎక్కువగా వుంటాయి. కాని కుటుంబ వ్యవస్థ నిర్మాణంలో సముదాయానికి, సముదాయానికీ మధ్య తేడాలున్నాయి. సమాజంలో ఒక వ్యక్తి మంచి పౌరుడుగా, మంచి ప్రవర్తనావళి, మంచి గుణగణాలు కలిగి వుండడానికి; కుటుంబములో తను చిన్నతనమున సాంఘీకీకరణ (Socialization) ద్వారా నేర్చుకొన్నవే కారకములుగా చెప్పవచ్చును.

ఒక సమాజ పురోగతికి కుటుంబ వ్యవస్థ ద్వారా సంభవించిన ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి, సంపూర్ణ ఆరోగ్యం చాలా ముఖ్యమైన అంశాలుగా పేర్కొనవచ్చును. ఇవన్నియు కూడా కుటుంబ సభ్యుల యొక్క కృషి, పట్టుదల,

BRAOU

దీక్ష వలన సంప్రాప్తించును. కుటుంబ సభ్యుల మధ్య సహకారము ఐకమత్యము, సంఘటిత భావము, సామరస్యం అనేది కుటుంబ పురోగమనానికి కూడా చాలా ముఖ్యం. సమాజ పటిష్టతకు, వ్యాప్తికి కుటుంబ వ్యవస్థ చాలా ముఖ్యం. కుటుంబ వ్యవస్థ సామాజిక భాగము; ఇది సమాజ పరివ్యాప్తికి మూలమని చెప్పవచ్చును. కుటుంబ వ్యవస్థలో కాలానుగుణంగా కొన్ని మార్పులు వస్తాయి. ఒకచోట వున్న కుటుంబాల మధ్య మంచి సహకారం, సంఘీభావం వుండాలి. అటువంటి లక్షణాలు ఎక్కువగా ఆదిమ తెగల్లో వుంటుంది.

భారత సమాజము కుల ప్రాతిపదిక మీద విభజింపబడింది. ఈ సమాజాములో అనేకజాతులు, తెగలు, మతాలు, కులాలున్నాయి. కాని సమాజ నిర్మితిలో కుల వ్యవస్థ పాత్ర ఎక్కువగా వున్నట్లు గోచరించుతుంది. కులములో కొన్ని సమూహములున్నాయి. ఆ సమూహాల్లో కుటుంబ వ్యవస్థ ఒకటి. కులములో వున్న సమూహాలు ఈ క్రింద తెలుపబడింది.

కులము
|
ఉపకులము
|
గోత్రము
|
ఇంటి పేరు (వంశము)
|
కుటుంబము

ఒక కులములో కుటుంబము ప్రాథమిక సమూహమని చెప్పవచ్చు. అదేవిధంగా తెగలో కూడా వివిధ సమూహములున్నాయి. తెగలో నున్న సమూహములను ఈ క్రింద సూచించబడింది.

తెగ
|
ఉపతెగ
|
ద్విశాఖ
|
వంశ కూటమి
|
వంశము
|
కుటుంబము

గిరిజన తెగల్లో కూడా కుటుంబము ప్రాథమిక సమాజ సమూహమని, సామాజిక భాగమని చెప్పవచ్చును.

6.4 కుటుంబ వ్యవస్థ విధులు

కుటుంబ వ్యవస్థకు ప్రతిసమాజంలోను కొన్ని విధులుంటాయి. అదేవిధంగా కుటుంబములో వున్న వ్యక్తులకు గౌరవము కుటుంబ స్థానము విలువలను బట్టి వస్తుంది. మరియు కుటుంబము లేకుండా వ్యక్తిని, ఆ వ్యక్తి, వ్యక్తిత్వాన్ని గుర్తించడం, అంచనా వేయడం చాలా కష్టం. ఒక వ్యక్తి యొక్క గౌరవము, కుటుంబ అంతస్తు బట్టి వుంటుంది. కుటుంబము ఒక వ్యక్తి మనుగడకు, సహ జీవనానికి చాలా ముఖ్యము. కుటుంబ వ్యవస్థ

BRAOU

పటిష్టతకు, అందులో వున్న వ్యక్తుల మధ్య సహకారము, సంఘటిత భావము చాలా అవసరము. కుటుంబము ఒక వ్యక్తికి జన్మ ఇవ్వడమే కాకుండా, జీవితానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తుంది. ఒక శిశువుని సామాజిక మానవుడిగా తీర్చిదిద్ది, జీవితాన్ని అందిస్తుంది. కుటుంబము, సమాజముతో కలసిపోయి వ్యక్తుల మధ్య అవినాభావ సంబంధము పెంపొందించే ప్రథమమైన వ్యవస్థ. సమాజము మరియు కుటుంబము ఒక వ్యక్తి ఉనికిని, పురోగతిని దోహదపడే వ్యవస్థలు.

ఒక వ్యక్తిని మంచి పౌరుడిగా తీర్చి దిద్దడానికి కుటుంబము అనేక విధములుగా సహకరించుతుంది. వ్యక్తి యొక్క ప్రాథమిక బాధ్యతను కుటుంబమే స్వీకరించుతుంది. వ్యక్తి మానసిక శారీరక ఎదుగుదలకు, సాంఘీకరణకు, ఆర్థిక ప్రతిపత్తికి కుటుంబమే ప్రాతిపదిక అవుతుంది. అందుకే వ్యక్తి వికాసానికి కుటుంబము ప్రాథమిక సామాజిక విభాగమని పేర్కొన్నారు.

ప్రతి సమాజంలోను, కుటుంబ వ్యవస్థకు కొన్ని విధులుంటాయి. అందులో విధులను ఆరు రకాలుగా పేర్కొనవచ్చును.

6.4.1 లైంగిక విధులు

కుటుంబము ఏర్పడడానికి లైంగిక సంబంధాలే కారణమని చెప్పవచ్చును. చాలా సమాజాల్లో భార్యభర్తల మధ్య దాంపత్య సంబంధాలు కేవలం కుటుంబము ద్వారానే సాధ్యమవుతుంది. యుక్త వయస్సు రాగానే ప్రతి మనిషి లైంగిక వాంఛలు కలుగడం ప్రకృతి సహజం. ఈ లైంగిక అవసరాలు తీర్చుకొనే క్రమంలో స్త్రీ, పురుషుల మధ్య సమస్యలు ఉత్పన్నం కావచ్చును. ఈ సమస్యలను అదుపు చేసి స్థిరమైన సంబంధాలు నెలకొల్పడం కుటుంబము యొక్క ప్రాథమిక విధి.5ల

కుటుంబ వ్యవస్థ స్త్రీ, పురుషుల మధ్య లైంగిక సంబంధాన్ని చట్టబద్ధీకరణ వివాహం ద్వారా ప్రతిపాదిస్తుంది. వివాహము ద్వారా సామాజిక అంగీకారమైన లైంగిక సంబంధము స్త్రీ, పురుషులకు సంభవించును. సామాజిక అంగీకార లైంగిక సంపర్కముద్వారా సంతానం, తద్వారా నూతన కుటుంబానికి మార్గం ఏర్పడుతుంది. రక్త సంబంధాలు ఏర్పడడానికి కూడా కుటుంబము ప్రప్రథమం; ఆ తర్వాత వివాహం. కుటుంబమనేది కొంతమంది వ్యక్తుల సముదాయం. ఆ వ్యక్తులందరు ఒకేరక్త సంబంధికులు. ఈ రక్త సంబంధికులలో ఎవరెవరి మధ్యన లైంగిక సంబంధాలుండవచ్చు, ఎవరెవరి మధ్య వుండకూడదు అనే విషయాన్ని కూడా, సామాజిక నిబంధనలు, విలువలకు అనుగుణంగా నిర్దేశించే వ్యవస్థ కూడా కుటుంబమని చెప్పవచ్చును.

6.4.2 శ్రమ విభజన

కుటుంబములోని వ్యక్తులు కొన్ని పనులు నిర్వర్తించాలి. ఒకే వ్యక్తి ఒకే సమయంలో అన్ని పనులు సక్రమంగా నిర్వర్తించలేరు. కావున కుటుంబములోని వ్యక్తుల మధ్య శ్రమని విభజన వుంటుంది. ఈ శ్రమ విభజన ముఖ్యంగా లింగ భేదము, వయస్సు అనే అంశాల మీద అధారపడి ఉంటుంది. స్త్రీలు ఎక్కువగా ఇంటి పనులు చేపట్టి, పిల్లల పెంపకములో నిమగ్నమవుతారు. కర్షక సమాజాల్లోని పురుషులు ఎక్కువగా పొలము పనులు, ఎక్కువ కష్టతరమైనవి, భారమైనటువంటి పనులు చేపడతారు. గ్రామాల్లోని స్త్రీలు ఇంటి పనులో కాకుండా, సులభతరమైన పొలము పనులు కూడా చేసి, కుటుంబములోని పురుషులకు సాయపడుతారు. పిల్లల పెంపకమనేది తల్లితండ్రులిరువురి బాధ్యత. కుటుంబములోని పిల్లలు, వృద్ధులు కూడా కొన్ని పనుల్లో మిగిలిన వారికి చేదోడు వాదోడుగా వుంటారు. కుటుంబములో మొదలైన శ్రమ విభజన, సమాజానికి కూడా వ్యాపించుతుంది. ఉదాహరణకు భారతదేశ సమాజములో శ్రమ విభజన కుల ప్రాతిపదిక మీద సంభవించినది.

6.4.3 సాంఘికీకరణ విధి

ఒక కుటుంబములో పెరుగుతున్న శిశువు, సంస్కృతి లక్షణాలన్నింటిని, తల్లి తండ్రుల ద్వారా, మిగిలిన కుటుంబ సభ్యుల ద్వారా నేర్చుకోవడం చాలా సహజ సిద్ధం. ఒక వ్యక్తిని, సాంఘిక ధర్మం, పద్ధతులు, విలువలు, సాంప్రదాయాలకు అనుగుణంగా తీర్చిదిద్దే ప్రక్రియను సాంఘీకీకరణమని చెప్పవచ్చును. ఈ సాంఘీకీకరణ

BRAOU

ప్రక్రియ కుటుంబములోనే జరుగుతుంది. శిశుదశలో వున్న వారికి సామాజిక విలువల పట్ల, పద్ధతుల పట్ల సరైన పరిజ్ఞానం వుండదు. కుటుంబమే వీటికి సంబంధించిన పరిజ్ఞానాన్ని కుటుంబ వ్యవస్థ ద్వారానే పొందగలుగుతారు. యవ్వనదశ నుండి వయోజన దశకు చేరేటప్పటికి పరిపక్వమైన జ్ఞానము సంపాదించుకొంటారు.

హిందూ సాంప్రదాయం ప్రకారం ఒక వ్యక్తి వర్ణాశ్రమ ధర్మాలను పాటించాలి. ఆ వర్ణాశ్రమ ధర్మాలను పాటించడములో కుటుంబ వ్యవస్థ పాత్ర చాలా వరకు వున్నది. ఈ వ్యవస్థ అందులోని వ్యక్తికి బాల్యదశ నుండి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఒక హోదాను కల్పిస్తుంది. ఆర్థిక స్వయం పోషణకు కావలసిన శిక్షణ, అర్హతలను ఒక వ్యక్తికి బాల్యదశనుండి కటుంబ వ్యవస్థే కలుగజేస్తుంది. మంచి చెడు, తప్పు, ఒప్పు, నేరము, క్రమశిక్షణ వంటి విషయాలను, ఒక వ్యక్తికి తెలియజేసే వ్యవస్థ కుటుంబమే. ఎటువంటి పరిజ్ఞానం లేని ఒక శిశువుని సామాజిక విలువలకు అనుగుణంగా తీర్చిదిద్ది, సాంఘిక హోదా కల్పించడమే సాంఘీకీకరణ. సంస్కృతీ, భావ ప్రసరణకు, సాంఘీకీకరణము మూలాధారము. కుటుంబ వ్యవస్థ, ఈ ప్రక్రియకు దోహదకారి. భాష నేర్చుకోవడం శిశు దశ నుండే ప్రారంభమవుతుంది. అటువంటి ప్రారంభము కుటుంబ వ్యవస్థ నుండే జరుగుతుంది. ఒక మనిషి ఉనికికి, ఆ వ్యక్తి సమాజ మనుగడకు కుటుంబ వ్యవస్థ దోహదపడుతుంది.

6.4.4 ప్రత్యుత్పత్తి విధి

ప్రత్యుత్పత్తి, కుటుంబ వ్యవస్థ ద్వారానే జరుగుతుంది. ప్రత్యుత్పత్తి లేకపోతే సమాజానికి ఉనికిలేదు. వివాహము ద్వారా కుటుంబము లైంగిక సంబంధాలను స్థిరపరచి ప్రత్యుత్పత్తికి ప్రోత్సహిస్తుంది. ప్రత్యుత్పత్తి జరగడం వలనే సమాజం విస్తరించుతుంది. కుటుంబాల విస్తరణకు, బంధుత్వ విస్తరణకు ప్రత్యుత్పత్తియే మూలము. సమాజ సుస్థిరతకు ప్రత్యుత్పత్తి చాలా అవసరము. ఎప్పటికి సమాజంలో ప్రజలుండాలంటే, ప్రత్యుత్పత్తి వలననే సాధ్యమవుతుంది. ఈ బాధ్యత ప్రాథమికగా కుటుంబ వ్యవస్థదే. సంతాన ప్రాప్తి లేని కుటుంబము క్రమీణ అంతరించిపోతుంది. కాబట్టి అన్ని సమాజాలు కూడా సంతానాన్ని ఒక సామాజిక బాధ్యతగా పరిగణించారు.

ఒకప్పుడు ఎంత ఎక్కువ సంతానముంటే అంత సంపన్నమైన కుటుంబమని చెప్పుకొనే వారు. తగినంత వనరులుంటే ప్రత్యుత్పత్తి సంఖ్యను నియంత్రించనవసరము లేదు. ప్రస్తుతము అభివృద్ధి చెందు దశలో వున్న దేశాలన్ని జనాభా సమస్యతో సతమతమవుతున్నాయి. ఇటువంటిదేశాలకు పరిమిత కుటుంబము, కుటుంబ నియంత్రణ చాలా ముఖ్యం. కాని ప్రత్యుత్పత్తిని పూర్తిగా నిలువరల చేస్తే కుటుంబ వ్యవస్థ చాలా కాలం కొనసాగదు.

BRAOU

6.4.5 ఆర్థిక విధి

కుటుంబ వ్యవస్థలో శ్రమ విభజనతో బాటు సభ్యుల మధ్య ఆర్థిక సహకారం వుంటుంది. కుటుంబములోని వ్యక్తులందరికీ కావలసిన నిత్యావసరాలను తీర్చడానికి కొంత ఆర్థిక ప్రతిపత్తివుండాలి. కొంత స్థిరాస్థి, కుటుంబానికి ఆర్థిక వనరులు కుటుంబము లోని వ్యక్తులు తమకు కావలసిన ఆర్థిక వనరులను చేకూర్చుకోడానికి ప్రయత్నించుతారు.

కుటుంబమనేది ఒక ఆర్థిక విభాగము (Unit). కుటుంబములో తల్లి తండ్రులు ఆర్థిక వనరుల సమీకరణలో ప్రధాన పాత్ర వహిస్తారు. శిశుదశ నుండి, యుక్త వయస్సు చేరుకొనేవరకు, పిల్లలకు కావలసిన అవసరాలను తీర్చడమనేది తల్లి తండ్రుల బాధ్యత. కాబట్టి పిల్లలకు సంబంధించిన అన్ని ఆర్థికావసరాలను తల్లి తండ్రులు తీర్చుతారు. అదే విధంగా వృద్ధాప్యంలో పిల్లలు, తల్లితండ్రుల బాగోగులను, ఆర్థికావసరాలను తీర్చుతుంటారు.

కుటుంబములోని ప్రతిసభ్యుడు తన శక్తి నైపుణ్యాల మేరకు శ్రమించి కుటుంబ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేందుకు కృషిచేస్తాడు. కుటుంబ సభ్యులు ఇంటి పనుల్లో, పొలం పనుల్లో ఒకరికి ఒకరు సాయపడుతుంటారు. అది యేకాకుండా ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు కుటుంబ సభ్యుల మధ్య సహకారం చాలా అవసరము. కుటుంబమనేది ఉత్పత్తి కేంద్రము. ఉత్పత్తి, పంపిణీ, వినియోగం కుటుంబ వ్యవస్థకున్న లక్షణాలు. అర్థ, కామాలు నేరవేరడానికి కుటుంబమే మూలము. ఒక వ్యక్తి, సాంప్రదాయకమైన వృత్తినారంభించడానికి, కుటుంబ వ్యవస్థవలనే సాధ్యమవుతుంది. కుటుంబ వ్యవస్థ అందులో వున్న సభ్యులకు నివాస వసతిని చేకూర్చుతుంది.

6.4.6 సాంస్కృతిక విధి

ఒక సమాజ సంస్కృతిని అలవాటు చేసుకోవడానికి, నేర్చుకోవడానికి ఒక వ్యక్తికి కుటుంబమే మూలమవుతుంది. కాబట్టి కుటుంబము సాంస్కృతిక వారసత్వ కేంద్రంగా పనిచేస్తుంది. ఒక వ్యక్తికి సాంస్కృతిక శిక్షను ఇవ్వడం, విద్యాబుద్ధులు నేర్పడమనేది కుటుంబ ప్రధాన బాధ్యతలు. సంస్కృతిలోని మత విలువలు, ఆచారాలు, సాంప్రదాయాలు, విజ్ఞాన అంశాలను ఒక తరం నుంచి, మరోతరానికి అందించే సంస్థ కుటుంబమని చెప్పవచ్చును. ఒక వ్యక్తి జీవనశైలికి కుటుంబము తోడ్పడుతుంది.

పిల్లలకు సాంస్కృతిక శిక్షణ, విద్యాబుద్ధులు నేర్పించడము తల్లితండ్రుల బాధ్యతలు. ఈ బాధ్యతల్ని తల్లి తండ్రులు పంచుకోవలసి వుంటుంది. మగవారు చేయవలసిన పనులకు సంబంధించిన శిక్షణను కుమారులకు ఈయవలసిన బాధ్యత తండ్రిపైన వుంటుంది. అంతేకాకుండా వయోజనులైన పురుషుల కార్యకలపాలు, క్రమశిక్షణ అనే విషయాలలో కూడా తండ్రి తనకుమారులకు తగిన శిక్షణ ఇవ్వకలుగుతాడు. వయోజనులైన స్త్రీలు చేసే కార్యకలాపాలు, వారు అవలంభించవలసిన క్రమశిక్షణ అనే విషయాలలో తల్లి తన కుమార్తెలకు తగిన శిక్షణ ఈయకలుగుతుంది. ఇంట, బయట నడచుకోవలసిన పద్ధతులను, పిల్లలకు తల్లి తండ్రులు నేర్పుతారు.

పృత్తి శిక్షణ, బ్రతుకు తెరువు కావలసిన అర్హతలను కల్పించడములో కుటుంబము యొక్క పాత్ర చాలా వుంటుంది. సమాజానికి, సంస్కృతికి అనుగుణంగా వుండేవిధంగా ఒక వ్యక్తిని తీర్చి దిద్దడము కుటుంబము ద్వారానే సంభవించును. సమాజములో కుటుంబ వ్యవస్థ ఒక భాగమై, ముందు విశదీకరించిన విధులను నిర్వర్తించుతుంది.

6.5 విశ్వజనీనత

కుటుంబము విశ్వజనీనతమనే వాదము చాలా ప్రగాఢంగా వున్నట్లు చాలామంది మానవ శాస్త్రవేత్తల వాదనల మూలంగా నిరూపించవచ్చు. కాని కొంతమంది ఈ వాదనలను సంధిగ్ధము, ప్రశ్నార్థకముగా పరిగణించారు. ఈ అనుమానాలకు కూడా సరియైన ఆధారములు లేవు. ప్రతి సమాజములోను కుటుంబము ఒక సామాజిక విభాగముగా వుందని చెప్పడానికి వీలులేదనే శాస్త్రవేత్తలు కూడా వున్నారు. ఇటువంటి వాదనలు ఎన్ని వున్నా, కుటుంబ నిర్మాణం అన్ని సమాజాల్లో ఒకే విధంగా వుండకపోవచ్చు, కాని కుటుంబము నిర్వర్తించే విధులు, నిర్వహించే సంస్థ, లేదా అటువంటివి నెరవేర్చే వ్యవస్థ ప్రతి సమాజంలోను తప్పకుండా వుంటుంది.

అన్ని మానవ సమాజాలలోను, పరిణామదశల్లోను, అన్ని చోట్ల, అన్ని కాలలోనూ కుటుంబము వుండడము వల్ల ఈ వ్యవస్థను విశ్వజనీనమైనదని చెప్పవచ్చును. మానవ సమాజములో ఏదో దశలో, కుటుంబము లేదని చెప్పడానికి తగిన ఆధారములు లేవు. ఇప్పటికి కూడా ఈ అంశాన్ని నిరూపించలేకున్నాము. ఎటువంటి సమాజములో నైనా, వ్యక్తులు సాంస్కృతిక శిక్షణ పొందలేదని చెప్పే నిదర్శనాలు అసలే లేవు. మరియు ఒక వ్యక్తి తన ప్రాథమిక దశను కుటుంబములో జరపలేదనే నిదర్శనాలు లేవు. వీటిని బట్టి చూస్తే మనిషి మనుగడ, మానవ జాతి మనుగడ కొనసాగించడానికి కావలసిన అవకాశాలన్నింటిని కుటుంబమే కలుగజేయడము వలన కుటుంబ వ్యవస్థ విశ్వజనీనమై వున్నది.

ప్రముఖ మానవశాస్త్ర వేత్త ముర్డాక్ ఈ అంశము మీద, 250 సమాజాలను పరిశీలించి, పరిశోధన జరిపి, అన్ని మానవ సమాజాల్లో కుటుంబ వ్యవస్థ వున్నదని నిర్ధారించాడు. ప్రతి సమాజంలో కూడా కుటుంబమే బలమైన సామాజిక విభాగముగా పనిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థ నిర్మాణము, రూపాలు వేరుగా వున్నప్పటికీ, లైంగిక, ఆర్థిక, ప్రత్యుత్పత్తి సాంఘీకీకరణ, విద్యవంటి అంశాలకు కుటుంబమే కేంద్రబిందువని ముర్డాక్ తెలిపారు. అన్ని సమాజాలకూ బంధుత్వప్రాతిపదికన ఏర్పడిన చిన్న చిన్న విభాగములు కుటుంబాలని, వాటి అవసరము చాలా వరకు వున్నదని, కుటుంబ వ్యవస్థే సమాజానికి ఒక రూపాన్ని, నిర్మాణాన్ని ఏర్పరచినదని ఉద్ఘాటించారు.

మానవ వికాస దశలో సాంఘీకీకరణకు కుటుంబమే ప్రధానమని ఆయన వాదించారు. ఈ వాదనకు బేల్స్ (Bales) పార్సన్స్ (Parsons) అనే సమాజ శాస్త్రవేత్తలు, కొంతవరకు అంగీకరిస్తూనే, అది పరిపూర్ణమైన వాస్తవం కాదని

BRAOU

పేర్కొన్నారు. ముర్డాక్ చెప్పినట్లు కుటుంబము సాంఘీకీకరణకు ప్రాథమిక అవసరం. బంధు సమూహాలు ఏర్పడడానికి కుటుంబమే ప్రాథమిక స్థాయిలో దోహదపడుతుంది. వ్యక్తి వికాసానికి మూల కారణం కూడా కుటుంబమే. కాని ప్రత్యుత్పత్తి, లైంగిక సంబంధాలకు కుటుంబమే మూలమని, అవి కుటుంబము యొక్క విశ్వజనీన లక్షణాలని పేర్కొనడం అసమంజసమని పార్సన్స్ వాదం. ఎందుకంటే అన్ని సమాజాల్లో కూడా కుటుంబము లేకుండా లైంగిక సంబంధాలు లేవనుకోవడం, ప్రత్యుత్పత్తి జరగడం లేదనుకోవడం చాలా పొరపాటు. అదేవిధంగా ముర్డాక్ చెప్పినట్లు అన్ని సమాజాలకు కుటుంబమే ఆర్థిక విభాగం అనడం కూడా సరికాదు. అనేక స్థరాలు, ఉప సమూహాలు ఆర్థిక యూనిట్లుగా వున్నాయి.

సాంఘీకీకరణ జరిగే పద్ధతి కూడా అన్ని సమాజాల్లో ఒకే విధంగా జరగదు. వ్యక్తులకు తీర్చి దిద్దడమనేది, కేవలం తల్లితండ్రులు, మరియు మిగిలిన కుటుంబ సభ్యుల వలననే సంభవించదు. చైనాలోని కొన్ని సముదాయాల్లోని పిల్లలు, వారి తాతలు, అమ్మమ్మలు, నాన్నమ్మల దగ్గర పెరుగుతారు. అది అక్కడి ఆచారం. అదే విధంగా చైనాలో వున్న మరికొన్ని తెగల్లో మగపిల్లలను మగవాళ్ళు ఆడపిల్లలను స్త్రీలు పెంచి పెద్ద చేస్తారు. మాతృస్వామ్య (Matriarchal) సమాజమైన ఘానాలోని అశాంటి తెగలో పిల్లలకు తల్లి, మేనమామ యొక్క పాత్ర సాంఘీకీకరణ ప్రక్రియలో ఎక్కువగా వుంటుంది. పైగా సంచార వృత్తి, వేటపై ఆధారపడిన సమాజాల నుంచి నేటి ఆధునిక సమాజాలవరకు, ఎక్కువ సమాజాల్లో పిల్లల పెంపకం బాధ్యత తల్లి తండ్రుల నుంచి వేరుపడి పోయివుంది. అయితే ఇతర బంధు వర్గ పోషణలో ప్రధాన పాత్ర వహిస్తున్నాయి.

పై చెప్పినట్లు వివిధ సమూహాలలో కుటుంబము విభిన్నమైన పాత్రలను పోషిస్తున్నది. కుటుంబానికుండవలసిన లక్షణాలైన పరస్పర సహకారం, ఆర్థిక సర్దుబాట్లు, సంతానోత్పత్తి, పిల్లలను పెంచడం, లైంగిక సంపర్కాలు, ప్రపంచములోని అన్ని సమాజాల్లోను వుంది. అయితే వాటి పరిమితులు, ప్రక్రియల్లో తేడాలు కనిపిస్తాయి. కుటుంబానికి వుండవలసిన స్థిరత్వం, శాశ్వతత్వం, నిర్మాణపరమైన మౌలిక లక్షణాలు అన్ని సమూహాలకు ఉన్నాయా, లేదా అనేది చర్చనీయాంశం కాలక్రమేణ ప్రపంచములో వస్తున్న మార్పుల వలన కుటుంబ ప్రాధాన్యత తగ్గుతున్నది. పాశ్చాత్య దేశాల్లో వున్న విడాకుల ఆచారం భారత సమాజానికి కూడా వ్యాపించినది. అదేవిధంగా పిల్లల పెంపకము, సాంఘీకీకరణ బాధ్యతలు కూడా కుటుంబము పూర్తిగా స్వీకరించడం లేదు.

ముందు తెలిపిన లోటు పాట్లు, ఒడుదుడుకులున్నప్పటికీ, కుటుంబ వ్యవస్థ కొనసాగుతూ వస్తున్నది అనడం అవాస్తవం కాదు. అన్ని సమాజాల్లోను కుటుంబ వ్యవస్థ ఒక విభాగముగా వుంటూ, చాలా విధులను నిర్వర్తించుచున్నది. కుటుంబ వ్యవస్థలో స్త్రీ, పురుషుల అన్యోన్యత, లైంగిక చర్య, రక్త బంధుత్వము, సహకారము అనేటటువంటివి వుంటాయి. సమాజంలో కాలానుగుణంగా సంస్కృతిలో వున్న విలువల్లో వస్తున్న మార్పుల వల్ల, కుటుంబ వ్యవస్థ కూడా అనేక మార్పులకు గురియవుతున్నది.

6.6 సారాంశం

కుటుంబము సమాజములో ప్రాథమిక వ్యవస్థగా వుంటూ, కొన్ని విధులను నిర్వర్తించుచున్నది. సమాజ మనుగడకు, పరివ్యాప్తికి కుటుంబ వ్యవస్థే నాంది. కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత, సహకారముంటే సమాజం కూడా పటిష్టంగా, సంఘటితముగా వుంటుంది. కుటుంబాల మధ్య మంచి ఐకమత్యముంటే, సమాజ నియంత్రణకు, నిర్వహణకు, ఏ విధమైన ఆటంకముండదు. కుటుంబములో వున్న సభ్యుల కృషి వల్ల, ఆర్థిక స్వయంప్రతిపత్తి చేకూరుతుంది. అన్ని కుటుంబాలకు అటువంటి ఆర్థిక స్వయం ప్రతిపత్తివుంటే సమాజ పురోగమనానికి ఎటువంటి ఆటంకము వుండదు. అందరు వ్యక్తులు కూడా సమాజ అభివృద్ధికి చేయూతనిచ్చి పాలు పంచుకోవడం జరుగుతుంది. సమాజ మనుగడకు కుటుంబ వ్యవస్థ పటిష్ఠత చాలా ముఖ్యం. మానవ సమాజమున్నంతవరకు కుటుంబ వ్యవస్థ కొనసాగుతుంది. బంధుత్వ పరివ్యాప్తికి కుటుంబము, వివాహ వ్యవస్థలు దోహదపడుతాయి. కుటుంబాల మధ్య సఖ్యత, సహకారం, సమాజంలోని మానవుల్లో మానవత దృక్పథాన్ని పెంపొందించి, సహజీవనానికి తోడ్పడుతాయి. కాబట్టి కుటుంబ వ్యవస్థ యొక్క ప్రాధాన్యత మానవ సమాజంలో ఎక్కువగా వుందని చెప్పవచ్చును.

BRAOU

కుటుంబ వ్యవస్థ మీద వివిధ సమాజాల్లో, మానవ శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలు భావితరం అభ్యాసకులకు, బాగా ఉపయోగపడుతాయి. మానవ శాస్త్రంలో కుటుంబ వ్యవస్థ అధ్యయనమునకు ఒక విశిష్టత వుంది. ఎందుకంటే మానవుని యొక్క బాల్యదశ నుండి వృద్ధాప్యదశ వరకు కుటుంబముతో ముడిపడి ఉంటుంది. కాబట్టి ఒక వ్యక్తి యొక్క పుట్టుక, మరియు మరణము కుటుంబములోనే సంభవించుతుంది. మనిషి, తను బ్రతికిపున్నంతవరకు తన సభ్యత్వము కుటుంబములో వుంటుంది. సమాజమనేది మానవ సముదాయము. మానవ సమాజములో అనేక కుటుంబాలుంటాయి. కుటుంబమనేది కూడా కొంతమంది రక్త సంబంధికులతో ఏర్పడిన సమూహము. అందుకే కుటుంబ వ్యవస్థను ప్రాథమిక సమాజిక విభాగమని పేర్కొనవచ్చును.

6.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తుల్లో సమాధానాలిమ్ము.

1. కుటుంబమును మీరు ఒక సామాజిక వ్యవస్థగా ఎట్లు నిరూపించగలరు.
2. కుటుంబమును నిర్వచించి, దాని యొక్క ఆవిర్భావానికి గల కారణములను తెల్పుము.
3. కుటుంబ విధులను వివరించుము.

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తుల్లో సమాధానాలిమ్ము.

1. కుటుంబ లక్షణములు
2. సాంఘీకీకరణము
3. కుటుంబము ఒక సామాజిక విభాగము

BRAOU

6.8 చదవవలసిన పుస్తకాలు

1. Majumdar D.N. & Madan T.N. : An Introduction to social Anthropology, 1956.
2. Kapadia K.M. : Marriage and Family in India, 1966.
3. Ember C.R. and Ember : Anthropology (7th Edition).
4. Murdock G.P : Social Structure, 1965.
5. Lucky Mair : An Introduction to Social Anthropology 2nd Edition, 1972.

భాగం-7 : కుటుంబ నిర్మితి, వర్గీకరణ మరియు కుటుంబ రకాలు

విషయక్రమం

7.0 లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 కుటుంబాల వర్గీకరణము

7.3 కుటుంబ రకాలు

7.4 కేంద్రక కుటుంబము

7.5 సమ్మిశ్ర కుటుంబము

7.5.1 బహువివాహ కుటుంబము

7.5.2 విస్తృత కుటుంబము

7.6 భారతదేశంలో ఉమ్మడి కుటుంబము

7.7 ఆదిమ తెగల్లో కేంద్రక కుటుంబాల ప్రాముఖ్యత

7.7.1 చెంచులలో కేంద్రక కుటుంబము యొక్క నిర్మాణము, విధులు

7.8 సారాంశం

7.9 నమునా పరీక్షా ప్రశ్నలు

7.10 చదవవలసిన పుస్తకాలు

BRAOU

7.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- కుటుంబ నిర్మితిని, కుటుంబాల వర్గీకరణను, కుటుంబ రాకాలను వివరించగలరు.

7.1 పరిచయం

ముందు పాఠ్య భాగములో కుటుంబ నిర్వచనములు, విధులు గురించి తెలుపబడింది. ఈ పాఠ్యభాగములో కుటుంబ నిర్మితి, కుటుంబాల వర్గీకరణము, కుటుంబ రకాలు, భారత దేశంలో ఉమ్మడి కుటుంబము, చెంచులలో కేంద్రక కుటుంబము మొదలగు అంశాలను గురించి వివరింపబడింది. కుటుంబము ఏర్పడడానికి వివాహం ప్రధాన కారణమనే వాదన పలువురు మానవ శాస్త్రవేత్తలు (Anthropologists) రచించిన పుస్తకాల ద్వారా ధృవీకరించారు. కుటుంబ నిర్మాణం (Family structure) వ్యక్తుల మధ్య ఏర్పడిన పరస్పర వివాహ సంబంధము (Marital relations) రక్త సంబంధము (Kinship), కలసి నివసించడము; ఆర్థిక సహకారం (Economic cooperation) సాంఘిక గుర్తింపు (Social recognition) మొదలగు అంశాలమీద ఆధారపడి వుంటుంది. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా వుండాలంటే కటుంబములోని వ్యక్తుల మధ్య సఖ్యత, సహకారం ముఖ్యం. ప్రపంచము వ్యాప్తంగా వివిధ జాతుల్లో , తెగల్లోని కుటుంబాల లక్షణాలను, కుటుంబాల్లోని వ్యక్తుల మధ్య పరస్పర సంబంధాలు, నివాసం, ఆచార సాంప్రదాయాలనుబట్టి మానవ శాస్త్రవేత్తలు కుటుంబాల నిర్మాణాన్ని వర్గీకరించారు.

కుటుంబాలలో ఒక వర్గీకరణను, వివాహ రూపమనే నిర్ణాయకాంశపు ఆధారం మీద నిర్మించవచ్చు. వివాహ రూపాలు, ఏక వివాహం (Monogamy) గానూ, బహు భార్యత్వం (polygomy) గాను వుండవచ్చును. అవి ప్రతి సంయోగంలోనూ ఇమిడి వున్న భార్యల సంఖ్య మీద గాని, భర్తల సంఖ్య మీద గాని ఆధారపడి వుంటుంది. వివిధ రకాల వివాహ రూపాలను ఆధారంగా చేసుకొని కుటుంబాలను వర్గీకరించవచ్చును. అవి, ఏక వివాహ కుటుంబము, బహు వివాహ కుటుంబము. బహు వివాహ కుటుంబాలను మరల బహుభార్యత్వ కుటుంబాలు, బహు భర్త వృత్వ కుటుంబాలుగా విభజించవచ్చును. కుటుంబ లక్షణాలు, రక్త సంబంధాలు, నివాసం, ఆచార సాంప్రదాయాలను బట్టి కుటుంబ నిర్మితి, వర్గీకరణ ఆధారపడి వుంటుంది. వీటికి సంబంధించిన విషయాలను ఈ పాఠ్యభాగము తెలియజేస్తుంది.

7.2 కుటుంబాల వర్గీకరణము

కుటుంబములో ఏక వివాహ (Monogamy) ఆచారం వుంటే అది ఏక వివాహ కుటుంబమవుతుంది. అంటే ఈ కుటుంబములో ఒక వ్యక్తి, ఒక వ్యక్తిని మాత్రమే వివాహం చేసుకొంటాడు. ఇదొక విధమైన కుటుంబము. ఈ మాదిరిగా కాకుండా ఒక వ్యక్తి, ఒకరికంటే ఎక్కువమంది వ్యక్తులను వివాహం చేసుకోవడం వలన బహువివాహ (polygamous) కుటుంబము ఏర్పడుతుంది. ఒక మగవాడు, ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది స్త్రీలను వివాహమాడి ఒకే కుటుంబములో కలిసి నివసిస్తే అది బహు భర్యత్వకుటుంబము (Polygymous family) అనబడుతుంది. ఒక స్త్రీని, ఎక్కువ మంది పురుషులు వివాహమాడి ఒకే కుటుంబములో నివసిస్తే అది బహు భర్తృత్వ కుటుంబము (Polyandrous family) అనబడుతుంది. బహు భార్యత్వపు సాంప్రదాయమము ఘనకు ఎక్కువగా ముస్లిం మత సమాజాల్లో కనిపిస్తాయి. బహు భర్తృత్వ కుటుంబాలు, తోడా, ఖాసాలలో ఎక్కువగా కానవస్తుంది.

వంశానుక్రమ ఆచారం ఆధారంగా కుటుంబ వర్గీకరణ జరుగుతంది. వంశానుక్రమం ప్రతి తరంలోనూ తండ్రి ద్వారా జరిగితే, దానిని పితృవంశానుక్రమం (Patrilineal) అంటారు, తల్లి ద్వారా జరిగితే దాన్ని మాతృ వంశానుక్రమం (Matrilineal) అంటారు. ఒక వ్యక్తి తన వంశానుక్రమం ప్రతితరంలోను తల్లితండ్రులిద్దరి ద్వారా జరిగినట్లు నిర్ధారించితే దానిని ద్విపార్శ్వ వంశానుక్రమ (Bilateral) మని చెప్పవచ్చును. ఒక వ్యక్తి తన వంశానుక్రమం ఒక తరంలో తండ్రి ద్వారా మరొక తరంలో తల్లి ద్వారాను జరిగినట్లు నిర్ణయించుకొంటే, దానిని ఉభయవంశానుక్రమం అంటారు.

వంశానుక్రమపద్ధతులను బట్టి కుటుంబాలను పలురకాలుగా విభజింపవచ్చును. అవి ఏమిటంటే పితృవంశీయ కుటుంబాలు, మాతృవంశీయ కుటుంబాలు, ద్విపార్శ్వ వంశీయ కుటుంబాలు, ఉభయ వంశీయ కుటుంబాలు. పితృ వంశీయ కుటుంబములో ఒక వ్యక్తి యొక్క పూర్వికులను తండ్రి ద్వారా గుర్తిస్తారు. అలాగే మాతృవంశీయ కుటుంబములో ఒక వ్యక్తి యొక్క పూర్వికులను తల్లి ద్వారా గుర్తిస్తారు. ద్విపార్శ్వ వంశీయ కుటుంబము లోని సంతానం వారి పూర్వికులను తల్లి తండ్రులిద్దరి ద్వారా గుర్తిస్తారు. అదే ఉభయ పంశీయ కుటుంబమైతే ఒకరి పూర్వికులను ఒకతరంలో తండ్రి ద్వారా గుర్తిస్తారు. కాని తరువాత తరంలో ఆ వ్యక్తి యొక్క కొడుకు తన పూర్వికులను తస తల్లి ద్వారా లేక ఆ వ్యక్తి యొక్క భార్య ద్వారా గుర్తించగలుగుతారు.

నివాసం (Residence) ఆధారంగా మూడ కుటుంబ వర్గీకరణను రూపొందించవచ్చును. ఇక్కడ నివాసం అనే మాట వివాహానంతర నివాసానికి వర్తిస్తుంది. వధూవరులు వరుని తల్లితండ్రులతో కలసి గాని, వాళ్ళ సమీపానగాని నివసిస్తే అదిపతీ స్థానిక నివాసమౌతుంది. వధువు, తల్లి తండ్రులతో కలసికాని, వాళ్ళ దగ్గరలోగాని నివసిస్తే అది పత్నీ స్థానిక నివాసమౌతుంది. వధూవరులు, వరుని తల్లిదండ్రులతో కలసి గాని, వధువు తల్లి తండ్రులతో కలసి గాని, నివసించగిలగితే అది ఉభయ స్థానిక నివాసమౌతుంది. వధూవరులు, వరుని తల్లిదండ్రులతో కలసిగాని, వధువు తల్లి తండ్రులతో కలసిగాని, నివసించగలిగితే అది ఉభయ స్థానిక నివాసమౌతుంది. నూతన దంపతులు

BRAOU

వివాహం తర్వాత, కొత్త నివాసం ఏర్పరచుకొంటే అది నూత్న స్థానిక నివాసమనబడుతుంది. వధూవరులు వివాహానంతరము, వరుని మేనమామతో కలిసి నివసించితే అది మాతుల స్థానిక నివాసమౌతుంది.

వివాహమైన తర్వాత నూతన దంపతులు నివాసముండే స్థానాలను బట్టి కుటుంబాలను పతిస్థానిక (Patrilocal) కుటుంబాలు, ప్రత్నీ స్థానిక (Matrilocal) కుటుంబాలు, ఉభయ స్థానిక (Bilocal) కుటుంబాలు, నూత్న స్థానిక (Neolocal) కుటుంబాలు, మాతుల స్థానిక (Avunculocal) కుటుంబాలు అని పలురకాలుగా వర్గీకరించారు.


వారసత్వ సంక్రమన లేక ప్రాప్తిని బట్టి కూడా కుటుంబాలను వర్గీకరించవచ్చు. అధికార పదవిప్రాప్తి, పితృవంశీయంగాను లేక మాతృవంశీయంగాను ఉండవచ్చును. పదవులు లేక స్థాయిలు పురుషుల నుండి, పురుషులకు సంక్రమించితే దానిని పితృవంశీయమని, అలాగే స్త్రీల నుండి స్త్రీలకు సంక్రమించితే దానిని మాత్ర వంశీయమనబడుతుంది. ఇటువంటి భేదాన్ని బట్టి కుటుంబాలను పిత్రవంశీయ (Patrilineal) కుటుంబాలని, మాతృవంశీయ (Matrilineal) కుటుంబాలని వర్గీకరించవచ్చును.

అధికారాన్ని నిర్ణాయాంశముగా తీసికొని కూడ కుటుంబ వర్గీకరణ చేయవచ్చును. అధికారం అంటే కుటుంబ సభ్యులను అదుపు, ఆజ్ఞలలో వుంచేటటువంటి హక్కు. ఇటువంటి అధికారం తండ్రి చేతుల్లో వుంటే దాన్ని పైతృక అధికారమన వచ్చును. తల్లి చేతుల్లో వుంటే దాన్ని మాతృక అధికారమని చెప్పవచ్చును. ఈ రెండు అధికార విధానాలను బట్టి కుటుంబాలను రెండు రకాలుగా విభజించవచ్చును. అవి ఒకటి పైతృకకుటుంబాలు, రెండవది మాతృక కుటుంబాలు. పైతృక కుటుంబాలలో అధికారం పురుషులకు సంక్రమించుతుంది. అది సాధారణంగా వయసులో అందరికంటే పెద్దవాడైన పురుషుని చేతుల్లో గాని, పెద్ద కొడుకు చేతుల్లో గాని వుంటుంది. మాతృక కుటుంబాలలో అధికారం స్త్రీలకు సంక్రమించుతుంది. అటువంటి కుటుంబాల్లో, వయస్సులో అందరికంటే పెద్దదైన స్త్రీ చేతుల్లో గాని, పెద్ద కూతురి చేతుల్లో గాని వుంటుంది. అధికారము ఒక వ్యక్తి మేనమామ చేతిలో ఉంటే అది మాతులాధికారమని, తద్వారా ఏర్పడ్డ కుటుంబాన్ని మాతుల కుటుంబమని వ్యవహరిస్తాడు.

రక్త బంధువుల సముదాయాన్ని బట్టి కూడా కుటుంబాలను విభజించవచ్చును. కుటుంబమనేది అంతరంగిక సభ్యుల కూటమి. మరియు రక్త సంబంధము ద్వారా, వైవాహిక సంబంధము ద్వారా కూర్చబడిన సముదాయము. కుటుంబానికి పరిమితి లేదు. సభ్యుల సంఖ్య ఖచ్చితంగా ఇంతమంది వుండాలనే నిబంధన, నియమము లేదు. అయితే, పరిశోధనా సౌలభ్యం కోసం మానవశాస్త్ర వేత్తలు, కుటుంబములోని సభ్యుల సంఖ్యలను బట్టి, కూర్పును బట్టి వివిధ రకాలుగా విభజించారు. మానవ శాస్త్ర వేత్తలు కుటుంబములోని సభ్యుల సంఖ్య, బంధుత్వాలు, నివాసాలు, ఆర్థిక వ్యవస్థీకరణ వంటి అనేక అంశాలతో కుటుంబ వ్యవస్థ కూడుకొని వుంటుందన్నారు.


BRAOU

మూర్డాక్, కుటుంబ రకాలను ఈ క్రింది విధంగా విశదీకరించారు.



BRAOU

కొలెన్డా (Kolenda) భారతదేశంలోని కుటుంబ నిర్మాణము గురించి తన అధ్యయనం ద్వారా పదకొండు రకాల కుటుంబాలుంటాయని చెప్పారు. కేంద్ర కుటుంబముతోబాటు, నాలుగు రకాల మిగిలిన కేంద్ర కుటుంబాలు, ఉమ్మడి కుటుంబము (Joint family) లో ఆరు రకాలు వుంటాయని తెలిపారు. ఈ ॥ రకాల కుటుంబాలకు ఈ క్రింద చూపబడింది.




BRAOU

కుటుంబాలను ప్రధానంగా మర్డాక వర్గీకరణ రెండు రకాలుగా విభజింపవచ్చును. అవి (1) కేంద్రక కుటుంబము (2) సమ్మిశ్ర కుటుంబము.

7.4 కేంద్రక కుటుంబము (NUCLEAR FAMILY)

ప్రపంచము లోని అన్ని సమాజాల్లోను సాధారణంగా కనిపించే కుటుంబము కేంద్రక కుటుంబము. దంపతులు, వారిపెళ్ళి కాని పిల్లలు కలసి నివసించే కుటుంబాన్ని కేంద్రక కుటుంబమన వచ్చును. ఈ విధమైన కుటుంబాన్ని ప్రాథమిక కుటుంబమని కూడా చెప్పుకోవచ్చును. ఇటువంటి కుటుంబములో అధికారం, నివాసం, ఆర్థిక సంబంధాలు కేంద్రకృతమై వుంటాయి. ఇటువంటి, రకానికి చెందిన కుటుంబాలు తాత్కాలికము. అంటే సభ్యుల సహజీవనం ఈ రకం కుటుంబాల్లో తక్కువ కాలం వుంటుంది.

కేంద్రక కుటుంబములో వివాహితులైన ఒక పురుషుడు, ఒక స్త్రీ, వాళ్ళ పెళ్ళికాని సంతానము వుంటారు. కొన్ని సమయాల్లో ఒకరో, కొందరో అదనపు వ్యక్తులు వాళ్ళతో కలసి నివసిస్తూ వుండవచ్చును. ఇటువంటి కుటుంబములోని వ్యక్తులందరు దగ్గర రక్త సంబంధికులు. కేంద్ర కుటుంబాన్ని ఈ క్రింది విధంగా చిత్రించవచ్చును.



ముర్డాక్ కేంద్ర కుటుంబములోని ప్రతి ఇద్దరి మధ్యవున్నటుపంటి రక్త సంబంధాలను 8 రకాలుగా వుంటాయని వివరించారు. ఆ సంబంధాలు ఈ క్రింద తెలుపబడిన విధంగా వుంటాయి.


భార్య	-	భర్త
తండ్రి	-	కొడుకు
తండ్రి	-	కూతురు
తల్లి	-	కొడుకు
తల్లి	-	కూతురు
సోదరుడు	-	సోదరుడు
సోదరి	-	సోదరుడు
సోదరి	-	సోదరి

BRAOU

మామూలుగా వీరి మధ్యలో సన్నిహిత సంబంధము వుంటుంది. తరచు ఒకరితో ఒకరు కలుసుకొని ఎవరి బాధ్యతలను వారు నిర్వర్తించుతారు.

7.5 సమ్మిశ్ర కుటుంబము

రెండు, లేక ఇంకా ఎక్కువ కుటుంబాల కలయకతో సమ్మిశ్ర కుటుంబము (composite family) గా ఏర్పడుతుంది. సమ్మిశ్ర కుటుంబ రక్తాన్ని ఈ క్రింది పటం ద్వారా చూపవచ్చును.



Fa = Father Mo = Mother, Ego = (అహం)

+ Br = Elder Brother Brwi = Brother's wife W = wife = Si = sister

- Br = Younger Brother S = Son D = Daughter

BRAOU

7.5.1 బహు వివాహ కుటుంబము

సమ్మిశ్ర కుటుంబమును రెండు రకాలుగా విభజించవచ్చును. ఒకటి బహు వివాహ కుటుంబమని (Polygamous family) రెండవది విస్తృత కుటుంబ (Extended family) మని చెప్పవచ్చును. బహువివాహ కుటుంబములో, రెండు లేక ఇంకా ఎక్కువ కేంద్రక కుటుంబాలు, అనేక వివాహాల చేత అనుబంధింపబడి వుంటాయి. అనగా వివాహితులైన తల్లితండ్రులతో ఎవరో ఒకరు సమిష్టిగా వుంటారు. ఈ ప్రక్రియలో బహు వివాహాలు బహు భార్యత్వమైనా కావచ్చు. లేకుంటే బహు భర్తృత్వమైనా కావచ్చును. బహు భార్యత్వం ద్వారా ఏర్పడే కుంటుబాన్ని బహు భర్వత్వపు కుటుంబమని, బహుభర్తత్వం ద్వారా ఏర్పడే కుటుంబాన్ని, బహు భర్తత్వ కుటుంబమని పిలువబడుతుంది. బహు భార్యత్వపు కుటుంబములో ఒక పురుషుడు పలు కేంద్రక కుటుంబాలలో భర్త పాత్ర మరియు తండ్రి పాత్ర నిర్వహిస్తాడు. దీనికి భిన్నంగా, బహు భర్తృత్వపు కుటుంబములో ఒక స్త్రీ, పలు కేంద్రక కుటుంబాలలో భార్య పాత్ర, తల్లి పాత్ర నిర్వహిస్తుంది.

7.5.2 విస్తృ కుటుంబము

విస్తృత కుటుంబములో ఒకటి కంటే ఎక్కువ కేంద్రక కుటుంబాలు వుంటాయి. ఇందులో తల్లి, తండ్రులకు, పిల్లలకు మధ్య నున్న సంబంధాన్ని విస్తృత పరచడం ద్వారా అనుబంధింపబడి వుంటుంది. ఇటువంటి వాటిలో, వివాహితుడైన ఒక యువకుని కేంద్రక కుటుంబము అతని తల్లి తండ్రుల కేంద్రక కుటుంబములో విలీనమై వుంటుంది. ఇటువంటివి, వివాహితుడైన ఒక యువనికుని కేంద్రక కుటుంబము, అతని తల్లితండ్రుల కేంద్రక కుటుంబముతో కలియడం ద్వారా, వివాహానంతర నివాసాన్ని బట్టి విస్తృత కుటుంబము పతిస్థానికంగానీ, పత్నీ స్థానికంగానీ, ఉభయ స్థానికంగానీ, మాతుల స్థానికంగానీ కావచ్చు.

పతిస్థానిక విస్తృత కుటుంబములో రెండు, లేక అంతకన్నా ఎక్కువ కేంద్రక కుటుంబాలు వుండి, అవి తండ్రీ కొడుకుల సంబంధాన్ని విస్తృతం పరచడం ద్వారా అనుబంధింప బడి వుంటాయి. ఇటువంటి దానిలో, భార్య భర్తలతోనూ, వాళ్ళ కడుకులతోను ఏర్పడే కేంద్రక కుటుంబాలూ వుంటాయి. తల్లీ, కూతుళ్ళ సంబంధాన్ని విస్తృత పరచడం ద్వారా పత్నీ స్థానిక విస్తృత కుటుంబము ఏర్పడుతుంది. ఇటువంటి దానిలో భార్య భర్తలతోను, వాళ్ళ

కూతుర్లతోనూ ఏర్పడే కేంద్రక కుటుంబమూ వుంటుంది. కూతుళ్ళతో, అల్లుళ్ళతో, వాళ్ళ పిల్లలతో ఏర్పడే కేంద్రక కుటుంబాలు వుంటాయి.

పతిస్థానిక, పత్నీ స్థానిక విస్తృత కుటుంబాల సమ్మేళనమైనటువంటి దాన్ని ఉభయ స్థానిక విస్తృత కుటుంబమన బడుతుంది. ఇలాంటి దానిలో ఒకటి కంటే ఎక్కువ కేంద్రక కుటుంబాలు, తండ్రీ కొడుకుల సంబంధాన్ని విస్తృత పరచడం ద్వారా గాని, తల్లీ కూతుళ్ళ సంబంధాన్ని విస్తృత పరచడం ద్వారా గాని, అనుబంధిపబడి వుంటుంది. ఇటువంటి దానిలో భార్య భర్తలతోనూ, వాళ్ళ కొడుకులలో కొందరితోనూ, కూతుళ్ళలో కొందరితోనూ, ఏర్పడిన కేంద్రక కుటుంబాలు వుంటాయి. కొడుకులతోనూ, కూతుళ్ళతోనూ, వాళ్ళ జీవిత సహవర్తులతోనూ, పిల్లలతోనూ ఏర్పడే కేంద్రక కుటుంబాలూ వుంటాయి.

ఒకటి కంటే ఎక్కువ కేంద్రక కుటుంబాలు, మేనమామ, మేనల్లుళ్ల సంబంధాన్ని విస్తృత పరచడం వలన మాతుల స్థానిక విస్తృత కుటుంబము ఏర్పడుతుంది. ఇటువంటి దానిలో ఒక పురుషుడూ, అతని భార్య, కూతుర్లూ గల కేంద్రక కుటుంబము కూడ వుండవచ్చును. మరియు, అతని మేనల్లుళ్ళతోనూ, వాళ్ళ భార్యలతోనూ, పిల్లలతోనూ, ఏర్పడే కేంద్రక కుటుంబాలు కూడా వుంటాయి.

ప్రతి స్థానిక విస్తృత కుటుంబములో, మామూలుగా మూడు తరాల బంధువులు కలిసి వుంటారు. వారు, తల్లి తండ్రులు, వాళ్ళ పిల్లల కుటుంబాలు, తల్లి తండ్రుల మరణానంతరము వాళ్ళ పిల్లలు కలసి వుండవచ్చును. పలు అన్నదమ్ముల కుటుంబపు పెద్దలుగా వుంటూ, ఇద్దరు లేక ఇంకా ఎక్కువ సోదరుల కుటుంబాల కలయిక వల్ల ఏర్పడే కుటుంబాన్ని, భ్రాతృసంయుక్త కుటుంబమని చెప్పవచ్చును. ఇటువంటి కుటుంబాలు ముఖ్యంగా భారతదేశంలో, చైనాలో, పాకిస్తాన్‌లో వున్నాయి. పాకిస్తాన్‌లో ఈ రకపు కుటుంబాన్ని "కుంబా" అని అంటారు. బల్గేరియా, అల్బేనియా, రుమానియా యూగిస్లోవియాలలో దీన్ని "జాద్రుగా" అంటారు. మడగాస్కర్‌లోని తనాల (Tanala) జాతిలో గల సంయుక్త కుటుంబము ప్రతి స్థానిక విస్తృత సమాజం లాంటిది.

తనాలా (Tanala) జాతిలో విస్తృత కుటుంబాల రకాలే కాక, కొన్ని అసాధారణమైన కుటుంబ రకాలు కూడా ఉన్నాయి. మాతృ కేంద్రికృత కుటుంబాలు, ఏక రక్త కుటుంబాలు, కాండ కుటుంబాలు మొదలైనవి. ఇటువంటివి కొద్ది సమాజాలలో మాత్రమే వున్నాయి. మాతృకేంద్రిత కుటుంబములో ఒక స్త్రీ, ఆమె కూతురు, కూతురు పిల్లలు వుంటారు. ఇటువంటి కుటుంబాలు భారతదేశంలో ఖాశీ, గారో తెగల్లో వుంటాయి. మాతృ కుటుంబములో ప్రత్యేక లక్షణము ఏమిటంటే, అందులో వయసు వచ్చిన శాశ్వత పురుష సభ్యులుండరు. సాధారణంగా దానిలో మూడు తరాల ఆడ చుట్టాలు కలసి వుంటారు. మాతృకేంద్రిత కుటుంబాలు, జమైకా, కరేబియన్ దేశాలలోని బీద నీగ్రో జాతుల్లో ఎక్కువ సంఖ్యలో వున్నాయి. దక్షిణ అమెరికాలోని ఈక్వెడార్, కొలంబియా, గయానాలలోను, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాల లోనూ ఇటువంటి రకపు కుటుంబాలున్నాయి.

కొండ కుటుంబమనేది ఒక విధమైన పితృపంశీయ విస్తృత కుటుంబము. ఇటువంటి కుటుంబములో ఒక ముసలి జంట, వాళ్ళ కొడుకులలో ఒకడూ, కోడలు, వారి పిల్లలూ వుంటారు. ఈ రకము కుటుంబము యూరప్‌లోని వ్యవసాయక సమాజాల్లో వున్నది. ఏక రక్త కుటుంబములో ఒక స్త్రీ, ఆమె కొడుకులూ, కూతుళ్ళూ, కూతుర్ల పిల్లలు వుంటారు. దానిలో కొడుకుల భార్యలు, పిల్లలు వుండరు. ఇది కూడా ఒక రకమైన విస్తృత కుటుంబము. ఇటువంటి కుటుంబములో, మూడు, నాలుగు తరాల ఆడబంధువులు కలిసి వుంటారు. ఇందులో కూడ మాతృకేంద్రిత కుటుంబములో వున్న రక్త బంధువులో వుంటారు. ఈ రెండు రకాల కుటుంబాలలో తల్లీ, పిల్లల చుట్టు ఏర్పడే బృందాలుంటాయి. అయితే ఈ రెండిటి మధ్య రెండు ముఖ్యమైన అంశాలలో బేధం వుంటుంది. మొదటిది, ఏక రక్త కుటుంబములో వయస్కులైన పురుష సభ్యులుంటారు. మాతృ కేంద్రిత కుటుంబములో వుండరు. రెండవది, మాతృకేంద్రిత కుటుంబములో అధికారం, వయస్సులో అందరి కంటే పెద్దదైన స్త్రీ చేతుల్లో వుంటుంది ఈ విధంగా, ఏక రక్త కుటుంబము ఒక స్త్రీ, ఆమె సోదరుడు,ఆ సంతానము కలియగా ఏర్పడిన కుటుంబము, లేక, ఒక స్త్రీ యొక్క ప్రత్యక్ష వంశీయుల సంయుక్త సమ్మేళనం. ఇటువంటి కుటుంబాన్ని మెలనీషియా లోని దోబువాన్ జాతిలో "సునా" అని పిలుస్తారు. కేరళలోని మలబార్‌తీరంలో నివసిస్తున్న నాయర్‌కు లన్తులు "తరవాద్" అంటారు. ఇటువంటి రకము కుటుంబము అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని న్యూమెక్సికోకు చెందిన జానీరెడ్ యిండిన్లలో కూడ వున్నది.

B.R.A.O.U

ఇంతవరకు వివరించిన కొన్ని నిర్దిష్ట, నిర్ణాయక లక్షణాల ఆధారంతో విభజింపబడిన కుటుంబ కారకాలను ఈ క్రింది పట్టికలో పొందుపరచివున్నది.

నిర్దిష్ట, నిర్ణాయక లక్షణం	కుటుంబ రకము
I. వివాహం	
1. ఏక వివాహము	ఏక వివాహ కుటుంబము
2. బహు వివాహము	బహు వివాహ కుటుంబము
ఎ) బహు భార్యత్వము	బహు భార్యత్వపు కుటుంబము
బి) బహు భర్తృత్వము	బహు భర్తృపు కుటుంబము
II. వంశానుక్రమం	
ఎ) పితృవంశానుక్రమం	పితృవంశీయ కుటుంబము
బి) మాతృవంశానుక్రమం	మాతృవంశీయ కుటుంబము
సి) ఉభయ వంశానుక్రమం	ఉభయ వంశీయ కుటుంబము
డి) ద్వి పార్శ్వ వంశానుక్రమం	ద్విపార్శ్వ వంశీయ కుటుంబము
III.వారసత్వ సంక్రమణం	
ఎ) పితృవంశీయం	పితృవంశీయకుటుంబము
బి) మాతృవంశీయం	మాతృవంశీయ కుటుంబము
IV.అధికారం	
ఎ) పైతృక	పైతృక కుటుంబము
బి) మాతృక	మాతృక కుటుంబము
సి) మాతుల	మాతుల కుటుంబము
V. నివాసం	
ఎ) పతిస్థానిక	పతి స్థానిక కుటుంబము
బి) పత్నీ స్థానిక	పత్ని స్థానిక కుటుంబము
సి) ద్వంద్వ స్థానిక	ద్వంద్వ స్థానిక కుటుంబము
డి) మాతుల స్థానిక	మాతుల స్థానిక కుటుంబము
ఇ) నూత్న స్థానిక	నూత్న స్థానిక కుటుంబము
VI. బంధుత్వ కూర్పు	
ఎ) దంపతులు, వారి అవివాహ సంతానము	కేంద్రక కుటుంబము
బి) బహు భార్యత్వము, బహు భర్తృత్వము వలన కలిగిన సంతానము యొక్క కూర్పు	బహు వివాహ కుటుంబము
సి) తల్లి తండ్రులు, వారి వివాహిత సంతానము, కొడుకుల యొక్క భార్యలు మరియు కూతుళ్ళ యొక్క భర్తలు మరియు వారికి కలిగిన పిల్లలలో విస్తరణ చెందిన	విస్తృత కుటుంబము

BRAOU

7.6 భారతదేశంలో ఉమ్మడి కుటుంబము

భారతదేశంలోని హిందువులలో పూర్వకాలంలో సంఖ్యాపరంగా ఉమ్మడి కుటుంబాలు (Joint families) బాగానే వుండేవి. ఆధునీకరణం పారిశ్రామికీకరణం, నగరీకరణం, విద్య, ఉద్యోగము వలన ఉమ్మడి కుటుంబాల సంఖ్య కాలక్రమేణ తగ్గుతూ వచ్చాయి. హిందువులలోని విస్తృత కుటుంబము, పితృవంశీయ విస్తృత కుటుంబ కోవకు చెందినది. భాతృసంయుక్త కుటుంబ రూపంలో వుంటుంది. ఇటువంటి రకపు కుటుంబాలు ఇప్పటికి గ్రామాల్లో , పట్టణాలలోనూ వున్నవి. సంఖ్య దృష్ట్యా చూస్తే, ఉమ్మడి కుటుంబము అల్పసంఖ్యగానే వుంది. కేంద్ర కుటుంబ సంఖ్య అధికముగా వుంది.

హిందువులలోని ఉమ్మడి కుటుంబంములో ఒక పురుషుడు, అతని భార్య, పిల్లలు, అతని సోదరులు, ఆ సోదరుల భార్యలు, వారి పిల్లలు, అతని కొడుకుల భార్యలు, వారి పిల్లలు, అతని సోదరుల కొడుకుల భార్యలు, వారి పిల్లలు కలసి ఒకే నివాసము, మరియు ఒక పొయ్యి మీద వండిన వంటలను తింటూ, ఉమ్మడి ఆస్థి కలిగి సహజీవనం సాగిస్తారు. కొడుకులు వివాహానంతరము తల్లి తండ్రులనుండి విడిపోకుండా, ఒకే ఇంట్లో కలసి నివసిస్తూ, ఒక కుండలో వండిన వంటలు తింటూ, ఆస్తి పంచుకోకుండా వుంటే ఉమ్మడి కుటుంబమన బడుతుంది.

ఉమ్మడి కుటుంబము యొక్క నిర్మాణము పితృ వంశానుక్రమము, సోదర, సోదర విస్తరణ, పతి స్థానిక నివాసం, సమిష్టి ఆస్థి, పితృవంశీయ వారసత్వం, ఉత్తరాధికారాలు, పైతృక అధికారం అనే అంశాల మీద ఆధారపడి వుంటుంది. ఉమ్మడి కుటుంబములో పలురకాల ద్వివ్యక్తిగత సంబంధాలు వుంటాయి. కేంద్రక కుటుంబములో వుండే ఎనిమిది రకాల ద్వివ్యక్తి గత సంబంధాలు కాక, విస్తృత కుటుంబములో తండ్రి యొక్క సోదరుల మధ్య, వారి భార్యల (తోడి కోడళ్ళు) మధ్య, తండ్రి యొక్క సోదరులకూ, తోడు కొడళ్ళకు మధ్య, సోదరుల పసిపిల్లల మధ్య, పౌత్రీ, పౌత్రుల మధ్యగల ద్వివ్యక్తి గత సంబంధాలలాంటివి కూడా వుంటాయి. ద్వివ్యక్తి గత సంబంధాలలో దంపతి సముదాయాలు కొన్ని, పిల్లలు సముదాయాలు కొన్ని, ఏకోదరుల సమూదాయాలు కొన్ని, నిర్దిష్ట పితామహి, పితామహుల సముదాయాలు కొన్ని, నిర్దిష్ట పౌత్రీ పౌత్ర సముదాయాలు కొన్ని కలసి సమైక్యంగా వుంటాయి.

ఉమ్మడి కుటుంబము యొక్క విధులు

ఉమ్మడి కుటుంబానికి ఒక గృహంగాగాని, పలు గృహాల రూపంలో సమిష్టి నివాసం వుంటుంది. శ్రమ విభజన, వయస్సు లింగ భేదాల మీద ఆదారపడి వుంటుంది. కుటుంబము లోని, స్త్రీలు పురుషులు, ఎవరిమీద మితిమీరిన పనిభారం పడకుండా, తమ తమ శక్తి సామర్థ్యాలను బట్టి, చేయగలిగిన పనులను చేసుకొంటారు.

కుటుంబ సభ్యులందరి సంపాదనను, కుటుంబ పెద్ద చేతికిచ్చి, ఆ మొత్తం నుండి కుటుంబ ఖర్చులకు వినియోగించుకొంటారు. సంపాదించే సభ్యులకూ, సంపాదించని సభ్యులకూ సమానమైన భాగం వుంటుంది. ఎక్కువ సరకులు అవసరమవుతున్నందువలన, వాటిని కొంత చౌక ధరకు కొనవచ్చును. పెద్ద కుటుంబము సమిష్టిగా వుంటే, తలసరి వ్యయం కొంత తగ్గుతుంది.

ఉమ్మడి కుటుంబములోని సభ్యులందరు కలసికట్టుగా పనిచేస్తే, ఎటువంటి పనైనా తొందరగా పూర్తి చేసుకొని కొంత తీరికగా వుండే అవకాశం వుంటుంది. ఈ అవకాశం ఎక్కువగా స్త్రీలకు లభ్యమవుతుంది. కొన్ని జాతుల్లోని స్త్రీలు కేవలం గృహములోని పనులకే పరిమితము.

ఈ కుటుంబము తన సభ్యులకు సాంఘిక భీమా సౌఖర్యం కల్పిస్తుంది. తల్లి తండ్రులను కోల్పోయిన పిల్లలకు సుఖప్రదమైన శరణాలయంగా పనిచేస్తుంది. వితంతువులైన స్త్రీలకు సరైన జీవనం కల్పించుతుంది. వృద్ధులను, రోగులను, అశక్తులను కూడా ఆదరించుతుంది. కుటుంబ సభ్యులకు వృత్తిలో శిక్షణ నిచ్చి, స్వయం పోషకులుగా వుండగలిగే సామార్థ్యాలు పెంపొందించుతుంది.

కుటుంబ సభ్యులలో త్యాగము, అపేక్ష, సహకారము నిస్వార్థసేవ, విశాల హృదయము లాంటి కొన్ని సాంఘిక సద్గుణాలను, కలిగి వుండడానికి తగిన శిక్షణ ఇస్తుంది. అల్ప వయస్కులు అవాంఛనీయ గుణాలు అలవరచుకోకుండా అడ్డుపడి, తన సభ్యులందరిలోను, ఆత్మనిగ్రహాన్ని పాటించే సద్గుణాన్ని పెంపొందిస్తుంది.

BRAOU

ఉమ్మడి కుటుంబ ముస్సంతవరకు, ఆస్థి పంపకము జరుగదు. గ్రామాల్లో ఇటువంటి కుటుంబాల వల్ల సమైక్యత కొనసాగడమే కాకుండా, వాణిజ్య పంటలు పండించే ప్రయత్నంలోనూ, పట్టణ నేపథ్యంలోనూ, మొత్తం ఆదాయం తగ్గిపోకుండా వుంటుంది. ఆర్థిక ఉత్పత్తికి ఇటువంటి కుటుంబ వ్యవస్థ ఎక్కువగా తోడ్పడుతుంది.

ఉమ్మడి కుటుంబము వలన సమానత్వ భావము పెంపొందే అవకాశముంటుంది. ఈ కుటుంబములోని పురుష సభ్యులలో అందరి కంటే పెద్దవాళ్ళు, లేదా అందరికంటే సమర్థుల దర్మ కర్తృత్వము కింద పనిచేసే వ్యాపార సంస్థ లాగా రూపొందుతుంది. ప్రతి వ్యక్తి తమ సామార్థ్యాన్ని బట్టి పనిచేస్తాడు. కానీ తన అవసరాలను బట్టి స్వీకరిస్తారు. ఇటువంటి పనులను నిర్వర్తించడము వలన, సమ సమానత్వమున్న షాషలిజం వున్న సమాజ లక్షణాలు దీనిలో వుంటుందని చెప్పవచ్చును.

ఉమ్మడి కుటుంబము లోని లోపాలు

ఉమ్మడి కుటుంబమువలన కూడ కొన్ని విలక్షణమైన సమస్యలు ఎదురౌతాయి. ఇటువంటి కుటుంబాలు సోమరి పోతులకు, కుక్షింభరులకు, అసూయ పరులకు నిలయమౌతుంది. ఏమి సంపాదించని సభ్యులు, కుటుంబ పోషణ కొరకు ఎటువంటి పనిచేయకుండా కాలక్షేపం చేయాలని కోరుకోవచ్చును. ఉమ్మడి ఆస్తిని పంచుకొనేటప్పుడు దాని సభ్యుల మధ్య ఘర్షణను ఈ రకము కుటుంబము ప్రోత్సహించుతుంది.

ఆస్థిని చిన్న వాటాలుగా చేయడం, పెట్టుబడి, ఆదాయం తగ్గిపోవడంగానీ, ఆర్థిక పురోగతి దృష్ట్యా హానికరం. కుటుంబ సభ్యుల మధ్య కలిగే విభేదాలవల్ల తరచు కీచులాటలతో ఉమ్మడి కుటుంబము సతమౌతుంది. అంతేకాక కొత్తగా పెళ్ళయిన దంపతులకు ఏకాంతము, స్వేచ్ఛా వాతావరణం లభించదు.

ఇటువంటి రకం కుటుంబములో ఒక వ్యక్తి, ఇంకొక వ్యక్తిని సంశయించడము,ఈర్ష్య, అసూయలు పెంచుకోవడం వంటివి వుంటాయి. ఇవి ఎక్కువగా స్త్రీల మధ్యలో వుంటుంది. ఈ కుటుంబములోని ఒక వ్యక్తి తన ఆదాయాన్ని, అందరితో సమానంగా పంచుకోపలసి వచ్చినపుడు, ఎక్కువగా మిగిలించడం సాధ్యం కాదు. ఈ విధంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థవలన క్రియా నిర్వహణలో సద్గుణాలు, దుర్గుణాలు రెండూ వున్నాయి.

BRAOU

7.7 ఆదిమ తెగల్లో కేంద్రక కుటుంబాల ప్రాముఖ్యత

కేంద్రక కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఆదిమ తెగల్లో వున్నట్లు మానవ శాస్త్రవేత్తల పరిశోధనల ద్వారా చెప్పవచ్చును. ముఖ్యంగా ఆహార సంగ్రహణ, వేట మీద ఆధారపడి జీవించే ఆదిమ తెగలయిన జారవా, కాదర్స్, బిర్‌హోర్, పనియన్, చెంచుల్లో కేంద్రక కుటుంబముల సంఖ్య ఎక్కువగా వున్నాయి. దీనికి ప్రధాన కారణము వారు నివసించు పరిసరాల్లో తగినంత వనరులు లేకపోవడం. ఈ తెగల్లో చిన్న, చిన్న సముదాయాలుగా వుండేటటువంటి ప్రధానమైన, ప్రత్యేకమైన లక్షణముంటుంది.

ఉదాహరణకు ఆంధ్ర రాష్ట్రములోని నల్లమల అటవీ ప్రాంతములో నివసించుచున్న ఆదిమ తెగయైన "చెంచు"లో కేంద్రక కుటుంబము అత్యంత సాధారణమైనదని, కీలకమైనదని చెప్పుకోవచ్చును. ఆర్థిక పరంగా చెంచులు ఇప్పటికీ చాలావరకు ఆహార సంగ్రహణపై ఆధారపడి జీవించుచున్నారు. ఆహార సంగ్రహపరమైన ఆర్థిక వ్యవస్థ వున్న సమాజాల్లో చిన్న కుటుంబాలున్న చిన్న, చిన్న కుగ్రామాలు వుండడము సహజము. ఈ కుగ్రాములు కూడ వెదజల్లినట్లు వుంటాయి. ఇటువంటి లక్షణాలుండడానికి చెంచులు నివసిస్తున్న పరిసరాలే కారణము.

చెంచులలో ఒక పురుషుడు వివాహము చేసుకొనే, ఏక వివాహపు నియమాల ప్రకారము, నూత్న స్థానిక నివాస నియమం ప్రకారము తన సొంత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకొన్నపుడు కేంద్రక కుటుంబము ఏర్పడుతుంది. ఈ తెగలోని స్త్రీ యైనా, పురుషుడైనా, తమ చిన్న తనమంతా జనించిన కుటుంబములో గడిపి, పెళ్ళయిన తర్వాత ఆ కుటుంబమువదలి, సంతానోత్పాదక కుటుంబము ఏర్పరచుకోవడం సహజమైన ఆచారము. రక్త సంబంధీకుల మధ్య వుండే ఎనిమిది రకాల ద్వివ్యక్తిగత సంబంధాలు చెంచులలోని కేంద్రక కుటుంబములో కూడ వుంటుంది. చెంచులు పితృ స్వామ్య సమాజమునకు చెందినవారు. చెంచు కుటుంబము పితృవంశీయం. కుటుంబములో

అధికారము, పెత్తనం భర్తచేతుల్లో వుంటుంది. తెగపెద్ద, మంత్రవేత్త, పురోహితుడు వంటి పదవులు మగవాళ్ళకే పరిమితమై వుంటుంది. ఆస్థివారసత్వ సంక్రమణ, ఉత్తరాధికారం పురుషులకే ప్రాప్తించుతుంది. కాని ఆస్థి అంతా పెద్ద కొడుకుకే లేక చిన్న కొడుకుకే చెందాలనే నియములేదు. కుటుంబములోని సోదరులందరికి ఆస్థిలో సరిసమానమైన హక్కు ఉంటుంది. పిల్లల వివాహము తర్వాత ముసలి తల్లితండ్రులు కలసి ఏకాంతంగా వుండాల్సి వుంటుంది. వారికి స్వయం పోషణలేనప్పుడు, ఏదో ఒక కొడుకు దగ్గర చేరి శేష జీవితాన్ని గడుపుతారు.

7.7.1 చెంచులలోని కేంద్రక కుటుంబము యొక్క నిర్మాణము, విధులు

కేంద్ర కుటుంబము స్థిర నివాస కుటుంబము. అందులోని సభ్యులు లేక వ్యక్తులు గుడిసె రూపంలో వున్న నివాసంలో నివసిస్తారు. యుక్త వయస్సు వచ్చిన స్త్రీ, పురుషుడు వివాహం చేసుకొని, భార్యా, భర్తలుగా స్థిరపడి, సంసారిక జీవితం ద్వారా పిల్లలనుకుని, పెంచుతారు. పిల్లలకు యుక్త వయస్సు వచ్చి, పెండ్లి చేసుకోనేంతవరకు వారు తల్లి, తండ్రులతో కలసి నివసిస్తారు. ఈ కుటుంబము సంతానోత్పత్తికి మూలము. సమాజ ఆమోదం పొందిన వివాహం ద్వారా భార్య భర్తలకు లైంగిక సంపర్కానికి అనుమతి లభిస్తుంది. పిల్లల పట్టుక, దంపతుల వివాహ బంధాన్ని పటిష్ట పరచడానికి మూల కారణమౌతుంది. చెంచు సమాజంలో కేంద్రక కుటుంబము సంతానోత్పాదక స్థానంగా రూపొందుతుంది.

కేంద్ర కుటుంబము ఆర్థికత్వానికి మూలమని కూడ చెప్పుకోవచ్చును. కుటుంబములోని వ్యక్తుల మధ్య ఆర్థక సహకారం శ్రమ విభజన వుంటుంది. శ్రమ విభజన, వయస్సు, లింగ భేదాల మీద ఆధారపడి వుంటుంది. కుటుంబములోని వ్యక్తులు సేకరించిన ఆహార పదార్థాలు ఒక చోట చేర్చి, కలసికట్టుగా ఆరగించుతారు. బంధుత్వ కుటుంబాలలోని వ్యక్తులందరు సేకరించిన తిండి పదార్థాలన్నింటిని, ఆ సమూహము లోని పెద్ద ఇంటి దగ్గర చేర్చి, కుటుంబాలన్నీ సమానంగా పంచుకోవడమనే ఆచారం అనాదిగా వస్తున్నది. ఇటువంటి ఆచారం చాలా ఆహార సంగ్రాహక సమాజాల్లో వుంటుంది. కంగ్ బుషీమన్, ఎస్కిమోలలో కూడ ఇటువంటి సమిష్టి ఆహార పంపిణీ వున్నదని మానవశాస్త్ర వేత్తలు దృఢీకరించారు.

కేంద్రక కుటుంబ భాగస్థులలో ప్రతి ఒక్కరికి శ్రమ మరొకరికి భీమాను సమకూరుస్తుంది. కుటుంబములోని పురుషులు, జింకలూ, కుందేళ్ళు, అడవి పందులు, మేకలు, ఎలుకలు, ఉడతలు, ఉడుములు, తాబేళ్ళు లాంటి జంతువులను, పక్షులనూ వేటాడడానికి తమ పరిసరాల్లో వున్న అడవిలోకి వెళుతారు. స్త్రీలు అడవిలో లభ్యమయ్యే దుంపలూ, ఆకులు, కాయలు, పండ్లు, బేరళ్ళు సేకరిస్తారు. అడవి చెట్లు పూత పూసినపుడు ఆలు మగలిద్దరు కలసి తేనే సేకరిస్తారు.

నల్లమల అడవులలో బంక నిచ్చే చెట్ల రకాలు ఎక్కువగా వున్నాయి. ఆ చెట్ల నుండి బంకను సేకరించుతారు. ఇప్పపూలు తెచ్చుకొని, ఇప్ప సారా తయారు చేసుకొని కుటుంబ సభ్యులందరు కలసి త్రాగుతారు. మత్తు పానీయాలు ఎక్కువగా సేవించే అలవాటు అన్ని గిరిజన సమాజాల్లోను వుంది. కుటుంబములోని స్త్రీలు, పురుషులందరు కలసి ఇటువంటి మత్తుపానీయాలు త్రాగుతారు. కుటుంబములోని స్త్రీకి ఒకోసారి ఎటువంటి తిండి పదార్థాలు దొరకక పోవచ్చు. లేదా వంట చెరకు అవసరం కావచ్చు, లేక పసిపిల్లల పెంపకము మూలంగా ఆమె ఇల్లు వదలి పోలేక పోవచ్చు. అటువంటి సమయాల్లో పురుషుడు ఆమెకు సాయం చేస్తాడు. పిల్లలూ పెరిగే కొద్దీ, వాళ్ళు పలు ఆర్థిక కార్యకలాపాలలో తల్లి తండ్రులకు సాయం చేస్తారు. ఆర్థిక సహకారం భార్యాభర్తలను బంధించడమేకాక, ఈ కుటుంబము లోని తల్లి తండ్రులు, పిల్లలకు మధ్య గల సంబంధములను కూడ పటిష్ట పరుస్తుంది. ఆర్థిక కార్యకలాపాల దృష్ట్యా, ప్రతికేంద్రక కుటుంబము, చెంచు సమాజములో సూక్ష్మ ప్రపంచముగా పనిచేస్తుంది.

సాంమీకీకరణ అనే ప్రక్రియ ద్వారా కుటుంబములోని బిడ్డ పెరుగుదలతో బాటు తన సంస్కృతిలోని లక్షణాలను నేర్చుకొని, అనుసరించడం సర్వసామాన్యమైనటువంటిది. ఈ ప్రక్రియ ద్వారా సంస్కృతిని ఒక తరం నుండి మరొకతరానికి అందజేయబడుతుంది. ఒక వ్యక్తి యొక్క ప్రవర్తనావళి, వ్యక్తిత్వము చాలా వరకు ఈ ప్రక్రియతోను, మిగిలిన సభ్యుల యొక్క నడవడిక వాళ్ళు ఆచరించే పద్ధతులతోను ముడిపడి వుంటుంది. సంస్కృతీ స్వీకరణ

BRAOU

బాల్య దశలోనే ప్రారంభమయినా, జీవితమంతా కొనసాగుతుంది. ఈ ప్రక్రియతో కేంద్రక కుటుంబము శిక్షణాలయంగా పనిచేస్తుంది. చెంచులలో తల్లి, తండ్రులిద్దరూ పసిపిల్లల పెంపకంలో అసాధారణమైన శ్రద్ధ వహిస్తారు. వాళ్ళు పిల్లలకు తిండిపెట్టి, నడక నేర్చుకొనేటప్పుడు సాయం చేసి, మాట్లాడడానికి ప్రోత్సహించి, భాష నేర్పించి, వాళ్ళ పెరుగుదలకు, వ్యక్తిగత అభివృద్ధికి అనేక విధాలుగా తోడ్పడుతారు. చంటి బిడ్డకు తల్లి సంరక్షకురాలు. భార్య, బాలెంతగా వున్నకాలంలో, భర్త ఆమెకు ఇంటిపనుల్లో, పంట పనుల్లో సాయపడుతాడు. పెద్ద పిల్లలు తమకంటే చిన్న వాళ్ళను ఆట్లాడించి తల్లికి, సాయం చేస్తారు. ఈ రకమైన పనులు ఎక్కువగా ఆడ పిల్లలు చేసినప్పటికీ, బాల బాలికలు ఉభయులూ పది సంవత్సరాలు వయస్సు వచ్చేంతవరకు కూడ, తల్లి, తండ్రుల ప్రతి నిధులుగా వ్యవహరించుతారు. పది సంవత్సరములు పూర్తయిన తర్వాత వాళ్ళకు పనులు నేర్పించి వాటిలో నిమగ్నమయ్యేటట్లు చేస్తారు. తల్లి గృహ నిర్వహణలో ఆహార సేకరణలోనూ తల్లి కూతురికి శిక్షణ ఇస్తుంది. అదేవిధంగా తండ్రి కొడుకుకి వేట, ఆహార సేకరణలో శిక్షణ ఇస్తాడు. వాళ్ళకు పదహారు సంవత్సరములు వయస్సు వచ్చేటప్పటికి, ఆర్థిక కార్యకలాపాల విషయంలో పూర్తిగా ప్రయోజనకరణమైన వ్యక్తులౌతారు. చెంచులలోని పిల్లలు, తల్లితండ్రులు, వయోవృద్ధుల ద్వారా, సంస్కృతికి సంబంధించిన విషయాలాన్ని నేర్చుకొని, వయో జీవితం గడపడానికి కావలసినంత పరిజ్ఞానం సంపాదించుకొంటారు.

చెంచులలోని కేంద్రక కుటుంబము, మత ఏకకంగాను, వినోద యేకకంగాను కూడా పనిచేస్తుంది. తండ్రి కుటుంబపు పూజారిగా వ్యవహరిస్తాడు. కుటుంబ సభ్యులందరు కూడా వాళ్ళ కుల దేవతనూ, పితృ దేవతలనూ, పలు ఇతర అభౌతిక శక్తులనూ పూజిస్తారు. కుటుంబ పెద్దదయిన తండ్రి అదేశంతో అతని పిల్లలు సజీవమైన వాటితోనూ కూడ ఏవిధంగా వ్యవహరించవలసింది నేర్చుకొంటారు. కుటుంబపు పెద్దగా వ్యవహరించుతూ, సామాజిక జీవిత నియమాల ప్రకారం తన కుటుంబ సభ్యులకు వినోదం సమకూర్చుతాడు. వాళ్ళందరు కలసి పాడుతారు, ఆడుతారు. సామూహిక నృత్య సంగీతాల కొరకు అప్పుడప్పుడు గ్రామంలోని ఇతర కుటుంబాలతో కలుస్తారు.

చెంచులలోని కుటుంబము వృద్ధులను రక్షించే సాధనంగా కూడా ఉపకరిస్తుంది. ఈ కుటుంబానికి మూడు ముఖ్యమైన అభివృద్ధి దశలున్నాయి. అవి 1) నూతన దంపతుల దశ 2) తల్లితండ్రులుగా పిల్లలను పెంచే దశ 3) పిల్లలు పెరిగి వివాహము చేసుకొని, తమ సొంత స్వతంత్ర గృహాలు, తమ సంతానోత్పాదక కుటుంబాలు ఏర్పరుచుకొనే అంతిమదశ. ఈ చివరిదశలో మొదటి జన్మ కుటుంబ ముసలి జంట మరల కలసి ఒంటరిగా వుండే నివాస గృహము ఏర్పాటవుతుంది. వృద్ధులైన తల్లి తండ్రులు తమను తాము పోషించుకోలేనప్పుడు, ఏదో ఒక కొడుకు కుటుంబములో చేరి, వాళ్ళ అంత్యమము వరకు ఆ కుటుంబము మీద ఆధారపడి జీవిస్తారు.

BRAOU

7.8 సారాంశం

కుటుంబము ఏర్పడడానికి వివాహము ప్రధానమైనది. కుటుంబము యొక్క నిర్మాణము, వివాహ సంబంధము, రక్త సంబంధము, కలసి నివసించడము, ఆర్థిక సహకారం, సాంఘిక గుర్తింపు అనే లక్షణాల మీద ఆధారపడి వుంటుంది. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా వుండాలంటే కుటుంబ సభ్యుల మధ్య సహకారం, సమైక్యత చాలా ముఖ్యము. కుటుంబ వ్యవస్థ అన్ని మానవ సమాజాల్లోను వుంటుంది. కాని వాటి రూపాంతరాల్లో కొంత తేడా కనిపిస్తుంది. కుటుంబ విభజన, వివాహము, వంశానుక్రమం, నివాసం, అధికారము, ఉత్తరాధికారము, రక్త బంధువుల సముదాయము అనే అంశాల మీద ఆధారపడి వుంటుంది. వీటిని ఆధారంగా తీసుకొని వర్గీకరణ చేసిన కుటుంబ రకాలు చాలా వున్నాయని చెప్పుకోవచ్చును. వీటిలో ప్రపంచ వ్యాప్తిగా ఎక్కువగా వున్న కుటుంబ రకము కేంద్రక కుటుంబము.

ఒకప్పుడు భారతదేశములోని హిందూ మతస్తులలో ఉమ్మడి కుటుంబరకము సంఖ్యా పరంగా ప్రస్తుతంతో పోల్చి చూస్తే ఎక్కువగా వుండేవి. కాని, కాలానుగుణంగా వచ్చిన మార్పుల వలన ఆ రకపు కుటుంబాల సంఖ్య బాగా తగ్గిపోయింది. కాని పూర్వ కాలంలోను, ప్రస్తుత కాలంలో మానవ సమాజాలన్నింటిలోను, సంఖ్యాపరంగా కేంద్రక కుటుంబాలు ఎక్కువగానే వుంటూ కొనసాగతున్నాయి. కుటుంబ వ్యవస్థ విశ్వజనీతమైనది. అన్ని మానవ సమాజాల్లోనూ, అన్ని అభివృద్ధి దశలలోను, అన్ని స్థలాలోనూ, అన్ని కలాలలోనూ కుటుంబ వ్యవస్థ వుండడము వలన దీనిని విశ్వజనీనతమని చెప్పవచ్చును.

కుటుంబ నిర్మాణంలోను, ఆచారములలో కొన్ని మార్పులు, ఆధునీకరణము, నగరీకరణము, పారిశ్రామికీకరణము, విద్య, ఉద్యోగము మొదలైన వాటి వలన ఈ వ్యవస్థలో కొన్ని మార్పులు వచ్చాయి. సమాజ విస్తరణకు కుటుంబ వ్యవస్థే మూల కారణము. కుటుంబానికికున్న ఉన్నతి, ఔన్యత్వము కుటుంబ సభ్యుల యొక్క ప్రవర్తనావళి, ప్రతిష్ఠల వలననే సంభవించుతుంది. ఒక వ్యక్తి యొక్క భవిష్యత్తు, గౌరవమర్యాదలు, కుటుంబానికున్న అంతస్తు, స్థానాన్ని బట్టి వుంటుంది. కుటుంబ వ్యవస్థ మానవ సమాజము కొనసాగినంతకాలం వుంటుంది.

బంధువర్గము ఏర్పడడానికి, వారి మధ్య తస్సంబంధాలు కొనసాగడానికి కుటుంబమే ప్రధానము. కుటుంబ వ్యవస్థ దాని పనులను సక్రమంగా నిర్వర్తించి, కుటుంబములోని వ్యక్తులలో సమైక్యత, సహకారం వుంటే సమాజములో కూడ ఎటువంటి అలజడులు, అల్లకల్లోలాలు వుండవు. అటువంటి వాతావరణమున్న సమాజాల్లో ఎటువంటి సమస్యలుత్పన్నమవదు, సమాజ అభివృద్ధి కూడా వుంటుంది.

సమాజ అభివృద్ధికి ప్రతివ్యక్తి పాటుపడి, పాల్గొని, పాలుపంచుకోవాలి. ఇవన్ని కూడా కుటుంబ వ్యవస్థతోనే ముడిపడి వున్నది. మానవుని మనుగడకు మరియు మానవ సమాజ ఉనికికీ, ప్రత్యుత్పత్తి మూలకారణం. అలాంటి ప్రత్యుత్పత్తి, భారత సమాజములో వివాహం ద్వారా కుటుంబ వ్యవస్థలో జరుగుతుంది. కాబట్టి కుటుంబ వ్యవస్థకు సమాజములో అతి ముఖ్యమైన ప్రాధాన్యత వుంది.

7.9 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. కుటుంబ నిర్మితి, వర్గీకరణ గురించి తెల్పుము.
2. కేంద్రక కుటుంబము మరియు విస్తృత కుటుంబము లక్షణాలను వివరించుము.
3. కొన్ని నిర్దిష్టమైన మరియు నిర్ణాయక లక్షణాల ఆధారంతో కుటుంబ వర్గీకరణ పట్టిక ద్వారా తెల్పుము.

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. కుటుంబ రకాలు
2. సమ్మిశ్ర కుటుంబము
3. వంశానుక్రమం

BRAOU

7.10 చదవవలసిన పుస్తకాలు

1. Majumdar D.N. & Madan T.N. : An Introduction to social Anthropology, 1956.
2. Kapadia K.M. : Marriage and Family in India, 1966
3. Ember C.R. and Ember : Anthropology (7th Edition)
4. Murdock G.P : Social Structure, 1965.
5. Kolenda P.M. : Region, Caste and Family structure : A comparative study of the Indian "Joint" Family in structure and change in Indian Society (ed) by Milton singer and B.S. Cohn.
6. Lucy Mair : An Introduction to Social Anthropology 2nd Edition, 1972

భాగం- 8 : బంధుత్వము - లిపిలేని మరియు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వము

విషయక్రమం

8.0 లక్ష్యాలు

8.1 పరిచయం

8.2 బంధుత్వం నిర్వచనము

8.3 లిపిలేని మరియు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వము

8.4 బంధుత్వ పరిభాష

8.5 బంధుత్వ పరిభాష ఉద్భవించిన విధానము

8.6 బంధుత్వ విశ్లేషణ

8.7 బంధువుల నడవడికలు - ఆచరణలు

8.8 బంధుత్వపు రకాలు

8.9 బంధుత్వ స్థానము

8.10 సారాంశం

8.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

8.12 చదవవలసిన పుస్తకాలు

BRAOU

8.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- లిపిలేని మరియు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వము, బంధుత్వ పరిభాష ఉద్భవించిన విధానాన్ని వివరించగలగుతారు;
- బంధుత్వ విశ్లేషణ, బంధుత్వ అధ్యయనంలో వంశావళి పద్ధతి వినియోగము, బంధువుల నడవడికలు - ఆచరణలు మొదలగు అంశములను గురించి వివరించగలుగుతారు.

8.1 పరిచయం

మానవజాతి పునికి పుచ్చుకున్న విలక్షణమైన లక్షణాలలో బంధుత్వం ఒకటి. మానవ సమాజాల్లో బంధుత్వానికి ఒక ప్రత్యేక స్థానము ఉన్నది. ప్రతి వ్యక్తి కూడా రక్తసంబంధికుల (Consanguineal relatives) తోను, వైవాహిక సంబంధికుల (Affinal relatives) తోను పరస్పర సన్నిహిత బాంధవ్యాలను కలిగివుంటాడు. మానవ సమాజములో అనేక సమూహాలుంటాయి. వాటిలో బంధుత్వ సమూహము ఒకటి అని చెప్పవచ్చును. పుట్టిన ప్రతివ్యక్తి ఒక కుటుంబములోని సభ్యుడే. అందువలన బంధుత్వమనే సంబంధము ఆ కుటుంబాన్ని పెనవేసుకొని వుంటుంది. కొన్ని స్వచ్ఛంద సంస్థలలో, రాజకీయ పక్షాలలో ఒకవ్యక్తి సభ్యుడుగా వుండవలెననే నిర్భందముండదు. కాని ఒకవ్యక్తికి, కుటుంబములోని సభ్యత్వము పుట్టుకతోనే సంప్రాప్తిసుంది.

ఒక వ్యక్తి, మరొక వ్యక్తిని బంధుత్వ పదాలతో పిలవడం, బంధుత్వ పర్యాయపదాలు వాడడమనేది ప్రతి సమాజంలో ఆనవాయితిగా వస్తున్నటువంటి ఆచారము. ఇటువంటి బంధుత్వ పదజాలవాడుక, లిపిలేని మరియు నిరక్షరాస్యత సమాజాల్లో వివిధ రీతుల్లో వున్నట్లు కొంతమంది మానవశాస్త్రవేత్తలైన ఇవన్స్ ప్రిచర్డ్ (Evans Pritchard) అధ్యయనం చేసిన న్యూయర్, ఫార్టెస్ (Fortes), అధ్యయనం చేసిన తలన్‌సీ తెగల ఆధారాలతో చెప్పవచ్చును.

బంధుత్వ పరిభాష పదాలు ఉద్భవించిన విధానము గురించి, ఆదిమ సమాజాలను ఆధారంగా తీసుకొని లెవీ (Levi) హెన్రీ (Henry) మోర్గాన్ (Morgan) లు తమ అమూల్యమైన వివరణలు ఇచ్చారు. క్రోబర్ (Kroeber) కూడా బంధుత్వ సంబంధాలను గురించి కొన్ని మూల సిద్ధాంతములను ప్రతిపాదించారు. జార్జ్ పీటర్ ముర్డాక్ (G.P. Murdock), బంధుత్వ నిర్మాణము, బంధుత్వ పరిభాషలను గురించి అధ్యయనం చేసాడు. బంధుత్వ పదాలను వాడడమనేది కొన్ని ప్రమాణాలను బట్టి వుంటుంది. ఇటువంటి ప్రమాణాలు, లిపిలేని మరియు నిరక్షరాస్యతలైన ఆదిమ సమాజాల్లో కూడా వుంటుంది. ఉదాహరణకు క్రో-ఇండియన్ మరియు ఒమాహా ఇండియన్ తెగలలోని వర్ణాత్మక బంధుత్వ పదాలను తీసుకోవచ్చు. మానవ శాస్త్రవేత్తలు, వంశావళి పద్ధతి (Geneaological method) నుపయోగించి లిపిలేని, నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వ విధానాన్ని అధ్యయనం చేస్తున్నారు. లిపి, అక్షరాస్యతవున్న సమాజాల్లోని కొన్ని కుటుంబాలు, వాటి వంశానుక్రమాన్ని వంశవృక్ష రూపంలో పొందుపరచుకొంటున్నాయి. దీనివలన వంశమూల పురుషుడిని తెలుసుకోవచ్చును.

8.2 బంధుత్వ నిర్వచనము

కుటుంబములోని మనిషికీ, మనిషికీ మధ్య, సముదాయంలోని వ్యక్తుల మధ్య వుండే సంబంధము బంధుత్వము. బంధుత్వమనేది వివాహం (Marriage) ద్వారాగానీ, ప్రత్యుత్పత్తి (Reproduction) ద్వారాగానీ ఏర్పడే సంబంధమని చెప్పవచ్చును. అయితే బంధుత్వం క్రమంగా కుటుంబ సభ్యుల సంబంధాలకే పరిమితమైపోయింది. అలాగే రక్తసంబంధం వలనగానీ, వివాహం వలనగానీ, ఏర్పడే సంబంధాన్ని బంధుత్వంగా నిర్వచించవచ్చును.

BRAOU

వ్యక్తుల మధ్య సంబంధాలనేర్పరచి, సమూహాలుగా కూర్చి, వారి ప్రవర్తనా విధానాన్ని నిర్వచించి, సంస్థారూపాన్నిచ్చే వ్యవస్థీకృత సంబంధాలనే బంధుత్వంగా పేర్కొనవచ్చును. తల్లి, తండ్రి, కొడుకు, కూతురు, అక్క, చెల్లి, అన్న, తమ్ముడు, బావమరిది వంటి సంబంధాలకు మూలమైన వావి వరుసలు బంధుత్వాన్ని సూచిస్తాయి. మొదట్లో కేవలం జైవిక సంబంధాలు, వివాహసంబంధాలనే బంధుత్వంగా భావించేవారు. తర్వాత వంశపారంపర్య అనుబంధాన్ని, సాంఘిక గుర్తింపును కూడా పరిగణనలోకి తీసుకొన్నారు. బంధుత్వమంటే వివాహం ద్వారానో, పునరుత్పత్తి మూలంగానేకాక సామాజిక సంబంధాలవల్ల ఏర్పడే అనుబంధంగా భావిస్తున్నారు. దత్తతను దీనికి ఉదాహరణంగా తీసుకొంటే, ఈ పద్ధతి ద్వారా ఏర్పడే బంధుత్వం నిజానికి, రక్త సంబంధమో, వివాహ బంధుత్వమో కాదు. అయినా చట్టం, సమాజం దృష్టిలో అది బంధుత్వము. అంటే జైవిక, వైవాహిక సంబంధాలతో పాటు, సామాజికపరమైన ఆమోదంతో దత్తత తీసుకోవడం వలన వ్యక్తికి, వ్యక్తికీ మధ్య ఏర్పడే సంబంధమే బంధుత్వం అని భావించాలి.

నిజానికి 19 వ శతాబ్దం సగభాగం వరకు ఈ బంధుత్వపదానికి, సామాజిక మానవ శాస్త్రానికి పరిచయంలేదు. క్రమంగా క్రీ.శ. 1860 నాటికి భారతీయ ఉమ్మడి కుటుంబ (Joint family) వ్యవస్థపై పరిశోధనలు చేయడం మొదలైంది. అయితే తొలిదశ అధ్యయనంలో ఉపరితలాంశాలవరకే ఈ పరిశోధనలు పరిమితమైనాయి. క్రీ.శ. 1861 ప్రాంతంలో భారతీయ విస్తృత కుటుంబంపై తొలిసారిగా సర్. హెన్రీమైన్ (Sir Henry Maine) అధ్యయనం చేసాడు. ఈయన పితృసామ్య ఆదిపత్యంలో వున్న ఉమ్మడి కుటుంబములో ఇమిడివున్న అంశాలను అధ్యయనం చేసి 'ఏన్సియంట్ లా' (Ancient Law) అనే పుస్తకములో తొలిసారిగా క్రీ.శ. 1861 లో 'బంధుత్వం' (Kinship) అనే పదాన్ని వాడారు. ఆ తర్వాత క్రీ.శ. 1856 లో మెక్ లెన్నన్ (Mac Lennan) మాతృవంశీయ (Matrilineal)

సంబంధాలను గూర్చి తన 'ఆదిమ వివాహం' అనే గ్రంధములో చర్చించాడు. ఈ గ్రంధములో ఆయన బంధుత్వ ప్రాముఖ్యతను విశ్లేషించాడు. ఆ తర్వాత కాలంలో మోర్గన్ (Morgan), తదితరులు కూడా తమ అధ్యయనాలలో బంధుత్వాన్ని, బంధుత్వ ఆవిర్భావం, అభివృద్ధి వంటి అంశాలను చర్చించారు.

బంధుత్వంపై పరిశోధనలు విస్తృతపరచి సామాజిక అధ్యయనంలో 'బంధుత్వ అధ్యయనం' ప్రధాన పాత్ర వహిస్తుందని చాటి చెప్పిన మానవ శాస్త్రవేత్తలలో మోర్గన్ (Morgan), మలినోవిస్కి (Malinowski), రాడ్‌క్లిఫ్ బ్రౌన్ (Radcliffe Brown), మర్డాక్ (Murdock), లెవిస్ట్రాస్ (Levistrauss) ప్రముఖులు.

8.3 లిపిలేని, మరియు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వము

ఎక్కువ మంది మానవ శాస్త్రవేత్తలు, ఆదిమ జాతుల్లోని బంధుత్వము గురించి అధ్యయనం చేసారు. లిపి ఆవిర్భవించకముందు, వంశవృక్షము (Geneaology) ద్వారా బంధుత్వ వంశానుక్రమం పొందుపరిచే విధానము మానవ సమాజాల్లో వుండేదికాదు. నిరక్షరాస్యత సమాజాల్లో ఇప్పటికి కూడా ఇటువంటి విధానము ఆచరణలో లేదు. కాని మానవ శాస్త్రవేత్తలు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వ విధానం గురించి అధ్యయనము చేయడానికి 'వంశావళి పద్ధతిని' (Geneaological method) వినియోగించి, ఆ సమాజాల్లోని బంధుత్వము గురించి, వంశానుక్రమం, సామాజిక సంబంధాలు, బంధువుల మధ్య వున్న పరస్పర సంబంధాలను చెప్పగలుగుతున్నారు. నిరక్షరాస్యత సమాజాలలోని బంధుత్వము గురించి, మానవశాస్త్రవేత్తల అధ్యయనాల ఆధారంగా ఈ క్రింది అంశాలను వివరించగలము.

8.4 బంధుత్వ పరిభాష (KINSHIP TERMINILOGY)

కొన్ని బంధుత్వ పరిభాష (Kinship terminology) పదాలు, బంధుత్వాన్ని సూచించుతాయి. బంధువు అనేది అతి సాధారణమైన పదంగానే వున్నప్పటికీ, బంధుత్వ ప్రాధాన్యత అతి కీలకమైనది. బంధుత్వ పదాలు ఒక్కొక్కటి, ఒక్కొక్క అర్థాన్నివ్వడమే కాకుండా, ఒక్కొక్క విలువలు, ఆచరణలు, సూచనలు కలిగి వుంటాయి. ఒకవ్యక్తి తన యొక్క బంధువుని ఒక పదంతో పిలవడం, సూచించడము జరుగుతుంది. అవి క్రమంగా వాడుకలోనికి వస్తాయి.

బంధుత్వ పదాలు (Kinship terms)

బంధుత్వాల 'వావి వరస' లను బట్టి బంధుత్వాన్ని సూచించే పదాలను జార్జి పీటర్ మర్డాక్ మూడు విధాలుగా వర్గీకరించాడు. అవి 1) ఉపయోగ రీతి (Mode of use) 2) భాషా నిర్మితి (Linguistic structure) 3) అనువర్తన పరిధి (Range of Application).

1. ఉపయోగ రీతి (Mode of use)

ఒక బంధుత్వ పదాన్ని ఏ రకంగా వాడుతున్నాం అనే విషయాన్ని, ఉపయోగితా రీతి ద్వారా తెలుస్తుంది. అంటే ఒక పదాన్ని ఎవరికి ఈ కారణం చేత వాడుతున్నాం అన్నది దీనిలో ప్రధాన పాత్ర వహిస్తుంది. ఈ ఉపయోగ రీతిలో బంధిత్వాలు తిరిగి రెండు విధాలుగా వర్గీకరించవచ్చు. అవి (i) సంబోధనాపదం (Term of address) (ii) సూచక అన్వయపదం (Term of reference).

(i) సంబోధనాపదం (Term of address)

ఒక వ్యక్తి తన బంధువైన మరో తన బంధువైన మరో వ్యక్తితో మాట్లాడేటప్పుడుగానీ, పిలిచేటప్పుడుగానీ ఉపయోగించే పదాన్ని సంబోధనాపదం అని అంటారు. ఈ పదం ప్రత్యేకంగా ఒక వ్యక్తినే సూచించే అవకాశం

BRAOU

లేదు. ఉదాహరణకు ఎవరైనా ఒక వృద్ధ మహిళను పిలిచేటప్పుడు 'అమ్మా' అని పిలుస్తుంటారు. అమ్మా అంటే కన్నతల్లి అనే అర్థమే కాదు. పిల్లలు అయితే 'అంకుల్', 'ఆంటీ' అని నడి వయస్సులో వున్న పురుషుడిని, స్త్రీని పిలుస్తుంటారు. ఇవి సాధారణ సంబోధనలు గౌరవ పూర్వంగా వాడుకలో వున్న పదాలు.

(ii) సూచకపదం (Term of reference)

ఒక బంధువు వేరొక బంధువును గురించి మూడో వ్యక్తితో మాట్లాడుచున్నప్పుడు, ఆ బంధువును అన్వయించే పదాన్ని సూచక / అన్వయపదం అంటారు. కొన్ని సందర్భాలలో సంబోధన పదం, అన్వయపదం వేర్వేరుగా మరికొన్ని బంధుత్వాల్లో ఒకటిగానే ఉంటాయి. ఉదాహరణకు అమ్మ, నాన్న, అక్క, వంటివి సంబోధించనప్పుడు ఎలా పిలుస్తామో, అలాగే వారి గురించి ఎవరికైనా చెప్పేటప్పుడు కూడా అదే పదంతో చెబుతాం. కానీ భర్త, భార్య పదాలు వేర్వేరుగా ఉంటాయి. ఇతరులకు భర్త, భార్య అని చెప్పినప్పటికీ వారిని పిలిచేటప్పుడు మాత్రం వేరువేరుగానే పిలుస్తుంటాం.

2. భాషా నిర్మాణం (Linguistic Structure)

వ్యక్తికీ, వ్యక్తికీ మధ్య వున్న బంధుత్వాన్ని సూచించేందుకు వాడే పదాలు భాషా నిర్మాణాన్ని అనుసరించి భాషా నిర్మాణంగా వర్గీకరించడం జరిగింది. ఇందులో ఆయా పదాల్లో భాష ఏరకంగా వుంది, అది దేనిని సూచిస్తుంది అనే అంశాలను బట్టి ఈ వర్గీకరణ వుంటుంది. ముర్డాక్ దీనిని తిరిగి మూడు రకాలుగా వర్గీకరించాడు. (ఎ) ప్రాథమిక పదం (Elementary term) (బి) వ్యుత్పన్న పదం (Derivatory term) (సి) వివరణాత్మక పదం (Descriptive term).

BRAOU

(ఎ) ప్రాథమిక పదం (Elementary term)

ప్రతి సమీప బంధువులకు ప్రాథమిక పదం వాడబడుతుంది. అతి దగ్గరి సంబంధమున్న ప్రాథమిక బంధువులకు ఎక్కువగా ప్రాథమిక పదాలనే వాడుతారు. ఈ పదాలు నిర్ణీత వ్యక్తులకు మాత్రమే వాడుతారు. వీటిని విభజించేందుకు వీలులేదు. తల్లి, తండ్రి, భార్య వంటి పదాలు ఉదాహరణగా చెప్పవచ్చును. వీటిని భాషా నిర్మాణం రీత్యా విభజించేందుకు ప్రయత్నం చేసినా ఆ పదానికి అర్థం లేకుండాపోతుంది.

(బి) వ్యుత్పన్న పదం (Derivatory term)

సాధారణంగా రెండు పదాలు కలసి వ్యుత్పన్న పదాలుగా ఏర్పడతాయి. ఈ వ్యుత్పన్న పదాలలో ప్రాథమిక పదంతో పాటు బంధుత్వాన్ని సూచించని మరోపదం కూడా వుంటుంది. ఉదాహరణకు పినతల్లి, పినతండ్రి. ఈ పదాల్లో తల్లి - తండ్రి అనే ప్రాథమిక పదాలకు 'పిన' అనే పదం కలసి పినతల్లి, పినతండ్రి అయినాయి. పినతండ్రిలో రెండు పదాలు కలసి 'తండ్రి తమ్ముడు' అనే బంధుత్వాన్ని వ్యుత్పన్నం చేస్తున్నాయి. అందుచేత వీటిని వ్యుత్పన్న పదాలు అంటారు.

(సి) వివరణాత్మక పదం (Descriptive term)

రెండు కాని, అంతకన్నా ఎక్కువగాని ప్రాథమిక పదాలు కలసి ఒక బంధుత్వ పదంగా ఏర్పడితే దానిని వివరణాత్మక పదం అంటారు. రెండు ప్రాథమిక పదాల కలయిక వలన ఏర్పడ్డ బంధుత్వపదం మూలంగా (ఆధారంగా) ఆ బంధువు ఏ రకంగా బంధువో కూడా తెలుస్తుంది. స్వీడిష్ భాషలో 'ఫార్ బ్రోర్' (Far bror) అనే పదాన్ని ఉదాహరణగానే పేర్కొనవచ్చును. ఈ ఫార్ బ్రోర్ అనే పదాన్ని ఉదాహరణగా పేర్కొనవచ్చును. ఈ ఫార్ బ్రోర్ అనే పదంలో ఫాదర్, బ్రదర్ అనే రెండు ప్రాథమిక బంధుత్వ పదాలున్నాయి. స్వీడెన్ భాషలో తండ్రి

సోదరుడిని (చిన్నాన్న) ఫ్రార్ బోర్ అని పిలుస్తారు. అలాగే మన తెలుగు భాషలో తండ్రి యొక్క తల్లిని 'నాయనమ్మ' అని, అమ్మ యొక్క తల్లిని 'అమ్మమ్మ' అని పిలుస్తారు. నాయనమ్మలో నాయన-అమ్మ అనే పదాలు అలాగే అమ్మమ్మలో 'అమ్మకు అమ్మ' అనేవి, వివరణాత్మకంగా ఉన్నాయి.

3) అనువర్తనా పరిధి (Range of Application)

ఒక బంధుత్వపదం ఎంతమందికి వర్తిస్తుందో తెలియజేసేదాన్ని అనువర్తనా పరిధి అంటారు. అనుబంధ పరిధిని బట్టి బంధుత్వ పదాలను ముర్డాక్ తిరిగి రెండు రకాలుగా వర్గీకరించాడు. అవి (i) సూచికపదం (Denotative term) (ii) వర్గాత్మక పదం (Classificatory term).

(i) సూచికపదం (Denotative term)

ఒక బంధుత్వ పదంతో తరము, లింగ భేదము, వంశావళి సంబంధము అనే మూడు అంశాల దృష్ట్యా ఒక తరగతికి చెందిన బంధువులను ఉదహరిస్తే దానిని సూచిక పదం అంటారు. ఉదాహరణకు తల్లి, తండ్రి, భర్త, భార్య వంటి పదాలు ఎవరో ఒకరికే పర్తిస్తాయి. ఈ సూచిక పదాలు లింగ, తర భేదాల్ని కూడా సూచిస్తాయి. తల్లి, లింగ భేదంలో స్త్రీ అయి వుంటుంది; తర భేదంతో చూస్తే ఆమె పూర్వతరం అయివుంటుంది. అలాగే మిగతా సూచిక పదాలు కూడా ఈ సూచనలే చేస్తాయి. అందుచేత వీటిని సూచిక పదాలుగా పేర్కొంటారు.

(ii) వర్గాత్మక పదం (Classificatory term)

ఒకే పదాన్ని, ఇద్దరుగాని, అంతకంటే ఎక్కువ మందికి ఉపయోగిస్తే, అది వర్గాత్మక పదం అవుతుంది. అనేక వర్గాలకు చెందిన బంధువులను ఒకే పదంతో సూచిస్తే దానిని వర్గాత్మక బంధుత్వపదం అంటారు. ఈ పదాలు కూడా లింగ, తర భేదాల్ని, వంశావళి అనే అంశాలను సూచిస్తాయి. వర్గాత్మక పదాలను సాధారణంగా ఒకే తరం, ఒకే లింగ భేదంతో వాడుతుంటారు. ఉదాహరణకు తాత అనే పదం పృద్ధులకు, తల్లి తండ్రికి, తండ్రి తండ్రికి కూడా వాడుతారు. అలాగే పిన్ని, మామ, బావ, అత్త వంటి పదాలను వర్గాత్మక పదాలకు ఉదాహరణగా చెప్పవచ్చును. బంధుత్వాల్లో సూచక పదాలు తక్కువగా వుంటే దానిని సంకుచిత బంధు పరిధి (Narrow kin range) అని, సూచిక పదాలు ఎక్కువగా ఉంటే దానిని విస్తృతశ్రేణి (Broad range) అని అంటారు.

BRAOU

8.5 బంధుత్వ పరిభాష ఉద్భవించిన విధానము

లెవి, హెన్రీ, మోర్గాన్ వంటి పరిణామవాదులు బంధుత్వ పదస్వరూప స్వభావాలు వివాహంపై ఆధారపడి వున్నవని, స్త్రైరిత, సామూహిక, బహువివాహాలు వున్న ఆదిమ సమాజాలలో వర్గాత్మక బంధుత్వ పదాలు వుంటాయని, సూచక పదాలు ఆధునిక సమాజాలలోనేవుంటాయని చెప్పారు. కాని ఇది నిజంకాదు. ఎందుపలనంటే, ఆధునిక సమాజాలు కూడ అనేక వర్గాత్మక బంధుత్వ పదాలను ఉపయోగిస్తున్నాయి. వర్గాత్మక బంధుత్వ పదాలున్న ప్రతి సమాజంలోను స్త్రైరిత, సామూహిక, బహువివాహాలవంటి వివాహపద్ధతులు లేవు. ఆల్ఫ్రెడ్ లూవి, క్రోబర్, రాబర్ట్. హెచ్ లూయీ అనే సామాజిక మానవ శాస్త్రజ్ఞులు వర్గాత్మక బంధుత్వ పదాలు వుండుటకు గల కారణాల గూర్చి చాలా నిశితంగా, కూలంకుషంగా పరీక్షించారు. వారి పరిశీలనలో 8 మూల సిద్ధాంతాలను పరిగణనలో తీసుకోకుండా వుంటే, సామూహిక బంధుత్వ పదాలు ఉత్పన్నమవుతాయని, ఆ విషయాలను పరిగణనలోకి తీసుకొంటే ఒక్కొక్క తరగతి బంధువులను ఒక్కొక్క సూచక పదంతో ఉదహరించడం జరుగుతుందని చెప్పినారు. ఎనిమిది మూల సిద్ధాంతాలను ఈక్రింది విధంగా వివరించారు.

1) తరాల మధ్య అంతరాలు (Difference in generation levels) - ఉదాహరణకు తండ్రి - కడుకు, తాత - మనవుడు.

2) ఒకే తరంలోని వయస్తరాలు (Difference in age levels within the same generation) - ఉదాహరణకు. అన్న - తమ్ముడు, పెదనాన్న - పిననాన్న.

3) వంశానుగత, జ్ఞాతి సంబంధాలలో భేదము (Difference between lineal and collateral relatives) - ఉదాహరణకు, తండ్రి - పెదతండ్రి, పినతండ్రి - పెదతండ్రి.

4) బంధువులలో లింగ భేదము (Difference in sex of relatives) - ఉదాహరణకు అన్న - వదిన, మామ - అత్త.

5) వక్త లింగ భేదము (Difference in sex of the speaker) - ఇందులో స్త్రీలకు, పురుషులకు రెండు రకాల బంధుత్వ పదాలు వుంటాయి.

6) ఏ వ్యక్తుల ద్వారా బంధుత్వాన్ని నెలకొల్పుకొంటే ఆ వ్యక్తుల లింగ భేదము (Difference in sex of the person through whom the relationship is established) - ఉదాహరణకు, తండ్రి సోదరుడు - తల్లి సోదరుడని చెప్పవచ్చును.

7) రక్త బంధువులు, వైవాహిక బంధువుల మధ్య వున్న భేదము (Difference between blood relatives and those connected by marriage) - ఉదాహరణకు, తండ్రి - మామను తీసుకోవచ్చును.

8) ఎవరి ద్వారా బంధుత్వాన్ని నెలకొల్పుకొంటామో వారి అంతస్తులో భేదము - లేదా జీవన పరిస్థితి (Difference in status or life condition of the person through whom the relationship is established) - ఉదాహరణకు, వివాహితుడు - అవివాహితుడు, జీవించడం - మరణించడం అనే పదాలను చెప్పవచ్చును.

రాబర్ట్. హెచ్. లూయీ అదనంగా ఇంకొక మూల సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. దానిని అతడు తుల్యార్థక పరస్పర (Reciprocate) సంబోధన అని వివరించాడు. ఇతని వివరణ ప్రకారం కొన్ని సమాజాలలో కొందరు బంధువులు ఒకరినొకరు ఒకే బంధుత్వ పదంతో ఒకరినొకరు పిలుచుకొంటారు. మనుమలు ఏ బంధుత్వ పదంతో తాతను పిలుస్తారో ఆ బంధుత్వ పదంతోనే తాత కూడా మనుమని పిలుస్తారు. ఇటువంటి సంబోధనలు, హాస్యపూర్వక సంభాషణ జరుగు సందర్భాలలో మాత్రమే వుంటుంది. ఇటువంటి సందర్భాలలో మనుమలు తాతని 'తాత' అని పిలిస్తే, తాత కూడా మనుమలను 'తాత'యని సంబోధించుతారు.

BRAOU

8.6 బంధుత్వ విశ్లేషణ (CRITERIA OF KINSHIP)


బంధుత్వరీతులపై విస్తృత పరిశోధనలు చేసిన వారిలో జార్జి పీటర్ ముర్డాక్, క్రోబర్‌లను ప్రముఖంగా పేర్కొనవచ్చును. క్రోబర్ తెల్పిన ఎనిమిది మూల సిద్ధాంతాలను, రాబర్ట్. హెచ్. లూయీ చెప్పిన మరొక మూల సిద్ధాంతాన్ని గ్రహించి, వాటిని ముర్డాక్ తొమ్మిది ప్రమాణాలుగా రూపొందించాడు. అవి

(i) తరప్రమాణం (Criteria of generation)


వ్యక్తి, బంధువులలో తరాలను బట్టి వరుసలుంటాయి. తరమనే ప్రమాణాన్ని బట్టి, ఒక్కొక్క తరంలోని బంధువులకు ఒక్కొక్క రకమైన బంధుత్వ పదాలను వాడుతారు. అంటే బంధువు ఏ తరం వాడవో దాన్నిబట్టి ఏ వరుస, ఏ వయస్సు వాడనేదాన్ని బట్టి ఏ వరుస అనేది ప్రమాణంగా తీసుకోబడుతుంది. ఒక వ్యక్తిని తీసుకొన్నట్లయితే. అతని తరంలో అన్న, తమ్ములు, అక్క, చెళ్ళెళ్ళు వుంటారు (సోదర, సోదరీమణులు). అతని మొదటి పై తరంలో తల్లి, తండ్రులుంటారు. అతని మొదటి కింది తరంలో కొడుకులు, కూతుళ్ళు వుంటారు. అదే విధంగా తాతలు రెండవ పై తరానికి, మనుమలు రెండవ కింది తరానికి చెందుతారు.

అయితే, క్రో ఇండియన్ సమాజంలో తర ప్రమాణాన్ని బట్టి బంధుత్వ పదాలను ఉపయోగించడంలేదు. ఈ సమాజంలో తండ్రి సోదరి కుమారుని, తండ్రి సోదరునికి వర్తించే బంధుత్వ పదంతోనే పిలుస్తారు. ఇక్కడ తరాన్ని గుర్తించని కారణంగా ఒక వ్యక్తికి చెందిన తరంవారైన తండ్రి సోదరి సంతానాన్ని ఆ వ్యక్తికన్నా పై తరం వారైన తండ్రి సోదరులతో కలిపి ఒకే బంధుత్వ పదంతో గుర్తించడం జరిగింది. అలాగే ఒమాహా ఇండియన్ సమాజంలో కూడా తరాన్ని ప్రమాణంగా తీసుకోనందుపల్ల పై తరంవారికి, కింది తరంవారికీ ఒకే బంధుత్వ పదాలను అన్వయిస్తారు. దీని వలన వర్ణాత్మక బంధుత్వ పదాలు ఏర్పడ్డాయి. ఈ క్రింది బంధుత్వ నమూనాల ద్వారా క్రో ఇండియన్ మరియు ఒమాహా ఇండియన్ సమాజాల్లో వున్న బంధుత్వ పదాలను తెలుసుకోగలరు.

క్రో ఇండియన్



ఒమాహా ఇండియన్



BRAOU

2) లింగ నిర్ణయ ప్రమాణం

బంధువు లింగ భేదంపై ఈ ప్రమాణం ఆధారపడి వుంటుంది. అక్క, అన్న, చెల్లి, తమ్ముడు వంటి పదాలను ఒకే బంధుత్వ క్రమంగల వారికి వాడుతుంటారు. ఇక్కడ అహమ్ (ego) తోబుట్టువు పెద్దవాడై, పురుషుడైతే 'అన్న' అని స్త్రీ అయితే అక్క' అని వాడుతారు. అలాగే చిన్నవారైతే తమ్ముడు, చెల్లెలు అని పిలుస్తారు. కొన్నిసార్లు ఈ లింగ నిర్ణయ ప్రమాణం తీసుకోరు. ఇంగ్లీషులో 'కజిన్' అనే బంధుత్వపదం లింగ భేధాన్ని సూచించదు. ఎందుకంటే 'కజిన్' అనే పదాన్ని స్త్రీలకు, పురుషులకు కూడా వాడుతారు.


3. వైవాహిక బాంధవ్య ప్రమాణం

ఒక వ్యక్తికి ఏక రక్త బంధువులు, వైవాహిక బంధువులు వుంటారు. అయితే ఎవరు వైవాహిక బంధువులో సమాజం నిర్ణయిస్తుంది. వైవాహిత బంధుత్వం ద్వారా కలిసిన చుట్టాలను మామ, అత్త, అల్లుడు, బావ, భార్య,

భర్త, మరదలుగా పిలుస్తారు. అలాగే ఆంగ్లేయులు వైవాహిక బాంధవ్యాన్ని కొన్ని సందర్భాలలో ప్రమాణంగా తీసుకోరు. ఉదాహరణకు 'అంకుల్' అనే పదాన్ని తల్లి, తండ్రులకు, తండ్రి సోదరి భర్తకు మరియు తల్లి సోదరి భర్తకు వాడుతారు.

4. జ్ఞాతి బాంధవ్య ప్రమాణం

దంపతులకు బిడ్డ కలిగితే వారిద్దరికీ ఆ బిడ్డ వంశానుక్రమమనే సంబంధం ద్వారా బంధువు అవుతుంది. వంశానుగత సంబంధాలవల్ల ఒక వ్యక్తికి బంధువు అయినవాడు ఆ వ్యక్తి వంశజుడు (Lineal discendant) అవుతాడు. వారికి రెండవ బిడ్డ పుట్టితే, వంశానుక్రమానికి సంబంధించి కొత్త సంబంధాలేర్పడతాయి. ఎందువలనంటే మొదటి బిడ్డకి, రెండవ బిడ్డకి బంధుత్వం ఏర్పడుతుంది. ఈ బంధుత్వాన్ని జ్ఞాతీయత లేదా భాగవంశానుక్రమము అని అంటారు. కొన్ని సమాజాలు ఇటువంటి భేదాన్ని పాటించవు.



అందువల్ల జ్ఞాతులను వంశానుగత బంధువులను కలిపి ఒకే బంధుత్వ పదంతో పిలుస్తారు. ఈ విధంగా బంధువులను కలపడాన్ని ఏకీకరణ అంటారు. ఉదాహరణకు తల్లిని, తల్లి సోదరిని, తండ్రి సోదరిని, ఒకే బంధుత్వ పదంతో పిలుస్తారు. అలాగే కొన్ని సమాజాలలో ఒక వ్యక్తి బిడ్డలకు, ఆ వ్యక్తి సోదరీ సోదరుల సంతానానికి ఒకే బంధుత్వ పదాన్ని ఉపయోగిస్తారు. ఇటువంటి బంధువుల మూలసంతతికి చెందిన వారైనప్పటికీ వేర్వేరు వంశాల్లో, కుటుంబాల్లో వారు వుంటారు. ఏకరక్త బంధం వర్గంలోని ఒకే తరానికి, ఒకే లింగానికి చెందిన వారిలో కొందరు దగ్గర బంధువులుగా, కొందరు దూరపు బంధువులుగా విడిపోతారు.

5) ద్విధాకరణ ప్రమాణం

ఒక వ్యక్తి, మరొక వ్యక్తికి పురుషుని ద్వారా బంధువయితే ఒక బంధుత్వ పదాన్ని, స్త్రీ ద్వారా బంధువయితే మరొక బంధుత్వ పదాన్ని ఉపయోగిస్తారు. ఉదాహరణకు, తండ్రి సోదరుడిని చిన్నాన్న లేదా పినతండ్రిగానూ, తల్లి సోదరుడిని మామగాను గుర్తిస్తారు. వాస్తవానికి ఈ ఇద్దరూ ఇద్దరికి తోబుట్టువులే. అయినప్పటికీ బంధుత్వరీతి తరతరానికీ మారుతుంది. ఇది వర్గాత్మక బంధుత్వానికి వ్యతిరేకమైనది. అట్లాకాకుండా ఆ రెండు విధాలుగా బంధువులయిన వారందరినీ ఒకే పదంతో సంభాషించితే అది వర్గాత్మక బంధుత్వ పదమవుతుంది. ఉదాహరణకు 'తాత'. తాత అనే పదం తండ్రి యొక్క తండ్రికి, తల్లి యొక్క తండ్రికి వర్తిస్తుంది. అలాగే మనుమడు అనే పదం కొడుకు కొడుక్కి, కుమార్తె కొడిక్కి కూడా వర్తిస్తుంది. అందువల్ల తాత, మనుమడు అనే పదాలు వర్గాత్మక బంధుత్వ పదాలయినాయి.

6) ధృవత్వ ప్రమాణం

ఇద్దరు బంధువులు ఒకరినొకరు సంబోధించుకొనేటప్పుడు ఒక్కొక్కరు ఒక్కొక్క బంధుత్వ పదాన్ని ఉపయోగించడాన్ని ధృవత్వ ప్రమాణం అంటారు. అన్నదమ్ములు మాట్లాడుకొనేటప్పుడు అందులో ఒకరు 'అన్న' అని సంబోధిస్తే, రెండవ వారు 'తమ్ముడు' అని సంబోధిస్తారు. అలాగే అక్క, చెళ్ళెళ్ళు, తాత-మనుమడు,

BRAOU

భార్య-భర్తలు, ఒకరినొకరు వేర్వేరు బంధుత్వ పదాలతో పిల్చుకొంటారు. అదే ఆంగ్లేయులైతే ఇద్దరు 'కజిన్స్' ఒకరినొకరు 'కజిన్' అనే పిల్చుకొంటారు.

7) సాపేక్ష వయోప్రమాణం

వయస్సును బట్టి వరుసలుంటాయి. ఒకే తరంలోని ఇద్దరు వ్యక్తులు తమ తమ వయస్సులను బట్టి పిలుచుకొంటారు. ఆ వ్యక్తులిద్దరూ తోబుట్టువులైతే పెద్దవాడిని 'అన్న' అని, చిన్నవాడిని 'తమ్ముడు' అని పిలుస్తారు. అయితే ఆంగ్ల భాషలో వయో ప్రమాణంతో సంబంధం లేకుండా పెద్దవానిని, చిన్నవానిని కూడా 'బ్రదర్' (సోదరుడు) అనే పిలుస్తారు.

8) వక్ష్యంగ ప్రమాణం

వక్ష్యలింగ ప్రమాణం అనగా మాట్లాడే వ్యక్తి, లింగ భేదాన్ని ప్రమాణంగా చేసుకోవడం. ఒక వ్యక్తిని, ఒకే వరుస బంధువులు వేర్వేరు బంధుత్వ పదాలతో పిలుస్తారు. ఒక బంధువుకు సోదరుడు ఒక బంధుత్వ పదాన్ని, సోదరి మరొక పదాన్ని ఉపయోగించి పిలుస్తారు. ఉదాహరణకు హైదా ఇండియన్‌లలో తండ్రిని, కుమారుడు ఒక బంధుత్వ పదంతోను, కుమార్తె మరొక బంధుత్వ పదంతోనూ పిలుస్తారు. అంటే కుటుంబములో తండ్రికి రెండు పదాలుంటాయి. మన సమాజాలలో సోదరీ సోదరులందరూ తండ్రిని ఒకే బంధుత్వ పదంతో పిలుస్తారు. ఈ సందర్భములో అది వర్గాత్మక బంధుత్వ పదం అవుతుంది.

9) మృతబాంధవ్య సూచికా ప్రమాణము

కొన్ని సమాజాలలో ఒక వ్యక్తిని బ్రతికివున్నప్పుడు ఒక బంధుత్వ పదంతోను, చనిపోయిన తర్వాత మరొక బంధుత్వ పదంతోను పిలుస్తారు. ఇది కొన్ని సమాజాలకే పరిమితమై వున్నది. ఈ బంధుత్వంలో ప్రతి వ్యక్తికీ రెండు బంధుత్వ పదాలుంటాయి. బ్రతికి వున్నప్పుడు ఒకపదంతో, చనిపోయిన తర్వాత మరొక పదంతో పిలవడం ఆచారం. కాలిఫోర్నియాలోని కొన్ని రెడ్ ఇండియన్ తెగలలో ఈ రకమైన బంధుత్వాలుంటాయి. అలాగే నీలగిరి ప్రాంతపు తోడా తెగలలో అన్న బ్రతికివున్నంతకాలం అన్న భార్యను 'పదిన' అని తమ్ముడు పిలుస్తాడు. అన్న చనిపోయిన తర్వాత విధవరాలయిన పదినను పెండ్లాడిన తర్వాత అతడు ఆమెను 'భార్య'గా పిలుస్తాడు.

BRAOU

8.7 బంధువుల నడవడికలు - ఆచరణలు

బంధుపర్గంలోని వ్యక్తుల మధ్య వివిధ రకాలైన బంధుత్వాలుంటాయి. బంధువుల యొక్క నడవడికలు - ఆచరణలు కొందరి మధ్యనున్న ప్రవర్తన, వారి నడవడికలు ఒక్కొక్క సందర్భములో ఒక్కొక్క విధంగా వుంటుంది. ఒక్కొక్క రకమైన బంధుత్వము ఒక్కొక్క రకమైన ప్రవర్తనను ఉద్దేశిస్తూ వుంటుంది. ఆ విధంగా సమాజం మొత్తం మీద చూచినట్లయితే ఒక బంధువర్గంలోని వ్యక్తుల మధ్య కొన్ని నిర్దిష్టమయిన ప్రవర్తనలు కొన్ని సందర్భాలలో కనిపిస్తాయి. కొన్ని రకాలైన సంబంధాలు కొంతమంది బంధువుల మధ్యనే వుంటుంది. ఇటువంటి సంబంధాల్లో వ్యక్తుల నడవడిక, అనుసరణ వ్యక్తమవుతుంది. ఈ సంబంధాలను 1) పరిహాస సంబంధాలు (Joking relationship), 2) వైదొలుగు నడవడి (Avoidance), 3) మాతులాధికారము (Avunculate), 4) పితృష్వాధికారము (Amitate), 5) కుహనా ప్రసూతి (Convade), 6) సంకేతిక సంబోధన (Teknonymy) అనేవిగా పరిగణించారు.

1. పరిహాస సంబంధాలు (Joking relationship)

కొంతమంది బంధువుల మధ్య పరిహాస సంబంధాలుంటాయి. కొన్ని సందర్భాలలో వీరు ఒకరినొకరు హేళన చేసుకోవడం, అపహాస్యం చేసుకోవడం, ఒకరితో ఇంకొకరు చనువుగా మసలుకోవడం జరుగుతుంది.

ఇటువంటి సందర్భాలలో ఒకరినొకరు అపార్థం చేసుకోరు, చిన్నబుచ్చుకోరు. ఇటువంటి పరిహాస సంబంధాలు, రెండు విధాలుగా వుంటాయి. ఒకటి ఇద్దరు బంధువులు ఒకరినొకరు సమానంగా పరిహాసం చేసుకోవడం, దీనిని సౌష్ఠవ (Symmetrical) పరిహాసమనవచ్చును. రెండవది, ఒకరు మరొకరిని పరిహసించే స్వేచ్ఛ, హక్కు వుంటుంది. కాని రెండవ వ్యక్తి, మొదటి వ్యక్తిని పరిహసించరాదు. దీనిని అసౌష్ఠవ (Asymmetrical) పరిహాసమంటారు.

ఇటువంటి పరిహాస సంబంధాలు, బావ, మరదళ్ళ మధ్య, బావ, బావమరదుల మధ్య, తాత, మనమరాళ్ళ మధ్య, మేనత్త, మేనల్లుల్ల మధ్య, వదిన, మరది (భర్త తమ్ముడు) మధ్య సామాన్యంగా వుంటుంది. పరిహాస సంబంధాల ద్వారా ఒకరికొకరు సన్నిహితమయ్యే అవకాశముంది. ఈ విధంగా వుండే బంధుత్వాన్ని ప్రాతికూల్య క్రియాశీలన (Hostile activities) ద్వారా వ్యక్తం చేస్తూ ఒకరికొకరు సన్నిహితమవుతారు. అసౌష్ఠ పరిహాసంతో పెద్దలు చిన్నవారి ప్రవర్తనను తీర్చిదిద్దతూ వుంటారు.

2. వైదొలుగు నడవడి (Avoidance)

కొంతమంది బంధువుల మధ్య వైదొలుగు నడవడి (Avoidance) అనేటటువంటి ఆచారము కొన్ని సమాజాల్లో వున్నది. ఇటువంటి నడవడి కోడలు, అత్తమామల మధ్య, అల్లుడు, అత్తమామల మధ్య వుంటుంది. ఇటువంటి వైదొలుగు నడవడి సంప్రదాయము మూలంగా కొందరు బంధువుల మధ్య సన్నిహిత సంబంధాలు పెంపొందకపోవచ్చును. ఈ విధమైన నడవడిక వుండడానికి గల కారణములను, కొంతమంది మానవశాస్త్రవేత్తలు తమ అధ్యయనం ద్వారా కొన్ని ఆదిమ సమాజాల్లో పరిశీలించారు.

అగమ్యగమన (incest) సంబంధాలు ఏర్పడకుండా ఉండేటందుకు, ఆ విధానాన్ని ఆచరిస్తారని సర్ జేమ్స్ ఫ్రేజర్ (Sir James Frazer), సిగ్మండ్ ఫ్రాయిడ్ (Sigmond Fraud) మొదలయినవారు తెలిపారు. దీనికి ముఖ్యమైన కారణము, అల్లునికి, అత్తగారికి మధ్య, కోడలుకు, మామగారికి మధ్య ఏవిధమైన పరిచయమున్నప్పటికీ, అది వారి మధ్య అక్రమ సంబంధాలకు దారితీసి కుటుంబ వాతావరణాన్ని కలుషితం చేయవచ్చుననే భయంతో వారిమధ్య ఇటువంటి వైదొలుగు నడవడి వుంటుందని చెప్పారు. ఇదేవిధంగా టోబ్రియాండ్ ద్వీప ప్రజలు (Trobriand Islanders), శ్రీలంకలోని వెడ్డా (Vedda) తెగవారు సోదరి, సోదరులమధ్య కూడా సన్నిహిత పరిచయాలు నిషేధించారు. ఈ కారణాలను చాలామంది సామాజిక మానవశాస్త్రవేత్తలు అంగీకరించలేదు. స్త్రీ, పురుషుల మధ్యవున్న సంబంధాన్ని అదే కారణంతో నిషేధిస్తే ఇద్దరు స్త్రీలకు లేదా ఇద్దరు పురుషులకు మధ్యవున్న సంబంధాన్ని ఎందుకు నిషేధించినట్లు?

కొత్తగా అత్తవారింటికి కాపురానికి వచ్చిన కోడలు యొక్క ఆచారాలు మరొక ఇంటికి చెందినవి కావడం చేత, అత్తవారింటిలో వుండే వ్యక్తులందరు అమెకు కొత్తగా వుంటారు. అమె ప్రభావం ఇంట్లో మిగిలిన వ్యక్తుల మీద పడకుండా, వారు చలించకుండా చూడడం కోసం, ఆమెతో పరిచయము ఎక్కువగా ఆమె భర్తకు మాత్రమే పరిమితము కావాలని రాబర్ట్ హెచ్. లూయీ, చెప్పారు. కోడలుపై ఆమె భర్త, అత్తమామలు కలసి అధికారం చలాయిస్తున్నప్పుడు, అమె అనేక దురవస్థలకు లోనుకావలసి వస్తుంది. భార్య విషయంలో భర్త సర్వాధికారి. అయితే కొన్ని కుటుంబాల్లో భర్తకంటే అతని తల్లి, తండ్రులే సర్వాధిపతులు. అటువంటి సందర్భంలో కోడలు మీద చనువు, ఆకర్షణ తగ్గించడానికి ఆమెకు, ఆమె అత్త మామల మధ్య సంబంధాన్ని నిషేధిస్తారని టర్నీ-హై (Turny-High) చెప్పారు.

ఇద్దరు వ్యక్తుల మధ్య సంబంధమేర్పడితే వారిలో సహకారం (Cooperation) కాని, వ్యతిరేకత (Conflict) కాని ఏర్పడే అవకాశముంటుంది. అయితే కుటుంబమనే సామాజిక వ్యవస్థలో, ప్రాతికూల్య (Hostile) భావాలుండటం శ్రేయస్కరం కాదు. అటువంటి విరుద్ధ భావమెప్పుడూ ఏర్పడకుండా వుండవలెనన్న దృష్టితో చాలా సమాజాలు కోడలు-మామ మధ్య, అల్లుడు-అత్త మధ్య సంబంధాలను ఇటువంటి వైదొలగే నడవడి ద్వారా అదుపులో ఉంచుతారని రాడ్ క్లిఫ్ బ్రౌన్ (Radcliffe Brown) చెప్పారు.

BRAOU

3. మాతులాధికారము (Avunculate)

కొన్ని సమాజాలలో ఒక వ్యక్తి జీవిత విశేషాలన్నింటిని, అతని యొక్క మేనమామ (Mother's brother) బాధ్యత వహిస్తూవుంటాడు. ఆ వ్యక్తికి తన తండ్రికంటే, మేనమామే ముఖ్యము. మాతుల స్థానీయ నివాసము కలిగివుండటం, మేనమామ నుంచి ఆస్తి పొందడం వంటి ముఖ్యమైన ఆచారాలు కలిగివున్న ఈ విధానాన్ని మాతులాధికారమని పేర్కొనవచ్చును.

4. పితృష్వాధికారము (Amitate)

మాతులాధికారమున్న సమాజాలలో మేనమామ నిర్వర్తించే పాత్రలన్నీ కొన్ని సమాజాలలో పితృష్వ (మేనత్త - Father's sister) నిర్వర్తిస్తుంది. ఒక వ్యక్తి యొక్క జీవిత విశేషాలపై, అతని మేనత్త బాధ్యత వహిస్తే దానిని పితృష్వాధికారమన వచ్చును.

మేనమామ ప్రభావం, మాతృవంశీయ సమాజాలలోను, మేనత్త ప్రభావము పితృ వంశీయ సమాజాలలోను ఎక్కువగా ఆచరణలో వుంది. అట్లాకాకుండా మాతులాధికారము మాతృవంశీయ సమాజాలలో పితృష్వాధికారము మాతృ వంశీయ సమాజాలలో కనిపిస్తే, అది మాతా, పితరులలో ఒక పక్షానికే వారి సంతానానికి చెందవలసిన తరుణంలో రెండవ పక్షం వారితో సంబంధాలు పూర్తిగా తెగిపోకుండా చుసేటందుకు ఉద్దేశింపబడిన పద్ధతి కావచ్చునని కొందరు వ్యక్తపరిచారు.

5. కుహనాప్రసూతి (Couvade)

కొన్ని ఆదిమ జాతుల్లో భార్య ప్రసవించేటప్పుడు, ఆమె భర్త ఒక వ్యాధిగ్రస్తునివలె నటించవలెను. ఆ సమయంలో అతను అనేక నిషేధాలకు గురవుతాడు. సామాన్యమైన అవసరాలను తగ్గించుకొని రోగి తీసుకోవలసిన ఆహారం మాత్రమే అతను తినాలి. ఇటువంటి ఆచారం, తోడా, ఖాసి తెగలలో వుంది. భార్య కష్టాల్లో వున్నప్పుడు, భర్త కూడా ఆమెతో సమానంగా కష్టపడుతూ తమ దాంపత్య జీవితాన్ని పటిష్టం చేసుకోవడానికి ఏర్పడిన ఆచారమిదియని బ్రానిస్లామలినోష్కి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

BRAOU

భార్య బాధపడుతున్నట్లే, భర్త కూడా అదేరీతిలో బాధపడుతూవుంటే, అది భార్యకు మానసికంగా కొంత విశ్రాంతి లభించవచ్చుననే భావనతో, అటువంటి ఆచారాన్ని పాటిస్తారని కొందరు మానవ శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాలను ప్రకటించారు. ప్రసవ సమయంలోని మలినము, గృహవాతావరణాన్ని కలుషితం చేయడంవల్ల ఆ ఇంట్లో నివసించే ఆమె భర్తకు నిజంగానే అనారోగ్యం కలగవచ్చును. అటువంటి అనారోగ్యాన్ని ఊహించుతూ, ముందుజాగ్రత్త కోసం, ఈ విధంగా భర్త కొన్ని నిషేధాలను పాటించవచ్చునని చెప్పారు.

6. సంకేతిక సంబోధన (Teknonymy)


కొన్ని సమాజాలలో బంధువుని పేరు పెట్టి పిలుస్తారు. కొందరు బంధుత్వ పదంతో పిలుస్తారు. ఈ రెండు పద్ధతులు కాకుండా, మరికొందరు ఒకనిని 'ఫలానావాని తండ్రి' లేదా 'ఫలానావాని తల్లి' అంటూ పిలుస్తారు. ఈ విధంగా పిలిచే బంధుత్వం ఆచారాన్ని సంకేతిక సంబోధన అని చెప్పవచ్చును.

బంధుత్వపు రకాలు (Types of Kinship)

చాలాకాలం వరకు బంధుత్వపదం న్యాయశాస్త్రమైన పదం అనే భావన వుండేది. కాని మానవ శాస్త్రవేత్తలు బంధుత్వము మీద చాలా నిషితమైన దృష్టితో పరిశోధనలు జరిపి, సమాజ అధ్యయనంలో 'బంధుత్వ వ్యవస్థ' యొక్క ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఎక్కువగా వుంటుందని తెలిపారు. మానవ శాస్త్రవేత్తలు బంధుత్వాలను రెండు

విధాలుగా విశదీకరించారు. ఒకటి ఏకరక్త బంధుత్వము, రెండవది వైవాహిక బంధుత్వము. పుట్టుక ద్వారా సంక్రమించే బంధుత్వాన్ని ఏకరక్త బంధుత్వమని, వివాహము ద్వారా సంక్రమించే బంధుత్వాన్ని వైవాహిక బంధుత్వమని నిర్వచించారు.

సమాజంలో కుటుంబము ఏర్పడడానికి బంధుత్వమే పునాది. వైవాహిక బంధంద్వారా ఏకమైన ఇద్దరు వ్యక్తులు కుటుంబానికి మూలం అవుతారు. వారికి కలిగిన సంతానం ద్వారా బంధుత్వం విస్తృతం అవుతుంది. దీనిని క్రింది పటం ద్వారా వివరించవచ్చును.



బంధుత్వ సంబంధాల సాంకేతిక గుర్తులు

బంధుత్వ సంబంధాలను వంశవృక్షము ద్వారా చూపడానికి మానవశాస్త్రవేత్తలు ఇటువంటి సాంకేతిక గుర్తులు వాడుతారు. గ్లక్‌మాన్ (Gluckman) అనే మానవ శాస్త్రవేత్త ఇంగ్లీషు అక్షరాలలోని 14 అక్షరాలతో పదనాలుగు రకాల బంధువులను గుర్తించడానికి ఉపయోగించారు. అవి, ఈ క్రింద చూపబడింది.

△ = పురుషుడు
○ = స్త్రీ
= = వైవాహిక సంబంధము
— = ఏకరక్త బంధుత్వ సంబంధము
| = వంశక్రమం
△ = చనిపోయిన పురుషుడు
⊘ = చనిపోయిన స్త్రీ

BRAOU

F - Father (తండ్రి)	P - Parent (జనని జనకులు)	M - Mother (అమ్మ)
B - Brother (సోదరుడు)	G - Siblings (సహోదరులు)	Z - Sister (సోదరి)
H - Husband (భర్త)	E - Spouse (సహవర్తి)	W - Wife (భార్య)
S - Son (కొడుకు)	C - Child (బిడ్డ)	D - Daughter (కుమార్తె)

+ elder (పెద్ద)	- younger (చిన్న)
++ eldest (జ్యేష్ఠ)	-- youngest (కనిష్ఠుడు)

పై చిత్రం ద్వారా AB అనే ఇద్దరు, వివాహబంధం ద్వారా ఏకమై కుటుంబము ఏర్పరుచుకొంటే, వారి ద్వారా కలిగిన సంతానము A_1, A_2, B_1, B_2 లు బంధువులయ్యారు. అంటే వివాహం వలన AB ల మధ్యనే కాకుండా, A కుటుంబ సభ్యులు, B కుటుంబ సభ్యుల మధ్యకూడా బంధుత్వం ఏర్పడింది.

8.9 బంధుత్వ స్థానము (DEGREE OF KINSHIP)


ఒక వ్యక్తికి దగ్గర బంధువులు, దూరపు బంధువులుంటారు. దగ్గర బంధువులు ఎవరో, దూరపు బంధువులు ఎవరో సమాజము నిర్ణయిస్తుంది. ప్రతి సమాజంలోను ఒక వ్యక్తి తన కేంద్రక కుటుంబములోనివారు దగ్గర బంధువులని, మిగతావారు దూరపు బంధువులని పేర్కొంటాడు. అయితే శాస్త్రీయ దృక్పథాన్ని బట్టి ఈ బంధువులను

ప్రాథమిక బంధువులని (Primary Kin), ద్వితీయ లేక గౌణ బంధువులని (Secondary Kin), తృతీయ బంధువులు (Tertiary Kin), అని విభజించవచ్చును. వీరు ఏకరక్త బంధువులుగానీ, వైవాహిక బంధువులుగానీ కావచ్చును. పై చెప్పిన బంధుత్వ స్థానాలను ఈ క్రింది విధంగా నిర్ణయించవచ్చును. ఒక కుటుంబములోని వ్యక్తులు ప్రాథమిక బంధువులు. వీరి మధ్య ఎనిమిది రకాలైన సంబంధాలున్నాయి. ఆ ఎనిమిది సంబంధాలు కూడ ప్రాథమిక బంధుత్వాన్ని సూచించేవే. ఈ సంబంధాలను దిగువ చూపబడింది.

భార్య - భర్త, తండ్రి - కొడుకు, తండ్రి - కూతురు, తల్లి - కొడుకు, తల్లి - కూతురు
సోదరుడు - సోదరుడు, సోదరుడు - సోదరి, సోదరి - సోదరి

బంధుత్వాలు సాధారణంగా రెండు ప్రధాన రూపాల్లో వుంటాయి. అవి (1) సజాతీయ బంధుత్వాలు (2) విజాతీయ బంధుత్వాలు.

సజాతీయ బంధుత్వము: వ్యక్తులంతా ఒకే సంతతికి లేదా ఒకే మూలపురుషుడికి చెందినవారయితే దానిని సజాతీయ బంధుత్వం అంటారు. ఇందులో మరల రెండు రకాలైన బంధుత్వములుంటాయి. అవి (ఎ) పితృవంశీయ బంధుత్వము, (బి) మాతృవంశీయ బంధుత్వము. పితృవంశీయ బంధుత్వంలో, వారసత్వం స్త్రీ ద్వారా సంక్రమిస్తుంది. అదే విధంగా వేర్వేరు జాతి (వంశము) వ్యక్తుల మధ్యవుండే బంధుత్వం విజాతీయ బంధుత్వం అవుతుంది. వివాహం ద్వారాగానీ, దత్తత ద్వారాగాని ఏర్పడిన బంధుత్వం కూడా దీనికి నిదర్శనంగా చెప్పవచ్చును. ఒక వ్యక్తి మరో వ్యక్తిని పెళ్ళి చేసుకొన్నప్పుడు, ఒక జాతికి చెందిన కుటుంబము మరో జాతి కుటుంబములోని వ్యక్తిని దత్తత తీసుకోపడం ద్వారా ఇటువంటి బంధిత్వాలేర్పడతాయి. వీటికి సామాజిక గుర్తింపు చాలా ముఖ్యము. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని స్థూలవిభజన చేసినప్పుడు ముందు చెప్పిన రెండురకాల బంధుత్వాలైన ఏకరక్త బంధుత్వము, వైవాహిక బంధుత్వాలు ప్రధానంగా అన్ని సమాజాల్లోనూ వుంటాయి. వివాహ సంబంధాల ద్వారా బంధుత్వము పరివ్యాప్తి చెందుతుంది. ఉదాహరణకు, భార్య, భర్త, అత్త, మామ, బావలు, మరదలు మొదలగునవి. వీటిని ఈ క్రింది పటంద్వారా వివరించవచ్చును.



పై పటంలో A, X అనేవి రెండు వేర్వేరు కుటుంబాలు. వివాహబంధం ద్వారా A, B లు అలాగే X, Y లు ఏకమై, పితృవంశీయత వలన A, X అనే కుటుంబాలుగా ఏర్పడ్డాయి. A కుటుంబములో C, D ఇద్దరు పిల్లలు, X కుటుంబములో R, S అనే పిల్లలున్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య A కుమారుడు D కి, X కూతురైన R కు వివాహం జరిగి బంధుత్వము కలసింది. వారికి మళ్ళీ E, F అనే ఇద్దరు పిల్లలు కలిగి, బంధుత్వము విస్తరించబడింది. ఈ విధంగా విస్తరించబడిన వంశవృక్షములోని బంధుత్వాలు, దిగువ పొందుపరచబడింది.


1. A, B వైవాహిక బంధువులు

2. X, Y కూడా వైవాహిక బంధువులు
3. A, B లకు C, D, E, F ఏకరక్త బంధువులు
4. X, Y లకు R, S లు ఏకరక్త బంధువులు
5. A, B లకు X, Y లు వైవాహిక బంధువులు
6. D కి R, X, Y, S లు వైవాహిక బంధువులు.

వివిధ రకాల స్థానపు బంధువులు:


1) ప్రాథమిక బంధుత్వము (Primary Kin): ప్రాథమిక సమూహంలోని వ్యక్తుల మధ్యవున్న బంధుత్వాన్ని ప్రాథమిక బంధుత్వం అంటారు. ఒక వ్యక్తి యొక్క కనిష్ట కుటుంబములోని వ్యక్తులు అతనికి ప్రాథమిక బంధువులవుతారు. ఏ వ్యక్తికయినా తన జీవిత భాగస్వామితో బాటు, తన తల్లి తండ్రులు, పిల్లలు ప్రాథమిక బంధువులుగా వుంటారు. వివాహం ద్వారాగాని, రక్తసంబంధము ద్వారాగాని ఏర్పడే తొలిబంధువులను ప్రాథమిక బంధువులని కూడా అంటారు. ప్రాథమిక బంధువులను మరల ప్రాథమిక ఏకరక్త బంధువులని, ప్రాథమిక వైవాహిక బంధువులని, రెండు రకాలుగా చెప్పవచ్చును. ఒక కుటుంబములో తల్లి, తండ్రులకు, పిల్లలకూ మధ్య వున్న సంబంధము, పిల్లలకూ, పిల్లలకూ మధ్య వున్న సంబంధాలను ప్రాథమిక ఏకరక్త బంధుత్వమని, భార్యాభర్తల మధ్య వున్న సంబంధాన్ని ప్రాథమిక వైవాహిక బంధుత్వమని తెల్పవచ్చును.

ప్రాథమిక బంధుత్వంలో ముఖాముఖి సంబంధాలు నిరంతరంగా వుంటాయి. ప్రతివ్యక్తికి మొత్తం ఏడురకాల ప్రాథమిక బంధుత్వాలుంటాయి. వీటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును.



BRAOU

ABCD లు వున్న కుటుంబములో AB వైవాహిక బంధువులు. AB లకు CD లు రక్త బంధువులు. C కి D కి మధ్య కూడా రక్తబంధుత్వము వుంది. A తల్లి, తండ్రులైన X, Y మధ్యకూడా రక్త బంధుత్వము వుంది. కుటుంబములోని ప్రతివ్యక్తికి ఏడు రకాల ప్రాథమిక బంధువులుంటారు. వారు తల్లి, తండ్రి, భార్యా లేక భర్త, సోదరి, సోదరుడు, కొడుకు, కూతురు. ఏ వ్యక్తికైనా ఈ ఏడు కంటే తక్కువ ప్రాథమిక బంధువులుండవచ్చునేమోగాని, అంతకంటే ఎక్కువమంది వుండే అవకాశం లేదు. ప్రాథమిక బంధువుల మధ్య ప్రత్యక్ష సంబంధాలు, ముఖాముఖి సంబంధాలుంటాయి. వీటిని ఈ క్రింది చిత్ర పటంలో చూపబడింది.




పై చిత్రపటంలో A అనే వ్యక్తికి X అనే తల్లి, Y అనే తండ్రి B అనే సోదరుడు, C అనే సోదరి, బంధువులతో ప్రాథమిక రక్తబంధుత్వముంటుంది. అలాగే D అనే భార్య, E అనే కొడుకు, F అనే కూతురుతో ప్రాథమిక రక్త

బంధుత్వముంటుంది. వీరిమధ్య చాలా సన్నిహిత సంబంధ, బాంధవ్యాలుంటాయి.

2. ద్వితీయ/గౌణబంధుత్వం: ఒక వ్యక్తి యొక్క ప్రాథమిక బంధువుల కుటుంబానికి చెందిన ప్రాథమిక బంధువులందరూ ఆ వ్యక్తికి ద్వితీయ బంధువులవుతారు. ప్రతి వ్యక్తికి మొత్తం 33 ద్వితీయ బంధుత్వాలుంటారు.

అహం (Ego): 'అహం'నే ఇంగ్లీషులో 'Ego' (ఇగో) అని అంటారు. 'అహం' అంటే ఏవ్యక్తి నుంచయితే మనం బంధాలు లెక్కిస్తామో ఆ వ్యక్తి. అహం అంటే ఈ సందర్భములో 'నా' అని అర్థం.


ద్వితీయ బంధుత్వాన్ని ఈ క్రింది విధంగా సూచించవచ్చు.



ABC ప్రాథమిక బంధువులు. వీరిలో A కి B ప్రాథమిక వైవాహిక బంధువు కాగా C ప్రాథమిక ఏకరక్త బంధువు, C కి D ప్రాథమిక వైవాహిక బంధువు, CD లకు E ఏకరక్త బంధువు. ఈ మొత్తం వంశవృక్షములో A కి E ద్వితీయ (గౌణ) బంధువు. A యొక్క ప్రాథమిక బంధువైన C కి, E ప్రాథమిక బంధువు కాబట్టి, ఈ ఇద్దరి మధ్య ద్వితీయ (గౌణ) సంబంధమే వుంటుంది. అలాగే A కు, D కూడా ద్వితీయ (గౌణ) వైవాహిక బంధువే అగును. ఈ విధంగా వంశవృక్షములో కోడళ్ళు, అల్లుళ్ళు, అత్త, మామ, తాత, మనుమడు అనే సంబంధాలతో పరివ్యాప్తి చెందిన 33 విధాల బంధుత్వాలను గుర్తించవచ్చును.


BRAOU

3. తృతీయ బంధుత్వము: ఒక వ్యక్తికి, ద్వితీయ బంధువు యొక్క ప్రాథమిక బంధువులు, తృతీయ బంధువులవుతారు. లేకపోతే ఒక వ్యక్తి ప్రాథమిక బంధువు యొక్క గౌణ బంధువులను, తృతీయ బంధువులుగా పేర్కొనవచ్చును. A, B లకు కుటుంబాన్ని ఈ క్రింది విధంగా వివరించవచ్చును.




ఈ కుటుంబములో A కు E ద్వితీయ బంధువు, E కి, F ప్రాథమిక వైవాహిక బంధువు. అలాగే G ప్రాథమిక రక్త బంధువు. F, G లు, C, D లకు ద్వితీయ బంధువులు, A, B లకు వీరు తృతీయ బంధువులు. ఉదాహరణకు, ముత్తాతలు, ముని మనుమలు. ప్రతి వ్యక్తికీ ఇటువంటి 151 మంది తృతీయ బంధువులుంటారు.

ఈ క్రింది పటంలో 'అహం' యొక్క నాలుగు పై తరాల బంధువులను చూపబడింది.



ఒక వ్యక్తి యొక్క పూర్వీకులను వంశావళి పద్ధతి (Geneaological method) ద్వారా నిరక్షరాస్యత సమాజాలలో పై విధంగా ధృవీకరించవచ్చును. అదేవిధంగా ఒకవ్యక్తి యొక్క క్రింది తరాల వారిని కూడా వంశవృక్షం ద్వారా తెలియజేయవచ్చును. ఈ పద్ధతి ద్వారా చనిపోయిన పూర్వీకుడి నుండి, తన క్రింద తరాల బంధువులను, బ్రతికివున్న ఒక వ్యక్తి యొక్క పూర్వతరాల బంధువులను తెలుసుకోవచ్చును. ఒక వ్యక్తి యొక్క క్రిందు తరాలను క్రింది విధంగా చూపవచ్చును.



18 వ శతాబ్దంలో ఫ్రెంచి సమాజంలోని 'అర్ బోర్' తెగ యొక్క రక్తబంధువులను, అరబిక్ మరియు రోమన్ లిపిద్వారా రోమన్ సివిల్ చట్టములోను, క్రైస్తవ కానన్ చట్టములోను వంశవృక్ష రూపంలో ధృవీకరించబడింది. కొన్ని అక్షరాస్యత వున్న సమాజాల్లో ప్రాచీన కాలం నుండి, ప్రస్తుత కాలం వరకు ఒక కుటుంబము యొక్క వంశానుక్రమాన్ని రూపొందించుకొనే సాంప్రదాయమున్నట్లు మానవ శాస్త్రజ్ఞులు ఉద్ఘాటించారు. మన భారతదేశంలో

BRAOU

కూడా కొన్ని అగ్రవర్ణాల్లోని కుటుంబాలు, వంశానుక్రమాన్ని తెలిపే, వంశవృక్ష ధృవపత్రాలను రూపొందించుకొనేటటువంటి సాంప్రదాయాన్ని పాటించుతున్నాయి.

వంశవృక్ష ధృవపత్రాల ఆధారంగా వంశాంకురము, వంశపరివ్యాప్తి, వంశపారంపర్య సంక్రమణము, బంధుగణమును తెలుసుకోవచ్చును. సర్ జార్జి 'గ్రే' అనే మానవ శాస్త్రవేత్త, పశ్చిమ ఆస్ట్రేలియాలోని తెగలలో, వంశావళి పద్ధతి ద్వారా, వంశవృక్షాలను రూపొందించారు. ఆ తర్వాత డబ్లు. హెచ్. ఆర్. రివర్స్ (1900, 1904, 1910) టోర్రెస్ స్ట్రేట్ సమాజంలో తను చేసిన అధ్యయనంలో ఈ పద్ధతినుపయోగించారు. బంధుత్వ అంశము మీద పరిశోధన చేయడానికి ఈ పద్ధతి చాలా ఉపయోగంగా వుంటుంది. సామాజిక మానవ శాస్త్రవేత్తలు ఒక సమాజము యొక్క సంస్కృతిని క్షుణ్ణంగా అధ్యయనం చేసేటప్పుడు చాలా పద్ధతులను అవలంబించి విషయ సేకరణ చేస్తారు. బంధుత్వ వ్యవస్థ గురించి అధ్యయనమునకు పరిశీలనాత్మక (Observation) ప్రశ్నావళి (Questionnaire) ఇంటర్వ్యూ (Interview) పద్ధతులతో బాటు వంశావళి పద్ధతిని కూడా ఉపయోగించుతారు.

8.10 సారాంశం

మానవ సమాజంలో బంధుత్వ వ్యవస్థకు చాలా ప్రాధాన్యత వున్నది. బంధుత్వము ద్వారా కుటుంబము ఏర్పడి, కుటుంబాల కలయికతో సమాజమేర్పడుతుంది. పుట్టిన ప్రతి వ్యక్తి ఒక కుటుంబములోని సభ్యుడే. అందువలన బంధుత్వమనే సంబంధము ఆ కుటుంబాన్ని పెనవేసుకొని వున్నది. మానవ శాస్త్రజ్ఞులు బంధుత్వ సంబంధాలను గురించి కొన్ని మూల సిద్ధాంతములను ప్రతిపాదించారు. బంధుత్వ పదాలను వాడడమనేది కొన్ని ప్రమాణాలను బట్టి వుంటుంది. ఈ ప్రమాణాలు ఒక్కొక్క సమాజంలో ఒక్కొక్క విధంగా వుంటుంది. కొన్ని రకాలైన బంధుత్వ పదాలు, ఒక విధమైన బంధుత్వాన్ని సూచిస్తాయి.

బంధుత్వ సంబంధాలు ఏర్పడడం, కొనసాగడమనేది సర్వసామాన్యంగా మానవ సమాజంలో వుంటుంది. మొదట్లో కేవలం జైవిక సంబంధాలు, వివాహ సంబంధాలనే బంధుత్వంగా భావించేవారు. తర్వాత వంశ పారంపర్య అనుబంధాన్ని, సాంఘిక గుర్తింపును కూడా పరిగణనలోకి తీసుకొన్నారు. బంధుత్వంపై పరిశోధనలు విస్తృత పరచి సామాజిక అధ్యయనంలో 'బంధుత్వ అధ్యయనం' ప్రధాన పాత్ర వహిస్తుందని చాటిచెప్పిన మానవ శాస్త్రవేత్తలలో మోర్గాన్ (Morgan), మలినోవిస్కి (Balinowski), రాడ్‌క్లిఫ్ బ్రౌన్ (Radcliffe Brown), ముర్డాక్ (Murdock), లెవిస్ట్రాస్ (Levistrauss) ప్రముఖులు.

బంధుత్వాల వివరసలను బట్టి బంధుత్వాన్ని సూచించే పదాలను (పరిభాషను) జార్జి పీటర్ ముర్డాక్, ఉపయోగరీతి, భాషా నిర్మితి, అనువర్తన పరిధియనే మూడు విధాలైన రీతులను వివరించారు. వీటికి రాబర్ట్. హెచ్. లూయీ అదనంగా ఇంకొక మూల సిద్ధాంతమైన బంధుత్వ ప్రమాణాన్ని, తరప్రమాణం, లింగ నిర్ణయ ప్రమాణం, వైవాహిక బాంధవ్య ప్రమాణం, జ్ఞాతి బాంధవ్య ప్రమాణం, ద్విధాకరణ ప్రమాణం, ధృవత్వ ప్రమాణం, సాపేక్ష వయో ప్రమాణం, వక్తృలింగ ప్రమాణం, మృత బాంధవ్య సూచిక ప్రమాణమనే ఎనిమిది రీతులుగా వుంటుందని చెప్పారు.

ఒక సమూహంలోని బంధువుల మధ్య కొన్ని నడవడికలు, ఆచరణలుంటాయి. ఇటువంటి ఆచరణలు కొన్ని సందర్భాల్లో బంధువుల సంబంధాలను తెలుపుతాయి. ఈ సంబంధాలను, పరిహాస సంబంధాలు, వైదొలుగు నడవడి, మాతులాధికారము, పితృష్యాధికారము, కుహనాప్రసూతి, సంకేతిక సంబోధనలనేవిగా పేర్కొనవచ్చును. ఈ ఆచరణల వలన బంధువుల మధ్య సంఘటిత భావం పెంపొందుతుంది. బంధుత్వాలు సాధారణంగా రెండు ప్రధాన రూపాల్లో వుంటాయి. అవి (1) సజాతీయ బంధుత్వము (2) విజాతీయ బంధుత్వము. ఒక వంశవృక్షములో వివిధ రకాల స్థానపు బంధువులుంటారు. వారిని ప్రాథమిక బంధువులు, ద్వితీయ బంధువులు, తృతీయ బంధువులుగా విభజించవచ్చును.

ఒక వ్యక్తి యొక్క పై తరాల బంధువులను, క్రింది తరాల బంధువులను వంశావళి పద్ధతి ద్వారా

BRAOU

గుర్తించవచ్చును. ఈ పద్ధతి ద్వారా వంశానుక్రమాన్ని, సామాజిక సంబంధాలను, బంధుత్వ, బాంధవ్యాలను తెలుసుకోవచ్చును. వంశావళి పద్ధతి (Geneaological method) 'బంధుత్వము' అధ్యయనానికి చాలా అవసరము. మానవ శాస్త్రవేత్తలు, పరిశీలన, ఇంటర్వ్యూ, ప్రశ్నావళి పద్ధతులతో బాటు, వంశావళి పద్ధతిని కూడా బంధుత్వ అధ్యయనంలో ఉపయోగించుతారు. మానవ శాస్త్రవేత్తలు ఎక్కువగా లిపిలేని మరియు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వం విధానాలను గురించి తమ పరిశోధనల ద్వారా తెలియజేసారు.

8.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానములు రాయండి.

1. బంధత్వ పరిభాషను గురించి వివరించుము.
2. బంధువుల నడవడికలు, ఆచరణలను గురించి తెల్పుము.

II. ఈ క్రింది వాటికి క్లుప్తంగా సమాధానములిమ్ము.

1. పరిహాస సంబంధాలు
2. కుహనాప్రసూతి
3. బంధుత్వ పదాలు

8.12 చదవవలసిన పుస్తకాలు

1. Barnes J. A. 1947 : The Collection of Genealogies
2. Epstein A.L. 1979 : The Craft of Social Anthropology
3. Rivers W.H.R. 1910 : The Genealogical Method in Anthropological Inquiry
4. Service, E.R. 1960 : Kinship Terminology and Evolution
5. Murdock, G.P. 1967 : Social Structure
6. Majumdar D.N. and Madan T.N. 1956 : An Introduction to Social Anthropology.

BRAOU

భాగం-9 : బంధుత్వ వ్యవస్థ : వంశానుక్రమం, బంధుత్వ అధ్యయనము

విషయక్రమం

9.0 లక్ష్యాలు

9.1 పరిచయం

9.2 బంధుత్వ సమూహాలు - రకాలు

9.3 వంశము

9.4 గోత్రము

9.5 గోత్ర కూటమి

9.6 ద్విశాఖ

9.7 వంశపారంపర్య సంక్రమణము

9.8 సారాంశం

9.9 నమునా పరీక్షా ప్రశ్నలు

9.10 చదవవలసిన పుస్తకాలు

9.0 లక్ష్యాలు

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు

- బంధుత్వ వ్యవస్థలోని వంశానుక్రమం, బంధుత్వ సమూహములు, వివాహ బాంధవ్యము, వంశపారంపర్య సంక్రమణము గురించి వివరించగలుగుతారు.
- మానవ శాస్త్రవేత్తలు విధి, నిర్మాణక పద్ధతుల ఆధారంగా బంధుత్వ అధ్యయనం చేయు విధానము వివరించగలరు.

BRAOU

9.1 పరిచయం

మానవ సమాజములో అతి ముఖ్యమైన సామాజిక వ్యవస్థలు 1)కుటుంబము 2) వివాహము 3) బంధుత్వము. కుటుంబము ఏర్పడడానికి వివాహము మూలకారణమని చెప్పవచ్చును. బంధుత్వ ఏర్పాటుకు, కుటుంబ సభ్యుల మధ్యనున్న రక్త సంబంధము, వైవాహిక సంబంధము కారణములవుతాయి. బంధుత్వము మూలంగా వ్యక్తులమధ్య గట్టి బంధము ఏర్పడుతుంది. ఒక వ్యక్తికి తనకు జన్మనిచ్చిన దంపతుల ద్వారా కుటుంబములో బంధుత్వము ఏర్పడి, ఆ తర్వాత వివాహం ద్వారా బంధుత్వము విస్తరింపబడుతుంది. రక్త సంబంధము వలన, వివాహం మూలంగా ఏర్పడు చుట్టరికాన్ని బంధుత్వము (kinship) అనవచ్చును.

ప్రతి మానవ సమాజములోను ఒక వ్యక్తికి సజాతీయ బంధువులుంటారు. ఈ సజాతీయ బంధువులందరు ఒకే పూర్వికుడి నుండి పుట్టినట్లు భావించుతారు. ఇటువంటి వారు తమ వంశకర్త పురుషుడని భావించినప్పుడు, పితృవంశ బంధుత్వమని, లేకుంటే తమ వంశకర్త స్త్రీ అని భావించితే, మాతృవంశ బంధుత్వమని చెప్పవచ్చును. ఒక వ్యక్తి వివాహ మాడిన వనిత ద్వారా ప్రాప్తించిన బంధుత్వాన్ని వైవాహిక బంధుత్వమని చెప్పవచ్చును. పుట్టిన ప్రతి వ్యక్తి కుటుంబ సభ్యులతో బాంధవ్యాన్ని పెంచుకొని, పెళ్ళి ద్వారా మరిన్ని కుటుంబాలుతో బంధుత్వము ద్వారా సంబంధాలను పెంపొందించుకుంటాడు. బంధుత్వము ద్వారా కుటుంబాల కలయిక జరిగి, వ్యక్తుల మధ్య తత్సంబంధాలు పెంపొందుతాయి. ఒక సమాజ నిర్మితికి బంధుత్వము కూడా ఒక కారణమని చెప్పుకోవచ్చును. ముర్డాక్ (murdock) అనే మానవ శాస్త్రవేత్త సమాజ నిర్మితికి బంధుత్వము ముఖ్యకారణమని వివరించారు. బంధుత్వ, బాంధవ్యాలు సహ జీవనానికి దోహదపడుతాయి. బంధుత్వమనేది వివాహా బంధాలు సక్రమ ఫందాలో ఏర్పడడానికి దోహదపడుతుంది.

బంధుత్వ విధాలను రెండుగా పేర్కొనవచ్చును. అవి 1) ఏక రక్త బంధుత్వము 2) వైవాహిక బంధుత్వము. ఒకే దంపతులకు పుట్టిన బిడ్డలందరు ఏక రక్తబంధువులవుతారు. వివాహం ద్వారా ఏర్పడిన బంధుత్వము వైవాహిక బంధుత్వము. భార్యా భర్తల మధ్య, ఇరుపక్షాల మధ్య వివాహ మూలంగా బంధుత్వము ఏర్పడుతుంది. బంధుత్వ నిర్మాణము (kinship structure) బంధుత్వ కూర్పుతో సంబంధితమైవున్నది. బంధుత్వ వ్యవస్థ ముఖ్యంగా రక్తసంబంధము, వైవాహిక సంబంధాలతో ముడిపడి వుంది.

ప్రతి సమాజములోను కొన్ని బంధుత్వ సమూహాలుంటాయి. అవి ఏమిటంటే 1) వంశము 2)గోత్రము 3)గోత్రకూటమి 4) ద్విశాఖ. భారతదేశంలో కులప్రాతిపదికన కొన్ని బంధుత్వ సమూహాలుంటాయి. ఒక కులమునకు చెందిన వారందరు ఒక తెలియని పూర్వికుని నుండి కాని, దైవత్వమునుండికాని, ఆవిర్భవించినట్లుగా భావించుతారు. అదేవిధంగా ఒక గోత్రమునకు చెందిన వారందరు ఒక తెలియని పూర్వికుని నుండి ఉద్భవించినట్లు భావించుతారు. ఒకే ఇంటిపేరు కలిగిన వ్యక్తులందరు వారికి తెలిసిన పూర్వికుని నుండి ఉద్భవించినట్లు చెప్పుకుంటారు. అదే విధంగా ఒక కుటుంబములోని వ్యక్తులు ఒక మూలపురుషుడి నుండి వారి పూర్వికులుద్భవించారని, కాని వీరి పుట్టుకను తగిన ఆధారంతో చెప్పకలుగుతారు. కులముకూడా ఒక విధంగా బంధుకూటమితో ఏర్పడిన కూర్పుగా భావించవచ్చును.

9.2 బంధుత్వ సమూహాలు - రకాలు (KIN GROUPS - TYPES)

బంధువర్గమంటే బంధువుల సమూహమని చెప్పవచ్చును. బంధు సమూహాలను రెండు రకాలుగా విభజించవచ్చును. అవి ఏమిటంటే 1) నివాస బంధు సమూహము 2) ఏకవంశానుక్రమ సమూహము.

1) నివాస బంధు సమూహము : నివాస బంధు సమూహములో వున్న వ్యక్తులందరు సాధారణంగా ఒకే ఇంట్లో వుంటారు. ఈ విధంగా బంధువులు కలసి ఒకే గృహములో నివాసముంటే వారందరిని నివాస బంధువర్గమని చెప్పవచ్చును. కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి బంధువులు ప్రక్క ప్రక్క ఇండ్లలో కూడా నివసించవచ్చును. నివాస బంధువర్గములోని వారందరూ ఒకే చోట నివాసముంటూ, ఒకే చోట వంట చేసుకోవడం, తినడం, నిద్రించడము, కలసి పనిచెయ్యడం జరుగుతుంది. వారందరికి ఒకే పొయ్యి వుంటుంది. ఈ బంధువుల మధ్య నున్న సహకారం, వయో భేదాలు, లింగ భేదాలతో ముడిపడి వుంటుంది. నివాస బంధు సమూహములో భార్య భర్తలు, వారి సంతానము వుంటారు. నివాస బంధువర్గ సమూహము కొన్ని విధులను నిర్వర్తించుతుంది. అవి ఏమిటంటే 1) లైంగిక సంతృప్తి కలిగించడం 2) ప్రత్యుత్పత్తి 3) పిల్లల పెంపకము 4) సాంఘీకీకరణము. నివాస బంధు సమూహాన్ని "కుటుంబము' అని పిలువబడుతుంది.

2) ఏక వంశానుక్రమ బంధు సమూహము : వంశానుక్రమ బంధువులను ఏకవంశానుక్రమబంధం సమూహమని చెప్పవచ్చును. వంశానుక్రమ సమూహంలోని వారందరు ఒకే పూర్వికుని వంశానికి చెందిన వారైవుంటారు. ఇటువంటి బంధు సమూహమునకు చెందిన వారందరు ఒకే పూర్వికుని నుండి వారసత్వము వచ్చినట్లు భావించుతారు. ఈ పూర్వికుడు స్త్రీ కాని, పురుషుడు కానీ అయివుండవచ్చును. దీనిని బట్టి వారందరు ఒకే రక్త సంబంధికులని చెప్పుకోవచ్చును. నివాస బంధు వర్గానికి, ఏక బంధు వర్గానికి మధ్యలో కొన్ని తేడాలుంటాయి. ఆ తేడాలను ఈ క్రింది పట్టికలో తెలుపబడింది.

నివాస బంధువులు	ఏక రక్త బంధువులు
1. నివాస బంధువర్గాల ప్రధాన లక్షణం ఏమిటంటే వీటికి కొన్ని నివాస నియమాలుంటాయి.	1. ఏక రక్త బంధుత్వాల ప్రధాన లక్షణం వంశానుక్రమణ.
2. నివాన బంధువులందరు ఒకే చోట కలసి నివసించుతారు.	2. ఏక రక్త బంధువులు ఒకే చోట కలసి నివసించరు.

BRAOU

3.	ఇందులో వైవాహిక బంధువులు, ఏక రక్త బంధువులు కూడ వుంటారు.	3.	ఇందులో ఏక రక్త బంధువులు మాత్రమే వుంటారు.
4.	నివాస బంధువర్గానికి చెందిన దంపతులు వైవాహిక బంధువులు, తల్లి తండ్రులు వారి సంతానం ఏక వంశానుక్రమబంధువులు.	4	ఇటువంటి బంధువర్గములో తల్లితండ్రులు, సంతానం, సోదరులు, సోదరీ మణులు వుంటారు. వీరందరూ కూడా ఏక వంశానుక్రమ బంధువులు.

ఏక బంధు వర్గాలు

వంశానుక్రమ సమూహాలనే ఏక బంధువర్గాలని చెప్పవచ్చును. వీటిలో సభ్యత్వాన్ని వంశానుక్రమణ నియమాలు నిర్ణయిస్తాయి. ప్రతివ్యక్తీ ఒక వంశానుక్రమణకు చెంది వుంటాడు. ఇటువంటి సంబంధాన్ని అనుబంధం అనవచ్చును. ఈ అనుబంధము అటుతల్లి వంశమునుండి కానీ, ఇటు తండ్రి వంశమునుండి కానీ ఏర్పడుతుంది. ఏక రక్త బంధువర్గాలు వివిధ రకాలైన వంశానుక్రమంపై ఆధారపడి వుంటాయి. వంశానుక్రమాన్ని బట్టి ఏర్పడే సమూహాల్ని ఐదు రకాలుగా విభజింపవచ్చును. అవి (1) ఏక వంశానుక్రమ సమూహం (unilineal descent group) 2) వంశానుక్రమ సమూహం (descent group) 3) ద్వంద్వ వంశానుక్రమ సమూహము (Bilineal descent group) 4) మిశ్రమ వంశానుక్రమము (Mixed descent group) 5) ద్విపార్శ్వ వంశానుక్రమము (Bilateral descent group).

ఏక వంశానుక్రమ సమూహానికి చెందిన వారంతా ఒకే వంశకర్త సంతతికి చెందిన వారమని భావిస్తారు. ఆవంశకర్త పురుషుడయితే "పితృవంశానుక్రమం" (Patrilineal) అని, లేక ఆ వంశకర్త స్త్రీ అయితే "మాతృవంశానుక్రమం" (Matrilineal) అని పిలువబడుతుంది. ఈ వంశానుక్రమ సమూహాలు 1) వంశం 2) గోత్రం 3) గోత్రకూటమి 4) ద్విశాఖ అనే నాల్గు ముఖ్యమైనవిగా చెప్పవచ్చును.

ఒక వ్యక్తి, అతని యొక్క సహోదరులు, అతని తండ్రి, అతని తండ్రి యొక్క తండ్రి, ఇదే పురుష వంశక్రమంలో వున్న దూరపు బంధువులూ పితృవంశానుక్రమ సమూహంలో వుంటారు. ఒక వ్యక్తి, అతని సహోదరులు, ఆ వ్యక్తి యొక్క తల్లి సహోదరులు, అమ్మమ్మ, ఆమె సహోదరులు, ఇదే స్త్రీ వంశక్రమంలోని దూరపు బంధువులు, మాతృవంశానుక్రమ సమూహంలో ఉంటారు. ముర్డాక్ పరిశీలించిన 345 సమాజాలలో 238 సమాజాలు పితృ వంశ క్రమాన్ని 77 సామాజాలు మాతృవంశక్రమాన్నీ అనుసరిస్తున్నాయి. మిగిలిన 30 సమాజాలు ఇతరమైన వంశ క్రమాల్ని అనుసరిస్తాయి.

ఏక వంశానుక్రమ సమూహలలో ఒక్కొక్క తరానికి చెందిన వారందరూ ఒక్కొక్క వంశకర్త నుండి ఆవిర్భవించినట్లు భావిస్తారు. ఒక తరం వారు తమ వంశకర్త తండ్రి అని, ఆ తరువాత తరం వారు తమ వంశకర్త తల్లీ అని భావిస్తారు. తమ వంశకర్తను నిర్ణయించుకొనే స్వేచ్ఛ ప్రతి తరం వారికి వుంటుంది. ఉదాహరణకు, సమోయన్ తెగలో తర వంశానుక్రమ సాంప్రదాయము వున్నది. కొన్ని సమాజాలలో ద్వంద్వ వంశానుక్రమ సమూహాలున్నాయి. ఇటువంటి వంశానుక్రమ సమూహాల్లోని వ్యక్తులు అటు తండ్రి యొక్క వంశ క్రమం నుండి, ఇటు తల్లి వంశ క్రమం నుండి కూడా తాము ఉద్భవించామని భావిస్తారు. ఈ విధమైన పద్ధతిలో, పితృవంశాను క్రమనియమాల్ని, మాతృవంశానుక్రమ నియమాల్నీ కూడా అనుసరించడం సహజం. ఉదాహరణకు, నైజీరియాలోని కొన్ని సమూహాల్లో, మనదేశంలో అస్సాంలోని దిమ్సా సమూహంలో, ఆస్ట్రేలియాలో కొన్ని సమూహాల్లో, ద్వంద్వ వంశానుక్రమ పద్ధతిని ఆచరించుచున్నారు. కాని ఇటువంటి వంశానుక్రమాన్ని పాటించే సమూహాలు చాలా అరుదుగా వుంటాయి.

మరికొన్ని సమాజాల్లో మిశ్ర వంశానుక్రమపద్ధతి వున్నట్లు కొంతమంది మానవ శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ పద్ధతిని అనుసరించే సమూహాలు చాలా రకాలుగా వుంటాయి. కొన్ని సమూహాలలోని పురుష సంతానం (కుమారులు) తమ తండ్రి బంధువర్గానికి, స్త్రీ సంతానం (కుమార్తెలు) తమ తల్లి బంధు వర్గానికి చెందిన వారుగా భావించుతారు. మరికొన్ని సమూహాల్లో సంతానము యొక్క సంఖ్యను బట్టి వంశానుక్రమం నిర్ణయింపబడుతుంది. సంతానము బేసి సంఖ్యలో వుంటే తమ తల్లి బంధు వర్గానికి, సరిసంఖ్యలో వుంటే తమ తండ్రి బంధువర్గానికి చెందుతారు.

BRAOU

ద్విపార్శ్వ వంశానుక్రమంలో ఒక వ్యక్తి, తల్లివైపు, తండ్రి వైపు ముఖ్యమైన రక్త బంధువుల సమూహానికి, చెందినట్లు భావించడం జరుగుతుంది. దీనిద్వారా కండైడ్ అనే రక్త సమూహము ఏర్పడుతుంది. పైన తెలిపిన వంశానుక్రమ పద్ధతుల్లో, ఏక వంశానుక్రమ పద్ధతే ఎక్కువ సమజాల్లో ఆచరణలో వుంది. మిగిలిన పద్ధతులు, కొన్ని సమాజాల్లో మాత్రమే వున్నాయి. అన్ని సమాజాల్లో కొన్ని రక్త బంధు సమూహాలుంటాయి. అవి 1) వంశము 2) గోత్రము 3) గోత్ర కూటమి 4) ద్విశాఖ.

9.3 వంశము

ఏక వంశానుక్రమాన్ని పాటించే బంధువుల సమూహములో చిన్నది వంశమని చెప్పవచ్చును. వంశములోని బంధువులందరు తాము ఒకే వంశకర్తకుగల యధార్థ రక్త సంబంధికులమని చెప్పడమేకాక, తగిన ఆధారాలు కూడా చూపగలరు. తామంతా ఒకే వంశజుని యొక్క సంతతివారని భావిస్తే, అటువంటి సమూహాన్ని వంశం అని నిర్వచించవచ్చును.

వంశాలను మూడు రకాలుగా విభజించవచ్చును. ఈ విభజన వంశక్రమములో వున్న తేడాలను బట్టి 1) పితృవంశము 2) మాతృవంశము 3) తరవంశముగా పేర్కొనవచ్చును. వంశకర్త పురుషుడని భావించితే దానిని పితృవంశమని, వంశకర్త స్త్రీ యని భావించితే దానిని మాతృవంశమని, ఒక్కొక్క తరానికి చెందిన వారు తాము ఒక్కొక్క వంశకర్త సంతతివారమని భావిస్తే తరవంశమని చెప్పవచ్చును.

ఎక్కువ మానవ సమాజాల్లో పితృవంశాల సంఖ్య అధికంగా వున్నట్లు ఆధారాలున్నాయి. ఉదాహరణకు అమెజోనియాలలోని ఏటోటో రెడిండియన్లలో, దక్షిణ పెనుంజ్యులాలోనూ, బ్రెజిల్‌లో వుండే యనోమామోరెడిండియన్లలోను, సైబీరియాలోని గిరియాక్‌లలోను, ఆఫ్రికాలోను, న్యూయార్క్ లోనూ, చైనా, భారతదేశంలోనూ, పితృవంశాలు ఎక్కువగా వున్నాయి. మాతృవంశ పద్ధతి అనుసరించే సమాజాలు చాలా తక్కువగా వున్నట్లు మానవ శాస్త్రవేత్తల అధ్యయనాల ద్వారా తెలుస్తుంది. ఇటువంటి వంశక్రమం, శ్రీలంకలోని వెడ్డా తెగలోను, ఉత్తర కెనాడాలోని కర్ట్ చిన్ తెగలోను, మనదేశంలోని కేరళ రాష్ట్రానికి చెందిన నాయరు కులములోను, ఖాశి, గారో తెగలలోను వుంది. తరవంశపద్ధతిని, పొలినీషియాలోని సామొయెస్ తెగ, మైక్రోనిషియాలోని న్యూకురస్ తెగ, మరియు కొన్ని తెగలు, టిబెట్‌లోను, జపాన్‌లోను అనుసరిస్తున్నారు.

BRAOU

వంశ లక్షణాలు

1. ఒక వంశానికి చెందిన వారికందరికి కలిపి ఒక ఇంటిపేరు వుంటుంది. ఆ వంశానికి చెందిన వారందరిని ఆ పేరుతో పిలుస్తారు. కొన్ని వంశాల మధ్య అన్నదమ్ముల వరుస, మరికొన్ని వంశాల మధ్య బావమరదుల వరుస వుంటుంది.

2. ప్రతీవంశం బహిర్వివాహ (exogamy) సమూహం. ఒక ఇంటి పేరున్న వారందరూ ఏక రక్త బంధువులు కాబట్టి, వివాహ సంబంధాలు బావ మరదుల వరుస వున్న వంశాల మధ్య వుంటుంది.

3. ప్రతి వంశానికి సమిష్టి వంశాచారాలుంటాయి. వంశానికి చెందిన వారందరూ అతీత శక్తుల్ని ఆరాధిస్తూ వుంటారు. వంశానికొక ప్రత్యేక దేవత లేక దేవుడు, పురోహితుడు, ప్రత్యేక మతాచారాలు వుంటాయి. ప్రతి వంశమువారు, వారి యొక్క వంశకర్తలను, చనిపోయిన పెద్దలను ఆరాధించుతారు.

4. కొన్ని సమాజాల్లో, వంశానికి సమిష్టి ఆస్తి వుంటుంది. ఈ విధంగా సమిష్టి ఆస్తిని కలిగి వుండడం, దానిని సంక్రమింప చేసుకోవడం, దానిని సరైన పద్ధతిలో ఉపయోగించుకోవడం అనే విషయాలలో వంశం వ్యవస్థాపగతమైన సంస్థగా పనిచేస్తుంది. కాని చాలా సమజాల్లో వంశములోని కుటుంబాలే ఆస్తిని కలిగి వుంటాయి. మరికొన్ని సమాజాల్లో వంశానికి ఎటువంటి స్థిరాస్తులు వుండవు.

5. వంశానికి చెందినవారు కొన్ని పనుల్లో సమిష్టిగా వ్యవహరించుతారు. చాలా పనులు సమిష్టిగా

నిర్వర్తించుకొంటారు. కొన్ని ఆర్థికపరమైన పనుల్లో, సాంఘికపరమైన కర్మకాండలలో వంశ సభ్యుల మధ్య సహకారము, సంఘటిత భావం వుంటుంది.

6. వంశము ఒక సామాజిక నియంత్రణ యంత్రముగా పనిచేస్తుంది. వంశ సభ్యులందరిని క్రమశిక్షణలో వుంచుతుంది. సభ్యులెవరైనా ఆచారాలను, సాంప్రదాయాలను, చట్టాల్ని ఉల్లంఘించితే వారిని వంశం శిక్షించుతుంది. ఈ విధంగా వంశస్తుల ప్రవర్తనను క్రమబద్ధం చేస్తుంది.

7. వంశములోని వ్యక్తుల మధ్య అన్యోన్య సహకారం వుంటుంది. తమ వంశ సభ్యులు ఎదుర్కొనే వివిధ సంఘటనలలో వారికి తోడు, నీడగా వుంటారు. వంశములోని సభ్యులెవరైనా కొన్ని ఇబ్బందుల్లో వున్నప్పుడు, మిగిలినవారు వారిని ఆదుకొని, కష్టాలను గట్టెక్కించడానికి చేయూతనిస్తారు.

8. కొన్ని సమాజాల్లో వంశం సైనిక కూటమిగా పనిచేస్తుంది. ఒక గోత్రంలోని వంశాల మధ్య వ్యతిరేకతా భావాలు ఏర్పడడం, శతృత్వంతో ఒక వంశము వారు, ఇంకొక వంశము వారి మీద దాడి చేయటం వంటివి, అప్పుడప్పుడు సంభవించుతాయి. అటువంటప్పుడు ఒక వంశములోని వారందరు సమిష్టిగా, ఇంకొక వంశము వారితో పోరాడుతారు. ఉదాహరణకు కెన్యాలోని గుస్సీ, మధ్య నైజీరియాలోని టిప్, ఆఫ్రికా లోని న్యూయర్ మొదలైన సమాజాలలోని వంశాలు సైనిక కూటమిగా పనిచేస్తూ వుంటాయి. ఒక వంశం ఇంకొక వంశము మీద ప్రతీకారం తీర్చు కోవడమనేది కొన్ని సందర్భాలలో తరతరాలుగా వ్యాపిస్తుంది.

పై వివరణ ఆధారంగా వంశము యొక్క లక్షణాలను క్లుప్తంగా కొన్నింటిని పరిగణలోకి తీసుకోవచ్చును. అవి ఏమిటంటే, సభ్యత్వం, పేరు, బహిర్వివాహము, సమిష్టి ఆస్తి, కొన్ని మతపరమైన ఆచారాలు, నియంత్రణ, సభ్యుల మధ్య సంఘటిత భావము, సహకారం, ఆపద సమయాల్లో సభ్యులను ఆదుకోవడం, సభ్యుల మధ్యన వుండే సంబంధాల్ని క్రమబద్ధం చేయడమనే లక్షణాలను పేర్కొనవచ్చును.

9.4 గోత్రము

గోత్రములోని వ్యక్తులందరు తాము ఒక పూర్వికుని సంతతి వారమని భావిస్తూ, అటువంటి పూర్వికునిని తమకు గల సంబంధాన్ని ధృవపరచలేని ఏక వంశానుక్రమ సమూహం ఈ పేరుతో వ్యవహరించబడుతుంది. గోత్రమనేది ఒక ఏక వంశానుక్రమ సమూహము. ఈ వంశానుక్రమ సమూహానికి, ఒక పూర్వికుడు, పితృదేవుడుగా వ్యవహరించబడుతాడు. గోత్రములోని సభ్యులు తమ పితృదేవుని గాని, పితృ దేవతగాని, పురాణ పురుషునిగా రూపొందించుకొంటారు. గోత్రములోని సభ్యులు తామందరికి ఒక వంశక్రమం వుందని అంగీకరిస్తారు. కాని వారు వారి వంశ క్రమాన్ని ఋజువు చేయలేరు. గోత్రమనేది ఒక ఊహాపరమైన వంశక్రమం. ఒక గోత్రంలో అనేకమైన ఇంటిపేర్లు కల వంశాలుంటాయి.

ఒక గోత్రంలోని పితృదేవుడుకాని, దేవతకాని మనిషే కానవసరం లేదు. అటువంటివి జంతువుగాని, చెట్టుకాని, జీవం లేని పదార్థం కానీ అయివుండవచ్చును. ఇటువంటి వాటిని కూడా పితృదేవత సంతానమని చెప్పడమేకాకుండా, ఆవిధంగా చెప్పుకోనే హక్కును కూడా కలిగివుంటారు. గోత్రానికి, వంశానికి మధ్య కొన్ని ముఖ్యమైన తేడాలుంటాయి. అవి ఏమిటంటే గోత్రము పెద్ద సమూహము, వంశము చిన్న సముహము. వంశానికి ఋజువు చేయగల వంశక్రమం వుంటుంది. కాని గోత్రానికి అంగీకరించే వంశక్రమం వుండదు. వంశములోని సభ్యులు ఒక తెలిసిన వ్యక్తి నుండి, ఆవిర్భవించినట్లు భావించుతారు. కాని గోత్రములోని సభ్యులు వారికి తెలియనటువంటి వారి నుండి సంక్రమణ ప్రాప్తించినట్లు భావించుతారు. వంశం అనేది గోత్రంలో ఒక భాగము రెండుకానీ, అంతకన్నా ఎక్కువగాని వున్న వంశ సమూహాలను కలిగివున్నటు వంటిది గోత్రంగా వ్యవహరించబడుతుంది. కొన్ని సమాజాలలో వంశాలతో సంబంధము లేకుండానే గోత్రాలు ఏర్పడుతాయి. మరికొన్ని సమాజాలలో గోత్రాలతో సంబంధం లేని వంశాలు ఏర్పడుతూ వుంటాయి. ఇంకొన్ని సమాజాల్లో వంశాలు విభజింపబడిన గోత్రాలు కూడా వుంటాయి.

BRAOU

గోత్రాల రకాలు

ఏక వంశానుక్రమాన్ని ఆధారంగా తీసుకొని గోత్రాల్ని రెండుగా పరిగణించవచ్చును. ఒకటి పితృవంశగోత్రాలు, రెండవది మాతృవంశ గోత్రాలు. తమ గోత్రము యొక్క పితృదేవత పురుషుడని భావించితే దానిని పితృవంశ గోత్రమని, తమ గోత్రం మూలకర్త స్త్రీ అని భావించితే అటువంటి గోత్రాన్ని స్త్రీ వంశగోత్రమని పిలుస్తారు. గోత్రాలు ఉనికి అన్ని సమాజాల్లోను వుందని మానవ శాస్త్రవేత్తలు వక్కాణించారు. సాధారణంగా పితృవంశీయ గోత్రాల సంఖ్య, మాతృవంశీయ గోత్రాల సంఖ్య కంటే ఎక్కువగా వున్నట్లు తెలిపారు. సూడాన్‌లోని 'న్యూయెర్' సమాజంలోను, అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని చిప్పీవా రెడిండియన్ల సమాజంలోను, దక్షిణాఫ్రికాలోని స్వాజీస్ సమాజంలోను, భారతదేశంలోని ఎక్కువ జాతుల్లో, తెగల్లో, చైనా దేశంలోను పితృవంశ గోత్రాలు ఎక్కువ సంఖ్యలో వున్నాయి. మాతృవంశ గోత్రాలు, అమెరికా, సంయుక్త రాష్ట్రాలలోని, నవాహో, హోపి, జుని, చరోకి, రెడిండియన్ సమాజాలలోను, బ్రిటిషు కొలంబియాలోని క్వాక్యుటల్, హయిదా, ట్లిన్‌జట్ సమాజాల్లోను ట్రోబ్రియాండ్ ద్వీపవాసులలోను, మనదేశంలోని మలబారు ప్రాంతములోని నాయర్ జాతిలోను, ఖాశి, గారోతెగల్లోను, మాతృవంశ గోత్రాలున్నట్లు మానవ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

గోత్రము లక్షణాలు

1. ప్రతి గోత్రానికి ఒక పేరు వుంటుంది. పేరును బట్టి గోత్రాన్ని గుర్తించగలము. కొన్ని గోత్రాలకు జంతువుల పేర్లయిన ఆవు, గేదే, ఎలుగుబంటి, పులి, సింహము, నక్క, గ్రెద్ద, కాకి వంటివి వుంటాయి, మరికొన్ని గోత్రాలకు వృక్షాలైన, మర్రి, మామిడి, నేరేడు, జామ, తాటి మొదలగు పేర్లు, పరిసరాలలోని చలించని వస్తువుల పేర్లు మరికొన్ని గోత్రాలకుంటాయి.

2. గోత్రమనేది బహిర్వివాహ సమూహం. గోత్రంలో వుండే వారికి సోదరత్వ సంబంధముంటుంది. అన్నదమ్ములు, అక్క, చెల్లెళ్ళ బంధము వల్ల వారి మధ్య వివాహ సంబంధ మేర్పడదు. ఇతర గోత్రానికి చెందిన వారిని వివాహమాడాలి. గోత్ర వ్యవస్థ వున్న సమాజాల్లో వరుడు, వధువు వేర్వేరు గోత్రాలకు చెందిన వారై వుండాలి.

3. ప్రతి గోత్రానికి ప్రత్యేక దేవతలు, ఆచారాలుంటాయి. ప్రతి గోత్రానికి పితృదేవతలు, ప్రకృతి అతీత శక్తులుంటాయి. మత ఆచారాల్ని అనుసరించడములో గోత్ర సభ్యుల మధ్య పరస్పర సహకారముంటుంది. గోత్రానికి సంబంధించిన పురాణ గాధలుంటాయి. ఇటువంటి పురాణ గాధల ఆధారంగా గోత్రం పుట్టుకను సంబంధించిన దేవాలయాలు, పవిత్ర స్థలాలు, వస్తువులుంటాయి. చైనా దేశంలో ప్రతి గోత్రానికి, వారి దేవతలను ఆరాధించే ప్రార్థనా స్థలాలు, గోత్ర దేవత స్మృతి చిహ్నాలు వుంటాయి. మన భారతదేశ సమాజంలోని మరియు గోండు తెగలో, ప్రతి గోత్రానికి కొన్ని ఆధ్యాత్మిక స్థలాలుంటాయి. ప్రతి గోత్రము వైయుక్తిక చిహ్నము (Totem) ను కలిగి వుంటుంది. కొన్ని సమాజాల్లో గోత్ర పూర్వికులు, చెట్టుకానీ, జంతువుకానీ అయివుండవచ్చును. అటువంటి వైయుక్తిక చిహ్నమును 'పితృదేవతగా' పరిగణించుతారు. ఒక గోత్రానికి వైయుక్తిక చిహ్నముగా వున్న (Totem) చెట్టును నరకడంగాని, అచెట్లు ఫలపత్రాలను తినడం గాని వుండదు. అదే ఒక గోత్రము వైయుక్తిక చిహ్నంగావున్న జంతువుని, చంపడంగాని, దాని మాంసము భక్షించడము గాని వుండదు. ఇటువంటి ఆచారములు గోత్రము సభ్యులకు నిషేధములు. ప్రతి గోత్రం సభ్యులు తమ వైయుక్తిక చిహ్నానికి నిర్ణీత కాలంలో పూజలు చేసి ఆరాధించుతారు.

4. గోత్రములు సమిష్టి సమూహాలుగా వ్యవహరించబడుతాయి. మనదేశంలో, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వున్న మురియగోండు తెగలోని ఒక్కొక్క గోత్రంకు సంబంధించిన పవిత్ర అవశేషాల్ని పవిత్ర స్థలాన్ని, దేవాలయాల్ని సమిష్టిగా కలిగి వుంటారు. హయిదా తెగ వారిలో ప్రతి గోత్రానికి వ్యక్తిగతమైన పేర్లు, పాటలూ, శిరస్త్రాణాలు, సమిష్టి ఆస్తిగా వుంటాయి. వొజియా, ఇఫాలుక్, ఫిజ్లి తెగలలో ప్రతి గోత్రానికి, కొంత విలువైన భూమి సమిష్టి ఆస్తిగా వుంటుంది. ఆస్తిని తర, తరాలకు సంక్రమింప చేయడంలో తగిన అదుపు చేయడం, ఆస్తి పంపకాన్ని క్రమబద్ధం చేయడం కూడా గోత్రానికున్న లక్షణాలుగా పేర్కొనవచ్చును.

BRAOU

5. గోత్రానికి సమిష్టి కృషియనే లక్షణము కూడా వుంటుంది. చాలా సందర్భాల్లో గోత్ర సభ్యులందరూ సమిష్టిగా కొన్ని పనులను చేబట్టుతారు. అటువంటి సమిష్టి కృషి, వివాహము, అంత్యక్రియలు, మత తరంగాలు, పితృదేవతల ఆరాధన సందర్భాల్లో, గోత్ర సభ్యుల మధ్య వుండడము చాలా సహజము. ఇటువంటి సందర్భాల్లో వారందరు ఒక చోట చేరి కృషి చేయడం ద్వారా సంఘటితపడతారు. గోత్ర సభ్యుల మధ్య ఆర్థిక సహకారం, విందులూ, వినోదాల్లో కలసి పాల్గొనడం వంటివి వుంటాయి. అప్పుడప్పుడు వారి గోత్ర ఆవిర్భణ పురాణగాథలను వినడం, పునరావృతం చేసుకోవడం వలన వీరందరు తాము ఇతర సమూహాలను భిన్నమైన విశిష్టతను కలిగి వున్నవారుగా భావించుతారు.

6. గోత్ర సమూహానికి ఒక అధికార మండలి వ్యవస్థ వుంటుంది. గోత్ర కార్య నిర్వహణాధికారము ఈ వ్యవస్థ కుంటుంది. గోత్ర సభ్యుల ప్రవర్తన నియమావళికి ఈ మండలి తోడ్పడుతుంది. గోత్ర చట్టాలను అతిక్రమించే వారిని శిక్షించే హక్కు ఈ మండలి కుంటుంది. కొన్ని సమజాల్లోని గోత్రాలు, గోత్ర శ్రేణులుగా (Ranks) ఏర్పడుతాయి. వీటిలో వున్నతశ్రేణిలో వున్న గోత్రానికి సంబధించిన వ్యక్తులకు రాచరిక అధికారం వుంటుంది. ఈ రాచరికం వంశపారపర్యంగా సంక్రమిస్తుంది. ఉదాహరణకు ట్రోబ్రియండ్ ద్వీపవాసులను (Trobriand Islanders) పేర్కొనవచ్చును. అజ్‌టెక్ అనే సమాజంలో వివిధ గోత్రాలకూ, గోత్ర పెద్దలుంటారు. ఆగోత్ర పెద్దలందరు కలసి అధికార పరిషత్తుగా ఏర్పడుతారు. ఈ పరిషత్తుకి, రాజకీయపరమైన , యుద్ధాలు, శాంతి భద్రతలు, వివిధ గోత్రాల మధ్య తగాదాలను పరిష్కరించు విషయాల్లో నిర్ణయాలు తీసుకొనే హక్కులుంటాయి.

7. ఒకరి మధ్య ఒకరికి తత్సంబంధము, సహకారము, అతిధి మర్యాదలనే లక్షణాలు కూడా గోత్రానికి వుంటుంది. ఉదాహరణలకు ఇఫాలుక్, అషంతి అనే సమాజాల్లో బయటి నుండి ఎవరైనా కొత్త వారు వచ్చి ఒక గోత్ర సభ్యులను కలుసుకొంటే ఆ గోత్ర సభ్యులు వారికి చక్కటి అతిధి మర్యాదలు చేస్తారు. చైనా లోని ప్రతి గోత్రం వారు తమ గోత్రంలో ఎవరైనా పేదవారుంటే వారికి ఆర్థిక సహాయాన్ని చేసి, అన్ని విధాల వారిని ఆదుకొంటారు.

8. గోత్రం కొన్ని శాసనపరమైన విధులను నిర్వర్తించుతుంది. చట్టవిరుద్ధంగా సభ్యులెవరైనా వ్యవహరించితే దానికి గోత్రం పూర్తి బాధ్యత వహిస్తుంది. తన సభ్యుల ప్రవర్తనను చక్కదిద్దడంలో గోత్రానికి పూర్త బాధ్యత వుంది.

9. గోత్రం ఒక సైనిక సమూహంగా కూడా పనిచేస్తుంది. గోత్ర సభ్యులందరు సోదర, సోదరీమణుల బంధుత్వముతో ముడి పడి వుండడము వలన కష్ట, సుఖాలను అందరు పాలుపంచుకొంటారు. వారందరిలో ఒకే రక్తం ప్రవహిస్తుందనే భావన వుండడమువలన ఒకరినొకరు కష్టాల్లో ఆదుకొంటారు. ఒక గోత్రంలోని వ్యక్తికి, వేరొక గోత్రం వారు హతమార్చితే , గోత్ర సభ్యులందరు ఎదుటి గోత్రం వారిపై పోరాటానికి సిద్ధపడతారు. ప్రతీకారం తీరేవరకూ రక్తపాతం చిందించే యుద్ధాలు గోత్రాల మధ్య జరుగుతూనే వుంటాయి. ఇటువంటివి మన దేశంలోని ఆంధ్రరాష్ట్రంలో, రాయలసీమ ప్రాంతాలైన కడప, కర్నూలు జిల్లాలో అతి సాధారణమైనవిగా చెప్పుకోవచ్చు.

పై తెలిపిన లక్షణాలు కలిగి వుండడము మూలంగా ఒక గోత్రములోని సభ్యులు, వారి జీవితాలను క్రమబద్ధీకరణ చేసుకోవడమే కాకుండా, తమ మధ్య సత్సంబంధాలను పెంపొందించుకోగలుగుతున్నారు.

9.5 గోత్ర కూటమి (PHRATRY)

నిర్వచనం : రెండు కానీ, అంతకన్నా ఎక్కువగానీ గోత్రాల్ని కలిగివున్న ఏక వంశానుక్రమ సమూహాన్ని గోత్రకూటమి అనవచ్చును. ఒక గోత్రానికి సంబంధించినవారు, గోత్ర కూటమిలో వుంటే ఇతర గోత్రాల వారితో సన్నిహిత సంబంధాలు కలిగివుంటారు. గోత్ర కూటమి కలిగి వున్న సమాజాలు చాలా అరుదుగా వుంటాయి. గోత్ర కూటమి వున్న సమాజములు ఆంధ్రప్రదేశ్‌లోని రాజగోండులు, నాగాలాండులోని అనోనాగాలు, అస్సాంలోని రబ్బాలు,

BRAOU

మధ్యప్రదేశ్‌లోని మురియగోండులు, హోపీ, నవాహో, రెడిండియన్లలో వ్యాపించి వున్నట్లు మానవ శాస్త్రవేత్తలు, ఉద్ఘాటించారు.

గోత్ర కూటమి రకాలు రెండు. ఒకటి పితృవంశీయ గోత్ర కూటమి, రెండవది మాతృవంశీయ గోత్ర కూటమి. అవో నాగా, రెబ్బా, రాజగోండు, మురియాగోండు, గోండు సమాజాల్లో పితృవంశ గోత్రాలుండగా, లవాహో, రెడిండియన్, హోపి సమాజాల్లో మాతృవంశీయ గోత్ర కూటమిలున్నాయి. పితృ వంశీయ సమాజాలైన రెబ్బాలో రెండు, మురియ గోండులలో ఐదు, రాజగోండులలో నాలుగు, గోత్ర కూటమిలున్నాయి. మాతృవంశీయ సమాజాలైన హోపీ, రెడిండియన్లలో ఆరు గోత్ర కూటమిలున్నాయి.

గోత్ర కూటమి యొక్క లక్షణాలు

1. కొన్ని గోత్ర కూటాలకు పేర్లు వుంటాయి. మరికొన్ని గోత్రాలకు పేర్లు వుండవు. ఉదాహరణకు, హోపీ గోత్ర కూటాలకు పేర్లుండవు. క్రోరెడిండియన్ల గోత్ర కూటమిలకు పేర్లుంటాయి. మనరాష్ట్రంలో వున్న రాజగోండులలోని నాలుగు గోత్ర కూటాలను, ఎర్‌వెన్‌సగా, సర్వెన్‌సగా, సేలెన్‌సగా, సల్వేన్‌సగా అనే పేర్లతో పిలుస్తారు.

2. కొన్ని సమాజాలలో గోత్ర కూటమికి సంబంధించిన వారు బహిర్వివాహాన్ని పాటించుతారు. మరికొన్ని గోత్ర కూటమిలలో బహిర్వివాహాన్ని పాటించరు. మరియు గోండులలోని గోత్ర కూటమిలలో బహిర్వివాహాన్ని పాటిస్తారు. క్రోరెండిండియన్లలో వున్న ఆరు గోత్ర కూటాలలో, నాల్గు గోత్ర కూటాలు బహిర్వివాహ పద్ధతిని పాటించవు. హోపిరెడిండియన్ల సమాజంలో గోత్ర కూటమిలో వుండే వివిధ గోత్రాల వారి మధ్యన వివాహ సంబంధాలుండవు.

3. గోత్రకూటమికి ఒకే రకమైన మతాచారాలు ఉండవచ్చును. హోపి సమాజంలోని గోత్రకూటాలలో, ఒక్కొక్క గోత్ర కూటమిలో వున్న సభ్యులందరు సమిష్టి మతాచారాన్ని కలిగి వుంటారు.

4. కొన్ని సమాజాల్లోని గోత్ర కూటమి ప్రముఖమైన రాజకీయ వ్యవస్థగా పనిచేస్తుంది. అజటెక్స్ సమూహంలోని రాజ్య నిర్మాణమునకు గోత్ర కూటమి దోహదపడుతుంది.

5. కొన్ని సమాజాల్లోని గోత్ర కూటమికి వైయుక్తిక చిహ్న ముంటుంది. గోత్ర కూటమికి ఒక రకం చెట్టు టోటమ్ అయితే ఆ చెట్టును చాలా పవిత్రంగా భావిస్తారు. అదేవిధంగా ఒక గోత్ర కూటమికి ఏదైనా జంతువు పేరుంటే, ఆ జంతువుని చంపడంగాని, దాని మాంసం తినడంగాని వుండదు.

6. కొన్ని సమాజాల్లోని గోత్రకూటమిలో వున్న గోత్రాల సభ్యులందరికి సమిష్టి ఆస్తి వుంటుంది. ఆ సమిష్టి ఆస్తి ఫల సాయములో అందరికి సమాన హక్కు వుంటుంది.

7. గోత్ర కూటమిలో ఒక సంఘటిత సమూహం. గోత్ర కూటమిలో వుండే వివిధ గోత్రాలకు చెందిన వారు తమ, తమ గోత్రాల్ని ఒక విశిష్ట సమూహంగా పరిగణిస్తారు.

9.6 ద్విశాఖ (MOIETY)

రెండు బహిర్వివాహ శాఖలు కలిగిన సమాజంలోని బంధు సమూహాన్ని ద్విశాఖ అని చెప్పవచ్చును. ఒక సమాజం రెండు సమూహాలుగా విభజింపబడినప్పుడు, ఆ సమాజంలోని ప్రతి వ్యక్తి ఈ రెండింటిలో ఏదో ఒక దానిలో తప్పక సభ్యుడై వుంటాడు. ఇటువంటి విభజనవల్ల సమాజం రెండు భాగాలుగా అంటే ద్విశాఖలుగా ఏర్పడుతుంది. గోత్ర కూటమిలకన్నా, ద్విశాఖల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువగా వుంటుందని మానవ శాస్త్ర వేత్తలు తెలిపారు. ఉదాహరణకు బ్రిటిష్ కొలంబియాలోని ట్లన్‌గిట్ రెడిండియన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని విన్నె బాగో రెడిండియన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని విన్నె బాగోరెడిండియన్, ఆస్ట్రేలియాలోని మురింగిన్ మొదలగు సమాజాలలోను, భారతదేశంలోని అవోనాగా, అంగామీ నాగా, రెమానాగా, గోండ్లు, ఆదిలాబాదు జిల్లాలోని అన్‌ధ్,

BRAOU

తమిళనాడు లోని నీలగిరి కొండలలో నివసిస్తున్న తోడా మొదలగు తెగలలో ద్విశాఖలున్నట్లు మానవ శాస్త్రవేత్తల అధ్యయనాల ద్వారా తెలుస్తుంది.

ద్విశాఖలోని రకాలు

ద్విశాఖను కూడా (1) పితృవంశీయ ద్విశాఖ (2) మాతృవంశీయ ద్విశాఖ అనే రెండు రకాలుగా విభజించవచ్చును. గోండు, నాగా, అన్‌ఖ్ మొదలగు తెగలలో పితృవంశీయ ద్విశాఖ రెడిండియన్, ముర్రిగిన్ సమాజాలలో మాతృవంశీయ ద్విశాఖ వున్నాయి.

ద్విశాఖకున్న లక్షణాలు

1) కొన్ని సమాజాల్లో వున్న ద్విశాఖకు పేరు వున్నది; మరికొన్ని సమాజాల్లో వున్న ద్విశాఖకు పేరులేదు. ఉదాహరణకు తోడా తెగలో వున్న రెండు ద్విశాఖలలో, ఒకదానికి తార్తరల్, మరొక దానికి తైవాళీయాళ్ అనే పేర్లున్నాయి. ఒరిస్సా రాష్ట్రంలో వున్న బోండాస్ ఆదిమ జాతిలో నిద్విశాఖలలో ఒకదానిని బస్తల్ (త్రాచుపాము) అనీ, రెండవదానికి కిల్లో (పెద్దపులి) అని పిలుస్తారు. కాని ఆస్ట్రేలియాలో వుండే సమాజాలలోని ద్విశాఖలకు ఎటువంటి పేర్లు వుండవు.

2) ద్విశాఖలకు సంబంధించిన వ్యక్తులు బహిర్వివాహపద్ధతిని అనుసరిస్తారు. కాని అంతర్వివాహ పద్ధతిని అనుసరించే ద్విశాఖలు చాలా అరుదుగా వుంటాయి. ట్లింగిట్, ముర్రిగిన్ మొదలైన సమాజాలలో బహిర్వివావహ పద్ధతిని అనుసరిస్తారు. కానీ సేనేకా అనే రెడిండియన్ సమాజంలో కొంత కాలానికి పూర్వము బహిర్వివాహ పద్ధతినే అనుసరించేవారు. అయితే ఇటీవల కాలంలో ఆ సమాజంలో వివాహ పద్ధతులపై అదుపు కోల్పోవడం జరిగింది. దానివలన ఇక్కడ ద్విశాఖలలోనే అంతర్వివాహాలు జరుగుతున్నాయి. తోడా సమాజంలోని ద్విశాఖలలో మొదటి నుంచీ అంతర్వివాహ పద్ధతినే అనుసరించడం జరుగుతోంది.

3) ద్విశాఖలకు వైయుక్తిక చిహ్నం వుండవచ్చును, లేకపోయినా పోవచ్చును. ఒరిస్సాలోవున్న బోన్‌డా తెగ వారు త్రాచుపామును చంపరు. ఎందుకంటే వారు దానిని తమ సోదరుడుగా భావించుతారు. కిల్లో సమూహానికి పెద్ద పులి వైయుక్తిక చిహ్నం కావడం వల్ల ఆ సమాజ సభ్యులు పెద్ద పులిని చంపరు. అంటే బోన్‌డా తెగవారు తమ వంశకర్త త్రాచుపాము అనీ, కిల్లో సమూహం వారు తమ వంశకర్త పెద్దపులి అని భావిస్తారు.

4) ద్విశాఖ అనేది ద్వివిధ వ్యవస్థాపనను కలిగి వుంటుంది. అంటే ద్విశాఖలున్న ఏ సమాజంలోనైనా వాటి సంఖ్య రెండు మాత్రమే. రెండు శాఖలున్న సమాజాలలో బంధుత్వ సంబంధాల్ని సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక సమాజంలో బహిర్వివాహాన్ని పాటించే మాతృ క్రమానుగత ద్విశాఖలున్నాయనుకొందాం. ఆ రెండు ద్విశాఖలలో ఒకదాని పేరు కుందేలు, రెండవదాని పేరు కాకి అనుకుందాం. కుందేలు ద్విశాఖ లోని ఒక వ్యక్తి యొక్క సహోదరులందరూ కుందేలు వైయుక్తిక చిహ్నమునకు చెందినవారు. ఎందుకంటే వారందరు మాతృవంశీయ ద్విశాఖకు చెందివున్నారు. అయితే ఆ సమాజంలో బహిర్వివాహ ఆచారం వుంది. అంటే ఒక ద్విశాఖవారు అదే ద్విశాఖకు చెందినవారిని వివవాహమాడ కూడదు. అంటే రెండవ ద్విశాఖకు చెందిన వారిని వివాహం చేసుకొంటారు. తల్లి కుందేలు శాఖకు చెందినప్పుడు, తండ్రి కాకి ద్విశాఖకు చెందినవాడని దీనిని బట్టి మనకు తెలుస్తుంది. అందువల్ల ఒక వ్యక్తి యొక్క తండ్రి, తండ్రి యొక్క సహోదరులు కాకి ద్విశాఖకు చెందినవారై ఉంటారు. ఈ విధంగా ద్విశాఖలున్న సమాజాలలో బంధుత్వాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చును.

రెండు శాఖలతో నిర్మితమైన సమాజాలలో, ఒక ద్విశాఖ మరొక ద్విశాఖతో సన్నిహిత సంబంధాన్ని కల్గి ఉంటుంది. ఒక ద్విశాఖ మరొక ద్విశాఖకు సేవలందించుతుంది. దీనికి ఉదాహరణగా ట్లింగిట్ రెడిండియన్ సమాజాన్ని తీసుకొందాం. ఈ సమాజంలో రవన్, ఊల్ఫ్ అనే రెండు పేర్లు కలిగిన ద్విశాఖలుంటాయి. అయితే సేవల

BRAOU

విషయాని కొచ్చేసరికి ఏ వ్యక్తి తన ద్విశాఖలోని వారి సహాయాన్ని తీసుకోరు. రెండవ ద్విశాఖలోని వ్యక్తుల సహాయాన్ని తీసుకొంటారు. రవన్ ద్విశాఖవారు ఇల్లు కట్టుకొన్నా, ఆర్థిక సహకారము, తదితర పనులలో కావలసిన సాయాన్ని ఊల్ఫ్ శాఖ వారి నుండి తీసుకొంటారు. అదేవిధంగా ఊల్ఫ్ ద్విశాఖ వారు, రవన్ ద్విశాఖ వారి నుండి సాయం తీసుకొంటారు. ఇటువంటి ప్రత్యామ్నాయ సేవలు, పరస్పర సంబంధాలు ద్విశాఖలున్న సమాజాలలో వుంటుంది.

సంకేతనపరంగా విరుద్ధమైన సంకేతాలు రెండు ద్విశాఖల మధ్యన వుంటుంది. ఒక ద్విశాఖకు ఒకరకమైన సంకేతనముంటే వేరొక ద్విశాఖకు ఇంకొక రకమైన సంకేతన వుంటుంది. ఉదాహరణకు విన్నేబాగో రెడిండియన్ సమాజములో ఒక ద్విశాఖ భూమికి పైన ఉన్నట్లూ, మరొక ద్విశాఖ భూమి మీద ఉన్నట్లూ సంకేతాన్ని కలిగి వుంటాయి. ఇటువంటి ద్విశాఖలున్న గ్రామాల్లో ఒకటి కుడివైపునా, రెండవది ఎడమ వైపునా నివసిస్తాయి. అంతే కాకుండా బోరోరో సమాజములో ఒక ద్విశాఖ చాలా బలవంతమైనదిగాను, మరొక ద్విశాఖ బలహీనమైనదిగాను భావించడం జరుగుతుంది. అపినయే సమాజంలో వుండే ఒక ద్విశాఖ సంకేతం సూర్యుడుకాగా, మరొక ద్విశాఖ సంకేతం చంద్రుడు. చంద్రుడు సంకేతం వున్న ద్విశాఖ నలుపురంగునూ, సూర్యుడు సంకేతంగా వున్న ద్విశాఖ ఎర్రరంగునూ గుర్తులుగా లేక చిహ్నాలుగా వాడతారు. ద్విశాఖ లక్షణాలు కలిగిన బంధు సమూహములు చాలా తక్కువగా వుంటాయి. అదే వంశము గోత్రముల బంధం సమూహాలున్న సమాజములు ఎక్కువ సంఖ్యలో వున్నాయి. గోత్ర కూటమి బంధు సమూహాలున్న సమాజాలు కూడా తక్కువనే చెప్పవచ్చును.

బంధుత్వము గురించి కొంతమంది మానవ శాస్త్ర వేత్తలైనటువంటి లేవిస్ట్రాస్ (Levistrauss) డూమాంట్ (Dumont) హెరిట్టైర్ (Heritier) లీచ్ (Leach), నీధామ్ (Needham) లు తులనాత్మకమైన , మరియు సిద్ధాంతపరమైనటువంటి వివరణలు ఇచ్చారు. వంశానుక్రమ సిద్ధాంతమునకు భిన్నంగా వున్నటువంటిది వివాహ బంధ సిద్ధాంతమని లేవిస్ట్రాస్ తెలిపారు. ఈ వివాహ బంధ సిద్ధాంతము పూర్తిగా వివాహ సంబంధాలేర్పడిన పద్ధతిపై ఆధారపడి వుంటుంది. వివాహ చట్టాలు, నియమాలను, సమ్మతించినవి, అసమ్మతించినవి గా పేర్కొనవచ్చును. కొన్ని సమాజాల్లో సహ పార్శ్వ మేనరికాలు సమ్మతించినవిగాను, మరికొన్ని సమాజాల్లో సమాంతర మేనరికాలు కూడా సమ్మతించినవిగాను వున్నాయి. సహ పార్శ్వ మేనరికాలు ఆచరణలో వున్న సమాజాల్లో, సమాంతర మేనరికాలు నిషేధింపబడింది.

కొన్ని పాశ్చాత్య సమాజాల్లో, ఒక వ్యక్తి తన ఏక రక్త బంధు సమూహము మినహాయించి, మిగిలిన సమూహాల్లో ఎవరినైనా పెళ్ళి చేసుకోవచ్చును. కొన్ని సమాజాల్లో సమీప బంధువర్గాల్లో కుండ మార్పిడి వివాహ పద్ధతి ఆచరణలో వుంది. రెండు బంధువర్గ సమూహాల మధ్య, ఇటు వంటి మార్పిడి వినిమయ పద్ధతి వున్నట్లు లేవిస్ట్రాప్ తెలిపారు. ఈ మార్పిడి అనేది ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, వుండవచ్చును. ఈ మార్పిడి అనేది రెండు బంధువర్గ సమూహాల మధ్యనున్న అంతస్తుని బట్టి కూడా వుంటుంది. సమాన అంతస్తు వున్న బంధువరాల్ల మధ్య వివాహ సంబంధ మేర్పడితే దానిని **సమాంతరమని**, అంతస్తులో తేడా వున్న బంధువర్గాల మధ్య ఏర్పడిన వివాహ సంబంధాన్ని **అసమాంతర** మైనదని చెప్పవచ్చును. మాతృత్వపు బంధు వివాహము, మరియు పితృత్వ బంధు వివాహ ఆచారములు ఆధారంగా బంధుత్వ సంబంధ సిద్ధాంతము (Theory of kinship) ను ప్రతిపాదించవచ్చును.

9.7 వంశ పారంపర్య సంక్రమణము (DESCENT)

వంశ పారంపర్య సంక్రమణలో ఆస్థి హక్కు, నివాస హక్కులు, కొంతమంది బంధువులకు మాత్రమే వుంటుంది. మాతృస్వామ్య సమాజాల్లో ఆస్థిహక్కు, నివాస హక్కులు ఆడ సంతానమునకు మాత్రమే వుంటుంది. అదేవిధంగా పితృస్వామ్య సమాజాల్లో ఆస్థి హక్కు, నివాస హక్కులు మగసంతానమునకు మాత్రమే వుంటుంది. పూర్వీకులు లేక తల్లితండ్రుల ఆస్థి పంపకంలో కొన్ని సమాజాల్లో వివిధ రకములైన నిబంధనలు, నియమాలు పాటించుతారు.

కొన్ని పితృ స్వామ్య సమాజాల్లోని కుటుంబాల్లోని మగ సంతానము, తమ పూర్వికుల ఆస్థిని అందరూ సమానంగా పంచుకొంటారు (equigeniture). మరికొన్ని సమాజాలల్లో, మగ సంతానంలోని జ్యేష్ఠ పుత్రునికి మాత్రమే పూర్వికుల ఆస్థిలో హక్కు వుంటుంది (primogeniture). మరికొన్ని సమాజాల్లో, మగ సంతానములోని కనిష్ఠ పుత్రునికి

BRAOU

మాత్రమే ఆస్థిలో హక్కు వుంటుంది (ultimogeniture). మరికొన్ని సమాజాల్లో మగ సంతానమందరికి పూర్వికుల ఆస్తిలో హక్కు వుంటుంది. కాని ఆస్థి పంపకము జరిగేటప్పుడు మగ సంతానములోని జ్యేష్ఠ పుత్రునికి, మిగిలిన వారి కంటే కొంత అదనపు ఆస్థిని ఇవ్వడమనే ఆచారము వుంటుంది. దీనిని జ్యేష్ఠ భాగమని అంటారు. అదే విధంగా కొన్ని సమాజాల్లో మగ సంతానములోని కనిష్ఠ పుత్రునికి మిగిలిన వారి కంటే కొంత ఆస్థిని అదనంగా ఇస్తే దానిని కనిష్ఠ భాగం అని అంటారు.

పైన తెలిపినటువంటి ఆచారాలు మాతృ స్వామ్య సామాజాల్లో కూడా వుంటుంది. కాని కొన్ని సామాజాల్లోని కుటుంబాలలోని మగ సంతానానికి, ఆడ సంతానానికి కూడా, వారి యొక్క పూర్వికుల స్థిరాస్థిలో సమాన హక్కు వుంటుంది. ఎక్కువ పితృస్వామ్య సమాజాల్లోని కుటుంబ యజమాని లేక పెద్ద అనే పదవి, తండ్రి మరణాంతరము జ్యేష్ఠ పుత్రునికి సంక్రమిస్తుంది. అదేవిధంగా మాతృ స్వామ్య సమాజాల్లోని కుటుంబ యజమాని పదవి, తల్లి మరణాంతరము పెద్ద కుమార్తె (జ్యేష్ఠ పుత్రిక) కు సంక్రమిస్తుంది. కొన్ని కుటుంబాల్లో, సంతానములోని తెలివితేటలను బట్టి యజమాని పదవి సంక్రమించుతుంది.

ఆస్థి సంక్రమణ, నివాస సంక్రమణ, పూర్వికుల ఆస్థి పంపకము, కుటుంబ యజమాని పదవి సంక్రమణ, ఆచార పద్ధతులను బట్టి, బంధు సమూహము లోని వ్యక్తులకున్న హక్కులు, స్థానాలు, మరియు పాత్రలు నిర్ధారణ చేయవచ్చును. ఆస్థి సంక్రమణ పద్ధతుల్లో, ఆడ సంతానికి, మగ సంతానికి సమాన హక్కు ప్రాప్తించే విధానము వల్ల ఏక రక్త బంధువులలో తత్సంబంధాలు కొనసాగుతాయి. మనదేశ రాజ్యాంగము ప్రకారం, స్త్రీ, పురుషులిరువురికి తమ పూర్వికుల ఆస్థిలో సమానహక్కు వున్నది. కాని కొన్ని సమాజాల్లోని సాంప్రదాయాలు ఇందుకు భిన్నంగా వున్నది. ఇటువంటి సాంప్రదాయాల మూలంగానే ఒకే సమూహంలోని బంధువుల స్థానాలను తెలుసుకోవచ్చును. మన భారత సమాజంలో ప్రస్తుతం కొన్ని జాతులలో ఆడపిల్లకు పెళ్ళి జరిగేటప్పుడు సారె, వరకట్న రూపంలో, తల్లి తండ్రులు ఇవ్వడమనేటటువంటి ఆచారము, ఆచరణలో వున్నది. ఇదియునుకాక కొన్ని జాతుల్లో తెగల్లో "కన్యాశుల్కం" అనేటటువంటి ఆచారం కూడా వున్నది. బంధువుల మధ్యలో, కానుకలు ఇచ్చి, పుచ్చుకొనే ఆచారం కూడా కొన్ని సందర్భాల్లో వుంటుంది. ఇందుమూలంగా బంధువుల మధ్య సన్నిహిత సంబంధాలు కొనసాగుతాయి.

BRAOU

9.8 సారాంశం

ప్రతి సమాజములోను బంధుత్వ నిర్మితి, బంధుత్వ కూర్పుతో ముడిపడి వుంటుంది. బంధుత్వ కూర్పు, ముఖ్యంగా రక్త సంబంధము, వైవాహిక సంబంధాలపై ఆధారపడి వుంటుంది. ప్రతి సమాజములోను కొన్ని బంధుత్వ సమూహములుంటాయి. అవి 1) వంశము 2) గోత్రము 3) గోత్రకూటమి 4) ద్విశాఖ.

వంశాలను మూడు రకాలుగా విభజించవచ్చును. ఈ విభజన వంశక్రమంలో వున్న తేడాను బట్టి 1) పితృవంశము 2) మాతృవంశమని చెప్పవచ్చును. గోత్రమనేది ఒక ఏక వంశానుక్రమ సమూహము. ఈ వంశానుక్రమ సముహానికి ఒక పూర్వికుడు పితృదేవతగా వ్యవహరించబడును. వంశములోని సభ్యులకు వారి పూర్వికుని పేరు తెలుస్తుంది. వారు ఆ పూర్వికుని పేరు చెప్పగలుగుతారు. కాని గోత్రములోని సభ్యులకు వారి పూర్వికుని పేరు తెలియదు. గోత్రములోని సభ్యులు వారి పుట్టుకను తెలియని పూర్వికుని నుండి గుర్తించుకొంటారు.

రెండుకాని, అంతకన్నా ఎక్కువ గోత్రాలను కలిగి వున్న ఏక వంశానుక్రమ సమూహాన్ని గోత్రకూటమి అనవచ్చును. గోత్రకూటమి ఒక సంఘటిత సమూహము. ఇది కొన్ని సమాజాల్లో రాజకీయ వ్యవస్థగా పనిచేస్తుంది. గోత్రానికి, గోత్ర కూటమికి కూడా వైయక్తిక చిహ్నముంటుంది. ఈ వైయక్తిక చిహ్నము చెట్టుగాని, జంతువుగాని కావచ్చును. అటువంటి చెట్టునుగాని, జంతువునుగాని, పవిత్రంగా భావించి, వాటిని ఆరాధించుతారు. రెండు శాఖలు కలిగిన సమాజము లోని బంధువర్గాన్ని ద్విశాఖ అని చెప్పవచ్చును. ఆవిధంగా విభజింపబడిన సమాజంలోని ప్రతి వ్యక్తి ఈ రెండింటిలో ఏదో ఒక దానిలో తప్పక సభ్యుడై వుంటాడు. ద్విశాఖను, మాతృదేశీయ ద్విశాఖ పితృవంశీయ ద్విశాఖని రెండు రకాలుగా విభజించవచ్చును. ద్విశాఖకు సంబంధించి వ్యక్తులు బహిర్వివాహము (exogamy) అనుసరించరుతారు.

బంధుత్వము ముఖ్యంగా వివాహ క్రమబద్ధీకరణకు ఉపయోగపడుతుంది. బంధుత్వ పరివ్యాప్తి, సమాజ నిర్మితికి ప్రధానమైన ఆధారం. ముర్డాక్, లేవిస్ట్రాస్ మరియు లీచ్, బంధుత్వ నిర్మితి (kinship structure) ని సమాజ నిర్మాణానికి అన్వయించారు. వివాహ సంబంధానుకరణ సిద్ధాంతము, వంశానుక్రమ సిద్ధాంతము, వంశపారంపర్య సంక్రమణ సిద్ధాంతాల ఆధారంగా బంధుత్వ విస్తరణ, కూర్పు, నిర్మితి, బంధుత్వ కూటమిల మధ్య నున్న పరస్పర సంబంధాలను గురించి కొంతమంది మానవశాస్త్రవేత్తలు తమ అధ్యయనాల ద్వారా తెలుసుకోగలిగినారు. బంధుత్వ విధానాల మీద అధ్యయనం చేయు మాననశాస్త్రవేత్తలు వంశావళి (వంశవృక్ష) పద్ధతి నుపయోగించి, వంశానుక్రమం, వంశపారంపర్య సంక్రమణ పద్ధతులు, మానవుల మధ్యనున్న రక్త సంబంధాలు, సామాజిక సంబంధాలను గురించి విశదీకరించగలుగుతున్నారు.

9.9 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము,

1. బంధుత్వ సమూహాల రకాలను తెలుపుము.
2. నివాస బంధువులు మరియు ఏక వంశానుక్రమ బంధువుల మధ్యగల తేడాలను తెల్పుము.
3. బంధుత్వ సమూహములను పేర్కొని, వాటి లక్షణములను తెల్పుము.

II. ఈ క్రింది వాటికి క్లుప్తంగా సమాధానము లిమ్ము.

1. గోత్రము
2. ద్విశాఖ
3.) పితృస్వామ్యము

BRAOU

9.10 చదవవలసిన పుస్తకాలు

1.	G.P. Murdock	:	Social Structure, 1967
2.	W.H.R Rivers	:	Kinship and Social Organization, 1914
3.	R.H. Lowie	:	Primitive Society, 1920
4.	A.L. Kroeber	:	Anthropology, 1948
5.	A.R. Radcliffe Brown	:	Social Organization of Australian Tribes, 1931
6.	D.N. Majumder and T.N. Madan	:	An Introduction to Social Anthropology, 1931
7.	Lucy Madan	:	An Introduction to Social Anthropolgy, 1956
8.	Lucy Mair	:	An Introduction to Social Anthropology, 1972
9.	Levistruss	:	The Elementary Structure of Kinship, 1949.
10.	A.C. Mayer	:	Caste and Kinship in Central India, 1960
11.	Forests, M	:	Kinship and the Social order, 1970.

భాగం- 10 : వివాహము - వివాహ రకాలు, పద్ధతులు

విషయక్రమం

10.0 లక్ష్యాలు

10.1 పరిచయం

10.2 వివాహం - నిర్వచనాలు

10.3 వివాహ నియమాలు, నిబంధనలు

10.3.1 అగమ్యగమనం

10.3.2 నిషిద్ధ నియమాలు

10.4 వివాహ పద్ధతులు

10.5 వివాహము రకాలు

10.6 వివాహ విధులు

10.7 భాగస్వామిని లేక సహవర్తిని ఎంచుకొనే పద్ధతులు

10.8 సారాంశం

10.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

10.10 చదవవలసిన పుస్తకాలు

10.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- వివాహమంటే ఏమిటి, వివాహ నియమాలు, నిబంధనలు, వివాహ పద్ధతులు, విధులు, రకాల గురించి వివరించగలరు,
- సహవర్తిని ఎంచుకొనే పద్ధతులను వివరించగలరు.
- సమాజంలో వివాహానికున్న ప్రాముఖ్యతను, వివాహ వ్యవస్థలో కాలక్రమేణ వస్తున్న మార్పులను తెలుపగలరు.

10.1 పరిచయం

ప్రతి సమాజంలో కొన్ని వ్యవస్థలుంటాయి. ముఖ్యమైన సమాజిక వ్యవస్థలు కుటుంబము (family) వివాహము (marriage) మరియు బంధుత్వము (family) కుటుంబ ఆవిర్భనకు వివాహము నాంది. వివాహముద్వారా కుటుంబము ఏర్పడుతుంది. సంతానోత్పత్తికి వివాహమనేది చాలా అవసరము, మన భారతదేశ సమాజానికి, సమాజ పరివ్యాప్తికి వివాహము బీజము లాంటిది. బంధుత్వ విస్తరణకు వివాహము మూలకారణము. వివాహము ద్వారానే లైంగిక సంపర్కానికి ఆమోదము పొంది, ప్రత్యుత్పత్తి జరుగుతుంది చాలా మానవ సమాజాల్లో. వివాహ పద్ధతుల్లో, నియమాల్లో, రకాలలో, సంగిని పొందే పద్ధతుల్లో ఒక సంస్కృతికి, మరొక సంస్కృతికి మధ్య విభేదాలు వుంటాయి. వివాహానికి జైవిక, ఆర్థిక సామాజిక, విద్య అనే విధులుంటాయి.

ఎక్కువ మానవ సమాజాల్లో స్త్రీ మరియు పురుషుని మధ్య లైంగిక సంబంధము (sexual relationship) వివాహము ద్వారానే ప్రాప్తిస్తుంది. కాని కొన్ని సమాజాల్లో స్త్రీ, పురుషుల మధ్య ఇటువంటి సంబంధము వివాహానికి పూర్వము, వివాహానంతరము ఆమోదింపబడుతుంది. వివాహానంతరము ఒక స్త్రీ, అన్య పురుషునితో లైంగిక సంబంధము కలిగి వుండడం, అదేవిధంగా ఒక పురుషుడు అన్య స్త్రీతో లైంగిక సంబంధముంచుకొనే ఆచారాలు కూడా కొన్ని తెగలలో, సమూహాల్లో సమాజ ఆమోద్యమైనవిగా ఉన్నట్లు ఆధారాలున్నాయి. భారతదేశ హిందూ మత ఆచారబద్ధమైన

BRAOU

సాంప్రదాయ వివాహ వ్యవస్థలో లైంగిక సంపర్కము దంపతుల మధ్య వుండడమనేది ఆమోదకరము. భారతదేశ సమాజంలో వివాహ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత వుంది. గృహస్థ ఆశ్రమ ధర్మాన్ని వివాహము ద్వారా నిర్వర్తించబడుతుంది. ఈ భాగంలో గిరిజన తెగలలోని వివాహ నియమాలను, రకాలను, పద్ధతులను, వివాహ విధులను గురించి వివరించడమైనది.

10.2 వివాహం నిర్వచనాలు

మానవుని సామాజిక జీవనంలో వివాహం ఒక ముఖ్యమైన ఘటన మరియు సంస్థ. ఇది మానవుడు తన జైవిక, లైంగిక, సామాజిక అవసరాలను తీర్చుకొనుటలో ఏర్పరచుకున్న సంస్థ. వివాహం ద్వారా భాషోద్వేగపరమైన బంధం, ఉమ్మడి ఆశయాలకోసం ఏర్పరచుకోవడం జరుగుతుంది. ఇందులో స్త్రీ, పురుషులిద్దరు వివాహ ఒప్పందము ప్రకారం సమిష్టి జీవనాన్ని సాగిస్తారు. ఈ వివాహ వ్యవస్థ అన్ని సమాజాలలో, ప్రాంతాలలో,జాతులలో, తెగలలో ఒక్కొక్క రీతిలో వ్యవస్థీకృతమై యున్నది. కొంతమంది శాస్త్రవేత్తల వివాహ నిర్వచనములు ఈ క్రింది విధముగా ఉన్నాయి.

ప్రముఖ మానవ శాస్త్ర వేత్త 'వెస్టర్‌మార్క్' (Westermark) ప్రకారం మతాచారాలు, సాంప్రదాయాలు, చట్టం గుర్తించిన రీతిలో ఒక్కొక్కరుగానీ, అంతకంటే ఎక్కువమందితో గాని స్త్రీ, పురుషులు కొన్ని హక్కులకు, బాధ్యతలకు లోబడి ఏర్పరచుకొన్న సంగమమే వివాహం. ముర్డాక్ (Murdock) అనే మానవ శాస్త్ర అభిప్రాయం ప్రకారం, వివాహం అనగా "ఒక చోట నివసిస్తూ, పరస్పర ఆర్థిక సహకారం కలిగి యున్న వ్యక్తులు, కేంద్ర కుటుంబముగా ఏర్పడడానికి దోహదపడే విశ్వవ్యాప్తిత సంస్థ"

విలియం స్టీఫెన్స్ (William Stephens) ప్రకారం "వివాహం అనేది సమాజం న్యాయబద్ధంగా ఆమోదించిన లైంగిక సంయోగం. ఇది బహిరంగ తీర్మానం ద్వారా మొదలై, శాశ్వత సంబంధాన్ని కొన సాగించడానికి కృత నిశ్చయంతో వున్న దంపతులు తమ భావి సంతానం కోసం, ఆర్థిక బాధ్యతలను పంచుకోవడం కోసం ఏర్పడే వ్యవస్థ.

లీచ్ (Leach) అనే మానవ శాస్త్ర వేత్త. విమర్శనాత్మకంగా వివాహ నిర్వచనాలన్నింటిని పరిశీలించిన తర్వాత, వివాహ వ్యవస్థ అనేది, ఒక విధమైన చట్టాలు, నిబంధనలతో కూడుకొని వుండదని తెలిపారు. నోట్స్ అండ్ క్వారిస్ అనే పుస్తకం ఆధారంగా వివాహాన్ని ఈ క్రింది విధంగా నిర్వచించవచ్చును. "వివాహమనేది, స్త్రీ, పురుషుల లైంగిక కలయికతో ఉద్భవించిన శిశువులను చట్టపరంగా ఆమోదించబడిన వ్యవస్థ".

కాథలిన్‌గవ్ (Kathleen Gough) యొక్క నిర్వచనము ప్రకారం వివాహ మనేది ఒక స్త్రీ, మరియు ఒక పురుషుడు లేక అనేకమంది పురుషుల మధ్య ఏర్పడిన లైంగిక సంబంధము ద్వారా, ఆ స్త్రీకి కలిగిన సంతానము సమాజిక ఆమోదము పొంది, సమాజములో మిగిలిన సభ్యులకున్న అంతస్తు వారికి ప్రాప్తించినప్పుడే ఈ వ్యవస్థను వివాహ సంస్థ అని చెప్పుకోవచ్చును. ఈ విధమైన నిర్వచనము మలబారులోని నాయర్ జాతిలో తను చేసిన పరిశోధన ఫలితంగా ప్రతిపాదించబడింది.

పై తెలిపిన శాస్త్ర వేత్తల నిర్వచనాలు సమగ్రంగా లేక పోవడం వల్ల ఆధునిక మానవశాస్త్ర వేత్తలయిన మదన్, మజుందార్‌లు గతంలో వచ్చిన నిర్వచనాలను క్రోడీకరించి ప్రస్తుత పరిస్థితుల కనుగుణంగా వివాహ వ్యవస్థను నిర్వచించారు. వీరిరువురి ప్రకారం వివాహమంటే " స్త్రీ, పురుషుల లైంగిక సంబంధాలు, వాటి పర్యవసానంగా ఏర్పడే సామాజిక, ఆర్థిక, సంబంధాలలో పాల్గొనడానికి మతక్రతువు ద్వారాగానీ, చట్టం రూపొందించిన ఇతర పద్ధతిలోగాని ఒక్కటై సమాజపు ఆమోదం పొందటం అనేటటువంటి లక్షణాలున్న సంస్థ".

వివాహం అన్నది ఆది కాలం నుంచి, నేటికీ వివిధ మార్పులకు లోనౌతూ నిరంతరంగా కొనసాగుతూ వస్తున్న సార్వజనీన సంస్థ. ఇది ముఖ్యంగా మానవుడు తన జైవిక, మానసిక, సామాజిక అవసరాలు తీర్చుకొనే నేపథ్యంలో ఏర్పడిన వ్యవస్థ.

BRAOU

10.3 వివాహ నియమాలు - నిబంధనలు

వివాహం అన్నది ఒక సామాజిక సంస్థ. వివాహ బంధనకు పవిత్రత, గౌరవం, ఉన్నతిని కల్పించడానికి సమాజం కొన్ని నియమ నిష్ఠలను రూపొందించింది. ఈ నియమ నిష్ఠలలో కొన్ని సంబంధాలను ప్రోత్సహించి, మరికొన్ని సంబంధాలను నిషేధించడం జరిగింది. వీటిలో అగమ్యగమనం (incest) నిషిద్ధ నియమాలు (taboos) ప్రధానమైనవి. ఈ అగమ్యగమనం, నిషిద్ధ నియమాలు, కొన్ని ప్రత్యేక సముదాయాలలో మినహా ప్రపంచంలోని అన్ని సమాజాల్లోనూ, కొద్ది పాటి తేడాలతో ఒకే విధంగా ఉన్నాయి.

10.3.1 అగమ్యగమనం (Incest)

వావి, వరుసలు లేకుండా లైంగిక సంబంధాలు సాగించినట్లయితే దానిని అగమ్యగమనం అంటారు. సాధారణంగా రక్త సంబంధీకుల మధ్య, తండ్రీ, కూతురు, తల్లీ, కొడుకు, సోదరీ సోదరుల మధ్య లైంగిక సంబంధాలు అన్ని సమాజాల్లోను నిషేధం. ఒకవేళ ఈ రకమైన రక్త సంబంధీకుల మధ్య లైంగిక సంబంధాలుంటే అది అగమ్యగమనం అవుతుంది. ఉదాహరణకు ప్రాచీన ఈజిప్టులోని ఇన్కా, హవాలన్ రాజ కుటుంబాలలో ఈరకమైన అగమ్య గమనం ఉండేది. ఎందుకంటే కొన్ని ఆర్థిక, మతపరమైన కారణాల వలన ఈ కుటుంబాలు ఆగమ్య గమనం ఆచరించేవి. ఇటువంటి రాజకుటుంబాలలో తప్ప, ప్రపంచములోని అన్ని జాతుల్లో, తెగల్లోనూ ఆగమ్యగమనం నిషేధించబడమైనది.

అగమ్య గమన నిషేధంపై మానవ శాస్త్ర వేత్తలు పలు సిద్ధాంతాలు రూపొందించారు. వెస్టర్ మార్క్ (Westermark) వెల్లబుచ్చిన అభిప్రాయం ప్రకారం ఆదిమ సమాజాల్లోని ప్రజలు వారి సమీప బంధువులు, రక్త సంబంధీకుల మధ్య, లైంగిక సంబంధాల వలన అసహజమైన, వికృతమైన శిశువులు పుడతారని భావించి ఈ అగమ్యగమన నిషేధాలు విధించుకొన్నారు. ప్రస్తుత కాలంలోని జన్యు శాస్త్రవేత్తలు కూడా ఇటువంటి అభిప్రాయాన్నే వెల్లబుచ్చుతున్నారు. ఒకే సమూహంలో సంబంధాల మూలంగా జనసంఖ్య పెరగదని సముదాయం విస్తృతం కాలేదన్న భావనలు కూడా ఒక కారణం అయినది. అంతేకాకుండా ఒకే కుటుంబములో సోదరీ, సోదరులుగా సన్నిహితంగా పెరిగిన వారి మధ్య లైంగిక పరమైన ఆకర్షణలు వుండకపోవడమే కారణమని వెస్టర్ మార్క్ అభిప్రాయపడ్డారు.

ఆర్. హెచ్ లూయీ (R.H. Lowie) అభిప్రాయం ప్రకారం "మానవ జాతిలో అగమ్యగమన నిషేధం అనేది సహజంగానే ఉద్భవించింది'. సిగ్మండ్ ఫ్రాయిడ్ (Sigmun Frued) ప్రకారం "అగమ్యగమన నిషేధాల మూలంగానే పిల్లలు తమ వాంఛలను అణచుకొంటారు. ప్రతి శిశువుకు పుట్టుకతోనే కామపరమైన వాంఛలుంటాయి, సాధారణంగా ఆడపిల్లలు, మగపిల్లలపై, మగ వాళ్ళు ఆడవాళ్ళపై మోజు పెంచుకొంటారు. కానీ సామాజిక నియమాలు, పద్ధతులు వాటిని అణచివేస్తాయి. అవే నిషేధాలౌతాయి.

ఇ.బి. టైలర్ (E.B. Tylor) ప్రకారం ఆది వాసులు తమ కుటుంబాలను విస్తృతం చేసుకోవడానికి, సహకార భావన పెంపొందించు కోవడానికి ఇతర సముదాయాలతో వివాహ సంబంధాలను పెంచుకున్నారని, ఇది మనుగడకు సంబంధించిన సమస్యలని పేర్కొన్నారు. అందువలననే ఆదిమ తెగలు అగమ్యగమనం నిషేధించారు.

మలినోష్కి (Malinowski) ప్రకారం, కుటుంబములో కలతలు, కల్లోలాలు తొలగించుకోవటం కోసమే కుటుంబ సభ్యులు ఏక రక్త సంబధీకుల మధ్య లైంగిక సంబంధాలు నిషేధించారు.

కిన్స్లే డేవిస్ (kinsley Davis), మలినోష్కి (Malinowski) అభిప్రాయాన్ని అంగీకరిస్తూ "మానవ సమాజంలోని కేంద్రక కుటుంబములో సమస్యలను, అస్పష్టతను తొలగించడం కోసం అగమ్యగమనం నిషేధించబడిందని తెలిపారు.

పైన పేర్కొన్న శాస్త్రవేత్తల అభిప్రాయాన్ని జార్జి పీటర్ ముర్డాక్ (G.P. Murdock) త్రోసిపుచ్చుతూ "సాంస్కృతిక కారణాల అవసరాలే మనిషిని కొన్ని సంబంధాలకు దూరంగా ఉంచుతాయని, కొందరి మధ్య లైంగిక సంబంధాలు నిషేధించాయని పేర్కొన్నారు. ఈ అగమ్యగమన నిషేధాలవలననే సమాజంలో బహిర్వివాహాలు బలపడ్డాయి.

BRAOU

10.3.2 నిషిద్ధ నియమాలు (Taboos)

వైవాహిక సంబంధాలు క్రమబద్ధీకరించడానికి, కొందరు వ్యక్తుల మధ్య లైంగిక సంబంధాలను సమాజం నిషేధించినది. సమాజంలో నిషిద్ధ సంబంధాలను ఆచరించడమనేది నేరం అవుతుంది. ఈ నిషేధాలు సాధారణంగా రక్త సంబంధీకుల విషయంలో సహవంశ, సహ గోత్రీకుల విషయంలో అమలౌతున్నాయి.

10.4 వివాహ పద్ధతులు

వివాహ వ్యవస్థ విశ్వవ్యాప్తంగా ఉన్నప్పటికీ, ప్రాంతాన్ని, జాతిని, తెగని, సంస్కృతిని అనుసరించి వివాహ పద్ధతిలో తేడాలు కన్పిస్తాయి. వివాహం, స్త్రీ, పురుషుల మధ్య సంగమం అయినప్పటికీ, సమాజంలో 'నీతినియమాలకు లోబడే ఈ సంగమం ఉంటుంది. వివాహం చేసుకోవటానికి కొన్ని షరతులు, నియమాలు, వాని వరుసలు, పాటించాల్సిన అవసరం వుంటుంది. వీటినే పద్ధతులని చెప్పవచ్చును. ప్రతి తెగలోనూ వివాహం, ఆ సమాజపు వివిధ నిషేధాలననుసరించి ఉంటుంది. ఈ పద్ధతులను పరిశీలించి, సామాజిక మానవ శాస్త్ర వేత్తలు, కొన్ని తెగలలో వున్న వివాహ పద్ధతులను ఈ క్రింది విధంగా వర్గీకరించారు. అవి

1) సహవర్తి (జీవిత భాగస్వామి), సమూహాన్ని అనుసరించి జరిగే వివాహాలు 2) సహవర్తుల సంఖ్యను బట్టి 3) సహవర్తుల ఎంపిక పద్ధతి ననుసరించి 4) సహవర్తుల సామాజిక శ్రేణిని బట్టి.

సహవర్తి / జీవిత భాగస్వామి సమూహాన్ని బట్టి (Mates Group)

సహవర్తుల సమూహం అంటే జీవిత భాగస్వాముల సమూహం. జీవిత భాగస్వాములు ఒకే సమూహానికో, ఒకే తెగకో, ఒకే కులానికో, ఒకే గోత్రానికో చెందిన వారై లేక వేర్వేరు సమూహాలకు సంబంధించిన వారే అన్న అంశంపై ఈ వర్గీకరణ ఆధారపడి వుంటుంది. ఇవి స్థూలంగా రెండు రూపాల్లో ఉంటాయి. 1) అంతర్వివాహము (Endogamy) 2) బహిర్వివాహము (Exagamy)

అంతర్వివాహము (Endogaony)

ఇది అన్ని సమాజాలలో ఎక్కువ ఆచరణలో వున్న వివాహ పద్ధతి. " ఒక వ్యక్తి తనకు సంబంధించిన లేదా తాను చెందిన సమూహం నుంచి అంటే, కులము, తెగ, జాతి, మతం, ప్రాంతం నుంచి జీవిత భాగస్వామిని ఎన్నుకొంటే దానిని 'అంతర్వివాహ' పద్ధతి అంటారు. అంటే వధూవరులిద్దరూ ఒకే సమూహానికి చెందిన వారై ఉండాలి అనే నియమము అంతర్వావాహం అనబడుతుంది. భారతీయ గిరిజన తెగల్లో ఈ రకమైన అంతర్వివాహాలు కన్పిస్తాయి. భిల్, గోండు, బగత, కోయ, తోడా తెగలకు సంబంధించినవారు, తమ సమూహంలోనే జీవిత భాగ స్వాములను ఎన్నుకొని వివాహం చేసుకొంటారు. కొన్ని తెగలైతే ఒకే మతాచారాలున్న వారిని, మైదాన ప్రాంతాల్లోనైతే, ఒకే వృత్తి సమూహం, కులం వారిని వివాహం చేసుకొంటారు.

అంతర్వివాహానికి కారణాలు

ఎ) సంఘటిత భావన : వివాహం ద్వారా తమ సమూహం విచ్ఛిన్నం కాకుండా వుండాలని కోరుకోవడం వలన అంతర్వావాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భారత సమాజంలో కుల వ్యవస్థ కొనసాగడానికి అంతర్వావాహాలు కూడా ముఖ్య కారణమని చెప్పుకోవచ్చును. చిన్న సమూహాలు మరికొన్ని తెగలు విచ్ఛిన్నం కాకుండా వుండి తమ వునికిని కాపాడుకోవడం కోసం ఇటువంటి అంతర్వివాహాలు ఆచరణలోవున్నాయి. ఒక జాతిలోను, తెగలోను, కులములోను వున్న వ్యక్తులందరికి ఇటువంటి సంఘటిత భావన వుండడమువలననే అంతర్వివాహ ఆచారము కొనసాగుతుంది.

బి) సంస్కృతి : అంతర్వివాహానికి సంస్కృతి కూడా ఒక ప్రధాన కారణమని చెప్పవచ్చును. గిరిజన తెగలన్నీ సాంస్కృతిగా, భిన్నమైనవి. ఒక సంస్కృతిలో పెరిగిన వ్యక్తి మరో సంస్కృతిలో జీవించడం కష్టం. అందువలన కూడా చాలా సమూహాలు అంతర్వావాహములకు పరిమితమౌతుంది. వివాహ వ్యవస్థ ఒక సంస్కృతిలో భాగము.

BRAOU

ఒక సంస్కృతిలో అంతర్వివాహం ఆచరణలో వుంటే, అందులోని వ్యక్తులందరు దానిని తప్పకుండా పాటించుతారు. అలా పాటించని వ్యక్తులు సంస్కృతి మరియు సంఘ బహిష్కరణలకు లోనవుతారు.

సి) మత భేదాలు : మత విలువలు, ఆచారాలు, విశ్వాసాలుకూడా అంతర్వివాహాలకు కారణమౌతున్నాయి. భిన్నమైన విలువలు, భిన్నమైన సాంప్రదాయాలు, విశ్వాసాల, సమూహాల మధ్య వివాహాలు, సహ జీవనంకు సాధ్యపడదు. అందుకే అంతర్వివాహం గిరిజన తెగలలో, కులాలలో ఆమోదయోగ్యమైనది.

డి) ప్రాంతీయ భేదాలు : ప్రజలు నివసించే ప్రాంతం, ఆ ప్రాంత భౌగోళిక రూపం, పరిస్థితులను మధ్యగల బేధాలు కూడా అంతర్వివాహాన్ని ప్రోత్సహిస్తున్నాయి. కొండ ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు మైదాన ప్రాంతాల మధ్య వృత్తుల్లో వున్న భిన్నత్వం వారి, వారి జీవన శైలి, ప్రవృత్తుల్లో కూడా ప్రస్ఫుటిస్తుంది. అందుచేత అంతర్వావాహాలకు ప్రాంతీయ భేదాలు కూడా ఒక కారణమని చెప్పవచ్చును.

బహిర్వివాహం (Exogamy)

ఒక వ్యక్తి తన సొంత సమూహం కాకుండా బయట సమూహము నుంచి జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకొనే పద్ధతిని "బహిర్వివాహం" అని చెప్పవచ్చును. ఇది జన్యు శాస్త్రపరంగా ఆరోగ్యపరమైన పద్ధతిగా గుర్తించబడి, విస్తృత సామాజిక సంబంధాలను దోహదపడే వివాహపద్ధతుల్లో ముఖ్యమైనది. ఈ పద్ధతి ఆదిమ జాతుల్లోనే కాక, భారత హిందూ సమాజంలో కూడా ఉన్నది. ఉదాహరణకు గోత్రములోని వ్యక్తుల మధ్య వివాహపరమైన సంబంధము వుండదు. గోత్రమనేది అంతర్ సమూహమనే భావన దీనికి ప్రధానకారణము. ఒకే గోత్రం కలిగివున్న వారంతా ఒకే మూల పురుషుడి సంతతిగా భావిస్తారు. అందుచేత బహిర్వివాహాలకు ఇదో కారణము.

బహిర్వివాహ రూపాలు

1. **గోత్ర బహిర్వివాహము :** స్వగోత్రం వారిని వివాహం చేసుకోవడం సర్వత్రా నిషేధం. ఆదిమ తెగల్లో కూడా స్వగోత్రం అంటే పవిత్ర కూటమి అనే భావన వుంది. గిరిజన తెగలో స్వగోత్రీకులను ఏక రక్త సంబంధంగా పరిగణించుతారు.

2. **వంశ బహిర్వివాహం :** ఆదిమ సమూదాయాల్లో "వంశానికి' చాలా ప్రాముఖ్యత ఉంది. వంశంలోని వ్యక్తులంతా ఒకే సంతతికి చెందినవారని విశ్వసిస్తారు. అంతేకాకుండా ఆ వంశంలోని వ్యక్తులందరికీ ఒకే 'టో టెం" ఉంటుంది. అంటే ఒక వంశస్తులంతా ఒకే పూర్వకుని నుంచి వచ్చిన వారుగా భావిస్తూ, ఆ పూర్వికుని చిహ్నాన్ని లేదా రూపాన్ని ఆరాధిస్తారు. ఒక వంశములోని వ్యక్తుల మధ్య వివాహము నిషేధించబడింది.

బహిర్ గ్రామ వివాహాలు : కొన్ని ఆదిమ జాతుల్లో స్వగ్రామానికి చెందిన వ్యక్తుల మధ్య వివాహాలు నిషేదం. గ్రామం లేదా గూడెం లోని ప్రజలంతా రక్త బంధువులన్న విశ్వాసం కొన్ని తెగల్లో ప్రగాఢంగా వుంది. చోటా నాగాపూర్ ప్రాంతపు "ముండా" తెగలోను, అస్సాంలోని 'నాగా' తెగలోను స్వగ్రామములోని వ్యక్తుల మధ్య వివాహం నిషేధించబడింది. వీరు సొంత గ్రామస్థులను సోదరుల్లా భావించుతారు. కావున ఒక గ్రామంలోని వారు, వేరొక గ్రామములోని వారితో వివాహ సంబంధాలుంచుకొంటారు.

బహిర్వివాహానికి కారణాలు : బహిర్వివాహము అన్ని సమాజాల్లోను ఉన్న సాంప్రదాయము. ఇది గిరిజనుల్లోనే కాకుండా భారతదేశంలోని కులాల్లో, స్వగోత్రము, ఒకే ఇంటి పేరు వున్న వారి మధ్య వివాహ సంబంధాలు వుండవు. బయటి సమూహంనుంచి పెళ్ళి చేసుకోవడం వల్ల తమ సమూహ సంబంధాలు పవిత్రంగా వుంటాయన్నది కొన్ని తెగల వారిలో గాఢంగా వుండడమే కారణము. అంతేకాకుండా బహిర్వివాహాల వల్ల సామాజిక సంబంధాలు విస్తృతం అవుతాయన్నది ఒక నమ్మకం. ఇరుగు, పొరుగు సమూహాల మధ్య సఖ్యత, సర్దుబాటు పెరుగుతుంది. అంతర్వావాహానికి, కులం, తెగ ఉదాహరణలు, బహిర్వివాహానికి వంశము, గోత్రము ఉదాహరణలు.

అధిగణన వివాహాలు (Preferential marriages)

వివాహాలు వివిధ పద్ధతుల్లో, రూపాల్లో జరుగుతున్నప్పటికీ అవన్నీ కొన్ని షరతులు, ఆచారాలు, సాంప్రదాయాలకు

BRAOU

లోబడే జరుగుతుంటాయి. ముఖ్యంగా నాగరిక సమాజాల్లో కంటే ఆదిమ తెగల్లోనే ఈ సాంప్రదాయ, ఆచారాలు ఎక్కువ. వావి వరుసల రూపంలో, బంధుత్వం రూపంలో కొందరి మధ్య వివాహం ఏ రకంగానైతే నిషిద్ధమో, అదే విధంగా కొందరి మధ్య వివాహం ఆనావాయితీగా, ఆచారంగా వుంటుంది. కొందరిని ఏరికోరి వివాహం చేసుకోవడం జరుగును. ఈ రకంగా ఒక వ్యక్తి తన సమీప బంధువులు, చుట్టాల నుంచే జీవిత భాగస్వామిని ఎన్నుకోవడాన్ని 'అధిగణన వివాహం' (Preferential marriage) అంటారు. కుటుంబాలలోనే వివాహాలు జరిగితే వాటిని అధిగణన వివాహాలుగా పేర్కొనవచ్చును. ఉదాహరణకు మేనరికాలు.

మేనరికాలు (cousin marriages) మూడు రూపాల్లో వుంటాయి. 1) సమాంతర మేనరికాలు (parallel cousin marriages) 2) సహపార్శ్వ మేనరికాలు (Cross - cousin marriages) 3) ద్విపార్శ్వ మేనరికాలు(Bilateral cross marriages)

1) సమాంతర మేనరికాలు : ఇందులో ఒక వ్యక్తి తన తండ్రి సోదరుడి సంతానాన్ని గానీ, తన తల్లి సోదరి సంతానాన్ని గాని వివాహం చేసుకోవలసి ఉంటుంది. అంటే ఇది అన్నదమ్ముల పిల్లల మధ్య గానీ, అక్కా చెల్లెళ్ళ పిల్లల మధ్యగానీ జరిగే వివాహాలను సమాంతర మేనరికాలుగా (parallel cousin marriages) పిలుస్తారు. ముస్లీం మతస్తుల్లో ఇటువంటి పద్ధతి వివాహాలు ఆచరణలో వున్నవి.

2) సహపార మేనరికాలు (Cross - cousin marriages): ఈ వివాహాలు రెండు ఉపరూపాల్లో వుంటాయి. అవి ఒకటి పితృవంశీయ మేనరికం కాగా, రెండోది మాతృ వంశీయ మేనరికం. పితృవంశీయ మేనరికంలో ఒక వ్యక్తి తన తండ్రి సోదరి సంతానాన్ని వివాహం చేసుకోవడం జరుగుతుంది. మాతృవంశీయ మేనరికంలో తల్లి సోదరుడి సంతానాన్ని పెళ్ళిచేసుకోవలసి వుంటుంది. వీటినే మేనత్త, మేనమామ పిల్లల మధ్య జరిగే వివాహములుగా కూడ వ్యవహరించుతారు. మేనమామ, మేనకోడలు మధ్య కూడా వివాహము జరుగుతుంది. ఎక్కువ సమాజాల్లో సహపార్శ్వ మేనరికాలు ఆచరణలో వున్నవి. ముఖ్యంగా హిందూ సమాజాల్లో ఇటువంటి వివాహాలకు ఎక్కువ ప్రాధాన్యత వుంది.

3) ద్విపార్శ్వ మేనరికాలు (Bilateral cross marriage) : ఇందులో అటుతల్లి సోదరుడి కుమార్తెను గాని, ఇటు తండ్రి సోదరి కుమార్తెను గాని పెళ్ళి చేసుకొనే హక్కు వుంటుంది. అంటే మేనత్త కూతురు, మేనమామ కూతురు ఇద్దర్లో ఎవరినైనా సరే స్వేచ్ఛగా వివాహమాడడం అనేది ద్విపార్శ్వ మేనరికాలకు ప్రత్యేకత. కొన్ని సందర్భాలలో ఒక వ్యక్తి మేనత్త కూతురుని, మేనమామ కూతురిని కూడా ఏక కాలంలో పెళ్ళి చేసుకోవచ్చును. ఇటువంటి వివాహాలు చాలా అరుదుగా వుంటాయి.

మేనరికాలతో పాటు మరో రెండు అధిగణన వివాహాలు కూడా గిరిజన తెగల్లో ఆచరణలో వున్నాయి. అవి 1) దేవర న్యాయం 2) భార్య భగినీన్యాయం.

1) దేవర న్యాయం (Levirate) : ఈ పద్ధతిలో ఒక వ్యక్తికి తన సోదరుడి మరణాంనంతరం ఆయన భార్యను పెళ్లి చేసుకొనే హక్కు వుంటుంది. అంటే సోదరుడు చనిపోయిన తర్వాత ఆ సోదరుడి భార్యను వివాహమాడడమే దేవర న్యాయం. ఈ దేవర న్యాయం భారతీయ గిరిజన తెగలయిన బగత, సవర, గదబ తెగలలో ఆచరణలో వున్నది. ఈ దేవర న్యాయం మరో రెండు విధాలుగా వుంటుంది. ఒక వ్యక్తి తన అన్న మరణాంతరము, అన్న భార్య అయిన వదినను వివాహం చేసుకోంటే దానిని కనిష్ఠ దేవర న్యాయం (Junior Levirate) అంటారు. ఇక రెండో పద్ధతిలో తమ్ముడి మరణాంతరము, తమ్ముడి భార్యను (మరదలను) వివాహమాడితే, దానిని జ్యేష్ఠ దేవర న్యాయం (Senior Levirate) అంటారు. దేవర అంటే భర్త సోదరుడు అని అర్థం.

భార్య భగినీ న్యాయం : ఒక వ్యక్తి తన భార్య చనిపోయినపుడు తన భార్య చెల్లిని వివాహం చేసుకొంటే, దానిని భార్య భగినీన్యాయం అనవచ్చును. ఇటుపంటి ఆచారం హిందూ సమాజంలోను, గిరిజన తెగల్లోను ఆచరణలో వున్నది.

BRAOU

10.5 వివాహము రకాలు

జీవిత భాగస్వాముల సంఖ్యను బట్టి కూడా మానవ శాస్త్ర వేత్తలు వివాహ రూపాలను వర్గీకరించారు. అంటే ఒక వ్యక్తి ఎంత మందిని వివాహం చేసుకొన్నాడనే విషయం ఈ వర్గీకరణకు ప్రాతిపదిక. వీటిని ప్రధానంగా ఏక వివాహం (monogamy) బహు వివాహము (Polygamy) గా పేర్కొనవచ్చును.

ఏక వివాహము (Monogamy) : ఒక స్త్రీ, ఒక పురుషుడికీ మధ్య వుండే వివాహబంధాన్ని "ఏక వివాహము అనవచ్చును. ఇది అభివృద్ధి చెందుతున్న అన్ని సమాజాలు ఆచారిస్తున్న వివాహ పద్ధతి. ఈ వివాహ పద్ధతులో ఇద్దరే జీవిత భాగస్వాములు. ఈ ఏక వివాహం రెండు రూపాల్లో వుంటుంది. అవి ఒకటి ఏకకాలిక ఏక వివాహము, రెండవది జీవితాంతము ఏక వివాహము. ఏక కాలిన ఏక వివాహములో ఒక నిర్దిష్ట కాలంలో ఒక స్త్రీ, ఒక పురుషుడు మాత్రమే భార్యా భర్తలుగా వుంటారు. ఏ నిర్ధిష్ట కాలములోనైనా ఒకే జీవిత భాగస్వామిని కలిగి వుంటారు. ఏ కారణం చేతనైనా భార్యా భర్తలు విడిపోతే తప్ప పునర్వివాహము చేసుకొనే అవకాశము లేదు. అంటే ఈ విధానంలో పునర్వివాహానికి అస్కారము వుంది. కాని జీవితాంతము ఏక వివాహ పద్ధతిలో భార్య కానీ, భర్తగానీ ఏ కారణం చేతనైనా విడిపోయినా, లేదా ఎవరో ఒకరు మరణించినా కూడా మిగిలిన ఒకరు పునర్వివాహం చేసుకోకుండా జీవితాంతము అలాగే ఉండి పోవాలి. అంటే ఒక వ్యక్తికి జీవితంలో ఒకేసారి మాత్రమే వివాహం జరుగుతుంది. ఈ పద్ధతిలో పునర్వివాహం ప్రశ్నే లేదు.

బహు వివాహము (Polygamy) : ఒక వ్యక్తి ఒకరి కంటే ఎక్కువ మందితో వివాహ సంబంధము కలిగి వుంటే దానిని బహు వివాహం అంటారు. అంటే ఒక వ్యక్తికి ఒకరికంటే ఎక్కువ మంది జీవిత భాగస్వాములు కలిగి వుండడమనే లక్షణము. బహు వివాహాన్ని తిరిగి మూడు ఉపరూపాలుగా గుర్తించారు. అవి 1) బహు భార్యత్వము 2) బహు భర్త్ర్ృత్వము 3) బహు భార్యా భర్తృత్వము.

1) బహు భార్యత్వము (polygyny) : ఒక నిర్ణీత కాలములో ఒక వ్యక్తికి ఒకరి కంటే ఎక్కువ మంది స్త్రీలను భార్యలుగా కలిగి వుండటాన్ని బహు భార్యత్వమని చెప్పవచ్చును. బహుభార్యత్వము కొన్ని సమాజాల్లో కొన్ని అనివార్య పరిస్థితులవల్ల ఆచరించివలసి వస్తుంది. కొన్ని ఆదిమ జాతులైన, నాగా, గోండు, బైగా, బగత, కొండ దొర, ఒరియాన్ మొదలగు వాటిలో ఇటువంటి వివాహాలు ఆచరణలో వున్నాయి. ఈ వివాహ పద్ధతిలో రెండు రకాలున్నాయి, ఒకటి భగినీ బహు భార్యత్వం, రెండవది అభగనీబహు భార్యత్వం. భగినీ బహు భార్యత్వం అంటే, అక్కా చెల్లెళ్ళు ఒకే భర్తను కలిగి వుండడము. అభగినీ భార్యత్వంలో ఒక భర్తకు జీవిత భాగస్వాములు లేక సహవర్తులు అంతా అక్క చెల్లెలు కావాల్సిన అవసరం లేదు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లో వున్న గిరిజన గ్రామాల్లో ఇటువంటి వివాహ పద్ధతి వున్నది. ఒక గిరిజన గ్రామములోని పెద్ద ఏ తెగకు చెందినా, అతను ఎక్కువ ఆస్థి పరుడైతే, ఇద్దరు లేక ముగ్గురు, అంతకన్నా ఎక్కువ మంది స్త్రీలను పెళ్ళి చేసుకొంటాడు. ఈ విధమైన వివాహం మూలంగా అతనికి ఎక్కువ అంతస్తు, గౌరవము ప్రాప్తిస్తుంది. బహు భార్యత్వము అన్నది పురుషాధిపత్యం ఎక్కువగా వున్న తెగల్లో ఆచరణలో వున్నది.

బహు భార్యత్వానికి కారణములు : బహు భార్యత్వం ఒక సాంప్రదాయంగా కొనసాగడం వెనుక పలు సామాజిక, ఆర్థిక కారణాలను పరిశీలిస్తే ఈ క్రింద తెలిపిన కారణములను పరిగణించవచ్చును.

1) స్త్రీల సంఖ్య ఎక్కువగా వుండి, పురుషులు తక్కువ సంఖ్యలో వున్న సమాజాల్లో ఈ పద్ధతి కొనసాగుతున్నది. 2) ఆర్థిక పరిస్థితి చితికి పోయిన కొన్ని సమాజాల్లో ఆడపిల్లల తల్లి తండ్రులు వివాహ సమయంలో వరకట్నం ఇచ్చుకోలేని స్థితిలో వుండడం కూడా ఒక కారణమనవచ్చును. 3) సంతాన హీనులు, పునరుత్పత్తి శక్తి లోపించడం వంటి జైవిక కారణాలు కూడా బహుభార్యత్వానికి కారణాలు. 4) కొన్ని తెగల్లో తమ హోదాకు చిహ్నంగా భావించడము కూడా ఒక కారణంగా భావించవచ్చును. 5) కొన్ని తెగల్లో, ఒక పురుషుడు, ఎక్కువ మంది స్త్రీలను భార్యలుగా కలిగి వుండడం వలన ఆర్థిక స్వయం పోషణకు ఎటువంటి సమస్య వుండదనే భావన కూడా కారణమని చెప్పవచ్చును.

2) బహు భర్తృత్వం (Polyandry) : ఒక స్త్రీ ఏక కాలంలో ఒకరి కంటే ఎక్కువ మంది భర్తలను కలిగి

BRAOU

వుండటాన్ని బహు భర్తృత్వం అని చెప్పవచ్చును. ఈ పద్ధతి వివాహము ఇప్పటికీ కొన్ని ఆదిమ జాతుల్లో, కులాల్లో ఆచరణలో వుంది. నీలగిరి కొండలలో నివసిస్తున్న తోడాలు (Todas), ఉత్తర ప్రదేశ్‌లో ఖాసాలు, టిబిట్ ప్రాంతములో వున్న లెప్చాలు, అలాగే కేరళ లోని నాయర్ జాతి వారు ఈ పద్ధతిని అనుసరించేవారు. మన భారత దేశములోని ప్రజలు, భారత పురాణం ఆధారంగా, పంచ పాండవులకు, ద్రౌపది ఒక్కతే భార్యయని నమ్ముతున్నారు. ఇటువంటి వివాహ పద్ధతి తోడా తెగలో వుండటాన్ని బట్టి, వారు పాండవ వంశానికి చెందినట్లుగా భావించుచున్నారు.

బహు భర్త్ర్తృత్వం రెండు రకాలుగా విభజింపబడింది. 1) సోదర బహు భర్తృత్వం 2) సోదరేతర బహు భర్తృత్వము. సోదర బహు భర్తృత్వం ప్రాచీన కాలంలో అతి సాధారణమైన వివాహరూపము. ఈ పద్ధతిలో ఒక స్త్రీ భర్తలందరూ ఏకోదరులైవుంటారు. అంటే అన్నదమ్ములంతా కలసి ఒకే మహిళను వివాహం చేసుకొంటారు. ఉదాహరణకు ఖాసీ తెగ. ఖాసీ తెగలోని కుటుంబానికి చెందిన ఒక వ్యక్తికి భార్య అయితే, ఆమె అతని సోదరులందరికీ భార్య గానే వుంటుంది. ఆ స్త్రీ కూడా తన భర్త అన్నదమ్ములందరినీ సహ జీవన భాగస్వాములుగా భావించుతుంది. వారందరూ ఆమెతో లైంగిక సంబంధాలు కల్గి కాపురం చేస్తారు. ఇటువంటి ఉమ్మడి కాపురంలో భార్య గర్భం ధరించితే భర్తలందరూ కలిసి ఒక ఉత్సవం నిర్వహిస్తారు. ఇటువంటి ఉత్సవం ద్వారా పుట్టబోయే బిడ్డకు తండ్రి ఎవరనేది నిర్ణయిస్తారు. తోడా తెగలో కూడా ఇటువంటి ఆచారమున్నది.

సోదరేతర బహు భర్తృత్వంలో ఒక స్త్రీ వివాహం చేసుకొనే వారంతా సోదరులు కావలసిన పనిలేదు. ఈ పద్ధతి వివాహంలో కూడా రెండు విధాల వివాహములున్నాయి. 1) ఒక స్త్రీ ఏక కాలంలో వివాహం చేసుకొన్న పురుషులంతా ఒకే గోత్రానికి చెందిన వారైతే దానిని స్వగోత్రీయ బహు భర్తృత్వం అంటారు. ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్‌లోని జౌన్సర్, బవార్ ప్రాంతపు ఖాసా తెగ. ఇందులో రెండవ పద్ధతి ఏమిటంటే, సోదరేతర బహు భర్తత్వం లార్ స్వగోత్రీయులు కానివాళ్ళను, ఒక స్త్రీ ఏక కాలంలో అనేకమంది భర్తలను కలిగి యుండటం. ఒక స్త్రీకి భర్తలుగా వున్న వారంతా పరస్పర బంధుత్వం లేని వారై వుంటారు. నేటి సమాజాల్లో ఇటువంటి వివాహ పద్ధతి చాలా అరుదుగా కనిపించుచున్నది.

బహు భర్తృత్వానికి కారణములు : స్త్రీ జనాభా నాటికీ క్షీణించుతున్న సమాజాల్లో ఇటువంటి వివాహ పద్ధతి ఆచరణలో వున్నది. ముఖ్యమైన కారణాలు 1) స్త్రీ, శిశువుల మరణాల సంఖ్య పెరగడం 2) కొన్ని తెగల్లో ఆడ శిశువు పుట్టగానే చంపేసే దురాచారం వుండటం 3) అండమాన్ దీవుల ప్రాంతాల్లో కొన్ని తెగల్లో జైవిక పరమైన కారణాల వలన ఆడ శిశువులు చాలా తక్కువగా పుట్టడం 4) కన్యాశుల్కం, ఓలి వంటి ఆర్థిక కారణాలు ఇమిడి వున్న కొన్ని తెగల్లో, ఇద్దరు లేక ముగ్గురు యువకులు కలిసి ఒక యువతిని కొనుక్కోవడం. ఆడ శిశువు పుట్టగానే చంపివేసే సంప్రదాయం, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ ఆచరణలో వున్నది. అదేవిధంగా ప్రస్తుతం, కొంత మంది దంపతుల్లో గర్భము దాల్చిన స్త్రీలు స్కానింగ్ యంత్రము ద్వారా పుట్టబోయే శిశువు ఆడపిల్లయని నిర్ధారణ అయిన వెంటనే గర్భస్రావము చేసుకొంటారు. దీనికి ముఖ్య కారణం వరకట్న దురాచారమేనని చెప్పవచ్చును. రాబోయే కాలంలో జనాభాలో స్త్రీల సంఖ్య తగ్గిపోతుంది.

3) బహుభార్యా భర్తృత్వము : కొన్ని తెగల్లో బహు భార్యత్వం, బహు భర్తృత్వం రెండూ కలిసి వుంటాయి. ఈ పద్ధతిలో ఏ నిర్దిష్ట కాలంలోనైనా ఒక పురుషునికి, అనేక మంది భార్యలు, ఒక స్త్రీకి అనేకమంది భర్తలు వుండవచ్చును. అలాగే ఒక స్త్రీని అనేకమంది భర్తలతోపాటు, అనేక మంది సవతులు కూడా వుంటారు. అంటే, ఒక వ్యక్తి కేవలం తనకుమాత్రమే చెందిన భార్యను కల్గివుంటూ, అటు బహుభర్తృత్వంతో కూడా ఒకడుగా వుంటాడు. ఉమ్మడి భార్య వున్నట్లే, వ్యక్తిగతంగా కూడా భార్యలను కలిగి వుంటారు. అంటే స్వంత భర్త, ఉమ్మడి భర్తలు, స్వంత భార్య, ఉమ్మడి భార్యలు కలిగి వుండే సాంప్రదాయాన్నే బహు భార్య భర్తృత్వమని చెప్పవచ్చును. ఉదాహరణకు ఖాసాతెగ. ఇటువంటి బహు వివాహ పద్ధతి కొంతకాలం వరకు కొన్ని తెగల్లో కొన సాగుతూ వచ్చింది. కాని దుష్పరిణామాలైన కక్షలు, గొడవలు, కార్పణ్యాలు పెరగడం, కలతలు చెలరేగడం, స్త్రీల ఆరోగ్య క్షీణత, మహిళల వ్యతిరేకత, ప్రతిఘనటల మూలంగా ఇదొక దురాచారమని భావించి, చట్టరీత్యా నిషేధింపబడుతున్నది. ఆరోగ్య రీత్యా ఈ పద్ధతి మంచిది కాదని, ఇటువంటి పద్ధతి ద్వారా జరిపే లైంగిక సంపర్కములవలన ఎయిడ్స్ వ్యాధి వచ్చే అవకాశాలు మెండుగా వుంటాయని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

BRAOU

10.6 వివాహ విధులు

వివాహ సంస్థకు కొన్ని విధలుంటాయి. ఆ విధులేమిటంటే 1) జైవిక విధులు 2) ఆర్థిక విధులు 3) సామాజిక విధులు 4) విద్యా విధులు.

జైవిక విధులు : అన్ని రకాల జంతువులలో లైంగిక సంపర్కము ద్వారానే సంతాన ఉత్పత్తి జరుగుతుంది. మానవులు కూడా సంతాన ఉత్పత్తి కోసం లైంగిక సంబంధాలను ఏర్పరచుకొంటారు. చాలా సమాజాల్లో ఇటువంటి లైంగిక సంబంధము వివాహము ద్వారానే సంప్రాప్తిస్తుంది. జంతువులతో లైంగిక సంపర్కము కొన్ని ఋతువులలోనే వుంటుంది. కాని మానవులతో శాశ్వతంగా కొనసాగుతుంది. స్త్రీ, పురుషుల మధ్య లైంగిక సంబంధము వివాహం ద్వారానే వుండాలనే నియమము కొన్ని సమాజాల్లో వుండదు. కాని చాలా సమాజాల్లో, సంతాన ప్రాప్తి వివాహం ద్వారానే సంభవించితేనే, అటువంటి సంతానాన్ని సమాజము ఆమోదించబడుతుంది. వివాహం అనేది కొన్ని నియమాల్ని అనుసరిస్తూ ఏర్పడ్డ శాశ్వత బంధము. ఈ నియమాల్ని సమాజాలే నిర్ణయించుతాయి. దంపతులు, ఒకరితో మరొకరు లైంగిక పరమైన హక్కులు కలిగి వుంటారు. చట్టపరమైన లైంగిక సంపర్కము, వివాహము క్రమబద్ధీకరణ చేస్తుంది. లైంగిక పరమైన సంతృప్తికి, సంతాన ప్రాప్తికి, వివాహము ఒక సాధనం లాగా పనిచేస్తుంది. వివాహం ద్వారా ప్రత్యుత్పత్తి జరిగి, సమాజం కొనసాగడానికి వివాహ వ్యవస్థ దోహదపడుతుంది. సంతాన ప్రాప్తి ద్వారా దంపతులకు, సమాజంలో వారికొక స్థానం, అంతస్థు ఆపాదించబడుతుంది.

ఆర్థిక విధులు : శ్రమ విభజన, లింగభేదము , వయో బేధము ఆధారంగా వుంటుంది. ఈ శ్రమ యొక్క ఫలితాన్ని పంచుకొనేందుకు సమాజము ఒక పద్ధతిని అనుసరించుతుంది. దీనికి వివాహం ఒక సాధానంగా ఉపయోగపడుతుంది. వ్యక్తి స్థాయిలోను, అంతర్ వ్యక్తిగత స్థాయిలోను, వ్యవస్థాపరమైన శ్రమ విభజననను ఆచరించడములోను, వివాహ సంస్థ కీలక పాత్ర వహించుతుంది. తమకు కావలసిన దైనందిన అవసరాలను తీర్చుకోవడానికి వివాహం అవసరము ఎంతైనా వుంటుంది. దంపతులు, ఇతరుల సహకారము లేకుండానే తమ నిత్యవసరాలు తీర్చుకోవడానికి వివాహము అనుకూల పడుతుంది. స్త్రీ, పురుషుల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించి, మానవ మనుగడ కొనసాగడానికి, వారి అవసరాలను తీర్చుకోడానికి కావలసిన ఆర్థిక సంపత్తిని సమకూర్చుకునే విధులను వివాహ సంస్థ నెరవేర్చుతుంది.

BRAOU

సామాజిక విధులు : ఒక వ్యక్తి యొక్క వంశాన్ని కొనసాగించడముతో వివాహ సంస్థ కీలక పాత్రవహించుతుంది. వివాహం ద్వారా బంధుత్వ వ్యాప్తి జరుగుతుంది. వివాహ మనేది ఆలుమగల కలయిక మాత్రమే కాదు. ఆ ఇద్దరికి చెందిన చుట్టాల కలయికకూడా. వివాహ వ్యవస్థే కుటుంబ ఆవిర్భానకు నాంది. బంధుత్వము కొనసాగడానికి, ఇద్దరి వ్యక్తుల మధ్య సంబంధాలు కొనసాగడానికి, ఒక బంధు వర్గ సమూహాన్ని మరొక బంధు సమూహంతో సందాన పరచడానికి, వివాహ సంస్థ ఉపకారిగా పని చేస్తుంది. వివాహతంతు, కార్యక్రమం బంధువులందరికీ ఒక చోట చేర్చుతుంది. అందుపలన బంధువుల మధ్య ఘటిష్టమైన బంధము ఏర్పడుతుంది. సమాజ వ్యాప్తికి వివాహ వ్యవస్థ దోహదపడుతుంది.

విద్యావిధులు : వివాహం ద్వారా జన్మించిన పిల్లలకు, విద్యా బుద్ధులను నేర్పడం, నేర్పించడము, తల్లితండ్రుల బాధ్యత. బాల్యదశలో ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులు, మరియు చుట్టాలపై ఆధారపడి జీవిస్తారు. ఈ విధంగా ఆధారపడి జీవించే పిల్లల బాధ్యత తల్లితండ్రులది. పెరుగుతున్న శిశువు, తనకు కావలసిన సంస్కృత లక్షణాలను నేర్చుకోవడమనేది తల్లి తండ్రులు, మిగిలిన కుటుంబ సభ్యుల ద్వారానే సౌలభ్యమవుతుంది. సమాజంలో ఒక వ్యక్తిగా, తనపై తాను ఆధారపడి బ్రతుకగల సామర్థ్యమును సంపాదించుకొనే శిక్షణ కుటుంబము ద్వారానే ప్రాప్తిస్తుంది. ఒక పౌరునిగా తీర్చి దిద్దడములో కుటుంబము, వివాహ వ్యవస్థల పాత్ర చాలా వరకు ఉంటుంది. సంస్కృతి ఒక తరం నుండి, మరొక తరానికి చేర్చే బాధ్యత, వివాహ వ్యవస్థ, తల్లితండ్రుల కప్పగించింది. సాంస్కృతిక, విద్యా శిక్షణ లేకపోతే మానవ సంస్కృతికి మనుగడే వుండదు. మానవుడు తన జీవితాన్ని కొనసాగించడానికి, సంస్కృతి ఉనికి, మనుగడకు ప్రాప్తిని, వివాహ సంస్థ విద్యావిధిని నిర్వర్తిస్తుంది.

10.7 భాగస్వామిని లేక సహవర్తిని ఎంచుకొనే పద్ధతులు

సహపర్తిని ఎంచుకోవడమనేది ప్రాంతాలను బట్టి, సంస్కృతులను బట్టి, ఆచార వ్యవహారాలను బట్టి, సాంప్రదాయాలను బట్టి వుంటుంది. భారతీయ తెగల్లో సహవర్తిని సంపాదించుకొనే మార్గాలను మానవ శాస్త్ర వేత్తలు మూడు రకాలుగా వర్గీకరించారు. 1) వధూవరుల ఎంపిక పద్ధతిలో చర్చలు, సంప్రదింపులు ప్రధానమైనవి 2) వధూవరుల ఎంపికలో సంప్రదింపులకన్నా, ధనం, కట్న కానుకలు, ఓలికి ప్రాధాన్యత వుంటుంది. 3) వధూవరుల ఎంపికతో బలపంతపు వివాహాలు ఉంటాయి. ఈ వివాహ పద్ధతుల్లో సహపర్తిని సంపాదించుకోవడం ఏకపక్షంగా వుంటుంది. భారతీయ గిరిజనుల్లో భాగస్వామిని ఎన్నుకొనే పద్ధతులను ఈ క్రింద వివరించబడింది.

1. సంప్రదింపుల ద్వారా సహవర్తిని పొందడం (Marriage by negotiations)

పెళ్ళి వయస్సు వచ్చిన పిల్లల తల్లి తండ్రుల మధ్య, సంప్రదింపులు, చర్చల ద్వారా వివాహం నిశ్చయించితే దానిని సంప్రదింపుల ద్వారా జరిగే వివాహ మనవచ్చును. ఇది దీర్ఘకాలం కొనసాగే పద్ధతి మరియు చిరపరిచితుల వ్యక్తుల మధ్య జరిగే ప్రక్రియ. ఈ పద్ధతిలో మొదట వధువు తరపున వాళ్ళుగానీ, మధ్యవర్తుల ద్వారా గానీ, కట్న కానుకలు, ఓలి విషయానికి సంబంధించిన విషయాల్ని చర్చిస్తారు. ఇటువంటి వివాహాలు హిందూ సమాజంలోని ఎక్కువ జాతులు వారు ఆచరించుతారు. ఈ పద్ధతి ద్వారానే సంగిని ఎన్నిక చేసుకొంటారు. ఉదాహరణకు మనదేశంలోని చెంచు, హో, సంతాల్, అండమాన్ దీవుల్లోని తెగల్లో, ఆఫ్రికన్ ఇడూరీల్లో ఇటువంటి పద్ధతి వున్నది.

2. వినిమయం ద్వారా సహవర్తిని పొందటం (Marriage by exchange)

రెండు కుటుంబాల మధ్య వధూవరుల పరస్పర మార్పిడిని వినిమయ వివాహం అంటారు. రెండు కుటుంబాల మధ్య రెండుకంటే ఎక్కువ వివాహాలు జరిగినప్పుడు ఈ రకమైన పద్ధతికి ఆస్కారం వుంటుంది. వధువు సోదరుడు వరుని సోదరిని వివాహం చేసుకోవడం ద్వారా వైవాహిక బంధము, వినిమయ బంధం అవుతుంది. ఈ బంధము వలన రెండు కుటుంబాల మధ్య సంబంధ బాంధవ్యాలు ధృఢమవుతాయి. ఇటువంటి వివాహ పద్ధతిని "కుండ మార్పిడి" అని కూడా అంటారు. ఉదాహరణకు భిల్‌తెగలో ఈ పద్ధతి వుంది. భారత దేశంలోని కుల వ్యవస్థలో కూడా "కుండ మార్పిడి" పద్ధతి వివాహాలు కొన్ని కుటుంబాల మధ్య వున్నవి.

3. సేవ ద్వారా సహవర్తిని పొందడం (Marriage by service)

ఒక యువతిని పెళ్ళాడాలను కొన్న వ్యక్తి ఆ యువతి తల్లి తండ్రులు నిర్ణయించిన "ఓలి" చెల్లించలేని పరిస్థితులలో ఆ యువతి ఇంట్లో కొంత కాలం సేవ చేయవలసి వుంటుంది. ఎంత కాలం సేవ చేయాలన్నది, ఆ యువతి తల్లి తండ్రులు నిర్ణయించిన దాన్నిబట్టి వుంటుంది. ఓలి సొమ్మును సేవల రూపంలో ఆ యువకుడు పూర్తిగా చెల్లించేంతవరకు వివాహం జరుగదు. ఈ సేవ చేస్తున్న కాలంలో ఆ యువతీ యువకుల మధ్య స్నేహ సంబంధాలు పెరిగి లైంగిక చర్యలకు దారితీస్తే తద్వారా ఈ యువతి గర్భం దాల్చితే ఆ యువకుడే బాధ్యత వహించాల్సి వుంటుంది. ఆమెను వివాహం చేసుకోవడమే కాకుండా, వివాహ సందర్భముగా, బంధువులకు, గ్రామస్థులందరికీ అతనే విందు ఏర్పాటు చేయాలి. వివాహానికి అయ్యే ఖర్చులు కూడా పెళ్ళి కొడుకే భరించాల్సి వుంటుంది. ఈ ఆచారం చోటా నాగపూర్ ప్రాంతంలోని సంతాల్ తెగలో వుంది. ఈ పద్ధతి "ఓలి" ఆచారమున్న సమాజాల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

4. ప్రయోగం ద్వారా వివాహం (Marriage by trail) :

ఇది ప్రాచీనకాలములో వున్న స్వయంవరానికి సారూప్యత కలిగి వుంటుంది. రాజస్థాన్‌లోని భిల్ గ్రామాల్లో ప్రజలు హోళీ పండుగ రోజున ఒక చోట గుమిగూడి ఆ గ్రామ యువతీ యువకులకు పోటీ నిర్వహిస్తారు. ఈ పోటీల్లో యువకుల ధైర్య సాహసాలు పరీక్షించి గెలుపొందిన యువకులకు ఆ గ్రామంలోని ఏ యువతినైనా పెళ్ళిచేసుకొనే స్వేచ్ఛ ఇస్తారు. ఈ ఉత్సవంలో భాగంగా ఒక ఎత్తైన చెట్టుకుగానీ, స్తంభానికి కాని ఉట్టికట్టి, ఆ ఉట్టిలో బెల్లం, టెంకాయవంటివి ఉంచుతారు. ఆ యువకులంతా వలయాకారంగా ఏర్పడి ఆ ఉట్టిమీద వున్న

BRAOU

టెంకాయను అందుకోవడానికి ప్రయత్నించాలి. ఎవరు ముందుగా చెట్టు లేదా స్థంభాన్ని ఎక్కి ఆ ఉట్టిని భేదించి టెంకాయ పగలుగొడతారో వారు విజేత అవుతారు. యువకులు ఇటువంటి ప్రయత్నం చేస్తుంటే యువతులంతా వారి చుట్టు గుమికూడి అల్లరి చేస్తూ, కేరింతలు కొడుతూ, ఆటపట్టిస్తుంటారు. యువతులు వారిని చెట్టునుకాని, స్తంభాన్ని గాని ఎక్కకుండా అడ్డుతగులుతూ గేలి చేస్తుంటారు. అయినప్పటికీ అవన్నీ భేధించుకొని గెలుపొందిన వ్యక్తికి ఆ సమూహంలో ఏ యువతినైనా ఎన్నుకొని, తనతో తీసుకొని వెళ్ళే హక్కు వుంటుంది. భిల్ తెగలోని యువకులు పాటించే పద్ధతుల్లో ప్రయత్నం లేక ప్రయోగం పద్ధతి ప్రధానమైనది.

5. పరీక్ష విధి వివాహం (Probationary Marriage)

కొన్ని తెగల్లో స్త్రీ, పురుషులు తాత్కాలికంగా కలిసి ఉండి పరస్పరము అర్థం చేసుకొన్న తర్వాతే శాశ్వత వివాహ బంధంలో ప్రవేశిస్తారు. ఈ పద్ధతి ద్వారా పెళ్ళి చేసుకోదలచుకొన్న యువితీయువకులు కొంత కాలం ఒక చోట కలిసి వుంటారు. ఈ విధంగా నివసిస్తున్న కాలంలో ఇద్దరి మధ్య భార్యభర్తలకుండే అన్ని రకాల సంబంధాలు వుంటాయి. ఇటువంటి సహజీవనంలో ఒకరికొకరు నచ్చితేనే ఆ బంధం కొనసాగుతుంది. లేకుంటే విడిపోతారు. విడిపోయే పరిస్థితి సంభవించితే, తాత్కాలికంగా భార్యగా వున్నందుకు పురుషుడు ఆ స్త్రీకి కొంత సొమ్ము చెల్లించాలి. ఇటువంటి పద్ధతి, మణిపూర్‌లోని కూకీ తెగలో ఆచరణలో వుంది.

6. అనాహూత వివాహం (Marriage by intrusion)

ఈ వివాహ పద్ధతిలో స్త్రీ ఇష్టా యిష్టాలతోనే ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. అంటే స్త్రీకి తను ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకొనే హక్కు ఉంటుంది. "హో" తెగలోని యువతి తనకు నచ్చిన, ఇష్టపడిన యువకుడిని వివాహము చేసుకోవలెనను కొంటే, ఆ యువకుడి ఇంటిలోకి బలవంతంగా చొరబడి, చివరకు ఆ యువకుడు తనకు ఇష్టంలేదన్నా వదలకుండా ఆ ఇంటికోడలిగి ప్రవర్తించి కుటుంబంములో మిగిలిన సభ్యుల మన్ననలను పొందడానికి ప్రయత్నిస్తుంది. అబ్బాయి తల్లి, తండ్రులు ఆమెను ఎన్ని హింసలకు గురిచేసినా, ఎంత కాదన్నా ఆ ఇంటిని వదలి వెల్లదు. చివరకు ఆ యువకుడు, అతడి తల్లి తండ్రులు అమ్మాయి ప్రవర్తనకు తలవంచి, పెళ్ళి చేసుకోవడానికి అగీకారము తెలుపుతారు. ఆ తర్వాత ఆ యువతి యువకులకు పెద్దల సమక్షంలో పెళ్ళి చేసేటటువంటి ఆచారము "హో" తెగలోవుంది. మధ్యప్రదేశ్‌లోని కుమార్ తెగ లోని యువతీ, యువకులు ప్రేమించుకొని లైంగిక సంపర్కము ద్వారా స్త్రీ గర్భం దాల్చితే పురుషుడే భాద్యతను విస్మరించే వీలులేదు. ఏ పురుషుడి ద్వారానైతే తాను గర్భవతి అయ్యిందో ఆ పురుషుడి ఇంట్లోకి చొరబడి, చట్టబద్ధంగా భార్యగా గుర్తింపు పొందే స్వేచ్ఛ ఈ తెగలో స్త్రీలకు వుంది.

7. అపహరణ ద్వారా వివాహ పద్ధతి (Marriage by capture)

బలవంతపు పెళ్ళిళ్ళ లో అపహరణ ద్వారా జరిగే వివాహం ప్రధానమైనది. ఈ పద్ధతిలో వధువుని అపహరించుకొని పోయి వివాహం చేసుకోవడం జరుగుతుంది. భారతీయ తెగల్లో ఈ వివాహ పద్ధతి ఎక్కువగా కన్పిస్తుంది. ఇది మూడు ప్రధాన రూపాల్లో వుంటాయి. ఒకటి శత్రు శిబిరంమీద దాడి చేసి అక్కడి యువతులను అపహరించుకొని వచ్చి వివాహం చేసుకోవడం. ఉదాహరణకు బ్రెజిల్, వెనెజులా వంటి లాటిన్ అమెరికన్ సమాజాల్లో యువకులు ఈ పద్ధతిని పాటించుతారు. ఇది నాగాల్లో కూడా వుంది.

రెండవ పద్ధతి, వ్యక్తిగత స్థాయిలో జరుగుతుంది. ఈ పద్ధతిలో యువతి ఇష్టంతో పనిలేకుండానే యువతులకు ప్రేమరాయబారం పంపిస్తారు. దానికి అంగీకరించకపోతే ఆ యువతిని వలచిన యువకుడు బలవంతంగా ఎత్తుకుపోయి వివాహం చేసుకొంటాడు. బీహారులోని బిర్హోరు, రాజస్థాన్ భిల్లులు, తమిళనాడులో బడగాలు, ఆంధ్రప్రదేశ్‌లోని సవర తెగల్లో ఈ వివాహ పద్ధతి ఆచారణలో వున్నది.

మూడవరకం పద్ధతి ఏమిటంటే, యువతీ యువకులు ప్రేమించుకొని, పెళ్ళి చేసుకోవడానికి కావలసిన ఆర్థిక సదుపాయము లేనప్పుడు, వారి, వారి కుటుంబ సభ్యులే వారిని అపహరణకు పోత్సహిస్తుంటారు. పెళ్ళికాని కూతురు ఇంట్లో వుండడం వలన తమకు చెడ్డపేరు వస్తుందని భావించి కొన్నిసార్లు ఆమె తల్లి తండ్రులే ఎవరో ఒక యువకుడిని చూసి తమ కూతుర్ని ఎత్తుకొని పోవలసినదిగా కోరుతారు. ఇటువంటి తతంగములో మొదట తమ

BRAOU

మేనరికపు సంబంధాలకే ప్రాధాన్యత ఇస్తారు. ఆ యువకుడు వచ్చి అమ్మాయిని అపహరించుకుపోయినపుడు వారంతా ప్రతి ఘటించినట్లు నటిస్తారు. ఆర్థిక పరమైన కారణాలవలనే యువతుల తల్లి తండ్రులు ఇటువంటి వివాహ పద్ధతిని ప్రోత్సాహించుతారు. బీహార్ రాష్ట్రంలోని 'బిర్ హోర్' తెగలోనైతే యువకులు తాము వలచిన యువతుల కోసం సంతలోనో, తిరునాళ్ళలోనో, జాతరలోనో ఒక చోట కాచుకొని వుండి ఆయువతులు అటువైపు రాగానే వెంటనే కుంకుమతో తను ఇష్టపడిన యువతి నుదుటన బొట్టు పెడుతాడు. అలా బొట్టు పెట్టిన యువతికి ఇష్టం వున్నా లేకున్నా ఆ యువకుడిని వివాహం చేసుకొన్నట్టే లెక్క.

పరిగ్రహణ వివాహమనే ఆచారంకూడా కొన్ని తెగల్లో వుంది. ఇది రెండు రూపాల్లో వుంటుంది. ఒకటి భౌతిక పరిగ్రహణం రెండవది ఆచార పరిగ్రహణం. భౌతిక పరిగ్రహణంలో ఒక వ్యక్తి తను వలచిన స్త్రీని ఆమె, ఇష్టాయిష్టాలు ఎలా వున్నా భౌతికంగా ఎత్తుకు పోయినట్లయితే దానిని భౌతిక పరిగ్రహణం లేదా కరపరిగ్రహణం అంటారు. ఉదాహరణకు గోండు, నాగా, హో, ముత్తువన్ తెగలు ఇటువంటి భౌతిక పరిగ్రహణంని పాటిస్తున్నాయి.

ఆచార పరిగ్రహణంలో ఒక వ్యక్తి తాను కోరుకున్న స్త్రీని వివాహం చేసుకోవడానికి అవకాశం రానప్పుడు ఆమె కోసం దారికాచి హఠాత్తుగా ఆమెనుదుట కుంకుమ దిద్దుతాడు. అలా ఏ స్త్రీకి కుంకుమదిద్దినా ఆ ఇద్దరికీ వివాహం అయినట్టే లెక్క. కొన్నిసార్లు ఇటువంటి వివాహం సందర్భముగా ఘర్షణలు, దొమ్మీలు కూడా జరుగుతాయి. ఈ ఆచార పరిగ్రహణం ఖరియా, బిర్‌హోర్ తెగల్లో వుంది.

8. సహ పలాయనం ద్వారా సహవర్తిని పొందడం (Marriage by elopement)

మనసులు కలసిన ఇద్దరు యువతీ యువకులు ఒకరినొకరు పరస్పరం ప్రేమించుకొని కలిసి జీవించడం కోసం రహస్యంగా వెళ్ళి పోయే పద్ధతినే లేచిపోవడం లేక సహ పలాయనంగా పేర్కొనవచ్చును. ఈ పద్ధతి ద్వారా ప్రేమించిన యువతీ, యువకుడు వాళ్ళ తల్లితండ్రులను ధిక్కరించి తమ ప్రాంతాన్ని వదలివెళ్ళి వివాహం చేసుకొంటారు. ఈ రకపు సహ భాగస్వామిని ఎన్నుకొనే పద్ధతి దాదాపు అన్ని రకాల సమాజాల్లోను వుంది. ఉదాహరణకు గోండు, బగత, సవర, ఖోండు తెగలతో ఇటు వంటి పద్ధతి వుంది. ఈ తెగల్లో యువతీ, యువకుల ప్రేమను తల్లి, తండ్రులు ఆమోదించినప్పుడు ఆ ఇద్దరు రహస్యంగా తమ ఊరు వదలి దగ్గరల్లోని అడవికో, మరో గ్రామానికో వెళ్ళి కొంతకాలం కలసి జీవిస్తారు. ఈ విషయం తెలుసుకొన్న బంధువులు వెళ్ళి వారిని, తిరిగి తమ సమూహానికి ఆహ్వానించి, ఆదరించడమో లేక ఆ జంట తమకు తాము తిరిగి వచ్చి భార్యా భర్తలుగా జీవించడమో జరుగును.

BRAOU

అనులోమ (Hypergamy) - ప్రతిలోమ (Hypogamy) వివాహాలు

వైదికకాలం నుండి ఉనికిలో వున్న చతుర్వర్ణ సిద్ధాంతము ప్రకారం సామాజిక క్రమశ్రేణి (social hierarchy) రీత్యా జన సముదాయాలు నాలుగు స్థరాలుగా విభజింపబడ్డాయి. వైదిక కాలంలో కూడా వివాహాలు ఈ రకమైన క్రమశ్రేణిలో జరిగేవి. వర్ణ వ్యవస్థ వేదకాలంలో ఏర్పడినట్లు ఆధారాలున్నాయి. ఆ కాలంలో వర్ణాంతర వివాహాలు అనుమతించబడింది. కుల వ్యవస్థ ఏర్పడిన తర్వాత అంతర్వివాహాలు మాత్రమే ఆమోద యోగ్యమైనవిగా పరిగణించబడ్డాయి. వర్ణాంతర వివాహాలలో కూడా, అగ్రవర్ణం స్త్రీని తక్కువ వర్ణం పురుషుడు పెళ్ళి చేసుకోవడాన్ని ఈ వర్ణ వ్యవస్థ నిషేధించింది. ఉదాహరణకు, బ్రాహ్మణవనిత, ఆ వర్ణంలోని వారినే పెళ్ళి చేసుకోవాలి, మిగిలిన వర్ణాలలో పురుషుల నెవ్వరిని వివాహ మాడరాదు. వర్ణాంతర వివాహాలు రెండు రకములుగా వుంటాయి. ఒకటి అనులోమ (Hypergamy) వివాహము, రెండవది ప్రతిలోమ (Hypogamy) వివాహము.

1) అనులోమ వివాహం (Hypergamy) : ఉన్నత శ్రేణి లోని పురుషుడు తన శ్రేణిలోనేగాక, క్రింది శ్రేణికి సంబంధించిన స్త్రీలను వివాహం చేసుకొన్నట్లయితే దానిని 'అనులోమ' వివాహ మనవచ్చును. అంటే ఉన్నత కులానికి చెందిన పురుషులు తమ కులంలో స్త్రీలనే కాకుండా, కింది కులాల (తక్కువ)లోని స్త్రీలను కూడా వివాహం చేసుకోవచ్చును. వర్ణ వ్యవస్థలో కూడా పురుషుడు బ్రాహ్మణుడైతే, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర స్త్రీలను, పురుషుడు క్షత్రియుడైతే, క్షత్రియ, వైశ్య, శూద్ర స్త్రీలను, పురుషుడు వైశ్యుడైతే, వైశ్య, శూద్ర స్త్రీలను, పురుషుడు శూద్రుడైతే, శూద్ర స్త్రీలను మాత్రమే వివాహం చేసుకోవలనని నియమము వుండేది. ఇలా తమ

సామాజిక హోదా కంటే, తక్కువ సామాజిక హోదాలో వున్న వారిని పెళ్ళి చేసుకొంటే అది అనులోమ వివాహ మనబడుతుంది.

2. ప్రతిలోమ వివాహం (Hypogamy) : ఒక వ్యక్తి తన సామాజిక హోదా కంటే ఎక్కువ హోదా కలిగిన వారిని వివాహం చేసుకొన్నట్లయితే, ప్రతిలోమ వివాహమవుతుంది. వేదకాలపు సామాజిక క్రమశ్రేణిలో స్త్రీలకు ఈ పద్ధతి అమలులో వుండేది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులలోని స్త్రీలు, తమ కంటే ఉన్నత కులాల వారికి మాత్రమే పెళ్ళి చేసుకోవలెననిడి నియమముండేది. బ్రాహ్మణ స్త్రీలు, బ్రాహ్మణులను, క్షత్రీయ స్త్రీలు, క్షత్రీయ మరియు బ్రాహ్మణ పురుషులను, వైశ్య స్త్రీలు, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ పురుషులను, శూద్ర స్త్రీలు, శూద్ర, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ పురుషులను పెళ్ళి చేసుకోవడానికి అనుమతి వుండేది. ఏ స్త్రీ యైనా, తమకులం కంటే తక్కువ కులములోని పురుషుడిని వివాహం చేసుకొంటే, ఆమె తన సామాజిక స్థానం కోల్పోవడమే కాక, తాను పుట్టిన కులాన్ని కలుషితం చేసినట్లుగా భావిస్తారు. ఈ నియమాన్ని ఉల్లంఘించిన స్త్రీ, సంఘ బహిష్కరణకు గురి అవుతుంది. ఇటువంటి నియమము నేటి కుల వ్యవస్థలో కూడా వుంది. కులాల ఆవిర్భణకు వర్ణాంతర వివాహాలైన, అనులోమ, ప్రతిలోమ పద్ధతుల వివాహాలు కూడా ఒక కారణమని చాలా మంది సామాజిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు.

10.8 సారాంశం

సామాజిక వ్యవస్థలో, వివాహ వ్యవస్థ చాలా ముఖ్యమైనదిగా చెప్పవచ్చును. వర్ణాశ్రమ ధర్మాల్లో గృహస్థ ఆశ్రమానికి మిక్కిలి ప్రాధాన్యత వుంది. వివాహ నంతరమే ఒక వ్యక్తి తన యొక్క గృహస్థ ధర్మాలను, నిర్వర్తించుతాడు. కుటుంబ ఆవిర్భనకు వివాహమే నాంది. సమాజ పరివ్యాప్తికి వివాహము బీజము లాంటిది. వివాహ పద్ధతుల్లో సమాజాల మధ్య వివేధాలుంటాయి. వివాహ వ్యవస్థకు జైవిక, ఆర్థిక, సామాజిక, విద్యావిధులుంటాయి. వివాహం అనగా "ఒకచోట నివసిస్తూ, పరస్పర ఆర్థిక సహకారం కలిగి యున్న వ్యక్తులు, కేంద్రక కుటుంబంగా ఏర్పడడానికి దోహదపడే విశ్వవ్యాపిత సంస్థ "ని ముర్డాక్ అనే మానవ శాస్త్ర వేత్త నిర్వచించాడు. సమాజిక ఆమోదముతో స్త్రీ, పురుషులిరువురి మధ్యనున్న లైంగిక సంపర్కమును వివాహముగా చెప్పవచ్చును.

ఈ వివాహ సంబంధాలు కొందరి మధ్య ఆమోదించబడింది, మరికొందరి మధ్య నిషేధించబడింది. లైంగిక సంబంధము, తల్లీ, కొడుకుల మధ్య, తండ్రి, కూతుళ్ళ మధ్య, సోదర, సోదరీమణుల మధ్య చాలా సమాజాల్లో నిషేదించబడింది. కొన్ని తెగల్లో కులాల్లో అంతర్వివాహానికి ఎక్కువ ప్రధాన్యత ఇవ్వబడింది. ఒకే గోత్రము, వంశానికి చెందిన వ్యక్తుల మధ్య లైంగిక సంబంధాలు నిషేధించబడింది. కొన్ని సామాజాల్లో ఏక వివాహమునకు ఎక్కువ ప్రాధాన్యత వున్నది. కాని కొన్ని సందర్భాల్లో బహు వివాహాలు కూడా చోటు చేసుకొంటాయి. బహు భార్యత్వము, మరియు బహు భర్తృత్వము ఆచారములు కూడా కొన్ని గిరిజన తెగల్లో ఇప్పటికి అచరణలో వున్నాయి.

భారతదేశంలోని ఎక్కువ సమూహాలు ఏక వివాహ ఆచారాన్ని పాటించుచున్నాయి. సంప్రదింపుల ద్వారా సహవర్తిని పొందేటటువంటి ఆచారమే మన భారతదేశ సమాజములో ఎక్కువగా ఆచరణలో వున్నది. ఎక్కువ మందికి ఆమోద్య యోగమైన వివాహ రకముగా దీనిని చెప్పుకోవచ్చును. కానీ వేరే మార్గాలైన, వినిమయం, సేవ, ప్రయోగం, పరీక్ష, కన్యాశుల్కం, అనాహు, అపహరణ, పలాయనం మరియు పరిగ్రహణల ద్వారా కూడా సహవర్తిని పొందడమనేవి ఇప్పటికూడా కొన్ని తెగల్లో ఆచరణలో వున్నట్లు మానవ శాస్త్రవేత్తల పరిశోధనల ద్వారా తెలుస్తున్నది.

మేనరికాల కొన్ని జన్యు సంబంధమైన సమస్యలుంటాయని జన్యు శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. కాని భారతదేశ సమాజంలో ఇప్పటికీకూడా సహ పార్శ్వ మేనరికాలు, ఎక్కువగా ఆచరణలో వున్నాయి. వీటితో పాటు, దేవర న్యాయం, భార్య భగినీ న్యాయం, అనులోమ, ప్రతిలోమ వివాహాలు కూడ ఒకప్పుడు మన భారతదేశ సమాజంలో కొన్ని వర్ణాలు, కులాలు, తెగలలో వుండేవి. వేదకాలంలో వర్ణాంతర వివాహాలు సమాజపరంగా ఆమోదింపబడ్డాయి. కాని ప్రస్తుతమున్న కుల వ్యవస్థలో, కులాంతర వివాహాలు నిషేధింపబడినాయి. అంతర్వివాహ ఆచారం కుల స్థాయిలో ఆచరణలో వున్నంతకాలం కుల వ్యవస్థ కొనసాగుతుంది. విద్య, ఉద్యోగాల ప్రభావం వలన కొన్ని

BRAOU

కులాంతర వివాహాలు కూడ చోటుచేసుకొన్నాయి. భారతదేశం సమాజంలో చట్టపరంగా వివాహ వ్యవస్థ పటిష్టంగా రూపొందినది. బాల్య వివాహాలు చట్టపరంగా రద్దు చేయబడింది. వితంతు వివాహములను కొంతవరకు ప్రొత్సహించుతున్నారు. వరకట్న దురాచారం వలన స్త్రీలకు సమాజంలో సరైన స్థానం ప్రాప్తించడము లేదు. వరకట్నపు చావుల సంఖ్య రోజు, రోజుకి పెరుగుతున్నాయి. భారతదేశ వివాహ వ్యవస్థ పటిష్టమైనప్పటికి, ఈ వరకట్న దురాచారము వలన, విడాకుల సంఖ్య కూడా పెరుగుతున్నాయి. ఇటువంటి లోపాలను సరిదిద్దుకొంటే, వివాహ వ్యవస్థ ప్రాముఖ్యతను సంతరించుకొని, బంధువుల మధ్య సఖ్యత, సహకారము పెంపొందించి సమాజ నియంత్రణకు, సంఘటితకు దోహదపడుతుంది. మానవ మనుగడ వున్నంతవరకు వివాహ వ్యవస్థ కొనసాగుతుంది. భారతదేశ వివాహ వ్యవస్థ. మానవ ప్రపంచంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నది.

10.9 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానం లిమ్ము.

1. వివాహాన్ని నిర్వచించి, దాని యొక్క నియమ, నిబంధనలను తెల్పుము.
2. వివాహపు రకాలను వివరించుము.
3. వివాహ విధులను తెల్పుము

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో సమాధానం లిమ్ము.

1. బహిర్వివాహము
2. ఏక వివాహము
3.) సహ పార్శ్వ మేనరికాలు

10.10 చదవవలసిన పుస్తకాలు

Lucy Mair : An Introduction to Social Anthropology,1972

Majundar D.N. and Madan T.N. : An Introduction to Social Anthropology,1956

Kapadia K.M, : Marriage and Family in India, 196

Mirdock G.P., : Social Structure, 1965

Ember C.R. & Ember M, : Anthropology (Seventh Edition), 1995

Homans G and Schneider D.M, : Marriage, Authority and Final Causes, 195

Gough K : The Nayars and the Definitions of Marriage.

BRAOU

ఖండం - IV : వ్యవస్థలు

భాగం - 11 : ఆదిమ ఆర్థిక వ్యవస్థల ఉపగమనాలు

భాగం - 12 : నియతవాదం, మౌలిక వాదం, మార్క్సిజమ్

భాగం - 13 : ఆదిమ సమాజాలలో రాజకీయ వ్యవస్థ, రాజకీయములు

భాగం - 14 : ఆదిమ సమాజాలలో చట్టము మరియు అధికారము

భాగం - 15 : సామాజిక స్థరీకరణము - అధికారము

భాగం - 16 : సామాజిక నియంత్రణ

భాగం - 17 : మతము - ఇంద్రజాలము

భాగం - 18 : ప్రాచీన మత సిద్ధాంతాలు

BRAOU

BRAOU

భాగం- 11 : ఆదిమ ఆర్థిక వ్యవస్థల ఉపగమనాలు

విషయక్రమం

11.0 లక్ష్యాలు

11.1 పరిచయం

11.2 ఆర్థిక వ్యవస్థాపన

11.3 అదిమ ఆర్థిక వ్యవస్థ

11.4 ఆర్థిక వ్యవస్థాపన - రకాలు

11.4.1 ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ

11.4.1.a వేట, ఆహార సేకరణ

11.4.1.b చేపల వేట ఆధారమైన జీవనోపాధి

11.4.2 ఆహారోత్పాదక ఆర్థిక వ్యవస్థ

11.4.2.a పశుపోషక ఆర్థిక వ్యవస్థ

11.4.2.b తోట సేధ్యము - మారక వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ

11.4.2.c స్థిర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ

11.5 వస్తు వినిమయము, పంపిణీ

11.5.1 పరస్పరత

11.5.2 పునఃపంపిణి

11.5.3 మార్కెట్ వినిమయం

11.7 సారాంశం

11.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

11.9 చదవవలసిన పుస్తకాలు

BRAOU

11.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- మానవ శాస్త్ర దృక్పథంలో ఆర్థిక వ్యవస్థ అంటే ఏమిటో నిర్వచించగలరు. దాని లక్షణాలను తెలుపగలరు;
- అదిమ ఆర్థిక వ్యవస్థలలో 'వస్తువులు', 'సేవలు' ఏ విధంగా సమకూర్చబడతాయో తెలుపగలరు;
- వివిధ ఆర్థిక వ్యవస్థలు, వాటి లక్షణాలను వివరించగలరు.

11.1 పరిచయం

ఆర్థిక వ్యవస్థ మానవుని మనుగడకు మూలం. జీవించడానికి అవసరమయ్యే ఆహారం, దుస్తులు, గృహం, మున్నగు సదుపాయాలు కలుగజేసి కోవడానికి మానవుడు సృష్టించుకొన్న ఒక విశిష్ట విధానమే ఆర్థిక వ్యవస్థ. అదిమ ఆర్థిక వ్యవస్థలు బాహ్యంగా సాధారణమయిన, ప్రాథమిక లక్షణాలు కలిగి ఉన్నట్లు కనపడినా, కొన్ని విశిష్ట లక్షణాలు ఈ వ్యవస్థకు ప్రత్యేకతకు కల్పించినాయి. అతి ముఖ్యమయిన లక్షణమేమిటంటే ఆర్థిక వ్యవస్థ సామజంలోని ఇతర

అంశాలతో ముడిపడి ఉండడం. ఇటీవలే వెలుగులోనికి వచ్చిన విషయం ఏమిటంటే ఆదిమ ఆర్థిక వ్యవస్థల పర్యావరణానికి ఆపద కలిగించవు. కాలుష్య పరచవు. పర్యావరణం ఎక్కువ కాలం తన ప్రాథమిక లక్షణాలను నిలుపు కొంటుంది. తద్వారా రాబోయే తరాల వారికి ఇబ్బంది కలుగదు.

ఈ పాఠ్యభాగములో ఆర్థిక వ్యవస్థ అంటే ఏమిటో తెలిపి ఆదిమ ఆర్థిక వ్యవస్థను నిర్వచించి దాని అధ్యయనానికి ఉపయోగించే ఉపగమనాలు, రీతులు పద్ధతులు గురించి తెలియజేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం. ఆదిమ ఆర్థిక జీవితంలో ఉత్పత్తి, వినియోగం, ఆస్తి, సాంకేతిక లక్షణాలు మున్నగు విషయాల గురించి తెలియజేస్తుంది. కొన్ని ఉదాహరణలు సందర్భానుసారంగా ఇవ్వబడినాయి.

ఈ భాగంలో ఆదిమ ఆర్థిక వ్యవస్థలను మొదటి తెలిపి కొన్ని తరువాత దాని ఉపగమనాలను (approaches) తెలిసికొందాము. తరువాత వివిధ రకాల ఆర్థిక వ్యవస్థల గురించి తెలిసికొందాము.

11.2 ఆర్థిక వ్యవస్థాపన

నిర్వచనం

మానవుని నిత్య జీవితానికి కావలసిన అవసరాలను (wants) సమకూర్చుకోవడంలో సాధ్యమైనంత ఎక్కువ సంతృప్తి చెందడానికి, మానవ కృషిని వినియోగించడానికి సంబంధించిన వ్యవస్థాపనను ఆర్థిక వ్యవస్థాపన (Economic organisation) అని నిర్వచించవచ్చు. వస్తువుల ఉత్పత్తి, కేటాయింపు మరియు పంపిణీ, వినియోగం మున్నగు వాటికి సంబంధించిన క్రమబద్ధమైన చర్యల వ్యవస్థను ఆర్థిక వ్యవస్థాపన అని నిర్వచించవచ్చును.

వివరణ

మానవునికి అనేక అవసరాలు ఉంటాయి. అయితే ఈ అవసరాలను సమకూర్చుకోవడానికి కావలసిన వనరులు (resources) మాత్రం పరిమితంగా ఉంటాయి. కనుక అందుబాటులో ఉన్న పరిమితమైన వనరుల సహాయంతో మానవుడు సాధ్యమైనన్ని అవసరాలు తీర్చుకోవడానికి కృషి చేస్తాడు. అంటే మానవులు పరిమితమైన సాధన మార్గాల ద్వారా అపరిమితమైన అవసరాలకు అనుగుణంగా అనుకరణ సాధించి వ్యవస్థీకృతపద్ధతిలో ఎక్కువ సంతృప్తిని పొందుతారు. పొదుపు చేయడం మంచి ప్రయోజనాన్ని (ఉదాహరణకు తక్కువ కృషితో ఎక్కువ లాభం పొందడం) సాధించడం ఆర్థిక సంబంధాలకు ఆయువుపట్టు. అరుదైన వనరులను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు కేటాయించడం ద్వారా మానవుడు తన కనీస అవసరాలను ఎంపిక చేసికోగలుగుతాడు. ముడి పదార్థాలు భౌతికమైన వస్తువులు, అనేక రకాల సేవలు, నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మున్నగునవి 'వనరులు' గా పరిగణించబడుతాయి. మానవుల ఆవశ్యకతలు, వాంఛలు, భౌతికమైన ప్రయోజనాలు మున్నగు వాటిని 'ప్రయోజనాలు' (ends) అని వ్యవహరిస్తారు. పరిమితమైన వనరులు కలిగి ఉండటం చేత తనకు అవసరమయ్యే అనేక ప్రయోజనాలలో ఏదో కొన్నింటిని మాత్రమే మానవుడు ఎంపిక చేసి కొంటాడు. ఈ ఎంపిక చేయడంలో అతను లాభాలను, నష్టాలను బేరీజు వేసికొంటాడు. ఈ పరిస్థితుల వలన మనిషి తన అవసరాలను తీర్చుకోవడానికి ఒంటరిగా పోరాడజాలడు. సమాజంలోని వ్యక్తులతో కలసి తన అవసరాలను తీర్చుకోవడానికి ఒక వ్యవస్థాపనకు సృష్టించుకొంటాడు. సమాజ సభ్యులు ఒకరితోనొకరు సహకరించుకొంటూ తమ ఆర్థిక ప్రయోజనాలను తీర్చుకొనడానికి క్రమపద్ధతిలో చేపట్టే చర్యల నిర్వహణను ఆర్థిక వ్యవస్థ అని అంటారు.

11.3 ఆదిమ ఆర్థిక వ్యవస్థ

ఆదిమ సమజాలలో ఆర్థిక వ్యవస్థ లుండవు అని అనుకోవడం పొరపాటు. అన్ని రకాలైన సమాజాలలో కొన్ని సర్వసాధారణమయిన ఆర్థిక విషయాలు ఉంటాయి : ఎవరికైనా తిండి, బట్ట, ఇల్లు అవసరం. కాబట్టి మనుషులు జీవించి యుండాలంటే వారికి వస్తువులు, సేవలు నిరంతరంగా, పునరుక్తంగా (repetitive) అందుతుండాలి; (2) మనిషి కేవలం జైవిక జీవిగానే జీవించడు; సమాజ సభ్యునిగా అతనికి సామాజిక, మానసిక పోషణ (nourishment) అవసరము. సమాజంలో అనేక చర్యలు సంబంధాలు -మతం, వివాదం, వినోదం, ఆటలు

BRAOU

పాటలు - ఇత్యాది వ్యవహారాలు జరుగవలెనంటే వస్తువులు సేవలు అనివార్యంగా అందవలె. కాబట్టి ఏ సమాజము యొక్క ఉనికి దాని అస్థిత్వము నిలిచి యుండాలంటే వస్తువులు, సేవలు నిరంతరం పునరుక్తంగా అదుతుండాలి; (3) ఈ వస్తువులు సేవలు అందాలంటే ప్రతి సమాజం మానవశ్రమ (human labour) ను, ప్రకృతి వనరులను (natural resources) సాంకేతికత ఉపకరణాలు, పరిజ్ఞానాన్ని ఉపయోగించు కొంటుంది. ఈ సామాన్య యదార్థ విషయాల ద్వారా మనం, ఆదిమ సమాజాలలో, ప్రాక్ సమాజాలలో కూడా ఆర్థిక వ్యవస్థాపన ఉంటుందని తెలుసుకోవచ్చు.

వస్తువులను, సేవలను పునరుత్థ తీరులో ఉత్పత్తి చేయుటకు, సాధించుకొనుటకు పంపిణీ చేయుటకు, సామాజిక సంస్థాగత నియమాలు, ఆచరణల ద్వారా ప్రజలను, ప్రకృతి వనరులను, సాంకేతిక పరిజ్ఞానమును వ్యవస్థ కృతం చేసి క్రమబద్ధంగా నిర్వహించడమే ఆదిమ ఆర్థిక వ్యవస్థ అని అనవచ్చు. ఆదిమ ఆర్థిక వ్యవస్థలు ఒకే రకమైన తరగతికి చెందినవి కావు. ఆదిమ సమాజాల మధ్య ఆర్థిక వ్యవస్థాపనల తారతమ్యాన్ని మనం గమనించవచ్చు. ఉదాహరణకు ఎస్కిమోలు, ఆఫ్రికన్ తెగలు, అమెరికన్ ఇండియన్లు, భారతదేశంలోని తెగల ఆర్థిక విధానాలు వేరువేరుగా ఉంటాయి. ఒక్కొరు ఒక్కొక్క రకమైన ముడి పదార్థాలపై ఆధారపడుతారు. కొన్ని తెగలు వేట మీద ఆధారపడితే మరి కొన్ని తెగలు పశుపోషణ మీదనో లేక చేపల వేట మీదనో మారకపు వ్యవసాయం మీద ఆధారపడితారు. అయితే వీటనన్నింటి ఒక తరగతిగా చేసి ఆధునిక పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే మనకు ఈ సంప్రదాయ, ఆదిమ ఆర్థిక వ్యవస్థల లక్షణాలు అవగతవుతాయి. క్రింది పేరాలలో కొన్ని లక్షణాలు ఇవ్వబడినాయి.

పరిమాణం

ఆదిమ ఆర్థిక వ్యవస్థలు స్వల్ప పరిమాణం కలిగి ఉంటాయి. నిర్విరామంగా, పరస్పరతతో కార్యకలాపాలు నిర్వహించుకొనే సమూహం లేక కుటుంబాల పరిమాణం సాధారణంగా చిన్నదిగా ఉంటుంది. బాహ్య వ్యాపార లావాదేవీలు సర్వసామాన్యమయినా, అవి తరచుగా పెద్ద ఎత్తున జీవనాధార విశేషంతో జరవబడవు. కేంద్రీకృతమయిన ప్రభుత్వం ఉన్న సమాజాలలో (ఉదాహరణకు ఆఫ్రికాలోని ఆశాంతి, ఝలు తెగలు) పన్నులు, కప్పం ఉన్నాయి. అయితే వీటి ద్వారా ఇతరులతో తరుచు సంబంధాలు ఏర్పడలేదు. పెద్ద ఎత్తున వస్తువులు, లేబర్ మార్పిడి జరుగదు. ఉత్పత్తి చేసే వస్తువుల సంఖ్య పరిమితం ఉంటుంది. వందల వేల సంఖ్యలలో అనేక రకాలైన వస్తువుల ఉత్పత్తి జరుగదు. ఉత్పత్తి రాబడే వస్తువులలో అధికశాతం ఆహార పదార్థాలే ఉంటాయి. ఇందులోనూ ఒకటి లేక రెండు ముఖ్యమైన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉత్పత్తి చేయబడతాయి. ఉత్పాదక చర్యలను సాధారణంగా చిన్న సముదాయాలు చేపట్టుతాయి.

సాంకేతికత, భౌతిక పర్యవరణం

ఆధునిక సమాజాలైన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మరియు యూరప్ లోని అభివృద్ధి చెందిన దేశాలలో, వేట, చేపలుపట్టు, పశుపోషణ, వ్యవసాయం మున్నగునవి పరిచతమైన వృత్తులే. అయితే ఈ సమాజాలలో కేవలం పదిశాతం కంటే తక్కువ జనాభా పై వృత్తులను చేపట్టుతారు. ఆదిమ జాతి సమాజాలలో వ్యక్తులు సామూహికంగా పై ప్రాథమిక వృత్తులపై తమ జీవనాధారంగా ఆధారపడుతారు. తద్వారా నీరు, నేల, అడవులు, పచ్చిక బయళ్ళు, శీతోష్ణస్థితి మున్నగు పర్యావరణ అంశాలపై ఆధారపడుతారు.

పరిమితిమైన పరిమాణం, స్వతంత్ర జీవనాధారం, ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆదిమ ఆర్థిక వ్యవస్థలు ఆవరణంపై స్థానిక సముదాయాలపై ఆధారపడుతాయి. ఈ లక్షణాల ఆధారంగా ఏర్పడే పర్వవసనాలు ఈ సమాజాల మొత్తం సంస్కృతి, సామాజిక వ్యవస్థాపనలకు వ్యాపించి ఉంటుంది. ఉదాహరణకు చెదురుముదురు కరువు (famine) రుతుపరమైన ఆకలి, నిలకడైన ఆహార సరఫరా లేక పోవడం మున్నగునవి ఈ సాంప్రదాయ ఆర్థిక జీవితాల లక్షణాలు. ఈ అభద్రత అనేక వేరు వేరు అంశాల వలన కలుగుతుంది. ప్రాథమిక, తుల్యమైన సాంకేతిక పరిజ్ఞానం వలన ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. కరువు వలన కలిగే పరిమాణాలను పూడ్చడానికి వీలుండదు. రుతుపవనాలు ముందుగా ఆరంభమయినా, ఆలస్యమయినా, ఉధృతంగా వచ్చినా, చాలా స్వల్పంగా వచ్చినా, ఆకలి బాధలు పెరుగుతాయి. ఫలవంతుకాని సాంకేతికత అంటే, ఉష్ట ప్రాంతాలలో ఆహారాన్ని నిలువచేసి

BRAOU

కొనే శక్తి లేకపోవడమే; నిలువ చేసిన ఆహారాన్ని పురుగులు, ఎలుకల బారి నుండి కాపాడుకో లేకపోవడమే; రవాణా, సమాచార సౌకర్యాలు కల్పించుకోలేక పోవడమే. కనుక ఆదిమ ఆర్థిక వ్యవస్థలలో సాంకేతికత ప్రాథమికంగా ఉండుట వలన ఉత్పత్తిని పెంచుకోలేకపోవడం ప్రకృతి వనరులను అధికంగా ఉపయోగించు కోలేక పోవడంతో ప్రకృతి వైపరీత్యాలకు లోనుకాబడి ఆహారం సమకూర్చుకోవడం కష్టమవుతుంది.

భౌతిక ఆర్థిక అస్థిరతలు

ఆదిమ సామాజాలలో భౌతిక ఆర్థిక అస్థిరతల వలన అత్యవసర పరిస్థితులలో మార్కెట్ నుంచి వస్తువులు కొనుగోలు చేసికొనవీలుండదు. అంతేకాకుండా సమాజాలు నగర, పారిశ్రామిక సమాజాలకు దూరంగా ఉంటాయి. చాలా వరకు ఆర్థిక వ్యవస్థ వారి స్థానిక సముదాయానికి పరిమితమై ఉంటుంది. ఆర్థిక సంబంధాలు, విస్తృతంగా ఇతర దూర ప్రాంతాలకు, విస్తరించి ఉండవు. కాబట్టి ప్రత్యామ్నాయ జీవన ఆధారాలు ఉండవు. అయితే ఈ అభద్రతను ఎదుర్కొనడానికి కొన్ని సాధనాలు లేక యుక్తులు ఉంటాయి. ప్రకృతి పర్యావరణం గురించి సూక్ష్మమైన మేలికమైన విషయాలు తెలిసికొని ఉండటం ఒక సాధనం. ప్రకృతి వైఫల్యాల దృష్ట్యా, కావలసిన దానికంటే ఎక్కువగా పంట పండించడం మరొక సాధనం. పురుగు లేక ప్రతికూల వాతావరణం వలన ఉత్పత్తి తగ్గితే దాని పరిణామం తట్టుకొనేదానికి పై యుక్తిని ఆచరిస్తారు. ఒకవేళ పంట సమృద్ధిగా పండితే విందు ఏర్పాటు చేసి సముదాయంలోని సభ్యులకు పంచడం చేస్తారు. మూడవ సాధనం ఏమిటంటే ముఖ్య ఆహార ధాన్యాన్ని పండిచక, తృణ ధాన్యము పండించడం. అదేవిధంగా అనేక రకాలైన పంటలను పండించడం వలన ప్రకృతి విపరీత ప్రభావాల నుంచి రక్షణ పొందుతారు.

సాంస్కృతిక ఆచరణలు, సామాజిక సంబంధాల ద్వారా కొంత రక్షణ కలుగజేసి కొంటారు. ఇంద్రజాలం అలాంటి సాధనాలలో ఒకటి. పంటలు సమృద్ధిగా పండడానికి ఇంద్రజాలం ఉపయోగిచడం అనేక సమాజాలలో సర్వ సాధారణము. ఈ విధంగా జీవానాధార ఆర్థిక వ్యవస్థలు స్థానిక సాంకేతికతపై, స్థానిక ఆవరణంపై , స్థానిక సామాజిక సంబంధాలపై ఆధారపడి ఉంటాయి.

జెమైన్ షాఫ్ట్ (Gemeinschaft)

ఈ జర్మన్ పదానికి దగ్గర అర్థం కలిగిన తెలుగుపదం 'సముదాయం' (community). కలసి నివశిస్తూ ఒకరితోనొకరు ఆత్మీయభావం కలిగి యుండి, ఇది అది అనే ప్రత్యేక ప్రయోజనాల కోసం కాకుండా జీవితం మొత్తానికి అవసరమయ్యే అన్ని మేలిక ప్రయోజనాలను పంచుకొనే ప్రజల సమూహాన్ని సముదాయం అని అనవచ్చు. సముదాయ లక్షణాల వలన ఆదిమ ఆర్థిక వ్యవస్థలు రెండు అర్థాలను సంతరించుకుంటాయి: (1) బంధుత్వము, సహజీవము, వయ:శ్రేణులు, రాజకీయ వ్యవస్థాపనలు ఆర్థిక జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ సామాజిక అంశాలు ఆర్థిక రంగంలో భూమిని కేటాయించడానికి ఉపయోగపడే నియమాలు కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడే నియమాలు, ఉత్పత్తిని పంపిణీ చేయడం, వినియోగించడంలో ఉపయోగపడే నియమాలను నిర్దేశిస్తాయి. ఈ విధంగా ఆర్థిక రంగము ఇతర సామాజిక రంగాలతో ముడిపడి ఉంటుంది; (2) పరస్పర ఆధారితము (mutual dependence) స్థానికంగా నిర్మితమై ఉంటుంది. సముదాయం లేని సభ్యులు ఒకరిపై ఇంకొకరు ఆధారపడి ఉంటారు. కుటుంబము, మతం , భాష మరియు పుట్టుక ఆధారంగా సభ్యులు తమ సముదాయానికి కట్టుబడి ఉంటారు. స్థానిక సంబంధాల మీద ఆధారపడుతారు. పాలం కోసం నాయకుని మీదనో, వంశం మీదనో ఆధారపడాలి; చిన్నపరికరాల కోసం వండ్రంగి మీదనో కంసాలి వాని మీదనో ఆధారపడాలి; వ్యవసాయపనులకు భార్యా పిల్ల మీద ఆధారపడాలి. కొన్నిసార్లు స్నేహితుల మీద ఆధారపడాలి.

వ్యాపారము

ఆదిమ ఆర్థిక వ్యవస్థలలో వ్యాపారము ముఖ్యమైన ఆర్థిక లావాదేవీ కాదు. అయితే కొన్ని సమాజాలలో వ్యాపారం కొన్ని కీలకమైన వస్తువుల కోసం జరుగవచ్చు. సాధారణంగా అటువంటి వ్యాపారము సాటి వాళ్ళతో కానీ, స్నేహితులతోకానీ, లేక వ్యాపార భాగస్వాములతో కాని జరుగుతుంది. వ్యాపార సరుకులే కాక ఇతర హోదా కలిగించే వస్తువులను కూడా మారకం చేసికొంటారు. సంప్రదాయ ఆర్థిక రంగం వ్యాపారం ఆధారంగా

BRAOU

రూపొందించబడి ఉండదు. ఈ రకమైన ఆర్థిక వ్యవస్థలో వర్తిక స్థలాలు ఉంటాయి. కానీ వర్తక సంబంధాలు, వర్తకం ద్వారా వస్తువులు ఉత్పత్తి పంపిణీ జరిగే లావాదేవి మాత్రం చాలా వరకు ఉండవు. ఒకవేళ ఉన్నా చాలా ప్రాథమిక స్థితిలో ఉంటాయి. సాధారణంగా ఆహార పదార్థాలు, చేతి పనిముట్లు మాత్రమే వర్తకం చేయబడతాయి. భూమి, లేబర్, మిగతా పనరులు వ్యాపారం చేయబడవు.

జీవనాధార ఆర్థిక స్థితి

ఆదిమ ఆర్థిక వ్యవస్థలు జీవనాధారమైనవి. అంటే కేవలం జీవించడానికి అవసరమయ్యే వస్తువులు సేవలను చేకూర్చడానికి రూపొందించబడి ఉంటుంది. అధికోత్పత్తి లాభాపేక్ష, ద్రవ్యమార్పిడి, పెట్టుబడి - మున్నగు ఆర్థికాభివృద్ధి అంశాలు ఆదిమ ఆర్థిక వ్యవస్థలో ఉండవు.

వస్తు వినిమయ ఉపకరణాలు

వస్తువులు వినిమయం చేయడానికి సాధారణంగా పరస్పర వినిమయం మరియు పున:పంపిణీల ద్వారా జరుగుతుంది. ఇంతకు ముందు చెప్పినట్లు కొన్నిచోట్ల మార్కెట్ మార్పిడి కూడా జరుగుతుంది. వస్తువులు, సేవలు సంప్రదాయ విలువల ఆధారంగా మార్పిడి జరుగుతాయి. వస్తువులు, సేవలు ఉన్నవారి నుంచి లేని వారికి చేరినపుడు సమానత్వం పాటించబడుతుంది. ఉత్పత్తి పనరులను అనేక వ్యక్తులకు అసమత్వంగా కలిగి ఉంటారు. ఉత్పత్తి, పంపిణీ, వినిమయం చిన్న చిన్న సమూహాల మధ్య ముఖాముఖిపరంగా జరుగుతాయి.

11.4 ఆర్థిక వ్యవస్థాపన - రకాలు

ఆదిమ తెగలలో బ్రతుకు తెరువు కోసం చేసే పనుల్ని ఆధారంగా చేసికొని మానవశాస్త్ర వేత్తలు ఆదిమ ఆర్థిక వ్యవస్థల్ని రెండు రకాలుగా విభజించారు. అని

1. ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ 2. ఆహారోత్పద ఆర్థిక వ్యవస్థ

11.4.1 ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ

పరిసరాలలో ప్రకృతి సహజంగా లభ్యమయ్యే చెట్లు, జంతువులు మొదలగు వాటిపై ఆధారపడి జీననోపాధి చేయుట యే ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ. ఇది రెండు రకాలు :

1. వేట, ఆహార సేకరణ ఆర్థిక వ్యవస్థ
2. చేపలు ఆధారంగా చేసే జీవనభృతి

11.4.1.a వేట, ఆహార సేకరణ

వేట, ఆహార సేకరణ అత్యంత ప్రాచీనమైన ఆర్థిక వ్యవస్థ. ఈ భూ ప్రపంచం పై మానవుడు ఉద్భవించిన వాటి నుండి అధిక భాగం ఈ రకమైన ఆర్థిక వ్యవస్థ ద్వారానే తన మనుగడ సాగించినాడు. ఈనాడు స్వచ్ఛమైన వేట, ఆహార సంగ్రాహక వ్యవస్థలు కలిగిన సమాజాలు ఏమీ లేవు. అయితే అధికంగా ఈ రకం వ్యవస్థ కలిగిన సమాజాలు ఇంకనూ ప్రపంచంలో అక్కడక్కడా ఉన్నారు. వీరి విస్తరణ దిగువ చూపబడింది.

విస్తరణ

ఎ. భారతదేశం

అండమాన్ ద్వీప వాసులు
చోళనాయకన్ కాదార్ (కేరళ)
బిర్‌హార్ (బీహార్)
చెంచు (ఆంధ్రప్రదేశ్)
ఎంబూటి

BRAOU

బి.	ఆఫ్రికా	:	పిగ్మీ బుష్‌మన్ క్రలహారి, ఇటూరి (కాంగో అడవులు) హడ్‌జా (టారిజానియా)
సి.	ఆసియా	:	సెమాంగ్, సెకాయ్ (మలేషియా) ఐను (జపాన్)
డి.	ఆస్ట్రేలియా	:	కరైరా, అరుంటా, మర్న్‌గిన్
ఇ.	దక్షిణ అమెరికా	:	ఓజా రెడ్ ఇండియన్లు సిరియన్ రెడ్ ఇండియన్లు
యప్.	ఉత్తర అమెరికా	:	పోషోని రెడ్ ఇండియన్లు, నెట్‌సిలిక్ ఎస్కిమో

ఆహార సంగ్రాహక తెగలలో ఆర్థిక వ్యవస్థ వివిధ స్థాయిలలో ఉన్నది. ఒక్కొక్క తెగ ఆర్థిక ప్రత్యేకత ఆవరణము బట్టి నిర్ణయించబడి ఉంటుంది. ఉదాహరణకు మలయా అడవులలోని సెమాంగ్ తెగ కందమూలాల ఆధారంగా జీవనాన్ని గడుపుతుంది. ఉత్తర అమెరికా మైదానాలలో నివశించే బ్లాక్ పుట్ తెగ అడవి దున్నలను వేటాడుతుంది. అమెరికా లోని మాట్కు తెగ, క్వాకి టే తెగ చేపలను పట్టి జీవిస్తున్నారు. మెల్‌విల్ జాకోబ్ అను మానవ శాస్త్రజ్ఞుడు ఆహార సంగ్రాహక తెగలను రెండు రకాలుగా విభజించినాడు. (1) సామాన్య ఆహార సంగ్రాహకులు ; (2) అభివృద్ధి చెందిన ఆహార సంగ్రాహకులు.

లక్షణాలు

1. సంచార జీవనం ఈ ఆర్థిక వ్యవస్థ ముఖ్య లక్షణం. అయితే వీరు నిర్ణతమైన భూభాగం కలిగి ఉండరు అని అర్థంకాదు. డెరిల్ ఫోర్డ్ ప్రకారం ఒక నిర్ణీత భూభాగంలో కేంద్రకరించి, వంశపారంపర్యంగా ఆ భూమిని అనుభవించే తెగలు, సంవత్సరమంతా ఒకే చోట ఉండక, ఆహార సంపాదన కోసం వివిధ ప్రాంతాలకు తరలి పోతున్నా వాళ్ళకు స్థిర నివాసమున్నదనే చెప్పవచ్చునని అతడు అభిప్రాయపడినాడు.

2. ఆహార సంగ్రాహక సమూహాలలో ప్రాదేశికత్వం (territoriality) ఉంటుంది. సెమాంగ్ తెగలో ఇరవై ముపై కుటుంబాలు కలసి చిన్న జట్టుగా ఏర్పడి ఒక స్థానంలో సముదాయముగా ఉంటాయి. ప్రతి జట్టుకు ఇరవై చదరపు మైళ్ళ భూభాగం మీద పూర్తి హక్కులుంటాయి. ఇందులోని వనరులకు జట్టులోని సభ్యులందరూ సమిష్టిగా వాడుకొంటారు.

3. జన సాంద్రత అతి తక్కువగా ఉంటుంది.

4. స్వయం సమృద్ధితో చిన్న స్థానిక సమూహాలు కలిగి ఉంటాయి. వాటిని జట్టు (band) అని అంటారు.

5. స్వల్పమైన ఆర్థిక వనరులు కలిగి వుంటాయి.

6. సాంకేతిక పరిజ్ఞానము. తవ్వుపు కర్ర, బుట్టలు, విల్లంబులు, ఉచ్చులు, బోనులు, బూమరాంగ్‌లు, వేటపక్షులు, వలలు మొదలైన పరికరాలు వాడుతారు. ఆవరణమునకు సంబంధించి, వాతావరణ స్థితి గతుల గురించి, చెట్లు చేమలు జంతువులకు సంబంధించిన పరిజ్ఞానము కలిగి ఉంటారు.

7. లింగ భేదాన్ని బట్టి, వయోభేదాన్ని బట్టి, నైపుణ్య భేదాన్ని బట్టి శ్రమ విభజన ఉంటాది. సహకార సామూహక శ్రమ ఉంటాయి.

8. వస్తు సామాగ్రి స్వల్పంగా కలిగి ఉంటారు. సంచార జీవన చేయడానికి వీలుగా వస్తు సామాగ్రిని ఉంచుకొంటారు.

9. వార్షిక చక్రము ననుసరించి ఆర్థిక కార్యకలాపలు జరుగుతాయి.

10. సామాన్య పరస్పరత ద్వారా పంచుకోవడం అతిథ్యం ఉచిత బహుమతులు ఇచ్చి పుచ్చుకోవడం సహాయం

BRAOU

చేసికోవడం ఉదారతను ప్రదర్శించడం జరుగుతుంది. పొరుగు తెగలతో సమతూక పరస్పర వినిమయం ఉంటుంది. నిశ్శబ్ద వస్తు మూర్పిడి జరుగుతుంది.

11. అందరూ సమానంగా ఉంటారు. నాయకత్వం ఒకే వ్యక్తిలో కేంద్రీకృతం కాకుండా నైపుణ్యం బట్టి, సమయానుకూలత ఆధారంగా మారుతుంటాయి.

12. పరికరాలు: జంతువులను వేటాడడానికి వాడే పరికరాలను కింది విధంగా వర్గీకరించవచ్చు. (A) గాయపరచే, చితక కొట్టే పరికరాలు (Bruising, crushing implements) దుడ్డు కర్ర (club), వేత్రము (Mace) బూమరాంగ్ (Boomerang) (B) ఛేదించే (నరికే) పరికరాలు (chopping cutting impimplement) గొడ్డలి; బాడిస, కత్తి మున్నగునవి. పొడిచేరపరికరాలు గొడ్డలి, బాడిస, కత్తి మున్నగునవి.

C) **పొడిచే పరికరాలు** (Piercing implement) : బల్లెము. మట్రకోల బాణము. (D). మాయోపాయ పద్ధతులు : ఉచ్చు, బోను.

11.4.1.b చేపల వేట ఆధారమైన జీవనోపాధి

కొన్ని సమాజాలు చాలా వరకు చేపలు పట్టి వాటి ద్వారా తమ జీవనాన్ని గడుపుకొంటారు. నీటి సౌకర్యం కలిగిన ప్రాంతాలలో, సముద్ర, నదీతీరాల పొడవునా ఈ సామాజాలు విస్తరించి ఉంటాయి. అయితే నీటి సౌకర్యం ఉండే అన్ని ప్రాంతాలలో చేపలను వేటాడు. టాస్మీనియన్‌లు చేపలను తినరు. ప్రపంచంలో చాలా తక్కువ శాతం ప్రజలకు చేపల వేట ప్రధాన జీవనోపాధి. తీర ప్రాంత ప్రజలు చేపలను వేటాడినా వాటిని ఇరుగు పొరుగు సమజాల వాళ్ళతో కాయ ధాన్యాలకు వినిమయం చేసి కొంటారు.

విస్తరణ

ఇండియా : అండమాన్ ద్వీప వాసులు తీర ప్రాంత వాసులు

ఆఫ్రికా : ఝువా, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతం

అమెరికా : క్వాకిటే, ఎస్కిమోల వీరిగాక ఫసిఫిక్ ద్వివాసులు, మైక్రొనిషియా వాసులు చేపల వేట ఆధారంగా జీవనం సాగిస్తారు.

లక్షణాలు

1. స్థిర నివాసాలు కలిగి ఉంటారు.

2. జన సాంద్రత ఎక్కువగానే ఉంటుంది.

3. స్వయం సమృద్ధి ఎక్కువగానే ఉంటుంది.

4. లింగ భేదాన్ని బట్టి, వయోభేదాన్ని బట్టి శ్రమ విభజన గావించబడుతుంది.

5. పురుషులు చేపలు వేటాడితే స్త్రీలు వాటిని అమ్మడం, పదిలపరచడము చేస్తారు. కొందరు పడవల తయారీలో, కొయ్యపని తయారీలో కొందరు బుట్టలల్లడంలో, వలలు తయారు చేయడంలో నిపుణులై ఉంటారు.

6. వార్షిక చక్రం ప్రకారం, వాతావరణ పరిస్థితుల ప్రకారం ఉత్పత్తి కార్యక్రమం నిర్దేశింపబడి ఉంటుంది. మిగులు ఉండవచ్చు. ఉండక పోవచ్చు. నిల్వ చేసి కోవడం వ్యాపారం ఉంటాయి.

7. సాధారణ మరియు సమతూక పరస్పర వినిమయం ఉంటుంది. ఎస్కిమోలు సీల్‌చేపలు, ఉన్ని అమెరికన్‌లకు ఇచ్చి ప్రతిగా తుపాకులు తెచ్చుకొంటారు. క్వాకిటీ ఇండియన్‌లు పోటీలాచ్ విందులు జరుపుతారు. పోటీతత్వం, పున:పంపిణి ఉంటాయి.

BRAOU

8. నాయకత్వం - సామాజిక నియంత్రణ పటిష్టంగా ఉంటాయి. ప్రాదేశికత్వం ఉంటుంది.

9. చేపల వేటకు సంబంధించిన సాదాంకేతికత సంక్లిష్టంగా ఉంటుంది. వాతావరణ సూచనలను సరిగా గ్రహించగలగాలి. నీటి తరంగాలు, చేపల కదలిక స్వభావాలను తెలిసికొని ఉండాలి. పడవ నడపడంలో మెలకువల తెలిసికొని ఉండాలి . చేపలను వేటాడే పద్ధతులను కింది విధంగా విభజింపవచ్చు.

(A) పొడిచి పట్టే పద్ధతి : ఇందులో పంట్రుకొలపద్ధతి. బల్లెములు ఉపయోగించడం, కొక్కెముల పద్ధతి, గోర్జ్ పద్ధతి మున్నగునవి కలవు.

(B) ట్రాప్‌పద్ధతి: ట్రాప్ పద్ధతి లో చేపలను గూడు లేదా బోను వంటి వాటితో పడతారు. వీటిలో చేతితో వాడేవి, తమంతట తామే పట్టేవి (aqtomatic) అని రెండు రకాలు ఉన్నాయి. వీటికి వాల్వ్‌లు (valves) ట్రాప్ మార్గాలు అమర్చుతారు.

C) విషం పెట్టడం : నిలువ నీరు ఉన్న చెరువుల్లో గుంతల్లో కొన్ని చోట్ల చూర్ణం చల్లి చేపలను స్పృహ తప్పేలా చేసి వాటిని సేకరించుకొంటారు.

(D) మచ్చిక చేసిన జంతువులతో చేపలు పట్టడం : బంగ్లాదేశ్‌లో కొన్ని చోట్ల మచ్చిక చేసిన ఓటర్ (Otter) అనే జంతువును చేపలు పట్టడానికి ఉపయోగిస్తారు. చేపలను ఒక పక్కకు తరమడంలో శిక్షణ ఇస్తారు. ఒక పక్కవలను అమర్చి రెండవ పక్క నుంచి చేపలను ఓటర్ ద్వారా తరుముతారు. ఇండోనేషియా, చైనాలో పెలికాన్ (Pelicon) పక్షిని చేపలు పట్టడానికి ఉపయోగిస్తారు.

E) వలలపద్ధతి : వలలు సాంకేతికంగా మెరుగైన ఉపకరణాలు, వలలను కింది విధంగా వర్గీకరించవచ్చు. a) విసురువల (castnet) (b) లాగేవల (dragnet); (c) తోకవల (stake net); (d) పెద్దవల (shore seive) (e) ఇరుగ వల (boat seive) (f) వడ్డివ (driftnet)

11.4.2 ఆహారోత్పాదక ఆర్థిక వ్యవస్థ

మొక్కలనూ జంతువులనూ పెంచడం సేధ్యం చేయడం ఆహారోత్పత్తి ఆర్థిక వ్యవస్థ అని పేర్కొంటారు. మూడు ముఖ్యమైన ఆహారోత్పత్తి వ్యవస్థలు కింద చూపబడినవి.

11.4.2.a పశుపోషక ఆర్థిక వ్యవస్థ

పశుపోషణే ప్రధాన జీవనోపాధిగా ఉన్న ఆర్థిక వ్యవస్థనే పశుపోషక ఆర్థిక వ్యవస్థ (pastoral economy) అని అనవచ్చును. ఈ ఆర్థిక విధానంలో ఆహార సంగ్రహణము, వ్యవసాయము, తోట సేధ్యము వంటి అనుబంధ ఆర్థిక వ్యాపకాలుగా ఉండటమో లేక పూర్తిగా పశుపోషణ మాత్రమే ఉండటమో జరుగుతుంది. పశుపోషణ గురించి ఫోర్డ్ (Forde) ఇలా అంటాడు : " పశుగణాలు ఉన్నంత మాత్రాన చాలదు. పశువులను ఏవిధంగా ఉపయోగిస్తున్నారో తెలుసుకోవలసి వుంటుంది. ఏ పశుపోషక జాతి అయినా తప్పని సరిగా పశువుల మాంసం తింటుంది. పశువుల చర్మాలను ఉపయోగిస్తుంది. వీళ్ళ ఆర్థిక విధానమంతా పశుగణాల మీదనే ఆధారపడి వుంటుంది". పశువులను పెంచినంత మాత్రాన పశుపోషక ఆర్థిక వ్యవస్థ కాజాలదు. వ్యవసాయమే ప్రధానంగా ఉన్న సమాజాలలో పశుపోషణ ఆర్థిక వ్యవస్థగా ఉన్న సమాజలలో మొత్తం సమాజిక వ్యవస్థ పశువుల చుట్టూ అల్లుకొని ఉంటుంది. పశుపోషణ ఒకనుడికారంగానూ; అదర్శభావకల్పనగానూ వాస్తవికంగానూ సంస్కృతి లో కలసిపోయి, ఉండినచో అటువంటి ఆర్థిక వ్యవస్థను పశుపోషక ఆర్థిక వ్యవస్థ అనవలె.

విస్తరణ

పశుపోషక ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాలకు మాత్రమే పరిమితమైనదని అడమ్‌సన్ హోబెల్ (Admenson Hoebel) అభిప్రాయపడినాడు. పశుపోషణ ముఖ్యంగా పూర్వార్ధగోళం లోనే ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఫోర్డ్ (Forde) వ్రాసినాడు. పశ్చిమార్ధ గోళంలో నవాజో (Novaje) తెగ తప్ప ప్రధానంగా పశుపోషక ఆర్థిక వ్యవస్థ ఉన్న తెగలు లేవు. పశుపోషణ సమాజాలు కొన్నింటిని కింద కనపరచబడింది.

BRAOU

ఇండియా : భోటియా (పశువుల గొర్రెలు) : తోడాలు (గేదెలు), గుజ్జర్‌లు (గొర్రెలు మేకలు)

ఆఫ్రికా : మాయర్, డింకా, గల్లా.

యూరప్ : లాప్ (రెయిన్ డీర్)

ఆసియా : చుక్‌చీ (రెయిన్ డీర్); కజక్ (గొర్రెలు, మేకలు); బెడోయిన్ (ఒంటెలు); టిబిటిన్ (జడల బర్రె)

లక్షణాలు

(1) సంచార జీవనం (బిడోయన్‌లు) ; అర్ధ సంచార జీవనం (భోటియాలు); అరుదుగా స్థిరజీవనం (తోడాలు) తక్కువ జన సాంద్రత కలిగి ఉంటారు. సముదాయాలు చిన్నవిగా ఉంటాయి. మధ్యతరహా ఆర్థిక వనరులు కలిగి ఉంటారు.

(2) పశవుపోషకులు నిర్ణీత భూభాగంలోనే సంచరిస్తుంటారు. గోత్రం లేక కుటుంబం ఒక నిర్ణీత భూభాగం మీద హక్కులు కలిగి ఉంటాయి. ఋతుక్రమాన్ని బట్టి సంచార భూభాగం యొక్క వ్యాప్తి (range) నిర్దేశించబడి ఉంటుంది (3) పశు సంపదను పెంపొందించడానికి పశుపోషకులు తగిన చర్యలు చేపట్టుతారు. ఉదాహరణకు కిర్‌జిగ్ (Kirghiz) లు నివసించే ప్రాంతంలో శీతాకాలము చాలా తీవ్రముగా ఉంటుంది. ఆ కాలంలో పుట్టిన గొర్రె పిల్లలు బతకవు. అందువల్ల ఈ చలికాలంలో గొర్రెలు ఈనకుండా ఉండే దానికి గర్భ నిరోధక ప్రయత్నాలు చేస్తారు.

4) పశుపోషకులు అనుబంధ వృత్తులు కలిగి ఉంటారు. వ్యవసాయము, ఆహార సంగ్రహణ, వేట వ్యాపారం మున్నగునవి అనేక పశుపోషక సమాజాలలో చూడవచ్చును.

5) లింగ భేదము వయో భేదము ననుసరించి శ్రమ విభజన జరుగుతుంది. మగవాళ్ళు పశుపోషణ చేస్తే, ఆడవాళ్ళు వ్యవసాయం చేస్తారు. లేక పశువుల పాకలు శుభ్రంగా చేయడం పాలు నుంచి పెరుగు జున్ను ఇతరములు తయారు చేస్తారు. కొందరు పురుషులు పశువైద్యంలో నిపుణులు; ఇకొందరు పశువుల కొమ్ములు, గిట్టలు చీరి అందంగా అలకరించడంలో దిట్టలు.

b) పశుపోషకులు కింది వాటిని ఉత్పత్తి చేస్తారు. a) పాలు, పెరుగు, జున్ను, వెన్న, ; b) ఉన్ని వస్త్రాలు నేయడం c) చర్మాన్ని గుడారాలు వేసి కోవడానికి మరియు పాదరక్షలు, దుస్తులకు ఉపయోగిస్తారు. అంతేగాక పశువులను బరువులు మోయడానికి వాహకాలుగా ఉపయోగిస్తారు 7. పశుపోషక సమాజాలలో అధికారిక విధానం (authoritarian system) ఉంటుంది. పితృ స్వామిక అధికారం మధ్య ఆసియా, నైరృతీ ఆసియాలలో ఉన్న పశుపోషకులలో కనపడుతుంది. కజక్, బడవిన్ తెగలలో రాజకీయ వ్యవస్థాపన ఉన్నతస్థాయిలో ఉంటుంది.

8) పశుపోషక సమాజాలలో పురుషుని అధిపత్యము ఎక్కువగా ఉంటుంది. కొన్ని తెగలలో బహు భార్యాత్వము పాటిస్తారు. కల్‌మల్, చుక్‌భి తెగలలో స్త్రీలు పశుపోషణ చేయడం వలన ఈ ఆచారం పాటించడం జరుగుతుందని అంటారు.

9) ఆర్థిక వినిమయం తరచుగా ఇతర ఇరుగు పొరుగు సమూహాలతో జరుగుతుంది. సమతూక పరస్పరతకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. వ్యతిరేక పరస్పరత కూడా ఉంటుంది.

11.4.2.b తోట సేధ్యము - మారక వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ

వ్యవవసాయం చేసి పంటలు పండించే ఆర్థిక విధానాన్ని ఆహారోత్పాదక ఆర్థిక విధానమని గార్డన్, చైల్డ్ మొదలైన మానవ శాస్త్రజ్ఞులు నిర్వచించినారు. స్థిర వ్యవసాయం అంచెలంచెలుగా వృద్ధి చెందినది. మొదట తోట సేధ్యముగా ఆవతరించి తరువాత మారక వ్యవసాయంగా రూపొందిందని, దాని తరువాత స్థిర వ్యవసాయం ఉద్భవించిందని శాస్త్రజ్ఞులు చెబుతారు. తోట సేధ్యం, మారకపు వ్యవసాయం అరణ్య ప్రాంతాలలో ఎక్కువగా

BRAOU

చేయబడుతాయి. మారకపు వ్యవసాయ విధానంలో అడవులు నరకి, భూమిలో సారమున్నంతవరకు పంటలు పండించి, ఆ తరువాత ఆ భూమిని బీడు పెడతారు. మరొక కొత్త భూమిని కొన్ని సంవత్సరాలు సాగుచేసిన ఇంకొక కొత్త భూమిలోని మొక్కలు తొలగించి సాగుచేస్తారు. ఈ విధంగా వ్యవసాయ భూమిని మార్చుకొంటూ తిరిగి మొదట చేసిన భూమిని సాగుచేయడం జరుగుతుంది. ఒకసారి బీడుగా వదలిన భూమిని తిరిగి సేద్యం చేయడానికి 15-20 సంవత్సరాల కాల వ్యవధి పట్టవచ్చు. ఇటీవల ఈ కాల వ్యవధి చాలా తగ్గి 3 సంవత్సరాలకు చేరుకొంది.

విస్తరణ

ఇండియా	:	కొండరెడ్లు, నాగా, మాలి,
ఆఫ్రికా	:	ఆజాండే, యారుబా, కిప్సిగి
ఆసియా	:	ఇపుగోవా, సుబానుం
ఓషియానియా	:	కుర్తాచి, కివాయ, ఓజయో, ట్రోబ్రియాండ్ ద్వీపవాసులు
అమెరికా	:	హోపి, అపినయ్, యానమామో జివారో, ప్యుబ్లో

లక్షణాలు

1) చాలావరకు స్థిర నివాసము కలిగి ఉంటారు. అయితే భూముల దగ్గర పాకలు వేసికొని పంటకోత అయ్యేంత వరకు స్థిర నివాసానికి దూరంగా ఉండటం సామాన్యంగా ఉంటుంది. జనసాంద్రత కొంచెం ఎక్కువగానే ఉంటుంది. కొంతవరకు స్వయం సమృద్ధి కలిగి ఉండినా ఇతరుల మీద ఆధార పడటం తప్పనిసరిగా ఉంటుంది.

వర్షం మీదనే ఆధారపడే మారక / తోటవ్యవసాయదారులు సంచారం చేస్తారు. ఈ సంచార వ్యవసాయదారులు ఆఫ్రికాలోని ఉష్ణ ప్రాంతాలలో దక్షిణ ఆసియాలోని కొన్ని ప్రాంతాలలో కనబడతారు.

2) మారక/తోట వ్యవసాయదారులు అనేక రకాలైన పంటలు పండిస్తారు. అత్యుష్ణ అరణ్యాలలో ప్రధానంగా గడ్డలు, దుంపలు ఫలవృక్షాలను పండిస్తారు. కానీ పశ్చిమార్ధ గోళంలో పల్లపు అరణ్యాలలో, మొక్కజొన్న, పూర్వార్ధ గోళంలోని పల్లపు అరణ్యాలలో చిరు ధాన్యాలను పండిస్తారు.

ఇండియాలో మారక వ్యవసాయం భూముల్లో ఒకేసారి అనేక పంటలు పండిస్తారు. గడ్డలు, దుంపలు తృణధాన్యం (cereals) గింజలు (legumes) ఆకు కూరలు, కాయ గూరలు మున్నగువాటిని కలిపి పండిస్తారు. ఈ పంటలన్ని క్రమంగా ఒకదాని వెంట ఇంకొకటి పక్వానికొస్తాయి. ఈ పంటలో ఏదో ఒకటి ముఖ్యమైనదిగా ఉంటుంది. అడవిలో దొరికే ఆహార పదార్థాలను కూడా వీరు సేకరిస్తారు.

(3) తోట/మారక వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో భూమికి అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. భూమి వ్యక్తిగతంగాను, సాముదాయిక ఆస్తిగానూ పరిగణింపబడుతుంది. కొన్నిసార్లు గ్రామ నాయకుడుకానీ, లేక గోత్రం భూమిని సభ్యులకు కేటాయిస్తాయి. భూమి మీద హక్కు సాధారణంగా సమూహానికే ఉన్నా, సేద్యం చేసినంత కాలం భుక్తాధికారము (right to enjoy the produce) సేద్యం చేసిన వాళ్ళకే ఉంటుంది.

(4) తోట/ మారక వ్యవసాయదారుల్లో వాళ్ళ మధ్య సాధారణ పరస్పరత ఉంటుంది. ఇరుగు పొరుగు సమాజాలతో వస్తు మార్పిడి జరిగేటందుకు సమతూక పరస్పరతను పాటిస్తారు. ఈ రకం ఆర్థిక వ్యవస్థలో పున:పంపిణీ వ్యవస్థీకృతమై ఉంటుంది. ఉదాహరణ కూలవలయం; పొట్లాచ్ .

(5) ప్రముఖ నాయకుడు, పూజారి, సమాజంలో ఉన్నత హోదా కలిగి సమాజ కార్యక్రమాల, ఆర్థిక కార్యక్రమాల నిర్వహణలో ముఖ్యపాత్రను పోషిస్తారు.

(6) తోట/మారక వ్యవసాయంలో తప్పకపు కర్రకొంకి, గొడ్డలి. కొడవలి ముఖ్య పరికరాలు. వాతావరణ

BRAOU


ప్రభావాలు, రుతుచక్రాలు, నేల స్వభావం, నేలకు సత్తువ సమకూర్చడం, విత్తనాలు ఎంపిక, మున్నగు వాటిని గురించిన వివరాలు విజ్ఞానం చాలా ముఖ్యము.

11.4.2.c స్థిర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ

స్థిర వ్యవసాయం సాంకేతికంగానూ, వ్యవస్థాపరంగానూ, నిర్మితీపరంగానూ సంక్లిష్టమైనది. అనేక పరికరాలు, అనేక ప్రక్రియలతో కూడుకొని అనేక రకాల సేవలను ఇతర వృత్తుల వారి వద్ద నుండి పొందుతూ, ఉత్పత్తిని విఫణితో ముడివేసి, వనరులను వృద్ధిపరచుకొంటూ సాగిపోయే వ్యవస్థ ఈ స్థిర వ్యవసాయం. వ్యవసాయానికి అతీ ముఖ్యమైన వనరుల (భూమి, నీరు) చుట్టూ సామాజిక నిర్మితి రూపొందించబడి ఉంటుంది. ఆదిమ ఆర్థిక వ్యవస్థలలో స్థిర వ్యవసాయం, పరిణామ క్రమంలో కొత్తది. స్థిర వ్యవసాయదారులు ప్రపంచం మొత్తం మీద విస్తృతంగా విస్తరించి యున్నారు. ఆదిమ సమాజాలు అనేకం స్థిర వ్యవసాయం ప్రధాన వృత్తిగా కలిగి ఉన్నారు. భారతదేశంలోని తెగలలో అధిక భాగం వ్యవసాయదారులే. బైగా, ముండా (మధ్యప్రదేశ్) బగత, గోండు (ఆంధ్రప్రదేశ్) హో, ఒరాన్, సంతాల్ (బీహార్) లెప్చా (సిక్కిం) మున్నగు వారు వ్యవసాయం చేసేవారే. స్థిర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో గల ముఖ్య లక్షణమేమిటంటే శిస్తు లేక పన్ను చెల్లించడం. తోట/మారక వ్యవసాయ సమాజలలో ఈ పద్ధతి భిన్నమైన రీతిలో అంతర్గతంగా వ్యవస్థాపితమై ఉంది. ప్రముఖ నాయకునికి బహుమానం లేక బాధ్యత రూపంలో అనేక వస్తువులు సమర్పించుకోవడం జరుగుతుంది. స్థిర వ్యవసాయ సమాజాలలో వ్యవసాయదారులు తమ సముదాయానికి చెందని (నివాసం అర్థంలో) నాయకునికి కొంత తృణమో ఫణమో చెల్లించుకోవాలి. జార్జి, డాల్టన్ అను సామాజిక మానవ శాస్త్రజ్ఞుని ప్రకారం యూరప్‌లో వ్యవసాయదారునికి భూస్వామికి మధ్యగల సంబంధాన్ని కింది విధంగా వివరిస్తాడు. జీవనాధార పంటలను వ్యాపార పంటలను పండించడానికి వ్యవసాయదారునికి తగిన హక్కు కల్పించడం; దురాక్రమణను అరికట్టడం; పంటను దోపిడిదారులనుండి రక్షణ కల్పించడం; వివాదాల్ని పరిష్కరించడానికి చట్టపరమైన చర్యలను చేపట్టడం; పండుగలు, పంటకాలంలో కృతజ్ఞతా సూచకంగా చేసి ఉత్సవాలలో బహుమానాలు సమర్పించడం; భూస్వాముల భూములలో పనిచేసినపుడు వారికి భోజన సౌకర్యాలను కల్పించడం; అత్యవసర పరిస్థితులలో ఆహారాన్ని అందించడం. స్థిర వ్యవసాయం ఆర్థిక వ్యవస్థలో భూస్వాములు కౌలుదారులను దోచుకొంటారు. అని అనడం సబబుకాదని డాల్టన్ అంటాడు. అయితే మర్విన్ హారిస్ ఈ అభిప్రాయానికి వ్యతిరేకంగా ఏమంటాడంటే: స్థిర వ్యవసాయం ఆర్థిక వ్యవస్థలో భూస్వాములు. సామాన్య వ్యవసాయదారుల భూమిని దున్నుకొనే స్వేచ్ఛను హరిస్తారు; మిగతా జీవనాధార వనరులను వాడుకొనే స్వేచ్ఛను లేకుండా చేస్తారు". ఈవిధమైన హక్కుల హరింపే పరస్పర వినియోగ సమతూక పున:పంపిణీ సూత్రాలకు వ్యతిరేకము. డాల్టన్ ఉదహరించిన వ్యవసాయదారులకు సమకూరే "సేవలు"వారి కింది స్థాయి హోదా మరియు పటిష్టం చేస్తాయి అని హారిస్ అంటాడు.

ఛోటా నాగపూర్‌లోని ముండా తెగలో ఖూన్ కట్టి (khukatti) గ్రామాలలో వ్యవసాయ భూమిపై హక్కు గ్రామాన్ని స్థాపించిన మూలపురుషుడి పితృసంతతి వారు కలిగి ఉండేవారు. స్థిర వ్యవసాయ సమాజాలలో 'భూమి హక్కు' అనేక రకాలుగా వుంటుంది. నియమ నిబంధనలు సంక్లిష్టంగా ఉంటాయి. ప్రస్తుతం ఇండియాలోని వ్యవసాయ తెగలలో వ్యక్తిగత హక్కు ప్రధానమయి వున్నది. స్థిర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో తప్పనిసరిగా సేద్యము చేయని చేతిపని నైపుణ్యత గలిగిన అనేక ఇతర సమూహాలు/ కుటుంబాలు ఉంటారు. వీరు వ్యవసాయానికి కావలసిన పనిముట్ల ఇతర సామాగ్రి - బుట్టలు, కుండలు, పశువులు - మున్నగు వాటిని సమకూర్చుతారు. వ్యవసాయదారుల మధ్య ఈ చేతిపనుల నిపుణుల మధ్య నిర్దిష్టమైన ఆర్థిక సంబంధాలుంటాయి. కుల వ్యవస్థలో నున్న జజ్‌మాని తరహా పద్ధతి ఈ ఆదిమ తెగలలో కూడా ఉంటాయి. బీహారులోని వ్యవసాయ తెగలైన ఒరాన్, ముండా, హోలలో ధంగార్ (Dhangar) అనే ఆర్థిక సంస్థ ద్వారా వ్యవసాయం సాగుబడి చేయబడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో కోయతెగలో కొమ్ము పాలు అనే ఏర్పాటుతో వ్యవసాయం చేస్తారు. నీలగిరి లోని తోడా, కోటా, కురుంబా, బుడగ తెగలలో ఆర్థిక పరస్పరత కలదు. ఈ కింది పటంలో ఈ పరస్పరత చూపించబడింది.

BRAOU



పటము : పరస్పరాధార ఆర్థిక వినిమయం

BRAOU

తరచుగా స్థిర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలు ఆహార కొరతకు గురి అవుతుంటాయి. వాతావరణ పరిస్థితుల ప్రభావంపై వ్యవసాయ ఉత్పత్తి ఆధారపడి ఉంటుంది. వయస్సు, లింగభేదం, హోదా నైపుణ్యాల ఆధారంగా శ్రమ విభజన చేయబడుతుంది. కొన్ని సమాజాలలో ప్రత్యేకమైన సంస్థల ద్వారా అనేక వ్యవసాయ కార్యక్రమాలు జరుగుతాయి. ఉదాహరణకు కొయలలో 'వెట్ట' అనే పద్ధతి ద్వారా పంటనాటడం, కోత కోయడం, భూమి వాలు ఎత్తు ఎగుతు దిగుతు మున్నగువాటికి సంబంధించిన పనులు చేపట్టడం జరుగుతుంది వ్యాపారము, ఇతర సమాజాలతో సంబంధాలు కలిగి ఉండటం స్థిర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ ముఖ్య లక్షణం. పరస్పరత లేక మార్కెట్ వినిమయ పద్ధతుల ద్వారా వ్యాపార లావాదేవీలు జరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు అతి ముఖ్యమైనవి. పేద్య పద్ధతులు పంటను బట్టి, మన్ను స్వభావం, వీటి సౌకర్యాలను బట్టి జరుపబడతాయి. నాగలి, దంతె కత్తులు, పారలు, కొడవళ్ళు, బండి, మున్నగునవి. చాలా కీలకమైన సాధనాలు. అనేక రకాల నాగళ్ళు (టక్‌లా, తోసే నాగలి, మనుమలు లాగే నాగలి, కొండ నాగలి, బుర్రనాగలి, నాలుగు అంచెల నాగలి) వివిధ ప్రాంతాలలో వాడుతారు. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ ఇంకొక ముఖ్య లక్షణం ఏమిటంటే మిగులు ఉత్పత్తి (surplus production) అధిక జనాభాకు కావలసిన సదుపాయాలు కల్గించుకొనుటకు, వ్యవసాయానికి కావలసిన ఇతర సామాగ్రి సమకూర్చుకొనుటకునూ, వ్యవసాయోత్పత్తి పెంచుకొనే దానికి పెట్టుబడి సమకూర్చుకొనేదానికి ఇతర అవసరాలను తీర్చుకొవడానికి ఈ మిగులు ఉత్పత్తి ఉపయోగపడుతుంది.

11.5 వస్తు వినిమయము, పంపిణీ

ఇప్పటివరకు మనము ఆదిమ ఆర్థిక వ్యవస్థల లోని రకాల గురించి తెలిసొకొన్నాము. ఈ భాగంలో వస్తు వినిమయ పద్ధతుల గురించి తెలిసికొందాము. ఆదిమ ఆర్థిక వ్యవస్థలలో వినిమయ పద్ధతులు ఆధునిక ఆర్థిక వ్యవస్థలలోని వినిమయ పద్ధతులకు భిన్నంగా ఉంటాయి. ఆదిమ ఆర్థిక వ్యవస్థలలో వస్తు వినిమయం ప్రత్యేక సూత్రాల మీద ఆధారపడి ఉంటుంది.

పరిమాణ వాదుల ప్రకారం మొదట్లో ఆదిమ సమాజాలలో వస్తు మార్పిడి విధానం లేదు. ఈ సామాజలలో బహుమానాలు ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా వస్తువులు ఒకరి నుండి ఇంకొకరికి పంపిణీ అయ్యేవి. కాల క్రమేణా వస్తు మార్పిడి విధానము అ తరువాత వ్యాపారము అభివృద్ధి చెందినాయి. పరిణామ క్రమంలో మొదట బహుమాన ఆర్థిక వ్యవస్థ (Gift economy) తరువాత బహుమాన మార్పిడి వ్యవస్థ (Gift barter economy) అ తరువాత కేవలం వస్తు మార్పిడి వ్యవస్థలు దశలవారీగా అభివృద్ధి చెందినాయని కొందరు శాస్త్రవేత్తల అభిప్రాయం.

హెర్స్కావిట్స్ ఆదిమ సమాజాలలో వస్తు చెలామణి (circulation of goods) ఉంటుందని అభిప్రాయపడినాడు. ఆయన నాలుగురకాలైన వస్తు చలామణి వ్యవస్థలను గుర్తించినాడు: బహుమానం, సంస్కారమైన వినిమయము ; (Gift and ceremonial exchange) వస్తు మార్పిడి వినిమయం (barter of goods) ద్రవ్య మార్పిడి; (money barter) ద్రవ్య మూలక వినిమయము (Exchange based on the use of money) హెర్స్కావిట్స్ ప్రకారం ఈ ఆర్థిక విభాగాలు ఒక దాని నుంచి మరొకటి ఉద్భవించలేదు. కార్ల్ పొలాన్యీ (karl polanyi) అను ఆర్థిక చరిత్రకారుడు ఆదిమ సమాజాలలో మూడు రకాల వినిమయ పద్ధతులున్నాయని అంటాడు. అవి (1) పరస్పరత (2) పున: పంపిణీ; (3) మార్కెట్ వినిమయం.

11.5.1 పరస్పరత (Reciprocity)

వినిమయానికి మూలం పరస్పరత, బహుమతి, కానుకలను తిరిగి ప్రతి సమర్పణ (return) చేయడమే పరస్పరత. వ్యక్తులు, సామాజిక సమూహాలను పరస్పరత కలుపుతుంది. మరియు విడదీస్తుంది. వినిమయం జరిగినందువల్ల ఏర్పడిన సంబంధాల వల్ల కలయిక ఏర్పడుతుంది. వినిమయ సంబంధంలో వేరు వేరుగా విడదీయబడుతారు. ద్రవ్య ప్రసక్తి లేకుండా, ఇచ్చి పుచ్చుకోవడం పరస్పరత అని అనవచ్చు. అయితే ఇది సామాజిక సంబంధాల మాధ్యంలో జరుగుతుంది. సుద్ధ బహుమతి (pure gift) సమతూక వినిమయం, వంచన పరస్పరతలో జరుగవచ్చును. ఒకేరకమైన వ్యక్తుల మధ్య లేక బంధువుల మధ్య లేక బంధు, స్థానిక సమూహాల మధ్య జరిగే వస్తువుల, సేవల మార్పిడిని పరస్పర వినిమయం అని అంటారు. సాలిన్స్ మూడు రకాల పరస్పర వినిమయాలను గుర్తించినాడు.

1) సాధారణ పరస్పరత : వెంటనే ప్రయోజనాన్ని పొందాలనే ఉద్దేశం లేకుండా, ఏదైనా వస్తువు తిరిగి రాబట్టాలి. అన్న యోచన లేకుండా జరిగే పరస్పరతను సాధారణ పరస్పరత (Generalized receiprocity) అని అంటారు. ఈ రకం పరస్పరత చాలా దగ్గర బంధువుల మధ్య జరుగుతుంది. పరస్పర వినిమయంలో లాభ నష్టాల బేరీజు వేసికోవడం జరుగదు.

2) సమతూక పరస్పరత : సమాన స్థాయి, హోదా కలిగిన వ్యక్తుల మధ్య ఒకే విలువ కలిగిన వస్తువులు లేక సేవలు నిర్దిష్ట షరతుల ప్రకారం మార్పిడి జరిగే వినిమయాన్ని సమతూక పరస్పరత (balanced reciprocity) అని అంటారు. ఈ పరస్పరత ఆర్థిక పరంగా వ్యాపారంగా ఉంటుంది. సిలోన్‌లో వెడ్డా, మలయాలోని సెమాంగ్ తెగలలో నిశ్శబ్ద వ్యాపారం చేస్తారు. ఇది సమతూక పరస్పరతకు ఒక ఉదాహరణ అట్లాగే ఫసిపిక్ సముద్రంలోని ట్రోబ్రియాండ్ ద్వీపవాసులు మరియు దోబూవన్‌లు కులవలయం అనే సంస్కార వినియమ (ceremonial exchange) పద్ధతి ద్వారా వస్తువులను మార్పిడి చేసికొంటారు. పసిఫిక్ మహా సముద్రంలో అనేక దీవులున్నాయి. న్యూగిని (New Guinea) కి తూర్పు ఉత్తర దిశలలో ఉన్న దీవులు ఒక వలయంగా ఏర్పడి ఈ ద్వీపవాసులు ఒకరితొనొకరు వ్యాపార లావాదేవీలు జరుపుకొంటారు. వస్తువుల దూర ద్వీపాలకు తీసుకెళ్ళి అమ్మి తమకు కావలసిన వస్తువుల తెచ్చుకొంటారు. ఈ వినిమయాలు సాఫీగా జరగడానికి కుల వలయం అనుకూలిస్తుంది. ఇందులో వస్తువులతోబాటు రెండు రకాలైన అలంకరణ వస్తువులను కూడా మార్పిడి చేసి కొంటారు. ఈ వస్తువులు అతి ప్రాముఖ్యమయినవి, మరియు ముఖ్య ఉత్సవ వస్తువులు(ceremonial objects) ఎర్రని గవ్వలతో చేయబడిన కఠహారాలను సాలవ (Solava) అని అంటారు. రెండవది తెల్లటి గవ్వలతో చేసిన చేతి కడియాలు వీటికి మవాలి (Mwali) అని అంటారు. ఒక్కొక్క కంఠహారానికి, చేతి కడియాలకు ప్రత్యేక జానపద చరిత్ర విశిష్టత ఉంటుంది. ఈ వస్తువుల మార్పిడి / సంచరణ ఒకదానితో నొకటి అభిముఖంగా జరుగుతాయి. సౌలభ ప్రదక్షిణ సవ్యదిశలో సంచరణ జరిగితే మవాలి ఆప్రదక్షిణ అపసవ్య దిశలో సంచరణ జరుగుతుంది. కూల వలయం లోని భాగ స్వాముల మధ్యనేమవాలి, సౌలవలు వినిమయం జరుగుతాయి.

BRAOU

భాగస్వామ్యాన్ని పొందడానికి కొన్ని సంస్కారపరమైన లాంఛనాలు జరుగుతాయి. ఈ భాగస్వామ్యము జీవితాంతం వరకు ఉంటుంది. ఈ ఉత్సవ వస్తువులను మార్పిడి చేసి కొనడం ద్వారా భాగస్వాములు వారి వ్యాపార వస్తువులను ఇతర దూర ద్వీపాలలో స్వేచ్ఛగా అమ్ముకోగలుగుతారు. ద్వీపాలలో ఉన్న వారు తమ భాగస్వాములకు ఈ విషయంలో సహాయ సహకారాల నందిస్తారు. వినిమయంలో ఒక భాగస్వామి ఇచ్చిన ఒకే రకమైన ఉత్సవ వస్తువును స్వీకరించి దానిని ప్రత్యుత్తరంగా రెండవ ఉత్సవ వస్తువును సమర్పించవలయును. అయితే ఈ మార్పిడి ఏక కాలంలో జరుగనవసరం లేదు. ఉదాహరణకు సినకేట (sinakata) ద్వీపంలోని వ్యక్తి ట్రోబ్రియాండ్ ద్వీపానికి వెళ్ళినపుడు సొలవ కంఠ ఆభరణాన్ని బహుకరిస్తాడు. ట్రోబ్రియాండ్ ద్వీపంలోని వ్యక్తి సిన కేట ద్వీపానికి వెళ్ళినపుడు మవాలి కడియాన్ని బహుమతిగా ఇస్తాడు. సమతూక పరస్పరతకు కూలా వలయం చక్కని ఉదాహరణ.

3) **వ్యతిరేక పరస్పరత** : బేరమాడటం, దొంగతనం, పంచన, దాడి, కొల్లగొట్టడం, యుద్ధం మున్నగునవి వ్యతిరేక పరస్పరతకు ఉదాహరణలు. వస్తుమార్పిడిలో లాభనష్టాల యోచన ఉండటమేకాక ఎక్కువ లాభం పొందడానికి, భాగస్వామికి నష్టం కలిగించడానికి, ప్రయత్నం జరుగుతుంది. ఈ రకం వినిమయంలో పాల్గొనే వ్యక్తులు ఒకరినొకరు ఎరిగి ఉండినా, స్నేహ పూరిత సంబంధాలు, బంధుత్వ సంబంధాలు కలిగి యుండరు. ముఖ్యంగా వ్యాపార సంబంధాలు ఈ రకంగా జరుగుతాయి. మాయర్, డింకాలు ఒకరిపై మరొకరు దాడి జరిపి పశువులను దొంగలించుకొని పోతారు.

11.5.2 పున:పంపిణీ

పున:పంపిణీలో రెండు దశలుంటాయి. వస్తువులను ఒక కేంద్ర స్థానానికి ఉమ్మడి నిధిగా చేర్చడం (pooling); ఈ కేంద్ర స్థానం నుండి పొగుచేసి వ్యక్తులకు తిరిగి పంపిణీ చేయడం (redistribution) కేంద్రస్థానం ఒక ప్రముఖ నాయకుడు కావచ్చు. గ్రామ సముదాయం కావచ్చు. గొత్తం చేయబడిన వస్తువులు కేవలం పొగు చేసిన వారికే కాక పొగుచేయని వారికి కూడా పంపకం జరుగవచ్చును. ఎక్కువ మోతాదులో వస్తువులు పొగుచేయవలెనంటే దానికి తగినంత వ్యవస్థాపన ఉండవలె. ఈ వినిమయ పద్ధతి చాలా వరకు నిర్భంద సహితంగా ఒత్తిడి మరియు ఒక విలక్షణ ఆలోచనా విధానంతో కూడుకొని ఉంటుంది. పరస్పర వినిమయంలో కొంత ఆశ్రద్ధ, క్రమబద్ధం కానీ ప్రవర్తనతో వినిమయం జరుగుతుంది. దీనికి వ్యతిరేకంగా పున:పంపిణీ లో కొంత ఒత్తిడి, పోటీతత్వం చొప్పించి వినిమయాన్ని విస్తృతము చైతన్యవంతము చేస్తారు. సమానత్వ వ్యవస్థలలో (egalitarian system) లో పున:పంపినీ దారుడు స్వయంగా కష్టపడి అందరికంటే ఎక్కువగా ఉత్పత్తి చేసి తన వస్తువులనన్నింటినీ పున:పంపిణీకి పొగు చేస్తాడు. స్థిరీకరణ వ్యవస్థ (stratified system) లో పున: పంపిణీదారు తాను కష్టపడక, పొగుచేసిన వస్తువులలో ఎక్కువ భాగాన్ని తానే ఉంచుకొంటాడు. ఫిజిలో ముఖ్యనాయకుడు (chief) పున:పంపణిలో ముఖ్య పాత్ర వహిస్తాడు. పాలనీషియాలో బహుమానాలు పంచి పెట్టడం ప్రతిష్ఠాత్మకమైన చర్య. ఉత్తర అమెరికా వాయువ్య తీర ప్రాంతం (Northwest coast) లోని ఆదిమ సమాజాలు (క్వాటీ, హైడా, ట్లన్‌జిట్) ప్రతిష్ట హోదాల కోసం సంస్కార పరమైన వస్తు వినిమయం పొట్లాచ్ అనే పేరుతో చేస్తారు. పున:పంపిణీలో సంక్లిష్ట బంధుత్వ సంబంధాలు, సంప్రదాయ కర్మకాండలు మిళితమై ఉంటాయి. పొగడ్తలు, కించపరచడం, అవమానానికి గురి చేయడ,ం పోటీతత్వం మున్నగునవి కూడుకొని ఉంటాయి.

11.5.3 మార్కెట్ మార్పిడి

ఆర్థిక శాస్త్రవేత్తలు, ఆర్థిక మానవశాస్త్రజ్ఞుల ప్రకారం మార్కెట్ లేక వ్యాపార వినిమయం అంటే, సరఫరా గిరాకి (supply and demand) ల ఆధారంగా జరిగే లావాదేవీలు. ఈ లావాదేవీలు కేవలం మార్కెట్ స్థానంలోనే జరగాల్సిన పని లేదు. సాధారణంగా ఎక్కడైతే సందడి ప్రదర్శనలతో కళకళలాడుతూ వస్తువుల అమ్మకం, కొనుగోలు జరుగుతుందో ఆ ప్రదేశాన్ని మార్కెట్ అని అంటారు. ఎక్కడైతే ఒక వస్తువు (లు), సేవ(లు) అనేకమంది చే సరఫరా చేయబడతాయో, ఎక్కడైతే ఈ వస్తువులను సేవలను అనేక మంది లేక వ్యవస్థాపనలు పొందగొరుతాయో ఆ చోట్లలల్లో మార్కెట్ ఉంటుంది. వస్తువులను సేవలను సరఫరా చేయు వ్యక్తులు తమలో తాము పోటీపడుతారు. వస్తువులను సేవలను పొందగోరే వ్యక్తులు తమలోతాము పోటీపడుతారు. మార్కెట్

BRAOU

వినిమయంలో వినిమయ షరతులు స్పష్టమైన బేరసారాల ఆధారంగా నిర్ణయింపబడతాయి. అదేవిధంగా కొనేవారికి అమ్మేవారికి మధ్య స్పష్టమైన పోటీవుంటుంది. బేరము, పోటీ మార్కెట్ వినిమయ ముఖ్య లక్షణాలు, మార్కెట్ వినిమయము అమూల్యమైనది. ఇందులో లావాదేవీలు వ్యక్తి నిరపేక్షంగా ఉంటుంది. వ్యక్తుల హోదా, బంధుత్వ సంబంధాలు, రాజకీయ సంబంధాలకు ఇందులో ప్రస్తావన ఉండదు. ఎవరైన ఎంతమంది అయినా మార్కెట్ వినిమయంలో పాల్గొనవచ్చు. ఏ వస్తువులనై ఏ పరిమాణంలోనైనా అమ్మడానికి పోగు చేసి కోవడానికి స్వేచ్ఛ ఉంటుంది. కాబట్టి సరఫరా గిరాకీలలో ఎగుడు దిగుడు సర్వసామాన్యంగా ఉంటాయి. సరఫరా గిరాకీల అస్థిరత/కదలికలు వస్తువుల విలువలను తద్వారా వాటి వెలను నియంత్రిస్తాయి. వెల లేక విలువలు అంగీకార యోగ్యమైన మార్పిడి మాధ్యం (medium of exchange) ద్వారా వ్యక్తబరచబడుతుంది.

మార్కెట్ వినిమయంలో ద్రవ్యం (money) సాధారణంగా వాడబడుతుంది. డబ్బు వినిమయం సాధనంగానూ, వస్తువు, సేవల విలువలను నిర్ధారించే ప్రమాణంగానూ, పోగు చేసుకొనే సంపదగానూ ఉపయోగించబడుతుంది. ఆధునిక సమాజాలలో డబ్బు ఏ వస్తువునైనా కొనడానికి అమ్మడానికి సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రతి ఒక్కరూ డబ్బును వినిమయ సాధనంగా ఉపయోగిస్తారు. పై రెండు విధులను నెరవేర్చే డబ్బును సాధారణ ప్రయోజన ద్రవ్యం (general purpose money) అని అంటారు. భౌతిక పరంగా ద్రవ్యం మన్నిక కలిగి ఉంటుంది. ఒక వ్యాపార వ్యవహారం నుండి ఇంకొక వ్యాపార వ్యవహారానికి కదలగలదు. చిన్న యూనిట్‌లుగా విభజింప వీలవుతుంది. డబ్బును సులభంగా ఇతర వస్తువులుగా మార్చుకొన్న వచ్చును (liquidity) సామాజిక, రాజకీయ, ఆర్థిక మత పరమైన వైవిద్యాలతో సంబంధం లేకుండా అందరికి డబ్బు విలువ ఒకటిగానే ఉంటుంది. ఈ లక్షణం కలిగించే డబ్బు తిని నిర్వచించుకొంటే ఆదిమ సమాజాలలో డబ్బు లేదని చెప్పాల్సి వస్తుంది. ఈ నిర్వచనాల్ని కొంత సడలిస్తే, కొన్ని వస్తువులకు విలువ కల్పించి ఉండటం విస్తృతంగా తారసపడుతుంది. ఆదిమ సమజాలలో తారసపడే ద్రవ్యం బహుళార్థసాధక (comprehension) మయినది కాదు. అంటే సమస్త రకాలైన వస్తువులను సేవలను కొనజాలదు. ఏ వో కొన్ని ప్రత్యేక వస్తువులను మాత్రం మార్పిడి చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. కనుక ఆదిమ సమాజాలలోని ద్రవ్యాన్ని ప్రత్యేక ప్రయోజన ద్రవ్యం (special purpose money) అని అంటారు. మ్యాగినికి దగ్గర వున్న రోసెల్ ద్వీపంలో ఈ ప్రత్యేక ప్రయోజన ద్రవ్యం వాడుకలో వుంది. ఈ ద్వీపవాసుల 22 రకాల గవ్వలను మూడు తరగతులుగా విభజిస్తారు. ఒక్కొక్క గవ్వకు దాని సంఖ్య (అంతే 1,2.....10.....20,21,22) ఆధారంగా విలువ నిర్ణయించబడి ఉంటుంది. ఏదైనా ఒక వస్తువు కొనాలంటే ఒక సంఖ్య కలిగిన గవ్వ కావాలి. ఉదాహరణకు ఒక పెద్ద ఇల్లు కొనాలి అంటే 20 సంఖ్య గల గవ్వ కావాలి. ఈ సంఖ్య గవ్వతోనే పెద్ద ఇల్లు కొనడానికి వీలవుతుంది. పది సంఖ్య గలిగిన రెండు గవ్వల ద్వారా కొనడానికి వీలుకాదు. రోసలె ద్వీపవాసుడు ఒకటి సంఖ్య గవ్వను అప్పుగా తీసికొంటే రెండవ సంఖ్య గవ్వద్వారా తిరిగి అప్పు కట్టాలి. ఒక వ్యక్తి రెండవ సంఖ్య గవ్వ అప్పుగా తీసికొని ఉంటే మూడవ సంఖ్య గవ్వ తిరిగి ఇవ్వాలి. ఈ విధంగా తొమ్మిది సంఖ్య గవ్వ వరకు అప్పు తీర్చడం ఉంటుంది. అయితే పది సంఖ్య గవ్వ అప్పుగా పొందిన యెడల 11వ సంఖ్య గవ్వ ద్వారా అప్పు తీర్చనవసరం లేదు. ఎందుకంటే ఒకటి నించి పది వరకు సంఖ్య గవ్వ వలన) ఒక తరగతికి చెందినవి. 11-17 వరకు రెండవ తరగతికి చెందినవి. 18-22 వరకు మూడవ తరగతికి చెందినవి. ఈ విధంగా ప్రత్యేక ప్రయోజన ద్రవ్యం ద్వారా ప్రత్యేక వస్తువుల్ని మాత్రమే కొనబడడానికి వీలవుతుంది.

ఆదిమ సమజాలలో వర్తకం కొంత విస్తృతంగానే జరుగుతుంది. తూర్పు ఆఫ్రికాలోని బకి తారా మరియు బనియాంకోల్ అనే సమాజాలలో సంప్రదాయబద్ధమైన మార్కెట్ వినిమయం జరుగుతుంది. ఈ సమాజాలలో ప్రజలు రెండు వర్గాలుగా విభజింపబడి ఉంటారు: ఉన్నతశ్రేణి (ప్రముఖ నాయకునికి చెందిన వర్గం) (nobility) రైతాంగం (peasantry). ఉన్నత శ్రేణి వర్గానికి చెందినవారు పశుపోషకులు. రైతాంగా వర్గానికి చెందినవారు వ్యవసాయదారులు, ఇనుప పననిచేసేవారు. (కమ్మరి), ఉప్పు తయారు చేయువారు, కుమ్మరి పనిచేయువారు, కొయ్యపని వారు, నేతనేయువారు, రైతాంగం ఉన్నత శ్రేణి ప్రజలకు ధాన్యము, తయారుచేయబడిన వస్తువులు, గృహ నిర్మాణం, మరియు ప్రజానీకానికి సంబంధించిన పనులకు సంబంధించిన సేవలు మున్నగునవి సరఫరా చేస్తారు. దీనికి బదులుగా విందులు, వెన్న, ఆస్తుల పరిరక్షణకు పొందుతారు. రైతాంగ వర్గం ఒక స్థలానికి కానీ లేక ఒక నాయకునికి లోబడి ఉండరు. కానీ ఉన్నత శ్రేణివారు తమ జీవితావసరాలకు రైతాంగం మీద ఆధారపడుతారు.

BRAOU

ప్రముఖ నాయకుని శక్తి ప్రభావము రైతాంగాన్ని ఆకర్షించే సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. అతనికి పశువులు కావలసి వస్తే, తన పన్ను వసూలు చేసే అధికారులను దర్పంగా పంపిస్తాడు. అయితే అతనికి సేవలు కావల్సి వస్తే రైతాంగానికి బహుమతులతో అర్థిస్తాడు. ఈ విధంగా సంప్రదాయ బద్ధమైన మార్పిడి విధానలలో అంతర్గతంగా బేరసారాలు, పోటీలతో కూడుకొని ఉంటుంది. ఈ ఉదాహరణ ఇంకొక విషయాన్ని కూడా రుజువు చేస్తుంది; మార్కెట్ వినిమయాలన్ని మార్కెట్లులోనే జరుగవలసిన అవసరం లేదు. మార్కెట్ వినిమయం ఉందా లేదా అని తెలిసికోవడానికి బేరసారాలు, లాభనష్టాల బేరీజు వేయడం, పోటీతత్వం వస్తు మార్పిడిలో జరిగితే అవి మార్కెట్ వినిమయంగా పరిగణించవచ్చు.

మార్కెట్ వినిమయానికి గల ప్రాముఖ్యత ఆధారంగా డాల్టన్ ఆర్థిక వ్యవస్థలకు మూడు విభాగాలుగా విభజించినాడు.

1) మార్కెట్ రహిత వ్యవస్థ (economics without markets);

2) పెరిఫెరల్ మార్కెట్ (Peripheral market);

3) మార్కెట్ అధీన ఆర్థిక వ్యవస్థ (market dominated economy)

మార్కెట్ రహిత వ్యవస్థలలో, భూమి, మానవ శ్రమ తప్పించి, అనేక వస్తువులు పరస్పరత, పున:పంపిణీ ద్వారా వినిమయం జరుగుతుంది. ఫెరిఫెరల్ మార్కెట్ వ్యవస్థలో పరిమితమైన వస్తువులు మార్కెట్ ద్వారా వినిమయం జరుగుతుంది.

11.7 సారాంశం

ఆదిమ ఆర్థిక వ్యవస్థ లక్షణాలను, వాటి రకాలను, వివిధ వినిమయ పద్ధతుల గురించి ఈ భాగం తెలియజేస్తుంది. ఆదిమ ఆర్థిక వ్యవస్థ ముఖ్య లక్షణమేమిటంటే ఆర్థిక లావాదేవీలు సాంఘిక పరంగా రాజకీయపరంగా మతపరంగా మిళితమై ఉంటాయి. వస్తువుల ఉత్పత్తి కేటాయింపు పంపిణీ ఉపయోగించడం వినియోగం మొదలైన వాటికి సంబంధించిన మానవ ప్రవర్తనను ఆర్థిక వ్యవస్థాపన అని అంటారు. ప్రకృతి వనరులను సాంకేతిక పరిజ్ఞానంతో మానవ అవసరాలకు అనుగుణంగా మార్చుకొని సాధించుకోవడమే ఆర్థిక వ్యవస్థలో మూలాంశం. అందుకు అనేక రకాల వ్యవస్థలను మానవుడు సృష్టించుకొన్నాడు. ఈ భాగంలో ముఖ్యమయిన ఆర్థిక వ్యవస్థలను వివరించడం జరిగింది. తన అవసరాలను సిద్ధించుకోవడానికి మానవులు తమ మధ్య కొన్ని నిర్దిష్ట సంబంధాలను నియమాలు, ఆచారపర సంప్రదాయాలను నెలకొల్పుకొన్నారు. ఈ పద్ధతుల ద్వారా వస్తువుల సేవలను వినియోగించడం జరుగుతుంది. ఆదిమ సమాజాలలో పరస్పరత, పున:పంపిణి, వస్తు మార్పిడి పద్ధతులు ప్రముఖమైనవి. అయితే, మార్కెట్ వినిమయం కూడా వ్యవస్థాపితమై ప్రస్తుత కాలంలో విస్తృతమైన ఆర్థిక వ్యవస్థగా రూపొందుతుంది ఉంది.

11.8 నమునా పరీక్షా ప్రశ్నలు

ఎ) ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. ఆదిమ ఆర్థిక వ్యవస్థ లక్షణాలను వివరించండి.
2. ఆదిమ సమాజాలలో వివిధ రకాలైన ఆర్థిక వ్యవస్థలను సోదాహరణంగా వివరించండి.
3. ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థను వివరించి దాని ముఖ్యలక్షణాలను పేర్కొనండి.

BRAOU

11.9 చదవవలసిన పుస్తకాలు

1. Dalton, G. 1971 : Traditional Tribal and Peasant Economies: Addison wesley module

2. Harris, M. 1975 : Culture, People, Nature. Harper International

3. Herskovits , M.J. 1974 : Economic Anthropology, Eurasia Publishing House (P) Ltd., New Delhi.

4. Muniratnam Reddy, A (ed) 1991 : Saamajika Manava Saastramu, Hyderabad : A.P. Open University.

5. Subba Reddy (Ed),, 1972 : Economic organisation and Material culture (Telugu) Telugu Akademi, Hyd.

6. Vidyarathi, L.P. & Rai B.K. 1985 : The Tribal culture of India, Concept Publishing Company : New Delhi.

BRAOU

భాగం- 12 : నియతవాదం, మౌలిక వాదం, మార్క్సిజమ్

విషయక్రమం

12.0 లక్ష్యాలు

12.1 పరిచయం

12.3 మానవ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం

12.4 మౌళిక వాదం

12.5 నియతవాదం

12.6 మార్క్సిజం

12.7 సారాంశం

12.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

12.9 చదవవలసిన పుస్తకాలు

12.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- నియతవాదం (formalism) అంటే ఏమిటో వివరించగలరు;
- మౌలిక వాదం (substantivism) అంటే ఏమిటో చర్చించగలరు;
- ఆర్థిక మానవ శాస్త్ర దృక్పథంలో మార్క్సిజమ్ (Marxism) అంటే ఏమిటో వివరించగలరు.

BRAOU

12.1 పరిచయం

పదకొండ భాగంలో ఆర్థిక వ్యవస్థ అర్థం, పలురకాలైన, ఆదిమ ఆర్థిక వ్యవస్థలు, ఆదిమ సమాజాలలో వస్తు మార్పిడి పద్ధతుల (exchange) ను గురించి తెలిసికొన్నాము. ఈ భాగంలో ఆర్థిక మానవశాస్త్రం (economic anthropology) లో ఉపయోగించే మూడు ముఖ్య ఉపగమనాల గురించి తెలిసి కొందాము.

ఎన్.ఎస్. బి. గ్రాస్ (N.S.B. Gras) అనే ఆర్థిక చరిత్రకారుడు 1927లో ఆర్థిక మానవ శాస్త్రం (Economic anthropology) అను పదాన్ని మాతనంగా సృష్టించినాడు. ఆయన అభిప్రాయం ప్రకారం ఆర్థిక విషయాల అధ్యయనాన్ని, మానవ శాస్త్ర అధ్యయనంతో సంయోగం చేయడమే ఆర్థిక మానవశాస్త్రం. దీని ప్రకారం ఆదిమ మానవులు తమ జీవనాధారాన్ని ఏ రీతుల్లో సమకూర్చుకొంటారు అన్న విషయం పరిశీలిస్తుంది. అయితే ఆదిమ ప్రజలకు ఆర్థిక విషయాలపై గల భావాలు ఆర్థిక మానవ శాస్త్ర పరిధిలోకి రావంటాడు. ఈ విధమైన అధ్యయానాన్ని అంత్రాపాలాజికల్ ఎకనామిక్స్ (anthropological economics) అని అంటాడు. ఈ విధమైన విభజనలో గల విశేషం ఏమిటంటే : మానవశాస్త్రజ్ఞులు తాము అధ్యయనం చేసే ఆదిమ సమాజాల ఆర్థిక వ్యవస్థల యథార్థ విషయాలను ఆర్థిక శాస్త్రవేత్తలకు తెలియజేస్తారు. దీనికి ప్రతిగా ఆర్థిక శాస్త్రవేత్తలు జీవనాధారాన్ని సమకూర్చుకోవడంలో గల భావాలు, మేలిక విషయాలను మానవ శాస్త్రజ్ఞులకు తెలియచేస్తారు.

గ్రాస్ విభజన మానవ శాస్త్రంలో అంతగా ప్రభావం చూపలేదు. ముఖ్యంగా మలినోవ్‌స్కీకి ఆర్థిక శాస్త్రంలో రూపొందించిన భావాలపై సిద్ధాంతాలపై వ్యతిరేకత కారణంగా, మానవ శాస్త్రం, ఆర్థిక శాస్త్రాల మధ్య ఆశించినంత సంయోగం (synthesis) జరుగలేదు. ప్రస్తుత పరిస్థితిలో చాలా మార్పులు సంభవించినాయి. అయితే ఆదిమ,

కృషివలుడు ఆర్థిక విధానాల అధ్యయనంలో ఏ రీతులలో, ఏ పద్ధతుల ఆధారంగా అధ్యయనం, విశ్లేషణ చేయాలో ఇంకనూ సంగ్ధిద్ధావస్థలోనే కొనసాగుతుంది. అయితే వివిధ అభిప్రాయాలు వివిధ ఉపగమాలుగా రూపొందించబడ్డాయి. మానవశాస్త్ర అనుగమనం (anthropological induction) ఆర్థిక శాస్త్ర నిగమనం (economic deduction) పద్ధతులు ఈ ఉపగమనాలను ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం ఆర్థిక మానవ శాస్త్రంలో మూడు ముఖ్య ఉపగమనాలు గమనించవచ్చును. 1) నియతవాదం (formalism) 2)మౌలిక వాదం (substantivism) 3) మార్క్సిజమ్ (marxism) . వాటిని గురించి క్రింది పేరాలలో తెలుసుకొందాము. మొదటిగా ఈ ఉపగమనాలు ఎలా ఆవిర్భవించినాయో తెలిసికొందాము. ఇందుకు మానవ శాస్త్రానికి ఆర్థిక శాస్త్రానికి గల సంబంధము ఏమిటో తెలిసికోవలె.

12.3 మానవశాస్త్రము, ఆర్థిక శాస్త్రము

ఆర్థిక విషయాలను పరిశీలించడం మానవ శాస్త్రజ్ఞులకు కొంతవరకు కొత్త అనే చెప్పాలి. అట్లాగే ఆర్థిక శాస్త్రజ్ఞుల తులనాత్మక ఆర్థిక వ్యవస్థలను అధ్యయనం చేసేటప్పుడు ఆదిమ సమాజాల ఆర్థిక వ్యవస్థలను పరిగణనలోకి తీసికోలేదు. అట్లాగే ఆర్థిక కారకాల మార్పులకు ఇతర సామాజిక కారకాల మార్పులకు గల సంబంధాన్ని విశ్లేషించడానికి ప్రయత్నించలేదు. అదేవిధంగా సాంస్కృతిక పరంగా నిర్దేశించబడిన ఆర్థిక వ్యవస్థలను పరిశోధించలేదు. రేమండ్ ఫర్త్ ప్రకారం ఆర్థిక విషయాలు ప్రత్యేకమైన విశ్లేషణాత్మక రంగంగా మానవ శాస్త్రానికి ఆలస్యంగా వచ్చి చేరింది. ఎందుకంటే ఆర్థిక దృగ్విషయాన్ని పరిశీలించకుండానే ఆమోదించి ఆర్థిక కార్యకలాపాల సామాజిక చట్రాన్ని అధ్యయనం చేసినారు. ఆర్థిక శాస్త్రవేత్తలు ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించిన సామాజిక కారకాలను పరిశీలించికుండానే ఆమోదించినారు. ఆదిమ సమాజాలలో ఆర్థిక సంస్థలు ఆర్థిక వ్యవస్థలు లేవనుకొనేవారు. అయితే సమాజంలో ఉన్న ఆర్థిక ప్రక్రియలను గుర్తించలేకపోయాను.

ఈ విధంగా ఆర్థిక శాస్త్రం, మానవ శాస్త్రం ఆదిమ సమాజాలలో యదార్థంగా జరిగే ఆర్థిక ప్రక్రియను యధాతధంగా విపరించలేకపోయారు. ఇటీవల వరకు ఈ విడి విడి పంథాలు కొనసాగినాయి. తద్వారా నియతవాద ఉపగమాలని మౌలిక వాద ఉపగమాలని వేరు వేరుగా గుర్తింపబడినాయి. ఈ రెండు ఉపగమనాలకు సంబంధించిన ముఖ్య సమస్య ఏమిటంటే: ఆదిమ సమాజాల ఆర్థిక వ్యవస్థలను ప్రక్రియలను ఎలా ఏ పద్ధతుల ద్వారా అధ్యయనం చేయాలి? ఆర్థిక శాస్త్ర పరిధిలో వాడబడే భావనలు (concepts) సిద్ధాంతాలు ఆదిమ సమాజాల ఆర్థిక వ్యవస్థను పరిశీలించడానికి విశ్లేషించడానికి అనువైనదేనా? లేక ఆదిమ సమాజాలలో ఆర్థిక వ్యవస్థాపన ప్రక్రియలకు సంబంధించిన ప్రత్యేకమైన పదజాలం లేక ఆయా సమాజాలలో వాడబడే పదజాలంతో అధ్యయనం చేయల్నా ? ఈ మూల సమస్యకు మూలకారకుడు మలినోవ్స్కీ.

ట్రోబ్రియాండ్ ద్వీపవాసులను అధ్యయనం చేసిన నేపథ్యంలో. మలినోవ్స్కీ ఆదిమ సమాజాలలో ఆర్థిక మానవుడు (economic men) అన్న భావ కల్పన లేదంటాడు. ఆదిమ ఆర్థిక వ్యవస్థలు ప్రత్యేకమైన సాంఘిక ప్రక్రియల ద్వారా వ్యవస్థీకరించబడి పని చేస్తాయని ఆర్థిక ప్రక్రియలు, ఆర్థిక భావజాలం అంటూ ఉండదని అంటాడు. అయితే, ఈ వాదానికి వ్యతిరేకంగా రేమండ్ ఫర్త్ అనే మానవశాస్త్రజ్ఞుడు న్యూజిలాండ్‌కు చెందిన మవోరి (Maori) అనే తెగను అధ్యయనం చేసి ఆధునిక సమాజాలలో గల ఆర్థిక సూత్రాలు ఆదిమ సమజాలలో కూడా చూడవచ్చునని అంటాడు. ఆయన అభిప్రాయం ప్రకారం ఆదిమ ఆర్థిక జీవనంలో ఆర్థిక మానవుడు ఉన్నాడని, ఆధునిక ఆర్థిక సూత్రాలైన గరిష్ట ప్రమాణకలన గణితం (calculus of maximization) పొదుపు చేయడం (economize) ఉన్నాయని అంటాడు.

1957 లో కార్ల్ పొలాన్‌యి అనే ఆర్థిక చరిత్రకారుడు మలినోవిస్కీ దృక్పథాన్ని బలపరుస్తాడు. ఆర్థికం (economy) అనే పదానికి రెండు రకాలైన అర్థ వివరణ ఇస్తాడు. ఒక రకాన్ని మౌలిక అర్థం (substantive meaning) అని మరొక రకాన్ని నియత అర్థం (formal meaning) అని అంటాడు. మౌలిక అర్థం ప్రకారం ఆర్థిక ప్రవర్తన ప్రక్రియలు ఆర్థికేతర రంగాలతో ముడిపడి ఉంటాయి. ప్రమాణాత్మకంగా ఆర్థిక ప్రక్రియలు వ్యవస్థాపితమై ఉంటాయి. అంటే జీవనాధార ఆవశ్యకతలను సమకూర్చుకునే ప్రక్రియలు ప్రమాణ పూర్వకంగాను సంప్రదాయబద్ధంగానూ

BRAOU

ఉంటాయి. మానవుల జీవితావసరాలు వాంఛలను సంతృప్తి పరచడానికి కావలసిన వస్తు, సేవ సౌకర్యాలను కలుగజేయడమే ఈ వ్యవస్థాపిత ఆర్థిక ప్రక్రియల ముఖ్య లక్ష్యము. ఈ సౌకర్యాలను కలుగజేసికొనడం కోసం మానవులు ఒకరితో నొకరు ఆధారపడుతారు. కొన్ని ప్రత్యేక సంస్థలను రూపొందించుకొంటారు. ఈ విధమైన ప్రవర్తన, వ్యవస్థాపనల ద్వారా భౌతిక పరమైన మార్గాల మూలంగా మానవుల అవసరాల వాంఛలు సంతృప్తిపరచడం జరుగుతుందని మౌలికవాదం వివరిస్తుంది.

నియత అర్థం ప్రకారం ఆర్థిక ప్రక్రియ అంటే పొదుపు చేయడం లేదా ఆదా చేయడం అని అర్థం. మానవుని కోరికలు, వాంఛలు, భౌతిక, భౌతికేతర ఆవశ్యకతలు అపరిమితమైనవి. అయితే వీటిని సిద్ధించుకోవడానికి కావలసిన వనరులు పరిమితమయినవి, అరుదైనవి. ఈ అరుదైన వనరులను తన ఆవశ్యకతలను అనుగుణంగా మార్చుకోవడానికి అవసరమయ్యే మార్గాలు (means) కూడా చాలా పరిమితమైనవి. కాబట్టి మానవుడు ఈ వనరులను మార్గాలను సముచిత రీతిలో నిర్ణయించి (decision) ఎంపిక (choice) చేసికొంటాడు. ఈ ఎంపిక సహజ చోదనం గానో (instinctively) లేక పదార్థ దృష్టి (altruistic) పరంగానో జరుగదు; లాభనష్టాలను బేరీజు వేసి పథకం ప్రకారం సృహతో ఎంపిక జరుగుతుంది. ఈ రకమైన ప్రవర్తనను ఆర్థిక శాస్త్రలలో అనేక పదాలతో వ్యక్తపరచుతారు. పైగా ఈ ప్రవర్తన ఆధారంగా మానవుడు సాధ్యమైనంతపరకు ఎక్కువ ఆనందాన్ని, సుఖ : సంతోషాలను పొందనెంచుతాడు. ఈ ప్రవర్తనల వెనుకవున్న సూత్రాలు ఏమిటంటే: గరిష్ట ప్రమాణీకరణ (maximization) , హేతుబద్ధీకరణ (rationalization) సరఫరా/ఉత్పత్తి మరియు గిరాకి (supply and demand) వీటిని గురించి ముందు పుటలలో తెలిసి కొందాం.

12.4 మౌలిక వాదం

మలనోవ్స్కి ప్రకారం ఆర్థిక చర్యలు, కార్యక్రమాలు మౌలికంగానూ, అస్తిత్వపరంగానూ సామాజకమయినవి. పొలాన్యీ అస్తిత్వ ఆర్థికత (substance economics)ను ఆకృతిక ఆర్థికత (formal economics) ను వేరుపరచి చూస్తాడు. జీవితావసరాలను సమకూర్చే సాధనంగా అస్తిత్వ ఆర్థికతనూ, వ్యక్తిత్వ కేటాయింపుల ఎన్నిక సాధనంగా ఆకృత ఆర్థికతనూ పరిగణిస్తాడు. తమకు కావలసిన ఆవశ్యకతలను ఎంపిక చేయడాన్ని, వాటి ప్రేరణలను సామాజిక సాంస్కృతిక వ్యవస్థలే నిర్దేశిస్తాయి. మౌలికవాదుల ప్రకారం ప్రజలు విశ్రాంతి - పని లను వేరువేరుగా చూడలేకపోయిన యెడల, విశ్రాంతిని పెంచుకోవడం (prefcrence for leisure) అన్న భావనకు అర్థం లేదు. అదే విధంగా మానవులు తమ అనుభవాల్లో ప్రమాదాన్ని (risk) ఒక పార్శ్వంగా గుర్తించకపోతే, ప్రమాదానికి తొలగి ఉండటం (risk avoidance) , ప్రమాదానికి అనిష్టత (risk aversion) కలిగి ఉండడం అన్న భావాలకు అర్థం ఉండదు. కనుక వ్యక్తిని ప్రమేయపరచేవి, వ్యక్తిని (అంటే అతని ప్రవర్తనను) నిర్వచించేవి సమిష్టి సామాజిక సాంస్కృతిక శక్తులే. మౌలిక వాదులు తమ వాదానికి ఇమైల్ దుర్ఖైమ్ (Emile Durkheim) సిద్ధాంతాన్ని ఉక్తివైచిత్రిని అనుసరిస్తారు.

పొలాన్యి అభిప్రాయంలో ఆదిమ సమాజాలలోనూ మరియు కొన్ని కృషీవలుర సమాజాలలో ఆర్థిక వ్యవస్థ కేవలం జీవనాధారం సమకూర్చేవిగానే ఉంటాయి. ఈ జీవనాధార ఆర్థిక వ్యవస్థలు ప్రత్యేక మయినవి. మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలకు అతి భిన్నమైనవి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలు మార్కెట్ వినియోగ పద్ధతిపైన, ద్రవ్య మాధ్యంగా, వ్యక్తి నిరపేక్షంగానూ వ్యవస్థీకృతమై ఉంటాయి. అయితే, ఆదిమ ఆర్థిక వ్యవస్థలు జీవనాధార పరమైనవి కాబట్టి పరస్పరత, పున:పంపిణీ విధానాలు సామాజిక సంబంధాల పరంగానూ ముఖాముఖి పరంగానూ మూల మార్గాలుగా ఉంటాయి.

ఆర్థిక సిద్ధాంతాలు మార్కెట్ వ్యవస్థకు అనుగుణంగా రూపొందించబడినవి. ఈ వ్యవస్థలలో వస్తువులు మరియు సేవల సరఫరా/ఉత్పత్తి మరియు గిరాకి సూత్రాలు ఆధారంగా ఉత్పత్తి, వినియోగాలు, వాటి విలువలు ఎల నిర్ధారింపబడి ఉంటాయి. కనుక మౌలిక వాదులు ఈ సిద్ధాంతాలను, భావనలను ఆదిమ సమాజాల అధ్యయనానికి అంగీకరించరు. గరిష్ఠ ప్రమాణీకరణ, హేతుబద్ధీకరణ సూత్రాలు ఆదిమ ఆర్థిక వ్యవస్థలలో పనిచేయవు అని అంటారు. పరస్పరత ద్వారా వస్తువులు సేవలను సమకూర్చబడతాయి. విభిన్న వస్తువులు, సేవలు మార్పిడి

BRAOU

జరగవలెనన్న సంప్రదాయంగా నిర్ణయించబడిన విలువల ననుసరించి జరుగుతుంది. పున:పంపిణి విధానంలో అసమానతలు తొలగించబడుతాయి. ఎక్కువ వస్తు సంపద కలిగిన వ్యక్తులు తమ సంపదను పున:పంపిణీ చేయడం వలన సమానత్వం చేకూరుతుంది. ఈ విధంగా వస్తు సంపద సమాజ సభ్యులందరికీ చేరి అసమానతాలని తొలగిస్తుంది. వస్తు పోగు (accumulation of goods) నివారించబడుతుంది. మేలక వాదుల ప్రకారం ఆదిమ సమాజాలలో ఆర్థిక కార్యకలాపాలు సాంఘిక వ్యవస్థలో ఇమిడి ఉంటాయి. పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడం, ముందుగా నిర్ణయించబడిన ప్రమాణాల ఆధారంగా, ఔదార్యంతో జరుగుతుంది. ఈ విధంగా సహకార సంబంధాలు ఏర్పడి సంఘీభావం పెరుగుతుంది. మౌలిక వాదాన్ని బలపరచిన వారిలో డాల్టన్, బొహనాన్, పొలాన్యి, మలిన్‌వ్స్కీ ముఖ్యులు.

12.5 నియతవాదం

మౌలికవాదం కంటే నియతవాదానికి ఆదరణ ఎక్కువ. ఫర్త్, బుర్లింగ్, హెర్ స్కావిట్స్, స్కాట్‌కుక్, లిక్టెర్ మున్నగు శాస్త్రజ్ఞులు నియతవాదులుగా పరిగణించబడ్డారు. వీరి అభిప్రాయం ప్రకారం, కొన్ని మార్పులు చేర్పులతో ఆర్థిక సిద్ధాంతాలను, భావాలను, నమూనాలను ఆదిమ ఆర్థిక వ్యవస్థల అధ్యయనానికి వినియోగించుకోవచ్చును. హెర్స్కావిట్స్ ప్రకారం సాధారణ ఆర్థిక సూత్రాలు అన్ని సమాజాలకు వర్తిస్తాయి. ఉత్పత్తి, పంపిణి, వినిమయంలేని సమాజాలు లేవు. వస్తువుల, సేవల విలువలను వ్యక్తపరచని, విలువ కట్టని సమూహాలేవీ లేవు. అయితే విలువ కట్టడం ద్రవ్య మాధ్యంగానే జరుగక పోవచ్చును. మానవ ప్రయత్నాలలో కృషిలో ఎంతో కొంత ప్రత్యేక నైపుణ్యత, ప్రావీణ్యం ఉండి తీరుతుంది. కృషికి, శ్రమకు ప్రతిఫలంగా పారితోషికం లేక వేతనం ఉంటుంది. ఇవి సమాజాల స్థితిగతిని బట్టి, సంప్రదాయం బట్టి ఏ రూపంలో ఏ ప్రమాణంలో ఇవ్వాలో నిర్ణయించబడి ఉంటాయి.

నియత ఆర్థిక వాదానికి మూల సూత్రాలు మూడు. అవి (1) గరిష్ట ప్రమాణీకరణ (maximization) (2) హేతు బద్ధీకరణ (rationalization) (3) సరఫరా / ఉత్పత్తి - గిరాకి (supply-demand) పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలలో కీలక అంశం "పొదుపు". పొదుపు అధారంగా పై మూడు సూత్రాలు ఆధారపడి ఉంటాయి. అయితే, సరఫరా - గిరాకీ సహాయం ప్రతిపత్తి కలిగి ఉంటుంది. అరుదైన వనరులను ఉపయోగించుకోవడం మానవుడు తక్కువ శ్రమతో అధిక తృప్తిని పొందడానికి తాపత్రయపడతాడు. అపరితమైన ఆవశ్యకతలను అనుకరణ పథంలో పరిమిత సాధన మార్గాల ద్వారా వ్యవస్థీకృత పద్ధతిలో అధిక తృప్తిని పొందటం గరిష్ట ప్రమాణీకరణ అని అంటారు. ఏ మార్గం ఎన్ను కొంటే అధిక తృప్తి కలుగుతుంది అని తెలిసికోవడానికి మానవుడు హేతుబద్ధంగా ఆలోచిస్తాడు. లాభనష్టాలను యోచిస్తాడు. కాలం, శ్రమ, మూలద్రవ్యరాశి లను వెచ్చించడంలో సృహతో ఒక మార్గాన్ని ఎన్నుకొంటాడు. ఈ రకమైన యోచనా ప్రక్రియను హేతుబద్ధీకరణ (rationalization) అని అంటాడు. వస్తువుల, సేవల విలువ వాటి సరఫరా, గిరాకీలపై ఆధారపడి ఉంటాయి. అధిక ప్రమాణంలో సరఫరా / ఉత్పత్తి జరిగితే ఆ వస్తువుల విలువ పడిపోవచ్చు. వస్తువులకు, సేవలకు ఎక్కువ గిరాకీ ఉంటే వాటి విలువ పెరగవచ్చును. ఈ రకమైన సూత్రాలు అన్ని సమాజ ఆర్థిక వ్యవస్థలలో చూడవచ్చునని నియత వాదులు అభిప్రాయపడతారు. అన్ని సమాజాలలో కొరత (వస్తువుల, సేవల) ఉంటుంది. కొరతవల్ల మానవులు కొన్న వస్తువులలో, లభించే సేవలను తమ వనరుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది. తక్కువితర్కం అన్ని సమాజాలలో ఏదో ఒక రూపంలో జరుగుతుంది.

స్కాట్ కుక్ మౌలిక వాదులను నిందిస్తాడు. అయన ప్రకారం మౌలిక వాదులకు మార్కెట్ వ్యవస్థ అంటే గిట్టదు. మార్కెట్ వ్యవస్థలను అమానుషమైనవిగా భావిస్తాడు. ఆదిమ ఆర్థిక వ్యవస్థలను భావనాత్మకంగా, కాల్పనికంగా విశ్లేషిస్తారు. కనుక వాస్తవ విషయాలు మరుగున పడిపోతాయి అని అంటాడు.

ఫ్రాంక్ కాన్సియన్ అభిప్రాయం ప్రకారం మౌలిక వాదులు, నియత వాదులు ముఖ్యమైన విషయాన్ని సంబంధించరు. ఈ వాదోపవాదాలు అసలు విషయాన్ని మరుగుపరచినాయి. ఆర్థిక శాస్త్రంలో రూపొందించబడిన భావజాలరిని సిద్ధాంత సారాంశాన్ని ఎలా వాడుకోవాలి ఆదిమ ఆర్థిక వ్యవస్థలను అధ్యయనం చేయడానికి ఏవిధంగా మార్పు చేర్పులు చేయాలి అలా చేసి వీటిని ఎలా ఆపరేషనల్ (operational) చెయ్యాలి అన్న అంశాన్ని పట్టించుకోలేదు.

BRAOU

అదే విధంగా ఆర్థిక సంస్థలకు సంబంధించిన సిద్ధాంతాలను రూపొందించలేకపోయినాయి.

హెరాల్డ్ షైడల్ (Harold scheider) మౌలిక వాదుల్ని ఈ విధంగా విమర్శిస్తాడు. ఆర్థిక వ్యవస్థల సామాజిక సాంస్కృతిక పార్శ్వాలను మాత్రమే పరిశోధించడం, అసలు విషయమైన ఆర్థిక పరిస్థితిని విపరించలేక పోవడం.

మార్షల్ సాలిన్స్ నియతవాదుల్ని సరవర్గవాదులుగా వర్ణిస్తాడు. ఆదిమ ఆర్థిక వ్యవస్థలను వెనుకబడినవిగా వారుముందుగానే ఊహించుకొంటారు. కుక్ అభిప్రాయంలో సాలిన్స్ "ప్రవర్తన" కంటే కూడా సంస్కృతికి విశ్లేషణాధిక్యతనిస్తాడు. సంస్కృతి ప్రవర్తనను నియంత్రిస్తుందని సాలిన్స్ అంటాడని అది అంగీకారం కాదని కుక్ అంటాడు. మౌరిస్ గాడ్లియర్ అన్నట్లు నియో క్లాసికల్ ఎకనామిక్స్ స్వవర్గ వారమైతే మార్క్సిజమ్ కూడా స్వవర్గ వాదమ్ అంటారు. కుక్ తన ఓబ్సాకస్ పరిశోధనలలో రెండు వాదాలలోని లోపాలను చూపిస్తాడు. ఈనాడు మౌలిక నియతవాదాలు పూర్వబడినాయి. అయితే వాటి మధ్య సఖ్యత కుదరకనే ఇవి మరుగైనాయి. ముఖ్యమైన కారణమేమిటంటే ఈ వాదాల వలన జరిగిందేమిలేదు, సాధించింది ఏమి లేదు. ఈనాడు ఈ రెండు ఉపగమనాలను కలిపి ఉపయోగించడం, ఆర్థిక భావజాలాలను తగురీతిలో అన్వయించుకోవడం, ఆర్థిక వ్యవస్థలు ఎలా సామాజిక సాంస్కృతిక రంగంలో పని చేస్తున్నాయో తెలిసికొనే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

12.6 మార్క్సిజం

మానవ శాస్త్రంలో మార్క్సిజంను ఏ అర్థంలోనైతే వాడబడిందో ఆ తీరులో నిర్వచించడం కష్టం. సామ్రాజ్యవాదం, వలసవాదంతో మానవశాస్త్రం ఏ విధంగా ముడిపడి ఉందో దానికి వ్యతిరేక భావనా ధోరణితో మార్క్సిజంతో ముడిపడి వుంది. మార్క్సిజంలాగే, మానవ శాస్త్రం కూడా సమస్త మానవాళిని చుట్టుకొని ఉంది; చరిత్ర, సమాజం పాత్రలను పక్కాణిస్తుంది. మార్క్సిస్టులు ఏ విధంగా అయితే రాజకీయంగా పూచీ పడుతారో, రాజకీయ బాధ్యతను స్వీకరిస్తారో అలాగే మానవ శాస్త్రజ్ఞులు క్షేత్ర అధ్యయనానికి అంకిత మవుతారు. ఒకప్పుడు మార్క్సిజానికి మానవ శాస్త్రానికి వ్యతిరేక సంబంధాలుండేవి. సామ్రాజ్య వాదానికి అనుకూలంగా తమ పరిశోధన ఫలితాలను అందజేసినందుకు మానవశాస్త్రం విమర్శకు గురి అయితే సంప్రదాయము సమాజాల యధార్థ వర్ణనలు రాజకీయ విశ్లేషణ లోపించిందనే మార్క్సిస్టుల విమర్శ ప్రతివిమర్శకు గురికాబడింది. మానవ శాస్త్రజ్ఞులు ముఖ్యమైన సామాజిక సమస్యలను పట్టించుకోలేదనే నింద మోపారు. అయితే క్రమేణా ఆర్థిక అంశాలు, అభివృద్ధి ప్రణాళికలు మున్నగు వాటికి సంబంధించిన పరిశోధనా కార్యక్రమాల ద్వారా మానవ శాస్త్రానికి మార్క్సిజానికి దగ్గర సంబంధం ఏర్పడింది. మార్క్సిస్టు మానవ శాస్త్రం (Marxist anthropology) కూడా ఆవిర్భవించింది.

ప్రపంచ వ్యాప్తంగా జరిగే పెట్టుబడీదారి విధానాల పల్ల శ్రామిక వర్గం ఎలాంటి సమస్యల నెదుర్కొంటూ ఉంది అనేది ఒక ప్రధానాంశము. ఈ విషయంలో మానవ శాస్త్రం పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచినా, ఆదిమ సమాజాల సమస్యలను గుర్తించడమే కాక వీరిని సమర్థించడం వీరి తరపున వాదించడంలాంటి కార్యక్రమాలు చేపట్టింది. 1960 వరకు మానవ శాస్త్రజ్ఞులు తమ ఏక శాఖీయ పరిణామ వాదం ద్వారా ఏక దేవతారాధన, ఏక వివాహాలు, వాణిజ్య సంబంధిత వ్యక్తివాదం (marketized individualism) ఆధారంగా సామాజిక వికాసాన్ని స్వాగతించినారు. నాస్తిక వాదాన్ని, లైంగిక స్వేచ్ఛను, సామ్యవాద ఆర్థిక వ్యవస్థను తూలనాడినారు. నిర్మితీ - ప్రకార్యకరణ వాదులు చారిత్రక అధ్యయన విధానాన్ని విమర్శించారు. అయితే, 1917 లో సోవియట్ యూనియన్, 1949 లో చైనా కమ్యూనిస్టు దేశాలుగా అవతరించడంలో మార్క్సిజానికి కొంత జీవం, చైతన్యం కలుగజేసింది.

మాక్స్ గ్లక్‌మన్ (Max Gluckman) మరియు మాంచెస్టర్ సంప్రదాయం (Manchester school) మానవ శాస్త్రంలో మార్క్సిజంను ప్రవేశపెట్టినారు. ఫ్రెంచ్ మానవ శాస్త్రజ్ఞులు కూడా సామ్రాజ్యవాదం ఆధునిక సంస్కృతుల ఆవిర్భావానికి ఎలా తోడ్పడినాయి అని పరిశోధించినారు. ఎరిక్ విలియమ్స్ (Eric Williams) పెట్టుబడీ దారి ఆర్థిక సంస్కృతులను ఎలావి నిర్మాణం (de construction) చేయాలి అన్న అంశాన్ని పరిశీలించినారు. ఆదిమ సమాజాల నమ్మకాల ప్రవర్తనల అసౌష్టవ రాజకీయ ఆర్థిక సంబంధాల వల్ల ఉత్పాదన మయినవి అనే వాదాన్ని ప్రవేశపెట్టినాడు. ఎలినోర్ లీకాక్ (Eleanor Leacock) తన అతపస్కాన్ తెగ అధ్యయనంలో ఆ సమాజ సాంఘిక

BRAOU

వ్యవస్థాపన ఆదిమ మైనది (primordial) కాదని అది జంతు చర్మాల, వాటి బొచ్చు (Fur Trade) వ్యాపారానికి ప్రతి స్పందనగా ఆవిర్భవించినదని అంటుంది. సిడ్ని మింట్స్ తన పరిశోధనలో కరీబియన్ వైవిధ్యము (caribbean diversity) రూపొందించడానికి గల కారణం (racial) జాతి లేక సాంస్కృతి విషయాలు కారణాలు కావని, బానిసత్వ వ్యవస్థ నుండి జన్మించిన శ్రమ విభజన (division of labour) కారణమని వాదిస్తారు. కృషీవలురను ఒక సాంస్కృతిక పార్శంగా కాక రాజకీయ ఆర్థికతలో ఒక వర్గంగా చూపిస్తాడు ఎరిక్ ఉల్ఫ్ (Eric wolf).

మార్క్సిస్టు ఆర్థిక మానవ శాస్త్రంలో అత్యంత ప్రభావితమైన భావాంశం ఏమిటంటే ఆసియా ఉత్పత్తి విధానం (Asiatic mode of production). దీనినే గృహ సంబంధమైన ఉత్పత్తి విధానాలు (domestic modes of production) అని కూడా అంటారు. ఈ భావనలో మార్క్సిజం యొక్క అలోచనా విధానము (ideology) సామాజిక సంబంధాలు, సంపద ఉత్పత్తి వినిమయాలు పరివేష్టితమై ఉన్నాయి. సమాజంలోని మూల అంశాల మధ్యగల సంబంధాలను ఖచ్చితంగా తెలుపుతాయి. మార్క్సిస్ట్, మానవ శాస్త్ర సమగ్రతల మధ్య ప్రధానమైన బంధాలు ఏర్పడినాయి.

మార్క్సిజంకు, మానవ శాస్త్రానికి మరొక విషయపరంగా సంబంధ బాంధవ్యాలేర్పడినాయి. మానవ శాస్త్రం ముఖ్యంగా ఇతర సంస్కృతులను అధ్యయనం చేసే శాస్త్రంగా పరిణమించింది. మార్క్సిజం మానవ సమాజ మొత్తానికి సంబంధించిన అంగకృతమైన తాత్విక ఆచరణగా రూపొందించి, అంతేగాక మార్క్సిజం ఒక వర్ధమాన శాస్త్రంగా (positive science) విప్లవాత్మక తార్కికవాదంగా (revolutionary dialectic) చారిత్రక పదార్థవాదంగా రూపొందించి, ఒక ప్రక్క మార్క్సిజం రాజకీయ ఉద్యమంగా ఉద్భవిస్తే ఇంకొక పక్క అది ఒక మేధా సంబంధమైన శాస్త్రంగా నిర్దిష్టమైన భావ జాలంతో పరిశోధనా పద్ధతితో ఇతర శాస్త్రాలకు ప్రత్యామ్నాయ సిద్ధాంతంగా ముందుకు వచ్చింది. ముఖ్యంగా మానవ శాస్త్రంతో మార్క్స్‌కు ప్రత్యేక సంబంధం కలిగి యుండేది. ఆయన తన సిద్ధాంతాన్ని సమాజం, సమాజాన్ని ప్రభావితపరచే కారణాల గురించి పరిశోధించడమేకాక, మానవ శాస్త్రజ్ఞుల రచనలను చదవడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరచినాడు. మార్గాన్ రచనల ఆధారంగా ఆయన ఒక గ్రంథాన్ని రచించదలచాడు కానీ ఆ బాధ్యతను మార్క్స్ మరణాంతరం ఎంగెల్స్, 'కుటుంబం, ఆస్తి, రాజ్యం ఆవిర్భావం' అనే పేరుగల పుస్తకాన్ని ప్రచురించి వెలువేర్చినాడు. ఈ పుస్తకం ద్వారా వ్యక్తిగతమనుకొన్న కుటుంబం, లైంగిక ప్రవర్తన యొక్క నైతిక నియమాలు రాజకీయ ఆర్థిక వ్యవస్థలకు ముడిపడి ఉందనే విషయాన్ని విశదీకరిస్తాడు.

ఆర్థిక మానవ శాస్త్రంలో మార్క్సిజం ఒక ఉపగమనంగా రూపొందించింది. దీనికి దోహదం చేసిన ప్రత్యేక మార్క్సిస్టు భావన ఏమిటంటే ఆసియా ఉత్పత్తి విధానం (Asiatic mode of production) మార్క్స్ ఈ భావనను తన రచనలలో వాడినాడు. సంప్రదాయబద్ధమై, భండీ అయిన ఉత్పత్తి వ్యవస్థ కలిగి మేలికమైన శ్రమ విభజన కలిగి సర్వ స్వతంత్రమైన గ్రామ ఆర్థిక విధానాన్ని ఆసియా ఉత్పత్తి విధానమని మార్క్స్ అంటాడు. కేంద్రీకృతమైన ప్రభుత్వ వ్యవస్థ (bureaucracy) రక్షణ విభాగం ఈ ఉత్పత్తి విధానాన్ని నియంత్రిస్తాడు. ఈ నియంత్రణ విభాగాలు మిగులు ఉత్పత్తిని అనుభవించే పాలక ఉన్నత వర్గం చేతుల్లో ఉంటాయి. మార్క్స్ ప్రకారం ఇలాంటి ఆర్థిక వ్యవస్థలు సాధారణ ఉన్ముఖత్వానికి విరుద్ధమయినవి లేక అసాధారణమైనవి. సాధారణ ఉన్ముఖత్వం ప్రకారం నిమ్నస్థాయి ఉత్పత్తి వ్యవస్థీకరణ (simple organisation of production) లలో ఉత్పత్తి శక్తుల ఆవిర్భావం, అభివృద్ధి జరుగదు. ఆసియా సమాజాలు పరివర్తన చెందక పోవడానికి కారణం నిమ్నస్థాయి ఉత్పత్తి విధానమే అని మార్క్స్ అభిప్రాయ పడతాడు. ఈ సిద్ధాంతం ఆర్థిక మానవ శాస్త్రంలో చోటు చేసికొని పరిశోధనలు సాగినాయి. ముఖ్యంగా మార్షల్ సాలిన్స్ (Marshell sahlins) ప్రతిపాదించిన గృహ ఉత్పత్తి విధానము (domestic modes of production) చెప్పుకోదగినది. సాలిన్స్ ప్రకారం ప్రాచీన ఆదిమ, కృషీవలురు సమాజాలలో తక్కువ ఉత్పత్తి చేయడం, అంతర్నిహితమైన ఉత్పత్తి మొత్తాన్ని (production potential) తక్కువగా పరిమితంగా వినియోగించుకోవడం అనే ఉమ్మఖత్వం కనపడుతుంది. ఈ సమాజాలు గృహానికి అవసరమయ్యే ఆవశ్యకతలను మాత్రమే సమకూర్చుకొంటాయి. ఈ ఆవశ్యకతలు సమకూర్చుకొన్న తరువాత, అధికోత్పత్తి చేయడానికి తగిన ప్రేరణ ఉండదు. ఈ ప్రక్రియే కాక, గృహము సర్వ స్వతంత్రమైన యూనిట్ అని సాలిన్స్ అంటాడు. గృహాలు స్వతంత్రీకరించబడిన రాజకీయ ఆర్థిక సమూహాలు అని అంటాడు. పరిణామ క్రమంలో గృహాలు విడివిడి సమూహాలుగా ఉండి ఒక దానితో ఇంకొకటి ఎలాంటి బంధాలు - బంధుత్వము, రాజకీయ, మతపర సంబంధాలు

BRAOU

- లేనివిగా ఉండినాయని సాలిన్స్ ప్రతిపాదిస్తాడు. ఈ బంధుత్వ రాజకీయ సంబంధాలను గృహ ఉత్పత్తి విధానానికి ప్రతికూలమైనవిగా భావిస్తాడు. ఈ బంధాలు అధిక ఉత్పత్తికి తోడ్పడి, గృహ సమూహాన్ని స్వతంత్రాన్ని కూలదోసినాయని అంటాడు. సాలిన్స్ సిద్ధాంతాన్ని ఇతర ఆర్థిక మానవ శాస్త్రజ్ఞులు విమర్శిస్తారు. వీరి ప్రకారం అతి ప్రాచీనకాలం నుంచి సముదాయం స్థాయితో (at community level) ఉత్పత్తి నియంత్రించబడి ఉంటుంది. గృహ సమూహాలు ఒక దానితోనొకటి, రాజకీయ, ఆర్థిక, సామాజిక సంబంధాల పరంగా అనుసంధించబడి ఉంటాయి అని అంటారు.

మార్క్స్ సిద్ధాంతంలో పై సిద్ధాంతానికి వికాసం కలిగించే తీరులో ప్రబల ఉత్పత్తి విధానాలు (dominant modes of production) అనే భావం ఆవిర్భవించింది. దీని ప్రకారం వివిధ సామాజిక ఆర్థిక ఆకృతుల (socio economic formation) మధ్య సంపర్కం ఏర్పడినపుడు, అన్ని ఉత్పత్తి విధానాలను మధ్య సమైక్యత కలిగించే ఒక ప్రబల ఉత్పత్తి విధానం ఆవిర్భవిస్తుంది. ఇది ఒక సమగ్రమైన ఆర్థిక వ్యవస్థగా రూపొందుతుంది. స్థానికంగా ఉండే ఉత్పత్తి విధానాలు ఈ ప్రబల ఉత్పత్తి విధానానికి గౌణ విధానంగా ఉంటాయి. ఆల్తుస్సెర్ (Althusser) ఈ భావననే ఉత్పత్తి విధానాల కలయిక (articulation of model of production) అని అంటాడు. అయితే ఇక్కడ స్థానిక ఉత్పత్తి విధానాలు కాక మొత్తం ఆర్థిక వ్యవస్థాపనలోనే పరివర్తన జరుగుతుంది. అంటే పెట్టుబడిదారి వ్యవస్థ లేక సామ్యవాద వ్యవస్థలతో కలయిక జరుగుతుందని అర్థం. ఈ కలయికలో ముఖ్యంగా పరిశీలించే విషయం ఏమిటంటే ఏ వర్గం ప్రబల మవుతుంది, ఏ వర్గం మరుగున పడి గౌణ స్థితికి చేరుకొంటుంది. ఈ విధంగా మానవ శాస్త్రజ్ఞుల మార్క్సిజాన్ని ఉపయోగించి ఆదిమ, కృషీవలుర మరియు కార్మిక సమాజాలను అధ్యయనం చేస్తున్నారు.

12.7 సారాంశం

ఈ భాగంలో మూడు ముఖ్యమైన ఉపగమనాలను పరిశీలించినాము. మొదటి రెండు ఉపగమనాలు ఆర్థిక మానవ శాస్త్రానికి ఆరంభ దశ నుండే తార సిల్లినవి. మౌలిక వాదం కంటే నియతవాదమే నిలదొక్కుకొనింది. మౌలిక వాదులు ప్రత్యేక పరిశీలనా పద్ధతులను, భావాలను ప్రతిపాదించినారు. నియతవాదులు ఆర్థిక శాస్త్రంలో జనితమైన సిద్ధాంతాలను భావాలను ఉపయోగించి ఆదిమ కృషీవలుర సమాజ అధ్యయనం చేసినారు. అయితే, మనం గమనించవలసిన విషయం ఏమిటంటే ఆనాటి ఆదిమ సమాజాలు, కృషివలుర సమాజాలు ఈనాడు ఎంతో పరివర్తన చెంది విస్తృత ఆర్థిక వ్యవస్థలకు కలుపబడినాయి. కనుక ఆర్థిక వ్యవస్థలను అన్ని కోణాల నుంచి వివిధ పార్శ్వాల నుంచి, సమాజపరంగా బాహ్యప్రభావాల పరంగా మానశాస్త్ర మరియు ఆర్థిక శాస్త్ర భావాలు, సిద్ధాంతాలు ప్రయోగించి పరిశీలించవలసిన అవసరం ఉంది.

మార్క్సిజం వల్ల మానవ శాస్త్రంలో ఒక ఆధునాతనమైన పరిశీలనా దృక్పథం అవిర్భవించింది. మానవ శాస్త్రపరంగా కాక, వర్గపరంగా, వర్గ వైరుధ్యపరంగానూ, ఆదిమ కృషీవలుర ఆర్థిక వ్యవస్థలను పరిశీలించడానికి వీలయింది. టైలర్ అభిప్రాయంలో మానవ శాస్త్రం సంస్కృతీ శాస్త్రమనే భావనను వ్యతిరేకంగా మార్క్సిస్టు ఆర్థిక మానవ శాస్త్రం రూపొందింది. ఈనాడు మానవ శాస్త్రజ్ఞులు కొంతమంది తాము మార్క్సిస్ట్ మానవ శాస్త్రజ్ఞులమని ముద్ర చేసికొన్నారు.

12.8 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానం లిమ్ము?

1. మౌలిక వాదం అనగానేమో వివరించి, ఈ వాదం ఎంతవరకు సమర్థనీయమో విశ్లేషించండి.
2. నియత వాదం అనగానేమి? ఏ ఏ ఆర్థిక సూత్రాల ఆధారంగా నియతవాదులు తమ సిద్ధాంతాన్ని రూపొందించినారు.
3. మలినోవ్‌స్కీ మరియు కార్ల్ పోలాన్ యీల వాదనను వివరించండి.

BRAOU

12.9 చదవవలసిన పుస్తకాలు

1. Beteiller, A. : Sociology, Oxford, 2002

2. Herskovits, M.J. : Economic Anthropology, Eurasia Publishing house (P) Ltd., New Delhi, 1974.

3. Homigman, J.J. : Handbook of Social and Cultural Anthropology Rand Mc. Nally and Company, Chicago, 1978.

4. Durrenberger : Economic Anthropology (in) Encyelopaedia of cultural Anthropology.

BRAOU

భాగం- 13 : ఆదిమ సమాజాలలో రాజకీయ వ్యవస్థ, రాజకీయములు

విషయక్రమం

13.0 లక్ష్యాలు

13.1 పరిచయం

13.3 రాజకీయ వ్యవస్థ : నిర్వచనము

13.4 ఆదిమ సమాజాల్లో రాజకీయ వ్యవస్థ

13.5 రాజకీయ వ్యవస్థలు : వర్గీకరణ

13.5.1 జట్టు వ్యవస్థ

13.5.2 తెగ వ్యవస్థ

13.5.3 ముఖ్య నాయక వ్యవస్థ

13.5.4 రాజ్య వ్యవస్థ

13.6 పెద్ద నాయకులు, పెద్ద నాయికలు

13.7 సారాంశం

13.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

13.9 . చదవవలసిన పుస్తకాలు

BRAOU

13.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- రాజకీయ వ్యవస్థ నిర్వచనాన్ని, ముఖ్యోద్దేశాలను, సామాజిక నియంత్రణలో దాని పాత్రను వివరించగలరు;
- ఆదిమ సమాజాలకు, సంక్లిష్ట సమాజాల రాజకీయ వ్యవస్థల మధ్యగల తేడాలను వివరించగలరు;
- వివిధ స్థాయిల్లోని ఆదిమ సమాజాలలోని రాజకీయ వ్యవస్థల ముఖ్య లక్షణాలను వివరించగలరు;
- అదిమ సమాజాల్లో నాయకత్వం గూర్చి, విధాన నిర్ణయ పద్ధతుల గూర్చి వివరించగలరు.

13.1 పరిచయం

ఆదిమ సమాజాల ప్రత్యేక నేపథ్యంలో, సామాజిక నియంత్రణలో ముఖ్య పాత్ర వహించే రాజకీయ వ్యవస్థ గూర్చి వివరించడం ఈ పాఠ్యాంశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

13.3 రాజకీయ వ్యవస్థ : నిర్వచనం

రాజకీయ వ్యవస్థ అనేది మొత్తం సంఘ వ్యవస్థ క్రమీకరణను, నిర్భంధ బలప్రయోగం ద్వారా అమలు పరచే యంత్రాంగానికి సంబంధించినది అని రాడ్‌క్లిఫ్ బ్రౌన్ పేర్కొన్నారు. నాడల్ (S.P. Nadal) రాజకీయ వ్యవస్థను "ఆంతరంగిక శాంతి భద్రతలను కాపాడేది. బాహ్య శక్తులతో పోరాడేది" (war without and peace within) అని అతి క్లుప్తంగా నిర్వచించారు.

సామాజిక చట్టాల్ని అమలు చేసి ప్రవర్తనను క్రమీకరించి సమాజ స్థిరత్వానికి (Stability), ఐక్యతకు (Unity) తోడ్పడి, సార్వభౌమత్వాన్ని (Soverignity) మనుగడను (Existence) పరిరక్షించేది రాజకీయ వ్యవస్థ. వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రయోజనాలను కూడా రాజకీయ వ్యవస్థ పరిగణనలోనికి తీసుకుంటుంది. రాజకీయ నియంత్రణలో రాజకీయ వ్యవస్థ పాత్ర ముఖ్యమైనది. సమాజ జీవనంలో దాని పరిధి విస్తృతమైనది. మిగతా ఉపవ్యవస్థలు, సామాజిక సంస్థలన్నింటి మీద దాని ప్రభావం విస్తరించి ఉంటుంది. రాజకీయ వ్యవస్థల్లో వైవిధ్యత కనిపిస్తుంది. ఈ వైవిధ్యత, ఆయా సమాజాల నిర్మితి, అవసరాలు, ఆశయాలు, వనరులు, జన సాంద్రత, భోగోళిక, నైసర్గిక పరిస్థితులు మొదలగు అంశాలపై ఆధారపడి వుంటుంది.

రాజకీయ వ్యవస్థ ఉనికికి మూడు ముఖ్య లక్షణాలు అవసరం - ఉమ్మడి భూభాగం, ప్రజలు, ప్రభుత్వం. మొదటి రెండు అన్ని రాజకీయ వ్యవస్థల్లోను కనిపిస్తాయి. మూడవది అయిన ప్రభుత్వం అన్ని సమాజాల్లోను వుండదు. ప్రభుత్వం అంటే సంఘ రాజకీయ వ్యవస్థములోద్దేశాలను, నిర్ణయాలను, బలప్రయోగ శక్తితో అమలు పరచే, నియంత్రత (organized) పరిపాలనా యంత్రాంగం. దానిలో కార్య నిర్వహణ (executive) విభాగం , చట్ట - న్యాయ విభాగం (Judiciary), పరిపాలనా విభాగం (Bureacracy) అనే ప్రత్యేక విభాగాలు వుంటాయి. సంక్లిష్ట సమాజాల్లోని రాజ్య వ్యవస్థ (State), దాని రాజకీయ జీవనంలో (Political life) ఇవి గోచరిస్తాయి. నాయకత్వ ఎన్నిక పద్ధతులు, అధికారం, విధాన నిర్ణయాలు జరిగే పద్ధతులు, భేదాభిప్రాయాల నివారణ, సర్దుబాటు (conflict resolution) మొదలగు రాజకీయ చర్యలు (political activities) కూడా రాజ్య వ్యవస్థలో నియంత్రణ పద్ధతిలో జరుగుతాయి.

13.4 ఆదిమ సమాజాల్లో రాజకీయ వ్యవస్థ

ఎన్నో ఆదిమ సమాజాలలో, సంక్లిష్ట సమాజాల్లో వుండే కేంద్రీకృత, నియంత్రిత రాజ్య వ్యవస్థ - రాజకీయ పదవులు, ప్రతినిధులు, అధికారులు, పార్టీలు, పోలీసు, న్యాయ వ్యవస్థలు సైన్యం, బలప్రయోగాధికారం మొదలగునవి వుండవు. ఎక్కువ ఆదిమ సమాజాలలో జట్టు (band), లేదా గ్రామ (village) లేదా తెగ (tribe) స్థాయిల్లో, స్వయం ప్రతిపత్తిగల రాజకీయ వ్యవస్థ కనిపిస్తుంది. అక్కడ రాజకీయ జీవనం (Political life), రాజకీయ చర్యలు (Political activities) ఈ పరిధిలోనే జరుగుతాయి. రాజకీయ చర్యలు ఆచారాలు, కట్టుబాట్లు, నమ్మకాలు ఆధారంగా కొనసాగుతాయి.

BRAOU

ఆదిమ సమాజాల్లో రాజకీయ వ్యవస్థ లేదని కొందరు రాజకీయ శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడ్డారు. సంక్లిష్ట సమాజాల్లోని రాజకీయ వ్యవస్థల దృక్కోణం నుండి వారు ఆదిమ సమాజాలను వీక్షించి ఈ అభిప్రాయానికి వచ్చారని చెప్పవచ్చు. సామాజిక మానవశాస్త్ర వేత్తలు ఈ అభిప్రాయంతో విభేదించారు. వ్యక్తుల మధ్య, సముదాయాల మధ్య సంబంధాల నియంత్రణ, క్రమ బద్ధీకరణ, అంతర్గత శాంతి భద్రతల స్థాపన, బాహ్య శక్తుల నుండి రక్షణ రాజకీయ వ్యవస్థ యొక్క ప్రధాన ప్రక్రియలని, ఆ విధంగా అన్ని ఆదిమ సమాజాల్లోను రాజకీయ వ్యవస్థ వున్నదని అభిప్రాయ పడ్డారు. అయితే ఈ సమాజాల్లో కేంద్రీకృత అధికారం, నియంత్రణ పద్ధతులు వుండకపోవచ్చు అని వారు గుర్తు చేశారు.

ఆది సమాజాల్లో రాజ్య వ్యవస్థ జట్టు, తెగ స్థాయిల్లోనే గాక ముఖ్య నాయక, రాజ్య స్థాయిలో కూడా వుంటుందని ఎన్నో దృష్టాంతాలు వారు పేర్కొన్నారు. హోబెల్ (Hoebel), ఎల్మన్ సర్వీస్ (Elman service) మొదలగు శాస్త్రజ్ఞులు ఆదిమ సమాజాల్లోని రాజకీయ వ్యవస్థను వర్గీకరించారు. వివరాలు ఈ దిగువ చర్చించబడ్డాయి.

రాజకీయ వ్యవస్థను, రాజకీయ జీవనాన్ని అధ్యయనం చేసే మానవశాస్త్రజ్ఞులు నిర్దిష్ట భూభాగంలో నివశించే సముదాయాల యొక్క రాజకీయ సంబంధిత చర్యలు, ఆచారాలు, కట్టుబాట్లు, నమ్మకాలపై దృష్టి సాగిస్తారు. ఇవి చిన్న చిన్న జట్లు కావచ్చు లేదా గ్రామాలు కావచ్చు. లేదా వివిధ భూభాగాల్లో విస్తరింపబడిన (multilocal) సముదాయాలు, జాతులు లేదా వాటి కూటములు కావచ్చు.

13.5 రాజకీయ వ్యవస్థలు : వర్గీకరణ

ప్రాదేశికత సూత్రం (భౌగోళిక సరిహద్దుల) ఆధారంగా హోబెల్ మానవ సమాజాల్ని వాటి అనుబంధ రాజకీయ వ్యవస్థల్ని వర్గీకరించారు. వానిలో మొట్టమొదటిది కుటుంబం, రెండవది స్థానిక సముదాయం (local community), మూడవది కాంప్ (camp), నాల్గవది జట్టు (band). కాంప్ జట్టు అనునది దేశ దిమ్మరులైన ఆహారసంగ్రాహక, పశుపోషక, ఆర్థిక వ్యవస్థలు గల సమాజాల్లో కనిపిస్తాయి. ఋతువులకు అనుగుణంగా ఆహార వనరులు సమృద్ధిగా దొరికే ప్రాంతాలకు వారు వలసపోతుంటారు. ఇదే స్థాయిలో స్థిర వ్యవసాయం జీవనాధారంగా కల సమాజాల్లో స్థిర నివాసం వుంటుంది. అక్కడ కాంప్, జట్టు స్థానే గ్రామాలు, జిల్లాలు వుంటాయి. ఐదవ స్థాయిలో తెగ (tribe) లేక రాష్ట్రము దేశము (nation) వుంటాయి. కొన్ని జట్లు, సముదాయాలు కలసి తెగగా, కొన్ని జిల్లాల సముదాయమే రాష్ట్రము / దేశము. తరువాత స్థాయిలో తెగ కొన్ని తెగలు లేక దేశాలు కలసి ఒకే అధికార వ్యవస్థ క్రింద వుండడమే ఫెడరేషన్ (Federation). ఇవి రెండు రకాలు. 1. ఐచ్ఛికంగా కలసి పరస్పర ఆర్థిక సామాజిక రాజకీయ ప్రయోజనాలను పరిరక్షించుకొ తెగల/దేశాల కూటమిని కాన్‌ఫెడరసి (Confederacy) అంటారు. ఎవరి స్వయం ప్రతిపత్తి, సార్వభౌమాధికారాన్ని వారు కాపాడుకుంటూ పరస్పర సహకారంతో జారిస్తారు.

2. కొన్ని తెగలు/దేశాలు కలసి ఒకే సార్వభౌమాధికారంగల, కేంద్రీకృత అధికారం గల వ్యవస్థగా ఏర్పడితే దాన్ని, సామ్రాజ్యం (empire) అంటారు. ఇక్కడ భూ తెగులు / దేశాలకు ప్రత్యేక ఉనికి, సార్వభౌమాధికారం వుండదు. ఎల్మన్ సర్విస్ ప్రపంచంలో సమాజాలను నాలుగు ప్రధాన రాజకీయ వ్యవస్థలు గల సామాజాలుగా వర్గీకరించారు. అవి జట్టు రాజకీయ వ్యవస్థ (band organization), తెగ రాజకీయ వ్యవస్థ (tribal organisation), ముఖ్య నాయకుల రాజకీయ వ్యవస్థ (chiefdom organization), రాజ్య వ్యవస్థ (state organization). మొదటి మూడు వ్యవస్థలు వున్న సమాజాల్లో అధికార కేంద్రీకరణ వుండదు. వాటిని రాజుల్లేని రాజ్యాలు (stateless societies) అనవచ్చు. వాటి గూర్చి ఈ దిగువ చర్చించబడింది.

13.5.1 జట్టు వ్యవస్థ (Band Organization)

జట్లు తక్కువ జనాభా గల సముదాయాలు. కొద్ది కుటుంబాల కలయిక జట్టు అనబడుతుంది. జట్టు వ్యవస్థ ఆర్థిక జనన పరిణామ క్రమంలో మొదటి దశ అయిన ఆహార సంగ్రాహక - వేట సమాజాల్లో వుంటుంది. వారిలో జన సంద్రత తక్కువ. పెద్ద భూభాగాల్లో తక్కువ జనాభా విపరిస్తుంది. వారు సంచార జీవులు. జట్టు పరిమాణం (size) జంతువులను బట్టి మారుతుంది. ప్రకృతి సంపద సమృద్ధిగా లభ్యమయ్యే ఋతువులలో జట్టులోని అందరు సభ్యులు కలసి వుంటారు. మిగతా ఋతువుల్లో చిన్న, చిన్న జట్లుగా విడిపోతారు.

సమానత్వం (egalatarianism) సూత్ర ఆధారంగా జట్టు స్థాయి రాజకీయ వ్యవస్థలు ఏర్పడతాయి. 'నియంత్రిత అధికార యంత్రాంగం, పదవులు, నాయకులు ఈ వ్యవస్థలో వుండవు. అందరు కలసి సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవడం గాని, అందరికి ఆమోద యోగ్యుడు ఆయిన వ్యక్తి లేదా వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్ణయాలు తీసుకొంటారు. ఎప్పుడు వెంట మొదలు పెట్టాలి, ఏ దిశలో ఆహార సంపాదనకు వెళ్ళాలి, ఎప్పుడు మకాం మార్చాలి మొదలగు జట్టు మనుగడకు, సంక్షేమానికి చెందిన అంశాలపై నిర్ణయాలు చాలా వరకు సమిష్టి నిర్ణయాలే. అనియత నాయకత్వం పాత్ర కూడా వుంటుంది.

నాయకత్వం వ్యక్తి గుణ గణాలను బట్టి లభిస్తుంది. వారసత్వంగా, ఎన్నికల ద్వారా జరుగదు. నాయకుడు సమిష్టి సమాజ ఆమోదంతో అనియంత్రిత అధికారం పొందుతాడు. దీన్ని పలుకుబడి అనవచ్చు. క్లిష్ట జీవన పరిస్థితులకు అనుగుణంగా, శక్తి సామర్థ్యాలు, చొరవ, ధైర్యం, ఆహార సంపాదనలో నైపుణ్యత, అలౌకిక శక్తులతో సత్సంబంధాలు నెరపగల సామర్థ్యం, వివాదాలు, భేదాభిప్రాయాలు సంయమనంతో తీర్చగల సామర్థ్యం, జనామోదం గలవాడే నాయకుడవవుతాడు. జనామోదంపున్నంత వరకు నాయకత్వం కొనసాగుతుంది. ఈ వ్యవస్థలో నాయకులను పెద్ద మనిషి (head man) అంటారు. సమానత్వం గల ప్రజల్లో ప్రథముడుగా పరిగణింప బడతాడు. పలుకుబడి వుంటుందే తప్ప నియంత్రిత అధికారం వుండదు.

BRAOU

13.5.2 తెగ వ్యవస్థ (Tribal Organization)

తెగ (tribe) పరిమాణంలో, స్థాయిలో జట్టు కన్నా పెద్దది. సంచార జీవనం, స్థిర నివాసం, రెండూ తెగలలో వుండవచ్చు. తెగస్థాయిలో, ఆర్థిక జీవనం ఆహార సంగ్రాహక స్థాయి నుండి ఉత్పత్తి (production) స్థాయికి మారుతుంది. అధిక జన సాంద్రత వుంటుంది.

వంశాలు (lineages) , గోత్రాలు (clans) మొదలగు బంధుత్వ గణాలు, సమవయస్కుల సమూహాలు (age-sets) ఆధారంగా ఏర్పడిన సమితులు (associations) మొదలగు అనేక స్థానిక సముదాయాల కలయిక (integration) ద్వారా ఏర్పడినదే తెగ. ఈ కలయిక అవసరాన్ని బట్టి సందర్భోచితంగా జరుగుతుంది. ఉదాహరణకు స్థానిక సముదాయాల మధ్య సామాజిక, ఆర్థిక లావాదేవీలు, ఇతర తెగలతో, సముదాయాలతో వైరం, సంఘర్షణ, దురాక్రమణ మున్నగునవి. ఐక్యత అవసరం అయినప్పుడు మాత్రం వారు ఏకం అవుతారు. సాధారణ సమయాల్లో ఎవరి మనుగడవారు కొనసాగిస్తారు. జట్టు వ్యవస్థతో పోలిస్తే, తెగ వ్యవస్థ ఎక్కువ భూభాగంపై విస్తరించిన ఎన్నో స్థానిక సముదాయాల కలయిక. తెగ స్థాయిలో కూడ కేంద్రీకృత అధికారం వుండదు. ఈ స్థాయిలో స్థానిక సముదాయాలు చాలా వరకు స్వయం ప్రతిపత్తిలో వ్యవహరిస్తాయి. జట్టు వ్యవస్థలోలాగే యిక్కడ కూడా అనియంత్రిత రాజకీయ వ్యవస్థ, నాయకత్వం వుంటుంది. స్థిరమైన అధికారులుగాని, కేంద్రీయ నాయకత్వం వుండదు. సర్వసమానత్వం (egalitarianism) తోబాటు అక్కడక్కడ వర్గ (class) వ్యవస్థ కూడా తెగ స్థాయిలో కనపిస్తుంది.

బంధుత్వ సంబంధాలు (Kinship Bonds) రాజకీయ వ్యవస్థ

బంధుత్వ గణాలు ప్రాముఖ్యత వహించే తెగలలో అంతస్థు, వయస్సు, అక్కడక్కడా వ్యక్తిగత లక్షణాలు ఆధారంగా కొందరు పెద్దరికం, నాయకత్వం వహిస్తారు. పలుకుబడి కలిగి వుంటారు. బంధుత్వ గణాలు ప్రాముఖ్యత వహించే తెగస్థాయి రాజకీయ వ్యవస్థలో, 'సెగమెంటరీ వంశ వ్యవస్థ" (Segmentary lineage system) ను ప్రముఖంగా పేర్కొనవచ్చు. ఆఫ్రికాకు చెందిన తెగల్లో ఈ వ్యవస్థ కనిపిస్తుంది. ఉదాహరణకు నైజీరీయా దేశానికి చెందిన టివ్ (TIV) తెగలో వున్న వ్యవస్థ.

ఏక వంశానుక్రమం (unilineal descent) సూత్ర ఆధారంగా ఏర్పడిన వంశాల సముదాయమే టివ్‌ర్ని సమాజం. వారి రాజకీయ వ్యవస్థ అంతా వంశాల అంతస్థు, వాటి మధ్య సంబంధ బాంధవ్యాల మీదే ఆధారపడి వుంటుంది. వంశావళి (geneology) ఆధారభూతంగా దగ్గర వంశాల మధ్య సంబంధ బాంధవ్యాలు, పరస్పర సహకారం ఎక్కువగా వుంటుంది. దూర సంబంధం గల యితర వంశాలతో భేదాభిప్రాయాలు, పొట్లాటలు వస్తే దగ్గర సంబంధం గల వంశాలు కలసి పోట్లాడుతాయి. సాధారణ సమయాల్లో దగ్గర సంబంధం వున్న వంశాల మధ్య వైరుధ్యం వుండవచ్చు. అంటే చిన్న చిన్న విషయాల్లో సాధారణంగా పొట్లాడుకునే దగ్గర వంశాలు అవసరమొస్తే కలిసిపోయి ఇతర వంశాలతో పోట్లాడుతాయి. దాన్ని 'కాంప్లిమెంటరీ అపోసిషన్" (complementary opposition) అంటారు. ఆఫ్రికా ఖండంలో ఇటువంటి వంశానుగత రాజకీయ వ్యవస్థ గల తెగలు గొప్ప సైనికబలం కలిగివుంటాయి. దురాక్రమణను గట్టిగా ఎదుర్కొనగలుగుతారు.

సమ వయస్కుల సముదాయాలు : రాజకీయ వ్యవస్థ

సమవయస్కుల సముదాయాలు ప్రాధాన్యత కలిగిన తెగల్లో, ఏదో ఒక వయస్సుకు చెందిన సమ వయస్కులు ప్రాధాన్యత వహిస్తారు. పెద్ద వయస్సు గల సముదాయం ప్రభుత్వం నడిపే రాజకీయాధికారం కలిగివుంటే దాన్ని జరంటోక్రసి (Gerontocracy) అంటారు.

ఉగాండాకు చెందిన కరిమోజోంగ్ (Karimo jong) తెగలో ఈ వ్యవస్థ వున్నది. వారు పశుపోషకులు. ఈ సమాజంలో ప్రతివ్యక్తికి అతని వయస్సును బట్టి, తదనుగుణ సముదాయంలో సభ్యత్వం, సమాజంలో అంతస్తు లభిస్తాయి. దాన్ని బట్టి వారి ప్రవర్తన ఆధారపడుతుంది. పశుపోషకులుగా వారికి సంచార జీవనం తప్పనిసరి. ఏ ప్రాంతానికి వెళ్ళినా, అక్కడ తమ సమ వయస్కుల సముదాయంతో కలసి సత్సంబంధాలు నెలకొల్పు కొంటారు.

BRAOU

వ్యక్తి అంతస్థు, స్థితిగతులు, మాటకారితనం ఈ తెగలో నాయకత్వానికి పరిగణింపబడే ముఖ్య లక్షణాలు. నాయకత్వం వ్యక్తిగత లక్షణాల బట్టే గుర్తింపబడుతుంది. వారసత్వం ద్వారా కాదు. నియామకం ద్వారా గాదు. వీరు కూడా అనియంత్రిత అధికారం, అని యంత్రిత పదవులు కలిగివుంటారు. వారి అధికారం తాత్కాలికమే. సమాజ సభ్యుల ఆమోదం, గుర్తింపు వున్న వరకే. ఈ వ్యవస్థలో గుర్తించుకోవాల్సిన ముఖ్య విషయమేమంటే, ఎక్కడ, ఎవరి మధ్య గొడవలు జరిగినా, అక్కడ ఆ సమయంలో వున్న పెద్ద వయస్సుకు చెందిన సమ వయస్కుల సముదాయం(senior age=set) సమస్య పరిష్కారంలో పాత్ర వహిస్తుంది. పెద్ద వయస్సు వారికి గౌరవం ఇవ్వబడుతుందని మనకు విశద మవుతుంది.

13.5.3 ముఖ్య నాయక వ్యవస్థ (Chiefdom organization)

తెగ వ్యవస్థలో బంధుత్వం, వయస్సు ఆధారాలుగా ఏర్పడిన సముదాయాల అనియంత్రిత కలయిక సందర్భానుసారంగా జరుగుతుందని తెలుసుకొన్నాము. దానికి విభిన్నంగా ముఖ్య నాయక వ్యవస్థలో నియంత్రిత పద్ధతిలో కొన్ని సముదాయాలు ఒకే రాజకీయ వ్యవస్థగల ప్రత్యేక సముదాయంగా ఏర్పడతాయి. జనసాంద్రత ఎక్కువగా గల , సుస్థిర సమాజాలలో ఇటువంటి వ్యవస్థ కనిపిస్తుంది. ఈ వ్యవస్థలో నియంత్రిత పద్ధతిలో ఏర్పడిన సలహా మండలులు (councils) వాటికి ముఖ్య నాయకుడు వుంటాడు. మిగతా సభ్యులలో పోలిస్తే అతని అధికారాలు, సామాజిక అంతస్తు ఎక్కువ. అతడు, అతని కుటుంబం ప్రత్యేక గుర్తింపు, గౌరవం కలిగి వుంటారు. జట్టు, తెగ వ్యవస్థలో నాయకత్వం వ్యక్తిగత లక్షణాల వల్ల లభిస్తుందని తెలుసుకొన్నాం. అయితే, ముఖ్య నాయకత్వం సామాన్యంగా వారసత్వంగా లభిస్తుంది. శాశ్వతమైనది. ప్రాముఖ్య నాయకుడు ఆర్థిక, మతపర, సైనిక తదితర విషయాల్లో నిర్ణయాధికారం కలిగి వుంటాడు. వారికి మతపర ప్రత్యేక శక్తులు వుంటాయని స్థానిక ప్రజలు నమ్ముతారు.

ఒకే సమాజంలో, వొకటి కంటే ఎక్కువ ముఖ్య నాయక వ్యవస్థలు వుండవచ్చు. అలాగే కొన్ని సముదాయాల ముఖ్య నాయకులపై, పై స్థాయిలో ఎక్కువ అధికారంగల యింకో ముఖ్య నాయకుడు వుండవచ్చు. ఫిజి (Fiji), హవాయి (Hawaii), తివోతి (Tiwoti) మొదలగు ఆదిమ సమాజాల్లో ముఖ్య నాయక వ్యవస్థ కనిపిస్తుంది. హవాయి ద్వీపంలో ముఖ్య నాయిక వ్యవస్థ గూర్చి క్లుప్తంగా దిగువ చర్చింపబడింది.

వారి రాజకీయ వ్యవస్థ చాలా సంక్లిష్టమైనది. వర్గ ప్రాతిపదికగా సమాజం నిర్మాణం వుంటుంది. సజ్జనులు, సామాన్యులు, తక్కువ వారు అన్న మూడు తరగతులుగా సమాజం విభజింప బడింది. వారసత్వ సూత్రంగా ఈ విభజన జరుగుతుంది. అన్ని తరగతుల్లో కూడా పెద్ద కుమారుడు/ కుమార్తెలకు అత్యుత్తమ స్థానం ఇవ్వబడుతుంది. సజ్జనులు తాము దేవుని సంతతిమని భావిస్తారు. మతాధికారులు, యుద్ధ వీరులు, వున్నత రాజకీయాధికారులు ఈ తరగతి యందే వుంటారు. వ్యవసాయ, తత్సంబధిత వ్యాపకాలు గల, జనాభాలో ఎక్కువ శాతం వున్న సామాన్యులు సమాజానికి ఆయువు పట్టు వంటివారు. కాని వారు ఎప్పుడు సజ్జనులకు తలవంచి జీవిస్తారు. సజ్జనులమనుగడకు, అధికార యంత్రాంగం నిర్వహణకు అయ్యే ఖర్చు అంతా సామాన్యులు కప్పం (Tribute) రూపంలో చెల్లిస్తారు.

హవాయి ద్వీపాలన్ని ఎన్నో భూభాగాలుగా విభజింపబడి వుంటాయి. ప్రతి భూభాగంలో కొన్ని జిల్లాలు, యింకా దిగువ స్థాయిలో స్థానిక సముదాయాలు వుంటాయి. ఒక్కొక్క భూభాగానికి అతి ముఖ్య నాయకుడు (Paramont chief) వుంటాడు. ప్రజలు అతడిని భగవత్ స్వరూపుడిగా భావిస్తారు. ప్రాపంచిక, మత విషయలన్నింటిలో అతనే సర్వాధికారి. సజ్జనుల తరగతికి చెందిన యుద్ధకారులు, మతాధికారులు, వున్నత రాజకీయ అధికారులు సలహా మండలిగా ఏర్పడి ముఖ్య నాయకుడికి విధి నిర్వహణలో సలహా, సహకారాలు అందచేస్తారు. ప్రతి జిల్లాను ఉప ముఖ్య నాయకుడు పరిపాలిస్తాడు. అతడు అతి ముఖ్య నాయకుడి యొక్క స్థానిక, జిల్లా స్థాయి ప్రతినిధి. సామాన్యుల తరగతికి చెందినవారు. ఇతడికి కప్పంవసూలు, తదితర విషయాల్లో సహాయ పడతారు. ఈ వ్యవస్థలో స్థిరత్వం లేదని చెప్పవచ్చు. అతి ముఖ్య నాయకుడు. ఉపముఖ నాయకులు తమ అధీనంలోని భూభాగాన్ని పరిరక్షించుకొని, కొత్త భూభాగాల మీద ఆధిపత్యం సంపాదించ గలిగితేనే వారి పదవులు, అధికారం కొనసాగుతాయి. నాయకత్వానికి యుద్ధ ప్రావీణ్యం ఎంతో అవసరమని విశదమవుతుంది.

BRAOU

13.5.4 రాజ్య వ్యవస్థ (State Orgnisation)

ముఖ్య నాయక వ్యవస్థలో ఎప్పుడైతే సైనిక శక్తి ద్వారా బలప్రయోగం చేయడం మొదలవుతుందో, అప్పుడు ముఖ్య నాయక వ్యవస్థ కాలక్రమేణా రాజ్య వ్యవస్థగా రూపొందుతుందని చెప్పవచ్చు. నైజీరియా, కేన్యా, బయుఫాం మొదలగు ఆఫ్రికా ఖండ దేశాలలో ఈనాటి రాజ్య వ్యవస్థలు ముఖ్య నాయక వ్యవస్థల నుండి రూపొందినవే. ఒకే భూభాగంలో నివసించే వ్యక్తుల, సమూహాల, సముదాయాల సంక్లిష్ట సమ్మేళనమే రాజ్య వ్యవస్థ .అధిక దిగుబడి గల స్థిర వ్యవసాయం, తద్వారా ఏర్పడే సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థ, వ్యాపార లావాదేవీలు, పట్టణీకరణ, వర్ణ వ్యవస్థ మొదలగు అంశాలు రాజ్య వ్యవస్థతో సమ్మిళితమై వుంటాయి. రాజ్య వ్యవస్థల్లో విభిన్న భాషల, సంస్కృతులకు చెందిన సముదాయాలు వుండవచ్చు. లేదా ఒకే భాషకు, సంస్కృతికి చెందిన ప్రజలు వివిధ రాజ్య వ్యవస్థల్లో వ్యాప్తి చెంది వుండవచ్చు. సామాన్యంగా పెద్ద భూభాగం, అధిక జనసాంద్రత రాజ్య వ్యవస్థల లక్షణాలయినా, కొన్ని చోట్ల తక్కువ భూభాగం, తక్కువ జనాభా వున్న చోట్ల కూడా రాజ్య వ్యవస్థలు కనిపిస్తాయి. ఉదాహరణకు కొన్ని ఆఫ్రికా ఖండంలోని ఆదిమ సమాజాలు.

సామాజిక, ఆర్థిక జీవనంపై పట్టు, శిస్తు, కప్పం (tribute) వసూలు, ప్రకృతి వనరులపై, ప్రజల శ్రమ శక్తిపై అధికారం, ఆధిపత్యం, చట్టాన్ని రూపొందించి, బలప్రయోగ శక్తితో అమలు పరిచే అధికారం గల వ్యవస్థ రాజ్య వ్యవస్థ. కేంద్రీకృత అధికారం, స్వయం ప్రతిపత్తి రాజ్య వ్యవస్థ ముఖ్య లక్షణాలు. ప్రాదేశికత (territoriality) అంటే నిర్దిష్ట భూభాగం, ప్రజలు, ప్రభుత్వం ముఖ్యాంశాలు. న్యాయ బద్ధత కలిగిన బలప్రయోగ అధికారం రాజ్య వ్యవస్థ ముఖ్య లక్షణం. న్యాయ బద్ధత అంటే సమాజ ఉమ్మడి విలువలకు, ఆశయాలకు అనుగుణంగా ప్రజామోదం గలది. ఒక దోపిడీ దొంగకు బలప్రయోగ శక్తి వున్నా దానికి న్యాయ బద్ధత వుండదు. రాజ్య వ్యవస్థలోని ప్రజలు ఈ న్యాయ బద్ధ బలప్రయోగ అధికారాన్ని, దాన్ని అమలు చేసే అధికారులను (పాలకులను) గుర్తిస్తారు.

ఈ బలప్రయోగ అధికార వినియోగం వివిధ రాజ్య వ్యవస్థల్లో విభిన్న ఏర్పాట్ల ద్వారా జరుగుతుంది. కొన్ని రాజ్య వ్యవస్థల్లో కేంద్రీకృత అధికారం గల ఒకే పాలకుని చేతిలో వుండవచ్చు; మరికొన్ని చోట్ల ప్రత్యేక సమూహాలు లేదా మండలుల చేతిలో వుండవచ్చు. అలాగే, కేంద్రీకృత అధికార వ్యవస్థ వున్నా, రాజ్య వ్యవస్థలోని విభిన్న భూభాగాల పాలకులకు కొన్ని విషయాలలో స్వయం నిర్ణయాధికారం, పాలనాధికారం వుండవచ్చు. రాజ్య వ్యవస్థలోని వివిధ సముదాయాలు, వర్గాలలో అంతర్గత విభేదాలు, వేర్పాటు ధోరణులు, ప్రత్యేక ప్రతిపత్తి (autonomy) గూర్చి పోరాటాలు, ఉద్యమాలు జరగడం సర్వసామాన్యం. వాటిని రాజ్య వ్యవస్థ బలప్రయోగ శక్తిని వినియోగించి అణచివేస్తూ వుంటుంది. రాజ్య వ్యవస్థలో బలప్రయోగ శక్తి దుర్వినియోగమై, నిరంకుశ ధోరణులు ప్రబలి, ప్రజా సంక్షేమం, ప్రజాభిప్రాయాల్ని విస్మరిస్తే, తిరుగుబాటులు, అలజడులు, ఉద్యమాల రూపంలో రాజ్య వ్యవస్థ పతనానికి దారితీస్తాయి. కాలక్రమేణ తప్పులు సరిదిద్దుకొని కొత్త రూపంతో పునరుజ్జీవనం పొందుతాయి. ప్రపంచ చరిత్రలో ఈ విధమైన దృష్టాంతాలు ఎన్నో మనకు గోచరిస్తాయి.

ఎక్కువ శాతం ఆదిమ సమాజాలలో జట్టు, తెగ, ముఖ్య నాయక వ్యవస్థలే కనిపిస్తాయి. రాజ్య వ్యవస్థ గల ఆదిమ సమాజాలు తక్కువ శాతం అని చెప్పవచ్చు. రాజ్య వ్యవస్థ గల ఆదిమ సమాజాలకు ఉదాహరణగా పెరు (Peru) దేశానికి చెందిన ఇంకా (Inca), మెక్సికో (Mexico) దేశానికి చెందిన ఎజ్‌టెక్ (Aztec) ఆఫ్రికాకు చెందిన ఆషాండి (Ashanti) మొదలగునవి పేర్కొనవచ్చు.

పైన చర్చింపబడిన ఆదిమ సమాజాల్లోని నాలుగు స్థాయిల రాజకీయ వ్యవస్థలు వాటికి అనుబంధంగా వుండే సాధారణ సామాజిక లక్షణాలు ఈ దిగువ పట్టికలో పేర్కొనబడ్డాయి.

BRAOU

పట్టిక

ఆదిమ సమాజాల్లో రాజకీయ వ్యవస్థలు : సాధారణ సామాజిక లక్షణాలు

రాజకీయ వ్యవస్థ రూపం	ప్రాదేశికత	ప్రత్యేక రాజకీయ అధికారులు/ నాయకత్వం	జీవనాధారం	జనసాంద్రత	సామాజిక తారతమ్యాలు	ఆర్థిక లావాదేవీలు
జట్టు వ్యవస్థ	స్థానిక సముదాయాలు లేదా జట్టు	చాలచోట్ల వుండరు అనియంత్రిత నాయకత్వం	ఆహార సంగ్రహణ	తక్కువ జనసాంద్రత చాల చిన్న సముదాయాలు	సర్వ సమానత్వం	చాలా వరకు పరస్పరత (receprocity)
తెగ వ్యవస్థ	కొన్నిచోట్ల వివిధ భూభాగాలలో విస్తరించిన స్థానిక సముదాయాలు	-do-	విస్తార వ్యవసాయం -(extensive agri cul-ture) పోడు మరియు / లేదా పశుపోషణ	-do-	-do-	-do-
ముఖ్య నాయక వ్యవస్థ	వివిధ భూభాగాలలో విస్తరించిన స్థానిక సముదాయాలు	కొంతమంది వుంటారు.	పోడు వ్యవసాయం, స్థిర వ్యవసాయం మరియు/ లేదా పశుపోషణ	పెద్ద సముదాయాలు జన సాంద్రత మధ్యస్తంగా ఉంటుంది.	విశిష్ట పదవులు (rank) వుంటాయి.	పరస్పరత, పున:పంపిణి (redistribution)
రాజ్య వ్యవస్థ	వివిధ భూభాగాలలో విస్తరించిన సముదాయాలు. చాల చోట్లు ఒకే బాషను చెందినవారు	ఎక్కువ మంది వుంటారు కేంద్రీకృత, నియంత్రిత నాయకత్వం	స్థిర వ్యవసాయం పశుపోషణ	పట్టణాలు, నగరాలు ఎక్కువ జనసాంద్రత	పర్గ, కుల వ్యవస్థ	లాభా పేక్షతో కూడిన ఆర్థిక లావాదేవీలు (Market economy)

BRAOU

పై పట్టికలో పేర్కొన్న వివిధ స్థాయిల రాజకీయ వ్యవస్థల యొక్క సామాజిక లక్షణాలు సాధారణ పోరపడి (general trend) కి మాత్రమే సూచిస్తాయి. అవి మనం గుర్తుంచుకోవాలి. అన్నిచోట్ల ఒక స్థాయి రాజకీయ వ్యవస్థను అనేక సామాజిక లక్షణాలు వుంటాయని అనుకోరాదు. తేడా పాడాలుండవచ్చు. ఉదాహరణకు పై పట్టికలో స్థిర వ్యయసాయం, పశుపోషణ వున్న చోట్ల రాజ్య వ్యవస్థ వుంటుందని పేర్కొన బడింది. అయితే ఈ రెండు లక్షణాలు వున్న చోట్ల, ముఖ్య నాయక వ్యవస్థ లేదా తెగ స్థాయి రాజకీయ వ్యవస్థ పుండవచ్చు. అలాగే పొడు లేదా విస్తార వ్యవసాయం (extensive agriculture) వున్న చోట్ల సాధారణంగా తెగ స్థాయి రాజకీయ వ్యవస్థవున్నా, కొన్ని చోట్ల ఇదే జీవన విధానం వున్న చోట్ల ముఖ్య నాయక వ్యవస్థ పుండవచ్చు. ఇదేవిధంగా ప్రాదేశికత, జనసాంద్రత మొదలగు సామాజిక లక్షణాలకు, అనుగుణంగా సాధారణంగా ఏర్పడే రాజకీయ వ్యవస్థలలో తేడాలుండవచ్చు. ప్రాకృతిక, చారిత్రక, సాంకేతిక కారణాలవల్ల రాజకీయ వ్యవస్థల్లో మార్పులు కలుగవచ్చు. పరడలు, తుఫానులు, భూకంపాలు, మంచి వర్షపాతం, వనరులలో అభివృద్ధి మొదలగునవి ప్రాకృతిక కారణాలుగా పేర్కొనవచ్చు. యుద్ధాలు, దురాక్రమణలు, సంస్కృతిక సంపర్కం, వలసలు మొ॥వి చారిత్రక కారణాలుగా పేర్కొనవచ్చు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో జరిగిన మార్పులు ప్రభావం కూడా రాజకీయ వ్యవస్థలపై వుంటుంది.

ఉదాహరణకు ఫిజిలోని 'వలసలు' అంశాన్ని తీసుకొందాం. అక్కడ ముఖ్య నాయక వ్యవస్థ వున్నది. ముఖ్య నాయకునికి పరిమిత అధికారాలు వుంటాయి. వ్యవసాయానికి భూమిని కేటాయించే ప్రత్యేక అధికారం వుంటుంది. ముందు నుండి అక్కడ నివశిస్తున్న స్థానిక ప్రజలకు అతడు భూమిని కేటాయించినా, అతనికి వారి మీద పరిమిత అధికారం మాత్రమే వుంటుంది. వారికి ముఖ్య నాయకుని ఎడల పూర్తి విధేయత వుండదు. ఆర్థిక కారణాల వల్ల ఫిజిలో, ప్రజలు ఒక జిల్లా నుండి ఇతర జిల్లాలకు వలస పోతుంటారు. వారు కొత్తగా స్థిరపడిన జిల్లాలో, వారికి స్థానిక ముఖ్య నాయకుడు వ్యవసాయానికి భూమిని కేటియిస్తాడు. దానివల్ల వారు ముఖ్య నాయకుని ఎడల పూర్తి విధేయత కలిగి వుంటారు.

స్థానికుల పరిమిత విధేయతతో పోలిస్తే, ముఖ్య నాయకుని ఎడల వలస వచ్చిన వారి విధేయత సంపూర్ణంగా వుంటుంది. అతని కనుసన్నలలో వారు మెలగుతారు. ఆ విధంగా ముఖ్య నాయకునికి కొత్త అనుచరగణం ఏర్పడి అతడి అధికారంలో మార్పు వస్తుంది. ఈ విధంగా ఫిజి రాజకీయ వ్యవస్థలో మార్పులు చోటు చేసుకోవడం మనం గమనిస్తాం. ఈ విధంగా ప్రాకృతిక, చారిత్రక, సాంకేతిక మార్పుల వల్ల, రాజకీయ వ్యవస్థల్లో గూడా మార్పులు చోటు చేసుకుంటాయని మనం గమనించాలి.

BRAOU

13.6 పెద్ద నాయకులు, పెద్ద నాయికలు (BIG MEN, BIG WOMEN)

ఆదిమ జాతులలో వివిధ స్థాయిల్లోని రాజకీయ వ్యవస్థపై చర్చ ముంగించేముందు, కొన్ని ఆదిమ సమాజాల్లో, జట్టు తెగ స్థాయిల్లో వున్న ప్రత్యేక నాయకత్వ విధానాలను మనం తెలుసుకోవడం అవసరం. వారిని పెద్ద నాయకులు (Big Men), పెద్ద నాయికలు (Big women) అంటారు.

ఈ ప్రత్యేక నాయకత్వ పద్ధతి మనకు న్యూగిని (New Guinea) దక్షిణ అమెరికా ప్రాంతంల్లోని కొన్ని జట్టు, తెగల్లో కనిపిస్తుంది. ఈ స్థాయి సమాజాల్లో సర్వసమానత్వం, నాయకత్వంలో వ్యక్తిగత లక్షణాల ప్రాధాన్యత వుంటుందని తెలుసుకొన్నాము. అయితే సిద్ధ నాయక, నాయిక వ్యవస్థలు గల జట్టు, తెగ సమాజాల్లో నాయకత్వానికి తీవ్ర పోటీ వుంటుంది. ఇక్కడ వ్యక్తిగత లక్షణాలతో బాటు ఎవరైతే ఎక్కువ అనుచర గణాన్ని ఏర్పాటు చేసుకోగలుగుతారో, అనుచరుల యొక్క విదేయత చెక్కు చెదరకుండా చూసుకుంటారో వారికే నాయకులవ్వడానికి అవకాశాలెక్కువ.

కష్టపడే మనస్తత్వం, ధైర్య సాహసాలు, సంపాదించిన సంపదను ఇతరులతో పంచుకొనే దానగుణం, ప్రత్యేక మంత్ర తంత్ర శక్తులు నాయకత్వానికి అవసరమైన లక్షణాలు. ముఖ్యంగా తాము కష్టపడి సంపాదించిన సంపదను విందుల రూపంలో ఇతరులతో పంచుకొనే గుణంగల వారే అనుచరుల్ని ఆకట్టుకోగలుగుతారు. వారి విధేయతను రక్షించుకోగలుగుతారు. తీవ్రపోటీని ఎదుర్కొని పెద్ద నాయకులు అవ్వగలుగుతారు. వారి భార్యలు కూడా ఆర్థిక వ్యవహారాలలో, విందులు ఏర్పాటు చేయడంలో భర్తలకు సహాయం అందించి నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తారు.

కుమ్డి - ఎంగామాయి (Kumdi - Engomoi) తెగలో ఎవరైతే ఎక్కువ మంది భార్యలు, ఆడ సంతానం కలిగి వుంటారో వారిని ' ఉవానియమ్' (Wua nium) అంటారు. వారిభాషలో దాని అర్థం గొప్ప, ముఖ్య, ధనవంతుడు. ఈ సమాజంలో మగవారికి భార్యల సంఖ్యను బట్టి సమాజం భూమిని కేటాయిస్తుంది. తద్వారా అధిక ఉత్పత్తి, సంపదపొంది ధనవంతులవడానికి అస్కారం కలుగుతుంది. అయితే సుమారు 30 సంవత్సరాల వయస్సు వచ్చిం తరువాతే యింకో భార్యను లేక భార్యలను పొందే అర్హత వుంటుంది.

సంపదతో బాటు మంచి మాటకారితనం వుండాలి. అప్పుడే విందు రూపంలో సంపదను వెచ్చించి, మాటకారితనంతో అనుచరులను కూడ గట్టు కోగలుగుతారు. పెద్ద నాయకత్వం శాశ్వతం కాదు. విధేయులైన ఎక్కువ మంది అనుచరులు, తెలివైన నిర్ణయాలు చేసే శక్తి వున్నంతకాలము నాయకత్వం నిలుస్తుంది. ఈ పోటీ తత్వంపలన సమాజంలో సంపద ఏ వొక్కరి చేతిలోను నిలవదు. వర్గ భేదలకు ఆస్కారముండదు.

మాతృస్వామ్య వ్యవస్థ వున్న న్యూగిని సముదాయాల్లో ముఖ్య నాయిక వ్యవస్థ వుంటుంది. పై పేర్కొన్న లక్షణాలన్ని ఈ వ్యవస్థలో కూడా వుంటాయి. అయితే వీరు తోటి ఆడవారితో బాటు, మగవారితో కూడా నాయకత్వానికి పోటీ పడాలి.

13.7 సారాంశం

సామాజిక నియంత్రణలో రాజకీయ వ్యవస్థ ప్రధాన పాత్ర పోషిస్తుంది. అంతర్గత శాంతి భద్రతల స్థాపన, బాహ్య శక్తుల నుండి పరిరక్షణ రాజకీయ వ్యవస్థ ముఖ్యోద్దేశాలు. ఉమ్మడి భూభాగం, ప్రజలు, ప్రభుత్వం దీని మనుగడకు అవసరవమైన ముఖ్య లక్షణాలు. రాజకీయ వ్యవస్థలు రెండు రకాలు. కేంద్రీ కృత నియంత్రిత అధికార యంత్రాంగం గల రాజ్య వ్యవస్థలు, అకేంద్రీకృత, అనియంత్రిత అధికారం గల వ్యవస్థలు. ఆదిమ సమాజాల్లో ఎక్కువ శాతం రెండవ తరగతికి చెందుతాయి. ఆదిమ సమాజాల్లో రాజకీయ వ్యవస్థలు నాలుగు రకాలు - జట్టు, తెగ, ముఖ్య నాయక, రాజ్య వ్యవస్థలు. జట్టు, తెగ వ్యవస్థల్లో, సమానత్వం, సమిష్టి నిర్ణయాలు, వ్యక్తిగత లక్షణాల ఆధారంగా నాయకత్వం, అనియంత్రిత అధికారం ముఖ్య లక్షణాలు. ఈ స్థాయి వ్యవస్థల్లో కొన్ని చోట్ల పెద్దనాయక, పెద్ద నాయిక నాయకత్వం గోచరమవుతుంది. తరువాత రెండు స్థాయిల్లో అంటే ముఖ్య నాయక, రాజ వ్యవస్థల్లో వ్యక్తిగత లక్షణాలతోబాటు, వారసత్వ సూత్రంపై నాయకత్వం ఆధారపడి వుంటుంది. ఈ స్థాయి సమాజాల్లో వర్గ వ్యవస్థ కనిపిస్తుంది. స్థిర నివాసం, అధిక జనసాంద్రత, అధిక ఆహార ఉత్పత్తి ఈ స్థాయి సమాజాల లక్షణాలు. సలహా మండళ్ళు వుంటాయి. సమిష్టి నిర్ణయాల స్థానే, నియంత్రత అధికారాలతో వారసత్వ నాయకత్వం వుంటుంది. బలప్రయోగ శక్తి వినియోగం ముఖ్య నాయక వ్యవస్థలో రూపుదిద్దుకొని, రాజ్యవ్యవస్థలో స్థిరపడుతుంది. కేంద్రీకృత అధికారం లేని ఆదిమ సమాజాల రాజకీయ వ్యవస్థలు, అనేక సామాజిక, రాజకీయ, చారిత్రక కారణల వలన, కాలక్రమేణా రాజ్య వ్యవస్థలుగా మార్పు చెందుతాయి.

13.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. రాజకీయ వ్యవస్థ అనగానేమో నిర్వచించి, దాని ముఖ్య క్రియలను, లక్షణాలను వివరింపుము.
2. ఆదిమ సమాజాల్లో రాజకీయ వ్యవస్థ ప్రత్యేక లక్షణాలను వివరించి, వర్గీకరింపుము.
3. సామాజిక, ఆర్థిక జీవనానికి, రాజకీయ వ్యవస్థకు మధ్యగల అనుబంధాన్ని, సోదాహరణంగా వివరింపుము.

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. జట్టు స్థాయి రాజకీయ వ్యవస్థ
2. రాజకీయ వ్యవస్థలు - సర్వ సమానత్వం
3. హవాయి ద్వీపాల లోని ముఖ్య నాయక వ్యవస్థ

BRAOU

13.9 చదవవలసిన పుస్తకాలు

1. Beattie, John 1999 : Other Cultures, Aims, Methods, and Scope of Social Anthropology, Delhi : Pelika Press Ltd.,

2. Brown, RadCliffe 1952 : Structure and Function in Primitive Society, London : Cohen and West Ltd.,

3. Ember, Carol R et al: 2002 : Anthropology, Delhi : Pearson Education (Singapore) Pvt Ltd.,

4. Hoebel, E.A 1949 : Man in the Primitive World, New York : Mc Graw Hill Book Company

   1954 : The Law of Primitive Man : A Study in Legal Dynamics, Cambridge, Massachusetts : Harvard University Press.

5. Kessing, Roger M and Kessing, Felix M., 1952 : Cultural Anthropology, New York : Rinehart & Company.

6. Lowie, R.H. 1966 : Social Organisation, London : Routledge & Kegan Paul Ltd.,

7. Malinowski, Bronislow 1944 : A Scientific Theory of Culture, Chapel Hill : University of North Carolina Press

8. Swartz Marc J and David K. Jordan 1976 : Anthropology : Perspectives on Humanity, New York : John Wiley & Sons Inc.

BOOKS IN TELUGU

1. Mudiraj, G.N.R. (ed.) 1995 : Saamajika Maanava Saastrumu : Parichayamu, Hyderabad : Telugu Academi.

2. Suryanarayana, M., (ed) 1998 : Saamajika Maanava Sastram: Praadhamika Sutralu, Hyderabad : Telugu Akademi.

3. Muniratnam Reddy, A (ed) 1991 : Saamajika Manava Saastramu, Hyderabad: A.P. Open University.

BRAOU

భాగం- 14 : ఆదిమ సమాజాలలో చట్టము మరియు అధికారము

విషయక్రమం

14.0 లక్ష్యాలు

14.1 పరిచయం

14.2 చట్టము : సామాజిక నియంత్రణలో దాని పాత్ర

14.3 చట్టము : విధులు

14.4 నిర్వచనం

14.5 ఆదిమ సమాజాలలో చట్ట వ్యవస్థ వున్నదా?

14.6 ఆదిమ జాతుల్లో చట్ట వ్యవస్థ : ప్రత్యేక లక్షణాలు

14.6.1 కట్టుబాట్లు

14.6.2 బంధుత్వ వ్యవస్థ పాత్ర

14.6.3 సాక్ష్యం : నిజ నిర్ధారణ

14.7 రాజ్య వ్యవస్థ గల ఆదిమ సమాజాలు : చట్టం

14.8 ఎస్కిమోలలో చట్ట వ్యవస్థ

14.9 న్యూయర్‌లలో చట్ట వ్యవస్థ

14.10 సారాంశం

14.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

14.12 చదవవలసిన పుస్తకాలు

BRAOU

14.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- చట్టం యొక్క నిర్వచనం, విధులు, సామాజిక నియంత్రణలో చట్టము పాత్ర వివరింపగలరు
- ఆదిమ, ఆధునిక సమాజాల చట్ట వ్యవస్థల మధ్య గల తేడాలను, కారణములను వివరింపగలరు;
- ఆదిమ సమజాలలోని చట్ట వ్యవస్థ ప్రత్యేక లక్షణములను వివరింపగలరు;
- రాజ్య వ్యవస్థగల ఆదిమ సమాజాల్లో చట్ట వ్యవస్థ గూర్చి సోదాహరణముగా వివరింపగలరు;
- ఆదిమ సమాజాల్లో నేర నిరూపణ పద్ధతుల గూర్చి, ఆలోచన శక్తుల పాత్ర గూర్చి వివరింపగలరు.

14.1 పరిచయం

ఈ పాఠ్యాంశంలో ఆదిమ సమాజాల్లోని చట్ట వ్యవస్థ, అధికారముల గూర్చి, సామాజిక నియంత్రణ నేపథ్యంలో చర్చింపబడినవి. ఈ పాఠ్యాంశమునకు, "ఆదిమ సమాజాల్లో సామాజిక నియంత్రణ', ఆదిమ సమాజాల్లో రాజకీయ వ్యవస్థ, రాజకీయములు" అన్న రెండు పాఠ్యాంశములకు అవినాభావ సంబంధమున్నది. సంపూర్ణ అవగాహనకు, ఈ మూడు పాఠ్యాంశములు కలసి చదవడము ఉపయోగకరంగా వుంటుంది.

14.2 చట్టము : సామాజిక నియంత్రణలో దాని పాత్ర

సామాజిక విలువలకు, కట్టుబాట్లకు అనుగుణంగా, వ్యక్తుల, సముదాయాల ప్రవర్తనను నియంత్రించడం, వ్యక్తిగత విభేదాలు, సంఘర్షణల పరిష్కారణ, దౌర్జన్య వినాశకర ప్రవృత్తులను అణచివేసి సమాజంలో శాంతి భద్రతలు సుహృద్భావం నెలకొల్పడం చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. నిర్దిష్ట భూభాగంలో, రాజకీయ, సామాజిక వ్యవస్థాపనల మనుగడ కోసం ఏర్పరుచుకొన్న నిర్దేశిక సూత్రాలు చట్టం. చట్టం రాజకీయ వ్యవస్థ యొక్క బల ప్రయోగ అధికారాన్ని గుర్తిస్తుంది. అమలు పరుస్తుంది. రాజకీయ వ్యవస్థలో అంతర్లీనంగా ఉండే విధి, కార్యక్రమాల రూపాంతరమే చట్టం. అధికారం (authority), బలప్రయోగశక్తి (physical force / power), ఒత్తిడి (pressure) ఉపయోగించే సమగ్ర వ్యవస్థ చట్టం. శిక్ష, బలప్రయోగ శక్తి లేని చట్టానికి విలువలేదు. చట్టాన్ని నియంత్రణా సాధనంగా, తన ప్రయోజనార్థం మానవుడు సృష్టించుకొన్నాడు. చట్టం అనుభవాల నుండి ఆవిర్భవించినదే. హేతువాదానికి, మీమాంసకు చట్టంలో చోటు లేదు. నియమ ఉల్లంఘనలు, తగాదాలు, విభిన్న దృక్పథాలు లేకపోతే చట్ట వ్యవస్థ అవసరం ఉండదు. కాని ఇవి మానవ నైజంలో సహజం. చట్టం ఉల్లంఘనలు, తగాదాలు, పరస్పర విరుద్ధ దృక్పథాల మధ్య ఆగాధాన్ని పూడ్చి, చట్ట నియమావళిని ఉల్లంఘించే వారిని శిక్షించే కర్తవ్యాన్ని చట్టం నిర్వహిస్తుంది. ఉల్లంఘన చట్టానికి తల్లి వంటిది అని సీగల్ (Seagles) పేర్కొన్నారు.

14.3 చట్టము : విధులు

సంస్కృతి రూప కల్పనలో, దాని పరిరక్షణలో, చట్టం నాలుగు ముఖ్య విధులు నిర్వహిస్తుంది.

1. వ్యక్తుల మధ్య పరస్పర సంబంధాలను నిర్వచించి, వారు ఏ పనులు, చర్యలు చేయవచ్చో, ఏమి చేయకూడదో నిర్దేశిస్తుంది. తద్వారా వ్యక్తుల, సముదాయాల చర్యలలో క్రమబద్ధత, సారూప్యతకు దోహదం చేస్తుంది.

2. బల ప్రయోగ పద్ధతులను ఉపయోగించి, దౌర్జన్య, విశృంఖల ప్రవర్తనను అరికట్టి, సమాజంలో క్రమబద్ధతకు దోహదం చేస్తుంది. బలప్రయోగ పద్ధతులను, బలప్రయోగ అధికారం గల యంత్రాంగాన్ని నిర్వచిస్తుంది.

3. భేదాభిప్రాయాలు, సంఘర్షణలు తల ఎత్తినపుడు సర్దుబాటు చేసి సమాజంలో శాంతి, సుహృద్భావాల స్థాపనకు దోహద పడుతుంది.

4. మారుతున్న జీవన పరిస్థితులకు అనుగుణంగా, వ్యక్తుల మధ్య సంబంధాలను, చట్ట సూత్రాలను, శిక్షా స్మృతులను పునర్వచిస్తుంది.

14.4 నిర్వచనం

రాడ్ క్లిఫ్ బెలన్ నిర్వచనం ప్రకారం "ఒక నిర్దిష్ట భూభాగంలో నివసించే ప్రజల జీవనంలో క్రమత (order), శాంతి సామరస్య స్థాపన (peace and harmony), రక్షణ (protection) చేసేదే చట్టం.

"సామాజిక ప్రమాణాలు (Social norms) ఉల్లంఘనకు గురి అయినా, గురి అవ్వడానికి అస్కారమున్నా, అటువంటి సందర్భాలలో, సామాజిక ఆమోదం, అధికారం గల వ్యక్తులు లేక సముదాయాలు బలప్రయోగం ద్వారా లేదా బలప్రయోగ భయం ద్వారా నియంత్రిస్తే అప్పుడు ఆసామాజిక ప్రమాణాలు న్యాయబద్ధతగల చట్టాలుగా రూపొందుతాయి". అని హోబెల్ నిర్వచించారు.

వ్యక్తుల, సముదాయాల ప్రవర్తనా విధానాలను నియంత్రించే నియమ నిబంధనలే చట్టం అని బ్రేబెర్గ్ (Drieberg) పేర్కొన్నారు. రాస్కోపౌండ్ (Roscoe pound) నిర్వచనం ప్రకారం " నిర్ణీత పద్ధతిలో, బలప్రయోగం ద్వారా, రాజ్య వ్యవస్థల్లో సామాజిక నియంత్రణ జరిగినప్పుడే అది చట్టం అనవచ్చు".

BRAOU

14.5 ఆదిమ సమాజాలలో చట్ట వ్యవస్థ వున్నదా?

పై నిర్వచనాలు, ఉద్దేశ్యాలు పరిగణనలోకి తీసుకుంటే, ఆదిమ సమాజాల్లో చట్ట వ్యవస్థ వుందని చెప్పవచ్చును. ఈ సామాజాల్లో , ప్రవర్తనా నియమావళి, నియమ నిబంధనలు, లిఖిత పూర్వకంగా క్రోడీకరించింపబడి వుండవు. అనియంత్రిత అధికారాలు, ఆచారాలు, కట్టుబాట్లు సామాజిక నియంత్రణలో పాత్ర వహిస్తాయి. ఆచారాలు, కట్టుబాట్లు వారి ఆలోచనల్లో, దృక్పథాల్లో నిబిడీకృతమయి వుంటాయి. నియంత్రణతో పాటు వాటి ఆధార భూతంగా జరుగుతుంది. వ్యక్తిగత ప్రవర్తనలు, సామాజిక ఐక్యతా భావాలు (common sentiments) వాటికి అద్దంపడతాయి. కాని కొంతమంది రాజకీయ, యితర సామాజిక శాస్త్రవేత్తలు ఆదిమ సమాజాలలో చట్ట వ్యవస్థ లేదు అని అభిప్రాయపడినారు. వారి దృష్టిలో చట్టమంటే "వ్రాత పూర్వకమైన నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, శిక్షాస్మృతులు వాటిని అమలుపరచుటకు బలప్రయోగ శక్తి, అధికారం గల వ్యక్తులు, న్యాయ స్థానాలు వున్న వ్యవస్థ". ఆదిమ సమాజాలలో ఇటువంటి వ్యవస్థ లేదు కనుక, వారిలో చట్ట వ్యవస్థ లేదని పేర్కొన్నారు. ఈ విధంగా, ఆదిమ సమాజాలలో చట్ట వ్యవస్థ వున్నదా లేదా అన్న ప్రశ్నకు, చట్టాన్ని నిర్వచించే విధానంలో, దృక్కోణంలో, అవగాహనలో వున్న తేడాలను బట్టి సమాధానం లభిస్తుంది. సామాజిక నియంత్రణ దృక్పథంతో చూస్తే అన్ని సమాజాల్లోను చట్టం ఉద్దేశ్యం ఒక్కటే. పద్ధతుల్లో, రూపురేఖల్లో ఆయా సమాజ పరిస్థితులను బట్టి తేడాలు వుండవచ్చు.

ఎందుకు కొన్ని సమాజాల్లో క్రోడీకరింపబడి, లిఖిత పూర్వకంగా చట్టాలు వుంటాయి? కొన్నింటిలో ఎందుకు వుండవు అన్న ప్రశ్నకు హోబెల్, రాడ్‌క్లిఫ్ బ్రౌన్ మొదలగు మానవ శాస్త్ర వేత్తలు వివరణ యిచ్చారు. ముఖాముఖి పరస్పర సంబంధాలు, ఆధారత, తక్కువ జనాభా, సారూప్యత (homogenity), సమతావాదం (egalitarianisim) మొదలగు లక్షణాలు గల ఆదిమ సమాజాలలో స్వప్రయోజనాల పాత్ర, పోటీతత్వం తక్కువ. ప్రజాభిప్రాయం, నియమ ఉల్లంఘనల ఫలితాలు సమాజ సభ్యులందరికీ అవగతమవుతాయి. అందువలన క్రోడీకరింపబడిన చట్ట సూత్రాల అవసరం వుండదని పేర్కొన్నారు. నిరక్షరాస్యత ఎక్కువ గా గల ఈ సమాజాల్లో లిఖితపూర్వకంగా చట్టం వుండే ఆస్కారం వుండదు. పెద్ద భూభాగంలో విస్తరించిన విభిన్న సముదాయాల కలయికతో భిన్నత్వం (heterogenity) , ఎక్కువ జనాభా, పరిమిత వనరులకై పోటీ వున్న సమాజాలలో వైవిధ్య పూరితమైన విభేదాలకు ఆస్కారం ఎక్కువ. సభ్యుల విధేయత సమూహ, సముదాయ స్థాయిలో ఎక్కువ. సమాజ స్థాయిలో తక్కువ ఉంటుంది. వ్యక్తిగత సంబంధాల ప్రాధాన్యత తగ్గుతుంది. నియంత్రిత అధికారం గల మూడో వ్యక్తి (third party) ఉదా : న్యాయమూర్తి, నిర్ణయాలను శిరసా వహిస్తారు. అందుకే ఈ స్థాయి సమాజాల్లో లిఖిత పూర్వక చట్ట సూత్రాలు, అమలుకు నిర్దిష్ట యంత్రాంగం నియంత్రిత అధికారం వుంటాయని వారు పేర్కొన్నారు. ఎక్కడైతే రాజకీయ జీవనం, స్థానిక సముదాయాల పరిధి దాటి విస్తరిస్తుందో, అక్కడ నియంత్రత చట్ట వ్యవస్థకు ఆస్కారం ఎక్కువ.

14.6 ఆదిమ జాతుల్లో చట్ట వ్యవస్థ : ప్రత్యేక లక్షణాలు

ఆదిమ సమాజాల చట్ట వ్యవస్థలో కట్టుబాట్లు, బంధుత్వ గణం ప్రత్యేక పాత్ర వహిస్తాయి. సాక్ష్యం, నిజ నిర్ధారణ పద్ధతుల్లో కూడా విలక్షణత కనిపిస్తుంది. వాటి గూర్చి ఈ దిగువ చర్చింపబడినది.

14.6.1 కట్టుబాట్లు

ఆదిమ సమాజాలలో, ఆచారాలు, కట్టుబాట్లు చట్ట పాత్ర వహిస్తాయని పలుపురు మానవ శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడినారు. "కొన్ని సమాజాలలో చట్టాలుండకపోవచ్చు. కాని శిక్షలతో గూడిన సాంప్రదాయాలు వుంటాయి." అని బ్రౌన్ అభిప్రాయపడినారు. " మొత్తం సమాజ ఆచారాలే ఆదిమ సమాజాల్లో చట్టం" అని హార్ట్‌లాండ్ (Hartland) పేర్కొన్నారు. ఆదిమ సమాజాల్లో చట్ట వ్యవస్థ, సామాజిక వ్యవస్థాపనకు ప్రతిరూపం. వేడుకలు, ఆచారాలు కాలక్రమేణా కట్టుబాట్లుగా రూపాంతరం చెంది, సామాజిక నియంత్రణా పద్ధతులుగా పాత్ర వహిస్తాయి. ప్రవర్తనా ప్రమాణాల ఉల్లంఘన పలన వచ్చే అనర్థాలను కట్టుబాట్లు సూచిస్తాయి. తద్వారా వ్యక్తుల క్రమ ప్రవర్తనకు

BRAOU

దోహదం చేస్తాయి. ప్రజామోదం గల నియంత్రిత వ్యక్తులు, లేదా యంత్రాంగం, బల ప్రయోగ అధికారాన్ని ఉపయోగించి చర్యలు తీసుకుంటారో అప్పుడు కట్టుబాటు, చట్టరూపం దాలుస్తుంది. సామాజిక నియంత్రణలో, ఆచారాల కట్టుబాట్ల పాత్ర, ఔచిత్యం గూర్చి కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తపరచబడ్డాయి. ఆదిమ జాతుల ప్రజలు ఈ ఆచారాలను, కట్టుబాట్లను గుడ్డిగా ఆచరిస్తారని, అసంకల్పితంగా విధేయులై వుంటారని, వాటి ఔచిత్యం ప్రశ్నించరని హాబ్‌హౌస్ (Hobhouse) అభిప్రాయపడ్డారు.

మలినొవిస్కి, తదితరులు పై అభిప్రాయంతో విభేదించారు. ఆచారాలు, సహేతుకమైన కారణాల నుండి, అనుభవాల నుండి ఉద్భవించి, కాలగతిలో జనామోదంతో స్థిరీకరింపబడి, ఆచరణ యోగ్యత పొందు తాయని చెప్పారు. ఈ విధంగా ఆదిమ జాతుల్లో చట్ట వ్యవస్థ, సహజ సిద్ధంగా, కాలక్రమేణా రూపొందిన ప్రక్రియ. అంతేకాక ఆదిమ సమాజాల్లో, ప్రజలు దౌర్జన్యపూరిత, విశృంఖల, అరాచక జీవన విధానం కలిగివుంటారని చాలా కాలం దురభిప్రాయం వుండేది. ఇప్పటికి కొందరు ఈ అభిప్రాయాన్ని నమ్ముతారు. ఈ అభిప్రాయం తప్పని, వారిలో సామాజిక సంబంధాలు సుహృద్భావ వాతావరణంలో, సమతావాదం ప్రకారం జరుగుతాయని మానవ శాస్త్రజ్ఞుల పరిశోధనలలో తేలింది. నిర్దిష్ట సూత్రాల ఆధారంగా జరిగే వారి వివాహ పద్ధతులు, ఆస్థి, వారసత్వపు ఆచారాలు మొదలగునవి వారి సామాజిక జీవనంలో క్రమతను సూచిస్తాయి. అన్ని సామాజిక సంస్థల్లో కూడా నిర్దేశిక సూత్రాలు. నియంత్రణా పద్ధతులు కనిపిస్తాయి. పై విషయాల ఆధారంగా, వీరి జీవనంలో సామాజిక నియంత్రణ ముఖ్య సాధనంగా కట్టుబాట్లని పేర్కొనవచ్చును.

14.6.2 బంధుత్వ వ్యవస్థ పాత్ర

కేంద్రీకృత రాజకీయ వ్యవస్థ లేని ఆదిమ సమాజాల్లో, బంధుత్వ వ్యవస్థ ఉమ్మడి బాధ్యత (collective responsibility) వహిస్తుంది. సమాజ జీవన నిర్దేశనతో ఇది గణనీయమైన పాత్ర వహిస్తుంది. సమాజాన్ని ఏకతాటిపై నడపడానికి ఇదే మూలాధారము. బంధుత్వ గణంలో వ్యక్తి అనుబంధం, ఆలంబన దృఢంగా, స్థిరంగా వుంటుంది. బంధుత్వ వ్యవస్థలో ఒక సభ్యుడిగా మాత్రమే వ్యక్తి పరిగణింపబడతాడు. ప్రత్యేక ప్రతిపత్తి వుండదు.

తప్పు, ఉల్లంఘన వ్యక్తిగత తప్పిదాలుగా గాక, బంధుత్వ గణానికి చెందిన అందరిదీ అని భావింపబడుతుంది. అన్యాయంజరిగిన వ్యక్తి వెనుక అతడి బంధుత్వ గణమంతా వుంటుంది. ఆ అన్యాయం, కష్టం తమందరిదీ అని భావిస్తారు. తప్పు చేసిన వ్యక్తితోబాటు అతని బంధువర్గంతో పోట్లాటకు దిగుతారు. అతీంద్రీయ శక్తుల పాత్రను కూడా నమ్ముతారు. తప్పులు చేసిన వారు అతీంద్రీయ శక్తుల ఆగ్రహానికి గురై, మొత్తం బంధు గణమంతా నష్టపోవచ్చునని నమ్ముతారు. తప్పు, ఉల్లంగనలు పాపం (sin) అని భావింపబడి, జరుగకుండా ప్రయత్నించి స్వచ్ఛందంగా బంధుగణమంతా సామాజిక నియంత్రణకు ప్రయత్నిస్తారు. బంధుగణంలో ప్రత్యేక అంతస్థుగల పెద్దలు అనియంత్రిత చట్ట అధికారులుగా వ్యవహరిస్తారు. ఎన్నో ఆదిమ సమాజాల్లో, రాజ్య, మత విధులను కూడా సంయుక్తంగా వారు నిర్వహిస్తారు. బహుముఖ అధికారాలతో వారు సామాజిక నియంత్రణలో శక్తివంతమైన , ప్రముఖ పాత్ర పోషిస్తారు. ఆఫ్రికాలోని తెగల్లో గల సిగమెంటరీ లినియేజి వ్యవస్థను ఈ సందర్భంగా ఉదాహరణంగా పేర్కొనవచ్చు.

14.6.3 సాక్ష్యం, (Evidence) నిజ, నిర్ధారణ

చట్ట వ్యవస్థల్లో, ఆరోపింపబడిన నేరం చట్ట బద్ధమయినదా కాదా, చట్ట బద్ధము కాకపోతే నిందితుడే దీనికి కారణమా అన్న విషయాలు పరిగణలోనికి తీసుకోనబడతాయి. నిందితుడే నేరస్థుడా అన్న నిర్ణయం సాక్ష్యాధారాల సహాయంతో చేయబడుతుంది. ఈ విధానం మనకు ఆధునిక పారిశ్రామిక సమాజాల చట్ట వ్యవస్థల్లో మనకు గోచరమవుతుంది. దిగువ స్థాయి ఆదిమ సమాజాల్లో, సాక్ష్యానికి ప్రాధాన్యత యివ్వబడదు. ఎందుకంటే ఈ స్థాయి సమాజాల్లో ప్రజలు నియమిత భూభాగంలో, ముఖాముఖి సంబంధాలతో కలసి జీవిస్తారు. ఎవరు ఏమి చేసినా అందరికి తెలుస్తుంది. అందువల్ల సాక్షుల అవసరం వుండదు. ఏమన్నా అనుమానముంటే, అలౌకిక శక్తుల సహాయంతో నిజ నిర్ధారణ చేస్తారు. అశారీరవాణి, కలలు (divination), పూనకం, శాపాలు, ఒట్లు, కఠిన పరీక్షలు మొదలగు పద్ధతులు ఉపయోగిస్తారు. వాటి వివరాలు 'సామాజిక నియంత్రణ' పాఠ్యాంశంలో వివరింపబడినవి.

BRAOU

అంతేకాక ఈ సమాజాల్లో, నేరానికి దోహదకారి అయిన కారణాలకు (intent) ప్రాధాన్యత యివ్వబడదు. నేరం వలన గలిగిన పరిణామాలను పరిగణనలోకి తీసుకొని తదనుగుణ శిక్ష వేస్తారు. శిక్షల రూపం, తీవ్రతలో సమాజాల మధ్య తేడాలు వుంటాయి.

14.7 రాజ్య వ్యవస్థగల ఆదిమ సామాజాలు : చట్టం

ప్రపంచంలో అధిక శాతం ఆదిమ సమాజాలు, రాజ్య వ్యవస్థ లేని సామాజలే. వానిలో చట్ట వ్యవస్థ నేపథ్యంలో, సామాజిక నియంత్రణ ఏవిధంగా జరుగుతుందో ఇంతకుముందు చర్చింపబడింది. అయితే ఇంకా(Inca), ఎజ్‌టెక్స్ (Aztee), ఆషాంతి (Ashanti) మొదలగు కొన్ని ఆదిమ సామాజాల్లో నిర్ణీత, నిర్దిష్ట రాజ్య వ్యవస్థ వున్నదని మానవ శాస్త్రజ్ఞుల పరిశోధనల వలన తెలుస్తుంది. అభివృద్ధి చెందిన ఆధునిక, పారిశ్రామిక సమాజాల్లోని రాజ్య వ్యవస్థల లక్షణాలు వారి రాజ్య వ్యవస్థలలో కూడా గోచరిస్తాయి. నియంత్రిత చట్ట వ్యవస్థ వారిలో కూడా వున్నది. ఉదాహరణంగా, పశ్చిమ ఆఫ్రికా ఖండంలోని ఆషాంతి తెగ చట్ట వ్యవస్థ గూర్చి ఈ దిగువ వివరింపబడినది.

ఆషాంతి తెగలో కేంద్రీకృత అధికారం గల రాజ్య వ్యవస్థ వున్నది. ఇది సైనిక రాజ్యంగా పేర్కొన వచ్చు. చట్టాలు, శిక్షా స్మృతులు గలరాజ్యం. ఈ సామాజంలో పూర్వీకులకు (ancestors), పెద్దలకు (elders) కు ఈ తెగలో అత్యంత గౌరవం యివ్వబడుతుంది. పురాతన ఆచారాలకు, సాంప్రదాయాలకు పరిరక్షకులుగా వారు పరిగణింపబడతారు. వారి చట్టవ్యవస్థ సహజ సిద్ధ ప్రకృతి సూత్రంపై ఆధారపడి వుంటుంది (natural law). ఈ ప్రపంచమంతా ఒక క్రమ పద్ధతిలో, ప్రకృతి సూత్రాల ననుసరించి నడపబడుతుందని నమ్ముతారు. చట్టాన్ని రూపొందించడంలో ఈ సూత్రాలను పాటిస్తారు. న్యాయ నిర్ణయాలు తీసుకోవడంలో, చట్ట - న్యాయ అధికారులు తదనుగుణంగానే ప్రవర్తిస్తారు. నేర, మత చట్టాలు రెండు వారి చట్ట వ్యవస్థలో మిళితమయి వుంటాయి. హత్యలు, ముఖ్య నాయకుని దూషించడం, పిరికితనం (cowardice), హానికర ఇంద్రజాలం (sorcercy) మొదలగునవి ముఖ్య నేరాలుగా పరిగణిస్తారు. ఇది పూర్వీకుల ఆత్మలకు విరుద్ధంగా జరిగే నేరాలని, వారిని అగౌరవ పరిచేనని నమ్ముతారు.

BRAOU

నిర్ణీత చట్ట అధికార యంత్రాంగం వారిలో వున్నది. పెద్దలే న్యాయ వాదులుగా వ్యవహరిస్తారు. న్యాయ స్థానాలలో పెద్దలు నిశిత ప్రశ్నలతో సాక్షులను విచారించి నిజ నిర్ధారణకు ప్రయత్నిస్తారు. న్యాయ నిర్ణయాలపై సంతృప్తి చెందకపోతే పునర్విచారణ (appeal) కు వెసులుబాటు వుంది. పునర్విచారణ అధికారం ముఖ్య నాయకునికి వుంటుంది. అతడికే పునర్విచారణ అర్జీలను సమర్పించాలి. సాధారణంగా, చాలా ఆదిమ సమాజాల్లో, నేరానికీ, దాని ఫలితాలకు తప్ప, నేరానికి వెనుక గల కారణాల (intent) కు ప్రాధాన్యత యివ్వబడదు. కాని అషంతి తెగలో, నేరానికి వెనుకగల కారణాలను గూడ పరిగణలోకి తీసుకొంటారు. శిక్ష నేర తీవ్రతను బట్టి, యితర వివరాలను బట్టి ఆధార పడి వుంటుంది. శిక్షలు చాల తీవ్రంగా వుంటాయి. ముక్కు, చెవులు, చేతులు మొదలగు శరీర భాగాల కోసివేత, లైంగిక నేరాల్లో, మర్మ భాగాలు తీసివేయబడతాయి.

14.8 ఎస్కిమోలలో చట్ట వ్యవస్థ

దిగువ స్థాయి సామాజిక వ్యవస్థాపనకు ఉదాహరణంగా ఎస్కిమోలను (Eskimos) పేర్కొనవచ్చు. ఉత్తర అమెరికా, గ్రీన్‌లాండ్ (Greenland) ప్రాంతాల్లో నివసించే ఎస్కిమోలలో జనసాంద్రత చాల తక్కువ. సుమారు అనేక మైళ్ళ పొడవునా విస్తరించి వుంటారు. వందకు మించని జనాభాతో, 10-12 కుటుంబాల కలయికతో స్థానిక సముదాయాలు విసిరివేయబడినట్లు వుంటాయి. వాటి మధ్య సంబంధ బాంధవ్యాలు తక్కువ. వారిలో వంశము, గోత్రము లేవని చెప్పవచ్చు. స్థానిక సముదాయాల పేర్లతో గుర్తింపబడతాయి. ప్రభుత్వం అనేది లేదు. అతి తక్కువ శీతల ప్రదేశాలలో నివసిస్తారు. వేటలో వారు చాల ప్రావీణ్యత కలవారు. వారిలో ప్రభుత్వం అనేది లేదు.

ప్రతి స్థానిక సముదాయానికి ఒక పెద్ద వుంటాడు. అతడు ఇహుమతక్ (Ihumatak) అని, అనయి యుహోక్(anaiyuhok), పిమెయిన్ (Pimain) అని పిలువబడతాడు. అతడు సమాన్యుల్లో అగ్రగణ్యుడు. ప్రజల జీవన చర్యల్లో మార్గ దర్శక పాత్ర మాత్రమే వహిస్తాడు. న్యాయ, చట్టపర అధికారాలు వుండవు. వారి

సమాజ జీవితంలో మత నిషేధాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. అన్ని సామాజిక అంశాలలో మత నిషేదాలు వుంటాయి. భ్రూణ హత్య (infanticide), ఆత్మహత్య (suicide), వృద్ధుల హత్య (senilicide), మొదలగునవి హత్యల క్రింద పరిగణింపబడవు. క్లిష్ట వాతావరణ పరిస్థితులకు, జీవన విధానానికి అనుగుణంగా యివి జరుగుతాయి. పనికిరాని వారు సమాజానికి భారంగా పరిగణింపబడతారు.

ఆస్థి తగాదాలు, గొడవలు చాలా తక్కువ. ఎందుకంటే వారిలో భూమిపై ఎవరికి ఆస్థి హక్కులుండవు. ప్రతి వస్తువు పుదారంగా పొందవచ్చు. అందువల్ల దొంగతనాలు వుండవు. ప్రజాస్వామ్య సమాజం వారిది. అయితే అంతస్థు (status) గూర్చి పోరాటాలు ఎక్కువగా వుంటాయి. వేటలో అత్యంత ప్రావీణ్యం గలవారికి, ఇతరుల భార్యలను దొంగలించగల వారికి వున్నత అంతస్థు యివ్వబడుతుంది. ఇతరుల భార్యలను దొంగలించడం వెనుక లైంగిక సంబంధ కారణాల కన్న అంతస్థు గూర్చి పోరాటం ఎక్కువ. ఇది నేరంగా వారి సమాజంలో పరిగణింప బడదు. అయితే దీని విషయమై తగవు చాలా కాలం కొనసాగుతుంది. ఎస్కిమోలలో పురుషులు తమ భార్యలను తాత్కాలికంగా పొందుపరిచే ఆచారం (wife lending) వుంది. కాని భర్త అనుమతి లేకుండా ఎవరైనా అతని భార్యను పొందితే అది గొడవకు దారితీస్తుంది. అనుమతి లేకుండా తన భార్యతో లైంగిక సంబంధాలను ఏర్పరచుకొన్న వారిని చంపివేసి, హతుని భార్యను, పిల్లలను పొందుతాడు. భార్యను తాత్కాలికంగా ఇతరులకు పొందుపరచడం బహుమతి (gift)గా పరిగణింప బడుతుంది. తద్వారా ఆ స్త్రీ భర్త యొక్క అంతస్థు పెరుగుతుంది. గత శతాబ్దం మొదట దశకాలలోని సమాచారం ప్రకారం, వారి సమాజంలో మగవారందరు కూడా ఏదో వొక్క హత్యతో సంబంధం కలిగి వున్నారు. అన్ని కూడా స్త్రీ సంబంధ హత్యలే. వారిలో నేరారోపితుల్ని చంపకపోతే, చంపలేకపోతే, సముదాయ సభ్యుల సమక్షంలో పాటలు పోటీకి దిగుతాడు. ఎవరి పాటలకయితే ఎక్కువ మెచ్చుకోలు, ప్రజా మోదం వుంటుందో వారే గెలిచినట్టు పరిగణింపబడతారు. తప్పొప్పులతో సంబంధం వుండదు. అవిధంగా తగవు తీర్చబడుతుంది. మళ్ళీ, మళ్ళీ హత్యలు చేసేవారికి, అబద్ధాలు చెప్పే వారికి, హానికర ఇంద్రజాలం ఎక్కువ ప్రయోగించేవారికి శిక్ష తీవ్రంగా వుంటుంది. మరణశిక్ష కూడా విధింపబడుతుంది.

14.9 న్యూయర్ (NUER)లలో చట్ట వ్యవస్థ

ఆఫ్రికా ఖండంలోని సూడాన్ దేశానికి చెందిన న్యూయర్ తెగ ప్రజల పశుపోషక వ్యవస్థ ద్వారా జీవనం కొనసాగిస్తారు. పశువులు వారి ఆర్థిక - సామాజిక జీవనంలో, సంస్కృతిలో ప్రధాన పాత్ర వహిస్తాయి. వారిలో సిగమెంటరీ వంశ వ్యవస్థ (segmentary lineage system) ప్రధానంగా పేర్కొనదగినది. సమాజ నిర్మితి వాటి ఆధారంగా జరుగుతుంది. అవి చట్ట బద్ధత కలిగి వుంటాయి. పరిస్థితులకు అనుగుణంగా ఈ సిగమెంటరీ వంశాల మధ్య తోడ్పాటు, వైరుధ్యం (opposition) వుంటుంది. వారు చాల ఆత్మ గౌరవం కల ప్రజలు. ఆత్మ గౌరవానికి భంగం కలిగితే వెంటనే దౌర్జన్యం / హింసాయుత పద్ధతుల్లో అన్యాయాన్ని ఎదుర్కొంటారు. వారిలో విభేదాలు, తగవుల విషయంలో తప్పొప్పులను నిర్ణయించే నిష్పాక్షిక అధికారులు, శిక్షలను అమలు పరచే అధికారులు వుండరు.

న్యూయర్‌లు సామాజిక ప్రమాణాలను చాలా వరకు పాటిస్తారు. కారణం ఏమంటే అవి పాటించకపోతే వచ్చే తగవుల వల్ల కలిగే దుష్పలితాల గూర్చిన భయం. వంశాల మధ్య తరతరాలుగా వివాదాలు కొనసాగితే సమాజ ఐక్యతకు, మనుగడకు నష్టం కలుగుతుందని భయపడతారు. వీలయినంత వరకు, ఏదో విధంగా తగవుల పరిష్కారానికి ప్రయత్నిస్తారు. చిన్న చిన్న సాధారణ తగవులను నేరుగా చర్చల ద్వారా పరిష్కరించుకొంటారు. శరీరానికి హాని జరిగితే నిర్ణీత పద్ధతులు, ప్రమాణాలు, పరిమాణాల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తారు. ఇది పశువుల రూపంలో వుంటుంది.

వివాహేతర సంబంధాలు, స్త్రీలను ప్రలోభపెట్టి లోబరచుకోవడం (seductions) తగవులకు ముఖ్య కారణాలు. అంతేగాక విడాకుల సందర్భాలలో కన్యాశుల్కం తిరిగి పొందడానికి సంబంధించిన తగవులు కూడా పేర్కొనదగినవి.

ఏ కారణం వలనయినా, నష్ట పరిహారంగా యివ్వవలసిన పశువులను యివ్వకపోతే అవి తీవ్ర తగాదాలకు దారితీస్తుంది. తరతరాలుగా కొనసాగటానికి అస్కారముంది. సమాజంలో అస్థిరతకు దారితీస్తుంది. పైన పేర్కొన్నట్లు

BRAOU

వారు ఇటువంటి పరిస్థితులు తల ఎత్తకుండా చూడటానికి ప్రయత్నిస్తారు. ఇటువంటి తీవ్ర తగాదాలపై న్యాయ నిర్ణయం చేయడానికి న్యూయర్లలో న్యాయ నిర్ణేతలు వుండరు. కాని మధ్యవర్తులు, పెద్ద మనుషులు వుంటారు. మధ్యవర్తిత్వం వహించేవారిని భూదేవతకు పుజారి (Priest of the Earth) అంటారు . ఇతడికి లెపర్డ్ స్కిన్ ఛాప్ (leopard skin chief) అనే పర్యాయపదం కూడా వుంది. ఎందుకంటే ఇతడు తన అతస్థుకు, ప్రత్యేక ఉనికిని గుర్తుగా పులిచర్మం ధరిస్తాడు. పెద్ద మనుషులను, ధైర్యవంతులైన నాయకులకు రూయిక్‌నాడ్క్ (ruic naadk) అంటారు. వారిని ప్రజా ప్రతినిధులుగా పరిగనించవచ్చు. న్యూయర్ సాంప్రదాయాల్లో, విలువల్లో వారి పాత్ర కనిపిస్తుంది. సమాజ ఐక్యతకు, సత్సంబంధాలకు దోహదం చేస్తారు. హత్యలు జరిగితే, హత్య చేసినవారు వారి కుటుంబం అంతా మత పరంగా మైల (spiritual contamination) పడుతుందని భావిస్తారు. ఈ మతపర మైలను నుయీర్ (nueer) అంటారు. దానివల్ల అనారోగ్యం, చావు కలుగుతుందని నమ్ముతారు. భూదేవత పూజారి వొక్కడే ఈ మైలను తొలగించగలడు.

అందువలన హత్యచేసి, మైలను గురయినవారు ఈ పూజారి యింటిలో శరణు కోరతారు. అతడి యింట్లో వున్నంతకాలం, హతుని వంశం నుండి ఏ విధమైన ఆపద, హాని కలగదు. పూజారి రెండు వంశాల మధ్య సయోధ్యను కుదర్చడానికి ప్రయత్నిస్తాడు. హతుని వంశానికి తగాదా తీవ్రతను బట్టి నిర్ణీత సంఖ్యలో పశువులను నష్టపరిహారంగా హంతకుడి వంశాన్నుండి అంద చేయడానికి బేరసారాలు కొనసాగిస్తాడు. పూజారి నిర్ణయించిన ప్రకారం హంతుకుని వంశం వారు నష్టపరిహారం యివ్వడానికి యిష్టపడకపోతే, వారిని శపించడానికి తయారవుతాడు. అతడు శపిస్తే పంటలు ఎండిపోతాయని, పశువులు జబ్బులతో చనిపోతాయని, మనుష్యులు కూడా చావునుండి తప్పించుకోలేరని న్యూయర్‌లు నమ్ముతారు. అందుకే శాపందాక పరిస్థితి చేయిదాటకుండా రాజీకి వస్తారు.

ఈ విధంగా న్యూయర్ చట్ట వ్యవస్థలో నియంత్రిత చట్ట అధికారులు లేకపోయినా, మధ్యవర్తుల ద్వారా, పెద్ద మనుష్యుల ద్వారా తీవ్ర సంఘర్షణలను, తగాదాలను పరిష్కరించుకుంటారు. సామాజిక జీవనంలో కట్టుబాట్ల పాత్ర ఎక్కువ. సామాజ ఐక్యతకు కృషి చేస్తారు. అలౌకిక శక్తులవల్ల వచ్చే దుష్ఫలితాల బారి నుండి పడకుండా తగవులు పరిష్కరించుకోవడం మనకు కనిపిస్తుంది.

14.10 సారాంశం

చట్టం వ్యక్తుల ప్రవర్తనను సమిష్టి ప్రయోజనాలకు, కట్టుబాట్లకు అనుగునంగా క్రమీకరణకు, ఉల్లంఘనల నియంత్రణ, విభేదాలు, సంఘర్షణల పరిష్కారానికి ఉద్దేశింపబడింది. రాజకీయ, సామాజిక వ్యవస్థాపనల మనుగడ కోసం ఏర్పరచుకున్న నిర్దేశిక సూత్రాలే చట్టం. బలప్రయోగ అధికారంతో, ప్రత్యేక యంత్రాంగం ద్వారా నిర్దేశిత సూత్రాలను చట్టం అమలుపరుస్తుంది. సామాజిక నియంత్రణకు ఉద్దేశింపబడిన ప్రత్యేక వ్యవస్థే చట్ట వ్యవస్థ. అన్ని సమాజాలలో చట్ట వ్యవస్థ మూలోద్దేశ్యం ఒకటే అయినా, నిర్మితిలో, రూపురేఖలో సమాజాల మధ్య తేడా కనిపిస్తుంది. ఆదిమ సమాజాలలో చట్ట వ్యవస్థకు, ఆధునిక, అభివృద్ధి చెందిన సమాజాల్లోని చట్ట వ్యవస్థకు మధ్య నిస్పష్టమైన తేడా వుంది. ఆదిమ సమాజాల చట్ట వ్యవస్థలో కట్టుబాట్లు, బంధుగణం పాత్ర విలక్షణంగా వుంటుంది. న్యాయ నిర్ణయ పద్ధతులు విభిన్నంగా వుంటాయి. అలౌకిక శక్తుల ప్రభావం ఎక్కువ. నేర నిర్ణయంలో ఉద్దేశ్యానికంటే, ఫలితానికే ప్రాధాన్యత యివ్వబడుతుంది. వివిధ స్థాయిల్లోని ఆదిమ సమాజాల చట్ట వ్యవస్థల్లో తేడాలు వుంటాయి. కేంద్రీకృత అధికార వ్యవస్థ గల అగ్రశేణి ఆదిమ సమాజాల్లో చట్ట వ్యవస్థ, ఆధునిక సమాజాలలోని చట్ట వ్యవస్థతో పోల్చవచ్చు. పరిణామ క్రమంలో, సమాజ సంక్లిష్టత పెరుగుతున్న కొలది, చట్ట వ్యవస్థ పాత్ర, నిర్మితిలో సంక్లిష్టత పెరుగుతుంది. నియంత్రణ చట్ట వ్యవస్థలు రూపుదాల్చుతాయి.

14.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. ఆదిమ సమాజాలలో చట్ట వ్యవస్థ నిర్మితి, లక్షణాలను వివరింపుము
2. వివిధ స్థాయి ఆదిమ సమాజాల్లోని చట్ట వ్యవస్థల మధ్యగల తేడాలను, కారణాలను చర్చింపుము.

B R A O U

3. ఆదిమ సమాజాల్లో, చట్టము, అధికారముల గూర్చి వివరింపుము.

II. ఈ క్రింది వానిపై సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. ఎస్కిమోలలో చట్ట వ్యవస్థ
2. చట్టము యొక్క ముఖ్య విధులు
3. చట్టము - కట్టుబాట్లు

14.12 చదవవలసిన పుస్తకాలు

1. Beattie, John 1999 : Other Cultures, Aims, Method, and Scope of Social Anthropology, Delhi : Pelika Press Ltd.,
2. Brown, Rad Cliffe 1952 : Structure and Function in Primitive Society, London : Cohen and West Ltd.,
3. Ember, Carol R et al: 2002 : Anthropology, Delhi : Pearson Education (Singapore) Pte Ltd.,
4. Hoebel, E.A 1949 : Man in the Primitive World, New York : Mc Graw Hill Book Company
   1954 : The Law of Primitive Man : A Study in Legal Dynamics, Cambridge, Massachusetts : Harvard University Press.
5. Kessing, Roger M and Kessing, Felix M., 1952 : Cultural Anthropology, New York : Rinehart & Company.
6. Lowie, R.H. 1966 : Social Organisation, London : Routledge & Kegan Paul Ltd.,
7. Malinowski, Bronislow 1944 : A Scientific Theory of Culture, Chapel Hill : University of North Carolina Press
8. Swartz Marc J and David K. Jordan 1976 : Anthropology : Perspectives on Humanity, New York : John Wiley & Sons Inc.

BOOKS IN TELUGU

1. Mudiraj, G.N.R. (ed.) 1995 : Saamajika Maanava Saastramu : Parichayamu, Hyderabad: Telugu Academi
2. Suryanarayana, M., (ed) 1998 : Saamajika Maanava Sastram: Praadhamika Sutralu, Hyderabad : Telugu Akademi
3. Muniratnam Reddy, A (ed) 1991 : Saamajika Manava Saastramu, Hyderabad: A.P. Open University.

BRAOU

భాగం- 15 : సామాజిక స్తరీకరణము - అధికారము

విషయక్రమం

15.0 లక్ష్యాలు

15.1 పరిచయం

15.2 సామాజిక స్తరీకరణము యొక్క పుట్టుక

15.3 సామాజిక స్తరీకరణము - స్వరూప స్వభావాలు

15.4 సామాజిక స్తరీకరణము ఎందువలన అంగీకరించడం జరుగుతుంది.

15.5 సామాజిక స్తరీకరణము - కొన్ని దృక్పథాలు

15.6 కుల వ్యవస్థ

15.7 సామాజిక స్తరీకరణము - అధికారము

15.8 సారాంశం

15.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

15.10 చదవవలసిన పుస్తకాలు

BRAOU

15.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- సామాజిక స్తరీకరణము అంటే ఏమిటో ప్రాచీన సమాజాలలోని సామాన్యమయిన అసమానతల నుంచి, పరిణామ క్రమంలో సామాజిక స్తరీకరణము ఏ విధంగా ఏర్పడిందో వివరించగలరు,
- సామాజిక స్తరీకరణము ఏర్పడడానికి గల వివిధ కారకాల పాత్రను, స్తరీకరణము యొక్క లక్షణాలు, స్వరూప స్వభావాలు వివరించగలరు,
- స్తరీకరణను, శక్తికి, అధికారానికి గల సంబంధం, అసమానతలకు కారణమయిన స్తరీకరణ సమాజంలో ఏవిధంగా మనగలుగుతుంది అన్న అంశాలను తెలుపగలరు.

15.1 పరిచయం

ప్రపంచంలో గల అన్ని సమాజాలలోను, సంపద, అధికారం, ప్రతిష్ఠ మొదలయిన అంశాలలో ఏదో ఒక రూపంలో అసమానతలు ఉన్నాయి. పూర్వకాలంలో నుంచీ ఉన్న ఈ అసమానతలు, సామాజిక నమూనా (Socially patterned) గా ఉండి, చట్టాలు (Laws), కట్టుబాట్లు (Norms) ద్వారా నియంత్రించబడతాయి. ఈ నమూనా అసమానతలు (Patterned equalities) లేదా సామాజిక స్తరీకరణము (social stratification) యొక్క పుట్టుకకు, అవిచ్ఛిన్నతకు (continuity) ఆధారమయిన కొన్ని లక్షణాలు అన్ని సమాజాలలోను ఉన్నాయి. పురాతన మయినది, విశ్వ జనీనమయినది (universal), నమూనా (patterned) మరియు విభిన్నమయినది (Diverse) అవటం చేత సామాజిక స్తరీకరణము, దాని యొక్క పర్యవసానాలు (Consequences) మానవశాస్త్ర అధ్యయనంలో ఒక ముఖ్యమయిన అంశము.

15.2 సామాజిక స్తరీకరణము యొక్క పుట్టుక

సామాజిక స్తరీకరణము యొక్క పుట్టుక సంక్లిష్టమయిన, పరస్పర సంబంధం కలిగిన వివిధ కారణాలపై ఆధారపడి వుంది. జనాభా పెరుగుదల, ఆహార ఉత్పత్తిపై రాజకీయ అధికారం యొక్క పట్టు క్రమేణా పెరగడం, ఆర్థిక విశిష్టీకరణ (specilization), ప్రాంతీయ వ్యాపారము, నీటిపారుదల మొదలయిన వాటిపై నియంత్రణ, ప్రకృతి వనరులపై ఆధిపత్యం కోసం పోరాటం మొదలయినవన్నీ కూడా సామాజిక స్తరీకరణము యొక్క ఆవిర్భావములో పాత్ర వహించాయి. అయితే వీటిలో ఏ ఒక్కటి కూడా సామాజిక స్తరీకరణము యొక్క పుట్టుకను పూర్తిగా విశదీకరించలేదు. ప్రత్యేకమయిన సాంస్కృతిక మరియు సామాజిక పరిస్థితులలో సామాజిక స్తరీకరణము ఆవిర్భవిస్తుంది.

పుట్టుక

అవసరమయిన వనరుల వినియోగంపై హక్కులు కొంతమందిలో హరించబడడంతో స్తరీకరణము వస్తుంది. అవసరమయిన వనరులు అనగా ఇక్కడ నిత్యావసర వస్తువులు కాదు. భూమి, ధాన్యాగారములు, కర్మాగారములు వంటి పెట్టుబడి వస్తువులు (capital goods) అని గమనించాలి. స్తరీకరణము లేని సమాజాలలో మనుగడకు ప్రమాదం కలిగే స్థాయిలో వనరుల వినియోగంపై నిషేధాలు (Restrictions) ఉండవు. స్తరీకరణము పారిశ్రామిక సమాజాలలోనే ఉండాలని లేదు. సామాన్యమయిన సమాజాలలో కూడా ఉండవచ్చు. స్తరీకరణము ఏర్పడడానికి అవసరమయిన పరిస్థితులను గుర్తించవలసి వుంది. చేపలుపట్టడానికి అవసరమయిన ఒక పెద్ద పడవ కావాలంటే సామాన్య సమాజాలలో కుటుంబ సభ్యులు, బంధువులు, సమాజ సభ్యులు కలసి తయారు చేసుకుంటారు. ఇక్కడ సమిష్టి కృషి ఉంటుంది. స్తరీకరణము ఉన్న సమజాలలో అందరూ పడవల తయారీ ప్రారంభించలేరు. ధనవంతులు,అధికారం గల వారు ఇతరుల చేత పనిచేయించి పడవలను ఏర్పాటు చేసుకొనగలగుతారు. సామాన్యులు వారి పడవలలో పని చేయవలసి వుంటుంది. అంటే సామాజిక ఆస్థి (community property) నుండి స్వంత ఆస్థి (private property) విధానానికి సమాజం మారడంతో స్తరీకరణం ప్రారంభమవుతుంది.

ఆదిమ సమాజాలలో ఒక విధమయిన కమ్యూనిజం ఉన్నదని, అది స్వంత ఆస్తి వచ్చాక అంతరించిందన్న వాదాన్ని హెర్స్కోవిట్స్ (Herskovits), లోయి (R.H. Lowic) వంటి ఆర్థిక మానవశాస్త్ర వేత్తలు అంగీకరించరు. అన్ని సమాజాలలోను ఎంతకోంత స్వంత ఆస్తి భావన ఉందని వారి వాదన. స్వంత ఆస్తి ఏర్పడడం, వనరుల వినియోగంపై సార్వజనీక హక్కులను హరించడం కాకుండా స్తరీకరణం ఏర్పడడానికి ఈ క్రింది కారణాల ప్రభావం ఉంటుందని మోర్టన్ హెచ్. ఫ్రీడ్ (Morton H. Fried) భావించారు. వివాహానంతర నివాసనియమాలు, జనాభా పెరుగుదల పలన కలిగిన వత్తిడి, సాంకేతిక పరిజ్ఞానాలలోను, జీవనోపాధి సమకూర్చుకునే విధానంలోను వచ్చిన మార్పులు, వాణిజ్యం ద్వారా వచ్చిన మార్పులు, సామాజిక, మత సంబంధమయిన పాత్రలలో వచ్చే మార్పులు, కొంత మంది కార్యనిర్వాహణాధికారులుగా ఏర్పడడం మొదలయినవి.

అంతరాలు లేని సమాజాలలో కూడా నాయకత్వం బాధ్యత వహిస్తున్న లేక మతసంబంధమైన పవిత్ర కార్యాలు, యితర ప్రత్యేక బాధ్యతలు వహిస్తున్న వ్యక్తులున్న వంశాలు గోత్రాలు క్రమేణా ఆధిక్యతను సంపాదించడంతో స్తరీకరణ ప్రారంభమవుతుంది. ఇటువంటి స్తరీకరణ ప్రారంభదశలో ఆర్థికంగా ప్రత్యేకమైన హక్కులు (Previleges) ఉండవు. ఇటువంటి స్తరీకరణ క్రమేణా పూర్తిస్థాయి స్తరీకరణగా పరిణామం చెందుతుంది.

ఉదాహరణ : క్రిందటి శతాబ్దంలో మధ్య అమెరికాలోని మాయాసమాజం తోటలపెంపకంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ కలిగి ఉండేది. ఆ సమయంలో బంధుత్వం ఆధారంగా సమానత్వం కలిగిన సమాజ వ్యవస్థ ఉండేది. క్రమేణా వర్షాభావం, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు, పంటలకు వచ్చే చీడపీడలు వ్యవసాయాన్ని దెబ్బ తీసాయి. ఈ సమస్యలను అధిగమించడానికి మంత్రగాళ్ళు,పూజారులు అవసరం అయ్యారు. క్రమేణా మత సంబంధమయిన ఈ క్రియలు నిర్వహించేవారు ఒక ప్రత్యేక వర్గంగా ఏర్పడి, సమాజంలో ముఖ్యమయిన మత మరియు అధికార స్థానాల మీద గుత్తాధిపత్యం సాధించారు. ఈ విధంగా వంశాలు, గోత్రాలు మధ్యనే కాకుండా జాతుల మధ్య కూడా పైన చెప్పిన విధంగా శ్రమ విభజన ఆధారంగా స్తరీకరణ ఏర్పడి భిన్న స్థాయిల వారికి భిన్నమైన హక్కులు ఏర్పడుతాయి.

BRAOU

దూర ప్రాంతాల నుంచి వచ్చిన జాతులు స్థానికంగా ఉన్న జాతులను ఓడించి తమ ఆధిపత్యాన్ని స్థాపించడం కూడా స్తరీకరణకు దారి తీస్తుంది. ఒక సిద్ధాంతం ప్రకారం క్రీస్తు పూర్వం 1500 సంవత్సరం ప్రాంతంలో బయటినించి వచ్చిన ఇండో యూరోపియన్ భాషలు మాట్లాడే జాతులవారు స్థానికులపై ఆధిపత్యం సంపాదించి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడంతో భారత ఉపఖండంలో జాతుల మధ్యగల భిన్న లక్షణాలు ఆధారంగా గల కులవ్యవస్థ ప్రారంభమయింది.

15.3 సామాజిక స్తరీకరణ - స్వరూప స్వభావాలు

సమాజములోని వివిధ వర్గాల మధ్యగల భిన్నత్వము మరియు నాటికి నిర్దేశించబడిన వరుస క్రమంపై ఆధారపడిన వ్యవస్థను సామాజిక స్తరీకరణము అని పిలువవచ్చును. ఒక సామజములో లింగ, వయో స్థాయిలు సమానముగా ఉన్నప్పటికీ జీవనోపాధికి అవసరమయిన పనరులు సమానంగా అందుబాటులో లేకపోతే ఆ సమాజాన్ని స్తరీకరణ సమాజము అని Morton. H. Fried నిర్వచించారు. వనరులు ఆ సమాజం యొక్క భౌగోళిక పర్యావరణ పరిస్థితులు సాంకేతిక పరిజ్ఞానం యొక్క స్థాయి మొదలగు వానిపై ఆధారపడి వుంటాయి. సామాన్య సమాజాలలో (Simple societies) సామాజిక నియంత్రణ (Social control) మరియు మతపరమైన భావజాలము సమాజాన్ని క్రమపద్ధతిలో నడిపించడానికి సరిపోతాయి. స్తరీకరణము కలిగిన సమాజాలను ఒక క్రమపద్ధతిలో నడిపించడానికి బంధుత్వ సమూహాల శక్తి సరిపోదు . అయితే అందరికి వనరులు అందుబాటులో లేకుండా చేసి స్తరీకరణ మానవుల శ్రమశక్తిని దోపిడీకి గురిచేస్తుంది.

సమాజంలోని వివిధ స్తరాల స్థాయిని ప్రజాభిప్రాయం ఆధారంగా గుర్తించవచ్చు. జాతి, వృత్తి, గుణగణాలు, హోదా, స్తోమత మొదలయిన వాటిని బట్టి వివిధ స్తరాలను ఉన్నతమయిన లేదా తక్కువ అంతస్థు కలిగిన వాటిగా నిర్ణయించబడతాయి. వైట్ కాలర్ (white collar), బ్లూ కాలర్ (Blue collar) వంటి పదాలు శారీరక శ్రమపడేవారి తక్కువ స్థాయికి నిదర్శనాలు. నివాస స్థానం ఆహారపు అలవాట్లు, కళాపోషణ, దుస్తులు, అభిరుచులు కూడా సామాజిక స్తరాన్ని తెలియజేస్తాయి. కులాలు, సంస్థానాలు (estates) , సామాజిక వర్గాలు (class) మొదలైనవి సామాజిక స్తరీకరణ యొక్క రూపాలు, సంస్థానికలు, యూరప్‌లోని భూస్వామ్య వ్యవస్థకు సంబంధించినవి. బంధుత్వము, వంశము, నివాసస్థానము, వృత్తి మొదలయిన వాటి ఆధారంగా ఉన్న విభిన్న సమూహాలను సామాజిక స్తరాలు ఏకీకృతం చేస్తాయి. ఇతరులపై ఆధిపత్యం, ప్రత్యేక హక్కులు కలిగిన వీరు, నిమ్న తరగతుల నుంచి విధేయతను ఆశిస్తారు, శాసిస్తారు. వివిధ సమాజాలలో శ్రేణులు శాశ్వతం (permanent) అయితే వాటి సంఖ్య ఒకేలా ఉండదు. ఈ శ్రేణులను, వాటి స్థాయిని బట్టి ఏ అంతస్థులో ఉండాలి అన్న విషయంపై అందరికి ఒక అవగాహన ఉంటుంది. ఈ శ్రేణుల మధ్య అంతరాలు, ఊర్ధ్వ చలనానికి (mobility) కి గల అవకాశాలు ఒక భావజాలం (ideology) ఆధారంగా నిర్ణయించడం జరుగుతుంది.

ఊర్ధ్వ చలనము, తన సామాజిక స్థాయిని మార్చు కొనగలగటం సామాజిక స్తరీకరణ యొక్క లక్షణము. పుట్టుకతో స్థాయి నిర్ణయింపబడే కులవ్యవస్థలో కూడా ఊర్ధ్వ చలనానికి అవకాశం వుంది. రాజ్యాధిపతులు, మతాధికారులు కులాలస్థాయిని, స్థానాలను ప్రభావితం చేసారు. అనులోమ వివాహ ఆచారం ప్రకారం వ్యక్తులస్థాయి సంస్కృతీకరణ ద్వారా కులాల స్థాయిని మార్చగలిగే వీలు ఉంది. ఊర్ధ్వ చలనానికి ప్రతీకగా చెప్పబడే పాశ్చాత్య సమాజాలలో కూడా అట్టడుగు బీదరికం నుంచి ధనవంతులయి ఉన్నతస్థాయికి ఎదిగిన వారి సంఖ్య చాలా తక్కువ, సాధారణంగా సామాజిక స్థాయి ఒకటి, రెండు అంచెలపైకి గాని, కిందకుగాని మారడం జరుగుతుంది తప్ప అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి వెళ్ళడం అరుదు.

15.4 సామాజిక స్తరీకరణ ఎందువలన, అంగీకరించడం జరుగుతుంది

సామాజిక స్తరీకరణలో సమాజంలోని సమూహాల మధ్య సంపద (wealth) రాజకీయ అధికారం (political power) ప్రతిష్ట (prestige) మొదలయిన వాటి ఆధారంగా శ్రేణీకరణం (Hierarchy) ఉంటుంది. సంపదపరంగా విలువయిన వస్తువులు, వనరులు, జ్ఞానము (knowledge) మొదలయిన వాటిపై నియంత్రణ ఉంటుంది.

BRAOU

ప్రతిష్ఠ ఆధారంగా ఆయా శ్రేణులకు చెందవలసిన గౌరవం నిర్ణయింపబడుతుంది. అధికారం అనేది (entitle) యితరులకు వారి యిష్టానికి వ్యతిరేకంగా పనిచేయించగలడం. సాధారణంగా ఈ మూడు అంశాలు ఒక దానితో ఒకటి కలసి వుంటాయి.

వివిధ స్థరాల వారికి అసమాన ఫలితాల (unequal rewards) ను కలుగజేసే సామాజిక స్తరీకరణము ప్రజలు ఎందుకు అంగీకరిస్తారు అన్న ప్రశ్నకు వివరణ ఈ క్రింది విధంగా చెప్పవచ్చు. చాలా సామాజాలు మతం ఆధారంగా సామాజిక అసమానతలను సమర్థించుతాయి. ఈ విషయాన్ని విశ్లేషిస్తూ కార్లమార్క్స్ మతము ఒక మత్తు మందు అని ప్రవచించాడు. పురాణాలు, ఇతిహాసాలలోని కథలు కూడా సంపదలోను, స్థాయిలోను అసమానతలకు మద్దతు పలుకుతాయి. హిందూ సమాజంలో పూర్వజన్మ ఫలితము, కర్మ సిద్ధాంతము, ఎవరి ధర్మాన్ని వారు పాటించాలి వంటి భావనలు స్తరీకరణాన్ని అంగీకరించేలా చేస్తాయి. అయితే, స్తరీకరణము ఆధారంగా, అసమానతలు పెరిగి కులాలు, వర్గాలు, జాతులు అణగ ద్రొక్కబడినప్పుడు ఆత్మగౌరవం కోసం పై స్థాయిలో సమానమనిపించుకోవడానకి ఉద్యమాలు ప్రారంభమవుతాయి. కొంతమంది ఇతరులు అంగీకరించేదానికన్నా తమస్థాయి ఎక్కువేనని సమాధానపడతారు. స్తరీకరణము వలన ఉపయోగల కన్నా నష్టాలు ఎక్కువగా ఉన్నాయి. స్తరీకరణలో నిమ్న వర్గాల జీవితం దుర్భరంగా ఉండి అణచివేతకు గురి అవుతుంది. అయినప్పటికీ మత విశ్వాసాలు వంటి వాని ఆధారంగా వారి నిమ్న స్థానాన్ని అంగీకరింపచేయడం జరుగుతుంది.

15.5 సామాజిక స్తరీకరణ - కొన్ని దృక్పథాలు

వయస్సు, లింగము ఆధారంగా సామాజంలో అంతరాలు విశ్వజనీనంగా ఉన్నప్పటికీ, వాటిని స్వలాభం కోసం (Exploitation) ఉపయోగించుకోవడం జరుగుతున్నప్పటికీ మానవ శాస్త్రజ్ఞులు వాటిని స్తరాలుగా గుర్తించరు. స్తరీకరణ లేని సమాజాల్లో వాటిని స్తరాలుగా గుర్తించరు. స్తరీకరణ లేని సమాజాల్లో పుట్టిన పిల్లలందరి స్థాయి ఒకేలా ఉంటుంది. సామాజిక స్తరీకరణగల సమాజాలలో, కొత్తగా పుట్టిన పిల్లలకు, వారి తల్లితండ్రుల శ్రేణిని బట్టి స్థాయిని బట్టి పరిస్థితులు అనుకూలం (Advantageous) గాను లేక అననుకూలం (Disadvantageous) గాను ఉంటాయి. సామాజిక స్తరీకరణ శారీరక వ్యత్యాసాల ఫలితమని వాదించినప్పటికిని, ఇది సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక వ్యత్యాసాల ఆధారంగా ఏర్పడినదేనని గమనించాలి.

సామాజిక స్తరీకరణన నిర్వచించి, వివరణలు ఇచ్చిన వారిలో కారల్‌మార్క్స్ (Karl Marx) మరియు మాక్స్ వెబర్ (Max weber) ముఖ్యులు. ఉత్పత్తి సంబంధాల ఆధారంగా తరగతులస్థాయి, వాటి మధ్య గల సంబంధాలు ఏర్పడ్డాయని మార్క్స్ తెలిపారు. ఉత్పత్తికి అవసరమయిన వనరులపై ఆధిపత్యం అంతరాల నిర్మితికి మూలాధారం. రాజకీయ అధికారం, సంపద, ప్రతిష్ట అన్న మూడు అంశాలు స్తరీకరణకు ముఖ్యాధారాలని వెబర్ సూచించారు. పూర్వీకుల ఖ్యాతిని అనుసరించి, ఆధునిక యుగంలో కూడా కొంతమంది ప్రతిష్ఠ కలిగి ఉన్నారని వివరిస్తూ, వెబర్ 'స్థాయి సమూహము" (Status group) అన్న భావనను ఉపయోగించారు. ఉదాహరణకు, శ్రమదోపిడికి గురవుతున్న బానిసలను ఒక తరగతి (social class) గా మార్క్స్ గుర్తిస్తే, వారి పూర్వీకుల నుంచి వచ్చిన కళంకం (Stigma) ఆధారంగా వారిని ఒక స్థాయి సమూహంగా వెబర్ వర్ణించాడు. మార్క్స్ నిర్మితి పరంగాను (Structural) వెబర్ సంస్కృతి పరంగా స్తరీకరణ లోని తరగతులను విశదీకరించారు.

15.6 కులవ్యవస్థ

కులవ్యవస్థ హిందూ సామాజాన్ని, అనువంశిక సభ్యత్వం కలిగినటువంటి అంతర్వివాహ సమూహాలుగా విభజించింది. కులాలన్నీ వేరు వేరుగా ఉన్నప్పటికి, ఒక వరుస క్రమం ప్రకారం అవి శ్రేణీబద్ధంగా (hicrarchical) ఒకే వ్యవస్థగా పనిచేస్తాయి. కులవ్యవస్థ, వివిధ కులాలను శ్రేణులు (Ranks) గా విభజిస్తుంది. ప్రతికులము పుట్టుకతో పచ్చిన ఆరోపించిన అంతస్తు (Status) కలిగి ఉండి, వివిధ కులాల మధ్య సంబంధాలు అంతస్తులు ఆధారంగా, నియమానుసారంగా ఉంటాయి. కొన్ని పనులు కొన్ని కులాల వారే చేయాలన్న నియమం వల్ల ప్రతికులము యితర కులాలపై ఆధారపడుతుంది. శుచి, అశుచి అన్న భావజాలము (The ideology of purity and pollution) కులాల మధ్య శ్రమ విభజనను, వేరుగా ఉంచడం (segregation) మొదలయిన వాటిని సమర్థిస్తుంది.

BRAOU

కుల వ్యవస్థ ఒక విధమయిన సామాజిక స్తరీకరణము

కుల వ్యవస్థ హిందూ సామాజానికి సంబంధించిన ఒక ప్రత్యేకమయిన అంశమని కొందరు సూచించారు. అయితే కులవ్యవస్థ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్గవ్యవస్థలో భాగమని Lowie చెప్పారు. కులవ్యవస్థ పూర్తిగా closed వ్యవస్థ కాదని , కులాల మధ్యగల అంతరాలు చారిత్రకంగా ఒకేలా లేవని అయాకాలాలలో పాలకులు కులాల ఆధిపత్యాలను మార్పు చేశారని కొత్తకులాలు పచ్చి చేరినప్పుడు కులాల అంతస్థులు ప్రభావితం అయ్యాయని లోవీ (Lowie) వంటి వారి వాదన. లూయిడుమోంట్ (Louis Dumont) అన్న మానవ శాస్త్రవేత్త కుల వ్యవస్థ హిందూ సామాజానికి మాత్రమే వర్తించే ప్రత్యేకమయిన సామాజిక సాంస్కృతిక అంశమని వాదించాడు. ప్రపంచంలో ఉన్న యితర విధాలయిన సామాజిక స్తరీకరణల కన్న కుల వ్యవస్థ విభిన్నమైనదని, హిందూ సంస్కృతిలో ముడిపడి ఉన్నదని ఆయన తెలిపారు. ఉత్తర పాకిస్తాన్‌లోని పఠాన్‌లు (swat pathan) శ్రీలంకలోని బౌద్ధులు, కేరళలోని క్రిష్టియన్‌లలోను కుల వ్యవస్థ లాంటి వ్యవస్థలు (caste like systems) ఉన్నప్పటికి అవి అనుకరణాలు మాత్రమేనని డుమో వాదించారు. సామాజిక స్తరీకరణము ఐరోపాదేశాల వారి భావన (concept) అనీ, భారత ఉపఖండంలోని శ్రేణీబద్ధ సమాజాలను అది వర్తించదని డుమో భావించారు. మానవ శాస్త్రవేత్త అయిన ఫ్రెడరిక్ బార్త్ (Fredric Barth) కుల వ్యవస్థను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సామాజిక స్తరీకరణలలో ఒక స్థానిక రూపంగా వర్ణించారు. ఉత్తర పాకిస్తాన్‌లోని స్వత్ (swat) లోని సామాజిక స్తరీకరణను ఆయన అధ్యయనం చేశారు. ఈ ప్రాంతంలోని పఠాన్‌లు, ముస్లింమతానికి చెందిన వారైనప్పటికి, వారిపై హిందూమతం ప్రభావం అధికంగా వుంది. శుచి, అశుచి, ఆధారంగా వారు అనువంశికతపై ఆధారపడిన సామాజిక అంతస్థులు (status) కలిగిఉండి కుల వ్యవస్థలో వలె పరస్పరంగా ఆదారపడే జాజ్‌మాని వ్యవస్థ వంటి వ్యవస్థను వారు కలిగియున్నారు. భూస్వాములు, వృత్తిపనివారు, మతపెద్దలు, పూజారులు, దళారులు మొదలైన సమూహాలుగా విభజింపబడిఉన్న పఠాన్‌లు కుల వ్యవస్థలో వలె శ్రమవిభజన ఆధారంగా పరస్పర సంబంధాలు కలిగిఉన్నారు. పఠాన్‌లలో కులవ్యవస్థ ఉండడం వారి ఇస్లామిక్ మతానికి వ్యతిరేకం ఇస్లాం మతం ప్రకారం దేవుని ముందు అందరూ సమానులే. మతానికి సంబంధం లేని పఠాన్‌ల కుల వ్యవస్థను సామాజిక స్తరీకరణ, శ్రమ విభజనకు చెందిన అంశంగా భావించాలని బర్త్ భావించారు. బెర్రిమన్ (Berreman) అన్న మానవ శాస్త్రవేత్త అమెరికా (U.S.A.)లో కూడా కులాలున్నాయని వాదించారు. ఆయన నల్లవారిని అశౌభ్యకులం (impure caste) అని వర్ణించారు. పుట్టుకతో తక్కువ స్థాయి కలిగి, ఎక్కువగా చిన్న ఉద్యోగాలను, బీదరికం లోను ఉన్న నల్లవారు ఒక విధమయిన అంటరానివారని బెర్రిమన్ వాదించారు. ఈ విధంగా బొర్త్, బెర్రిమన్ మొదలయిన వారు కులవ్యవస్థను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సామాజిక స్తరీకరణకు ఒకే స్థానిక రూపంగా పరిగణించారు.

15.7 సామాజిక స్తరీకరణము - అధికారము

ఒకరిపై ఒకరు ఎక్కువ శక్తి కలిగి ఉండడం, ఆధిపత్యం చెలాయించడం ప్రకృతిలో ఉన్నదేనని కొందరు శాస్త్రజ్ఞులు భావిస్తారు. కోతుల సమూహాలలో ఎక్కువ బలం గల మగకోత ఆధిపత్యం కలిగి ఉండడాన్ని ఈ సందర్భంలో ఉదహరిస్తాడు. అయితే మానవ సమాజంలో పర్గశ్రేణి విధానము అధిపత్యము ప్రకృతికి సంబంధించిన అంశం కాకుండా, సంస్కృతిపై ఆధారపడి ఉందని మానవ శాస్త్రజ్ఞులు చెబుతారు. మానవ సమాజములో వయస్సు, లింగభేదము ఆధారముగా ఏర్పడిన అసమానతలను ప్రకృతి సిద్ధమయిన అసమానతలు (Natural inequalities) గా చెప్పవచ్చు. మానవశాస్త్రవేత్త రాల్ఫ్ లింటన్ అధ్యయనం ప్రకారం, స్త్రీ, పురుషుల మధ్యగల అసమానతలు కాకుండా, వారిరువురిలోను వయస్సు ఆధారంగా పర్గశ్రేణి ఉంటుంది. ఒక వ్యక్తి వయస్సు పెరుగుతున్న కొద్దీ సమాజంలో అతని స్థాయి మరియు అంతస్థు పెరుగుతుంది. ఎందుచేతనంటే వయస్సు పెరుగుతున్న కొద్దీ ఆ వ్యక్తి పెద్దవాడై, మునలివాడై మరణానికి తద్వారా మరణించిన పూర్వీకులకు దగ్గరపుతున్నాడు. కొమాంచి ఇండియన్‌లు అనబడే జాతిలో స్త్రీ, పురుషుల స్థాయి వయస్సుతో పాటు పెరుగుతుంది. లైంగికంగా చురుకుగా (active stage) ఉన్న పురుషులలోను, పిల్లలను కనే వయస్సులో ఉన్న స్త్రీలకు అత్యున్నతస్థాయి లభిస్తుంది. ఇది వయస్సు పెరిగినకొలదీ తగ్గుతూ వస్తుంది. ఈ విధమైన సామాన్యమయిన అసమానతలు ప్రత్యేక హక్కులను, బాధ్యతలను (Previleges and obligations) నిర్ణయిస్తాయి. బంధుత్వము, వారసత్వము, వంశానుక్రమం మొదలగువానివలన కలిగే అసమానతలు, సామాన్యపరమైన అసమానతలను మరింత సంక్లిష్టం (complicate)

BRAOU

చేస్తాయి. కొన్ని సమాజాలలో వంశానుక్రమం ఆధారంగా ఏర్పడిన సామాజిక అంశాలు (social units) అన్నీ ఒకే సామాజిక అంతస్తు కలిగిఉండవు. అందరికి పూర్వీకుడైన వ్యక్తికి సంబంధించిన వంశానుక్రమ సమూహానికి (Descent group) ఎక్కువ అంతస్తు ఉంటుంది. వంశానుక్రమ సమూహం నుంచి బంధుత్వ దూరాన్ని బట్టి సామాజిక అంతస్తు తగ్గుతుంది.

వివిధ సమూహాల మధ్య ప్రాబల్యము (domination) విధేయత (subordination) చరిత్ర ఆధారంగా నిర్ణయించబడుతుంది. కొన్ని కథలు, పురాణాలు కూడా స్తరీకరణ ఎలా వచ్చిందన్న విషయాన్ని తెలియచేస్తాయి. ఉదాహరణకు విన్నిబాగో (winne bago) అన్న అమెరికన్ ఇండియన్ జాతి, భూమి (Earthly) మరియు ఆకాశము (Heavenly) అన్న రెండు విభాగాలుగా విభజింపబడ్డాయి. భూమి విభాగం వారు దైనందిన జీవనానికి అవసరమయిన పనుల్లో నిపుణులు, అకాశ సమూహం మత సంబంధమైన విషయాల్లో, కర్మకాండల్లో నిపుణులు. ఆకాశం వారి సామాజిక స్థాయి, రాజకీయ ఆధిక్యం ఎక్కువ వారి ప్రాంతంలో కుడివైపు ఉన్న ప్రదేశం వారిది. వారు పక్షులు లోటమ్ (Totem) గా కలిగి ఉంటారు. భూమి సమూహం వారు ఎడమవైపు ప్రదేశంలో నివసిస్తూ, నేల మీద ఉండే జంతువులు లోటమ్ (Totem) గా కలిగి ఉంటారు.

ప్రాచీన సమూహాలలో ఆధిపత్యము యొక్క పాత్ర తక్కువగా ఉంటుంది. సామాజంలో వైవిధ్యం తక్కువగా ఉంటుంది. పూర్వికుల వలన (Ancestors) భూమిని కలిగిఉండడం, శత్రువులపై యుద్ధం సాగించడానికి అవసరమయిన జనబలంపై నియంత్రణ మొదలైన వాటిపై ఆధారపడి ఆధిపత్యము, గొప్పతనము ఉంటాయి. ఈ సమూహాలలో అతి సామాన్యమయిన సామాజిక వర్గశ్రేణి క్రమం (Elementary social hierarchy) ఉంటుంది. వయఃకక్ష్యల ఆధారంగా ఏర్పడిన సామాజిక అంతస్తులు, స్తరీకరణములో కూడా వివిధ కక్ష్య (Age grades) ల మధ్య అసమానమైన రాజకీయ బలం మనం చూడవచ్చు. భూస్వామ్య (Feudal) వ్యవస్థలో స్తరీకరణం ఆధారంగా రాజకీయ బలం నిర్ధారిత మవడం స్పష్టంగా కనబడుతుంది. సామాజిక సంబంధాలలోగల అసమానతలపై ఆధారపడి అంతరాలు, సమాజంలోని వివిధ సమూహాల మధ్యగల దూరాన్ని ప్రభావితం చేస్తాయి. అసమానతలు, స్తరీకరణము అధికారానికి పునాదిరాయి వంటివి. అధికారం లేకుండా సమాజాలు మనజాలవు. అధికారం, అసమానతలు మరియు వర్గశ్రేణి పై ఆధారపడి వుంటుంది. రాజకీయ అధికారం సమాజంలోని వివిధ స్థలాల మధ్య గల అంతరాలకు చట్టబద్ధత కల్పిస్తుంది. వివిధ వర్గాల మధ్యగల అసమానతలకు అధికారిక గుర్తింపునిస్తుంది.

BRAOU

15.8 సారాంశం

సాంస్కృతిక పరిణామంలోని తొలిదశలలోని వేట మరియు ఆహార సంగ్రాహక సమాజాలలో (Hunting and food gathering societies) సర్వసమానత్వం (Egalitarianism) ప్రముఖంగా కనబడుతుంది. నాగరిక సామాజాలు, ఎక్కువ జనసంఖ్య, వైధర్మత (Heterogeneity) కలిగి ఉండి సామాజిక స్తరీకరణ ఒక ముఖ్య లక్షణంగా ఉంటుంది. సంస్కృతి శారీరక లక్షణాలు ఆర్థిక స్థతి మొదలయిన వాటిలో గల వ్యత్యాసాలు ఆధారంగా వర్గము (Class) దాని యొక్క శ్రేణి (Rank) మరియు ప్రతిష్ఠ నిర్ణయించబడుతాయి. అయితే ఆధునిక యుగంలో ఆర్థిక ప్రాబల్యానికి (Economic power) ఎక్కువ ప్రాముఖ్యత ఉంది. సామాజిక స్తరీకరణ అనేది సామాజిక అసమానతలకు గల వ్యవస్థీకృత (Institutionalized) రూపం చూడడానికి స్తరీకరణము అవమానకరంగా (Outrageous) గా కనబడినప్పటికీ, సర్వ సమానమయిన సమాజాన్ని (Egalitarian society) ఒక ఊహకల్పిత ఆదర్శ (Utopian) సమాజంగా చెప్పవచ్చు.

15.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. సామాజిక స్తరీకరణమును నిర్వచించి, సమాజములో స్తరీకరణము యొక్క ప్రాముఖ్యతను తెలుపుము.

2. సామాజిక స్తరీకరణ యొక్క పుట్టుకపై గల వివిధ అభిప్రాయాములను చర్చించుము.
3. "కుల వ్యవస్థ ఒక విధమయిన సామాజిక స్తరీకరణము" విశదీకరించుము.

15.10 చదవవలసిన పుస్తకాలు

1. Balandier, Georges, 1972 : Political Anthropology, Penguin books.
2. Fried, Monton, H. 1967 : The Evolution of Political Society, New York, Random House.
3. Haviland, William, A. 1971 : Cultural Anthropology, New York, Holt, Rinekart and Winston
4. Hyland Thomas Eriksen, 1995 : Small Places, Large Issues, London : Pluto press.
5. Gupta, Dipankar (ed) 1991 : Social Stratification, New Delhi, Oxford University Press.
6. Keesing, Roger, M. 1981 : Cultural Anthropology : A Contemporary perspective, New York, Holt, Rinehart and Winston.
6. Plotnicov, Leonard, 1996 : 'Social Stratification' in Encyclopedia of cultural Anthropology Vol - 4, Edited by Levinson David and Melvin Ember. New York : Henny Holt, pp 1205 -1210.
7. Tumin, Melvin, M 1994. : Social Stratification, The form and functions of inequality. New Delhi. Prentice Hall of India.

BRAOU

భాగం- 16 : సామాజిక నియంత్రణ

విషయక్రమం

16.0 లక్ష్యాలు

16.1 పరిచయం

16.2 సామాజిక నియంత్రణ : నిర్వచనము, ఉద్దేశాలు

16.3 మానవ నైజం

16.4 ఆదిమ సమాజాలు : సామాజిక నియంత్రణ

16.5 నియంత్రణ : సామాజిక రీతులు

16.5.1 ఆచారము

16.5.2 జానపద రీతులు

16.5.3 ప్రవర్తనా ప్రమాదాలు

16.5.4 నైతిక ప్రమాణాలు

16.7 కట్టుబాట్లు

16.7.1 ప్రయోజనాత్మక కట్టుబాట్లు

16.7.2 నిషేధాత్మక కట్టుబాట్లు

16.8 మత నిషేధాలు

16.9 సారాంశం

16.10 సమునా పరీక్షా ప్రశ్నలు

16.11 చదవవలసిన పుస్తకాలు

BRAOU

16.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- సామాజిక నియంత్రణ నిర్వచనం, ఉద్దేశాలను వివరించగలరు;
- మానవ నైజం యొక్క వైవిధ్యతను, సంక్లిష్టతను గూర్చి, ఉల్లంఘనల నేపథ్యంలో వివరించగలరు;
- ఆదిమ సమాజాలకు, ఇతర సమాజాలకు మధ్య నియంత్రణా పద్ధతుల్లో గల తేడాలను వివరించగలరు;
- ఆదిమ సమాజాల్లోని సామాజిక నియంత్రణా పద్ధతుల గూర్చి సోదారణంగా వివరించగలరు;
- సామాజిక నియంత్రణలో కట్టుబాట్ల పాత్ర, వర్గీకరం గూర్చి వివరించగలరు;
- మత నిషేధాల ప్రత్యేకత గూర్చి వివరించగలరు.

16.1 పరిచయం

సామాజిక జీవనంలో నియంత్రణ అవసరం గూర్చి, ఆదిమ సమాజాలలో సామాజిక నియంత్రణకు అనుసరింపబడు ప్రత్యేక పద్ధతుల గూర్చి, ఈ పాఠ్యాంశాలలో సోదాహరణంగా చర్చింపబడినవి. సమగ్ర అవగాహనకు ఈ పాఠ్యాంశం "ఆదిమ సమాజాలలో రాజకీయ వ్యవస్థ, రాజకీయములు" , ఆదిమ సమాజాలలో చట్టం, అధికారం" అన్న రెండు పాఠ్యాంశాలలో కలసి చదవడం అభిలషనీయం.

16.2 సామాజిక నియంత్రణ : నిర్వచనము, ఉద్దేశాలు

అన్ని సమాజాలు, వ్యక్తిగత ప్రవర్తనను, సమిష్టి ప్రవర్తనా నియమావళి అనుగుణంగా క్రమబద్ధీకరించి అర్థవంతమైన, సామరస్యపూరితమైన, సర్వహితమైన (Common good) సామాజిక జీవన సాధనకు ప్రయత్నిస్తాయి. వ్యక్తుల మధ్య సంబంధాలలో క్రమబద్ధమైన (orderly) సంస్థాబద్ధమైన (institutionalised), ఊహించగలిగే (predictable) ప్రవర్తనా పద్ధతులు, అర్థవంతమైన సామాజిక జీవనానికి అవసరమైన లక్షణాలని జాన్ బీటీ (John Beathe) పేర్కొన్నారు. అయితే, సమిష్టి ప్రవర్తనా నియమావళికి అతీతంగా, విభిన్నంగా ప్రవర్తించడం (deviant behaviour) అన్ని మానవ సమాజాలలో మనకు కనిపించింది. తద్వారా, సమాజ జీవనంలో అనిశ్చిత, ఆరాచక (anarchy chaos) పరిస్థితులకు ఆస్కారం కలుగుతుంది. "ఉల్లంఘన అంటే సామాజిక కట్టుబాట్లకు అతీత ప్రవర్తన (deviant behaviour). ఉల్లంఘనలు సామాజిక జీవితంలో అవసరమైన దుష్పరిణామాలు (necessary evils). ఉల్లంఘనలు లేకపోతే సమిష్టి ప్రవర్తనా నియమావళి లేదు. నైతిక ప్రవర్తన మార్పులు తెలియవు. సమాజ ఐక్యతకు (solidarity) కు వీలుండదు. అందుకే ఉల్లంఘనలు సమాజం తనంతట తాము కన్పించిననే అనే అభిప్రాయం కూడా వుంది". (సీమోర్ స్మిత్, 1988) వ్యక్తిగత దృక్పథాలకు, ప్రయోజనాలకు (self-interests) మరియు సమిష్టి ప్రవర్తనా నియమావళులకు మధ్యగల అంతరం ఉల్లంఘనలకు దారి తీస్తుంది.

పాత్రోచిత ప్రవర్తన అంటే సమాజ విలువలకు, సాంప్రదాయాలకు, ఆచారలకు అనుగుణంగా వ్యక్తులు తమ అంతస్థులకు అనుగుణంగా ప్రవర్తించే, గుర్తింపు, ప్రోత్సాహం (rewards) లభిస్తాయి. అతీతంగా ప్రవర్తించే వెలి, బహిష్కరణ, గుర్తింపు రద్దు, తక్కువ చూపు, శిక్ష తదితర నియమిత, అనియమిత మత పద్ధతుల ద్వారా క్రమీకరింపబడుతుంది. క్రమ బద్ధకరం చర్యలనే సామాజిక నియంత్రణా పద్ధతులు అంటారు. ఈ ప్రక్రియనే సామాజిక నియంత్రణ అంటారు. ఒత్తిడి (compensation), బలప్రయోగం (force), శిక్ష (Punishment) సామాజిక నియంత్రణలో సాధారణంగా ఆచరించే పద్ధతులు. ఆదిమ సమాజాలలో కట్టుబాట్లు ద్వారా (sanctions), పారిశ్రామిక, నగర సంక్లిష్ట సమాజాల్లో నియంత్రింత చట్ట వ్యవస్థ (formal legal institutions) ద్వారా అమలు పరచబడతాయి. సీమోర్ స్మిత్ నిర్వచనం ప్రకారం "మానవ సమాజాల్లో సమిష్టి ప్రవర్తనా నియమావళి అమలులో ఉపయోగించే వివిధ బలప్రయోగ, నైతిక పద్ధతులు, ఆచారాలను సూచించే పథమే సామాజిక నియంత్రణ".

సామాజిక నియంత్రణ, విస్తృత దృష్టితో చూస్తే, సామాజిక క్రమీకరణ (social order), సామాజిక వ్యవస్థాపన (social organisation) కు పర్యాయపదంగా పేర్కొనవచ్చు. సామాజిక మానవశాస్త్రంలో 'సామాజిక నియంత్రణ' అన్న పదం విస్తృత దృష్టితో ఉపయోగించబడుతుంది. ఆ విధంగా మత్, భావ సిద్ధాంత (ideological), బంధుత్వ తదితర వ్యవస్థల అంతర్భాగంగా, బలప్రయోగం, కట్టుబాట్లు ద్వారా సామాజిక నియంత్రణ సమిష్టి ప్రవర్తనా నియమావళిని పరిరక్షించి, సర్వహితానికి దోహదం చేస్తుంది. సమాజ మనుగడలో అర్థవంతమైన పాత్ర వహిస్తుంది. వ్యక్తిగత ప్రయోజనాలకుండే, సంఘ సమిష్టి ప్రయోజనాలే ముఖ్యమైనవి అన్న అంతర్లీనమైన భావన ద్యోతకమవుతుంది. ఈ క్రియాత్మకవాదం మీద భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయబడినవి. విమర్శకుల అభిప్రాయం ప్రకారం, సమిష్టి ప్రయోజనాలంటే సంఘంలో బలమైన వర్గాల ప్రయోజనాలు మాత్రమే అని వారంటారు. అవిధంగా సామాజిక నియంత్రణను, సిద్ధాంతపరంగా, రాజకీయ, వర్గ సంబంధాల నేపథ్యంలో, వాటిలో అంతర్భాగంగా పరిగణించాలని వారంటారు. అన్ని సామాజిక సంస్థల్లోను, అన్ని స్థాయిల్లోను (కుటుంబం నుండి రాజ్యవ్యవస్థ వరకు) అంతర్లీనమైన సామాజిక నియంత్రణల నుండి అర్థమయ్యో దేమంటే, ఉల్లంఘన అన్నది మానవ నైజం. కట్టుబాట్లు శృంఖాలాల నుండి మానవుడు, నిరంతరం ప్రయత్నిస్తూ వుంటాడని విశదమవుతుంది. ఈ సందర్భంలో మానవ నైజం గూర్చి ఈ దిగువ వివరించబడినది.

16.4 మానవ నైజం

మానవ నైజం గూర్చి ఎన్నో నానుడులు మనం నిత్యం వింటుంటాం. ఇవి వివిధ సందర్భాల్లో మానవ నైజాన్ని పరిశీలించి, అనుభవ పూర్వకంగా ఏర్పడిన నానుడులే. ఉదాహరణగా కొన్ని ఈ దిగువ పేర్కొనబడినవి. "మానవుడు

BRAOU

స్వేచ్ఛాజీవి", మానవుడు వింత పశువు" "మానవుడు ఊహా జీవి" ; మానవుని ఆలోచనా ప్రపంచం ఎల్లలు లేని రాజ్యం వంటిది"; ద్వంద ప్రవృత్తి (ambivalence) మానవునికి స్వాభావికం" ; "లోకో విభిన్న రుచే" మొదలగునవి. మానవ స్వభావంలో ద్వంద ప్రవృత్తి మనకు ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. మానసిక దౌర్బల్యాలు, స్వార్థం, స్వప్రయోజనాలు ఒకవైపు, పరచింతన (altruism), త్యాగం (sacrifice) మరొకవైపు మానవ నైజంలో మనకు గోచరిస్తాయి. హద్దులు లేని ఆలోచనలు, జిజ్ఞాస (curiosity) ముందుకు దూసుకుపోయే తత్వంగల వాడు మానవుడు. సంస్కృతీ నిర్మాణం, కల్పనా శక్తి గలవాడు మానవుడొక్కడే. సంస్కృతీ స్వీకరణ (enculturation) ప్రక్రియ ద్వారా వ్యక్తుల ప్రవర్తన క్రమబద్ధీ కరింపబడుతుంది. అయినా వైవిధ్యత (variation) , ఉల్లంఘన (deviation) మానవ నైజంలో మనకు కనిపిస్తుంది. సామాజిక నియంత్రణా పద్ధతులు ప్రతి సమాజంలో కూడా వున్నాయంటే, ప్రతి సమాజం మానవ నైజంలోని వైవిధ్యతను, ఉల్లంఘనా పూరిత నైజాన్ని గుర్తించి తదను గుణంగా చేసుకొన్న ఏర్పాట్లే. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా వాటిలో మార్పు వస్తుంది. ఉదాహరణకు. "ఆడది తిరిగి, మగనాడు తిరగక పాడవుతారు". ఇది స్త్రీ, పురుష ప్రవర్తనకు సంబంధించిన సమిష్టి నియమావళికి చెందుతుంది. ఈ నానుడి ఏర్పడిన కాలంలో స్త్రీలు, గడపదాటి బయటకు వెళ్ళడంతప్పు. స్త్రీ నైతిక ప్రవర్తనను నిర్దేశించే ఒక కట్టుబాటు. కాని కాలక్రమంలో వచ్చిన మార్పుల కనుగుణంగా స్త్రీ, బాహ్య ప్రపంచంలో అడుగు బెట్టాల్సిన అవసరం. వివిధ కారణాల వల్ల, ఈనాడు మనం చూస్తున్నాం. ఒకనాటి కట్టుబాటు ఈనాడు ప్రాముఖ్యత కోల్పోయింది, మార్పుకు గురయింది.

స్వేచ్ఛాపూరిత, వైవిధ్య భరిత, వ్యక్తిగత మానవ ప్రవర్తనకు, సంఘ సమిష్టి నియంత్రణా పద్ధతులకు మధ్య నిరంతరం ఘర్షణ కొనసాగుతుంటుంది. ఇది సంక్లిష్ట, ఆశ్చర్యకర ప్రక్రియ. వ్యక్తి స్వేచ్ఛకు ప్రాధాన్యత యివ్వాలా, సంఘ శ్రేయస్సుకు ప్రాధాన్యత యివ్వాలా అన్న విషయంలో అనాదిగా మీమాంస జరుగుతూనే వున్నది. సామాజిక నియంత్రణ వ్యక్తి స్వేచ్ఛను అరికట్టడానికి కాదని, విశృంఖల ప్రవర్తనను అరికట్టి, సర్వహిత స్థాపనకే అన్న భావన ఎక్కువ ప్రాబల్యం సంతరించి కొన్నది. ఉదాహరణకు, చక్రం (wheel) కనుగొన్న మానవుడు, కాలక్రమంలో యంత్రికశక్తితో నడిపే వాహనాలను కనుగొన్నాడు. ఇవి తక్కువ శ్రమతో, తొందరగా గమ్యం చేరడానికి ఉపయోగపడే సుఖవంతమైన ప్రముఖ సాధనాలు. కాని వాహనాలు వాడుకపై నియంత్రణ లేకపోతే, వ్యక్తిగత ప్రమాదాలే కాక, ఇతరులకు కూడా హాని కలుగవచ్చు. అందుకనే సమాజాలు వాహన చోదకులపై, మరియు రోడ్లపై రాకపోకలు నియంత్రించడానికి ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పరుచుకొంటాయి. నిబంధనలు అమలు చేయడానికి పోలీసులు వుంటారు. ట్రాఫిక్, ఉల్లంఘనలకు శిక్షాస్మృతులుంటాయి; అమలుకు ప్రత్యేక న్యాయ స్థానాలుంటాయి. ఈ నియంత్రణ వ్యవస్థ వ్యక్తి స్వేచ్ఛను అరి కట్టడానికి కాదని, వ్యక్తిగత, సమాజ సమిష్టి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పరచిన వ్యవస్థ అని మనం గుర్తుంచుకోవాలి.

BRAOU

16.5 ఆదిమ సమాజాలు : సామాజిక నియంత్రణ

పై విధంగా ప్రతి సమాజం, క్రమ పద్ధతిలో, సుఖవంతంగా వ్యక్తులు జీవించడానికి తద్వారా సర్వహితానికి నియంత్రణా పద్ధతులను ఏర్పరచుకొని, అమలు పరుస్తుంది. పాశ్చాత్య, పట్టణ, పారిశ్రామిక సమాజాల్లో నియంత్రణా నియమాలు, పద్ధతులు క్రోడీకరింపబడి వుంటాయి. ప్రత్యేక యంత్రాంగాల ద్వారా, నియంత్రణ పద్ధతుల్లో అమలు చేయబడతాయి. ఇతర సమాజాల్లో, ముఖ్యంగా ఆదిమ సమాజాల్లో, ఇవి లిఖిత పూర్వకంగా వుండవు. ప్రజల మనస్సుల్లో, ఆలోచనల్లో, ప్రవర్తనలో అంతర్లీనమయి వుంటాయి. సామాజిక - సాంస్కృతిక ఆచారాలు, ప్రమాణాలు, జానపద రీతులు, అమజ్జలు, అమోదాలు, కట్టుబాట్లు మొదలగు అనియమిత పద్ధతుల ద్వారా వ్యక్తీకరింపబడి, అమలు పరచబడతాయి. వాటి అమలుకు ప్రత్యేక యంత్రాంగం, నియమిత అధికారులు ప్రస్ఫుటంగా వుండరు.

16.6 నియంత్రణ : సామాజిక రీతులు

నియంత్రణ అన్ని సామాజిక సంస్థలలోను, సంస్కృతి నమూనాలు, నియమావళులలోను నిబిడీకృత మయివుంటాదని తెలుసుకున్నాము. అచారాలు, జీవన రీతులు, ప్రవర్తనా ప్రమాణాలు, నైతిక ప్రమాణాలు, కట్టుబాట్లు, మతపర

నిషేదాలు మొదలగు సామాజిక రాతుల ద్వారా నియంత్రణలు వ్యక్తీకరింపబడతాయి. వాటి గూర్చి వివరాలు తెలుసుకుందాం.

16.6.1 ఆచారము (Custom)

ఒక సముదాయంలో తరతరాలుగా ఆచరింపబడు సంస్కృతి సంప్రదాయాలు లేక ప్రవర్తనా పద్ధతులను ఆచారము అని నిర్వచింపబడినది. ఏమి చెయ్యాలి. ఎలాగ చెయ్యాలి అన్న అంశాలు ఆచారాలలో యిమిడి వుంటాయి. ఆచారలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే దుష్పలితాలు జరుగుతాయన్న భయం, సమాజ నిరాదరణ (social disapproval) బహిష్కరణ, వెలి మొదలగు శిక్షలకు గురి కావల్సి వస్తుంది. ఆచారాల కేంద్రీకృత అధికార వ్యవస్థలేని (stateless societies) ఆదిమ సమాజాల్లో సమాజ నియంత్రణకు తోడ్పడుతాయి. వాటిని కేంద్రీకృత అధికార వ్యవస్థ గల సమాజాల్లోని చట్టంతో పొల్చవచ్చు. అందువల్లే ప్రాచీన సామాజంలో వీటిని ఆచార పర చట్టంగా (customary law) కొందరు మానవ శాస్త్రజ్ఞులు వ్యవహరించినారు.

16.6.2 జానపద రీతులు (Folkways)

మౌఖిక సాంప్రదాయం ఎక్కువగా వున్న సమాజాలను జానపద సమాజాలు అంటారు. జానపద సమాజం యొక్క ఆచారాలు, అలవాట్లు, ప్రత్యేక ప్రవర్తనా పద్ధతులు జానపద రీతులు అనబడతాయి. ఈ పదాన్ని సమ్మర్ (Summer, 1906) మొదటి సారిగా ఉపయోగించారు. అయితే ఈ పదం ఎక్కువ ప్రాచుర్యం పొందలేదు. జానపద కథలు, నీతి కథలు, సూక్తులు, సామెతల రూపంలో ప్రజల ఆకాంక్షలు (aspirations), విలువలు, ధ్యేయాలు ప్రతిబింబిస్తాయి. మౌఖికంగా, వారసత్వంగా, అనవాయితీలుగా రూపొందుతాయి. స్వచ్ఛంద నియంత్రణకు (self-regulation) ఉపయోగపడతాయి. జానపద గాథల్లో మానవ నైజంలోని ద్వంద ప్రవృత్తి గోచరమవుతుంది. వ్యక్తుల్లో నిదురణావ స్థలంలో వున్న, అణగద్రొక్కబడిన భావాలను, కోరికలను వ్యక్తీకరించడానికి సాధనాలుగా కూడా జానపద గాథలు ఉపయోగపడతాయని హెర్స్కోవిట్స్ పేర్కొన్నారు.

16.6.3 ప్రవర్తనా ప్రమాణాలు (Norms)

ఒక సముదాయంలో గాని, సామాజిక సందర్భం (social concept) లో గాని ప్రవర్తన ఎలావుండాలో సూచించేవి ప్రవర్తనా ప్రమాణాలు. హెర్స్కోవిట్స్ అభిప్రాయం ప్రకారం ఇవి యుక్తాయుక్త ప్రవర్తనపై విలువలతో గూడిన ప్రమాణాలు. అనుభవాల నుండి రూపుదిద్దు కొంటాయి. అంతేకాక సామాజిక నియంత్రణకు దోహదపడతాయి.

16.6.4 నైతిక ప్రమాణాలు (Mores)

నీతి ఆధారభూతంగా ఆవిర్భవించినవే నైతిక ప్రమాణాలు విలువలు, ఆచారాలకు మూలస్థంభం నీతి. నైతిక విలువలు, దృక్పథాల కలయికే నైతిక ప్రమాణాలు సమాజ సభ్యుల ప్రవర్తనకు మార్గ దర్శకంగా నిలచి, సామాజిక నియంత్రణలో పాత్ర వహిస్తాయి. వ్యక్తుల భావోద్వేగానికి (emotions) కు సంబంధించినవి. వ్యక్తిగత విలువలుగా రూపుదిద్దుకొంటాయి. సామాజిక నియంత్రణకు, ఐక్యతకు, నైతిక ప్రమాణాలు తోడ్పడుతాయని దుర్ఖిమ్ (Durkheion, 1961) పేర్కొన్నారు.

16.7 కట్టుబాట్లు (SANCTIONS)

వ్యక్తుల ప్రవర్తనను, సమాన ఉమ్మడి ప్రమాణాలను అనుగుణంగా నిర్దేశించి, మార్గ దర్శకంగా సూచించేవే కట్టుబాట్లు. ఇవి పాత్చిత ప్రవర్తనను సూచిస్తాయి, నిర్దేశిస్తాయి. సమాజపరంగా ఆమోద యోగ్యమైన, ఆమోద యోగ్యము కాని ప్రవర్తనా సూత్రాల రెండింటి కలయికే కట్టుబాట్లు. "ఆదిమ సమాజాలలో చట్టం, అధికారం" అన్న పాఠ్యాంశంలో కూడ కట్టుబాట్ల గూర్చి చర్చింపబడింది. మానవుడు సంఘజీవి, వ్యక్తిగత ప్రవర్తనకు జన ఆమోదం ముఖ్యం. మలినోవిస్కి అభిప్రాయం ప్రకారం "క్రమబద్ధమైన సామాజిక జీవనానికి ఆదాన ప్రదానత (reciprocity) పునాది వంటివి. ఇతరుల, ప్రయోజనాలను, భావాలను గౌరవిస్తేనే తిరిగి వారు నా ప్రయోజనాలను భావాలను గౌరవిస్తారు.

BRAOU

తద్వారా సమాజ శ్రేయస్సుకు దోహదపడుతుంది. స్వార్థపర, ఉల్లంఘనా పూరిత ప్రవర్తనకు జనామోదం వుండదు; శిక్షకూడా విధింప బడుతుంది. ఈ అంశం కూడా కట్టుబాట్లలోని భాగమే.

వ్యక్తుల ప్రవర్తన ఎడల సమాజం యొక్క ప్రతిస్పందనలను కట్టుబాట్లు అనవచ్చు. ఇవి రెండు రకాలు : అనుకూల ప్రతి స్పందనలు (+ve) , ప్రతికూల (-ve) ప్రతి స్పందనలు వాటినే ప్రయోజనాత్మక కట్టుబాట్లు (Positive Sactions) , నిషేధత్మాక కట్టుబాట్లు (Negative sanctions) అనికూడా అంటారు.

16.7.1 ప్రయోజనాత్మక కట్టుబాట్లు

వ్యక్తుల ప్రవర్తన జనామోదకంగా వుంటే, సామాజిక గౌరవం, గుర్తింపు, ప్రోత్సాహం విలువ, ప్రత్యేక సదుపాయాలు మొదలగు రీతుల్లో అనుకూల ప్రతిస్పందనలు వ్యక్తం చేయబడతాయి. అనుకూల ప్రతిస్పందనలు, నియమ నిబంధనల అమలులో ప్రోత్సాహకాలుగా (incentives, rewards) పాత్ర వహిస్తాయి సామాజిక దోహదం చేస్తాయి అని రాడ్‌క్లిఫ్ చలన్ అభిప్రాయ పడ్డారు. ఇవి సచ్చీలతకు మార్గదర్శక సూత్రాలు. వ్యక్తి సంఘజీవిగా ఇతరులతో సత్సంబంధాలు ఏర్పరచుకోవడానికి, తదునుగుణ ప్రవర్తనకు దోహదం చేసి, సామాజిక నియంత్రణలో తోడ్పడతాయి. "ధర్మాన్ని రక్షించు, అది నిన్ను రక్షిస్తుంది" అన్న ఆర్యోక్తి ప్రయోజనాత్మక కట్టుబాటుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఇక్కడ ధర్మం అంటే సామాజికపరంగా నిర్దేశింపబడిన వ్యక్తిగత ప్రవర్తనా పద్ధతులు, ప్రమాణాలు, విద్యుక్త ధర్మాలు ఇది పాటిస్తే ఆ వ్యక్తులకే కాకుండా సమాజానికి గూడ ప్రయోజనం కలుగుతుంది సత్ఫలితం అదే.

క్వాకియుటల్ (kwakicttal) ఆది సమాజంలో సామాజిక అంతస్థు, గౌరవం, ప్రయోజనాత్మక కట్టుబాట్లు ఆచరణద్వారా, ఏ విధంగా లభిస్తుందో అన్న విషయం గూడ ఉదాహరణంగా తీసుకోవచ్చు. ఆ సామజంలో ఎవరూ సంపదను పోగు చేయరాదని, తమ సంపదను, ఆహార ఉత్పత్తులను పండుగ సందర్భాల్లో యితరులతో పంచుకోవాలన్న కట్టుబాటు వుంది. తద్వారా వ్యక్తికి యితరులతో సత్సంబంధాలు ఏర్పరడం, సమాజంలో తారతమ్యాలు తగ్గి, సమానత్వానికి (egalitarianism) వీలుకల్పుగడం ఈకట్టు బాటువల్ల ఒనగూడే ప్రయోజనాలు.

16.7.2 నిషేధాత్మక కట్టుబాట్లు

ఇవి సమిష్టి ప్రమాణాల విరుద్ధ ప్రవర్తనను, ఉల్లంఘనలను నియంత్రించే కట్టుబాట్లు, ఏ ఏ పనులు చేయకూడదో సూచించి, తద్వారా వచ్చే దుష్ఫలితాలను వివరించి నియంత్రణకు తోడ్పడతాయి. మందలింపు, ఆదేశం, ప్రబోధం, సలహా, హెచ్చరికలు (admonishments) రూపంలో , లేదా నిరాదారణ, బహిష్కరణ, అంతస్థు తగ్గింపు, గుర్తింపు రద్దు (deprivations) మొదలగు వివిధ పద్ధతుల్లో నిషేధాత్మక కట్టుబాట్లను, ప్రతికూల స్పందనల రూపంలో సమాజం వ్యక్తం చేస్తుంది. నిషిద్ధాత్మక కట్టుబాట్లు రెండు రకాలుః అసంఘటిత నిషేధాత్మక కట్టుబాట్లు, (unorganised negative sanctions) సంఘటిత నిషేధాత్మక కట్టుబాట్లు (organised negative sanctions).

16.7.2.1 అసంఘటిత నిషేధాత్మక కట్టుబాట్లు

ఈ కట్టుబాట్లు మొత్తం సముదాయం లేక దానిలో భాగంగా సమూహాలలో, ప్రజల సమిష్టి అయిష్టతను (general disapproval) సూచిస్తాయి. ఇవి వెల్లువలా, అసంకల్పితంగా వ్యక్తీకరించబడతాయి (రాడ్ క్లిఫ్ బ్రౌన్). ఇవి మత నమ్మకాలలో, ఇంద్రజాలిక సంస్కారాల రూపంలో వ్యక్తీకరించబడతాయి. సమిష్టి విలువల, ప్రమాణాల ఉల్లంఘన చేస్తే అతీంద్రియ శక్తుల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని, తద్వారా వచ్చే దుష్ఫలితాలను అనుభవించాల్సి వస్తుందని సూచిస్తాయి. కొన్నిచోట్ల ఇవి ఇంద్రజాలిక సంస్కారాల రూపంలో శిక్ష విధించడం ద్వారా కూడా అమలు పరచబడతాయి. తప్పు ఉల్లంఘన చేసిన వ్యక్తి ప్రతిరూపాన్ని పిండి బొమ్మ ఆకారంలో తయారు చేసి, ఆ బొమ్మకు బాణంతోనో, కత్తితోనో గాయ పరుస్తాడు. దాని ఫలితం అసలు వ్యక్తి మీద వుంటుందని నమ్ముతారు.

ఫిజి ప్రజలలో ఎవరైనా తమకంటే ఉన్నత అంతస్తులో వున్న వారిని దూషించినా, కష్టపెట్టినా, వారితో సంఘర్షణ పడినా సమాజ సభ్యులంతా అతడిని వెలివేసి నట్లు ప్రవర్తిస్తారు. ప్రజాభిప్రాయాన్ని గుర్తించి, ఆ వ్యక్తి ఐసోరా (i Sors) అనే కర్మకాండను నిర్వహించి తద్వారా క్షమాపణ చెపుతాడు. వారి భాషలో సారొ అంటే ఆత్మ సమర్పణ (surrender) అని అర్థము. అందరిముందు తలవంచి, మౌనంగా, ఏదొవొక బహుమతిని తప్పుకు గురయిన

BRAOU

వ్యక్తికి సమర్పించి క్షమాపణ చెపుతాడు. " పెద్దవారిని అగౌరవపరచకూడదు" అన్నది నిషేధాత్మక కట్టుబాటు. అసంఘటిత రూపం ప్రజాభిప్రాయం. భగవంతుడు సర్వాంతర్యామి అని, ప్రతిక్షణం మన చర్యలను గమనిస్తుంటాడని, తప్పు చేస్తే శిక్ష తప్పదని అన్న భావన ఈ తరహా కట్టుబాట్లలో నిబిడీకృత మయివుంది. తద్వారా వ్యక్తిలో భయాన్ని, ఆందోళనను ప్రవేశపెట్టి, సమిష్టి ప్రవర్తనా ప్రమాణాల ఉల్లంఘనను నిషేదించడమే వాటి ఉద్దేశం. ప్రజాభిప్రాయ రూపంలో, ప్రతిస్పందన దానంతట అదే జరుగుతుంది. కాబట్టి దానిని అసంఘటిత నిషేధాత్మక కట్టుబాట్లు అన్నారు.

సంఘటిత నిషేధాత్మక కట్టుబాట్లు

సంఘటిత నిషేధాత్మక కట్టుబాట్లు నిర్దిష్టమైనవి, నిర్దేశింపబడినవి. గుర్తింపు కలవి అని రాడ్ క్లిఫ్ బ్రౌన్ పేర్కొన్నారు. ఒట్టు లేదా ప్రమాణం (Oath), కఠిన పరీక్ష (ordeal) వెలి/ బహిష్కరణ (Social ostracism) నష్టపరిహారం (Compensation) ఈ తరహా కట్టుబాట్ల లోనికి వస్తాయి.

ఒట్టు / ప్రమాణం (Oath)

అలౌకికశక్తి సాక్షిగా అంటే భగవత్సాక్షిగా ప్రమాణం చేయడాన్ని ఒట్టు అంటారు. అలౌకిక శక్తుల ప్రభావానికి, తద్వారా జరగబోయే శిక్షకు గురి అవుతామో అన్న భయంతో, అబద్ధం చెప్పకుండా నియంత్రించే ప్రమాణం. అభివృద్ధి చెందిన సమాజాల్లో ఆదిమ సమాజాలలో కూడా ఈ కట్టుబాట్లు కనిపిస్తాయి. న్యాయ స్థానాల్లో పవిత్రమత గ్రంథంపై చేతులు వుంచి ప్రమాణం చేయడాన్ని దానికి ఉదాహరణగా పేర్కొనవచ్చు. నియంత్రణ అధికారం గల న్యాయస్థానాల్లో ప్రమాణం చేయించడం, న్యాయ మూర్తుల పరిమిత నిర్ణయ శక్తిని, అధికారాన్ని, అలౌకిక శక్తుల మీద నమ్మకాన్ని సూచిస్తుంది. అలాగే రాష్ట్రపతులు, మంత్రులు భగవత్సాక్షిగా ప్రమాణం చేయడం. కొన్నిసార్లు భగవత్సాక్షి గానే కాకుండా, వ్యక్తులు తాము అమూల్య మైనదిగా భావించే వాటి సాక్షిగా కూడ ప్రమాణాలు చేస్తుంటారు. ఉదాహరణకు, పిల్లల మీద ప్రమాణం చేయడం. ఇది నిజ నిర్ధారణకు ఉపయోగపడే కట్టుబాటు. ఇవి వ్యక్తి ప్రవర్తనను, సమాజ విలువలకు అనుగుణంగా నియంత్రించడానికి ఉపయోగపడతాయి. ముండా, ఒరావన్ ఆదిమ జాతులలో పులి చర్మంమీద లేదా పులి దవడ మీద చేతుల పెట్టించి సాక్షి చేత ఒట్టు వేయిస్తారు. అబద్ధం చేపితే పులి వాతపడి, ఆ వ్యక్తి చనిపోతాడని వారి నమ్మకం.

కఠిన పరీక్షలు (Ordeals)

నిజ నిర్ధారణకు కఠిన పరీక్షలు అమలు చేయడం చాలా ఆదిమ సమాజాల్లో ఆచారంగా వుంది. వ్యక్తి తప్పునుగాని నిర్దోషిత్వాన్ని (innocence) గాని, నిజ నిర్ధారణ చేయడానికి, ఆ వ్యక్తికి అపాయకరమైన, భాధాకరమైన పరీక్షలకు గురి చేయడాన్ని కఠిన పరీక్ష అంటారు. అలౌకిక శక్తుల ప్రభావం ఈ తరహా పరీక్షలలో నిబిడికృత మయివుంటుందని నమ్ముతారు. ఒట్టు, కఠిన పరీక్ష రెంటిలో కూడా మతపరమైన నైతిక భయం అంతర్లీనంగా వుంటుంది.

వ్యక్తి ఈ కఠిన పరీక్షల నుండి హాని లేకుండా బయట పడితే నిర్దోషి అని , దోషి అయితే కష్ట, నష్టాలను, బాధకు గురి అవుతాడని నమ్ముతారు. ఇంత కఠిన పరీక్షలకు వాటి ఫలితాలకు గురి కాకుండా, వ్యక్తులు వీలయినంత వరకు సమాజు ప్రమాణాలకు పాటించి, సామాజిక నియంత్రణకు తోడ్పడతారు. రామాయణంలో సీత కు జరిగిన అగ్నిపరీక్షను కఠిన పరీక్షకు ఉదాహరణగా చెప్పవచ్చు. అలాగే అరచేతిలో నిప్పు పట్టుకోవడం, నిప్పులమీద నడవడం, సల సల కాగే నీటిలోకాని, నూనెలోకాని చేతులు పెట్టమనడం ఈ కోవ లోకే వస్తాయి. తనాలా (Tanala) ఆదిమ జాతిలోని కఠిన పరీక్ష పద్ధతి గూర్చి తెలుసుకుందాం. వారిలో నిందా రోసిమడి పద్ధతి గూర్చి తెలుసుకుందాం. వారిలో నిందా రోపితుడి చేతులు ముందుగా పరీక్షిస్తారు. చేతికి ఏ విధమైన తొడుగులు (Cover) లేకుండా చూస్తారు. అప్పుడు ఆ వ్యక్తికి సలసల కాగుతున్న నీటితో వున్న పెద్ద గిన్నెలో అడుగున వున్న రాయిని పట్టి చేతులతో దాతీయమంటారు. రాయిని రాసిన తరువాత ఆ చేతిని చల్లని నీటిలో ముంచి, దానికి కట్టువేసి, ఎవరితో సంబంధం లేకుండా రాత్రంతా ప్రత్యేక కసలాలో వుంచుతారు. పొద్దుటా కట్టు విప్పి చేతిని పరీక్షిస్తారు. చేతుల మీద చర్మం పొక్కి పాడయి వుంటే దోషి అని, చేయి ఏవిధమైన మార్పుకు, నష్టానికి గురి కాకుండా వుంటే నిర్దోషి అని నిజనిర్ధారణ చేస్తారు.

BRAOU

నష్టపరిహార సంబంధ కట్టుబాట్లు (Compensatory Negative Sanctions)

సంఘటిత నిషేధాత్మక కట్టుబాట్ల కోవకు చెందిన ఈ కట్టుబాటులో, పైన పేర్కొన శారీరక శిక్ష రూపంలో గాకుండా, సంపద మూలాంశంగా వుంటుంది. నియమ ఉల్లంఘన చేసినవారు ధన రూపేణా, వస్తు రూపేణా, చేసిన తప్పుకు మూల్యం (జరిమానా చెల్లించవలసి వుంటుంది. అంటే చేసిన తప్పుకు లేదా కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించాల్సి వస్తుంది. నియంత్రత అధికారులు లేదా పెద్దలు, ఉల్లంఘన తరహా, తీవ్రత వ్యక్తి యొక్క ఆర్థిక, సామాజిక పరిస్థితులు పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా జరిమానా విధిస్తారు. ఆ జరిమానా మొత్తం సమాజ సభ్యులందరూ విందుల రూపంలో అనుభవిస్తారు. జీవనం కొనసాంగించడమే కష్టతరంగా వున్న ఎన్నో సమాజాల్లో జరిమానా చెల్లించాలంటే ఆర్థికంగా ఎంతో కష్టమైనపని ఈ భయంతో ఉల్లంఘనలు నియంత్రించబడి, సామాజిక నియంత్రణకు దోహదపడతాయి. ఉదాహరణకు కిర్గిజ్ (kirghiz) తెగలో సమూనా నిబంధనలను ఉల్లంఘనకు, సామాన్య వ్యక్తికి ఒక 'కుమ్' (Kum) జరిమానా విధించబడుతుంది. ఒకకుమ్ 100 గుర్రాలు లేదా 1000 గొర్రెలతో సమానం. ఉన్నత కుటుంబీకుడయితే, ఉల్లంఘనకు ఏడు రెట్లు అంటే ఏడు కుమ్‌లు చెల్లించాలి. అలాగే న్యూయర్ సమాజంలో నష్టపరిహారం పశువుల రూపంలో చెల్లించాలి. న్యూయర్ తెగ పశుపోషక జీవనాధారం గల తెగ. పశువులే వారి సంపద ఎన్ని పశువవులు చెల్లించాలి అన్నది లెపర్డ్ స్కిన్ చీఫ్ (Leapard skin chief) అన్న మధ్యవర్తి నిర్ణయిస్తాడు. ఈ పదవి అని యంత్రత పదవి, వాగసత్వంగా లభిస్తుంది. రాజకీయ అధికారి కాడు. మనదేశంలో గూడా గ్రామీణ ప్రాంతాల్లో కుల నియమ నిబందనల ఉల్లంఘనకు జరిమానా విధించడం వున్నది. దాన్ని 'తప్పు' అంటారు. సమిష్టి విందులకు ఎక్కువగా ఉయోగింపబడుతుంది. అక్కడక్కడా అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించబడుతుంది.

వెలి లేదా సమాజ బహిష్కరణ (Social Ostricism)

సంఘటిత నిషేధాత్మక కట్టుబాట్ల అమలులో వెలి ఒక పద్ధతి. దాన్నే సమాజ బహిష్కరణ అంటారు. సమాజ సభ్యులందరూ కలసి ఈ చర్య ద్వారా సమిష్టి ప్రమాణాలను ఉల్లంఘించిన వ్యక్తిని సమాజంలో వొంటరి వాడిని చేస్తారు. నిత్య జీవితం దుర్భరం అవుతుంది. అంతే కాకుండా, వ్యక్తి యొక్క వృత్తి లేదా యితర విధులను నిర్వహించకుండా అంక్షలు విధించి, మనుగడను కష్టతరం చేయబడుతుంది. ఉదాహరణకు సమూనా (samoa) ద్వీపవాసులు పడవలు నిర్మాణంలో నిష్ణాతులు. ఆది వారి జీవనాధారం. తప్పు చేసిన వారికి పడవల నిర్మించే అధికారం లేకుండా చేసి అతడి జీవనాధారాన్ని ఆపివేసి, జీవితం దుర్భరం చేస్తారు. ఈ విధంగా వెలి సామాజిక నియంత్రణలో ఉపయోగపడే ఒక కట్టుబాటు. అభివృద్ధి చెందిన సామాజాల్లో కూడా ఈ తరహా నియంత్రణ కట్టుబాట్లు ఉంటాయి. ఉదాహరణకు, అమెరికాలో రోడ్డు రవాణా నిబంధనలను ఉల్లంఘిన వారికి మొదటి కొద్ది తప్పులకు జరిమాన రూపంలో శిక్ష విధిస్తారు. ప్రతి తప్పుకు కారు భీమా మూల్యం పెరుగుతుంది. నిర్దిష్ట సంఖ్య దాటి ట్రాపిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యక్తికి కారు నడిపే అర్హతను రద్దు చేస్తారు. ఆ దేశంలో కారు లేకుండా జీవనం గడపడం దుర్భరం. ఈ భయంతో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడానికి భయపడతారు. నియంత్రణకు సహాయ పడుతారు.

16.8 మత నిషేధాలు (TABOO/TABU)

ఇంత వరకు సంఘటిత, అసంఘటిత నిషేధాత్మక కట్టుబాట్లు ఏ విధంగా సామాజిక నియంత్రణలో, ముఖ్యంగా ఆదిమ సమాజాల్లో, గణనీయమైన పాత్ర వహిస్తాయో వివరంగా చర్చింపబడింది. ఈ చర్చలో, వివిధ సందర్భాలలో మత నమ్మకాల గూర్చి, అలౌకిక శక్తుల పాత్ర గూర్చి వివరించడం జరిగింది. దీన్ని బట్టి సామాజిక నియంత్రణలో మతం ప్రముఖ పాత్ర వహిస్తుందని తెలుస్తున్నది. మతం విశ్వాసాల, నమ్మకాల సమ్మేళనం. అభద్రతా భావం అన్ని సామాజిక అంశాలలోను ద్యోతక మవుతుంది. తద్వారా అన్ని సామాజిక సంస్థలలోను మత విశ్వాసాలు ప్రతిబింబిస్తాయి. సామాజిక కట్టుబాట్లు, నియమ నిబంధనల ఉల్లంఘనవల్ల అలౌకిక శక్తుల ఆగ్రహానికి గురి కావల్సి వస్తుందన్న నమ్మకం. మతానికి - నైతిక ప్రవర్తనకు గల అవినాభావ సంబంధం అన్ని సామాజాలలోను గోచరమవుతుంది. "సంస్కృతీపరంగా నిర్వచింపబడ్డ ఆలౌకిక శక్తులు, విశ్వాసాలకు అనుగుణంగా ప్రవర్తనా పద్ధతులను సూచించే సామాజక సంస్థే మతం' అని సపిరో పేర్కొన్నారు.

BRAOU

మత నమ్మకాలను, మత కర్మలకు సంబంధించిన ప్రత్యేక నిషేధాలను టాబూ (Taboo) అంటారు. ఇవి కూడా నిషేధాత్మక కట్టుబాట్ల కొవకే చెందినా, కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగి వుంటాయి. ఎన్నో ఆదిమ, ఆదియేతర సమాజాల్లో ఇవి ఆచరణలో కనిపిస్తాయి. టాబూ అన్నపదం, పొలినేషియా ద్వీపవాసుల భాషకు చెందిన తపు (tapu), టాపు (tafoo) అన్న పదాల నుండి రూపాంతరం చెందిన పదం. పవిత్రమైనది (sacvel) అని మూలభాషలో వాటి అర్థము. మత కర్మలకు చెందిన శక్తి సామర్థ్యాలు (ritual power) మరియు అపాయం లేదా దుష్పలితం (ritual danger) అన్న రెండు భావాలు కూడా పవిత్రత అన్న పదంలో నిబిడీ కృతమయినాయి. కాలక్రమేణ, ఈ పదం విస్తృత అర్థంతో వాడుకలోనికి వచ్చింది. అన్ని రకాల మతపర నిషేదాలకు (prohibitions) వైదొలగు నడవడులకు (avoidances) అంటే చేయకూడని పనులకు విస్తరింప బడింది. హోబెల్ (Hoebel) అభిప్రాయం ప్రకారం టాబూలు అన్నది నిషేధాత్మక కట్టుబాట్లు (negative sanctions) నియమోల్లంఘన చేసే వ్యక్తులకు అలౌకిక శక్తుల ద్వారా జరగబోయే హానికర పరిణామాలను ఈ టాబూలు సూచిస్తాయి. ఉదాహరణకు, కీడు, నష్టం, చెడ్డ మొదలగునవి. వ్యక్తులు భయంతోనో, భక్తితోనో ఈ టబులను అనుసరించడం వలన, సామాజిక నియంత్రణకు దోహదపడతాయి. సమాజ నైతిక జీవన (morality) సూత్రాలతో నిబిడీ కృతమయి వుంటాయి. కొన్ని రకాల ఆహార పదార్థాల వినియోగంపై నిషేధాలు, ప్రత్యేక పవిత్ర, అపవిత్ర స్థితిగతులు గల బంధువులను, యితర వ్యక్తులను ముట్టుకొనడం పై వున్న నిషేధాలు మున్నగు నిషేధాలు, మత నిషేదాల లోకే వస్తాయి.

ఉదా : హిందు మతస్థులలో పవిత్రత, అపవిత్రత (pure and impure) అన్న మూల సూత్రం వ్యక్తుల మధ్య కులాల మధ్య సామాజిక సంబంధాలను ప్రభావితం చేస్తుంది. దాని కనుగుణంగా ఆహార పానీయాలకు సంబంధించిన ఎన్నో మత నిషేధాలు మనకు గోచరమవుతాయి. అంటరానితనం, గొడ్డుమాంసం భుజించడం పై వున్న నిషేధం, రెండు గ్లాసుల సాంప్రదాయం, 'స్వయంపాకం' ఈ కోవకు చెందినవే. అలాగే ముస్లింలలో పంది మాంస తినడంపై వున్న నిషేదం, ఇచ్చిన అప్పు, చేబదులు పై వడ్డీ వసూలుపై వున్న నిషేధం కూడ పేర్కొనవచ్చు. అలాగే హిందు మతస్థులలో బహిస్టు స్త్రీలను, పూజారులను, మడి బట్ట కట్టుకొన్నవారిని ముట్టు కొనడంపై వున్న నిషేధాలు కూడా ఈ సందర్భంలో పేర్కొనవచ్చు. మెరి డగ్లస్ (Mary Dougles, 1966) అభిప్రాయం ప్రకారం, మత నిషేధాలు సామాజిక, మానసిక, బుద్ధిపరమైన తిరస్కరణల (rejections) రూపంలో సామాజిక ప్రవర్తనను నిర్దేశిస్తాయి. మత నిషేధాలకు, సామాజిక కట్టుబాట్లకు మధ్య గుణాత్మకమైన తేడా ఉంది. నియమోల్లంఘనకు లేదా జనామోదం లేని ప్రవర్తనకు, వ్యక్తులు ఫలితాలు, శిక్షలు వేరు వేరు తావుల నుండి పొందుతారు. సామాజిక కట్టుబాట్లు ఉల్లంఘనకు తోటి మానవుల నుండే ప్రతిస్పందన వస్తుంది. ఇది ఊహించవచ్చు. అయితే మన నిషేధాలు ఉల్లంఘనకు ప్రతిస్పందన, ఫలితం ఆలౌకిక శక్తుల నుండి ఎదుర్కొవాల్సిన వస్తుంది. ఆలౌకిక శక్తుల ఎడ సహజంగా వుండే భయం, వాటి ప్రభావం, శిక్షలు అనూహ్యత వలన ఇవి సామాజిక నియంత్రణలో ముఖ్య పాత్ర వహిస్తాయి.

16.9 సారాంశం

మానవ నైజంలోని స్వార్థపర ప్రవర్తన, సమాజ సమిష్టి ప్రయోజనాలకు విఘాతం కల్గించి, అశాంతి, ఆరాచకత్వం నెలకొనడానికి దోహదం చేస్తుంది. ఈ పరిస్థితిని ఎదుర్కొని, అర్థవంతమైన సమాజ జీవన స్థాపనకు అన్ని సమాజాలు ప్రయత్నిస్తాయి. సామాజిక నియంత్రణ అన్ని సామాజిక సంస్థలలోను, సంస్కృతీ నియమావళులలోను నిబిడీ కృతమయి వుంటుంది. అచారాలు, జానపద రీతులు, ప్రవర్తనా ప్రమాణాలు, కట్టుబాట్లు, మత నిషేధాలు మొదలగు సామాజిక రీతుల ద్వారా ఆదిమ సామాజలలో నియంత్రణా పద్ధతులు వ్యక్తీకరింపబడతాయి. అలౌకిక శక్తులకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడుతుంది. ప్రోత్సాహకాలు, శిక్షలరూపంలో వ్యక్తిగత ప్రవర్తన క్రమబద్ధీకరింపబడుతుంది. అయితే, వ్యవస్థా రూపంలో సామాజిక నియంత్రణ రెండు ముఖ్య వ్యవస్థలో గోచరమవుతుంది. ఇవి రాజకీయ వ్యవస్థ, చట్ట వ్యవస్థ. రెంటిని గూర్చి విడి విడిగా యితర పాఠ్యాంశాలలో చర్చింపబడినది. వివరాలకు అపాఠ్యాంశాలను సంప్రదించవలెను.

BRAOU

16.10 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమధానాలిమ్ము.

1. మానవ సమజాల్లో వ్యక్తిగత ప్రవర్తనలో నియంత్రణ అవసరం గూర్చి చర్చింపుము.
2. సామాజిక నియంత్రణ అనగానేమి? ఆదిమ సమజాల్లో మరియు ఆదిమేతర సమజాల్లో నియంత్రణా పద్ధతుల్లో గల తేడాలను గూర్చి వ్రాయుము.
3. మానవ నైజం వైశిష్టతను గూర్చి వివరించి, సమాజ జీవితంలో నియంత్రించవలసిన అవసరం గూర్చి వ్రాయుము.

II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో సమధానాలిమ్ము.

1. సామాజిక నియంత్రణ - ఉద్దేశాలు
2. కట్టుబాట్లు
3. నైతిక ప్రమాణాలు

16.11 చదవవలసిన పుస్తకాలు

1. Beattie, John 1999 : Other Cultures, Aims, method, and Scope of Social Anthropology, Delhi : Pelika Press Ltd.,
2. Brown, Rad Cliffe 1952 : Structure and Function in Primitive Society, London : Cohen and West Ltd.,
3. Ember, Carol R et al: 2002 : Anthropology, Delhi : Pearson Education (Singapore) Pte Ltd.,
4. Hoebel, E.A 1949 : Man in the Primitive World, New York : Mc Graw Hill Book Company
   1954 : The Law of Primitive Man : A Study in Legal Dynamics, Cambridge, Massachusetts : Harvard University Press.
5. Kessing, Roger M and Kessing, Felix M., 1952 : Cultural Anthropology, New York : Rinehart & Company.
6. Lowie, R.H. 1966 : Social Organisation, London : Routledge & Kegan Paul Ltd.,
7. Malinowski, Bronislow 1944 : A Scientific Theory of Culture, Chapel Hill : University of North Carolina Press

BRAOU

8. Swartz Marc J and David K. Jordan 1976 : Anthropology : Perspectives on Humanity, New York : John Wiley & Sons Inc.

BOOKS IN TELUGU

1. Mudiraj, G.N.R. (ed.) 1995 : Saamajika Maanava Saastrumu : Parichayamu, Hyderabad : Telugu Academi

2. Suryanarayana, M., (ed) 1998 : Saamajika Maanava Sastram : Praadhamika Sutralu, Hyderabad : Telugu Akademi

3. Muniratnam Reddy, A (ed) 1991 : Saamajika Manava Saastramu, Hyderabad : A.P. Open University.

BRAOU

భాగం- 17 : మతము - ఇంద్రజాలము

విషయక్రమం

17.0 లక్ష్యాలు

17.1 పరిచయం

17.2 మతము

- 17.3.1 మతము నిర్వచనం
- 17.3.2 మతంలోని అంశాలు
- 17.3.3 మతం పుట్టు పూర్వోత్తరాలు
- 17.3.4 మతం యొక్క విలక్షణ గుణాలు
- 17.3.5 మతం విధులు
- 17.3.6 మత సంస్కార నిర్వాహకులు
- 17.3.7 మతం - ప్రపంచ దృక్పథం

17.4 ఇంద్రజాలం

- 17.4.1 ఇంద్రజాలం నిర్వచనం
- 17.4.2 ఇంద్రజాలం - విధులు
- 17.4.3 ఇంద్రజాలం - రకాలు
- 17.4.4 ఇంద్రజాలంలోని అంశాలు
- 17.4.5 ఇంద్రజాల సిద్ధాంతాలు
- 17.4.6 ఇంద్రజాలం - మతం - పోలికలు
- 17.4.7 ఇంద్రజాలం - విజ్ఞాన శాస్త్రం - పోలికలు
- 17.4.8 మతం - విజ్ఞానశాస్త్రం - పోలికలు
- 17.4.9 ఇంద్రజాలానికి మతానికి మధ్యగల భేదాలు
- 17.4.10 ఇంద్రజాలానికి విజ్ఞాన శాస్త్రానికి మధ్యగల భేదాలు

17.5 సారాంశం

17.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

17.7 చదవవలసిన పుస్తకాలు

17.0 లక్ష్యాలు

భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- మతం, ఇంద్రజాలం యొక్క వివిధ నిర్వచనాలను వివరించగలరు;
- మతం, ఇంద్రజాలంలోని వివిధ అంశాల్ని తెలుసుకోగలరు;
- సామజంలో మతం, ఇంద్రజాలం ల పాత్రను, విధుల్ని వివరించగలరు.

17.2 పరిచయం

మతం, ఇంద్రజాలం యొక్క వివిధ నిర్వచనాలను, రూపాలను, నిధులను గురించి ఈ భాగంలో తెలుసుకుందాం.

BRAOU

17.3 మతము

17.3.1 మతము - నిర్వచనం

మానవ శాస్త్రజ్ఞులు మతానికి అనేక నిర్వచనాలు ఇచ్చినప్పటికీ అవన్నీ ఆమోదయోగ్యమైనవిగా లేవంటే అతిశయోక్తి కాదు. మతానికి తొలి నిర్వచనాన్ని ఇచ్చిన వారు ఇ.బి. టైలర్ (1871) . అతని వివరణ ప్రకారం 'అలౌకిక శక్తుల పట్ల గల నమ్మకాలే మతం' అని చెప్పవచ్చు. ఎమిలి దుర్ఖెయిమ్ మతాన్ని ఇంకొక విధంగా నిర్వచించినాడు. సమాజాన్ని నైతిక సమూహంగా రూపకల్పన చేసే అలౌకిక విషయపరమైన నమ్మకాల, ఆచరణాల ఏకీకృత వ్యవస్థే 'మతం' అని అంటాడు. ఇటీవలి కాలంలో ఆంథోని. ఎఫ్ వాలెస్ (1965) మరొక విధంగా మతాన్ని నిర్వచించారు. "అలౌకిక వ్యక్తుల, బలాల, శక్తులకు సంబంధించిన నమ్మకాల, సంస్కారాల అన్వయమైన మానవ ప్రవర్తనే మతం.

ఈ ముగ్గురు ఇచ్చిన నిర్వచనాలలో దుర్ఖెయిమ్ ప్రతిపాదించిన నిర్వచనమే సర్వోత్కృష్టమైనదని భావించవలె. టైలర్ ఇచ్చిన నిర్వచనంలో రెండు ప్రధాన లోపాలు ఉన్నాయి. ఆచరణలను గురించి ప్రస్తావించకపోవడం, వైయుక్తిక, సామాహిక ప్రకార్యాలను వివరించకపోవడం. మతం అంటే నమ్మకాలు, ఆచరణలు రెండూ ఉండవలె. అవి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడవలె. వాలెస్ ఇచ్చిన నిర్వచనంలో కూడా లోపాలు ఉన్నాయి. సమాజ సమైక్యతకు మతం దోహదంలో కూడా లోపాలు ఉన్నాయి. సమాజ సమైక్యతకు మతం దోహదం చేస్తుందనే విషయాన్ని చెప్పకుండా మౌఖికంగా మిగిలిపోయింది. దుర్ఖెయిమ్ ఇచ్చిన నిర్వచనం పరిపూర్ణంగా ఉందని చెప్పవచ్చు.

మానవ శాస్త్రజ్ఞులు మతానికి సంబంధించిన అన్ని రకాల నిర్వచనాల్ని పరిశీలించి తేల్చిన విషయాలు ఏమిటంటే

ఎ) మతం అనేది నమ్మకాల, ఆచరణల ఏకీకృత వ్యవస్థ

బి) నమ్మకాలంటే భావనలు, భావాలు, ఉద్దేశ్యాలు, వైఖరులు మొదలైనవన్నీ. ఆచరణలంటే కార్యకలాపాల రూపంలో ఉంటాయని తెలుసుకోవలె. ఇవి ప్రార్థనలు చేయడం, నైవేధ్యాలు పెట్టడం, బలులు ఇవ్వడం, పురాణ పఠనం, శ్రవణం, మననం, కీర్తనం, పురాణగాధా ప్రదర్శనలు, పూజలు, పునస్కారాలు, శివమెత్తడం, పూనకం మొదలైనవన్నీ కార్యకలాపాల క్రింద వస్తాయి.

సి) మతము అలౌకిక విషయాలకు సంబంధించినది.

డి) జీవస్మరణ సమస్యల వివరణలను సమకూరుస్తుంది మతం

ఇ) నైతిక స్మృతిని అందజేస్తుంది

పైన పొందుపరిచిన విషాయలతో మానవ శాస్త్రజ్ఞులందరూ ఏకీభవించినా కొన్ని విషయాలలో వాళ్ళు విభేదించారు. అవి ఏవంటే

ఎ) లౌకికమైనది అంటే ఏమిటి? అలౌకికం అంటే ఏమిటి?

బి) ఏది పవిత్రం ? ఏది అపవిత్రం? సి) ఏది మతం? ఏది ఇంద్రజాలం?

డి) మతం ఎలా అంకురించింది?

ఒక సమాజంలోని లౌకిక విషయం వేరొక సమాజంలో అలౌకిక విషయంగా పరిగణించటం జరుగుచున్నది. ఒకరికి అపవిత్రతమైనటువంటి విషయం ఇంకొకరికి పవిత్రంగా ఉంటున్నది. మనం మతం అని చెప్పుకొనే విషయం పరులకు ఇంద్రజాలంగా ఉంటున్నది. అందువల్ల సమస్త మానవళిపరంగా ఏది లౌకికమో, ఏది అలౌకికమో, ఏది పవిత్రమో, ఏది అపవిత్రమో, ఏది మతమో, ఏది ఇంద్రజాలమో నిర్ధారణ చేసి చెప్పటం కష్టతరం. ఈ సమస్య పల్లనే మతానికి సంబంధించి విశ్వజనీనమైన నిర్వచనాన్ని మానవ శాస్త్రజ్ఞులు సమకూర్చలేక పోయారని గ్రహించవలె.

BRAOU

17.3.2 మతంలోని అంశాలు

1. విశ్వాసాలు (Beliefs) 2. సంస్కారాలు (Rituals)
3. పునరాగాధలు (Myths)

1. **విశ్వాసాలు (Beliefs)**: మత విశ్వాసాలు అనేక రకాలుగా ఉంటాయి. సర్వాత్మవాద విశ్వాసాలూ, జీవాత్మవాద విశ్వాసాలూ, ప్రకృతి ఆరాధన విశ్వాసాలూ, ఆధ్యాత్మిక విశ్వాసాలూ, టోటెమిక్ విశ్వాసాలూ అని అనేక రూపాలలో మత విశ్వాసాలుంటాయి.

1. **సర్వాత్మ విశ్వాసం (Animistic Belief)**: ఈ విశ్వాసం ప్రకారం జీవులకే కాక అజీవులకు కూడా ప్రాణం, ఆత్మ, వ్యక్తిత్వం అనేవి ఉంటాయి. ఈ ప్రకృతి అతీత శక్తులు ఆత్మలూ, దయ్యాలూ, దేవుళ్ళూ, అయి ఉంటాయి. ఈ అంశాలన్నీ మానవుల వలెనే ప్రవర్తిస్తాయని ప్రజలు నమ్ముతారు. వీటని జ్ఞానం, కొర్కెలు, మానవులకుండే భావోద్రేకాలూ కూడా ఉంటాయని ప్రజలు నమ్ముతారు. ఈ భూతాలు (spirits) లేక ఆత్మలు చెట్లలోనూ, రాళ్ళలోనూ, జంతువులలోనూ ఆవరించి ఉంటాయని ప్రజలు నమ్ముతారు. మానవులలో ఉండే ఆత్మ నిద్ర సమయంలో తాత్కాలికంగానూ, మరణించినపుడు శాశ్వతంగానూ శరీరాన్ని విడిచి వెళ్ళిపోతాయని కూడా ప్రజలు నమ్ముతూ ఉంటారు. చనిపోయిన వారి ఆత్మలు దయ్యాలుగా (Ghosts) మారతాయని కూడా భావించడం జరుగుతుంది.

2. జీవాత్మవాదం ప్రకారం అతీతమైన ఒక మానవాతీత శక్తి ఉంటుందనే ఉద్దేశం కూడా ఆయా సమాజాలలో ఉంటుంది. ఇటువంటి శక్తిని మలనీషియన్లూ, పాలినేషియన్లూ మానా (Mana) అని పిలుస్తారు. ఈ శక్తి ప్రపంచమంతా నిండి ఉంటుందనీ, అంతేగాకుండా ఈ శక్తి మనుషులలోనూ, స్థలాలలోనూ, జంతువులలోనూ, అనేక జీవ పదార్థాలలోనూ కూడా ఉంటుందని భావిస్తారు. మలనీషియన్లు మాన అనేది మనుషులలో ఏదో రకంగా వచ్చి చేరుతుందని భావిస్తారు. పాలీషియన్ల ఉద్దేశం ప్రకారం మాన అనేది తల్లిదండ్రుల నుండి సంక్రమిస్తుంది. మలనీషియన్ల ఉద్దేశంలో మనిషి సాధించే విజయంలో మాన అనేది కీలక పాత్రను నిర్వహిస్తుంది. పాలనీషియన్ల ఉద్దేశంలో మాన అనేది ఇటు మనిషి విజయానికి తోడ్పడమేగాక, మనిషికి హానిని కూడా కలిగిస్తుంది.

3. ప్రకృతి ఆరాధన విశ్వాసం ప్రకారం ప్రకృతిలోని సూర్యుడూ, ఉరుములూ - మెరుపులూ, చెట్లు, రాళ్ళు, పర్వతాలూ, నదులూ మొదలైన అంశాలలో అనేక అంతర్గత శక్తులు ఉంటాయని అందువల్ల వీటిని ప్రేమించడం, గౌరవించడం, ఆరాధించడం అనే వాటిని తప్పక ప్రజలు ఆచరంచాలనే విశ్వాసాలు కూడా ఉంటాయి.

4. టోటెమ్ వాదాన్ని నమ్మేవారు ఒక మొక్క కానీ లేక ఒక జంతువు కానీ ఒక సమూహం యొక్క పితృదేవతకు కానీ లేక ఆ సమూహానికి చాలా దగ్గర సంబంధం గల అంశంగా కానీ భావించడం జరుగుతుంది. అందువల్ల అటోటెమ్‌ను తప్పనిసరిగా ప్రేమించడం, గౌరవించడం, ఆరాధించడం అనే వాటిని ఆచరించవలసి ఉంటుంది.

5. పై విశ్వాసాలన్నీ మానవాతీత అంశాలకూ, మానవాతీత శక్తులకూ సంబంధించి ఉంటాయి. అయితే అధ్యాత్మిక విశ్వాసాలు (theostic Beliefs) అనేవి దేవుళ్ళకు సంబంధించి ఉంటాయి. ఆధ్యాత్మిక విశ్వాసాలను రెండు వర్గాలుగా వర్గీకరించవచ్చు. అవి ఏమిటంటే 1) ఏక దేవతారాధన 2) బహుదేవతారాధన

బహుదేవతారాధనలో అనేకమంది దేవుళ్ళను విశ్వసించడం జరుగుతుంది. అంటే బహుదేవతారాధన ఉన్న సమాజాలలోని ప్రజలు ఒకటికన్నా ఎక్కువమంది దేవుళ్ళున్నారని విశ్వసిస్తారు. ఇటువంటి సమాజాలలో అనేకమంది దేవుళ్ళపైనా, పితృదేవతలపైనా, మానవేతర శక్తులపైనా ప్రజలకు నమ్మకం ఉంటుంది. మరికొన్ని సమాజాలలో ఒకే దేవుని నమ్మడం జరుగుతుంది. ఆ దేవుడే సర్వసృష్టికీ కారకుడనీ, అతడే ఈ విశ్వం యావత్తునూ నడుపుతూ ఉంటాడని భావిస్తారు. ఇలా ఒకే దేవుని విశ్వసించే పద్ధతిని 'ఏక దేవతారాధన' (Monotheism) అని పిలుస్తారు.

సంస్కారాలు (Rituals)

విశ్వాసాలకు, సంస్కారాలకు చాలా దగ్గర సంబంధం ఉంటుంది. మతపరమైన సంకేతాలను వ్యక్తం చేసే

BRAOU

చర్యలనే సంస్కారాలని చెప్పవచ్చు. మతపరమైన సంకేతాలు (symbols) శబ్దపరంగానూ, శబ్దేతర పరంగానూ ఉంటాయి. దేవుళ్ళ యొక్క, శక్తుల యొక్క పేర్లు, కొన్ని పదాలూ, దేవుని స్తుతించే పాటలూ మొదలగు శబ్దపరమైన (verbal) సంకేతాలలో కొన్ని దివ్యశక్తులుంటాయని ప్రజలు భావిస్తూ వుంటారు. మత సంకేతాలు శబ్దేతరంగా లేక భౌతిక వస్తు రూపంలో కూడా ఉంటాయి. వేషాలూ, విగ్రహాలూ, చిత్రలేఖనలు, ఆభరణాలూ, శరీర అలంకరణలూ, లేక ప్రకృతి పరమైన వస్తువులూ మొదలగు వాటిని ఈ శబ్దేతర లేక అశబ్ద (Non-verbal) మత సంకేతాలు అని పిలుస్తారు.

1. మత సంస్కారాలు అనేక రకాలుగా ఉంటాయి. ఒక వ్యక్తి ఒక అంతస్థుకు మారే సమయంలో నిర్వహించే సంస్కారాలూ, వ్యక్తులు తమ లాభం కోసం చేసే సంస్కారాలు, స్వస్థత చేకూర్చడం కోసం మరియు భవిష్యత్తునూ, భవిష్యత్తులో పొందగల అదృష్టాన్ని తెలియచేసే మంత్రగాళ్ళు చేసే సంస్కారాలూ మొదలైన వాటిని మతపరమైన సంస్కారాలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

2. మానవాతీతమూ, అలౌకికమూ అయిన అనేక శక్తుల్ని వశపరుచుకోవడానికి లేక అదుపులో పెట్టడానికి అనేక ఆచారాల్ని పాటిస్తూ ఉండడం జరుగుతుంది. ఇలా ఆచరించే ఈ పద్ధతులు ఆయా సమాజాలలోని ప్రజల యొక్క అలవాట్లనే చెప్పాలి. ప్రార్థనలూ, బయట ఆయా వస్తువుల్ని లోబర్చుకునే ప్రయత్నాలూ, పురాణ గాధల్ని చెప్పడం, వ్యక్తి శారీరక పరమైన స్థితిగతులలో మార్పును తీసుకుపచ్చి అతనికి పూనకం వంటి శారీరక పరవశాల్ని తీసుకురావడం సంగీతం, నాటకం, నాట్యం మొదలైన వాటిని అనుసరించడం ద్వారా మానవాతీత అలౌకిక శక్తుల్ని ప్రసన్నం చేసుకోవడం లేక వాటిని అదుపు చేయడం జరుగుతూ వుంటుందని మతాన్ని నమ్మేవారు భావిస్తూ ఉంటారు.

3. మతపరమైన విధుల్ని నిర్వహించడానికి ప్రత్యేకమైన వ్యక్తులు వుంటారు. వీరిని మత సంస్కార నిర్వాహకులు అని పిలుస్తారు. ఈ సంస్కార కర్తలు దేవుళ్ళకూ లేక అలౌకిక శక్తులకు, మానవులకూ నడుమ మధ్యవర్తులుగా పనిచేస్తారు. ఈ మత సంస్కారాల్ని కొన్ని సమాజాలలో సాధారణమైన వ్యక్తులే నిర్వహిస్తూ ఉంటారు. అయితే మరికొన్ని సమాజాలలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వ్యక్తులు అయి ఉంటారు. మరికొన్ని సమాజలలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వ్యక్తులు, స్థానికులూ, వ్యక్తులకూ, స్థానిక సమూహాలకూ, రాజకీయ సముదాయాలకూ నడుమ మధ్యవర్తులుగా పనిచేస్తూ వుంటారు. ఈ ప్రత్యేక నిపుణులు మనుష్యులకూ, మానవతీత శక్తులకూ సంబంధించిన కార్యకలాపాల్ని నిర్వహిస్తూ వుంటారు.

BRAOU

మతపరమైన కార్యక్రమాన్ని నిర్వహించే వారిని రెండు రకాలుగా చెప్పవచ్చు. 1. అటవిక మాంత్రికుడు (shaman) 2. పురోహితుడు (priest). ఇద్దరూ వారి వారి వృత్తులలో నైపుణ్యాన్ని కలిగి ఉంటారు. ఇందులో అటవిక మాంత్రికుడు పరిమిత కాలంలో ఈ వృత్తిని అవలంభించగా, పురోహితుడు పూర్తికాలం అదే వృత్తిలో కొనసాగుతూ ఉంటాడు.

a) ఆటవిక మాంత్రికుడు వ్యక్తులకూ, మానవాతీత శక్తులకూ, నడుమ మధ్యవర్తిగా పనిచేయడానికి కొంత సమయాన్ని కేటాయిస్తూ వుంటాడు. ఇతడు తరచు తన కార్యకలాపాల్ని ఒంటరిగానే చేస్తూ వుంటాడు. ఎందువల్లనంటే ఇతడు తన శక్తియుక్తుల్ని ఒక వ్యక్తిగానే ఉపయోగిస్తాడు. కానీ, ఒక సమూహానికి ప్రతినిధిగా మాత్రం కాదు. ఇటువంటి వారిని నాటువైద్యుడు, భూతవైద్యుడూ అని కూడా పిలుస్తారు. ఆటవిక మాంత్రికుడు మానవతీత శక్తుల నుండి ప్రతిపక్షంగా కొన్ని శక్తుల్ని సంపాయించుకుంటాడు. ఇతడు ధ్యానంలో ఉండగా ఇతనికి కొన్ని శక్తులు వశమవుతూ ఉంటాయి. ఆటవిక మంత్రగాళ్ళలో ఆడ, మగ, ఇద్దరూ ఉంటారు. దైవ ప్రేరణ ద్వారా కారణాల్ని కనిపెట్టి, ఇంద్రజాలం ద్వారా వీళ్ళు చికిత్స చేస్తూ ఉంటాడు. ఒక మనిషికి అనారోగ్యం ఏర్పడ్డానికి అతనికి ఏదో ఒక దుష్టశక్తి ఆవహించిందని భావించి ఆశక్తిని మనిషి శరీరం నుండి బయటకు పంపే పద్ధతిని అనుసరించడం ద్వారా వీళ్ళు చికిత్స చేస్తూ వుంటారు. మనిషికి రోగాలు రావడానికి కారణం ప్రకృతి సిద్ధమైనదో, లేక మానవాతీత శక్తుల పట్ల ఏర్పడుతుందో ప్రజలకు తెలియక పోవడం వల్ల ఈ ఆటవిక మాంత్రికులు అన్ని రకాలైన రోగాలకూ నాటు వైద్యం చేస్తూ ఉంటారు.

వాతావరణాన్ని అదుపులో పెట్టడం వేటాడే జంతువులు ఎక్కడ లభ్యమవుతాయో తెల్పడం మొదలైన వాటిలో కూడా అటవిక మంత్రగాళ్ళు నైపుణ్యం కలిగి ఉంటారు.


b) పురోహితుడు సమాజంలో సంస్కారాల్ని నిర్వహిస్తూ ఉంటాడు. ఇతడు ఒక సమూహం యొక్క ఆమోదం పొంది, ఆ సమూహానికి ప్రతినిధిగా ఉంటాడు. ఇతనికి సమాజం యొక్క అండదండలు పూర్తిగా ఉంటాయి. ఇతడు ఒక మత వ్యవస్థకు చెంది ఉంటాడు. పురోహితుని వృత్తిని చేపట్టడానికి పూర్వం కొన్ని సంవత్సరాలపాటు ప్రత్యేకమైన శిక్షణను ఇతడు పొందివుంటాడు. సాంస్కృతికంగా వికాసం చెందిన పెద్ద సమాజాలన్నింటిలోనూ పురోహితులుంటారు. ఇటువంటి సమాజాలలో మతారాధన పద్ధతి క్రమబద్ధంగా ఉండడం, అనేక దైవిక సిద్ధాంతాలు రూపొంది ఉండడం, ప్రామాణికమైన సంస్కారాలు ఉండడం జరుగుతుంది. పెద్దగా సాంస్కృతిక వికాసం చెందని చిన్న చిన్న సమాజాలలో అటవిక మాంత్రికులు, తెగ నాయకుడూ, కుటుంబ పెద్ద మొదలైన వారే పురోహితుడు నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహించడం సాధారణంగా జరుగుతుంది. సాంస్కృతికంగా వికాసం చెందిన పెద్ద సమాజాలలో పురోహితుడు దైవ సంబంధమైన విషయాలకు భాష్యం చెప్పే వ్యక్తి (Interpreter) గా కూడా వుంటాడు. దేవుళ్ళు సంతృప్తి చెందితే దైనందిన కార్యకలాపాలలో మానవులకు వారు సహాయాన్ని అందిస్తూంటారు, అందువల్ల పురోహితులు మానవాతీత దివ్యశక్తుల్ని ప్రార్థనలూ, బలులూ, మొదలగు వాటి ద్వారా సంతృప్తి పరిచి వాటి కృపకు మానవుల్ని పాత్రులుగా చేయడం జరుగుతుంది.

పురాణగాధలు (Myths)

మతంతో పురాణ గాధలు ఎంతో ప్రాచుర్యం సంతరించుకుంటాయి. మత సంస్కారం పాటించడానికి పురాణగాధ సహకరిస్తుంది. ఆ సంస్కారాన్ని సమర్థిస్తుంది. పురాణ గాధ గతానికి సంబంధించినదైనా, అది ఎప్పుడూ వాడుకలో ఉంటుంది. అంతేకాకుండా ఒక ఇంద్రజాల సంస్కారము ఉందంటే దాన్ని సమర్థించడానికి కూడా పురాణగాథ దోహదం చేస్తుంది. ప్రతి సంస్కృతిలోను పురాణగాధలు మతం పాటించడానికి తప్పనిసరి అని చెప్పవచ్చు. ఫ్రాంజ్ బోయాస్ (Framz Boas) సంస్కార ఆచరణకు పురాణ గాథ ఉత్తేజపరుస్తుంది. ఎప్పుడైతే మత సంస్కారం అమలులో ఉందో, దాన్ని ధృవీకరించడానికి పురాణగాధ ఉత్పన్నమవుతుంది". అని తెలిపాడు. వీటి రెంటి మధ్య నిగూఢ అవినాభావ సంబంధం ఉంటుంది. అవి ఒక్కొక్క సమాజంలో ఒక్కొక్క విధంగా నిర్మింపబడుతుంది. రాడ్‌క్లిఫ్ బ్రౌక్ (Radcliffe Brown) పురాణగాధ శబ్ద ప్రతీక వ్యవస్థ (System of word symbols) మత సంస్కారం ఒక అంశం మరియు ప్రతీకల అమలు అని, రెండూ ప్రతీకాత్మక ప్రక్రియలు (Symbolic process) అని, ఇవి రెండూ సంస్కృతి ద్వారా ఉద్భవించినవే. రెండూ కూడా సామాజిక వారసత్వాలే (Social heritage) అని తెలిపాడు. పురాణ గాధలో భాష ఉంటుంది. భాషా శాస్త్రవేత్త పురాణగాధలోని భాషతీరును విశ్లేషిస్తాడు.

జానపద శాస్త్రవేత్త దాని ఇతి వృత్తాన్ని, ఉద్దేశ్యాన్ని, పాత్ర విశ్లేషిస్తాడు. మలినోస్కీ (Malinowski) పురాణగాధకు సంస్కృతిలో ఒక ప్రకార్యం (Function) ఉంటుందని, ఇది సంస్కారంపై నమ్మకాన్ని పెంపొందింప చేస్తుంది" అని తెలిపాడు. బ్రింటన్ (Brinton) ప్రతి సంస్కారం (Ritual) ఒక పురాణగాధపై ఆధారపడి వుంటుందని తెలిపాడు. పురాణగాధ సంస్కారం ఎలా చెయ్యాలో, ఎందుకు చెయ్యాలో, అలా చేసినందువల్ల ఏమి ఫలితం పొందవచ్చో వివరిస్తుందని మనం గ్రహించవచ్చు. క్లుప్తంగా చెప్పాలంటే పురాణగాధ ద్వారా నమ్మకం ఏర్పడి తద్వారా సంస్కారం ఆచరించడానికి దోహదపడుతుంది. ఇది ప్రతీ మతంలోను కానవస్తుంది. ఈ మూడింటి సంబంధం క్రింది విధంగా తెలపవచ్చు.

BRAOU



17.3.4 మతం యొక్క విలక్షణ గుణాలు

1. **ఒక బృంద విషయంగా మతం**

   మతం ఒక బృంద విషయమనే ఉద్ఘాటక అది చెప్పేదాన్ని బట్టి ముఖ్యమైనదే, చెప్పని దాన్ని బట్టి ముఖ్యమైనదీ, అది వదిలి పెట్టిన దాన్ని బట్టి ముఖ్యమైనదీ, అది వదలి పెట్టినది వైయుక్తిక అంశాన్ని. కనుక నిశ్చయంగా మతం అనేక విధాలుగా వైయుక్తిక విషయం. మతంలో వ్యక్తిగత అనుభూతులూ, ఆలోచనలూ యిమిడి వున్నాయి. లేదా మతం కేవలం వ్యక్తిగత విశ్వాసాలకు సంబంధించిన విషయమైనంత మేరకు లేదా తమకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛా వ్యక్తులకు వున్నంత వరకు.

2. పవిత్ర, అభౌతిక విషయాల పట్ల దాన్ని ఆసక్తి, మతేతరమైన సాంఘిక సంస్థలన్నీ లౌకిక రంగంలో పనిచేస్తాయి. నిత్యజీవితపు రంగంలో, ఉదాహరణకు క్రయ విక్రయాలు, వివాహాలు, విడాకులు, జననాలు, శాసనాలు, విద్య ఇవన్నీ లౌకిక రంగానికి సంబంధించినవి. మతం పవిత్రమైనది. మతానికి సర్వతాగల ఒక ధోరణి ఏమిటంటే, నిర్దిష్ట వస్తువుల పట్లా, జీవుల పట్లా, సన్నివేశాల పట్లా ఆశ్చరమూ, భక్తి, గౌరవమూ వ్యక్తం చేయడం, అలాంటి వాటిని మామూలు లౌకికమైన వాటి నుండి వేరు చేయడమూ.

3. మతంలో కొన్ని విశ్వాసాల సముదాయం ఉంటుంది. ఈ లక్షణం పవిత్రత, అలౌకికతత్వాల యొక్క విస్తరణే, ఎందుకంటే ఈ ఘడునలను, అనుభవాలను సమర్థించే ప్రయత్నంలో మత బృందాలు వివరణలను అభివృద్ధి చేస్తాయి. తార్కిక సమర్థనలను కల్పిస్తాయి. వాస్తవాలను అవిష్కరిస్తాయి. కాలక్రమాన ఇవి విశ్వాసాల సముదాయంగా వ్యవస్థీకరించబడతాయి.

   ప్రతి పెద్ద మతానికీ ఒక పవిత్ర గ్రంథం ఉంది. బృందం యొక్క విశ్వాసాలను అది వెల్లడిస్తుంది. లేదా విశ్వాసాలను నిర్ణయించడానికి ప్రాతిపదికను సమకూరుస్తుంది. అంతేకాక అలాంటి 'అధికారక' లేదా మౌళిక రచనలలోని విశ్వాసాలకుతోడు ప్రతి మతానికి మరికొన్ని విశ్వాసాలు కూడా ఉంటాయి.

   వ్యక్తికి సంబంధించినంత వరకు బృందం విశ్వాసాలు ఖచ్చితంగా బృందం చేత ప్రతిష్ఠించబడి లేదా అంగీకరించబడిన నియమాల క్రిందకు వస్తాయి. ఈ విశ్వాసాలు, నియమాలు పవిత్రమైన వాటికి అలౌకికమైన వాటికి సంబంధించినవి.

4. మతంలో కొన్ని ఆచారాల సముదాయం ఉంటుంది. వీటి ప్రకారం మతకర్మలనూ, మత విశ్వాసాల నుండి ఉత్పన్నమయ్యే అనేక ఇతర కార్యకలాపాలను నిర్వహించడం, మత కర్మలు, విశ్వాసాలు, బాహ్య సంకేతాత్మక వ్యక్తీకరణలు, పితృదేవతలకు ఆహారం అర్పించడంలాగ. ఏ నిర్దిష్ట చర్యలోనైనా స్వతహాగా మతపరమైనదేదీ లేదని గ్రహించడం ముఖ్యం. చర్య లేదా ఆచారం మతపరమైనదని బృందం నిర్వచించినపుడు మాత్రమే అది అలా అవుతుంది.

5. మతంలో నైతిక నియమాలు ఇమిడి ఉన్నాయి, తన అనుయాయులు సర్వత్రా సర్వదా నియమిత పద్ధతులలో ప్రవర్తించేట్లు చేయడానికి మతం వాళ్ళ మీద ఉద్దేశ్యపూర్వకంగా ప్రభావం నెరపుతుంది. తన నైతిక వ్యవస్థకు ఉన్నత ఆధారం లేదా జన్మస్థానం వుందని చెప్పుకునేది మతం ఒక్కటే.

6. మతం కేవలం హృదయానుభూతులకు సంబంధించిన విషయం, మతసారం, మేధపై లేదనీ, నీతి శాస్త్రాలలో

BRAOU

ప్రతిబింబించేటట్టి ప్రవర్తన రంగంలోను లేదనీ, అది అనుభూతుల రంగంలో వుందని అనేక మంది మేధావులు వాదిస్తారు.

17.3.5 మతం - విధులు

సామాజిక సంఘటనకు మతం ఒక సాధనం : సామాజిక నియంత్రణకు, సామాజిక సంఘటితనానికి మతం ఒక సాధనమనే వాదాన్ని ఎమిలి దుర్ఖెయిమ్ ప్రారంభించారు. మతానికి ఉత్సవాది ఆచార కాండలకు సంబంధించిన నాలుగు ప్రధాన సామాజిక విధులను ఆయన గుర్తించారు. అవి.

1. క్రమ శిక్షణకు, సన్నామాలకు తోడ్పడే విధుల్ని నిర్వర్తించేదిగా మతం సహాయపడుతుంద.ఇ

2. ఉత్సవాది ఆచార కాండలు ఒక సంఘటనాత్మక విధిని నిర్వహిస్తాయి. అంటే అది ప్రజల్ని ఒక దగ్గరికి చేర్చడం, వారి మధ్య సామాజన్యమైన అనుబంధాలను దృఢం చేయడం, సామాజిక ఏకీకరణను ఉత్తేజ పరచడం చేస్తాయి. కొన్ని పనులను కలిసి పదే పదే చేయటం వల్ల ఆ సమూహంలోని సభ్యుల మధ్య అనుబంధాలు బయట పడతాయి.

3. పున:చైతన్య కారకంగాను మతం సహాయపడుతుంది. అంటే అది సమూహ సభ్యుల గతానికి కలిపి ఉంచుతుంది. ఈ రకమైన స్పృహ ప్రజలను ఉత్తేజితులుగా, ఉత్ప్రేరితులుగా చేసి ముందుకు సాగేట్లు చేస్తుంది.

4. మతం ఉల్లాసవంతమైన విధులను కూడా నిర్వర్తిస్తుంది. సుసంగతమైన సామాజిక వ్యక్తి జీవితానికి సంబంధించిన ఉల్లాస భావనలు వ్యవస్థాపనకు మతం తోడ్పడుతుంది. సమూహం ఏవైనా కష్టాల్ని వైఫల్యాన్ని సంపదకి సంబంధించి నష్టాల్ని, స్థిరత్వానికి సంబంధించి ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు ఈ విధమైన విధి నిర్వహణలో మతం సహాయపడుతుంది. అమెరికాకు చెందిన టాల్కట్ పార్సన్ అనే సామాజిక శాస్త్రవేత్త దుర్ఖెయిమ్ వాదాన్ని ఖండిస్తూ సమకాలీన ప్రపంచం రాను రానూ సంఘటిత పరచడం తగ్గుతూ వైయుక్తికపరమైన తయారవుతుండడమే అందుకు కారణంగా చెప్పారు. సంప్రదాయ సమాజాల్లో లాగానే సమకాలీన సమాజంలోను మతం సామాజిక నియంత్రణకు ఉపయోగపడుతున్నట్లు పార్సన్ భావించారు. సామాజిక నియంత్రణ అన్నది సమకాలీన సమాజంలో సామాజిక సంఘటన ద్వారా కాకుండా వ్యక్తిద్వారా, వ్యక్తికున్న నైతిక బాధ్యత ద్వారానే జరుగుతుంది.

2. **సంఘర్షణ దృక్పథంలో మతం :** మతం అన్నది సంఘటనకే కాకుండా సంఘర్షణకు కూడా మూలం. యూరప్‌లో క్రైస్తవ మత చరిత్ర, ఆసియాలో ఇతర మతాల చరిత్ర దానికి ప్రమాణాలు. మత యుద్ధాలు క్రూరమైనవి. రక్తపాతయుతమైనవి. ఎందుకంటే మతం పట్ల నిబద్ధత సంఘర్షణలకు దారితీస్తుంది. సమాజంలో మత విభేదాలు ఉద్రిక్తతలను, సంఘర్షణలను సృష్టిస్తాయి. అది సమాజ మొత్తానికి సంఘటనకు కాకుండా, ముక్కల కింద విడిపోవడానికి తోడ్పడుతాయి. భారతదేశంలో కొన్ని మతపరమైన దొమ్మీలు, వివిధ మత సమూహాలు సంఘర్షణలను సృష్టించటానికి ఎట్లా తోడ్పడతాయో చెప్పటానికి మంచి ఉదాహరణలు.

3. **ఆత్మీయ అనుభవాల అర్థం :** మతం ఆత్మీయమైన అనుభవాలకు వివిధ సందర్భాలలో అర్థాన్ని కల్పిస్తుంది. మతం జీవితానికి క్లిష్ట పరిస్థితులలో అర్థాన్ని కల్పిస్తుందని, ధనాంశాత్మక ప్రయోజనాన్ని కల్పిస్తుందని పార్సన్ అభిప్రాయపడ్డారు. దుర్ఖెయిమ్ అభిప్రాయంలో మతం అన్నది మరణ, వియోగాల సందర్భాలలో ఓదార్పును కలుగజేసే సాధనం. మానవ మరణానికి సాంస్కృతిక పరమైన అర్థాన్ని యిచ్చే విధానం.

మతం మానవులు క్లిష్టపరమైన పరిస్థితుల్లో, మరణ వియోగాల్లో, వైఫల్యాల్లో అనిశ్చిత విషయాల్లో ఉన్నప్పుడు అందులో నుండి తేరుకునేందుకు సహాయపడుతుంది. మతం మానవ సమస్యలను అసంత తత్వవ సంబంధ ఆలోచనా దృక్పథంలో ఉంచి సాపేక్షీకరించడానికి ప్రయత్నం చేస్తుంది. సంఘటనలను దేవుని

BRAOU

నిర్వహించే కార్యకలాపాలలో ప్రజలు పాల్గొంటారు. కనుక సాంఘిక సమైక్యత కూడా సాధ్యమవుతుంది.

దక్షిణ అమెరికాలోని సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే సముదాయాల్లో ఆటవిక మాంత్రికుడు ప్రతీ ఏడాది సముద్ర అడుగు భాగానికి ఆధ్యాత్మిక పర్యటన చేస్తాడు. సముద్ర సంపద మరింత పుష్కంగా లభించేందుకు సముద్ర దేవతను పూజించేందుకు ఈ పర్యటన చేస్తాడు. వృత్తిపరమైన ప్రత్యేకీకరణ లేని చిన్న సమాజాల్లో ఈ ఆటవిక మాంత్రికుడు ఉంటాడు. ధ్యానంలో ఉండి కొన్ని ప్రత్యేకమైన శక్తులను వశపరచుకొంటాడు.

పురోహితుడు ప్రజలకు ఏది చేయాలో చెబితే ఆటవిక మాంత్రికుడు అతీంత్రీయ శక్తులకు ఏమేం చేయాలో చెబుతాడు. వీరు తమ కార్యకలాపాలను రహస్యంగా ఉంచుతారు. పురోహితులు బహిరంగంగా చేస్తారు. మంత్రగాళ్ళు ప్రతిఫలంగా ఫీజులు వసూలు చేస్తారు. పురోహితులు బిచ్చం లేదా కానుకలను స్వీకరిస్తారు. ఆటవిక మాంత్రికులంటే ప్రజలు సాధారణంగా భయపడతారు. ఎందుకంటే అతను తన శక్తులను దుష్ట పనులకు కూడా ఉపయోగించే అవకాశం కూడా ఉంది. అయితే దుష్టశక్తుల బారి నుంచి సమాజాన్ని రక్షించడంలో కూడా మంత్రగాడు సహకరిస్తాడు.

పురోహితుడు : ఇతడు పూర్తి కాలం పనిచేసే వ్యక్తి. సమూహం ఆమోదం పొంది, వారి అండదండలతో ఆ సమూహపు ప్రతినిధిగా పనిచేస్తాడు. పురోహితుని వృత్తిని చేపట్టడానికి ముందు కొన్ని సంవత్సరాల పాటు ప్రత్యేకమైన శిక్షణను ఇతను పొంది ఉంటారు. సాంస్కృతికంగా వికాసం చెందిన పెద్ద సమాజాలన్నింటిలోనూ పురోహితులు ఉంటారు. ఇటువంటి సమాజాలలో మతారాధన పద్ధతి క్రమబద్ధంగా ఉండడం, అనేక దైవిక సిద్ధాంతాలు రూపొందివుండడం, ప్రామాణికమైన సంస్కారాలు పుండడం జరుగుతుంది. పెద్దగా సాంస్కృతికంగా వికాసం చెందని చిన్న చిన్నసమాజాలలో ఆటవిక మాంత్రికులూ, తెగ నాయకుడూ, కుటుంబ పెద్ద మొదలైన వారే పురోహితుడు నిర్వహించే కార్యక్రమాల్ని నిర్వహించడం సాధారణంగా జరుగుతుంది.

పురోహితుడు దైవ సంబంధ విషయాలకు భాష్యం చెప్పే వ్యక్తిగా వ్యవహరిస్తాడు. పురోహితులు మానావాతీత దివ్య శక్తుల్ని ప్రార్థనలూ, బలులూ మొదలగు వాటి ద్వారా సంతృప్తి పరిచి వాటి కృపకు మానవుల్ని పాత్రులుగా చేయడం జరుగుతుంది. పురోహితుడు పూర్తికాలం పనిచేసే వ్యక్తి. వారసత్వంగానో రాజకీయ నియామకం ద్వారానో ఈ పదవిని పొందుతాడు. ఇతనికి ఒక ప్రత్యేక వేషధారణ ఉంటుంది. ప్రజలకు కష్టం కలిగినపుడు ఆటవిక మాంత్రికుణ్ణి ఆశ్రయిస్తారు. పురోహితుణ్ణి అలా కాదు. ఆటవిక మాంత్రికుడు ప్రజల దుఃఖాలను ఉపశమించినపుడే గౌరవాన్ని పొందుతాడు. భక్తబృందాన్ని సంపాదించుకుంటాడు. పురోహితుడికి ఈ యిబ్బంది ఉండదు. పురోహితుడు కేవలం మత సంస్కారాలను అందరికోసం నిర్వర్తించడమే బాధ్యతగా కలిగి ఉంటాడు. ప్రజల బాధలను తీర్చలేకపోయినా అతని గౌరవానికి భంగం వాటిల్లదు. కొన్ని కొన్ని సమాజాలలో ఒకరి కన్నా ఎక్కువ మత సంస్కారాలను నిర్వర్తించే వ్యక్తులుండపచ్చు. మాంత్రికులు ఒకవైపు పురోహితులు మరోవైపు పనిచేస్తుంటారు. సామాజిక జీవనంలో వస్తున్న సంక్లిష్ట సమస్యల పరిష్కారానికి అనుగుణంగా ఈ విధమైన మత ప్రతినిధుల సంఖ్య పెరుగుతూ ఉంటుంది. అంతేకాదు ఆర్థికాంశం కూడా దీనిని ప్రభావితం చేస్తుంది. సంచార జీవితం గడిపే ఆహార సంగ్రాహక సమాజాలు కేవలం ఆటవిక మాంత్రికుణ్ణి మాత్రమే కలిగి ఉంటాయి. వ్యవసాయ దారులు, పశుపోషకులతో ఆటవిక మాంత్రికుడు పురోహితుడూ ఇద్దరూ ఉన్నారు.

3. **ఇంద్రజాలికుడు లేదా మాంత్రికురాలు** : ఆటవిక మాంత్రికుడికి సమాజంలో ఉన్నత హోదా ఉంటుంది. కాని ఇంద్రజాలికునికి సమాజంలో తక్కువ హోదా వుంటుంది. స్త్రీలు, పురుషులు ఇద్దరూ ఈ వృత్తిలో ఉండవచ్చు. వీరు ప్రత్యేకమైన వస్తువులను, మంత్రాలను వినియోగిస్తారు. చెడ్డ పనులు చేసినందుకు వీరిని చంపడం లాంటి దృష్టాంతాలు కూడా కొన్ని సమాజాల్లో ఉంటాయి.

4. **అసాధారణ శక్తులు కలిగిన వ్యక్తి (Medium)** : కేవలం పురుషులు మాత్రమే ఇలా వ్యవహరిస్తారు. 'టాన్స్'లోకి వెళ్ళిపోయి పూనకం మాదిరి వీరు ప్రవర్తిస్తారు. ఈ సమయంలోనే వీరు దైవశక్తుల్ని, అతీంద్రీయ శక్తులని కలిగి ఉంటారు.

BRAOU

17.3.7 మతము - ప్రపంచ దృక్పథం

ఒక సమాజంలోని సభ్యులు తమ పరిసర వాతావరణాన్ని ఎలా దర్శించి అర్థం చేసుకుంటున్నారో, ఆ తీరును సమాజపు 'ప్రపంచ దృక్పథం' అని చెప్పవచ్చు. రాబర్ట్ రెడ్ ఫీల్డ్ ప్రకారం 'నేనెక్కడున్నాను, వేటి మధ్య నేను సంచరిస్తున్నాను. ఆయా వస్తువులకు నాకు గల సంబంధమేమిటి' అనే ప్రశ్నలకు ఒక వ్యక్తి ఇచ్చే సమాధానాల మొత్తం ఆ వ్యక్తి ప్రపంచ దృక్పథం అవుతుంది. తమ చుట్టూ ఉన్న ప్రకృతి పట్ల ప్రజలకున్న ప్రాథమిక భావనలను 'ప్రపంచ దృక్పథం' ప్రతిఫలిస్తుంది. వారి తత్త్వశాస్త్రం, నీతులు, సంస్కారాలు, నమ్మకాలు మొదలైన వాటిని ఇది ఒక క్రమపద్ధతిలో ప్రతిబింబిస్తుంది కూడా

దక్షిణ కొలంబియాలోని ట్యుకానో ఇండియన్స్ లో ఉండే 'దేశానా'ల ప్రపంచ దృక్పథం గురించి రీచెల్ - డాల్మాటాఫ్ (1971) వివరించారు. దేశానా ప్రజల ప్రపంచ దృక్పథంలోని కీలక అంశం, సమాజం సాంస్కృతికంగా, జైవికంగా కొనసాగాలన్న వారి కోరిక. ఇది వారి అన్ని కార్యకలాపాలలోను, వైఖరులలోను ప్రతిబింబిస్తుంది. దీన్ని సాధించేందుకు వారు అన్ని సంబంధాలల్లోను సభ్యులందరు పరస్పరతను అమలు పర్చాలని, తద్వారా పోటీని తగ్గించాలని, కోరుకుంటారు. వారిలో పురుషులు వేటాడతారు. స్త్రీలు వ్యవసాయాన్ని చూసుకుంటారు. వారు ఒకరిపై ఒకరు ఆధారపడతారని అంటే పోటీ లేదని, వ్యక్తిగత వాదం లేదని తెలిపేందుకు మతపరమైన ఉత్సావాల్లో కొన్ని ప్రదర్శనలు జరుపుతారు. ఈ ప్రదర్శనలో తమ వ్యతిరేక లైంగిక భేదాన్ని ప్రతీకగా చూపుతున్న కాంతి కింద ఒక వ్యక్తి నిలుచుంటాడు. అదేవిధంగా పడవలు, బుట్టలు, కుండల తయారీలో ఒక వ్యక్తి ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నప్పటికీ, "దేశాని ప్రజలు" పోటీతత్వం, లాభార్జన వంటి అంశాలకు అవకాశం ఇవ్వరు.

ఆధునిక పారిశ్రామిక సమాజాల్లో కూడా ప్రపంచ దృక్పథం అనే భావన లేకపోలేదు. కాకపోతే ఇది వివిధ వర్గాలకు వేర్వేరుగా ఉండడం వల్ల సంక్లిష్టంగా కనిపిస్తుంది. ఆస్కార్ లూయీ (1966) అభివృద్ధి పరిచిన పేదరిక సంస్కృతిక ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పాశ్చాత్య పారిశ్రామిక దేశాల్లోని పేద ప్రజలకు ఉన్న ఉమ్మడి సాంస్కృతిక వైఖరుల్ని లూయీ వివరించారు. అవి సహాయం లేకపోవడం, రాజకీయంగా చురుగ్గా లేకపోవడం, త్వరిత గతిన వస్తువుల్ని వాడేసే తత్వం మొదలైనవి. చాలా మంది మానవ శాస్త్రజ్ఞులు ఆదిమ, నాగరిక అనే రెండు విధాలైన ప్రపంచ దృక్పథాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఆదిమ ప్రపంచ దృక్పథం : చిన్న తరహా సమాజాల్లో పరస్పర ముఖ పరిచయాలు సాధ్యమయ్యే సమాజాలలో ఇది కనిపిస్తుంది. ఇక్కడ ప్రజలు ప్రకృతి నుంచి తాము వేరని కాకుండా దానితో మమేకమై పోవడం గమనించవచ్చు. తమ ప్రక్కవారితో ఎంతటి స్నేహాన్ని చేస్తారో చెట్లు, పుట్టలు, జంతు జలాలతో అలాంటి సాహచర్యాన్ని చేస్తారు.

ప్రకృతిలో భాగంగా వారు ప్రకృతికి అనుగుణంగా నడుస్తారు. ప్రకృతిని వారు వ్యతిరేకించి అధిగమించే ప్రయత్నం చేయరు (వాలన్, 1970). ఆస్ట్రేలియన్ ఆదిమవాసుల చుట్టూ నివసిస్తున్న నేలను, జంతువులను తమలో భాగంగా భావిస్తారు. ఇద్దరు ఆస్ట్రేలియన్ ఆదిమ వాసుల గురించి వార్విక్ దిక్స్ 1978 ఇలా తెలిపారు. తద్వారా వారి ప్రపంచ దృక్పథాన్ని వివరించారు. ఒక పార్కింగ్ స్థలం పక్కన ఉన్న బాగా అలంకరించిన కొన్ని సున్నపు రాయితో చేసిన భారీ విగ్రహాలను ఇద్దరు పశ్చిమ ఆస్ట్రేలియా ఆదివాసులు చూశారు. వారు దాన్ని చాలా పవిత్రమైన వస్తువుగా భావించారు. పౌరాణిక ప్రాధాన్యం ఉన్న వస్తువుగా ఊహించారు. దాంతో దాన్ని తమ వద్ద ఉంచి పరిరక్షించాలన్న ఉద్దేశంతో దాన్ని కొనేందుకు బేరమాడడం మొదలు పెట్టారు. అయితే, ఇది ఒక పాశ్చాత్య నాగరికుడికి హాస్యాస్పదంగా తోస్తుంది. కానీ ప్రకృతిలో కాస్త విభిన్నంగా ఉన్న వస్తువులన్నీ పౌరాణిక ప్రాధాన్యం కలిగి ఉంటాయని వాటిని పరిరక్షించడం తమ నైతిక బాధ్యత అని భావించే ఆదిమ వాసుల దృక్పథంలో ఇది సాధారణమే.

నాగరిక ప్రపంచ దృక్పథం : ఇది భారీ స్థాయి సమాజాలలో కనిపిస్తుంది. ప్రజలు ప్రకృతితో మమేకమై పోవడం, దానితో వైయుక్తిక అనుబంధాన్ని పెంచుకోవడం ఇందులో కనిపించదు. ప్రకృతి కన్నా తాను వేరు. ఒక్కొక్క సారి తాను అధికుడిని అనే భావన మనిషిలో కలగజేసేటంతగా సాంకేతికత ఈ సమాజాల్లో అభివృద్ధి చెందుతుంది. చాలా అంశాల్లో ఇది ఆదిమ ప్రపంచ దృక్పథానికి పూర్తి విరుద్ధమని చెప్పవచ్చు. ఇక్కడ ఈ రెండింటిలో ఒకటి తక్కువ మరొకటి గొప్ప అనే భేదం ఏమి లేదని గుర్తించాలి.

BRAOU

17.4 ఇంద్రజాలము

17.4.1 ఇంద్రజాలం - నిర్వచనము

మానవాతీత అలౌకిక శక్తుల్ని వాటి అధికారాల్నే గాక మానవాతీత అలౌకిక జీవుల్ని కూడా అదుపు చేసే విశ్వాసాల్ని, ఆచరణలనీ, కలిగి ఉండే దానిగా 'ఇంద్రజాలాన్ని' నిర్వచించారు. అలౌకిక శక్తుల పట్ల మానవుని ప్రవర్తన రెండు విధాలుగా ఉంటుంది. అవి అలౌకిక శక్తులను తను స్వలాభాపేక్షతో లొంగదీసుకోవడం, లేదా ఇలాంటి అతీత శక్తులను పూజించి ప్రార్థించి, మెప్పించి అవి మానవాళికి మేలు చేసే విధంగా సుముఖం చేసుకోవడము, మొదటి పద్ధతిని "ఇంద్రజాలం" రెండవ దానిని 'మతం' అని అనవచ్చును. అవలంబించే పద్ధతులలో భేదాలున్నప్పటికీ మతం, ఇంద్రజాలం కూడా మానవునికి అర్థం కానటువంటి అలౌకిక శక్తులను, మానవునికి, మధ్యగల సంబంధాన్ని సూచించేవే. ఫ్రేజర్, మలినోస్కీ ప్రకారం కొన్ని భూతాలను స్వాధీనం చేసుకొని వాటిని ముంచికిగాని, చెడుకుగాని ఉపయోగించడమే 'ఇంద్రజాలం' అని అంటారు. నిత్యజీవిత సంఘటనలు, ప్రకృతిలోని విశేషాలు, కొన్ని శక్తుల ప్రభావంతోనే జరుగుతున్నాయని ఆదిమ వాసులు అభిప్రాయ పడుతున్నారు. ఆ శక్తులను వశం చేసుకొంటే, జీవిత సంఘటనలను, ప్రకృతి విశేషాలను ఎదుర్కొని జయించవచ్చు అని కూడా వారి ఉద్దేశ్యం. ఈ శక్తులను వశం చేసుకోవడానికి, వాటిని తగు విధంగా ఉపయోగించడానికి, అవలంబించే పద్ధతులనే **'ఇంద్రజాలం'** అని అనవచ్చు.

17.4.2 ఇంద్రజాలం విధులు

1. **వివరణ** : ఇంద్రజాలం ప్రపంచ స్వభావాన్ని తెలియజేస్తుంది. సాధారణ అనుభవాల ద్వారా కానీ, సామాన్యమైన ఆలోచన ద్వారాకానీ, భౌతిక, సామాజిక పరిసరాల్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోలేనపుడు ఇంద్రజాలం వాటి అర్థాన్ని, వివరణను ఇస్తుంది. జీవితం, మరణం వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య ఉండే సంబంధాలలో ఏర్పడే శ్రమ మానవులకూ, ప్రకృతికీ ఉండే సంబంధం మొదలైన అంశాలతో ఇంద్రజాలం వ్యవహారం నడుపుతుంది. అసాధారణం, అస్వాభావికం అయిన విషయాలకు సంబంధించిన సంఘటనలకూ, అనుభవాలకూ ఇంద్రజాలం భాష్యం చెబుతుంది. ప్రకృతి వైపరీత్యాలు, రోగాలు, దుర్భిక్షాలు, మానసిక సంక్షోభాలు, పంటల నష్టం మొదలైన అనేక సంఘటనలు మానవాతీత, మానవేతర, అలౌకిక శక్తుల ప్రభావం వల్ల ఏర్పడుతూ ఉంటాయని భావిస్తారు. వివరణ దొరకని ఇటువంటి అనేక అంశాలకూ, సంఘటనలకూ ఇంద్రజాలం వివరణ ఈయడం జరుగుతుంది.

2. **అభయం ఇవ్వడం** : ఇంద్రజాలం వ్యక్తికీ, సమూహానికీ, సమాజానికి అభయాన్ని ఇస్తుంది. మానవాతీత అలౌకిక శక్తుల్ని అదుపులో పెట్టడమే ఇంద్రజాలం యొక్క ప్రధాన లక్ష్యం. రోగాలు, ఆకలి, ఆందోళన, భయం మొదలైన అనేక బాధలకు ప్రజలు లోనవుతూ ఉంటారు. ఇటువంటి సందర్భాలలో ఇంద్రజాల కార్యకలాపాలు జరపడం ద్వారా తమలో ఏర్పడ్డ సంక్షోభాన్ని అధిగమించే ప్రయత్నాలు చేస్తూ వుంటారు. ఇటువంటి అనూహ్యమైన విషయాల్ని ఎదుర్కొనడంలో ఇంద్రజాలం మనిషిలో ధైర్యాన్ని కలిగిస్తుంది. ఇంద్రజాలం మానసిక పరమైన ఆందోళన నుండి విముక్తిని కలిగిస్తుంది.

వ్యక్తుల యొక్క, సమూహాల యొక్క, కలహాల్నీ , ఆందోళననీ తగ్గించడంలో ఇంద్రజాలం మంచి ఫలితాలనే ఇస్తుంది. ఎప్పుడైతే ఈ విధంగా మనుషుల్లో కలతలు, ఆందోళనలు తగ్గిపోతాయో, అప్పుడు వారిలో ఆత్మ స్థైర్యం ఎక్కువ అవుతుంది. ఆత్మస్థైర్యం ఎప్పుడైతే ఎక్కువ అవుతుందో అప్పుడు వారు విజయాన్ని ఎక్కువగా సాధించగలుగుతారు.

3. **స్థిర పరచడం** : మనం ఏ పనులును చేయాలి, ఏ పనులు చేయకూడదు, ఏవి ఆచరణ యోగ్యమైన కార్యకలాపాలో తెలియ చేసే ఆచారాలను ఇంద్రజాలం వివరిస్తుంది. అజాండీ సమాజం వారు దురదృష్టం అనేది జీవితంలో ఒక భాగమని నమ్ముతారు. వీరు మంత్ర విద్యను విశ్వసిస్తారు. అజాండే ప్రజల ఉద్దేశ్యంలో దురదుష్టకరమైన సంఘటనలు జరిగితే వాటికి కారణం మాంత్రికుని కార్యకలాపాలే. ఇంద్రజాలం వల్ల నష్టపోయిన వారు మంత్ర విద్యను అరికట్టే ప్రయత్నం కానీ, మాంత్రికుని చంపించే ప్రయత్నం కానీ చేస్తారు. ఇటువంటి చర్యల్ని ఇంద్రజాల విశ్వాసాలు స్థిరపరిచి, సమర్థించి ఆమోదిస్తూ ఉంటాయి.

BRAOU

4. **సామాజిక సమగ్రత :** ఇంద్రజాలం సామాజిక సమగ్రతను పరిరక్షిస్తూ వుంటుంది. ఒక సమాజంలోని సభ్యులందరూ ఇంద్ర జాలం ద్వారా తామందరం ఒకటేననే భావనతో పరస్పరం సహకరించుకోగలుగుతారు. సమాజం క్రమబద్ధంగా సాగిపోవడంలోను, సమాజం సజీవంగా కొనసాగేటట్లు చేయడంలోను, ఇంద్రజాలం ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తోడ్పడుతుంది. ప్రజలు సామాజిక నియమ నిబంధనలకు కట్టుబడి ఉండేటట్లు చేయడంలో ఇంద్రజాలం అతి శక్తివంతమైన సాధనంగా పని చేస్తుంది. ఇతరుల్ని మోసగించడం చౌర్యానికి పాల్పడడం, ఇతరులకు హాని చేయడం వంటి అపాయకరమైన పనులకు పాల్పడే అనేకమంది వ్యక్తుల కార్యకలాపాలని ఆటంక పరచడం ద్వారా ఇంద్రజాలం సామాజిక నియంత్రణను పటిష్ట పరుస్తుంది. మనిషిలో కలిగే భంగపాటు, రోషం, ఆగ్రహం మొదలైన మానసికోద్రేకాల్ని ఇంద్రజాలం అదుపులో ఉంచుతుంది. ఇటువంటి మానసికోద్రేకాలు కలగడం వల్ల మనిషి తన శక్తియుక్తిల్ని సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉపయోగించే అవకాశం వుంది. ఈ మానసికోద్రేకాల్ని మనిషి నుండి పారద్రోలడం ద్వారా అతని శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా ఇంద్రజాలం తోడ్పడుతుంది.

5. **సాంస్కృతిక సమగ్రత :** పరస్పరాశ్రయం కలిగిన అనేక ఆచారాల సముదాయమే సంస్కృతి. సంస్కృతిలో సామాజికాచారాలు, ఆర్థికాచారాలు, రాజకీయాచారాలు, మతాచారాలు, మొదలగునవి అంతర్భాగాలుగా ఉంటాయి. ఈ ఆచారాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ఇంద్రజాల విశ్వాసాలు, ఆచరణలు, అనేక ఆచారాలతో పరోక్షంగా సంబంధాల్ని కలిగి ఉంటాయి. ట్రోబ్రియాండ్ ప్రజల నిత్యజీవితంలో ప్రతిదశలోను ఇంద్రజాల సంస్కారాలు ప్రవేశిస్తూ వుంటాయని మలినోస్కీ పేర్కొన్నాడు. అనేక సమాజాలలో సాంస్కృతిక సమైక్యతను సాధించడం అనేది ఇంద్రజాలం యొక్క ముఖ్యమైన విధి.

17.4.3 ఇంద్రజాలము-రకాలు

ఇంద్రజాలం యొక్క లక్ష్యాల్ని బట్టి అవి నిర్వహించే విధుల్ని బట్టి ఇంద్రజాలాన్ని రేమండ్ ఫిర్త్ మూడు రకాలుగా విభజించాడు. అవి 1. ఉత్పాదక ఇంద్రజాలము 2. రక్షక ఇంద్రజాలము 3. వినాశకర ఇంద్రజాలము.

1. **ఉత్పాదక ఇంద్రజాలము :** దీనిని ఉపయోగకర ఇంద్రజాలము గా పేర్కొనవచ్చును. దీనికి సమాజ ఆమోద ముద్ర ఉంటుంది. ఇటువంటి ఇంద్రజాలం చేయడం వల్ల కొన్ని మంచి పనులు జరుగుతాయని ఆదిమ సమాజాలు భావిస్తాయి. వేటను జయప్రదం చేయడం, వర్షాలు కురిపించడం, భద్రత, అధిక పంటలు పండించడం, చేపల్ని అధికంగా పట్టడం, ప్రేమ ఫలప్రదం కావడం వ్యాపారం, వస్తు మార్పిడి మొదలైనవి విజయవంతంగా జరగడం కోసం జరుపుతారు. ఇటువంటి ఉత్పాదక ఇంద్రజాలాన్ని ఆయా వ్యక్తులు తమ కోసం జరుపుకోవడం కానీ, లేక ప్రత్యేక నైపుణ్యతను కలిగిన ఇంద్రజాలికుని నియమించడం కానీ జరుగుతుంది. ఆర్థిక, సామాజిక కార్యకలాపాలను ఉత్తేజ పరచడానికి ఉత్పాదిత ఇంద్రజాలాన్ని నిర్వహిస్తూ ఉంటారు.

2. **రక్షక ఇంద్రజాలం :** దురదృష్టాన్ని అధిగమించడం, రోగాల్ని ఇబ్బందుల్ని నివారించడం లేదా తిప్పికొట్టడం, ఆస్తిని కాపాడుకోవడం, అప్పుల్ని వసూలు చేయడంలో సహకారం కోసం రక్షక ఇంద్రజాలాన్ని నిర్వహిస్తూ ఉంటారు. రక్షక ఇంద్రజాలానికి సమాజం ఆమోదం ఉంటుంది. రక్షిత ఇంద్రజాలం సామాజిక నియంత్రణా ఏజెన్సీగా కూడా పని చేస్తుంది.

3. **వినాశకర ఇంద్రజాలం :** ఒక వ్యక్తికి హాని కలిగించడానికి, చేపట్టే ఇంద్రజాలాన్ని 'వినాశకర ఇంద్రజాలం' అని అంటారు. దీనిని అనుసరిస్తే చట్టాన్ని ఉల్లంఘించిన వారవుతారు. దానిని సమాజము అంగీకరించదు. అందువల్ల దీనిని రహస్యంగా మాత్రమే చేపడుతారు. ఈ వినాశకర ఇంద్రజాలం రెండు రకాలుగా ఉంటుంది. అవి ఏమిటంటే ఎ) చేతబడులు బి) మంత్ర విద్యలు

ఎ. **చేతబడులు :** దీనిని రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో చిల్లంగిలని, బాణామతి అని, ప్రయోగం అని పిలుస్తూ ఉంటారు. మానవాతీత, అలౌకిక శక్తుల్ని వశపరచుకొని, ఒక వ్యక్తికిగానీ, సమూహానికి గానీ, హానీ కలిగించడం, లేదా నాశనం చేయడం కోసం బాహాటంగా చేసే ప్రయత్నాన్నే 'చేతబడి' అని పిలుస్తారు.

బి. **మంత్రవిద్యలు :** ఇది ఒక వ్యక్తిలో అంతర్గతంగా ఉంటుంది. ఆ వ్యక్తి అచేతన స్థితి ద్వారా ఎదుటి వారికి హానిని కలిగించడం జరుగుతుంది. మంత్రగాళ్ళకు దుష్టబుద్ధులు, ఎదుటి వారికి చెడు చేయాలనే ఆలోచనలు

BRAOU

ఉంటాయి. మంత్ర విద్య అనేది ఊహాపరమైనది. మంత్ర విద్యకు సమాజం ఆమోదం ఉండదు. ఇది అవినీతికరమైనదిగా భావించబడుతుంది.

17.4.4 ఇంద్రజాలంలోని అంశాలు

రేమండ్ ఫిర్త్ అభిప్రాయం ప్రకారం ఇంద్రజాలంలో మూడు అంశాలుంటాయి. అవి ఏమిటంటే

1. ఇంద్రజాల వృత్తిపరుడు 2. సాధించవలసిన లక్ష్యం

3. ఇంద్రజాల సూత్రం

1. **ఇంద్రజాల వృత్తి పరుడు :** ఇతడు సాధారణమైన వ్యక్తి అయి ఉండవచ్చు లేదా ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగిన ఆటవిక మాంత్రికుడు గానీ లేదా ఇంద్రజాలికుడు గానీ లేదా పురోహితుడు గానీ, అయి వుంటాడని ఫిర్త్ పర్కొన్నాడు. సాధారణంగా అనుసరించే పద్ధతులు ద్వారా మనిషి ఒక పనిని సాధించలేకపోయినపుడు ఆ పనిని అలౌకిక శక్తుల ద్వారా సాధించగలమని భావించినపుడు ఒక వ్యక్తి తనకు తానుగానీ, లేదా నైపుణ్యంగల ఆటవిక మాంత్రికుని లేదా ఇంద్రజాలం చేసే వాడిని లేదా పురోహితుని గాని నియమించడం ద్వారా ఇంద్రజాలాన్ని చేయడం జరుగుతుంది.

2. **ఇంద్రజాల లక్ష్యం :** రక్షణ పరమైన లక్ష్యం గల ఇంద్రజాలం ద్వారా ఒక వ్యక్తికి హాని జరగకుండా కపాడడం గానీ లేదా జబ్బుతో వున్న వ్యక్తి జబ్బుకు చికిత్స చేయడం కానీ జరుగుతుంది. రెండవది ఉత్పాదకపరమైన లక్ష్యాన్ని కలిగిన ఇంద్రజాలం వేటాడడం లోను అధికంగా పంటల్ని పండించడంలోనూ, తగిన వర్షాల కొరకు చివరకు ప్రేమ విషయంలోను విజయాన్ని సాధించడానికి చేసే ఇంద్రజాలం ఉత్పాదక పరమైనది. మూడవ రకమైన లక్ష్యం నాశనం చేయడానికై ఉద్దేశించబడుతుంది. తన శత్రువులను, విరోధులను అంతమొందించాలని చేసే ఇంద్రజాలం వినాశనపరమైన లక్ష్యాన్ని కలిగి వుంటుంది.

3. **ఇంద్రజాల సూత్రాలు :** వీటిలో మూడు అంశాలు ఉంటాయని రేమండ్ ఫర్త్ పేర్కొన్నాడు. అవి ఏమిటంటే

ఎ. ఉపయోగించే వస్తువులు : వీటిని పరికరాలు లేదా మందులు అని పిలుస్తారు.

బి. చేసే పనులు లేదా చర్యలు : వీటిని సంస్కారాలని పిలుస్తారు.

సి. మాటల రూపంలో ఉండేవి : వీటిని మంత్రాలు అని పిలుస్తారు.

ఇంద్రజాలంలో వాడే మందులు అనేక రకాలుగా ఉంటాయి. ఇవి తరచుగా ఉంటాయి. వీటిని సంపాదించడమనేది కష్టతరమైన విషయం. ఇంద్రజాలంలో అనుసరించే చర్యలు ఉదా : సంస్కారాలనేవి చాలా సూక్ష్మంగా ఉండవచ్చు లేదా క్లిష్టంగా కూడా ఉండవచ్చు. ఇంద్రజాలంలో ఒకే సంస్కారంగానీ, వరుసక్రమంలో పాటించే అనేక సంస్కారాలు కానీ ఉండవచ్చు. ఈ సంస్కారాలు స్వల్పకాలంలో ముగిసేవి కావచ్చును. లేదా సుదీర్ఘకాలం పాటు కొనసాగేవి అయి వుంచవచ్చు. ఇంద్రజాలంలో ఉపయోగించే మంత్రం కొన్ని పదాల్ని మరియు సంపూర్ణ వాక్యాల్ని కలిగి ఉంటుంది. ఇవి స్థిరంగానూ, ఒకే రితిగాను ఉంటాయి.

ఇంద్రజాలం యొక్క మహత్తర శక్తి యావత్తూ మత్రంలోనే వుంటుందని మలినోస్కీ అంటాడు. మంత్రం అనేది ఒక ప్రత్యేకమైన భాషలో ఉండడం వల్ల ఇది ఒక రహస్యమైన అర్థాన్ని కలిగి ఉంటుంది. మామూలు ప్రజలు మంత్రంలో ఉన్న విషయాన్ని అర్థం చేసుకోలేదు.

ఏ ఇంద్రజాల సూత్రంలోనైనా మందులు, సంస్కారాలు, మంత్రాలు దాదాపు అన్ని సమయాలలోను ఉంటాయి. అయితే వీటిలో ఏవి ఎక్కువగా ఉంటాయి. ఏవి తక్కువగా ఉంటాయి అనే విషయం ఇంద్రజాల సూత్రాల్ని బట్టి, ఆయా సామాజాల్ని బట్టి మారుతూ ఉంటాయి. ఆఫ్రికా ఖండంలోని అనేక సామాజాలలోని, ఇంద్రజాలంలోని మందులు ప్రధాన పాత్ర వహిస్తాయి. అయితే మలేషియా, మైక్రోనేషియా, సలినీషియాలోని అనేక సమాజాలలో ఆచరించే ఇంద్రజాలంలో మంత్రం ప్రధానపాత్ర వహిస్తూ ఉంటుంది.

BRAOU

17.4.5 ఇంద్రజాల సిద్ధాంతాలు

ఇంద్రజాలాన్ని అవలంబించే అనేక సమాజాలను పరీక్షించి సర్‌జేమ్స్ ఫ్రేజర్ అనే సామాజిక మానవ శాస్త్రజ్ఞుడు 'గోల్డెన్ బౌ' అనే తన గ్రంథంలో ఇంద్రజాలంలో అనుసరించే నియమాల్ని ఆధారం చేసుకొని ఇంద్రజాలాన్ని ప్రధానమైన రెండు రూపాలుగా వర్గీకరించాడు. ఇంద్రజాల సూత్రం రెండు మూల సిద్ధాంతాలపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాడు.

1. **సదృశ్య సిద్ధాంతం :** ఒక వస్తువు లేదా పదార్థము ఒక చర్యకు ఏ విధమైన పరిణామాన్ని చెందుతుందో అదే విధమైన పరిణామం ఆ వస్తువును పోలియున్న ప్రతి రూపానికి కూడా సంభవిస్తుంది. ఒక దాని ఫలితం దాని కారకంపై ఆధారపడి పుంటుంది. ఈ సిద్ధాంతాన్ని సాదృశ్య సిద్ధాంతం అంటారు. దీనిపై ఆధారపడిన ఇంద్రజాలాన్ని ఫ్రేజర్ 'అనుకరణ ఇంద్రజాలం' గా వర్ణించాడు.

సాదృశ్య సిద్ధాంతం ప్రకారం ఒక వస్తువు యొక్క ప్రతిరూపానికి ఏదైనా పరిణామం సంభవిస్తే అదే ఆ వస్తువుకు కూడా సంభవిస్తుంది. ఆదిమ సమజాలలో ఒక వ్యక్తిని హింసించవలేనంటే అతనికి సూచించే బొమ్మ చేసి, ఆ బొమ్మను కత్తితో ఖండించేవారు. లేదా సూదులతో పొడుస్తారు. అలా చేయడం వలన ఆ బొమ్మ సూచిస్తున్న మనిషికి కూడా గాయం అవుతుందని నమ్మకం.

అనుకరణ ఇంద్రజాలానికి ఉదాహరణలు

1. ఎస్కిమో తెగవారు గోడ్రాలైన ఒక స్త్రీకి చిన్న పిల్లల ఆకారంలో ఉండే బొమ్మలను బహుకరిస్తారు. ఈ విధంగా చేయడం వల్ల ఆమె తల్లి అవుతుందని వారు నమ్ముతారు.

2. మధ్యయుగపు జర్మనీలో జ్వర తీవ్రత వల్ల బాధ పడిన వ్యక్తి నొసటిపై బూడిదను రాసేవారు. నిప్పులపై బూడిన చల్లబడినట్లే ఆ వ్యక్తి శరీరం కూడా చల్లబడి జ్వరం తగ్గుతుందని వారి నమ్మకము.

3. జపాన్ లోని 'ఎమ్మా' తెగవారు నమ్మకం ప్రకారం గర్భిణీ స్త్రీలు నూలు వడకరాదు. అలా చేయడం వల్ల నూలు చిక్కుబడినట్లే గర్భంలోని బిడ్డ కూడా చిక్కుబడి పోతాడని వీరి నమ్మకం.

4. చోటానాగపూర్‌లోని కొన్ని తెగలవారు వర్షం కురవడానికి ఒక సంస్కారాన్ని చేస్తారు. కొండ శిఖంపైకి వెళ్ళి జంతుబలిఇచ్చి, అక్కడ నుండి బండరాళ్ళను క్రిందకు పడదోస్తారు. ఆ బండరాళ్ళు క్రిందకు దొర్లుతూ భీకర ధ్వనులు చరేస్తున్నట్లే ఉరుములు, మెరుములు వచ్చి వర్షం వస్తుందని ఒరాన్ తెగవారి నమ్మకం.

5. చోటా నాగపూర్‌లోని 'హో' అనే ఆదిమ తెగవాళ్ళు మేఘాల్ని పొగతో పోలుస్తారు. వర్షం రావాలంటే మేఘాలుండాలి కదా! అందువల్ల వీళ్ళు వర్షం కావాలనుకున్నపుడు, మేఘాల్ని పోలే పొగరావడం కోసం పెద్ద పెద్ద మంటల్ని పెడతారు.

6. ఖోన్డ్ అనే తెగవారిలో గతంలో ఒక ఆచారముండేది. వర్షము కావలెనంటే మనిషిని బలి ఇచ్చేవారు. బలి అయ్యే మనిషి కన్నీరు కారినట్లు కత్తిపోట్ల వల్ల శరీరమంతా ఏర్పడిన గాయాల నుండి రక్తము స్రవించినట్లు వర్ష ధారాలు కూడా పడతాయని వారి నమ్మకము.

2. **సాంక్రమిక, సిద్ధాంతము :** ఒకసారి సంబంధం అంటే ఆ సంబంధం ఎప్పటికీ కొనసాగుతుంది. అనగా వస్తువులో భాగాలుకానీ, శరీర అవయవాలుకానీ, అవి సంయుక్తంగా ఉన్నప్పుడు కలిగిన సంబంధాన్నే అవి భౌతికంగా వేరుపడి దూరంగా ఉన్నపుడు కూడా కలిగి పుంటాయి. దీనినే 'సాంక్రమిక సిద్ధాంతం' అనీ, దీనిపై ఆధారపడ్డ ఇంద్రజాలాన్ని 'సాంక్రమిక ఇంద్రజాలం' అని ఫ్రేజర్ అభివర్ణించాడు.

సాంక్రమిక ఇంద్రజాలం కూడా అనేక తెగలలో కన్పబడుతుంది. శరీరం నుండి విడిపోయిన వెంట్రుకలు, గోళ్ళ చిగుళ్ళు మలమూత్రాలు. దుస్తులు మొదలైనటువంటి వాటికి హాని తలపెడితే శరీరానికి కూడా అదే విధమైన హాని జరుగుతుందని అనేక సమాజాలు నమ్ముతాయి.

BRAOU

పారిశ్రామిక, ఇంద్రజాలానికి, ఉదాహరణలు

1. పై నమ్మకంతోనే 'వొవాజో" జాతి వారు తమ తలవెంట్రుకలను, గోళ్ళ చిగుళ్ళను, తమ నివాస స్థానాలకు చాలా దూరంగా పడవేస్తారు. ఇది మాంత్రికులకు దొరికితే తమకు హాని చేస్తారని వారి భావన.

2. ఆస్ట్రేలియాలోని కొన్ని తెగలలో ఒక వ్యక్తి నడిచినప్పుడు ఏర్పడిన కాలగుర్తులలో మొనదేలిన గాజు ముక్క లేదా ఎముక గుచ్చడం ద్వారా అతనికి హాని కలిగించవచ్చుననుకుంటారు.

17.4.6 ఇంద్రజాలం, మతం పోలికలు

టైలర్, ఫ్రేజర్, మలినోస్కీలు మొదలగు మానవ శాస్త్రవేత్తలు మతానికీ, ఇంద్రజాలానికీ మధ్యగల పోలికలను వివరించారు.

పోలికలు

1. మతము, ఇంద్రజాలం రెండూ అప్రయోగాత్మక విషయాలకు సంబంధించినవే. ఇది ప్రయోగాలకూ, తర్కానికీ అతీతమైనది. రెండూ అలౌకిక, అభౌతిక శక్తుల మీద, విశ్వాసంపై ఆధారపడి ఉంటాయి. ఈ రెండూ భౌతిక ఆధారాలు లేకుండానే ఉంటాయి. అంటే వస్తురూపంలో ఈ రెండింటిని నిరూపించడం, చూపించడం, పరీక్షకు పెట్టడం సాధ్యం కాదు. ప్రయోగాల ద్వారా, శాస్త్రపద్ధతుల ద్వారా నిర్ధారణ చేయలేము ఈ రెండింటిని.

2. ఆదిమ తెగల్లో మతం, ఇంద్రజాలం వేరు వేరు అన్న భావన ఉండదు. రెండూ మానవాతీత శక్తులను ప్రసన్నం చేసుకొనే పద్ధతులే. ఈ రెండూ యదార్థమనీ, అవే మానవ జీవితాన్ని శాసిస్తాయనీ భావిస్తారు.

3. ఇంద్రజాలం, మతం రెండూ విశ్వవ్యాప్తమైనవి. మరియు సంకేత్మాకమైనవీను. సామాన్యమైన అన్ని విషయాలలోను, అన్ని వస్తువులలోను మతం, ఇంద్రజాల శక్తులు రెండూ ఉంటాయి.

4. మతం, ఇంద్రజాలం రెండూ భావపరమైన మనో అభీష్టాలను భౌతికంగా వ్యక్తపరిచే ప్రక్రియలు. రెండింటిలో సంకేతాలు, గురుతులు, భౌతిక రూపాలు ప్రధాన పాత్ర వహిస్తాయి. మనిషికి మనిషి పరిసరానికి చెందిన ప్రతి అంశంలోను దైవం నిండి వుంటుందన్న భావన మతంలోను, మనిషిని, మనిషి పరిసర వాతావరణాన్ని ప్రకృతి సంబంధం లేని ఏదో అతీతశక్తి అదుపు చేస్తుందనీ, నియంత్రిస్తుందనీ ఇంద్రజాలం చెపుతుంది. ఈ రెండు భావనలు రకరకాల ప్రతీకలు, గురుతుల ద్వారా వ్యక్తం అవుతాయి.

5. మతం, ఇంద్రజాలం రెండూ సంస్కారాలతో కూడి ఉంటాయి. ఈ సంస్కారాలు అనేక నియమ నిబంధనల్ని, మౌఖిక, లిఖిత సాహిత్యాన్ని, సాంప్రదాయాల్ని కలిగి ఉంటాయి. మంత్రాలు, శ్లోకాలు రూపంలో శక్తులను ప్రార్థిస్తూనో, శాసిస్తూనో ఉంటాయి.

6. రెండూ విశ్వాసాల మీద ఏర్పడ్డవే. అటు మతంలోనూ, ఇటు ఇంద్రజాలంలోనూ విశ్వాసాలే ప్రధానపాత్ర వహిస్తాయి.

7. రెండింటిలోనూ మధ్యవర్తే ప్రధానపాత్ర వహిస్తాడు. శక్తితో గాని, దైవంతోగాని మనిషికి నేరుగా సంబంధాల కంటే ఈ మధ్యవర్తితో ఎక్కువ సంబంధాలుంటాయి. ఈ మధ్యవర్తిని పూజారి అని, మాంత్రికుడు అని అంటారు.

8. మనిషి భయాన్ని పోగొట్టడం, ఆపదను తప్పించడం, అభయం ఇవ్వడం, ఆసరా ఇవ్వడం ఇంద్రజాల విధులు. ఇవే విధులను ఇంద్రజాలం వివిధ సందర్భాలలో మడం కూడా నిర్వహిస్తూ ఉంటుంది.

9. రెండింటిలోనూ అనేక విధి నిషేధాలు లుంటాయి. ఈ రెండూ మనిషి ఏమి చేయాలో, ఏమి చేయకూడదో చెపుతుంటాయి. వాటికిని అవసరమైన నియమాలు ఆచరణలో ఉంటాయి.

BRAOU

10. మతం, ఇంద్రజాలం రెండూ సమైక్యతను పెంపొందించడానికి దోహదపడుతుంది. సామాజికంగా, సాంస్కృతికంగా వ్యక్తులు మధ్య సమభావం, సమన్వయం, అవగాహన పెంపొదించడం, నూతన అంశాలను వివరించడం, విశద పరచడం వీటి ప్రధాన లక్షణాలు

17.4.7 ఇంద్రజాలం - విజ్ఞాన శాస్త్రం : పోలికలు

కొందరు శాస్త్రవేత్తలు ఇంద్రజాలాన్ని ఆదిమ విజ్ఞాన శాస్త్రంగా పేర్కొన్నారు. టైలర్, ఫ్రేజర్, మలినోస్కీ లాంటి మానవ శాస్త్రజ్ఞులు ఇంద్రజాలానికీ, విజ్ఞాన శాస్త్రానికీ గల పోలికలను వివరించారు.

1. ఇంద్రజాలం కారణాలు, ఫలితాలు సూత్రాలపై ఆధారపడి పనిచేస్తుందని భావిస్తారు. అంటే కొన్ని కారణాలు కొన్ని ఫలితాలను సృష్టిస్తాయని ఇంద్రజాలం భావన. విజ్ఞాన శాస్త్రం కూడా కారణాలు, ఫలితాలు సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. ఫలితాలకు కారణాలు మూలమని విజ్ఞానశాస్త్రం విశ్వసిస్తుంది.

2. ఇంద్రజాలంలో కొన్ని వనరులు, మౌళిక అంశాలు, మందులు తదితర భౌతిక పదార్థాలుంటాయి. ఉదాహరణకు అనుకరణ ఇంద్రజాలంలో బొమ్మల్ని, సాంక్రమిక ఇంద్రజాలంలో ఆ వ్యక్తి వాడిన లేదా ఆ వ్యక్తిలో భాగంగా ఉన్న వస్తువుల ఆధారంగా చేసుకొని ఇంద్ర జాలాన్ని ప్రయోగిస్తారు.

   అలాగే విజ్ఞాన శాస్త్రంలోను ఈ పదార్థాలు ఉంటాయి. రసాయనాలు, మూలకాల రూపంలో ఇతర భౌతిక అంశాల రూపంలో ఉంటాయి. అయస్కాంతత్వాన్ని నిరూపించడానికి అయస్కాంతం, ఇనుపముక్క అవసర మవుతాయి. ప్రతి ప్రయోగం శాస్త్రీయంగా నిరూపించడానికి వివిధ వస్తువులు అవసరమవుతాయి.

3. ఇంద్రజాలానికి ఒక లక్ష్యం ఉంటుంది. ఇంద్రజాల ప్రయోగాలన్నీ సాధించవలసిన లక్ష్యాన్ని ఉద్దేశించి నిర్వహించేదే. అదేవిధంగా విజ్ఞాన శాస్త్రానికి ఒక లక్ష్యం ఉంటుంది. ఏ ప్రయోగమైనా లక్ష్యసాధన కోసమే నిర్వహించడం జరుగుతుంది.

4. ఇంద్రజాలం మనిషిలో నమ్మకాన్ని, విశ్వాసాల్ని పెంచుతుంది. ఆశించిన లక్ష్యాన్ని సాధించడంలో ఇంద్రజాలికుడు అచలంచల విశ్వాసంతో ఉంటాడు.

శాస్త్ర విజ్ఞానం కూడా మనిషికి ఎనలేని నమ్మకాన్ని కలిగిస్తుంది. ఆశించిన లక్ష్యాన్ని చేరేందుకు శాస్త్రవేత్త విశ్వ ప్రయత్నాలు చేస్తుంటాడు. ఆ ప్రయత్నాలు శాస్త్రంపై నమ్మకాన్ని, శాస్త్ర వేత్తలతో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయి.

17.4.8 మతం, విజ్ఞాన శాస్త్రాల పోలికలు

E.B. టైలర్ వంటి మొదటి తరానికి చెందిన బ్రిటిష్ మానవ శాస్త్రవేత్తలు, తరువాత రంగానికి చెందిన ఫ్రేజర్, మలినోస్కి వంటి మానవ శాస్త్రవేత్తలు మతానికి, విజ్ఞాన శాస్త్రానికి గల ప్రధానమైన పోలికల్ని పేర్కొన్నారు. రాబిన్ హార్నర్ వంటి ఆధునిక మానవశాస్త్ర వేత్తలు కూడా ఈ విషయంలో వీరినే అనుసరించారు.

1. స్పష్టంగా కనిపించే భిన్నత్వంలో, ఏకత్వాన్ని సాధించడానికి, స్పష్టంగా కనిపించే క్లిష్టతరమైన అంశాలను సులభతరం చేయడానికి, సృష్టంగా కనిపించే కల్లోల పరిస్థితి నుండి క్రమబద్ధమైన పరిస్థితిని కలుగజేయడానికి మతం, విజ్ఞాన శాస్త్రాలు తీవ్రమైన కృషి చేస్తాయి.

BRAOU

17.4.9 ఇంద్రజాలానికి మతానికి మధ్య గల భేదాలు

ఇంద్రజాలం	మతం
1. ఇంద్రజాలం చాలా సామాన్యమైన రూపంతో ఉంటుంది. వృత్తిపరడు, లక్ష్యం, ఇంద్రజాల సూత్రం అనే మూడు అంశాల్ని	1. మతం సంక్లిష్టమైన రూపాన్ని కలిగి ఉంటుంది. పురాణగాథల్ని, పవిత్ర సాహిత్యాన్ని బోధించడం వల్లించడం, వేడుకోవడాలు, సంగీతం, శారీరక అనుభవాలు, విందులు, వినోదాలు,
2. ఇంద్రజాల సూత్రాలు విశ్వజనీనంగా ఒకే రకంగా ఉంటాయి.	2. మతం విషయానికొస్తే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో వైవిధ్యమున్నది.
3. రహస్య మైనది.	3. బహిరంగమైనది. ఇది వ్యక్తుల కూటమి కి సంబంధించి ఉండును.
4. పూర్తిగా వ్యక్తిగతమైనది.	4. సాముదాయకమైనది
5. మంచికి, చెడుకి రెండింటికి ఉపయోగిస్తాడు. అందువల్ల నైతిక నిరోధకమైన విషయం	5. నర్వసాధారణంగా మంచి జరిగేందుకు ఉపయోగిస్తారు. కనుక ఇది ఒక నైతిక అంశం అని చెప్పొచ్చు.
6. అలౌకిక శక్తులను అదుపులో పెట్టి, ఆజ్ఞా పించటం సర్వసామాన్యం.	6. అలౌకిక శక్తులను పూజించి వాటికి విధేయులై ఉంటారు.
7. సంస్కారాలు, మంత్రాలు ఉంటాయి.	7. ప్రార్థనలు, సంస్కారాలు ఉంటాయి.
8. ఇంద్రజాలికులంటే భయం	8. పూజారి లేదా మతగురువులు
9. ఇంద్రజాలాన్ని ఎప్పుడు ప్రారంభిస్తాడో ఇంద్రజాలికుడు నిర్ణయిస్తాడు.	9. మత సంస్కారాల్ని చేసే నియమాలు, నమమాలు ముందుగానే నిర్ణయంవై ఉంటాయి.
10. పాపం పుణ్యం పరిగణించదు.	10. పాపం, పుణ్యం పరిగణిస్తుంది.
11. ఖచ్చితమైన కార్యాకరణ సంబంధాన్ని ముందుగానే నిర్ణయించుకొని ఇంద్రజాల సంస్కారాన్ని జరిపి లక్ష్యాల్ని సాధిస్తుంది.	11. అలౌకిక శక్తుల పాత్ర ఏమిటో ముందుగా తెలునుకొని తద్వారా లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నం జరుగుతుంది. అందరిలో ఆరోగ్యం, అందరి సంక్షేమం.
12. ఇంద్రజాలాన్ని ఆచరించే నిపుణులు ఉంటారు. అయితే అనుచరులు ఉండరు.	12. మతంలో మత గురువులు, వారికి అనేకమంది అనుచరులు ఉండడం జరుగుతుంది.
13. ఇంద్రజాలం చేసే వ్యక్తి అసలు ఇంద్రజాలాన్ని మొదలు పెట్టాలా, మొదలు పెట్టనవసరం లేదా అనే విషయాన్ని నిర్ణయిస్తాడు.	13. అయితే మతంలో సంస్కారాల్ని మాత్రం తప్పక ఆచరించాలి.

BRAOU

17.4.10 ఇంద్రజాలానికి విజ్ఞాన శాస్త్రానికి మధ్య గల భేదాలు

ఇంద్రజాలం	విజ్ఞాన శాస్త్రం
1. ఇంద్రజాలం అహేతువుకు ప్రాతినిధ్యం వహిసుంది. ఇది మిథ్యాశాస్త్రం.	1. విజ్ఞాన శాస్త్రం హేతువుకి ప్రాతినిధ్యం వహిస్తుంది.
2. ఇంద్రజాలం అనేది విశ్వాసం పైనా, భావోద్రేకం పైనా ఆధారపడి ఉంటుంది.	2. విజ్ఞాన శాస్త్రం అనుభవాల పైనా హేతువు పైనా ఆధారపడి ఉంటుంది.
3. ఇంద్రజాలం మానవాతీత, అలౌకిక అంశాలు వరుస క్రమంపైన ఆధారపడి వుంటుంది.	3. విజ్ఞాన శాస్త్రం ప్రకృతి సహజమైన అంశాల వరుస క్రమంపై ఆధారపడి ఉంటుంది.
4. ఇంద్రజాలం మానవాతీత అలౌకిక కార్యకరణ సంబంధాల వల్ల ఉద్భవించే సంఘటనలతో కూడుకుని ఉంటుంది.	4. విజ్ఞాన శాస్త్రం ప్రకృతి సహజమైన కార్యచరణ సంబంధాల వల్ల ఉద్భవించే సంఘటన పై ఆధారపడి ఉంటుంది.
5. ఇంద్రజాలం భావాల యొక్క అవాస్తవమైన సంబంధాలపై ఆధారపడి ఉంటుంది.	5. విజ్ఞాన శాస్త్రం భావాల యొక్క వాస్తవ సంబంధాలపై ఆధారపడి ఉంటుంది.
6. ఇంద్రజాలం మంచినీ, చెడునీ కూడా కలుగజేసే లక్ష్యాల్ని కలిగి ఉంటుంది.	6. విజ్ఞాన శాస్త్రం అందరికీ మంచిని కలుగ చేయాలన్న లక్ష్యాన్ని కలిగి ఉంటుంది.
7. ఇంద్ర జాలాన్ని ప్రయోగం ద్వారా నిర్ధారణ చేయలేము.	7. విజ్ఞాన శాస్త్రాన్ని ప్రయోగం ద్వారా నిర్ధారించ కలుగుతాం.
8. ఇంద్రజాలం సాంప్రదాయం నుండి ఉద్భవించింది.	8. విజ్ఞాన శాస్త్రం అనుభవాల నుండి ఉద్భవించింది.
9. ఇంద్రజాలం మంచి ఫలితాలు రానప్పుడు సంస్కారాలలో ఏదో దోషం ఉందని కానీ లేక ఇతరులు ఈ ఇంద్రజాలానికి వ్యతిరేకంగా మరొక ఇంద్రజలాన్ని చేసి ఉండవచ్చునని కానీ సమర్థించుకోవడం జరుగుతుంది.	9. విజ్ఞాన శాస్త్రంలో సత్ఫలితాల్ని సాధించ లేకపోతే, తగిన పరిజ్ఞానం లేకపోవడం వల్ల ఇది సంభవించిందనీ, ఈ తప్పిదాన్ని మరికొన్ని పరిశోధనలు జరిపిన సవరించుకోవాలని భావించడం జరుగుతుంది.

BRAOU

భేదాలు

మతం	విజ్ఞాన శాస్త్రం
1. మతం అనేది సంపృతమైన ఆలోచలను కలిగి ఉంటుంది. పరిధి కృతమైన విశ్వాసాలు కలిగిన వ్యవస్థ ఇది. విశ్వాసాలు పవిత్రమైనవి. వాటిని ప్రశ్నించకూడదు. అందువల్లనే మత విశ్వాసాలు ప్రయోగాత్మక పరిశీలన కు పనికి రావు.	1. విజ్ఞానశాస్త్రం అనేది సార్వత్రికమైన ఆలోచనను కలిగి ఉంటుంది. విజ్ఞాన శాస్త్ర విషయాలకు సరైన మత వివరణ ఇవ్వడం జరుగుతుంది. విజ్ఞాన శాస్త్రంలో ప్రత్యామ్నాయ సిద్ధాంతాల్ని రూపొందించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పాత వివరణలు సక్రమమైనవిగా లేకపోతే వివరణల్ని రూపొందించడం అనేది విజ్ఞాన శాస్త్ర ఆదర్శం
2. మతం మానవాతీత, అలౌకిక శక్తులకు సంబంధించి ఉంటుంది. అయితే ఆదిమ సమాజాలలో ఈ మానవాతీత, అలౌకిక శక్తుల్ని, ప్రకృతిలోని అంతర్భాగాలుగానే చూస్తారు. ఈ అలౌకిక శక్తులు మానవ జీవితంలోని అన్ని విషయాలలోను ప్రవేశిస్తాయని నమ్ముతారు.	2. విజ్ఞాన శాస్త్రం ప్రకృతికి సంబంధించి ఉంటుంది. ప్రకృతి సిద్ధమైన అంశాలకూ, మానవతీత అలౌకిక శక్తులకు ఉండే భేదమే విజ్ఞాన శాస్త్రానికీ, మతానికీ ఉంటుంది.

BRAOU

17.5 సారాంశం

అలౌకిక శక్తుల పట్ల కల నమ్మకాలే మతం అని టైలర్ నిర్వచించాడు. విశ్వాసాలు, సంస్కారాలు, పురాణగాథలు మతంలోని ముఖ్యాంశాలు. మత సంస్కారం పాటించడానికి పురాణగాథ సహకరిస్తుంది. సామాజిక నియంత్రణ, సామాజిక సంఘటిత్వానికి మతం ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. సంస్కార నిర్వాహకులు మత సంస్కారాలను నిర్వహిస్తుంటారు. ఇంద్రజాలం మానవాతీత అలౌకిక శక్తుల్ని, అధికారాలను, అదుపు చేసే విశ్వాసాన్ని, ఆచరణలను కలిగి ఉంటుంది. ఉత్పాదక, రక్షక వినాశకర ఇంద్రజాలాలని మూడు రకాలున్నాయి. ఇంద్రజాలానికి సంబంధించి సాదృశ్య సిద్ధాంతం, సాంక్రమిక సిద్ధాంతాలను వివరించడం జరిగింది. ఇంద్రజాలం, మతం రెండూ విశ్వవ్యాప్తమైనవి.

17.6 నమునా పరీక్షా పశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమధానాలిమ్ము.

1. మతాన్ని నిర్వచించి, మతం యొక్క విధులను గూర్చి వ్రాయుము.
2. మతంలోని అంశాలను గూర్చి వ్రాయుము?
3. మత సంస్కార నిర్వాహకుల గూర్చి తెల్పండి?

II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. పురాణగాథలు
2. మతం - సామాజిక సంక్షేమం
3. మతం - నాగరిక ప్రపంచ దృక్పథం

17.7 చదవవలసిన పుస్తకాలు

1. Malinowski, B. 1954 : Magic, Science and Religion' in Magic, Science and Religion and Religion and other Essays, Garden City, New York
2. Anthony Wallace, 1966 : Religion : An Anthrolopoligcal View, Random House, New York.
3. Annaemarie De Wall

   Malefiji : Religion and Culture : An Introduction to Anthropology of Religion, Macmillion, New York.
4. Michael Banton (Ed) 1966 : Anthropological Approaches to the Study of Religion, Association of Social Anthropologists of the Common Wealth, Monograph No.3, New York, Prager.
5. Moris, B. 1987 : Anthropological Studies of Religion : An Introductory Text, Cambridge University Press.
6. Swauson, G.E. 1969 : The Birth of the Gods : Origin of Primitive Beliefs, Ann Arbor, University of Michigan Press.
7. Child, A.B. & Child, J.L. 1993 : Religion and Magic in the life of Traditional Peoples, Englewood Cliffs, NJ, Prentice Hall.
8. Muniratnam Reddy, A (ed) 1991 : Social Anthroplogy, A.P. Open University, Hyderabad.

BRAOU

భాగం- 18 : ప్రాచీన మత సిద్ధాంతాలు

విషయక్రమం

18.0 లక్ష్యాలు

18.1 పరిచయం

18.2 సర్వాత్మవాదము (Animism)

18.3 జీవాత్మవాదము (Animatism)

18.4 ప్రకృతి ఆరాధన (Naturism)

18.5 టోటెమ్ వాదము (Totemism)

18.6 ఏకదేవతారాధన (Monotheism)

18.7 మత సిద్ధాంతము - ఫ్రేజర్

18.8 ఫెటిషిజమ్ (Fetishism)

18.9 ప్రకార్యకరణ సిద్ధాంతాలు (Funtional Theories)

18.10 సారాంశం

18.11 నమునా పరీక్షా ప్రశ్నలు

18.12 చదవవలసిన పుస్తకాలు

BRAOU

18.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- వివిధ పరిణామ వాదులు ప్రతిపాదించిన సిద్ధాంతాలను వివరించగలరు;
- తరువాత ప్రకార్యకరణ వాదులు, ఇతరులు ప్రతిపాదించిన సిద్ధాంతాలను కూడా వివరించగలరు.

18.1 పరిచయము

ఈ పాఠ్యాంశం ద్వారా పరిణామ సిద్ధాంతం ఉదాహరణకు సర్వాత్మవాదము, ఇతరులు ప్రతిపాదించిన వివిధ సిద్ధాంతాలను, ప్రకార్యకరణ సిద్ధాంతాలను వివరించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా టైలర్, మలినోస్కీ, రాడ్‌క్లిఫ్ బ్రౌన్, ఫ్రేజర్ సిద్ధాంతాలనే కాకుండా, మత ఆవిర్భావానికి సంబంధించిన ఇతర సిద్ధాంతాలను కూడా వివరించడం జరిగింది.

18.2 సర్వాత్మ వాదము (ANIMISM)

ఇ.బి. టైలర్ (E.B. Tylor), ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్ చెప్పిన ప్రకారం సర్వాత్మ వాదమే మానవుల ప్రాథమిక మతము. సర్వాత్మవాద ఆవిర్భావానికి మూలకందము ప్రాచీన మానవుని ఆలోచనా సరళి అని అంటాడు టైలర్. టైలర్ వివరణ ప్రకారం తొలి మానవుడు నిద్ర-ప్రాణా స్వప్నం - మరణం అనే అంశాలపై తర్జన భర్జనలు చేర్చి, శరీరానికి ప్రాణశక్తి ఉన్నదని, ఆ ప్రాణ శక్తియే ఆత్మ అని, ఆత్మ శరీరాన్ని అంటిపెట్టుకొని ఉన్నా అది శరీరాన్నుండి వేరు పడగలదని, మనిషి నిద్రపోతున్నపుడు ఆత్మ వాని నుంచి వేరు పడి భాహ్య ప్రపంచంలో తిరుగుతుందని, ఆత్మ అలా తిరుగుతున్నపుడు అది చేసే పనులు, పొందే అనుభవాలు, స్వప్నంలో కలసి వస్తాయని, ఆత్మ యొక్క అనుభవమే స్వప్నమని భావించడం జరిగింది.

ఆ తరువాత ఆదిమ మానవుని మెదడులో ఎన్నో భావాలు మొలకెత్తి, ఆత్మ అశరీరశక్తియని, అదే ప్రాణమనీ, అది నశించదని, ప్రాణి పుట్టడానికి, గిట్టడానికి కూడా అదే కారణమనీ, ప్రాణి మరణించడమంటే అందులో ఉన్న ఆత్మ లేదా అశరీరకశక్తి తొలగిపోవడమనీ నమ్మి, ఆత్మ అనే అలౌకిక శక్తి ఆస్తిత్వాన్ని గురించి ఎన్నో విశ్వాసాలను, ఆత్మను పూజించేందుకు కొన్ని సంస్కారాలను ఏర్పరుచుకొన్నారు. అంటే ఆత్మ అనే భావనలో తొలి మతం అంకురించిందన్న మాట. ఈ సందర్భంగా ఆత్మను గురించి ఆది మానవుడు అనేక భావాలను అలవరచుకున్నాడు. **ఆత్మ అంటే పలుచని అభౌతిక మానవ ప్రతిమయని, అవిరి రూపంగా, పలుచని పొరగా లేద నీడగా ఉంటుందని, జీవ కారణమని, వైయక్తిక చైతన్యాన్ని ఆవేశించి స్వతంత్రంగా భూత, వర్తమాన కాలాలలో మన గలుగుతుందని ఆదిమ మానవుడు తలచినాడని చెబుతాడు టైలర్.** ఆత్మ అనేది నీడ రూపంలో ఉంటుందని అరబ్బులు తలిస్తే, ఊపిరి రూపంలో ఉంటుందని జావా దేశీయులు, హిబ్రూలు తలుస్తారు. అంతేగాక ఆత్మస్థానాన్ని గురించ పలు సమాజాల వాళ్ళు, పలు రీతుల నమ్మకాలను ఆవిష్కరించుకున్నారు. **హృదయంలో** ఆత్మ ఉంటుందని టోంగర్ సమాజం వాళ్ళు భావిస్తే "శిరోకేశాలలో" ఆత్మ ఉంటుందని అనుకుంటారు **స్లావిక్ దేశాలకు చెందిన వాళ్ళు.**

ఆదిమ సమాజాల వాళ్ళు ఆత్మను గురించి ఇంకా పలురకాల నమ్మకాలను కల్పించుకున్నారు. **మినామిన్ రెడ్ ఇండియన్ సమాజం వాళ్ళు** మనిషికి **రెండు ఆత్మలు** ఉంటాయని, ఒకటి తలలో రెండవది గుండెలో ఉంటాయని నమ్ముతారు. అలాగే ఆఫ్రికాలోని **'బగోబో' సమాజంలో** ప్రతివ్యక్తికి **రెండు ఆత్మలు** ఉంటాయని, వాటిలో ఒకటి **ఎడమ చేతిలోను, ఇంకొకటి కుడి చేతిలోను** ఉంటాయని నమ్ముతారు. **"ఒగ్లాలు"** అనే **డకోటా రెడ్ ఇండియన్లు** ప్రి మనిషికి **మూడు** ఆత్మలు ఉంటాయనీ, **ఒకటి శ్వాసరూపంలోను, రెండవది మరణించిన తరువాత విడిపోతుందని, మూడవది ప్రేత రూపంలోను** ఉంటాయని నమ్ముతారు. **"హిదత్సా రెడ్ ఇండియన్లు** ప్రతిమనిషిలోను నాలుగు ఆత్మలున్నాయని నమ్ముతారు. వాటిలో ఒకటి **మరణించిన తరువాత శాశ్వతంగా విడిపోతుంది. రెండు మాత్రం** ఈ లోకంలోనే సంచరిస్తూ వుంటాయి. **ఒక్కటి** మాత్రమే **'ఆత్మలోకానికి'** చేరుకుంటుంది.

ఆత్మ అనే భావనను పొందిన తరువాత నాలుగు సిద్ధాంతాలను రూపకల్పన చేసినాడు ఆదిమ మానవుడు అవి. అవిచ్ఛిన్నతా సిద్ధాంతం, కాయప్రమేశ సిద్ధాంతం, ఆవాహనా సిద్ధాంతము, పూజ్య భావనా సిద్ధాంతము. **అవిచ్ఛిన్నతా సిద్ధాంతం** ప్రకారం మనిషి మరణం తర్వాత ఆత్మలు అన్యశరీరాలలోకి, వస్తువులలోకి ప్రవేశిస్తాయని, అందువల్ల అన్యవస్తువులు, చెట్లు, జంతువులు, జడజీవన పదార్థాలు అన్నీ, ఆత్మలను కలిగి ఉంటాయనే నమ్మకాన్ని పొందినాడు ఆదిమ మానవుడు. **ఆవాహనా సిద్ధాంతం** ప్రకారం ఆత్మలు మనుషుల్లో ప్రవేశించి వాళ్ళని రోగ పీడితులుగా చేస్తాయని నమ్మినాడు ఆదిమ మానవుడు. పూజ్య భావనా సిద్ధాంతం ప్రకారం ఆత్మలు కొన్ని వస్తువుల్లో ప్రవేశించి నంతనే, ఆ వస్తువులకు విశిష్టమైన శక్తి కలిగి, అది వ్యక్తిగత చైతన్యచ్ఛకంతో ఉంటుందని నమ్మినాడు ఆదిమ మానపుడు.

ఆదిమ మానవుడు ఇటువంటి నమ్మకాలతో ఉండి, తన జీవన పంథాకు సంబంధించిన ఆత్మలను, అంటే అలౌకిక శక్తులను మెప్పించి, సంతృప్తి పరిచి, తన జీవితానికి కావలసిన లాభాలను పొందటానికి వాటిని పూజించేవాడు. మనిషి చనిపోయినప్పటికీ, అతని ఆత్మ సజీవంగానే ఉంటుందనే నమ్మకం వల్ల ఆ ఆత్మను సంతృప్తి పరచటానికి ఎన్నో పనులు చేసినారు. అదే సర్వాత్మ వాదానికి మూలకందము. సర్వత్మ వాదం పితృదేవతా పూజకు దారితీసింది. ఆత్మలు తమదైన లోకంలో ఉంటాయని, అవే పితృ దేవతలను, పూర్వీకుల ఆత్మ తన బంధువర్గం వాళ్ళ పట్ల శ్రద్ధ వహిస్తుందని, తన సంతతి వారిని పరిరక్షిస్తుంటుందని సమ్మకం కలిగినపుడే, పితృదేవతా పూజ ఏర్పడింది. చెట్లు, జంతువులు, నదులు, జడ జీవ పదార్థాలన్నింటిలో ఆత్మ ఉన్నదని, ప్రత్యేకించి జడ పదార్థాలలో ఆత్మ ప్రవేశించినపుడు వాటికి వైయయక్తిక చైతన్యం వచ్చి, మహిమ గలవిగా అవుతాయని, అప్పుడు మానవునికి వాటి పట్ల పూజ్యభావం వస్తుందని, అందువల్ల వాటిని కొలుస్తుంటాడని, అందువల్లే పితృదేవతా పూజ తర్వాత, ప్రకృతి ఆరాధన మత రూపంగా వస్తుందని అంటాడు టైలర్.

ప్రకృతి ఆరాధన తర్వాత విగ్రహారాధన వచ్చిందంటాడు టైలర్. అంటే పూజ్య భావనతో పూజిస్తున్న వస్తువులను, మానవ రూపు రేఖలతో తీర్చిదిద్ది దైవ రూపాలను సృష్టించుకొని వాటిని కొలవటం వల్ల విగ్రహారాధన ఏర్పడింది అంటాడు టైలర్.

BRAOU

విగ్రహారాధన తరువాత బహుదేవతారాధన, ఆ తర్వాత ఏక దేవతారాధన వచ్చినాయని చెబుతాడు టైలర్. అనేక మంది మానవ శాస్త్రజ్ఞులు టైలర్ భావాలతో ఎకీభవించలేదు. ఆత్మపై నమ్మకం ఉండటం యదార్థమే గాని, ఆ విధమైన ఆచారమే మానవునికి సంబంధించిన మొట్టమొదటి అనుభవం కాదని విమర్శించారు. అంతేగాక ఆదిమ మానవుడు తన స్వప్నాలను గురించి తాత్విక వాదనను పెంపొందింపగలిగిన మానసిక శక్తిని కలిగి ఉండలేదని కూడా వాదించారు.

18.3 జీవాత్మ వాదము (ANIMATISM)

ఆర్.ఆర్. మారెట్ ఆర్.ఆర్. మార్కెట్ చెప్పిన దాని ప్రకారం ఆదిమ మానవులకు ఆత్మ కంటే, సునాయాసంగా కనిపించేది అతీత శక్తి. సమస్త సంఘటనలు ఆ శక్తి ప్రభావం వల్ల సంభవిస్తాయని ఆదియ జనులు నమ్మేవారని మార్కెట్ అంటారు. ఆ శక్తినే మెలనీషియాలో 'మాన' అని, భారత దేశంలో 'హో' అని, న్యూజీలాండ్ లోని మవరీలు 'మవరి' అని, అమెరికాలోని సయాక్స్ రెడ్ ఇండియన్‌లు "వాకన్" అని అంటారు.

మాన జంతువులలోను, మనుషులలోను, చెట్లలోను, అజీవులలోను, స్థలాలలోను, చేసే పనులలోను, మాటలలోను ఉంటుందని ఆదిమ ప్రజల నమ్మకము. ఆ ఆతీత శక్తిని చూడలేము. దానికి ఆకారం ఉండదు. శరీర మంతటా, వస్తువంతటా అది నిండి ఉంటుంది. 'మాన' ఉన్న మనిషిని అంటుకొంటే చాలా ప్రమాదము పాలీనీషియాలో ప్రముఖుని ఎక్కువ మానా, తక్కిన వాళ్ళని తక్కువ మానా ఉంటుందని నమ్మకము. ప్రముఖునికి ఉన్నటువంటి మానా విద్యుచ్ఛక్తి వలె ఉంటుంది. ప్రముఖుని అంటుకున్న వాని శరీరం లోకి 'మాన' ప్రవేశించి అంటుకున్న వానిని విద్యుద్ఘాతానికి గురి చేస్తుంది. దీనివల్ల మరణం కూడా సంభవించవచ్చు. సామాన్యునికి ప్రముఖుని యొక్క 'మానా'ను భరించేటంత శక్తి లేదని నమ్మకము.

జీవాత్మ వాదము ఆదిమ మానవుని నమ్మకాన్ని సూచిస్తుందని, ఈ విధమైన నమ్మకము సర్వాత్మ వాదం కంటే ముందుగానే ఉద్భవించిందని మారెట్ అంటాడు. అయితే సర్వాత్మవాదము, జీవాత్మ వాదము రెండూ ప్రతి ఆదిమ సమాజంలోను కనిపిస్తాయి. ఈ రెండు వాదాలలో ఏదిముందో, ఏది వెనుకో చెప్పటం కష్టము.

18.4 ప్రకృతి ఆరాధన (NATURISM) మాక్స్ ముల్లర్ (MAX MULLER)

మాక్స్ ముల్లర్ అభిప్రాయం ప్రకారం మానవుని ప్రాథమిక మతం ప్రకృతి ఆరాధన. ప్రాచీన మానవులు ప్రకృతిని చూసి ఆశ్చర్యచకితుడై, ప్రకృతిపట్ల ప్రేమతో గౌరవభావంతో ఉండేవాళ్ళు. మానవులకు ఇటువంటి వైఖరి వాళ్ళ దోషచరిత్ర బుద్ధి వల్ల జనించినది. దోష పూరిత బుద్ధి వల్ల, భాష కూడా దోషభూయిష్టమై పోయింది. జీవం లేని వస్తువులకు కూడా జీవం ఉన్నట్టు భ్రమించడం జరిగిపోయింది. దోషభరితమైన భాషవల్ల ఆదిమ మానవుడు సూర్యుడు ఉదయిస్తున్నాడని, క్రుంకిపోతున్నాడని, ఉరుములు వర్షాన్ని పంపుతున్నాయని, చెట్లు ఫలపుష్పాదులను ఇస్తున్నాయని నమ్మి సూర్యుడు, ఉరుములు, చెట్లు ఇత్యాదులలో అంతర్లీనంగా మహత్తరమైన అతీతశక్తి దాని ఉన్నదని భావించి ప్రకృతిని ఆరాధించే వాడని, అందువల్ల ప్రకృతి ఆరాధనే మానవుని మొట్ట మొదటి 'మతం' అని అంటాడు మాక్స్ ముల్లర్.

దుర్ఖ్‌యిమ్ సిద్ధాంతము (Durkheim's Theory)

ఇతను ఫ్రాన్స్ దేశము సమాజ శాస్త్రవేత్త. ఇతను మతము, జీవాత్మ వాదానికి, ఆత్మవాదానికి సంబంధించిన నమ్మకాల నుండి ఏర్పడలేదని చెప్పివాడు. టోటెమ్ వాదమే మత తొలిస్వరూపమన్నాడు. దుర్ఖ్‌యిమ్ వివరణా ప్రకారం సమాజంలో మానవుని అనుభవం నుండి మతం పుట్టింది. పండుగలు, ఉత్సవాలు పూజలు, ఆరాధనలు మొదలైన కార్యకలాపాలు సామాజిక సమైక్యతను వ్యక్తం చేస్తాయి. ఒక సమాజంలోని ప్రజలు సమూహాలుగా ఏర్పడి ఆటపాటలతో ఉత్సవాలు సాగించే సమయంలో వారిలో కలిగే భావోద్రేవాలు, ఉత్సాహం తిరిగి పొందవలెననే కోరిక వారికి ఉండడం వలన తరచు ఈ రకపు సామాజిక కార్యాలు ఏర్పాటు చేసుకుంటారు. పదిమంది కలిసే సామూహిక మనస్తత్వం ఏకాంతంగా ఉన్న మనిషి మనస్సు కన్నా శక్తివంతమైనదనే నమ్మకం ఏర్పడుతుంది. ఆ

BRAOU

శక్తిని వ్యక్తం చేసేదేమి టోటెమ్ వాదం. ఆ టోటేమే సమూహానికి ప్రతీక. నమ్మకాలు వాటికి సంబంధించిన ఆచరణలు, సంస్కారాలు కలిపి టోటెమ్ వాద బాగాలైనవి. ఈ మతాన్ని ఈ నాటికి అనేక ఆదిమ సమాజాలలో చూడవచ్చును. ప్రాచీన మానవునికి ప్రతిరూపాలుగా ఉన్న ఆస్ట్రేలియా ఆదివాసులలో టెమ్ వాదము ఈనాటికీ ప్రస్ఫుటంగా గోచరిస్తుందని దుర్ఖెయిమ్ అంటాడు.

18.5 టోటమ్ వాదము (TOTEMISM)

ఆహార సంగ్రహణతోను, వేటతోను, జాలరి వృత్తితోను, జీవించే అనేక ఆదిమ సమాజాలలో టోటెమ్ వాదం కనిపిస్తుంది. టోటెమ్ వాదం ఉన్న సమాజాలలో బంధుత్వ సమూహాలు పలురకాలుగా ఉంటాయి. ద్విశాఖ, గోత్రకూటమి, గోత్రం, వంశం మొదలగు బంధు సమూహాలు ఈ సమాజాల అంతర్భాగాలుగా ఉంటాయి.

ఒక్కొక్క సమూహం, ఏదో ఒక చెట్టు నుంచో జంతువు నుంచో, ఇంకా ఇతరరక్తమైన వాటినుంచో ఆవిర్భవించిందని నమ్మటం పరపాటి. అంటే ఏ చెట్టో, జంతువో లేదా ఇతరము ఆ సమూహానికి మూలకర్తయని, ఆ మూలకర్తను పూజించడం, ఆరాధించడం, హాని కలిగించకపోవడం లాంటి నమ్మకాలతో ఉండటం సర్వసాధారణం. ఆ మూల కర్తనే టోటెమ్ అని, ఆ టోటెమ్‌కు, ఆ సమూహానికి లంకె వేయగా, ఏర్పడిన నమ్మకాలను, ఆచరణలను కలపి టోటెమ్‌వాదం గా పరిగణించడం అనవాయితీ. 'టోటెమ్' పదాన్ని మొట్ట మొదట 'జె.లంగ్' 1791లో ఉపయోగించాడు. ఉత్తర అమెరికా ఇండియన్‌లలోని బజబ్వా తెగ భాష నుండి ఈ పదాన్ని గ్రహించాడు. ఈ బాషలో 'సోదర సోదరీ బంధుత్వం' అని ఈ మాటలకు అర్థం. ఈ భావనను ఎమైల్ దుర్ఖయిమ్ ఆస్ట్రేలియా ఆదిమ వాసుల గురించి పరిశోధన చేసేటప్పుడు అభివృద్ధి పరిచాడు. ఇతను టోటెమ్ వాదమే మతం తొలి రూపమని, అంటాడు టోటెమ్ పుట్టుకకు శాస్త్రజ్ఞులు వేర్వేరు సిద్ధాంతాలు చెప్పారు. వీరిలో ముఖ్యులు గోల్డెన్ వైజర్, దుర్ఖయిమ్, టైలరు, ఫ్రేజర్, హాప్‌కిన్స్, డి.యన్. ముజుందార్, స్పెన్సర్ మొదలగు వారు.

టైలర్ సిద్ధాంతం : (Tylor's theory) ఆదిమ వాసులు మనిషి మరణం తరువాత అతని ఆత్మ ఒక జంతువు లేక వృక్ష జాతిలో నివాసం ఏర్పరచుకొంటుందని నమ్మేవారు. ఇలా తమ పూర్వీకుల ఆత్మ ఫలానా వృక్ష జాతిపైనో లేదా జంతు జాతిపైనో నివాసం ఏర్పరచుకొంది. కాబట్టి ఆ జాతిని మొత్తం ఆ సమూహానికి చెందినవారు పూజించడం మొదలు పెట్టారు. ఈ విధంగా టోటెమ్ వచ్చినదని టేలర్ అభిప్రాయం.

హాప్‌కిన్స్ సిద్ధాంతం (Hopkins theory) : ఇతని వాదన ప్రకారం టోటెమ్ వాదానికి ఆర్థికపరమైన కారణాలే మూలం. అతని ప్రకారం జంతువులు, మొక్కలు తమకు ఆహారాన్ని ఇస్తున్నాయి. కాబట్టి వాటిని కృతజ్ఞతా భావంతో చూస్తారు. కాలగమనంలో అవిటోటెమ్‌గా మారి ఉంటాయని ఈయన అభిప్రాయ పడినాడు.

హెర్బర్ట్ స్పెన్సర్ సిద్ధాంతం (Herbert spencer's theory) : స్పెన్సర్ అభిప్రాయం ప్రకారం టోటెమ్ వాదానికి మూలం పేర్లనుగాని, ఎగతాళి పేర్లను గాని, తప్పుగా అర్థం చేసుకోవడమే. తమ పూర్వీకుడికి ఒక జంతువు లేదా తత్సంబంధిత పేరు ఉండినప్పుడు అతని సంతతి భాషాపరమైన తారుమారు వల్ల అతనిని నిజంగా జంతువుగా అనుకొంటారు. తాము ఆ జంతు సంతతి కాబట్టి ఆ జంతువును పూజించడం మొదలుపెడతారు.

ఫ్రేజర్ సిద్ధాంతం (Frazer's theory) : ఫ్రేజర్ అభిప్రాయం ప్రకారం ఒక జంతు సంతతి పెంపుదల కోసం ఆ సమూహం చేసే కర్మకాండల ఉద్దేశ్యం ఇలా ఉంటుంది. ఒక జంతు జాతి అభివృద్ధి చెందాలని కొరుకొనే వారు దాని మాంసాన్ని భుజించరు. ఈ విధంగా వారు సమాజాంలో మరో వర్గానికి ఆహారం అందించడం ద్వారా సహాయపడుతున్నారన్నమాట.

తమ పూర్వీకులు తమ ఆత్మలను కొన్ని పవిత్రమైన ప్రదేశాలలో వదలి వెళతారని, ఆ ప్రదేశాల గుండా వారి సంతతికి చెందిన స్త్రీలు వెళ్ళినపుడు పూర్వీకులు ఆత్మలు ఆ స్త్రీ గర్భంలోకి ప్రవేశించి సంతానం కలుగుతుందని కొన్ని సమూహాలు నమ్మేవారు.

BRAOU

గోల్డెన్ వైజర్ సిద్ధాంతం (Golden wiser's theory): ఇతని అభిప్రాయం ప్రకారం టోటెమ్ వాదానికి విశ్వజనీనమైన వివరణ ఇవ్వడం సాధ్యపడదు. ఎందుకంటే టోటెమ్ వాదంగా పిలువబడే ఆచారాలు ఆయా ప్రాంతాలను బట్టి మారుతూ ఉంటాయి. ఆయన సాదృశ్యం కోసం ప్రపంచంలోని నాలుగు భాగాలు తీసుకొన్నారు. అవి

1. ఉత్తర అమెరికాలోని వాయువ్య భాగం 'హైడా' లోని ప్రజలలో టోటెమ్ మాంసం భుజించడంపై నిషిద్ధము లేదు. మిగతా అన్ని చోట్ల నిషిద్ధము.
2. ఆఫ్రికాలోని కొంత భాగం - బంటూ తెగలు.
3. టోటెమ్ సంతతి అభివృద్ధి చెందడానికి జరిపే కర్మకాండ ఆచారాలు కేవలం న్యూగినియాలో కనిపిస్తాయి.
4. టోటెమ్ కేంద్రాల దగ్గర స్త్రీలు గర్భం ధరిస్తారు, అనే నమ్మకం ఒక్క ఆస్ట్రేలియాలో మాత్రం కనిపిస్తుంది.

డి.యన్. మజుందార్ సిద్ధాంతం (D.N. Majumdar's theory) : ఆదిమ వాసులకు, తమ పరిసరాలలో ఉన్న జంతు, వృక్ష భౌతిక వస్తువులకు మధ్య ఏర్పడిన కాకతీళీయ స్నేహ సంబంధమే భారతదేశంలో ఉన్న టోటెమ్ వాదానికి కారణమని తెలుస్తోంది.

యన్.సి. రావ్ అభిప్రాయం ప్రకారం భారతదేశంలో ఆదిమ తెగలలో ఉన్న టోటెమ్ వాదం మూలానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవి.

1. కొన్ని కుటుంబాల మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడటం చేత ఒకే గోత్రంగా తయారై ఒకే టోటెమ్ పేరును పెట్టుకోవచ్చు.
2. ఒక వ్యక్తిని లేదా సమూహాన్ని ప్రకృతిలోని చరాచరం ప్రత్యేక పరిస్థితిలో రక్షించినపుడు ఆ వ్యక్తిగాని, ఆ సమూహానికి గాని వాటి మీద నమ్మకం ఉండవచ్చు. వాటిని భక్తితో పూజించవచ్చు. వాటి పేర్లను అతని సంతతికి, గోత్రానికి నామకరణం చేసి ఉండవచ్చు.

టోటెమ్ లక్షణాలు (Totem characteristics)

1. టోటెమ్ నుండి సమూహం లోని వారు ఉద్భవించారని నమ్మకం కలిగి ఉండడం. ఆ నమ్మకానికి తగిన గాథలు, పురాణాలు కలిగి వుండడం.
2. టోటెమ్‌కు సంబంధించిన సమూహం గత కాలంలో టోటెమ్‌తో సంబంధం ఏవిధంగా ఏర్పడిందో తెలియజేసే నాట్యాన్ని ప్రదర్శిస్తారు.
3. సమూహానికి మూలకర్తగా పరిగణిస్తున్న టోటెమ్‌ను సమూహ సభ్యులు ఎట్టి పరిస్థితులలోను చంపరు. చివరకు దూషించడం కూడా చేయరు.
4. ఒక టోటెమ్‌కు చెందిన సమూహంలోని వారంతా తాము బంధువులమని భావిస్తారు. కనుక వారి మధ్య వైవాహిక సంబంధాలు ఉండవు.
5. టోటెమ్ రూపాలను రాళ్ళమీద, చెక్కలు, ఇంటి గడపల మీద మెట్లమీద, చేతుల మీద ధరించే ఆభరణాలపై కూడా ఏర్పరుచుకోవడం ఉంది. శరీరం మీద టోటెమ్ బొమ్మను పచ్చబొట్టు పొడిపించుకుంటారు.
6. అనకరణను చాలా గోత్రాలు ఆచరిస్తాయి. వారి నడవడికలోనైతేనేమి, వేషాలలోనైతేనేమి టోటెమ్ లాగానే ఉండాలనుకుంటారు.
7. వీరు వంశాన్ని టోటెమ్ ద్వారా తీసుకుంటారు.
8. టోటెమ్ మరణిస్తే, భక్తి, విషాదాలతో శ్రద్ధాంజలి ఘటిస్తారు.

BRAOU

9. టోటెమ్ జాతులు పెరగాలని, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేస్తారు.

10. పుట్టే పిల్లలకు టోటెమ్ పేరు పెట్టుకుంటారు.

ఉదాహరణలు (Examples) :

భారతదేశం టోటెమ్ వాదాన్ని ఆచరించడం తరచుగా కనబడుతుంది.

1. సంతాల్‌లలో కొన్ని వందల సంఖ్యలో టోటెమిక్ సమూహాలు ఉన్నాయి. ఇవి అన్ని మొక్కలు, జంతువులు మీదనే ఉన్నాయి.

2. గోండులు యేక వంశస్థులుగా చెప్పుకొంటారు. మేకను వీరు టోటెమ్‌గా భావిస్తారు. దీనికి కారణం ఉంది. తమ పూర్వీకుడు బలికోసం ఒకసారి మేకను దొంగలించాడు. అయితే దొంగతనం బయటపడడంతో ఆ మేక పందిలాగా మారింది. ఇలా మారి శిక్ష తప్పించడం వల్ల మేకను కృతజ్ఞతతో చూసి ఆ వంశస్థుడుగా పేర్కొన్నాడు.

3. బాలాహిస్‌లు పాము, గుడ్లగూబలు తమ టోటెమ్స్‌గా పేర్కొంటారు. వీరి పూర్వీకులను పొలాల్లో ఒంటరిగా వెలివేస్తే ఈ జంతువులు రక్షించాయని నమ్ముతారు.

4. కమర్ సమూహం పెద్ద వరద వచ్చినపుడు తాబేలుచే రక్షింపబడ్డారని నమ్మడంతో, తాబేలును టోటెమ్‌గా పేర్కొంటారు.

5. తోడాలు, పశువులు పాలు ఇచ్చి తమను బ్రతికిస్తున్నాయి. కాబట్టి వాటిని టోటెమ్‌లుగా ఎన్నుకొన్నారు.

6. నాగాలు పాములను టోటెమ్‌లుగా ఎన్నుకొన్నారు. వీరిలో చాలా సమూహాలున్నాయి.

ఆదిమ సమాజాలలో టోటెమ్ పాత్ర (The role of totem in tribal commnities)

1. టోటెమ్ గోత్రాన్ని సూచిస్తుంది.

2. **బహిర్వివాహం (Exogamy) :** ఒక గోత్రం వారికి ఒక టోటెమ్ ఉంటుంది. వీరంతా ఒకే పూర్వీకులకు చెందిన వారని నమ్ముతారు. అందువల్ల వారిలో వారు వివాహాలు చేసుకోరు. ఈ విధంగా వీరు ఇతర టోటెంవాదులతో సంబంధాలు ఏర్పరచుకొంటారు.

3. **సహకారం (Cooperation) :** ఒక టోటెమ్‌ను అనుసరించేవారు. ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకొంటారు. మత ప్రకార్యాలు, ఉత్సవాల్లో అందరు ఐక్యం చెందుతారు.

4. **సంఘీభావం (Socialization) :** ఒక టోటెమ్‌కు చెందిన వారంతా సంఘీభావంగా ఉంటారు. వేరే టోటెమ్ వాదులతో గొడవలు వచ్చినపుడు వీరంతా ఏకం అయి సంఘీభావంతో శత్రువులను ఎదుర్కొంటారు.

5. **భద్రత (Security) :** ఆ గోత్రంలోని పని చేయలేని వారికి, భద్రత కల్పించబడుతుంది. వారంతా ఒకే టోటెమ్‌కు చెందినామనే భావన ఈ విధంగా చేస్తుంది.

6. ప్రపంచంలోని దాదాపు అన్ని సమాజాలలో టోటెమ్‌వాదం కనిపిస్తుంది. అయితే కొన్ని సమాజాలలో రెండు మూడు టోటెమ్‌లు కూడా కనిపిస్తున్నాయి. వివిధ సమాజాల్లో ఈ టోటెమ్ వాదం వేరు వేరుగా ఉన్నప్పటికీ, ప్రధాన లక్షణాలు కొన్ని ఉన్నాయి. అనేక మంది మానవ శాస్త్రజ్ఞులు టోటెమ్ వాదానికి గల పుట్టు పూర్వోత్తరాలను పరిశీలించారు. టోటెమ్ ఆదిమ సమాజాలలో గొప్ప పాత్రను పోషిస్తుంది.

BRAOU

18.6 ఏకదేవతారాధన (MONOTHEISM)

ఆదిమ సమాజాలలో ఏకదేవతారాధనే మొట్ట మొదటి మతమని ప్రతిపాదించిన వాళ్ళు ఆండ్రూలాంగ్, ష్మిడ్‌లు (Andrew long, Father Schmidth) వీరిద్దరి వాదన ప్రకారం ఆదిమ మానవుడు ఈ ప్రకృతిలోని వనాలను, పర్వతాలను, నదులను, ఆకాశాన్ని, నక్షత్రాలను, చూసినపుడు ఆశ్చర్య చకితుడై, ఇంతటి మహత్తరమైన సృష్టికి, కారణమేమై ఉంటుందా అని ఆలోచించినపుడు ఒకానొక శక్తి మాత్రమే కారణమై ఉంటుందని తలోచించినాడు. ఆ శక్తినే అతడు దేవతగా రూపొందించుకొని పూజించినాడు అందువల్ల ఏకదేవతారాధనే తొలదల్ల నాటి మతమని గ్రహించవలె. లాంగ్, ష్మిట్జ్ వాదననుసరించి టైలర్, మారెట్ దుర్ఖ్‌యిమ్, చెప్పినట్లు సర్వాత్మ వాదంగాని, జీవాత్మవాదం కాని, టోటెమ్‌వాదం కాని మానవుని తొలిమతం కాదు. ఎందుకంటే ఆది మానవుడు ఆత్మ, మాన, టోటెమ్ లాంటి విషయాలను ఆలోచించే పరిపక్వత దశలో లేడు. కాబట్టి ఏక దేవతారాధనే తొలిమతమని అంటారు లాంగ్, ష్మిట్జ్. ఈ నాటికీ ఆదిమ సమాజాలలో చాలా అట్టడుగున ఉన్న సమాజాలు ఏక దేవతారాధనే కొనసాగిస్తున్నారుగాని, సర్వాత్మవాదంకాని, జీవాత్మవాదంకాని, అనుసరించడం లేదు. కాంగో అడవుల్లో నివసించే అనేక ఆదిమ తెగలుగాని, (ఇటూరీలు), అండమాన్ దీవులలో నివసించే అనేక ఆదిమ తెగలుగాని, ఆస్ట్రేలియాలో నివసించే చాలా ఆదిమ తెగలుగాని ఈ నాటికీ ఏక దేవతారాధననే అనుసరిస్తున్నాయంటే, మానవుని తొలిమతం ఎలాంటిదో ఊహించుకోవచ్చు. మానవుడు వికాస జీవనం పొందే కొద్దీ, బుద్ధి వికసించి అనేక మతాలను అనుసరించాడు. అంతేగాని ఆదిమ మానవుని తొలి మతం మాత్రం ఏకదేవతారాధనే. ఏక దేవతారాధనకు పునాదిగా నిర్మించుకొని తర్వాత ఎన్నెన్నో నమ్మకాలను సంస్కారాలను ఏర్పరచుకొని, తన మనుగడ సాగించుకొంటారు. (లాంగ్ స్మిట్జ్)

18.7 మత సిద్ధాంతము - ఫ్రేజర్ (THEORY OF RELIGION - FRAZER)

జెమ్స్, జి. ఫ్రేజర్ (James G. Frazer) ప్రకృతిగతిని, మానవ జీవిత గతినీ నియంత్రించి నడిపించే మానవాతీత శక్తులు ఉన్నాయనుకొని, వాటిని నమ్మడమే మతం" అని పేర్కొంటాడు. నిర్దిష్ట చర్యలను నిర్వహిస్తే మనం కోరిన ఫలితాలు పొందవచ్చునన్న నమ్మకంతో ఆకర్మలను నిర్వహించడం ద్వారా భౌతిక శక్తులుగానీ, అభౌతిక శక్తులను గానీ ఉపయోగించుకొనే సంవిధానాన్ని 'మంత్రవిద్య' అంటారు. మతం, మంత్ర విద్య రెంథూ పరిస్థితులను మలచుకోవడానికి యేర్పడిన సంవిధానాలు. మనిషికి సంక్షోభ పరిస్థితిలో తోడ్పడటమూ, అతని ఉద్రిక్తతను తొలగించటమూ వాటి లక్ష్యం. ఈ రెండు వైఖరులు కలిసి ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, మంత్రవిద్యా వైఖరి మత వైఖరి కంటే పూర్వమైనది. ఆదిమ సమాజాలలో మంత్ర విద్య ఎక్కువ వ్యవస్థీకృతంగా ఉంటుంది. మంత్ర వేత్తకు ప్రత్యేక స్థాయి ఉంటుంది. మానవుని సమస్యలని మతమూ, శాస్త్ర విజ్ఞానమూ పరిష్కరించలేనపుడు మంత్ర విద్య ప్రత్యామ్నాయ సాధనంగా ముందుకు రావచ్చు.

ఫ్రేజర్ ప్రకారం, మంత్ర విద్యా సూత్రాలు ఈ నియమాల మీద ఆధారపడినాయి.

1. అలాంటిది అలాంటి దాన్ని ఉత్పన్నం చేస్తుంది.

2. ఒకసారి సంపర్కం కలిగితే యెల్లప్పుడూ సంపర్కం ఉంటుంది. మహిమలూ ప్రకృతి నియమాలైనట్టుగా నమ్మబడినాయి.

మొదటి దానికి సాధర్మ్య నియమం అని ఫ్రేజర్ పేరు పెట్టినాడు. దీనికి సమఫలితాత్మక మంత్ర విద్యతోను, అనుకరణాత్మక మంత్ర విద్యతోను సంబంధం ఉంది. రెండు వస్తువులు ఒకప్పుడు పరస్పర సంబంధం కలిగి ఉన్నా, ఒకదానిలాగ ఒకటి వున్నా, ఒక వస్తువు మీద, లేదా ఒక సన్నివేశంలో చేసిన మంత్ర చర్యలకు రెండవ వస్తువు మీద, లేదా రెండవ సన్నివేశంలో ప్రభావం ఉంటుందనే నమ్మకం మీద సానుభూతి మంత్రవిద్య ఆధారపడి వుంది. ఈ మంత్ర విద్యలో సాంక్రమిక మంత్ర విద్య, అనుకరణాత్మక మంత్రవిద్య చేరి వున్నాయి. ఫ్రేజర్ అన్ని రకాల మంత్ర విద్యలను సానుభూతి మంత్ర విద్య అన్నాడు. ఎందుకంటే, కారణానికీ, ఫలితానికీ మధ్య సానుభూతి ఉందనే సూత్రం మీద అది ఆధారపడినట్లు అతను పరిగణించినాడు. బొమ్మలను కాల్చడం అనుకరణాత్మక

BRAOU

మంత్ర విద్య యొక్క మరొక రూపం. ఒక మనిషి బొమ్మను కాల్చినపుడు ఆ మనిషి అలాంటి అవస్థకు గురవుతాడని నమ్మబడుతుంది.

రెండవ నియమాన్ని ఫ్రేజర్ సంపర్క నియమం అన్నాడు. దానికి సంబంధించిన మంత్ర విద్యను సాంక్రమిక మంత్ర విద్య అన్నాడు. ఇది సానుభూతి మంత్ర విద్యలో ఒకరకం. వస్తువులకు లేదా ప్రవర్తనా రూపాలకు ఒకసారి పరస్పర సంబంధం కానీ, సంపర్కం కానీ ఉంటే అది తరువాత కొనసాగుతుంది. అనే నమ్మకం మీద ఇది ఆధారపడి ఉంది. ఒక వస్తువు మీద చేసే మంత్ర చర్య యొక్క ప్రభావం ఆ వస్తువుతో అంతకు ముసుపు సంబంధం కలిగి వుండిన మరొక వస్తువు మీద పడుతుందని నమ్మబడుతుంది. ఉదాహరణకు ఒక మనిషికి చెందిన వెంట్రుకల మీద మంత్ర చర్య జరిపితే, ఆ మనిషికి హాని జరుగుతుందని నమ్ముతారు. మతానికీ, మంత్ర విద్యకూ గల భేదం, సంక్షోభం నుండి బయట పడేందుకు మతమూ, మంత్రవిద్యా రెండు మార్గాలైనప్పటికీ, వాటి వైఖరిలో సున్నితమైన భేదాలున్నాయి. రెండింటి మధ్య మౌళిక భేదం ఏమిటంటే, నిర్బంధానికీ, అణుకువకూ మధ్యగలదే. మత వైఖరిలో మనిషి ప్రార్థనతో, పూజలతో అతీత శక్తులను సమీపిస్తాడు. మంత్ర విద్యా వైఖరిలో మనిషి అతీత శక్తులు తనకు సేవ చేసేటట్లు నిర్బంధించడానికి ప్రయత్నిస్తాడు.

మరొక భేదం ఏమిటంటే మతం బహిరంగమైనది. సముదాయక స్వభావం గలది. మంత్రవిద్య రహస్యమైనది. పురోహితుడూ, మంత్ర వేత్తా ఇద్దరు భౌతిక మరియు అభౌతిక ప్రపంచానికి మధ్య వర్తులుగా పనిచేస్తారు. మంత్ర విద్యకు భయపడతారు. మతానికి గౌరవమిస్తారు. మంత్రివిద్య అపకారమైనది. మతం ఉపకారమైనది. మతమూ, మంత్ర విద్యా ఈ రెండింటి నిండా ప్రపంచ రహస్యం ఉంది. మతం ఆత్మలనూ, దేవతలనూ ఆధారం చేసుకొని పరిశోధన చేస్తుంది. మంత్ర విద్య బలాన్ని ఆధారం చేసుకొని పరిశోధన చేస్తుంది. మంత్ర వేత్త, పాత్రా, పురోహితుని పాత్ర తరచుగా ఒకే వ్యక్తితో మిళితమై ఉంటాయి. మంత్ర విద్యలోను, మతంలోను ఆదరించే కర్మను సాంప్రదాయకమైన పద్ధతి వుంటుంది. ఆ పద్ధతిని ఖచ్చితంగా అనుసరించాలి. లేకపోతే ఆ కర్మకు ఫలితం ఉండదు. మాటలతో కొంచెం మార్పు జరిగినా, మంత్ర సూత్రం మతపరమైన ప్రార్థనగా మారిపోవచ్చు.

మంత్ర విద్య - శాస్త్ర విజ్ఞానము (Witchcraft Science) : మంత్ర విద్యను ఫ్రేజర్ కుహనా శాస్త్ర విజ్ఞాన మన్నాడు. ఎందుకంటే శాస్త్ర విజ్ఞానం లాగే అది కార్యాకరణ సంబంధాలు తర్కబద్ధంగాను, ప్రయోగంలో ఋజువు చేయదగినవిగానూ ఉంటాయి. మంత్ర విద్యకార్యకరణ సంబంధాల గురించిన తప్పు ఊహల మీద ఆధారపడుతుంది. అది సత్యమూ, ఫలవంతమూ అయితే అది ఇక మంత్రవిద్యగా ఉండదు. శాస్త్ర విజ్ఞానమవుతుంది.

శాస్త్ర విజ్ఞానం భౌతిక ప్రపంచంలో వ్యవహరించగా మంత్రవిద్య అభౌతిక ప్రపంచంతో వ్యవహరిస్తుంది. శాస్త్ర విజ్ఞానం భౌతిక కారణాలు మాత్రమే వున్నాయని ఊహించగా, మంత్రవిద్య రహస్య కారణాలు వున్నాయని ఊహిస్తుంది. శాస్త్ర విజ్ఞానం పరిశీలనను, ప్రయోగం సరిచూడడం చేసిన తర్వాత ఫలితాలను నిర్ణయిస్తుంది. మంత్రవిద్య యొక్క సంవిధానంలో ప్రయోగమనేదీ సరి చూడడమనేది లేనే లేవు. మంత్రవిద్యను ప్రయోగించేది ఎందుకంటే మత కర్మ నిర్వహణలో జరిగిన లోపాన్ని సరిదిద్దడానికి గానీ, లేక మరింత శక్తిపరుడైన మంత్రవేత్త యొక్క మంత్రచర్యను ఎదుర్కొనడానికిగాని అని చెప్తారు. అయితే, శాస్త్ర విజ్ఞానంలో వైఫలాల్యలు జ్ఞానలోపం వల్ల జరుగుతాయి. ఇతోధిక పరిశోధన ద్వారా వాటిని సరిదిద్దవచ్చు.

18.8 ఫెటిషిజమ్ (FETISHISM)

ఇది ఒక తరహా విశ్వాసం. ఫెటిష్ అంటే మహాత్మ్యం ఉందని ఆదిమ జాతి వారు నమ్మే ఒక ప్రాణ రహిత వస్తువు. అది నగ, కలప, ఖర్జం,రాయి, రప్ప ఏదైనా కావచ్చు. దానిని పూజించడమే 'ఫెటిషిజమ్'. పోర్చుగీసు పదమైన 'ఫెటినెస్' నుండి 'ఫెటిష్' అనే పదం ఉద్భవించింది. దీని అర్థం నైపుణ్యం కలిగిన వస్తువు అని. పశ్చిమ ఆఫ్రికా ప్రజలు ఎంతో ఎక్కువగా పూజించే వస్తువులను పోర్చుగీసు నావికులు ఇలా పిలిచే వారు. చార్లెస్ డిబ్రోస్ 1780 లో 'డు కల్ట్ దిస్ డైయోక్స్‌ఫెటిషెస్' (Di cult des dieux Feitiches) అనే పుస్తకంలో ఈ పదాన్ని ఉపయోగించాడు. అలా 'ఫెటిషిజమ్' అనేది తులనాత్మక పరిభాషలో స్థానం పొందింది. ఫెటిష్‌ను ప్రజలు ఆరాధించవచ్చునా లేదా ఈసడించుకోవచ్చు. దాన్ని కలిగి ఉన్న వ్యక్తి కోర్కెల్ని తీర్చడంలో 'ఫెటిష్' ఉపయోగపడిందా లేదా అన్న విషయంపై

BRAOU

ఇది ఆధారపడి ఉంటుంది. భారత దేశంలోని ఫెటిషిజమ్ గురించి హెన్రీపెస్లర్ "తన ప్రిమిటివ్ రెలిజయన్స్ ఇన్ ఇండియా" (Primitive Religions in India) అనే రచనలో వివరించారు. ఉదాహరణకు బోండో తెగ ప్రజలు ఒక ప్రత్యేకమైన కత్తిని కలిగి ఉంటారు. ఆది రాజపుత్ర యోధుల నుంచి తమకు సంక్రమించిందని, అది ఎంతో శక్తి, మహిమలను కలిగిందని వారి ప్రగాఢ విశ్వాసం.

18.9 ప్రకార్యకరణ సిద్ధాంతాలు

మలినోస్కి, రాడ్‌క్లిఫ్‌బ్రౌన్ అనే సామాజిక మానవ శాస్త్రజ్ఞులు ప్రకార్యకరణ వాదులు. నిజానికి దుర్ఖైయిమ్ ప్రకార్యకరణ వాది. దుర్ఖైయిమ్ చెప్పిన దానికి మలినొస్కి, రాత్ క్లిఫ్ బ్రౌన్ మెరుగులు దిద్దినారు.

మానవుల మనస్సు నుండి భయాన్ని, ఆందోళనలనీ తొలగించే ఒకసాధనంగా మతం ఏర్పడిందని మలినొస్కి పేర్కొన్నాడు. మానవుల అనేక మానసిక సంక్షోభాల్ని ఎదుర్కొంటూ ఉంటారని, అటువంటి వాటిలో ద్వేషం, లాభం, కోపం, ప్రేమ ఆవేశం మొదలగునవి ముఖ్యమైనవి. ఈ మానసిక భావోద్రేకాలు మనిషిలో అలజడిని, ఆందోళననీ కలిగిస్తాయనీ మలినోస్కి పేర్కొన్నాడు. అటువంటి పరిస్థితి చాలా కాలం కొనసాగితే మానవులు సాధారణ స్థితిని దాటిపోయి అసాధారణ పరిస్థితులకు లోనవుతారని, ఇటువంటి పరిస్థితిని అదుపుచేయటానికి మానవులు కొన్ని సంస్కారాల్ని నిర్వహిస్తారని అదేమతం అని ఆయన పేర్కొన్నారు. అంటేమతం మానవుల మనస్సు నుండి సంక్షోభాన్ని, భయాన్ని తొలగించే ఒక సాధనంగా పనిచేస్తుంది. మానవులలోని కలతల్ని, భయాన్ని పోగొట్టి వారిలో శారీరక, మానసిక స్థిరత్వాన్ని సాధించే పనిమతం నిర్వహిస్తుంది.

రాడ్‌క్లిఫ్ బ్రౌన్ (Radcliff Brown) వివరణ ప్రకారం సమాజం వ్యక్తికంటే ఉన్నతమైనది. సామూహిక మనుగడ, వ్యక్తి మనుగడ కంటే ముఖ్యం కాబట్టి వ్యక్తులందరూ ఒక క్రమపద్ధతిలో ప్రవర్తించటం వల్ల సమాజ మనుగడకు తోడ్పడుతారు. వ్యక్తులు సమర్పించే బలులు, చేసే సంస్కారాలు, సమాజ మనుగడకు ఉద్దేశించినవే. ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క విధంగా సంస్కారాలను పాటిస్తుంటే సమాజంలో ఐక్యత కనిపించదు. కాబట్టి అందరూ కలసి ఒకే విధమైన సంస్కారాలను పాటిస్తే సామాజిక సమైక్యత ఏర్పడుతుంది. సామాజిక సమైక్యతను వ్యక్తం చేయడానికి మతము ఉద్దేశింపబడినదని రాడ్‌క్లిఫ్ బ్రౌన్ చెప్పినాడు.

దుర్ఖైయిమ్ చెప్పింది కూడా ఇదే. సమూహానికి టోటెమ్ ప్రతీకగా ఉంటుంది. సమ్మకాలు వీటికి సంబంధించిన ఉత్సావాల వల్ల సమూహంలోని వాళ్ళందరూ ఒకచోట కలిసి, తామంతా ఒక్కటేనని, సామాజిక సమైక్యతము వ్యక్తం చేయటం జరుగుతుంది. అలౌకిక శక్తులు సమాజం ఒప్పుకోని పనులు చేసే వారిని శిక్షిస్తాయని, సమాజం ఒప్పుకొన్న విషయాలనూ పాటించే వారి మద్దతునిస్తాయని ప్రజలు భావిస్తారు. అందువలన మతం విధి రెండు రకాలుగా ఉంది. సమాజం మీద ఆధారపడేటట్లు చేయడం, సమాజం నియమాలకు వ్యక్తి కట్టుబడి ఉండేటట్లు చేయడం, సమాజ మనుగడకు చేసే సహాయాన్ని మతం విధంగా బ్రౌన్ పేర్కొన్నాడు. మానవుడు సంక్షోభాన్ని ఎదుర్కొన్నపుడు సమతాస్థితిని కోల్పోతాడని తిరిగి అతడు యధాస్థితిని పొందటానికి కొన్ని సంస్కారాలు చేస్తాయని అపరిష్కారాలేయ తమని చాపల్ (chappal) , కూన్ (koon) అనే మానవ శాస్త్రజ్ఞులు అంటారు.

18.10 సారాంశం

మానవ శాస్త్రవేత్తలు మతపరిణామం గూర్చి వివిధ రకాలుగా చెప్పడం జరిగింది. మత విశ్వాసాలు సర్వాత్మక విశ్వాసాలు, జీవాత్మక విశ్వాసాలు, టోటెమిక్ విశ్వాసాలు మొదలైన విధాలుగా ఉంటాయి. ఇ.బి. టైలర్ సర్వాత్మవాదాన్ని, ఆర్.ఆర్.మారెట్ జీవత్మవాదాన్ని వివరించారు. ప్రకృతి ఆరాధన గూర్చి మాక్స్ ముల్లర్ వివరించాడు. టోటెమ్ వాదాన్ని టైలర్, దుర్ఖైయిమ్, హెర్బర్ట్ స్పెన్సర్, ఫ్రేజర్, మజుందార్ మొదలగువారు వివరణ ఇచ్చారు. ఆండ్రూలాంగ్, ఫాదర్ ష్మిడ్ట్‌లు ఏక దేవతారాధన సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఫ్రేజర్ మత సిద్ధాంతాన్ని గూర్చి వివరణ ఇచ్చారు. హెన్రీ ప్రెస్లర్ ఫెటిషిజమ్ అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ప్రకార్య కరణవాదులైన మలినోస్కి , రాడ్‌క్లిఫ్ బ్రౌన్‌లు మత సిద్ధాంతాన్ని గూర్చి తమ అభిప్రాయాలను వివరించారు.

B.R.A.O.U

18.11 నమునా పరీక్షా ప్రశ్నలు

I. **ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.**

1. సర్వాత్మవాదము అనగానేమి? దీనికి సంబంధించి ఇ.బి. టైలర్ చెప్పిన సిద్ధాంతాన్ని వివరించండి.
2. టెమ్‌వాదము అనగానేమి? టోటెమ్ వాద సిద్ధాంతాన్ని గూర్చి వ్రాయండి.
3. ఫ్రేజర్ ప్రతిపాదించిన మత సిద్ధాంతాన్ని వివరించండి.
4. మత సిద్ధాంతాల మీద ప్రకార్యకరణ వాదులు చేసిన వివరణ తెలుపుము.

II. **ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.**

1. ఫెటిషిజమ్
2. జీవాత్మవాదము
3. మంత్రవిద్య - శాస్త్ర విజ్ఞానము

18.12 చదవవలసిన పుస్తకాలు

1. Malinowski, B 1954 : Magic, Science and Religion" in Magic, Science and Religion and other Essays, Garden City, New York.
2. Anthony Wallae, 1966 : Religion : An Anthropological View, Random House, New York.
3. Annnemarie De Waal Malefijt 1968 : Religion and Culture : An Introduction to Anthropology of Religion, Macmillion, New York.
4. Michel Banton (Ed) 1966 : Anthropological Approaches to the Study of Religion, Association of Social Anthropologists of the Common Wealth, Monograph No.3. New York, Prager.
5. Morris, B 1987 : Anthropological Studies of Religion : An Introductory Text, Cambridge University Press.
6. Swauson, G.E 1969 : The Birth of the Gods : The Origin of Primitive Beliefs, Ann Arbor, University of Michigan Press.

BRAOU

7. Child, A.B. & Child, J.L 1993 : Religion and Magic in the Life of Traditional Peoples, Englewood Cliffs, NJ. Prentice Hall.

8. Muniratnam Reddy, A. (ed) 1991 : Social Anthropology, A.P. Open University, Hyderabad.

BOOKS IN TELUGU

1. Mudiraj, G.N.R. (ed.) 1995 : Saamajika Maanava Saastramu : Parichayamu, Hyderabad : Telugu Academi

2. Suryanarayana, M., (ed) 1998 : Saamajika Maanava Sastram : Praadhamika Sutralu, Hyderabad : Telugu Akademi

3. Muniratnam Reddy, A (ed) 1991 : Saamajika Manava Saastramu, Hyderabad : A.P. Open University.

BRAOU

ఖండం - V : భారతదేశంలోని గిరిజన ప్రజలు

భాగం - 19 : భారతదేశంలో గిరిజనుల సంఖ్యాపర, వ్యాప్తిపర వివరణ-సమస్యలు

భాగం - 20 : భారతదేశ గిరిజనుల వర్గీకరణ

భాగం - 21 : భారతదేశంలోని కొన్ని ముఖ్య గిరిజన తెగలు : తోడాలు, భూసీలు, చెంచులు సంతాల్‌లు, గోండ్‌లు

BRAOU

BRAOU

భాగం- 19 : భారతదేశంలో గిరిజనుల సంఖ్యాపర, వ్యాప్తిపర వివరణ-సమస్యలు

విషయక్రమం

19.0 లక్ష్యాలు

19.1 పరిచయం

19.2 తెగ - నిర్వచనం, వివరణ

19.3 భారతదేశంలో తెగల గుర్తింపు, వివరణ

19.4 భారతదేశ తెగల సంఖ్య, జనాభా

19.5 భారతదేశంలో గిరిజన ప్రాంత పర్గీకరణ

19.6 భారతీయ తెగల భౌగోళిక విస్తరణ

19.7 గిరిజన సమస్యలు

19.7.1 పోడు వ్యవసాయము

19.7.2 విద్య

19.7.3 పారిశ్రామీకరణ, పట్టణీకరణ ప్రభావం

19.7.4 సంస్కృతి సంపర్కం - సమస్యలు, సాంస్కృతిక పరివర్తన

19.7.5 ఆరోగ్య పరిస్థితులు

19.7.6 స్వల్ప సంఖ్యాక తెగల జనాభా తరుగుదల

19.7.7 వలస

19.7.8 ఋణభారం

19.7.9 భూమి అన్యాక్రాంతం

19.8 సారాంశం

19.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

19.10 చదవవలసిన పుస్తకాలు

BRAOU

19.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- భారతదేశంలో ఏ ప్రాతిపదికపై గిరిజనులను గుర్తించడం జరిగిందో వివరించగలరు;
- భారతదేశంలో భిన్న గిరిజనుల సంఖ్య, జనాభాను సంఖ్య పరంగా వివరించగలరు;
- భారతదేశంలోని తెగల భౌగోళిక పరమైన విస్తరణను వివరించగలరు.
- గిరిజనుల వివిధ రకాల సమస్యలను చర్చించగలరు.

19.1 పరిచయం

ఈ భాగంలో గిరిజనుల తెగలను యెట్లా గుర్తిస్తారో, భారతదేశంలో వారి సంఖ్య, విస్తరణను గురించి తెలుసుకోగలరు. మరియు వారి సమస్యలను వివరించడమైనది.

19.2 తెగ - నిర్వచనం - వివరణ

ఒక సామాజిక సమూహం నిర్ణీత ప్రాంతానికి పరిమితమై ఉండి, అంతర్వివాహ సమూహంగా ఉండి, కొన్ని ప్రత్యేక ప్రకార్యాలు కలిగి ఉండి, గిరిజన నాయకులచే పాలింపబడుతూ, ఒక బాషగాని, ఒకే మాండలికాన్ని గాని మాట్లాడుతూ, గిరిజన సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు కట్టుబడి ఉండి, ఆ సమూహంలోని వారందరూ సాదృశ్యత (Homogenity) భావంతో కలసి ఉండేదే 'ఒక తెగ' - (మజుందార్; 1958.)

షెడ్యూల్డ్ తెగలు (Scheduled Tribes)

'షెడ్యూల్డ్ తెగలు (Scheduled tribes) అనే పదం మొదటిసారిగా భారదేశంలో, భారత రాజ్యంగంలో కనిపిస్తుంది. ఆర్టికల్ 366 (25) షెడ్యూల్డ్ తెగలను ఈ విధంగా నిర్వచిస్తుంది. "ఒకే విధమైన తెగలు లేదా గిరిజన సముదాయాలు లేదా సముదాయాలలోని భాగాలు లేదా సమూహాలు లేదా గిరిజన సముదాయాలన్నింటిని రాజ్యాంగం కోసం 342 వ ఆర్టికల్ క్రింద చేర్చడం జరిగింది."

తెగ - కులము

'ఒకే మాండలికమును మాట్లాడుతూ, నిర్ణీత ప్రాంతంలో నివసిస్తున్న సమూహమే తెగ"

"కొన్ని కుటుంబాలు సమ్మేళనమై, వారందరూ ఒకే పేరుతో వ్యవహరింపబడుతూ, ఒకే వృత్తిని చేపడుతూ, ఒకే బాషను మాట్లాడతూ అంతర్వివాహ సముదాయంగా వుంటూ ఒక నిర్ణీత ప్రాంతంలో నివసిస్తున్న సమూహం, "కులం"

- తెగ ఒక ప్రాంతానికి పరిమితమై ఉంటుంది. కులం భౌగోళికంగా బాగా విస్తరించి ఉంటుంది.
- తెగవో సాంప్రదాయక వృత్తి ఉండదు కులంలో సాంప్రదాయక వృత్తి ఉంటుంది.
- తెగలో సామాజిక విభేదీకరణం తరగతి పద్ధతిలో ఉంటుంది. కులంలో 'కులము' ప్రాతిపదికపై నెలకొని వుంటుంది.
- మతపరంగా తెగ నిమ్న సాంప్రదాయపు పోకడలలో ఉంటుంది. కులం ఉన్నత సాంప్రదాయంతో ఎక్కువగా పొత్తు ఉంటుంది.

19.3 భారతదేశంలో తెగల గుర్తింపు, వివరణ

స్వతంత్ర్యం రావడానికి పూర్వం గిరిజనుల గురించిన వివరణ

మన దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ముందు కాలంలోని జనాభా లెక్కలు సేకరించే అధికారులు భారతేదశంలో తెగల్ని వేరు వేరు పేర్లతోను, వివిధ రకాలైన శీర్షికల క్రిందా గుర్తించి, వివరించడం జరిగింది. 1911వ సం॥లో జనాబా లెక్కలు రూపొందించిన అధికారులు మన దేశంలో తెగల వారిని సార్వత్మవాదులు అనేపేరు క్రింద గుర్తించారు. 1921 వ సం॥రం లోని జనాభా లెక్కలలో తెగల వారిని "గిరిజన', "ఆటవిక తెగలు" అని పేర్కొన్నారు. 1931 వ సం॥పు జనాభా లెక్కలలో 'ఆదిమ తెగలు" (Primitive tribes) అనీ, 1941వ సం॥రపు జనాభా లెక్కలలో 'తెగలు' అని పేర్కొనడం జరిగింది. ఈ విధంగా చూస్తే, 1981, 1901, 1911 సంవత్సరాలలోని జనాభా లెక్కలలో సర్వాత్మవాదం, మతం అనే వాటిని ఆధారం చేసుకొని తెగలను గుర్తించడం జరిగింది. అయితే 1921, 1931 సంవత్సరాలలో సుదూర ప్రదేశాలలో నివసించడం, అతి ప్రాచీనత అనే అంశాన్ని ఆధారం చేసుకొని తెగల్ని గుర్తించడం జరిగింది. ఇక 1941వ సంవత్సరంలో తయారు చేసిన జనాభా లెక్కలలో అతి ప్రాచీనత, సుదూర నివాసం, మతం అనే మూడు ప్రమాణాన్ని ఆధారం చేసుకుని తెగల్ని గుర్తించడం జరిగింది.

BRAOU

స్వతంత్ర్యం వచ్చిన తరువాత తెగల గుర్తింపు

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత ప్రభుత్వం తెగలను అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేయడం, భారత రాజ్యంగంలో తెగల ప్రజలకు ప్రత్యేక రక్షణలు కల్పించడం జరిగింది. 1950వ సంవత్సరంలో రాష్ట్రపతిచే జారీ చేయబడ్డ ఉత్తరవు ప్రకారం తెగల జాబితాను రూపొందించడం జరిగింది. ఈ జాబితాలో ఉన్న తెగలవారిని 'షెడ్యూల్ తెగలు' అని పిలవడం మొదలైంది. 1951వ సంవత్సరపు జనాభా లెక్కలలో ఈ జాబితాలో పేర్కొన్న తెగలను గుర్తించండం జరిగింది. ఈ సమాచారం తెగల యొక్క సంఖ్యను మాత్రమే తెలియజేస్తుంది. 1961, 1971, 1981 సంవత్సరాల లోని జనాభా లెక్కలలో తెగలను పై ప్రాతిపదిక పైననే గుర్తించడం జరిగింది. దీనిని బట్టి భారత రాజ్యంగంలో షెడ్యూల్డ్ తెగల పట్టికలో ఉన్న సమూహానికి చెందిన వారిని తెగ అని నిర్వచించవచ్చు.

19.4 భారతదేశ తెగల సంఖ్య , జనాభా

భారతదేశంలో స్వతంత్ర్యానికి పూర్వం, తర్వాత తెగల సంఖ్య

1981, 1901, 1911 జనాభా లెక్కలలో తెగల యొక్క సంఖ్యను గురించిన సరియైన సమాచారం లభ్యం కాలేదనే చెప్పాలి. అయితే 1921 సం॥రపు జనాభా లెక్కలలో మన దేశంలో సుమారు 400 తెగలున్నట్లు పేర్కొనడం జరిగింది. కాగా 1931 జనాభా లెక్కలలో మన దేశంలోని తెగల సంఖ్య 350కి లోపునే ఉన్నట్లు పేర్కొనడం జరిగింది. 1941 సం॥రపు జనాబా లెక్కలలో మనదేశంలో తెగల సంఖ్య 400కి పైన దాటినట్లు ఉన్నది. ఈ జనాభా లెక్కలు ఒక దేశంలోని తెగల సంఖ్యను ఉజ్జాయింపుగానే చెప్పాయి. ఈ సంఖ్య కూడా పాకిస్తాన్, భారతదేశం విడిపోకుండా వున్న అవిభక్త భారత దేశానికి చెందినట్టిది.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలోని తెగల సంఖ్యను 1950వ సంవత్సరంలో జారీ చేయబడ్డ రాష్ట్రపతి ఉత్తర్వులో పేర్కొనడం జరిగింది. ఈ ఉత్తర్వులోని జాబితా ప్రకారం స్వతంత్ర భారతదేశంలో 212 షెడ్యూళ్ళు తెగలున్నాయి. ఈ జాబితాను 1956, 1962, 1967. 1968, 1990, 1973 లలో సవరించడం జరిగింది. ఈ సవరణ వల్ల 1950 వ సం॥లో రూపొందించిన జాబితాలో ఇచ్చిన తెగల సంఖ్య కన్నా 1971 వ సంవత్సరానికి ఈ తెగల సంఖ్య రెట్టింపయింది. 1967వ సంవత్సరంలో 'ఆంథ్రోపోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా' (Anthropological survey of India) అనే సంస్థ రూపొందించిన జాబితాలో తెగల సంఖ్య 314కు చేరింది. 1971 వ సం॥లో రాయ్‌బర్మన్ అనే మానవ శాస్త్ర వేత్త మనదేశంలో 427 తెగలున్నాయని అంచనా వేశాడు. 'ఆంథ్రోపాలాజికల్ సర్వే' వారు తమ జాబితాలో కొన్ని ఉపతెగల్ని పేర్కొనలేదు. రాయ్ బర్మన్ ఉప తెగల్ని విడిగా పేర్కొన్నాడు. ఈ కారణాల వల్ల వారి వారి అంచనాలలో తేడాలు కనిపిస్తున్నాయి. అయితే వీరెవరూ మన దేశంలోని తెగల సంఖ్యను ఖచ్చితంగా చెప్పలేకపోయారు.

స్వతంత్రానికి ముందు, తరువాత మనదేశంలోని తెగల జనసంఖ్య

మనకు స్వాతంత్ర్యం రావడానికి ముందు కాలంలో తెగల యొక్క నిర్వచనాలలో అనేక మార్పులు ఏర్పడ్డం, నియమిత కాలాలలో తెగల జాబితాలను, సవరిస్తూ వాటి సంఖ్యను పెంచడం మొదలైన కారణాల వల్ల మన దేశంలో 'తెగలకు చెందిన జనాభా' సంఖ్య కూడా మార్పులు చెందుతూ వస్తోంది. 1891 వ సంవత్సరపు జనాభా లెక్కలలో మన దేశంలో తెగలకు చెందిన ప్రజల జనాభా సంఖ్య 16 మిలియన్లుగా పేర్కొనడం జరిగింది. 1921వ సంవత్సరపు జనాభా లెక్కలలో తెగలకు చెందిన ప్రజల జనాభా సంఖ్య 16 మిలియన్లుకు పైబడి ఉన్నట్లు పేర్కొనడం జరిగింది. 1931వ సం॥రలో 22.4 మిలియన్లు ఉన్న తెగల జనాభా, 1941 జనాభా లెక్కల ప్రకారం 24.70 మిలియన్లుకు చేరుకుంది. అయితే మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశం నుండి పాకిస్తాన్ విడిపోయింది. దాని మూలంగా 1951వ సం॥రపు జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో ఉన్న తెగలకు చెందిన ప్రజల సంఖ్య 19.40 మిలియన్లు. ఈ జనాభా క్రమణా పెరుగుతూ, 1971 వ సంవత్సరానికి 38.02 మిలియన్లకు చేరుకుంది. వీరు మన దేశ జనాభాలో 6.94 శాతానికి చెంది ఉన్నారు.

BRAOU

భారతదేశ గిరిజన జనాభా

భారత దేశంలో 533 గిరిజన తెగలున్నాయి. అయితే వీటిలో చాలా తెగలు ఒక దానితో ఒకటి కలసి ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలలో కలసి నివసిస్తున్నారు. ఒరిస్సా రాష్ట్రం 62 తెగలతో ఎక్కువ గిరిజన తెగలను కలిగి ఉంది. 1991 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశ గిరిజన తెగల జనభా 67.8 మిలియన్‌లు. ఇది భారత దేశ జనాభాలో 8.1% శాతంగా ఉంది. 1951 తర్వాత గిరిజన తెగల జనాభా పెరగుతూ వస్తున్నది.

జనాభా మిలియన్‌లలో

సం॥ము	జనాభా (షె.తె)	మొత్తం జనాభా	షెడ్యూల్డ్ తెగల శాతం
1951	19.1	361.1	5.29
1961	30.1	439.2	6.85
1971	38.0	548.2	6.93
1981	51.6	685.2	7.53
1991	67.8	846.3	8.10

ఆంధ్రప్రదేశ్ - గిరిజనులు

ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనులు ఏజెన్సీ ప్రాంతాలైన ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలోను, మరియు నల్లమల అడవులలోను ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన తెగలు 33 వున్నాయి. వీరిలో యానాది, ఎరుకుల, సుగాలి, చెంచు, ఏజెన్సీ కాని ప్రాంతంలోను, మిగిలిన తెగలు ఏజెన్సీ ప్రాంతంలోను ఉన్నారు. ఐదవ పంచవర్ష ప్రణాళికలలో మొత్తం గిరిజన తెగలలో 75 తెగలను ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్‌లు (PTG) క్రింద గుర్తించి ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలలోను కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 12 తెగలను PTG ల క్రింద గుర్తించారు. గిరిజన తెగలలో అత్యధిక నిరక్షరాస్యత, జనాభా పెరుగుదల లేకపోవడం, మరియు వ్యవసాయ పూర్వదశలో ఉన్న తెగలను PTG లుగా గుర్తించడం జరిగింది.

భారత దేశం లోని రాష్ట్రాలు - ముఖ్య గిరిజన తెగలు

వ.సంఖ్య	రాష్ట్రము	ముఖ్య గిరిజన తెగలు
1.	ఆంధ్రప్రదేశ్	చెంచు, గోండ్, లంబాడి, భగతలు యానాది, కొండరెడ్డి, ఎరుకుల
2.	అస్సాం	బోరో, కచారి, మికిర్, లాలుంగ్, థభా, దిమాసా, హజోంగ్
3.	బీహార్ మరియు జార్ఖండ్	అసుర్, బంజారా, బిర్‌హోర్, కోర్వా, ముండా, ఒరౌన్ సంతాల్
4.	గుజరాత్	భిల్, ధోడియా, గోండ్, సిద్ధి, బోర్డియా
5.	హిమాచల్ ప్రదేశ్	గద్ది, గుజ్జార్, లాహౌలా, స్వాంగ్లా
6.	కర్నాటక	భిల్, చెంచు, గోండు, కురుబ, కుమ్మర, కోలిస్, కోయ, మయక, తోడా

BRAOU

7.	మధ్యప్రదేశ్	గోండ్, బైగా, కోల్, కోర్క్, పర్ధాన్, భరియా, భిల్,
8.	చత్తీస్ ఘడ్	కమార్, హల్బా, మురియా, అబుజ్ మరియు మరియా, ఒరౌన్, కన్వర్, చెర్వా, రతియా, కౌర్,
9.	మహారాష్ట్ర	భిల్, భుంజియా, చోథరా, థోడియా, గోండ్, ఖరియా, నాయక్, ఒరౌన్, పర్ధి, రత్వా
10.	మేఘలయ	గారో, ఖాసీ, జయంతియా
11.	ఒరిస్సా	బిర్‌హోర్, గోండ్, ఖోండ్, కొరువా, ముండారి, ఒరౌన్, సంతాల్, ధరువా, జువాంగ్,
12.	రాజస్థాన్	భిల్, దామోర్, గరస్థా, మీనా, సలారియా
13.	తమిళనాడు	ఇరుల, కుమ్మర, కొండకాపు, కోట, మహమలసార్, పల్లెయాన్, తోడా
14.	త్రిపుర	చక్మా, గారో, ఖాసీ, కుకి, లుసాయ్, లియాంగ్, సంతాల్
15.	పశ్చిమ బెంగాల్	అసుర్, బిర్‌హోర్, కోర్వా, లెప్చా, ముండా, సంతాల్
16.	మిజోరామ్	లుషాయ్, కుకి, గారో, ఖాసీ, జయంతియా, మికిర్
17.	అరుణాచల్ ప్రదేశ్	డాఫ్లా, ఖంప్లి, సింగ్‌ఫో
18.	గోవా	థోడి, సిద్ధి
19.	డామన్, ధయ్యూ	థోడి, మిక్కాడ, వర్లి
20.	అండమాన్ మరియు నికోబార్ దీవులు	జార్వా, నికోబారీస్, ఓంజెస్, సెంటినెలిస్, షోంపెన్స్, గ్రేట్ అండమానీస్
21.	దాద్రా మరియు నగర్ హవేలీ	థోడి, మిక్కాడ, వర్లి
22.	ఉత్తర ప్రదేశ్ ఉత్తరాంచల్	భోటి, బుక్సా, జౌన్సరి, థారు, రాజి
23.	నాగాలాండ్	వాగా, కుకి, మికిర్, గారో
24.	సిక్కిం	భుటియా, లెప్చా
25.	జమ్ము , కాశ్మీర్	చడంగ్పా, గద్రా, గుజ్జార్, గద్డి.

BRAOU

ఇప్పుడు మనం ఏయే ప్రాంతాలలో తెగలకు చెందిన జనాభా ఎక్కువగా నివసిస్తున్నారని తెలుసుకుందాం. 1991 వ సంవత్సరంలోని జనాభా లెక్కల్ని పరిశీలిస్తే మనదేశంలోని ఏయే రాష్ట్రాలలో ఎంతమంది తెగల ప్రజానీకం నివసిస్తున్నారో మనకు అర్థమవుతుంది. మన దేశంలో తెగలకు సంబంధించిన ప్రజలు మధ్యప్రదేశ్, ఒరిస్సా, గుజరాత్, రాజస్తాన్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, అస్సాంలలో ఎక్కువగా నివసిస్తున్నారు. ఇక రెండవ స్థానాన్ని ఆక్రమిస్తున్న ప్రదేశాలలో మేఘాలయా నాగాలాండ్, త్రిపురా, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్,

మిజోరాం, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, హిమాచల ప్రదేశ్, లక్ష దీవులు, అండమాన్ నికోబార్, గోవాలలో కూడా తెగల వారు ఎక్కువగా నివసిస్తున్నారు. మనదేశం మొత్తంలో ఉన్న తెగల ప్రజానీకంలో సుమారు 55 శాతం మంది, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛతీష్ గర్, ఒరిస్సా, రాష్ట్రాలలోనే నివసిస్తున్నారు.

19.5 భారతదేశంలో గిరిజన ప్రాంత వర్గీకరణ

చాలా రాష్ట్రాలలో తెగలకు చెందిన ప్రజలు కొన్ని ప్రత్యేకమైన ప్రాంతాలలో విస్తృతంగా నివసించడం జరుగుతోంది. ఈ ప్రదేశాలు కొండలతోను, అడవులతోను కూడుకుని ఉంటాయి. వివిధ రాష్ట్రాలలోను, ఈ గిరిజన తెగలకు చెందిన వారు 70 జిల్లాలో విస్తృతంగా నివశిస్తున్నారు. ఇలా తెగలు విస్తృతంగా నివసించే ప్రాంతాల్ని షెడ్యూలు ప్రాంతాలుగా (Scheduled Areas) గుర్తించడం జరిగింది. గిరిజన వాస ప్రాంతాల్ని 9 రకాలుగా వర్గీకరించవచ్చును. వాటిని గురించి తెలుసుకుందాం.

i) పశ్చిమ గిరిజన ప్రాంతం

ii) ఉత్తర ప్రాంత మరియు వాయువ్య గిరిజన ప్రాంతం

iii) కేంద్ర గిరిజన ప్రాంతం

iv) తూర్పు మరియు ఈశాన్య గిరిజన ప్రాంతం

v) ఈశాన్య గిరిజన ప్రాంతం

vi) దక్షిణ గిరిజన ప్రాంతం

vii) నైరృతి గిరిజన ప్రాంతం

viii) తూర్పు దీవుల గిరిజన ప్రాంతం

ix) పశ్చిమ దీవుల గిరిజన ప్రాంతం

BRAOU

మనదేశంలో పశ్చిమ గిరిజన ప్రాంతం గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని 17 జిల్లాలలో విస్తరించి ఉంది. ఈ గిరిజన ప్రాంతాల్లో 8.5 మిలియన్ల గిరిజన తెగల ప్రజలు నివసిస్తున్నారు. బిల్లు, డుబ్ల, గోండు, కొర్కు, కొలి, కట్టారీ, పర్ధివఘ్ని, వర్లీ, అనే తెగలు పశ్చిమ గిరిజన ప్రాంతంలో నివసించే ముఖ్య తెగలు.

ఉత్తర గిరిజన ప్రాంతం హిమాచల్ ప్రదేశ్‌లో ఉంది. ఇక్కడ జద్, గద్డీ, స్వంగ్లా అనే తెగలు ఇక్కడ నివసిస్తున్నారు. ఉత్తర గిరిజన ప్రాంతంలో ఒక మిలియను ప్రజలు ఈ తెగలకు చెందిన వారు ఉన్నారు.

మనదేశంలో కేంద్ర గిరిజన ప్రాంతం అనేదే మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలోని కొండ ప్రాంతాలలో విస్తరించి వుంది. ఈ ప్రాంతంలో బిల్, గోండ్ బైగా పార్టీ, సహారియా, కొర్కు అనేవి ముఖ్యమైన తెగలు. ఈ తెగలకు చెందిన 5 మిలియన్ల ప్రజలు కేంద్ర గిరిజన ప్రాంతంలో నివసిస్తున్నారు.

తూర్పు మరియు గిరిజన ఆదివాస ప్రాంతం బీహారు, మద్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో విస్తరించి వుంది. అసుర్,భైగా, భూమ్జి,గోండ్, హో, ఒరెౌన్, బిర్హోర్ అనేవి ఇక్కడ నివసించే ముఖ్య తెగలు. ఇక్కడ నివసించే తెగల జన సంఖ్య 10 మిలియన్ల కు దాటి ఉంటుంది.

ఈశాన్య గిరిజన ప్రాంతం దట్టమైన అడవులతోను, పర్వతాల తోనూ, లోతైన మైదాన ప్రాంతాలతోనూ కూడుకుని ఉంది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాంలలో ఈశాన్య గిరిజన ప్రాంతం విస్తరించి వుంది. ఈశాన్య గిరిజన ప్రాంతంలో 4 మిలియన్ల గిరిజన ప్రజలు నివసిస్తున్నారు. ఆకాస్, డాఫ్లా, కుకీ, నాగా తెగలు మొదలైన గిరిజన తెగల వారు ఇక్కడ నివసిస్తున్నారు.

దక్షిణ గిరిజన ప్రాంతం అనేది మహారాష్ట్రలోని రెండు జిల్లాలోను, మధ్యప్రదేశ్‌లో రెండి జిల్లా ల్లోనూ, ఒరిస్సాలోని కొంత ప్రాంతంలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖ పట్టణం, విజయనగర్, శ్రీకాకుళం జిల్లాలలో విస్తరించి ఉంది. బైగా, యూరియా, బగతా, కొటియా, కొండరెడ్డి, కోయ మొదలగు తెగలు ఇక్కడ నివశిస్తున్నారు. ఈ తెగల సంఖ్య 2.5 మిలియన్లు ఉంటుంది.

నైరృతి గిరిజన ప్రాంతం తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఉంది ఇక్కడ సుమారు 0.4 మిలియన్ల గిరిజన తెగల వారు నివసిస్తున్నారు.

తూర్పు ద్వీప గిరిజన ప్రాంతం అండమాను, నికోబారు దీవులలో ఉంది. ఇక్కడ 12కు మించిన గిరిజన తెగలవారు నివసిస్తున్నారు. వారి జనసంఖ్య 20 వేలుంటుంది.

పశ్చిమ దీవుల గిరిజన ప్రాంతం అనేది లక్ష దీవులు అని పిలవబడే దీవులలో పశ్చిమ ద్వీప గిరిజన ప్రాంతం ఉంది. ఇక్కడ మూడు రకాలైన గిరిజన తెగలకు చెందినవారు నివసిస్తున్నారు. వారి జన సంఖ్య 30 వేలుంటుంది.

మనదేశంలో గిరిజన తెగలు నివసించే ఈ తొమ్మిది ప్రాంతాలలోనూ వారి వారి జీవన విధానాలు భిన్నంగా ఉంటాయి. అంటే ఒక్కొక్క ప్రాంతపు గిరిజన తెగలవారు ఒక్కొక్క రకమైన జీవనాన్ని, జీవన పద్ధతుల్ని కలిగి ఉంటారు. వారి వారి శారీరక లక్షణాలూ, భాషా , జీవనస్థాయిలూ, మత తతంగాలూ, విశ్వాసాలూ, సామాజిక జీవన విధానాలూన, ఒక్కొక్క రకంగా వుంటాయి. వాటిని గురించి తెలుసుకుందాం: పశ్చిమ ప్రాంతంలో ఉండే గిరిజన తెగలవారు ప్రోటో - అస్ట్రలాయిడ్ (Proto Austroloid) జాతికి చెంది ఉంటారు. వీరిలో ఇండో - యూరోపియన్ (Indo-European) భాషా కుటుంబానికి చెందిన భాషను మాట్లాడతారు. ఆహార సేకరణ, పశుపోషణ, కూలీ చేసుకోవం వీరి ఆర్థిక విధానం. వీర మతం హిందూ మతాన్ని పోలి వుంటుంది. ఉత్తర ప్రాంత గిరిజన తెగల వారు మంగోలు జాతికి చెంది ఉంటారు. వీరిలో టిబెటో బర్మన్ (Tibeto-Burman) భాషకు చెందిన భాషలోనూ, ఇండో - యూరోపియన్ భాషకు చెందిన భాషలోనూ మాట్లాడతారు. వీరు హిందువులే. కొందరు బహు భర్తృత్వం (Polyandry) ను అనుసరిస్తారు. వ్యవసాయం, పశుపోషణ వీరి జీవనాధారం. కేంద్ర ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారు, తూర్పు ప్రాంతాలలో నివసించే గిరిజన తెగల వారు ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతికి చెంది ఉంటారు. వీరు ముండా (Munda) భాషలోనూ, ద్రవిడియన్ భాషకు చెందిన భాషలోనూ, ఇండో యూరోపియన్ భాషలోనూ మాట్లాడతారు. ఆహార సేకరణ, పశుపోషణ,మారక వ్యవసాయం (Shifting cultivation) గనులలోనూ, పరిశ్రమలలోనూ పనిచేయడం మొదలగు వాటి ద్వారా జీవనోపాధి జరుపుకుంటారు. ఈశాన్య ప్రాంతంలో నివసించే తెగల వారు మంగోలు జాతికి చెంది వుంటారు. వీరు సాధారణంగా టిబెటో-చైనీస్ (Tibeto-chinese) భాషను ఉపయోగిస్తారు. వీరు మారక వ్యవసాయాన్ని చేస్తూంటారు. బౌద్ధమతం, క్రైస్తవ మతం, కొంత పరకూ హిందూమతం అనేవి ఇక్కడ గిరిజన తెగల వారు అనుసరించే మతాలు.

దక్షిణ ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారు ప్రోటో - ఆస్ట్రలాయిడ్ జాతి లక్షణాల్ని కలిగి వుంటారు. వీరు ద్రావిడ భాషలోనూ, ముండా భాషలను, మాట్లాడతారు. ఆహార సేకరణ మారక వ్యవసాయం, స్థిర వ్యవసాయం, పశుపోషణ అనేవి ఇక్కడ గిరిజన తెగల ఆర్థిక విధానం. వీరి మతం హిందూమతంలోని అనేక లక్షణాల్ని కలిగి ఉంటుంది.

నైరృతి ప్రాంతంలో నివసించే గిరిజన తెగలవారి జీవితం దక్షిణ ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారి జీవితాన్ని పోలివుంటుంది. అయితే ఇక్కడి ప్రజలు ద్రావిడ భాషను మాత్రమే మాట్లాడుతారు. ఇక్కడ నివసించే తోడా తెగలవారు నార్డిర్ (Nordic) జాతి లక్షణాల్ని కలిగి వుంటారు.

పశ్చిమ ద్వీప ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారు ద్రావిడ, ఊర్దూ భాషలలో మాట్లాడతారు. వీరి మతం ఇస్లాం మతం, చేపలు పట్టడం, తోటలు పెంపకం వీరి ముఖ్యవృత్తి. తూర్పు ద్వీప ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారు ఆస్ట్రో - ఆసియాటిక్ (Austro - Asiatic) భాషకు చెందిన భాషను మాట్లాడుతారు. చేపలు పట్టడం, ఆహార సేకరణ అనేవి వీరి జీవనాధారాలు.

BRAOU

19.6 భారతీయ తెగల భౌగోళిక విస్తరణ

మన దేశంలో తెగలు వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉన్నాయి. ఈ తెగలు వివిధ మండలాలలోను, వివిధ ప్రాంతాల లోను, వివిధ భౌగోళిక ప్రదేశాలలోనూ, విస్తరించిన పద్ధతిని గురించి అనేకమంది మానవ శాస్త్ర వేత్తలు వివరించారు. వారి వివరణలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

గుహా అనే మానవ శాస్త్ర వేత్త మన దేశంలోని తెగల భౌగోళిక విస్తరణ గురించి అధ్యయనం చేసిన మొదటి మానవ శాస్త్రవేత్త. గుహ మన దేశంలోని తెగల మండలాన్ని మూడు రకాలుగా వర్గీకరించాడు. అవి ఏమిటంటే

1. ఉత్తర మరియు ఈశాన్య మండలం

2. కేంద్ర లేక మధ్య మండలం

3. దక్షిణ మండలం.

i) ఉత్తర మరియు ఈశాన్య మండలం : తూర్పు కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తర భాగం, సిక్కిం, డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని జిల్లాలు, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర, మిజోరామ్, మేఘాలయ ఈ మండలంలో ఉన్నాయి. ఈ మండలంలో అకా, దఫ్లా, వివిధ నాగా తెగలు, కుకీ, గారో, ఖాసీ, భోటియా, ఖాసా మొదలైన తెగలు ఈ మండలంలో నివసిస్తూ ఉన్నాయి.

ii) కేంద్రీయ లేక మధ్య మండలం : ఈ మండలం మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ లతో ఈ మండలం ఉంటుంది. ఈ మండలంలో గదబ, ఖరియా, సంతాల్, భిల్, గోండ్ మొదలగు తెగవారు నివసిస్తూ వుంటారు.

iii) దక్షిణ మండలం : ఈ మండలం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలలో ఉంది. చెంచులు, కొండరెడ్లు, తోడాలు, ఇరులు, కురుంబా, కాదర్ మొదలైన తెగలవారు ఈ ప్రాంతాల్లో నివసిస్తున్నారు.

మజుందార్, మదన్ అనే మానవశాస్త్ర వేత్తలు కూడా గుహా పేర్కొన్న విధంగానే మన దేశంలోని తెగల భౌగోళిక విస్తరణ గురించి పేర్కొన్నారు. అయితే దూబే మన దేశాన్ని 1) ఉత్తర ఆగ్నేయ మండలం 2) మధ్య మండలం 3) దక్షిణ మండలం 4) పశ్చిమ మండలం అనే నాలుగు రకాలైన భౌగోళిక మండలాల్ని వర్గీకరించాడు. దీని గురించి తెలుసుకుందాం.

ఉత్తర మరియు ఈశాన్య మండలం అనే దూబె వర్గీకరణ గుహా వర్గీకరణను పోలి వుంటుంది. అదేవిధంగా దూబే ప్రతిపాదించిన దక్షిణ మండం కూడా గుహా ప్రతిపాదన వలెనే ఉంటుంది. అయితే దూబే ప్రతిపాదించిన మధ్య మండలం, పశ్చిమ మండలం, అనేవి కొంత భేదాన్ని కలిగి ఉన్నాయి. దూబే మధ్య మండలం నుండి రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర అనే రాష్ట్రాలను వేరుపరచాడు. ఈ రాష్ట్రాలన్నీ గుహా ప్రతిపాదించిన కేంద్ర లేక మధ్య మండలంలో ఉన్నాయి. ఈ రాష్ట్రాన్ని దూబే తాను ప్రతిపాదించిన పశ్చిమ మండలంలో చేర్చడం జరిగింది.

19.7 గిరిజన సమస్యలు (TRIBAL PROBLEMS)

సామాజిక, సాంస్కృతిక, విద్యా, రాజకీయ, పరిపాలన, వ్యవసాయ సంబంధిత సమస్యలు వీరు ఎదుర్కొంటున్నారు. బ్రిటిష పాలకులు, హిందూ జమీందారు, వడ్డీవ్యాపారులు గిరిజనుల జీవితాలలోకి ప్రవేశించకముందు గిరిజనులలో దృఢమైన సముదాయ జీవనభాగం ఉండేది. 'గిరిజనుల ఋణగ్రస్తత వారి దివాళా తనానికి, దోపిడికి దారితీసింది. గిరిజనులకు జమీందారులు, వడ్డీ వ్యాపారస్తులు ఎక్కువ వడ్డీలకు రుణాలివ్వడం, ఆ అప్పులను వారు తీర్చలేక చివరకు తమ భూములను పోగొట్టుకోవడం జరుగుతున్నది. హిందూ జీవన విధానాన్ని మత సంస్కారాలను అవలంబించిన గిరిజనులు హిందువుల మాదిరిగానే చేయడానికి ఎంతో డబ్బులను ఖర్చు పెట్టవలసి వచ్చింది. హిందూ మతంలోకి మారడం కూడా రుణగ్రస్తులకు, దోపిడీ తనానికి దోహదం చేసింది. కాని వారు హిందూ

BRAOU

సమాజంలో తక్కువ హోదా పొందారు. భారతదేశంలో గిరిజనాభివృద్ధికి వ్యవసాయ సమస్యలు ప్రధానమైనవి. "గిరిజనుల" వెనుకబడినతనం, రుణగ్రస్తత వలన భూమి అన్యాక్రాంతం సమస్య ఏర్పడినది. దారిద్ర్యం, నిరుద్యోగం, రుణగ్రస్తత, వెనుకబడినతనం, అజ్ఞానం. వంటి వాటికి సంబంధించిన తీవ్రమైన సమస్యలవల్ల భూ కమతాలు తగ్గిపోతున్నాయి. ఈశాన్య ప్రాంతాలలో వీరి పరిస్థితి చాలా సంగాలుగా కల్లోల పరిస్థితిలో ఉంది. భారతదేశంలో అన్ని ప్రాంతాలల్లో గిరిజన పరిస్థితి ఒకే రకంగా రాదు. వీరి యొక్క ఆర్థిక వ్యవస్థ చాలా చోట్ల ఆదిమ తరహాకు చెందింది. 50 శాతం కంటే ఎక్కువ గిరిజనులు ఉన్న ప్రాంతానికి గిరిజన ప్రాంతంగా ప్రకటించవలసి ఉంటుందని యు.యస్. డేబర్ కమీషన్ సిఫారసు చేసింది. అంతేకాదు ప్రాథమిక స్థాయి వ్యవసాయం, ఆధునిక వృత్తులు ముఖ్యంగా పరిశ్రమల్లో ఉపాది, వ్యవసాయం, అడవులు, జీవన వనరులుగా ఉండటం లాంటి వాటిని అల్లిక ప్రమాణాలుగా సూచించడం జరిగింది.

భారతదేశంలోని గిరిజనుల సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక సమస్యలను గురించి ఘర్యే అనే శాస్త్రవేత్త క్రింది విధంగా పేర్కొన్నారు.

1) **పరిశ్రమల స్థాపనకోసం గిరిజన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం.**

2) **గిరిజనుల జనాభాల్లో తరుగుదల**

3) **సామాజిక - ఆర్థిక వెనుకబడిన తనం వలన భూమిని అన్యాక్రాంతం చేయడం**

4) **ఋణ గ్రస్థత**

పరిశ్రమలను స్థాపించడంకోసం గిరిజనుల భూములను స్వాధీనం చేసుకోవడం ద్వారా బీహార్, ఒరిస్సా మరికొన్ని ఇతర రాష్ట్రాలలోని కొన్ని చోట్ల గిరిజనులను నిర్వాసితులుగా చేయడం జరిగినది. కాని, గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాది సమకూర్చడం జరుగలేదు. కరువు కాటకాలు సర్వసాధారణంగా వీరికి సమస్యలైనాయి.

కొన్ని ప్రాంతాలలోని గిరిజనులు ఈనాటికీ పోడు వ్యవసాయమే చేస్తున్నారు. ఇది వారికి సంప్రదాయంగా కొనసాగుతుంది. వీరికి ప్రత్యామ్నాయ విధానం లేక పోవడం వలన వారు ఈ పోడు వ్యవసాయ విధానాన్ని కొనసాగిస్తున్నారు. ఇది లాభ సాటికాదు. కాని, అడవులు, భూమి క్రమ క్షయానికి కారణమవుతున్నాయి. గిరిజనుల సమస్యలను పరిష్కారానిగాను, విలీన వాదాన్ని S.C. రాయ్ బలపర్చాడు. పృథక్కరణ వాదాన్ని (Isolation theory) హట్టన్ ప్రసారం చేసాడు. విస్తృత సమాజంతో సంబంధం ఏర్పరచుకుంటే సర్దుబాటు, సాంస్కృతిక విగాతం, గిరిజన సామాజిక వ్యవస్థ, సముదాయ జీవనానికి భంగం వంటి సమస్యలను సృష్టిస్తుంది. ఎందుకంటే అస్పృశ్యత, అపవిత్రత, ఎక్కువ తక్కువ హోదా వంటివి గిరిజన జీవితాలలోకి ప్రవేశించాయి. గిరిజన జీవితంలోకి గిరిజనేతరులు ప్రవేశించడం వల్ల మార్కెట్ల వసతితో పాటు పరస్పర సంబంధాలు దెబ్బతాన్నాయి. అజ్ఞానం, నిరక్షరాస్యత, మూడ నమ్మకాలు, దారిద్ర్యం గిరిజనులలో ప్రధాన సమస్యలుగా మిగిలినవి.

19.7.1 పోడు వ్యవసాయం (Shifting cultivation)

గిరిజనులు ఎదుర్కొనే సమస్యలలో పోడు వ్యవసాయం ఒకటి. ఈ విధానం గిరిజనుల సామాజిక జీవనంలో అంతర్యాగమని గుర్తించాలి. ప్రభుత్వం దీనిపై నిషేధం విధించడం సమస్యగా పరిణమించింది. గిరిజనులు ఎన్నో వేల సంగాల నుండి ఈ వ్యవసాయ విధానాన్ని అవలంబిస్తున్నారు. కొంతకాలం పాటు ఒక భూమిలో వ్యవసాయం చేయడం, ఆ తరువాత కొంతకాలం పాటు ఆ భూమిని ఖాళీగా ఉంచేయడం తిరిగి మరోభూమిని ఎన్నుకోవడం ఈ పద్ధతిలో ముఖ్యాంశం. దీనిని మారక వ్యవసాయం అని కూడా పిలుస్తారు. కొండ చెరియల్లో ఉండే చెల్లును, తుప్పలను నరికివేసి, వాటిని తగల బెడతారు. భూమిపై బూడిద ఉండగానే గింజలను చల్లుతారు. తర్వాత ప్రకృతికి వదిలేస్తారు. వర్షాకాలం ప్రారంభమై చినుకులు పడటంతో విత్తనాలు చల్లుతారు. కలుపు తీయడం, ఎరువులు వేయడం లాంటి వాటిని గిరిజనులు చేపట్టరు. ఒక భూమిలో వరుసగా ఒకటి. రెండుసార్లు కన్నా ఎక్కువగా విత్తనాలు చల్లరు. ఎందుకంటే ఒకటి రెండు పంటల తర్వాత భూమి నిస్సారమవుతుంది. నిస్సారమైన ప్రాంతాన్ని వదలి మరో ప్రాంతాన్ని ఆశ్రయిస్తారు. కొన్నేళ్ళు గడచిన తరువాత తొలుత పోడు వ్యవసాయం

BRAOU

చేసిన భూమిలో చెట్లు, పొదలు మళ్ల పుష్కలంగా ఎదుగుతాయి. భూమిని నాగలితో భాదించరాదని వారి నమ్మకం. అందుకే ఈ విధానంలో భూమిని దున్నడం ఉండదు. అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఈ విదానాన్ని 'జుమ్' అని, ఆంధ్రప్రదేశ్‌లో, పోడు అని, మధ్యప్రదేశ్‌లో బేవార్ తలాదహ్య అని ఒరిస్సా కోమన్ తదా బ్రింగా అని అంటాడు.

పోడు వ్యవసాయం వల్ల ఎంతో వృక్ష సంపద వృధ అవుతున్నదన్న వాదన ఉంది. దీనివలన విలువైన అడవులు నాశనమవుతాయి. వర్షపాతం తగ్గుతుంది. భూసారం కొట్టుకొని పోతుంది. కొండ పెలయేర్లు ఎండిపోతాయి. పంట భూములు కోతకు గురవుతాయి. అటవీ ఉత్పత్తులు తగ్గిపోతాయి. ఈ విధమైన సమస్యలకు పోడు వ్యవసాయమే కారణం అనే భావన తప్పు. పోడు వ్యవసాయం గిరిజనులు జీవన రతి అని గుర్తించాలి. వారి భౌగోళిక అవసరాలకు ఇది అనుగుణమని మరచిపోకూడదు.

పోడు వ్యవసాయం

	గిరిజనుల వాదన		గిరిజనేతరుల వాదన
1.	దీనికి గొడ్డలి, పార, గునపం, కొడవలి లాంటి చిన్న పనిముట్లు చాలు	1.	పంట దిగుబడి తక్కువ. గిరిజనులకు అనేక సమస్యలు తెచ్చిపెడుతోంది.
2.	నాగలితో వ్యవసాయం చేస్తే ఖరీదైన పనిముట్లను కొనుగోలు చేయాలి.	2.	అడవులు నాశనం అవుతాయి.
3.	క్రమం తప్పకుండా పని చేయాల్సిన అవసరం ఉండదు.	3.	వర్షపాతం తగ్గుతుంది.
4.	తక్కువ నగదు చాలు	4.	భూసారం కొట్టుకుపోతుంది.
5.	తరతరాలుగా దున్నేదే	5.	కొండ పెలయేళ్ళ దిశలు మారడం, ఎండి పోవడం జరుగుతుంది.
6.	నాగలితో దున్నడానికి అనువుగా లేని ప్రాంతాలకు ఇదే అనువు	6.	అటవీ ఉత్పత్తులు తగ్గుతాయి.
7.	ఒకే భూమిలో అనేక పంటలు పడించవచ్చు.		

BRAOU

19.8.2 విద్య (Education)

గిరిజనులు అనుభవిస్తున్న అనేక సమస్యలకు మూలకారణం వారు విద్యావిహీనులు కావడమే. విద్య లేకపోవడం వల్ల వడ్డీ వ్యాపారుల వల్ల అయితేనేమి తీవ్రంగా దోచుకోబడుతున్నారు. విద్య లేకపోవడంతో కొత్త ఆర్థిక అవకాశాలను వినియోగించుకోలేక పోతున్నారు.

1931లో దేశంలోని గిరిజనుల్లో 0.7 శాతం అక్షరాస్యులు 1981లో ఇది 11 శాతానికి పెరిగినది. అయినప్పటికీ జాతీయ సరాసరి అయిన 46కు చాలా తక్కువ. స్త్రీలలో విద్య చాలా దయనీయంగా ఉంది. ఐతే ఈశాన్య భారతంలో మిషనరీల ప్రభావం వల్ల విద్య వారిలో చెప్పుకోతగ్గరీతిలో ఉంది. స్త్రీలలో అక్షరాస్యులు మిజోరాంలో 51.12 శాతం ఉంటే, రాజస్థాన్‌లో 1.19 శాతం ఉన్నారు.

ముఖ్య కారణాలు

1) **సాంఘిక మతపర కారణాలు :** గిరిజన తెగల్లో ఇప్పటికీ చదుపకుంటే మగపిల్లలు ఎదురు తిరుగుతారని, ఆడపిల్లలు ఆధునికంగా తయారై చెడిపోతారని అభిప్రాయం ఉంది. విద్యా వంతులైన కొందరు గిరిజన యువకులు ఉద్యోగాలు రాంగానే తమ తెగవారిని వదిలి వెల్లడం తల్లిదండ్రులకు దూరమవడం నచ్చదు. గిరిజనులలో మూఢ విశ్వాసాలు అచారాలు కూడా విద్యావ్యాప్తికి ఆటంకంగా ఉన్నాయి.

2) **ఆర్థిక కారణాలు** : చాలా మంది గిరిజనులకు రెక్కాడితే కాని డొక్కాడదు. బాల బాలికల్ని పాఠశాలకు పంపించడమంటే సాంప్రదాయంగా వస్తున్న శ్రమ విభజన దెబ్బతీయడమే పిల్లలను బడికి పంపిస్తే, ఆ పిల్లలు కుటుంబానికి అందించే సహాయం పోవడమే కాక, తల్లిదండ్రులు పిల్లవాని ఆలనాపాలనా, ఆహార అవసరాలు తీర్చవలసి వస్తుంది. ఇది కుటుంబంపై అపారమైన భారం పడుతుంది. ప్రస్తుత విద్యా వ్యవస్థ ప్రకారం పది, పదిహేను సం॥లు గడిస్తే తప్ప విద్య వల్ల ఫలితాలు కుటుంబానికి రావు.

3) **విద్యా విధానం** : గిరిజన సమాజాలకు ఒక స్పష్టమైన విద్యావిధానం - అనేది లేదు. అనేక కమిటీలు, కమీషన్‌లు చాలా సిఫారసులు చేసినప్పటికి ప్రత్యేకంగా ఒక విధానం అనేది రూపకల్పన జరుగలేదు. రాష్ట్రంలో ప్రాంతానికి, ప్రాంతానికీ, రాష్ట్రానికి, రాష్ట్రానికీ విభిన్నంలో తేడాలున్నాయి. కొన్ని రాష్ట్రాలలో పాఠశాలలు విద్యా శాఖ క్రింద, మరికొన్ని రాష్ట్రాలలో సాంఘిక సంక్షేమ మంత్రిత్వ శాఖలో ఉన్నాయి.

4) **మాధ్యమం** : గిరిజన ప్రాంతాలలో బోధనా మాధ్యమం కష్టతరం. వారి యొక్క మాతృభాషలో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవాలి. వారికి కొత్తగా అనిపించే భాషలో పాఠాలు చెబితే అర్థం కావు. రాజ్యాంగం 350 నిబంధన ప్రకారం భాషాపర మైనారిటీలకు మాతృభాషలో విద్యాబోధన చేయాలి. గిరిజన ఉపాధ్యాయులను నియమించాలి. వారు దొరికనపుడు గిరిజన భాష తెలిసిన గిరిజనేతరులకు ప్రాముఖ్యం ఇవ్వాలి.

5) **అనువైన ఉపాధ్యాయులు** : గిరిజన విద్యా బోధన చేయడానికి నియమితులైన ఉపాధ్యాయులలో పలువురికి గిరిజన జీవితం మీద సరి అయిన అవగాహన లేదు. గిరిజన ప్రాంతాలలో పనిచేసే అధ్యాపకులకు గిరిజన జీవితం గురించి, సంస్కృతి గురించి క్షుణ్ణంగా తెలియాలని షెడ్యుల్డు ప్రాంతాలు, తెగల కమీషన్ అభిప్రాయ పడినది. గిరిజన భాష తెలిసినవారిని, గిరిజన తెగల నుండి వచ్చిన వారినే అధ్యాపకులుగా నియమించడం ఉత్తమమని, గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక కేడర్ అధ్యాపకులు ఉండాలని అందుకోసం కొన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని, గిరిజన విద్యను ప్రోత్సహించడానికీ అన్ని చర్యలు తీసుకోవలసి కమీషన్ సిఫారసు చేసింది.

6) **వసతుల కొరత** : గిరిజన ప్రాంతాలలో చాలావరకు విద్యాసంస్థలు లేవు, హాస్టళ్ళు లేవు. పాఠశాలలు తెరచిన బిల్డింగ్‌లు ఉండవు. నిర్వహణ సరిగా లేకపోవడం, ధనదుర్వినియోగం నిధుల కొరతవల్ల అనేక పాఠశాల భవనాలు తరగతులు నిర్వహించడానికి అనుగుణంగా లేవు. స్కాలర్‌షిప్‌లు, పుస్తకాలు మొ॥ లేకపోవడం జరుగుతుంది.

పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కూడా మరో సమస్య. పలు గిరిజన పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలు. అందువల్ల పాఠశాలలు సరిగా జరగవు. దీంతో విద్యార్థులకు ఆసక్తి పోతుంది.

19.7.3 పారిశ్రామీకరణ, పట్టణీకరణ ప్రభావం

గిరిజనులు నివసించే ప్రాంతాలలో అపారమైన అటవీ సంపద కాకుండా ఖనిజ సంపద కూడా ఉంది. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగమైన పారిశ్రామికీకరణకు ఈ ప్రాంతాలు బాగా ఉపయోగపడుతున్నాయి. భారీ పరిశ్రమలు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు పెద్ద మొత్తంలో స్థలం అవసరం - అందువల్ల ఎంతో మంది గిరిజన గ్రామాలను ఖాళీ చేయడం జరిగింది. పారిశ్రామికీకరణ ఫలితంగా పట్టణీకరణ ఏర్పడింది. గిరిజనులకు పట్టణాలతో సంబంధాలు ఏర్పడ్డాయి. గిరిజనులకు పట్టణాలతో సంబంధాలు ఏర్పడినవి. పాశ్చాత్యకరణకు అలవాటుపడ్డ పట్టణ వాసులతో గిరిజనులు కలవడం మూలంగా, వారి జీవిత విధానాల మీద, సంస్కృతి మీద ఎన్నో మార్పులను తెచ్చింది. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందడంతో రవాణా సౌకర్యాలు, సినిమాలు మొ॥ బాగా పెరిగాయి. వీటి ప్రభావం గిరిజనులు మీద బాగా ఉంది. కలసి మెలసి అన్యోన్యంగా ఉండే గిరిజనులు, ఇప్పుడు ఎవరికి వారే స్వార్థప్రయోజనాలలో బ్రతుకుతున్నారు.

BRAOU

సామాజిక ప్రభావం : పట్టణ సంస్కృతి ప్రభావం వల్ల గిరిజనులు వారి సంప్రదాయాలను సంస్కృతులను అనుకరించడం వల్ల సామాజిక వ్యవస్థల మీద తమ ప్రభావం ఉంది. సాంప్రదాయ వివాహ పద్ధతులు పోయాయి. పెద్ద మొత్తంలో కట్నాలు, పెళ్ళికి ముందు, తర్వాత ఏర్పడే లైంగిక సంబంధాలవల్ల వైవాహిక జీవితంలో స్థిరత్వం పోయినది. కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. ఉమ్మడి కుటుంబాలు కేంద్ర కుటుంబాలుగా మారుతున్నాయి. బంధుత్వాలు అంత గట్టిగా లేవు.

ఆర్థికంగా : గిరిజనులకు స్వయం సంవృద్ధి ఆర్థిక వ్యవస్థ ఉండేది. వేట, చేపలు పట్టడం, పోడు వ్యవసాయం మొ॥ రకాలుగా వారి ఆర్థిక వ్యవస్థ ఉండేది. పారిశ్రామికీకరణ; పట్టణీకరణ వల్ల గిరిజనులు సాంప్రదాయ వృత్తులను వదలివేసి ఉద్యోగాలకోసం పరుగులు పెడుతున్నారు. ఈ విధంగా వారి ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. అటవీసంపద అయిన తూనె, కుంకుళ్లు మొ॥ వాటితో వారు వ్యాపారం సాగించేవారు. మార్కెటింగ్‌కు సౌకర్యాలు ఏర్పడటంతో వారిక ఎక్కువ డబ్బులు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అవి దళారుల చేతిలో పోతుంది. ఐతే మార్కెట్ బాగుండటంతో డబ్బులు పుష్కలంగానే వస్తున్నాయి.

మతపర, సాంస్కృతిక : పట్టణీకరణ వల్ల గిరిజనులు మతపరంగా బాగా ప్రభావితం అయ్యారు. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో క్రిష్టియన్ మిషనరీల ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. క్రైస్తవుల ఆచార వ్యవహారాలయితేనేం, ఆంగ్ల విద్య వ్యాప్తి, స్కూళ్లు మొ॥ ప్రారంభించారు. దీనివలన సాంప్రదాయంగా వస్తున్న గిరిజనుల సంస్కృతులు పోయాయి. మూఢ నమ్మకాలు మొ॥ వాటిని తీసివేయడానికి ప్రయత్నించారు. గిరిజనులు ప్రార్థించే దేవతల టోటెమ్ ప్రాముఖ్యత పోయింది. టాబూలు పాటించడం లేదు. సాంస్కృతికంగా గిరిజనుల ముఖ్య విషయమైన యువత నిద్రశాలలు క్షీణించినాయి.

రాజకీయంగా : అన్ని విషయాలు లాగే రాజకీయ వ్యవస్థ కూడా మార్పులు చోటు చేసుకున్నాయి. గ్రామ పెద్దను గౌరవించే పద్ధతులు పోయాయి. కుల పంచాయితీలు దాదాపు పూర్తిగా నాశనం అయ్యాయి. వేటి స్థానంలో కోర్టులు, చట్టాలు అమల్లోనికి వచ్చినాయి. అధికారవికేంద్రీకరణకు పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడినవి. పోలీసులు, చట్టాలు మొ॥ ఏర్పడ్డాయి.

ప్రభుత్వ చర్యలు : స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వం అటవీ సంపదను, ఖనిజ సంపదను వినియోగించుకోవడానికి ఎన్నో చర్యలను తీసుకుంది. దేశ ఆర్థిక అభివృద్ధికి ఇది ఎంతో అవసరం. ఈ ప్రాజెక్టులు దేశానికి వర ప్రసాదం వంటివే. అయితే అందుకోసం గిరిజనులను బలి చేయడం సరికాదు. భారీ పరిశ్రమల స్థాపనకు అనేక గ్రామాలు ఖాళీ చేయించినపుడు పునరావాసానికి, ఉద్యోగ అవకాశాలను ఎన్నో చర్యలు తీసుకుంది.

1) గిరిజన భూములను ఆక్రమించకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. తప్పని సరి పరిస్థితులలో ఆక్రమణ జరిగితే వారికి పునారావాసం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

2) ఎంతభూమిని కోల్పోయారో అంతభూమిని, అవసరమైతే ఎక్కువ భూమిని వారు కోరకున్న చోట ఇవ్వడం.

3) గిరిజన కార్మికులందరికి ఉద్యోగావకాశాలు కల్పించడం. నైపుణ్యతలేని కార్మికులను తీసుకోవడం అవసరమైతే శిక్షణ ఇచ్చి నైపుణ్య కార్మికుడిగా తీసుకోవడం.

ఐతే ప్రభుత్వ చర్యల సరిగా లేవు. గిరిజనులకు ప్రత్యామ్నాయం చూపించి పునరావాసం కల్పించడం చాలా తక్కువ స్థాయిలోనే జరిగింది. బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలో 62,494 కుటుంబాలు నిరాశ్రయం కాగా 19,561 కుటుంబాలకు మాత్రం ప్రత్యామ్నాయంగా భూమి కేటాయించినట్లు దేబర్ కమీషన్ పేర్కొంది.

19.7.4 సంస్కృతి సంపర్కం - సమస్యలు - సాంస్కృతిక పరివర్తన

భారతీయ గిరిజనులకు వివిధ కారణాల వల్ల ఇతర సమాజాలలో సంబంధాలు ఏర్పడుతున్నాయి. ఇదివరలో వారు పృథక్కరణ దశలో ఉండేవారు. కాని ఈ క్రింది కారకాలు వారు ఇతర సమాజాలతో సంపర్కాలు ఏర్పరచుకునేందుకు అవకాశమిస్తున్నాయి. 1. సంప్రదాయ కారకాలు 2. ఆధునిక కారకాలు

BRAOU

హిందూ సమాజంలో సంపర్కం మొదటి రకానికి చెందింది. ఆధునిక కారకాలలో పారిశ్రామికీకరణ, నగరీకరణ, గిరిజనాభివృద్ధి పథకాలు, క్రైస్తవ మతం, సమాచార సౌకర్యాలు, పంచాయితీరాజ్ వ్యవస్థ తరితరాలు ఆధునిక కారకాల్లో ముఖ్యమైనది. సంస్కృతి సంపర్కం వల్ల గిరిజనులు వివిధ మార్పులకు గురి అవుతున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు వల్ల సాంస్కృతిక పరవర్తన వేగం పుంజుకుంది.

హైందవీకరణ : హిందుపులకు, వారి పరిసరాల్లో నివసించే గిరిజనులకు సంబంధాలు అనాదికాలం నుంచి ఉన్నవే. అయితే ఆయా సంబంధాల స్వభావం, ప్రభావం, లక్షణాలు ఇవన్నీ వివిధ ప్రాంతాల్లో విభిన్న విధాలుగా ఉంటుంది. హైందవీకరణ ఫలితంగా వివిధ తెగలు హిందూ కుల వ్యవస్థల్లోని కొన్ని కులాలతో విలీనం చెందాయి. ఈ అంశాన్ని DN మజుందార్ (1962) శ్రీ వాత్సవ 1958లు తమ అధ్యయనాలలో నిరూపించారు. హిమాలయాల్లోకి దారు, ఖాసా తెగలు ఇప్పటికీ కొన్ని తెగల లక్షణాలు కలిగి ఉన్నాయి. అయినా పరిశీలనల్లో ఉన్న హిందువులు వారిని క్షత్రియులుగా పరిగణించారు. వీరు యజ్ఞోపవేతం ధరించడం ఆరంభించారు. ఠాకూరులతో వైవాకీక సంబంధాలు ఏర్పరచుకున్నారు. హిందూ సంప్రదాయపు ఛాయలను ఆలవరచుకున్నారు. దీంతో వీరు ఠాకూరులుగా పరిగణింపబడ్డారు.

మధ్య హిమాలయాలలోని ఖాసాలు, రాజపుత్ర బ్రాహ్మణులను అనుకరిస్తున్నారు. 1935 లో మధ్య ప్రదేశ్‌లోని భూమి రాజులు క్షత్రీయ సంఘం ఏర్పరచుకుని క్షత్రీయ హోదాకై కృషి సలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని బారీలు బ్రాహ్మణ హోదాకై పోటీ పడుతున్నారు. కొన్ని తెగలు హిందూ కులవ్యవస్థలో క్రియ వర్గాలలో సమైక్యం అయ్యాయి. ఉదా॥ కోల్ తెగ మరికొన్ని తెగలు హిందూమతంలోకి కొన్ని లక్షణాలను పొంది ఎంపిక అయిన సంస్కృతీకరణను పొందాయి. అని కులక్రమశ్రేణిలో ఏ స్థాయిని పొందకుండా మిగిలిపోయాయి.

క్రైస్తవ మతం : గిరిజనుల సాంస్కృతిక పరివర్తనకు ముఖ్యమైన కారణాలలో క్రైస్తవ మత ప్రభావం ఒకటి. ఇది ఆంగ్లేయుల పాలనలో ఆవిర్భవించినది. ఖాసీలలో 1813లో బదావన్‌లలో 1850లోనూ, భిల్‌ల్లో 1880 లోనూ క్రైస్తవ మిషనరీలు మత ప్రచార కార్యక్రమాలు ప్రారంభించాయి. తొలుత మత మార్పిడి కుటుంబ స్థాయిలో జరిగింది. తర్వాత సామూహిక మత మార్పిడిలు జరిగాయి. అయితే ఇది కేవలం మత సంబంధమైనది కాదు. వారి పండుగలు మత సంస్కారాలు, ఆర్థిక వ్యవస్థ జీవన విధానం ఇవన్నీ క్రైస్తవ మిషనరీల ప్రభావానికి లోనయ్యాయి. మొట్టమొదటి సారిగా అనేక గిరిజన సమాజాలు ఒక మతం కిందకు చేరాయి. వారికి విద్య,వైద్యపరమైన సేవలను మిషనరీలు అందించాయి. పాఠశాలలు, అనాథ శరణాలయాలు, వృత్తికేంద్రాలు, ఆసుపత్రులు స్థాపించాయి. ఈ క్రైస్తవ మతసంస్థల కార్యకలాపాలు ముఖ్యంగా ఈశాన్య, మధ్య భరతదేశాల్లో కేంద్రీకృతమయ్యాయి. గిరిజనులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను నేర్పి, అనుబంధ వృత్తుల ద్వారా అదనపు ఆదాయం వచ్చే మార్గాలను అందించడమే కాకుండా, సహకార పరపతి సంఘాలను సైతం స్థాపించాయంటే ఈ మిషనరీలు నిర్వహించిన పాత్రను అర్థం చేసుకొనవచ్చును.

సాంఘిక సాంస్కృతిక మార్పులు : పారిశ్రామికీకరణ వల్ల ఆవాసాలు కోల్పోయిన గిరిజనులు పరిశ్రమల్లో కూలి పనిచేయడాన్ని వృత్తిగా స్వీకరించారు. వీరు పారిశ్రామిక ప్రాంతాల్లో స్థిరనివాసం ఆరంభించారు. పరిసర గిరిజన వ్యవసాయదారుతో పోలిస్తే వీరు నెలసరి వేతనాలతో క్రమబద్ధమైన ఆదాయాన్ని పొందుతున్నారు. వ్యవసాయంపై ఆధారపడి వారికన్నా వీరు ఎక్కువ సంపాదిస్తున్నారు. దీంతో ఇక్కడ కొంతవరకు ఆర్థిక వ్యత్యాసాలు పచ్చి సంబంధాలు సన్నగిల్లుతున్నాయి. ఆర్థికపరంగా అభివృద్ధి చెందడంతో వారి వేష భాషల్లో మార్పు వచ్చింది. ఇతర కులాలను చూసి వారి నుండి సరికొత్త అలవాట్లు అలవర్చుకొంటున్నారు. పండుగలు పబ్బాలకే కాకుండా వివాహాలను కూడా కుల సంప్రదాయాల పద్ధతిలో జరుపుకుంటున్నారు. స్త్రీలు సైతం పరిశ్రమల్లో కూలీలుగా చేరుతున్నాయి. దీంతో వీరు స్వేచ్ఛ పొందుతున్నారు. వైవాహికేతర, వివాహపూర్వ సంబంధాలు కొంతవరకు కనమరుగయ్యాయి.

19.7.5 ఆరోగ్య పరిస్థితులు (Health conditions)

గిరిజనులు ఆరోగ్య పరిస్థితులు కూడా ఒక ప్రధాన సమస్య. వివిధ కారణాలు వల్ల వీరు అంటు వ్యాధులకు గురి అవుతున్నారు. నేటీద్వారా వ్యాపించే రోగాలవల్ల వీరి ప్రాణాలకు ముప్పు వాటిల్లోతుంది. పేగులకు, జీర్ణశయానికి, చర్మానికి సంబంధించిన వ్యాధులకు వీరు గురవుతున్నారు. కలరా, నులిపురుగులు, నీళ్ళ విరోచనాలు,

BRAOU

వాంతులు, నారికురుపు లాంటి వారి బారిన కూడా పడుతున్నారు. మరోవైపు వారి పరిసరాల్లో లభించే కొన్ని ఆహార పదార్థాల్లో పోషక పదార్థాలు, ఖనిజాలు కూడా లోపించడం వల్ల వారు రోగాల బారిన పడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహార్‌లలోని కొంతమంది సుఖవ్యాధుల బారిన పడుతున్నారు. హిమాలయ ప్రాంతంలోని గిరిజనులు ఆయోడిన్ లోపం వల్ల గొంతువ్యాధి ప్రబలుతోంది. పోషకాహార లోపం వల్ల క్షయవ్యాధికి గురి అవుతున్నారు. గిరిజనులు మత్తు పానీయాలకు అలవాటు పడి ఉండడం వలన వారి ఆరోగ్యాలు బాగా క్షీణించి ఉంటాయి. నిజానికి వారి సంప్రదాయ మద్యం కొంత వరకు పోషక విలువలను కలిగి ఉంటుంది. ప్రభుత్వ లైసెన్సు పొందిన వారు ప్రభుత్వ సారాను విక్రయిస్తారు. ఇందులో పోషక విలువలు ఉండవు సరి కదా గిరిజనుల ఆరోగ్యంపై ఇది దుష్ప్రభావం చూపుతుంది. కొన్ని ప్రాంతాలలో గిరిజనులు మాదక ద్రవ్యాలకు బానిసలైన సందర్భాలు లేకపోలేదు. ఉదాహరణకు అరుణాచల్ ప్రదేశ్‌లోని సింగ్‌ఫో తెగ చాలా దారుణంగా నల్లమందుకు బానిసైంది. వారిలో సంతానోత్పత్తి శక్తి సన్నగిల్లింది. పేదరిక విషవలయంలో చిక్కుకున్నారు. మారు మూల ప్రాంతాలలో నివసించే గిరిజనుల రోగాలకు ప్రధాన కారణం దేవతల ఆగ్రహం, చనిపోయిన వారి ప్రేతాత్మల ప్రభావం అని విశ్వసించడం. వారు రోగాలు వచ్చే డాక్టర్లను కాక మంత్రగాళ్ళనూ, తాంత్రికులను ఆశ్రయిస్తారు. తనను దెయ్యం పట్టుకొన్నదని నమ్మే రోగిలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించేది పూజారి మాత్రమే. గిరిజన వైద్య పద్ధతులు, పూజారుల వల్ల - ఆధునిక వైద్య సిబ్బంది సరైన వైఖరి అవలంబించు కోవాలి.

19.7.6 స్వల్పసంఖ్యాక తెగల జనాభా తరుగుదల

1961 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో గిరిజనులు 6.9 శాతం. 1981 జనాభా లెక్కల ప్రకారం 7.9 శాతం ఉన్నారు. ఇది 1991 లో 8.3 శాతానికి పెరిగింది. గిరిజనులు శ్రామికులుగా పనిచేయవలసి వచ్చినపుడు స్త్రీ, పురుషులు వేర్వేరు ప్రదేశాలలో నివశించుట వలన గిరిజనుల జనాభా తగ్గింది. క్రింది కారణాల వలన గిరిజన జనాభా తగ్గినది.

1) మరణాల రేటు - జననాల రేటు : గిరజనులలో సరియైన పోషకాహారములు, వైద్య సౌకర్యాలు ఆరోగ్య పరిస్థితులు లేకపోవుటచే మరణాలు రేటు ఎక్కువగాను, జననాలరేటు తక్కువగాను ఉంటుంది. కావున జనాభా తగ్గిపోతుంది.

2) వలస : గిరిజనులు వలస పోవుట, దిమ్మరితనం ఎక్కువగా ఉండటం వలన వారి జనాభా క్షీణించుటకు కారణమగుచున్నది.

3) సంస్కృతీ సంపర్కం : గిరిజనేతరులలో సంపర్కం వలన వేరు గిరిజనులుగా జీవించుట కన్నా ఇతర గిరజనేతరులుగా జీవించుటకు ఇష్టపడుతున్నారు. తత్ఫలితంగా వీరు గిరిజన ఆచారాలను మానుకొని క్రైస్తవులు, ముస్లింలు, హిందువులుగా మారిపోవుటచే వీరి జనాభా తగ్గిపోతుంది.

4) వన్యమృగాల బారిన పడటం : గిరిజనులు ముఖ్యంగా కీకారణ్యములలో నివసించేవారు. ఎక్కువగా క్రూర మృగాల వాతపడి మరణిస్తున్నారు. వాటిని ఎదుర్కొనుటకు వారివద్ద సరియైన ఆయుధాలు లేవు.

5) బానిస జీవనం : గిరిజనులు తన అవసరాలు కొరకు అత్యధిక వడ్డీకి గిరిజనేతరుల వద్ద డబ్బు తీసుకుని , దానిని చెల్లించలేక, ఆ బాకీ తీర్చలేక నిర్భంద బానిస జీవితాన్ని గడపాల్సి వస్తుంది. ఆ విధంగా అతడు తన కుటుంబానికి దూరంగా ఉండవలసి వస్తుంది.

7) గిరిజన స్త్రీలలో గిరిజనేతర పురుషుల వివాహం : గిరిజనేతరులు తమ స్వార్థం కోసం గిరిజన స్త్రీలను వివాహమాడి వారిని గిరిజనేతరులుగా మారుస్తున్నారు.

8) మత సంస్కారాలు : కొన్ని హిమాలయ తరగతులలో వారి మత ఆచారములతో పాటు తమ కులదేవత సంతృప్తికి నరబలులు ఇస్తున్నారు. తత్ఫలితంగా వీరి జనాభా క్షీణిస్తున్నది.

BRAOU

9) ఆరోగ్య పరిస్థితులు : గిరిజనులలో నీటిద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. ఇంతవరకు జరిపిన సర్వేలలో డయేరియా, డీసెంట్రీ , కలరా, గినియా పురుగుల ద్వారా వచ్చే వ్యాధి, వివిధ రాకలైన చర్మవ్యాధులు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులు తరచుగా వస్తున్నట్లు తెలుసుకున్నారు. ఇవేకాక మసూచి, ఇతర వైరస్ సంబంధ వ్యాధులు వస్తున్నాయి.

10) పారిశ్రామీకీకరణ / స్త్రీ - పురుషుల ఎడపాటు : గిరిజనులు తరచుగా వేరొక వృత్తులను చేపటుట్టకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విధంగా పరిశ్రమలలోను, ఇతర చోట్ల కార్మికులుగా పనిచేయునపుడు మగవారు గుంపుగా పోయి అక్కడ కార్మిక వృత్తి స్వీకరిస్తారు. అందువల్ల స్త్రీ, పురుషుల ఎడబాటు ఎక్కువగా వుండి వారి సంతానోత్పత్తి తగ్గి జనాభా తగ్గుతుంది.

11) గిరిజన తెగల మధ్య శత్రుత్వము : గిరిజన తెగల మధ్య తరచుగా శత్రుత్వములుంటున్నాయి. ఒక తెగవారు, మరియొక తెగ వారితో యుద్దాలు చేయుట, వారి స్త్రీలను ఎత్తుకుపోవుట జరుగుతుంది.

12) స్త్రీ శిశు హత్య : - రాజగోండులు, వంటి కొందరు గిరిజనులు ఆడపిల్లలు పుట్టిన వెంటనే చంపివేస్తారు. లంబాడులలో కూడా ఇది కనిపిస్తుంది.

మరణాల రేటు - జననాల రేటు

సంవత్సరం	దేశ జనాభా మిలియన్‌లలో	గిరిజన జనాభా మిలియన్‌లలో	గిరిజనేతర జనాభా నిష్పత్తి	గిరిజన జనాభా నిష్పత్తి
1961	439	30	93.1 %	6.9 %
1971	548	39	93.1%	6.9%
1981	685	54	92.1%	7.9%
1991	843.9	59	91.7%	8.3%

BRAOU

19.7.7 వలస

గిరిజనులు, నిరాడంబరంగా, ఏకాంతంగా జీవిస్తారు. బయటకు వెళ్లవలసిన అవసారలు చాలా వరకు రావు. వారి వ్యవసాయం స్వయం సమృద్ధిగా ఉంటుంది. అయితే ఆధునిక కాలంలో అభివృద్ధి జరిగి పారిశ్రామికీకరణ, రవాణా సౌకర్యాలు, ఏర్పడటంతో ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి వలస పోవడానికి అవకాశాలు పెరిగాయి. గిరిజనుల వలసనను రెండు కోణాల నుండి చూడవచ్చు. 1. బయటకు గెంటి వేసే కారణాలు (Push factors) 2. లోపలికి ఆకర్షించే కారణాలు (Pull factors)

బయటకు గెంటివేసే కారణాలు

1. భూమి అన్యాక్రాంతం, 2. రుణ గ్రస్తం, 3. వడ్డీ వ్యాపారుల దోపిడీ, 4. నిరుద్యోగం, 5. కరువులు, వరదలు, రోగాల వంటి ప్రకృతి వైపరీత్యాలు, 6. పారిశ్రామికీకరణ వల్ల గిరిజన ప్రాంతాలను ఆక్రమించుకోవడం.

లోపలికి ఆకర్షించే కారణాలు

1. పారిశ్రామికీకరణ వల్ల కొత్త ఉద్యోగ అవకాశాలు 2. అధిక ఆదాయం 3. మెరుగైన జీవన పరిస్థితులు 4. సినిమాలు, టీవీలు మొదలైన వాటి ఆకర్షణ.

సమస్యలు : వీరి వలస వల్ల ప్రభుత్వానికీ కాకుండా ఇతర ప్రజలకు కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పట్టణాలకు వలన వల్ల ఉద్యోగాలు సరిగా దొరకక, ఆదాయం సరిగా ఉండదు. నివాసం చాలా పెద్ద సమస్య. లేబర్ సప్లయ్ వలన దళారీలు, కాంట్రాక్టర్లు లాభం పొందుతున్నారు. వలస వ్యభిచారానికి కారణం అవుతుంది.

దాని ద్వారా సుఖవ్యాధులు వచ్చి ఆరోగ్యం పాడవుతుంది. కుటుంబం విచ్ఛిన్నం మవుతుంది. ఇటుక బట్టి యజమానులు వారికి తక్కువ జీతాలకు ఎక్కువ పని చేయించుకుంటున్నారు.

ప్రభుత్వ చర్యలు, సలహాలు : భారత ప్రభుత్వ చట్టం అంతరాష్ట్ర కార్మిక వలస (ఉద్యోగ నియంత్రణ, వసతులు) చట్టం 1979ను అమలు చేస్తుంది. వలస అనేది ముఖ్యంగా వడ్డీ వ్యాపారస్తులు వల్ల కలుగుతుంది. కాబట్టి ఇది నియంత్రణ చేసి అప్పులు సులభంగా దొరికేట్లు చేయాలి.

19.7.8 ఋణభారం (Indebtedness)

గిరిజనులందరికీ సమానంగా కనిపించే సమస్య రుణభారం. ఈశాన్య ప్రాంతంలో ఈ సమస్య అంతగా కనిపించదు. మిగిలిన ప్రాంతాల గిరజనులు మాత్రం ఈ సమస్యకు బలి అవుతున్నారు. ఈశాన్య ప్రాంతంలో కనిపించక పోవడానికి కారణం ఇక్కడ గిరిజన ప్రదేశాలల్లోకి దళారీలు, కాంట్రాక్టర్లు ప్రవేశించకుండా బ్రిటిష్ పరిపాలకులు నిషేధం విధించడమే. నరవర్గీకరణ శాస్త్రజ్ఞుల అధ్యయానలను బట్టి గిరిజన ప్రాంతాలల్లోకి దళారీలు కాంట్రాక్టర్లు ప్రవేశించకముందు వారు తమ పరిసరాల్లోకి వసరులతో తమ జీవితాన్ని వెళ్ళబుచ్చగలిగే వారిని తెలుస్తోంది. అటవీ సంపద వారి ముఖ్య జీవనాధారంగా ఉండేది. అయితే బయటనుండి వచ్చిన వారితో గిరజనులకు కాలక్రమంలో సంపర్కాల ఏర్పడినాయి. పాలనా యంత్రాంగం గిరిజనులను రక్షించడానికి క్రమబద్ధమైన విధానాన్ని పాటించకపోవడంతో గిరిజనులు దయనీయస్థితికి చేరుకున్నారు. రుణభారం వల్ల గిరిజనులు ఆర్థికంగా వెనుకబడ్డారు. వారి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థమైనది. వారు మానసికంగా, సామాజికంగా క్రుంగిపోయారు. రుణభారం వారిలో వారసత్వంగా సంక్రమించడంతో గిరిజనులు రుణ ఉచ్చులో చిక్కుకుపోయారు.

రుణభారానికి గల కారణాలు

1. గిరిజనులు బయటి ప్రపంచం గురించి తెలుసుకోకపోవడం. 2. జరిగేది జరగక మానదన్నకర్మసిద్ధాంతాన్నినమ్మడం 3. ఆదిమ వ్యవసాయ పద్ధతులవల్ల ఆహార పదార్థాలకు నిరంతర కొరత ఏర్పరడం. 4. చెలివెస్తారన్న భయంతో పంచాయితీలు విధించే జరిమానాలను ఏ మాత్రం ఎదురు తిరగకుండా కట్టేయడం. దీంతో తప్పు తమది కాకున్న గిరిజనులు అజ్ఞానం వల్ల రుణభారం బారిన పడడం. 5. ఆవిద్య, అజ్ఞానం 6. భూమిపైన, అడవులపైన గిరిజనులు తమ హక్కుల్ని కోల్పోవడం.


BRAOU

గిరిజనులకు వివిధ కారణాల వల్ల నగదు అవసరమవుతుంటుంది. ఇది గమనించి వడ్డీ వ్యాపారులు వీరికి అప్పులు ఇస్తుంటారు. తక్కువ మొత్తంలో అయినా అధిక వడ్డీలకు తీసుకోవడం వల్ల ఈ ఋణాలు తడిసి మోపెడవుతాయి. దీంతో గిరిజనలకు ఉన్న కొద్దిపాటి భూమిని వడ్డీ వ్యాపారము స్వాధీనం చేసుకొనేందుకు అవకాశం ఉంటుంది. వేరు వడ్డీలకు డబ్బును అప్పుగా తీసుకోవడమే కాకుండా ధాన్యాలను , గింజలను, ఇతర వస్తువులను సైతం వేరు అప్పుగా తీసుకోవడం కాకుండా ధాన్యాలను, గింజలను, ఇతర వస్తువులను సైతం వేరు అప్పుగా తీసుకోవడం గమనార్హం. ఇది మహారాష్ట్ర త్రిపురల్లో ఎక్కువ. త్రిపురలో దీన్ని "దాదర్" అంటారు. మహారాష్ట్ర లో ఈ పద్ధతిని 'పతేమోద్' అంటారు. ఈ విధానం ఇలా ఉంటుంది. పంటలకు వేసేటపుడు గింజలను అప్పుగా తీసుకుంటారు. పండిన తరువాత అప్పుగా తీసుకున్న విత్తనాలకు మూడు, నాలుగు రెట్లు గింజలను చెల్లిస్తారు. ఇలాంటప్పుడు ఒక్కసారి మొత్తం పంటంతా వడ్డీ వ్యాపారస్తుల పాలైన సందర్భాలుంటాయి. ఎందుకంటే వీరిపంట దిగుబడి తక్కువగా ఉంటుంది.

ఋణభారం వల్ల తలెత్తే సమస్యలు

1) భూములు కోల్పోవడం, 2) బాలికలను విక్రయించాల్సి రావడం, పడుపు వృత్తిని ఆశ్రయించాల్సి రావడం, 3) సుఖవ్యాధుల బారిన పడటం, 4) వెట్టి చాకిరి బారిన పడటం, 5) మానసికంగా కృంగిపోవడం.

గిరిజనుల ఋణ బారానికి గల కారణాలు



BRAOU

19.7.9 భూమి-అన్యాక్రాంతం (Land alienation)

గిరిజనుల జీవనాధారము ప్రధానంగా వ్యవసాయం. వారి సామాజిక, మత సంస్కారాలు అన్ని భూములతో ముడిపడి ఉన్నాయి. వేరు భూములను తమ పూర్వీకుల వలె ఆదరిస్తారు. 1991 జనాభా లెక్కల ప్రకారం గిరిజనులలో 88 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవనాధారం చేసుకున్నారు. కాని ప్రస్తుతం వీరు భూములపై కన్నా ఇతర వృత్తులపై ఆధారపడుతున్నారు దీనికి అనేక కారణాలున్నాయి. వీరి ఆస్తులన్నీ పరాధీనంలో ఉన్నాయి.

భూమి అన్యాక్రాంతం కారణాలు : ప్రభుత్వం వలన 2. గిరిజనేతరుల వలన 3. అజ్ఞానం వలన

1) **ప్రభుత్వం వలన :** పూర్వకాలంలో రాజులు గిరిజనుల నుండి నామమాత్రపు శిస్తులు వసూలు చేసేవారు. కొన్ని ప్రాంతాలలో శిస్తులు కూడా లేవు. కాని బ్రిటిషు వారు గిరిజన భూములపై పన్నులు విధించుట వలన అవి అధికమగుట వలన వాటిని చెల్లించ లేక పోవుటచే గిరిజన భూములు - అన్యాక్రాంత మైనవి. ప్రభుత్వం చేపట్టే పరిశ్రమలు. గనులు, ప్రాజెక్టులు, రిజర్వాయర్‌లు వలన గిరిజనులు తమ భూములను కోల్పోతున్నారు.

2) **గిరిజనేతరుల వలన :** రాజస్థాన్ సాగ్రీ, మధ్యప్రదేశ్‌లో మహిదారి, దాద్రానగర్ హవేలిలో వాయిలా, గుజరాత్‌లో హాల్‌పతి, ఒరిస్సాలో గొత్తి అని పిలవబడే వెట్టిచాకిరి విధానాలు అమలులో ఉన్నాయి. ఈ పద్ధతిలో అప్పుకోసం గిరిజనులు తనకు తన కుటుంబ సభ్యులను కుదువ పెట్టుకుని అతని అప్పుతీరేంత వరకు వెట్టిచాకిరి చేస్తాడు. దీని నుంచి బంధవిముక్తుడు కావడానికి తన భూమిని కోల్పోతాడు. భూమి పన్నులు కట్టడానికి, ఇతర కార్య కలాపాలకు గిరిజనే తరులనుండి అత్యధిక వడ్డీని గిరిజనులు అప్పులుగా తీసుకుని దానిని చెల్లించలేక తమ భూమిని కోల్పోతున్నారు.

3) **అజ్ఞానము వలన :** కొన్ని ప్రాంతాలలో (survey department) కార్యకలాపాల్లో రికార్డుల్లో అవకతవకల వలన, మార్పుల వలన కొందరు భూములను కోల్పోయారు. వీరి భూములు తక్కువ ఫలసాయన్నిచ్చుటచే అది లాభదాయకంగా లేక ఆ భూములను వదలుకొని ఇతర వృత్తులను స్వీకరిస్తున్నారు. గిరిజనులు అమాయకులు కావడం వలన తమ హక్కులను రక్షించుకొనే చొరవారికి లేదు. అందువలన అనేక బినామీలావాదేవీల ద్వారా గిరిజనులు తమ భూములను పొగొట్టుకున్నారు. వీటిని పొందటానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. నిరక్షరాస్యత, పేదరికం, జనాభా అధికమగుట, మతమార్పిడి అయ్యి ఆ మతాచారాలను పాటించుట వలన, మద్యపానం, గిరిజనేతరులు ఆర్థిక దోపిడీలు, ఉత్సవాలు వంటి వాటికి అధిక వ్యయం చేసి వాటి ఫలితంగా భూములను పరాధీనం చేస్తున్నారు.

BRAOU

ఫలితాలు

1. స్వయం ప్రతిపత్తి కలిగిన గిరిజన రాష్ట్రాల కోసం, అధికార ప్రతిపత్తి కోసం కొన్ని సామాజిక ఉద్యమాలు, సనాత్మనాత్మక ఉద్యమాలు, పునర్విమర్శనాత్మక ఉద్యమాలు, విప్లవాత్మక ఉద్యమాలు, సాధారణ ఉద్యమాలు, ప్రతిచర్య ఉద్యమాలు నిర్వహించారు.

2. కర్ణాటక, గోవా, కేరళలలో ఎక్కువమంది భూమిని కోల్పోయారు. ఆంధ్ర తమిళనాడు, మహారాష్ట్రలలో 32-40 శాతం వరకు వ్యవసాయ కూలీలుగా మారిపోయారు.

3. హజ్‌నాగ్ సామాజిక ఉద్యమం (1944), నక్సల్‌బరి ఉద్యమం (1967) శ్రీకాకుళంలోని గిరిజన తిరుగుబాట్లు (1968-69), రాంచీలో చిర్సాదళ్ చర్య (1968-69) మొదలగునవి ఉద్యమాలకు దారి తీసింది.

4. వీరు వ్యవసాయ కూలీలు, గనుల కార్మికులు, పరిశ్రమల్లో కార్మికులుగా మారాల్సి వచ్చింది.

19.8 సారాంశం

ఒకే మాండలికమును మాట్లాడుతూ నిర్ణీత ప్రాంతంలో నివసిస్తున్న సమూహమే తెగ. భారత రాజ్యాంగంలో తెగల ప్రజలకు ప్రత్యేక రక్షణలు కల్పించడం జరిగింది. భారతదేశంలో 533 గిరిజన తగలు ఉన్నాయి. 1991 జనాభా

లెక్కల ప్రకారం వీరి జనాభా 67.8 మిలియన్లు. వీరు ఎక్కువగా నివసించే ప్రాంతాల్ని షెడ్యూల్డు ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. గిరిజన వాస ప్రాంతాల్ని 9 రకాలుగా వర్గీకరించవచ్చును. తెగల భౌగోళిక విస్తరణను బట్టి కూడ గిరిజన ప్రాంతాల్ని వివిధ మండలాలుగా విభజించవచ్చును.

గిరిజన తెగలలో వెనుకబడిన తనాన్ని బట్టి కొన్ని తెగలకు ప్రిమిటివ్ తెగల సముదాయాలుగా గుర్తించారు. వీరిలో అక్షరాస్యత సిరగా లేనందున ఆరిక్ష, సామాజిక, సాంస్కృతిక మరియు వృత్తి పరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటిలో ఆర్థిక ఋణగ్రస్థత. భూమి అన్యాక్రాంతం చాలా ముఖ్యమైన సమస్యలు. పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, సంస్కృతి సంపర్కం వలన కూడా వీరు చాలా సామాన్యులు ఎదుర్కొంటున్నారు.

19.9 నమునా పరీక్షా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. గుహా ముజుందార్, మదన్, దూబేల పేర్కొన్న తెగల భౌగోళిక విస్తరణను వివరించండి?
2. మనదేశ గిరిజన ప్రాంత వర్గీకరణను వివరించండి?
3. గిరిజనుల వలసకు ప్రధాన కారణం వడ్డీ వ్యాపారులే వివరించండి.

II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. షెడ్యూల్డ్ తెగ
2. ఋణ భారం
3. పోడు వ్యవసాయం

19.10 చదవవలసిన పుస్తకాలు

1. Balaratnam, L.K. 1963 : Anthropology on the March, The Book Centre, 1/55, mount road, Madras.
2. Bose, N.K. 1971 : Tribal life in India, National Book Trust, New Delhi.
3. Government of India 1960 : Adivasis. National Book Trust, New Delhi.
4. Majumdar, D.N. 1961 : Races and Cultures of India, Asia Publication House, Bombay.
5. Raghavaiah, V. 1974 : The Tribes of India Vol I & II.
6. Vidyarthi L.P. & Rai, B.K. 1977 : The Tribal Cultures of India, Concept Publishing Co, New Delhi.
7. Srinivas, M.N. (ed) : Methods in Social Anthropology, Selected Essays of A.R. Radeliff Brown.
8. Muniratnam Reddy, A (ed) 1991 : Social Anthroplogy, A.P. Open University, Hyderabad.
9. Radcliff Brown A.R. 1958 : Method in social Anthropology, University of Chicago presss, Chicago.

BRAOU

భాగం- 20 : భారతదేశ గిరిజనుల వర్గీకరణ

విషయక్రమం

20.0 లక్ష్యాలు

20.1 పరిచయం

20.2 భారతీయ గిరిజనుల జాతిపర వర్గీకరణ

20.2.1 రిస్లే వర్గీకరణ (Risley's classification)

20.2.2 రుగ్గరీ వర్గీకరణ (Ruggeri's classification)

20.2.3 హేడెన్ వర్గీకరణ (Haddon's classification)

20.2.4 హట్టన్ వర్గీకరణ (Hutton's classification)

20.2.5 ఇక్‌స్టెడ్ వర్గీకరణ (Eickstead's classification)

20.2.6 గుహా వర్గీకరణ (Guha's classification)

20.3 భారతీయ గిరిజనుల భాషాపరమైన వర్గీకరణ

20.3.1 గ్రియోర్‌సన్ వర్గీకరణ (Greorsen's classification)

20.3.2 ఛటర్జీ వర్గీకరణ (Chatterji's classification)

20.4 భారతీయ గిరిజనుల సామాజిక వర్గీకరణ

20.4.1 దాస్ వర్గీకరణ(Dass's classification)

20.4.2 మజుందార్ వర్గీకరణ (Majumdar's classification)

20.4.3 ఎల్విన్ వర్గీకరణ (Elvin's classification)

20.4.4 దూబె వర్గీకరణ (Dubey's classification)

20.4.5 గిరిజన అభ్యుదయ కమిటీ వర్గీకరణ (Tribal welfare committee 's classification)

20.4.6 విద్యార్థి, రాయ్‌ల వర్గీకరణ (Vidyarthi & Rai's classification)

20.5 భారతీయ గిరిజన తెగల ఆర్థిక వర్గీకరణ

20.5.1 లిటల్స్ వర్గీకరణ (Littols classification)

20.5.2 దాస్ వర్గీకరణ (Dass's classification)

20.5.3 దూబె వర్గీకరణ (Dubey's classification)

20.5.4 మజుందార్, మదన్‌ల వర్గీకరణ (Majumdar, Madan's classification)

20.5.5 ఎన్.కె. బోస్ వర్గీకరణ (N.K. Bose's classification)

20.5.6 విద్యార్థి, రాయ్‌ల వర్గీకరణ (Vidyarthi & Raj's classification)

20.6 సారాంశం

20.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

20.8 చదవవలసిన పుస్తకాలు

20.9 పదకోశం

BRAOU

20.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- భారతదేశ గిరిజనులను మానవ శాస్త్రవేత్తలు ఎట్లా వర్గీకరించినారో వివరించగలరు;
- భారతదేశ గిరిజనులు వాడే భాషలను బట్టి ఆయా గిరిజనులు ఏవిధంగా వివిధ రకాలైన భాషా కుటుంబాలకు చెందినవో వివరించగలరు.
- గిరిజన తెగల నిర్మితినీ, వ్యవస్థాపనను బట్టి, వివిధ రకాలుగా ఎలా విభజించారో వివరించగలరు;
- జీవనోపాధికి గిరిజన తెగల వారు అనుసరించే పద్ధతుల్ని ఆధారం చేసుకొని భారతీయ గిరిజన తెగల్ని, వివిధ రకాలుగా ఎలా వర్గీకరించగలమో వివరించగలరు.
- గిరిజన తెగల వారు తమ జీవనోపాధిని ఎలా కొనసాగిస్తారు, చుట్టు ప్రక్కల ఉండే సముదాయాలతో ఏ విధంగా సంబంధాల్ని కలిగి ఉంటారు. ఆర్థికంగా వారు అసంఖ్యాకమైన పద్ధతుల్ని అనుసరిస్తున్న తమ విశిష్టతను ఎలా నిలబెట్టుకుంటారు అనే అంశాల్ని వివరించగలరు.

20.1 పరిచయం

గడచిన సంవత్సరాలలో వివిధ రకాలైన ప్రమాణాన్ని ఆధారం చేసుకొని గిరిజన తెగలను గుర్తించడం జరిగినది. ప్రస్తుతం భారతేశంలో తెగల జాతిపరమైన వర్గీకరణ, గిరిజన తెగల భౌగోళికపరమైన విస్తరణ, భాషాపర వర్గీకరణ, సామాజిక, ఆర్థిక పరమైన వర్గీకరణల గురించి తెలుసుకుందాం.

20.2 భారతీయ తెగల జాతిపరమైన వర్గీకరణ

మనదేశంలోని గిరిజన తెగలను అనేక రకాలు వర్గీకరించడం జరిగింది. ముందు పాఠంలో మనం భౌగోళికపరమైన వర్గీకరణను గురించి తెలుసుకున్నాం. అయితే భాషాపరంగానూ, మత పరంగానూ, వారి జీవి విధానాల్ని బట్టి, వారి యొక్క సామాజిక వ్యవస్థను బట్టి మన దేశంలోని గిరిజన తెగలను ఎన్నో రకాలుగా వర్గీకరించవచ్చు. శారీరక పరమైన పోలికల్ని బట్టి లేదా జాతిపరమైన లక్షణాల్ని (Racial Features) బట్టి కూడా మనదేశంలోని తెగలను వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు.

మనదేశంలోని గిరిజన తెగల యొక్క జాతి (Race) పరమైన వర్గీకరణ 1901 సం॥లో జరిగింది. 1891వ సం॥లో మనదేశ జనాభా లెక్కల్ని నిర్వహించిన సర్ హేర్బట్ హోప్ రిస్లే (Sir Herbert Hope Risley) 1901 వ సంవత్సరంలో మొట్టమొదట శాస్త్రబద్ధంగా మనదేశంలోని గిరిజన తెగలను జాతిపరంగా వర్గీకరించాడు. సర్ విలియం క్రూక్ (Sir William Crooke) రిస్లే వర్గీకరణను అంగీకరించక తాను వేరొక జాతిపరమైన వర్గీకరణను చేశాడు. తర్వాత రుగ్గరీ (Ruggeri) భారతదేశంలో జాతులను వర్గీకరించాడు. అటు తర్వాత హేడెన్ (Haddon), గుహ (Guha) హట్టన్ (J.Hatton) ముజుందా, సర్కార్ (S.S. Sarkar) మొదలైన అనేకమంది పండితులు భారతదేశంలోని ప్రజల్ని జాతిపరమైన వర్గీకరణ చేయడానికి ఆవిరళకృషి చేశారు. వీరందరి ప్రయత్నాలు మనదేశంలోని గిరిజన తెగల వారినే కాకుండా, మిగిలిన ప్రజానీకాన్నంతటినీ జాతిపరమైన వర్గకరణ చేయడానికి తోడ్పడ్డాయి. అయితే ప్రస్తుత పాఠంలో మనం భారతీయ గిరిజన తెగల జాతిపరమైన వర్గీకరణను మాత్రమే వివరించడం జరిగింది.

20.2.1 రిస్లే వర్గీకరణ

సర్ హర్బర్ట్ హోప్ రిస్లే చేసిన భారతదేశ గిరిజన తెగల జాతిపరమైన వర్గీకరణ ప్రకారం మనదేశంలోని తెగలు ముఖ్యంగా రెండు ప్రధానమైన జాతి వర్గాలు ఉంటాయి. అవి ఏమిటంటే 1. ద్రావిడ జాతి వర్గం 2. మంగోలు జాతి వర్గం.

BRAOU

ద్రావిడ జాతి వర్గానికి చెందిన ప్రజలకు ఉండే శారీరక పరమైన లక్షణాల్ని తెలుసుకుందాం. పొడవైన తల, వెడల్పైన ముక్కు, అణిగిపోయిన నాసికాగ్రం, నల్లటి కళ్ళు, నల్లటి రంగు శరీరం, పొట్టితనం, తలపై దట్టమైన ఉంగరాలు జుట్టూ మొదలైనవి ద్రావిడ జాతి వర్గ ప్రజల శరీర లక్షణాలుగా వుంటాయి. ఈ జాతికి చెందిన గిరిజన తెగలవారు దక్షిణ భారతదేశం అంతటా ఉంటారు. అంతేకాకుండా, మధ్యప్రదేశ్ లోని దక్షిణ భాగంలోనూ, బీహారులోని చోటానాగపూర్ లోనూ, ఈ తెగలకు చెందిన వారు నివసిస్తున్నారు. దక్షిణ భారతదేశంలోని పెనియన్లూ, (Peniyans) చోటా నాగపూర్ లోని సంతాలులూ (Santals) స్వచ్ఛమైన ద్రావిడ జాతి లక్షణాల్ని కలిగి ఉంటారు. ద్రావిడ తెగలకు చెందిన వారే భారతదేశంలో అతి ప్రాచీనమైన తెగలనీ,అయితే కాలక్రమేణా ఆర్యులూ, స్కెథియన్లూ, (Scythians) మంగోళులతో మిశ్రమం చెందడం వల్ల ద్రావిడ తెగల్లో మార్పులేర్పడ్డాయనీ రిస్లే భావించాడు.

రిస్లే ప్రతిపాదించిన మంగోలు జాతి వర్గాల యొక్క శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. విశాలమైన శిరస్సూ, చదునుగా ఉండే ముఖం, చక్కటి ముక్కు, కొందరిలో వెడల్పు ముక్కు, ఎఫికేరింత్‌కు ముడతగల కాళ్ళు, పొట్టితనం, శరీరం మీద రోమాలు తక్కువగా ఉండడం. పసుపు పచ్చ శరీరచ్ఛాయ అనే శారీరక లక్షణాలు మంగోలు జాతి ప్రజలలో కనిపిస్తాయి. హిమాలయ ప్రాంతం, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయా, నాగాలాండ్ మణిపూర్, మిజోరాం, త్రిపురాలలో మంగోలు జాతికి చెందిన ప్రజలు నివసిస్తున్నారు.

రిస్లే వర్గీకరణ అనేక విమర్శలకు లోనైంది. సర్ విలియం క్రూక్ రిస్లే వర్గీకరణను ఖండించాడు. నీగ్రిటో రకానికి చెందిన ద్రావిడులు మనదేశంలో అతి ప్రాచీన కాలం నుండి నివసిస్తున్నారనీ విలయం క్రూక్ పేర్కొన్నాడు. అంతేకాకుండా మనదేశంలోని కొన్ని ప్రాంతాలలో కొలారియన్స్ (Kolarians) అనేవారు కూడా అతి ప్రాచీన కాలం నుండీ నివసిస్తున్నారని ఇతడుపేర్కొన్నాడు. పంజాబ్‌లో నాగా జాతుల వారు నివసిస్తున్నారు. ద్రవిడియన్లు, కొలారియన్లతో కలవడం వల్ల దస్యులు (Dasryus) అనే కొత్త జాతి ఏర్పడింది. దస్యులు బెంగాలులో నివసించారు. ఆర్యులు పంజాబులో నాగాలతోనూ, బెంగాలులోని దస్యులతోను తారసిల్లారు. కొన్ని తెగలు ద్రవిడియన్ మరియు నీగ్రిటోలకు సంబంధించినవై ఉండగా, మరికొన్ని తెగలు నాగా జాతులకు సంబంధించి ఉన్నాయి. ఈ విధంగా వియలం క్రూక్ రూపొందించిన జాతి వర్గీకరణ అనేది రిస్లే వర్గీకరణను ఏవిధంగానూ మెరుగు పరచలేక పోయింది.

రిస్లే వర్గీకరణను ఇంకా అనేకమంది ఖండించారు. ఈ విమర్శకుల ఉద్దేశం ప్రకారం దక్షిణ భారతదేశంలోని గిరిజన తెగల వారందరూ ద్రావిడ జాతికి చెందిన వారు కారు. అంతేకాకుండా గిరిజన తెగలలోనే కాకుండా భారదేశంలో నివసించే మిగిలిన ప్రజానీకంలో కూడా ద్రావిడ జాతి లక్షణాలు గోచరిస్తాయి. అందువల్ల ద్రావిడ జాతి లక్షణాలు కలిగిన గిరిజన తెగల వారే భారతదేశంలో మొదట నుండి నివసిస్తున్న ప్రజలని నిరూపించడం ఏమంత సులభమైన విషయం కాదు.

రిస్లే ప్రతిపాదించిన ద్రావిడ జాతి వర్గం రెండు రకాలైన వర్గాలతో కూడుకుని ఉన్నదని డేనికర్ పేర్కొన్నాడు. ఇందులో ఒక వర్గం ప్రజలు పొడవైన శిరస్సునూ, పొడుగూ, పొట్టికాకుండా మధ్య రకంగా ఉండే శరీరాన్ని, ముక్కునూ కలిగి ఉంటారు. డేనికర్ పేర్కొన్న రెండవ రకం ద్రావిడ జాతిలో పొడవైన శిరస్సునూ, పొట్టి శరీరాన్ని, విశాలమైన ముక్కునూ కలిగి వుంటారు. ఈ రెండు రకాలైన ద్రావిడ వర్గాలు వారి వృత్తులు పుట్టుకజాతి పరమైన లక్షణాలూ మొదలైన విషయాలలో ఎంతో తేడాను కలిగి ఉంటాయి. మనదేశంలోని అనేక రకమైన గిరిజన తెగలు ఈ రెండవ రకమైన ద్రావిడ వర్గానికి చెందినవే. ఈ వర్గం వారిని కొందరు తొలి ద్రావిడులు (Pre Dravidians) అనీ అంటారు. అంటే వీరు ద్రావిడులకన్నా కూడా చాలా పూర్వకాలం నుండి మనదేశంలో నివసిస్తున్నారు. ఈ రకమైన ద్రావిడుల్ని చందా (chanda) పురాణేతి హాసంలో పేర్కొనబడ్డ విషాదులుగా భావించాడు. డేనికర్, చందాల అభిప్రాయం ప్రకారం మనదేశంలోని గిరిజన తెగల వారు తొలి ద్రావిడ జాతికి చెందిన వారనీ, వారి సంస్కృతీ పుట్టుకా అనేవి ద్రావిడుల సంస్కృతీ పుట్టుకుల కన్నా చాలా పూర్వకాలానికి చెందినవనీ వీరు వాదించారు.

20.2.2 రుగ్గరీ వర్గీకరణ

రుగ్గరీ భారతదేశంలోని ప్రజలందరినీ ఆరు రకాలుగా వర్గీకరించారు. ఆ ఆరు రకాలు లోని మూడు రకాలు మన

BRAOU

దేశంలో నివసిస్తున్న గిరిజన ప్రజల తెగలను సంబంధించిన ఉన్నాయి. ఈ గిరిజన తెగలకు చెందిన జాతిపరమైన వర్గీకరణ ప్రకారము మూడు రకాలైన జాతులున్నాయి. అవి ఏమిటంటే (1) నీగ్రిటోలు (Negritos) (2) తొలి ద్రావిడ జాతులు (Pre-Dravidan or vadadic peoples) (3) ఎత్తుగా ఉండి పొడవైన తల కల్గిన వారు (Long Dolichocephals). నీగ్రిటోల జాతి లక్షణాల్ని తెలుసుకుందాం. పొట్టితనం, వెత్తైన శిరస్సూ పొడవైన నుదురూ, చిన్న విశాల ముఖాలు, ముందుకు చొచ్చుకు వచ్చే దళసరి పెదాలు, నాసికాగ్రాలు అణిగి ఉండే వెడల్పయిన ముక్కు, ముఖం మీదా, శరీరం మీదా తక్కువగా వెంట్రుకలుండడం మొదలైనవి నీగ్రిటోల శారీరకం లక్షణాలలో ముఖ్యమైనవి. అండమాను దీవులలోని గరిజన తెగలు, దక్షిణ భారత దేశంలోని ఇరుల (Irula) కాడారు(Kadar) అనే గిరిజన తెగల ప్రజలు నీగ్రిటో జాతికి చెంది వున్నారు. నీగ్రిటోలకూ, నీగ్రోలూ,(Negros) నీగ్రోయిడ్ (Negroid) లకూ చాలా తేడా ఉన్నది. నీగ్రోలూ అంటే ఆఫ్రికాలో నివసించే నీగ్రోల శారీరక లక్షణాల్ని మాత్రమే కల్గి ఉన్నావారని అర్థం. నీగ్రోయిడ్‌లు అంటే నీగ్రోల శారీరక లక్షణాల్ని పోలివున్న వారని అర్థం. రుగ్గరీ ఉద్దేశంలో నీగ్రోటోజాతి వారు మనదేశంలోని అతి ప్రాచీనమైన ప్రజలు.

తొలి ద్రావిడ జాతులూ, లేక అస్ట్రలాయిడ్ వెడ్డా జాతి ప్రజల శరీర లక్షణాలను పరిశీలిద్దాం. పొట్టి శరీరం, పొడవైన తలా, చాక్లెట్ రంగును పోలిన శరీరపు రంగూ, అణిగి నాసికాగ్రం, వెడల్పుగానూ తప్పడగానూ వున్న ముక్కు, మందంగా వుండే మధ్యరకం పెదవులూ, నల్లటి నొక్కులా లేక ఉంగరాల జుట్టూ, ముఖం మీద శరీరం మీద తక్కువ వెంట్రుకలుండడం, నల్లనైన గోదుమరంగు కళ్లూ అనేవి ఆస్ట్రలాయిడ్ వెడ్డాజాతి ప్రజల శారీరక లక్షణాలు. మధ్య భారతదేశంలోని తెగలు, దక్షిణ భారతదేశంలోని అనేక తెగలు పెద్ద జాతి తెగలకు చెంది ఉంటారు. భిల్, చెంచు, సంతాల్, ముండా, ఒరాను మొదలైన తెగల ప్రజలు తొలిద్రావిడ జాతి వర్గానికి లేక అస్ట్రలాయిడ్ వెడ్డా జాతి వర్గానికి చెంది ఉంటారు. రుగ్గరీ ఉద్దేశం ప్రకారం ఈ జాతి ఇండో - ద్రావిడ (Indo dravidian) మిశ్రమ లక్షణాల్ని కలిగి ఉంటుంది. రుగ్గరీ అభిప్రాయం ప్రకారం మన దేశంలోని అతి ప్రాచీనమైన జాతులలో ఈ జాతి రెండవది. ఎత్తుగా వుండి పొడవైన తల కల్గిన జాతి యొక్క శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. ఎత్తుగా ఉండే శరీరం, పొడవైన తల, తలపై ఒత్తు జుట్టు, పల్చటి నుంచి మధ్యరకం వరకూ ఉండే పెదాలు, చక్కని అంగ లక్షణాలు ఈ జాతి వారికుంటాయి. తమిళనాడులోని నీలగిరి కొండలలో ఉండే ఒక్క తోడా తెగల వారే ఈ జాతికి ప్రాతినిధ్యం వహిస్తారు. వారి చక్కటి అంగ లక్షణాలు మనదేశంలో ఉన్న ఏ ఇతర గిరిజన తెగల వారికి ఉండవు.

BRAOU

20.2.3 హేడన్ వర్గీకరణ

అల్‌ఫ్రెడ్ కార్ట్‌హేడన్ (Alfred cort Haddon) భారతదేశ ప్రజల్ని మూడురకాలుగా విభజించాడు. (1) హిమాలయ ప్రాంతం (2) ఉత్తర మైదానం ప్రాంతం లేక హిందూస్థాన్ ప్రాంతం ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది) (3) దక్కను ప్రాంతం. ఈ మూడు ప్రాంతాలలోని ప్రజల్ని తిరిగి వివిధ రకాలైన జాతి వర్గాలుగా విభజించాడు. హేడన్ వర్గీకరణ ప్రకారం భారతదేశ ప్రజలు రెండు ప్రాంతాలకూ, మూడు జాతులకు చెంది ఉంటారు. అవి ఏమంటే.

1. దక్కను ప్రాంతంలోని నీగ్రిటో జాతి
2. దక్కను ప్రాంతంలోని తొలి ద్రావిడ జాతి
3. హిమాలయ ప్రాంతంలోని మంగోలాయిడ్ జాతి

నీగ్రిటోల శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. మధ్య తరహా శిరస్సూ, చదునైన ముక్కు, ముందరికి వచ్చే నుదురు, నల్లటి శిరరచ్ఛాయ, నల్లటి వెంట్రుకలూ, గోధుమ రంగు కనులు ముందుకు చొచ్చుకొని వచ్చే దళసరి పెదాలూ మొదలైన శారీరక లక్షణాల్ని నీగ్రిటోజాతి ప్రజలు కలిగి ఉంటారు. కేరళలోని కాడారు, తమిళనాడులోని నీలగిరి కొండలలో నివసించే ఉరలి మొదలగు దక్కను ప్రాంత తెగలు భారతదేశంలోని నీగ్రిటో జాతులకు ఉదాహరణగా చెప్పవచ్చు.

తొలి ద్రావిడ జాతి తెగల లక్షణాల్ని పరిశీలిద్దాం. పొడవైన తలా చదునైన ముక్కూ, శరీరం పొట్టిగా వుండడం, గోధుమ రంగునుండి నల్లరంగు వరకూ ఉండే శరీరచ్ఛాయా ఈ జాతి యొక్క శరీర లక్షణాలు. దక్కను ప్రాంతంలో

నివసించే అనేక గిరిజన తెగలు ఈ జాతికి చెందినవే, భిల్లు, గోండు, సంతాల్ మొదలగు తెగలవారు ఈ జాతికి చెంది ఉన్నారు.

మంగోలాయిడ్ తెగల శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. వెడల్పైన తలా, చదునైన ముక్కూ, దగ్గర నుంచి చక్కని ముక్కును కూడా కలిగి ఉండడం, శరీరంపైన తక్కువ వెంట్రుకలూ, పసుపు రంగు శరీరచ్ఛాయా అనేవి మంగోలాయిడ్ జాతి ప్రజల శారీరక లక్షణాలు. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్ , మణిపూర్, మిజోరాం, త్రిపురలలో ఉండే గిరిజన తెగల వారు మంగోలాయిడ్ జాతి లక్షణాల్ని కలిగి ఉంటారు. మనదేశంలోని అతి ప్రాచీన కాలం నుండీ నివసిస్తున్న వారు తొలి ద్రావిడ తెగల వారని హేడన్ భావించాడు. ద్రావిడ జాతి వారు కూడా మనదేశంలో ప్రాచీన కాలం నుండి పశ్చిమ బెంగాల్‌లోని గంగా మైదానంలో నివసించారని హేడన్ భావించాడు.

20.2.4 హట్టన్ వర్గీకరణ

జె - హెచ్. హట్టన్ మనదేశంలోని గిరిజన తెగల వారిని మూడు రకాలైన జాతి వర్గాలుగా వర్గీకరించాడు. అవి ఏమిటంటే (1) నీగ్రిటో (2) ప్రోటో - ఆస్ట్రలాయిడ్ (Proto - Australoid) (3) మంగోలాయిడ్.

భారతదేశంలో అతి ప్రాచీన కాలంలో నివసించిన ప్రజల నీగ్రిటో జాతికి చెందిన వారనీ, ఈనాడు మనదేశంలో వారి లక్షణాలు గోచరించడం లేదనీ హట్టన్ భావించాడు. నీగ్రిటో జాతి తరువాత మనదేశంలో ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతికి చెందిన తెగల ప్రజలు నివసించడం మొదలు పెట్టారు. ఈనాడు మనదేశంలో ఉన్న అసంఖ్యాకులైన గిరిజన తెగల ప్రజలు ఈ జాతికి చెందిన వారే. మంగోలాయిడ్, జాతి ప్రజలు మనదేశంలోని ఉత్తర భాగంలోనూ ఈశాన్య ప్రాంతంలోనూ ఎక్కువగా నివసిస్తున్నారు. మంగోలాయిడ్ జాతికి చెందిన ప్రజలు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయా, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం త్రిపురలలో ఎక్కువగా నివసిస్తున్నారు.

20.2.5 ఇక్‌స్టెడ్ వర్గీకరణ (Eicksteidt's Classification)

వాన్ ఇక్ స్టెడ్ (Vom Eicksteidt) భారతదేశపు శారీరక, సాంస్కృతిక, లక్షణాలను ఆధారంగా చేసుకుని జాతులను నాలుగు ప్రధాన వర్గాలుగా విభజించాడు. అవి :

1.	వెడ్డిడ్ వర్గం (Weddid Group)	గోండిడ్ (ఉదా: భిల్లులు, గోండ్‌లు) మెలిడ్ (ఉదా : కురుంబా, వెడ్డా)
2.	మెల్‌నిడ్‌లు (Melanids)	పశ్చిమ మెలనిడ్ కోలిడ్
3.	ఇండిడ్ (Indid)	గ్రీసైల్ ఇండిడ్ నార్త్ ఇండిడ్
4.	పేలియో మంగోలాయిడ్ (Palaeo-Mongoloid)	

ఇక్‌స్టెడ్ వెడ్డిడ్ వర్గం వారే ప్రాచీన భారతీయులకు నిజమైన ప్రతినిధులని ధ్రువపరిచాడు. ఈయ అభిప్రాయంతో సర్కార్ కూడా ఏకీభవించాడు.

20.2.6 గుహ వర్గీకరణ

గుహ ఎక్కువ ఆమోద యోగ్యమైన జాతి వర్గీకరణ చేశాడు. ఇతడు 1931వ సంవత్సరం జనాభా లెక్కల సేకరణ సందర్భంలో ఈ జాతి వర్గీకరణను రూపొందించాడు. గుహ ఆరు ప్రధాన జాతుల్ని, తొమ్మిది ఉపజాతుల్ని గుర్తించాడు. వాటిని పరిశీలిద్దాం.

BRAOU

I) నీగ్రిలో

II) ప్రోటో - ఆస్ట్రలాయిడ్

III) మంగోలాయిడ్

A) పేలియో మంగోలాయిడ్

వీరు తిరిగి పొడడైన శిరస్సు గలవారూ, వెడల్పైన శిరస్సు గల వారని రెండు ఉపవర్గాలుగా ఉంటారు.

B) టిబెట్ మంగోలాయిడ్

IV) మెడిటెరేనియన్ (Mediterrannean)
మెడిటెరేనియన్ తిరిగి మూడు ఉపజాతులుగా విభజింపబడింది.
అవి ఏమిటంటే (1) పేలియో మెడిటెరేనియన్ (2) మెడిటేరేనియన్ 3) ఓరియంటల్ రకం

(V) వెస్టన్ బ్రాఖేసెఫాల్ (Wastern Branchy cephals) వెస్టర్ల్ బ్రాఖేసెఫాల్ అనే జాతిని తిరిగి మూడు రకాలుగా వర్గీకరించాడు. అవి (1) అల్పినాయిడ్‌లు (Alpinoids) (2) డైనారిక్‌లు (Dinarics) (3) అర్మినాయిడ్‌లు (Armenoids)

(VI) నార్డిక్‌లు

గుహ అభిప్రాయంలో మనదేశంలోని ప్రజలు మూడు రకాలైన జాతి వర్గాలకు చెంది ఉన్నారు. ఆ జాతి వర్గాలేమిటంటే (1) నీగ్రిటో (2) ప్రోటో - ఆస్ట్రలాయిడ్ (3) మంగోలాయిడ్. ఈ జాతి వర్గాల గురించి తెలుసుకుందాం. నీగ్రిటోల శరీర లక్షణాల్ని పరిశీలిద్దాం. వీరు పొట్టిగానూ, నల్లగానూ ఉంటారు. తల వెంట్రుకలు పొట్టిగా కానీ లేక పొడవుకానీ ఉండి చుట్టలు తిరిగినట్లు ఉంటాయి. తల పొడవుగానీ, మధ్యరకంకానీ, వెడల్పుకానీ అయి ఉంటుంది. ముందుకు చొచ్చుకుని వచ్చే పెదాలు ఉంటాయి. ఇవి నీగ్రిటో వర్గపు జాతి లక్షణాలు. దక్షిణ భారతదేశంలోని కొడారు, ఇరుల, మొదలగు తెగలవారూ, బీహారులోని రాజమహల్ కొండలలో నివసించే గిరిజన తెగల వారు ఈ నీగ్రిటో జాతికి చెందినవారే. భారతదేశంలో అతి ప్రాచీన కాలం నుండీ నివసిస్తున్న మొదటి జాతి వీగ్రిటో జాతి. మనదేశంలో నీగ్రిటోలు ఆఫ్రికా, మలినీసియా, ఆస్ట్రేలియా మొదలగు ప్రదేశాలలో నివసించే నీగ్రోయిడ్‌లకు చెందిన వారే అయితే మనదేశంలోని నీగ్రిటోలు, ఆఫ్రికా నీగ్రోయిడ్ ప్రజలకన్నా మలినీషియా నీగ్రోయిడ్ ప్రజల్ని ఎక్కువగా పోలి వుంటారు.

ఇక ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతి లక్షణాల్ని పరిశీలిద్దాం. ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతి ప్రజలు పొట్టిగా వుంటారు. వీరు ముదురు గోధుమ దగ్గర నుండి దాదాపు నలుపు వరకూ శరీరచ్ఛాయ కలిగి ఉంటారు. తల వెంట్రుకలు, అలలు అలలుగా కానీ, ఉంగరాలుగా కానీ ఉంటాయి. పొడవైన తల, వెడల్పైన ముక్కు, ముక్కు మొదలు కొంచెం అణిగి ఉండడం మొదలైనవి ఈ జాతి ప్రజల శరీర లక్షణాలు. మన దేశంలోని మధ్య ప్రాంతంలోనూ నివసించే దాదాపు అన్ని గిరిజన ప్రజలూ ఈ జాతి లక్షణాల్ని కలిగి వుంటారు. బీహారులోని చోటానాగపూర్ ప్రాంతంలో నివసించే ఒరామ, సంతాలు, ముండా మొదలైన గిరిజన తెగలవారూ, దక్షిణ భారతదేశంలో నివసించే చెంచు, కుటుంబ, యెరువ,బడగ మొదలైన గిరిజన తెగలవారికి, మధ్య పశ్చిమ ప్రాంతంలో నివసించే బిల్లు, కోల్ మొదలైన గిరిజన తెగల వారందరూ ప్రోటో - ఆస్ట్రలాయిడ్ జాతికి చెందిన వారే. మనదేశంలో అతి ప్రాచీన కాలం నుండి నివస్తున్న జాతులలో ప్రోటో - ఆస్ట్రోలాయిడ్ జాతి వారు రెండవవారని గుహ పేర్కొన్నాడు. వీరు ఆస్ట్రేలియాలోని గిరిజన జాతుల వారినీ సిలోన్‌లోని వెడ్డా జాతుల వారినీ పోలి ఉంటారు. అందుకే వీరిని ప్రోటో - ఆస్ట్రలాయిడ్‌లని పిలుస్తారు. తొలి చారిత్రక యుగం (Pre-Historic Age)) లోనూ, చారిత్రక యుగంలోనూ ఈశాన్య ప్రాంతం నుండి మనదేశానికి మంగోలాయిడ్‌లు ప్రవేశించారు. గుహ మంగోలాయిడ్ ప్రజల్ని (1) పేలియో మంగోలాయిడ్‌లు (2) టిబెటో మంగోలాయిడ్‌లు అని రెండు ప్రధాన వర్గాలుగా విభజించాడు. పేలియో మంగోలాయిడ్‌లు తిరిగి రెండు రకాలుగా వర్గీకరించబడ్డారు. అవి ఏమిటంటే (1) పొడవైన తల కలిగిన పేలియో

BRAOU

మంగోలాయిడ్‌లు (2) వెడల్పైన తల కలిగిన పేలియో మంగోలాయిడ్‌లు. పొడవైన తల కలిగిన పేలియో మంగోలాయిడ్‌ల శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. పొడవునుంచి మధ్యరకం వరకూ ఉండే మధ్య రకం ముక్కు, పొట్టిదీ చదునైనదీ అయిన ముఖం. సన్నటి చీలికవంటి రెప్పలుండే కళ్లు, స్వల్పమైన ఎపికాంతిక్ మడత, ముందుకు చొచ్చుకొని వచ్చే చెక్కిళ్ల ఎముకలూ, శరీరంపైనా, ముఖంపైనా పలుచని వెంట్రుకలూ లేత గోధుమరంగు శరీరచ్ఛాయా అనేవి పొడవైన తల కలిగిన పేలియో మంగోలాయిడ్ లక్షణాలు, హిమాలయా పర్వత ప్రాంతంలోనూ అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్; మిజోరం, మేఘాలయా, త్రిపుర మొదలైన ప్రదేశాలలో నివసిస్తున్న తెగలవారు. ఈ ఉపజాతి వర్గం కిందకు వస్తారు. వెడల్పు తల కలిగిన పేలియో మంగోలాయిడ్ ఉపజాతుల వారి కుండే లక్షణాల్ని పరిశీలిద్దాం. వెడల్పుతల, మధ్యరకం ముక్కు, పొట్టిదీ చదునైనదియయిన ముఖం, ఏటవాలు కళ్ళూ, ఎక్కువగా ఉండే ఎపికేంతిక్ ముడత ప్రధానంగా ఉండే దవుడ ఎముకలూ శరీరంపైనా, ముఖంపైనా బాగా తక్కువగా ఉండే వెంట్రుకలూ, నిటారుగా ఉండే శిరోజాలూ, ముదురుగా ఉండే పసుపు పచ్చని శరీరచ్ఛాయా మొదలైనవి ఈ మంగోలాయిడ్ ఉపజాతికి ఉండే లక్షణాలు. కలింపాంగ్‌లోని లెప్చా తెగవారు ఈ ఉపజాతికి చెంది వుంటారు.

టిబెటో - మంగోలాయిడ్ ఉపజాతి లక్షణాల్ని పరిశీలిద్దాం. వీరికి పొడవైన తల ఉంటుంది. పొడవు చదునైన ముఖం, పొడవు దగ్గర్నుంచి మధ్యరకంగా ఉండే ముక్కు, పొడవైన శరీరం, ఏటవాలు కళ్లూ, ఎక్కువగా ఉండే ఎపికాంతిక్ ముడతా, ప్రముఖంగా కనిపించే దవుడు ఎముకలూ, శరీరం మీదా, ముఖం మీద వెంట్రుకలు లేకపోవడం. అనేవి ఈ ఉపజాతి యొక్క ముఖ్య లక్షణాలు. సిక్కింలోని టిబెట్టియులు ఈ ఉపజాతికి చెందినవారు.

20.3 భారతదేశంలో గిరిజనుల భాషాపరమైన వర్గీకరణ

20.3.1 గ్రియోర్‌సన్ వర్గీకరణ

1903, 1922 సంవత్సరాల మధ్యకాలంలో బి.ఏ. గ్రియోర్‌సన్ భారతదేశంలో భాషాపరమైన సర్వే చేశాడు. ఈ సందర్భంలో మనదేశంలోని గిరిజన తెగల యొక్క, మిగతా ప్రజల యొక్క భాషాపరమైన వివరణను తెలియజేస్తూ వారు వాడే భాషను ఆధారంగా తీసుకొని భారతదేశ ప్రజల్ని నాలుగు రకాలైన భాషాపరమై కుటుంబాలుగా పేర్కొన్నాడు. అవి ఏమిటంటే (1) ఆర్యన్ లేక ఇండో - యూరోపిన్ కుటుంబం (2) ద్రవిడియన్ కుటుంబం (3) ముండారీ కుటుంబం (4) టిబెట్ ఛైనీస్ కుటుంబం

గ్రియోర్‌సన్ అభిప్రాయం ప్రకారం మన దేశంలో సుమారు 170 భాషలూ మరియు సుమారు 500 మాండలీకాలు ఉన్నాయి. వీటన్నింటిలో 15 భాషలు ప్రముఖ స్థానాన్ని వహిస్తాయి. మనదేశంలోని భాషలలో 15 భాషలు ఆర్య భాషా కుటుంబానికి, 14 ద్రావిడ భాషా కుటుంబానికీ, సుమారు 100 టిబెటో - ఛైనీస్ కుటుంబానికీ మిగిలిన 55 భాషలూ ముండారీ భాషా కుటుంబానికీ, తదితర భాషలకూ చెంది ఉన్నాయి. భారతదేశంలోని గిరిజన తెగల ప్రజలు ద్రవిడియన్, ఆస్ట్రో - ఆసియాటిక్ (Aastro - Asiatic) మరియు టిబెటో - ఛైనీస్ భాషా కుటుబాలకు చెందిన వారని గ్రియోర్‌సన్ అంటారు. ముండారీ భాషలు అతి ప్రాచీనమైన భాష అని, ఈ భాషల్ని మాట్లాడే గిరిజన తెగలు వారు మన దేశంలోని అతి ప్రాచీనమైన తెగలకు ప్రాతినిధ్యం వహిస్తారనీ గ్రియోర్‌సన్ భావించాడు. ముండారీబాషను మాట్లాడే గిరిజన తెగల ప్రజల మధ్య భారతదేశంలోని కొండలలోనూ అడవులలోనూ నివసిస్తున్నారు. ముండా, సంతాల్, హో, ఖరియా, భుమిజ్, కొర్కు మొదలైన మధ్య భారతదేశంలో నివసించే తెగలూ, మేఘాలయాలోని ఖాసేతెగా, అండమాన్ నికోబార్‌లలో నివసించే నికోబారీస్ తెగలూ ముండారీ భాషా కుటుంబానికీ చెందిన తెగలు. ముండారీ భాషల కన్నా టిబెటో - చైనీస్ భాషలు చాలా నవీనమైనవి. టిబెటో - ఛైనీస్ భాషలు చాలా నవీనమైనవి. టిబెటో - చైనీస్ భాషా కుటుంబాలకు చెందిన 100 భాషలు చిన్న చిన్న సంభాషణల్ని కలిగి ఉంటాయి. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, మణిపూర్, త్రిపురలోని కొండలలోనూ, పర్వత ప్రాంతాలలోనూ నివసించే గిరిజన తెగల వారు ఈ భాషలో మాట్లాడతారు. మణిపురి లుషై (Lushai) గారో (Garo) అనేవి టిబెటో చైనీస్ కుటుంబంలో ఉండే ముఖ్యమైన భాషలు. ద్రావిడ భాషల్ని వాడే గిరిజన తెగల వారు దక్షిణ భారతదేశంలోనూ, మధ్య భారతదేశం లోనూ నివసిస్తున్నారు. గోండు, ఖోన్, తోడా, ఒరయన్

BRAOU

మొదలైన తెగల వారు ద్రావిడ భాషా కుటుంబానికి చెంది ఉన్నారు. గ్రియోరసన్ యొక్క గిరిజన తెగల భాషాపరమైన వర్గీకరణ చాలా విషయాలలో స్పష్టంగా లేదు. అయినప్పటికీ మన దేశంలోని వివిధ ప్రదేశాలలో తెగల పంపిణీ, వారి భాషా భిన్నత్వం మొదలైన విషయాల్ని గ్రియార్సన్ వర్గీకరణ ద్వారా అవగాహణ చేసుకోగలగుతాం.

20.3.2 ఘటర్జీ వర్గీకరణ

1945వ సంవత్సరంలో ఎస్.కె. ఘటర్జీ రూపొందించిన భారతదేశ గిరిజన తెగల భాషాపరమైన వర్గీకరణ ఎక్కువగా అంగీకార యోగ్యంగా ఉంది. ఘటర్జీ ఉద్దేశంలో 179 భాషలూ, 544 మాండలికాలూ ఉన్నాయి. వీటిలో 15 భాషలు ప్రధానమైనవి. మనదేశంలోని భాషలలో 11 ఇండో - ఆర్యన్, 4 ద్రావిడియన్, 48 ఆస్ట్రో - అసియాటిక్, 116 టిబెట్ - ఛైనీస్ భాషలకు చెంది ఉన్నాయి. మనదేశ ప్రజలలో 73 శాతం ప్రజలు ఇండో ఆర్యన్ భాషలలోనూ, 1.7 శాతం ప్రజలు టిబెటో - ఛైనీస్ భాషలలోనూ మాట్లాడతారు. ఇక గిరిజన తెగల వారు ఇండో - ఆర్యన్ భాషలలోనూ, మధ్య భారతదేశంలోనూ దక్షిణ భారతదేశంలోనూ ఉన్నా అనేక గిరిజన తెగలకు చెందిన ప్రజలు ద్రావిడ భాషలలోనూ, హిమాలయ ప్రాంతంలోని తెగల వారు టిబెటో - ఛైనీస్ భాషలోను మాట్లాడతారు.

ఎస్.కె. ఘటర్జీ వర్గీకరణ ప్రకారం మనదేశంలోని వివిధ రకాలైన గిరిజన సమూహాలు ఏ విధంగా ప్రత్యేకమైన వివిధ భాషా వర్గాలుగా ఏర్పడ్డాయో మనకు అర్థమవుతుంది. మనదేశంలోని గిరిజన తెగల వారి భాషలు ప్రధానమైన నాలుగు భాషా కుటుంబాలకూ చెంది ఉన్నాయి. అయితే వీటిలో ఆస్ట్రిట్, టిబెటో ఛైనీస్ భాషా కుటుంబాలకు సంబంధించిన భాషలనే ఎక్కువ మంది గిరిజన తెగల వారు మాట్లాడుతున్నారు. మనదేశంలో ఉన్న 45 మిలియనుల గిరిజన తెగల ప్రజలలో 47 శాతం మంది గిరిజన తెగల భాషలలో మాట్లాడతారు. మిగిలిన గిరజనుల తెగల వారు తమ ఇరుగుపొరుగున నివసించే సాధారణ ప్రజల భాషనే తమ మాతృ భాషగా ఉపయోగించుకుంటారు. 16 శాతం గిరిజన తెగల వారు తమ భాషలతో పాటు కనీసం వేరొక భాషలోనో లేక కొన్ని భాషలలోనో మాట్లాడుతూ ఉంటారు.

ఆస్ట్రో -ఆసియాటిక్ భాష యొక్క పుట్టుకను గురించి భిన్నాభిప్రాయాలున్నాయి. ఫాదర్ డబ్ల్యు స్మిడ్ (Father W Schmidt) ముండాభాషకు ఆస్ట్రా - ఆసియాటిక్ అని పేరు పెట్టాడు. హి. ఇనెగెల్డ్రెన్ (Heine Geldrenn) మంగోలాయిడ్ జాతి ప్రజలు ఈశాన్య ప్రాంతం నుండి మన దేశానికి వచ్చారనీ, వారి భాషలు కాలక్రమేణా మధ్య భారతదేశంలో వ్యాపించాయనీ పేర్కొన్నాడు. హిమాలయ పశ్చిమ దిశ నుండి మనదేశానికి వచ్చి కొలారియన్ల (Kolarians), హిమాలయ తూర్పు దిశ నుండి వచ్చిన మెన్ - ఖ్మర్ (Mon-Khmer) భాషల్ని తీసుకువచ్చారని హట్టన్ భావించాడు. టిబెటో - బర్మీస్ భాషలు మన దేశానికి ఉత్తర ప్రాంతం నుండి ప్రవేశించి హిమాలయ ప్రాంతమంతా వ్యాపించాయి.

20.4 భారతీయ గిరజనుల సామాజిక వర్గకరణ

ఆయా గిరిజన సమ్మాజాల సామాజిక వ్యవస్థాపనను ఆధారం చేసుకొని వర్గీకరించడాన్నే సామాజిక వర్గీకరణ అని పిలుస్తారు. సామాజిక వ్యవస్థాపనలో సమాజంలోని వివధ రకాలైన సాంఘిక విభాగాల్ని, వివిధ స్థానాలలో వివిధ విధులతో ఏర్పాటు చేయడం జరిగింది. కుటుంబాలూ, గ్రామాలూ, వంశాలూ, గోత్రాలూ, గోత్ర కుటుంబాలూ, ఉప తెగలూ, ద్విశాఖలు మొదలైన సమూహాల్ని గిరిజన తెగలలోని వివిధ సాంఘిక విభాగాలుగా చెప్పవచ్చు. అయితే ప్రతి గిరిజన సమాజాంలోనూ ఈ సమూహాలన్నీ ఉండకపోవచ్చు. కొన్ని గిరిజన తెగలలో కుటుంబాలూ, గ్రామాలు, వంశాలు, గోత్రాలూ మాత్రమే ఉంటాయి. మరికొన్ని గిరిజన తెగలు కుటుంబాల్ని, గ్రామాల్ని, వంశాల్ని, గోత్రాల్ని, గోత్ర కుటుంబాల్ని, ద్విశాఖల్ని కలిగి ఉంటాయి. అయితే మరికొన్ని గిరిజన తెగలు, కుటుంబాల్ని, వంశాల్ని, ద్విశాఖల్నీ మాత్రమే కలిగి ఉండడం జరుగుతుంది.

భారతదేశ గిరిజన తెగల్ని సామాజిక వర్గీకరణ చేసిన మొదటి మానవ శాస్త్రవేత్త టి.కె. దాస్. తదుపరి యస్.సి. దూబే, ఎల్.బి. విద్యార్థి, కె.బి. రాయ్ అనే పండితులు కూడా భారతీయ గిరిజన తెగల్ని సామాజిక పరమైన వర్గీకరణ చేసిన వారిలో ముఖ్యులు

BRAOU

20.4.1 దాస్ వర్గీకరణ

టి.కె. దాస్ భారతీయ గిరిజన తెగల్ని ఏడు రకాలుగా వర్గీకరించాడు. ఇతడి వర్గీకరణ ఒక సమాజంలో వున్న వివిధ రకాలైన సామాజిక విభాగాల మధ్యగల భేదాలపైనా, ఆయా సామాజిక విభాగాల అంతర్ సంబంధాల పైన ఆధారపడి వుంటుంది. ఒక తెగలో వుండే వంశానుక్రమ సమూహాలు ఆ తెగయొక్క సామాజిక విభాగాలు, లేక సామాజిక అంతర్భాగాలు. ఈ సమూహాల మధ్యగల సంబంధాలు వివాహ నియమాలపై ఆధారపడి ఉంటాయి.

వివిధ రకాలైన నియమాల ద్వారా వివాహాల్ని క్రమబద్ధం చేయడం ఈ సమూహాల ప్రధాన విధి. ఈ సమూహాల అనధి గణన వివాహ లేక అంతర్వివాహ లేక బహిర్వివాహ నియమాల్ని కలిగి వుంటాయి. అనధిగణన వివాహం అంటే ఒక వ్యక్తి తన సమూహంలోని వారిని మాత్రమే వివాహం ఆడాలని కానీ, లేక పరాయి సమూహంలోని వారినే వివాహం ఆడాలని కానీ ఎలాంటి సాంస్కృతిక పరమైన ప్రత్యేక అర్హత కానీ, నియమాన్ని కానీ కలిగి వుండడం జరుగదు. దాస్ "శిష్ట వివాహం" అనేపదాన్ని రూపొందించాడు. ఒక నిర్ణితమైన సమూహానికి చెందిన వ్యక్తినే వివాహమాడే నియమాన్ని "శిష్ట వివాహం" అని పిలుస్తారు.

20.4.2 మజుందార్ వర్గీకరణ (Majumdar's classification)

భారతదేశ గిరిజనులు, గిరిజనేతరులతో సంపర్కం వల్ల వారు వివిధ సంపర్క స్థాయిలలో ఉన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మజుందార్ అతని (Matrix of an Indian culture) అనే గ్రంథంలో భారతదేశ గిరిజనులను మూడు వర్గాలుగా వర్గీకరించాడు.

1) హిందూమత సంపర్కం లేకుండా వుండవి గిరిజనులు

2) హిందూమత సంపర్కంతో, హిందూ మతాచారాలతో, నమ్మకాలు, అలవాట్లను అలవరచుకున్న తెగలు, ఇవి మాత్రం బహిర్గత కులాలు (exterior castes) గా గుర్తించబడినవి కావు.

3) హిందూమతాన్ని అలవరచుకొని శుభ్రమైన కులాలతో (clean castes) సాంఘిక దూరాన్ని (social distance) పాటిస్తున్న తెగలు.

20.4.3 ఎల్విన్ వర్గీకరణ (Elwin's classification)

మజుందార్ హిందూమత సంపర్కాన్ని దృష్టిలో పెట్టుకుని వర్గీకరిస్తే ఎల్విన్ గిరిజనేతరుల తోటి సంపర్కాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశ గిరిజనులను నాలుగు వర్గాలుగా గుర్తించినాడు.

1) సాముదాయక జీవనాన్ని గడుపుతున్న గొడ్డలితో వ్యవసాయం చేసే ఆదిమ తెగలు

2) వారి వారి సాంప్రదాయిక జీవనాన్ని గడుపుతూ కొంత వరకు వ్యక్తిత్వపు ధోరణి (Individualistic) ఎక్కువగా ఉండే గిరిజనేతరులతో సంపర్కం ఉండేతెగలు.

3) గిరజనేతరుల సంపర్కంతో వారి వారి సంస్కృతులకు సంబంధించిన సాంప్రదాయిక మతము, సామాజిక వ్యవస్థాపనలను పోగొట్టుకున్న గిరిజన సముదాయాలు.

4) భిల్, నాగా మొదలైన తెగలవలె వారి వారి పూర్వ ఔన్నత్యాన్ని, జీవనాన్ని విడనాడకుండా సంస్కృతి సంపర్కానికి లొంగిపోకుండా వుండే గిరిజన సముదాయము.

20.4.4 డూబె వర్గీకరణ (Dube's classification)

డూబె "Anthropolgy : the study of men' అనే గ్రంథంలో గిరిజనుల 5 రకాలుగా వర్గీకరించినాడు.

1) ఈ మధ్య సంస్కృతీ సంపర్కం వల్ల మార్పుకు గురికాని గిరిజన సముదాయాలు

2) ఇరుగుపొరుగువారు గ్రామ జీవనంతో సంపర్కం పొంది, తద్వారా వారి ఆర్థిక జీవనాన్ని మార్పు చేసుకుని,

BRAOU

ఇతర సాంస్కృతిక అంశాలతో చెప్పుకోతగ్గ మార్పులు లేకుండా ఉండే తెగలు.

3) వారి వారి గిరిజన వ్యవస్థాపన విడనాడకుండా, గ్రామాలలో వివిధ కులస్థుల, మతస్థులతో నివసించే తెగలు.

20.4.5 గిరిజన అభ్యుదయ కమిటీ వర్గీకరణ (Tribal Welfare Committee Classification)

1952 వ సం॥లో గిరిజన అభ్యుదయ కమిటీ భారతదేశ గిరిజనులను నాలుగు రకాలుగా గుర్తించినది.

1) వారి వారి ప్రాంతంలోనే నివసిస్తూ సాంప్రదాయిక గిరిజన జీవితాన్ని విడనాడక వున్న తెగలు. వీటినే 'గిరిజన సముదాయాలు" అనవచ్చు.

2) గ్రామీణ పరిసరాల్లో నివసిస్తూ, వ్యవసాయం దానికి అనుబంధ జీవనాలను అలవరచుకుని వున్న తెగలు. ఇటువంటి వాటిని అర్ధ గిరిజన సముదాయాలు (Semi-Tribal Communities) అనవచ్చు.

3) నగర ప్రాంతాలకు వలసపోయి అక్కడ స్థిరపడి, అక్కడి నాగరిక వృత్తులను చేపట్టి, అక్కడి ప్రజల ఆచార వ్యవహారాలను అలవరచుకొన్న తెగలు. వీటిని "సంస్కృతీకరణం చెందిన గిరిజన సముదాయాలు" అనవచ్చు.

4) పూర్తిగా ఇతర సంస్కృతులతో విలీనీకరణం చెందిన తెగలు.

యీంతవరకు గిరిజన సముదాయాలను వివిధ రీతులలో ఎట్లా వర్గీకరించవచ్చో తెలుసుకున్నాం. మిగతా అధ్యాయాలలో వారి సామాజిక వ్యవస్థాపన, మత విశ్వాసాలు, రాజకీయం, ఆర్థిక వ్యవస్థాపన మొదలైన విషయాలను అధ్యయనం చేద్దాం. వీటితోపాటు గిరిజనోధ్యమాలు గిరిజనాభ్యుదయం గురించిన వివరాలు తెలుసుకుందాం.

20.4.6 విద్యార్థి, రాయ్‌ల వర్గీకరణ

యల్.పి. విద్యార్థి బి.కెరాయ్‌లు దాస్, దూబేలు గిరిజన తెగల వర్గీకరణలో తీసుకున్న ప్రమాణాల్ని రెండింటినీ మిశ్రమపరిచి భారతదేశంలో వివిధ ప్రాంతాలలో ఉన్న గిరిజన తెగలను అనేక రకాలుగా వర్గీకరించారు. వాటిని గురించి తెలుసుకుందాం.

1. హిమాలయ ప్రాంతాలు

హిమాలయ ప్రాంతం తిరిగి మూడు ఉపభాగాలుగా వర్గీకరించబడింది. ఆ మూడు ఉపభాగాలులో ఉండే గిరిజన తెగల వర్గీకరణనను తలుసుకుందాం.

1) ఈశాన్య హిమాలయ ప్రాంతంలోని అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, మణిపూర్, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర మొ॥న ప్రాంతాంలలోని గిరిజన తెగలలో ఈ క్రింది సామాజిక వర్గీకరణ ఉంటుంది.

a) తెగ -గోత్రం - ఉపగోత్రం - కుటుంబం - వ్యక్తి (బైన్ టియా లేక పొరస్)

b) తెగ - తరగతులు - గోత్రం - కుటుంబం - వ్యక్తి (ఖాసీ)

c) తెగ - ఉప సమూహం - గోత్రం - కుటుంబం - వ్యక్తి (త్రిపురీలు)

d) తెగ - ఉపతెగ - గోత్రం - ఉరుగోత్రం - కుటుంబం - వ్యక్తి (మికిర్‌లు)

e) తెగ - ఉపతెగ - గోత్రాలు - (అంతర్వివాహపరమూ, మరియూ బహిర్వివాహ పరమూ) మరియు బహిర్వివాహ పరమూ) కుటుంబం - వ్యక్తి (మిజోలు).

f) తెగ - ఉపతెగ - గోత్రం - ఉపగోత్రం - వంశం - కుటుంబం వ్యక్తి (గారో)

BRAOU

g) బాడో సమూహం - తెగ - గోత్రం - (ఆడా - మగా తేడాల్ని బట్టి)
కుటుంబం - వ్యక్తి (కఛరీలు)

h) ఒక తెగల సమూహం - తెగ - ఉపతెగ - గోత్ర కూటమి - గోత్రం - కుటుంబం - వ్యక్తి (బుపాయ్)

i) ఒక తెగల సమూహం - తెగ - ఉపతెగ - గోత్రం - ఉపగోత్రం కుటుంబం - వ్యక్తి (రభా)

j) ఒక తెగల సమూహం - తెగ - ఉపతెగ - గోత్ర కూటమి గోత్రం -కుటుంబం - వ్యక్తి (నాగా)

k) కుకీ తెగల సమూహం - తెగ - బౌగోళిక సమూహం - గోత్రం - తరగతి ఉపగోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (లెఖెర్)

l) నాగా తెగల సమూహం - తెగ - ద్విశాఖ - గోత్ర కూటమి - గోత్రం ఉపగోత్రం - కుటుంబం - వ్యక్తి (రెంన్ గ్మమాస్)

ii) మధ్య హిమాలయా ప్రాంతంలో ఉండే ఉత్తర ప్రదేశ్ లోని గిరిజన తెగలలోని వర్గీకరణ ఈ క్రింది విధంగా ఉంటుంది.

a) తెగ - ద్విశాఖ - గోత్రం- కుటుంబం - వ్యక్తి (థరూలు)

b) తెగ - భౌగోళిక సమూహం - తరగతి - స్థానిక సమూహం - వంశం - ఉపవంశం - కుటుంబం - వ్యక్తి (ఖాసాలు)

iii) వాయువ్య హిమాలయ ప్రాంతంలోని హిమాచల్ ప్రదేశ్‌లోని గిరిజన తెగల సామాజిక వర్గీకరణ ఈ క్రింది విధంగా ఉంటుంది.

a) తెగ - తరగతి - గోత్రం - కుటుంబం - వ్యక్తి (పంగ్వాలులు - గద్దీలు)

b) తెగ - గ్రామం - గోత్రం - కుటుంబం - వ్యక్తి (గుజ్జరులు)

c) తెగ - భౌగోళిక సమూహం - తరగతి - కుటుంబం - వ్యక్త (లహౌలిలు మరియు స్వంగాలులు)

2. మధ్య భారతదేశంలో ఉండే బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్‌లలోని గిరిజన తెగల సామాజిక వర్గీకరణ ఈ క్రింది విధంగా వుంటుంది.

a) తెగ - గోత్రం - ఉపగోత్రం - కుటుంబం - వ్యక్తి (సంతాలు),

b) తెగ - తరగతి - గోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (ముండా)

c) తెగ - భౌగోళిక లేక వృత్తి పరమైన సమూహం - గోత్రం - కుటుంబం - వ్యక్తి (ప్రధానులు)

d) తెగ - భౌగోళిక సమూహం - తరగతి - గోత్రం - కుటుంబం - వ్యక్తి (హల్వాలు)

e) తెగ - భోగౌళిక సమూహం - గోత్రం - ఉపగోత్రం - కుటుంబం - వ్యక్తి (కమర్)

f) తెగ - భౌగోళిక సమూహం - గోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (కోల్)

g) తెగ - భౌగోళిక సమూహం - వంశ సమూహం - వంశం - ఉపవంశం - కుటుంబం - వ్యక్తి (పహారియా)

h) తెగ - ద్విశాఖ - గోత్రం - కుటుంబం - వ్యక్తి (భొట్టాడ)

i) తెగ - ద్విశాఖ - భౌగోళిక సమూహం - గోత్రం - కుటుంబం - వ్యక్తి (కొర్కు)

BRAOU

j) తెగ - ఉపతెగ - గోత్రం - కుటుంబం - వ్యక్తి (ఖరియా, బైగా)

k) తెగ - ఉపతెగ - గోత్రం - ఉపగోత్రం - కుటుంబం - వ్యక్తి (కొర్వా, ఖాండ్)

l) తెగ - ఉపతెగ - తరగతి - గోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (భూమిజ్)

m) తెగ - ఉపతెగ - భౌగోళిక లేక వృత్తి పరమైన సమూహల - గోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (భైమ)

n) తెగ - ఉపతెగ - ద్విశాఖ - భౌగోళిక సమూహం - గోత్రం - కుటుంబం - వ్యక్తి (జొన్న)

o) గోత్రం - ఉపగోత్రం - ద్విశాఖ - స్థానిక సమూహం - గ్రామ సమూహం - వంశం - కుటుంబం - వ్యక్తి (సయోరా)

p) తెగల సమూహం - తెగ - భౌగోళిక సమూహం - వంశం - కుటుంబం - వ్యక్తి (మలెర్)

q) తెగల సమూహం - తెగ - ద్విశాఖ - భౌగోళిక సమూహం -గోత్రం - కుటుంబం - వ్యక్తి (భొందొ)

r) తెగల సమూహం - తెగ - ఉపతెగ - గోత్రం - ఉపగోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (గదబ)

s) తెగల సమూహం - తెగ - ద్విశాఖ - గోత్ర కూటమి - గోత్రం - గ్రామ సమూహం - వంశం - కుటుంబం - వ్యక్తి (గోండ్)

3. పశ్చిమ భారతదేశంలో వుండే రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, గోవా, దాద్రా, నాగర్ హవేరిలోని తెగల సామాజిక వర్గీకరణ ఈ క్రింది విధంగా ఉంటుంది.

a) తెగ - గోత్రం - కుటుంబం - వ్యక్తి (కాలి)

b) తెగ -ద్విశాఖ - గోత్రం - కుటుంబం - వ్యక్తి (ఠాకూర్)

c) తెగ - ఉపతెగ -గోత్రం - కుటుంబం - వ్యక్తిత (పరిధీలు)

d) తెగల సమూహం - తెగ - భౌగోళిక సమూహం - గోత్రం - ఉపగోత్రం వంశం - కుటుంబం - వ్యక్తి (బిల్)

4) దక్షిణ భారతదేశంలో ఉండే ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడులో వుండే గిరిజన తెగల సామాజిక వర్గీకరణను ఈ క్రింద తెలుసుకుందాం.

a) తెగ - స్థానిక సమూహం - కుంటుబం - వ్యక్తి (కడారు)

b) తెగ - గోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (ఇరుళి)

c) తెగ - ద్విశాఖ - సామాజిక సమూహం - గోత్రం - ఉపగోత్రం - కుటుంబం - వ్యక్తి (తోడా)

d) తెగ - ఉపతెగ - గోత్రం - ఇంటి పేరు - కుటుంబం - వ్యక్తి (కోమా)

ఈశాన్య హిమాలయ ప్రాంతంలోని సామాజిక వర్గీకరణలో పటిష్టమైన ఐక్యత లేకుండానే అనేక తెగలు సంయోగం చెంది ఉన్నాయి. పశ్చిమ ప్రాంతాలలో అనేక తెగలు, ఉపతెగలూ ఒక్కొక్క గిరిజన తెగలోనూ చేరి ఉండడం జరిగుతుంది. వాయువ్య హిమాలయ ప్రాంతాలలోనూ, మధ్య హిమాలయా ప్రాంతాలలో సామాజిక తరగతులు ఎక్కువగా గోచరిస్తాయి. సామాజిక తరగతికి సంబంధించిన అంశాలు, స్థిరీకరణకు సంబంధించిన అంశాలూ మధ్య భారతదేశంలోనూ, పశ్చిమ భారతేశంలోనూ, ఉన్న గిరిజన తెగలలో సర్వసాధారణంగా ఉండే అంశాలని చెప్పాలి. భారతీయ గిరిజన తెగలలో ద్వంద్వ వ్యవస్థాపన గోచరిస్తుంది. అయితే అది ఒక నిబంధన మాత్రం కాదు. ఏదో కొద్దిచోట్ల తప్ప మనదేశంలోని అన్ని తెగలలోనూ గోత్రాలు విశ్వవ్యాప్తితమై ఉన్నాయి. వంశం సమూహాలు మధ్య భారతదేశంలో తెగలలో సర్వ సాధారణంగా ఉంటాయి.

BRAOU

20.5 భారతీయ గిరిజన తెగల ఆర్థిక వర్గీకరణ

మనదేశంలోని గిరిజన తెగలు వివిధ రకాలైన ఆర్థిక స్థాయిలలో ఉన్నాయి. అన్ని గిరిజన సమాజాలూ జీవనోపాధికి ఏదో ఒక పద్ధతినే అవలంబించడం లేదు. మన దేశంలోని గిరిజన తెగలన్నీ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నాయి. ఈ కారణాల వల్ల మన దేశంలోని ఏ ఒక్క గిరిజన తెగా ఒకే రకమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంటుందని చెప్పడం కష్టం. ఏది ఏమైనప్పటికీ చాలా మంది మానవ శాస్త్ర వేత్తలు గిరిజన తెగల వారు జీవనోపాధికి అనుసరించే ప్రధాన పద్ధతులన్ని ఆధారం చేసుకొని గిరిజన తెగల్ని ఆర్థిక పరంగా వర్గీకరించడం జరిగింది. ఈ ఆర్థిక పరమైన వర్గీకరణను చేసిన కొందరు ముఖ్యమైన శాస్త్రవేత్తలు వర్గీకరణ గురించి తెలుసుకుందాం.

20.5.1 లిటల్స్ వర్గీకరణ

1. ఆహార సంగ్రహదారులు 2. మారక వ్యవసాయదారులు 3. వర్తకంపై ఆధారపడే గిరిజనులు
4. పశుపోషణపై ఆధారపడేవారు.

20.5.2 దాస్ వర్గీకరణ

1) ఆహార సంగ్రహ దారులు 2) కొండ సేధ్యం చేసేవారు 3) నాగలి వ్యవసాయదారులు 4)హిందూ సమాజ వ్యవస్థలో కలసిన (Assimilate) గిరిజనులు.

20.5.3 డూబే వర్గీకరణ

డూబే ప్రకారం భారతీయ గిరిజనులను రెండు వర్గాలుగా విభజించవచ్చు.

1. ముఖ్యమైన జీవానాధారం : ఎ) ఆహార సంగ్రహదారుల బి) స్థిరపడి వ్యవసాయదారులు
   సి) స్థిరపడిన వ్యవసాయదారులు
2. కొంచెం (semi) ముఖ్యమైన జీవనోపాధి : ఎ) పశువు కాపరులు బి)చేతి పనులపై ఆధారపడే గిరిజనులు
   సి) నేరాలపై ఆధారపడే గిరిజనలు

20.5.4 మజుందార్, మదన్‌ల వర్గీకరణ

మనదేశంలోని గిరిజన తెగల్ని ఆర్థిక పరంగా ఆరు రకాలుగా వర్గీకరించారు. అవి ఏమిటంటే (1) ఆహార సంగ్రాహకులూ, (2) వ్యవసాయదారులూ (3) మారకగొడ్డలి వ్యవసాయదారూలు (shifting - Axe - Cultivators) 4) చేతిపనుల వారూ (5) పశుపోషకులూ (6) పారిశ్రామిక కార్మికులు.

i) మనదేశంలోని కొన్ని గిరిజన తెగల వారు మాత్రమే ఆహార సంగ్రాహక దశలో ఉన్నారు. చెంచూ, కాడారు, యానాది మొదలైన కొన్ని తెగల వారు ఆహారాన్ని సేకరించడం ద్వారా తమ జీవనోపాధిని కొనసాగిస్తూ వుంటారు.

ii) మనదేశంలోని అనేకమంది గిరిజన తెగలవారు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ముండ, సంతాల్, గొండ్ మొదలైన అనేక తెగల వారు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.

iii) మారక - గొడ్డలి - వ్యవసాయంపై ఆధాపడి జీవించే గిరిజన తెగల సంఖ్య కూడా మనదేశంలో ఎక్కువగానే ఉంది. ఒకే స్థలంలో వ్యవసాయం చేయడం వల్ల నేల నిస్సారంగా తయారవుతుంది. అందువల్ల ఇటువంటి వ్యవసాయంపైన ఆధారపడి జీవించే గిరిజన తెగలవారు తరచుగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెడతారు. మారక వ్యవసాయ పద్ధతిని అనుసరించే గిరిజన తెగల వారు గొడ్డలితో చెట్లనూ, పొదలనూ నరికివేసి వాటిని తగులపెట్టి అటు తరువాత ఆ ప్రదేశంలో వ్యవసాయం చేస్తారు. మారక వ్యవసాయం చేసేవారు పూర్తిగా వర్షం పైనే ఆధారపడి ఉంటారు. అయితే ఇటువంటి వ్యవసాయం అవలంబించే ప్రదేశాలలో అడవుల నిర్మూలన ఎక్కువగా జరుగుతుంది.

BRAOU

iv) మనదేశంలోని గిరిజన తెగల వారిలో చేతిపనులు చేసి జీవించే వారి సంఖ్య తక్కువే. బుట్టల్ని తయారు చేయడం, నేత, కుండల్ని తయారు చేయడం, ఇనుమును కరగ బెట్టడం, తాళ్లు పేనడం మొదలైన కొన్ని చేతి పనులు చేయడంలో కొద్దిపాటి నైపుణ్యాన్ని కలిగి వుంటారు. ఈ చేతిపనుల ద్వారా వీరు తమ జీవితాల్ని గడుపు కుంటారు. అయితే దీనివల్ల వారు కొన్ని అవసరాల్ని మాత్రమే నెరవేర్చుకోగలుగుతారు.

v) మనదేశంలో పశుపోషపై ఆధారపడి జీవించే గిరిజన తెగల సంఖ్య చాలా తక్కువే. నీలగిరి కొండలలో నివసించే తోడా, తెగవారూ, డార్జిలింగ్‌లని భోటియా తెగవారూ పశుపోషక ఆర్థిక వ్యవస్థపైన ఆధారపడి ఉంటారు. తోడాల ఆర్థిక వ్యవస్థాపన యావత్తూ వారి బర్రెల మందలపై ఆధారపడి ఉంటుంది. తోడాలు పాలపైనా, పాల ఉత్పత్తుల పైనా పూర్తిగా ఆధారపడి ఉంటారు. ఈ పాలనూ, పాల ఉత్పత్తుల్ని సమీపంలో ఉండే మార్కెట్లలో విక్రయిస్తూ తమ జీవితాన్ని కొనసాగిస్తారు.

vi) మనదేశం లోని చాలా మంది గిరిజన తెగల వారు ఈనాడు పారిశ్రామిక రంగంలో కార్మికులుగా పనిచేసే జీవిస్తున్నారు. పరిశ్రమలు గిరిజన తెగల వారిని రెండు రకాలుగా ప్రభావితం చేసాయి. 1. గిరిజన తెగల వారు పరిశ్రమలు అభివృద్ధి చెందిన ప్రాంతాలకు వలస పోవడం. 2 . గిరిజన తెగల వారు నివసిస్తున్న ప్రాంతాలలో పరిశ్రమల్ని నెలకొల్పడం జరుగుతుంది. అస్సాం, డార్జిలింగ్ లలో ఉన్న తేయాకు తోటలలో పనిచేసే కార్మికులు ఎక్కువగా గిరిజన తెగలకు చెందినవారే. మధ్యప్రదేశ్‌లోని మాంగనీసు పరిశ్రమలలో పనిచేసే కార్మికులలో గిరిజన తెగల వారు 50 శాతానికి మించి ఉన్నారు. తాతా కంపెనీ వారి ఇనుము, ఉక్కు పరిశ్రమలలో 17,000 మంది గిరిజన తెగల వారు కార్మికులుగా పని చేస్తున్నారు.

20.5.5 ఎన్.కె. బోస్ వర్గీకరణ

యన్.కె. బోస్ మనదేశంలోని గిరిజన తెగలను ఆర్థికపరమైన మూడు వర్గాలుగా వర్గీకరించాడు. అవి ఏమిటంటే 1. వేటగాళ్లు, చేపలు పట్టే వాళ్లు, ఆహార సంగ్రాహకులు 2. మారక వ్యవసాయదారులు 3. కృషివలులూ, చేతిపనివారు.

i) వేటగాల్లు, చేపలు పట్టేవాల్లు, ఆహార సంగ్రాహకులు ప్రకృతిలో లభ్యమయ్యే జంతువుల్ని కంద మూలాల్నీ సేకరిస్తూ ఉంటారు. అంతేకాని వ్యవసాయరంగంలో వలె వీరు ఆహారాన్ని ఉత్పత్తి చేయరు. అండమాను ద్వీపాలలోని కొన్ని గిరిజన తెగలవారిని ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. వాళ్ళు అడవుల నుండి కందమూలాల్నీ సేకరించడం, నీటినుండి చేపల్ని పట్టడం, అడవులలో మాంసం కోసం పందుల్ని వేటాడం చేస్తూ జీవిస్తూ ఉంటారు.

ii) మారక వ్యవసాయం అనేది చాలా చిన్న తరహా వ్యవసాయం. త్రిపుర, మణిపూర్ , నాగాలాండ్, ఆంధ్రప్రదేశ్ మొ॥గు ప్రాంతాలలో ఉండే గిరిజన తెగల వారు మారక ద్రవ్యంపై ఆధారపడి జీవిస్తారు. మారక వ్యవసాయాన్ని ఆయా ప్రాంతాలలో వివిధ రకాలుగా పిలుస్తారు. మన ఆంధ్రప్రదేశ్‌లోని మారక వ్యవసాయాన్ని పోడు అని పిలుస్తారు. మారక వ్యవసాయం చేసేవారు దిమ్మరులు కాదు. ప్రతీ కుటుంబం ప్రతీ సంవత్సరం కొత్త కొత్త ప్రదేశాన్ని కలుపుకుని అందులో వ్యవసాయం చేస్తూ ఉంటారు. అయితే చాలా సంవత్సరాల బట్టి వ్యవసాయం చేస్తున్న స్థలాన్ని తిరిగి సారవంతం కావడం కోసం కొంత కాలం పాటు వ్యవసాయం చేయకుండా వదలి వేస్తూ ఉంటారు. మారక వ్యవసాయం చేసే సమాజాలలోని గ్రామాలు తర తరలుగా ఒకే చోట స్థిరంగా ఉండి పోవడం జరుగుతుంది.

iii) కృషివలులూ, చేతిపనివారు కొద్దిపాటి ఉత్పత్తిని మాత్రమే చేస్తూ వుంటారు. వారి దరిదాపులో నివసిస్తున్న గిరిజనేతర సమాజాలలో ఉండే కులవృత్తిపై ఆధారపడి జీవించే వారి తాను తదితరులతోనూ వీరికి సంబంధాలు ఉంటాయి. గిరిజన తెగలలోని కృషీ వలులు గనులలోనూ, క్వారీలలోనూ, అడవులలోనూ శ్రామికులుగా పనిచేస్తూ ఉంటారు. వీళ్లు అప్పుడప్పుడు చేపల్ని పట్టడం, వేటాడం, పశువుల్ని పెంచడం కూడా చేస్తూ ఉంటారు. సంతాల్, ముండా, గోండులు మొదలైన గిరిజన వారు వాళ్ల సాంప్రదాయ బద్ధమైన ఉత్పత్తుల్ని వదలిపెట్టి తమ చుట్టు ప్రక్కల ఉండే గిరిజనేతరులు స్వీకరిస్తున్న లాభదాయకమైన కార్యకలాపాల్ని చేపడుతున్నారు.

BRAOU

చేతి పనులపై ఆధారపడి జీవించే గిరిజన తెగల వారి ఆర్థిక కార్యకలాపాలలో కొంత మార్పు ఏర్పడుతుందని చెప్పాలి. ఈ గిరిజన తెగల వారు చేసే ఆర్థిక కార్యకలాపాలు తమ సమీపాన ఉన్న గిరిజనేతరులు చేసే ఆర్థిక కార్యకాపాల్ని పోలి వుంటున్నాయి. లోహర్‌లూ, అసుర్‌లూ మొదలైన గిరిజన తెగల వారు చేతి పనుల్ని చేస్తూ ఉంటారు. వీరు స్థానికావసారలకు అనుగుణంగా కొన్ని వృత్తులలో నైపుణ్యాన్ని సాధిస్తున్నారు. ఇలా నైపుణ్యాన్ని సాధించిన వృత్తులలో వారు గుత్తాధిపత్యాన్ని వహిస్తున్నారు. అంటే ఆ వృత్తులలో వారికే వారే సాటి అని భావించడం జరుగుతోంది. అస్సాంలోని హిరాతెగవారు కుండల్ని చేతితో తయారు చేయడంలో నిపుణులు. ఛోటా నాగపూర్‌లోని అసుర్‌లు కమ్మరంలో నైపుణ్యాన్ని సాధించారు. మనదేశంలోని ఈ అన్ని రకాలైన చేతి వృత్తులలో జీవించే గిరిజన తెగల వారూన చేతి పనుల్ని చేసే కుల సమూహాలతో కలసిపోవడం జరుగుతోంది.

20.5.6 విద్యార్థి - రాయ్‌ల వర్గీకరణ

యల్.పి. విద్యార్థి, బి.కె. రాయ్‌లు మన దేశంలోని గిరిజన తెగల్ని ఎనిమిది ఆర్థిక వర్గాలుగా వర్గకరించారు. అవి

i) **అటవిక వేటవాళ్ళు :** ఈ వర్గం కిందకు వచ్చే గిరిజన తెగల వారు ప్రధానంగా మూడు రకాలైన ఆర్థిక వనరులపై ఆధారపడి జీవిస్తూ ఉంటారు.

ii) **కొండ సేద్యం చేసేవారు :** కొండ ప్రాంతాలలో మారక వ్యవసాయాన్ని చేసే గిరిజన తెగల వారు ఈ వర్గం క్రిందకు వస్తారు. వీరు చేసే సేద్యంలో మూడు పద్ధతుల్ని అవలంబిస్తారు. అవి ఏమిటంటే

1. గొడ్డలి, తవ్వకపు కర్రల్ని ఉపయోగించి వ్యవసాయాన్ని చేయడం 2. కొంకిని ఉపయోగించి వ్యవసాయాన్ని చేయడం 3. సమతలంగా లేక చదునుగా ఉన్న ప్రదేశంలో చేసే వ్యవసాయం.

iii) **మైదాన ప్రాంత వ్యవసాయదారుల వర్గం :-** మనదేశంలో ఉన్న అన్ని ప్రధాన గిరిజన తెగల వారూ చిన్న తరహా వ్యవసాయాన్ని చేస్తూ ఉంటారు. ఈ వ్యవసాయానికి కావలసింది నాగాలి, ఆ నాగలితో పొలాన్ని దున్నడానికి రెండు జంతువులూ, వీరు చేసే వ్యవసాయం స్థిర వ్యవసాయం. మొక్కల్ని నాటడం, పంటల్ని కోయడం, తదితర వ్యవసాయ కార్యకలాపాలలో గ్రామస్తులందరి మధ్యనా సంపూర్ణమైన పరస్పర సహకారం ఉంటుంది. మన దేశంలోని సంతాల్, ముండా, హో, ఖాసే, భిల్, కోయ మొదలైన అనేకమంది గిరిజన తెగల వారు ఈ రకమైన స్థిర వ్యవసాయాన్ని చేస్తూ ఉంటారు.

iv) **చిన్న తరహా చేతి పనుల్ని చేసేవర్గం :** ఈ వర్గానికి చెందిన వారు బుట్టల్ని అల్లడం, నూలువడకడం, బట్టల్ని నేయడం, కుండల్ని తయారు చేయడం, ఇనుమును కరగబెట్టడం, చెక్కతో వస్తువుల్ని తయారు చేయడం మొదలైన కార్యకలాపాల్ని చేపట్టడం ద్వారా తమ జీవితాన్ని గడుపుకుంటాడు. గుజ్జార్, కన్‌జర్, ఇరుళ మొదలైన గిరిజన తెగలవారు ఇటువంటి చిన్న తరహా చేతి పనుల్ని చేసి జీవితాన్ని గడుపుతూ ఉంటారు.

v) **పశుపోషక వర్గాలు :** ఈ వర్గానికి చెందిన గిరిజన తెగల వారి జీవనోపాధి పశు పోషణపై ఆధారపడి ఉంటుంది. అనేక మచ్చిక చేసుకున్న జంతువుల్ని , ఆవుల మందల్ని మేపడం, వాటిపైన ఆహారం కోసం ఆధారపడి ఉండడం జరుగుతుంది.

vi) **జానపద కళావర్గం : పాటలు** పాడడం, నాట్యం చేయడం, గారడీ విద్యలు చేయడం, తాడుపైన నడవడం వంటి సాహస కృత్యాలు చేయడం, పాముల్ని ఆడించడం మొదలైన వాటిని ప్రధాన వృత్తులుగా చేపట్టిన గిరిజన తెగలవారు జానపద కళావర్గానికి చెందుతారు. ఈ తెగల వారు ఆర్థికంగా తమ జానపద కళలపైన ఆధారపడి ఉంటారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఆగ్నేయ ప్రాంతంలో నివసించే నోట్‌లు పాటల్ని పాడడం, తాటిపైన నృత్యాన్ని చేయడం మొదలైన వాటిని ప్రదర్శిస్తారు. మధ్యప్రదేశ్‌లోని వర్ధన్‌లు గోండు తెగల వారి వద్దకు వెళ్ళి పాటల్ని పాడడం, హాస్యాన్ని చెప్పడం ద్వారా వారిని ఆనంద పరుస్తారు. తోడాలు, బడగలు నిర్వహించే సంస్కారాలకు అనివార్యం అవసరమయ్యే సంగీతాన్ని కోటా తెగవారు నిర్వహిస్తారు.

BRAOU

vii) **శ్రామిక వర్గం :-** సాంప్రదాయంగా వ్యవసాయం, చేతిపనులపై ఆధారపడ్డ గిరిజన తెగల వారు రోజు కూలీ చేసే జీవించే శ్రామికులు ఆర్థిక జీవన విధానాన్ని అనుసరిస్తున్నారు. వీరికి రోజు వారీ కూలీకి సంబంధించిన ఉపాధి లభ్యమవుతుంది. ఈ తెగల వారు నివసించే ప్రదేశానికి కొద్దిపాటి కిలోమీటర్ల దూరంలోనే వ్యవసాయానికి సంబంధించిన పనులు లభ్యమవుతాయి. భూమిలేని గిరిజన తెగలవారు మజుందార్, మదన్‌లు పేర్కొన్న 'పారిశ్రామిక కార్మికుల' కోవకు చెందుతారు.

viii) **నైపుణ్యం కలిగిన, వైట్ కాలర్ ఉద్యోగ వర్గం :** యదార్థానికి ఈ వర్గం పరిధిలోకి మనదేశంలోని ఏ గిరిజన తెగనూ తీసుకురాలేము. క్రైస్తవ మతం, విద్యా అనేవి కొంతవరకూ గిరిజన తెగలలో వ్యాప్తి చెందడం జరుగుతోంది. దానివల్ల మన దేశంలోని ప్రతీ గిరిజన తెగనుండి కొద్దిపాటి వ్యక్తులు వైట్‌కాలర్ ఉద్యోగాలలో చేరుతున్నారు. ఆఫీసులలోనూ, ఆసుపత్రులలోనూ, వ్యాపార సంస్థలలోనూ, పరిశ్రమలలోనూ, పరపాలన పరమైన ఉద్యోగాలలోనూ, మన దేశంలోని గిరిజన తెగల వారు చేరి జీవనోపాధికి కలుగచేసుకుంటున్నారు. మనరాజ్యంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో గిరిజన తెగల వారికి ఉద్యోగాలు పొందడంలో కొంత శాతం రిజర్వేషన్‌ను కల్పించింది. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాలలోని ఉద్యోగాలలో గిరిజన తెగల వారికి ప్రత్యేకంగా ఉద్యోగాలు కేటాయించడం వల్ల గిరిజనేతరులతో సమానస్థాయిగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో గిరిజన తెగల వారు కూడా ప్రవేశించడం జరుగుతోంది.

20.6 సారాంశం

భాషాపరంగానూ, మతపరంగానూ, గిరిజన తెగల జీవన విధానాల్ని బట్టి, వారి యొక్క సామాజిక వ్యవస్థాపనను బట్టి మనదేశంలోని గిరిజన తెగలను ఎన్నో రకాలుగా వర్గీకరించవచ్చు. శారీరకమైన పోలికల్ని బట్టి లేక జాతిపరమైన లక్షణాల్ని బట్టి కూడా మనదేశంలోని గిరిజన తెగలను వర్గీకరించవచ్చు. 1901 లో సర్ హెర్బర్ట్ హోప్ రిస్లే భారతదేశ గిరిజనులను జాలిపరంగా వర్గీకరించాడు. రిస్లే ప్రకారము మనదేశంలో గిరిజన తెగలను ముఖ్యంగా రెండు ప్రధానమైన జాతి వర్గాలు వుంటాయి. ద్రావిడ జాతి వర్గం, మంగోలుల జాతి వర్గం. రుగ్గరీ ప్రకారం భారతదేశంలోని ప్రజలందరినీ మూడు రకాలుగా వర్గీకరించాడు. నీగ్రిటోలు, తొలి ద్రావిడ జాతులూ, ఎత్తుగా ఉండి పొడవైన తల కల్గిన వారు. హేడన్ భారతదేశ ప్రజల్ని మూడు రకాలుగా విభజించాడు. హిమాలయం ప్రాంతం , ఉత్తర మైదాన ప్రాంతం లేక హిందూ స్థాన్ ప్రాంతం ప్రస్తుతం పాకిస్తాన్‌లో వుంది. దక్కను ప్రాంతం. హట్టన్ ప్రకారం నీగ్రిటో, ప్రోటో - ఆస్ట్రలాయిడ్, మంగోలాయిడ్ అనేవి మూడు రకాలైన జాతి వర్గాలు

ఆయా గిరిజన సమాజాల సామాజిక వ్యవస్థాపనను ఆధారం చేసుకొని వర్గీకరిచడాన్నే సామాజిక వర్గీకరణ అని పిలుస్తారు. కుటుంబాలు, గ్రామాలు, వంశాలు, గోత్రాలు, గోత్ర కూటములు, ఉపతెగలు, ద్విశాఖలు మొదలైన సమూహాన్ని గిరిజన తెగలలోని వివిధ సాంఘిక విభాగాలుగా చెప్పవచ్చు. తారక్‌చంద్ దాస్, శ్యామ్ చరణ్ దూబే, లలితా ప్రసాద్ విద్యార్థి, మరియు బి.కె.రామ్ భారతీయ గిరిజన తెగలను వివిధ రకాలుగా వర్గీకరించారు.

20.7 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. గుహ మనదేశంలోని గిరిజన తెగలను ఏవిధంగా జాతి పరమైన వర్గీకరణ చేశాడో వివరించండి?
2. హేడన్ జాతి పరమైన వర్గీకరణ గురించి వివరించండి?
3. విద్యార్థి, రామ్‌ల గిరిజన తెగల ఆర్థిక పరమైన వర్గీకరణ లోని ముఖ్య లక్షణాల్ని పేర్కొనండి.

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. తొలి ద్రావిడ తెగలు అంటే ఏవరు?
2. హట్టన్ జాతిపరమైన వర్గీకరణను తెల్పుము?
3. మనదేశంలో ద్రావిడ బాషల్ని మాట్లాడే గిరిజన తెగలు ఏవి?

BRAOU

20.8 చదవవలసిన పుస్తకాలు

1. Pratap D.R. 1973 : The Tribes of Andhra Pradesh; TCRTI, Hyderabad.
2. Roy Burman B.K. 1971 : A Preliminary Appraisal of the Scheduled Tribes of India, Office of the Registrar General, New Delhi.
3. Nadeem Husnain : Tribal India, Orient Longman, Hyder
4. Vidyrthi L.P & Rai B.K 1985 : The Tribal Cultures of India, Concept Publishing Company, New Delhi.
5. Bose N.K. 1971 : Tribal life in India, National Book Trust, New Delhi.
6. Muniratnam Reddy, A. (ed) 1991 : Social Anthropolgy, A.P. Open University, Hyderabad.
7. Sarkar, R.M : Fundamentals of Physical Anthropology
8. Thurston, E. 190 : Castes and Tribals of Southern India Madras, Madras Government Press
9. Majumdar, D.N. 1961 : Races and Cultures of India, Asia Publication House, Bombay.
10. Government of India 1960 : Adivasis. National Book Trust, New Delhi.

20.9 పదకోశం

బ్రాకీసెఫాలిన్ (Brachycephalic) : గుండ్రని లేక పొట్టిగా ఉండే తల, తలపొడవు కన్నా వెడల్పు ఎక్కువగా ఉంటుంది.

డొలికో సెఫాలిక్ (Dolicocephalic) : పొడవైన తల వెడల్పు కన్నా పొడవు ఎక్కువగా ఉంటుంది.

ఎపికాంతిక్ ముడత (Epkanthic fold): కంటిపైరెప్ప యొక్క ముడత. ఈ ముడత తరచు మంగోలాయిడ్ ప్రజలలో వుంటుంది.

శిరచ్ఛేదన (Head - Hunting) : కొన్ని ఆదిమ తెగలలో ఉండే మనిషి తలను నరికివేసే ఆచారం. నాగాలాండు అరుణాచల్ ప్రదేశ్‌లలో ఈ ఆచారం ఉండేది.

మంగోలాయిడ్ (Mongoloid) : చైనా, జపాన్, అమెరికన్, ఇండియన్లు, పసిఫిక్ మహాసముద్రం చుట్టూ ఉండే ప్రజల జాతి వర్గీకరణ

నీగ్రిటో (Negrito) : అండమాన్ ద్వీపంలోనూ, మలయా ద్వీపకాలంలో నివసించే సెమన్‌గ్) పొట్టిగా ఉండే నీగ్రోయిండ్ ప్రజలు

నీగ్రోయిడ్ (Negroid) : ఆఫ్రికాలోనూ, మలేషియాలోనూ నివసించే నల్లటి శరీరచ్ఛాయ గల ప్రజలు జాతి వర్గీకరణ

BRAOU

భాగం- 21 : భారతదేశంలోని కొన్ని ముఖ్య గిరిజన తెగలు : తోడాలు, ఖాసీలు, చెంచులు, సంతాల్‌లు, గోండ్‌లు

విషయక్రమం

21.0 లక్ష్యాలు

21.1 పరిచయం

21.2 తోడాలు

21.3 ఖాసీలు

21.4 చెంచులు

21.5 సంతాల్‌లు

21.6 గోండ్‌లు

21.7 సారాంశం

21.8 నమునా పరీక్షా ప్రశ్నలు

21.9 చదవవలసిన పుస్తకాలు

BRAOU

21.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- భారతదేశంలోని గిరిజన తెగలైనటువంటి చెంచులు, తోడాలు, ఖాసీలు, గోండులు, సంతాల్‌ల ఉనికి, సామాజిక, ఆర్థిక, మత అంశాలను గూర్చి వివరించగలరు;
- ఈ తెగలలో స్త్రీ స్థానాన్ని వివరించగలరు.

21.1 పరిచయం

ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థకు, ఆంధ్రప్రదేశ్‌లోని చెంచులు, పశుపోషణ ఆర్థిక వ్యవస్థకు తమిళనాడులోని తోడాలు, ఆహార ఉత్పాదక ఆర్థిక వ్యవస్థకు, మాతృ వంశీయ వ్యవస్థకు అస్సాంలోని ఖాసీలు ఆహారోత్పాదక ఆర్థిక వ్యవస్థకు మధ్య ప్రదేశ్‌లోని గోండులు, ఉదాహరణలుగా పేర్కొంటూ ఆయా ఆదిమ సముదాయాల ఆర్థిక, సామాజిక, మత సంబంధమైన జీవన విధానాలను, సంప్రదాయ సంస్కృతులను గురించి విపులంగా తెలుసుకుందాం.

21.2 తోడాలు (TODAS)

పశుపోషక ఆర్థిక వ్యవస్థకు (pastral economy) , బహు భర్తృత్వ వ్యవస్థకు (Polyandry) చక్కటి ఉదాహరణగా తోడా తెగను పేర్కొనవచ్చు. వారి ప్రధాన ఆర్థిక కార్యకలాపం అంతా పశువులను మేపటం అంటే డైరీలో ఉత్పత్తి చేసిన వస్తువులపై ఆధారపడి జీవించడమే.

ఉనికి : ప్రధానం తమిళనాడులోని నీలగిరి కొండలు, కర్నాటకలోని కెనరా జిల్లా నీలగిరి కొండలు ప్రకృతి సౌందర్యానికి ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ సగటు ఉష్ణోగ్రత 38^0F ఉంటుంది. శీతాకాలంలో చలి ఎక్కువ, వర్షాకాలంలో వర్షపాతం కూడా ఎక్కువ. డిసెంబర్ నుండి మార్చి వరకు ఎండాకాలం ఉంటుంది. ఈ ఎత్తైన కొండలలో

నివసించడం వల్ల వీళ్ళు కొండల దిగువన ఉన్న ప్రజలతో అంతగా సంబంధాలు లేక పృథక్కరణ స్థితిలో జీవితాన్ని గడుపుతున్నారు. ఈ ప్రాంతంలో రక, రకాల జంతువులు, ఏనుగులు, చిరుతపులులు, అడవి పందులు, రేసు కుక్కలు కనిపిస్తాయి. దేవదారు, శాటిన్ ఉడ్, రోజ్ ఉడ్, తెల్ల ఓక్, యుకలిప్పిటస్ లాంటి చెట్లు పెరుగుతాయి.

తోడాలు కాక మరో నాలుగు ఇతర తెగలవాళ్ళు కూడా వీరితో కలిసి ఉంటున్నారు. వీరు బడగ, కోట, ఇరుల, కురుంబ తెగలవారు. బడగ, కోట, తోడాలతో కలిసి పోయి ఒకే చోట నివసించగా, కురుంబ , ఇరుల తెగలు సమీప ప్రాంతాలలోని కొండలోయల్లోను, అరణ్యాలలోను నివసిస్తున్నారు.

స్వరూపం : - తోడాలు భారీకాయలు. శరీర వర్ణం గోధుమ రంగు లేదా ఛామన ఛాయ. ముక్కు ఎత్తుగా, నూదిగా ఉంటుంది. గోధుమ రంగు కళ్ళు, పొడుగాటి గడ్డాలు, దేహం నిండా రోమాలు, స్త్రీ, పురుషులు బలిష్టులు, దృఢకాయులు.

జాతి లక్షణాలలో చూస్తే తోడాలకు మిగిలిన జాతులకు మధ్య చాలా తేడాలు ఉన్నాయి. R.M. Sarkar అనే ప్రముఖ శారీరక మానవ శాస్త్రవేత్త తోడాల గురించి 'శారీరక మానవ శాస్త్రం యొక్క ప్రాథమికాంశాలు' అనే గ్రంథంలో ఈ విధంగా వివరించాడు. ' మానవ శాస్త్రజ్ఞులకు వారు ఏజాతి లక్షణాలకు దగ్గర సంబంధముందో తెలుసుకోవడం ఒక సమస్యగా ఉంది. తోడాలు సరాసరిన 67 అంగుళాలు ఎత్తైన శరీర దారుఢ్యం గల దృఢకాయులు. వీరు చక్కని, మేలిమి గోధుమ రంగును కలిగి ఉంటూ, దక్షిణ భారతదేశంలోని ద్రావిడులకు భిన్నంగా కనపడతారు. తల డోలికో సెఫాలిక్ గాను, ముక్కు ప్రస్ఫుటంగా, నిటారుగా కనిపిస్తుంది." మిస్ సెలిగ్‌మాన్ ప్రకారం "తోడాల యొక్క భౌతిక లక్షనాలను తీసుకొన్నట్లయితే దక్షిణ భారత దేశంలోని నంబూద్రి బ్రాహ్మణుల పోలికలున్నాయి." అని చెప్పారు. డా॥ రివర్స్ అనే మానవశాస్త్రవేత్త" తోడాలను మలబార్, తిరువాన్ కూర్ ప్రాంతాలలో నున్న జాతులకు మధ్య సంబంధమున్నదని" చెప్పాడు. ఏది ఏమైనా తోడాలు భారతదేశంలో నున్న ఏ ఒక్క జాతికి సరిపడేటట్లు ఉండరు. అయితే వారికి సుమేరియా ప్రాంత సంస్కృతితో సంబంధాలు ఉన్నాయి.

BRAOU

ఇళ్ళ తీరు : తోడాలు నివసించే గ్రామంలో మామూలుగా ఆరు ఇళ్ళు మాత్రమే ఉంటాయి. సాధారణంగా ఎత్తైన ప్రదేశాలలోనే వీరు గుడిసెలు నిర్మించుకుంటారు. వీరి గుడిసెలు అర్ధ చంద్రాకారంలో ఉంటాయి. గుడిసెలో వెడల్పాటి పడకగది ఉంటుంది. వీరు వెదుర్లతోను, తాటి ఆకుల తోనూ గుడిసెలు నిర్మించుకుంటారు. వీరివి తాటి గుడిసెలే తప్ప పూరి గుడిసెలు కావు. ప్రవేశ ద్వారం ఎత్తు తక్కువ, ఇది అన్ని గిరిజన గృహాల్లోని ఉమ్మడి లక్షణమే. చాలా కిందికి వంగితే తప్ప లోపలికి ప్రవేశించడం సాధ్యం కాదు. పాలు, పాల ఉత్పత్తులు ఉంచడానికి, ప్రత్యేక స్థలం కేటాయిస్తారు. వీరి బంధుత్వం, కుటుంబ వ్యవస్థ ఏవిధంగా ఉంటుందంటే ప్రతి వ్యక్తి ఒక సామాజిక తండ్రియై ఉంటాడు. మరల జైవిక పితృత్వం తెలియకుండా ఉంటుంది.

సాంఘిక వ్యవస్థ : - తోడా తెగ రెండు ద్విశాఖ వ్యవస్థలుగా విభజింపబడి ఉంది. ఒక శాఖ పేరు టార్తాస్ (Torthas) రెండవ శాఖ పేరు టౌఫిలీ (Towbily). మళ్ళీ ఒక్కో శాఖ పలుగోత్రాలుగా విభజింపబడి ఉంది. వీరు తమ శాఖ వారినే వివాహం చేసుకుంటారు. తమ గోత్రం వారిని గాక తమ శాఖ వారినే వివాహమాడే పద్ధతిని 'అంతర్వివాహం' అంటారు. కొన్ని కుటుంబాలు కలసి ఒక గోత్రమవుతుంది. ఒక గోత్రం పేరుగల వాళ్ళు ఒకే ప్రాంతంలో నివసిస్తారు. తోడాలలో వివాహం గోత్రం వెలుపల, ద్విశాఖ వ్యవస్థ లోపల జరుగుతుంది.

పశుగణం, పశుశాలలు, తార్తాల యాజమాన్యంలోనే ఉంటాయి. టోఫిలీ శాఖ వారు సాధారణంగా పశువుల కాపరులుగా ఉంటారు. గ్రామాల్లో ఉండే తెగల నాయకుని పేరు గోత్రాలకు కూడా పెట్టుకుంటారు. తోడాల కుటుంబాలను 'కుడుపెలి' అంటారు. కొంతమంది సోదరులు ఒకే మహిళలనుగాని, ఇద్దరు ముగ్గుర్ని కానీ సామూహికంగా పెళ్ళి చేసుకొంటారు. ఒక్కో కుటుంబంలో సోదరులు, వారి ఉమ్మడి భార్యలు, వారి పిల్లలు, పెళ్ళికాని కుమారులు, పెళ్ళి కాని కుమార్తెలు కలిసే ఉంటారు. వీరిది భారీ కుటుంబం. కుటుంబం పెద్ద అయిన పురుషునికీ అన్ని అధికారాలు ఉంటాయి. పురుషులు పాలుపితకటం, పశువుల్ని మేపటం, వెన్నతీయటం, కట్టెలు కొట్టి తీసుకురావడం, వ్యాపారం చేయడం, వంట చేయడం వగైరా పనులు చేస్తారు. స్త్రీలేమో నీళ్ళు తీసుకురావడం, బుట్టలు అల్లడం, వడ్లు దంచి చెరగటం, ఇళ్ళు శుభ్రం చేయటం, అంట్లు తోమటం వంటి

పనులు చేస్తారు. సాంఘిక ఉత్సవాలను, మత పరమైన కర్మకాండలను పురుషులే చేయటం పరిపాటి. తోడాల తెగలో పురుషులదే అధిక్యం. మొత్తం మీద తోడాల సమాజంలో స్త్రీల అంతస్తు తక్కువే అనక తప్పదు. అయితే స్త్రీలను చులకన చేయరు. వారిపై దౌర్జన్యాలకు, హింసకు పాల్పడరు. ఉత్సవాలలో స్త్రీలను దూరంగా ఉంచే ఆచారానికి క్రమంగా స్వస్తి చెబుతున్నారు. ఇప్పటికప్పుడే స్త్రీలు సాంఘిక ఉత్సవాలలో పాల్గొంటున్నారు. అలాగే వంటపనిని గతంలో పురుషులే చేసేవారు ఇప్పుడు క్రమేణా మార్పువస్తున్నాయి.

వివాహ వ్యవస్థ : తోడాలలో నేటికీ బహుభర్తత్వ పద్ధతి విస్తృతంగా ఆచారంలో ఉంది. సోదరులందరూ ఒకే స్త్రీని పెళ్ళాడతారు. బహు భర్తృత్వం అమలులో ఉన్నప్పుడు భర్తల మధ్య అపార్థాలు, అసూయలు, తలెత్తే ప్రమాదం ఉంటుంది, కనుక ఆ ప్రమాదాన్ని తగ్గించడానికి వీరు కొన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. వాస్తవానికి జ్యేష్ఠ సోదరుడే వివాహం చేసుకుంటారు. మిగిలిన సోదరులు ఆచారం ప్రకారం ఆమెకు భర్తలవుతారు. ఈ సోదరులు మరో యువతిని పెళ్ళి చేసుకున్నా అసలు వరుడు జ్యేష్ఠ సోదరుడే అవుతాడు. అయితే ఒక స్త్రీని పెళ్ళాడిన వారందరూ సోదరులు కాకుండా, ఒకే గోత్రానికి చెందిన వారైతే పెద్ద వయసున్న వారితోనే వివాహం జరుగుతుంది. మిగతా భర్తలకు కూడా ఉమ్మడిగా భార్యగా ఉండే ఈమె ప్రతి భర్త దగ్గరా ఒక నెల రోజులు ఉండి వెళ్తుంది. ఇది ఆచారం. దీనినే సోదర బహుభర్తృత్వం అని అంటారు.

బాల్య వివాహాలు : ఇతర గిరిజన తెగల్లో లేని బాల్య వివాహం తోడాలలో ఉండడం గమనార్హం. రెండు, మూడేళ్ళ పిల్లలకే పెళ్ళిళ్ళు చేసేస్తారు. వధూవరుల తల్లిదండ్రులు వివాహాన్ని నిశ్చయిస్తారు. అయితే యువతి రసజ్వల అయ్యేదాకా తల్లిదండ్రుల ఇంట్లోనే ఉంటుంది. వీరిలో ఒక వింత ఆచారం ఉండేదని పరిశోధకులు తెలిపారు. బాలిక రసజ్వల అయ్యే వయసు వచ్చినపుడు మరో గోత్రానికి చెందిన యువకుడ్ని ఆహ్వానించి బాలికకు కన్నెరికం చేసే ఆచారం ఉండేది. ఆ తర్వాత కొన్నాళ్ళకు భర్త అత్తవారింటికి తగిన కానుకలతో వచ్చి తన భార్యను తీసుకు వెళ్తాడు. వీరిలో వివాహేతర లైంగిక సంబంధాలు కూడా ఉన్నాయి.

పశువులలో రెండు రకాలు. పవిత్ర పశువులు, మామూలు పశువులు. పవిత్ర పశువులను నీతి నియమాలకు పేరొందిన యువకులే పోషిస్తారు. వీరిని పవిత్ర పశువుల కాపరులు అంటారు. వీరు తమకు నచ్చిన యువతితో లైంగిక సంబంధాలు పెట్టుకోవచ్చు. వీరిని సాధారణంగా ఏ యువతీ నిరాకరించవీలులేదు. ఈ ఆచారం కూడా క్రమేణా అదృశ్యం అయిపోతున్నది. ఈ ఆచారాన్ని దృష్టిలో పెట్టుకొని తోడాలలో లైంగిక విశృంఖలత్వం ఎక్కువ అని విమర్శించేవారు.

వారసత్వం : - తోడాలు తండ్రి వారసత్వాన్ని అన్ని విధాలా స్వీకరిస్తారు. అయితే బహు భర్తృత్వం ఉన్నపుడు నిజమైన తండ్రి ఎవరో గుర్తించడం కష్టం. కనుక తోడాలు విల్లంబులు ఉత్సవాన్ని ఏర్పాటు చేస్తారు. ఏడో నెల గర్భంతో ఉన్న స్త్రీకి ఉమ్మడి భర్తల్లో ఒకరు విల్లంబులు బహుకరిస్తాడు. మిగతా భర్తల ఆమోదంతోనే అతను విల్లంబులు బహుకరిస్తాడు. అలా బహుకరించిన వ్యక్తి ఆమె గర్భంలోని బిడ్డకే కాక ఆ తరువాత పుట్టబోయే బిడ్డలకు సైతం తండ్రి అవుతాడు. తోడాలు విల్లంబులు ఉత్సవాన్ని చాలా భారీగా నిర్వహిస్తారు.

అయినప్పటికీ తోడాలలో ఉన్న ఆచారం ఏమిటంటే మొత్తం పిల్లలందరూ తమ తెగకు చెందిన బిడ్డలుగానే భావిస్తారు. ఫలానా వ్యక్తుల సంతానం అని చెప్పుకోరు. ఒక స్త్రీ భర్తలందరూ సోదరులు అయినా కాకపోయినా పిల్లల్ని మాత్రం అందరూ ప్రేమగానే చూస్తారు. ఎవరి వీర్యానికి వీరు పుట్టారు? అన్న అనుమానాలు, తటపటాయింపులు వీరికి లేవు.

విడాకులు : తోడాలలో విడాకులు ఇవ్వటం, పుచ్చుకోవటం చాలా సాధారణం. దీనిని దోషంగా భావించనే భావించరు. ఇతర గిరిజన తెగలలో విడాకులివ్వడానికి భార్య వ్యభిచారం చేయడమో, గొడ్రాలు కావడమో ఇలా ఏదో ఒక కారణం ఉండాలి. తోడాలకు అలాంటి బలమైన కారణమేదీ అవసరం లేదు. భార్య పని చేయని సోమరి అయినా, తెలివి తక్కువదైనా నిశ్శంసయంగా విడాకులిచ్చేస్తారు. భార్యకు విడాకులిచ్చిన పురుషుడు అత్తమామలకు ఒక పశువును అపరాధంగా బహుకరించాల్సి ఉంటుంది. అయితే అత్తమామల్లో ఎవరు మరణించినా ఆ పశువును తిరిగి పొందే హక్కు అతడికి ఉంటుంది.

BRAOU

తోడాలలో అల్లుళ్ళు అత్తమామలను పేర్లతో సంబోధించడం నిషిద్ధం. ఇతరుల వద్ద సైతం వారి పేర్లను ప్రస్తావించరాదు. మామగారికీ, మామహోదాలో వున్న ఇతరులకూ, సైతం అల్లుళ్ళు సాష్టాంగ నమస్కారం చేయాలి. అలా చేయకపోవటం తప్పుగా భావిస్తాడు. వీరికి తండ్రి అంటే న్యాయమైన తండ్రే. అంటే ఉత్సవంలో విల్లంబులు బహుకరించిన వ్యక్తే న్యాయబద్ధమైనతండ్రి.

పాలనా వ్యవస్థ : తోడాల పాలనా వ్యవస్థలో తెగ నాయకుడు ఉండడు. వీరు అయిదుగురు గ్రామ పెద్దలను ఎన్నిక చేసుకుని వీరితోనే అన్ని పాలనా వ్యవహారాలు నిర్వహిస్తారు. ఇలాంటి గ్రామ పెద్దలను వీరు **'నయీమ్'**లు అంటారు. ఈ అయిదుగురు గ్రామ పెద్దల్లో ముగ్గురు 'తార్తాల' తెగకు చెందినవారు. మరొకరు 'టోపిలీ' తెగకు చెందినవారు. అయిదో వ్యక్తి 'బడగ' తెగకు చెందిన వ్యక్తి అయి వుంటాడు. తోడా, బడగ తెగల సంబంధాల విషయంలో ఏదైనా వివాదం తలెత్తినప్పుడే 'బడగ' తెగకు చెందిన గ్రామపెద్ద విచారణ స్థలానికి వచ్చి కూచుంటాడు. మిగతా వ్యవహారాల్లో అతన్ని పిలవరు. వ్యక్తుల మధ్య, కుటుంబాల మధ్య, తెగల మధ్య తలెత్తే వివాదాల్లోనే ఈ గ్రామ పెద్దల సభజోక్యం చేసుకుంటుంది. కాగా నేర వ్యవహారాల్లో జోక్యం చేసుకోదు. గ్రామపెద్దలు లంచాలకు, ఇతరేతర ప్రలోభాలకు లొంగిపోతుంటారు. అన్ని సందర్భాల్లోనూ ఖచ్చితంగా న్యాయమే జరుగుతుందన్న హామీ లేదు.

ఈ గ్రామ పెద్ద మండలతో పాటు ప్రతి తెగకూ ఒక అనధికార అధినేత ఉంటాడు. అలాగే ప్రతి కుటుంబానికీ, ఒక పెద్ద ఉంటాడు. ప్రతి తెగకు అయ్యే ఉమ్మడి ఖర్చుకోసం వీరే నిధులు వసూలు చేస్తారు. వీరి బాధ్యత అంతవరకే. తోడా తెగకు ఒక నాయకుడంటూ లేకపోవడంతో ఒక శతాబ్దం క్రితమే తమిళనాడు ప్రభుత్వం ఒక తోడా పెద్ద మనిషిని మోనిగర్ (Monegar) అనే పేరున నియమించడం జరిగింది. ఈ మోనిగర్ అనే పెద్ద మనిషి నీలగిరి కొండలలో తోడ తెగ ప్రజలకు ప్రభుత్వ ప్రతినిధులకు, అధికారులకు మధ్య అనుసంధాన అధికారిగా వ్యవహరిస్తున్నాడు.

మత విశ్వాసాలు : వీరిలో బహుళ దేవతారాధమనిపిస్తుంది. వీరు ఆరాధించే, విశ్వసించే, దేవతలకు, దేవుళ్ళకు పరిమితి లేదు. వీరు ఆరాధించే దేవతల్లో ముఖ్యులు ఇద్దరు ఉన్నారు. వారు 1. తీకిర్షి 2. ఓన్. ఈ దేవతల్దిరూ అన్నదమ్ములు. ఇతర దేవతలను వివిధ పర్వత శిఖరాలతో పోలుస్తారు. తమ ప్రాంతంలో ప్రవహించే రెండు ప్రధాన నదులకు ఇద్దరు దేవతలున్నారన్నది వీరి విశ్వాసం. వీరికి పశువులంటే ఎనలేని ప్రేమ, గౌరవం కనుక పశుశాలలను దేవాలయాలుగా, వారిని మేపే వారిని పూజారులుగా భావిస్తారు. అయితే పవిత్ర పశుశాలలకే ఎక్కువ గౌరవం ఉంటుంది. కర్మకాండలలో సైతం పవిత్ర పశువులకే ప్రాధాన్యం ఉంటుంది. మామూలు పశుగణాలకు ప్రాధాన్యం ఉండదు. మంత్ర, తంత్రాల మీద, చేతబడి మీద వీరికి చాలా నమ్మకం. మరణించిన వారికి బోలెడు కర్మకాండ జరిపికానీ ఖననం చేయరు. ఆవులను బలి ఇస్తారు. బలి ఇచ్చిన జంతువుల మాంసాన్ని బలి ఇచ్చినవారు తినరు. ఈ మాంసాన్ని ఇతరులకు దానం చేస్తారు.

మరణించిన సంధర్భంగా పెద్దలకు రెండు సార్లు కర్మకాండ, పిల్లలకైతే ఒకే కర్మకాండ చేయడం అనవాయితీ. మొదటి సారి జరిపే కర్మకాండను 'పచ్చని అంత్యక్రియులు'గా పోలుస్తారు. రెండోసారి జరిపే కర్మకాండకు మరో పేరుంది. మరణించాక జరిగే కర్మకాండకు బంధువులందరూ చందాలు ఇచ్చే ఆచారం ఇప్పటికీ వ్యవహారంలో ఉంది. కర్మకాండలకు అవసరమైన డబ్బులు ఉండకపోవచ్చు. కనుక అందరూ తలా ఇంత సొమ్ము ఇచ్చి సాయపడాలి అన్న సాంఘీభావ సూత్రం. ఆచారంలోకి వచ్చి ఉంటుంది. శ్మశానం వద్ద రాతి ఫలకం చెక్కి వుంచుతారు. ఈ శ్మశాన ప్రదేశం వద్ద పాల ఉత్పత్తి కేంద్ర దేవాలయం ఉండవచ్చు, లేదా రాతి ఫలకం కప్పి ఉండవచ్చు. కాని ఈ ప్రదేశం ప్రజలు నివసించే చిన్న గ్రామం మాత్రం అయి ఉండదు. బలి ఇచ్చిన జంతువుల భూతాలు మరణించిన వ్యక్తి ఆత్మతో పాటు వెళ్ళి అతని ఆత్మను స్వర్గానికి తీసుకువెళ్తాయని వీరు గాఢంగా నమ్ముతారు. అంతేగాక, ఇంతకుముందు చనిపోయిన తోడాలు నివసించే ఒకానొక పెద్ద గ్రామంగా ఆ స్వర్గ లోకాన్ని చిత్రించుకుంటారు.

ఆర్థిక వ్యవస్థ : తెగ లక్షణాలలోనే గాక ఆర్థిక వ్యవస్థలో కూడా తోడాలకు, ఇతర తెగలకు మధ్య చాలా వ్యత్యాసము ఉన్నది. బడగలు వ్యవసాయ దారులు. కోటాలు కర్మకారులు (Artisans) కోటలు, కుండలు, ఇతర వస్తువులు

BRAOU

తయారు చేసి, మిగిలిన తెగలకు అమ్ముతారు. అంతేగాక తోడాలకు వీరు ఆచార పరికరాలు (ceremonial objects) సంగీతము, (music) ఏర్పాటు చేస్తారు. దానికి బదులుగా తోడాలు దేవతలకు బలి ఇచ్చిన జంతు మాంసం, డైరీ (Dairy) లో ఉత్పత్తి చేసిన వస్తువులు కోటలకు ఇస్తారు. తోడాలు ముఖ్యంగా పశు కాపరులు. వీళ్ళకు వ్యవసాయంకాని, పారిశ్రామిక వృత్తులు కాని తెలియవు. వాళ్ళ కాలమంతా పశుగణాభివృద్ధికే వినియోగించి, డైరీలో ఉత్పత్తి చేసిన వస్తువులను ఇతర తెగలకు ఇచ్చి మారకంగా వారి నుంచి వస్తువులు, సేవలు (Goods and services) పొందుతారు. ఇరుల తెగవారు ఆటవిక ఫలసాయాన్ని మిగిలిన జాతుల వాళ్ళకు అందజేస్తుంటారు. తోడాలు, బడగలు వారి ఇళ్ళలోకి కోటా తెగ వారిని ప్రవేశించనివ్వరు. వారిని ఒక విధంగా అస్పృశ్యులుగానే చూస్తారు. కోటాలను తాకినంత మాత్రాన్నే మైల పడిపోతామని తోడాలు భావిస్తారు. వారిని ముట్టుకుంటూనే వెంటనే స్నానం చేయకుండా ఉండలేరు.

తోడా తెగకి ఉన్న భౌతిక సంస్కృతి చాలా తక్కువ. వ్యవసాయం, జంతువుల వేట, చేపల వేట మొదలైనవి వీళ్లకు తెలియక పోవడం వల్ల వాటికి సంబంధించిన భౌతిక సంస్కృతి వీళ్ళకు లేదు. కత్తులు, గొడ్డళ్ళు , మట్టి పాత్రలు (Earthern ware) వెదురుతో చేసిన పాత్రలు, పరికరాలు, చీపురు, జల్లెడ, రోకలి మొదలైన నిత్య జీవితంలో ఉపయోగపడే భౌతిక సంస్కృతి మాత్రమే వీరికి ఉన్నది. వీళ్ళు ఫైర్‌డ్రిల్ సహాయంతో నిప్పు చేసేవారు. వాడియైన ముళ్ళను (Thorns) సూదులుగా వాడుతారు. ఆకులలో తింటారు. దొన్నెలలో తాగుతారు.

తోడాలు పశువులను తప్ప మరి ఏ ఇతర జంతువులను పెంచరు. ఈ పశువులను పురుషులే పెంచుతారు. పగలు పచ్చిక బయళ్ళలో మేపి, రాత్రులలో ఇళ్ళలోనే కట్టి ఉంచుతారు. కాని ఒకే ప్రదేశంలో సంవత్సరమంతా తగినంతగా పచ్చిక బయళ్ళు దొరకక పోవడం వల్లను, మరికొన్ని ఆచార ధర్మాల కోసం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ఋతువుల మార్పులను బట్టి వలసపోతారు. ఆవులకు పేర్లు పెట్టి పిలుచుకుంటారు. మాతృ వంశానుక్రమం ప్రకారం వాటి వంశ చరిత్రను కూడా జాగ్రత్తగా గుర్తుంచుకుంటారు. వీరి సమాజంలో ఆవులకు ఉన్న గౌరవం, గుర్తింపు ఎద్దులకు లేదు. కోడెలను (male calves) కొన్నింటిని మాత్రమే సజాతి ఉత్పత్తి కోసం పెంచి మిగిలిన వాటిని దేవతలకు బలి ఇవ్వడం గాని, కోటా తెగ వాళ్ళకు ఇవ్వడం గాని చేస్తారు.

వీళ్ళు పశు సంపదను రెండు భాగాలుగా విభజిస్తారు. 1. పవిత్రమైనవి. 2. సాధారణమైనవి. సాధారణమైన పశుగణాన్ని గ్రామంలోని పిల్లలు కాస్తారు. వాటి పాలను నివాస గృహంలో పితుకుతారు. పవిత్రమైన పశుగణాన్ని ప్రత్యేకమైన కాపరులు కాస్తారు. ప్రత్యేకమైన పశుశాలలో పాలు పితుకుతారు. ఈ పశువుల పోషణ చాలా సంస్కారాలతో కూడి ఉంటుంది. ఈ పవిత్రమైన పశుగణాన్ని వాటి, వాటి అర్హతలను బట్టి, ప్రత్యేకతలను బట్టి వేరు వేరు విభాగాలుగా చేసి, ప్రత్యేకమైన పశువుల కాపరుల పర్యవేక్షణ కింద ఉంచుతారు. గ్రామానికి కొంత దూరంలో ఉన్న నీటి వనరుల ప్రక్కన పవిత్రమైన పశుగణాలకు శాలలను నిర్మిస్తారు. పవిత్ర పశుగణాన్ని తోడా స్త్రీలు ముట్టుకోవటం, నిషిద్ధం. ఋతుస్రావం కారణంగా తోడాలు స్త్రీలను అపవిత్రులుగా భావిస్తారు. పవిత్రమైన పశువులు నడిచే దారిలో కూడా మహిళలను నడవనివ్వరు.

పాలుతీయడం, పాలను గిలకరించడం ప్రతిదినము ఉదయం, సాయంత్రం చేస్తారు. కిందటి పూట పెరుగులోని వీళ్ళు కొన్ని, పాలు పితికే వెదురుగొట్టంలో ఉంచి పాలు పితుకుతారు. అట్లా పితికితే ఉదయం తీసిన పాలు సాయంత్రానికి, సాయంత్రం తీసిన పాలు ఉదయానికి తోడుకుంటాయి. తోడుకున్న పాలను ఒక మట్టి పాత్రలో ఉంచి కవ్వంతో చిలికి వెన్న తీస్తారు.

బట్టలు, నగలు, గృహానికి సంబంధించిన ఆస్తుల (House hold possessions) మీద వ్యక్తిగతమైన హక్కులు (Individual rights) ఉన్నాయి. పవిత్రమైన, సాధారణమైన పశుగణాలు వ్యక్తుల, కుటుంబాల ఆస్తులుగా భావించడం జరుగుతుంది. కాని టైమందలు అనే ఉన్నత స్థాయికి చెందిన పవిత్ర పశుగణాలమీద గోత్రాలకు హక్కు ఉంటుంది. గృహాలను కుటుంబ ఆస్తిగా భావిస్తారు. భూమిమీద హక్కు గోత్రానికి ఉంటుంది. కాని గోత్రంలోని సభ్యులు ఋతు క్రమాన్ని బట్టి ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వలస పోతారు. వీరిలో పితృ వంశీయ వారసత్వ సంక్రమణ విధానము ఉన్నది.

BRAOU

తోడాల ఆర్థిక, సాంఘిక వ్యవస్థ అంతా వాళ్ళ పశుగణాల మీదనే ఆధారపడి ఉన్నది. పవిత్రమైన పశుశాలల పట్ల ఎవరైనా అసభ్యంగా గాని, సంప్రదాయానికి భిన్నంగా గాని ప్రవర్తిస్తే, వాటిని నేరాలుగా గాక, పాపాలుగా భావిస్తారు. పిల్లలకు చెపులు కుట్టడం, పవిత్రమైన పశుశాల దగ్గర చేస్తారు. విడాకులు ఇచ్చేటప్పుడు పురుషులు విడాకులు కోరితే అతడు 5 నుండి 10 వరకు పశువుల జరిమానా యివ్వాలి. భార్య కుటుంబంలో ఎవరు చనిపోయినా భర్త వాళ్ళ శ్రాద్ధ కర్మ సందర్భంలో ఒక పశువును ఇస్తాడు. స్త్రీ విడాకులు ఇచ్చేటపుడు ఈ పశువులనన్నింటిని తిరిగి పురుషుని కుటుంబానికి అప్పజెప్పవలెను.

తోడాలకు పశుశాల ఒక దేవాలయం వంటిది. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్ళిన వ్యక్తి ముందుగా ఆ గ్రామంలోని పశుశాల వద్దకు వెళ్ళి సాష్టాంగ నమస్కారం చేస్తాడు. పవిత్రమైన పశుశాలలో చాలా తరగతులున్నాయి. ఒక్కొక్క తరగతి పవిత్రమైన పశుశాలకు ఒక రకమైన పూజారులు వంటి కాపరులు ఉంటారు. ఈ పశుశాలలో కాపరులు కావడానికి దీక్షా ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలు పశుశాల పవిత్రతను బట్టి ఆడంబరంగా చేస్తారు. ఉదాహరణకు ఎవరైనా టై పశుశాలకు పలాల్ (Palal) అనే కాపరి అయ్యే అర్హత పొందడానికి పరీక్షలో ఉత్తీర్ణులు కావలసి ఉన్నది. ఈ పరీక్షలో టార్తార్ శాఖకు చెందిన ఒక ముదుసలి నుంచి నగ్నంగా ఆహారాన్ని తీసుకోవలె. తరువాత ఈ వ్యక్తికి తొమ్మిది రోజుల పాటు నియమకోత్సవం జరుపుతారు. ఈ తొమ్మిది రోజులు ఈ వ్యక్తి ఒక పవిత్రమైన చెట్టు ఆకులతో నీళ్ళు తాగుతాడు. ఆ చెట్టు బెరడులతో శరీరాన్ని తోముకుంటాడు. ఈ విధంగా చేయడం వల్ల అతనికి ఉన్నతమైన సంస్కార శుద్ధి జరిగి, పవిత్రమైన వస్తువులతో సంస్కారాన్ని ఏర్పరచుకోగల శక్తిని సంపాదించుకుంటాడని వాళ్ళకు నమ్మకమున్నది. అయితే ఒకసారి ఈ శక్తిని పొందినంత మాత్రాన సరిపోదు. ఆ తరువాత కూడా ఈ వ్యక్తి ఆహారము, నిద్ర, అలంకరణ మొదలైన విషయాలలో కూడా కఠిన నియమాలు పాటించవలసి ఉంటుంది.

తోడాలు ఆహారంలో పాలు, కూరగాయాలు ప్రధాన భాగం. వీరు మాంస ప్రియులు కారు. అయితే మాంసాహారం నిషిద్ధం మాత్రం కాదు, చేపలపై కూడా వీరికిష్టం. వీరికి మద్యపానం అలవాటు చాలా తక్కువ. వీరు అసలు తాగరని కాదు, కానీ తాగుడుకు బానిసలు కారు. సందర్భం వచ్చినపుడు మితంగా మాత్రమే పుచ్చుకుంటారు.

ప్రస్తుత సమస్య : ఎంతగా దోపిడికి గురవుతున్నా, మైదానాల నుంచి వచ్చిన వారు తమ పట్ల ఎంత కఠినంగా, కర్కశంగా వ్యవహరించినా నీలగిరి తోడాల జీవన విధానంలో మార్పు రాలేదు. వీరి ఆర్థిక జీవనానికి మూలం పశుగణమే. అందుచేతనే వారు ఆర్థికంగా పురోభివృద్ధి చెందలేదు. అంతేగాక భారత్ ప్రభుత్వం అవలంబిస్తున్న పారిశ్రామిక విస్తరణ విధానం వల్లనూ, అడవుల పునర్నిర్మాణ కార్యక్రమాల వల్లనూ, పశువులను మేపుకోనడానికి అవసరమైన పచ్చిక భూమి విస్తీర్ణం తగ్గిపోతున్నది. దీని మూలంగా సమీప భవిష్యత్‌లో పశుపోషణ ఆర్థిక విధానానికి కోలుకోలేని దెబ్బతగిలినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.

ఉదక మండలం సమీపంలోని వెన్లాక్ డౌన్స్ అనే ప్రాంతంపై లోగడ తోడాలకు సంపూర్ణ ఆధిపత్యం ఉండేది. ఆ ప్రాంతం విస్తీర్ణం దాదాపు 20,000 ఎకరాలు. 1822లో ఉదక మండలం కలెక్టర్ ఇక్కడ బంగళాలు నిర్మించే ఉద్దేశంతో తోడాల నుంచి కొంత భూమిని కొనుగోలు చేశాడు. తర్వాత యూరప్ నుంచి వేసవి విడిదికోసం వచ్చేవారి సంఖ్య పెరగడంతో తోడాల భూమి అన్యాక్రాంతం కావటం క్రమేణా పెరుగుతూ వచ్చింది. ఆనాడు ఇంగ్లీషు పాలకులు తోడాలు పశువులు మేపుకోడానికి కొంత భూమిని కేటాయించారు. ఆ భూములకు పట్టాలు కూడా ఇచ్చారు. పశువులు మేపుకోవడానికి ఇంగ్లీషు పాలకులు కేటాయించిన భూమి అంతా స్వాతంత్ర్యానంతరం అటవీ శాఖ అధీనంలోకి వచ్చింది. ఫలితంగా తోడాలకు కష్టకాలం ప్రారంభమైంది. నేటి ప్రభుత్వమేమో తోడాలను వ్యవసాయదారులుగా మార్చాలని ప్రయత్నిస్తున్నది. వారేమో సంప్రదాయ బలం కారణంగా పశువుల పోషణనే ప్రేమిస్తున్నారు. వ్యవసాయానికైతే పరిమిత భూమి చాలునన్నది ప్రభుత్వ ఉద్దేశం. పశువుల పోషణకు భూమి విస్తీర్ణం ఎక్కువ అవసరం. విస్తీర్ణమైన నేలను తోడాలకు కేటాయించడం ప్రభుత్వానికి కిష్టం లేదు. తోడాలకేమో వ్యవసాయంపై మక్కువ తక్కువ. ఈ వైరుధ్యం ఒత్తిడికి తోడాలు తట్టుకోలేక పోతున్నారు.

BRAOU

21.3 ఖాసీలు

ఆహార ఉత్పాదక ఆర్థిక వ్యవస్థకు (Food producing economy) మాతృ వంశీయ వ్యవస్థకు (Matrilineal system) చక్కని ఉదాహరణగా ఖాసీ తెగను పేర్కొనవచ్చు.

ఉనికి : అస్సాం రాష్ట్రలోని ఖాసీ, జయంతియా పర్వత ప్రాంతాలలో ఈ తెగలు నివసిస్తున్నాయి. భారతదేశపు ఉత్తర తూర్పు సరిహద్దు ఏజెన్సీ లేదా NEFA వీరు మంగోలాయిడ్ జాతికి చెందినవారే అయినప్పటికీ ఇతర జాతులతో సంపర్కం వల్ల, కొన్ని ఇతర లక్షణాలు ఏర్పడ్డాయి. వీరున్న ప్రాంతాలు సముద్ర మట్టానికి 1800 మీటర్ల ఎత్తులో కలకత్తా నగరానికి 360 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. కొంతమంది మేఘాలయాలో కూడా నివసిస్తున్నారు.

స్వరూపం :- వీరి శరీరం మంచి గోధుమ రంగు, పసుపు పచ్చని ఛాయ, తల మీసోసెఫాప్, నల్లని మధ్యస్తమైన కళ్ళు, చప్పిడి ముక్కు, ముక్కు రంద్రాలు విశాలంగా ఉంటాయి. జుత్తు నల్లగా, నిటారుగా ఉంటుంది. ఎత్తు తక్కువగా పొట్టిగా ఉంటారు.

వస్త్రధారణ : ఖాసీల వస్త్రధారణలో ఒక ప్రత్యేకత కొట్టవొచ్చినట్లు కనిపిస్తుంది. పురుషులు చేతుల్లేని చొక్కాలు ధరిస్తారు. అవి చాలా పొడుగ్గా ఉంటాయి. నిక్కర్లు ధరిస్తారు. స్త్రీలేమో ఒక వస్త్రాన్ని నడుముకు చుట్టుకొని మరొక వస్త్రంతో ఛాతీ భాగాన్ని కప్పుకుంటారు. పండుగ రోజుల్లో స్త్రీలు వెండి, బంగారు నగలు ధరిస్తారు. సిల్కు వస్త్రాలు ధరించడం వీరి ప్రత్యేకత. పగడాలు, పూసలతో చేసిన అందమైన హారాలు మెడలో వేసుకుంటారు.

ఖాసీ తెగలోని రకాలు : ఖాసీ అనే పదానికొక అర్థం ఉంది. 'ఖా' అంటే 'పుట్టుక' అని 'సీ' అంటే 'పురాతన మాత' అని. దీన్ని బట్టి వీరు మాతృస్వామిక వ్యవస్థను పాటిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.

ఖాసీలను మొత్తం నాలుగు ప్రధాన రకాలుగా విభజించవచ్చు. అవి 1. ఖైన్రియాన్ ఖాసీలు, 2. పార్ ఖాసీలు, 3. వార్ ఖాసీలు, 4. భోయ్ ఖాసీలు.

BRAOU

వీరి జన్మస్థానం అస్సాంలోని సమైక్య ఖాసీ, జయంతియా జిల్లాలు. ఈ జిల్లాల విస్తీర్ణం 5,500 చదరపు మైళ్ళు. ఈ జిల్లాలకు ఉత్తరాన బ్రహ్మపుత్ర లోయ, తూర్పున సమైక్యమికిడ్, కచార్ జిల్లాలు, దక్షిణాన సిల్హెట్ జిల్లాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఈ జిల్లా బంగ్లాదేశ్‌లో అంతర్భాగంగా ఉంది. ఇక పడమట గారో కొండలు ఉన్నాయి. ఖాసీలు నివసించే ప్రాంతం నాలుగు పీఠభూములుగా ఉంది. ప్రపంచంలోనే అత్యధిక వర్షపాతం కురిసే చిరపుంజి ఈ ప్రాంతంలోనే ఉంది. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ కూడా ఈ పీఠభూముల్లోనే ఉంది.

ఖాసీ ప్రాంతమంతా ప్రకృతి సౌందర్యంతో అలరారుతు ఉంటుంది. అనేక నదులు, ఉపనదులు, నదీ తీరాల వెంబడి ఓక్, సాల్, ఫైన్ లాంటి అందమైన వృక్షాల వల్ల చూడడానికి కన్నుల పండుగగా ఉంటుంది. దిగువన ఉన్న కొండల్లో వెదుర్లు సమృద్ధిగా పెరుగుతాయి. అడవుల్లో ఏనుగులు, పులులు, జింకలు, పందులు, కోతులు, రకరకాల జంతుజాలం సంచరిస్తూ ఉంటుంది.

భాష : మోన్ - ఖ్మేర్ కుటుంబానికి చెందిన ఒక భాషను వీరు మాట్లాడతారు. భారతదేశంలో ఈ కుటుంబానికి చెందిన భాషను మాట్లాడే ఏకైక గిరిజన జాతి ఇదే. క్రైస్తవమత ప్రచారకుల ప్రభావం ఫలితంగా ఖాసీలు రోమన్ లిపిని వాడుతున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లోని ఖాసీలు బెంగాలీ లిపిని వాడుతున్నారు.

ఇళ్ళు : ఖాసీల గ్రామాలు కొండ శిఖరానికి కాస్త దిగువలో ఉంటాయి. కాగా వీరికి పొరుగున ఉన్న నాగాలు, కుకీలు మాత్రం కొండ శిఖరాల పైనే ఇళ్ళు కట్టుకుంటారు. వీరు ఇళ్ళను వెదురుగడలతో, రాళ్ళతో నిర్మించుకుంటారు. ఇతర కులప కూడా గృహ నిర్మాణానికి వాడతారు. ఇళ్ళు సాధారణంగా కోడిగుడ్డు ఆకారంలో ఎత్తు తక్కువగా ఉంటాయి. చిన్న తలుపు ఉంటుంది. లోపలికి ప్రవేశించాలంటే కాస్త వంగవలసి వుంటుంది. ఇళ్ళు భూమి మట్టానికి రెండడుగుల ఎత్తులో ఉంటాయి. ప్రతి ఇంటిలోను మూడు భాగాలుంటాయి.

అవి 1. ఇంటి ముందు వసారా, 2. మధ్యలో హాలు వంటి గది, 3. పడక గది.

పడక గదిలో చలి కాచుకోడానికి మంటలు వేయడానికి అవసరమైన ఏర్పాట్లు ఉంటాయి. నాలుగైదు మాసాలు విపరీతమైన చలి ఉంటుంది. కానీ పాగ బయటకుపోయే సౌకర్యం మాత్రం ఉండదు. ఇటీవలి కాలంలో వారి ఇళ్ళ నిర్మాణంలో కొత్త మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పుడు దీర్ఘచతురస్రాకారంలో ఇళ్ళు కట్టుకుంటున్నారు. గోడలకు, పై కప్పులకు డబ్బా రేకులు ఉపయోగిస్తున్నారు. డబ్బున్న వారు మాత్రం పెద్ద పెద్ద భవనాలే నిర్మించుకుంటున్నారు. వీటికి అద్దాల కిటీకిలు వెంటిలేటర్లు ఉంటున్నాయి. గ్రామాలలోకి దారులు చొరబడని విధంగా, చాలా ఇరుకుగా ఉంటాయి. దారులకు చాలా బలమైన కర్రగేట్లను అమర్చుతారు.

వివాహ వ్యవస్థ : వీరు తమ ఉపతెగలోని వారినే పెళ్ళి చేసుకుంటారు. అక్కడక్కడ ఈ నిబంధనను ఉల్లంఘించేవారూ ఉన్నారు. ఉల్లంఘించినా సామాజిక బహిష్కరణ లాంటి శిక్షలు ఉండవు. ఖాసీలు ఏక పత్నీ వ్రతులు. ఇతర గిరిజన తెగల వారి మాదిరే వారు కూడా తమ గోత్రానికి చెందిన వారిని పెళ్ళి చేసుకోరు. యువకుడు ఒక యువతిని ఇష్టపడగానే ఆ విషయం పెద్దలకు తెలియచేస్తాడు. తతిమ్మా ఏర్పాట్లన్నీ తల్లిదండ్రులే చూసుకుంటారు. పెళ్ళిళ్ళు ఆడంబరంగా జరపడం ఆచారం. తల్లి సోదరుని కుమార్తెను పెళ్ళి చేసుకోవచ్చు. కానీ, అతడు మేనమామ మరణించాకనే అతని కూతుర్ని పెళ్ళి చేసుకోవచ్చు. తండ్రి సోదరి కుమార్తెను (మేనత్త కూతురు) పెళ్ళి చేసుకోవాలన్నా మేనత్త మరణించే దాకా ఆగాల్సిందే. భార్య మరణిస్తే ఆమె చిన్న చెల్లెల్ని పెళ్ళి చేసుకోవచ్చు. అయితే, భార్య మరణించాకనే ఇది సాధ్యం. ఉన్న భార్యకు విడాకులిచ్చి కానీ, విడాకులిచ్చిన భార్య సజీవంగా ఉంటే కానీ మరదలును చేసుకోవడం నిషిద్ధం. వీరిలో బాల్య వివాహాలు లేవు.

మాతృస్వామిక వ్యవస్థ : ఖాసీలు మాతృస్వామిక కుటుంబ వ్యవస్థకు (Matriarchal Family System) ప్రపంచంలోనే పేరు గాంచారు. ఖాసీలు అనేక రకాల బహిర్వివాహ సంబంధమైన గోత్ర కూటముల ఉపవిభాగాలుగా విభజింపబడ్డారు. ఈ సిద్ధాంతం ఏమి చెబుతున్నదంటే ఒకే స్త్రీ పూర్వీకుల నుండి ఈ గోత్రాల ప్రజలు వచ్చారని, ఒకే గోత్రం కలిగిన సభ్యుల మధ్య అంతర్వివాహం పూర్తిగా నిషిద్ధం. ఈ గోత్రాలలోని ప్రధాన ఉపవిభాగాలు ఇవి.

1. రాయల్ లేదా రాజు పురుషుల గోత్రం (Royal clan)
2. పురోహిత గోత్రం (Priestly clan)
3. ప్లెబియన్ గోత్రం (Plebian clan)
4. మంత్రి గోత్రం (Minister clan)

మాతృస్వామిక వ్యవస్థ కనుక ఏకపత్నీ విధానమే అమలులో ఉంది. ఒక పురుషుడికి ఒకే భార్యను అనుమతిస్తారు. వీరికి సంబంధించిన మాతృ స్వామిక లక్షణాలు ఇలా ఉంటాయి.

1. స్త్రీలే ఆస్తి హక్కుకు వారసులుగా ఉండుట.
2. స్త్రీల పేర్లతోనే వంశావళి ఉండుట
3. సామాజిక, మత ఉత్సవాల్లో తల్లి సోదరునికి (మేనమామ) విపరీత ప్రాధాన్యం ఉండటం.
4. పెళ్ళికి ముందు యువతులకు లైంగిక వ్యవహారాల స్వేచ్ఛ ఎక్కువగా కనరావడం.
5. స్త్రీ వంశానుకత స్త్రీ దేవతలను పూజిస్తారు.
6. దేవాలయాలలో స్త్రీలు పూజారులుగా ఉండటం.
7. అన్ని సంప్రదాయాలలో, పురాణగాధల్లో స్త్రీలకు ప్రాధాన్యం ఎక్కువ ఉండటం.

విడాకులు పొందటం (లేక వివాహ బంధాన్ని తెంచుకోవడం) చాలా తేలిక. పిల్లలు పుట్టకపోవడం, వ్యభిచారం,

BRAOU

మనసు కలిశాక నిరంతరం పోట్లాడడం వగైరా కారణాలు చూపి వివాహ బంధాన్ని తెలిగ్గానే రద్దు చేసుకోవచ్చు. భార్య, భర్త ఇద్దరు ఇష్టపడితే వెంటనే విడాకులు పొందవచ్చు. ఇద్దరిలో ఏ ఒక్కరికీ సచ్చకపోయినా విడాకుల క్రమంలో జాప్యం జరుగుతుంది. సరైన కారణం చూపకుండా ఎవరు విడాకులు కోరినా జరిమానా విధించడం ఆనవాయితీ. వీరు ఒక పద్ధతిని పాటిస్తున్నారు. గర్భవతి అయిన భార్యకు విడాకులు ఇవ్వడం పూర్తిగా నిషిద్ధం. విడాకులు తీసుకోవడానికి ఇద్దరు సాక్షులు అవసరం. ఈ సాక్షులు సాధారణంగా భార్య భర్తల మేనమామలై ఉంటారు. మేనమామలు లేనపుడు దగ్గర బంధువులెవరైనా సాక్షులుగా వ్యవహరించవచ్చు. అవలంబిస్తున్నది మాతృస్వామిక వ్యవస్థ కనుక తల్లి సోదరునికి అంటే మేనమామకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.

పారసత్వ హక్కులు

ఇంటిపైనా , ఇంట్లోని చరాస్తులపైనా భార్యకే హక్కు ఉంటుంది. భర్తకు కుటుంబాన్ని నిర్వహించే అధికారమే ఉంటుంది తప్ప ఆస్తిపై హక్కు ఉండదు. వివాహానికి ముందు పురుషుడు ఏదైనా ఆస్తి సంపాదించి ఉంటే ఆ ఆస్తి తల్లి ఆధీనంలో ఉన్న ఉమ్మడి ఆస్తిలో కొంత భాగం తెగ సభ్యులకు చెందుతుంది. మిగిలింది భార్యకూ, సంతానానికీ చెందడం సహజం. తల్లి వీలునామా రాయకుండా చనిపోతే ఆమె ఆస్తి అంతా చిన్న కూతురికే దాఖలు పడుతుంది. తన కూతుర్లందరూ తన ఆస్తి సమానంగా చెందాలని వీలునామా రాసినప్పటికీ, లేదా నోటీ మాటగా చెప్పినప్పటికీ చిన్న కూతురుకు కొద్దిగా ఎక్కువ వాటా లభిస్తుంది. ఖాసీలు చిన్న కూతురుని 'ఈంగ్‌కద్దు' అని అంటారు. చిన్న కూతురే కుటుంబ కర్మ కాండల్ని నిర్వహించాలి. ముఖ్యంగా మహా మాత (అమ్మమ్మ) కు పూజాదికాలు జరిపే బాధ్యత ఆమెపైన మాత్రమే ఉంటుంది. ఇలాంటి ఖర్చులు ఉంటాయి కనుకే ఆమె ఆస్తిలో వాటా ఎక్కువ ఇచ్చే పద్ధతి అమలులో వుంది. అయితే ఇటీవల ఆధునిక విద్య, ఆధునిక విలువలు కారణంగా ఈ పరిస్థితిలో కొస్త మార్పు వచ్చింది.

ఖాసీలు తమ కుటుంబాన్ని 'ఈంగ్ ' అని అంటారు. కుటుంబంలో మాతామహి (అమ్మమ్మ) ఆమె కుమార్తెలు, వారి భర్తలు, వారి పిల్లలు ఉంటారు. మాతా మహిని కుటుంబము యొక్క పెద్దగా పరిగణించటం అనవాయితీ. ఆమె బతికినన్నాళ్ళూ ఆమె పెద్దరికానికి లోటు ఉండదు. ఆమె కుమార్తెలు కుటుంబంలో శాశ్వత సభ్యులుగా చలామణి అవుతారు. ఆమె కుమార్తెలు పెళ్ళయ్యాక కూడా భర్తలతో కలసి అదే కుటుంబంలోనే కొనసాగుతారు.

మత విశ్వాసాలు : మరణించిన వారిని దహనం చేస్తారు. ప్రతీ గోత్ర కూటమికి ఒక ప్రత్యేక శ్మశాన వాటిక ఉంటుంది. మాతృ వంశపు బంధువులు దహన సంస్కారాల్లో పాల్గొంటారు. ఈ మరణకాండ చేయటానికి ముందుగా రెండు బాణాలను తూర్పు దిక్కుకు ఒకటి, పడమర దిక్కుకు మరొకటి వేస్తారు. ఒక కోడి పుంజును బలి ఇస్తారు. ఈ బాణాలు మరణించిన వారు పరలోకాలకు వెళ్ళేటపుడు వారిని రక్షించడానికి, కోడిపుంజు దారిని చూపడానికి, ఉదయం నిద్రలేపడానికి ప్రయాణం సుఖంగా సాగటానికి ఉపయోగపడుతుందని వీర నమ్మకం. చనిపోయిన వారి ఆత్మలు శాంతించడానికి చిహ్నాలుగా స్మశాన వాటికల్లో పెద్ద పెద్ద రాతిఫలకాలను నిటారుగా పాతుతారు.

ఖాసీ తెగకు లోగడ కొన్ని జంతువులు, వృక్షాలు పవిత్ర ప్రతీకలుగా (Totems) ఉండేవి. అయితే క్రైస్తవ మత ప్రభావం ఫలితంగా ఇప్పుడు ఖాసీలు పవిత్ర ప్రతీకలను ఆరాధించడం లేదు. మతం తాలుకు ఉత్సవాలను ఉమ్మడిగానే నిర్వహిస్తారు. క్రైస్తవాన్ని, హిందూ, ఇస్లాం మతాలనుగానీ అవలంబించని ఖాసీలు ఒకే దేవతను ప్రార్థిస్తున్నారు. తెగకు చెందిన ఒక వ్యక్తి మరణించినపుడు తెగ సభ్యులందరూ విషాద దినాలు పాటించే రివాజు ఇప్పటికీ కొనసాగుతున్నది. ఖాసీలలో ప్రకృతి ఆరాధనా, వ్యక్తిగత దైవారాధనా రెండూ కొనసాగుతున్నాయి. భూతాలను ఆవాహన చేసే పద్ధతి ప్రాచుర్యంలో ఉంది. వీరి మహామాత పేరు కాలాబీ. కాలాబీని అందరూ దేవతగానే పరిగణిస్తారు. కాలాబీ రాతి విగ్రహాలు అనేక చోట్ల ఇప్పటికీ కనిపిస్తాయి. వీరు తమ వంశ పూర్వీకులను సైతం ఆరాధిస్తారు. క్రైస్తవం వల్లనూ, పాశ్చాత్య విద్య వల్లనూ ఖాసీల సామాజిక విశ్వాసాల్లో, మత విశ్వాసాల్లో మార్పులు వ్యక్తమవుతున్నాయి.

పాలనా వ్యవస్థ : ఖాసీలలో అనేక ఉప తెగలున్నాయి. ఉప తెగను వారి భాషలో 'క్పో' (Kpo) అంటారు. వీటి ద్వారా ఖాసీలకు ప్రత్యేక పాలనా వ్యవస్థ ఉంది. విస్తృతమైన వీరి పాలనా వ్యవస్థలో ఒక అధినేత, మంత్రి

BRAOU

మండలి ఉండడం సాధారణం. తెగ అధినేతను 'సియెమ్' అంటారు. అయితే, ఈయనకు కూడా పరిమితమైన అధికారాలే వుంటాయి. ఇతడు స్వతంత్రంగా ఏ నిర్ణయాన్నీ తీసుకోకూడదు. మంత్రి మండలి సమావేశమై నిర్ణయం తీసుకోవాల్సిందే. మంత్రి మండలికి న్యాయశాఖకు చెందిన అధికారాలు సైతం ఉంటాయి. తెగల అధినేత మంత్రి మండలి ద్వారానే పాలనా వ్యవహారాలు నిర్వహిస్తారు. ఖాసీల రాజ్యానికి పరిమితమైన ఆదాయం లభిస్తుంది. భూమి మీద పన్ను వసూలు చేయరు. కనుక, ఆదాయం తక్కువ. వీరి ఆదాయ మార్గాలు రెండు. అవి: 1. నేరాలు చెల్లించే వారిపై విధించే జరిమానాలు. 2. సంతల్లో అమ్మే వస్తువులపై విధించే సుంకాలు.

తెగ అధినేత ప్రధాన బాధ్యతలు ప్రధానంగా నాలుగు. అవి. 1. రహదారుల నిర్వహణ 2. తోటలను జాగ్రత్తగా కాపాడడం. 3. సంతలను నిర్వహించడం 4. సుంకాల వసూళ్లు లోగడ 'సియెమ్' పదవి వారసత్వంగా లభించేది. సియెమ్ జ్యేష్ఠ సోదరి జ్యేష్ఠ పుత్రుడు వారసత్వ హక్కుగా ఈ పదవిని చేపట్టేవాడు. అయితే ఇటీవల కాలంలో వీరు వయోజన ఓటింగ్ హక్కు ద్వారా 'సియెమ్'ను ఎన్నుకుంటారు.

ఆర్థిక వ్యవస్థ : వ్యక్తుల ఆర్థిక విధానాల పైనా, సంస్కృతీ సంప్రదాయాలపైనా వారు నివసించే పరిసరాల ప్రభావం ఉండి తీరుతుంది. ఈ సూత్రం కాసీలకూ వర్తిస్తుంది. ఇటీవల కాలంలో పలుపురు ఖాసీలు టీచర్లుగా, డాక్టర్లుగా, ఇతర ఉద్యోగులుగా, వ్యాపారులుగా, మారినప్పటికీ అత్యధికులు ఇప్పటికీ వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి వ్యవసాయం పట్ల ఎంత మక్కువ అంటే ఉద్యోగాలు చేసే వారు ఇళ్ళకు వచ్చినపుడు వ్యవసాయ కార్యకలాపాలలో ఉత్సాహంగా, అసక్తిగా పాల్గొంటుంటారు. కొంతమంది ఇప్పటికీ అడవుల్లోకి వేటకోసం వెళ్తున్నారు. చేపలు పట్టడం మానలేదు.

ఖాసీలు మిగులు పండించడం లేదు. వారు పండించేది వారి తిండికే సరిపోతున్నది. వీరి ప్రధాన వ్యాసంగాలు వ్యవసాయం, పశుపోషణ. ఇటీవలి కాలంలో తోటలు పెంచడం కనిపించుతుంది. వ్యవసాయంలో వీరితో పోటీపడగల మరో గిరిజన తెగ భారతదేశంలో లేదు అనడం నిర్వివాదం. వీరు నివసిస్తున్న ప్రాంతంలో ఎగుడు దిగుళ్ళు ఎక్కువ కనుక భూమిలో ఎక్కువ కాలం పాటు నీళ్ళు నిలిచి ఉంటాయి. చాలా తక్కువ విస్తీర్ణమే పాడిగా ఉంటుంది. ఈ భౌగోళిక స్థితికి అనుగుణమైన పద్ధతిలో వీరు మెట్ట, తడి వ్యవసాయాలు చేస్తున్నారు. శీతాకాలం రాగానే ప్రత్యేక పనిముట్లతో మట్టిని తిరగతోడుతారు. ఆ తర్వాత కొన్నాళ్ళ పాటు భూమిని ఎండనిస్తారు. తర్వాత గడ్డిని కుప్పలు కుప్పలుగా పెట్టి ఎండాక ఆ కుప్పల్ని తగల బెడతారు. ఆ బూడిదను పొలంలో సమంగా విసురుతారు. ఆ పనికాగానే వరి, చిరు ధాన్యాలు పొలాల్లో విత్తుతారు. ఒకసారి వరి పంటను పండిస్తే మరల పది సంవత్సరాల పాటు ఆ పంటను పండించరు. మరి ఏ ఇతర పంటనైనా పండిస్తారు. రెండు కొండల మధ్య ఉన్న పల్లపు ప్రాంతాలలో వరిని పండిస్తారు. భూమిని చిన్న మళ్ళుగా విభజించి గట్లు నిర్మిస్తారు. అనంతరం పంట కాలువల ద్వారా నీటిని పట్టు కొస్తారు. పంట పండాక వరికంకును చేతులతోనే సేకరిస్తారు.

ఖాసీలు ఈ వ్యవసాయ పద్ధతితో పాటు అడవుల్లో 'జామ్' అనే వ్యవసాయ పద్ధతిని సైతం అనుసరిస్తున్నారు. 'జామ్' వ్యవసాయం అంటే 'పోడు వ్యవసాయం'. వీరు చెట్లు నరికి భూమిని సాగుకు యోగ్యం చేస్తారు. రెండు మూడేళ్ళు పండించాక ఈ భూమిని ఖాళీగా ఉంచుతారు. ఈ పోడు వ్యవసాయంలో జొన్నలు, ఇతర ముతక ధాన్యాలు పండిస్తున్నారు. అయితే జామ్ వ్యవసాయ పద్ధతిలో అడవులు నాశనమైపోతున్నాయి. కనుక ఇటీవల ప్రభుత్వం ఈ వ్యవసాయ పద్ధతిని నిరుత్సాహ పరుస్తున్నది. స్థిరమైన వ్యవసాయ పద్ధతిని పాటించాల్సిందిగా కోరుతున్నారు. వీరు ధాన్యంతో పాటు బంగాళాదుంప, వక్క, తమలపాకులు, అనాస కూడా పండిస్తున్నారు. తోటల్లో కూరగాయాలు పండిస్తారు. వీరి ప్రధానమైన వాణిజ్యపంటలు బంగాళాదుంప, అనాస.

వేట, చేపలు పట్టడం : వేటను, చేపలు పట్టడాన్ని వీరు ఉపవృత్తిగా కాక వినోదంగా భావిస్తారు. వేటలో విల్లంబులు, ఈటెలు ఉపయోగిస్తారు. శాఖాహారం కంటే మాంసాహారమే ఎక్కువగా భుజిస్తారు. శిక్షణ పొందిన వేటకుక్కలు వీరికి వేటలో సహాయపడతాయి. పెద్ద జంతువులను గోతుల్లో పడేలా చేసి చంపుతారు. ఒక్కోసారి ఉచ్చులు కూడా వేస్తారు. చిన్న చిన్న జంతువులను ఉమ్మడిగా వేటాడడం అలవాటు. అయితే పులుల వేట చట్టబద్ధంగా నిసిద్ధం గనుక ఇటీవల పులుల వేటను తగ్గించారు.

ఖాసీలు ఇప్పటికీ అప్పుడప్పుడు సంప్రదాయ ఆహార సేకరణ పద్ధతులను అనుసరించటం కద్దు. అడవుల్లోకి

BRAOU

వెళ్ళి దుంపలు, పళ్ళు, కట్టెలు సేకరిస్తారు. వీరు ఆవులు, గొర్రెలు, మేకలు పెంచుతారు. గేదెలు ఈనే తరుణం రాగానే మైదాన ప్రజలకు అమ్ముతారు. తేనేటీగల పెంపకం వీరికిష్టం. తేనెను తాగగా మిగిలిన తేనెను మాత్రమే విక్రయిస్తారు.

చేతి వృత్తులు : బుట్టలు నేయడం, నూలు వడకడం, బుట్టలకు రంగులు అద్దడం వంటి చేతివృత్తుల్లో సైతం నిపుణులే. ఇటీవల మాత్రం మిల్లు వస్త్రాలనే వాడుతున్నారు. వీరు కుండలు , కడవలు చక్కగా తయారు చేస్తారు. వెదురుతో చాపలు, బుట్టలు అందంగా అల్లుతారు. వీరు వెదురు గొట్టాలలో నీరు నిల్వ చేసుకుంటారు.

తిండి : బియ్యం వీరి నిత్యావసరం. అన్ని రకాల మాంసం ఆరగిస్తారు. అయితే హిందువులుగా మారిన ఖాసీలు మాత్రం ఆవు మాంసం ముట్టరు. వీరిలో మద్యపానం అలవాటు కూడా ఎక్కువే. స్త్రీ, పురుషులిరువురూ తమలపాకులు వేసుకుంటారు. పిల్లలు తాంబూలం సేవిస్తారు. ఖాసీలు తమలపాకు తోటను స్వర్గంగా భావిస్తారు. వీరు రోజుకు రెండు పూటల భోజనం చేస్తారు. మాంసం కాకుండా ఎండు చేపలు, బంగాళా దుంపలు కూడా తింటారు.

ఇతర మతాల ప్రభావం : పందొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలోనే ఖాసీలకు క్రైస్తవ మతంతో పరిచయం ఏర్పడింది. క్రైస్తవ మత ప్రచారకులు ఖాసీలను క్రమపద్ధతిలో తమ మతస్తులుగా మార్చారు. వీరిలో దాదాపు 60 శాతం మంది క్రైస్తవులే. హిందుమతంలో వీరికి అనాదిగా పరిచయం ఉన్నప్పటికీ హిందూ మతస్తులు వీరిని తమ మతంలోకి మార్చడానికి ప్రయత్నించలేదు. కనుక హిందుమతం వీరిలో వ్యాప్తి చెందలేదు. పాలనాదిపతులైన సియెమ్‌లలో అత్యధికులు హిందువులే. ఖాసీలపై ఇస్లాం మత ప్రభావం కూడా ఉంది. కొద్దిమంది ముస్లింలు ఖాసీ యువతులను పెళ్ళాడడం వలన 'ఇస్లామీకరణ' ప్రారంభమైంది. ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారం కోసం వచ్చిన ముస్లింలలో కొందరు ఇక్కడే స్థిరపడి ఖాసీ యువతులను పెళ్ళి చేసుకున్నారు. ఈ విధంగా ప్రారంభమైన ఇస్లామీకరణ వలన ఖాసీ ముస్లింలు కొద్దిమంది ఉన్నారు. కనిష్ఠ పుత్రిక ప్రాధాన్యం తగ్గిపోవటం, మాతృస్వామిక వ్యవస్థకు ముప్పు వాటిల్లడం ఈ ఇస్లామీకరణ వల్లనే జరిగాయి. ఖాసీ ముస్లింలు తమ గిరిజన వ్యక్తిత్వానికీ, మతావలంబనకు ఎలాంటి సంబంధం లేదంటారు.

వినోదం : వీరికి పాటలన్నా, నృత్యాలన్నా చాలా ఇష్టం. నృత్యం చేస్తున్నప్పుడు యువతలు నేలకేసి చూస్తుంటారు. పురుషులు వాద్యాలకు అనుగుణంగా లయబద్ధంగా ఎగురుతుంటారు. డ్రమ్ము పిల్లన గ్రోవి వాద్యాలు వీరికి ప్రీతి.

మేఘాలయ రాష్ట్రంలో రాజకీయ ప్రబల్యం కలిగిన సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న గిరిజన తెగల్లోని ఖాసీ తెగకు విశేష ప్రాధాన్యం వుంది.

21.4 చెంచులు

ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థకు (Food gathering economy) ఆంధ్రప్రదేశ్‌లోని చెంచులు చక్కటి ఉదాహరణగా నిలుస్తారు.

ఉనికి : కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని నల్లమల్ల కొండలు, మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలు.

భౌగోళికంగా ఈ ప్రాంతం 15^0 - 17^0 ఉత్తర అక్షాంశం లోను, 78^0 - 80^0 తూర్పు రేఖాంశంలోను ఉన్నది. వీరు అడవులలో ఎక్కువగా నివసిస్తూ అనాదిగా అనేక వేల సంవత్సరాలుగా ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థనే అంటి పెట్టుకొని ఉన్నారు.

స్వరూపం : సాధారణంగా వీరి శరీరం నలుపురంగు, కొన్ని చోట్ల గోధుమ రంగు శరీరం కలవారు సైతం లేకపోలేదు. మరీ పొడగరులు కారు, పొట్టివారు కారు. వీరి సగటు ఎత్తు 163 సెం. మీ. వీరిది ఉంగరాల జుట్టు. వీరు ప్రోటో - ఆస్ట్రలాయిడ్ జాతికి చెందినవారు.

BRAOU

ఇళ్ళు : వీరు సాధారణంగా చిన్న చిన్న పూరి గుడిసెల్లో నివసిస్తారు. గుడిసెలపై కప్పిన రెల్లు, తాటాకు వగైరాలు నేలను తాకుతుంటాయి. ఎత్తు తక్కువ ద్వారాలు ఉంటాయి. కనుక వంగితే తప్ప ఇంట్లోకి ప్రవేశించడం వీలుకాదు. నీటివనరులకి కాస్త దూరంగా వీరి నివాసాలుంటాయి. నీటికోసం వచ్చిన పులి, ఎలుగుబంటి, చిరుతపులి లాంటి అడవి జంతువులు దాడి చేస్తాయన్న భయంతో నీటి వనరులకు దూరంగా వీరు తమ నివాసాలు ఏర్పాటు చేసుకుంటారు. అలాగే పళ్ళు, ఇప్పపూలు, సమృద్ధిగా దొరికే ప్రాంతాల్లో వీరు నివసిస్తారు. వీరు గుడిసెలు శుభ్రంగా ఉంచుకుంటారు. అయితే పాగ బయటకు పోయే వీలు మాత్రమే ఉండదు. తరచుగా పేడతో ఇళ్ళు అలుక్కుని శుభ్రం చేస్తారు. వీరు నివసించే స్థిరనివాసాల ను 'గూడెం' లేదా పెంటని పిలుస్తారు. గూడెం అనేక పాకల గుచ్ఛాలుగా ఒక విశాల భూభాగాన్ని వ్యాపించి వుంటాయి.

ఆహారం : ఋతువుల మార్పులను బట్టి ఆహారం కోసం నివాసాలు మార్చుతుంటారు. ఆహారం నిల్వ ఉంచుకోపడం ఎరుగరు. వీరికి వ్యవసాయం ఇష్టం లేదు. తిండికోసం, పళ్ళమీద, వేట మీద ఆధారపడతారు. వీరి ఆహారంలో 'ఏ' విటమిన్ లోపం ఎక్కువ. వీరి తిండిలో గ్రద్దలు ప్రధాన భాగం. వీరు విల్లంబుల్ని, తవ్వు కొలనీ ఉపయోగిస్తారు. ప్రొద్దున్నే ఏమీ తినకుండా వేటకు బయల్దేరి సాయంత్రం వరకు వేటాడుతూనే ఉంటారు. మధ్యలో దొరికితే పళ్ళు తింటారు. లేకపోతే సాయంత్రం దాకా పస్తే. వేటలో కొన్ని మైళ్ళు (ఒక్కొసారి 20 నుండి 25 మైళ్ళు) తిరుగుతారు. అలసట ఎరుగని శరీరం వీరిది. తేనెను సేకరించటంలో వీరి నైపుణ్యం మరే తెగకూ లేదు. సేకరించిన తేనెను కొంత తాగుతారు. కొంత మైదాన ప్రాంతాల వాసులకి అమ్ముతారు. పిల్లలు కూడా ఎంత ఎత్తు చెట్టయినా అపలీలాగా క్షణాల్లో ఎక్కేస్తారు. 'చెట్టు లెక్కగలవా నరహరి' లాంటి జానపద గీతాలు వీరికున్న ఈ నైపుణ్యానికి దర్పణం పడుతున్నాయి. ఇళ్ళు శుభ్రంగా ఉంచుకొంటారు. శరీరాన్ని మాత్రం అంత శుభ్రంగా ఉంచుకోరు. ఇళ్ళు మారేటప్పుడు ఆడ, మగ ఇద్దరే అన్ని వస్తువులను క్రొత్త చోటికి మోసుకెళ్తారు. తమకు అత్యవసరం కాని వస్తువులపై వీరికి మోజు లేదు, సొంత ఆస్తిపై మక్కువ తక్కువ. తినడానికి తిండి లభిస్తే చాలు సంతృప్తి పడతారు.

వివాహ వ్యవస్థ : మేనత్త కూతుర్లను, మేనమామ కూతుర్లను, పెళ్ళి చేసుకునే ఆచారం ఉంది. ఒకే ఇంటి పేరున్న వారి మధ్య వివాహాలు జరగవు. వివాహం కాగానే అమ్మాయిలు భర్త ఇంటిపేరు పెట్టుకుంటారు. దీన్ని బట్టి వీరిలో పితృస్వామిక పద్ధతి అమలులో ఉందని చెప్పవచ్చు. చెంచుల్లో ఏకపత్నీవ్రతం అమలులో వుంది. ఎక్కడో అరుదుగా తప్ప సాధారణంగా ఒక పురుషుడు ఒక స్త్రీనే పెళ్లాడతాడు. నచ్చిన వారిని పెళ్ళి చేసుకొనే పద్ధతి ఆచారంలో ఉంది. అయితే వివాహం కాని స్త్రీ, పురుషుల మధ్య లైంగిక సంబంధాలు మామూలే. బాల్య వివాహాలు లేవు. సాధారణంగా స్త్రీ తనకు నచ్చిన యువకుడినే పెళ్ళి చేసుకునే ఆచారము, అవకాశాలు ఉన్నాయి. కన్యాశుల్కం కానీ వరకట్నం కానీ అమలులో లేవు. పెళ్ళి కాక ముందు యువతికి ఇతర యువకులతో లైంగిక సంబంధాలున్న విషయం తెలిసినా పెద్దగా పట్టించుకోరు. పురుషుడు అలాంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వకుండా పెళ్ళి చేసుకుంటాడు. పెళ్ళి ఉత్సవం బాగా ఘనంగా జరుగుతుంది. పెళ్ళి రోజున ఆ ప్రాంతమంతా ఉత్సాహ పూరిత వాతావరణం ఉంటుంది. బాగా తాగి సుష్టుగా భోంచేస్తారు. పెళ్ళి సందర్భంలో తాళికట్టే పద్ధతి లోగడ లేదు. అది ఇటీవల వచ్చిందే. ఆది మైదాన ప్రాంత ప్రజల ప్రభావమే. ఇటీవల కొందరు చెంచులు వరకట్నం అడుగుతున్న దాఖలాలు కూడా కనిపిస్తున్నాయి. ఇది కూడా మైదాన ప్రాంత ప్రజలు ప్రభావమే. పెళ్ళికి ఆటంకాలు లేనట్లే, విడాకులకు సైతం ఆంక్షలు లేవు. వివాహం ఎంత స్వేచ్ఛగా జరుగుతుందో విడాకుల పద్ధతి అంతే స్వేచ్ఛగా జరుగుతుంది. భార్యభర్తల్లో ఎవరికి నచ్చకపోయినా విడిపోతారు. విడిపోవడానికి చెప్పుకోతగ్గ ఆంక్షలు, పరిమితులు లేవు.

కుటుంబ జీవనం : కుటుంబంలో సాధారణంగా భార్య, భర్త, పెళ్ళి కాని పిల్లలు ఉంటారు. పెళ్ళి కాగానే యువతులను భర్తల ఇంటికి పంపిస్తారు. పురుషులు వేటకెళ్తే స్త్రీలు ఇంటి దగ్గర వంటపని చేస్తారు. కొందరు స్త్రీలు పాడిపశువుల్ని పెంచుతారు. ఒకటి రెండు పశువులున్న వారు కాస్త దూరంగా వెళ్ళి గడ్డి కోసుకొస్తారు. ఎక్కువ పశువులుంటే వాటిని మేతకోసం అడవికి తీసుకెళ్లుతారు. చంటి బిడ్డలున్న తల్లులు బిడ్డల్ని తమ వెంట తీసుకువెళతారు. అటవీ ఉత్పత్తులను స్త్రీ,పురుషులిద్దరూ స్థానిక మార్కెట్లకు తీసుకెళ్ళి అమ్ముతారు. భార్యా,

BRAOU

భర్తలు కలిసి తాగుతారు. వీరికి ఇప్పపూలతో చేసిన సారా అంటే ఇష్టం. పురుషుడు బాణం, విల్లు, గొడ్డలిని తమ గుత్త ఆస్తిగా భావిస్తాడు.

ఆర్థిక విధానం : చెంచుల ఆర్థిక విధానానికి మూలం త్రవ్వకపు కర్ర. ఈ తవ్వకపు కర్రతోనే అతడు అనేక పనులు చేస్తాడు. ఇది లేకపోతే పస్తులే గతి. ఈ కర్రతో నేల తవ్వి దుంపలు సేకరిస్తారు. ఈ కర్రలో రెండు ముఖ్యమైన భాగాలుంటాయి. చేతి వైపున్న భాగం అంతా కర్రే. అయితే నేలను తవ్వడానికి కర్ర చివరి భాగాన సూదిగా ఉన్న ఇనుపముక్క తగిలించి ఉంటుంది. ఈ ఇనుప ముక్కతోనే నేలను తవ్వుతారు. అవసరమైతే అడవి జంతువులపై ఆయుధంగా కూడా ఉపయోగిస్తారు. కర్ర సాధారణంగా వెదురుతో చేసిందే. ఒక్కో వెదురును రెండు మూడు కర్రలుగా విడగొడతారు. ఈ కర్ర పొడుగు రెండు మూడు అడుగులకు మించి ఉండదు. చెంచులు మామూలుగా ఐదు రకాల బాణాలు ఉపయోగిస్తారు. ఒక్కొక్క బాణం పొడువు రెండడుగులు దాకా ఉంటుంది. బాణం వ్యాసార్థం దాదాపు అంగుళంలో మూడోవంతు. ప్రతి మగ చెంచు వద్ద ఒక గొడ్డలి, ఒక చురకత్తి కూడా ఉంటాయి. బంధువులను చూడడానికి ప్రక్క గ్రామానికి వెళ్ళినా ఈ గొడ్డలి తీసుకెళ్ళడం అలవాటు. చురకత్తిని ఒరలో పెట్టుకొని బొడ్డులో దోపుకుంటాడు. వీరు చింతపండు, కుంకుడు కాయలు, తేనె, వంట చెరుకు, వగైరా అటవీ ఉత్పత్తులను మైదాన ప్రజలకు అమ్మి వారి నుండి బట్టలు, కుండలు, ఉప్పు, ఇనుప సామాన్లు, పప్పు దినుసులు కొనుగోలు చేస్తారు.

వీరు ఆహారాన్ని పంచుకోవడం, ఒకరికొకరు పారితోషికాలు ఇచ్చుకోవటం, చిన్న, చిన్న పనిముట్లను నమిష్టిగా ఉపయోగించడం చేస్తుంటారు. అయితే, ఇటీవల వీరి ఆర్థిక జీవనంలో గొప్ప మార్పులు సంభవించాయి. వీరు ఈ మధ్య కాలంలో పశువుల పెంపకం, అడవిలో వేతన కూలీ విధానం లాంటి వృత్తులను అవలంబిస్తున్నారు. మైదాన ప్రాంతాలకు దగ్గరగా వున్న కొంతమంది వ్యవసాయం కూడా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా చెరకు తోటలు, పొగాకు తోటలు పండిస్తున్నారు. లేదా ఈ రకం తోటల్లో వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. మొత్తానికి వ్యవసాయదార్ల కంటే వ్యవసాయ కూలీలే ఎక్కువ. ఇటీవలి కాలంలో వీరు స్థానిక మార్కెట్‌పై ఎక్కువ ఆధారపడుతున్నారు. దళారీల మోసాల వల్ల వీరి అటవీ ఉత్పత్తులను గిట్టుబాటుధర లభించడం లేదు. వ్యవసాయ కూలీలకు సరైన కూలీ దక్కడం లేదు. అటవీ సంరక్షణ చట్టాలు వీరి పొట్టలు కొట్టాయి. జీవన విధానాలను మార్చి వేశాయి. ఫలితంగా వీరు తీవ్ర సంక్షోభంలో దొంగతనాలకు పాల్పడుచున్నారు.

1945లో తెలంగాణాలో చెంచు రిజర్వ్ ఏరియాను ప్రకటించి వారికి కొంత భూమి సౌకర్యం కూడా కల్పించారు. భూమితో పాటు వ్యవసాయ పరికరాలు సైతం అంద జేశారు. అయితే కొన్నేళ్ళకే వారు తమ భూములన్ని మైదాన ప్రజలకు అమ్ముకుని మళ్ళీ పాతవేటకూ, ఆహార సేకరణకూ మళ్ళారు.

మతము : చెంచులకు ప్రత్యేక మతం లేకపోయినా, అనేక రకాల నమ్మకాలు, సాంఘిక విశ్వాసాలు ఉన్నాయి. దేవుళ్ళనూ, దేవతలను పూజించే ఆచారాలున్నాయి. వీరి విశ్వాసాలను, దేవుళ్ళు, దెయ్యాలపై నమ్మకాలనే మనం వీరి మతంగా పరిగణించవచ్చు. ముఖ్యంగా పండుగల రోజున అహోబిలం నరసింహస్వామిని పూజిస్తారు. ఇతర దేవతలపైనా, దెయ్యాలపైనా వీరికి నమ్మకం ఉంది. అయితే మతపరమైన కర్మకాండను నిర్వహించడానికి పూజారిలాంటి వారు ఎవరూ లేరు. వారే స్వయంగా దేవుళ్ళనూ, దేవతలనూ పూజించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. వీరి పూజా విధానం చాలా సరళమైనది. మంత్రాలు, శ్లోకాలు పఠనం లాంటివి లేవు. కళ్ళు మూసుకొని మొక్కుకుంటారు.

మనిషి చనిపోయిన తర్వాత ఆత్మ మరో మనిషిలో ప్రవేశిస్తుందని చిట్ట చివరకు భగవంతునిలో కలిసిపోయే వరకూ అనేక జన్మలు ఎత్తవలసి వుంటుందనే నమ్మకం వారికి ఉంది. అందుచేతనే మనిషి ఆత్మ శాశ్వతమైనదనే భావన వారిలో ఉంది. వేటకు, ఇప్పపూవుకు దేవత గారెల మైసమ్మ, ఆకాశదేవుడు భగవంతుడు గాను, సుఖదాత గురవప్పగాను, దేవతల దేవుడు లింగమయ్యగాను, మశూచి దేవత పోచమ్మగాను, మంతశీలమ్మగాను పూజిస్తారు.

మహబూబ్‌నగర్ నగర్ జిల్లాలోని చెంచులు వేటకు వెళ్ళే ముందు గారెల మైసమ్మను పూజిస్తారు. ఆమెను పూజిస్తేనే వేట సమృద్ధిగా దొరుకుతుందని గాఢంగా నమ్ముతారు. చెంచులకు ప్రత్యేక భాష లేదు. తెలుగులో

BRAOU

నే మాట్లాడతారు. అయితే, వీరి తెలుగులో కొద్దిగా యాస ఉంటుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని చెంచుల మత విశ్వాసంలో ఒక ప్రత్యేకత ఉంది. వీరు ప్రాణం పోయాక 'జీవి' బతికే ఉంటాడని ఈ జీవి మనకు తెలియని లోకాల్లో జీవిస్తుందని నమ్ముతారు. మనిషికి వచ్చే కలకు జీవి అనుభవాలకు ప్రత్యక్ష సంబంధం ఉందని నమ్ముతారు. మనిషి మరణించాక పిండాకూడు సమర్పిస్తే, ఆ ఆహారాన్ని కాక గానీ, కుక్కగానీ తిన్నట్లయితే జీవి మళ్ళీ ఆ మనిషి శరీరంలో ప్రవేశించాడని వీరు ప్రగాఢంగా విశ్వసిస్తారు. పిండాకూడు పైన ఈగలు ముసురుకుంటే జీవి తిరిగి భగవంతుని చేరుకున్నాడన్నది వీరి విశ్వాసం. పూర్వం శవాలను పూడ్చిపెట్టేవారు. ఇటీవల కాలంలో దహనం చేస్తున్నారు. ఇది మైదాన ప్రజల సంస్కృతి ప్రభావమే అనవచ్చు.

పాలనా వ్యవస్థ : వేట, ఆహార సేకరణ జీవన మార్గంగా ఉన్న ఆదిమ జాతి ప్రజలు సాధారణంగా 'చెంచు' నామంతో పిలువబడతారు. అంతేగాక మరికొన్ని సజాతి నామాలతో పిలువబడే సముదాయాలు అనగా చెంచు, దాసరి, యానాది చెంచు, ఊరచెంచు, తెలుగు చెంచు, కోయచెంచు, కృష్ణ చెంచు, బొంతచెంచు అనే వారు కూడా నివసిస్తున్నారు. నల్లమలై ప్రాంతంలో నివసించేవారు సాంస్కృతిక చిహ్నంగా రెండు రకాలుగా అనగా కొండ చెంచులని, అడవి చెంచులని పిలవబడుచున్నారు. ఈ చెంచులు కులంగా లేదా ఇంటి పేరుతో కొన్ని బహిర్వివాహ ఉపసమూహాలుగా ఏర్పడ్డారు. ఇంచుమించుగా దాదాపు 45 ఇంటిపేర్లు లేదా కులాలు గలవారు ఈ ప్రాంతంలో కనపడుచున్నారు. వాటిలో ప్రధానమైనవి ఆర్తి, గుల్ల, జల్లి, దాసరి, భూమణి, ఉత్తలూరి, కుడుములు, నిమ్మల, పులిచెర్ల, చిగుర్ల, తోపి, మండ్ల మొదలైనవి. ఈ ఇంటిపేరు అనేది పితృస్వామికంగా ఆపాదించబడేదిగా ఉంటుంది. ఈ ఇంటిపేర్లు లేదా కులాలతో గ్రామం ఏర్పడుతుంది. గ్రామ స్థాయి పెద్దల కౌన్సిల్‌ను కుల పంచాయితీగా పిలుస్తారు. సర్వసామాజిక సంబంధాలను శాసించేది ఈ పంచాయితీయే . ఈ పెద్దల కౌన్సిల్‌కు భూమణి కులం నుండి రాజు పెద్ద గాను, కుడుముల కులం నుండి ప్రధాని సహాయకారిగాను, ఉతలూరి కులం నుండి కొల్లగాడు సేవకుడు గాను వ్యవహరింపబడతారు. బ్రిటిష్ ప్రభుత్వకాలంలో పెద్దమనిషిగా ఒక రెడ్డిని, ఉప పెద్దమనిషిగా ఒక కరణంను నియమించేవారు. ప్రస్తుతం ఈ రెండు పదవులు ఉనికిలో లేవు. పంచాయితీ మాత్రం ఇప్పటికీ ఉంది. ఈ పంచాయితీ అధిపతిగా ఒక పెద్ద మనిషి వ్యవహరిస్తాడు. కుటుంబంలో కానీ, రెండు కుటుంబాల మధ్యకానీ ఏదైనా వివాదం తలెత్తితే పంచాయితీ పెద్దలు దానిని పరిష్కరిస్తారు. అయితే వీరు గ్రామ పెద్దలతో సంప్రదించాకనే తమ నిర్ణయం ప్రకటిస్తారు. సాధారణంగా ఏకపక్ష నిర్ణయం ప్రకటించబోరు. పెద్దలే వివాదాన్ని లేక నేరాన్ని విచారించి తగిన శిక్ష విధిస్తారు. శిక్ష మామూలుగా జరిమానా రూపంలో ఉంటుంది. అయితే ఈ జరిమానా ఫిర్యాధికి (బాధితుడికి) చెల్లించరు. గ్రామ పెద్దలకు జరిమానా డబ్బులతో విందు చేయడం ఆనవాయితీ. పూర్వం హత్య చేసిన వారికి పెద్ద మనుషులే మరణ శిక్ష విధించే అలవాటు ఆచారంలో ఉండేది. నేరస్తుడు ఉపయోగించిన ఆయుధంతోనే నేరస్తుని చంపి మరణశిక్ష అమలు జరిగినట్లు ప్రకటించేవారు. నేరస్తుల జాడలను, జంతువు జాడలను కనిపెట్టే నైపుణ్యం చెంచులకు వెన్నతో పెట్టిన విద్య. అందుచేతనే పూర్వం విజయనగర రాజులు చెంచులను గూఢచారులుగా నియమించేవారు. గ్రామ పెద్దలకు జీతాలు వగైరాలుండవు.

ఆటపాటలు : చెంచులకు సొంత పాటలుంటూ లేవు. సమస్యల మీద, జీవితానుభవాల మీద అప్పటికప్పుడు ఆశువుగా పాటలు అల్లి పాడుకుంటారు. డప్పుల శబ్దంలోని లయను బట్టి స్త్రీలు, పిల్లలు, పురుషులు అంతా గంతులు వేస్తారు. ఇప్పపూలు పూసే ఋతువు వచ్చిందంటే వీరి ఉత్సాహానికి పట్ట పగ్గాలుండవు. ఇప్పసారా తాగి ఆనందంగా 'నెమలి నృత్యం', కోతి నృత్యం చేస్తారు. చెంచులు సహజంగానే సహజీవనం అంటే ఇష్టపడతారు. ఎవరికి కష్టం వచ్చినా వెళ్ళి పాలుపంచుకుంటారు. అసలు ఈ సంఘీభావ లక్షణం అన్ని గిరిజనులలోనూ రక్తగతంగా ఉందనిపిస్తుంది. వీరు చేసే నెమలి నృత్యానికి ఒక ప్రత్యేకత వుంది. ఈ నృత్యం వేట తాలూకు టెక్నిక్‌ను ప్రతిబింబిస్తుంది. జంతువును కనుగొన్నట్లు, దానికోసం మాటువేసినట్లు, దాన్ని పట్టుకున్నట్లు ,ఈ చర్యలన్నింటిని నృత్యంలోనే చక్కగా ప్రదర్శిస్తారు.

తాజా స్థితిగతులు : చెంచుల ఉన్నతి, అభివృద్ధి కోసం మొదటిసారిగా 1882 సం॥రంలో జోక్యం చేసుకోవటం ప్రారంభమైంది. సమగ్ర ప్రణాళిక అనేది 1919 సం॥రంలోను 1940 సం॥రంలోను మొదలు పెట్టటం జరిగింది. స్వాతంత్ర్యం రాకముందు చెంచు ప్రజలు ఏదోరకంగా గ్రామాల్లో స్థిరనివాసం ఏర్పరచుకోవటానికి, అడవుల అభివృద్ధికి వాళ్ళ శ్రమను దోచుకోటానకి అప్పటి ప్రభుత్వ విధానాలు పనికి వచ్చాయి. స్వాతంత్ర్యానంతరం ఆటవీశాఖను

BRAOU

అభివృద్ధి చెయ్యటం, చెంచు ప్రజల జీవన విధానాలను పరిరక్షించటం జరుగుచున్నది. 1950 సం॥రం నుండి విద్య, ఆరోగ్యం, వ్యవసాయం మొదలైన కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. అయితే ఈ కార్యక్రమాలు అంత విజయవంతం కాలేదు. 1975 సం॥రంలో చెంచులను సంఘటిత గిరిజనాభివృద్ధి సంస్థ (Integrated Tribal Development Agency) కిందకు తీసుకువచ్చి, విద్య, ఆరోగ్యం, అప్పులను మంజూరు చేయడం, పశుగణాభివృద్ధి, చిన్న చిన్న వ్యాపారాలు, వ్యవసాయం మున్నగు కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ స్థాపించిన తరువాత ఈ చెంచులు అడవిలో ప్రోగు చేసిన సరుకులను అమ్ముకోవడానికి, తమ గ్రామాలలోనే నిత్యావసర వస్తువులు కొనుక్కోవడానికి సహాయకారిగా ఉంటుంది. 1980 వ సం॥లో అడవి చట్టం, 1983 వ సం॥లో నాగార్జున పులుల సంరక్షణ కేంద్రం ప్రవేశపెట్టటంతో అడవుల్లో మానవ సంచారాన్ని పూర్తిగా నిషేధించిన తర్వాత చెంచులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరు నిత్యావసర వస్తువులైన వంట చెరుకు, ఆహారం, ఓషదులు, పశుగ్రాసం తదితర వస్తువుల కోసం అడవులపై ఆధారపడగా, ప్రభుత్వం కొన్ని ప్రధాన అటవీ ప్రాంతాల నుండి వీరిని ఖాళీ చేయించడం కూడా జరిగింది. అనాది కాలం నుండి చెంచులు అడవులపై ఆధారపడి వున్నారు. అటువంటిది వీరు అడవులకే ప్రమాదం అనే అపోహ లేదా తప్పుడు భావన కలిగి ఉండటం అనేది అటవీ శాఖ పొరపాటు. అనేక రకాల ప్రభుత్వ చర్యల వల్ల ఈనాడు చెంచులు సామాజిక జీవన విధానంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. చెంచు ప్రజలకు చెట్లు, జంతువులపై గల సాంప్రదాయక విజ్ఞానం, పోషకాహారం, జీవ సాంకేతిక వైద్యం, చిన్న తరహా పరిశ్రమలు మొదలైన అనేక రంగాలలో ప్రతిభను కలిగి వున్నారు. చెంచులు అడవులపై ఆధారపడటం అనే విధానాన్ని కనుక ప్రభుత్వం ఎక్కువగా అడ్డుకున్నట్లయితే ఒక సమాజంగా వారి యొక్క ఉనికి భవిష్యత్‌లో ప్రమాదకరంగా పరిణమిస్తుందనటంలో సందేహం లేదు.

21.5 సంతాల్ తెగ

ఆహార ఉత్పాదక ఆర్థిక వ్యవస్థకు మంచి ఉదాహరణ సంతాల్ తెగ.

ఉనికి : ఒరిస్సా, బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలు అస్సాంలోని కొన్ని జిల్లాలు.

స్వరూపం : వీరు ప్రోటో - ఆస్ట్రలాయిడ్ జాతికి చెందినవారని మానవ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. వీరి శరీర వర్ణం ముదురు గోధుమరంగు, లేక నలుపు. వీరి జుత్తు నల్లగా కరుగ్గా వుంటుంది. వీరి నుదురు విశాలంగా ఉంటుంది. సాధారణంగా పొట్టి వారు కొందరు మధ్యరకం ఎత్తు ఉంటారు.

భాష : సంతాలీ భాష ముండా భాషా కుటుంబానికీ చెందినది. ముండా భాషాలన్ని ఆస్ట్రో - ఆసియాటిక్ ఉపభాషా కుటుంబానికీ చెందినవి. వీరి భాషలో అనేక ఇతర భాషల పదాలున్నా దీనిపై బెంగాలీ భాషా ప్రభావం హెచ్చు.

ఇళ్ళతీరు : వీరి గ్రామాలు చిన్నవి. పది నుండి యాభై ఇళ్ళ దాకా ఒక గ్రామంలో ఉంటాయి. ఇళ్ళన్నీ పక్కపక్కనే ఉంటాయి. ఇళ్ళ తలుపులన్నీ వీధి వైపునకే అభిముఖంగా ఉంటాయి. వీధులు వెడల్పుగా ఉంటాయి. సంతాల్‌లు మట్టితో ఇళ్ళు కట్టుకుంటారు. ఇళ్ళ పైకప్పులను చెక్కలతో నిర్మించుకుంటారు. ఇటీవల కాలంలో వీరు మామూలు సిమెంటు ఇళ్ళు నిర్మించుకుంటున్నారు. వీరు ఇళ్ళు చాలా శుభ్రంగా ఉంచుకుంటారు.

వివాహ వ్యవస్థ : వీరు ఏకపత్నీ విధానం పాటిస్తున్నారు. భార్య గోడ్రాలు అయితే తప్ప రెండో పెళ్ళి చేసుకోరు. భార్య మరణిస్తే ఆమె చెల్లెల్ని పెళ్ళి చేసుకుంటారు. దాదాపు పది రకాల పెళ్ళిళ్ళు వ్యవహారంలో ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి. 1. సంప్రదింపుల వివాహము, 2. సహ పలాయన వివాహము, 3. పరిగ్రహణ వివాహము.

విధవా వివాహం వ్యవహారంలో ఉంది. విడాకులు పుచ్చుకున్న స్త్రీ మరొకరిని మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చు. వివాహాలను రద్దు చేసుకోవడానికి మరీ బలమైన కారణాలు అవసరం లేదు. విడాకుల విషయంలో పురుషుల కన్న స్వేచ్ఛా సౌకర్యాలు స్త్రీలకూ ఉంటాయి.

సాంఘిక వ్యవస్థ : సంతాల్‌లను పన్నెండు వంశాలుగా విభజించవచ్చు. ఆ వంశాల పేర్లు - హన్సదా, ముర్ము

BRAOU

ంస్కు, ముండి, హెంబామ్, తుడు, సోరేన్, బెస్రా, బిస్కే, చోరే, బేడియా, సారితం, చెరో వంశాల పేర్లు పురుషుల పేర్లతోనే ఉంటాయి. సంతాల్‌లది చిన్న కుటుంబం. భార్య, భర్త పిల్లలు మాత్రమే కుటుంబ సభ్యులుగా ఉంటారు. ఉమ్మడి కుటుంబాలు ఉండవని కాదు, కానీ సంఖ్యలో తక్కువ. కుటుంబంలో వయసులో పెద్ద అయిన పురుషుని మాటకు చాలా గౌరవం ఉంటుంది. పురుషులు బయట పని చేస్తారు. స్త్రీలు ఇంట్లో పని చేస్తారు. ఇది వీరి శ్రమవిభజన. పిల్లలు కూడా ఆర్థిక కార్యకలాపాలలో పెద్దలకు తోడ్పడతారు.

ఆర్థిక జీవనం : వీరు కాల క్రమేణా వ్యవసాయానికీ అంకితమయ్యారు. వీరు కష్ట జీవులు. మొక్క జొన్న, పప్పు ధాన్యాలు, సజ్జలు పండిస్తారు. ఋతువులను బట్టి పంటలు పండిస్తారు. వ్యవసాయం పనులకు దున్నలను, ఎడ్లను ఉపయోగిస్తారు. వీరిది వర్షాధార వ్యవసాయం. అయితే అక్కడక్కడ వాగులకు ఆడ్డంకులు కట్టి చిన్న కాలువలను తవ్వుకున్నారు. స్త్రీలు కూడా వ్యవసాయ పనుల్లో పురుషులకు క్రియాశీలంగా సహకరిస్తారు. కరువు కాటకాలు సంభవిస్తే వీరు అడవి పూలు, పండ్లు, దుంపలు, వేర్లు తింటారు. దుంపల్ని, పువ్వుల్ని కొద్దిగా ఉడక బెట్టి తింటారు. చేపలు పట్టడం, వేటాడడం వీరికి ఎంతో ప్రీతి. పందులు, మేకలు, అవులు, గొర్రెలు, గేదెలు, కోళ్ళు పెంచుకుంటారు. వీటి మాంసాన్నే కాక వాటి తోళ్ళను కూడా ఉపయోగించుకుంటారు. ఇప్పసారా సేవించడం అలవాటు. సాల్ ఆకులతో చేసిన బీడీలు కాలుస్తారు. భూమి అన్యాక్రాంతం వల్ల ఇటీవల కాలంలో సంతాల్‌లలో ఎక్కువ మంది తమ వ్యవసాయ భూములు కోల్పోయారు. బాగా భూవసతి ఉన్నవారు తప్ప మిగతా వారంతా అప్పులతో అల్లాడుతున్నారు. రుణాలు తీర్చుకునే అవకాశం లేకనే భూములు కోల్పోయారు. దాదాపు సంతాల్ లంతా భూస్వాములు వడ్డీ వ్యాపారుల వేధింపులకు గురవుతున్నారు. కొంతమంది దిక్కుతోచక వలస పోతున్నారు. బొగ్గు గనులలో కూలీలుగా పనిచేస్తున్న సంతాల్‌ల సంఖ్య పెరిగిపోతున్నది.

పాలనా వ్యవస్థ : వీరి పాలనా వ్యవస్థకు మూలం గ్రామ పంచాయితీ. ఈ గ్రామ పంచాయితీకి గ్రామ పెద్ద నేతృత్వం వహిస్తాడు. గ్రామ పెద్దరికం వారసత్వ హక్కుగా సంక్రమిస్తుంది. ఒకవేళ ఏదైనా వివాదాన్ని గ్రామ పంచాయితీ పరిష్కరించలేకపోతే గ్రామస్తులందరూ సమావేశమై పరిష్కరిస్తారు. వ్యవసాయానికో, నివాసంకోసమో, అడవిని నరికినవారికే ఆ భూమిపై హక్కు లభిస్తుంది. అడవి నరికి ఒకరు సాగు చేసిన భూమిని మరొకరు ఆశించరు. అయితే స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం ప్రకటించిన కొత్త అటవీ విధానం వలన వీరికి కొన్ని ఇబ్బందులు, సమస్యలు ఎదురవుతున్నాయి. తండ్రి చనిపోయాక అతని ఆస్తులను కుమారులు సమంగా పంచుకుంటారు. కుమారులు లేకపోతే ఆ ఆస్తి మరణించిన వ్యక్తి యొక్క సోదరులకే చెందుతుంది. స్త్రీలకు వారసత్వ హక్కు లేదు.

మత విశ్వాసాలు : వీరు బహుళ దైవారాధకులు. పలువురు దేవతలను, భూతాలను ఆరాధిస్తారు. విశ్వాసపరమైన ఉత్సవాలు పెద్ద సంఖ్యలో నిర్వహిస్తారు. వీరి పెద్ద దేవత పేరు 'థాగూర్'. ఈ పెద్ద దేవతే ప్రపంచాన్ని సృష్టించారన్నది వీరి నమ్మిక. వీరికి మంత్ర తంత్రాలపైన నమ్మకమెక్కువే. రోగాలను నయం చేయగలిగేది మంత్రాలేనని నమ్ముతారు. మంత్ర తంత్రాల వ్యవహారాలలో స్త్రీల పాత్ర ఎక్కువ. వీరు శవాలను ఖననం చేస్తారు.

అస్సాం సంతాల్‌లు

మిగతా ప్రాంతాలలోని సంతాల్‌లకు, అస్సాం సంతాల్‌లకు కొన్ని విషయాల్లో తేడా వుంది. బీహార్‌లోని సంతాల్ పరగణాల నుంచి దాదాపు శతాబ్దం కిందట వీరు అస్సాంకు వలస వచ్చారు. వీరిలో ఎక్కువ మంది భూటాన్ పర్వతాల దిగువన గోల్‌పారా జిల్లాలో స్థిరపడ్డారు.

అస్సాం సంతాల్‌ల విశిష్ట లక్షణాలు

దుస్తులు : అస్సాం సంతాల్‌లు చాలీ చాలని దుస్తులు వేసుకుంటారు. పురుషులు చిన్న ధోతి కట్టుకుంటారు. టవల్ లాంటిది తలకు చుట్టుకుంటారు. ఈ తలపాగాకు వీరు 'పుగ్రీ' అంటారు. అయితే ఇటీవల వీరి వేషధారణలో మార్పులు వస్తున్న విషయం వాస్తవం. దాదాపు నూరేళ్ళ క్రితం బీహార్ నుంచి వలస వచ్చిన వారి స్థితి గతులనే,అంటే ఆనాటి పరిస్థితులనే, మనమిక్కడ చర్చిస్తున్నాము. గ్రామ పెద్దగా పరిగణింపబడే 'సర్దార్'

BRAOU

మాత్రమే మేలురకం ధోతీ కట్టుకుంటారు. స్త్రీలు కూడా అట్టే పొడుగులేని చీరలు కట్టుకుంటారు. వీరు బెంగాలీ, స్త్రీల మాదిరి చీరెలు కట్టుకోవడం విశేషం. అయితే పరదా పద్ధతి లేదు. వెండితో చేసిన ఆభరణాలు ధరిస్తారు. ఎక్కువ మంది రవికెలు ధరిస్తారు.

వృత్తి : ఎక్కువ మంది వ్యవసాయం చేస్తారు. 'సాలీ' అనే వరిధాన్యం వీరికిష్టం. ఇటీవల అత్యధిక సంఖ్యాకులు అటవీశాఖలో కూలీలుగా పనిచేస్తున్నారు. హిందూ సంతాల్‌లు ఆవు మాంసం మినహా అన్ని రకాల మాంసాలు తింటారు. క్రైస్తవ సంతాల్‌లు 'గోమాంసం' కూడా భుజిస్తారు. వీరిలో ఎక్కువమంది తాగుడు వ్యసనానికి లోనై భరించలేని రుణ భారాలకు గురవుతున్నారు.

పండగలు : వారు పండుగను 'పరబ్' అంటారు. ఇది సంస్కృతపదం 'పర్వ' నుంచి ఆవిర్భవించింది కావచ్చు. అస్సాం సంతాల్‌లు ఏటా నాలుగు ముఖ్యమైన పండుగలు జరుపుకుంటారు. వీరు మూడు రోజుల పాటు దసరా పండుగను నిర్వహిస్తారు. మాఘమాసంలో 'సర్హామ్' అనే పండుగను వరుసగా ఐదు రోజులు జరుపుకుంటారు. 'హోలీ' పండుగనాడు వీరు 'బాహాపరబ్' జరుపుకుంటారు. పండుగలప్పుడు సంతాల్ స్త్రీ, పురుషులు ఆనందంగా నృత్యాలు చేస్తారు. వీరికి తమ సొంత జానపద నృత్యం ఉంది. స్త్రీ, పురుషులు ఒకే చోట విడిగా నృత్యాలు చేస్తారు. వీరికి ప్రీతిపాత్రమైన సంగీత వాయిద్యం పిల్లన గ్రోవి (Flute). వీరి నృత్యాలు చూడడానికి కనుల కింపుగా వుంటాయి.

వివాహం : వీరు రకరకాల వివాహాలు చేసుకుంటారు. విధవా వివాహానికి ఆమోదం ఉంది. అయితే పెళ్ళి సందర్భంగా వితంతు పక్షం వారికి తొమ్మిది రూపాయలు కన్యాశుల్కం చెల్లించే ఆచారం వ్యవహారంలో ఉండేది. విడాకులు పుచ్చుకున్న యువతిని పెళ్ళి చేసుకోవాలంటే శుల్కంగా ఏడున్నర రూపాయలు చెల్లించడం ఆనవాయితీ. వీరు పాదుపరులు. అయినా అప్పుల పాలవుతుంటారు. తాము పరశురామునితో పోరాడిన క్షత్రియులు తమ పూర్వీకులేనని ఆయనతో పోరాడిన ఫలితంగానే ఇలా తక్కువ కులంలో జన్మించామని భావిస్తారు.

21.6 గోండులు

ఆహార ఉత్పాదక ఆర్థిక వ్యవస్థకు (Food production economy) మధ్య భారతదేశంలోని గోండులు చక్కటి ఉదాహరణగా నిలుస్తారు. వీరు భారతదేశ గిరిజన తెగలలో అధిక జనాభా కలిగియున్నారు.

ఉనికి

ప్రముఖ మానవ శాస్త్రజ్ఞుడైన బి॥హెచ్॥ 'మెహతా' మధ్యభారతదేశంలోని ఎత్తైన ప్రదేశాల గోండులు' అనే పుస్తకంలో ఉనికిని బట్టి వీరిని అనేక విభాగాలుగా విడదీయటం జరిగింది. ఈయన గోండ్‌లు నివసించే ప్రాంతాలను ఈ క్రింది విధంగానే పేర్కొన్నాడు.

1. చత్తీషీగర్ లోని రాయ్‌పూర్, బస్తర్ ప్రాంతం
2. ఒరిస్సా రాష్ట్రంలోని కలహండి, దాని పరిసర ప్రాంతం
3. మహారాష్ట్రంలోని ఎలచనపూర్ చాందా ప్రాంతం
4. ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతం.
5. మధ్యప్రదేశ్‌లోని నర్మదా - సాత్పురా ప్రాంతం
6. ఉత్తర ప్రదేశ్‌లోని బుందేల్ ఖండ్‌తో సహా సాగర్ ప్రాంతం.

పూర్వ చరిత్ర

మనదేశంలోనికి మహమ్మదీయులు రాకముందే గోండులకు ఇక్కడ రాజ్యపాలన చరిత్ర ఉండేది. మధ్య

BRAOU

ప్రదేశ్‌లో పలుచోట్ల గోండు రాజ్యాలుండేవి. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో రాజ్‌గోండుల సంఖ్య ఎక్కువ. రాజ్ గోండ్‌లు తమ పౌరులకు ఉత్తమ సేవలు అందజేశారన్న పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. ఆ తర్వాత మహమ్మదీయులు, మరాటారాజుల దాడికి గోండ్ రాజ్యాలు పతనమైపోయాయి. కాగా ఆంధ్రప్రదేశ్‌లో రాజ్‌గోండ్‌లను, నాయక్ పాడ్‌లను, కూడా గోండులుగానే పరిగణిస్తారు. వీరు గుర్తింపబడిన షెడ్యూల్ తెగల జాబితాలలో చేర్చబడ్డారు. సాంఘిక పరివర్తనల కారణంగాను, సంస్కృతీ పరివర్తనల మూలంగానూ గోండులకు చెందిన అనేక ఉపతెగల క్రమేణా అదృశ్యమైపోతున్నాయి. ఆదిలాబాద్‌లో నివశిస్తున్న గోండులు ఒకప్పుడు మధ్య భారత దేశానికి చెందినవారే అనడం నిర్వివాదాంశం.

భాష

గోండుల భాష ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది. గ్రీగర్సన్ అభిప్రాయం ప్రకారం గోండుల భాష తెలుగు కంటే తమిళం, కన్నడ భాషలకు సన్నిహితంగా ఉంటుంది. ఈయన ఈ భాషను 'అయిదో ద్రావిడ భాష'గా గుర్తించాలని ప్రతిపాదించారు.

సాంఘిక వ్యవస్థ

గోండులలో రకరకాల గోత్రాలు, గోత్ర సమూహాలు ఉన్నాయి. వీరు తమ దైవ పూర్వీకులు, పూర్వీకుల భార్యల గురించి, వారి సంస్కృతీ సంప్రదాయాల గురించి గౌరవంగా సంస్మరించుకుంటారు. ఆదిలాబాద్ జిల్లాలోని గోండుల వంశాల వివరాలు, గోత్రాల వివరాలు ఈ క్రింద వివరించడమైనది. వీరికి నాలుగు ముఖ్యమైన గోత్ర సమూహాలు ఉన్నాయి. సొగ అన్న పదం 'శాఖ' అనే సంస్కృత పదం నుంచి ఆవిర్భవించింది కావచ్చు. వీరిలో ఒక్కొక్క శాఖ వారికి ఒక్కో రంగు జెండా వుంటుంది. ఉట్నూరు ప్రాంతంలోని గోండుల జెండా ఎర్రజెండా. గోండుల భాషలో ఎర్రజెండాను 'రగల్ జెండా' అంటారు. వీరిది పితృస్వామిక సమాజం. ఇంట్లో తండ్రిదే పెత్తనం. తండ్రి ఇంటి పేరే పిల్లలకు సంక్రమిస్తుంది. శాఖా నిర్మాణం (సొగ)గోండుల సాంఘిక వ్యవస్థకు పునాది వంటిది.


ఒక్కో శాఖ వారు ఒక్కో జంతువును లేక వస్తువును పూజ్యనీయమైనదిగా భావిస్తారు. పైన ఇచ్చిన పట్టికను బట్టి నాలుగు దైవసోదర సమూహాల వారు తాబేలు, మొసలి, కోతి, జంతువులను పూజిస్తారు. ఈ జంతువులను తమ రక్షకులుగా భావించి ఆరాధించడం అవాయితీ. వీరు ఈ జంతువులకు ఎలాంటి పరిస్థితులలోను హాని చేయరు. ఈ నలుగురు సోదరులు ఒక నదిని దాటుతుండగా షిపూర్‌తీగె వారికి సాయపడిందట. అందుచేత ఈ తీగెను ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఈ తీగెకు కూడా హాని తలపెట్టరు. ఇతరులు ఆ తీగెకు హాని చేయబోయినా అడ్డుకుంటారు. అలాగే అరుదైన సోదరుల సమూహం (శాఖ) వారు పులికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు. ఐడెల్ సోదరుల శాఖ వారు నాగుపామును ఆరాధిస్తారు. కీస్లాపూర్‌లో నాగుపాముకు ప్రత్యేక ఆలయం కూడా ఉంది. తమ శాఖలకు లేక గోత్రాలకు పూజనీయంగా ఉన్న జంతువులను గోండులు తమ భాషల్లో 'తాడో' అంటారు. 'తాడో' అంటే తాత అని అర్థం.

గోత్రాలు, బంధుత్వం : గోత్రాలను వ్యక్తుల పేర్లకు ముందు చేర్చి పిలుస్తారు. గోత్రము లేక ఉపగోత్రము తాలుకు ప్రధాన ప్రయోజనం ఏమిటంటే వివాహాలను క్రమబద్ధం చేయటమే. మనం ఇంటిపేరును అసలు పేరుకు ముందు తగిలించినట్లు గోండులు అసలు పేరుకు ముందు గోత్రం పేరు తగిలిస్తారు. ఒకే గోత్రానికి చెందిన వారి మధ్య వివాహాలు జరగవు. ఒక గోండును మరో గోండు కలిసినపుడు అతడు అడిగే మొట్ట మొదటి ప్రశ్న 'నీగోత్రం ఏమటి?' బేటాల్ పాడి? అంటారు. అంటే నీ గోత్రం ఏమిటి అని అర్థం. అసలు పేరు సాధారణంగా అడగరు.. గోత్రం పేరే అడుగుతాడు. ఒక గోత్రానికి చెందినవారు తాంమంతా సన్నిహిత బంధువులమని నమ్ముతారు. స్త్రీలు పెళ్ళాయ్యక భర్త గోత్రాన్ని తగిలించుకోవాల్సిందే. వివాహం జరగ్గానే తండ్రి గోత్రంతో సంబంధం తెగిపోతుంది. విధవగానీ, విడాకుల పొందిన భార్యగానీ, తమ మొదటి భర్త తాలూకు గోత్రానికి చెందిన పురుషుని మాత్రమే పెళ్ళి చేసుకోవాలి. ఇతర గోత్రాలకు చెందిన మగవారిని వివాహం చేసుకోవటం నిషిద్ధం. వితంతువు కానీ, విడాకులు పొందిన లేక పుచ్చుకున్న స్త్రీ కానీ తన మొదటి భర్త తాలూకు గోత్రానికి ఇతర గోత్రాలకు చెందిన వారిని పెళ్ళి చేసుకోవడానికి ప్రయత్నిస్తే, మొదటి గోత్రం వారు అడ్డుకుంటారు. ఒకవేళ ఆమె తెగించి పెళ్ళి చేసుకుంటే ఆ దంపతులిద్దర్నీ బహిష్కరిస్తారు.


BRAOU

గోండులలో ప్రతి గోత్రము ఉపగోత్రము తిరిగి పలు వంశాలుగా విభజింపబడి ఉంటుంది. వారి పూర్వీకులు నివసించిన స్థలం, వారి తాలూకు రాజు, వగైరాలచే ఒక్కో వంశాన్ని గుర్తించటం జరుగుతుంది.

ఉదాహరణకు అరుదైన సోదర సమూహానికి చెందిన అత్రము అనే గోత్రము ఈ క్రింది విధంగా నాలుగు ముఖ్యాంశాలుగా విభజింపబడింది.



ఇలాగే నాలుగైదవ సోదర శాఖకు చెందిన పిడం గోత్రం ఈ క్రింది విధంగా నాలుగు వంశాలుగా విభజింపబడింది.



కాగా ప్రతి వంశానికి ఒక ప్రధాన దేవుడు ఉంటాడు. ఒకే వంశానికి చెందిన వారంతా వారి గోత్రం తాలూకు దేవుళ్ళను పూజించేందుకు ఒకే చోట కలిసే అనవాయితీ అమలులో వుంది. అంటే అటు గోత్రం తాలుకు దేవుడ్ని, ఇటు వంశం తాలూకు దేవుడ్ని కూడా పూజిస్తారు. ఈ మేరకు గోండులలో బహుళ దైవారాధన అమలులో ఉందని చెప్పవచ్చు. ఒక గోత్రము నాలుగు వంశాలుగా విభజింపబడినట్లే ఒక ఉపగోత్రం రెండు వంశాలుగా విభజింపబడి ఉంటుంది. అవి 1. పెర్సాకకందా (పెద్ద) 2. చుద్దూర్ కందా (చిన్న). సాగలేక సాగ్గా అనే పదం బహుశా సంస్కృతపదమైన 'శాఖ' నుంచి ఉద్భవించి ఉండవచ్చు. వీరి బాషలో 'వెన్' అంటే దైవసోదరుడని అర్థం. ఈ పదం 'వేలుపు' అన్న పదం నుంచి జనించి ఉండవచ్చు. బ్రాహ్మణుల గోత్ర వ్యవస్థ నుంచే గోండుల, ఇతరుల గోత్ర వ్యవస్థ ఆవిర్భవించిందని కొంతమంది సమాజ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఐరావతి కార్వే బ్రాహ్మణులు నుంచే గోత్ర వ్యవస్థ ప్రారంభమైందని తెలిపారు. వేదకాలం తరువాత క్షత్రియుల నుంచి బ్రాహ్మణుల నుంచి గోత్ర వ్యవస్థను అనుసరించినట్లు తెలుస్తుంది.

కుటుంబ వ్యవస్థ, వివాహ వ్యవస్థ : గోండులు సాధారణంగా ఏకపత్నీ వివాహాలనే పాటిస్తారు. అయితే ధనవంతులైన గోండులు ఒకరికంటే ఎక్కువమంది స్త్రీలను వివాహం చేసుకోవడం ఆచారంలో ఉంది. పెద్ద భార్యకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.

స్త్రీలు కష్టపడి పనిచేసే స్వభావం కలవారు. గోండులలోని భూస్వాములు మాత్రమే ఎక్కువమంది స్త్రీలను పెళ్ళి చేసుకుంటారు. భూమి దున్నటంలో మినహా మిగతా అన్ని కార్యక్రమాలలోనూ గోండు రైతులకు భార్యలు సహకారం అందజేస్తారు. పెళ్ళికి ముందు కానీ పెళ్ళి తర్వాత కానీ పురుషులతో సాంగత్యం నిషిద్ధం. అలాగే ఒకే శాఖకు చెందిన స్త్రీ పురుషుల మధ్య వివాహం కూడా నిషిద్ధమే. ఎడువేన్ సాగకు చెందిన వారికి సీవెన్ సాగకు చెందిన వారికి మధ్య పెళ్ళి సంబంధాలు చూడడం కూడా నిషిద్ధమే. ఎందుకంటే వారి మధ్య ఉన్నది అన్నదమ్ముల వరుస. మేనరికపు వివాహాలనే ప్రోత్సాహిస్తారు. అమ్మాయిలకు రజస్వల కాకముందే పెళ్ళిళ్ళు చేయడం కద్దు. అంటే బాల్య వివాహాలు కొనసాగుతున్నాయి.

గోండు భాషలో పెళ్ళిని 'మార్కింగ్' అంటారు. స్త్రీ పురుషులిద్దరూ యుక్త వయసురాగానే తప్పకుండా పెళ్ళి చేసుకోవాల్సిందే. పెళ్ళి కాని ప్రతి స్త్రీ గాని పురుషుని గాని' పరిపూర్ణ వ్యక్తి' గా పరిగణించరు. అలాగే గ్రామ దేవతలకు బలులిచ్చే కార్యక్రమాలను నిర్వహించే యోగ్యత వివాహితులకు మాత్రమే ఉంటుంది. అవివాహితులు ఇందుకు అనర్హులు. గోండులలో ఈ క్రింది వివాహ పద్ధతులు వ్యవహారంలో ఉన్నాయి.

1. సంప్రదింపుల వివాహం (గోండు భాషలో దీనిని ఖాజాకోప్రా మార్కింగ్ అని అంటారు).

BRAOU

2. సేవా వివాహపద్ధతి (లమ్‌సాడే మార్కింగ్)

3. పరిగ్రహణ వివాహము (పిసివత్వాల్ మార్కింగ్)

4. పురుషుడి ఇంట్లో అమ్మాయి నివసిస్తూ అతడిని పెళ్ళి చేసుకోవడం (సివాశరిగ్వాల్ మార్కింగ్)

5. సవా పలాయనం వివాహము

6. వినిమయ వివాహము (పినోఢితోల్ మార్కింగ్)

మామూలుగా గోండులు 'ఓలి' ఇచ్చి భార్యను తెచ్చుకుంటారు. పేదరికం కారణంగా పెళ్ళికొడుకు కన్యాశుల్కం చెల్లించకపోతే, పెళ్ళి కూతురు ఇంట్లో పెళ్ళికొడుకు కొంతకాలం పాటు పనిచేయాలి. అన్ని రకాల వ్యవసాయ పనులు, ఇంటి పనులు చేసి తీరాలి. ఒప్పందం గడువు తీరేదాకా పని చేయాలి. ఒప్పందం గడువు తీరగానే పిల్లనిచ్చే మామ పెళ్ళి ఏర్పాట్లు చేస్తాడు. తర్వాత పెళ్ళి కొడుకు పెళ్ళి కూతుర్ని తన సొంతగ్రామం తీసుకెళ్తాడు. మాకుకు కొడుకులు లేని పక్షంలో అల్లుడు మామ గారింట్లోనే ఉండిపోతాడు. సంప్రదింపుల పెళ్ళిళ్ళకు కాస్త ఖర్చవుతుంది. అందుచేత డబ్బు లేని పేదలు పెళ్ళి కూతుర్ని బలవంతంగా ఎత్తుకెళ్ళి పెళ్ళి చేస్తారు. వెంటనే అబ్బాయి తల్లి అమ్మాయి పాదాలు కడుగుతుంది. గోండు బాషలో ఈ ఆచారాన్ని 'కాల్మార్‌మడ్' అంటారు. ఒకసారి అమ్మాయి పాదాలు కడిగితే ఇక ఆ అమ్మాయి ఆ ఇంటిని విడిచిపెట్టి పోకూడదు. ఈ కట్టడిని అందురూ పాటిస్తారు. ఈ ఆచారం ముగియగానే పెళ్ళి కార్యక్రమం మొదలవుతుంది.

అమ్మాయికి అబ్బాయి నచ్చి, అబ్బాయికి అమ్మాయి నచ్చకపోతే, ఆ అమ్మాయి అబ్బాయి ఇంటికి వెళ్ళి అక్కడే తిష్ట వేస్తుంది. ఇంట్లో నుంచి బయటకు వెళ్ళదు. ఇక కాదనుకొని తల్లిదండ్రులు ఇద్దరికీ పెళ్ళి జరిపిస్తారు.

వధూవరులు ఒకరినొకరు ఇష్టపడినా, పెద్దలు ఇష్టపడకపోతే ఇద్దరూ దూరంగా ఉన్న గ్రామానికి ఉడాయిస్తారు. అక్కడి గ్రామస్థులు వీరి విషయాన్ని పూర్తిగా తెలుసుకుని వారికి వివాహం జరిపిస్తారు. ఏమైనా వీరిలో ఎక్కువ శాతం పెళ్ళిళ్ళు సంప్రదింపుల పద్ధతిలోనే జరుగుతున్న విషయం వాస్తవం.

వితంతు వివాహం : దీనిని వీరి భాషలో 'పాట్' అంటారు. అన్న చనిపోతే వదినను తప్పనిసరిగా పెళ్ళాడాలి. విధవ మరిదిని పెళ్ళాడితేనే ఆమెకు భర్త ఆస్తిపై హక్కు ఉంటుంది.

విడాకులు : గోండు భాషలో 'పాదికత' అంటే విడాకులు అని అర్థం. వ్యభిచారం, నపుంసకత్వం, గొడ్రాలితనం, భార్యభర్తల మధ్య బెడిసిన సంబంధాలు, ఈ కారణాల వల్ల విడాకులు పొందవచ్చు. విడాకుల కోసం భార్యే ముందు అభ్యర్థిస్తుంది. పరపురుషునితో సంబంధం పెట్టుకున్న ఇల్లాలు అతనితో పలాయనం చిత్తగించినట్లయితే, మొదటి భర్త చెల్లించిన కన్యాశుల్కాన్ని రెండవ భర్త మొదటి భర్తకు చెల్లించాలి.

గోండులలో ఏప్రిల్ నెలలో వేటలకు వెళ్ళడం, పెళ్ళిళ్ళు చేయటం మొదలవుతాయి. గ్రామాలలో పెళ్ళీడు యువతీయువకులకు వేరు వేరు నిద్రాశాలలుంటాయి. ఈ శాలలలో వారు రాత్రులందు పడుకుంటారు. వాటిని 'దంగడా' లంటారు. యువకులు రాత్రులప్పుడు జట్టుగా పొరుగూళ్ళకు వెళ్ళి అక్కడ పడుచులతో పాటలు నృత్యాలు చేసి వారితో గడిపి వస్తుంటారు.

స్త్రీ పాత్ర : గోండు జాతి స్త్రీలకు సమాజంలో మంచి గౌరవం వుంది. వివిధ తెగలలో జరిగే సమావేశాలకు స్త్రీలు కూడా హాజరవుతారు. వారి మాటకు విలువనిస్తారు. స్త్రీలు సామాజిక, మతపరమైన కార్యక్రమాలలో పాల్గొంటుంటారు. పిల్లల పెంపకం, పిల్లలకు తమ సామాజిక నిబంధనల గురించి తెలుపడం లాంటి వ్యవహారాలలో మహిళలదే ప్రధాన పాత్ర. "తల్లిలేని బిడ్డ ఆజ్ఞానంలో ఉంటుంది" అనే సామెత గోండు భాషలో ఉంది. ఈ సామెతను బట్టి పిల్లల పెంపకంలో స్త్రీల పాత్ర ఎంత ముఖ్యమైనదో తెలుస్తుంది. అయితే వైరుధ్యం ఏమిటంటే గోండు స్త్రీ పాత్ర ప్రాముఖ్యమైందే అయినప్పటికీ ఆమె నడవడికపై ఎన్నో ఆంక్షలు ఉన్నాయి.

గోండులు 'మాసరోన రోగకురింగ్ కూబె' అంటారు. ఇళ్ళల్లో పాత్రలు శుద్ధి చేసే ఆడది అని అర్థం. ఈ గోండు

BRAOU

సామెత ఆ సామాజంలో స్త్రీ హోదాకు అద్దం పడుతున్నది. ఈ చులకన భావం వల్లే గోండులు తమ అమ్మాయిల యిష్టానిష్టాలను గుర్తించకుండా పెళ్ళి చేస్తారు.

ఆర్థిక వ్యవస్థ : పూర్వం గోండులు 'పోడు వ్యవసాయం' చేసేవాళ్ళు. ఒక ప్రాంతంలో ఒకటి రెండేళ్లు వ్యవసాయం చేసి మళ్ళీ మరో చోటికి వెళ్ళి అడవుల్ని నరికి కొత్త భూముల్ని సాగులోకి తెచ్చి చేసే వ్యవసాయ విధానాన్ని 'పోడు' అంటారు. అయితే ప్రొఫెసర్. హేమండార్ఫ్ ఆయన అనుచరులు 1940 లలో కొనసాగించిన ప్రచార కృషి ఫలితంగా వారు ఇప్పుడు స్థిర వ్యవసాయం చేస్తున్నారు.

గోండులు మారకపు వ్యవసాయం చాలా కాలం చేసినప్పటికీ ఆ తరువాత కాలంలో నాగలిని వాడడానికి అలవాటు పడ్డారు. అంతేగాక తీరభూముల వ్యవసాయదారులతో సంబంధం పెట్టుకున్నారు. ఆ తర్వాత మరికొంత కాలానికి గోండులు భూస్వామ్య ఆర్థిక విధానంలోకి కూడా ప్రవేశించారని బి.హెచ్. మెహతా పేర్కొన్నాడు.

గోండులు పోడు వ్యవసాయంతో పాటు పశువుల పెంపకం, వేట, చేపలు పట్టటం మున్నగునవి సహవృత్తులుగా చేపట్టారు. గోండులలో భూమి తెగలందరుదీను. ఎవరు ముందు ఆక్రమించి వ్యవసాయం చేస్తే వారి భుక్తంలో ఉంటుంది. కాని దాని మీద వ్యక్తి యాజమాన్యం ఉండదు. ఇళ్ళను పోడు భూములలోనే కట్టుకుంటారు. గోండులు గంటెలు, చొళ్ళు, కందులు, పెసలు, నువ్వులు, సెనగలు మున్నగు మెట్ట పంటలు పండిస్తారు. ఇక మైదాన ప్రదేశాలలో నేలలోని తేమను కాపడటానికై ఎక్కువ నేర్పుతో గట్లు వేసి, నేలను దున్ని అనేక రకాల పంటలు పండిస్తారు. వర్షాలకు సజ్జలు, కొండధాన్యం, పసుపు, పొగాకు మున్నగు పంటలు పండిస్తారు. సంవత్సరం పొడుగునా గోండులు హడావిడిగా ఉంటారు. వేసవికాలం ప్రారంభంలో శీతాకాలపు పంటలు పనూళ్ళంటాయి. ఆ తరువాత తెగలోని గూడేల్లో ప్రజల ఐక్యతను తెలిపే దురారీ పండుగ, పెర్సపెన్ ఉత్సవాలు, ఏప్రిల్ నెలలో జరుగుతాయి. తర్వాత దుక్కులు, విప్పపువ్వు సారా తయారీ. ఈ కాలంలోనే పెళ్ళిళ్ళు జరుగుతాయి. మే నెలలో గ్రామాంతరాలకు వెళ్లడం, అక్కడ దేవతల్ని పూజించడం జరుగుతాయి. వర్షాలు పడటంతో చల్లికలు, విందులు, వినోదాలు జూన్, జూలై నెలల్లో వర్ష దేవుడి పూజలు తరువాత కలుపుతీతలు, పంటలను పండించడం వగైరాలు. పంటలు రాగానే ప్రజల్లో వేడుకలు మొదలవుతాయి.

మతము : గోండులు అనేక ఉప తెగలుగా నివసిస్తున్నారు. చార్ దేవ (నలుగురు అన్నదమ్ముల తెగ) పాంచ్‌దేవ (ఐదుగురు అన్నదమ్ముల తెగ), షాదేవ (ఆరుగురు అన్నదమ్ముల తెగ), సాత్ దేవ (ఏడుగురు అన్నదమ్ముల తెగ) అనే రక రకాల పేర్లతో ఈ తెగలు ఉంటాయి. ఒక్కొక్క తెగను అనేక కుదురులుగా విభజిస్తారు. కుదుర్లకు వేరే పెద్దలుంటాయి. ప్రతి కుదురుకు అనేక గ్రామాలుంటాయి. చార్‌దేవలో 14 కుదురులున్నాయి. వీరి కులదేవతలు తాబేలు, మొసలి. పాంచ్ దేవలో 21 కుదురులున్నాయి. వీరి కులదేవతలు పెద్దపులి, పాము. సాత్ దేవలో ఏడు (7) కుదురులున్నాయి. వీరి కులదేవతలు పాము. ముళ్ళపంది. ప్రతి కుదురుకూ ఒక దేవుడుంటాడు. ఆయనను పెర్సపెన్ అనగా పెద్ద దేవుడు అని అంటాడు. ఆ దేవునికి పూజాపునస్కారాలను కుదురు పూజారి కత్రా నిర్వహిస్తాడు. గ్రామానికి వేరే పూజారి ఉంటాడు. ఆ పూజారియే గ్రామ పటేలుగా కూడా ఉంటాడు. పూనకాల ద్వారా వివిధ దేవతలతో సంబంధాలను పెట్టుకొనే స్త్రీ, పురుషులు ఉంటారు. గ్రామాలలో క్షుద్ర శక్తులను ఆరాధించే మాంత్రికులు కూడా ఉంటారు. గోండులు సర్వాత్మవాదాన్ని నమ్ముతారు. వీరు భూదేవిని, హిందూ దేవుడైన శివుణ్ణి ఆరాధిస్తారు. అంతేగాక వారంతట వారు హిందువులుగా ప్రకటించుకుంటారు.

ఒక్కోశాఖ దేవునికి రెండు ముఖ్యమైన పండుగలను 'భావే' నెలలో (ఏప్రిల్, మే) మళ్ళీ 'ఎస్' నెలలో (డిసెంబర్, జనవరి) చేస్తారు. ఒకే గోత్రానికి, ఉపగోత్రానికి చెందిన వారంతా ఉమ్మడి దేవుళ్ళను పూజించడం, విందులు ఆరగించడం, ఆచారంలో ఉంది. వెదురు కర్ర కొనన ఇనుప ముక్కను తలగా అమర్చి 'పెర్సాపెన్' అనబడే దేవున్ని తయారు చేస్తారు. ఒక్కోశాఖకు ఎంతమంది దైవ పూర్వికులున్నారో అన్ని కణుపులు ఆ వెదురు కర్రకు ఉండి తీరాలి. అడవికి వెళ్ళి వెదికి అలాంటి వెదురునే పట్టుకొస్తారు.

గ్రామ దేవత అయిన 'ఆకిపెన్' గ్రామ తల్లి అయిన 'సత్ ఆవాల్' కు ఏటా పూజలు జరిపి జంతువులను బలి యిచ్చే ఆచారం అమలులో వుంది. క్రూర జంతువుల నుంచి కాపాడాల్సిందిగా కోరుతూ అడవి దేవత అయిన

BRAOU

'పోలాంరాజల్' పులి దేవత అయిన 'గౌరిపెన్' లను భక్తిగా పూజిస్తారు. గ్రామంలో ఉండే మొత్తం పశువులను ఒక మడుగు దగ్గరకు తోటకెళ్ళి పోలా పండుగ జరుపుకుంటారు. మొదటి పంటను గ్రామ దేవతకు సమర్పించనిదే గోండులు తిండి తినరు. ఈ పండుగను గోండు భాషలో 'నోపం' అంటారు. 'రాజుల్ ముండ' అనే పండుగ జరిపాకనే కలపను నరకటం ప్రారంభించారు. అందాక కలపను తాకరు.

గోండులలో ముసలివాళ్ళు మరణిస్తే ఆశవాలను దహనం చేస్తారు. మరుసటి రోజున అన్నం వండి దహనం చేసిన ప్రదేశంలో పెట్టి మృతుని ఆత్మను ఆ ఆహారాన్ని తినమని ప్రార్థిస్తారు. దహనం చేసిన మూడవ రోజున కర్మ చేస్తారు. మరణించిన వారికి, కుదురు దేవతలతో కలిపి గొర్రెలను బలి ఇస్తారు.

పాలనా వ్యవస్థ : గోండు గ్రామాల్లోని సాంప్రదాయక గ్రామ పరిషత్తు చాలా శక్తివంతమైనది. సామాజిక వ్యవస్థ తీరుతెన్నులను నియంత్రించేది ఇదే. గ్రామ పరిషత్ తీర్పు అందరికీ శిరోధార్యమే. ఎవ్వరూ సామాజిక నిబంధనను ఉల్లంఘించే వీలు ఉండదు. గ్రామ పరిషత్‌లో ఈ క్రింది సభ్యులుంటారు.

1) సర్వట్ లాల్ (గ్రామ పెద్ద), 2) నర్‌పట్ లాల్ (పోలీసు పటేల్), 3) రాయ్ పటేల్ (సలహాదారు), 4) దేవారి (పూజారి), 5) గీతాబార్ (గుమాస్తా), 6) గతియాల్ (నగదు గుమాస్తా), 7) హవల్దార్ (వార్తా హరుడు).

పది, పదిహేను గ్రామాలు కలిసి గ్రామ పరిషత్తును ఏర్పాటు చేసుకుంటాయి. గ్రామ పరిషత్‌ను 'రాయ్ లేక రాయసభ' అంటారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ గ్రామ పరిషత్‌లు 55 దాకా ఉంటాయని అంచనా. ఈ గ్రామ పరిషత్ రెండు కుటుంబాల మధ్య తలెత్తిన వివాదాలనే కాక కుటుంబంలోని ఆంతరంగిక సమస్యలను సైతం పరిష్కరిస్తుంది. సామాజిక నియమాలను ఉల్లంఘించినవారికి ఈ పరిషత్తు శిక్ష విధిస్తుంది. ఇది ఆహార ధాన్యాలను నిలవపుంచే బాధ్యతను కూడా నిర్వర్తిస్తాయి. అంతకంటే ముఖ్యమైన విషయమేమిటంటే కోలామ్ నాయక్‌పోడ్, పార్ధాన్, తోటీ లాంటి ఇతర గిరిజన జాతులకు గోండులకు మధ్య తలెత్తే వివాదాలను కూడా గ్రామ పరిషత్తు పరిష్కరిస్తుంది.

నృత్యం : గోండుల వినోద కార్యకలాపాలలో ముఖ్యమైనది 'నృత్యం'. గోండు పురుషులు 'దండోరా' అనే నృత్య విశేషాల్ని అద్భుతంగా నిర్వహిస్తారు. ఈ జానపద నృత్యాన్ని వారు ఆషాఢ మాసం (జూలై, ఆగస్టు) పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఆ రోజున గ్రామంలో పశువులన్నింటిని అడవి దేవతా పూజామందిరం దగ్గరకు తీసుకెళ్ళి పసుపు పొడితో ఆలయం ముందు పులి బొమ్మను రూపొందిస్తారు. ఆ పులి బొమ్మ నోటి దగ్గర నుండి 100 అడుగుల దూరం దాకా పసుపు పొడితో గీత గీస్తాడు. అప్పుడు కోడినో, మేకనో బలి యిచ్చి పశువులను ఆ గీత దాటేలా తోలుతారు. ఇలా చేస్తే వారి పశువులను క్రూర జంతువుల నుంచి అడవి దేవత కాపాడుతుందన్నది వారి విశ్వాసం అదే రోజు గ్రామస్తులందరు ఒకే చోట చేరి పాటలకు వినియోగించే సంగీత వాద్య వస్తువులను ఒక మంచంపై పెడతారు. ఆ వాద్యాల కోసం 'లఖడీపెన్' అనే దేవతను పూజిస్తారు. లఖడీ అంటే కర్ర. వాద్యాలన్నీ కర్రతో చేస్తారు. కనుక ఆ దేవతను పూజిస్తారు. ఆ వాద్యాలన్నీ చక్కగా పలికేలా చూడు తల్లీ అన్నది ప్రార్థనలోని సారాంశం. గోండులు వాడే ముఖ్యమైన వాద్య పరికరాలు డప్పు, గుమ్మల, డోలు, పెప్రీ, ఖాళీ భోమ్. వాద్య పరికరాలకు కోళ్ళకు బలియిచ్చాక గానీ దండోరా నృత్యం మొదలు పెట్టారు.

గుసాడి నృత్యం : ఈ నృత్య కారులు శరీరమంతా బూడిద లేక సున్నం పూసుకుంటారు. చిన్న గుడ్డను మొలకు అడ్డంగా చుట్టుకుంటారు. శరీరంపైన అక్కడక్కడ నలుపు, ఎరుపు చుక్కలు అలంకరిస్తారు. తలకేమో 'మల్‌జాలినటోపీ' పెట్టుకుంటారు. ఈ టోపి పైన నెమలి ఈకలను అమర్చుతారు. టోపికి ముందు భాగంలో చిన్న కొమ్ములు ఉంటాయి. భుజం నుంచి ఛాతీ దాకా ఇత్తడి గంటలు కూర్చిన దళసరి దారం ధరిస్తారు. ఎడ్లకు కట్టే పెద్ద గంటలను వీరు ఛాతీ చుట్టూ ధరిస్తారు. వివిధ రకాల విత్తనాలతో తయారైన పాడవైన హారాలు, మెడచుట్టూ ధరిస్తారు. ముంజేతికి చిన్న చిన్న గంటలను కట్టుకుంటారు. చేతిలోని కర్రలను లయబద్ధంగా గాలిలోకి పూవుతూ, తాళానికి అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేస్తారు. ఈ గుసాడీ నృత్యకారులు చేతుల్లోని కర్రలకు మంత్ర శక్తులుంటాయని గోండులు నమ్ముతారు. ఈ కర్రతో రోగిని తాకితే రోగాలు నయమైపోతాయని, ఆరోగ్య వంతులవుతారని నమ్ముతారు.

BRAOU

వీరు దీపావళి పండగను ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ రోజు అందరు తీపి పదార్థాలు చేసుకుంటారు. ఒక గ్రామంలో ఉండే థెంసా/దండారీ నృత్యకారులు ఇంకో గ్రామానికి వెళ్ళి అక్కడి వారికి తమ నృత్యంతో వినోదం కలిగించి, వారితో పాటు తాగి, తింటూ జల్సా చేస్తారు. స్త్రీ దండారీ నృత్య కారులకు మొదటి స్థానంలో ఉండి నడిపించే మహిళను 'మొదటి పాలె' అంటారు. ఈమె సాధారణంగా అవివాహిత అయివుంటుంది. ప్రారంభ నృత్యాన్ని 'కొల్దాబోర్డి' అంటారు.

21.7 సారాంశం

భారతదేశంలోని గిరిజన తెగలలో ఆర్థిక, సామాజిక వ్యవస్థలు చాలా రకాలు ఉన్నాయి. నీలగిరి కొండలలోని తేడాలు పశుపోషణ ఆర్థిక వ్యవస్థకు, బహుభర్తృత్వ వ్యవస్థకు చక్కటి ఉదాహరణ. వీరి పశుపోషణ సామాజిక, రాజకీయ, మత వ్యవస్థలతో చాలా ముడిపడి ఉంటుంది. అస్సాం, మేఘాలయ రాష్ట్రాలలోని ఖాసీలు ఆహార ఉత్పాదక ఆర్థిక వ్యవస్థకు, మాతృస్వామిక కుటుంబ వ్యవస్థకు మంచి ఉదాహరణ. వీరిలో స్త్రీలకు ఆస్తిపై వారసత్వపు హక్కులుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని చెంచులు ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థకు చక్కటి ఉదాహరణ. యిప్పటికి ఆటవీ వనరుల మీద అధారపడి మెల్లగా స్థిర వ్యవసాయాన్ని నేర్చుకుంటున్నారు. ఒరిస్సా, బెంగాల్, జార్ఖండ్, అస్సాం రాష్ట్రాలలోని సంతాల్‌లు ఆహార ఉత్పాదక ఆర్థిక వ్యవస్థకు మంచి ఉదాహరణ. వీరు అధిక ఋణభారంతో భూమి అన్యాక్రాంత సమస్యలతో సమతమతమవుతూన్నారు. మధ్య భారతదేశంలోని గోండులు కూడా మారకపు వ్యవసాయ మరియు ఆహార ఉత్పదకల ఆర్థిక వ్యవస్థకు చక్కటి ఉదాహరణ. వీరిలో చాలామంది మారకపు వ్యవసాయం వదలిపెట్టి స్థిర వ్యవసాయానికి అలవాటు పడటం చాలా గొప్ప మార్పు అని చెప్పుకోవాలి.

21.8 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. తోడాలు పశుపోషణ ఆర్థిక వ్యవస్థకు చక్కటి ఉదాహరణ' చర్చించండి?
2. ఖాసీల మాతృస్వామిక వ్యవస్థను గూర్చి చర్చిచండి?
3. చెంచుల సామాజిక, ఆర్థిక, జీవనాన్ని గూర్చి వ్రాయండి?

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. గోండ్‌ల నృత్యం గూర్చి తెలపండి.
2. గోండ్‌ల మతం
3. చెంచుల మతం

21.9 చదవవలసిన పుస్తకాలు

1. Haimendorf, C.F. 1942 : The Chenchus; The Jungle Folk of Deccan, London, Macmillion & Co. London
2. _ 1948 : The Raj Gonds of Adilabad, London, Macmillion & Co

BRAOU

3.	Bhowmick, P.K	1995	:	The Chenchus, Calcutta, Punthi Pustak
4.	Chattopadhyay, K.P.	1949	:	Khasi Land Ownership and Scale, Easter Anthropologist, Vol. 2.
5.	Majumdar, D.N.	1956	:	The Santal :A Study in Culture Change, Govt. of India Press, Delhi.
6.	Grigson. W.G.	1938	:	The Maria Gonds of Bastar, London, Oxford University Press.
7.	Gangadharam, V.	2001	:	The Chenchus,
8.	Rivers, W.H.R	1906	:	The Todas, London, Macmillion & Co.
9.	Peter Prince	1953	:	The Problem of Toda Survival, Vanyajati, No.3.
10.	Mehta, B.H.	1968	:	Gonds and the Gondwana Land, Report submitted to the planning Commission, New Delhi.
11.	Mandelbaum, D	1941	:	Culture Change Among Nilgiri Tribes, American Anthropologist, Vol. 43.
12.	Pratap D.R.	1973	:	The Tribes of Andhra Pradesh; TCRTI, Hyderbad.
13.	Roy Burman B.K.	1971	:	A Preliminary Appraisal of Scheduled Tribes of India; Office of the Registrar General, New Delhi.
14.	Nandeen Hussain		:	Tribal India, Orient Longman, Hyder
15.	Vidyarthi L.P. & Rai B.K.	1985	:	The Tribal Cultures of India; Concept Publishing Company, New Delhi.
16.	Raghaviah, V.	1972	:	The Tribes of India; Bharatiya Adimjati Sevak Sangh, New Delhi.
17.	Government of India	1960	:	Adivasis
18.	Bose N.K.	1971	:	Tribal life of India, National Book Trust, New Delhi.
19.	Muniratnam Reddy. A(ed)	1991	:	Social Anthropology, A.P. Open University, Hyderabad.

BRAOU

ఖండం - VI : గిరిజన తెగలు - అభివృద్ధి

భాగం - 22 : గిరిజనుల పట్ల ప్రభుత్వ విధానాలు మరియు గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు

భాగం - 23 : గిరిజనులు - భారత రాజ్యాంగము - ఇతర చట్టాలు

భాగం - 24 : భారతదేశంలోని గిరిజనులు : ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి

భాగం - 25 : గిరిజన ఉద్యమాలు - రంప తిరుగుబాట్లు, నక్సల్‌బరీ మరియు శ్రీకాకుళం ఉద్యమాలు

BRAOU

BRAOU

భాగం- 22 : గిరిజనులపట్ల ప్రభుత్వ విధానాలు మరియు గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు

విషయక్రమం

22.0 లక్ష్యాలు

22.1 పరిచయం

22.2 గిరిజనుల పట్ల బ్రిటిష్ ప్రభుత్వ విధానం

22.3 జవహర్‌లాల్ నెహ్రూ గిరిజన పంచశీల

22.4 గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు

22.5 అటవీ విధానం

22.6 సారాంశం

22.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

22.8 చదవవలసిన పుస్తకాలు

22.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- స్వాతంత్ర్యానికి పూర్వం, స్వతంత్రం లభించిన తరువాత భారతదేశంలోని గిరిజనుల పట్ల ప్రభుత్వ విధానాల స్వరూప స్వభావాలను వివరించగలరు.
- గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రారంభించిన వివిధ అభివృద్ధి పథకాలను, వాటి కృషిలను గూర్చి తెలుపగలరు.

BRAOU

22.1 పరిచయం

గిరిజనాభివృద్ధి ఉన్న అంశాన్ని పరిశీలిస్తే, మొదట గిరిజనులు అన్న పదానికి బదులు అనుసూచిత జాతులు అన్నపదం వాడవలసిన ఆవశ్యకత కన్పిస్తుంది. గిరిజన (Tribe) అన్న పదానికి సరైన నిర్వచనం లేదు. రాజ్యాంగం ప్రకారం గుర్తించబడిన సముదాయాలను గిరిజనులుగా పిలుస్తున్నారు. అభివృద్ధి అన్న పదానికి కూడా నిర్వచనం విషయంలో ఏకాభిప్రాయం లేదు. దారిద్ర్యాన్ని తగ్గించడం, ఆర్థిక అసమానతలను తగ్గించడం, అవకాశాలను అందుబాటులో ఉంచడం వంటివి అభివృద్ధి యొక్క లక్ష్యాలు. అభివృద్ధి సూచికాలను (Development indicators) పరిగణనలోనికి తీసుకుంటే, గిరిజనులకు, గిరిజనేతరులకు గణనీయమైన అంతరాలు కన్పిస్తాయి. అక్షరాస్యత, తలసరి ఆదాయం, శిశుమరణాలు, జీవన స్థాయి, జీవిత కాలపరిమితి సంభావన (Life Expectancy) మొదలగు సూచకాలలో గిరిజనుల వెనుకుబాటుతనాన్ని స్పష్టంగా చూడవచ్చు. తరతరాలుగా బయటి ప్రపంచానికి దూరంగా అడవులు, కొండలలో నివసిస్తున్న గిరిజనులు, గిరిజనేతరులతో పోల్చి చూస్తే చాలా విషయాలలో వెనుకబడి ఉన్నారు. అడవుల వియోగంపై రూపొందించబడిన చట్టాలు వారి జీవనోపాధికి దెబ్బతీస్తే, గిరిజనేతరుల పీడన (Exploitation) గిరిజన భూముల అన్యాక్రాంతత వారిని కృంగదీసాయి. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే గిరిజనుల సమస్యలను గుర్తించి సమాధానాలకై అన్వేషించడం జరిగింది. విధాన పరమైన అంశాలు చర్చించబడ్డాయి. స్వాతంత్ర్యానంతరం వివిధ పంచవర్ష ప్రణాళికలలో గిరిజనాభాభివృద్ధికై ఏర్పాటు చేయబడిన ప్రత్యేక సంస్థల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగింది.

22.2 గిరిజనుల పట్ల బ్రిటిష్ ప్రభుత్వ విధానం

భారతదేశానికి వర్తకానికై వచ్చిన బ్రిటిష్ వారు తమ రాజ్యాన్ని స్థాపించి, విస్తరించే ప్రయత్నంలో భాగంగా గిరిజనులతో దురుసుగా వ్యవహరించవలసి వచ్చింది. రాజ్యాధికారాన్ని నెలకొల్పుకునే ప్రయత్నంలో బ్రిటిష్ వారు మొట్టమొదట బెంగాల్‌లో రాజమహల్ కొండలలోని 'పహరియ' జాతి గిరిజనులను ఎదుర్కొనవలసి వచ్చింది. వీరు స్థానిక జమీందారులకు వ్యతిరేకంగా ఉద్యమించినపుడు జమీందారులకు మద్దతుగా బ్రిటిష్ సిపాయిలు వారితో యుద్ధం చేయవలసి వచ్చింది. యుద్ధంలో మొదట పహరియనులను అణచివేసి తరువాత వారి నాయకులకు పింఛనులు, లంచాలు యిచ్చి బుజ్జగించారు. ఈ అనుభవంతో 1782వ సంవత్సరంలో ఈ ప్రాంతానికి పరిపాలకుడుగా ఉన్న అగస్టస్‌క్లోవ్‌లాండ్ ఈ గిరిజనులు నివసించే ప్రదేశాన్ని సాధారణ పరిపాలన నుంచి వేరు చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో గిరిజనులు బ్రిటిష్ ఆధిపత్యాన్ని అంగీకరించి తమ స్వంత పరిపాలన నడుపుకోవడానికి అవకాశం యివ్వబడింది. గిరిజన ప్రాంతాలకు సాధారణ కోర్టుల అధికార పరిధి నుంచి మినహాయింపులు ఇచ్చారు. ఈ విధంగా గిరజనులను వేరుగా చూసే విధానానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

తరువాత సంవత్సరాలలో వివిధ గిరిజన జాతులు బయట నుంచి వచ్చిన గిరిజనేతరుల పీడనకు వ్యతిరేకంగా ఉద్యమించడం జరిగినపుడు ఉదాహరణను 1830వ సంవత్సరంలో కోల్‌జాతి గిరిజనులు, 1846 నుంచి 1870వ సంవత్సరం వరకు కోల్, సంతాల్ జాతుల వారు జరిపిన తిరుగుబాట్లు కారణాలుగా చూపిస్తూ ఈ గిరిజన ప్రాంతాలను ప్రావిన్షియల్ ప్రభుత్వాల అధికారాలను తొలగించడం జరిగింది. 1833 వ సంవత్సరంలో రెగ్యులేషన్ 13 కింద ఛోటానాగపూర్ గిరిజన ప్రాంతాలు నాన్‌రెగ్యులేషన్ ప్రదేశాలుగా ప్రకటించబడ్డాయి. బయటివారి నుంచి గిరిజనులను రక్షించడం ఈ చర్య ముఖ్యోద్దేశం అని చెప్పబడింది. నాన్‌రెగ్యులేషన్ ఏరియాలలో ఎగ్జిక్యూటివ్ అధికారులకు, సివిల్, పీనల్ అధికారాలు యివ్వబడ్డాయి. గిరిజనుల పట్ల బ్రిటిష్‌వారి విధానంలో మరొక చెప్పుకోతగ్గ అంశం 1871వ సంవత్సరపు క్రిమినల్ ట్రైబ్స్ ఏక్ట్ (Criminal Tribes Act) . ఈ చట్టాన్ని అనుసరించి అనేక జాతులను నేర ప్రవృత్తి గల జాతులుగా ప్రకటించి వారిపై అనేక అంక్షలను విధించడం జరిగింది. దీనివల్ల ఈ జాతులు తీవ్రమైన వివక్షతను గురయ్యాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో ఎరుకలవారు, రాజస్థాన్‌లో 'మినా' జాతివారు ఈ విధమైన వివక్షతకు గురయ్యారు.

గిరిజనులను వేరుగా చూసి ప్రత్యేకంగా పరిపాలించే విధానంలో భాగంగా 1874వ సంవత్సరంలో షెడ్యూల్డ్ డిస్ట్రిక్ట్ ఆక్ట్ (Scheduled district act) అమలులోకి వచ్చింది. ఈ చట్టాన్ని అనుసరించి అనేక గిరిజన ప్రాంతాలను సాధారణ పరిపాలన నుంచి తప్పించడం జరిగింది. జిల్లా కలెక్టరు లాంటి అధికారులకు ప్రభుత్వం చేసిన చట్టాలను ఈ ప్రదేశాలలో వారి వివక్షత ప్రకారం పూర్తిగా కాని పాక్షికంగా కాని అమలు పరచడమా లేక అమలు పరచకుండా ఉండడమా అనే నిర్ణయం తీసుకోవడానికి అధికారం యివ్వబడింది. ప్రభుత్వానికి ఏజెంట్‌గా వ్యవహరించి కలెక్టర్లు పరిపాలించిన ఈ ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలుగా పేరుపడ్డాయి. ఈ Scheduled district act ను అనుసరించి గిరిజనుల రక్షణకు మద్రాస్ ఏజెన్సీ లాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ ఆక్టు 1917 వంటి చట్టాలు కూడా చేయబడ్డాయి. 1919వ సంవత్సరంలో ప్రత్యేకంగా పాలించబడుతున్న గిరిజన ప్రాంతాలను వేరు చేయబడ్డ ప్రాంతాలుగా, వేరు చేయడానికి మార్చబడ్డ ప్రాంతాలుగా (Excluded areas, Area of Modified Exclusion) విభజించారు. ఈ ప్రాంతాలను గుర్తించి ప్రకటించడానికి గవర్నర్ జనరల్‌కు అధికారం యివ్వబడింది.

1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్ట్ కింద పైన చెప్పబడ్డ ప్రాంతాలను వేరు చేయబడ్డ ప్రాంతాలు; పాక్షికంగా వేరు చేయబడ్డ ప్రాంతాలు (Excluded Areas, Partially Excluded Areas) అని పేరు మార్చడం జరిగింది. నార్త్ ఈస్టర్న్ ఫ్రాంటేయర్ ఏరియా, లక్కదీవులు, మినకాయ్ దీవులు, హిమాచల్ ప్రదేశ్‌లోని లహూల్, స్పితి ప్రాంతాలను వేరుచేయబడ్డ ప్రాంతాలుగా వ్యవహరించారు. కలకత్తా, బొంబాయి, మద్రాసు ప్రెసిడెన్సిలలోను, సెంట్రల్ ప్రావిన్స్‌లలోను గల కొండప్రాంతాలు పాక్షికంగా వేరుచేయబడ్డ ప్రాంతాలుగా వేరుచేయబడ్డాయి. ఈ ప్రాంతాలలో ఫెడరల్, ప్రావిన్షియల్ చట్టాలు అధికారుల అంగీకారాన్ని అనుసరించి మాత్రమే వర్తించబడ్డాయి. గవర్నర్ జనరల్ అనుమతితో చట్టాలు చేయడానికి గవర్నర్‌లకు అధికారాలు ఇవ్వబడ్డాయి. వేరుచేయబడ్డ ప్రాంతాలలో నిర్ణయాలు తీసుకోవడానికి గవర్నర్ కు పూర్తి అధికారం ఇవ్వబడింది. అయితే పాక్షికంగా వేరుచేయబడ్డ

B.R.A.O.U

ప్రాంతాలలో గవర్నర్ మంత్రుల సలహాలు తీసుకోవలసి వుంది. ఎలక్షన్లు జరిగి ప్రజా ప్రతినిధులు ప్రావిన్షియల్ అసెంబ్లీలలో పాల్గొనడం వచ్చిన తరువాత బీహార్, బొంబాయి, ఒరిస్సా, మద్రాసు ప్రాంతాలలో గిరిజనుల స్థితిగతులను పరిశీలించడానికి ట్రైబ్స్ ఎంక్వయిరీ కమీషన్లు 1937వ సంవత్సరంలో నియమించబడ్డాయి. ఉదాహరణకు మద్రాసు ప్రెసిడెన్సీలో ఉన్న గిరిజన ప్రాంతాలకై అయ్యప్పన్ ఆధ్వర్యంలో కమిటీ అధ్యయన నివేదిక (1948) సమర్పించి అనేక సూచనలు చేసింది. (Aiyappan A. 1948), ఈ కమిటీ యిచ్చిన సలహాల ఆధారంగా గిరిజనులు తీసుకున్న రుణాల మాఫీ, భూమార్పిడి చట్టాలు వంటి రక్షణ చర్యలు చేపట్టబడ్డాయి. అయితే 1939వ సంవత్సరంలో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం అయిన తరువాత ప్రజాప్రతినిధులంతా రాజీనామా చేయడంతో ఈ చర్యలు అంతగా ముందుకు సాగలేదు.

ముందు చెప్పిన విధంగా పరిణామం చెందిన బ్రిటిష్ వారి విధానాన్ని పరిశీలిస్తే గిరిజనుల విషయంలో ఎక్కువ జోక్యం లేకుండా వారి దారినవారు నడుస్తున్నట్లు వదిలేసినట్లు కనబడుతుంది. గిరిజనుల నుంచి ఏ ఉద్యమాలు, సమస్యలు రానంతవరకు ప్రభుత్వం వారిని అంతగా పట్టించుకోలేదు. జమీందారులు, ముఠాదారులు వంటి స్థానిక నాయకుల దయాదాక్షిణ్యాలకు గిరిజనులను వదిలివేయడం జరిగింది. వర్తకులు, వడ్డీ వ్యాపారస్తులు గిరిజనులను యధేచ్ఛంగా దోచుకోగలిగారు. గిరిజనులను నాగరీకులుగా చేయడానికి క్రిస్టియన్ మిషనరీస్‌కు స్వేచ్ఛ యివ్వబడుతుంది. బ్రిటిష్ ప్రభుత్వానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ఒక నిర్దిష్ట విధానం లేదు. శాంతి భద్రతలు రక్షించడం, వీలైనంత ఆదాయాన్ని సమకూర్చుకోవడం వారి లక్ష్యాలుగా ఉండేవి. గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక పరిపాలన వ్యవస్థను ఏర్పరచి వేరు పరచడం ద్వారా వారిని మిగిలిన ప్రాంతాలలో ప్రవర్ధనమవుతున్న స్వాతంత్ర్య పోరాటాలకు, జాతీయ ఉద్యమాలను దూరంగా ఉంచడం జరిగింది.

గిరిజనులను గూర్చి యితర దృక్పథాలు

గిరిజనుటలపట్ల అనుసరించవలసిన విధానంపై చర్చి స్వాతంత్ర్యానికి పూర్వమే ప్రారంభం అయింది. ఈ విషయంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఘోరె (Ghurye) మొదలైన సామాజిక శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా గిరిజన సమస్యలు అనేవి లేవని అభిప్రాయపడ్డారు. గిరిజన సమస్యలు కూడా అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలు లాంటివే అనీ, గిరిజన ప్రాంతాల కోసం ప్రత్యేకమైన చట్టాలు, పథకాలు అవసరం లేదనీ వీరి వాదన, గిరిజనులు వెనుకబడ్డ హిందువులని, వారు అనేక తరాలుగా గిరిజనేతరులతో కలుస్తూనే ఉన్నారని కొంతకాలానికి గిరిజనులంతా గిరిజనేతరులతో ఐక్యం అయిపోతారని వీరు చెప్పారు.

పృథక్కరణ (Isolation) పేరు కెక్కిన ప్రఖ్యాత మానవ శాస్త్రవేత్త ఎల్విన్ గిరిజన సంస్కృతులన్ని ప్రత్యేకమైనవని, గిరిజనేతరులతో పోల్చితే వారి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక లక్షణాలు భిన్నమైనవని అభిప్రాయపడ్డాడు. ఈ విధంగా వెనుకబడ్డ గిరిజనులను అధిక ప్రాబల్యం కలిగిన గిరిజనేతరుల సంపర్కం నుంచి రక్షించాలని ఎల్విన్ వాదించారు. ఇతను తన గిరిజన అధ్యయనాల ద్వారా గిరిజనేతరులతో సంపర్కంవల్ల గిరిజనులు ఎదుర్కొను తీవ్రమైన సమస్యలను విశ్లేషించి వర్ణించాడు.

ఎల్విన్ 1939 లో ప్రచురించబడ్డ 'ఖైగా' అనే పుస్తకంలో గిరిజనులకోసం ప్రత్యేకమైన జాతీయ పార్కులను నెలకొల్పాలని సూచించారు. ఈ ప్రాంతాలలో గిరిజనుల జీవన విధానంలో బయటివారి ప్రమేయం ఉండరాదని, వారికి వనరులపై పూర్తి అధికారం ఉండాలని ఎల్విన్ భావించారు. కాని ఈ అభిప్రాయాన్ని ఆయన తదుపరి మార్చుకున్నారు. 1959 వ సంవత్సరంలో వెలువడిన ఫిలాసఫీ ఆఫ్ నేఫా (Philosophy of NEFA) అన్న గ్రంథం ఎల్విన్ అభిప్రాయంలో వచ్చిన మార్పును సూచిస్తుంది. గిరిజనులను, గిరిజనేతరుల నుంచి వేరు పరచాలన్న (isolate) పాత వాదనకు బదులు గిరిజనులకు, గిరజనేతరులకు నియమబద్ధ నియంత్రణ సంబంధాలు (regulated contact) ఉండాలని ఎల్విన్ తరువాత సూచించారు. ఈశాన్య భారతదేశంలోని గిరిజన ప్రాంతాలకు ఏర్పడ్డ ప్రత్యేకమైన పరిపాలనా వ్యవస్థ వెనుక ఎల్విన్ సలహాలు ఉన్నాయి.

సమాజ సేవా దృక్పథం

మహాత్మగాంధి శిష్యులైన థక్కర్ బాపా (Thakkar Bapa) వంటి వారు గిరిజన ప్రాంతాలలో సంక్షేమ చర్యలు

BRAOU

చేపట్టారు. గిరిజనుల అనేక దురాచారాలు, తాగుడువంటి దురలవాట్లు, మూఢనమ్మకాలు మొదలైన వాటిని పోగొట్టి వారిని సంస్కరించి, విద్యావంతులను చేయడానికి వీరు కృషిచేశారు. వారి ఆశయాలను నెరవేర్చడానికి భారతీయ 'ఆదిమజాతి సేవక్ సంఘ్' సంస్థను స్థాపించారు. అంధ్రప్రదేశ్‌లో వెన్నెలకంటి రాఘవయ్య ఆధ్వర్యంలో స్థాపించబడ్డ 'ఆంధ్రప్రదేశ్ ఆదిమజాతి సేవక్ సంఘ్' ముందు చెప్పబడ్డ సంస్థకు అనుబంధ సంస్థయే. వీరుపై దృక్పథంతో గిరిజన అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారు.

మానవ శాస్త్రజ్ఞుల దృక్పథం

గిరిజనాభివృద్ధి విషయంలో మానవ శాస్త్రజ్ఞుల దృక్పథం ఈ కింది విధంగా చెప్పవచ్చు. ప్రథమంగా గిరిజన సముదాయాల సంస్కృతిని, వ్యవస్థను, విలువలను అర్థం చేసుకోవాలి. సాంస్కృతికపరంగాను, ఆర్థికంగాను, సాంకేతికంగాను వివిధ స్థాయిలలో ఉన్న గిరిజన సముదాయాల సమస్యలను గుర్తించాలి. గిరిజన జీవన విధానంలో ఏకీకృత శక్తులను (integrative forces) అనుకూలమయిన అంశాల (Positive element) ను గుర్తించాలి. అభివృద్ధి పరమైన మార్పులు తీసుకురావడానికి గిరిజన సముదాయాలు ఎక్కువ వ్యతిరేకత , తక్కువ వ్యతిరేకత కనబరిచే అంశాలను గుర్తించాలి (Areas of minimum and maximum resistance). వారి సంస్కృతిని, సమాజత్వాన్ని, సమాజ స్థితిగతులను గుర్తించి వారికి అనుకూలమైన దిశలో ముందంజవేసే విధంగా చూడాలి. గిరిజన సంస్కృతి, సమస్యల నేపధ్యంలో పైన చెప్పబడిన అంశాలను గురించి పరిపాలకులను విధానపరంగా సంసిద్ధం చేయాలి. గిరిజనుల ప్రత్యేక అవసరాలను గురించి, ప్రాంతీయ, జాతీయ అవసరాలతో సమన్వయపరచి గిరిజనుల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలి. గిరిజన ప్రాంతాలలో వస్తున్న మార్పులను, ధోరణులను జాగ్రత్తగా పర్యవేక్షించాలి.

గిరిజన సముదాయాలపై విధానాలు రూపొందించడానికి మానవ శాస్త్రజ్ఞులు కొన్ని నిర్దిష్టమైన సూచనలు చేశారు. గిరిజనేతరులతో సంసర్గం గల గిరిజన ప్రాంతాలలో తలెత్తిన సమస్యల నేపధ్యంలో మానవశాస్త్రజ్ఞులు గిరిజనులకోసం అనేక రక్షణలు, ప్రత్యేక చర్యలు సూచించారు. అనేక విధాలుగా వెనుకబడ్డ, స్తబ్ధంగా ఉన్న గిరిజనులలో శీఘ్ర గతిని పెద్దమార్పులు వస్తే సమస్యలు తలెత్తవచ్చని వారు అభిప్రాయపడ్డారు. గిరిజనుల విలీన సంసిద్ధత (Assimilative capacity) కి అనుగుణంగా మార్పులు ప్రవేశపెట్టాలని మానవ శాస్త్రజ్ఞులు సూచించారు.

భారత ప్రభుత్వ విధానం

గిరిజనులను పూర్తిగా మిగిలిన సమాజంలో విలీనం (assimilation) చేస్తే వారి సంస్కృతి గుర్తింపు నశిస్తాయి. వారిని వేరుపరచి (isolation) వదిలి వేస్తే వారు అభివృద్ధి చెందకుండా ఉండిపోతారు. ఈ రెండు కూడా ప్రజాస్వామ్య వ్యవస్థలో సమ్మతం కాపు.

భారత ప్రథమ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అభిప్రాయంలో గిరిజనుల మతం, భాష, జీవనశైలి మొదలైనవి బలవంతంగా మార్చే ప్రయత్నం చేయకూడదు. వారికి ఆరోగ్య, విద్య సదుపాయాలు సమకూర్చి ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేలా చెయ్యాలి. వారి ప్రత్యేకత గిరిజన ఉనికి (Existence) నిలుపుకునే విషయం వారికే వదిలివేయాలి.

22.3 జవహర్‌లాల్ నెహ్రూ గిరిజన పంచశీల

భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి ప్రకటించిన గిరిజన పంచశీల ప్రభుత్వ విధానానికి అద్దం పడుతుందని చెప్పవచ్చు. ఈ పంచశీలలోని అంశాలు.

1. ప్రజలు వారి స్వశక్తి ఆధారంగా అభివృద్ధి చెందాలి కాని వారిపై బలవంతంగా ఏమీ రుద్దకూడదు. వారి కళారూపాలను, సంస్కృతిని ప్రోత్సాహించాలి.
2. భూమిపైన, అడవులపైన గిరిజనులకు గల హక్కులను గౌరవించాలి.
3. ఎక్కువ మంది బయటివారిని గిరిజన ప్రాంతాలలోకి పంపకుండా చూడాలి. అభివృద్ధి పథకాల నిర్వహణకు,

B R A O U

పరిపాలనకు కొంతమంది నిపుణులైన బయటివారు అవసరమయితే వీలైనంతవరకు గిరిజనులకే తర్ఫీదు యిచ్చి వారి పరిపాలనకు, అభివృద్ధికి సంబంధించిన పనులను నెరవేర్చేలా చూడాలి.

4. అనేక పథకాలతో గిరిజన ప్రాంతాలను (Over administer) చేయకూడదు. వారి సామాజిక, సాంస్కృతిక వ్యవస్థలను వ్యతిరేకంగా అనుగుణంగా మనం పనిచెయ్యాలి.

5. ఫలితాలను, ఖర్చు పెట్టిన ధనం ఆధారంగా కాకుండా; వచ్చినటువంటి మానవ శీల శ్రిష్టత (Quality of Human character) ఆధారంగా గణించాలి.

గిరిజనులపై భారత ప్రభుత్వం విధానం ఏమిటంటే గిరజనులను వివిధ రంగాల్లో అభివృద్ధి పరచి వారిని జాతీయ జీవన స్రవంతిలో భాగస్వాములను చేయాలి. అయితే ఈ ప్రక్రియలో వారి ప్రత్యేకమైన సంస్కృతి, ఉనికి, గుర్తింపు నష్టపోరాదు.

22.4 గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు

గిరిజనులకు రక్షణ కలుగచేస్తే వారి అభివృద్ధికి తోడ్పడి వారిని జాతీయ జనజీవన స్రవంతిలో భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో భారత ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టింది. ఈ లక్ష్యసాధనకు కొన్ని సంస్థలు, విధానాలు ఏర్పడ్డాయి. కాలక్రమేణా అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో అనుభవాలనుబట్టి నిపుణులు యిచ్చిన సలహాలను బట్టి సంస్థలలోను, విధానాలలోను కొన్ని మార్పులు జరిగాయి.

గ్రామీణాభివృద్ధి పరిపాలనలో జరిగిన వివిధ ప్రయోగాత్మక పథకాల నుంచి వచ్చిన అనుభవాల ప్రభావం ఇందులో కొంత వుంది. శ్రీనికేతన్, మార్తండం, గురగాన్, నవిగ్రామ్ విస్తరణా పథకాలు, మద్రాసు రాష్ట్రంలో అమలు చేయబడ్డ ఫిర్కా అభివృద్ధి పథకం (1946), ఉత్తర ప్రదేశ్ లోని ఎటావా కమ్యూనిటీ ప్రాజెక్ట్ (1948) మొదలైనటువంటి ఆధారంగా తరువాత వచ్చిన జాతీయ విస్తరణ సేవా పథకాలు, సామూహిక అభివృద్ధి మండలాల (National Extension service projects, community Development Blocks) రూపురేఖలు నిర్మితమయ్యాయి. వివిధ శాఖలకు చెందిన నిపుణులు, విస్తరణాధికారులు సమధ్యయం చేయడానికి సమన్వయాధికారి (co-ordinator) అధికారి కింద పనిచేయడం అప్పటినుండి వచ్చింది. గ్రామ స్థాయిలో ఒక మల్టీ పర్పస్ ఏజెంట్ గ్రామీణులతో సన్నిహిత సంబంధాలు కలిగి వివిధ శాఖల కార్యక్రమాలకు బాధ్యత వహించారు. పైన పేర్కొన్న అధికార నిర్మితి 1952వ సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధి సాధించడానికి సాముదాయక అభివృద్ధి ప్రాజెక్టులు (community development programme) ప్రారంభించడం జరిగింది. ప్రణాళికా సంఘం ఆధ్వర్యంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన సామూహిక అభివృద్ధి ప్రాజెక్టులు 1953వ సంవత్సరంలో కొద్ది మార్పుతో జాతీయాభివృద్ధి విస్తరణ సేవా మండలాలుగా దేశమంతటా విస్తరించబడ్డాయి.

బహుళార్ధ సాధక బ్లాకులు (Multipurpose project Blocks (M.P.P. Blocks)

1956లో గిరిజన ప్రాంతాలలో (M.P.P. Blocks) ప్రారంభించారు. వీటినే ప్రత్యేక బహుప్రయోజన గిరిజన సమితులు (Special multipurpose Tribal Blocks) అని కూడా వ్యవహరించారు. గిరిజనుల ఆర్థిక వ్యవస్థాపనను అభివృద్ధి పథకంలోకి నడిపించి, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడం ఈ ప్రాజెక్టుల లక్ష్యం. ఈ బ్లాకులకు జాతీయ సేవా విస్తరణ ప్రాజెక్టుల పాలన నిర్మితిని అనుసరించారు. ఒక బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు (B.D.O), వివిధ శాఖలకు చెందిన విస్తరణాధికారులు (Extension officers), గ్రామీణ స్థాయిలో (Multipurpose village level workers) ఈ సంస్థల నిర్వహణకు భాధ్యులుగా చేయబడ్డారు. సామూహిక అభివృద్ధి ప్రాజెక్ట్ Blocks కు M.P.P. బ్లాక్స్‌ను మధ్య కొన్ని తేడాలున్నాయి. గిరిజన ప్రాంతాలలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా కొన్ని ప్రత్యేక లక్షణాలు M.P.P. Blocks లో ప్రవేశించాయి.

1. తక్కువ విస్తీర్ణంలో అభివృద్ధి పథకాలను కేంద్రీకరించడం కోసం ఈ బ్లాకుల పరిధిని తగ్గించారు.

BRAOU

2. గిరిజనుల ఆర్థిక స్థితి దృష్ట్యావారు పథకాల కోసం ధనం వెచ్చించనవసరం లేకుండా నూరుశాతం రాయితీ సదుపాయం కల్పించారు. కేవలం శ్రమదానం మాత్రమే చేయవలసి ఉంటుంది.

3. గిరిజనులకు ఎక్కువ ధనం వెచ్చించి, లబ్ధికలగచేయడం.

4. ప్రత్యేకంగా శిక్షణ యివ్వబడ్డ అధికారులను బ్లాకుల నిర్వహణకు నియోగించడం.

1960 ప్రాంతంలో సమర్పించిన రెండు నివేదికల ఆధారంగా బ్లాకులలో మార్పులు జరిగాయి. వెరియర్ ఎల్విన్ (Verrier Elvin) నాయకత్వం వహించిన ప్రత్యేక బహుళార్థక బ్లాక్‌ల కమిటీ (Committee on special multi-purpose blocks) ఈ బ్లాకుల పనితీరుపై తన ప్రత్యేక, బహుళార్థక బ్లాక్ నివేదికను 1960లో అందచేసింది.

వివిధ శాఖలకు కేటాయించిన నిధుల శాతం ఖచ్చితంగా పాటించనవసరం లేదని, నిధుల పరిమాణాన్ని వినియోగపరచవలసిన కాలపరిమితితో సమన్వయపరచాలని (తక్కువ సమయంలో ఎక్కువ ఖర్చు చేయకుండా ఉండడానికి), బ్లాకు (Block) పనితీరును పర్యవేక్షించడానికి ప్రజా ప్రతినిధులతో కూడిన పంచాయితీలను ఏర్పాటు చేయాలని ఎల్విన్ కమిటీ తన నివేదికలో సిఫారసు చేసింది. యు.ఎన్. ధేబర్ నాయకత్వం వహించిన అనుసూచిత ప్రాంతాల మరియు అనుసూచిత జాతుల సంఘ నివేదిక (Scheduled areas and scheduled tribal commission report) (1960-61) కూడా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అనేక సిఫారసులను చేసింది. వ్యవసాయం, అడవులు, పశు సంవర్ధన, కుటీర, చిన్న పరిశ్రమలను సమన్వయం చేస్తూ సమగ్రమయిన అభివృద్ధికి కృషి చేయాలని ధేబర్ కమిటీ సూచించింది. ధేబర్ నివేదిక ప్రకారం గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు గిరిజనులను ఇతరులపై ఆధారపడే వారుగా ఉండకుండా చూడాలి. ఉదారత్వం, రాయితీలు, వృధా అనేవి కాకుండా పని, రుణం, మార్కెట్ (Work, credit and Market but not charity, subsidy and waste) అన్న మూల సూత్రాల ననుసరించి అభివృద్ధి జరగాలని కమిటీ సూచించింది. పై కమిటీల సూచనలను అనుసరించి మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ముందున్న ఈ బ్లాకులు గిరిజనాభివృద్ధి బ్లాకులుగా మార్పు చేశారు. నూతనంగా ప్రారంభించబడిన గిరిజనాభివృద్ధి బ్లాకులు కూడా ఇదివరకటి బ్లాకుల పరిపాలనా నిర్మితిని అనుసరించాయి. వ్యవసాయం, వ్యవసాయేతర రంగాలపై శ్రద్ధ వహించి ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా ఈ బ్లాకులను స్థాపించడం జరిగింది.

బల్వంతరాయ్ మెహతా (1956) నివేదిక ఆధారంగా స్థాపించబడ్డ పంచాయితీ సమితుల పర్యవేక్షణలో పనిచేయడంతో గిరిజనాభివృద్ధి బ్లాకుల పనితీరు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలోకి వచ్చింది. 1962వ సంవత్సరం నుంచి పనిచేసిన గిరిజనాభివృద్ధి బ్లాకుల ద్వారా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ఈ బ్లాకుల పనితీరును అనేకమంది నిపుణులు సమీక్షించి మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సలహాలు, సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన సంస్కృతి, పరిశోధన, శిక్షణాసంస్థ 1968వ సంవత్సరంలో ఒక నివేదిక సమర్పించింది. ప్రణాళికా సంఘం నియమించిన సిలూ ఆవ్ (Shilu Ao) సంఘం నివేదిక, గిరిజన అభివృద్ధి పథకాల అధ్యయన సంఘం నివేదిక (Report of the study team on Tribal Development Programme) గిరిజనాభివృద్ధి బ్లాకుల పనితీరులో అనేక లోటుపాట్లను ఎత్తిచూపింది. అవి:

1. గిరిజనేతర ప్రాంతాలలో అమలులో ఉన్న వివిధ పథకాలనే తగిన మార్పులు చేయకుండ గిరిజన ప్రాంతాలలో అమలు చేయడం.

2. ఉపాది అవకాశాలు కల్పించడంలో శ్రద్ధ వహించకపోవడం.

3. భూముల తగాదాలను ముందుగా సర్దుబాటు చేయకపోవడం.

4. 60 నుంచి 70 శాతం నిధులను నిర్మాణాల మీద (Brick and mortar schemes) ఖర్చుచేయడం.

5. ప్రజలలో తగిన అవగాహన కలుగజేయకుండా సహకార సంస్థలను ప్రారంభించడం.

6. పథకాల వల్ల లాభాలు అభివృద్ధి చెందిన గిరిజనులకు మాత్రమే చేకూరడం.

BRAOU

3

7. వివిధ శాఖలు నిర్వహిస్తున్న కార్యక్రమాల మధ్య సమన్వయం, సమగ్రత లేకపోవడం.

8. బ్లాకులు చిన్నవి అవడం వల్ల దీర్ఘకాలిక పథకాలను ప్రారంభించడానికి తగిన స్థామత లేకపోవడం

గిరిజన ఉప ప్రణాళిక (Tribal sub plan)

మూడు, నాలుగు పంచవర్ష ప్రణాళికలలో పనిచేసిన ఈ బ్లాకుల పథకాల పనితీరు పర్యవసానంగా వివిధ ప్రాంతాల మధ్య, సమూహాల మధ్య అసమానతలు పెరగడం జరిగింది. స్థానిక పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా పథకాలు రూపొందించబడలేదు. వివిధ ప్రభుత్వ శాఖలు గిరిజన ప్రాంతాలలో తగినన్ని నిధులు ఖర్చు చేయకుండా గిరిజన సంక్షేమ శాఖదే ఈ ప్రాంతాల పూర్తి బాధ్యత అన్నట్లుగా వదలివేయడం జరిగింది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని భారత ప్రభుత్వం ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలం నుంచి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఒక నూతన ఎత్తుగడ (New Strategy) ని అనుసరించింది. దీని లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి.

ప్రభుత్వంలో ప్రతి విభాగం తమకు రాష్ట్ర ప్రణాళికలలో చెందిన నిధులలో ఒక నిర్ణీతభాగం గిరిజన ఉపప్రణాళికకు కేటాయించాలి. ప్రణాళికలు స్థానిక అవసరాలను అనుసరించి రూపొందించాలి. సామాజిక ఆర్థిక పరిస్థితులను, వనరులను దృష్టిలో పెట్టుకుని ప్రాంతం అంతా సమతుల్యంగా అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలందరు సమానంగా ప్రగతి సాధించాలి. అందుకు ఆర్థిక వ్యవస్థాపనలో వివిధ స్థాయిలలో ఉన్న గిరిజన సమూహాలకు వివిధ రకాల పథకాలు తయారు చేయాలి. పై అంశాలను దృష్టిలో పెట్టుకుని గిరజన ప్రాంతాలకు ఉప ప్రణాళికలను (sub plans) రూపొందించడం దీని ఉద్దేశ్యం.

ఈ ఉప ప్రణాళికలను అమలు చేయడానికి సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలు (integrated Tribal Development Agencies) ఏర్పాటు చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రతి ఒక జిల్లాలోని గిరిజనాభివృద్ధి బ్లాకులన్నింటిని కలిపి జిల్లాకు ఒకటి చొప్పున సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయబడింది. సమగ్ర గిరజనాభివృద్ధి సంస్థలు, తమ పరిధిలోని ప్రాంతానికి ఉప ప్రణాళికను అమలు చేస్తాయి. ఈ ఉప ప్రణాళికను అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లోని వివిధ శాఖల కేటాయింపులు, బ్యాంకుల వంటి సంస్థల రుణాల కోసం కేటాయించిన నిధులు కలిపి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా ఖర్చు చేయబడతాయి. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు ఒక పరిపాలనా మండలి (Governing Body) అధ్వర్యంలో పనిచేస్తాయి. ఈ మండలిలో శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు వంటి ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయిలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టరు ఈ మండలికి అధ్యక్షులుగా ఉంటారు. సమగ్ర గిరజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసరు వివిధ శాఖల అధికారులకు సమన్వయ కర్తగా వ్యవహరించి వివిధ శాఖల పథకాలను ఏకీకృతం చేయవలసి వుంది.

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలలో ఆర్థిక ఏకీకరణ, సంస్థపరమైన ఏకీకరణ, పథకాలను సంబంధించిన ఏకీకరణ (Financial integration, organisational integration, programme integration) ల ద్వారా ఒక ప్రాంతం సమతుల్యమైన అభివృద్ధికి గిరిజనాభివృద్ధి సంస్థలు సాధించవలసి ఉంది. జనాభాలో 50 శాతం కన్న ఎక్కువగా గిరిజనులున్న ప్రాంతాలకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. గిరిజనులను దోపిడీ నుంచి రక్షించడం, గిరిజనులలో ఆర్థికాభివృద్ధి సాధించడం, ఉపాధి అవకాశాలు పెంచడం, ప్రత్యేక సమస్యలున్న గిరిజన సముదాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల లక్ష్యాలలో కొన్ని.

పరివర్తిత ప్రాంత అభివృద్ధి - వైఖరి (Modified Area development Approach - M.A. D.A.)

గిరిజనాభివృద్ధి సంస్థలు, గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల అభివృద్ధికి కృషిచేస్తే, వీటి పరిధిలోకి రాకుండా, గిరిజనేతర ప్రాంతాలలో అక్కడక్కడా విస్తరించి ఉన్న (Disperssed) గిరిజనుల సంరక్షణకోసం పరివర్తిత ప్రాంత అభివృద్ధి బ్లాకులు ఏర్పరచడం జరిగింది. గిరిజనేతరులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల సంక్షేమం కోసం ఉప ప్రణాళికలో భాగంగా మార్చబడ్డ ప్రాంత అభివృద్ధి బ్లాకులు ప్రారంభించారు. ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 9 రాష్ట్రాలలో 285 నెలకొల్పారు. 10,000 జనాభా ఉన్న షెడ్యూల్ కాని ప్రాంతంలో 50 శాతం గిరిజనులుండే వారిని పరివర్తిత ప్రాంత అభివృద్ధి బ్లాకులుగా పరిగణించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు

BRAOU

చేయడం జరుగుతోంది. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధి, ఆరోగ్యం, విద్యలకు ప్రాధాన్యం ఇచ్చి రక్షణ చర్యలు అమలు చేశారు. పరివర్తిత ప్రాంత అభివృద్ధి బ్లాకులకు ప్రత్యేక అధికారులను నియమించి నిధులు సమకూర్చారు.

ప్రాచీన గిరిజన సమూహ అభివృద్ధి పథకాలు (Primitive Tribal Group (P.T.G.) Programme)

బాగా వెనుకబడ్డ గిరిజన సముదాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి ఈ పథకాలు ఉద్దేశింతమైనాయి. ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థాపన, మారక వ్యవసాయం మొదలైన వాటిపైన ఆధారపడి సముదాయాలు చిన్నవిగా ఉంటాయి. పూర్తిగా ప్రాకృతిక వనరులపై ఆధారపడిన వీరు ఆ వనరులు తగ్గిపోవడంతో ఆహార సమస్య ఎదుర్కొంటారు. బలహీనమైన సముదాయాలు కావడం వల్ల వీరు గిరిజనేతరులు, యితర అభివృద్ధి చెందిన గిరిజనుల దోపిడీకి గురవుతారు. ఆరోగ్యం, పోషణ విషయాలలో కూడా వీరి సమస్యలు ప్రత్యేకమైనవి. ఈ సముదాయాలను కొన్ని నిర్ణయ ప్రమాణాల ఆధారంగా గుర్తించడం జరిగింది.

1. తక్కువ స్థాయిలో ఉన్న అక్షరాస్యత
2. వ్యవసాయ దశకు పూర్వం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం (Pre agricultural level of Technology) కలిగి ఉండడం
3. జనాభా తగ్గిపోతుండడం లేదా సరైన పెరుగుదల లేదా నిలకడగా ఉండడం.
4. ఈ నిర్ణయ ప్రమాణాల ఆధారంగా 14 రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను ఉన్న 74 సముదాయాలను P.T.G. లుగా గుర్తించారు. ఉదాహరణకు చెంచు, కొండరెడ్డి (ఆంధ్రప్రదేశ్), బోండో, జాంగ్ (ఒరిస్సా), బైగా (మధ్యప్రదేశ్), బిర్హర్ (పశ్చిమబెంగాల్), కాదర్ (కేరళ), ఒంగీ (అండమాన్స్) మొదలైనవి. ఈ P.T.G. ల అభివృద్ధికి చేపట్టే పథకాలన్నింటికి కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులను సమకూరుస్తుంది.

ఈ పథకాల తయారీకి ఇచ్చిన ముఖ్యమైన సూచనలు

1. ప్రతి సమూహానికి తగినటువంటి ప్రత్యేకమయిన కార్యక్రమాలుండాలి.
2. ఈ కార్యక్రమాలు పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా ఉండాలి.
3. ప్రథమంగా సాంప్రదాయకమైన వృత్తులను, నిపుణతను రక్షించాలి. తరువాత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.
4. ఆరోగ్యం, పోషణ విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించాలి.
5. స్వచ్ఛంధ సంస్థల సహాయం తీసుకోవాలి.
6. భూముల అన్యాక్రాంతతను నిరోధించి సమూహాల మనుగడకు ఆధారభూతమైన భూములు, ఇతర వనరులను పునరుద్ధరించాలి.
7. జనాభా తగ్గుదల కనబడ్డ ప్రాంతాలలో దీనికి దోహద పడ్డ కారణాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలి.

ఈ పథకాల కోసం అవసరమయిన క్రియాత్మక ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వాలు తయారుచేసి పంపడంలో జాప్యం జరుగుతోందని ప్రణాళిక సంఘం నియమించిన కార్యచరణ కమిటి (1990-95) అభిప్రాయపడింది. ఈ అంశంపై వివిధ సముదాయాలకు సంబంధించిన సమాచారం కూడా లభ్యం కావడం లేదని కమిటీ విమర్శించింది.

22.5 అటవీ విధానం

అడువుల ప్రాముఖ్యత : అటవీ సంపద దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యపాత్ర వహిస్తుంది. అడవులు వాతావరణాన్ని వర్షపాతాన్ని నియంత్రిస్తాయి. అడవులలో లభించే కలప, ఇతర ఉత్పత్తులు వివిధ పరిశ్రమలకు ముడిసరుకుగా ఉపయోగపడతాయి. అనేక జీవ, జంతుజలాలకు ఆవాసమయిన అడవులు పర్యావరణ సమతూకాన్ని కాపాడడానికి

BRAOU

అత్యావశ్యకం. మందుల తయారీకి అవసరమయిన అనేక మూలికలు మనకు అడవుల నుంచి లభ్యమవుతాయి. గిరిజనుల ఆర్థిక వ్యవస్థకు అనేక అటవీ ఉత్పత్తులు తోడ్పడుతున్నాయి. ఇంతటి ప్రాముఖ్యం ఉన్న అడవుల పరిరక్షణను ఏ ప్రభుత్వం అలక్ష్యం చేయదు.

దేశ విస్తీర్ణంలో 1/3 వ వంతు భూభాగం అడవులు వుండాలని నిపుణుల అభిప్రాయం అయితే అటవీశాఖ అధికారుల లెక్కల ప్రకారం మనదేశంలో 75 మిలియన్ హెక్టారులు (భూభాగంలో 23%) మాత్రం అడవుల కింద ఉంది. ఈ అడువుల్లో చెట్లులేని నామమాత్రపు అడవులు కూడా ఉన్నాయి (Treeless Forests). ఏడవ పంచవర్ష ప్రణాళికా పత్రం ప్రకారం Remote సంస్థ అంచనాల ప్రకారం పచ్చని చెట్లుండే అడవుల విస్తీర్ణం, దేశ విస్తీర్ణంతో 14% కు తగ్గిపోయింది. అటవీ ప్రాంతాలలో యివ్వబడ్డ హక్కులు, మినహాయింపులు సమీక్షించడానికి నియమించిన కమిటీ (Committee for the review of the rights and concessions in forest areas) నివేదిక (1994) ప్రకారం దేశంలో అడవుల విస్తీర్ణం 10%కు పడిపోయింది. ఒక అంచనా ప్రకారం ఇటీవలి సంవత్సరాలలో, ప్రతి సంవత్సరం 2 మిలియన్ హెక్టారుల అడవి నష్టమవుతున్నట్లు లెక్కించబడింది. అందువల్ల అడవులను సంరక్షించి వృద్ధిపరచవలసిన అవసరం ఎంతయినా వుంది.

గిరిజనులకు అడవులతో గల అనుబంధం :- ఆది నుంచి గిరిజనులు అడవులపైనే ఆధారపడి వున్నారు. గిరిజనుల కథలు, పాటలు, ఆటలు వంటి వాటిలో ఆడవికి సంబంధించిన ఇతి వృత్తాలు ఎక్కువగా ఉంటాయి. అడవి దేవుళ్ళు గల వివిధ పండుగల సందర్భాలలో గిరిజనులు పూజిస్తారు. అటవీ సంపదపైననే ఆధారపడి, అడవుల వినియోగంపైన పూర్తి స్వాతంత్ర్యం ఉన్నప్పుడు కూడా గిరిజనులు అడవులను క్రమబద్ధంగా ఉపయోగించుకొనే వారు. చీపుళ్ళు, అడ్డాకులు, చింతపండు వంటి అనేక ఉత్పత్తులను అవి సరైన ఏక్వానికి వచ్చిన తరువాత సంబంధిత దేవతలను ప్రార్థించి, పూజించి సేకరించడం ప్రారంభించేవారు. వేటకూడా దేవతలను ప్రార్థించి ప్రారంభిస్తారు. అడవితో ఒక పవిత్రమైన ఒప్పందం (sacred contract) ఉన్నట్లుగా గిరిజనులు అటవీ సంపదను ఉపయోగించుకునేవారు. అడవులలో వివిధ ప్రాంతంలో వివిధ ఆటవీ దేవతలు, పూర్వీకుల ఆత్మలు నివాసం యుంటాయని వారి నమ్మకం. అడవులలో అక్కడక్కడా ఒక (వృక్ష) చెట్లుకూటమిని పవిత్రమైనదిగా (sacred group) గుర్తించి వాటిని పూజించేవారు. అక్కడ కలపను అసలు ఉపయోగించేవారు కాదు. అడవి తల్లి పిల్లలమని, మన్యదొరలమని, కొండ దొరలమని వారు గర్వంగా చెప్పుకుంటారు.

BRAOU

అటవీ విధానాలు

ఈస్ట్ ఇండియా కంపెనీవారు మనదేశంలో స్థిరపడినప్పుడే, ఇక్కడి అటవీ సంపదపై దృష్టి సారించారు. బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత 1894వ సంవత్సరంలో అటవీ విధానాన్ని ప్రకటించడం జరిగింది. ఈ విధానం ప్రకారం దేశ పౌరుల అవసరాల దృష్ట్యా అడవుల వినియోగం నియంత్రించడం జరిగింది. అటవీవాసుల హక్కులను క్రమబద్ధం చేసి, కుదించడం జరిగింది. అడవుల లోను, అడవుల చుట్టు ప్రక్కల నివాసముండే ప్రజలు తమ స్వంత అవసరాలకు మాత్రమే అడవులను ఉపయోగించుకునే అవకాశం యిచ్చారు. అడవుల వినాశనాన్ని అరికట్టి, వాటిని అభివృద్ధి చేయాలంటే అడవుల వినియోగాన్ని క్రమబద్ధం చేయాలన్నదే 1894 అటవీ విధానం ముఖ్యోద్దేశం.

స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం 1952వ సంవత్సరంలో తన అటవీ విధానాన్ని ప్రకటించింది. అడవుల విస్తీర్ణం, దేశ విస్తీర్ణంలో 33% వరకు ఉండేలా చూడాలని ఈ విధానం నిర్దేశించింది. విచక్షణా రహితంగా జరుగుతున్న అడవుల వినియోగాన్ని నిషేధించడం ఈ విధాన లక్ష్యాలలో ఒకటి. జాతీయ అవసరాలు, ఆసక్తుల దృష్ట్యా అడవులను రక్షించడం కోసం స్థానిక ప్రజలపై నిషేధాలు తప్పలేదు. న్యాయబద్ధమైన స్థానికుల అవసరాలు నీలైనంత వరకు రక్షించడం జరిగింది. అడవులను రిజర్వు అడవులు, రక్షిత అడవులు, గ్రామ అడవులుగా వర్గీకరించారు. రిజర్వు అడవులు పరిశ్రమలు, వాణిజ్యం మొదలైన జాతీయ అవసరాలకు ఉద్దేశితమయ్యాయి. రక్షిత అడవుల ముఖ్యోద్దేశం, భౌతిక, వాతావరణ పరిస్థితుల పరిరక్షణ, గ్రామీణులను అసరమయిన వంట చెరకు, పశుగ్రాసం సరఫరాకు గ్రామ అడవులు గుర్తించబడ్డాయి. పై మూడు వర్గాలలోను రిజర్వు అడవుల విషయంలో తీవ్రమైన నిషేధాలు విధించడం జరిగింది. అంతేకాకుండా అధికారులకు విశేష అధికారాలు ఇచ్చారు.

1894వ సంవత్సరపు బ్రిటిష్ ప్రభుత్వ అటవీ విధానంలో పోల్చి చూస్తే 1952వ సంవత్సరము భారత అటవీ విధానం మరింత కఠినంగా ఉందని నిపుణుల అభిప్రాయం.. 1894 విధానం కొన్ని జాగ్రత్తలు తీసుకుని అటవీ భూములను వ్యవసాయానికి విడుదల చేయడానికి అవకాశం కల్పించింది. 1952 విధానం ఈ అవకాశాన్ని వెనక్కి తీసుకుంది. 1894 విధానం ప్రజల అవసరాలను తీర్చడానికి రిజర్వు అడవుల అంచులలోని ప్రాంతాలకు వదలిపెట్టింది. 1952 విధానం ప్రకారం, ప్రజల అవసరాలు గ్రామ అడవుల నుంచి మాత్రమే తీర్చుకోవాలి. రిజర్వు అడవిని ముట్టుకోరాదు. 1894 వ విధానం స్వంత అడవులకు (Private Forest) వర్తించలేదు. 1952విధానం స్వంత అడవులకు కూడా వర్తించింది. 1894 విధానం అడవులలో పశువులను మేపుకోవడాన్ని నిషేధించలేదు. 1952 విధానం పశువులను మేపడాన్ని నియంత్రించి, సుంకాన్ని విధించింది. 1952 విధానం ప్రకారం గిరిజనులకు వివిధ మినహాయింపులు యివ్వడం జరిగింది. అడవుల నుంచి వంట చెరకు (ఎండుకట్టెలు) తెచ్చుకోవడానికి, గృహ అవసరాలను, పనిముట్లు చేసుకోవడానికి అవసరమయిన కలప తెచ్చుకోవడానికి అభ్యంతరం లేదు. వ్యవసాయానికి అవసరమయిన నీటిని మళ్ళించడానికి, కలప కాకుండా యితర అటవీ ఉత్పత్తులు సేకరించడానికి, ఇళ్ళు కట్టుకోవడానికి అవసరమయిన రాళ్ళు, మట్టి తెచ్చుకోవడానికి అటవీ విధానంలో అవకాశం ఉంది. అయితే ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే 1894 విధానంలో గిరిజనులకు గల హక్కులు, 1952 విధానంలో మినహాయింపులుగా (concessions) మారిపోయాయి.

1980 వ సంవత్సరంలో వచ్చిన అటవీ పరిరక్షణ చట్టం (Forest courservation Act) అటవీ భూములను, ఇతర అవసరాల నిమిత్తం వినియోగించడానికి మార్పిడి చేయడాన్ని నిషేధించింది. ఇది అడవులలో వ్యవసాయం చేసుకునే గిరిజనులకు కష్టాలు తెచ్చిపెట్టింది. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1980వ సంవత్సరానికి పూర్వం నుండి అడవులలో వ్యవసాయం చేస్తున్న గిరిజనులను ఆ ప్రాంతాల నుంచి ఖాళీ చేయించకుండా 1987వ సంవత్సరంలో ఉత్తర్వులు జారీ చేసింది.

1988వ సంవత్సరం డిసెంబరు నెలలో భారత ప్రభుత్వం జాతీయ అటవీ విధానాన్ని ప్రకటించింది. ఈ అటవీ విధానంలోని కొన్ని ముఖ్యాంశాలు ఏమిటంటే -

1. గ్రామీణ ప్రాంతాల ప్రజల ప్రాథమిక అవసరాలయిన వంట చెరుకు, ఆహారం, కొంత వరకు కలప (small Timber) సమకూర్చడం.
2. పర్యావరణానికి, పేద ప్రజలకు గల సంబంధాలను పరిరక్షించి అడవుల సమీపంలో నిసిస్తున్న ప్రజలకు యిచ్చిన హక్కులను, మినహాయింపులను (concession) రక్షించడం.
3. అడవుల రక్షణలోను, పునరుత్పత్తి (Regeneration) లోను ప్రజలను భాగస్వాములను చేయడం.

అడవుల పరిసరాల్లో నివసించే ప్రజలు తమ జీవనోపాధి సమకూర్చుకోవడంలో అటవీ ఫలసాయం ప్రాముఖ్యత వహిస్తుంది. ఈ అటవీ ఫలసాయాన్ని రక్షించి, అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను 1988 అటవీ విధానం వివరించింది.

ఉమ్మడి అటవీ యాజమాన్యం

జాతీయ అటవీ విధానం 1988 ప్రకారం అడవులను పరిరక్షించడంలోను, అభివృద్ధి చెయ్యడంలోను ప్రజలను భాగస్వాములుగా చేయాలన్న విషయానికి ప్రాధాన్యత యివ్వడం జరిగింది. అటవీ సముదాయాలను ప్రోత్సహించి, వారు అడవుల అభివృద్ధికి కృషి చేసేలా చెయ్యడం ఉమ్మడి అటవీ యాజమాన్య ముఖ్యోద్దేశం. ఉమ్మడి యాజమాన్య పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో విజయవంతం కావడంతో ఒరిస్సా, గుజరాత్ మొదలైన రాష్ట్రంలో ప్రవేశపెట్టబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అన్ని జిల్లాలలోను ఈ పథకం పర్తింపజేయబడింది.

ఇందులో ముఖ్యాంశాలు

1. స్థానిక ప్రజల అవసరాలను, ఆసక్తిని పరిగణనలోనికి తీసుకోవడం, వాటి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం.

BRAOU

2. ప్రజా ప్రతినిధుల ద్వారా, స్వచ్ఛంధ సంస్థల ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి సన్నిహిత సంబంధాలు నెలకొల్పడం.

వనసంరక్షణ సమితులు (V.S.S.)

ఈ పథకం అమలు చేయడానికి గ్రామాలలో వన సంరక్షణ సమితులు (V.S.S) ఏర్పాటు చేయబడ్డాయి. తమ దైనందిన అవసరాలకోసం అడవుల మీద ఆధారపడిన వారు ఎవరయినా వన సంరక్షణ సమితిలో సభ్యులుగా చేరవచ్చు. షెడ్యూల్ తెగలకు చెందిన కుటుంబాలన్నీ ఈ సమితిలో సభ్యులుగా నమోదు చేయబడతాయి. ప్రతి కుటుంబానికి ఇద్దరు సభ్యులు (అందులో ఒకరు తప్పనిసరిగా స్త్రీ సభ్యురాలు) ఉండే విధంగా సమితిలో ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ సమితికి ఒక యాజమాన్య సంఘం ఉంటుంది. సభ్యులంతా కలసి ఆమోదించిన పథకం ప్రకారం వారు అడవిని అభివృద్ధి చేయవలసి ఉంటుంది. తమ పరిధిలోని అటవీ సంపదను దొంగల నుంచి, అగ్ని ప్రమాదాలనుంచి, ఆక్రమణల నుంచి రక్షించవలసిన బాధ్యత ఈ సమితికి ఉంది. ఈ విధులను నిర్వర్తించడానికి అవసరమయిన అన్ని సదుపాయాలు, సహాయం అటవీ శాఖ అధికారులు సమితికి అందజేస్తారు.

ఉమ్మడి అటవీ యాజమాన్య ప్రణాళిక తయారుచేసి, సభ్యులు యిష్టపడిన వృక్షజాతులను పెంచి అడవిని అభివృద్ధి చేసినందుకు ప్రభుత్వం సభ్యులకు వేతనాలు (wages) ఇస్తుంది. నిర్ణీత పరిధిలో వివిధ అటవీ ఫలసాయాలను అనుభవించడానికి (usufractury) సభ్యులకు హక్కుఉంది. అటవిలోని కలపపై వచ్చిన ఆదాయంలో కూడా సభ్యులకు భాగం యివ్వడం జరుగుతుంది. భూసార, నీటివనరుల పరిరక్షణకు ఈ ఉమ్మడి అటవీ యజమాన్యంలో అంతర్భాగం.

ఈ పథకాన్ని అమలు చేసి అడవులను రక్షించడానికి, అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను వివిధ సంబంధిత శాఖలకు చెందిన అధికారుల మధ్య సమన్వయం ఉండేలా చూడడానికి సంఘాలు ఏర్పాటు చేసింది.

BRAOU

గిరిజన ప్రాంతాలలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల స్థాయిలో అధికారుల సంఘాలు పనిచేస్తున్నాయి. 1993 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ఆదేశిక సూత్రాలను అనుగుణంగా 1994 నుంచి ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్రీ ప్రాజెక్ట్ అమలులోకి వచ్చింది. తమ పరిధిలోని అటవీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసి అమలు చేసే బాధ్యత సమితులకు యివ్వడం, ప్రథమంగా అడవులలో పెంచవలసిన వృక్షజాతుల ఎంపిక సభ్యుల యిష్టప్రకారం చేపట్టడం జరిగింది. ఉమ్మడి అటవీ యాజమాన్య పథకం వల్ల, గిరిజనుల ఆర్థిక పరిస్థితి మెరుగు కావడమేకాకుండా, అడవుల తగ్గుదల నిరోధించబడినట్లు నివేదికలు చెబుతున్నాయి. అడవులపై తరతరాలుగా తమకు గల హక్కులను కోల్పోయిన గిరిజనులకు ఉమ్మడి అటవీ యాజమాన్య పథకం కొంత ఊరట కలిగించిందనే చెప్పవచ్చు.

22.6 సారాంశం

గిరిజన ప్రాంతాలలో నెలకొని వున్న ప్రత్యేక పరిస్థితులకు తోడు, బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించిన వేరుగా చూసే విధానం (Policy of isolation and seggreation) గిరిజన ప్రాంతాల వెనుకబాటుతనానికి మరింత దోహద పడింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గిరిజనులను జాతీయ జనజీవన స్రవంతిలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో రాజ్యాంగ పరమయిన రక్షణలు కల్పించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డ సంస్థల ద్వారా గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సంస్థల పనితీరును అధ్యయనం చేసిన నిపుణుల సూచనలను అనుసరించి నూతన చర్యలను చేపట్టడం జరుగుతోంది. వివిధ పంచవర్ష ప్రణాళికల్లో అమలు చేయబడిన పథకాల ద్వారా గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి సూచకాలలో పురోగతి కన్పిస్తున్నప్పటికీ గిరిజనేతరులతో పోలిస్తే గిరిజనులు బాగా వెనుకబడి ఉన్నారనే చెప్పాల్సి ఉంది.

22.7 నమునా పరీక్షా ప్రశ్నలు

I ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. గిరిజనుల పట్ల బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించిన విధానం యొక్క స్వరూప స్వభావాలను, ఫలితాలను తెలుపుము.
2. గిరిజనుల పట్ల అవలంబించవలసిన విధానంపై గల భిన్నాభిప్రాయాలను చర్చించి, ప్రస్తుత భారత ప్రభుత్వ విధానాన్ని విపులీకరించండి.
3. బహుళార్థసాధక గిరిజన బ్లాకులు, గిరిజన అభివృద్ధి బ్లాకులు యొక్క నిర్మితి, వాటి పనితీరుపై విశ్లేషించుము.

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. ప్రాచీన గిరిజన సమూహాలు
2. గిరిజన ఉప ప్రణాళిక
3. బహుళార్థ సాధక బ్లాక్‌లు

22.8 చదవవలసిన పుస్తకాలు

1. Chaudhari B. 1982 : Tribal Development in India, New Delhi : D.K. Publishers and Distributors (Ed) 1972
2. Mohan Rao. K. 1999 Tribal Development in Andhra Pradesh, Problems, Performance and Prospects, Hyderabad : Book Links.
3. Sharma B.D. 1978 : Tribal Development. The concept and the Frame New Delhi : Prachi Prakasham
4. Singh K.S. : Tribal Situation in India Simla : 11 As
5. Venkata Rao .P. 2002 : ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సమస్యలు, సంక్షేమం, హైదరాబాద్: తెలుగు అకాడమి.
6. Verma R.C. 1990 : Indian Tribes through ages : New Delhi : Publication Division : Govt. of India
7. Vidyarthi L.P. (ed) 1981 : Tribal Development and its Administration, New Delhi Concept.

BRAOU

భాగం- 23 : గిరిజనులు - భారత రాజ్యాంగము, ఇతర చట్టాలు

విషయక్రమం

23.0 లక్ష్యాలు

23.1 పరిచయం

23.2 గిరిజనులు - భారత రాజ్యాంగము

23.3 రాజ్యాంగంలోని ఐదవ, ఆరవ షెడ్యూల్‌లు

23.4 భూ మార్పిడి నియంత్రణ చట్టాలు

23.5 చట్టాలను అధిగమించి కొనసాగుతున్న అన్యాక్రాంతత

23.6 వెట్టి చాకిరి నిర్మూలన చట్టం

23.7 అత్యాచార నిరోధక చట్టం

23.8 సారాంశం

23.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

23.10 చదవవలసిన పుస్తకాలు

23.0 లక్ష్యాలు

ఈ భాగం అధ్యయనం చేసిన తరువాత మీరు;

- భారత రాజ్యాంగంలో గిరిజనుల కోసం పొందు పరచబడిన వివిధ అంశాల స్వరూప స్వభావాలను అర్థం చేసుకోగలవు.
- భూమార్పిడి నియంత్రణ చట్టాల లక్షణాలు, అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలు అవగాహన చేసుకొనగలవు;
- వెట్టి చాకిరి నిర్మూలన చట్టం, అత్యాచార నిరోధక చట్టాలను గూర్చి తెలుసుకుంటావు.

BRAOU

23.1 పరిచయం

స్వాతంత్ర్యము రావడానికి పూర్వం నుంచీ భారతదేశంలో గిరిజనులకు ప్రత్యేకమయిన చట్టాలు అమలులో ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో శాంతి, భద్రతలను కాపాడడానికి, గిరిజనులను, గిరిజనేతరుల పీడన నుంచి రక్షించాలనే భావనతో గిరిజనుల యెడల ప్రత్యేక విధానాలు అవలంబించబడ్డాయి. ఉదాహరణకు 1874లో చేయబడిన షెడ్యూల్డ్ డ్రిస్ట్రిక్ట్స్ యాక్టు (scheduled District Act), వేరుపరచబడిన మరియు పాక్షికంగా వేరుపరచబడిన ప్రాంతాల (Excluded and partially excluded areas) ఏర్పాటు మొదలయినవి. బ్రిటిష్ పరిపాలనా సమయంలోనే గిరిజన భూముల పరిరక్షణకోసం భూమార్పిడి చట్టాలు (Land Transfer Regulations) చేయబడడం మొదలయింది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత ప్రభుత్వ విధానం, గిరిజనులకు ఈయబడిన రాజ్యాంగ రక్షణలు, చేయబడిన చట్టాలు పైన చెప్పిన వాటికి భిన్నమయినవి. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి వున్న గిరిజనుల ఉనికిని, హక్కులను పరిరక్షించి వారి అస్థితత్వం కోల్పోకుండా వారిని జాతీయ జనజీవన స్రవంతిలో సమ్మిళితం చేయడం భారత ప్రభుత్వ విధానం. తదనుగుణంగా రాజ్యాంగంలో గిరిజనుల రక్షణకు, సంక్షేమానికి ఉద్దేశించి అనేక ప్రత్యేక అంశాలు చేర్చబడ్డాయి. వాటిని అనుసరించి గిరిజన ప్రాంతాల అవసరాలను బట్టి వివిధ రాష్ట్రాలలో వివిధ చట్టాలు చేయబడ్డాయి.

23.2 గిరిజనులు - భారత రాజ్యాంగం

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత ప్రభుత్వం ప్రజాస్వామ్య మూలాధారంగా తన రాజ్యాంగాన్ని రూపొందించుకుంది. రాజ్యాంగంలోని ప్రస్తావన (preamble) అందరికి సమానత్వాన్ని ప్రసాదిస్తే రాజ్యాంగం మూడవభాగంలో పొందుపరచబడ్డ ప్రాథమిక హక్కులు కులం, మతం, జాతి, లింగం, జన్మస్థలం ఆధారంగా ఏవిధమైన విచక్షణ (Discrimination) ఉండదని హామీ ఇచ్చాయి. అనాదిగా విచక్షణకు గురి అయిన అనుసూచిత జాతులు మరియు జన జాతులకు ఇది ముఖ్యమైన అంశం. భారతరాజ్యంగం వెనకబడిన వర్గాల కోసం ముఖ్యంగా గిరిజనుల కోసం అనేక చర్యలు తీసుకుంది.

గిరిజనుల కోసం చేపట్టబడ్డ రాజ్యాంగ విధానాలలో కొన్ని పరిరక్షణ విధానాలుగాను, కొన్ని సంక్షేమ లేక అభివృద్ధికి సంబంధించిన విధానాలుగాను చెప్పవచ్చు. 1946 డిసెంబరులో జరిగిన కాన్‌స్టిట్యుయంట్ అసెంబ్లీ ప్రథమ సమావేశంలోనే జవహర్‌లాల్ నెహ్రూ మైనార్టీలు, వెనుకబడిన వర్గాలు, గిరిజన జాతులు, ఇతర అణగద్రొక్కబడిన సమూహాల కోసం తగిన రక్షణ చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకతను గురించి చెప్పడం జరిగింది. భారతరాజ్యాంగంలో గిరిజనుల రక్షణ, పరిపాలన, స్వయం ప్రతిపత్తి, అభివృద్ధి మొదలైన అంశాలను గురించిన అనేక అధికరణాలు ఉన్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులలో సర్వజన సమానత్వం ముఖ్యంగా ఉండగా, రాజ్యాంగంలోని 15(4), 16(4), 19(5) అధికరణాలు దీనికి మినహాయింపు ఇచ్చి, గిరిజనులకోసం ప్రత్యేక రక్షణలు కలుగజేయడమైంది. 15వ అధికరణ ఏవిధమైన వివక్షతలకు తావు లేకుండా ప్రజలందరికి ప్రాథమిక హక్కులు కల్పించింది. 15వ అధికరణలోని 4వ క్లాజు కింద షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడ్డ వర్గాలకు విద్యా సంస్థలలో రిజర్వేషన్లు కల్పించి అర్హతలు సడలించడంపై చట్టాలు చేయడానికి ప్రభుత్వానికి అధికారం యివ్వబడింది. ఇదే విధంగా 16వ అధికరణలోని 4వ క్లాజు కింద షెడ్యూల్డ్ తెగలకు, ఇతర వెనకబడ్డ కులాలకు ఉద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం కల్పించడానికి అవకాశం కల్గిస్తుంది.

19(5) అధికరణ కింద గిరిజన భూముల అన్యాక్రాంత విషయంలో వారి హక్కులను రక్షించడానికి ఆస్తి హక్కును పరిమితం చేయడం జరిగింది. రాజ్యాంగంలోని 23 వ అధికరణ కింద వెట్టి చాకిరి నిషేధించబడింది. రాజ్యాంగంలోని 29వ అధికరణ కింద వివిధ సమూహాలు వారి భాషను, సంస్కృతిని పరిరక్షించుకోవడానికి హక్కులు కల్పించబడ్డాయి. 330, 332, 334 అధికరణల కింద శాసన సభలలో షెడ్యూల్డ్ తెగల కోసం సీట్లు రిజర్వు చేయబడ్డాయి.

రాజ్యాంగంలోని 275 వ అధికరణ కింద గిరిజన ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చడానికి అవకాశం కల్పించబడింది.

338 అధికరణ ప్రకారంలో రాజ్యాంగంలో గిరిజన ప్రాంతాలకోసం చేపట్టబడుతున్న పథకాల అమలు రాజ్యాంగపరమైన రక్షణ చర్యల పనితీరు, గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు మొదలైన వాటిని అధ్యయనం చేసి రాష్ట్రపతికి ఒక నివేదికను సమర్పించడానికి కమీషన్ నియమించబడుతోంది.

23.3 రాజ్యాంగంలోని ఐదవ మరియు ఆరవ షెడ్యూల్‌లు

గిరిజన ప్రాంతాల పరిపాలన కోసం రాజ్యాంగంలో 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ కింద అనేక అంశాలు పొందు పరచబడ్డాయి.

244 అధికరణలోని 10వ భాగం ప్రకారం 5వ షెడ్యూల్‌లోని ప్రొవిజన్స్ షెడ్యూల్డ్ ప్రాంతాలకు, 6వ షెడ్యూల్‌లోని ప్రొవిజన్స్ దేశానికి ఈశాన్య ప్రాంతంలోని గిరిజన ప్రాంతాలకు వర్తిస్తాయి.

6వ షెడ్యూల్ కింద గిరిజన ప్రాంతాల పరిపాలన కోసం జిల్లా స్థాయిలోను, ప్రాంతీయ స్థాయిలోను స్వయం ప్రతిపత్తిగల కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేయవచ్చు. ఈ కౌన్సిల్స్‌కు పన్నులు వసూలు చేయడానికి, లైసెన్స్‌లు

BRAOU

మంజూరు చేయడానికి, వర్తకాన్ని, వడ్డీ వ్యాపారాన్ని నియంత్రించడానికి అధికారాలు యివ్వబడ్డాయి. ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడానికి, అవసరమయినప్పుడు రద్దు (Dissolve) చేయడానికి పాటించవలసిన సూత్రాలు 6వ షెడ్యూల్‌లో పొందుపరచబడ్డాయి.

5వ షెడ్యూల్ కింద దేశంలోని వివిధ రాష్ట్రాలలో గల షెడ్యూల్డ్ ప్రాంతాలకు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించడం జరిగింది.

ఈ షెడ్యూల్డ్ ప్రాంతాలు ఏర్పాటు చేయడంలో ముఖ్యోద్దేశం ఏమిటంటే గిరిజనేతరుల వల్ల అవరోధాలు లేకుండా గిరిజనులు తమకు గల హక్కులను అనుభవించడానికి అవకాశం కల్పించడం. అంతేకాకుండా ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టడానికి కూడా అవకాశం ఉంది.

దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ కింద గుర్తించబడిన గిరిజన ప్రాంతాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో శాంతి, మంచి పరిపాలన (peace and good Government) అందించడం 5వ షెడ్యూల్ యొక్క ఉద్దేశం. ఇందుకు అవసరమయిన చట్టాలు చేయడానికి, అమలులో ఉన్న చట్టాలను నియంత్రించడానికి గవర్నర్లకు ప్రత్యేక అధికారాలు యివ్వబడ్డాయి. ఈ 5వ షెడ్యూల్ కింద ఉన్న ప్రాంతాల పరిపాలనకు అవసరమయిన ఆదేశాలు యివ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి విశేషాధికారాలు ఉన్నాయి. అయితే 'శాంతి మరియు మంచి పరిపాలన' అంటే ఏమిటో రాజ్యాంగం వివరించలేదు. 5వ షెడ్యూల్డు లోని 5వ పేరా కింద యివ్వబడిన అంశాలను ఉపయోగించుకొని వివిధ రాష్ట్రాలు గిరిజన ప్రాంతాల కోసం ఈ క్రింది విధాలయిన చట్టాల్ని చేసాయి.

1. భూముల బదిలీని నిషేధించడానికి, నియంత్రించడానికి,
2. భూముల కేటాయింపు నియంత్రించడానికి,
3. వడ్డీ వ్యాపారాన్ని నియంత్రించడానికి,

5వ షెడ్యూలు లోని 3వ పేరాలో నిర్దేశించిన ప్రకారం షెడ్యూల్ ప్రాంతాలున్న అన్ని రాష్ట్రాల గవర్నర్లు షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలనపై నివేదికలను రాష్ట్రపతికి పంపాల్సి ఉంది. అయితే ఈ నివేదికలు నిర్ణీత సమయానికి పంపంబడకపోవడం మరియు ప్రభుత్వ పరికాల గణాంకాలతో నింపడం జరుగుతోంది. ఈ నివేదికలలో గిరిజన ప్రాంతాల పరిపాలన సమస్యల సమీక్షపై శ్రద్ధ అంతంత మాత్రంగానే కనబడుతుంది. 5వ షెడ్యూలులోని 4వ పారా కింద తగినంత గిరిజన జనాభా ఉన్న రాష్ట్రాలకు గిరిజన సలహా మండలులను (Tribes Advisory Counsils) ఏర్పాటు చేయడానికి నిర్దేశించడమైనది. గిరిజన ప్రాంతాలలో అమలులో వున్న చట్టాలు, గిరిజన సమస్యలపై ఈ సలహా మండలులు రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు (Recommendations) చేయాలి. అయితే వివిధ రాష్ట్రాలలో ఈ సలహామండలుల సమావేశాలు సమయానుసారం జరగడం లేదు. వీటి ప్రాముఖ్యత, పాత్ర అంతంత మాత్రంగానే ఉంది.

BRAOU

23.4 భూమార్పిడి నియంత్రణ చట్టాలు

గిరిజన భూములు అన్యాక్రాంతం కావడం అనే సమస్య ముఖ్యంగా గిరిజనేతరులు పెద్ద సంఖ్యలో గిరిజన ప్రాంతాలలోకి రావడం వల్ల జరిగింది. వీరిలో వ్యాపార నిమిత్తం వచ్చిన వారు అక్షర జ్ఞానం లేని గిరిజనులకు అధిక వడ్డీలకు అప్పులిచ్చి మోసపూరితమైన ఏర్పాట్ల ద్వారా వారి భూములను ఆక్రమించుకున్నారు. సర్వే అండ్ సెటిల్‌మెంట్ ఆపరేషన్ల తరువాత భూమి ఒక వ్యాపార వస్తువుగా మారి లౌక్యమెరిగిన గిరిజనేతరుల ఆధీనమైంది. బ్రిటిష్ ప్రభుత్వ కాలం నుంచి గిరిజన భూములు భారీఎత్తున గిరిజనేతరుల చేతులలోకి పోవడం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. 1874 వ సంవత్సరంలో షెడ్యూల్డ్ డిస్ట్రిక్ట్ ఆక్టు అమలులోకి వచ్చిన తరువాత గిరిజన భూముల రక్షణకు వివిధ ప్రాంతాలలో అనేక చట్టాలు చేయబడ్డాయి. 1917లో మద్రాసు ప్రెసిడెన్సీలో ఏజన్సీ ట్రాక్ట్స్ ఇంటరెస్ట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఆక్టు అమలు చేయడం జరిగింది. ఈ చట్ట ప్రకారం గిరిజనుల నుంచి గిరిజనేతులకు

చేసిన ఏ విధమైన భూమార్పిడి చెల్లదు. ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాస్ అండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ 1959గా మార్చడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో గిరిజన ప్రాంతాల దస్తూర్ - ఆల్ - అమాల్, 1356 ఫసలీ కింద భూముల అన్యాక్రాంతతను అరికట్టడానికి ఉద్దేశింపబడిన రక్షణ నిబంధనలను 1949 నుంచి అమలులోకి వచ్చాయి. 1963వ సంవత్సరంలో ఈ చట్టం స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంత భూ మార్పిడి చట్టం 1959 (A.P. Scheduled Area and Transfer Regulation, 1959) అమలులోకి వచ్చింది ఈ విధమైన చట్టాలు దేశంలో అనేక రాష్ట్రాలలో చేయబడ్డాయి. అండమాన్, నికోబార్ ద్వీపాలలో గిరిజనులు నివసిస్తున్న ప్రాంతంలో భూములను అమ్మడానికి, కొనడానికి చట్టరీత్యా అవకాశం లేదు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ప్రాంతాల భూ మార్పిడి చట్టం 1959 శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో అమలులో వుంది. ఆంధ్రప్రదేశ్ భూమార్పిడి రెగ్యులేషన్ 1, 1959 లో గల లోపాలను సరిదిద్దడానికి సవరణలు (Ammendments) చేయబడ్డాయి. శ్రీకాకుళం నక్సలైట్ ఉద్యమం తరువాత గిరిజన భూముల రక్షణ కోసం ప్రభుత్వం చేసిన కఠినమైన (stringent) సవరణ రెగ్యులేషన్ 1 ఆఫ్ 1970. దీని ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలో భూమి కలిగి వున్న గిరిజనేతరులు, తాము ఆ భూమిని చట్టబద్ధంగా సంపాదించామని వారే రుజువులు (Onus of Proof) చేసుకోవాలి. షెడ్యూల్డ్ ప్రాంతాలలో గల భూములను గిరిజనులు లేక గిరిజనేతరులు, గిరిజనేతరులకు అమ్మకుండా (1/1970) భూములు అమ్ముకోలేని గిరిజనులకు తగిన పరిహారం యిచ్చి ఆ భూమిల్ని ప్రభుత్వం భూమిలేని గిరిజనులకు యివ్వబడడానికి, సహకార సంస్థలు గిరిజనుల భూములను తనఖా ఉంచుకోవడానికి (1/1971) గిరిజనుల భూములను గిరిజనేతరుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడాన్ని నిషేధించడానికి, గిరిజనుల భూములను ఆక్రమించిన గిరిజనేతరులను తొలగించడానికి, వారికి జరిమానా లేదా కారాగారవాసం విధించడానికి (1/1978) ఈ భూ మార్పిడి చట్టం సవరణలు అవకాశం కల్పించాయి.

గిరిజన భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించడానికి వివిధ రాష్ట్రాలలోగల చట్టాలను పరిశీలిస్తే ఈ క్రింది ముఖ్యంశాలు మనకు కన్పిస్తాయి.

1. చాలా రాష్ట్రాలలో గిరిజన భూముల అమ్మకాలను ముందుగా అధికారుల అనుమతి తీసుకోవాలి. అనుమతి తీసుకోకపోతే భూమార్పిడి రిజిష్టర్ చేయబడదు.

2. అన్యాక్రాంతమయిన భూములను తిరిగి గిరిజనులకు యిప్పించడానికి చట్టాలలో అవకాశం కల్పించారు. ఈ విధంగా తిరిగి యిప్పించడానికి కాలపరిమితి వివిధ రాష్ట్రాలలో 12 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలదాకా ఉంది.

3. గిరిజన భూములు అన్యాక్రాంతమయిన ఉదంతాలు వారి దృష్టికి వస్తే అధికారులు ఎవరూ ఫిర్యాదు చేయకపోయినా చర్య తీసుకోవచ్చు.

23.5 చట్టాలను అధిగమించి కొనసాగుతున్న అన్యాక్రాంతం

ఈ విధంగా గిరిజన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించడానికి అనేక చట్టాలు ఉన్నప్పటికి భూములు అన్యాక్రాంతం కావడం ఆగలేదు. జనాభా లెక్కల ప్రకారం చూసుకుంటే గిరిజనులలో వ్యవసాయదారుల శాతం తగ్గి వ్యవసాయ కూలీల శాతం పెరుగుతోంది. గిరిజనులు భూములు కోల్పోతున్నారనడానికి యిది నిదర్శనం.

ఇతర వృత్తులను చేపట్టడం పెరగకుండా వ్యవసాయదారుల సంఖ్య తగ్గడం, భూ మార్పిడి జరగడాన్ని సూచిస్తుంది. భూ మార్పిడి చట్టం అమలులో ఉన్నప్పటికి గిరిజనులలో వ్యవసాయదారుల సంఖ్య తగ్గడం చట్టం అమలులో ఉన్న లోపాలను సూచిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ తెగల జనాభా 42 లక్షలు (1991). ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన గిరిజన జనాభాలో వ్యవసాయదారుల సంఖ్య 43.21% (1981) నుంచి 41.19% (1991)కి తగ్గి, వ్యవసాయకూలీల సంఖ్య 43.72% (1981) నుంచి 46.56% (1991) న పెరిగింది. అంటే వ్యవసాయదారులు

BRAOU

వ్యవసాయ కూలీలుగా దిగజారుతున్నారు. ఈ వ్యవసాయదారుల్లో కూడా అధికంగా 43.76% సన్నకారు (1 ఎకరం కన్నా తక్కువ) వ్యవసాయదారులు, 23.01% చిన్నకారు (1-2 ఎకరాలు) వ్యవసాయదారులు ఉన్నారు.

అధిక చట్టాలు ఉన్నప్పటికీ పైన చెప్పిన విధంగా గిరిజన భూములు అన్యాక్రాంతమవుతూనే ఉన్నాయి. దీనికి మనం అనేక ముఖ్య కారణాలు చెప్పుకోవచ్చు.

1. చట్టాలలోని లొసుగులు, లోటుపాట్లు

2. చట్టాలను సరిగా అమలు చేయకపోవడం

3. సామాజిక, ఆర్థిక కారణాలు

గిరిజనులపట్ల సానుభూతితో గిరిజనుల భూముల రక్షణకోసం అనేక చట్టాలు చేయబడినట్లు మనం గమనించాం. అయితే ఈ చట్టాలన్నీ పకడ్బందీగా రూపొందించడం కాని, నిరాటకంగా అమలు చేయడం కాని జరుగలేదు. చట్టాలలోని కొన్ని లోసుగులను ఆధారంగా తీసుకుని గిరిజనులను నష్టపరచడానికి, గిరిజనేతరులకు పుష్కలంగా అవకాశాలు లభించాయి. సాధారణంగా గిరిజన ప్రాంతాలలో అలజడులు, ఉద్యమాలు చెలరేగిన నేపధ్యంలో గిరిజనుల రక్షణకోసం చట్టాలు చేయబడ్డాయి. ఈ సమస్యల తీవ్రత తగ్గగానే, చట్టాలను అమలుపరచడంలో శ్రద్ధ కూడా తగ్గిపోయేది. కొన్ని సందర్భాలలో చట్టంలోని కొన్ని భాగాలు గిరిజనుల భూముల రక్షణకోసం ఉద్దేశించబడితే, అదే చట్టంలోని కొన్ని భాగాలు అప్రత్యక్షంగా గిరిజనుల స్థితిని బలహీనపరచాయి. వివిధ భూమార్పిడి చట్టాలు గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించడంలోను అన్యాక్రాంతమయిన భూములను తిరిగి గిరిజనులకు ఇప్పించడంలోను ఏ విధంగా విఫలం కావడం జరిగిందనేది మనం పరిశీలించవచ్చు.

గిరిజనభూముల రక్షణకోసం చట్టాలు చేసిన తరువాత కూడా రికార్డులను తారుమారు చేసి గిరిజనుల భూములను గిరిజనేతరులు ఆక్రమించడం అనేక ప్రాంతాలలో జరిగింది.

BRAOU

23.6 వెట్టి చాకిరి నిర్మూలన చట్టం

వివిధ రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాలలో వెట్టి చాకిరి (Bonded labour) విధానము. వివిధ రూపాలలో నెలకొని వుంది. ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, రాజస్థాన్, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో వెట్టి చాకిరి వివిధ పేర్లతో పిలవబడుతోంది. 1976వ సంవత్సరంలో భారత ప్రభుత్వము వెట్టిచాకిరి విధానము (నిర్మూలన) చట్టాన్ని (Bonded labour system (abolition act 1976) చేసింది. ఈ చట్టం కింద వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు కలిగించడమైనది. ఈ చట్టంలోని 13వ విభాగముల క్రింద జిల్లాస్థాయిలోను, సబ్‌డివిజన్ స్థాయిలోను నిఘా సంఘాలను (Vigilance committees) ను ఏర్పాటు చేసి వాటి ద్వారా వెట్టి కార్మికులను గుర్తించి, విముక్తి చేయడానికి నిర్దేశించడమైనది. విముక్తి చేయబడిన వెట్టికార్మికుల కొరకు కార్మిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక పథకాలు రూపొందించింది. సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థల ఆర్థిక పథకాలకు కూడా విముక్తి పొందిన కార్మికులు అర్హులు.

23.7 అత్యాచార నిరోధక చట్టం

అనుసూచితజాతులు, అనుసూచిత జనజాతులు అత్యాచార నిరోధక చట్టం, 1989 (The scheduled castes and the Scheduled Tribes Prevention of Atrocities Act, no 33 of 1989) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల ప్రజలపై అత్యాచారాలు జరగకుండా చూడడానికి ఉద్దేశించబడింది. ఈ చట్టం క్రింద గిరిజనులపై అత్యాచారాలు జరిపిన వారిని విచారించడానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి శిక్షించడానికి అవకాశం వుంది. అత్యాచారాలు జరిపిన వారికి కఠినమైన శిక్షలు విధించబడతాయి. ఈ చట్టం 14 విధాల చర్యలను నేరాలుగా గుర్తించింది. స్థూలంగా అవి ఈ విధంగా ఉన్నాయి.

1. తినకూడని, అసహ్యకరమైన పదార్థాలను బలవంతంగా తినిపించడం.
2. చెత్త పదార్థాలను, అసహ్యకరమైన పదార్థాలను, (అవమానించడానికి, మానసికంగా గాయపరచడానికి) అవరణలో పడవేయడం.
3. భూమిని ఆక్రమించడం, భూమిని అనుభవించకుండా నిరోధించడం
4. జాతిపేరు మీద అవమానపరచడం, అవహేళన చేయడం
5. త్రాగేనీటిని, నీటివనరులను పాడుచేయడం
6. బహిరంగ ప్రదేశాలలోకి రాకుండా చేయడం
7. ఇంటి నుంచి, ఊరి నుంచి బలవంతంగా వెళ్ళగొట్టడం
8. బట్టలు ఊడదీసి నడిపించడం
9. వెట్టి చాకిరినీ బలవంతం చేయడం
10. ఎన్నికలలో స్వేచ్ఛగా ఓటు చేయనీయకపోవడం
11. తప్పుడు కేసులు బనాయించడం
12. ఉన్నతాధికారులను తప్పుడు సమాచారం యివ్వడం
13. స్త్రీలపై అత్యాచారం చేయడం, అగౌరవంగా ప్రవర్తించడం
14. అధిపత్యాన్ని ఉపయోగించి స్త్రీలను లైంగికంగా లోబరుచుకోవడం.
15. ఇళ్ళు తగులపెట్టడం, ప్రేలుడు పదార్థాల ద్వారా నష్టం కలిగించడం.
16. ఈ చట్టం కింద వచ్చే కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను దాచిపెట్టడం.

BRAOU

షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు జాతుల వ్యక్తుల యెడల పైన చెప్పిన అత్యాచారాలు చేసిన వారికి కఠిన శిక్షలు విధించడమేకాకుండా, ఆస్తులు స్వాధీనం చేసుకోవడానికి అవకాశం ఉంది. ఈ చట్టాన్ని అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వాల భాద్యత. ఈ చట్టాన్ని అమలు చేయడంలో తమ విధులను సరిగా నిర్వర్తించని వారికి ఆరు నెలల నుంచి ఒక సంవత్సరం వరకు జైలు శిక్షకు అవకాశం ఉంది.

23.8 సారాంశం

భారత రాజ్యాంగంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఉద్దేశించబడిన రక్షణలు, హక్కులు, సౌకర్యాలు మొదలైనవి ప్రభుత్వానికి గిరిజనుల పట్ల గల ప్రత్యేక శ్రద్ధను తెలియజేస్తాయి. గిరిజన ప్రాంతాలలో నెలకొని ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా వీటిని రాజ్యాంగంలో పొందుపరచారు. గిరిజనుల రక్షణ కొరకు అనేక చట్టాలు చేయబడినప్పటికి వివిధ కారణాల వల్ల గిరిజనులు వీటివల్ల పూర్తిగా లాభపడడం లేదు. భూమార్పిడి చట్టాలు లోపభూయిష్టంగా ఉండడంవల్ల భూములు కోల్పోయిన గిరిజనులకు పూర్తిగా న్యాయం జరుగడం లేదు. గిరిజనులకు గల రాజ్యాంగపరమైన రక్షణలు, సౌకర్యాలు అమలు జరుగుతున్న విధానాలపై సమీక్షించి నివేదికలు మరియు సలహాలు యివ్వవలసిన గవర్నర్ నివేదికలు, గిరిజన సలహా మండలులు, షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమీషన్ మొదలయినవి చైతన్యవంతం కావాల్సిన అవసరం వుంది. ఇటీవలి రాజ్యాంగాన్ని (94th Amendment) సవరించి షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కమీషన్‌ని రెండుగా విభజించి ప్రత్యేకంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమీషన్‌ను ఏర్పాటు చేయడం ఒక ఆహ్వానించ తగిన చర్య.

23.9 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. గిరిజనుల కోసం భారతరాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రత్యేక అంశాల ప్రాముఖ్యతను విశ్లేషింపుము.
2. రాజ్యాంగంలో 5వ షెడ్యూలు మరియు 6వ షెడ్యూల ఉద్దేశాలను వర్ణింపుము.
3. భూ మార్పిడి చట్టాల అమలుపై ఒక వ్యాసం వ్రాయుము.

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. వెట్టి చాకిరి నిర్మూలన
2. షెడ్యూలు కులాలు మరియు తెగల అత్యాచార నిరోధక చట్టం.

23.10 చదవవలసిన పుస్తకాలు

1. Chaudhari B. 1982 : Tribal Development in India New Delhi : D.K. Publishers and Distributors (Ed) 1972
2. Dubey S.N. & Ratna Murdia (eds) 1977 : Land Alienation and Restoration in Tribal Communities in India. Bombay : Himalaya
3. Haimendorf C.V.F. 1982 : Tribes of India : Struggle for Survival.
3. Mohan Rao. K. 1999 : Tribal Development in Andhra Pradesh, Problems, Performance and Prospects, Hyderabad : Book Links.
5. Singh K.S. : Tribal Situation in India simla : 11 As
6. Venkata Rao .P. 2002 : ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సమస్యలు, సంక్షేమం, హైదరాబాద్: తెలుగు అకాడమి.
7. Verma R.C. 1990 : Indian Tribes through ages : New Delhi : Publication Division : Govt. of India
8. Vidyarthi L.P. (ed) 1986 : Applied Anthropology in India, Allahabad : Kitab Mahal

BRAOU

భాగం- 24 : భారతదేశంలోని గిరిజనులు : ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి

విషయక్రమం

24.0 లక్ష్యాలు

24.1 పరిచయం

24.2 గిరిజన ఆర్థిక వ్యవస్థాపన

24.3 ఆర్థికాభివృద్ధి పథకాలు

24.4 ఆర్థికాభివృద్ధి పథకాల పనితీరు

24.5 విస్తృత బహు ప్రయోజన సహకార సంస్థలు (లాంప్స్)

24.6 పథకాల అమలులో సాంస్కృతిక, పరిపాలన పరమైన అవరోధాలు

24.7 గిరిజనులు - విద్య

24.7.1 గిరిజనులలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు

24.7.2 గిరిజనులు విద్యాపరంగా వెనుకబడి ఉండడానికి కారణాలు

24.8 సారాంశం

24.9 నమునా పరీక్షా ప్రశ్నలు

24.10 చదవవలసిన పుస్తకాలు

24.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- గిరిజనులు ఆర్థికంగా మరియు విద్యాపరంగా వెనుకబడి ఉండడానికి కారణాలను వివరించగలరు,
- గిరిజనులలో ఆర్థికాభివృద్ధికి, విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అవి అమలుజరుగుతున్న తీరును చర్చించగలరు;

24.1 పరిచయం

గిరిజనులను జాతీయ జనజీవన స్రవంతిలో మిళితం చేయాలన్న లక్ష్యం నెరవేరాలంటే గిరిజనుల ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి జరగాలి. వ్యవసాయం, అటవీ ఫలసాయము, పోడు వ్యవసాయము ప్రధానాధారాలుగా గల గిరిజన ఆర్థిక జీవనము అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ఉంది. పురాతనమయిన వ్యవసాయ పద్ధతులతో కొండ ప్రాంతాలు మరియు మిట్ట ప్రాంతాలలో వర్షాధార పంటలు పండించే గిరిజనులు అతి తక్కువ ఫలసాయాన్ని పొందుతున్నారు. అటవీ చట్టాలు, పోడు వ్యవసాయంపై నిషేధాలు, తగ్గిపోతున్న అటవీ ఫలసాయం వారిని కృంగదీస్తున్నాయి. భూముల అన్యాక్రాంతత, ఋణగ్రస్తత పైన చెప్పినవాటికి తోడవుతున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించడానికి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఆధునిక యుగంలో మనగలగాలంటే విద్య యొక్క అవసరం ఎంతయినా వుంది. అభివృద్ధి సూచకాలలో ఆదాయంతోపాటు విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిలద్రొక్కుకోవడానికి విద్య అవసరము. విద్యకు, ఆర్థిక స్థితిగతులకు అతి దగ్గర సంబంధం ఉంది. కనుక గిరిజనుల ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధిల కోసం చేపట్టబడిన అనేక పథకాలను ఇక్కడ మనం పరిశీలిద్దాం.

BRAOU

24.2 గిరిజన ఆర్థిక వ్యవస్థాపన

గిరిజన సముదాయాలను వారి ఆర్థిక వ్యవస్థల ఆధారంగా ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

1. వేట, ఆహార సంగ్రాహకులు
2. మారక వ్యవసాయదారులు
3. స్థిర వ్యవసాయదారులు
4. పశు పోషకులు
5. వృత్తి పనివారు

అయితే వివిధ సముదాయాలు తమ ప్రధాన వృత్తితోపాటు అనుబంధ వృత్తులు కూడా అనుసరిస్తారు. స్థూలంగా చూస్తే అన్ని గిరిజన సముదాయాలలోను మనం ఇప్పుడు స్థిర వ్యవసాయాన్ని చూడవచ్చు. ఇదే విధంగా ఏజన్సీ ప్రాంతంలో నివసించే గిరిజనులందరు అటవీ ఫలసాయాన్ని సేకరించడంపై కొంత ఆధారపడతారు. చేపలు పట్టడం, వేటాడడం ద్వారా కూడా తమ ఆహార అవసరాలు తీర్చుకుంటారు. గిరిజన సముదాయాలు ఆర్థికంగా బలహీనమైనవి. వారు పండించేపంట, సమకూర్చుకునే అటవీ ఫలసాయం వారి అవసరాలకు మాత్రం సరిపోతుంది. స్థిర వ్యవసాయదారుల పరిస్థితి కొంత మెరుగుగా ఉంటుంది. రుణభారం గిరిజన ఆర్థిక వ్యవస్థాపన ముఖ్యలక్షణం. భారతదేశంలో 1991 జనాభా లెక్కల ప్రకారం 87 శాతం గిరిజనులు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో 54.43 శాతం వ్యవసాయదారులుగాను, 32.67 శాతం వ్యవసాయ కార్మికులుగాను ఉన్నారు. వ్యవసాయదారులలో ఎక్కువమంది (43%) ఉపాంతభూములను (Marginal Holdings), సన్నకారు భూములను(Small holdings) (24%) కలిగి ఉన్నారు. గిరిజన ఆర్థిక వ్యవస్థాపన ముఖ్యంగా వ్యవసాయం మరియు అడవులపై ఆధారపడి ఉంది. భూములు అన్యాక్రాంతమవడం (land alienation) అడవుల వినియోగంపై ఉన్న నిషేధాలు గిరిజనుల ఆర్థిక పరిస్థితిని ప్రభావితం చేసాయి.

B.R.A.O.U

24.3 ఆర్థికాభివృద్ధి పథకాలు

స్వాతంత్ర్యానంతరం గిరిజనుల ఆర్థికాభివృద్ధికి వివిధ ప్రభుత్వ సంస్థల ద్వారా అనేక చర్యలు చేపట్టబడ్డాయి. రెండవ పంచవర్ష ప్రణాళికలో బహుళార్థ సాధక ప్రాజెక్టులు, మూడవ పంచవర్ష ప్రణాళికలో గిరిజన అభివృద్ధి బ్లాకులు, నాల్గవ ప్రణాళికలో Pilot projects, ఐదవ ప్రణాళికలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు, M.A.D.A. P.T.G. Programme ద్వారా వివిధ అభివృద్ధి పథకాలు చేపట్టబడ్డాయి. జనాభాలో ఎక్కువమంది గిరిజనులు వ్యవసాయంపై ఆధారపడి ఉండడం వలన వ్యవసాయానికి ఎక్కువగా నిధులను కేటాయించాయి. గిరిజనుల ఆర్థికాభివృద్ధికోసం చేపట్టబడిన చర్యలలో భూమి, నీటి వనరుల పరిరక్షణ (Soil and water conservation) చిన్న నీటిపారుదల (Minor irrigation) , పశు సంబంధిత వనరుల అభివృద్ధి (upgradation of stock) పాడి పరిశ్రమ, స్వయం ఉపాధి పథకాలు, వివిధ వృత్తులకోసం తరిఫీదు (Training) మొదలయినవి ఉన్నాయి.

వివిధ పథకాల ద్వారా ఎరువులు, అధికోత్పత్తి సాధించే విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందచేయబడ్డాయి. వ్యవసాయానికి అవసరమైన పశువుల కొనుగోలుకు, భూముల అభివృద్ధి (Land Reclamation) కి వివిధ సంస్థల ద్వారా ఋణాల మంజూరుకు ఏర్పాటు ఉంది. పాడు వ్యవసాయదారులకు పండ్లతోటల పెంపకం, ఇతర వ్యాపార పంటలు మొదలయిన ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పించబడ్డాయి. అనాస, జీడిమామిడి, మామిడి మొదలైన తోటలు, (Horticulture) మల్బరీ, కాఫీ మొదలైన వ్యాపార పంటలు ప్రోత్సహించబడ్డాయి. ముఖ్యంగా మారక వ్యవసాయదారుల కోసం యివి ఉద్దేశించబడ్డాయి. ఋణ, నిత్యావసర వస్తువుల అవసరాలను తీర్చడానికి సహకార సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. ఉపాధి అవకాశాల కల్పనకు చేతివృత్తులు, గృహ పరిశ్రమలు ప్రోత్సహించ బడ్డాయి. స్వయం సహాయక సంఘాలు (self help groups) ద్వారా మహిళలకోసం ఉపాధి పథకాలు

చేపట్టబడుతున్నాయి. పొదుపును ప్రోత్సహించి చైతన్యాన్ని కలుగజేయడం సంఘాల లక్ష్యం. గ్రామీణ ప్రాంతాలలో స్త్రీలు మరియు పిల్లల అభివృద్ధి (Dwacra) పథకం చెప్పదగిన లక్ష్యాలను సాధించింది. గిరిజనుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అనేక ఆర్థికాభివృద్ధి పథకాలలో వారికి నూరుశాతం రాయితీ (subsidy) కల్పించడం జరిగింది. వివిధ రాష్ట్రాలలో అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి సంస్థ (International fund for Agricultural Development) సహాయంతో వెనుబడినా, పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనుల కోసం పథకాలు చేపట్టబడ్డాయి. దారిద్ర్యాన్ని తగ్గించడం , ఆహార కొరత లేకుండా చూడటం (Food Security) , ప్రాకృతిక, మానవ వనరులు అభివృద్ధి లక్ష్యాలుగా పథకాలు అమలు చేయబడ్డాయి. ముఖ్యంగా ప్రజాభాగస్వామ్యంతో (participatory) ప్రజలే వారికి అనువయిన పథకాలు రూపొందించుకొని, అమలు చేయడం అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి సంస్థ (IFAD) పథకాల ప్రత్యేకత.

24.4. ఆర్థికాభివృద్ధి పథకాల పనితీరు

వివిధ పంచవర్ష ప్రణాళికలలో గిరిజనాభివృద్ధికి కేటాయించబడిన నిధులు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. వివిధ నిపుణుల నివేదికలు, పరిశోధనా ఫలితాలను దృష్టిలో ఉంచుకుని అనేక నూతన పథకాలు రూపొందించబడ్డాయి. గిరిజనుల తలసరి ఆదాయం మరియు ఇతర అభివృద్ధి సూచకాలలో అభివృద్ధి సాధించబడింది. అయితే గిరిజనులకు, గిరిజనేతరులకు గల అంతరాలు తగ్గుముఖం పట్టలేదు. ఇటీవలి కాలంలో సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థల పనితీరు అధ్యయనం చేసిన ప్రణాళిక సంఘం వారి విలువ మదింపు నివేదిక (Evaluation Report on I.T.D. Ps; Planning Commissions 1997) ఈ క్రింది అంశాలను గమనించింది. చాలా మంది గిరిజనులు తమ ఆర్థిక పరిస్థితి మెరుగుగా ఉందని భావిస్తున్నారు. ఉత్పత్తి వనరులు, సాధనాలు, రవాణా, విద్యుత్, పాఠశాలలు మొదలయినవి అభివృద్ధి చెందాయి. అయితే గిరిజనేతరులతో పోలిస్తే ఈ అభివృద్ధి సరిపోదు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే గిరిజన ప్రాంతాలలో 37% బీదరికం ఎక్కువగా వుంది. కార్యక్రమాలను గిరిజనులకు చేరవేసే వ్యవస్థ (Delivery system) సమర్థవంతంగా (effective) లేదు. చాలా మంది గిరిజనులు, ఆధునిక వ్యవసాయపద్ధతులు, అధికోత్పత్తి నిచ్చే విత్తనాలు, రసాయన ఎరువులు, క్రిమి సంహారకాలు వాడుతున్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు (I.T.D.P లు) పెద్ద మొత్తంలో నిధులను పైన చెప్పబడిన వాటికి కేటాయించినప్పటికీ, అధిక సంఖ్యలో గిరిజనులు వీటిని వ్యాపారుల దగ్గర ఖరీదు చేస్తున్నారు.

BRAOU

24.5 విస్తృత బహుప్రయోజన సహకారా సంస్థలు (LARGE SCALE MULTIPURPOSE COOPERATIVE SOCIETIES (LAMPS)

గిరిజనులకు ఋణసౌకర్యం కలిగించడానికి, వ్యాపార అవసరాలు తీర్చడానికి Lamps పనిచేస్తున్నాయి. వీటి యొక్క ముఖ్య లక్ష్యాలు

1. గిరిజనుల వ్యవసాయ ఉత్పత్తులను, అటవీ ఫలసాయాన్ని కొనడం.
2. నిత్యావసర వస్తువులు, వ్యవసాయానికి అవసరమయిన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడం.
3. ఉత్పత్తి కార్యక్రమాలకు, దైనందిన అవసరాలకు కావలసిన ఋణాలను లభింపజేయడం.

అంతకు ముందు పని చేస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను సమీకృతం చేసి Lamps ఏర్పాటు చేయబడ్డాయి. కొన్ని రాష్ట్రాలలో నూతనంగా Lamps ఏర్పాటు చేయబడ్డాయి. దగ్గరగా వున్న గ్రామాలకు పదివేల ఎకరాల వ్యవసాయ భూమి, పదివేల జనాభా ఉండి, చిన్న తరహా ఋణాలకు (short term credit) 51 లక్షల రూపాయల అవసరం (potential) ఉంటే ఇవి ఏర్పాటు చేయబడ్డాయి. National Bank for agriculture and Rural Development ఈ Lamps కు అనేక విధాలుగా ఉపయోగపడుతోంది. వివిధ రాష్ట్రాలలో LAMPS సంఖ్య క్రమంగా పెరిగింది. ఎక్కువ శాతం LAMPS మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్,

మహారాష్ట్ర మరియు ఒరిస్సా రాష్ట్రాలలో వున్నాయి. LAMPS యొక్క సంఖ్య , సభ్యుల సంఖ్య, సభ్యుల వాటా (share) పెరుగుతున్నప్పటికీ, తీర్చబడని ఋణాల సంఖ్య LAMPS ను కృంగదీస్తోంది. అన్ని LAMPS ఇచ్చిన ఋణాలు తిరిగి తీర్చబడకపోవడం అన్న సమస్యను ఎదుర్కొంటున్నాయి. వనరుల సమస్య, ఎన్నికలు సకాలంలో జరగకపోవడం, రవాణా మరియు వ్యవస్థాపిత ఖర్చు అధికంగా ఉండడం, సకాలంలో గిరిజనుల ఋణ అవసరాలు తీర్చలేకపోవడం, ఇతర సంస్థల నుంచి, వ్యాపారుల నుంచి పోటీ మొదలయినవి LAMPS యొక్క పనితీరును ప్రభావితం చేస్తున్నాయి.

24.6 పథకాల అమలులో సాంస్కృతిక పరిపాలనాపరమైన అవరోధాలు

మొదటి పంచవర్ష ప్రణాళిక నుంచి గిరిజనుల ఆర్థిక, సామాజిక వికాసానికి ప్రభుత్వ అధ్వర్యంలో వివిధ శాఖలు, సంస్థలు అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు జరుపుతున్నాయి. గిరిజనుల అభివృద్ధికోసం వివిధ పంచవర్ష ప్రణాళికలలో నిధుల కెటాయింపు కూడా క్రమేణా పెరిగింది. అయినప్పటికి గిరిజనేతరులతో పోల్చుకుంటే గిరిజనులు వివిధ అభివృద్ధి సూచకాలలో వెనుకబడి ఉన్నారు. పాఠశాల సౌకర్యాలు ఉన్న పిల్లలను బడికి పంపకపోవడం, వైద్య సదుపాయాలు ఉన్నప్పటికి మంత్రతంత్రాల మీద ఆధారపడడం, వ్యవసాయం, పశుపోషణలలో నూతన పద్ధతులను స్వీకరించకపోవడం ఉదాహరణలుగా చూపించడం జరుగుతుంది. అయితే పై విషయాలలో గిరిజనులు చూపే వైఖరికి వివిధ సాంస్కృతిక , సామాజిక అంశాలు కారణాలుగా చెప్పవచ్చు.

బలమైన ఆచార వ్యవహారాలు

తరతరాలుగా గిరిజనులు తమ జీవన విధానాన్ని ప్రత్యేకమైన ఆచారాలతోను, కట్టుబాట్లతోను, నమ్మకాలతోను స్థిరపరచుకున్నారు. ప్రకృతి శక్తులను ప్రార్థిస్తే వాటి కరుణాకటాక్షాలవల్ల తమ అవసరాలు తీరతాయన్న ఆలోచన వారి జీవన విధానంలో ఒక ముఖ్యమైన అంతర్భాగం.

వివిధ గిరిజన ప్రాంతాలలో చేపట్టబడ్డ పథకాలు, కార్యక్రమాలు గిరిజనుల స్థితిగతులను మార్చడానికి ఉద్దేశించబడ్డాయి. వారి పద్ధతులను, అలవాట్లను, జీవన విధానాన్ని మార్చడం అభివృద్ధి కార్యక్రమాల ముఖ్యోద్దేశం. అయితే తరతరాలుగా వస్తున్న పద్ధతులను, ఆచారాలను విడనాడడానికి గిరిజనులు అంతగా ఉత్సాహం చూపకపోవడం సహజమే.

మతపరమైన నమ్మకాలు, సామాజికపరమైన అంశాలు, అలవాట్లు, అభిరుచులు

మతపరమైన నమ్మకాలు వివిధ గిరజన సముదాయాలలో ఆరోగ్యం, వ్యవసాయం వంటి అంశాలలో నూతన పద్ధతులను అవలంబించడానికి ముఖ్య అవరోధాలుగా ఉన్నాయని గిరిజన సమస్యలపై వెలువడిన అధ్యయనాలు సూచించాయి. సాంఘికపరమైన అలవాట్లు, కట్టుబాట్లు అభివృద్ధి కార్యక్రమాల స్వీకారానికి, వాటినుంచి లబ్ధిని పొందడానికి అనేక సందర్భాలలో అడ్డంకులుగా నిలిచాయి. వ్యవసాయంలో అధిక ఉత్పత్తినిచ్చే సంకరజాతి విత్తనాలను స్వీకరించకపోవడానికి ఒక ముఖ్య కారణం ఏమిటంటే అటువంటి విత్తనాల నుంచి వచ్చిన పంట బలాన్ని ఇవ్వదని, పండుకుని తినడానికి రుచిగా ఉండదని అభిప్రాయ పడటమే. అంటే ప్రజలకు గల అలవాట్లు, అభిరుచులు, నమ్మకాలు నూతన పద్ధతుల పట్ల ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేస్తాయని ఇక్కడ గమనించాలి.

స్థానిక పరిస్థితులకు అనుగుణంగా లేని కార్యక్రమాలు

గిరిజన ప్రాంతాలలో పరిస్థితుల మీద అవగాహన లేకుండా నూతన పద్ధతులను ప్రవేశపెడితే ఆశించిన ఫలితాలు రాకపోవడానికి అనేక ఉదాహరణలున్నాయి. అధిక దిగుబడిని యిస్తాయని గిరిజనుల చేత వేయించిన పంటలు ఆ ప్రాంతంలో వాతావరణం, భౌగోళిక పరిస్థితులకు తట్టుకోలేక విఫలం చెందడం చాలా చోట్ల జరిగింది.

ప్రభుత్వాధికారులంటే భయం

అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి గిరిజనులు ముందుకు రాకపోవడానికి ఒక కారణం ప్రభుత్వ అధికారులకంటే

BRAOU

వారి పరిపాలనా పద్ధతులకంటే వారికి గల భయం, అనుమానం. నూతన పద్ధతులు అవలంబించడానికి గిరిజనులు ఉత్సాహం చూపించకపోవడం ఒక విచిత్రమనుకోకూడదు. తరతరాలుగా కలిగిన ఫలితంగా ఒక జాతి జీవిన విధానం ఏర్పడుతుంది. దీనికి భిన్నంగా ప్రభుత్వం పథకాలు తయారు చేస్తే అవి విజయవంతం కానేరవు. జీవిత విధానానికి అనుగుణంగా ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు సత్ఫలితాలను పొందవచ్చు. గిరిజన సముదాయాల సంస్కృతిని, పరిస్థితులను అర్థం చేసుకుని వారి అభివృద్ధికి కృషి చేయవలసి ఉంటుంది.

అధికార యంత్రాంగం పాత్ర

గిరిజనాభివృద్ధి పథకాలు విజయవంతం కావడంలో సాంస్కృతిక, సామాజిక అంశాలేకాక పథకాలు అమలు జరిగిన తీరు, పరిపాలనా పరమైన సాదక బాధకాలు కూడా ముఖ్యపాత్ర వహిస్తాయి. గిరిజన ప్రాంతాల ప్రత్యేకమైన సాంస్కృతిక, సామాజిక లక్షణాలు, భౌగోళిక పరిస్థితులు, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉండటం వంటి పరిస్థితుల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాల నిర్వాహకులకు కేవలం ఉద్యోగ రీత్యా మాత్రమే కాకుండా అభివృద్ధిపట్ల చిత్తశుద్ధితో లక్ష్యసాధనకు కట్టుబడి బాధ్యతతో పనిచేసే అధికారులు, ఉద్యోగుల అవసరం ఉంటుంది.

అభివృద్ధి కార్యక్రమాల సిబ్బంది ఎక్కువమంది గిరజనేతరులు అవడం వల్ల వారికి గిరిజనుల పరిస్థితులపై అవగాహన లేకపోవడం, ఆసక్తి లేకపోవడం జరుగుతుంది. గిరిజనుల కన్న తాము అధికులమనే భావన ఉన్నవారు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించలేరు.

గిరిజన ప్రాంతాలకు వచ్చే అధికారులు చాలామంది సంక్షేమ పథకాలను సంబంధించిన ఇతర శాఖల నుండి ఉపనియామకం (Deputation) మీద వచ్చి కొంతకాలం ఉండి వెళ్ళిపోతారు. కొంతమంది అధికారులు ఇతర ప్రాంతాలలో సమర్థవంతంగా పనిచేయకపోవడం వల్ల వారికి ఒక విధమైన శిక్ష కింద (Punishment postings) గిరిజన ప్రాంతాలకు బదిలీపై వస్తారు. ఇటువంటి పరిస్థితులలో అధికారులు, వారి సిబ్బంది గిరిజనుల సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధించడానికి అనే లక్ష్యాన్ని పక్కనపెట్టి ఏదో పనిచేస్తున్నట్లు, ఎంతవరకు అవసరమో అంతవరకే తమ నిధులను నిర్వర్తిస్తారు. సులువుగా పోగలిగే రహదారి ప్రక్క గ్రామాలలో కార్యక్రమాలు అమలు చేసి వాహనాలలో వచ్చిపోయే అధికారుల దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. ఈ విధంగా అభివృద్ధి పథకాల ఫలితాలు సాధారణ బీద గిరిజనులను, రవాణా సౌకర్యాలు అంతగా లేని గ్రామస్తులకు తక్కువగా చేరతాయి. వివిధ శాఖల ఉద్యోగుల మధ్య సమన్వయం లేకపోవడంవల్ల, గిరిజనాభివృద్ధి పథకాల అమలులో అనేక సమస్యలు తలెత్తుతాయి. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల ద్వారా ఈ పరిస్థితి కొంతవరకు సరిచేయబడింది. కార్యక్రమాలను అమలుచేసిన తరువాత దీని బాగోగులు పట్టించుకునేవారు లేకపోవడం ఒక సమస్యగా అనేక అధ్యయనాలు గుర్తించాయి. గిరిజనాభివృద్ధి పథకాల ప్రారంభదశలో సిబ్బంది విస్తరణ (Extention) పద్ధతులపై ఎక్కువ ప్రధాన్యత యిచ్చేవారు. గ్రామస్తులను కలసి వారికి నచ్చచెప్పి ఆధునిక వ్యవసాయ, ఆరోగ్య విధానాలను ప్రచారం చేయడం ఒక ముఖ్య అంశంగా ఉండేది. వ్యక్తులను, కుటుంబాలను ముఖా ముఖి కలసి వారికి అవసరమైన రీతిలో సలహాలు, సూచనలు యివ్వడం ఒక అంశంగా యుండేది. క్రమేణా ఇవిఅన్ని మందగించి తమ తమ శాఖలను నిర్ణయించబడ్డ లక్ష్యాలను ఎలాగైనా సాధించినట్లు కనబరిచేందుకు అధికారులు, సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

అభివృద్ధి, భావ ప్రసరణ (Communication)

గిరిజన అభివృద్ధి పథకాలు విజయవంతం కావాలంటే విస్తరణ పద్ధతుల తరువాత సమాచార సాధనాలు అత్యావశ్యకము. రవాణా సౌకర్యాలు గల గిరిజన గ్రామాలు ఎక్కువగా అభివృద్ధి చెందినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అక్షరాస్యత తక్కువగా ఉన్న గిరిజన ప్రాంతాలలో వార్తా పత్రికలు, పుస్తకాల కన్నా సినిమాలు, రేడియో వంటి సాధనాలు, ఎక్కువగా ఉపయోగకరం. గిరిజన ప్రాంతాల్లో జరిగే వారపు సంతలు (Weekly shandies) సమాచార ప్రసరణలో ముఖ్య పాత్ర వహిస్తాయి. జానపద సమాచార సాధనాలు (Folk media) ఉపయోగించి స్త్రీ విద్య, అక్షరాస్యత, పొదుపు, కుటుంబ నియంత్రణ మొదలయిన అంశాలు గిరిజనులలో ప్రచారం చేయడం జరుగుతుంది. పై సమాచార సాధనాలన్ని అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి సమాచారాన్ని గిరిజనులకు అందిస్తున్నప్పటికీ, వీటిని మరింతగా ఉపయోగించవలసిన అవసరం ఉంది.

BRAOU

24.7 గిరిజనులు - విద్య

భారతదేశంలో సాధారణ జనాభాలో పోల్చుకుంటే గిరిజనులలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉంటుంది. గిరిజన స్త్రీలలో అక్షరాస్యుల సంఖ్య ఇంకా తక్కువ. గిరిజన ప్రాంతాలలో పాఠశాలలకు వెళ్ళవలసిన వయసులో ఉన్న పిల్లలను పాఠశాలకు పంపకపోవడం (Non Enrollment) చాలా ఎక్కువ. పాఠశాలలో చేరిన పిల్లలు ఉత్తీర్ణులై పై తరగుతులకు వెళ్ళకపోవడం, తరువాత క్రమేణా పాఠశాలలను వదలడం జరుగుతుంది. పాఠశాలలో చేరినవారిలో కూడా క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్ళేవారి సంఖ్య తక్కువగా ఉండడం కూడా ఒక చెప్పుకో తగ్గ సమస్య. కొన్ని జాతుల స్త్రీలలో అక్షరాస్యత అసలు లేనట్లే చెప్పుకోవచ్చు. దేశంలోని ఈశాన్య భాగం లోను, మరికొన్ని గిరిజన ప్రాంతాలలో క్రిస్టియన్ మిషనరీల కృషి వల్ల విద్యావ్యాప్తి బాగా జరిగింది.

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో షెడ్యూల్డ్ తెగల జనాభా

జనాభా శాతం, అక్షరాస్యత (1991 జనాభా లెక్కల ప్రకారం

క్రమ సంఖ్య	రాష్ట్రం	షెడ్యూల్డ్ తెగలు	మొత్తం జనాభాలో షెడ్యూల్డు తెగల జనాభా శాతం	అక్షరాస్యత శాతం
1.	ఆంధ్రప్రదేశ్	41,99,481	6.31	17.17
2.	అరుణాచల ప్రదేశ్	5,50,351	63.58	34.45
3.	అస్సామ్	28,74,441	12.82	19.16
4.	బీహార్	66,16,914	7.66	26.78
5.	గోవా	376	0.03	--
6.	గుజరాత్	61,61,775	14.92	36.45
7.	హర్యానా	--	--	--
8.	హిమాచలప్రదేశ్	2,18,349	4.22	47.09
9.	జమ్ము కాశ్మీర్	--	--	--
10.	కర్నాటక	19,15,691	4.26	36.01
11.	కేరళ	3,20,967	1.10	57.22
12.	మధ్యప్రదేశ్	1,53,99,034	23.27	21.54
13.	మహారాష్ట్ర	73,18,281	9.27	36.79
14.	మణిపూర్	6.32,173	34.40	53.63
15.	మేఘాలయ	15,17,927	85.52	46.71
16.	మిజోరామ్	6.53,565	94.78	82.75
17.	నాగాలాండ్	10,60,822	87.76	60.59
18.	ఒరిస్సా	70.32,214	22.21	22.31
19.	పంజాబ్	--	--	--
20.	రాజస్థాన్	54.74,881	12.44	19.44

BRAOU

21.	సిక్కిం	90,901	22.41	59.01
22.	తమిళనాడు	5,74,194	1.03	27.89
23.	త్రిపుర	8,53,345	30.94	40.37
24.	ఉత్తర ప్రదేశ్	2,87,901	0.21	35.70
25.	పశ్చిమ బెంగాల్	38,08,760	5.59	27.78
	కేంద్ర పాలిత ప్రాంతాలు			
1.	అండమాన్ నికోబార్ దీపులు	26,770	9.61	56.62
2.	చండీఘర్	--	--	--
3.	గోద్రా, నాగర్, హవేలీ	1,09,380	78.98	26.21
4.	డామన్, డయ్యు	11,724	11.76	52.70
5.	ఢిల్లీ	--	--	--
6.	లక్షద్వీప్	48,163	92.31	60.58
7.	పాండిచ్చేరి	--	--	--
	భారత్	6,77,58,380	8.08	29.60

24.7.1 గిరిజనులలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు

గిరిజనులలో విద్యావ్యాప్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలను చేపట్టాయి. ఆశ్రమ, గురుకుల పాఠశాలల స్థాపన, పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు సరఫరా, ఉన్నత విద్యాభ్యాసం చేసే వారికోసం పదవ తరగతి తరువాత ఇచ్చే స్కాలర్‌షిప్‌లు ఇందులో చెప్పుకోతగినవి. ఆశ్రమ పాఠశాలలవల్ల విద్యార్థులకు పాఠశాల గిరిజ వాతావరణంలోనే ఉండి అధ్యాపకుల పర్యవేక్షణలో చదువుకోవడంవల్ల ఎక్కువగా లాభం చేకూరింది. గిరిజనుల విద్యాభివృద్ధికి ఇటీవల తీసుకున్న చర్యలలో గిరిజన అధ్యాపకుల నియామకం చెప్పుకోతగినది. తగినంతమంది గిరిజన అధ్యాపకులను నియమించడంకోసం అధ్యాపకులకు విద్యార్హతలు సడలించడం జరిగింది. కొన్ని ముఖ్యమైన గిరిజన భాషలలో ప్రాథమిక తరగతులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలను తయారు చేయడానికి కూడా ప్రయత్నం జరిగింది. పయోజన విద్య ద్వారా తల్లితండ్రులకు విద్యకు గురించిన ఆవశ్యకత, అవగాహన కలగచేయడం జరిగింది.

ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలవలన, గిరిజనులలో క్రమేణా అక్షరాస్యతా శాతం పెరిగింది. పాఠశాలలకు వెళ్ళేవారి సంఖ్య పెరిగినప్పటికీ విద్యారంగంలో గిరిజనులకు, గిరిజనేతరులకు గల అంతరాలు తగ్గలేదు. ఒరిస్సా, రాజస్థాన్, వంటి రాష్ట్రాలలో ఈ అంతరాలు స్పష్టంగా చూడవచ్చు. పురుషులకు, స్త్రీలకు గల అంతరాలు కూడా కొనసాగుతున్నాయి. ఉన్నత విద్యారంగంలో, సాంకేతిక విద్యారంగంలో గిరిజనులు బాగా వెనుకబడివున్నారు. ఇదే విధంగా వివిధ గిరిజన జాతుల మధ్య కూడా విద్యావ్యాప్తి ఒకే విధంగా జరుగలేదు.

24.7.2 గిరిజనులు విద్యాపరంగా వెనుకబడి ఉండడానికి కారణాలు

ఆర్థికపరమైన యిబ్బందులు

విద్యావ్యాప్తిలో తల్లితండ్రుల ఆర్థిక స్థోమత ఒక ముఖ్యమైన కారణం. గిరిజన జాతులలో దారిద్ర్య రేఖకు కింద ఉన్నవారి సంఖ్య సాధారణ జనాభాకంటే ఎక్కువ. కుటుంబ అవసరాల దృష్ట్యా పిల్లలు చిన్నతనం నుంచి

BRAOU

పనులకు వెళ్ళవలసి ఉంటుంది. ప్రతిదినం ఆహారం కోసం కష్టపడవలసిన పరిస్థితులలో చదువుకోవడం ఒక విలాసంలా కనబడుతుంది. పాఠశాలలో చేరి ఉత్తీర్ణులు కాకుండా తిరిగి ఇళ్ళకు వచ్చి అటు వ్యవసాయానికి, ఇటు ఉద్యోగానికి పనికిరాని వారిని ఉదాహరణగా చూస్తూ కొంతమంది గిరిజనులు తమ పిల్లలను పాఠశాలకు పంపడానికి వెనుకడుగు వేస్తారు. పాఠశాల విద్యకు ప్రధమంగా వస్తున్న గిరిజన బాలబాలికలు విద్యా విషయంలో వెనుకబడి వుంటారు. విద్య ఆవశ్యకత అంతగా తెలియని కుటుంబం నుంచి తగినంతగా ప్రోత్సాహం ఉండదు. చాలా గిరిజన జాతులలో చిన్న వయస్సులో పెళ్ళిళ్ళు చేసుకునే ఆచారం వల్ల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు చదువు మాని వేయడం జరుగుతుంది.

అధ్యాపకులు, పాఠ్యాంశాలు

గిరిజన ప్రాంతాలల్లో అర్హత ఉన్న, శిక్షణ పొందిన అధ్యాపకుల కొరత ఉంది. ఎక్కువ మంది అధ్యాపకులు గిరిజనేతరులు కావడం వల్ల వారికి గిరిజనుల పిల్లలపై అంత ఆదరణ ఉండదు.

పాఠ్యాంశాలలో కూడా గిరిజన సంస్కృతి, సమాజం, పర్యావరణం మొదలైన అంశాలు లేకుండా వారికి తెలియని సుదూర ప్రాంతాల వ్యక్తుల గురించి, సమాజం గురించి ఉంటాయి. గిరిజన విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలలో భాషా సమస్య కూడా ఒకటి.

పాఠశాలలకు సంబంధించిన యిబ్బందులు

గ్రామానికి, పాఠశాలలకు మధ్యగల దూరం, సరైన రహదారులు, ప్రయాణ సౌకర్యాలు లేకపోవడం అవరోధాలుగా ఉంటాయి. ఈ పాఠశాలలకు యిచ్చే సెలవులు గిరిజనుల పండుగలకు, వ్యవసాయ పనులకు అనుగుణంగా ఉండవు. పాఠశాలకు సరైన భవనాలు, బోధనా పరికరాలు లేకపోవడం కూడా ఒక సమస్య.

గిరిజన ప్రాంతాలలో విద్యాభివృద్ధి - మానవ శాస్త్రజ్ఞుల పాత్ర

గిరిజన అధ్యయనాలలో నిష్ణాతులయిన మానవ శాస్త్రవేత్తలు గిరిజనులలో విద్యాభివృద్ధికి అనేక సలహాలు, సూచనలు చేసారు. 1948వ సంవత్సరంలో మదరాసు ప్రెసిడెన్సిలోని గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసిన అయ్యప్పన్ అక్షరాస్యత, వృత్తి విద్య పాఠశాలలు మొదలయిన అంశాలపై సూచనలు చేసారు. గిరిజనుల్లో విద్యాబోధన మాతృబాషలో జరగాలని ఎమ్.ఎన్. బాసు అభిప్రాయపడ్డారు. గిరిజన భాషల అధ్యయనం అవసరమని ఆయన సూచించారు. గిరిజనుల్లో విద్య ప్రాముఖ్యతను అధ్యనం చేసిన కె.పి. చటోపాధ్యాయ గిరిజన ప్రాంతాలలో విద్యకు, వ్యవసాయానికి అనుసంధానం చేయాలని భావించారు. ఎన్.కె. దాస్ గుప్తా సంతాల్ జాతిలో విద్య, వారి జీవన విధానానికి, సామాజిక స్థితిగతులకు, మతానికి ముడిపడి ఉందని తెలిపారు. గోండులలో విద్యావ్యాప్తికి హైమండార్ఫ్ పథకాలు అమలు జరిపారు. గోండు భాషలలో బోధన జరిగేలా చూసారు. గిరిజనుల్లో, మిక్కిలి వెనుకబడిన జాతులపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఎల్.ఆర్. ఎన్. శ్రీవాత్సవ సూచించారు. గిరిజనుల విద్యాభ్యాసానికి గల అవరోధాలను అధ్యయనం చేసిన మానవ శాస్త్రవేత్తలు, వివిధ సమస్యలను విశ్లేషించి, ఆశ్రమ పాఠశాలలు, మాతృభాషలో విద్యాబోధన, మొదలయిన చర్యల అమలుకు దోహదపడ్డారు.

24.8 సారాంశం

గిరజనుల ఆర్థికాభివృద్ధికి, విద్యాభివృద్ధికి భారత ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంది. వివిధ పంచవర్ష ప్రణాళికలలో విభిన్న సంస్థల ద్వారా అనేక పథకాలను చేపట్టడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో పూర్వం నుంచీ ఉన్న పరిస్థితులతో పోలిస్తే, కొంత అభివృద్ధి సాధించినట్లు చెప్పక తప్పదు. అయితే వివిధ కారణాలవల్ల అభివృద్ధి పథకాల లక్ష్యాలు పూర్తిగా నెరవేరటం లేదు. గిరిజనులకు, గిరజనేతరులకు గల అంతరాలు తగ్గించడానికి సంఘటితమైన కృషి జరుగవలసి వుంది.

BRAOU

24.9 నమునా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. గిరిజనుల ఆర్థిక వ్యవస్థాపనను చర్చించి గిరిజనులు ఆర్థికంగా వెనుకబడి ఉండడానికి గల కారణాలు విశ్లేషింపుము.
2. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యలను సమీక్షింపుము.
3. గిరిజనులు విద్యాపరంగా వెనుకబడి ఉండడానికి కారణాలు తెలుపండి. ప్రభుత్వం గిరిజనుల విద్యాభివృద్ధికి చేపట్టిన చర్యలు ఏమి?
4. గిరిజనుల అభివృద్ధి పథకాలలో సామాజిక, సాంస్కృతిక, పరిపాలనా పరమయిన అవరోధాలను చర్చించుము.

24.10 చదవవలసిన పుస్తకాలు

1. Chaudhari B. 1982 : Tribal Development in India New Delhi : D.K. Publishers and Distributors (Ed) 1972
2. Mohan Rao. K. 1999 : Tribal Development in Andhra Pradesh, Problems, Performance and Prospects, Hyderabad : Book Links.
3. Ratnaïah E.V. 1977 : Structural Constraints in Tribal Education : A Regional Study, New Delhi : Sterling.
4. Sharma B.D. 1978 : Tribal Development The concept and the Frame, New Delhi, Popular Prakasan.
5. Venkata Rao .P. 2001 : Tribal Development Policy and Practice, New Delhi Sarup and Sons.
6. Verma R.C. 1990 : Indian Tribes through ages : New Delhi : Publication Division : Govt. of India
7. Vidyarthi L.P. (ed) 1986 : Applied Anthropology in India, Allahabad : Kitab Mahal.

BRAOU

భాగం- 25 : గిరిజన ఉద్యమాలు - రంప తిరుగుబాట్లు, నక్సల్‌బరీ మరియు శ్రీకాకుళం ఉద్యమాలు

విషయక్రమం

25.0 లక్ష్యాలు

25.1 పరిచయం

25.2 భారతదేశంలో గిరిజన ఉద్యమాలు

25.3 ఉద్యమాల స్వరూప స్వభావాలు

25.4 ఈశాన్య భారతదేశంలోని గిరిజన ఉద్యమాలు

25.5 రంప తిరుగుబాట్లు

25.6 నక్సల్ బరీ ఉద్యమం మరియు శ్రీకాకుళం ఉద్యమం

25.7 సారాంశం

25.8 నమునా పరీక్షా ప్రశ్నలు

25.9 చదవవలసిన పుస్తకాలు

25.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు :

- భారతదేశంలోని గిరిజన ఉద్యమాల స్వరూప స్వభావాలు వాని వెనుక గల కారణాలను తెలుసుకోగలుగుతారు.
- ఈశాన్య భారతదేశంలోని గిరిజన ఉద్యమాల ప్రత్యేకతను వివరించగలుగుతారు;
- రంప, నక్సల్‌బరీ, శ్రీకాకుళం ఉద్యమాలను గూర్చి వివరాలను వివరించగలుగుతారు;

BRAOU

25.1 పరిచయం

భారతదేశంలో గిరిజన ఉద్యమాలు వలస పాలకుల పరిపాలనలో ప్రారంభం అయ్యాయి. అధికారుల నివేదికలలో అటువంటి ఉద్యమాలను స్థానిక ఫితూరిలుగా నమోదు చేసేవారు. కొత్త పన్నులు, అధిక జరిమానాలు, వెట్టి చాకిరి చేయించుకోవడం, అడవుల వినియోగంపై విధించబడిన ఆంక్షలు మొదలయినవి సహజంగానే స్వాతంత్ర్యాభిలాషులయిన గిరిజనులను రెచ్చగొట్టి తిరుగుబాట్లకు పాల్పడేలా చేశాయి. హిందూ మరియు క్రిష్టియన్ మతాల ప్రభావం గణనీయంగా ఉన్నచోట్ల గిరిజన పునరుజ్జీవ ఉద్యమాలు కూడా తల ఎత్తాయి. ఏదైన ఒక గిరిజన సముదాయం లేదా అందులో తగిన సంఖ్యాబలం కల సమూహం, తమ సంస్కృతిని రక్షించుకోవడానికి, పునర్‌నిర్వచించుకోవడానికి, పునరుజ్జీవింపచేయడానికి, సమిష్టగా కలసి ప్రయత్నించడం పునరుజ్జీవ ఉద్యమాల లక్షణము. ఇటువంటి ఉద్యమాలలో మతపరమయిన ఆచారాలు, సామాజిక కట్టుబాట్లు ప్రముఖపాత్ర వహించినప్పటికీ, ఉద్యమం ఉద్దేశాలు. ఆర్థిక, రాజకీయ అంశాలు, సామాజిక అంతస్తు మెరుగుపరచడం మొదలగు వాటిపై కేంద్రీకరిస్తాయి. ఉద్యమాల తీవ్రత పెరిగినప్పుడు, జాతి ఆధారంగా, స్వతంత్ర రాజ్యంకోసం, స్వయం నిర్ణయాధికారము, స్వతంత్ర ప్రతిపత్తి మొదలయినవి లక్ష్యాలుగా అవతరిస్తాయి.

మతము, జాతి, భాష మొదలయిన వాటి ఆధారంగా రాజకీయ ఐక్యతను దారితీసే పరిస్థితులను ఉప జాతీయవాదం

(Sub-nationalism) గా అభివర్ణించవచ్చు. ఒక దేశం ఆవిర్భవిస్తున్న సందర్భంలో వెనుకబడిన ప్రాంతాలలో మరియు జాతులలో ఉపజాతీయవాదం జన్మిస్తుంది. ఈ ఉపజాతీయవాద (sub-nationalism) ఉద్యమాల వెనుక తాము ఆర్థికంగా మరియు రాజకీయంగా బలపడి మిగిలిన వారి మీద ఆదిపత్యం వహించాలని కొరుకొనే శిష్టజనులు (elite) యొక్క పాత్ర ప్రముఖపాత్ర ప్రముఖంగా ఉంటుంది. తమ లక్ష్య సాధన కోసం వారు ఇతరులందరిని కూడగడతారు. జార్ఖండ్ ఉద్యమాన్ని దీనికి ఉదాహరణంగా చెప్పవచ్చు.

ఒక గిరిజన సముదాయం వెనుకబడిన స్థాయి నుంచి దేశస్థాయి వరకు విస్తరించే దశను మౌలిక జాతీయవాదం (Infra-Nationalism) అని అంటారు. ఈ దశలో ఒక గిరిజన సముదాయం కాని, సముదాయాల సమూహం కాని ఒక గుర్తింపు కోసం, ఐక్యత కోసం ప్రయత్నిస్తాయి. గోత్రము, ఉపజాతి మొదలయిన విభేదాలు ప్రక్కన పెట్టి జాతి, ప్రాంతీయత, భాష, చరిత్ర, సంస్కృతి మొదలయిన అంశాల ఆధారంగా ఐక్యత సాధించి రాజకీయ లక్ష్యాల కోసం ఉద్యమిస్తారు. విభిన్న నాగజాతులు విభేదాలను పక్కనపెట్టి నాగాజాతి గుర్తింపుకోసం (nagamese identity) కోసం ఐక్యమవడం మేలిక జాతీయవాదం (infra-nationlism) కు ఉదాహరణ. మొదటి నుండి దేశంతో సంబంధం లేకుండా ఉండి, దేశం యొక్క లక్ష్యాలతో, ప్రతీకలతో (symbols) పరిచయం లేని మరియు లెక్కచేయని (uncommitted and unacquainted) జాతులలో జాతీయవాదం (infra-nationalism) కనబడుతుంది.

25.2 భారతదేశంలో గిరిజన ఉద్యమాలు

గిరిజనులు స్వభావరీత్యా స్వతంత్ర జీవనం పట్ల ఆసక్తి కలిగిఉంటారు. వారికి క్లిష్ట నిబంధనలు సరిపడవు. బ్రిటిష్ రాజ్యవిస్తరణ జరుగుతున్న సమయంలో వారు బ్రిటిష్ వారికి, వారి తాబేదార్లయిన (Henchman) జమీందార్లకు, స్థానిక పరిపాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయ వలసి వచ్చింది. ఇటువంటి తిరుగుబాట్లు చరిత్రకారుల దృష్టిని అంతగా ఆకర్షించలేదు. బీహార్, బెంగాల్ ప్రాంతాలలో జరిగిన కోల్ తిరుగుబాటు (1830), సంతాల్ తిరుగుబాటు (185-56) బ్రిటిష్ వారి నియామకులయిన జమాందార్లకు, వడ్డీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా కేంద్రీకృతమయ్యాయి. గిరిజనేతరుల వల్ల భూముల అన్యాక్రాంతత, వడ్డీ, వ్యాపారస్తుల పీడన, పన్నుల వడ్డింపులు, అటవీ వినియోగాలపై నిషేదాలు గిరిజనులను ఆందోళనకు గురి చేశాయి. కాను, సిద్ధముర్ముల నాయకత్వంలో (1855) సంతాల్ ప్రాంతాలను వదిలిపొమ్మని గిరిజనేతరులకు హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. నిపుణుల దుకాణాలు కొల్లగొట్టబడ్డాయి. ఉద్యమం తీవ్రరూపం దాల్చిన తరుణంలో సంతాల్‌లు విషపూర్తిమైన బాణాలు ధరించి కనపడ్డ తెల్లవారినందరినీ హతమార్చారు. సైన్యం సహాయంతో ఈ ఉద్యమం అణగద్రొక్కబడింది. సంతాల్ గ్రామాలను ఈ ఉద్యమం అణగద్రొక్కబడింది. కారల్‌మార్క్స్ భారతదేశ చరిత్రపై రాసిన వ్యాఖ్య (Notes on Indian History) లో ఏడునెలల గెరిల్లాయుద్ధంగా సంతాల్ తిరుగుబాటును వర్ణించాడు.

తరువాత కాలంలో జరిగిన తిరుగుబాటులో సర్దార్ ఉద్యమం (1887) ముఖ్యమైంది. ఇది బ్రిటిష్ వారికి, వారి మధ్య దళారీలకు, డికు (గిరిజనేతరులు, బయటివారు) లకు వ్యతిరేకంగా జరిగింది. భూమిని స్వాధీనపరచుకోవడం, 'బేగార్' అనే వెట్టిచాకిరీని వ్యతిరేకించడం, పన్నులను కట్టకపోవడం ఈ ఉద్యమంలో అంశాలు. సర్దార్ ఉద్యమం జాగీర్‌దార్లకు, దళారీలకు వ్యతిరేకంగా జరిగితే, బిర్సాముండా నాయకత్వంలో 1895 లో జరిగిన ఉద్యమం జాతి ఆధారంగా స్వతంత్రరాజ్యాన్ని స్థాపించడానికి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగింది. అదివాసులైన బిర్సాముండాలకు అతీత శక్తులున్నాయని విశ్వసించేవారు. 1899 నాటికి బిర్సాముండా ఉద్యమం కూడా అణచివేయబడింది. 1895 లోనే ఒరాన్ జాతివారు తేనా భగత్ ఉద్యమం అని ఒక సంస్కరణోద్యమాన్ని లేవనెత్తారు. పెరుగుతున్న క్రిస్టియన్ మిషనరీల ప్రాబల్యం తగ్గించి, ఒరాన్‌లను క్రిస్టియన్‌లకంటే ఎక్కువస్థాయి సంపాదించడమే ఈ ఉద్యమ లక్ష్యం. మాంసాహారం, మత్తుపానీయాలు విసర్జన మొదలైన సాంస్కృతీకరణ అంశాలు ఈ ఉద్యమంలో భాగాలు.

స్వాతంత్ర్యానంతరం ఛోటానాగపూర్ ప్రాంతంలోని గిరిజనులు ప్రత్యేక జార్ఖండ్‌కోసం ఆందోళన సాగించారు. విద్యాధికులయిన క్రిస్టియన్ గిరిజనులు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు. పరిశ్రమలు, గనులు ఎక్కువగా ఉన్న ఛోటా నాగపూర్ ప్రాంతంలో గిరిజనేతరుల ప్రాబల్యం పెరిగిన నేపధ్యంలో ఈ ఉద్యమం ప్రారంభం అయింది.

BRAOU

పరిశ్రమలవల్ల జరిగిన అభివృద్ధి గిరిజనేతరులకు ఎక్కువగా లాభం చేకూర్చడం దీనికి కారణం. 1912 ప్రాంతంలో ఆదివాసిసభ స్థాపనతో ప్రారంభం అయిన ఉద్యమం స్వాతంత్ర్యానంతరం జార్ఖండ్ పార్టీగా రూపొందింది. జార్ఖండ్ ప్రాంతంలోని గిరిజనుల కోరికలనుసరించి నవంబర్ 2000లో భారత ప్రభుత్వం ప్రత్యేక జార్ఖండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది.

25.3 గిరిజన ఉద్యమాల స్వరూప స్వభావాలు

భారతదేశంలో వివిధ సందర్భాలలో గిరిజన ఉద్యమాలు జరిగాయి. స్వభావరీత్యా చూస్తే ఈశాన్య భారతదేశంలో తల ఎత్తిన ఉద్యమాలకు, మధ్య భారతదేశంలో తలయెత్తిన ఉద్యమాలకు వ్యత్యాసం ఉంది. ముందుగా మధ్యభారతదేశాన్ని తీసుకుంటే ఇక్కడ నాలుగు విధాలుగా ఉద్యమాలను కె.ఎస్.సింగ్ వర్గీకరించారు.

1. రాజకీయ స్వతంత్ర ప్రతిపత్తికోసం జరిగిన ఉద్యమాలు (Movements for political autonomy)
2. వ్యవసాయక, అటవీ సంబంధమైన ఉద్యమాలు (Agriculture and forest based movements)
3. సాంస్కృతీకరణ ప్రక్రియలు (sanskritzation process)
4. భాషకోసం, లిపికోసం జరిగిన వికాసోద్యమాలు

పైన చెప్పిన నాలుగు విధాలైన ఉద్యమాలలోను రాజకీయ స్వయం ప్రతిపత్తికోసం జరిగిన ఉద్యమాలు, సాంస్కృతీకరణ పరమయిన ఉద్యమాలు ప్రధానమైనవి.

రాజకీయ స్వతంత్ర ప్రతిపత్తికోసం జరిగిన ఉద్యమాలు

మధ్య భారతదేశంలోని గోండులు తమకు ప్రత్యేక రాజ్యం కావాలని రెండవ ప్రపంచయుద్ధం ఆరంభదశలో గళం విప్పారు. అయితే యిది ఒక నిర్దిష్టమైన ఉద్యమ రూపం దాల్చలేదు. 1940 ప్రాంతంలో గోండ్ రాజ్యంకోసం కొమరం భీము నడిపిన ఉద్యమం ఫలించలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గోండ్ నాయకులు చత్తీస్‌గడ్, దీనికి అనుకొని వున్న రేవా, విదర్భ ప్రాంతాలను కలిపి ఆదివాసుల కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని రాష్ట్రాల పునర్య వ్యవస్థీకరణ సంఘానికి ఒక వినతి పత్రం సమర్పించారు.

హీరాసింగ్ నాయకత్వంలో 1950లో మొదలైన ఉద్యమం 1961-63 సమయానికి అగ్రస్థాయికి చేరుకుంది. క్రమేణా ఈ ఉద్యమం జోరుతగ్గినా, ఇటీవల చత్తీస్‌గడ్ అనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడంతో ఆ ఉద్యమ ఆశయాలు చాలావరకు నెరవేరాయని చెప్పవచ్చు. జార్ఖండ్ ప్రాంతంలోని గిరిజనుల కోరికననుసరించి ప్రత్యేక జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడిందని ఇంతకు ముందే చెప్పడమైంది.

వ్యవసాయక, అటవీ సంబంధమయిన ఉద్యమాలు

వ్యవసాయిక, అటవీ సంబంధమైన సమస్యలు సన్నిహిత సంబంధం కలిగి ఉంటాయి. గిరిజనులు జీవనోపాధి కోల్పోవడం, అటవీ సంపద క్షీణించిపోవడం, గిరజనులకు అడవులపై గల హక్కులు తరిగిపోవడం మొదలైన సమస్యల నేపథ్యంలో దేశస్వాతంత్ర్యానికై పోరాడుతున్న నాయకులు గిరిజనులను కూడగట్టారు. 1930వ సంవత్సరంలో భారతజాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గిరిజనులకు కలప, ఇతర అటవీ ఫలసాయంపై గల సాంప్రదాయకమైన హక్కులను తిరిగి యివ్వాలని సత్యాగ్రహం చేపట్టడం జరిగింది. 1950 లో పాలమావ్ (Palamau) ప్రాంతంలోని ఖర్వార్ (Kharwar) లు అటవీ సత్యాగ్రహాలు నిర్వహించారు. మధ్యప్రదేశ్ లోని గోండులు 1940 నుంచి కూడ అడవులపై తమకుగల హక్కుల్ని హరించివేయడానికి ప్రతిఘటించారు. చందా జిల్లాలోను, ఆదిలాబాద్ జిల్లాలోను గిరిజనేతరులు వలసవచ్చి గిరిజన ప్రాంతాలలో స్థిరనివాసం ఏర్పరచుకోవడంతో భూమిపై వత్తిడి పెరిగింది. గిరిజనేతరుల సంఖ్య పెరగడంతో ప్రాంతీయ రాజకీయ వ్యవస్థలు మార్పులకు లోనయ్యాయి. ఈ పరిస్థితులను గిరిజనులు ప్రతిఘటిస్తూ వచ్చారు.

BRAOU

భూములు కోల్పోయి పేదరికంలో మగ్గుతున్న గిరిజనులు తక్కువ కూలికి పనిచేయాల్సి వచ్చింది. భిల్లులు అంబాసింగ్ నాయకత్వంలో 1967లో ఒక పోరాటం నిర్వహించారు. దీని తరువాత 1995లో మహారాష్ట్ర ప్రభుత్వం అన్యాక్రాంతమైన గిరిజన భూములను తిరిగి గిరిజనులకు స్వాధీనపరచడానికి చట్టం తీసుకుని వచ్చింది.

సంస్కృతీకరణ ప్రక్రియలు

మధ్య ప్రదేశ్‌లో బస్తర్ జిల్లాలోని బాబాబిహరీదాస్ ఆధ్వర్యంలో 1970-75 సంవత్సరాలలోని భగత్ ఉద్యమం చెప్పుకోతగింది. ఆదివాసులలో ఎక్కువగా ఉన్న త్రాగుడు వంటి అలవాట్లను ఈ భగత్ ఉద్యమం నిషేధించింది. రామభక్తిని ప్రబోధించింది. ఈ ఉద్యమం కారణంగా ఆదివాసులు భగత్‌లు, భగత్‌లు కానివారుగా విభజింపబడ్డారు.

సాంస్కృతిక ఉద్యమాలు

గిరిజనుల్లో క్రిస్టియన్‌మతం ప్రాబల్యం పెరిగిన నేపథ్యంలో కొన్నిచోట్ల జరిగిన సంస్కృతి ప్రాబల్యాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరిగాయి. ఒరాన్ గిరిజనుల తానాభగత్ ఉద్యమంలోని సాంస్కృతీకరణ అంశాలను గురించి ఇంతకు ముందే సూచించడమైంది. 1946 ప్రాంతంలో మహారాష్ట్రంలో చందా ప్రాంతానికి చెందిన గోండు రాజు వేదకర్‌గోండ్ సమాజ్ సేవా సమితి అన్న సంస్థ ద్వారా గోండి ధర్మం స్థాపించినట్లు చెప్పబడింది. సాంస్కృతీకరణ ప్రభావాన్ని తగ్గించి ఆదివాసుల ఆచార వ్యవహారాలవైపు ప్రజలను మళ్ళించి ఆదివాసి సాంస్కృతిక గుర్తింపుతేవడానికి అక్కడక్కడా ప్రయత్నాలు జరిగాయి.

25.4 ఈశాన్య భారతదేశంలో గిరిజన ఉద్యమాలు

భౌగోళికంగాను, రాజకీయ, చారిత్రక నేపథ్యంలో పరిశీలించినట్లయితే ఈశాన్య భారతదేశంలోని గిరిజన సముదాయాలు కొన్ని ప్రత్యేకతలను సంతరించుకున్నాయి. ఈ ప్రాంతంలో గిరిజన సముదాయాల సామాజిక, ఆర్థిక వ్యవస్థలు మిగిలిన వారికంటే సురక్షితంగా ఉన్నాయి. వివిధ గిరిజన సముదాయాలు, వారి ఉద్యమాలు, సాంఘిక, రాజకీయ పరిపాలనాపరమైన కారణాలవల్ల దగ్గరపడం జరిగింది. బ్రిటిష్ వారి రాకకు పూర్వం దుర్గమమయిన కొండ ప్రాంతాలలో ఉన్న సముదాయాలు పరస్పరం పరిపాలనా విభాగాలు, జిల్లాలు, పోలీస్ స్టేషన్లు పరిధులలోగల సముదాయాల మధ్య సంబంధ బాంధవ్యాలు ఏర్పడి ఒక సమరూపభావన (Sense of identity) ఏర్పడింది. దీనివల్ల రాజకీయ సంఘాలు, సమితులు ఏర్పడ్డాయి. దేశంలోని మిగిలిన గిరిజన ప్రాంతాలలో లాగా ఇక్కడ పారిశ్రామికీకరణగాని, గిరిజనేతరులు పెద్ద సంఖ్యలో వలసవచ్చి గిరిజనులను అల్ప సంఖ్యాకులుగా మార్చడం కాని జరుగలేదు. ప్రధాన జన జీవన ప్రవంతివల్ల ఈశాన్య ప్రాంతంలో గిరిజనుల ఉనికి, జీవనోపాధికి ఎటువంటి ముప్పు కలుగలేదు. అందుచేత ఈశాన్య ప్రాంతంలో వ్యవసాయం, అటవీ సంబంధమయిన ఉద్యమాలు కనబడవు. ఈశాన్య భారతదేశంలో నాలుగు విధాలైన ఉద్యమాలను చూడవచ్చు.

1. మత, సామాజిక సంస్కరణల ప్రాతిపదికపై వచ్చిన ఉద్యమాలు.
2. భారతదేశంలో అంతర్భాగంగా ప్రత్యేక రాష్ట్రంకోసం వచ్చిన ఉద్యమాలు
3. తిరుగుబాటు ఉద్యమాలు
4. సాంస్కృతిక పరమైన హక్కుల కోసం వచ్చిన ఉద్యమాలు

ఈశాన్య భారతదేశంలోని గిరిజన ఉద్యమాల వెనుకగల కారణాలు

బ్రిటిష్‌వారి పరిపాలనలో ఈశాన్య ప్రాంతాలను ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత భారతదేశానికి స్వాతంత్ర్యం లభించడం తథ్యమని తెలిసిపోయిన నేపథ్యంలో దేశంలో వివిధ ప్రాంతాలలో మత సంఘర్షణలు చెలరేగాయి. జాతిపరంగా, రాజకీయపరంగా, సంస్కృతిపరంగా తాము భిన్నమని భావించిన కొంతమంది ఈశాన్య ప్రాంత గిరిజన నాయకులు (ముఖ్యంగా నాగాజాతినాయకులు) స్వతంత్ర భారతదేశంలో

BRAOU

తమ ఉనికిని, గుర్తింపుకు భద్రత ఉండదన్న అనుమానం వెల్లడి చేయడం మొదలు పెట్టారు. రెండవ ప్రపంచ యుద్ధం సందర్భంగా యుద్ధ పరిస్థితుల్లో ఆధునిక ఆయుధాల ఉపయోగం, వాటిశక్తి ఈ ప్రాంతంలో వారికి తెలియవచ్చింది. తమకుగల ప్రత్యేక ప్రతిపత్తి, రక్షణలు బ్రిటిష్‌వారు నిష్క్రమించిన తరువాత హరించిపోతాయన్న అనుమానం గిరిజనేతరులు తమపై ఆధిపత్యం వహించి దోచుకుంటారన్న భయం, తమ సంస్కృతి, సాంప్రదాయకమైన హక్కులు పోతాయన్న భావనలు గిరిజనులలో ప్రబలి కొన్ని ఉద్యమాలకు దారితీశాయి. తాము స్వీకరించిన క్రిస్టియన్ మార్గం పోగొట్టుకుని హిందూ సమాజంలో సంలీనం కావలసి వస్తుందని గిరిజనులు అపోహ పడ్డారు. బయటిదేశాల నుంచి వచ్చిన ప్రోత్సాహం కూడా ఈశాన్య భారతదేశంలోని ఉద్యమాలకు తోడయింది. ముస్లింలకు పాకిస్తాన్ ఏర్పడినట్లు తమకు కూడా ప్రత్యేక రాజ్యం ఉండాలని కొందరు భావించారు. ఈ నేపథ్యంలో వచ్చిన రాజకీయ, సాంస్కృతిక ఉద్యమాల్లో ముఖ్యమైంది నాగా ఉద్యమం. ఇప్పటికీ వివిధ తిరుగుబాటు సంస్థలు ఈశాన్య భారతదేశంలో వివిధ లక్ష్యాల కోసం పనిచేస్తున్నాయి.

25.5 రంప తిరుగుబాట్లు

రాంభూపతి నాయకత్వంలో 1802-03 సంవత్సరం తూర్పు గోదావరిజిల్లాలో 'రంపభూపతి'గా చెప్పబడ్డ తిరుగుబాటు జరిగింది. 1802-03 ప్రాంతంలో జరిగిన తిరుగుబాటులో వైసన్ కొండ ప్రాంతం కొండరెడ్లు పాల్గొన్నారు. భూమిశిస్తు, యితర పన్నులు పెంపుదలకు, కల్లుగీయడంపై మన్సబ్‌దార్ విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా ఉద్యమం జరిగింది. ఒకేసారి మూడురెట్లు శిస్తు పెరగడం, అడవిలోకి వెళ్ళడంపై విధించబడ్డ ఆంక్షలు కొండరెడ్ల ఆగ్రహాన్ని రెచ్చగొట్టాయి. గిరిజనులు నిత్యం ఉపయోగించే కల్లుపై పన్ను విధించడం (చిగురుపన్ను) స్థానిక మన్సబ్‌దార్‌పై ఆగ్రహాన్ని పెంచింది. తాటిచెట్లద్వారా వచ్చే ఆదాయం వసూలు చేసే అధికారం అద్దె కివ్వబడడంతో సమస్య తీవ్రమైంది. 1879 సంవత్సరంలో తిమ్మన్నదొర నాయకత్వంతో మరొక ఫితూరి జరిగింది. కోయలు, కొండరెడ్లు తమ విల్లంబులతో బ్రిటిష్‌వారిని, వారి తాబేదార్లయిన ముఠాదారులపై తిరుగబడ్డారు. భద్రాచలం మొదలు గోలుగొండ (నర్సీపట్నం) దగ్గర వరకు గల ప్రాంతంలో నివశిస్తున్న గిరిజనులు ఈ తిరుగుబాటులో పాల్గొన్నారు. పై రెండు ఉద్యమాలు కూడా కంపెనీ వారి సాయుధదళాల ద్వారా అణగద్రొక్కబడ్డాయి.

1922-24 సంవత్సరాల మధ్య అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో జరిగిన మన్యం తిరుగుబాటు దేశంలో అందరి దృష్టిని ఆకర్షించింది. బాస్టియన్ అన్న బ్రిటిష్ తహసీల్దారు వెట్టి అనబడే బలవంతపు చాకిరీకి గిరిజనులను నిర్భంధించడం వారి ఆందోళనకు దారితీసింది. మన్య ప్రాంతాలలో రహదార్లు నిర్మించడానికి 'వెట్టి'ని వినియోగించడం జరిగింది. చిన్న చిన్న సంఘటనలతో ప్రారంభమయిన ఉద్యమం అల్లూరి నాయత్వంలో తీవ్రరూపం దాల్చింది. అస్సాం రైఫిల్స్ దళాలను, మలబార్ పోలీసులను ఉపయోగించి గిరిజనులను అణచడం జరిగింది. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారికి పట్టుబడి పోవడంతో వారు అతనిని కాల్చి చంపిన తరువాత ఉద్యమం సన్నిగిల్లిపోయింది.

రంప ఉద్యమాలను విశ్లేషించిన ప్రఖ్యాత మానవ శాస్త్రవేత్త, హైమండార్ఫ్ రెండు అంశాలను ప్రముఖంగా సూచించారు. గిరిజనులు శాంతి కాముకులైనప్పటికి గత్యంతరంలేని పరిస్థితులు కల్పిస్తే వారు తీవ్రంగా స్పందిస్తారు. సరిఅయిన పర్యవేక్షణ లేకుండా అవినీతిపరుల దోపిడీకి, పీడనకు గిరిజనులను వదిలివేయడం జరిగింది. ఈ గిరిజనేతరులకు పోలీసులు, వ్యాయస్థానాలు బాసటగా నిలబడ్డాయి. మొత్తం మీద గిరిజనులను, గిరజనేతరులు దోచుకుంటున్న సందర్భంలో ప్రభుత్వం నిర్లప్తంగా ఉండిపోవడం రంప తిరుగుబాటుకు కారణమయిందని హైమండార్ఫ్ భావించారు.

25.6 నక్సల్‌బరీ మరియు శ్రీకాకుళం ఉద్యమాలు

గిరిజన ప్రాంతాలలో గిరిజనేతరులు పెద్ద సంఖ్యలో ప్రవేశించడంతో గిరిజనుల పరిస్థితులు మారిపోయాయి. రుణగ్రస్తత, భూముల అన్యాక్రాంతత, ఇతర పీడనలు, దౌర్జన్యాలకు గురి అయిన గిరిజనులు అటవీ చట్టాల వల్ల మరింత యిబ్బందులపాలయ్యారు. మరొకవైపు గిరిజనుల రక్షణ కోసం చేసిన భూమార్పిడి చట్టాలు సక్రమంగా

BRAOU

అమలు కాకపోవడం, అభివృద్ధి కార్యక్రమాలు ఆశించిన ఫలితాల నివ్వకపోవడంతో గిరిజనుల కష్టాలు మరింత అధికమయ్యాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో గిరిజన ప్రాంతాలలో తీవ్రవాద ఉద్యమాలు నెలకొన్నాయి.

నక్సల్‌బరీ ఉద్యమము

సుమారు 60 గ్రామాలు కలిగి ఉన్న నక్సల్ బరీ ప్రాంతం, హిమాలయపర్వత మీద ప్రాంతంలో అడవులు, తేయాకు తోటలు, వ్యవసాయ భూములు కలసివున్న ప్రాంతం. ఈ ప్రాంతంలో నివసిస్తున్న జనాభాలో అత్యధికంగా సంతాల్‌లు, ముండాలు, ఓరాన్‌లు, రాజభంశీలు మొదలైన గిరిజనులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో డార్జిలింగ్ జిల్లాలోని, సిలిగిరి విభాగం కిందుఉన్న ఈ ప్రాంతంలో వ్యయసాయం మరియు కొండవాలులలో చేయబడే మారక వ్యవయాసాయం ముఖ్య జీవనాధారం. నాల్గవ సార్వత్రిక ఎన్నికలలో (1967) పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిష్టులు అధికారంలోకి వచ్చేవరకు, ఈ ప్రాంతం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులే ఎన్నికలలో విజయం సాధించేవారు. కమ్యూనిస్టుల ప్రాబల్యం కూడా అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో కొంతమంది గిరిజన కర్షకులు స్థానిక CPI (M) నాయకుల ఆధ్వర్యం ఈ ప్రాంతాన్ని తమ అదుపులోకి తెచ్చుకుని దేశంలోని మిగిలిన ప్రాంతాలలో కూడా సాయుధ పోరాటం ద్వారా అధికారం చేజిక్కుంచుకోవాలని ప్రచారం చేయడంతో నక్సల్‌బరీ ప్రాంతం వార్తలకెక్కింది. భూమి తగాదాలలో భూస్వాములకు, రైతులకు మధ్యగల విభేదాలవలన ప్రారంభమైన సంఘటనలు భూస్వాముల తరపున వచ్చిన పోలీసులను ఉద్యమకారులు చంపడంతో తీవ్రరూపం దాల్చాయి.

తాము బాగుచేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న భూముల నుండి అటవీ అధికారులు, భూస్వాముల ద్వారా వెళ్లగొట్టబడడం, అంతులేని ఋణభారం, తాకట్టులో ఉన్న భూములను నిర్ణీత సమయం పూర్తయినా భూస్వాములు స్వాధీనపరచకపోవడం గిరిజనులను కృంగదీశాయి. బీదరికం, నిరక్షరాస్యలతో పుగ్గిపోతున్న వారు ధనిక భూస్వాములతో తమ పోరాటాలకు కమ్యూనిస్టులపై ఆధారపడసాగారు. దగ్గరలో వున్న పట్టణానికి చెందిన కానూసన్యాల్ అనే పేరున్న బ్రాహ్మణ పార్టీ కార్యకర్త గిరిజనులకు నాయకుడుగా అవతరించాడు. నక్సల్ బరీ ప్రాంతంలో తిరుగులేని నాయకుడుగా ఉన్న కానూ సన్యాల్ సిలిగురి పట్టణంలోని ఒక ధనిక రైతు కుటుంబంలో జన్మించిన చారుమంజుదార్‌కు అనుచరుడు. సిలిగురి, జల్పాయిగిరి ప్రాంతాలలో కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాత అయిన చారూమంజుదార్ చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలు కొరుకునేవాడు.

1967 మే నెలలో జరిగిన సంఘటనలో పోలీసులను పారద్రోలిన తరువాత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నక్సల్ బరీశాఖవారు ఈ ప్రాంతాన్ని విముక్తి పొయబడిన ప్రాంతంగా ప్రకటించారు. సాయుధ దళాలను తయారుచేసి, ఈ ప్రాంతంలోకి ప్రభుత్వ అధికారులు, పోలీసులు రాకూడదని హెచ్చరించారు. గ్రామ స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసి పాఠశాలలు, న్యాయ నిర్ణయం, ఇతర ప్రజా కార్యక్రమాలను వాటికి అప్పగించడం జరిగింది. ధనిక భూస్వాముల యిళ్ళపై దాడిచేసి, నిలువ చేసిన పంటలను, సంపదను స్వాధీనపరచుకున్నారు. ఋణ మరియు భూమి తనఖా పత్రాలను ధ్వంసం చేయడం జరిగింది.

జాతీయ పత్రికల ద్వారా ఈ ఉద్యమం దేశంలో అందరి దృష్టిని ఆకర్షించింది. ఒక స్థానిక విభాగం ప్రారంభించిన ఈ ఉద్యమం కమ్యూనిస్ట్ పార్టీలో మరీ చీలికకు దారితీసింది. CPI (మార్క్సిస్ట్, లెనినిస్ట్) పార్టీ అవతరించింది. 52 రోజుల పాటు కొనసాగిన ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు, సరిహద్దు భద్రతాదళాలను పంపి అణచి వేసింది. జంఘాల్, సంతాల్, కానూసన్యాల్, చారూ మంజుదార్ వంటి నాయకులు నిర్భంధించబడ్డారు. గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ ఉద్యమం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం వంటి ప్రాంతాలలో యితర గిరిజన ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది.

శ్రీకాకుళం నక్సలైట్ ఉద్యమం

శ్రీకాకుళం జిల్లాలోని నక్సలైట్ ఉద్యమం నాల్గవ సార్వత్రిక ఎన్నికలు జరిగిన కొన్ని నెలల తర్వాత ప్రారంభం అయింది. ఈ ఉద్యమంలో గిరిజనులైన సవరలు, జాతప్పలు పాల్గొన్నారు. వారు గిరిజనేతరులైన ఉద్యమ నాయకుల నేతృత్వంలో తుపాకులు, విల్లంబులు వంటి ఆయుధాలు ధరించి ధనిక రైతులు మరియు వడ్డీ వ్యాపారస్థుల యిళ్ళను కొల్లగొట్టారు. ఫలితంగా పార్వతీపురం, పాతపట్నం, పాలకొండ తాలూకాలు కల్లోలిత

BRAOU

ప్రాంతాలుగా ప్రకటించబడ్డాయి. గిరిజనులు ఆర్థికంగా దోపిడీకి, నిరాశ నిస్పృహలకు లోనవడం ఈ ఉద్యమాలకు మూలకారణం. శ్రీకాకుళం ఉద్యమాన్ని అధ్యయనం చేసిన ఆచార్య సుబ్బారెడ్డి ఈ ఉద్యమం వెనుకగల కారణాలను విశదీకరించారు. గిరజనుల భూముల రక్షణకోసం నిర్దేశించబడిన భూమార్పిడి చట్టం వల్ల తగిన ఫలితం లేకపోవడం వల్ల పెద్ద ఎత్తున గిరిజన భూములు, గిరిజనేతరుల అధీనంలోకి పోవడం ఒక ముఖ్యమైన కారణంగా చెప్పబడింది. అభివృద్ధి పథకాలు సరిగా అమలు చేయకపోవడం, భూమార్పిడి చట్టాలను బలహీనపరచడం మొదలయిన కారణాల వలన గిరిజనులకు ప్రభుత్వం మీద విశ్వాసం తగ్గడం జరిగిందని సుబ్బారెడ్డి భావించారు.

శ్రీకాకుళం నక్సలైట్ ఉద్యమం మొదట నక్సల్‌బరీ స్ఫూర్తితో ప్రభావితం అయిన గిరిజనేతరులయిన ఉపాధ్యాయుల నాయకత్వంలో ప్రారంభం అయింది. నవంబరు 1968 నుంచి, 1969 సంవత్సరపు ప్రథమార్ధం వరకు ఉద్యమంలో గెరిల్లాదశ తారస్థాయిలో ఉంది. చక్రవర్తీలకు అప్పులు యిచ్చి గిరిజనులను పీడనకు, దోపిడీకి గురి చేసిన గిరిజనేతరులను ఈ ఉద్యమకారులు లక్ష్యంగా ఎంచుకున్నారు. వారి ఆస్తులను స్వాధీనపరచుకున్నారు. 1964 వ సంవత్సరంలో ప్రభుత్వ అడవులలోని చెట్లను గిరిజనులు నరకడం మొట్టమొదటి సంఘటనగా చెప్పుకోవచ్చు. 1965 నుంచి కూడా పంటకోతలు, మార్పిడి సమయాల్లో అల్లర్లు జరుగుతూనే వచ్చాయి. అనేకసార్లు 144వ సెక్షన్ విధించబడింది. ముఖ్యమయిన నాయకులు చంపివేయబడడంతో 1970 మధ్యకాలంలో ఈ ఉద్యమం అణచివేయబడింది. 1970 సంవత్సరం జూలై 10వ తారీఖున ఉద్యమ నాయకులయిన ఆదిభట్ల కైలాసం, వెంపరూపు సత్యనారాయణ, కురుపాం సమీపంలోని బోరికొండల వద్ద కాల్చి చంపబడడంతో ఉద్యమం అదుపు లోనికి వచ్చింది. పోలీసు చర్య మరియు ప్రభుత్వం తీసుకున్న యితర చర్యలు శ్రీకాకుళం నక్సలైట్ ఉద్యమాన్ని బలహీనపరిచాయి. అధిక మవుతున్న నక్సలైట్ ప్రాబల్యాన్ని తగ్గించడానికి ఈ ప్రాంతాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించారు. గిరిజనేతరుల ఆస్తులను, భూములను స్వాధీన పరుచుకోవడం ఉద్యమంలోని ముఖ్య అంశం. గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ఉద్యమంలో మార్క్సిస్ట్ , లెనినిస్ట్, భావజాలంతో ప్రభావితులైన గిరిజనేతరులు నాయకత్వం వహించారు.

స్థానికమైన సంఘటనలతో ప్రారంభమయి గెరిల్లాదశ ద్వారా వర్గశత్రువుని నాశనం చేయడం దశవరకు(annihilation) ఈ ఉద్యమం చేరుకుంది. గిరిజనేతరుల దోపిడి, తద్వారా జరిగిన భూముల అన్యాక్రాంతత, అటవీ మరియు రెవెన్యూ ఉద్యోగుల పీడన, గిరిజనేతరులు మరియొక ఏజెన్సీ వ్యాపారుల రాజకీయ ఆధిపత్యం, అసమర్థమయిన పరిపాలనా యంత్రాంగం ఈ ఉద్యమానికి దారితీశాయి.

BRAOU

25.7 సారాంశం

స్వాతంత్ర్యానికి పూర్వం గిరిజన ప్రాంతాల్లో చెలరేగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు, గిరిజనేతరుల సంపర్కం లేదా పలస పాలకులు అవలంబించిన విధానాల ఫలితమని చెప్పకపోవచ్చును. హిందూ, క్రిస్టియన్ మతాల ప్రభావం పెరిగిన చోట్ల, పునరుజ్జీవ ఉద్యమాలు కూడా తల ఎత్తాయి. స్వాతంత్ర్యానంతరం. గిరిజన ప్రాంతాలలో జరిగిన ఉద్యమాలు ఆర్థిక కారణాల వల్ల ముఖ్యంగా భూమి లేదా అడవికి సంబంధించిన సమస్యల ఆధారంగా ప్రారంభమయ్యాయి. అయితే ఈశాన్య భారతదేశంలో నెలకొని ఉన్న ప్రత్యేక వాదం ఆధారంగా ఉద్యమాలు నడుస్తున్నాయి. హింసాయుతంగా మారిన ఉద్యమాలను ఆయాకాలాల్లోని ప్రభుత్వాలు అణచివేసినప్పటికీ ఆ ఉద్యమాల వెనుక గల కారణాలను దృష్టిలో పెట్టుకొని అనేక విధానమయిన నిర్ణయాలను, చట్టాల్లో మార్పులను తీసుకురావడం జరిగింది. గిరజనులకు రాజ్యాంగపరంగా యివ్వబడిన రక్షణాలు, వాటిని ఆధారంగా చేసుకుని రూపొందిన భూమార్పిడి మరియు ఋణ విముక్తత చట్టాలు, అటవీ చట్టాల్లో గిరిజనులకు ప్రత్యేక మినహాయింపులు యిక్కడ చెప్పుకోవచ్చు.

25.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి సుమారు 30 పంక్తులలో సమాధానాలిమ్ము.

1. భారతదేశంలో తల ఎత్తిన గిరిజన ఉద్యమాల వెనుకగల కారణాలను విశ్లేషింపుము.

2. వివిధ గిరిజన ఉద్యమాలను, వాటి స్వరూప స్వభావాలు ఆధారంగా వర్గీకరింపుము.
3. ఈశాన్య భారతదేశంలో చెలరేగిన ఉద్యమాల ప్రత్యేకతలను చర్చింపుము.
4. రంపతిరుగుబాట్లకు మరియు నక్సల్ బరీ లేక శ్రీకాకుళం ఉద్యమానికి గల తేడా ఏమిటి?

25.9 చదవవలసిన పుస్తకాలు

1. Raghavaih V. 1971 : Tribal Revolts : Andhra Rastra Adimajati Sevak Sangh
2. Singh. K.S. : Tribal Movements in India (Vol.2), New Delhi, Manohar.
3. Suryanarayana. M. 1972 : "The Savras of Andhra Pradesh in Democratic Set up" in K.S. Singh (ed) Tribal Situation in India, Simla : 11As.
4. Suryanarayana M. 1983 : 'భారతదేశము : గిరిజన సముదాయాలు', హైదరాబాద్ తెలుగు అకాడమి
5. Venkata Rao .P. 2002 : ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సమస్యలు, సంక్షేమం, హైదరాబాద్: తెలుగు అకాడమి.
6. Verma R.C. 1990 : Indian Tribes through Ages, New Delhi : Publication Division Govt of India.

BRAOU

పాఠ్య ప్రణాళిక

ఖండం -	**I**	:	**పరిచయం**
భాగం -	1	:	సామాజిక మానవశాస్త్రం - పరిధి, పద్ధతులు
భాగం -	2	:	సామాజిక మానవశాస్త్రం - ఇతర శాస్త్రాలతో సంబంధాలు
ఖండం -	**II**	:	**భావనలు**
భాగం -	3	:	సంస్కృతి, జాతి, గోత్రము, సముదాయము, తెగ - కులము, సంస్కృతి - సమాజము అనే భావనలు
భాగం -	4	:	సంస్కృతి సిద్ధాంతాలు : టైలర్, మలినోవిస్కీ, బెనిడిక్ట్
భాగం -	5	:	పరిణామవాదం, పరివ్యాప్తి వాదం, నిర్మాణ ప్రకార్యకరణ వాదం
ఖండం -	**III**	:	**సంస్థలు**
భాగం -	6	:	కుటుంబము : కుటుంబము ఒక సామాజిక విభాగము
భాగం -	7	:	కుటుంబ నిర్మితి, వర్గీకరణ మరియు కుటుంబ రకాలు
భాగం -	8	:	బంధుత్వము - లిపిలేని మరియు నిరక్షరాస్యత సమాజాల్లోని బంధుత్వము
భాగం -	9	:	బంధుత్వ వ్యవస్థ - బంధుత్వ సమూహాలు, వంశపారంపర్య సంక్రమణము
భాగం -	10	:	వివాహము - వివాహ రకాలు, పద్ధతులు
ఖండం -	**IV**	:	**వ్యవస్థలు**
భాగం -	11	:	ఆదిమ ఆర్థిక వ్యవస్థల ఉపగమనాలు
భాగం -	12	:	నియతవాదం, మౌలిక వాదం, మార్క్సిజమ్
భాగం -	13	:	ఆదిమ సమాజాలలో రాజకీయ వ్యవస్థ, రాజకీయములు
భాగం -	14	:	ఆదిమ సమాజాలలో చట్టము మరియు అధికారము
భాగం -	15	:	సామాజిక స్థరీకరణము - అధికారము
భాగం -	16	:	సామాజిక నియంత్రణ
భాగం -	17	:	మతము - ఇంద్రజాలము
భాగం -	18	:	ప్రాచీన మత సిద్ధాంతాలు
ఖండం -	**V**	:	**భారతదేశంలోని గిరిజన తెగలు**
భాగం -	19	:	భారతదేశంలో గిరిజనుల సంఖ్యాపర, వ్యాప్తిపర వివరణ-సమస్యలు
భాగం -	20	:	భారతదేశ గిరిజనుల వర్గీకరణ
భాగం -	21	:	భారతదేశంలోని కొన్ని ముఖ్య గిరిజన తెగలు : తోడాలు, ఖాసీలు, చెంచులు, సంతాల్‌లు, గోండ్‌లు
ఖండం -	**VI**	:	**గిరిజన తెగల అభివృద్ధి**
భాగం -	22	:	గిరిజనుల పట్ల ప్రభుత్వ విధానాలు మరియు గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు
భాగం -	23	:	గిరిజనులు - భారత రాజ్యాంగము - ఇతర చట్టాలు
భాగం -	24	:	భారతదేశంలోని గిరిజనులు : ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి
భాగం -	25	:	గిరిజన ఉద్యమాలు - రంప తిరుగుబాట్లు, నక్సల్‌బరీ మరియు శ్రీకాకుళం ఉద్యమాలు

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

FACULTY OF SOCIAL SCIENCES
II YEAR (P.G.) EXAM
MODEL QUESTION PAPER
SOCIOLOGY - COURSE - VII

సామాజిక మానవశాస్త్రం - గిరిజన తెగల అధ్యయనాలు

Time : 3 Hours | Max. Marks : 70

Min. Marks : 28

సెక్షన్ - ఎ

I. క్రింది ఎనిమిది ప్రశ్నలలో ఏ నాల్గింటికైనను 30 పంక్తులలో జవాబు రాయండి. 4 x 10 = 40

1. సామాజిక మానవశాస్త్రం పరిధిని చర్చించుము.
2. మానవశాస్త్రం వివిధ దృక్పథాల సారాంశాన్ని వివరించండి.
3. సాంస్కృతిక ప్రక్రియలను గురించి వివరించండి.
4. గోత్రం అంటే ఏమిటి? వాటి రకాలను, లక్షణములను వివరించండి.
5. బయటి సంస్కృతీ సంపర్కము వలన గిరిజనులకు కలిగిన సమస్యలేమిటి?
6. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను వివరించండి.
7. గిరిజన సమాజాలలోని వివిధ రకాలైన వినిమయ పద్ధతుల్ని వివరించండి.
8. గుహ గిరిజన తెగలను ఏ విధంగా వర్గీకరించాడో తెలుపండి.

BRAOU

సెక్షన్ - బి

II. క్రింది పదింటిలో ఏదేని 5 ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి. 5 x 6 = 30

1. సమాజ శాస్త్ర పద్ధతులకూ, సామాజిక - సాంస్కృతిక పద్ధతులకూ మధ్య ఉన్న తారతమ్యాలను తెల్పుము.
2. సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టుల లక్ష్యాలేమిటి?
3. ఒకే నిర్ణాయక లక్షణం (ప్రమాణం) మీద ఆధారపడిన కుటుంబాల వర్గీకరణలను వర్ణించుము.
4. గిరిజనులకు సంబంధించి భారత రాజ్యాంగ నిర్దేశిక సూత్రం యొక్క స్థూల లక్షణాలేమిటి?
5. కేంద్రీకృతం కాని రాజకీయ వ్యవస్థల లక్షణాలేమిటి?
6. జీవిత సహవర్తి ఎంపికలో నిషిద్ధపరము, సాంప్రదాయపరము, అధిగణన పరము అయిన నియమాలను వివరించుము.
7. మానవ శాస్త్ర సంపూర్ణ దృక్పథం గురించి చర్చించుము.
8. షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలనను వర్ణించుము.
9. బ్రాఖీసెఫాలీ, డాలికోసెఫాలీ అంటే ఏమిటి?
10. మానవ సమూహాల్ని వర్గీకరించడంలో శారీరకమైన ఏ లక్షణాల్ని ఉపయోగిస్తారు?

BRAOU